C

మహాకవి బమ్మెర పోతనామాత్య ప్రణీత

శ్రీమహాభాగవతము

రెండవ సంపుటము

(సప్తమ, అష్టమ, నవమ, దశమ; ఏకాదశ, ద్వాదశ స్కంధములు)

బహు పాఠాంతర పరిష్కార విపుల పీఠికా సహితము



V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R I.
Acc. No

294.592
PoT

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్ - సైఫాబాదు,
హైదరాబాదు.4

AOUA 101B 140

మహాకవి బమ్మెర పోతనామాత్య ప్రణీత

శ్రీమహాభాగవతము

రెండవ సంపుటము

(సప్తమ, అష్టమ, నవమ, దశమ, ఏకాదశ, ద్వాదశ స్కంధములు)

బహు పాఠాంతర పరిష్కార విపుల పీఠికా సహితము

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10243

V.R NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.
10243

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
"కళాభవన్", సైఫాబాద్,
హైదరాబాదు - 500004
1983

II

SRI MAHABHAGAVATHAMU - Volume II; A Telugu Classic of 15 th Century A. D. by Bammera Potana.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాదు - 500 004.

ప్రచురణ : 344

ప్రథమ ముద్రణ : 1964
ద్వితీయ ముద్రణ : 1968
తృతీయ ముద్రణ : 1977
చతుర్థ ముద్రణ : 1983

ప్రతులు : 2,000

వెల రూ. 25-00

ప్రతులకు :
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాదు - 500 004.

ముద్రణ :
పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్,
హైదర్‌గూడ, హైదరాబాదు.

294.5925
POT

Paper used for the printing of this book was made available by the Government of India at Concessional rate.

సంపాదకవర్గము

ఆచార్య రాయప్రోలు సుబ్బారావు - (అధ్యక్షులు)

డాక్టర్ దివాకర్ల వేంకటావధాని

డాక్టర్ బి. రామరాజు - (సమావేశకర్త)

శ్రీ తాపీ ధర్మారావు

శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రి

శ్రీ

లలిత స్కంధము, కృష్ణమూలము, ఋకా
లాపాభిరామంబు, మం
జులతా శోభితమున్, సువర్ణ సుమన
స్సున్నేయమున్, సుందరో
జ్జ్వలవృత్తంబు, మహాఫలంబు, విమల
వ్యాసాలవాలంబు నై
వెలయున్ భాగవతాఖ్య కల్పతరు వు
ర్వి సద్ద్విజ శ్రేయమై.

ఓం

యద్భక్తిం న వినా ముక్తిః
య స్సేవ్యః సర్వయోగినామ్
తం వందే పరమానంద
ఘనం శ్రీనందనందనమ్.

సప్తమాధ్యాయారంభము.

పరాకృత నమ ద్బంధం
పరం బ్రహ్మ నరాకృతిం
సౌందర్య సార సర్వస్వం
వందే నందాత్మజం మహః.

గుణత్రయ విభాగ యోగము

గూఢార్థదీపిక - మధుసూదన సరస్వతి.

విషయసూచిక

సప్తమస్కంధము

శ్రీహరి ద్వారపాలకులకు సనక సనందనాదులవలన శాపంబు సంభవించుట ... 4
బాలవేషము దాల్చిన యముండు దెలిపెడు సుయజ్ఞోపాఖ్యానము ... 7
బ్రహ్మదేవుండు హిరణ్యకశిపునకు వరము లిచ్చుట ... 13
ప్రహ్లాద చరిత్ర ... 18
హిరణ్యకశిపుండు ప్రహ్లాదుని వివిధోపాయంబుల హింసించుట ... 28
శ్రీహరి నరసింహ రూపమున స్తంభమునం దావిర్భవించుట ... 44
నరసింహమూర్తి హిరణ్యకశిపుని వధించుట ... 46
బ్రహ్మాది దేవతలు నృసింహమూర్తిని వేఱువేఱ స్తుతించుట ... 48
ప్రహ్లాదుండు నరసింహమూర్తిని స్తుతించుట ... 52
త్రిపురాసుర సంహారము ... 61
నారదుండు ధర్మరాజునకు వర్ణాశ్రమ ధర్మంబులు తెలుపుట ... 64
ప్రహ్లాదాజగర సంవాదము ... 70
నారదుని పూర్వజన్మ వృత్తాంతము ... 80

అష్టమస్కంధము

గజేంద్రమోక్షణ కథ ... 85
కూర్మావతార కథా ప్రారంభము ... 111
ఈశ్వరుండు దేవబృంద ప్రార్థితుండై హాలాహలమును బానము చేయుట ... 116
పాలకడలిలో నైరావతాదులు జనించుట ... 118
శ్రీ విష్ణుమూర్తి మోహినీ స్వరూపంబు నొందుట ... 123
దేవాసుర యుద్ధము ... 127
శ్రీహరి తన మోహినీ స్వరూపముచేత నీశ్వరుని మోహింపఁజేయుట ... 138
వామన చరిత్ర ప్రారంభము ... 146
వామన మూర్త్యావిర్భావము ... 158
బలిచక్రవర్తి కడకు వామనమూర్తి యేతెంచుట ... 159
వామనమూర్తి విశ్వరూపము నొంది విజృంభించుట ... 170
మత్స్యావతార కథ ... 182

నవమస్కంధము

అంబరీషోపాఖ్యానము ... 202
ఇక్ష్వాకు వంశానుక్రమము ... 212
పరమేశ్వర జటాజూట నిర్గత గంగానదీ ప్రవాహ మహిమానువర్ణనము ... 224

శ్రీరామ చరిత్రము ... 231
భవిష్య ద్రా జేతిహాస వర్ణనము ... 244
చంద్రవంశ్య లగు రాజుల యితిహాసము ... 247
పరశురాముని చరిత్ర ... 254
యయాతి చరిత్ర ... 264
దేవయాని యయాతిని వరించుట ... 266
శుక్రాచార్యులు యయాతికి శాపం బొసంగుట ... 268
యయాతి దేవయానికి బస్తోపాఖ్యాన మను వ్యాజంబున స్వవృత్తాంతమును
దెలిపెడు కథ ... 271
భరతుని చరిత్రము ... 277
రంతిదేవుని చరిత్రము ... 280
యదువంశ చరిత్రము ... 290
వసుదేవుని వంశక్రమానువర్ణనము ... 294

దశమ స్కంధము (పూర్వ భాగము)

పరీక్షిన్మహారాజు శుకయోగీంద్రు నడిగెడు ప్రశ్న ... 299
బ్రహ్మాదిదేవతలు దేవకీగర్భస్థుడగు స్వామిని స్తుతించుట ... 310
శ్రీకృష్ణావతార ఘట్టము ... 312
దేవకీదేవి స్వామిని స్తుతించుట ... 315
బాలుం డగు కృష్ణుండు చెంత నున్న శకటమును గూలఁ దన్నుట ... 329
తృణావర్త సంహారము ... 330
శ్రీకృష్ణ బలరాముల బాలక్రీడాభివర్ణనము ... 334
గోపికలు శ్రీకృష్ణుని దుడుకుఁజేఁతలు యశోదాదేవికిఁ దెల్పుట ... 336
మృద్భక్షణ విశ్వరూప ప్రదర్శనాద్యభివర్ణనము ... 339
యశోదానందుల పూర్వజన్మ వృత్తాంతము ... 340
కృష్ణుండు దధిభాండ వికలనాదులు చేసిన యశోద యతని వెంటఁ దిరిగి పట్టుకొనుట ... 341
ఉలూఖల బంధన యమళార్జున భంజనాద్యభివర్ణనము ... 344
నందాదులు బృందావనంబునకు నరుగుట ... 348
వత్సాసుర బకాసురుల వధ ... 350
శ్రీకృష్ణుండు గోపకులతో బంతి చల్దులు కుడువ నేగుట ... 352
అఘాసుర వృత్తాంతము ... 353
గోపాల బాలురు కృష్ణునితోఁ గూడి చల్దు లారగించుట ... 357
బ్రహ్మ గోవత్సములను గోపాలురతోఁగూడ నంతర్ధానము చేయుట ... 358
గర్ధభాకారుం డైన ధేనుకాసురుని వధ ... 373
గోపాలకృష్ణుండు కాళియమర్దనము గావించుట ... 375
కాళియుని భార్యలైన నాగకాంతలు స్వామిని స్తోత్రముచేయుట ... 381

గోప గోపికాసంఘమును గార్చిచ్చు చుట్టుకొనుట ... 387
గ్రీష్మర్తు వర్ణనము ... 387
బలభద్రుండు ప్రలంబాసురుని వధించుట ... 389
శ్రీకృష్ణుండు దావాగ్ని మ్రింగి గో గోపక సంఘమును గాపాడుట ... 391
వర్షర్తు వర్ణనము ... 392
శరదృతు వర్ణనము ... 395
హేమంత ఋతు వర్ణనము ... 400
గోపికా వస్త్రాపహరణ కథ ... 401
మునిభార్య లన్నము తీసికొని వచ్చి స్వామి కారగింపు చేయుట ... 406
నందాదు లింద్రయాగము సేయ శ్రీకృష్ణునితో నాలోచించుట ... 409
శ్రీకృష్ణుడు గోవర్ధనపర్వతము నెత్తుట ... 415
శ్రీకృష్ణమూర్తి నందుని వరుణనగరమునుండి కొనితెచ్చుట ... 419
శరద్రాత్రియందు గోపికలు గానముచేసెడు శ్రీకృష్ణుని సన్నిధికి వచ్చుట ... 421
గోపికా గీతలు ... 431
రాసక్రీడాభివర్ణనము ... 437
జలక్రీడాభివర్ణనము ... 441
సర్పరూపియగు సుదర్శనుండను గంధర్వుని శాపవిమోచనము ... 443
శ్రీకృష్ణుడు కుబేరభటుడగు శంఖచూడుం డను గుహ్యకుని సంహరించుట ... 445
వృషభాసుర సంహారము ... 447
శ్రీకృష్ణుండు కేశివ్యోమాసురుల సంహరించుట ... 451
కంసుని పంపున నక్రూరుండు బృందావనంబునకు జనుట ... 454
అక్రూరుండు యమునన్ రామకృష్ణుల దర్శించి నుతించుట ... 459
శ్రీకృష్ణుని మథురానగర ప్రవేశము ... 463
సూర్యాస్తమయ చంద్రోదయ వర్ణనము ... 467
సూర్యోదయ వర్ణనము ... 469
శ్రీకృష్ణుండు కువలయాపీడమును వధించుట ... 470
శ్రీకృష్ణ బలరాములు చాణూరముష్టికులను వధించుట ... 473
శ్రీకృష్ణుండు కంసుని వధించుట ... 479
శ్రీకృష్ణుండు దేవకీవసుదేవుల చెఱ మాన్పి యుగ్రసేనునికి పట్టము కట్టుట ... 481
రామకృష్ణ లుపనీతు లై కాశీపట్టణమునకు జని విద్యాభ్యాసము జేయుట ... 483
శ్రీకృష్ణుండు గోపకాంతల చెంతకు నుద్ధవునిం బంపుట ... 485
భ్రమరగీతలు ... 488
కృష్ణుం డుద్ధవునితో జేరి కుబ్జా గృహంబున కరుగుట ... 492
కృష్ణుం డక్రూరుని హస్తినాపురంబునకుం బంపుట ... 495
అక్రూరుండు ధృతరాష్ట్రునితో హితోపదేశ రూపముగా సంభాషించుట ... 496
జరాసంధుడు మథురాపట్టణముమీద దండెత్తి వచ్చి కృష్ణునితో యుద్ధముం జేయుట ... 498

విశ్వకర్మ కృష్ణ నియోగంబున సముద్రములో ద్వారకా నగరమును నిర్మించుట ... 508
శ్రీకృష్ణుండు నిరాయుధుండై కాలయవనుండు వెంటనంటఁ బరుగెత్తుట ... 511
ముచుకుందుని పూర్వకథాభివర్ణనము ... 514
ముచుకుందుని శ్రీకృష్ణస్తోత్రము ... 516
జరాసంధుఁడు ప్రవర్షణగిరిని దహించుట ... 518
రుక్మిణీ కల్యాణ కథాప్రారంభము ... 520
సహోదరుని భంగమునకు ఖిన్న యగు రుక్మిణీదేవిని బలభద్రుం డూరార్చుట ... 535
శ్రీకృష్ణుండు రుక్మిణీదేవిని బెండ్లియాడుట ... 536

దశమ స్కంధము (ఉత్తర భాగము)

ప్రద్యుమ్నోపాఖ్యానము ... 540
రతీదేవి ప్రద్యుమ్న సహితయై గగన మార్గమున ద్వారకకుఁ బోవుట ... 543
శ్రీకృష్ణుండు లోకాపవాద నివృత్తి కొఱకు స్యమంతక మణిని దెచ్చుట ... 545
శతధన్వుఁడు సత్రాజిత్తును జంపి మణి నపహరించుట ... 549
శ్రీకృష్ణుఁ డింద్రప్రస్థ పురంబున కరుగుదెంచుట ... 553
సూర్యతనూజ యగు కాళిందిని గృష్ణుండు వరించుట ... 554
శ్రీకృష్ణుండు కాళింది మిత్రవింద నాగ్నజితి భద్ర లక్షణ యను వారలఁ బెండ్లాడుట ... 555
శ్రీకృష్ణుఁడు సత్యభామతోఁ గూడి మురాసుర నరకాసురుల వధించుట ... 559
సత్యభామ నరకాసురునితో యుద్ధము చేయుట ... 561
భూదేవి శ్రీకృష్ణుని స్తుతించుట ... 565
శ్రీకృష్ణుండు పదాఱువేల కన్యల వరించి దేవలోకమునకుఁ బోయి
పారిజాతమును దెచ్చుట ... 566
శ్రీకృష్ణుండు కేళీగృహమునందు రుక్మిణీదేవితో విరసోక్తులాడుట ... 569
రుక్మిణీదేవి శ్రీకృష్ణ లాలిత యై యతని స్తుతించుట ... 572
కృష్ణుండు రుక్మిణీదేవి నూఱడించుట ... 576
అనిరుద్ధుని వివాహ సమయమున బలరాముండు రుక్మి మొదలగు వారిఁ జంపుట ... 578
ఉషాపరిణయ కథ; బాణాసురుం డీశ్వర ప్రసాదము నొందుట ... 582
చిత్రరేఖ రాజవరులఁ బటంబున లిఖించి చూపి యనిరుద్ధునిఁ దెచ్చుట ... 586
ఉషాకన్యకా సంగతుం డగు ననిరుద్ధుని బాణాసురుండు నాగపాశబద్ధుని జేయుట ... 590
నారదుని వలన ననిరుద్ధ వృత్తాంతమును విని కృష్ణుండు బాణాసురుని
మీఁదికి దండెత్తుట ... 593
బాణాసురునికి సహాయభూతుండగు శివునికిఁ గృష్ణునికి యుద్ధము జరుగుట ... 595
వైష్ణవజ్వరముచేఁ బరాజితంబై శైవజ్వరము శ్రీకృష్ణుని స్తుతించుట ... 599
బాణాసురుండు రెండవసారి యుద్ధమునకు వచ్చుట ... 600
శివుఁడు బాణుని రక్షింప శ్రీకృష్ణుని స్తుతించుట ... 601
నృగమహారాజు చరిత్రము ... 605

బలరాముడు సుహృద్బంధుజన దర్శనార్థమై వ్రేపల్లెకుఁ బోవుట ... 609
శ్రీకృష్ణుండు పౌండ్రక వాసుదేపుని మీఁద దండెత్తుట ... 613
బలరాముండు ద్వివిదుండను వానరుని సంహరించుట ... 618
బలరాముడు దన హలంబున హస్తినాపురంబును గంగలోఁ ద్రోయఁ బూనుట ... 620
షోడశ సహస్ర స్త్రీసంగతుండైన శ్రీకృష్ణుని మహిమ నారదుండు తెలిసికొనుట ... 626
జరాసంధ భీతులైన రాజుల పంపున విప్రుండు కృష్ణుని సన్నిధి కేతెంచుట ... 632
ధర్మజ రాజసూయాధ్వర రక్షణార్థము కృష్ణుం డింద్రప్రస్థమునకుఁ బోవుట ... 633
శ్రీకృష్ణుం డుద్ధవుని యాలోచన చొప్పున ధర్మరాజుపాలికిఁ బోవుట ... 635
పాండవులు శ్రీకృష్ణ నెదుర్కొని తోడ్కొనిపోవుట ... 638
ధర్మరాజు దిగ్విజయార్థము భీమాదులఁ బంపుట ... 641
శ్రీకృష్ణ భీమార్జునులు జరాసంధుని వధింపఁబోవుట ... 642
శ్రీకృష్ణ సహాయుండగు భీముండు జరాసంధునితో యుద్ధము సేయుట ... 644
కారాగృహ విముక్తులగు రాజులు శ్రీకృష్ణుని స్తుతించుట ... 646
సాల్వుండు శివప్రసాదంబున సౌభక విమానంబు వడసి ద్వారకాపురిపై దండెత్తుట ... 660
శ్రీకృష్ణమూర్తి దంతవక్త్రుని సంహరించుట ... 670
బలరాముండు తీర్థ యాత్రకుఁ జనుట ... 672
కుచేలోపాఖ్యానము ... 677
శ్రీకృష్ణుఁడు సకుటుంబముగా గ్రహణ స్నానమునకుఁ బోవుట ... 687
లక్షణ యను కృష్ణుని యష్టమ భార్య ద్రౌపదీదేవికిఁ దన వివాహ
వృత్తాంతముఁ దెలుపుట ... 693
నారదాది ఋషులు శ్రీకృష్ణ దర్శనము చేసికొని వసుదేవునిచేఁ గ్రతువు చేయించుట ... 697
శ్రీకృష్ణ బలభద్రులు మృతులయిన తమ సహోదరులఁ దెచ్చి
దేవకీదేవికిఁ గనఁబఱచుట ... 701
సుభద్రా పరిణయము ... 704
శ్రీకృష్ణుఁడు ఋషి సమేతుండయి మిథిలానగరంబునకుఁ బోవుట ... 706
శ్రుతిగీతలు ... 710
విష్ణుసేవా ప్రాశస్త్యము ... 717
శివద్రోహంబు సేయంబూనిన వృకాసురుండు విష్ణుమాయచే మడియుట ... 718
భృగుమహర్షి త్రిమూర్తుల ప్రాశస్త్యంబు శోధించుటకుఁ బోవుట ... 721
శ్రీకృష్ణుండు మృతులయిన విప్రసుతులఁ దెచ్చుట ... 723
లీలామానుష విగ్రహుండగు శ్రీకృష్ణుని వంశానుక్రమ వర్ణనము ... 729

ఏకాదశ స్కంధము

ఋషి శాపంబున ముసలం బుద్భవించుట ... 738
విశ్వామిత్ర వసిష్ఠ నారదాదులు శ్రీకృష్ణ దర్శనమునకు వచ్చుట ... 739
వసుదేవునకు నారదుండు విదేహర్షభ సంవాద మను పురాతన పుణ్యకథను దెల్పుట ... 742

ఋషభకుమారుఁ డగు కవి విదేహునకు పరమార్థోపదేశము చేయుట ... 744
ఋషభకుమారులకు హరియు నంతరిక్షుండును చేసెడు భాగవత స్వరూపోపదేశము ... 745
ఋషభకుమారులలోఁ బ్రబుద్ధ పిప్పలాహ్వయులు సెప్పెడు పరమార్థోపదేశము ... 747
ఋషభకుమారులలో నావిర్హోత్ర ద్రమీళులు తెలుపు పరమార్థోపదేశము ... 749
ఋషభకుమారులగు చమస కరభాజనులు చేసెడు పరమార్థోపదేశము ... 752
బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణుని వైకుంఠమునకుఁ బిలువ వచ్చుట ... 754
శ్రీకృష్ణమూర్తి యుద్ధవునికి పరమార్థోపదేశము చేయుట ... 755
అవధూత యదు సంవాదము ... 757
యాదవు లన్యోన్య కలహంబున మడియ శ్రీకృష్ణ బలరాములు
వైకుంఠంబున కరుగుట ... 765

ద్వాదశ స్కంధము

భవిష్యన్నరపాల రాజ్యపరిపాలనా కాలనిర్ణయానువర్ణనము ... 768
యుగధర్మ ప్రాకృతాది ప్రళయచతుష్టయ వివేచనము ... 774
పరీక్షిత్తు తక్షకునిచే దష్టుండై మృతినొంద నతని పుత్రుండు సర్పయాగము జేయుట ... 777
వ్యాసుండు వేదమును బురాణముల లోకమందుఁ బ్రవర్తింపఁ జేయుట ... 778
మార్కండేయోపాఖ్యానము ... 781
చైత్రాది మాసంబుల సంచరించెడు ద్వాదశాదిత్యుల క్రమమును దెలుపుట ... 784

శ్రీ మహా భా గ వ త ము

రెండవ సంపుటము

١٨٧

ఓమ్

శ్రీ మహా భాగవతము

సప్తమస్కంధము

శ్రీమద్వి ఖ్యాతి లతా, క్రామిత రోదోంతరాళ ! కమనీయ మహా
జీమూత తులితదేహ, శ్యామల రుచిజాల ! రామచంద్రనృపాలా ! 1

అధ్యాయము—ఁ

వ. మహనీయ గుణగరిష్ఠ లగు న మ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణ వ్యాఖ్యాన వైఖరీ సమేతుం డైన సూతుం డిట్లనియె. అట్లు ప్రాయోపవిష్టుం డైన పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రు నవలోకించి. 2

సీ. సర్వభూతములకు సముఁడు నెచ్చెలి ప్రియుం డైన వైకుంఠుఁ డనంతుఁ [1]డాద్యుఁ
డింద్రునికొఱకు దైత్యేంద్రుల నేటికి విషముని కైవడి వెదకి చంపె ?
నసురులఁ జంపంగ నమరులచేఁ దన కయ్యెడు లాభ [2]మిం తైనఁ గలదె ?
నిర్వాణనాథుండు నిర్గుణుం డగు తన కసురులవలని భయంబుఁ బగయుఁ

ఆ. గలుగనేర వట్టి ఘనుఁడు దైత్యులఁ జంపి
సురలఁ గాచుచునికి చోద్య మనుచు
సంశయంబు నాకు జనియించె మునినాథ !
ప్రజ్ఞ మెఱసి తెలియఁ బలుకవయ్య ! 3

వ. అనిన శుకుం డి ట్లనియె. 4

శా. నీ సంప్రశ్నము వర్ణనీయము గదా ! నిక్కంబు రాజేంద్ర ! ల
క్ష్మీ[3]సంభావ్యుని సచ్చరిత్రము మహాచిత్రంబు చింతింపఁ ద
ద్దాసాఖ్యానము లొప్పు విష్ణుచరణ ధ్యాన ప్రధానంబు లై
శ్రీసంధానము లై మునీశ్వరవచో జేగీయమానంబు లై . 5

క. చిత్రంబులు త్రైలోక్య ప, విత్రంబులు భవలతా లవిత్రంబులు స
న్మిత్రంబులు మునిజన వన, చైత్రంబులు విష్ణుదేవు చారిత్రంబుల్. 6

1. ఆద్యుఁడు (తం.వా.) 2. ఏమైన (త) ; ఎంతైన (హ.వా.) 3. సంభావ్యుఁడు (హ.)

వ. నరేంద్రా ! కృష్ణద్వైపాయనునకు నమస్కరించి, హరికథనంబులు నెప్పెద. వినుము. వ్యక్తుండు గాక,గుణంబులు లేక,ప్రకృతిం జెందక,భవంబుల నొందక పరమేశ్వరుండు దన మాయవలన నైన గుణంబుల నావేశించి బాధ్యబాధకత్వం బుల నొందు. అతండు గుణరహితుండు. సత్త్వరజ స్తమంబులు ప్రకృతిగుణం బులు.ఆ గుణంబులకు నొక్కొక్క కాలంబున హానివృద్ధులు గలవు.ఆ యీశ్వ రుండు సత్త్వంబున దేవఋషులను,రజోగుణంబున నసురులను,దమోగుణంబున యక్ష రక్షో గణంబులను విభజించె. సూర్యుండు పె క్కెడలం గానంబడియు నొక్కరుం డైన తెఱంగున, ద ద్విభుండును సర్వగతుం డయ్యును భిన్నుండు గాడు. తత్త్వవిదు లైన పెద్దలు దమలోనం బరమాత్మస్వరూపంబున నున్న యీశ్వరు ని ద్విధంబున నెఱుంగుదురు. జీవాత్మకు బరుం డైన సర్వమయుండు దనమాయచేత విశ్వంబు సృజియింపంగోరి రజంబును,గ్రీడింపం గోరి సత్త్వం బును,నిద్రింపం గోరి తమంబును, నుత్పాదించి చరమైన కాలంబును సృజియించు. ఆ కాలమున సర్వదర్శనుం డైన యీశ్వరుండు కాలాహ్వయుండై సత్త్వగుణం బైన దేవానీకంబునకు వృద్ధియు,రజస్తమో గుణు లైన రాక్షసులకు హానియుం జేయుచుండు. 7

క. జననాయక! యీ యర్థము, ఘనయశు డగు ధర్మజునకు గ్రతుకాలమున
మును నారదుండు నెప్పెను, వినుపించెద వినుము చెవులు విమలత నొంద. 8

వ. మున్ను ధర్మరాజు నేయు రాజసూయయాగంబున బాలుం డైన శిశుపాలుండు హరిని నిందించి,నిశిత నిర్వక్ర చక్రధారా దళిత మస్తకుం డై,తేజోరూపంబున వచ్చి,హరిదేహంబు సొచ్చుటం జూచి వెఱగుపడి, ధర్మజుండు సభలోనున్న నారదు నీక్షించి యి ట్లనియె. 9

ఆ. ఎట్టివారి కైన నేకాంతులకు నైన
వచ్చి చొరగరాని వాసుదేవు
తత్త్వమందు జెంది ధరణీశు డహితు డై
యెట్లు చొచ్చె ? మునివరేణ్య ! నేడు. 10

ఉ. [1]వేనుడు మాధవుం దెగడి విప్రులు దిట్టిన భగ్నుడై తమో
లీనుడు గాడె ? తొల్లి మదలిప్తుడు చైద్యుడు పిన్ననాటనుం
డేనియు మాధవుఁ విన సహింపడు భక్తి వహింప డిట్టి వా
డే నిబిడప్రభావమున నీ పరమేశ్వరునందు జొచ్చెనో ? 11

1. వెన్నుడు (క.చ.బ.హ.)

మ. హరి సాధింతు హరిఁ [1]గ్రసింతు హరిఁ బ్రాణాంతంబు నొందింతుఁ దా
హరికిఁ వైరి నటంచు వీఁడు పటు రోషాయత్తుఁ డై యెప్పుడుఁ
దిరుగుం బ్రువ్వదు నోరు వ్రీలి పడదుఁ దేహంబు దాహంబుతో
[2]నరకావాసము నొందఁ డేక్రియ జగన్నాథుం బ్రవేశించెనో? 12

వ. అదియునుం గాక దంతవక్త్రుండును, వీఁడును నిరంతరంబు గోవిందు నింద
నేయుదురు. నిఖిలజనులు సందర్శింప నేఁడు వీనికి విష్ణుసాయుజ్యంబు గలుగుట
కేమి హేతువు? వినుపింపుము. పవనచలిత దీపశిఖయునుం బోలె నా హృద
యంబు చలింపుచున్నది. అనిన ధర్మనందనునకు నారదుం డిట్లనియె. భూషణ
భూషణ తిరస్కార సత్కారంబులు శరీరంబునకుం గాని పరమాత్మకు లేవు. శరీ
రాభిమానంబునం జేసి దండ వాక్పారుష్యంబులు హింస యై తోఁచుతెఱంగున,
నేను, నాయది యనియెడు వైషమ్యంబు భూతంబులకు శరీరంబునంద సంభ
వించు. అభిమానంబు బంధంబు. నిరభిమానుం డై వధించినను వధంబు గాదు.
కర్తృత్వ మొల్లని వానికి హింసయు సిద్ధింపదు. సర్వభూతాత్మకుండైన యీశ్వ
రునికి వైషమ్యంబు లేదు. కావున. 13

ఆ. అలుక నైనఁ జెలిమి నైనఁ గామంబున
నైనఁ బాంధవమున నైన భీతి
నైనఁ దగిలి తలఁప నఖిలాత్ముఁ డగు హరిఁ
జేరవచ్చు వేఱు సేయఁ డతఁడు. 14

క. వైరానుబంధనంబునఁ, జేరిన చందమున విష్ణుఁ జిరతరభక్తిం
జేరఁగరా దని తోఁచును, నారాయణ భక్తియుక్తి నా చిత్తమునన్. 15

క. కీటకముఁ దెచ్చి భ్రమరము, పాటవమున బంభ్రమింప భ్రాంతం బై త
త్కీటకము భ్రమరరూపముఁ, బాటించి వహించుఁ గాదె! భయయోగమునన్. 16

వ. ఇ ట్లవ్విధంబున. 17

శా. కామోత్కంఠత గోపికల్ భయమునం గంసుండు వైరక్రియా
సామగ్రిన్ శిశుపాలముఖ్య నృపతుల్ సంబంధు లై వృష్ణులున్
బ్రేమన్ మీరలు భక్తి నేము నిదె చక్రిం గంటి మెట్లైన సు
ద్దామ ధ్యానగరిష్ఠుఁ డైన హరిఁ జెందన్‌వచ్చు ధాత్రీశ్వరా! 18

1. గ్రహింతు (హ.) 2. నరకప్రాప్తియు (క.తం.వా.)

—: శ్రీహరి ద్వారపాలకులకు సనక సనందనాదులవలన శాపంబు సంభవించుట :—

వ. మఱియుం బెక్కండ్రు కామ ద్వేష భయ స్నేహ నేవాతిరేకంబులఁ జిత్తంబు హరిపరాయత్తంబుగాఁ జేసి [1]తద్గతిం జెందిరి. హరి నుద్దేశించి (న) క్రోధాదులైన యేనింటిలోపల నొకటి యైన [2]వేసునికి లేని నిమిత్తంబున నతండు వ్యర్థుండయ్యె. మీ తల్లికిఁ జెల్లెలికొడుకు లైన శిశుపాల దంతవక్త్రులు దొల్లి విష్ణు మందిర ద్వారపాలకులు. విప్రశాపంబునఁ బదభ్రష్టు లై భూతలంబున జన్మించిరి. అనిన విని యుధిష్ఠిరుండు నారదున కిట్లనియె. 19

మ. అలుగం గారణ మేమి విప్రులకు? మున్నా విప్రు లెవ్వారు! నిశ్చలు లేకాంతులు నిర్జితేంద్రియులు నిస్సంసారు [3]లీశానువర్తులు వైకుంఠపురీ నివాసు లన విందుఁ వారి కెబ్భంగి నీ ఖలజన్మంబులు వచ్చె? నారద! వినం గౌతూహలం బయ్యెడిఁ. 20

వ. అనిన నారదుం డిట్లనియె. ఒక్కనాఁడు బ్రహ్మమానసపుత్రు లైన సనక సనందనాదులు దైవయోగంబున భువనత్రయంబున సంచరింపుచు, నైదా తేండ్ల ప్రాయంపు బాలకుల భావంబున దిగంబరు లై హరిమందిరంబునకు వచ్చి చొచ్చి నెడ, మొగసాల నున్న పురుషు లిరువురు వారలం జూచి. 21

క. డింభకుల నసర్గళ వి, స్రంభకుల రమాధినాథ సల్లాప సుఖా
రంభకుల ముక్తమానస, దంభకులం జొరఁగనీక తఱిమి రధీశా! 22

క. వారించినఁ దమకంబున, వా రించుక నిల్వలేక వడిఁ దిట్టిరి దౌ
వారికుల నసురయోని న, వారితు లై పుట్టుఁ డనుచు వసుధాధీశా! 23

వ. మఱియు నా పిన్నపెద్దలు వారలం జూచి, మీ రీయెడ నుండ నర్హులు గారు. నారాయణచరణమూలంబు విడిచి, రజస్తమో గణులై, రాక్షసయోనిం బుట్టుఁడు. అని శపియించిన వారు నా శాపవశంబునఁ బదభ్రష్టు లై కూలుచు మొఱ లిడిన, నమ్మహాత్ములు దయాళువులై క్రమ్మఱం గరుణించి, మూఁడు జన్మంబులకు వైరంబున భగవత్సన్నిధానంబు గలిగెడు నని నిర్దేశించి చనిరి. ఇవ్విధంబున శాపహతు లై హరి పార్శ్వచరు లైన పురుషు లిరువురు హిరణ్యకశిపు హిరణ్యాక్షు లన దితికి జన్మించిరి. అందుఁ గనిష్ఠుం డైన హిరణ్యాక్షుని హరి వరాహరూపంబున సంహరించె. అగ్రజుం డైన హిరణ్యకశిపుండును నరసింహ మూర్తి యైన శ్రీహరిచేత విదళితుం డయ్యె. అతని కొడుకు ప్రహ్లాదుండు దండ్రిచేత హింసితుం డయ్యును నారాయణ పరాయణుం డై శాశ్వతుం

1. సద్గతిం (క) 2. వెన్నునికి (హ.తం.వా.) 3. ఇచ్ఛానువర్తులు (ట త.)

డయ్యె. రెండవభవంబున[1]గైకసి యను రాక్షసికి రావణ కుంభకర్ణు లై సంభవించిన, విశ్వంభరుండు రఘుకులంబున రాఘవుం డై యవతరించి వధించె. తృతీయజన్మంబున మీ తల్లి చెల్లెలికి శిశుపాల దంతవక్త్రు లన నుద్భవించి. 24

శా. వక్రం బింతయు లేక పాయని మహావైరంబుతో నిత్య జా
త క్రోధ స్మరణంబులన్ విదళి తోద్య త్కాపసంఘాతు లై
చక్రచ్ఛిన్న శిరస్కు లై మునివచ శ్శాపావధి ప్రాప్తు లై
చక్రిం జెందిరి [2]వారె పార్శ్వచరు లై సారూప్య భావంబునన్. 25

వ. అనిన విని ధర్మనందనుం డిట్లనియె. 26

క. బాలున హరిపద చింతా, శీలున సుగుణాలవాలు శ్రీమ న్మేధా
జాలున సంతోషింపక, యేలా శిక్షించె? రాక్షసేంద్రుం డనఘా! 27

క. పరిభూత వ్యథనంబులు, నిరుపమ సంసారజలధి నిర్మథనంబుల్
నరకేసరి కథనంబులు, పరిరక్షిత దేవ యక్ష ఫణి మిథునంబుల్. 28

వ. మునీంద్రా! వినుపింపు మనిన నారదుం డిట్లనియె.

అధ్యాయము — 3

కమలోదరుచేత సహోదరుండు హతుం డయ్యె నని విని, హిరణ్యకశిపుఁడు రోష శోక దందహ్యమాన మానసుం డై ఘూర్ణిల్లుచు, నాభీల దావదహన జ్వాలా [3]కరాళంబు లయిన విలోకనజాలంబుల గగనంబునం బొగ లెగయ నిరీక్షింపుచుఁ, దటిల్లతాంకుర సంకాశ ధగద్ధగిత దంతసందష్ట దశనచ్ఛదుండును, నదభ్ర భయంకర భ్రుకుటిత ఫాలభాగుండును, నిరంత రాశాంత దురంత వైరవేగుండును నై మహాప్రభాజాల జటాలం బగు శూలంబుఁ గేల నందుకొని సభామండపంబున నిలువంబడి, త్రిమస్తక, త్రిలోచన, శకుని, శంబర, శత బాహు, నముచి, హయగ్రీవ, పులోమ, విప్రచిత్తి ప్రముఖులై న దైత్య దానవుల నాలోకించి యిట్లనియె. 29

శా. నాకుం దమ్ముఁడు మీకు నెచ్చెలి రణ న్యాయైక దక్షుండు బా
హా కుంఠీకృత దేవయక్షుఁడు హిరణ్యాక్షుండు వానిన్ మహా
సౌకర్యాంగముఁ దాల్చి దానవవధూ సౌకర్యముల్ నీఱుగా
వైకుంఠుండు వధించి పోయె నఁట యీ వార్తాస్థితిన్ వింటిరే! 30

1. కైకేశి (హ.తం.) 2. వారు (తం. వా.) 3. విశాలంబులయిన (హ.)

చ. [1]వనముల [2]నుండు జొచ్చు మునివర్గములోపల [3]ఘోణి గాడు సం
జనన మెఱుంగ రెవ్వరును జూడ యొకింతయు లేదు తన్ను డా
సిన మఱి డాయు [4]వెంటబడి చిక్కక చిక్కుడు వీని నొక్క కీ
లున మనమెల్ల లోబడక లోబడ బట్టుకొనంగవచ్చునే? 31

సీ. భుజశక్తి నాతోడ బోరాడ శంకించి మున్నిట మునిగిన మునుగు గాక
యలయించి పెనగు నా యచల సంభ్రమమున కెఱగి వెన్నిచ్చిన నిచ్చు గాక
జగడంబు నైపక సౌకర్య కాంక్షి యై యిల గ్రింద నీగిన నీగు గాక
క్రోధించి యటుగాక కొంత పౌరుషమున హరిభంగి నడరిన నడరు గాక

గీ. కఠిన శూలధార గంఠంబు విదళించి
వాని శోణితమున వాడి మెఱసి
మ త్సహోదరునకు మహి దర్పణము నేసి
[5]మీద వత్తు మీకు మేలు దెత్తు. 32

క. ఖండిత మూలద్రుమమున, [6]నెండిన విటపములభంగి నీతడు వడ నా
ఖండలముఖ్యులు వడుదురు, భండనమున నితడు దమకు బ్రాణము లగుటఁ.

సీ. పొండు దానవులార! భూసురక్షేత్ర సంగత యైన భూమికి గములు గట్టి
మహి దప స్స్వాధ్యాయ మౌనవ్రతస్థుల వెదకి ఖండింపుడు విష్ణు డనగ
నన్యు డొక్కుడు లేడు యజ్ఞంబు వేదంబు నతడె భూదేవ క్రియాది మూల
మతడె దేవర్షి పిత్రాది లోకములకు ధర్మాదులకు మహాధార మతడె

గీ. యే స్థలంబున గో భూసురేంద్ర వేద
వర్ణ ధర్మాశ్రమంబులు వరుస నుండు
నా స్థలంబుల కెల్ల మీ రరిగి చెఱిచి
దగ్ధములు నేసి రండు మీ దర్ప మొప్ప. 34

వ. అని యిట్లు నిర్దేశించిన, దివిజమర్దను నిర్దేశంబులు శిరంబున ధరియించి, రక్క
సులు వెక్కుండ్రు భూతలంబునకుం జని. 35

సీ. గ్రామ పుర క్షేత్ర ఖర్వట ఖేట ఘో షారామ నగరాశ్రమాదికములు
గాలిచి కొలఁకులు గలఁచి ప్రాకార గోపుర సేతువులు ద్రవ్వి పుణ్యభూజ
చయముల ఖండించి సౌధ ప్రపా గేహ పర్ణశాలాదులు పాడుచేసి
సాధు గో బ్రాహ్మణ సంఘంబులకు హింస గావించి వేదమార్గములు చెఱిచి

1. వనములనుండఁ జొచ్చు (హ.) 2. సంచరించు (హ.) 3. ఘోణిగాడు (ట.) 4. వెంటబడ చిక్కుడు, స్రుక్కుడు. కొన్ని ప్రాఁత ప్రతులు. 5. మెఱసివత్తు(క.) 6. నెండేటి (హ.చ.) నెండెడి (ట.)

ఆ. కుతలమెల్ల నిట్లు కోలాహలంబుగా
దైత్యులాచరింపఁ దల్లడిల్లి
నష్టమూర్తు లగుచు నాకలోకము మాని
యడవులందుఁ జొచ్చి రమరవరులు. 36

వ. అంత హిరణ్యకశిపుండు దుఃఖితుండై, మృతుం డైన సోదరునకు నుదకప్రదా
నాది కార్యంబు లాచరించి, యతని బిడ్డ లగు శకుని, శంబర, కాలనాభ, మదో
త్కచ ప్రముఖుల నూఱడించి, వారలఁ దల్లితోఁ గూడ హిరణ్యాక్షుని భార్యల
నందఱ రావించి, తమ తల్లి యైన దితి నవలోకించి యిట్లనియె. 37

శా. నీరాగార నివిష్ట పాంథుల క్రియన్ నిక్కంబు సంసార సం
చారుల్ వత్తురు కూడి విత్తురు సదా సంగంబు లే దొక్కచో
ఁజూరుల్ వోయెడి త్రోవఁ బోయెను భవ త్సూనుండు దల్లీ! మహా
శూరుం డాతఁడు త ద్వియోగమునకున్ శోకింప నీ కేటికిన్. 38

సీ. సర్వజ్ఞుఁ డీశుండు సర్వాత్ముఁ డవ్యయుఁ డమలుండు సత్యుఁ డనంతుఁ డాద్యుఁ
డాత్మరూపంబున నఖ్రాంతమును దన మాయాప్రవర్తన మహిమవలన
గుణములఁ గల్పించి గుణసంగమంబున లింగశరీరంబు లీలఁ దాల్చి
కంపిత జలములోఁ గదలెడిక్రియఁ దోఁచు పాదపంబులభంగి భ్రామ్యమాణ

ఆ. చక్షువుల ధరిత్రి చలిత యై కానంగఁ
బడినభంగి వికల భావరహితుఁ
డాత్మమయుఁడు కంపితాంతరంగంబునఁ
గదలినట్ల తోఁచుఁ గదలఁ డతఁడు. 39

—: బాలవేషము దాల్చిన యముండు దెలిపెడు సుయజ్ఞోపాఖ్యానము :—

వ. అవ్వా! యి వ్విధంబున లక్షణవంతుండు గాని యీశ్వరుండు లక్షితుండై, కర్మ
[1]సంసరణంబున యోగవియోగంబుల నొందించు. సంభవ వినాశ శోక వివేకా
వివేక చింతా స్మరణంబులు వివిధంబులు. ఈ యర్థంబునకుఁ బెద్దలు ప్రేతబంధు
యమ సంవాదం బను నితిహాసంబు నుదాహరింతురు. వినుఁడు; నెప్పెద. [2]ఉశీ
నరదేశంబునందు సుయజ్ఞుం డను రాజు గలండు. అతండు శత్రువులచేత
యుద్ధంబున నిహతుం డై యున్న యెడ. 40

1. సంస్మరణంబున (హ.) 2. ఉసీనర (హ.)

సీ. చినిఁగిన బహురత్న [1]చిత్ర వర్మంబుతో రాలిన భూషణ రాజితోడ
భీకర బాణనిర్భిన్న వక్షముతోడ తఱచుఁ గాఱెడు శోణితంబుతోడఁ
గీర్ణ మై జాఱిన కేశబంధముతోడ రయ రోష [2]దష్టాధరంబుతోడ
నిమిషహీనం బైన నేత్రయుగ్మముతోడ భూరజోయుత ముఖాంబుజముతోడఁ

ఆ. దునిసి పడిన దీర్ఘ దోర్దండములతోడ
జీవరహితుఁ డగు నుశీనరేంద్రుఁ
జుట్టి బంధుజనులు సొరిది నుండఁగ భయా
క్రాంత లగుచు నతని కాంతలెల్ల. 41

శా. ప్రస్తాకంపిత కేశబంధములతో సంభిన్న హారాళితో
హస్తాబ్జంబులు సాఁచి మోదుకొనుచుఁ హా! నాథ! యంచుఁ బహు
ప్రస్తావోక్తులతోడ నేడ్చిరి వగఁ బ్రాణేశు పాదంబుపై
నస్తోక స్తన కుంకుమారుణ వికీర్ణాస్రంబు వర్షింపుచుఁ. 42

మ. అనఘా! నిన్ను నుశీనరప్రజల కర్థానంద సంధాయిగా
మును నిర్మించిన బ్రహ్మ నిర్దయత నున్మూలించెనే? వీరికిఁ
దనయశ్రేణికి మాకు దిక్కు గలదే? ధాత్రీశ! నీబోఁటికిఁ
జనునే? పాసి చనంగ భ్రాతృజనులఁ సన్మిత్రులఁ బుత్రులఁ. 43

మ. జనలోకేశ్వర! నిన్నుఁ బాసిన నిమేషంబుల్ మహాబ్దంబు లై
చను లోకాంతరగామి వై మరల కీ చందంబున న్నీవు వో
యిన [3]నె బ్భంగిఁ జరింతు మొల్లము గదా! యీ లోకవృత్తంబు నేఁ
డనలజ్వాలలఁ జొచ్చి వచ్చెదము నీ యంఘ్రిద్వయిం జూడఁగఁ. 44

వ. అని యిట్లు రాజభార్య లా రాజశవంబు డగ్గఱి విలపింపం, బ్రొద్దు గ్రుంకెడు సమయంబున వారల విలాపంబులు విని, బాలకుం డై యముండు సనుదెంచి, ప్రేతబంధులం జూచి యి ట్లనియె. 45

ఉ. మచ్చిక వీరికెల్ల [4]బహుమాత్రము చోద్యము దేహి పుట్టుచుఁ
జచ్చుచునుండఁ జూచెదరు చావక మానెడువారిభంగి నీ
చచ్చినవారి కేడ్చెదరు [5]చావుకు నొల్లక డాఁగవచ్చునే?
యెచ్చటఁ బుట్టె నచ్చటికి నేగుట నై జము ప్రాణికోటికిఁ. 46

1. జీర్ణ (క.) 2. దంష్ట్రాధరంబు (హం.వా.) 3. మేమెట్లు (తం.వా.) 4. బహుమాత్రపు (చ.)
5. చావున కొల్లక (తం.వా.)

క. జననీజనకులఁ బాసియు, ఘన వృకముల బాధపడక కడుఁబిన్నల మై
మనియెద మెవ్వఁడు గర్భం, బున మును పోషించె వాఁడె పోషకుఁ డవిలన్.47

క. ఎవ్వఁడు సృజించుఁ బ్రాణుల, నెవ్వఁడు రక్షించుఁ ద్రుంచు నెవ్వఁ డనంతుం
డెవ్వఁడు విభుఁ డెవ్వఁడు వాఁ, డీ విధమున [1]మనుచుఁ బెనుచు హేలారతుఁ డై.

ఆ. ధనము వీథిఁ బడిన దైవవశంబున
నుండుఁ బోవు మూల నున్న నైన
నడవి రక్షలేని యబలుండు వర్ధిల్లు
రక్షితుండు మందిరమునఁ జచ్చు. 49

క. కలుగును మతి లేకుండును, గల భూతము లెల్లఁ గాలకర్మవశము లై
[2]యిలఁ బడియుఁ బ్రకృతిఁ ద ద్గుణ, కలితుఁడు గాఁ డాత్మమయుఁ
డగమ్యుఁడు దలఁపన్. 50

సీ. పాంచభౌతిక మైన భవనంబు దేహంబు పురుషుండు దీనిలోఁ బూర్వకర్మ
వశమున నొకవేళ వర్ధించు దీపించు తఱి యైన నొకవేళ తలఁగిపోవు
చెడునేని దేహంబు చెడుఁ గాని పురుషుండు చెడఁ డాతనికి నింతచేటు లేదు
పురుషునికిని దేహపుంజంబునకు వేఱు గాని యేకత్వంబు గానరాదు

ఆ. దారువుల వెలుంగు దహనుని కైవడిఁ
గాయములఁ జరించు గాలిభంగి
నాశలీన మైన నభము చాడ్పున వేఱు
దెలియ వలయు దేహి దేహములకు. 51

52

వ. అని మఱియు ని ట్లనియె.

సీ. భూపాలకుఁడు నిద్రపోయెడి నొండేమి విలపింప నేటికి? వెఱ్ఱులార!
యెవ్వఁడు భాషించు నెవ్వఁ డాకర్ణించు నట్టివాఁ డెన్నఁడో యరిగినాఁడు
ప్రాణభూతుం డైన పవనుఁ డాకర్ణింప భాషింప నేరఁడు ప్రాణి దేహ
ములకు వేఱై తాను ముఖ్యుఁ డై యింద్రియవంతుఁ డై జీవుండు వలను మెఱయఁ

ఆ. బ్రాభవముల భూతపంచ కేంద్రియ మనో
లింగదేహములను లీలఁ గూడి
విడుచు నన్యఁ డొకఁడు విభుఁడు దీనికి మీరు
[3]వొగల నేల? వగలఁ బొరల నేల? 53

1. మనుపుఁ బెనుపు (హ.); మనుపు దనుపు(ద.) 2. నిలువదు ప్రకృతిం (హ.); నిలువఁబడుఁ బ్రకృతిఁ (తం.); నిలఁబడుఁ బ్రకృతిం (వా.); 3. పొగలనేల వగలఁ బొగలనేల (హ.)

క. ఎందాఁక నాత్మ దేహము, [1]నొందెడు నందాఁక కర్మయోగము లటపైఁ
జెందవు మాయా యోగ, స్పందితు లై రిత్త జాలిఁ బడ నేమిటికిఁ? 54

మ. చెలులుం దండ్రులు దల్లు లాత్మజులు సంసేవ్యుల్ సతుల్ చారు నిర్మల గేహంబు లటంచుఁ గూర్తురు మహా మాయాగుణ భ్రాంతు లై
కలలోఁ దోఁచిన [2]యర్థముల్ నిజములే? కర్మానుబంధంబులం
గలుగుఁ గాక సంగము లేక మాను పిదపఁ గర్మాంతకాలంబునఁ. 55

వ. మఱియు, మాయా గుణప్రపంచంబు నెఱింగెడి తత్త్వజ్ఞులు నిత్యానిత్యంబులం గూర్చి సుఖదుఃఖంబులం జెందరు. అజ్ఞులు గొందఱు యోగవియోగంబులకు సుఖదుఃఖంబుల నొందుదురు. తొల్లి యొక్క మహాగహనంబున విహంగంబులకు నంతక భూతుం డైన యెఱుకు గలఁడు. అతండు ప్రభాతంబున నొక్కనాఁడు లేచి వాటం బైన వేఁట తమకంబున, 56

క. వల లురులు జిగురుఁ గండెలుఁ, జలిదియుఁ జిక్కంబు ధనువుళరములుఁ గొనుచుం
బులుఁగులఁ బట్టెడు వేడుక, [3]నలుకుడు వెడలంగఁ గదలి యడవికి నడచెఁ. 57

వ. ఇట్లడవికిం జని తత్ప్రదేశంబునందు. 58

క. కట్టలుకఁ [4]దడక చాటునఁ, బిట్టల [5]నురిగోలఁ దిగిచి బిరుసున తెక్కల్
పట్టి విఱిచి చిక్కములోఁ, బెట్టుచు విహరించె లోకభీకర లీలఁ. 59

వ. మఱియు, నానావిధంబు లగు శకుంతంబుల నంతంబు నొందింపుచు, సకల పక్షి సంహార సంరబ్ధకరుం డైన లుబ్ధకుండు, దన ముందటఁ గాలచోదితం బై సంచరింపుచున్న కుళింగపక్షిమిథునంబుఁ గనుంగొని, యందుఁ గుళింగి నురిం దిగిచి యొక్క చిక్కంబులో వైచినం జూచి, దుఃఖించి, గుళింగపక్షి యిట్లనియె.

చ. అడవుల మేఁత మేసి మన మన్యుల కెన్నఁడు నెగ్గుసేయ కి
క్కడ విహరింప నేఁ డకట! కట్టిఁడి బ్రహ్మ కిరాతు చేతిలోఁ
బడు మని వ్రాసెనే? నుదుటఁ బాపపు దైవము కంటి కింత యె
క్కుడు బరు వయ్యెనే బ్రతుకు? కోమలి? యే మననేర్తుఁ [6]జెల్ల రే! 61

క. ఒకమాటు మనల నందఱఁ, బ్రకటించి కిరాతువలలఁ బడఁజేయక ని
[7]న్నొకటిఁ వలఁ బడఁజేసిన, వికటీకృత దక్ష మైన విధి నే మందుఁ? 62

1. నుండెడు(హ.) 2. యోగముల్ (ట.తం.) 3. అలుగులు (తం. వా.) 4. తడుకు (తం.వా.)
5. మఱిఁగోల (హ.) 6. చెప్పవే (క.) 7. ఒకటిన్ (హ.వా.)

ఉ. తెక్కలురావు పిల్లలకు తేపటి నుండియు మేత గానమీ
బొక్కుచుఁ గూటిలో నెగసి పోవఁగ నేరవు మున్ను తల్లి [1]యే
దిక్కున నుండి వచ్చు నని త్రిప్పని చూడ్కుల నిక్కి నిక్కి నల్
దిక్కులు చూచుచున్న వతిదీనత నెట్లు భరింతు ? నక్కటా ! 63

వ. అని యి ట్లిధంబున. 64

క. కుంఠిత నాదముతోడను, గంఠము శోషింప వగచు ఖగమును హననో
ద్యంతుం డైన కిరాతుఁ డ, కుంఠిత గతి నేనె నొక్కకోలన్ గూలన్. 65

క. కాలము వచ్చిన శబరుని, కోలం ధరఁ గూలె ఖగము ఘోషముతోడన్
కాలము డాసిన నేలం, గూలక పో వశమె ? యెట్టి గుణవంతులకున్. 66

ఉ. కావున మీరు చచ్చుతఱిఁ గానరు చచ్చి ధరిత్రిఁ బడ్డ ధా
త్రీవిభు దేహముం గదిసి దీనత నేడువనేల ? పొండు చిం
తావశులార! వత్సర శతంబుల కైన నిజేశు చక్కికిం
బోవుట దుర్లభంబు మృతిఁ బొందినవారలు నేర వత్తురే ? 67

వ. అని యిట్లు కపట బాలకుం డై క్రీడించుచున్న యమున యుపలాలనాలాపంబులు విని సుయజ్ఞుని బంధువు లెల్ల వెఱఁగు పడి,సర్వప్రపంచంబు నిత్యంబు గాదని తలంచి, శోకంబు మాని, సుయజ్ఞునికి [2]సాంపరాయిక కృత్యంబులు నేసి చనిరి. అంత నంతకుం డంతర్హితుం డయ్యె. అని చెప్పి హిరణ్యకశిపుండు దన తల్లినిఁ, దమ్మునిఁ, భార్యలం జూచి యిట్లనియె. 68

క. పరు లెవ్వరు ? దా మెవ్వరు ?, పరికింపఁగ నేక మగుట భావింపరు త
త్పరమజ్ఞానము లేమినిఁ, బరులును మే మనుచుఁ దోఁచుఁ బ్రాణుల కెల్లన్. 69

వ. అని తెలియం బలికిన, హిరణ్యకశివుని వచనంబులు విని, దితి కోడండ్రునుం, దానును, శోకంబు మాని, తత్త్వవిలోకనంబు గలిగి, లోకాంతర గతుం డైన కొడుకునకు వగవక చనియె.అని చెప్పి నారదుండు ధర్మనందనునకు నిట్లనియె.

అధ్యాయము — 8

క. అజరామర భావంబును, ద్రిజగద్రాజ్యంబు నప్రతిద్వంద్వము దో
ర్విజితాఖిల శాత్రవమును, గజరిపు బలమును హిరణ్యకశిపుఁడు గోరెన్. 71

వ. ఇట్లు గోరి, మందరాచల ద్రోణికిం జని, యందుఁ గాలిపెనుప్రేల నేల నిలువం బడి యూర్ధ్వబాహుం డై,మిన్ను చూచుచు,వాఁడి మయూఖంబుల తోడి ప్రళయ

1. యీ దిక్కున (తం.వా.) 2. సాంప్రదాయిక (ట.)

కాలభానుండునుం బోలె దీర్ఘ జటారుణ ప్రభాజాలంబులతోడ నెవ్వరికిం దేతిచూడ రాక, పరమ దారుణం బైన తపంబు నేయుచుండె. నిర్జరులు నిజస్థానంబుల నుండిరి. అంత. 72

మ. అదరెం గుంభిని సాద్రియై కలఁగె నే డంభోనిధుల్ తారకల్
చెదరెన్ సగ్రహసంఘ లై దిశలు విచ్ఛిన్నాంత లై మండెఁ బె
ల్లదరెన్ గుండెలు జంతుసంహతికి నుగ్రాచార దై త్యేంద్ర [1]మూ
ర్ధ దిశోద్ధూత సధూమ హేతిపటలోదంచ త్తపోవహ్నిచేన్. 73

వ. ఇట్లు త్రైలోక్య సంతాపకరం బైన దైత్యరాజ తపో దహన విజృంభణంబు నైరింపక, నిలింపులు నాకంబు విడిచి, బ్రహ్మలోకంబునకుం జని, లోకేశ్వరుం డైన బ్రహ్మకు వినతు లై, యి ట్లని విన్నవించిరి. 74

క. దితికొడుకు తపముచేఁడిమి, నతితప్తుల మైతి మింక నలజడి నమరా
వతి నుండ వెఱతు మె య్యది, గతి మాకును దేవదేవ ! కారుణ్యనిధీ ! 75

శా. శంకాలేశము లేదు దేవ ! త్రిజగత్సంహారమున్ దేవతా
సంకోచంబును వేదశాస్త్ర పదవీ సంక్షేపమున్ [2]జాల నే
వంకన్ [3]జేతు నటంచు దుస్సహ తపోవ్యావృత్తి చిత్తంబులో
సంకల్పించె నిశాచరుండు ప్రతిసంస్కారంబు చింతింపవే ! 76

శా. నీ వే రీతి తపోబలంబున జగనిర్మాణమున్ జేసి యీ
దేవాధీశులకంటె నెక్కుడు సిరిం దీపించి తి బ్భంగిఁ దా
నీ విశ్వంబుఁ దపస్సమాధి మహిమఁ హింసించి వేఱొక్క వి
శ్వావిర్భావకరత్వ శక్తి మదిలో నర్థించినాఁ డీశ్వరా ! 77

వ. అదియునుం గాక కాలాత్మ లగు జీవాత్మల కనిత్యత్వంబు గలుగుటంజేసి తపో యోగ సమాధి బలంబునం దనకు నిత్యత్వంబు సంపాదింతు నని తలంచినాఁడు. అని మఱియు నిట్లనిరి. 78

మ. భవదీయం బగు నున్నతోన్నత మహాబ్రహ్మక పీఠంబు సం
స్తవనీయం బగు భూతియున్ [4]విజయముఁ సౌఖ్యంబు సంతోషముఁ
భువన శ్రేణికి నిచ్చు దైత్యుని తపస్సూఫ్తి న్నివారించి యో
భువనాధీశ్వర ! కావవే ! భువనముల్ పూర్ణ ప్రసాదంబునఁ. 79

1. మూర్ధ్న (హ.) 2. లేక (తం.వా.) 3. లేవ (తం. వా.) 4. విభవమున్ (హ.చ.బ.)

—: బ్రహ్మదేవుండు హిరణ్యకశిపునకు వరము లిచ్చుట :—

వ. అని దేవతలు విన్నవించిన స్వయంభూతుండును, భగవంతుండు నైన నలు మొగంబుల [1]ప్రోడ భృగు దక్షాదులతోడ మందరపర్వతంబునకు వచ్చి, యందు నియమ యుక్తుండును, బిపీలికావృత మేదో మాంస చర్మ రక్తుండును, వల్మీక తృణ వేణుపటల పరిచ్ఛన్నుండును, మహా తపః ప్రభావ సంపన్నుండును నైన నీరంధ్ర నిబిడ నీరదనికర నివిష్ట నీరజబంధుండునుం బోలె నివసించి యున్న నిర్జరారాతిం జూచి, వెఱగుపడి, నగుచు ని ట్లనియె. 80

మత్తకోకిల. ఓ సురారికులేంద్ర! యీ క్రియ నుగ్ర మైన తపంబు ముఁ
చేసి చూపినవారు లే రిఁక జేయువారును లేరు నే
నీ సమాధికి మెచ్చితిఁ విను నీ యభీష్టము లిత్తు నా
యాస మేటికి? లెమ్ము [2]లెమ్ము మహాత్మ! కోరుము కోరికల్. 81

శా. దంశవ్రాతములుఁ బిపీలికలు మేదఃక్రవ్య రక్తంబులఁ
సంశీర్ణంబులు నేసి పట్టి తినఁగా శల్యావశిష్టుండ వై
వంశచ్ఛన్న తృణావశీ యుత మహావల్మీకమం దింద్రియ
భ్రంశం బెంతయు లేక [3]నీవు నిలువం ప్రాణంబు [4]లెట్లుండెనో. 82

ఉ. ఉత్సుకతఁ జలాన్నముల నొల్లక యీ క్రియ నూఱు దివ్యసం
వత్సరముల్ శరీరమున వాయువులఁ నిలుపంగ వచ్చునే?
యుత్సవ మయ్యెఁ జూచి మము నుగ్రతపంబున గెల్చి తీవు నే
వత్సలత న్నినుం గదియ వచ్చితిఁ గోరిక లెల్ల నిచ్చెదన్. 83

వ. అని పలికి వనమషికా పిపీలికా భక్షితం బైన రక్షోవిభుని దేహంబుమీఁదం గమండలుజలంబులు ప్రోక్షించిన, నద్దానవేంద్రుండు కమలాసన కరకమల కమనీయ కనకమయ దివ్యామోఘ కమండలు నిర్గత నిర్మల నీరధారా బిందుసందోహ సంసిక్త సకలాంగుం డై, తపంబు సాలించి, సాంద్ర కీచక సంఘాత సంచాదిత వామలూరుమధ్యంబు వెలువడి, మహాప్రభావ బల సౌందర్య తారుణ్య సహితుం డును, వజ్రసంకాశ దేహుండును, దప్త సువర్ణ వర్ణుండును నై నీరనేంధన నికర నిర్గత వహ్నియుంబోలె వెలుంగుచుఁ జనుదెంచి. 84

మ. దివిజానీకవిరోధి మ్రొక్కఁ గని వాగ్దేవీ మనోనేతకున్
సవిశేషోత్సవ సంవిధాతకు నమత్సంత్రాతకుఁ ప్తపో
నివహాభీష్ట వరప్రదాతకు జగన్నిర్మాతకున్ ధాతకున్
వివిధప్రాణి లలాటలేఖన మహావిద్యానుసంధాతకున్. 85

1. వేల్పుప్రోడ (హ.వా.) 2. వేగ (హ.) 3. నీకు (తం.వా.) 4. ఎట్లోర్చునో (క.బ.) ఎట్లోర్చెనో (తం.)

వ. ఇట్లు దైత్యేశ్వరుండు దివి నున్న హంసవాహనునకు ధరణీతలంబున దండ ప్రణామం బాచరించి, సంతోష బాష్పసలిల సంవర్ధిత పులకాంకురుం డై యంజలి చేసి, కంజగర్భునిమీఁద దృష్టి యిడి, గద్గదస్వరంబున నిట్లని స్తుతియించె. 86

సీ. కల్పాంతమున నంధకార [1]సంవృత మైన జగము నెవ్వఁడు దన సంప్రకాశ
మున [2]వెలుఁగింపుచు మూఁడుభంగుల రజస్సత్త్వ తమోగుణ[3]సహితుఁ డగునుఁ
గల్పించు రక్షించుఁ గడపటఁ బ్రహరించు నెవ్వఁ డాద్యుఁడు సర్వహేతు వగుచు
శోభితుం డై స్వయంజ్యోతి యై యొక్కట విలసిల్లు నెవ్వఁడు విభుత మెఱసి.

ఆ. సమయ మైన మానస ప్రాణ బుద్ధీంద్రి
యములతోడ నెవ్వఁ డలఘు మహిమ
[4]నడరు నట్టి సచ్చిదానందమయునకు
మహితభక్తి నే నమస్కరింతు. 87

వ. దేవా ! నీవు ముఖ్యప్రాణం బగుటంజేసి ప్రజాపతివి. మనో బుద్ధి చిత్తేంద్రియంబులకు నధీశ్వరుండవు. మహాభూతగణంబులకు నాధారభూతుండవు. త్రయీతనువునం గ్రతువులు విస్తరింతువు. సకల [5]విద్యాకళలు నీ తనువు. [6]సర్వార్థసాధకులకు సాధనీయుండవు. †(ఆత్మనిష్ఠా గరిష్ఠులకు ధ్యేయం బగు నాత్మవు.) కాలమయుండ వై జనులకు నాయుర్నాశంబుఁ జేయుదువు. జ్ఞాన విజ్ఞాన మూర్తివి. ఆద్యంత రహితుండవు. అంతరాత్మవు, త్రిమూర్తులకు మొదలైన పరమాత్మవు. జీవలోకంబునకు జీవాత్మవు. నీవ సర్వంబును. నీవు గానిది లేశంబును లేదు. వ్యక్తుండవు గాక పరమాత్మవై, పురాణపురుషుండ వై, యనంతుండ వైన నీవు ప్రాణేంద్రియ మనో బుద్ధి గుణంబుల నంగీకరించి, పరమేష్ఠి పదవిశేషంబున నిలిచి, స్థూలశరీరంబునంజేసి యింతయుం బ్రపంచింతువు. భగవంతుఁడ వైన నీకు మ్రొక్కెద. అని మఱియు నిట్లనియె. 88

క. కోరినవారల కోర్కులు, నేరుపుతో నిచ్చి మనుప నీక్రియ నన్యుల్
నేరరు [7]కరుణాకర, నే! గోరెద నీ విచ్చెదేనిఁ గోరిక లభవా! 89

శా. గాలిం గుంభిని నగ్ని నంబువుల నాకాశస్థలిన్ దిక్కులన్
రేలన్ ఘస్రములన్ దమఃప్రభల భూరి గ్రాహ రక్షో మృగ
వ్యాళాదిత్య నరాది జంతు కలహవ్యాప్తిన్ సమస్తాప్తృశ
స్త్రీళిన్ మృత్యువులేని జీవనము లోకాధీశ! యిప్పించవే! 90

1. సంభృతమైన (హ.) 2. వెలిగించుచు (తం.వా.) 3. జనకుఁడగుచు (జ.ద.) 4. తనరునట్టి (క.ట.డ.) 5. విద్యలు (హ.తం.వా.) 6. తత్పార్థ (చ.ఋ.) † తా. ప. ప్రతులలో లేదు. 7. కరుణాత్మక (క.బ.) 8. పటలి (ట.జ.) ప్రబల (హ.త.బ.)

అధ్యాయము — ౪

వ. అని మఱియు, రణంబులందుఁ దన కెదురులేని శౌర్యంబును, లోకపాలకుల నతిక్రమించు మహిమయును, భువనత్రయ జయంబును, హిరణ్యకశిపుండు గోరిన, నతని తపంబునకు సంతోషించి, దుర్లభంబు లైన వరంబు లన్నియు నిచ్చి, కరుణించి విరించి యిట్లనియె. 91

శా. అన్నా ! కశ్యపపుత్ర ! దుర్లభము లీ యర్థంబు లె వ్వారికిఁ
ము న్నెవ్వారలుఁ గోర రీ వరములఁ మోదించితి న్నీ యెడఁ
నన్నుఁ గోరినవెల్ల నిచ్చితిఁ బ్రవీణత్వంబుతో బుద్ధి సం
పన్నత్వంబున నుండుమీ ! సుమతి వై భద్రైకశీలుండ వై. 92

వ. అని యిట్లు మోఘంబు లైన వరంబు లిచ్చి, దితినందనుచేతం బూజితుం డై యరవింద సంభవుండు బృందారక సందోహ వంద్యమానుం డగుచు, నిజమందిరం బునకుం జనియె. ఇ ట్విధంబున నిలింపారాతి వరపరంపరల సంపాదించికొని. 93

క. సోదరుఁ జంపిన పగకై, యాదర మించుకయు లేక యసురేంద్రుఁడు కం
జోదరు పై వైరము దు, ర్మాదరతుం డగుచుఁ జేసె మనుజాధీశా ! 94

సీ. ఒకనాఁడు గంధర్వ యూథంబు బరిమార్చు దివిజుల నొకనాఁడు దెరలఁ దోలు
భుజగుల నొకనాఁడు భోగంబులకుఁ బాపు గ్రహముల నొకనాఁడు గట్టివైచు
నొకనాఁడు యక్షుల నుగ్రత దండించు నొకనాఁడు విహగుల నొడిసిపట్టు
నొకనాఁడు సిద్ధుల నోడించి బంధించు మనుజుల నొకనాఁడు మదము లడఁచు

తే. కడిమి నొకనాఁడు కిన్నర ఖచర సాధ్య
చారణ ప్రేత భూత పిశాచ వన్య
సత్త్వ విద్యాధరాదుల సంహరించు
దితితనూజుండు దుస్సహతేజుఁ డగుచు. 95

క. [1]అట్టళ్ళతోడఁ గోటలు, కట్టలుకం గూలఁ ద్రోచి క్రవ్యాదులతోఁ
జుట్టువిడిసి దిక్పాలుర, [2]పట్టణములు గొనియె నతఁడు బలమున నధిపా ! 96

క. కృశ లై సంప్రాపిత దు, ర్దశ లై సర్వంకషోగ్ర లై తేయాజ్ఞా
వశ లై నిశలును దినములు, దిశ లెల్లను గట్టువడియె దీనత ననఘా ! 97

వ. మఱియు, నద్దానవేంద్రుండు విద్రుమ [3]సోపానంబులును, మరకతమణిమయ ప్రదేశంబులును, వైడూర్య రత్న స్తంభసముదయంబులును, చంద్రికాసన్నిభ

1. అట్టములతోడ (ట.) 2. పట్టణములు చూరగొనియె బలమున నధిపా (క.) 3. సోపానంబులను (హ.)

స్ఫటికసంఘటిత కుడ్యంబులును, బద్మరాగపీఠ కనకకవాట గేహళీ విటంక వాతాయనంబులును, విలంబమాన ముక్తాఫలదామవితాన శోభిత ధవళ పర్యంకంబులును, వివిధ విచిత్ర విమానంబులును, నిరంతర సురభి కుసుమ ఫల భరిత పాదప మహోద్యానంబులును, హేమారవింద సౌగంధిక బంధుర సరోవరంబులును, రమణీయరత్న ప్రాసాద విశేషంబులును, మనోహర పరిమళ శీతల మందమారుతంబులును, మృదు మధుర నినద కీర కోకిలకుల కోలాహలంబులును, గలిగి, విశ్వకర్మనిర్మితం బై, త్రైలోక్య రాజలక్ష్మి శోభితం బైన మహేంద్రభవనంబు సొచ్చి. 98

మ. దితిపుత్రుండు జగత్త్రయైక విభుఁ డై దేవేంద్ర సింహాసనో
ద్ధతుఁ డై యుండ [1]హరాచ్యుతాంబుజభవుల్ దప్పంగ భీతిఁ సమా
గతులై తక్కిన యక్ష కిన్నర మరు ద్గంధర్వ సిద్ధాదు లా
నతులై కానుక లిచ్చి [2]కొల్తు రతనిన్ నానా ప్రకారంబులఁ. 99

శా. ఏ దిక్పాలురఁ జూచి నేఁ డలుగునో? యే దేవు బంధించునో?
యే దిగ్భాగముమీఁద దాఁడి చనునో? యే ప్రాణులం జంపునో?
యీ దైత్యేశ్వరుఁ డంచు నొండొరులు దా రింద్రాదు లాస్థానభూ
వేదిఁ మెల్లన నిక్కి చూతురు భయావిర్భూత రోమాంచు లై. 100

సీ. కోలాహలము మాని కొలువుఁడు సురలార ! [3]తలఁగి దీవింపుఁడు తపసులార!
ఫణ లెత్తకుఁడు నిక్కి పన్న గేంద్రములార! ప్రణతులై చనుఁడు దిక్పాలురార!
గానంబు నేయుఁడు గంధర్వవరులార! సందడిఁ [4]బడకుఁడు సాధ్యులార !
ఆఁడుఁడు నృత్యంబు లప్సరోజనులార ! [5]చేరిక మ్రొక్కఁడు సిద్ధులార !

తే. శుద్ధ కర్పూర వాసిత సురభి మధుర
భవ్య నూతన మైరేయ పానజనిత
సుఖవిలీనత నమరారి సొక్కినాఁడు
శాంతి లేదంద్రు నిచ్చలుఁ జారు లధిప! 101

శా. లీలోద్యాన లతా[6]నివాసములలో లీలావతీ యుక్తుఁ డై
హేలాపాన వివర్ధమాన మద లోలావృత్త తామ్రాక్షుఁ డై
కేళిం [7]దేలఁగ నేను దుంబురుఁడు సంగీత ప్రసంగంబులఁ
[8]వాలాయంబు గరంగఁజేయుదుము దేవద్వేషి నుర్వీశ్వరా ! 102

1. సరోరుహాసనభవుల్ (క.) 2. కొల్చి (చ.) 3. తవిలి (బ.) 4. బలుకుఁడు (హ.క.బ.)
5. చేరక (హ.); చెదరక (జ.) 6. వితానములలో (క.జ.) 7. జేయఁగ (హ.) 8. వాలాయించి (క.బ.)

క. యాగములు బుధులు ధరణీ, భాగములం జేయుచుండఁ బఱతెంచి హవి
ర్భాగములు దాన కైకొనుఁ, [1]జాగింపఁడు దైత్యుఁ డమరసంఘంబునకున్.103

సీ. సకల మహాద్వీప సహిత విశ్వంభరా స్థలిని దున్నక పండు సస్యచయము
కామధేన్వాదుల కరణి నర్థులు గోరు కోర్కలు గగనంబు గురియుచుండు
వననిధు లేడును వాహినీ [2]సందోహములును వీచుల రత్నములు వహించు
నుర్వీరుహంబులు [3]నొక్క కాలంబున నఖిలర్తు గుణముల నతిశయిల్లు

తే. నంబుసంపూరిత ద్రోణు లగుచు నొప్పు
పర్వతంబులు సకల దిక్పాల వివిధ
గుణము లెల్లను దానె కైకొనుచు దైత్య
విభుఁడు త్రైలోక్యరాజ్య సంవృద్ధి [4]నుండ. 104

వ. ఇట్లు సకలదిక్కులు నిర్జించి, లోకైక నాయకుం డై, తన యిచ్ఛాప్రకారంబున నింద్రియసుఖంబు లనుభవింపుచుం, దనియక శాస్త్రమార్గంబు నతిక్రమించి, విరించి వరజనిత దుర్వార గర్వాతిరేకంబున సురవైరి యైశ్వర్యవంతుం డై పెద్దకాలంబు రాజ్యంబు సేయునెడ. 105

ఉ. ఎన్నఁడు మాకు దిక్కు గల? దెన్నఁడు దైత్యుని బాధ మాను? మే
మెన్నఁడు వృద్ధిఁ బొందఁగల? మెవ్వఁడు రక్షకుఁ? డంచు దేవతా
కిన్నర సిద్ధ సాధ్య ముని ఖేచరనాయకు లాశ్రయించి రా
పన్నగతల్ప భూరి భవబంధ విమోచనుఁ బద్మలోచనున్. 106

వ. ఇట్లు దానవేంద్రుని యుగ్రదండంబునకు వెఱచి, యనన్య శరణ్యు లై రహస్యంబున నందఱుం గూడికొని. 107

ఉ. ఎక్కడ నున్నవాఁడు, జగదీశ్వరుఁ డాత్మమయుండు మాధవుం,
[5]డెక్కడి కేగి శాంతులు మునీశులు భిక్షులు రారు, గ్రమ్మఱన్
[6]దిక్కుల కెల్ల నెక్కుడు తుదిం జొర దిక్కగు నట్టి దిక్కుకున్
మ్రొక్కెద మేము హస్తయుగముల్ ముకుళించి మదీయ రక్షకున్. 108

వ. అని మఱియు, నాహారనిద్రలు మాని. చిత్తంబులు పరాయత్తంబులు గానీక సమాహిత బుద్ధు లై భగవంతుండును, మహాపురుషుండు, మహాత్ముండును, విశుద్ధ జ్ఞానానందమయుండు నైన హృషీకేశునకు నమస్కరించుచున్న యెడ,

1. సాగింపడు (క.ట.త.జ.డ.బ.) చాగింపడు (హ.) 2. సంఘాత (జ.ద.బ.) 3. నురు లతాజాలంబు (తం) 4. నొంది (హ.) 5. ఎక్కడికేఁగె (హ.) 6. దిక్కులనెల్ల నెక్కడ (హ.)

మేఘరవసమాన గంభీరనినదంబున దిశలు ప్రేమోయించుచు, సాధులకు నభయంబు గావింపుచు, దృశ్యమానుండును గాక పరమేశ్వరుం డైన హరి యిట్లనియె.

మ. భయముం జెందకు[1]డయ్య! నిర్జరవరుల్ భద్రంబు మీ కయ్యెడిన్
జయమున్ లాభము భూతసంతతికి మత్సందర్శన ప్రాప్తి న
వ్యయ మై చేరు నెఱుంగుదుఁ దితిసుత వ్యాపార భాషావిప
ర్యయముం గాలము గూడఁ జంపెదఁ జనుం డందాఁక మీ ప్రోవలన్. 110

ఆ. శుద్ధ సాధులందు సురలందు శ్రుతులందు
గోవులందు విప్రకోటియందు
[2]ధర్మపదవియందుఁ దలఁగి నాయందు వాఁ
డెన్నఁ డలుగు నాఁడె హింసఁ జెందు. 111

క. కన్నకొడుకు శమ దమ సం, పన్నుని నిర్వ్యారుఁ డనక ప్రహ్లాదుని వాఁ
డెన్నఁడు రోషంబున నా, పన్నత నొందించు నాఁడె పట్టి వధింతున్. 112

శా. వేధోదత్త వర[3]ప్రసాద గరిమఁ వీఁ డింతవాఁ డై మిముం
[4]బాధం బెట్టుచునున్న వాఁ డని మదిఁ భావింతు భావించి నే
సాధింపం దటికాదు కావునఁ గడుఁ నెరించితిఁ మీఁదటఁ
సాధింతుఁ సురలార! [5]నేఁడు సనుఁడా! శంకింప మీ కేటికిఁ? 113

వ. అని యిట్లు దనుజమర్దనుండు నిర్దేశించిన, నిలింపులు గుంపులుగొని ప్రొక్కి, రక్కసుండు [6]ప్రక్కుట నిక్కం బని తమతమ దిక్కులం జనిరి. హిరణ్యకశిపు నకు విచిత్రచరిత్రులు నలువురు పుత్రు లుద్భవించిరి. అందు. 114

—: ప్రహ్లాద చరిత్ర :—

సీ. తనయందు నఖిలభూతములందు నొకభంగి సమహితత్వంబున జరుగువాఁడు
పెద్దల బొడగన్న భృత్యునికై వడి చేరి నమస్కృతుల్ నేయువాఁడు
కన్నుదోయికి నన్యకాంత లడ్డం బైన మాతృభావన నేసి మరలువాఁడు
తల్లిదండ్రులభంగి ధర్మవత్సలతను దీనులఁ గావఁ జింతించువాఁడు

తే. [7]సములయెడ సోదరస్థితి [8]జరుపువాఁడు
దైవతములంచు గురువులఁ దలఁచువాఁడు
లీలలందును బొంకులు లేనివాఁడు
లలిత మర్యాదుఁ డైన ప్రహ్లాదుఁ డధిప! 115

1. రయ్య (క.బ.) 2. తప్పి (ట) 3. ప్రభావ (క) 4. బాధంజేయుచు (హ.); బాధల్ పెట్టుచు-అనియుండనగును 5. మీరు సనుడా (క.త.) 6. ప్రుగ్గుట (హ.) 7. సఖుల (హ.) 8. జరుగువాడు (క.చ.ట.డ.); సలుపువాడు (బ).

వ. మఱియును. 116

సీ. ఆకార జన్మ విద్యార్థ [1]వరిష్ఠు డై గర్వ సంస్తంభ సంగతుఁడు గాఁడు
వివిధ మహానేక విషయసంపన్నుఁ డై పంచేంద్రియములచేఁ బట్టువడఁడు
భవ్య వయో బల ప్రాభోవోపేతుఁ డై కామ రోషాదులఁ గ్రందుకొనఁడు
కామినీప్రముఖ భోగము లెన్ని గలిగిన వ్యసనసంసక్తి నా వంకఁ బోఁడు

ఆ. విశ్వమందుఁ గన్న విన్న యర్థములందు
వస్తుదృష్టిఁజేసి వాంఛ యిడఁడు
ధరణినాథ ! దైత్యతనయుండు హరిపర
తంత్రుఁ డై హితాన్యతంత్రుఁ డగుచు. 117

ఆ. సద్గుణంబు లెల్ల సంఘంబు లై వచ్చి
యసురరాజ తనయునందు నిలిచి
పాసి చనవు విష్ణుఁ బాయనివిధమున
[2]నెమ్మి దగిలియుండు నిర్మలాత్మ ! 118

మ. పగవా రైన సురేంద్రులఁ సభలలోఁ బ్రహ్లాదసంకాశులఁ
సుగుణోపేతుల నెందు మే మెఱుఁగ మంచున్ వృత్తబంధంబులన్
బొగడం జొత్తురు సత్కవీంద్రులక్రియన్ భూనాథ ! మీబోఁటి స
ద్భగవద్భక్తులు దైత్యరాజ తనయున్ బాటించి కీర్తింపరే ! 119

క. గుణనిధి యగు ప్రహ్లాదుని, గుణము లనేకములు గలవు గురుకాలమునన్
గణుతింప నశక్యంబులు, ఫణిపతికి బృహస్పతికిని భాషాపతికిఁ. 120

వ. ఇట్లు సద్గుణగరిష్ఠుం డైన ప్రహ్లాదుండు భగవంతుం డైన వాసుదేవునియందు
సహజ నంవర్ధమాన నిరంతర ధ్యానరతుం డై. 120

సీ. శ్రీవల్లభుఁడు దన్నుఁ [3]జేరిన యట్టైన చెలికాఁడ్ర నెవ్వరిఁ జేర మఱచు
నసురారి దనమ్రోల నాడిన[4] యట్టైన నసుర బాలురతోడ నాడ మఱచు
భక్తవత్సలుఁడు సంభాషించి నట్టైన పరభాషలకు [5]మాఱుపలుక మఱచు
సురవంద్యుఁ దనలోనఁ జూచిన[6] యట్టైనఁ జొక్కి సమస్తంబు జూడ మఱచు

1. విశిష్టుడై(చ.త.జ.ద.) గరిష్ఠుడై (ట.డ.) 2 నెపుడు (హ.) నిండి తగిలియుండు (చ.జ.డ.) నెందు దగిలియుండు (ట.ద.బ.) నేఁడు గలిగియుండు (తం), నేఁడు దగిలియుండు (వా.) 3. జేరిన యెట్టైన (హ.) 4. మారుబలుక వెఱచు (హ.) 5 యెట్టైన (హ.)

తే. హరి పదాంభోజయుగ చింతనామృతమున
నంతరంగంబు నిండినట్టైన నతఁడు
నిత్య పరిపూర్ణఁ డగుచు నన్నియును మఱచి
జడత లేకయు నుండును జడునిభంగి. 122

శా. పానీయంబులు ద్రావుచుఁ గుడుచుచుఁ భాషింపుచుఁ హాస లీ
లా నిద్రాదులు నేయుచుఁ దిరుగుచుఁ లక్షింపుచుఁ సంతత
శ్రీనారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాద సం
ధానుం డై మఱచెఁ సురారిసుతుఁ డేత ద్విశ్వముఁ భూవరా! 123

సీ. వైకుంఠ చింతావివర్జిత [1]చేష్టుఁడై యొక్కఁడు [2]నేడుచు నొక్కచోట
నశ్రాంత హరిభావనారూఢచిత్తుఁ డై యుద్ధతుఁ డై పాడు నొక్కచోట
విష్ణుఁ డింతియ కాని వేఱొండు లేదని యొత్తిలి నగుచుండు నొక్కచోట
నళినాక్షుఁ డను నిధానముఁ గంటి [3]నేఁ డని యుబ్బి గంతులు వైచు నొక్కచోటఁ

ఆ. బలుకు నొక్కచోటఁ బరమేశుఁ గేశవుఁ
బ్రణయ హర్ష జనిత బాష్పసలిల
మిళిత పులకుఁ డై నిమీలిత నేత్రుఁ డై
యొక్కచోట [4]నిలిచి యూరకుండు. 124

వ. ఇట్లు పూర్వజన్మ పరమభాగవత సంసర్గ సమాగతం బైన ముకుంద చరణారవింద సేవాతిరేకంబున నఖర్వ నిర్వాణభావంబు విస్తరింపుచు, నప్పటప్పటికి దుర్జన సంసర్గ నిమిత్తంబునం దన చిత్తం బన్యాయత్తంబు గానీక నిజాయత్తంబు సేయుచు, నప్రమత్తుండును, సంసార నివృత్తుండును, బుధజన విధేయుండును, మహాభాగధేయుండును, సుగుణ మణిగణ గరిష్ఠుండును, బరమ భాగవతశ్రేష్ఠుండును, గర్మబంధలతా లవిత్రుండును, *(బవిత్రుండును నైన పుత్రునియందు విరోధించి, సురవిరోధి యనుకంప లేక చంపం బంపె, అని పలికిన నారదునకు ధర్మజుం డిట్లనియె.) 125

శా. పుత్రుల్ నేర్చిన నేరకున్న జనకుల్ పోషింతు రెల్లప్పుడుఁ
మిత్రత్వంబున బుద్ధి నెప్పి దురితోన్మేషంబు వారింతు రే
శత్రుత్వంబుఁ దలంప [5]రెట్టియెడ నా సౌజన్య రత్నాకరుఁ
బుత్రుఁ లోకపవిత్రుఁ దండ్రి [6]నెగులుం బొందింప నెట్లోర్చెనో! 126

1. స్వాఁతుండై (డ) 2. నాఁడును (హ) 3. నేనని (హ.తం.వా.) 4. నగుచు (హ.) * తా.ప. ప్రతులలో లేదు. 5. రిట్టియెడ (హ.) 6. మిగులం బాధింప (హ.ప.)

ఉ. బాలుఁ బ్రభావిశాలు హరి పాదపయోరుహ చింతనక్రియా
లోలుఁ గృపాళు సాధు గురు లోక [1]వదానత ఫాలు నిర్మల
శ్రీలు సమస్త సభ్య నుతశీలు విఖండిత మోహవల్లికా
జాలు నదేల తండ్రి వడిఁ జంపఁగ బంపె? మునీంద్ర! నెప్పవే. 127

అధ్యాయము - ౫

వ. అనిన నారదుం డిట్లనియె. 128

శా. లభ్యం బైన [2]సురాధిరాజపదముఁ లక్షింపఁ డశ్రాంతముఁ
సభ్యత్వంబున నున్నవాఁ డబలుఁ డై జాడ్యంబుతో వీఁడు వి
ద్యాభ్యాసంబునఁ గాని తీవ్రమతి గాఁడంచుఁ విచారించి డై
త్యేభ్యం డొక్కఁడినంబునం బ్రియసుతుఁ వీక్షించి సోత్కంఠుఁ డై. 129

క. చదువానివాఁ డజ్ఞుం డగుఁ, జదివిన స దస ద్వివేక చతురత గలుగుం
జదువఁగ వలయును జనులకుఁ, జదివించెద నార్యులొద్దఁ జదువుము తండ్రీ! 130

వ. అని పలికి, యసురలోక పురోహితుండును (భగవంతుండును నగు) శుక్రా
చార్య కొడుకులఁ బ్రచండవితర్కు లైన చండామర్కుల రావించి, సత్కరించి
యిట్లనియె. 131

శా. అంధ [3]ప్రక్రియ నుండు రాఁడు పలుకం డస్మ త్ప్రతాపక్రియా
గంధం బించుక లేదు మీరు గురువుల్ కారుణ్యచిత్తుల్ మనో
బంధుల్ మాన్యులు మాకుఁ బెద్దలు మముం బాటించి యీ బాలకుఁ
గ్రంథంబుల్ చదివించి నీతికుశలుం గాఁ జేసి రక్షింపరే! 132

వ. అని పలికి, వారలకుం బ్రహ్లాదు నప్పగించి, తోడ్కొనిపొం డనిన, వారును
దనుజరాజ కుమారునిం గొనిపోయి, యతనికి సమానవయస్కులగు సహాధ్యాయుల
నసుర కుమారులం గొందఱం గూర్చి. 133

ఉ. అంచిత భక్తితోడ దనుజాధిపు గేహసమీపముం బ్రవే
శించి సురారిరాజసుతుఁ జేకొని శుక్రకుమారకుల్ పఠిం
పించిరి పాఠయోగ్యములు పెక్కులు శాస్త్రము లా కుమారుఁడా
లించి పఠించె నన్నియుఁ జలింపని వైష్ణవభక్తిపూర్ణుఁ డై. 134

క. ఏ పగిది వారు నెప్పిన, నా పగిదిం [4]జదువు గాని యట్టి ట్టని యా
క్షేపింపఁడు తా నన్నియు, రూపించిన మిథ్య లని నిరూఢమనీషఁ. 135

1. వదానితఫాలు (హ.); వదానతజాలు (క.) 2. సురాధిరాజపదముఁ (హ.) 3. ప్రక్రియ సున్నవాఁడు (తం.వా.) 4. చెప్పు (హ.)

శా. అంతం గొన్నిదినంబు లేగిన సురేంద్రారాతి శంకాన్వితస్వాంతుం డై నిజనందనుం గురువు లే జాడం బరిపించిరో?భ్రాంతుం డేమి పరించెనో? పిలిచి సంభాషించి విద్యాపరిశ్రాంతిం జూచెదఁ గాక నేఁ డని మహా సౌధాంతరాసీనుఁ డై. 136

ఉ. మోదముతోడ దైత్యకులముఖ్యుఁడు రమ్మని చీరఁ బంచె బ్రహ్లాదకుమారకున్ భవ మహార్ణవ తారకుఁ గామ రోష లోభాది విరోధివర్గ పరిహారకుఁ గేశవ చింతనామృ తాస్వాద కఠోరకున్ గలుషజాల మహోగ్రవనీ కుఠారకున్. 137

వ. ఇట్లు చారులచేత నాహూయమానుం డై ప్రహ్లాదుండు సనుదెంచిన. 137

శా. ఉత్సాహ ప్రభు మంత్రశక్తి యుత మై యుద్యోగ సంరూఢ సంవిత్సంపన్నుఁడ వైతివే? చదివితే వేదంబులున్ శాస్త్రముల్?వత్సా! ర మ్మని చేరఁ జీరి కొడుకున్ వాత్సల్య 1సంపూర్ణుఁ డైయుత్సంగాగ్రముఁ జేర్చి దానవవిభుం డుత్కంఠ దీపింపఁగన్. 139

క. అనుదిన సంతోషణములు, జనిత శ్రమ తాప దుఃఖ సంశోషణముల్తనయుల సంభాషణములు, జనకులకుం గర్ణయుగళ స ద్భూషణముల్. 140

వ. అని మఱియుఁ బుత్రా! నీకు నెయ్యది భద్రం బై యున్నది? చెప్పు మనినఁ గన్న తండ్రికిఁ బ్రియనందనుం డి ట్లనియె. 141

చ. ఎల్ల శరీరధారులకు నిల్లను చీకఁటి నూతి లోపలందొల్లక వీరు నే మను మతిభ్రమణంబున భిన్ను లై ప్రవ
ర్తిల్లక సర్వము న్నతని దివ్యకళామయ మంచు విష్ణునందుల్లముఁ జేర్చి తా రడవి నుండుట మేలు నిశాచరాగ్రణీ! 142

వ. అని కుమారుం డాడిన ప్రతిపక్షానురూపంబు లైన సల్లాపంబులు విని, దానవేంద్రుండు నగుచు ని ట్లనియె. 143

క. ఎ ట్టాడిన నట్టాడుదు, రిట్టి ట్టని 2పలుక నెఱుఁగ రితరుల శిశువుల్దట్టించి యెవ్వ 3రేనియుఁ బట్టించిరొ? బాలకునకుఁ బరపక్షంబుల్. 144

శా. నాకుం జూడఁగఁ జోద్య మయ్యెడుఁగదా! నా తండ్రి యీబుద్ధి దానీకున్ లోపలఁ దోఁచెనో, పరులు దుర్మీతుల్ పరిపంపించిరో,యేకాంతంబున భార్గవుల్ పలికిరో? యీ దానవశ్రేణికిన్వైకుంఠుండు కృతాపరాధుఁ డతనిన్ వర్ణింప నీ కేటికిన్? 145

1. మేపారగా (క.) 2. మాఱుపలుక నెఱుగరు శిశువుల్ (క.) 3. రేమని (క.చ.తం.వా.)

మ. సురలం దోలుటయో! సురాధిపతులఁ గ్రుక్కించుటో! సిద్ధులం
బరివేధించుటయో! ముని ప్రవరులఁ బాధించుటో! యక్ష కి
న్నర గంధర్వ విహంగ నాగపతుల న్నాశంబు నొందించుటో!
హరి యంచున్ గిరి యంచు నేల చెడ? మోహాంధుండ వై పుత్రకా! 146

వ. అనినఁ దండ్రిమాటలకుఁ బురోహితు నిరీక్షించి, ప్రహ్లాదుం డిట్లనియె. మోహ
నిర్మూలనంబు సేసి, యెవ్వనియందుఁ దత్పరు లైన యెఱుక గల పురుషులకుఁ
బరులు దా రనియెడు మాయాకృతం బైన యస ద్గ్రాహ్యంబు గానంబడ దట్టి
పరమేశ్వరునకు నమస్కరించెద. 147

శా. అజ్ఞుల్ గొందఱు మేము దా మనుచు మాయం జెంది సర్వాత్మకుం
బ్రజ్ఞాలభ్య వరాన్వయ క్రమములఁ భాషింపఁగా నేర రా
జిజ్ఞాసా పథమందు మూఢులు గదా! చింతింప బ్రహ్మాది వే
దజ్ఞుల్ త త్పరమాత్మ విష్ణు నితరుల్ దర్శింపఁగా నేర్తు రే? 148

తే. ఇను మయస్కాంత సన్నిధి నెట్లు భ్రాంత
మగు హృషీకేశసన్నిధి నా విధమునఁ
గరఁగుచున్నది దైవయోగమునఁ జేసి
బ్రాహ్మణోత్తమ! చిత్తంబు భ్రాంత మగుచు. 149

సీ. మందార మకరంద మాధుర్యమునఁ దేలు మధుపంబు వోవునే మదనములకు
నిర్మల మందాకినీ వీచికలఁ దూఁగు రాయంచ సనునె తరంగిణులకు
లలిత రసాలపల్లవ ఖాది యై చొక్కు కోయిల నేరునే కుటజములకుఁ
బూర్ణేందు చంద్రికా స్ఫురిత చకోరక మరుగునే సాంద్ర నీహారములకు

తే. అంబుజోదర దివ్య పాదారవింద
చింతనామృత పానవిశేష మత్త
చిత్త మేరీతి [1]నితరంబుఁ జేరనేర్చు
వినుతగుణశీల! మాటలు వేయునేల? 150

వ. అనిన విని రోషించి, రాజసేవకుం డైన పురోహితుండు ప్రహ్లాదుం జూచి,
తిరస్కరించి యిట్లనియె. 151

ఉ. పంచశరద్వయస్కుఁడవు బాలుఁడ వించుక గాని లేవు భా
షించెదు తర్కవాక్యములఁ జెప్పిన శాస్త్రములోని యర్థ మొ
క్కించుక యైనఁ జెప్ప వసురేంద్రుని ముందట మాకు నౌదలల్
వంచుకొనంగఁ జేసితివి వైరి విభూషణ! వంశదూషణా! 152

1. నితరుల (హ.)

చ. తనయుఁడు గాఁడు శాత్రవుఁడు దానవభ ర్తకు వీఁడు దైత్య చం
దనవనమందుఁ గంటకయుత క్షితిజాతముభంగిఁ బుట్టినాఁ
డనవరతంబు రాక్షసకులాంతకుఁ బ్రస్తుతి సేయుచుండు దం
డనమునఁ గాని శిక్షలకు డాయఁడు పట్టుఁడు కొట్టుఁ డుద్ధతిఁ. 153

క. నీ పాపనిఁ జదివించెద, నీ పాదము లాన యింక నిపుణతతోడం
గోపింతుము దండింతుము, కోపింపకుమయ్య! దనుజకుంజర వించే! 154

వ. అని మఱియు, నా రాచపాపనికి వివిధోపాయంబులం బురోహితుండు వెఱపుఁ
జూపుచు రాజసన్నిధిం బాపి, తోడుకొని పోయి యేకాంతంబున. 155

క. భార్గవనందనుఁ డతనికి, మార్గము నెడకుండఁ బెక్కు-మాఱులు నిచ్చల్
వర్గ త్రితయముఁ జెప్పె న,సర్గళ మగు మతివిశేష మమర నరేంద్రా! 156

వ. మఱియు, గురుండు శిష్యునకు సామ దాన భేద దండోపాయంబు లన్నియు
నెఱింగించి, నీతికోవిదుం డయ్యె నని నమ్మి నిశ్చయించి, తల్లికి నెఱింగించి,
తల్లిచేత నలంకృతుం డైన కులదీపకు నవలోకించి. 157

ఉ. త్రిప్పకు మన్న ! మా మతము దీర్ఘము లైన త్రివర్గపాఠముల్
దప్పకు మన్న! నేఁడు మన దైత్యవరేణ్యుని ప్రోల నేము ముఁ
చెప్పినరీతి గాని మఱి నెప్పకు మన్న! విరోధి [1]నీతులఁ,
విప్పకు మన్న! దుష్టమగు విష్ణుచరిత్ర కథార్థ జాలముల్. 158

వ. అని బుజ్జగించి, దానవేంద్రుని సన్నిధికిం దోడి తెచ్చిన. 159

సీ. అడుగడ్గునకు మాధవానుచింతన సుధామాధుర్యమున మేను మఱచువాని
నంభోజగర్భాదు లభ్యసింపఁగలేని హరిభ క్తి పుంభావ మైనవాని
మాతృగర్భముఁ జొచ్చి మన్నది మొదలుగాఁ జి త్త మచ్యుతుమీఁదఁ జేర్చువాని
నంకించు తనలోన నఖిల ప్రపంచంబు శ్రీవిష్ణుమయ మని చెలఁగువాని

తే. వినయ కారుణ్య [2]బుద్ధివివేక లక్ష
ణాది గుణముల కాటపట్టయిన వాని
శిష్య బుధలోక సంభావ్యుఁ జేరి గురుఁడు
ముందటికి ద్రొబ్బి తండ్రికి ప్రొక్కు-మనుచు. 160

క. శిక్షించితి మన్యము లగు, పక్షంబులు మాని నీతిపారగుఁ డయ్యెఁ
రక్షోవంశాధీశ్వర!, వీక్షింపుము నీ కుమారు విద్యాబలముఁ. 161

1. శాస్త్రముల్ (హ.) 2. శీల (డ.)

వ. అని పలికిన, భక్రకుమారకు వచనంబు లాకర్ణించి, దానవేంద్రుండు దనకు దండప్రణామంబు చేసి నిలుచున్న కొడుకును దీవించి, బాహుదండంబులు సాచి, దిగ్గనం డగ్గఱం దిగిచి, పెద్ద తడవు గాఢాలింగనంబు సేసి, దన తొడ మీద నిడుకొని, చుంచు దువ్వి, చుబుకంబు పుణికి, చెక్కిలి ముద్దుగొని, శిరంబు మూర్కొని, ప్రేమాతిరేక సంజనిత బాష్పబిందు సందోహంబుల నతని వదనారవిందంబు దడపుచు, మందమధురాలాపంబుల నిట్లనియె. 162

శా. చోద్యం బయ్యెడు నింతకాల మరిగెఁ శోధించి యే మేమి సం
[1]వేద్యాంశంబులు నెప్పిరో? గురువు లే వెంటం బఠింపించిరో?
విద్యాసార మెఱుంగఁ గోరెద భవ ద్విజ్ఞాత శాస్త్రంబులోఁ
బద్యం బొక్కటి చెప్పి సార్థముగఁ దాత్పర్యంబు భాషింపుమా! 163

శా. నిన్నుఁ మెచ్చరు నీతిపాఠ మహిమ [2]న్నీతోడి ధైర్యాభ్ధికుల్
గన్నా రన్నియుఁ జెప్ప నేర్తురుగదా! గ్రంథార్థముల్ దఱు లై
యన్నా! యెన్నడు నీవు [3]నీతిమతి వౌ దంచుఁ మహావాంఛతో
సున్నాఁడ న్ననుఁ గన్నదండ్రి! [4]భవదీయోత్కర్షముం జూపవే? 164

వ. అనినం గన్నతండ్రికిఁ బ్రియనందనుం డైన ప్రహ్లాదుం డిట్లనియె. 165

క. చదివించిరి నను గురువులు, సదివితి ధర్మార్థముఖర శాస్త్రంబులు నేఁ
జదివినవి గలవు పెక్కులు, చదువులలో మర్మమెల్లఁ జదివితిఁ దండ్రీ! 166

మ. తను [5]హృ ద్భాషల సఖ్యముఁ శ్రవణముఁ దాసత్వముఁ వందనా
ర్చనముల్ సేవయు *నాత్మలో నెఱుకయుఁ [6]సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మఁ హరి న్నమ్మి స
జ్జనుఁ డై యుండుట భద్రమంచుఁ దలఁతుఁ సత్యంబు దైత్యోత్తమా! 167

శా. అంధేందూదయముల్ మహాబధిర శంఖారావముల్ మూక స
ద్గ్రింథాఖ్యాపనముల్ నపుంసక వధూకాంక్షల్ కృతఘ్నావళీ
బంధుత్వంబులు భస్మ హవ్యములు లుబ్ధ ద్రవ్యముల్ క్రోడ [7]స
ద్గంధంబుల్ హరిభక్తి వర్జితుల రిక్త వ్యర్థ సంసారముల్. 168

1. వేద్యార్థంబులు (డ.) 2. నీతోటి (హ.) 3. నీతినిధి వౌదంచుఁ (జ.డ.ద.) నీతివిదుడౌదంచుఁ (బ.తం.వా.) 4. భవదీయోత్కర్షతఁ (హ.) 5. వాగ్భాషల (హ.త.జ.డ.ద.) 6. సత్కీర్తియుఁ (హ.) 7. సద్గ్రింథంబుల్ (హ.) *"ఆత్మనివేదనమ్" అని మూలము (5-23).

సీ. కమలాక్షు నర్చించు కరములు కరములు శ్రీనాథు వర్ణించు జిహ్వా జిహ్వా
సురరక్షకునిఁ జూచు చూడ్కులు చూడ్కులుశేషశాయికి మ్రొక్కు శిరము శిరము
విష్ణు నాకర్ణించు వీనులు వీనులు మధువైరిఁ దవిలిన మనము మనము
భగవంతు వలగొను పదములు పదములు పురుషోత్తమునిఁ మీఁది బుద్ధి బుద్ధి

తే. దేవదేవునిఁ జింతించు దినము దినము
చక్రహస్తునిఁ బ్రకటించు చదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెడి గురుఁడు గురుఁడు
[1]దండ్రి ! హరిఁ జేరు మనియెడి తండ్రి తండ్రి. 169

సీ. కంజాక్షునకుఁ గాని కాయంబు కాయమే? పవన గుంభిత చర్మభస్త్రి గాక
వై కుంఠుఁ బొగడని వక్త్రింబు వక్త్రిమే? ధమధమ ధ్వనితోడి ధక్కా గాక
హరిపూజనము లేని హస్తంబు హస్తమే? తరుశాఖ నిర్మిత దర్వి గాక
కమలేశుఁ జూడని కన్నులు కన్నులే? తను కుడ్య జాల రంధ్రములు గాక

ఆ. చక్రిచింత లేని జన్మంబు జన్మమే?
తరళ సలిల బుద్బుదంబు గాక
విష్ణుభక్తి లేని విబుధుండు విబుధుఁడే?
పాదయుగము[2]తోడి పశువు గాక. 170

సీ. సంసారజీమూత సంఘంబు విచ్చునే? చక్రి దాస్యప్రభంజనము లేక
తాపత్రయాభీల దావాగ్ను లాఱునే? విష్ణునేవామృత వృష్టి లేక
సర్వంకషాఘౌమ జలరాసు లింకునే? హరి మనీషా బడబాగ్ని లేక
ఘన విపద్గాఢాంధకారంబు లణఁగునే? పద్మాక్షు నుతి రవిప్రభలు లేక

తే. నిరుపమాపునరావృత్తి నిష్కళంక
ముక్తినిధిఁ గానవచ్చునే? ముఖ్యమైన
శార్ఙ్గకోదండ చింతనాంజనము లేక
తామ్రసగర్భునకు నైన దానవేంద్ర! 171

వ. అని యి ట్లి ధంబున వెఱపు మఱపు నెఱుంగక, యులుకు చెడి పలికెడు కొడుకు నుడువులు నెవులకు ములుకుల క్రియ నొదవినఁ, [3]బెదవు లదరం గదురుచు, నదరిపడి, గురుసుతునిం గనుంగొని, విమత కథనంబులు గఱపినాఁడ వని దాన వేంద్రుం డి ట్లనియె. 172

1. తగిలి హరిజేరు (ట) 2. తోటి (హ.) 3. కటము లదరఁ బెదవులం గఱచుచు (హ.వా.) పెదవు లదరం బదరుచు (ట.త.) పెదవు లదుర కనలుచు నదరిపడి (ఢ.)

చ. పటుతర నీతిశాస్త్రచయ పారగుఁ జేసెద నంచు బాలు నీ
వటు గొనిపోయి వానికి ననర్హము లైన విరోధి శాస్త్రముల్
కుటిలతఁ జెప్పినాఁడవు భృగుప్రవరుండ వటంచు నమ్మితిఁ
గటకట! బ్రాహ్మణాకృతివి గాక యథార్థపు బ్రాహ్మణుండవే? 173

క. ధర్మేతర వర్తనలును, [1]దుర్మంత్రులు నైన జనుల దురితము లొందుఁ
మర్మములు గలఁచి కల్మష, కర్మల రోగములు వొందుఁ గైవడి విప్రా! 174

వ. అనిన రాజునకుం బురోహితుం డిట్లనియె. 175

ఉ. తప్పులు లేవు మావలన దానవనాథ! విరోధిశాస్త్రముల్
నెప్పము క్రూరు లై పరులు నెప్పరు మీ చరణంబు లాన సు
మ్మెప్పుడు మీ కుమారునకు నింతయు నైజమనీష; యెవ్వరుం
జెప్పెడిపాడి గాదు ప్రతిచింతఁ దలంపుము నేర్పు గైవడిఁ. 176

క. మిత్రులము పురోహితులము, పాత్రుల మే మదియుఁ గాక భార్గవులము నీ
పుత్రుని నిటువలెఁ జేయఁగ, శత్రులమే? దైత్య జలధి చంద్రమ వింతే? 177

వ. అనినం గురునందనులం గోపింపక దైత్యవల్లభుండు గొడుకు నవలోకించి యి
ట్లనియె. 178

క. ఒజ్జలు నెప్పని యీ మతి, మజ్ఞాతుఁడ వైన నీకు మఱి యెవ్వరిచే
నుజ్జాత మయ్యె బాలక!, తజ్ఞులం బేరుకొనుము తగ నాత్మోలఁ. 179

వ. అనినఁ దండ్రికిఁ బ్రహ్లాదుం డిట్లనియె. 180

ఉ. అచ్చపుఁ జీఁకటిం బడి గృహవ్రతు లై విషయ [2]ప్రవిష్టు లై
చచ్చుచుఁ బుట్టుచుఁ మఱలఁ జర్విత చర్వణు లైన వారికిం
జెచ్చెరఁ బుట్టునే? పరులు నెప్పిన నైన నిజేచ్ఛ నైన నే
మిచ్చిన నైనఁ గానలకు నేగిన నైన హరిప్రబోధముల్. 181

ఉ. కాననివాని సూఁతగొని కాననివాఁడు [3]విశిష్ట వస్తువుల్
గాననిభంగిఁ గర్మములు గైకొని కొందఱు కర్మబద్ధు లై
కానరు విష్ణుఁ గొంద ఱటఁ గందు రకించన వైష్ణవాంఘ్రి సం
స్థాన రజోఽభిషిక్తు లగు సంహృతకర్ములు దానవేశ్వరా! 182

1. దుర్మైత్రులు (తం.) 2. ప్రమత్తులై (హ.క.చ.) 3. నభీష్ట (హ.)

శా. శోధింపంబడె సర్వశాస్త్రములు రక్షోనాథ! వె య్యేటికిఁ
గాథల్ మాధవశేముషీ తరణి సాంగత్యంబునం గాక దు
ర్మేధం దాఁటఁగ వచ్చునే? సుత వధూ మీనోగ్రవాంఛా మద
క్రోధోల్లోల విశాలసంసృతి మహా ఘోరామితాంభోనిధిఁ. 183

వ. అని పలికిన కొడుకును ధిక్కరించి, మక్కువ నేయక, రక్కసులజేఁదు దన
తొడలపై నుండనీక గొబ్బున దిగఁద్రొబ్బి, నిబ్బరం బగు కోపంబు దీపింప, వేఁడి
చూపుల మింట మంట లెగయ, మంత్రులం జూచి యి ట్లనియె. 194

—:హిరణ్యకశిపుండు ప్రహ్లాదుని వివిధోపాయంబుల హింసించుట :—

శా. క్రోడం బై పినతండ్రిఁ జంపె నని తాఁ గ్రోధించి చిత్తంబులోఁ
వీడం జేయఁడు బంటుభంగి హరికిఁ విద్వేషికిన్ భక్తుఁడై
యోడం డక్కట! ప్రాణవాయువులు వీఁ డొప్పించుచున్నాఁడు నా
తోడఁ వైరము[1] పట్టె నిట్టి జనకద్రోహిఁ [2]మహిఁ గంటిరే? 185

వ. అని రాక్షసవీరుల వీక్షించి యి ట్లనియె. 186

శా. పంచాబ్దంబులవాఁడు తండ్రి నగు నా పక్షంబు నిందించి య
త్యంచి ధృతియు లేక విష్ణు నహితుం గీర్తింపుచున్నాఁడు వ
ల్దంచుం జెప్పిన మానఁ డంగమునఁ బుత్రాకారతఁ వ్యాధి జ
న్మించెఁ వీని వధించి రండు దనుజుల్ మీ మీ పటుత్వంబులఁ. 187

శా. అంగవ్రాతములోఁ జికిత్సకుఁడు దుష్టాంగంబు ఖండించి శే
షాంగశ్రేణికి రక్ష నేయుక్రియ నీ యజ్ఞుం గులద్రోహి దు
స్సంగుం గేశవపక్షపాతి నధముం జంపించి వీరవ్రతో
త్తుంగఖ్యాతిఁ జరించెదఁ గులము నిర్దోషంబుఁ గావించెదఁ. 188

క. హంతవ్యుఁడు రక్షింపను, మంతవ్యుఁడు గాఁడు యమని మందిరమునకుఁ
గంతవ్యుఁడు వధమున కుప, రంతవ్యుం డనక చంపి రం డీ [3]పడుచుఁ. 189

వ. అని దానవేంద్రుం డానతిచ్చిన, వాఁడికోఱల రక్కసులు పెక్కండ్రు శూలహస్తు
లై వక్త్రంబులు దెఱచికొనియుబ్బిబొబ్బలిడుచు, ధూమసహితదావదహనంబునుం
బోలెఁ దామ్రసంకాశంబు లైన కేశంబులు మెఱయ, భేదన వాదన చ్ఛేదనంబులు
నేయుచు. 190

1. చేసెనిట్టి (ట.ద.) 2. కనుంగొంటిరే (హ.) 3. వటునిఁ (హ.క.చ.జ.)

చ. బాలుఁడు రాచబిడ్డఁడు కృపాళుఁడు సాధుఁడు లోకమాన్య సం
శీలుఁడు వీఁ డవధ్యుఁ డని చిక్కక స్రుక్కక క్రూరచిత్తు లై
భూలములం దదంగముల సుస్థిరు లై ప్రహరించి రుగ్ర వా
చాలత నందఱుఁ దివిజశత్రుఁడు వల్దనఁ డయ్యె భూవరా! 191

చ. *పలువురు దానవుల్ పొడువ బాలునిదేహము లేశమాత్రము
న్నొలియదు లోపలఁ రుధిర ముబ్బదు కందదు శల్యసంఘము
న్నలియదు దృష్టవైభవము నష్టము గాదు ముఖేందుకాంతియుఁ
బొలియదు నూతనశ్రమము పుట్టదు [1]పట్టదు దీనభావమునఁ. 192

ఉ. తన్ను నిశాచరుల్ వొడువ దైత్యకుమారుఁడు మాటిమాటి కో
పన్నగశాయి! యో దనుజభంజన! యో జగదీశ! యో మహా
పన్న శరణ్య! యో నిఖిలపావన! యంచు నుతించుఁ గాని తాఁ
గన్నుల నీరుదేఁడు భయకంప సమేతుఁడు గాఁడు భూవరా! 193

ఉ. పాఱఁడు లేచి దిక్కులకు బాహువు లొడ్డఁడు బంధురాజిలోఁ
దూఱఁడు ఘోరకృత్య మని దూఱఁడు తండ్రిని మిత్రవర్గమునఁ
జీరఁడు మాతృసంఘము వసించు సువర్ణ గృహంబులోనికిఁ
దూఱఁడు కావరే యనఁడు తాపము నొందఁడు [2]కంటగింపఁడునఁ. 194

వ. ఇట్లు సర్వాత్మకం బై యిట్టి దట్టి దని నిర్దేశింపరాని పరబ్రహ్మంబు దాన యై
య మ్మహావిష్ణుని యందుఁ జిత్తంబుఁ జేర్చి, తన్మయుం డై పరమానందంబునుం
బొందియున్న ప్రహ్లాదునియందు రాక్షసేంద్రుండు దన కింకరుల చేతం జేయింపు
చున్న మారణకర్మంబులు పాపకర్మునియందుఁ బ్రయుక్తంబు లైన సత్కా
రంబులుం బోలె విఫలంబు లగుటం జూచి. 195

ఉ. భూలముల న్నిశాచరులు స్రుక్కక దేహము నిగ్రహింపఁగా
బాలుఁడు నేలపైఁ బడఁడు పాఱఁడు చావఁడు తండ్రి నైన నా
పాలికి వచ్చి చక్రధరుపక్షము మానితి నంచుఁ బాదముల్
ఫాలము సోఁక మ్రొక్కుఁ డనపాయత నొందుట కేమి హేతువో? 196

వ. అని శంకింపుచు, 197

సీ. ఒకమాటు దిక్కుంభియూథంబుఁ దెప్పించి కెరలి [3]బాలకునిఁ ద్రొక్కింపఁ బంపు
నొకమాటు విషభీకరోరగశ్రేణులఁ గడువడి నర్భకుఁ గఱవఁ బంపు
నొకమాటు హేతిసంఘోగ్రానలములోన విసరి కుమారుని వేయఁ బంపు
నొకమాటు గూలంకషోల్లోల జలధిలో మొత్తించి శాబకు ముంపఁ బంపు

* ఈ పద్యమున క్రియాపద మొకటి యధికముగా నున్నది. 1. మోమున (హ.క.చ.త.జ.డ.బ.)
2. కంటగింపఁగఁ (హ.) 3. డింభకుని (డ.తం.వా.)

ఆ. విషము వెట్టఁ బంపు విదళింపఁగా బంపు
దొడ్డకొండ చఱులఁ ద్రోయఁ బంపుఁ
బట్టి కట్టఁ బంపు [1]బాధింపఁగా బంపు
బాలుఁ గినిసి దైత్యపాలుఁ డధిప! 198

సీ. ఒకవేళ నభిచార హోమంబు నేయించు నొకవేళ నెండల నుండఁ బంపు
నొకవేళ వానల నుపహతి నొందించు నొకవేళ రంధ్రంబు లుక్కఁ బట్టు
నొకవేళఁ దనమాయ నొదవించి బెగడించు నొకవేళ మంచున నొంటి నిలుపు
నొకవేళఁ బెనుగాలి కున్ముఖుఁ గావించు నొకవేళఁ బాఁతించు నుర్వియందు

తే. నీరు నన్నంబు నివనీక నిగ్రహించుఁ
గశల నడిపించు ఱువ్వించు గండశిలల
గదల వ్రేయించు నేయించు ఘనశరములఁ
గొడుకు నొకవేళ నమరారి క్రోధి యగుచు. 199

వ. మఱియు ననేక మారణోపాయంబులఁ బాపరహితుం డైన పాపని రూపుమాప
లేక యేకాంతంబున దురంత చింతాపరిశ్రాంతుం డై రాక్షసేంద్రుండు దన
మనంబున. 200

చ. ముంచితి వార్ధులం గదల మొత్తితి శైలతటంబులందుఁ ద్రొ
బ్బించితి శత్రురాజిఁ బొడిపించితి మీఁద నిభేంద్రపంక్తిఁ ద్రొ
క్కించితి ధిక్కరించితి శపించితి ఘోర దవాగ్నులందుఁ ద్రో
యించితిఁ బెక్కు [2]పాట్ల నలయించితిఁ జావఁ డి దేమి [3]చిత్రమో! 201

చ. ఎఱుఁగడు జీవనౌషధము లెవ్వరు భర్తలు లేరు బాధలఁ
దరలఁడు నై జతేజమునఁ దథ్యము జాడ్యము లేదు మిక్కిలిఁ
మెఱయుచునున్నవాఁ డొక నిమేషము దైన్యము నొందఁ డింకనే
తెఱఁగున ద్రుంతు? వేసరితి దివ్యము వీని ప్రభావ మెట్టిదో! 202

వ. అదియునుం గాక తొల్లి ఘనశ్లేషుం డను మునికుమారుండు దండ్రిచేత యాగ
పశుత్వంబునకు దత్తుం డై తండ్రి దనకు నపకారి యని తలంపక బ్రతికిన
చందంబున. 203

ఆ. ఆగ్రహమున నేఁ జేసిన, నిగ్రహములు పరులతోడ నెఱి నొకనాఁడుఁ
బ్రగ్రహము లనుచుఁ బలుకఁడ,నుగ్రహములుగాఁ[4]దలంచు నొవ్వఁడు మదిలోఁ.

1. బాధింపుఁడని (హ.) బాధ (హ.క.జ.) 2. హేతువో (ట.) 4. స్మరించు (ట.ద.తం.వా.)

వ. కావున వీఁడు మహా తపఃప్రభావ సంపన్నుండు. వీని కెందును భయంబు లేదు. వీనితోడ విరోధంబునం దనకు మృత్యువు సిద్ధించు. అని నిర్ణయించి, చిన్నఁబోయి ఖిన్నుం డై ప్రసన్నుండు గాక క్రిందు సూచుచు విషణ్ణుం డై చింతనంబు సేయుచున్న రాజునకు మంతనంబునఁ జండామార్కు లిట్లనిరి. 205

శా. శుభ్రఖ్యాతివి నీ [1]ప్రభావము మహాచోద్యంబు దైత్యేంద్ర! రో
ష భ్రూయుగ్మ విజృంభణంబున దిగీశవ్రాతముల్ బోరులఁ
విభ్రాంతంబుగఁ జేసి యేలితి గదా! విశ్వంబు, వీఁ డెంత! యీ
దభ్రోక్తుల్ గుణదోష హేతువులు చింతం బొంద నీ కేటికిఁ. 206

శా. వక్రుం డైన జనుండు వృద్ధ గురు సేవం జేసి మేధా నయో
పక్రాంతిఁ విలసిల్లు మీఁదట వయఃపాకంబుతో, బాలకుఁ
శక్రద్వేషణ [2]బద్ధుఁ జేయుము మదిఁ జాలింపు మీ రోషముఁ
శుక్రాచార్యుఁడు వచ్చునంత కితఁడుఁ సుశ్రీయుతుం డయ్యెడుఁ. 207

వ. అని గురుపుత్రులు పలికిన, రాక్షసేశ్వరుండు గృహస్థులైన రాజులకు నుపదేశింపందగిన ధర్మార్థ కామంబులు, ప్రహ్లాదునకు నుపదేశింపుం డని యనుజ్ఞ చేసిన, వారును నతనికిఁ ద్రివర్గంబు నుపదేశించిన, నతండును రాగద్వేషంబుల చేత విషయాసక్తు లైన వారికి గ్రాహ్యంబు లైన ధర్మార్థ కామంబులు దనకు నగ్రాహ్యంబు లనియును, వ్యవహార ప్రసిద్ధికొఱ కైన భేదంబుగాని యాత్మ భేదంబు లే దనియు, ననర్థంబుల నర్థకల్పనంబు సేయుట ద్రిగ్భ్రమం బనియును నిశ్చయించి, గురూపదిష్ట శాస్త్రంబు మంచిదని తలంపక, గురువులు దమ తమ గృహస్థ [3]కర్మానుష్ఠానంబులకుం బోయిన సమయంబున, 208

క. ఆటలకుఁ దన్ను రమ్మని, పాటించి నిశాటసుతులు భాషించిన దో
షాటకులేంద్ర కుమారుఁడు, పాటవమున వారిఁ [4]జేరి ప్రజ్ఞాన్వితుఁ డై. 209

క. చెప్పఁ డొకచదువు మంచిది, చెప్పెడిఁ దగులములు చెవులు చిందఱఁ గొనఁగా
[5]నెప్పుడు మనయెడ నొజ్జలు, నెప్పెద నొక చదువు వినుఁడు చిత్తము లలరఁ.

వ. అని రాచకుమారుండు గావునఁ గరుణించి, సంగడికాండ్రతో నగియెడు చందంబునఁ గ్రీడలాడుచు, సమానవయస్కు లైన దైత్యకుమారుల కెల్ల నేకాంతంబున ని ట్లనియె. 211

1. ప్రతాపము (ట.త.తం.వా.) 2. బుద్ధు (శా.బ.) 3. కర్మానుసంధానము (ట.డ.ద.) 4. ఁజీరి (హ.) 5. చెప్పెడు. (హ.తం.క.బ.)

అధ్యాయము - ౩౨

ఉ. బాలకులార! రండు మన ప్రాయము బాలురు కొంద ఱుర్విలోఁ
గూలుట కంటిరే! గురుఁడు [1]క్రూరుఁ డనర్థచయంబునందు దు
శ్శీలత నర్థకల్పనముఁ [2]జేసెడి గ్రాహ్యము గాదు శాస్త్రముల్
మే లెఱిఁగించెదఁ వినిన మీకు నిరంతర భద్ర మయ్యెడిఁ. 212

వ. వినుండు. సకల జన్మంబులందును ధర్మార్థాచరణ కారణం బైన మానుషజన్మంబు దుర్లభంబు. అందు బురుషత్వంబు దుర్గమంబు. అదియు శతవర్ష పరిమితం బైన జీవితకాలంబు నియతం బై యుండు. అందు సగ మంధకార బంధురం బై రాత్రిరూపంబున నిద్రాది వ్యవహారంబుల నిరర్థకం బై చను. చిక్కిన పంచాశద్వత్సరంబులందును [3]బాల్య కైశోర వయోవిశేషంబుల వింశతి హాయనంబులు గడచు. కడమ ముప్పది యబ్దంబులు నింద్రియంబులచేతఁ బట్టువడి, దురవగాహంబు లైన కామ క్రోధ లోభ మోహ మద మత్సరంబు లను పాశంబుల గట్టువడి, విడివడ సమర్థుండు గాక ప్రాణంబుల కంఱె మధురాయమాణ యైన తృష్ణకు లోనై భృత్య తస్కర వణిక్కర్మంబులఁ బ్రాణహాని యైన నంగీకరించి, [4]పదార్థంబుల నర్థింపుచు రహస్య సంభోగచాతుర్య సౌందర్య విశేషంబుల ధైర్యవల్లీ కాలవిత్రంబు లైన కళత్రంబులను, మహనీయ మంజుల మధురాలాపంబులు గల్గి, వశులైన శిశువులను, శీల వయో రూప ధన్య లగు కన్యలను, వినయ వివేక విద్యాలంకారులైన కుమారులను, గామిత ఫలప్రదాత లగు భ్రాతలను, మమత్వ ప్రేమ దైన్య జనకు లైన జననీ జనకులను, సకల సౌజన్య సింధువు లైన బంధువులను, ధన కనక వస్తు వాహన సుందరంబు లైన మందిరంబులను, సుకరంబు లైన పశు భృత్య నికరంబులను, వంశ పరంపరాయత్తంబు లైన విత్తంబులను, వర్జింప లేక, సంసారంబు నిర్జింప నుపాయంబుఁ గానక, తంతు వర్ధంబున నిర్గమద్వార శూన్యంబైన మందిరంబుఁ జేరి, చిక్కువడి, వెడలెడి పాటవంబు సాలక, తగులువడు కీటకంబు చందంబున, గృహస్థుండు స్వయంకృత కర్మబద్ధుం డై, శిశ్నోదరాది సుఖంబులఁ బ్రమత్తుం డై, నిజ కుటుంబ పోషణ పారవశ్యంబున విరక్తి మార్గంబు దెలియనేరక, స్వకీయ పరకీయ భిన్నభావంబున నంధకారంబునం బ్రవేశించు. కావునఁ గౌమార సమయంబున మనీషాగరిష్ఠుం డై, పరమ భాగవతధర్మం బనుష్ఠింప వలయు. దుఃఖంబులు వాంఛితంబులు గాక

1. క్రూరుండు నర్థచయంబునందు (హ.) 2. జెప్పెడి (హ.) 3. బాల్యయౌవన కౌమారకైశోర వయో విశేషంబుల (హ.) 4. పదార్థంబుల నార్జింపుచు (ట.త.)

చేకుఱు భంగిని సుఖంబులును గాలానుసారంబులై లబ్ధంబు లగు. కావున వృథా ప్రయాసంబున నాయుర్వ్యయంబు నేయం దగదు. హరి భజనంబున మోక్షంబు సిద్ధించు. విష్ణుండు సర్వభూతంబులకు నాత్మేశ్వరుండు. ప్రియుండు. ముముక్షుం డగు దేహికి దేహావసాన పర్యంతంబు నారాయణ చరణారవింద సేవనంబు కర్తవ్యంబు. 213

సీ. కంటిరే మనవారు ఘనులు గృహస్థు లై విఫలులై కైకొన్న వెట్టితనము
భద్రార్థులై యుండి పాయరు సంసార పద్ధతి నూరక పట్టువడిరి
కల యోనులం దెల్ల గర్భాద్యవస్థలఁ బురుషుండు దేహియై పుట్టుచుండుఁ
ద న్నెఱుంగఁడు కర్మతంత్రుఁ డై కడపల ముట్టఁడు భవశతములకు నై న

ఆ. దీన ఋభము లేదు దివ్యకీర్తియు లేదు
జగతిఁ బుట్టి పుట్టి చచ్చి చచ్చి
పొరల నేల మనకుఁ బుట్టని చావని
త్రోవ వెదకి కొనుట దొడ్డ బుద్ధి. 214

శా. హేలాపాన విజృంభమాణ మద[1] గర్వారూఢ దేహోల్లస
ద్బాలాలోకన శృంఖలానిచయ సంబద్ధాత్మఁ డై లేశమున్
వేలా నిస్సరణంబు గానక మహావిద్వాంసుఁడున్ గామినీ
హేలాకృష్ట కురంగశాబక మగున్ హీనస్థితిన్ వింటిరే. 215

ఆ. విషయ సక్తులైన వివిధాహితుల తోడి
మనికి వలదు ముక్తిమార్గ వాంఛ
నాదిదేవు విష్ణు నాశ్రయింపుఁడు ముక్త
సంగజనులఁ గూడి శైశవమున. 216

వ. కావున విషయంబులఁ జిక్కువడిన రక్కసులకు హరిభజనంబు శక్యంబు గాదు. రమ్యమయ్యును బహుతర ప్రయాసగమ్య మని తలంచితి రేనిఁ జెప్పెద. సర్వ భూతాత్మకుఁ డై, సర్వ దిక్కాల సిద్ధుం డైన బ్రహ్మ కడపలగాఁ గల చరాచర స్థూల సూక్ష్మ జీవసంఘంబు లందును, అంభో వాయు కుంభినీ గగన తేజంబు లనియెడు మహాభూతంబులందును, భూతవికారంబు లై న ఘట పటాదు లందును, గుణసామ్యం బై న ప్రధానమందును గుణవ్యతికరంబై న మహత్తత్త్వాది యందును, రజ స్సత్త్వ తమోగుణంబుల యందును, భగవంతుం డవ్యయుం డీశ్వరుండు పరమాత్మ పరబ్రహ్మ మనియెడు వాచక శబ్దంబులం గల్గి కేవలానుభ వానంద స్వరూపకుండు, నవికల్పితుండు, ననిర్దేశ్యుండు నై న పరమేశ్వరుండు

1. గర్వాతీత (హ.తం.వా.)

త్రిగుణాత్మకం బైన తన దివ్యమాయచేత నంతర్హితైశ్వరుం డై, వ్యాప్య వ్యాపక రూపంబులం జేసి ద్రష్టయు, భోగ్యుండును, భోక్తయు నై నిర్దేశింపం దగి వికల్పితుం డై యుండు. త త్కారణంబున నాసుర భావంబు విడిచి, సర్వభూతంబులందును దయా సుహృద్భావంబులు కర్తవ్యములు. [1]దయా సుహృద్భావంబులు గలిగిన నధోక్షజుండు సంతసించు. అనంతుం డాద్యుండు. హరి సంతసించిన నలభ్యం బెయ్యదియు లేదు. జనార్దన చరణ సరసీరుహయుగళ స్మరణ సుధారసపాన పరవశుల మైతిమేని మనకు దైవవశం బున నకాంక్షితంబులై సిద్ధించు ధర్మార్థ కామంబులును, కాంక్షితం బై సిద్ధించు మోక్షంబును నేల? త్రివర్గంబును, నాత్మవిద్యయుం, దర్క, దండనీతి, జీవి కాదు లన్నియును, త్రైగుణ్య విషయంబు లైన వేదంబులవలనం బ్రతిపాద్యం బులు. నిస్త్రైగుణ్య లక్షణంబునం బరమపురుషుండై న హరికి నాత్మ సమర్పణంబు సేయుట మేలు. పరమాత్మ తత్త్వజ్ఞానోదయంబునంజేసి స్వపరభ్రాంతిఁ జేయక పురుషుండు యోగావధూతత్వంబున నాత్మవికల్ప భేదంబునం గలలోఁ గన్న విశేషంబుల భంగిఁ దథ్యం బనక మిథ్య యని తలంచు. అని మఱియుఁ బ్రహ్లాదుం డిట్లనియె. 217

మ. నరుఁడుం దానును మైత్రితో [2]మెలఁగుచో నారాయణుం డింతయుఁ
వరుస న్నారద సంయమీశ్వరునకుఁ వ్యాఖ్యానముం జేసె ముఁ
హరిభక్తాంఘ్రి పరాగ శుద్ధతను లేకాంతుల్ మహాకించనుల్
పరతత్త్వజ్ఞులుగాని నేరరు మదిఁ భావింప నీ జ్ఞానముఁ. 218

వ. తొల్లి నేను దివ్యదృష్టి గల నారదమహాముని వలన సవిశేషం బైన యీ జ్ఞానం బును బరమ భాగవత ధర్మంబును వింటి. అనిన వెఱఁగుపడి, దైత్య బాలకు లద్దనుజరాజ కుమారున కిట్లనిరి. 219

ఉ. మంటిమి కూడి భార్గవ కుమారకు లొద్ద ననేక శాస్త్రముల్
వింటిమి లేఁడు సద్గురుఁడు వేఱొక డెన్నఁడు రాజశాల ము
క్కంటికి నై న రాదు సొరఁగా వెలికిం జనరాదు నీకు ని
ష్కంటక వృత్తి నెవ్వఁడు ప్రగల్భుఁడు సెప్పె గుణాఢ్య! సెప్పుమా. 220

క. సేవింతుము ని న్నెప్పుడు, భావింతుము రాజ వనుచు బహుమానంబుల్
గావింతుము తెలియము నీ, కీ వింత మతిప్రకాశ మే క్రియఁ గలిగెఁ. 221

1. దయగలిగిన (హ.) 1. మెలగుచుఁ (కం.తం.వా.) కుమారకునొద్ద (హ.)

వ. అని యిట్లు దైత్యనందనులు దన్నడిగిన బరమభాగవత కులాలంకారుం డైన ప్రహ్లాదుండు నగి, తనకు పూర్వంబునందు వినంబడిన నారదు మాటలు దలంచి యిట్లనియె. 222

అధ్యాయము - ౭

శా. అక్షీణోగ్ర తపంబు మందరముపై నర్థించి మా తండ్రి శు
ద్ధక్షాంతిం జనియుండ జీమగమిచేత భోగిచందంబున
భక్షింపంబడె బూర్వపాపములచే బాపాత్మకుం డంచు ము
ర్మక్షస్సంఘము మీద నిర్జరులు సంరంభించి యుద్ధార్థు లై. 223

శా. ప్రస్థానోచిత భేరి భాంకృతులతో బాకారియుం దారు [1]శౌ
ర్యస్థైర్యంబుల నేగుదెంచిన దదీయాటోప విభ్రాంతు లై
స్వస్థత్వేమల్ దిగనాడి పుత్ర ధన యోషా మిత్ర సంవి త్కళా
ప్రస్థానంబులు డించి పాతి రసురుల్ ప్రాణావ నోద్యుక్తు లై. 224

మత్తకోకిల. ప్రల్లదంబున వేల్పు లుద్ధతి బాతి రాజనివాసము
గొల్లవెట్టి సమస్తవిత్తము గ్రూరతం గొనిపోవగా
నిల్లు సొచ్చి విశంకు డై యమరేశ్వరుం డదలించి మా
తల్లి దా జెఱవట్టె సిగ్గున దప్త యై విలపింపగా. 225

వ. ఇట్లు సురేంద్రుండు మా తల్లిని జెఱగొని పోవుచుండ, న మ్ముగుద కురరి యను పులుగుక్రియ మొఱయిడిన, దెరువున దైవయోగంబున నారదుండు పొడగని యిట్లనియె. 226

ఉ. స్వర్భువనాధినాథ! సురసత్తమ వేల్పులలోన మిక్కిలి
న్నిర్భర పుణ్యమూర్తివి సునీతివి మానిని బట్టనేల యీ
గర్భిణి నాతురత విడువు కల్మషమానసురాలు గాదు నీ
దుర్భర రోషము న్నిలుపు దుర్జయు డైన నిలింపవైరిపై. 227

వ. అనిన వేల్పుతపసికి [2]వేయుగన్నులతవర యిట్లనియె. 228

ఉ. అంతనిధాన మైన దివిజాధిపు వీర్యము దీని కుక్షి న
త్యంతసమృద్ధి నొందెడి మహాత్మక! కావున దత్ప్రసూతిప
ర్యంతము బద్ధ జేసి జనితార్భకు వజ్రపుధార ద్రుంచి ని
శ్చింతుడ నై తుదిన విడుతు సిద్ధము దానవరాజ వల్లభ. 229

1. శౌర్యస్థైర్యంబున (హ.) 2. వేయిగన్నులుగల గరువ (త.తం.)

వ. అని పలికిన వేల్పుతేనికిఁ దపసి యి ట్లనియె. 230

శా. నిర్భీకుండు ప్రశ స్త భాగవతుఁ[1]డు న్నిర్వైరి జన్మాంతరా
విర్భూతాచ్యుత పాదభ క్తి మహిమావిష్టుండు దై త్యాంగనా
గర్భస్థుం డగు బాలకుండు బహు సంగ్రామాద్యుపాయంబులఁ
దుర్భావంబునఁ బొంది చావఁడు భవ ద్దోర్దర్ప [2]విభ్రాంతుఁ డై. 231

వ. అని దేవముని నిర్దేశించిన, నతని వచనంబులు మన్నించి, తానును హరిభక్తుండు గావున దేవేంద్రుండు భక్తి[3]భావంబున మా యవ్వను విడిచి, వలగొని, సురలోకంబునకుం జనియె. మునీంద్రుండు మజ్జననియందుఁ బుత్రికాభావంబు చేసి యూఱడించి, నిజాశ్రమంబునకుం గొనిపోయి, నీవు పతివ్రతవు. నీ యుదరంబునం బరమభాగవతుం డై న ప్రాణి యున్నవాఁడు. తపోమహత్త్వంబునం గృతార్థుండై నీ పెనిమిటి రాఁగలండు. అందాఁక నీ విక్కడ నుండుము. అనిన సమ్మతించి,

శా. యోషారత్నము నాథదేవత విశాలోద్యోగ మా తల్లి ని
ర్వ్యేషమ్యంబున నాథురాక మదిలో వాంఛించి నిర్దోష యై
యీష ద్ధీతియు లేక గర్భ పరిరక్షేచ్ఛన్ విచారించి భ
క్తోషల్ సేయుచు నుండె నారదునకున్ సువ్యక్త శీలంబునన్. 233

వ. ఇట్లు దనకుఁ బరిచర్య చేయుచున్న దై త్యరాజకుటుంబినికి నాశ్రితరక్షా విశారదుం డై న నారదుండు నిజసామర్థ్యంబున నభయం బిచ్చి, గర్భస్థుం డై న నన్ను నుద్దేశించి, ధర్మతత్త్వంబును. నిర్మలజ్ఞానంబును నుపదేశించిన, న మ్ముద్దియ దద్దయుం బెద్దకాలంబునాఁటి వినికియుం గావున, నాఁడుది యగుటంజేసి, పరిపాటి దప్పి నూటిలేక మఱచె. నారదుండు నాయెడఁ గృప గల నిమిత్తంబున.

క. వెల్లిగొని నాఁటనుండియు, నుల్లసితం బై న దైవయోగంబున శో
భిల్లెడు మునిమత మంతయు, నుల్లంబున మఱపు పుట్ట దొకనాఁ డై నన్. 235

ఆ. వినుఁడు నాదుపల్కు విశ్వసించితి రేని
సతుల కై న బాలజనుల కై నఁ
దెలియవచ్చు మేలు [4]దేహాద్యహంకార
దళన నిపుణ మైన తపసిమతము. 236

1. ఉన్నిద్రుండు (తం.) 2. విక్రాంతుఁడై (హ.) 3. బాంధవంబున(ట.త.జ.తం.వా.)
4. దేహాద్యలంకార (చ.ట.హ.వా.)

వ. అని నారదోక్త ప్రకారంబున బాలకులకుఁ బ్రహ్లాదుం డిట్లనియె. ఈశ్వరమూర్తి యైన కాలంబునంజేసి వృక్షంబు గలుగుచుండ ఫలంబునకు జన్మ సంస్థాన వర్ధ నాపక్షీణత్వ పరిపాక నాశంబులు ప్రాప్తంబు లైన తెఱంగున, దేహమునకుం గాని *(షడ్భావవికారంబు) లాత్మకు లేవు. ఆత్మ నిత్యుండు. క్షయరహితుండు, శుద్ధుండు, క్షేత్రజ్ఞుండు, గగనాదులకు నాశ్రయుండు, క్రియాశూన్యుండు, స్వప్రకాశుండు, సృష్టిహేతువు. వ్యాపకుండు, నిస్సంగుండు, పరిపూర్ణుండు, నొక్కండు నని వివేకసమర్థంబులగు నాత్మలక్షణంబులు పండ్రెండు నెఱుంగుచు దేహాదులందు మోహజనకంబు లగు నహంకార మమకారంబులు విడిచి, పసిండి గనులు గల నెలవున విభ్రాజమాన కనకలేశంబు లైన పాషాణాదులందుఁ బుటంబు వెట్టి, వహ్నియోగంబున గరంగ నూఁది, హేమకారకుండు పాటవంబున హాటకంబుఁ బడయుభంగి, నాత్మకృత కార్యకారణంబుల నెఱింగెడి నేర్పరిఁ, దేహంబునం దాత్మసిద్ధికొఱకు నైన యుపాయంబునంజేసి బ్రహ్మభావంబుఁ బడయు. మూలప్రకృతియు, మహ దహంకారంబులును, బంచతన్మాత్రంబులు నివి యెనిమిదియుం బ్రకృతు లనియును, రజ స్సత్త్వ తమంబులు మూఁడును ప్రకృతిగుణంబు లనియును, గర్మేంద్రియంబు లైన వాక్పాణి పా యూపస్థలును జ్ఞానేంద్రియంబు లైన శ్రవణ నయన రసనా త్వ గ్ఘ్రాణంబులును, మనంబును, మహీ సలిల తేజో వాయు గగనంబులును నివి పదాఱును వికారంబు లనియును, గపిలాది పూర్వాచార్యులజేతం జెప్పం బడియె. సాక్షిత్వంబున నీ Iయిరువది యేడింటిని నాత్మ గూడియుండు. పెక్కింటి కూటువ దేహము. అదియు జంగమ స్థావర రూపంబుల రెండువిధంబు లయ్యె. మూలప్రకృతి మొద లైన వర్గంబు నకు వేఱై మణిగణంబులం జొచ్చియున్న సూత్రంబు చందంబున నాత్మ యిన్నిటియందునుం జొచ్చి దీపించు. ఆత్మకు జన్మ స్థితి లయంబులు గల వంచు మిథ్యాతత్పరులు గాక, వివేకశుద్ధ మైన మనంబున విచారించి, దేహంబునం దాత్మ వెతకవలయు. ఆత్మకు నవస్థలు గలయట్లుండుఁ గాని యవస్థలు లేవు. జాగరణ స్వప్న సుషుప్తు లను వృత్తు లెవ్వనిచేత నెఱుంగంబడు, నతం డాత్మ యండ్రు. కుసుమ ధర్మంబు లైన గంధంబులచేత గంధాశ్రయుండైన వాయువు నెఱింగెడు భంగి ద్విగుణాత్మకంబు లై కర్మజన్యంబు లైన బుద్ధిభేదంబుల నాత్మ నెఱుంగందగు. అని చెప్పి,

సీ. సంసార మిది బుద్ధిసాధ్యము గుణకర్మ గణబద్ధ మజ్ఞాన కారణంబు
కలవంటి దింతియ కాని నిక్కము కాదు సర్వార్థములు మన స్సంభవములు

* తా.ప. ప్రతులలో లేదు. 1. యిరువది యేనింటిని (హ.)

స్వప్న జాగరములు సమములు గుణశూన్యుఁడగు పరమునికి గుణాశ్రయమున భవవినాశంబులు పాటిల్లి నట్లుండుఁ బట్టిచూచిన లేవు బాలులార!

తే. కడఁగి త్రిగుణాత్మకము లైన కర్మములకు
జనక మై వచ్చు నజ్ఞాన సముదయమును
ఘనతర జ్ఞానవహ్నిచేఁ గాల్చిపుచ్చి
కర్మవిరహితు లై హరిఁ గనుట మేలు. 238

వ. ఆది గావున గురుశుశ్రూషయు, సర్వలాభ సమర్పణంబును. సాధుజన [1]సంగంబును నీశ్వరప్రతిమా సమారాధనంబును, హరికథా తత్పరత్వంబును వాసుదేవుని యందలి ప్రేమయు, నారాయణ గుణ కర్మ(కథా)నామ కీర్తనంబును, వైకుంఠ చరణకమల ధ్యానంబును, విశ్వంభరమూర్తి విలోకన పూజనంబులు మొదలైన విజ్ఞాన వైరాగ్య లాభసాధనంబు లైన భాగవతధర్మంబులపై రతి గలిగి, సర్వభూతంబులయందు నీశ్వరుండు భగవంతుం డాత్మ గలం డని సన్మానంబు నేయుచుఁ, గామ క్రోధ లోభ మోహ మద మత్సరంబుల గెలిచి, యింద్రియవర్గంబును బంధించి, భక్తి నేయుచుండ నీశ్వరుం డైన విష్ణుదేవుని యందుల గతి సిద్ధించు. 239

సీ. దనుజారి లీలావతారంబు లందలి శౌర్యకర్మంబులు సద్గుణములు
విని భక్తుఁడగువాఁడు వేడ్కతోఁ బులకించుఁ గన్నుల హర్షాశ్రుకణము లొలుక
గద్గదస్వరముతోఁ గమలాక్ష! వైకుంఠ! వరద! నారాయణ! వాసుదేవ!
యనుచు నొత్తిలి పాడు నాడు నార్క్రోశించు నగుఁ జింతనము నేయు నతి యొనర్చు

తే. మరులుకొని యుండుఁ దనలోన మాటలాడు
వేల్పునోఁకిన పురుషునివృత్తిఁ దిరుగు
బంధములు వాసి యజ్ఞానపటలిఁ గాల్చి
విష్ణుఁ బ్రాపించుఁ దుది భక్తివివశుఁ డగుచు. 240

వ. కావున రాగాదియుక్త మనస్కుం డైన శరీరికి సంసారచక్ర నివర్తకం బైన హరిచింతనంబు బ్రహ్మమందలి నిర్వాణసుఖ మని బుధులు దెలియుదురు. హరి భజనంబు దుర్గమంబు గాదు. హరి సకలప్రాణి హృదయంబులందును నంతర్యామి యై యాకాశంబు భంగి నుండు. విషయార్జనంబుల నయ్యెడిది లేదు. నిమిషభంగుర ప్రాణు లైన మర్త్యులకు మమతాస్పదంబు లగు చంచలంబు లైన పుత్ర మిత్ర కళత్ర పశు భృత్య బల బంధు రాజ్య కోశ మణి మందిర

1. సంగమంబును (చ.జ.)

మంత్రి మాతంగ మహీ ప్రముఖ విభవంబులు నిరర్థకంబులు. యోగప్రముఖ పుణ్యలబ్ధంబు లైన స్వర్గాది లోకభోగంబులు పుణ్యానుభవ క్షీణంబులు గాని, నిత్యంబులు గావు. నరుండు విద్వాంసుండ నని యభిమానించి, కర్మంబు లాచరించి, యమోఘంబు లైన విపరీతఫలంబుల నొందు. కర్మంబులు కోరక చేయవలయు. కోరి చేసిన దుఃఖంబులు ప్రాప్తించు. పురుషుండు దేహంబుకొఱకు [1]భోగంబుల నపేక్షించు. దేహంబు నిత్యంబు గాదు. తోడరాదు. [2]మృతుండైన వాని దేహమును వనకాదులు భక్షించు. దేహి కర్మంబు లాచరించి, కర్మబద్ధుండై క్రమ్మఱ గర్భానుకూలంబైన దేహంబు దాల్చు. అజ్ఞానంబునం జేసి పురుషుండు కర్మదేహంబులం విస్తరించు. అజ్ఞానతంత్రంబులు ధర్మార్థకామంబులు. జ్ఞానలభ్యంబు మోక్షంబు. మోక్షప్రదాత యగు హరి సకలభూతంబులకు నాత్మేశ్వరుండు, ప్రియుండు. తనచేతనైన మహాభూతంబులతోడ జీవసంజ్ఞితుండై యుండు.నిష్కాములై హృదయగతుండైన హరిని నిజభక్తిని భజింపవలయు. 241

క. దానవ దైత్య భుజంగమ, మానవ గంధర్వ సుర సమాజములో ల
క్ష్మీనాథు చరణకమల, ధ్యానంబున నెవ్వఁడైన ధన్యత నొందున్. 242

క. చిక్కఁడు వ్రతములఁ గ్రతువులఁ, జిక్కఁడు దానముల శౌచ శీల తపములన్
జిక్కఁడు [3]యుక్తిని భక్తినిఁ, జిక్కినక్రియ నచ్యుతుండు సిద్ధము సుండీ. 243

క. చాలదు భూదేవత్వము, చాలదు దేవత్వ మధిక శాంతత్వంబున్
చాలదు హరి మెప్పింప వి, శాలోద్యములార! భక్తి చాలిన భంగిన్. 244

ఆ. దనుజ భుజగ యక్ష దైత్య మృగాభీర
సుందరీ విహంగ శూద్ర శబరు
లైనఁ బాపజీవులైన ముక్తికిఁ బోదు
రఖిలజగము విష్ణుఁ డనుచుఁ దలఁచి. 245

క. గురువులు [4]తమకును లోఁబడు, తెరువులు నెప్పెదరు విష్ణు దివ్యపదవికిన్
దెరువులు నెప్పరు చీఁకటిఁ, బరువులు వెట్టంగనేల బాలకులారా! 246

క. తెం డెల్ల పుస్తకంబులు, నిం డాచార్యులకు మఱల నేకతమునకున్
రండు విశేషము నెప్పెదఁ, బొం డొల్లనివారు కర్మపుంజము పాలై. 247

1. సంగమంబును (చ.బ.) 2. మృతంబైన దేహమును (తం.వా.) 3. వృత్తిని (హ.ట.బ.)
4. మనకును లోఁబడు (హ.)

క. ఆడుదము మనము హరి రతిఁ, బాడుద మే ప్రొద్దు విష్ణు భద్రయశంబుల్
వీడుదము దనుజసంగతిఁ, గూడుదము ముకుంద[1]భక్తకోటిఁ జూటిఁ. 248

క. విత్తము సంసృతిపటలము, వ్రత్తము కామారి వైరివర్గంబుల నేఁ
డిత్తము చిత్తము హరికినిఁ, జొత్తము నిర్వాణపదము శుభమగు మనకుఁ.

వ. అని యిట్లు ప్రహ్లాదుండు రహస్యంబున నయ్యా వేళల రాక్షసకుమారులకు నపవర్గమార్గంబు నెఱింగించిన, వారును గురుశిక్షితంబు లైన చదువులు సాలించి, నారాయణభక్తిఁ జిత్తంబులం గీలించియుండుటఁ జూచి, వారల యేకాంతభావంబు దెలిసి, వెఱచి, వచ్చి, శుక్రాచార్య నందనుండు శక్రవైరి కిట్లనియె. 250

అధ్యాయము—౮

శా. రక్షోబాలుర నెల్ల నీకొడుకు చేరం జీరి లోలోన నా
శిక్షామార్గము లెల్లఁ గల్లలని యాక్షేపించి తా నందఱఁ
మోక్షాయత్తులఁ జేసినాఁడు మనకుఁ మోసంబు వాటిల్లె నీ
దక్షత్వంబునఁ జక్కఁజేయవలయుఁ దైతేయవంశాగ్రణీ! 251

క. ఉల్లసిత విష్ణుకథనము, లెల్లప్పుడు మాకుఁ జెప్పఁ డీ గురుఁ డని న
న్నుల్లంఘించి కుమారకు, లొల్లరు చదువంగఁ దానవోత్తమ! వింటే. 252

క. ఉడుగఁడు మధురిపు కథనము, [2]విడివడి జడుపగిదిఁ దిరుగు వికసనమున నే
నొడివిన నొడువులు నొడువఁడు, దుడుకనిఁ జదివింప మాకు దుర్లభ మధిపా!

క. చొక్కపు రక్కసికులమున, [3]వెక్కురు జన్మించినాఁడు [4]పీతాంబరుని
న్నిక్కపు మక్కువఁ గొలిచెడి, నెక్కడిసుతుఁ గంటి రాక్షసేశ్వర! వెట్టిఁ. 254

వ. అని యిట్లు గురుసుతుండు నెప్పిన కొడుకువలని విరోధవ్యవహారంబులు కర్ణ రంధ్రంబులందు ఖడ్గప్రహారంబు లై సోఁకిన బిట్టు మిట్టిపడి, పాదతాడితం బై న భుజంగంబుభంగిఁ, బవనప్రేరితం బై న దవానలంబు చందంబున, దండతాడితం బై న కంఠీరవంబు కైవడి, భీషణ రోష రసావేశ జాజ్వల్యమాన చిత్తుండును, *(పుత్రసంహారోద్యోగ యుక్తుండును) గంపమాన గాత్రుండును, నరుణీకృత నేత్రుండును నై కొడుకును రప్పించి, సమ్మానకృత్యంబులు దప్పించి, నిర్దయుం డై యశనిసంకాశ భాషణంబుల నదల్చుచు. 255

1. భక్తికోటిఁ (క.బ.హ.తం.వా.) 2. విడువఁడు (క.చ.త.బ.హ.) విడువడు మరి జడునిపగిది (ట.) 3. ఁబెక్కురు జన్మించి రందు (క.చ.త.బ.హ.) 4. విష్ణునియందుఁ నిక్కపు మక్కువ విడువం, డెక్కడి (తం.వా.) * తా. ప. ప్రతులలో లేదు.

శా. సూనుఁ శాంతగుణ ప్రధాను నతి సంశుద్ధాంచిత జ్ఞాను న
జ్ఞానారణ్య కృశాను నంజలిపుటీ సంభ్రాజమానుఁ సదా
శ్రీనారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాదనా
ధీనుఁ ధిక్కరణంబుఁ జేసి పలికెం దేవాహితుం డుగ్రతఁ. 256

సీ. అస్మదీయం బగు నాదేశమునఁ గాని మిక్కిలి రవి మింట మెఱయ వెఱచు
నన్ని కాలములందు ననుకూలుఁ డై కాని [1]విద్వేషి యై గాలి వీవ వెఱచు
మత్ప్రతాపానల మందీకృతార్చి యై విచ్చలవిడి నగ్ని వెలుఁగ వెఱచు
నతి తీక్ష్ణ మైన నా యాజ్ఞ నుల్లంఘించి శమనుండు ప్రాణులఁ జంప వెఱచు

తే. నింద్రుఁ డౌదల నాభ్రోల నెత్త వెఱచు
నమర కిన్నర గంధర్వ యక్ష విహగ
నాగ విద్యాధరావళి నాకు వెఱచు
నేల వెఱవవు పలువ! నీ కేది దిక్కు? 257

శా. ప్రజ్ఞావంతులు లోకపాలకులు శుంభద్ద్వేషు లయ్యుఁ మదీ
యాజ్ఞాభంగము నేయ నోడుదురు రోషాపాంగ దృష్టిఁ వివే
క జ్ఞానచ్యుత మై జగత్త్రితయముం [2]గంపించు నీ విట్టిచో
నాజ్ఞోల్లంఘన మెట్లు నేసితివి సాహంకారతఁ దుర్మతీ! 258

శా. కంతక్షోభము గాఁగ నొత్తిలి మహాగాఢంబుగా డింభ! వై
కుంఠుఁ జెప్పెదు దుర్జయుం డనుచు వైకుంఠుండు వీరవ్రతో
త్కంఠాబంధురుఁ డేని నే నమరులఁ ఖండింప దండిపఁగాఁ
గుంఠీభూతుఁడు గాక రావలదె మద్ఘోరాహవ [3]క్షోణికిఁ. 259

శా. ఆచార్యోక్తము [4]మాని బాలురకు మోక్షాసక్తిఁ బుట్టించి నీ
వాచాలత్వముఁ జూపి విష్ణు నహితుఁ వర్ణించి మద్దైత్యవం
శాచారంబులు [5]నీఱు చేసితివి మూఢాత్ముం గులద్రోహి ని
న్నిచుం జంపుట మేలు చంపి కులము న్నిర్దోషముం జేనెదఁ. 260

క. దిక్కులు గెలిచితి నన్నియు, ది క్కెవ్వఁడు రోరి! నీకు దేవేంద్రాదుల్
దిక్కుల రాజులు వేఱొక, ది క్కెఱుఁగక కొలుతు రితఁడె దిక్కని నన్నున్. 261

క. బలవంతుఁడ నే జగముల, బలములతోఁ జనక వీరభావమున మహా
బలుల జయించితి నెవ్వని, బలమున నాడెదవు నాకుఁ బ్రతివీరుఁడ వై. 262

వ. అనినఁ దండ్రికి మెల్ల మెల్లన వినయంబుతోఁ గొడు కిట్లనియె, 263

1. విద్వేషమున(హ.) 2. గంపింప(హ.) 3.క్రీడకున్(క.)4 కాక(త.తం.వా.) 5. నీరుచేసిన(చ.)

క. బలయుతులకు దుర్బలులకు, బల మెవ్వఁడు నీకు నాకు బ్రహ్మాదులకుఁ
బల మెవ్వఁడు ప్రాణులకును, బల మెవ్వం డట్టి విభుఁడు బల మసురేంద్రా! 264

క. దిక్కులు కాలముతో నే, దిక్కున లే కుండుఁ గలుగు దిక్కుల మొద లై
దిక్కు గల లేని వారికి, ది క్కెయ్యది యదియ నాకు దిక్కు మహాత్మా! 265

సీ. కాలరూపంబులఁ [1]గల విశేషంబుల నలఘు గుణాశ్రయుం డైన విభుఁడు
సత్త్వ బలేంద్రియ సహజ ప్రభావాత్మఁ డై వినోదంబుల నఖిలజగముఁ
గల్పించు రక్షించు ఖండించు నవ్యయుం డన్ని రూపములందు నతఁడు గలఁడు
చిత్తంబు సమముగాఁ జేయుము మార్గంబు దప్పి వర్తించు చిత్తంబుకంటె

తే. వైరు లెవ్వరు? చిత్తంబు వైరి గాక
చిత్తమును నీకు వశముగాఁ జేయవయ్య!
మదయుతాసురభావంబు మానవయ్య!
యయ్య! నీ మ్రోల మే లాడరయ్య! జనులు. 266

ఉ. లోకము లన్నియుఁ గడియలోన జయించినవాఁడ వింద్రియా
నీకముఁ జిత్తముం గెలువ నేరవు నిన్ను నిబద్ధుఁ జేయు నీ
భీకర శత్రు లార్వ్వరఁ బ్రభిన్నులఁ జేసినఁ బ్రాణికోటిలో
నీకు విరోధి లేఁ డొకఁడు నేర్పునఁ జూడుము దానవేశ్వరా! 267

క. పాలింపుము శేముషి ను,న్మూలింపుము కర్మబంధముల సమదృష్టిఁ
జాలింపుము సంసారముఁ, గీలింపుము హృదయమందుఁ గేశవభక్తిఁ. 268

వ. అనినఁ బరమ భాగవత శేఖరునకు దోషాచరశేఖరుం డి ట్లనియె. 269

క. చంపినఁ జచ్చెద ననుచును, గంపింపక యోరి [2]పలువ! కఠినోక్తుల నఁ
గుంపించెద చావునకుఁ, దెంపరి వై వదరు వాని తెఱఁగునఁ గుమతీ! 270

శా. నాతోడం బ్రతిభాష లాడెదు జగన్నాథుండు నాకంటె నీ
భూతశ్రేణికి రాజు లేఁ డొకఁడు సంపూర్ణ ప్రభావుండు మ
ద్భ్రాతం జంపిన మున్ను నే వెదకితిఁ బల్మాఱు నారాయణుం
డేత ద్విశ్వములోన లేఁడు మఱి వాఁ డెందుండురా దుర్మతీ! 271

క. ఎక్కడఁ గలఁడే క్రియ నే, [3]చక్కని వర్తించు నెట్టిజాడను వచ్చుఁ!
జక్కడుతు నిన్ను విష్ణునిఁ, బెక్కులు ప్రేలెదవు వాని భృత్యునిపగిదిఁ. 272

వ. అనిన, హరికింకరుండు శంకింపక హర్ష పులకాంకుర సంకలిత విగ్రహుం డై
యాగ్రహంబు లేక హృదయంబునఁ గేశవునిం దలంచి నమస్కరించి బాల
వర్తనంబుల నర్తనంబులు సేయుచు ని ట్లనియె. 273

1. ఁగ్రమ (తం.వా.) 2. పడుచ (క.తం.వా.) 3. చక్కటి (తం.వా.)

మ. [1]కలఁ డంభోధిఁ గలండు గాలిఁ గలఁ డాకాశంబునం గుంభినిఁ
గలఁ డగ్నిఁ దిశలం బగళ్ళ నిశలఁ ఖద్యోత చంద్రాత్మలఁ
గలఁ డోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలింగ వ్యక్తులం దంతటఁ
గలఁ డీఁబండు గలండు దండ్రి! వెదకంగా నేల యీ యెడఁ. 274

క. ఇందుఁ గలఁ డందు లేఁ డని, సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెం దెందు వెదకి చూచిన, నం దందే గలడు దానవాగ్రణి! వింటే. 275

వ. అని యి వ్విధంబున. 276

మ. హరి సర్వాకృతులం గలం డనుచుఁ బ్రహ్లాదుండు భాషింప స
త్వరుఁ డై యెందును లేఁడు లేఁ డని సుతుఁ దైత్యుండు [2]తర్జింప శ్రీ
నరసింహాకృతి నుండె నచ్యుతుఁడు నానా జంగమ స్థావరో
త్కర గర్భంబుల నన్నిదేశముల నుద్దండ ప్రభావంబునఁ. 277

వ. అ య్యవసరంబున దానవేంద్రుండు, 278

క. డింభక! సర్వస్థలముల, నంభోరుహనేత్రుఁ డుండు నంచు మిగుల సం
రంభంబునఁ బలికెద వీ, స్తంభంబునఁ జూపఁగలవె చక్రిఁ గిక్రిఁ. 279

క. స్తంభమునఁ జూపవేనియుఁ, గుంభిని నీ శిరము ద్రుంచి కూల్పఁగ రణో
రంభమున వచ్చి హరి వి, స్రంభంబున నడ్డపడఁగ శక్తుం డగునే. 280

వ. అనిన [3]భక్తవత్సలుం డగు శ్రీహరిపరమభక్తుం డైన ప్రహ్లాదుం డి ట్లనియె.

శా. అంభోజాసనుఁ డాది గాఁగఁ దృణపర్యంతంబు విశ్వాత్మఁ డై
సంభావంబున నుండు ప్రౌఢ విపుల స్తంభంబులో నుండఁడే
స్తంభాంతర్గతుఁ డయ్యు నుండుటకు నే సందేహముఁ లేదు ని
ర్దంభత్వంబున నేఁడు గానఁబడు, బ్రత్యక్ష స్వరూపంబునఁ. 282

వ. అనిన విని కరాళించి, గ్రద్దన లేచి, గద్దియడిగ్గ నుఱికి, యొఱ వెఱికిన ఖడ్గంబు
గేల నమర్చి, జళిపించుచు, మహాభాగవతశిఖామణి యైన ప్రహ్లాదుని ధిక్కరింపుచు,

మ. వినరా! డింభక! మూఢచిత్త! [4]గరిమఁ విష్ణుండు విశ్వాత్మకుం
డని భాషించెద వైన నిందుఁ గలఁడే యంచుఁ మదోద్రేకి యై
దనుజేంద్రుం డఱచేత వ్రేసెను మహోదగ్ర ప్రభాభంభముఁ
జన దృగ్భీషణ దంభముఁ హరిజను స్సంరంభముఁ స్తంభముఁ. 284

1. కలడంభోనిధులందు (క.చ.) 2. భర్జింప (క); దండింప (ద.) 3. భక్తవత్సలునిభటుం డిట్లనియె (తం.వా.) 4. జడిమఁ (క.)

—: శ్రీహరి నరసింహరూపమున స్తంభంబునం దావిర్భవించుట :—

వ. ఇట్లు దానవేంద్రుండు పరిగృహ్యమాణ వైరుండును, వైరానుబంధ జాజ్వల్యమాన రోషానలుండును, రోషానల జఘన్యమాన విజ్ఞానవినయుండును, వినయ గాంభీర్య ధైర్య జేగీయమాన హృదయుండును, హృదయ చాంచల్యమాన తామసుండును, తామసగుణ చంక్రమ్యమాణ స్థైర్యుండును నై, విస్రంభంబున హుంకరించి, బాలుని ధిక్కరించి, హరి నిందుఁ జూపుమని, కనత్కనక మణిమయ కంకణ క్రేంకార శబ్దపూర్వకంబుగా దిగ్దంతి దంత భేదన పాటవ ప్రశస్తంబగు హస్తంబున సభామండప స్తంభంబు ద్రవ్విన, ద్రవ్వితోడన దశదిశలును మిణుఁగురులు నెవఁ జిటిలి, పెటిలి పడి, బంభజ్యమానం బగు న మ్మహాస్తంభంబు వలనఁ బ్రళయవేళా సంభూత సప్తస్కంధ బంధుర సమీకరణ సంఘటిత జోఘుష్యమాణ మహాబలాహకవర్గ నిర్గత నిబిడ నిష్ఠుర దుస్సహనిర్ఘాతసంఘ నిర్ఘోష నికాశంబు లైన ఛటచ్ఛట, స్ఫటస్ఫట ధ్వనిప్రముఖ భయంకరారావ పుంజంబులు జంజన్యమానంబు లై యెగసి, యాకాశ కుహరాంతరాళంబు నిరవకాశంబు సేసి నిండినం బట్టు చాలక, దోదూయమాన హృదయంబు లై పరవశంబు లైన పితామహ మహేంద్ర వరుణ వాయు శిఖి ప్రముఖ చరాచర జంతుజాలంబుల తోడ బ్రహ్మాండకటాహంబు పగిలి పరిస్ఫోటితంబుగాఁ, బ్రఫుల్ల పద్మయుగళ సంకాశ భాసుర చక్ర చాప హల కులిశాంకుశ జలచర రేఖాంకిత చారు చరణతలుండును, చరణ చంక్రమణ ఘన వినమిత విశ్వ విశ్వంభరాభర ధౌరేయ దిక్కుంభి కుంభీనస కుంభినీధర కూర్మ కులశేఖరుండును, దుగ్ధజలధిజాత శుండాల శుండాదండ మండిత ప్రకాండ ప్రచండ మహోరుస్తంభ యుగళుండును, ఘణఘణాయమాన మణికింకిణీగణ ముఖరిత మేఖలావలయ వలయిత పీతాంబర శోభిత కటిప్రదేశుండును, నిర్జర నిమ్నగావర్త వర్తుల కమలాకర గంభీర నాభీవివరుండును, ముష్టిపరిమేయ వినుత తనుతర స్నిగ్ధ మధ్యుండును, కులాచల సానుభాగ సదృశ కర్కశ విశాల వక్షుండును, దుర్జన దనుజభట ధైర్యలతికా లవిత్రాయమాన, రక్షోరాజ వక్షోభాగ విశంకటక్షేత్ర విలేఖన [1]చుంచులాంగలాయమాన, ప్రతాపజ్వలన జ్వాలాయమాన, శరణాగత నయనచకోర చంద్రరేఖాయమాన, వజ్రాయుధప్రతిమాన భాసమాన, నిశాత ఖరతర ముఖనఖరుండును శంఖ చక్ర గదా కుంత తోమర ప్రముఖ నానాయుధ మహిత మహోత్తుంగ మహీధరశృంగసన్నిభ వీరసాగర వేలాయమాన, మాలికా విరాజమాన,

1. చంగ (త. తం.)

నిరర్గళానేక శతభుజార్గళుండును, మంజుమంజీర మణిపుంజ రంజిత మంజుల హార కేయూర కంకణ కిరీట మకరకుండలాది భూషణ భూషితుండును, త్రివళీయుత శిఖరి శిఖరాభ పరిణద్ధ బంధుర కంధరుండును, ప్రకంపన కంపిత పారిజాతపాదప పల్లవప్రతీకాశ కోపావేశ సంచలితాధరుండును, శరత్కాల మేఘజాల మధ్యమ ధగద్ధగాయమాన తటిల్లతా సమాన దేదీప్యమాన దంష్ట్రాంకురుండును, కల్పాంత కాల సకలభువన గ్రసన విలసన విజృంభమాణ సప్తజిహ్వా జిహ్వా తులిత తరళత రాయమాణ విభ్రాజమాన జిహ్వాండును, మేరుమందర మహా గుహాంతరాళ విస్తార విపుల వక్త్ర నాసికా వివరుండును, నాసికావివర నిస్సర న్నిబిడ నిశ్శ్వాస నికర సంఘట్టన సంక్షోభిత సంతప్యమాన సప్త సాగరుండును, పూర్వాపర్వత విద్యోత మాన ఖద్యోతమండలసదృక్షి సమంచిత లోచనుండును, లోచనాంచల సముత్తీర్య మాణ విలోల కీలాభీల విస్ఫులింగ వితాన రోరుధ్యమాన తారకా గ్రహ మండ లుండును, శక్ర చాప సురుచి రోదగ్ర మహా భ్రూలతాబంధ బంధుర భయంకర వదనుండును, ఘనతర గండశైల తుల్య కమనీయ గండభాగుండును, సంధ్యా రాగ రక్త ధారాధరమాలికా ప్రతిమ మహాభ్రంకష తంతన్యమాన. పటుతర సటాజాలుండును, సటాజాల సంచాలన సంజాత వాత డోలాయమాన వైమానిక విమానుండును, నిష్కంపిత శంఖ వర్ణ మహోర్ధ్వకర్ణుండును, మంథదండాయ మాన మందరవసుంధరాధర పరిభ్రమణ వేగ సముత్పద్యమాన వియన్మండల మండిత సుధారాశికల్లోల శీకరాకార భాసుర కేసరుండును, పర్వాఖర్వ శిశిర కిరణమయూఖ గౌర తనూరుహుండును, నిజ గర్జననినాద నిర్దళిత కుముద సుప్రతీక వామనైరావణ సార్వభౌమ ప్రముఖ దిగిభరాజి కర్ణకోటరుండును, ధవళ ధరాధర దీర్ఘ దురవలోకనీయ దేహుండును, దేహ ప్రభాపటల [1]నిర్మథ్య మాన పరిపంథియాతుధాన నికురుంబ గర్వాంధకారుండును, ప్రహ్లాద హిరణ్య కశిపు రంజన భంజన నిమిత్తాంతరంగ బహిరంగ జేగీయమాన కరుణా వీర రస సంయుతుండును, మహాప్రభావుండును నైన శ్రీనృసింహదేవుం డావిర్భ వించినం గనుంగొని. 285

క. నరమూ ర్తి గాదు కేవల, హరిమూ ర్తియుఁ గాదు మానవాకారము కే
సరియాకారము నున్నది, హరి మాయారచిత మగు యథార్థము సూడన్. 286

ఉ. తెంపున బాలుఁ డాడిన సుధీరత సర్వగతత్వముం బ్రతి
ష్ఠింపఁ దలంచి యిందు నరసింహశరీరము దాల్చి చక్రి శి
క్షింపఁగ వచ్చినాఁడు హరిచే మృతి యంచుఁ దలంతు నైన నా
సోఁపునుఁ బెంపు నందఱును జూడఁ జరింతు హరింతు శత్రునిన్. 287

1. సమ్మథ్యమాన (ద)

—: నరసింహమూర్తి హిరణ్యకశిపుని వధించుట :—

వ. అని మెత్తంబడని చిత్తంబున గద యెత్తికొని, తత్తఱంబున నార్చుచు నకుంఠిత కంఠీరవంబు డగ్గఱు గంధసింధురంబు చందంబున నక్తంచరకుంజరుండు నర సింహ దేవుని కెదురు నడచి, తదీయ దివ్య తేజోజ్వాల సన్నికర్షంబునం జేసి దవానలంబు డగ్గఱిన ఖద్యోతంబునుంబోలెఁ గర్తవ్యాకర్తవ్యంబులు దెలియక నిర్గత ప్రతిభుం డై యుండె. అంత, 288

మ. ప్రకటం బై ప్రళయావసానమున ముఁ బ్రహ్మాండభాండావరో
ధక మై యున్న తమిస్రముం జగము నుత్పాదించుచోఁ ద్రావి సా
త్త్విక తేజోనిధి యైన విష్ణునెఱ నుద్దీపించునే నష్ట మై
వికలం బై చెడుఁ గాక తామసుల ప్రావీణ్యంబు రాజో త్తమా! 289

వ. అంత న ద్దానవేంద్రుండు మహోద్దండం బగు గదాదండంబు గిరగిరఁ ద్రిప్పి, నరమృగేంద్రుని ప్రేసిన,నతండు దర్పంబున సర్పంబు నొడిసిపట్టు సర్పపరిపంథి నేర్పున దితిపట్టిం బట్టికొనిన, మిట్టిపడి. దట్టించి, బిట్టు కట్టలుక న య్యసుర వరుండు దృఢబలంబున నిట్టట్టు [1]మిడిసి,పట్టుదప్పించుకొని,విడివడి,దిటవుతప్పక కుప్పించి, యుప్పరంబున కెగసి, విహంగకులరాజచరణ నిర్గళిత భుజంగంబు చందంబునఁ దలంగ నుఱికి, తన భుజాటోపంబున [2]నరకంఠీరవుండు కుంఠితుం డయ్యెడు నని తలంచి, కలంగక చెలంగుచుఁ, దన్ను నిబిడ నీరదనికరంబుల మాటున నిలింపులు గుంపులుగొని డాఁగి మూఁగి క్రమ్మఱ నాత్మీయ జీవనశంకా కళంకితులై మంతనంబులఁ జింతనంబులు నేయుచు నిరీక్షింప,నక్షీణ సమరదక్షతా విశేషం బుపలక్షించి, ఖడ్గ వర్మంబులు ధరియించి, భూనభోభాగంబుల వివిధ విచిత్ర లంఘన లాఘవంబులఁ బరిభ్రమణభేదంబులఁ గరాళవదనుం డై యంత రాళంబున దిరుగు [3]సాఱువడేగచందంబున సంచరించిన సహింపక, 290

సీ. పంచాననోద్ధూత పావక [4]జ్వాలల భూనభోంతర మెల్లఁ బూరితముగ
దంష్ట్రాంకురాభీల ధగధగాయిత దీప్తి నసురేంద్రు నేత్రము లంధములుగఁ
గంటక [5]సన్నిభోత్కట కేసరాహతి, నభ్రసంఘము భిన్న మై చరింపఁ
బ్రళయాభ్ర చంచలాప్రతిమ భాస్వరము లై ఖర నఖరోచులు గ్రమ్మ్మదేర

తే. సటలు జళిపించి గర్జించి సంభ్రమించి
దృష్టి సారించి బొమలు ఱంధించి కెరలి
జిహ్వ యాడించి లంఘించి చేత నొడిసి
పట్టె నరసింహుఁ డా దితిపట్టి నధిప! 291

1. జడిసి (తం.) 2. నరకంఠీరవుం డకుంఠితుం డయ్యెనని(హ.) 3. సాఱువపుడేగ (తం.వా.)
4. జ్వాలలు (హ.తం.వా.) 5. సన్నిభోత్కర (హ.)

క. సరకుగొనక లీలాగతి, సురగేంద్రుఁడు మూషకంబు నొడిసినభంగిన్
నరకేసరి దను నొడిసిన, సురవిమతుఁడు ప్రాణభీతి సుడివడియె నృపా! 292

క. సురరాజవైరి లోఁబడెఁ, బరిభావిత సాధు భక్త పటలాంహనకున్
నరసింహునకు నుదంచ, త్ఖరతర [1]జిహ్వానకు నుగ్రతర రంహనకున్. 293

వ. అంత. 294

మ. విహగేంద్రుం డహి వ్రచ్చుకైవడి మహోద్వృత్తి న్నృసింహుండు సా
గ్రహుఁ డై యూరువులందుఁ జేర్చి నఖసంఘాతంబులన్ వ్రచ్చె దు
స్సహు దంభోళి కఠోర దేహు నచలోత్సాహున్ మహాబాహు నిం
ద్ర హుతాశాంతక భీకరున్ ఘనకరున్ దైత్యాన్వయ శ్రీకరున్. 295

శా. చించున్ హృత్కమలంబు శోణితము వర్షించున్ ధరామండలిన్
ద్రెంచుం గర్కశ నాడికావళులు భేదించున్ మహా వక్షమున్
ద్రుంచున్ మాంసము సూక్ష్మఖండములుగా దుష్టాసురున్ వ్రచ్చి ద
ర్పించుం బ్రేవులు కంఠమాలికలు కల్పించు న్నఖోద్భాసి యై. 296

సీ. వక్షఃకవాటంబు వ్రక్కలు సేయుచో ఘన కుఠారంబుల కరణి నొప్పు
గంభీర హృదయపంకజము భేదించుచోఁ గుద్దాలముల భంగిఁ గొమరు మిగులు
ధమనీ వితానంబుఁ దగిలి ఖండించుచోఁ బటు లవిత్రంబుల పగిది మెఱయు
జఠర విశాలాంత్రజాలంబుఁ ద్రెంచుచో, గ్రకచ సంఘంబుల గరిమఁ జూపు

తే. నంకగతుఁ డైన దైత్యుని నాగ్రహమున
శస్త్రచయముల నొంపక సంహరించి
యమరు నరసింహు నఖరంబు లతివిచిత్ర
సమర ముఖరంబు లై యుండె జనవరేణ్య! 297

క. స్ఫురిత విబుధజన ముఖములు, పరివిదళిత దనుజ నివహపతి తను ముఖముల్
గురురుచి జిత శిఖిశిఖములు, నరహరి కరనఖము లమరు నతజన [2]సుఖముల్. 298

వ. ఇట్లు కేవల పురుషరూపంబును మృగరూపంబునుం గాని నరసింహ రూపంబున
రేయునుం బవలునుం గాని సంధ్యాసమయంబున, నంతరంగంబును బహిరంగం
బును గాని సభాద్వారంబున, గగనంబును భూమియుం గాని యూరుమధ్యంబున,
ప్రాణసహితంబులును, ప్రాణరహితంబులును గాని నఖంబులం, ద్రైలోక్యజన
హృదయభల్లుం డైన దైత్య మల్లుని వధియించి, మహా దహన కీలాభీల దర్శ
నుండును, కరాళ వదనుండును, లేలిహాన భీషణ జిహ్వుండును, శోణితపంకాం

1. కుదగ్ర ఘనరంహనకున్ (తం.) 2. సుఖముల్ (చ.)

కిత కేసరుండును నై ప్రేవులు కంఠమాలికలుగ ధరించి, కుంభికుంభ విదళనంబుఁ
జేసి చనుదెంచు పంచాననంబునుం బోలె దనుజకుంజర హృదయకమల విదళ
నంబుం జేసి, తదీయరక్తసిక్తంబు లైన నఖంబులు సంధ్యారాగరక్త చంద్రరేఖ
చెలువు వహింప, సహింపలేక లేచి, తన కట్టెదుర నాయుధంబు లెత్తుకొని,
తత్తఱంబున రణంబునకు నురవణించు రక్కసులం బెక్కు సహస్రంబులఁ జక్రాది
నిర్వక్రసాధనంబుల నొక్కనిం జిక్కకుండం జక్కడిచె. ఇ ట్లిధంబున, 299

శా. రక్షోవీరుల నెల్ల ద్రుంచి రణసంరంభంబు చాలించి దృ
ష్టి క్షేపంబు భయంకరంబుగ సభాసింహాసనారూఢుఁ డై
యక్షీణాగ్రహుఁ డై నృసింహుఁడు కరాళాస్యంబుతో నొప్పెఁ దన్
వీక్షింపం [1]బరికింప నోడి [2]యమరుల్ విభ్రాంతు లై డాఁగఁగన్. 300

క. సుర చారణ విద్యాధర, గరు డోరగ యక్ష సిద్ధ గణములలో నొ
క్కరుఁ డైన డాయ వెఱచును, నరహరి న య్యవసరమున నరలోకేశా! 301

క. తర్షంబుల నరసింహుని, హర్షంబులఁ జూచి నిర్జరాంగనలు మహో
త్కర్షంబులఁ గుసుమంబుల, వర్షంబులు గురిసి రుత్సవంబుల నధిపా! 302

వ. మఱియు, న య్యవసరంబున మింట ననేక దేవతావిమానంబులును, గంధర్వ
గానంబులును, నప్సరోగణ నర్తనసంవిధానంబులును, దివ్య కాహళ భేరి పటహ
మురజాది ధ్వానంబులును, బ్రకాశమానంబు లయ్యె. సునంద కుముదాదు లైన
హరి పార్శ్వచరులును, మహేశ్వర విరించి మహేంద్ర పురస్సరు లగు త్రిదశ
కిన్నర కింపురుష పన్నగ సిద్ధ సాధ్య గరుడ గంధర్వ చారణ విద్యాధరాదులును
(మునులును, మనులును) బ్రజాపతులును, నరకంఠీరవ దర్శనోత్కంఠితు లై
చనుదెంచి. 303

—: బ్రహ్మాది దేవతలు నృసింహమూర్తిని వేఱు వేఱ స్తుతించుట :—

క. కర కమలయుగళ కీలిత, శిరు లై డగ్గఱక భక్తిఁ జేసిరి బహు సం
సరణాబ్ధి తరికి నఖరికి, నరభోజనహస్తి హరికి నరకేసరికిన్. 304

వ. ఆ సమయంబున దేవత లందఱు వేఱు వేఱ వినుతించిరి. అందుఁ గమలాసనుం
డిట్లనియె. 305

1. బరికింప (హ.) 2. ఇతరుల్ (తం.వా.)

మ. ఘన లీలాగుణ చాతురీ భువనముల్ గల్పించి రక్షించి భే
దనముం జేయు దురంతశక్తికి ననంతజ్యోతికిన్ జిత్రవీ
ర్యునికి న్నిత్యపవిత్రకర్మునికి నే నుత్కంఠతో నవ్యయా
త్మునికిన్ వందన మాచరించెదఁ గృపాముఖ్య ప్రసాదార్థి నై. 306

వ. రుద్రుం డి ట్లనియె. 307

చ. అమరవరేణ్య! మీఁదట సహస్రయుగాంతము నాఁడు గాని కో
పమునకు వేళకాదు సుర[1]బాధకుఁ డైన తమస్వినీచరున్
సమరమునన్ వధించితివి చాలుఁ దదాత్మజుఁ డైన వీఁడు స
ద్వినుతుఁడు నీకు భక్తుఁడు పవిత్రుఁడు గావుము భక్తవత్సలా! 308

వ. ఇంద్రుం డి ట్లనియె. 309

సీ. ప్రాణిసంఘముల హృత్పద్మ మధ్యంబుల నివసించి భాసిల్లు నీవ యెఱుఁగు
దింతకాలము దానవేశ్వరుచే బాధపడి చిక్కియున్న యాపన్నజనుల
రక్షించితివి మమ్ము [2]రాక్షసేశ్వరుఁ జంపి క్రతుహవ్యములు మాకుఁ గలిగె మఱల
మంటిమి నీసేవ మరగినవారలు కైవల్యవిభవంబు కాంక్షనేయ

ఆ. రితరసుఖము లెల్ల నిచ్ఛయింపఁగ నేల
యస్థిరంబు లివి యనంతభక్తిఁ
గొలువ నిమ్ము నిన్ను ఘోర దైత్యానీక
చిత్తభయద రంహ! శ్రీనృసింహ! 310

వ. ఋషు లి ట్లనిరి. 311

మ. [3]భవదీయోదరలీన లోకముల నుత్పాదించి రక్షించ నే
డవి దైత్యేశునిచేత భేదితము లై హ్రస్వంబు లై యుండ నీ
యవినీతు న్నరసింహరూపమున సంహారంబు నొందించి వే
దవిధిం గ్రమ్మఱ నుద్ధరించితిగదా! ధర్మానుసంధాయి వై. 312

వ. పితృదేవత లి ట్లనిరి. 313

శా. చండక్రోధముతోడ దైత్యుఁడు వడిన్ క్రాల్దంబులన్ మత్స్నతుల్
పిండఁబుల్ సతిలోదకంబులుగ నర్పింపంగ మా కీక యు
ద్దండత్వంబునఁ దానె కైకొను మహోదగ్రుండు [4]వీఁ డిక్కడన్
ఖండింపంబడె నీ నఖంబుల నుతుల్ గావింతు మాత్మేశ్వరా! 314

1. బంధకుఁ దై (ద.) 2. రాక్షసుఁ జంపితి (తం.వా.) 3. భవదీయాదరలీల (హ. తం. వా.)
4. నేఁడిక్కడన్ (క.)

వ. సిద్ధు లి ట్లనిరి. 315

క. క్రుద్ధుం డై యణిమాదిక, సిద్ధులు గైకొనిన దైత్యుఁ జీరితివి మహా
యోద్ధవు నీ కృప మాకును, సిద్ధులు మఱలంగఁ గలిగె శ్రీనరసింహా! 316

వ. విద్యాధరు లి ట్లనిరి. 317

క. దానవునిఁ జంపి యంత, ర్ధానాదిక విద్యలెల్ల దయతో మఱలం
గా నిచ్చితివి విచిత్రము, నీ నిరుపమ వైభవంబు నిజము నృసింహా! 318

వ. భుజంగు లి ట్లనిరి. 319

క. రత్నములను మత్కాంతా, రత్నములనుఁ బుచ్చుకొన్న రక్కసు నురమున్
యత్నమున వ్రచ్చి వేసితి, పత్నులు రత్నములు గలిగెఁ బ్రతికితి మీశా! 320

వ. మనువు లి ట్లనిరి. 321

క. దుర్ణయుని దైత్యుఁ బొరిగొని, వర్ణాశ్రమ ధర్మ నేతు వర్గము మఱలం
బూర్ణముఁ జేసితి వేమని, వర్ణింతుము కొలిచి బ్రతుకువారము దేవా! 322

వ. ప్రజాపతు లి ట్లనిరి. 323

మ. ప్రజలం జేయుటకై సృజించితి మముం బాటించి దైత్యాగ్రచే
బ్రజలం జేయక యింతకాలము మహాభారంబుతో నుంటి మీ
కుజనున్ వక్షముఁ జీరి చంపితివి సంకోచంబు [1]లే కెల్లచో
బ్రజలం జేయుచు నుండువారము జగద్బ్రాయమానోదయా! 324

వ. గంధర్వు లి ట్లనిరి. 325

క. ఆడుదుము రేయుఁ బగలుం, బాడుదుము నికాటు నొద్ద బాధించు దయం
జూడఁడు నీచే జమునిం, గూడె మహాపాతకునికిఁ గుశలము గలదే. 326

వ. చారణు లి ట్లనిరి. 327

క. భువనజన హృదయ భల్లుఁడు, దివిజేంద్ర విరోధి నేఁడు దెగె నీచేతన్
భవరోగ నివర్తక మగు, భవదంఘ్రియుగంబుఁ జేరి [2]బ్రతికెద మీశా! 328

వ. యక్షు లి ట్లనిరి. 329

ఉ. భ్రంశము లేని నీ భటుల భంగవిముక్తుల మమ్ము నెక్కి ని
స్సంశయవృత్తి దిక్కులఁ బ్రచారముఁ జేయుచునుండు వీఁడు ని
ష్ప్రంశముతోడ వీనిఁ గడఁదేర్చితి వాపద మానె నో చతు
ర్వింశతి తత్త్వ కాసక! త్రివిష్టప ముఖ్య జగన్నివాసకా! 330

1. లేదెల్లచో (క.బ.) 2. బ్రతికెద మీశా (క. చ. డ. ద.)

వ. కింపురుషు లి ట్లనిరి. 331

క. పురుషో త్తమ! నేరము కిం, పురుషుల మల్పులము నిన్ను భూషింపఁగ దు
ష్పురుషు౯ సకలసుజన హృ, త్పురుషుం జంపితివి [1]జగము బ్రతికె నధీశా! 332

వ. వై తాళికు లి ట్లనిరి. 333

క. త్రిభువన శత్రుఁడు వడియెను, సభలందును ముఖములందు జగదీశ్వర! నీ
[2]శుభగీతములు పఠింపుచు, నభయుల మై సంచరింతు మా ర్తశరణ్యా! 334

వ. కిన్నరు లి ట్లనిరి. 335

క. ధర్మము దలఁపఁడు లఘుతర, కర్మము నేయించు మమ్ముఁ గలుషాత్మకు దు
ష్కర్మునిఁ జంపితి వున్నత, శర్మ్మల మై నీదుభ క్తి [3]సలిపెదము హరీ! 336

వ. విష్ణుసేవకు లి ట్లనిరి. 337

ఉ. సంచిత విప్రశాపమునఁ జండనిశాచరుఁ డైన వీని శి
క్షించుట కీడుగాదు కృపచేసితి వీశ్వర! భ క్తి తోడ [4]నే
వించినకంటె వైరమున వేగమె చేరఁగవచ్చు నిన్ను నీ
యంచిత నారసింహతను వద్భుత మాపదఁ బాసి రందఱుఁ. 338

అధ్యాయము -౯

వ. ఇట్లు బ్రహ్మ రుద్రేంద్ర సిద్ధ సాధ్య పురస్సరు లైన దేవముఖ్యులందఱు నెడ
గలిగి యనేక ప్రకారంబుల వినుతించి, రోష సంరంభ విజృంభమాణుం డైన
నరసింహ దేవుని డగ్గఱ వెఱచి, లక్ష్మీదేవిం బిలిచి యి ట్లనిరి. 339

క. హరికిం బట్టపు దేవివి, హరిసేవా నిపుణమతివి [5]హరిగతివి సదా
హరిరతివి నీవు సని నర, హరి రోషము డింప వమ్మ! హరివరమధ్యా! 340

వ. అనిన నియ్యకొని మహోత్కంఠ తోడ నా కలకంఠి నరకంఠీరవుని యుప
కంఠంబునకుం జని. 341

సీ. ప్రళయార్క బింబంబు పగిది నున్నది గాని నెమ్మోము పూర్ణేంద్రు నిభముగాదు
శిఖి శిఖాసంఘంబు చెలువు చూపెడుఁ గాని చూడ్కి ప్రసాదభాసురము గాదు
వీర రౌ ద్రాద్భు తావేశ మొప్పెడుఁ గాని భూరి కృపారస స్ఫూ ర్తి గాదు
భయద దంష్ట్రాంకుర ప్రభలు గప్పెఁడు గాని దరహసితాంబుజాతంబు గాదు

1. జనము (బ.) 2. శుభగీతంబులు పాడుచు (త.); శుభతరగీతము పాడుచు (క) 3. సలి
పెదమీశా (హ.) 4. సేవించుటకంటె (హ. తం. వా.) 5. హరిసతివి (త.బ.)

తే. [1]కఠిన నఖర నృసింహ విగ్రహము గాని
కామినీజన సులభవిగ్రహము గాదు
విన్నదియుఁ గాదు తొల్లి నే విష్ణువలనఁ
గన్నదియుఁ గాదు భీషణాకార మనుచు. 342

క. పలికెద ననిగమకము గొనుఁ, బలికినఁ గడు [2]నలిగి విభుఁడు ప్రతివచనములం
బలుకఁ డని నిలుచు శశిముఖి, బలువిడి హృదయమున జనవు భయమును
గదురఁగ.

వ. ఇట్లు నరహరిరూపంబు వారిజనివాసిని వీక్షించి, శంకించి, శాంతుండైన వెనుక డగ్గఱియెద ననిచింతింపుచున్న, వారిజసంభవుం డ ద్దేవునిరోషంబు నివారింప నితరుల కలవిగా దని ప్రహ్లాదుం జేరి యిట్లనియె. 344

క. తీవ్ర మగు రోషమున మీ తండ్రి నిమిత్తమునఁ జక్రి దారుణమూర్తిఁ
[3]వేఁడ్రమువిడువఁడు మెల్లనఁ, దండ్రీ! శీతలునిఁ జేసి దయనేయఁగదే. 345

వ. అనిన నొఁగాక యని మహాభాగవత శేఖరుండైన బాలకుండు కరకమలంబులు ముకుళించి, మందగమనంబున నమంద వినయ వివేకంబుల నరసింహదేవుని సన్నిధికిం జని, సాష్టాంగ దండప్రణామంబులు సేసిన, భక్తపరాధీనుం డగు న య్యీశ్వరుం డాలోకించి కరుణాయత్త చిత్తుండై. 346

ఉ. ప్రాభవ మొప్ప [4]నుత్కట కృపామతి యై కదియంగఁ జేరి సం
శోభిత దృష్టిసంఘములఁ జూచుచు బాలుని మౌళియందు లో
కాభినుతుండు వెట్టె నసురాంతకుఁ డుద్భట కాలసర్ప భీ
తాభయ దాన శస్తము ననర్గళ మంగళ హేతు హస్తముఁ. 347

వ. ఇట్లు హరి కరస్పర్శనంబున భయవిరహితుండును, బ్రహ్మజ్ఞాన సహితుండును, పులకిత దేహుండును, సముత్పన్న సంతోషబాష్ప సలిలధారా సమూహుండును ప్రేమాతిశయ గద్గద భాషణుండును, వినయ వివేక భూషణుండును, నేకాగ్ర చిత్తుండును, భక్తిపరాయత్తుండును నై, య ద్దేవుని చరణ కమలంబులు దన హృదయంబున నిలిపికొని, కరకమలంబులు ముకుళించి యిట్లని వినుతించె. 348

—: ప్రహ్లాదుండు నరసింహమూర్తిని స్తుతించుట :—

మ. అమరుల్ సిద్ధులు సంయమీశ్వరులు బ్రహ్మాదుల్ సతాత్పర్య చి
త్తముల న్నిన్ను బహుప్రకారముల నిత్యంబుఁ విచారించి పా
రము ముట్ట న్నుతిసేయ నోప రఁట నే రక్షస్తనూజుండ గ
ర్వ మదోద్రిక్తుఁడ బాలుఁడఁ జడమతిఁ వర్ణింప శక్తుండనే. 349

1. కఠినఖరనారసింహ (హ.) 2. నలుగువిభుఁడు (తం.వా.) 3. వేండ్రమగుగాన (క.డ.ద.)
4. గఁగొని (హ.)

మ. తపమున్ వంశము తేజమున్ శ్రుతము సౌందర్యంబు నుద్యోగము
న్నిపుణత్వంబు ప్రతాప పౌరుషములు న్నిష్ఠా బల ప్రజ్ఞలున్
జప[1]యోగంబులు జాల వీశ్వర! భవ త్సంతుష్టికై దంతి యూ
ధపు చందంబున భక్తి సేయవలయున్ దాత్పర్య సంయుక్తుడై. 350

మ. [2]అమలజ్ఞాన సుదాన ధర్మరతి సత్యక్షాంతి నిర్మత్సర
త్వములన్ యజ్ఞ తపోఽనసూయల గడున్ దర్పించు ధాత్రీసురో
త్తముకంటెన్ శ్వపచుండు ముఖ్యుడు మనోఽర్థ ప్రాణ వాక్కర్మముల్
సమత [3]న్నిన్ను నయించెనేని [4]నిజవంశ శ్రీకరుం డౌదుదిన్. 351

సీ. అజ్ఞుండు నేసిన [5]యారాధనములఁ జేపట్టఁ డీశ్వరుఁడు కృపాళుఁ డగుటఁ
జేపట్టు నొకచోట సిద్ధ మీశ్వరునకు నర్థంబు [6]లేకున్న నతఁడు పూర్ణుఁ
డైన నర్థము లీశ్వరార్పణంబులు గాఁగఁ జేయుట ధర్మంబు నేనెనేని
నద్దంబుఁ జూచిన నళిక లలామంబు ప్రతిబింబితం బగు పగిది మఱల

తే. నర్థములు [7]దోఁచుఁ గావున నధికబుద్ధి
భక్తి నేయంగవలయును భక్తిగాని
మెచ్చఁ డర్థంబు లొసఁగెడు మేరలందుఁ
బరమ కరుణుండు హరి [8]భక్తబాంధవుండు. 352

క. కావున నల్పుఁడ సంస్తుతిఁ, గావించెద వెఱపు లేక కల నేరుపునన్
నీ వర్ణనమున ముక్తికిఁ, బోవు నవిద్యను జయించి పురుషుఁ డనంతా! 353

సీ. [9]సత్త్వాకరుఁడ వైన సర్వేశ! నీ యాజ్ఞ శిరముల నిడుకొని చేయువారు
బ్రహ్మాదు లమరులు భయ మొందుచున్నారు నీ భీషణాకృతి నేఁడు చూచి
రోషంబు మాను నీ రుచిర విగ్రహములు కల్యాణకరములు గాని భీతి
కరములు గావు లోకములకు వృశ్చిక పన్నగములభంగి భయముఁ జేయు

తే. నసుర మర్దించితివి [10] సాధుహర్ష మయ్యె
నవతరించిన పని దీఱె నలుక యేల
కలుషహారివి సంతోషకారి వనుచు
నిన్నుఁ దలఁతురు లోకులు నిర్మలాత్మ! 354

1. హోమంబులు (హ.వా.); యాగంబులు (చ.బ.తం.) 2. అమలజ్ఞానత దాన ధర్మ (తం.); ...సదానధర్మ (హ·) 3. నీకునాసంగెనేని (ద.) 4. భగవత్సంతోషకుండౌఁ (హ.) 5. యపరాధములనుఁ (హ.తం.వా.) 6. లేకుండు (హ.తం వా.) 7. జూచు (తం.) 8. భక్తి(హ.వా.) 9. సర్వాత్మకుఁడు (క.త.జ.బ.) 10. చాలు హర్షమయ్యె (క.ట.ద.బ.)

మ. ఖరదంష్ట్రా భ్రుకుటీ సటా నఖయు నుగ్రధ్వానయు ర క్తకే
సరయుం దీర్ఘతరాంత్రమాలికయు భాస్వ న్నేత్రయు నైన నీ
నరసింహాకృతిఁ జూచి నే వెఱవఁ బూర్ణక్రూర దుర్వార దు
ర్భర సంసారదవాగ్నికిఁ వెఱతు నీ పాదాశ్రయుం జేయవే. 355

వ. దేవా! సకలయోనులందును సుఖవియోగ దుఃఖసంయోగ జనితం బైన శోకా
నలంబున దందహ్యమానుండ నై, దుఃఖనివారకంబు గాని దేహాద్యభిమానంబున
మోహితుండ నై, పరిభ్రమించుచున్న యేను, నాకుం బ్రియుండవు, సఖుండవు.
పరమదేవతపు నైన నీయొక్క బ్రహ్మగీతంబు లైన లీలావతార కథా విశేషం
బులఁ బఠియించుచు, రాగాది నిర్ముక్తుండ నై, దుఃఖపుంజంబులఁ [1]దరించి,
భవదీయ చరణకమల స్మరణ సేవా నిపుణు లైన భక్తులం జేరి యుండెద.
బాలునిం దల్లిదండ్రులును, రోగిని వైద్యదత్తం బైన యౌషధంబును, సము
ద్రంబున మునింగెడువాని నావయును, దక్క నొరులు రక్షింపలేని తెఱంగున,
సంసారతాప సంతప్యమానుం డై నీచేత నుపేక్షితుం డైన వాని నుద్ధరింప నీవు
దక్క నన్యుండు సమర్థుండు గాఁడు. జగంబుల నెవ్వం డేమి కృత్యంబు నెవ్వని
చేతం బ్రేరితుం డై యే యింద్రియంబులంజేసి యేమిటికొఱకు నెవ్వనికి సంబంధి
యై యే స్థలంబున నే సమయంబునం దేమి రూపమున నే గుణంబున నపరం
బైన జనకాది భావంబున నుత్పాదించి, పరంబైన బ్రహ్మాదిభావంబున రూపాంత
రంబు నొందించు, నట్టి వివిధ [2]ప్రకారంబు లన్నియు నీవ. నిత్యముక్తుండవు,
రక్షకుండవు నైన నీ యంశం బైన పురుషునికి నీ యనుగ్రహంబునఁ గాలంబు
చేతం బ్రేరితయై కర్మమయంబును, బలయుతంబును, ప్రధానలింగంబును నైన
మనంబును నీ మాయ సృజించు అవిద్యార్పిత వికారంబును, వేదోక్త కర్మ
ప్రధానంబును, సంసారచక్రాత్మకంబును నైన యీ మనమును నిన్ను సేవింపక
నియమించి తరియింప నొక్కండును సమర్థుండు లేఁడు. విజ్ఞాననిర్జిత బుద్ధి
గుణుండవు నీవు. †నీవలన వశీకృత కార్యసాధనశక్తి యైన కాలంబు, మాయ
తోడం గూడ షోడశవికారయుక్తం బైన సంసార చక్రంబుఁ జేయుచుండు.
సంసార దావదహన సంతప్యమానుండ నగు నన్ను రక్షింపుము. 356

సీ. జనులు దిక్పాలుర సంప దాయు ర్విభవములు గోరుదురు భవ్యంబు లనుచు
నవి యెంతయును రోష హాస జృంభితమైన మాతండ్రి బొమముడి మహిమఁజేసి
విహితంబు లగు నట్టి వీరుండు నీచేత నిమిషమాత్రంబున నేఁడు మడినెఁ
గావున ధ్రువములు గావు బ్రహ్మాదుల శ్రీవిభవంబులు జీవితములు

1. విడఁచి (క.): పరిహరించి (ద.) 2. ప్రకాశంబులన్నియు(హ.): †"సత్వంపా నిత్యవిజి
తాత్మ గుణస్వధామ్నా కాలో వశీకృత విసృజ్యవిసర్గశక్తిః" అని మూలము (8-22)

తే. కాలరూపకుఁ డగు నురుక్రమునిచేత
విదళితము లగు నిలువవు వేయునేల
యితర మే నొల్ల నీమీఁది యెఱుక కొంత
గలిగియున్నది గొలుతుఁ గింకరుఁడ నగుచు. 357

మత్తకోకిల. ఎండమావులవంటి భద్రము లెల్ల సార్థము లంచు మ
ర్త్యుండు రోగనిధాన దేహముతో విరక్తుఁడు గాక యు
ద్దండ మన్మథవహ్ని నెప్పుడుఁ దప్తు డై యొకనాఁడు చే
రండు పారము దుష్ట సౌఖ్యపరంపరాక్రమణంబునఁ. 358

ఉ. శ్రీమహిళా మహేశ సరసీరుహగర్భుల కైన నీ మహో
ద్దామ కరంబుచే నభయదానము [1]సేయని నీవు బాలుఁడఁ
దామస వంశ సంభవుఁడ దైత్యుఁడ నుగ్ర రజోగుణుండ ని
స్సీమదయఁ గరాంబుజము శీర్షముఁ జేర్చుట చోద్య మీశ్వరా! 359

వ. మహాత్మా! సుజను లైన బ్రహ్మాదులందును, దుర్జను లైన మాయందును, సేవానురూపంబునం బక్షపక్షంబులు లేక కల్పవృక్షంబు చందంబున ఫల ప్రదా నంబు నేయుదువు. కందర్పసర్ప సమేతం బగు సంసార కూపంబునం గూలు చున్న మూఢజనులం గూడి కూలెడి నేను, భవదీయ భృత్యం డగు నారదుని యనుగ్రహంబుజేసి నీ కృపకుం బాత్రుండ నైతి. నన్ను రక్షించి, మజ్జనకుని వధియించుట నాయందులఁ బక్షపాతంబు గాదు. దుష్టజన సంహారంబును, శిష్ట భృత్య మునిజన రక్షాప్రకారంబును నీకు నైజగుణంబులు. విశ్వంబు నీవ. గుణాత్మకం బైన విశ్వంబు సృజియించి, యందుం బ్రవేశించి, హేతుభూత గుణయుక్తుండ వై, రక్షక సంహారకాది నానారూపంబుల నుండుదువు. స దస త్కారణ కార్యాత్మకం బైన విశ్వంబునకుం బరమకారణంబు నీవ. నీ మాయ చేత వీఁడుఁ దా ననియెడి బుద్ధివికల్పంబు దోఁచుఁ గాని, నీకంటె నొం డెద్దియు లేదు. బీజంబునందు వస్తుమాత్ర భూత సౌక్ష్మ్యంబును, వృక్షంబునందు నీల త్వాది వర్ణంబునుఁ గలుగుతెఱంగున, విశ్వంబునకు నీయంద జన్మ స్థితి ప్రకాశ నాశంబులుగలుగు. నీచేతనైన విశ్వంబు నీయంద నిలుపుకొని, తొల్లి ప్రళయ కాల పారావారంబునఁ బన్నగేంద్ర పర్యంకంబునఁ గ్రియారహితుండవై, నిజ సుఖానుభవంబు సేయుచు, నిద్రితునిభంగి యోగ నిమీలిత లోచనుండ వై యుండుచుఁ, గొంత కాలంబునకు నిజ కాలశక్తిచేతఁ బ్రేరితంబు లై, ప్రకృతి

1. సేయవునేను (హ.తం.వా.)

ధర్మంబు లైన సత్త్వాదిగుణంబుల నంగీకరించి, సమాధి చాలించి, వెలుంగు చున్న నీ నాభియందు, వటబీజమువలన నుద్భవించు వటంబు తెఱంగున, నొక్క కమలంబు సంభవించె. అట్టి కమలంబున నాల్గుమోముల బ్రహ్మ జన్మించి, దిశలు వీక్షించి, కమలంబునకు నొండైన రూపంబు లేకుండుట జింతించి, జలాంతరాళంబు ప్రవేశించి, జలంబులందు నూఱు దివ్యవత్సరంబులు వెదకి, తన జన్మంబున కుపాదానకారణం బైన నిన్ను దర్శింప సమర్థుండు గాక. మగిడి కమలంబుకడకుం జని, విస్మయంబు నొంది, చిరకాలంబు నిర్భరతపంబు చేసి. పృథివియందు గంధంబు గనుచందంబున దనయందు నానా సహస్ర వదన శిరో నయన నాసా కర్ణ వక్త్ర భుజ కర చరణుండును, బహువిధాభరణుండును, మాయా కలితుండును, మహాలక్షణ లక్షితుండును, నిజప్రకాశ దూరీకృత తముండును, బురుషోత్తముండును నైన నిన్ను దర్శించె. ఆ య్యవసరంబున.

క. ఘోటకవదనుడ వై మధు, కైటభులం ద్రుంచి నిగమగణముల నెల్లఁ
బాటించి యజున కిచ్చిన, కూటస్థుడ వీశ్వరుడవు కోవిదవంద్యా! 361

వ. ఇవ్విధంబున గృత త్రేతా ద్వాపరంబులను మూఁడు యుగంబులందును, తిర్య ఙ్మానవ ముని జలచరాకారంబుల నవతరించి, లోకంబుల నుద్ధరింపుచు, ధరియింపుచు, హరియింపుచు, యుగానుకూల ధర్మంబులం బ్రతిష్ఠింపుచు నుండుదువు. దేవా! యవధరింపుము. 362

సీ. కామ హర్షాది [1]సంకలిత మై చిత్తంబు భవదీయ [2]చింతన పదవి సొరదు
మధురాది రసముల మరగి చొక్కుచు జిహ్వ నీ వర్ణనమునకు నిగుడనీదు
సుందరీముఖముల జూడఁగోరెడు చూడ్కి తావకాకృతులపైఁ దగులువడదు
వివిధ దుర్భాషలు వినఁగోరు వీనులు వినవు యుష్మత్కథా విరచనములు

తే. ఘ్రాణ మురవడిఁ దిరుగు దుర్గంధములకుఁ
[3]దనివు గొలుపదు వైష్ణవధర్మమునకు
నణఁగి యుండవు కర్మేంద్రియములు పురుషఁ
గలఁచు సవతులు గృహమేధిఁ గలఁచునట్లు. 363

వ. ఇవ్విధంబున నింద్రియంబులచేతం జిక్కువడి, స్వకీయ పరకీయ శరీరంబులందు మిత్రామిత్ర భావంబులు నేయుచు, జన్మమరణంబుల నొందుచు, సంసార వైతరణీ నిమగ్నం బైన లోకంబు నుద్ధరించుట, లోకసంభవ స్థితి లయ

1. సంఘటితమై (క.ఙం.) 2. చిత్తంబు (హ.) 3. దనువు (హ.) దవులు (వా.)

కారణుండ వైన నీకుం గర్తవ్యంబు. భవదీయ సేవకుల మైన మా యందుఁ
బ్రియభక్తు లయిన వారల నుద్ధరింపుము. 364

మ. భగవ ద్దివ్య గుణాను [1]వర్ణన సుధా ప్రాప్తైక చిత్తుండ నై
బెగడఁ సంసరణోగ్ర వైతరణికిఁ భిన్నాత్ములై తావకీ
య గుణస్తోత్ర పరాఙ్ముఖత్వమున మాయాసౌఖ్య భావంబులఁ
సుగతిం గానని మూఢులం గని మదిఁ శోకింతు సర్వేశ్వరా! 365

వ. దేవా! మునీంద్రులు [2]నిజ విముక్తికాము లై విజన స్థలంబులం దపంబు లాచ
రింతురు. కాముకత్వంబు నొల్లక యుండువారికి నీకంటె నొండు శరణంబు
లేదు. నిన్ను సేవించెద. కొందఱు కాముకులు కరద్వయ కండూతి చేతం దనియని
చందంబునఁ, దుచ్ఛమై పశు పక్షి క్రిమి కీట సామాన్యం బైన మైథునాది గృహా
మేధి సుఖంబులం దనియక, కడపట నతిదుఃఖవంతు లగుదురు. నీ ప్రసాదంబు
గల సుగుణుండు నిష్కాముం డై యుండు. మౌనవ్రత జప తప శ్రుతాధ్యయ
నంబులును, నిజ ధర్మవ్యాఖ్యాన విజనస్థల నివాస [3]సమాధులును, మోక్ష హేతువు
లగు. ఐన నివి పదియు నింద్రియ జయంబు లేనివారికి భోగార్థంబు లై, విశ్ర
మించువారికి జీవనోపాయంబు లై, డాంబికులకు వార్తాకరంబు లై యుండు.
సఫలంబులు గావు. భక్తి లేక భవదీయ జ్ఞానంబు లేదు. రూపరహితుండవై న
నీకు బీజాంకురంబుల వైవడిఁ, గారణ కార్యంబు లయిన సదసద్రూపంబులు
రెండును బ్రకాశమానంబు లగు. ఆ రెంటియందును భక్తియోగంబున బుద్ధి
మంతులు, మథనంబున దారువులందు వహ్నిం గనియెడి తెఱంగున, నిన్నుం
బొడగందురు. పంచభూత తన్మాత్రంబులును, బ్రాణబుద్ధీంద్రియంబులును, మనో
హంకార చిత్తంబులును నీవ. సగుణంబును, నిర్గుణంబును నీవ. గుణాభిమాను
లై జన్మమరణంబుల నొందు [4]విబుధు లాద్యంతంబులు గానక నిరుపాధికుండ
వైన ని న్నెఱుంగరు. తత్త్వజ్ఞు లైన విద్వాంసులు వేదాధ్యయనాది వ్యాపా
రంబులు మాని, వేదాంత ప్రతిపాద్యుండ వగు నిన్ను సమాధివిశేషంబుల
నెఱింగి సేవింతురు. అది గావున. 366

సీ. నీ గృహాంగణభూమి నిటలంబు మోవంగ మోదించి నిత్యంబు మ్రొక్కఁ డేని
నీ మంగళ స్తవ నికర వర్ణంబులు పలుమాఱు నాలుకఁ బలుకఁ డేని
నీ యధీనములుగా నిఖిలకృత్యంబులు ప్రియభావముల సమర్పింపఁ డేని
నీ పదాంబుజముల నిర్మలహృదయుఁ డై చింతించి మక్కువఁ జిక్కఁ డేని

1. వర్తన (హ.తం.హ.) 2. నిజవిముక్త కాములై (హ.తం.వా.) 3. నియమంబులను (హ.)
4. విమతులు (త.డ.ద.బ.)

తే. నిన్నుఁ జెవులార వినఁ దేని నీకు నేవఁ
జేయరాఁ దేని బ్రహ్మంబుఁ జెందఁగలఁడె
యోగి యైనఁ దపోవ్రత యోగి యైన
వేది యైన మహా తత్త్వవేది యైన. 367

వ. కావున భవదీయ దాస్యయోగంబు కృపసేయుము. అని ప్రణతుండై న ప్రహ్లాదుని వర్ణనంబులకు మెచ్చి, నిర్గుణుం డై న హరి రోషంబు విడిచి యి ట్లనియె. 368

శా. సంతోషించితి నీ చరిత్రములకుఁ స ద్భక్తి మౌఁగాక! నీ
యంత ర్వాంఛిత లాభ మెల్లఁ గరుణాయత్తుండ నై యిచ్చెదఁ
జింతం జెందకు భక్తకామదుఁడ నే సిద్ధంబు దుర్లోక్యుఁడన్
జంతుశ్రేణికి నన్నుఁ జూచిన పునర్జన్మంబు లే దర్భకా! 369

ఆ. సకల భావములను సాధులు విద్వాంసు
లఖిల భవ్రిభుఁడ నై న నన్నుఁ
గోరుఁ గా లి మ్మటంచుఁ గోరుదు రిచ్చెదఁ
గోరు మెద్ది యైనఁ గుట్ట! నీవు. 370

అధ్యాయము — ౧౦

వ. అని పరమేశ్వరుండు ప్రహ్లాదునియందు గల సకామత్వంబుఁ దెలియుకొఱకు వంచించి యి ట్లానతిచ్చిన, నతండు నిష్కాముం డై న యేకాంత భక్తుఁడు గావునఁ గామంబు భక్తియోగంబునకు నంతరాయం బని తలంచి యి ట్లనియె. ఉత్పత్తి మొదలు కామా ద్యనుభవాసక్తి గల నాకు వరంబు లిచ్చెద ననివంచింప నేల? సంసార బీజంబులును, హృదయ బంధకంబులును నై న కామంబులకు వెఱచి, ముముక్షుండ నై , నేమంబుకొఱకు నేమంబున నిన్నుం జేరితి. కామంబులును, నింద్రియంబులును, మన శ్శరీర ధైర్యంబులును, మనీషా ప్రాణధర్మంబులును, లజ్జా స్మరణ లక్ష్మీ సత్య తేజోవిశేషంబులును నశించు. లోకంబులందు భృత్యార్థకాము లై రాజుల సేవింతురు. రాజులుం బ్రయోజనంబు లర్థించి భృత్యులకు నర్థంబు లొసంగుదురు. అ ప్విధంబునఁ గాదు. నాకుం గామంబు లేదు. నీకుం బ్రయోజనంబు లేదు. ఐన దేవా! వరదుండ వయ్యెద వేని కామంబు వృద్ధిఁ బొందని వరంబు, గృపసేయుము. కామంబుల విడిన పురుషుండు నీతోడ సమానవిభవుం డగు. నరసింహ! పరమాత్మ! పురుషోత్తమ! యని ప్రణవ పూర్వకంబుగ నమస్కరించిన, హరి యి ట్లనియె- 371

సీ. నీవంటి విజ్ఞాననిపుణు లేకాంతులు గోర్కులు నాయందుఁ గోర నొల్ల
రక్షింపనఁ బ్రహ్లాద! యసురేంద్రభ క్తవై సాగి మన్వంతరసమయ మెల్ల
నిఖిలభోగంబులు నీవు భోగింపుము కల్యాణబుద్ధి నా కథలు వినుము
సకలభూతములందు సంపూర్ణుఁ డగు నన్ను యజ్ఞేశు నీశ్వరు నాత్మ నిలిపి

ఆ. కర్మచయము లెల్ల ఖండించి పూజన
మాచరింపు మీశ్వరార్పణముగ
భోగముల నశించుఁ బుణ్యంబు వ్రతములఁ
బాపసంచయములు పాయు నిన్ను. 372

వ. మఱియు నటమీఁదఁ గాలవేగంబునం గశేబరంబు విడిచి, త్రైలోక్య విరాజ
మానంబును, దివిజరాజ జేగీయమానంబును, బరిపూరిత దశదిశంబు నైన
యశంబుతోడ ముక్త బంధుండ వై నన్ను డగ్గఱియెదవు వినుము. 373

ఆ. నరుఁడు ప్రియముతోడ నా యవతారంబు
నీ యుదారగీత నికరములను
మానసించె నేని మఱి సంభవింపఁడు
కర్మబంధచయము గడచిపోవు. 374

వ. అనినఁ బ్రహ్లాదుం డిట్లనియె. 375

సీ. దంష్ట్రివై తొల్లి సోదరుని హిరణ్యాక్షు నీవు సంపుటఁజేసి నిగ్రహమున
మా తండ్రి రోషనిర్మగ్నుఁ డై సర్వలో కేశ్వరుఁ బరము ని న్నెఱుఁగలేక
పరిపంథిపగిది నీభక్తుండ నగు నాకు నపకారములు నేసె నతఁడు నేఁడు
నీ శాంతదృష్టిచే నిర్మలత్వము నొందెఁ గావున పాపసంఘంబు వలనఁ

తే. బాసి శుద్ధాత్మకుఁడు గాఁగ భవ్యగాత్ర!
వరము వేఁడెద నా కిమ్ము వనజనేత్ర!
భక్తసంఘాత ముఖపద్మ పద్మమిత్ర!
[1]భక్తకల్మషవల్లికా పటు లవిత్ర! 376

వ. అనిన భక్తవత్సలుం డిట్లనియె. 377

మ. నిజభక్తుండవు నాకు నిన్నుఁ గనుటన్ నీ తండ్రి త్రిస్సప్త పూ
ర్వజులం గూడి పవిత్రుఁ డై భువగతిన్ వర్తించు విజ్ఞానదీ
ప జితానేక భవాంధకారు లగు మద్భక్తుల్ వినోదించు దే
శజనుల్ దుర్జను లైన శుద్ధులు సుమీ సత్యంబు దై త్యోత్తమా! 378

1. భయదకల్మష (చ.జ.)

సీ. ఘన సూక్ష్మ భూతసంఘాతంబులోపల నెల్లవాంఛలు మాని యెవ్వ రైన
నీచందమున నన్ను నెఱయ సేవించిన మద్భక్తు లగుదురు మత్పరులకు
గుఱిసేయ నీవ యోగ్యుఁడ వైతి విటమీఁద వేదచోదిత మైన విధముతోఁడఁ
జిత్తంబు నామీఁదఁ జేర్చి మీ తండ్రికిఁ బ్రేతకార్యములు సంప్రీతిఁ జేయు

తే. మతఁడు రణమున నేఁడు నా యంగమర్మ
నమున నిర్మలదేహుఁ డై నవ్యమహిమ
నపగతాఖిల కల్మషుఁ డై తనర్చి
పుణ్యలోకంబులకు నేగుఁ బుణ్యచరిత! 379

వ. అని యిట్లు నరసింహదేవుం డానతిచ్చినఁ, బ్రహ్లాదుండు హిరణ్యకశిపునకుం బరలోక క్రియలు నేసి, భూసురో త్తములచేత నభిషిక్తుం డయ్యె. అ య్యెడం బ్రసాదపరిపూర్ణుం డైన శ్రీ నరసింహదేవుని జూచి, దేవతాప్రముఖ సహితుం డై బ్రహ్మదేవుం డి ట్లనియె. 380

సీ. దేవదేవాఖిలదేవేశ! భూతభావన! వీఁడు నాచేత వరము వడసి
మత్సమృష్ట జనులచే మరణంబు నొందక మత్తుఁ డై సకలధర్ములఁ జెఱిచి
నేఁడు భాగ్యంబున నీచేత హతుఁ డయ్యెఁ గల్యాణ మమరె లోకముల కెల్ల
బాలు నీతని మహాభాగవతశ్రేష్ఠు బ్రతికించితివి మృత్యుభయము వాపి

తే. వరముఁ గృపనేసితివి మేలు వారిజాక్ష!
నీ నృసింహావతారంబు నిష్ఠతోడఁ
దగిలి చింతించువారలు దండధరుని
బాధ నొందరు మృత్యువుబారిఁ బడరు.* 381

వ. అనిన నృసింహదేవుం డి ట్లనియె. 382

క. మన్నించి దేవశత్రుల, కెన్నఁడు నిటువంటివరము లీకుము పాపో
త్పన్నులకు వరము లిచ్చుట, పన్నగముల కమృత మిడుట పంకజగర్భా! 383

వ. అని యి ట్లానతిచ్చి, బ్రహ్మాది దేవతాసమూహంబుచేతం బూజితుం డై భగవంతుం డైన శ్రీ నరసింహదేవుండు తిరోహితుం డయ్యె. ప్రహ్లాదుండును, భూలికిం బ్రణమిల్లి, తమ్మిచూలికి వందనం బాచరించి, ప్రజాపతులకు యొక్కి, భగవత్కళ లైన దేవతలకు నమస్కరించినం జూచి, బ్రహ్మదేవుండు శుక్రాది మునిసహితుం డై, దైత్యదానవ రాజ్యంబునకుఁ బ్రహ్లాదునిఁ బట్టంబు గట్టి,

* నవ్యవైభవ! నీ రక్షణమునఁ జేసి.
ఇది (హ) లో నైదవ పాదముగాఁ గలదు.

యతనిచేత బూజితుం డై దీవించె. అంతట నీశానాది నిఖిలదేవతలు, వివిధంబు లగు నాశీర్వాదంబులచేత నా ప్రహ్లాదునిఁ గృతార్థుఁగాఁజేసి, తమ్మిచూలి ముందఱ నిడుకొని, తమతమ నివాసంబులకుం జనిరి. ఇట్లు విష్ణుదేవుండు నిజపార్శ్వచరు లిరువురు బ్రాహ్మణశాపంబునంజేసి ప్రథమజన్మంబున దితిపుత్రులై న హిరణ్యాక్ష హిరణ్యకశిపులను వరాహ నారసింహ రూపంబుల నవతరించి వధియించె. ద్వితీయభవంబున రాక్షసజన్మంబు దాల్చిన రావణ కుంభకర్ణులను శ్రీరామరూపం బున సంహరించె. తృతీయజన్మంబున శిశుపాల దంతవక్త్రులను పేరులఁ బ్రసిద్ధి నొందిన వారలం గృష్ణావతారంబున సంహరించె. ఇ ట్విధంబున మూఁడుజన్మం బుల గాఢవైరానుబంధంబున, నిరంతర సంభావిత ధ్యానులై, వారలు [1]నిఖిల కల్మష వినిర్ముక్తులై, హరిం గదిసిరి. అని చెప్పి నారదుం డిట్లనియె. 384

ఉ. శ్రీరమణీయ మైన నరసింహవిహారము నింద్రశత్రు సం
హారముఁ బుణ్యభాగవతుఁ డైన నిశాచరనాథపుత్రు సం
చారము నెవ్వఁ డైన సువిచారత విన్నఁ బఠించినఁ శుభా
కారముతోడ నేభయము గల్గని లోకముఁ జెందు భూవరా! 385

మ. జలజాతప్రభవాదులుఁ మనములోఁ జర్చించి భాషావళిఁ
బలుకఁలేని జనార్దనాహ్వయ పరబ్రహ్మంబు నీ యింటిలోఁ
జెలి యై మేనమఱంది యై సచివుఁ డై చిత్తప్రియుం డై మహా
ఫలసంధాయకుఁ డై చరించుట మహాభాగ్యంబు రాజోత్తమా! 386

—: త్రిపురాసుర సంహారము :—

క. బహుమాయుఁ డైన మయుచే, విహతం బగు హరుని యశము విఖ్యాత జయా
వహముగ నీ భగవంతుఁడు, మహితాత్ముఁడు ము న్నొనర్చె మనుజవరేణ్యా! 388

వ. అనిన ధర్మనందనుం డిట్లనియె. 388

క. ఏ కర్మంబున విభుఁ డగు, శ్రీకంఠునియశము మయునిచే సుడివడియెన్
వైకుంఠుఁ డె ట్విధంబునఁ, గైకొని [2]తత్కీర్తి చక్కఁగా నొనరించెన్. 389

వ. అనిన నారదుం డిట్లనియె. 390

క. చక్రాయుధ బలయుతు లగు, శక్రాదుల కోహటించి శ్రమమున నసురుల్
[3]సాక్రోశంబుగ నరిగిరి, విక్రమములు మాని మయుని వెనుకకు నధిపా! 391

1. హరినిందాది పాపవిముక్తులై (క.) 2. సత్కీర్తి (హ.) 3. సక్రోధంబున (హ.త.జ.)

వ. ఇట్లు రక్కసులు దనవెనుకఁ జొచ్చిన, మాయానిలయుండును, [1]దుర్దముండును నైన మయుండు, దన మాయాబలంబున నయో రజత సువర్ణమయంబు లై యెవ్వరికిని లక్షింపరాని గమనాగమనంబులును, వితర్కింపరాని కర్కశ పరిచ్ఛదంబులును గలిగిన త్రిపురంబులు నిర్మించి యిచ్చిన, నక్తంచరు లందఱు నందుఁ బ్రవేశించి, కామసంచారు లై పూర్వవైభవంబు దలంచి, [2]సనాయకానీకంబులయిన లోకంబుల నస్తోకంబు లైన బలాతిరేకంబుల శోకంబుల నొందించిన,

క. లోకాధినాథు లెల్లను, శోకాతురు లగుచు నేగి చొచ్చిరి దుష్టా
నీక [3]విదళనాకుంఠ శ్రీకంఠ భువనభరణ చిత్తోత్కంఠ. 393

వ. ఇట్లు సకలలోకేశ్వరుం డగు మహేశ్వరుం జేరి, లోకపాలకులు ప్రణతు లై పూజించి, కరకమలంబులు ముకుళించి. 394

క. త్రిపురాలయు లగు దానవు, లపరాజితు లగుచు మాకు నక్షాంతంబు
వపురాది పీడఁ జేసెద, రపరాధకులను వధింపు మగజాధీశా! 395

క. దీనులము గాక యుష్మ ద, ధీనుల మై యుండు మేము దేవాహిత దో
ర్దీనుల మైనారము బల, హీనుల మగు మమ్ముఁ గావు మీశాన! శివా! 396

వ. అనిన, భక్తవత్సలుం డగు పరమేశ్వరుండు, శరణాగతు లైన గీర్వాణుల వెఱవకుం డని, దుర్వారబలంబున బాణాసనంబుఁ గేల నందికొని, యొక్క దివ్యబాణంబు సంధించి, త్రిపురంబులపై నేసిన, మార్తాండమండలంబున వెలువడు మయూఖజాలంబుల చందంబునఁ, దద్బాణంబువలన దేదీప్యమానంబు లైన యనేక బాణ సహస్రంబులు సంభవించి, భూనభోఽంతరాళంబులు నిండి, మండి, కుప్పలుగొని, త్రిపురంబులపైఁ గప్పె. అప్పుడు తద్బాణపావక హేతిసందోహ దందహ్యమానులై, గతాసులైన త్రిపురనివాసులం దెచ్చి, మహాయోగియైన మయుండు సిద్ధరస కూపంబున వైచిన. 397

క. సిద్ధామృత రసమహిమను, ద్ధత మహావజ్రతుల్య శోభితతను లై
వృద్ధిం బొందిరి దానవు, లుద్ధత నిర్ఘాతపావకోపము లగుచున. 398

క. కూపామృతర[4]స సంగతి, దీపితు లై నిలిచియున్న దేవాహితులన్
రూపించి చింత వొందెడు, గోపధ్వజుఁ జూచి చక్రి కుహనాన్వితుఁ డై. 399

1. దుర్నయుండు (క.తం.వా.) 2. నాకనాయకానీకంబు లైన (హ.) 3. విపళనాకంఠున్ (హ.)
4. రససిద్ధిని (ట.)

శా. ఉత్సాహంబున నొక్క పాఁడిమొద వై యూధంబు ఘ్రాణించుచుఁ
వత్సం బై తనవెంట బ్రహ్మ నడవఁ వైకుంఠుఁ డేతెంచి యు
ద్య త్సత్త్వంబునఁ గూపమధ్యరసముం ద్రావెన్ విలోకింపుచుఁ
దత్సౌభాగ్య నిమగ్ను లై మఱచి రా దైత్యుల్ నివారింపఁగఁ. 400

వ. ఇట్లు విష్ణుండు మోహనాకారంబున ధేను వై వచ్చి, త్రిపురమధ్య కూపామృత రసంబుఁ ద్రావిన, నెటింగి శోకాకుల చిత్తు లైన, రసకూప పాలకులం జూచి, మహాయోగి యైన మయుండు వెఱఁగుపడి, దైవగతిఁ జింతించి, శోకింపక యి ట్లనియె. 401

అ. అమరు లైన దనుజు లైనను నరులైన
నెంత నిపుణు లైన నెవ్వ రైన
దైవికార్థచయముఁ దప్పింపఁగా లేరు
వలదు దనుజులార! వగువ మనకు. 402

వ. అని పలికె. అంత విష్ణుండు నైజంబు లైన ధర్మ జ్ఞాన విద్యా తపో విరక్తి సమృద్ధి క్రియాది శక్తివిశేషంబుల శంభునికిం బ్రాధాన్యంబు సమర్పించి, రథ సూత కేతు వర్మ బాణాసన ప్రముఖ సంగ్రామ సాధనంబులు నేసినం గైకొని,

మ. శరి యై కార్ముకి యై మహాకవచి యై సన్నాహి యై వాహియై
సరథుం డై సనియంత యై సబలుఁ డై సత్కీర్తన చ్ఛత్రుఁ డై
పరమేశుం డొక బాణముఁ విడిచెఁ దద్బాణానల జ్వాలలఁ
బురము ల్గాలెఁ జటచ్చట ధ్వని నభో భూమధ్యము న్నిండఁగఁ. 404

వ. ఇట్లు హరుండు దురవగాహంబులైన త్రిపురంబుల నభిజిన్ముహూర్తంబున భస్మంబు నేసి కూల్చిన, నమర గరుడ సిద్ధ సాధ్య గంధర్వ యక్ష వల్లభులు వీక్షించి, జయ జయ శబ్దంబులు నేయుచుఁ, గుసుమ వర్షంబులు వర్షించిరి. ప్రజలు హర్షించిరి. బ్రహ్మాదులు కీర్తించిరి. అప్సరసలు నర్తించిరి. దివ్య కాహళ దుందుభి రవంబులును, మునిజనోత్సవంబులును బ్రచురంబు లయ్యె. ఇట్లు విశ్వ జనీనం బగు త్రిపురాసుర సంహారంబున నఖిలలోకులును సంతసిల్లి యుండ న య్యవసరంబున.

ఆ. తృణకణముల భంగి ద్రిపురంబుల దహించి
పరముఁ డవ్యయుండు భద్రయశుఁడు
శిపుఁడు పద్మజాది జేగీయమానుఁ డై
నిజనివాసమునకు నెమ్మిఁ జనియె. 406

వ. ఇట్లు నిజమాయా విశేషంబున మర్త్యలోకంబున విడంబించుచున్న విష్ణుని పరాక్రమ విధానంబులు మునిజన వంద్యమానంబు లై, సకలలోక కల్యాణ ప్రదానంబు లై యుండు. అనిన విని, నారదునకు ధర్మనందనుం డిట్లనియె. 407

అధ్యాయము — ౧౦

—: నారదుండు ధర్మరాజునకు వర్ణాశ్రమ ధర్మంబులు తెలుపుట :—

సీ. అనఘాత్మ! సకల వర్ణాశ్రమాచార సమ్మత ధర్మ మెయ్యది మానవులకు
నే ధర్మమున నరుం డిద్ధ విజ్ఞానము భక్తియుఁ బ్రాపించుఁ బద్మజునకు
సాక్షాత్సుతుండవు సర్వజ్ఞుఁడవు నీకు నెఱుఁగరానిది ధర్మ మింత లేదు
నారాయణ పరాయణ స్వాంతు లనఘులు శాంతులు సదయులు సాధువృత్తి

ఆ. మెఱయుచున్న ఘనులు మీవంటి వా రెద్ది
పరమధర్మ మనుచు భక్తిఁ దలఁతు
రట్టి ధర్మరూప మఖిలంబు నెఱిఁగింపు
వినఁగ నిచ్ఛ గలదు విమలచరిత! 408

వ. అనిన, నారదుండు ధర్మరాజుం జూచి, దాక్షాయణీయందు నిజాంశంబున జన్మించి, భువనశోభనంబుకొఱకు బదరికాశ్రమంబునఁ దపోనిరతుం డై యున్న నారాయణునివలన సనాతనధర్మంబు వింటిని. అది నెప్పెద. సకల వర్ణంబుల జనులకు సత్యంబును. దయయును, నుపవాసాది తపంబును, శౌచంబును, నైరణయు, సద స ద్వివేకంబును, మనోనియమంబును, బహిరింద్రియ జయంబును, హింస లేమియు, బ్రహ్మచర్యంబును, దానంబును, యథోచిత జపంబును, సంతోషంబును, మార్దవంబును, సమదర్శనంబును,మహాజనసేవయు, గ్రామ్యంబు లైన కోరికలు మానుటయు, నిష్ఫలక్రియలు విడుచుటయు, మితభాషిత్వంబును, దేహంబు గాని తన్ను వెదకి కొనుటయు, నన్నోదకంబులు ప్రాణులకుం బంచియిచ్చుటయు, బ్రాణులందు (దేవతాబుద్ధియు) నాత్మబుద్ధిం జేయుటయు, శ్రీ నారాయణచరణ స్మరణ కీర్తన శ్రవణ నేవార్చన నమస్కార దాస్యాత్మసమర్పణ సఖ్యంబు లనెడి త్రింశల్లక్షణంబులు గలుగవలయు. అందు సత్కులాచారుం డై [1]మంత్రవంతంబు లైన గర్భాదానాది సంస్కారంబులవిచ్చిన్నంబుగాఁ గలవాఁడు ద్విజుండు. ద్విజునకు యజన యాజ నాధ్యయనాధ్యాపన దాన ప్రతిగ్రహంబు లను షట్కర్మంబులు విహితంబులు. రాజునకుఁ

1. విధిచోదితంబులై న (హ.చ.)

బ్రతిగ్రహ వ్యతిరిక్తంబు లైన యజనాది కర్మంబు లైదును, బ్రజాపాలనంబును. బ్రాహ్మణులు గానివారివలన దండ శుల్కాదులను గొనుటయు విహిత కర్మంబులు. వైశ్యునికిఁ గృషి వాణిజ్య గోరక్షణాది కర్మంబులును, బ్రాహ్మణ కులానుసరణంబును విహితంబులు. శూద్రునకు ద్విజశుశ్రూష నేయవలయు. 409

సీ. వినుఁ కర్షణాదిక వృత్తికంటెను మేలు యాచింప నొల్లనియట్టి వృత్తి
ప్రాప్తంబు గైకొని బ్రతుకుకంటెను లెస్స యనుదినంబును ధాన్యమడిగికొనుట
యాయావరముకంటె నధికకల్యాణంబు పటిగ యెన్నుల ధాన్య భక్షణంబు
శిలజీవనముకంటె శ్రేయ మాపణములఁ బడ్డ గింజలు దిని బ్రతుకుఁ గనుట

ఆ. యెడరుచోట నృపతి కీ నాల్గు వృత్తులు
దగుఁ బ్రతిగ్రహంబు దగదు తలఁప
నాపదవసరముల నధముఁ డెక్కువజాతి
వృత్తి నున్న దోషవిధము గాదు. 410

వ. వినుము శిలవృత్తియు,నుంఛవృత్తియు ఋతమనియు, నయాచితవృత్తి యమృతమనియు, నిత్య యాచ్ఞావృత్తి మృత మనియు, కర్షకవృత్తి ప్రమృత మనియు నెన్నుదురు. అట్టి వృత్తుల జీవించుట మేలు, వాణిజ్యంబు సత్యానృతం బనియు, శ్వవృత్తి నీచసేవ యనియుఁ బలుకుదురు. సర్వవేదమయుండు బ్రాహ్మణుండు. సర్వదేవమయుండు క్షత్త్రియుండు. బ్రాహ్మణ క్షత్త్రియులకు నీచసేవనంబు కర్తవ్యంబు గాదు. 411

క. దమమును శౌచముఁ, దపమును, శమమును మార్దవముఁ గృపయు సత్యజ్ఞాన
క్షమలును హరిభక్తియు హ, ర్షము నిజలక్షణము లగ్రజాతికి నధిపా! 412

ఉ. శౌర్యము దానశీలముఁ బ్రసాదము నాత్మజయంబుఁ దేజమున్
ధైర్యము దేవభక్తియును ధర్మము నర్థముఁ గామముఁ బుధా
చార్య ముకుంద సేవలును సత్కృతియుం బరితోషణంబు స
ద్వీర్యము రక్షణంబుఁ బృథివీవరశేఖర! రాజచిహ్నముల్. 413

క. ధర్మార్థ గామవాంఛయు, నిర్మల గురుదేవ విప్ర నివహార్చనముల్
నిర్మదభావముఁ బ్రమదము, శర్మకరత్వమును వైశ్యజన లక్షణముల్. 414

ఉ. స్తేయములేని వృత్తియు శుచిత్వము సన్నుతియు న్నిజేశులఁ
మాయలులేక డాయుటయు మంత్రము నెప్పుడ పంచయజ్ఞముల్
సేయుటయుఁ ధరామరుల సేవయు గోవుల రక్షణంబు న
న్యాయము లేమియుఁ మనుజనాథ! యెఱుంగుము శూద్రధర్మముల్. 415

సీ. నిలయము వాటించి నిర్మలదేహి యై శృంగార మేప్రొద్దుఁ జేయవలయు
సత్యప్రియాలాప చతుర యై ప్రాణేశు చిత్తంబు ప్రేమ రంజింపవలయు
దాక్షిణ్య సంతోష ధర్మ మేధావుల దైవత మని ప్రియుఁ దలఁపవలయు
నాథుఁ డేపద్ధతి నడచు నా పద్ధతి నడచి సద్బంధుల నడపవలయు

ఆ. మార్దవమునఁ బతికి మజ్జన భోజన
శయన పాన రతుల జరుపవలయు
విభుఁడు పతితుఁ డైన వెలఁది పాతివ్రత్య
మహిమఁ బుణ్యఁ జేసి మనుపవలయు. 416

క. తరుణి తన ప్రాణవల్లభు, హరిభావంబుగ భజించి యతఁడును దానుఁ
సిరి కైవడి వర్తించును, హరిలోకమునందు సంతతానందమునన్. 417

క. ఉపవాసంబులు వ్రతములుఁ, దపములు వెయ్యేల భర్త దైవత మని ని
ష్కపటతఁ గొలిచిన సాధ్వికి, నృపవర! దుర్లభము లేదు నిఖిలజగములన్.

వ. మఱియు, సంకరజాతు లైన రజక, చర్మకారక, నట, బురుడ, కైవర్తక, మేడ, భిల్ల రగు నంత్యజాతు లేడువురకును, జండాల, పుల్కస, మాతంగ జాతులకును నా యా కులాగతంబు లైన వృత్తులఁ, జౌర్య హింసాదులు వర్జించి సంచరింప వలయు. మానవులకుఁ బ్రతియుగంబున నైసర్గికంబు లైన ధర్మంబులు, రెండు లోకంబులందును సుఖకరంబు లని వేదవిదు లైన పెద్దలు నెప్పుదురు. కారు కారున దున్నెడు క్షేత్రంబు లావు చెడు. అందుఁ జల్లిన బీజంబులు నిస్తేజంబు లై యుండి, లెస్సగ నంకురింపవు. నిరంతర ఘృతధారా వర్షంబున దహనంబునకు దాహకత్వంబు శాంతిం జెందు. అందు వేల్చిన హవ్యంబులు ఫలింపవు. తద్విధంబున ననవరత కామానుసంధానంబునఁ గామోన్ముఖం బైన చిత్తంబు కామంబులం దనిసి, నిష్కామం బై విరక్తి నొందుం గావున. సత్త్వస్వభావంబు తోడ నెప్పుడుఁ దప్పక నిజవంశానుగత విహితధర్మంబున వర్తించు నరుండు మెల్లన స్వాభావిక కర్మపరత్వంబు విడిచి ముక్తి నొందు. జాతిమాత్రంబునఁ బురుషుని వర్ణంబు నిర్దేశింపలేరు. శమదమాది వర్ణలక్షణ వ్యవహారంబులఁ గన వలయు. అని నారదుం డిట్టనియె. 419

అధ్యాయము – ౧౭

క. క్రమమున వర్ణంబుల చి, హ్నాము లెల్లను జెప్పఁబడియె నాశ్రమముల ధ
ర్మము లెఱిఁగించెద నన్నియు, సమదాహితహృదయ భూల! సదమలశీలా! 420

వ. వినుము. బ్రహ్మచారి మౌంజీ కౌపీన యజ్ఞోపవీత కృష్ణాజిన పాలాశదండ కమండలుధరుండును, సంస్కారహీన శిరోరుహుండును, దర్భహస్తుండును, శీల

ప్రశస్తుండును, మౌనియు నై, త్రిసంధ్యంబును బ్రహ్మగాయత్రి జపియించుచు, సాయం ప్రాత రవసరంబుల నర్క పావక గురు దేవతోపాసనంబులు నేయుచు, గురుమందిరంబునకుం జని, దానునిచందంబున భక్తి వినయ సౌమనస్యంబులు గలిగి, వేదంబులు సదువుచు, నధ్యయ నోపక్ర మావసానంబుల గురుచరణంబులకు నమస్కరింపుచు, రేపు మాపును విహితగృహంబుల భిక్షించి, భైక్షంబు గురువునకు నివేదించి, యనుజ్ఞ గొని, మితభోజనంబు గావింపుచు, విహిత కాలంబుల నుపవసింపుచు నంగనలందు నంగనాసక్తులందుం బ్రయోజనమాత్ర భాషణంబు లొనర్చుచు, గురు పరాంగనల వలన నభ్యంగ కేశప్రసాధన శరీర మర్దన మజ్జన రహస్యయోగంబులు వర్జించుచు, గృహంబున నుండక, జితేంద్రియత్వంబున సత్యభాషణుం డై సంచరింపవలయు. 421

ఆ. పొలతి దావవహ్ని పురుషాజ్యఘటంబు
[1]కరగ కేల యుండు గదిసె నేని
బ్రహ్మ యైన కూతు బట్టక మానడు
వడుగు కింతిపొత్తు వలదు వలదు. 422

వ. వినుము. స్వరూప సాక్షాత్కరంబున దేహి, బహిరింద్రియాదికం బై న యంతయు నాభాసమాత్రంబుగా నిశ్చయించి, యెందాక జీవుండు స్వతంత్రుం డైన యీశ్వరుండు గాకుండు, నంత దడవు నంగన యిది, పురుషుండ నే ననియెడి బుద్ధి మానుట కర్తవ్యంబు గాదు. బ్రహ్మచారి యతి గృహస్థులం దెవ్వండైనం జిత్తంబు పరిపక్వంబు గాక యద్వైతాను సంధానంబు నేసిన మూఢుం డగు. కావున రహస్యంబునం బుత్రిక నై నం డాయకుండ వలయు. 423

చ. శిరమున మేన సంస్కృతులు చేయక చందన భూషణాద్యలం
కరణము లెల్ల మాని ఋతుకాలముల న్నిజభార్యం బొందుచుం
దరుణులఁ జూడఁబాఱక ధృతవ్రతుఁ డై మధు మాంస వర్జి యై
గురుతరవృత్తిలో మెలఁగు కోవిదుఁ డొక్క గృహస్థు భూవరా! 424

వ. మఱియు, ద్విజుండు గృహస్థుండై గురువులవలన నుపనిష దంగ సహితం బైన వేదమంత్రంబును బఠియించి, నిజాధికారానుసారంబుగా నర్థవిచారంబు నేసి, తన బలంబుకొలఁది గురువులకు నభీష్టంబు లొసంగి, గృహంబున నొండె, వనంబున నొండె, నైష్ఠికత్వంబు నాశ్రయించి, ప్రాణులతోడ జీవింపుచు, గురువునందు, నగ్నియందు, నాత్మయందు, సర్వభూతములయందు నచ్యుత దర్శనంబు

1. కరగకుండరాదు (హ.)

నేయుచు, నింద్రియ వ్యసనాది మగ్నుండు గాక యెఱుక గలిగి వర్తింపుచుఁ బరబ్రహ్మంబు నొందు. 425

క. వినుము వనప్రస్థునకుఁ, ముని కథితము లైన నియమములు గల వా చొ
ప్పున వనగతుఁ డై మెలఁగెడి, ఘనుఁడు మహర్లోకమునకు గమనించు నృపా!

వ. అటమీఁద గృహస్థాశ్రమంబు విడిచి, వనంబునకుం జని, దున్నక పండెడి నీవా
రాదికంబు అగ్నిపక్వంబు చేసి యొండె, నామంబులు చేసి యొండె, నర్క-
పక్వంబు లైన ఫలాదు లొండె, భక్షింపుచు, వన్యాహారంబుల నిత్యకృత్యంబు
లైన చరుపురోడాశంబు లొనర్చుఁ, బ్రతిదినంబునం బూర్వసంచితంబులు
పరిత్యజించి, నూతన ద్రవ్యంబులు సంగ్రహింపుచు, నగ్ని కొఅకుఁ బర్ణశాల
యైనఁ, బర్వతకందరం బైన, నాశ్రయింపుచు, హిమ, వాయు, వర్షాతపంబులకు
సహింపుచు, నఖ శ్మశ్రు కేశ తనూరుహంబులు ప్రసాధితంబులు నేయక
జటిలుం డై వసియింపుచు, దండాజిన కమండలు వల్క-ల పరిచ్ఛదంబులు
ధరియించి, పంద్రెండు లైన, నెనిమి దైన, నాలు గైన, రెండైన, నొక వత్సరం
బైనఁ, దపఃప్రయాసంబున బుద్ధినాశంబు గాకుండ ముని యై చరింపుచు,
దైవ వశంబున జరారోగంబులచేతఁ జిక్క-, నిజ ధర్మానుష్ఠాన సమర్థుండు గాని
సమయంబున నిరశనవ్రతుం డై, యగ్నుల నాత్మారోపణంబులు నేసి,
సన్న్యసించి, యాకాశంబునందు శరీర రంధ్రంబులును, గాలియందు నిశ్శ్వా
సంబును, తేజంబులోపల నూష్మంబును, జలంబుల రసంబును, ధరణియందు
శల్య మాంస ప్రముఖంబులును, వహ్నియందు వ్యక్తంబుతోడ వాక్కు-ను,
నింద్రునియందు శిల్పంబుతోడఁ గరంబులును, విష్ణునియందు గతితోడఁ బదంబు
లును, ప్రజాపతియందు రతితోడ నుపస్థంబును, మృత్యునందు విసర్గంబుతోడఁ
బాయువును, దిక్కు-లందు శబ్దంబుతోడ శ్రోత్రంబును, వాయువందు స్పర్శంబు
తోడఁ ద్వక్కు-ను, సూర్యునియందు రూపంబుతోడఁ జక్షువులును, సలిలంబులందుఁ
బ్రచేతస్సహిత యైన జిహ్వాయు, క్షితియందు గంధసహితం బైన ఘ్రాణంబును,
జంద్రునియందు మనోరథంబులతోడ మనంబును, గవి యైన బ్రహ్మయందు
బోధంబుతోడ బుద్ధియు, రుద్రునియం దహంకారంబుతోడ మమత్వంబును,
క్షేత్రజ్ఞునియందు సత్త్వంబుతోడఁ జిత్తంబునుఁ, [1]బరంబునందు గుణంబులతోడ
వైకారికంబునుఁ జెందించి, యటమీఁద బృథివిని జలంబునందును, జలంబును
దేజంబునందును, దేజంబును వాయువందును, వాయువును గగనమందును,

1. డిందించి (తం.వా.)

గగనము నహంకారతత్త్వమందును, నహంకారమును మహత్తత్త్వంబునందును, మహత్తత్త్వమును బ్రకృతియందును, బ్రకృతి నక్షరుం డైన పరమాత్మయందును లయంబు నొందించి, చిన్మాత్రావశేషితుం డైన క్షేత్రజ్ఞుని నక్షరత్వంబున నెఱింగి ద్వ్యయరహితుం డై, దగ్ధకాష్ఠుం డైన వహ్నిచందంబునఁ బరమాత్మ యైన నిర్వికార బ్రహ్మంబునందు లీనుండు గావలయు. 427

అధ్యాయము - ౧౪

క. అనఘ! వనప్రస్థుం డై, చని త ద్ధర్మంబు లిట్లు సలుపుచు మతియుఁ
మనె నేని నన్న్యసింపం, జను నట మీఁదటను [1]ముక్తిసంగత్వమునఁ. 428

వ. ఇట్లు వానప్రస్థాశ్రమంబు జరిపి, సన్న్యసించి, దేహమాత్రావశిష్టుండును, నిరపేక్షుండును, భిక్షుండును, నిరాశ్రయుండును, నాత్మారాముండును, సకలభూతసముండును, శాంతుండును, సమచిత్తుండును, నారాయణ పరాయణుండును నై, కౌపీనాచ్ఛాదనమాత్రం బైన వస్త్రంబు ధరియించి, దండాది వ్యతిరిక్తంబులు విసర్జించి, యాత్మపరఁబు గాని శాస్త్రంబులు వర్జించి, గ్రహ నక్షత్రాది విద్యల [2]నభ్యసింపక, భేదవాదంబు లైన తర్కంబులు తర్కింపక, యెందును బక్షీకరింపక, శిష్యులకు గ్రంథంబులు వచించి యుపన్యసింపక, బహువిద్యల జీవింపక, మత్తాది వ్యాపారంబుల నుల్లసిల్లక పెక్కుదినంబు లొక్కయెడ వసియింపక, యూరూర నొక్కొక్క రాత్రి నిలుచుచుఁ, గార్యకారణ వ్యతిరిక్తంబయిన పరమాత్మయందు విశ్వంబు దర్శించుచు, సదసన్మయం బైన విశ్వంబునందుఁ బరబ్రహ్మమైన యాత్మ నవలోకింపుచు, జాగరణ స్వప్న సంధిసమయంబుల నాత్మనిరీక్షణంబు సేయుచు, నాత్మకు బంధమోక్షణంబులు మాయామాత్రంబులు గాని, వస్తుప్రకారంబున లేవనియును, దేహంబునకు జీవితంబు ధ్రువంబు గాదనియును, మృత్యువు ధ్రువంబనియు నెఱుంగుచు, భూతదేహంబుల సంభవనాశంబులకు మూలం బైన కాలంబుఁ బ్రతీక్షించుచు, నిర్విధంబున జ్ఞానోత్పత్తి పర్యంతంబు సంచరించి, యటమీఁద విజ్ఞానవిశేషంబు సంభవించినఁ బరమహంసుం డై, దండాది చిహ్నంబులు ధరియించి యొండె, ధరియింపక యొండె, బహిరంగ వ్యక్తచిహ్నుండు గాక, యంతరంగవ్యక్తమైన యాత్మానుసంధానంబు గలిగి, మనీషి యై, బాహ్యానుసంధానభావంబున మనుష్యులకుం దనవలన నున్మత్త బాల మూకుల తెఱంగుఁ జూపుచుండవలయు. 429

1. ముక్త సంగత్వమునఁ (తం.వా.) 2. జీవింపక (హ.)

—: ప్రహ్లాదాజగర సంవాదము :—

క. మునివల్లభుఁ డజగరుఁ డను, సునయుండు హిరణ్యకశిపు సూనుండును ము
న్నొనరించిన సంవాదము, విను మీ యర్థంబునందు వెలయు నరేంద్రా! 430

వ. తొల్లి భగవత్ప్రియుం డైన ప్రహ్లాదుండు కతిపయామాత్య సహితుండై, లోక
తత్త్వంబు నెఱింగెడి కొఱకు లోకంబుల సంచరింపుచు, నొక్కనాఁడు కావేరీ
తీరంబున సహ్యపర్వతతటంబున ధూళిధూసరితంబు లైన కరచరణా ద్యవయవం
బులతోడ గూఢం బైన నిర్మలతేజంబుతోఁ గర్మాకార వచో లింగ వర్ణాశ్రమా
దుల నెవ్వరికి నెఱుంగఁబడక, నేల నిద్రింపుచు, నజగర వ్రతధరుం డైన
మునిం గని, డాయం జని, విధివత్ప్రకారంబున నర్చించి, మునిచరణంబులకు
శిరంబు మోపి, యతని చరిత్రంబులు దెలియ నిచ్చగించి యి ట్లనియె. 431

సీ. భూమి నుద్యోగి యై భోగియై యుండెడి నరునికై వడి మునినాథ! నీవు
ఘనశరీరముఁ దాల్చి కదలవు చిత్ర ముద్యమయుక్తునకుఁ గాని ధనము లేదు
ధనవంతునకుఁ గాని తగు భోగములులేవు భోగికిఁ గాని సంపూర్ణ మైన
తనువు లే దుద్యోగ ధన భోగములు లేక నేల నూరక పడి నిద్రవోవు

ఆ. నీకు నెట్లు గలిగె నిరుపమ దేహంబు?
సముఁడ వార్యుఁడవు విశారదుఁడవు
బుద్ధినిధివి జనులఁ బొగడవు దెగడవు
నిద్ర ప్రతిదినంబు నిలుప నేల. 432

వ. అని యిట్లు ప్రహ్లాదుం డడిగిన, వికసితముఖుం డై మునీంద్రుండు తదీయ మధు
రాలాప సుధారస ప్రవాహంబులు కర్ణంబులఁ బరిపూర్ణంబులై న నతని నవలోకించి
యి ట్లనియె. 433

సీ. ఆంతరంగికదృష్టి నఁతయు నెఱుఁగుదు వార్యసమ్మతుఁడ వీ వసురవర్య!
విశ్వజంతువుల ప్రవృత్తి నివృత్తి లక్షణములు నీ వెఱుంగనివి లేవు
భగవంతుఁ డగు హరిఁ బాయక నీ మనో వీథి రాజిల్లుచు వెలుఁగుఁజేని
క్రమమున బహిరంధకారంబుఁ బరిమార్చు పరమ సాత్త్వికుఁడవు భద్రబుద్ధి

ఆ. వై న నీవు నన్ను నడిగెదు గావున
విన్నధర్మమెల్ల విస్తరింతు
నిన్నుఁ జూడఁ గలిగె నీతోడి మాటల
నాత్మశుద్ధి గలిగె ననఘచరిత! 434

వ. వినుము. ప్రవాహకారిణి యై, విషయంబులచేతం బూరింపరాని తృష్ణచేతం బడి, కర్మంబులఁ బరిభ్రామ్యమాణుండ నై న నేను నానావిధ యోనులందుఁ బ్రవేశింపుచు వెడలుచు, నెట్టకేలకు మనుష్యదేహంబు ధరియించి, యందు ధర్మంబున స్వర్గ ద్వారంబును, నధర్మంబున శునక సూకరాది తిర్యగ్జంతు యోని ద్వారంబులను నొంది, క్రమ్మఱ మనుష్యం డై పుట్టవలయు నని వివేకించి, సుఖరక్షణ దుఃఖ మోక్షణంబుల కొఱకు ధర్మంబులు సేయు దంపతుల వ్యవహారంబుఁ గని, సర్వ క్రియానివృత్తిఁ గలిగిన జీవుండు స్వతంత్రుం డై ప్రకాశించునని నిర్ణయించి, భోగంబులు మనోరథజాత మాత్రంబులు గాని శాశ్వతంబులు గావని పరీక్షించి, నివృత్తుండ నై యుద్యోగంబు లేక నిద్రించుచుఁ, బ్రారబ్ధభోగంబు లనుభవింపుచు నుండుదు. ఇ ట్లిధంబునఁ దనకు సుఖరూపం బై న పురుషార్థంబు దనయందుఁ గలుగుట యెఱుంగక, పురుషుండు శైవాలజాల నిరుద్ధంబు లై న శుద్ధజలంబుల విడిచి, యెండమావుల జలంబు లని పాఱెడి మూఢుని తెఱంగున సత్యంబుగాని ద్వైతంబుఁ జొచ్చి, ఘోర సంసారచక్ర పరిభ్రాంతుం డై యుండు. దైవ తంత్రంబు లై న దేహాదులచేత, నాత్మకు సుఖంబును, దుఃఖనాశంబునుఁ గోరుచు, నిరీశుం డై న వాని ప్రారంభంబులు నిష్ఫలంబు లగు. అదియునుం గాక, మర్త్యునకు ధనంబు ప్రాప్తం బై న,నది దుఃఖకరంబు గాని సుఖకరంబు గాదు. లోభవంతు లై న ధనవంతులు నిద్రాహారంబులు లేక రాజ చోర యాచక శత్రు మిత్రాది సర్వస్థలంబులందును శంకింపుచు దాన భోగంబుల మఱచి యుండు దురు. ప్రాణార్థవంతులకు భయంబు నిత్యంబు. శోకమోహ భయక్రోధ రాగ శ్రమాదులు వాంఛామూలంబులు. వాంఛ లే కుండవలయు. 435

మ. సరఘుల్ గూర్చిన తేనె మానవులకుఁ బ్రాప్తమై నట్లు లో
భరతుల్ గూర్చిన విత్తముల్ పరులకుం బ్రాపించుఁ బ్రాప్తాశి యై
[1]తిరుగంబోని మహోరగంబు బ్రతుకుఁ దీర్ఘాంగ మై యుండియుఁ
జిరకాలంబును వాని వర్తనములం జింతించి యేకాంతి నై. 436

క. అజగరమును జుంటీఁగయు, నిజగురువులుగాఁ దలంచి నిశ్చింతుఁడ నై
విజనస్థలిఁ గర్మంబుల, గజిబిజి లేకున్నవాఁడ గౌరవవృత్తిఁ. 437

1. తిరుగంబాసి (చ)

సీ. అజిన వల్క్ల దుకూలాంబరంబులు గట్టి [1]యైనఁ గట్టక యైన నలరుచుందు
నాందోళికా రథ హయ నాగముల నెక్కి యైన నెక్కక యైన నరుగుచుందుఁ
గర్పూర చందన కస్తూరికా లేప మైన భూరజ మైన నలఁదికొందు
భర్మ శయ్యల నైనఁ బర్ణ శిలా తృణ భస్మంబులం దైన [2]బడుచునుందు

ఆ. మానయుక్త మైన మానహీనం బైనఁ
దీయ నైన మిగులఁ దిక్త మైనఁ
గుడుతు సగుణ మైన గుణవర్జితం బైన
నల్ప మైనఁ జాల నధిక మైన. 438

క. లేదని యెవ్వరి నడుగను, రాదని చింతింపఁ బరులు రప్పించినచోఁ
గాదని యెద్దియు మానను, ఖేదము మోదమును లేక క్రీడింతు మదిఁ. 439

క. నిందింపఁ బరుల నెన్నఁడు, వందింప ననేక పీడ వచ్చిన మది నా
క్రందింప విభవముల కా, నందింపఁ బ్రకామ వర్తనంబున నధిపా! 440

వ. ఇట్లు కోరిక లేక యొక్క సమయంబున దిగంబరుండ నై పిశాచంబు చందంబున నుండుచుఁ, బెక్కు దినంబులంగోలెఁ బెనుబాము వర్తనంబు గైకొని, నిమీలిత లోచనత్వంబున నేకాంతభావంబు విష్ణునియందుఁ జేర్చి, వికల్పంబు భేదగ్రాహక చిత్త వృత్తులను, జిత్తంబు నర్థరూప పరిభ్రమంబు గల మనంబునందును, మనంబు నహంకారంబునందును, నహంకారంబును మాయయందును, మాయ నాత్మానుభూతియందును లయంబు నొందించి, సత్యంబు దర్శించుచు, విరక్తి నొంది, స్వానుభవంబున నాత్మస్థితుండ నై యుండుదు. నీవు భగవత్పరుండవు గావున రహస్యంబై న పరమహంసధర్మంబు స్వానుభవ గోచరం బై న తెఱంగున నీకు హృద్గోచరం బగునట్లు చెప్పితి. అనిన విని, 441

క. ఘను నజగర మునివల్లభు, దనుజేంద్రుఁడు పూజచేసి తగ వీడ్కొని నె
మ్మనమున సంతోషించుచుఁ, జనియెఁ నిజగేహమునకు శశికులతిలకా! 442

అధ్యాయము — ౧౪

వ. అనిన యుధిష్ఠిరుం డిట్లనియె. 443

క. ననుబోఁటి జడ గృహస్థుఁడు, మునివల్లభ! యిట్టి పదవి మోదంబున నే
యనువున, జెందును వేగమ, వినుపింపుము నేఁడు నాకు విజ్ఞాననిధీ! 444

వ. అనిన నారదుం డిట్లనియె. గృహస్థుం డై నవాఁడు, వాసుదేవార్పణంబుగా గృహోచితక్రియ లనుసంధించుచు, మహాములను సేవించి, వారలవలన నారా

1. యొండెఁ గట్టక యొండె నుండుచుందు (హ.క.బ.) 2. బండుచుందు (తం. వా.)

యణ దివ్యావతార కథాశ్రవణంబు సేయుచు, నయ్యె విహితకాలంబుల శాంత జనులం గూడియుండుచుఁ, బుత్ర మిత్ర కళత్రాది సంగంబులు గలలవంటివని యెఱుంగుచు, లోపల నాసక్తి లేక సక్తునికైవడి వెలుపలఁ బురుషకారంబు లొనర్చుచుఁ, దగులంబులు లేక, విత్తంబు లిచ్చి జనక సుత సోదర సఖి జ్ఞాతి జనుల చిత్తంబులు సమ్మదాయత్తంబులు గావింపుచు, ధన ధాన్య నిధాన దైవ లబంబులవలన నభిమానంబు మాని యనుభవింపుచు, గృహక్షేత్రంబులఁ జొచ్చి యుదరపూరణమాత్రంబు దొంగిలించినవాని దండింపక, భుజగ మృగ మూషక మర్కట మక్షికా ఖరోష్ట్రంబుల హింసింపక పుత్రులభంగి నీక్షింపుచు, దేశ కాల దైవంబుల కొలఁదిని ధర్మార్థ కామంబులఁ బ్రవర్తింపుచు, ఋనక పతిత చండా లాదుల కైన భోజ్యపదార్థంబులు తగినభంగి నిచ్చుచు, నిజవృత్తి లబ్ధంబులగు నశనాదులచేత దేవ ఋషి పితృ భూత మానవుల సంతర్పించుచుఁ, బంచమహా యజ్ఞావశేషంబుల నంతర్యామిపురుషయజనంబు, నాత్మజీవనోపాయంబును సమ 445
ర్థింపుచు నుండవలయు.

ఆ. జనక గురుల నైనఁ జంపు నర్థమునకై
ప్రాణ మైన విడుచు భార్యకొఱకు
నట్టి భార్యఁ బురుషుఁ డతిథిశ్రూష సే
యించి [1]గెలుచు నజితు నీశు నైన. 446

ఆ. పరముఁ డీశ్వరుండు బ్రాహ్మణముఖమున
నాహరించి తుష్టుఁ డైన భంగి
నగ్నిముఖమునందు హవ్యరాసులు గొని
యైన తుష్టినొందఁ డనఘచరిత! 447

వ. కావున గృహస్థుండు బ్రాహ్మణులందును, దేవతలందును, మర్త్య పశుప్రముఖ జాతులందును, నంతర్యామియు, బ్రాహ్మణాననుండును నైన క్షేత్రజ్ఞునందు నయ్యె కోరికల సమర్పించి, సంతర్పణంబు సేయవలయు. భాద్రపదంబునఁ, గృష్ణపక్షంబునందును, దక్షిణోత్తరాయణంబులందును, రేయింబగలు సమ మైన కాలంబులందును, వ్యతీపాతంబులందును, దినక్షయంబులందును, సూర్య చంద్ర గ్రహణంబులందును, శ్రవణద్వాదశియందును, వైశాఖశుక్ల తృతీయయందును, కార్తిక శుక్ల నవమియందును, హేమంత శిశిరంబులలోన నాలు గష్టక లందును, మాఘ శుక్ల సప్తమియందును, మాస నక్షత్రంబులతోడం గూడిన పున్నమ

1. కొలుచు (హ.)

లందును, ద్వాదశితోడం గూడిన యుత్తరాత్రయ శ్రవణానూరాధలందును. నుత్తరాత్రయ సహిత లైన యేకాదశీ తిథులందును, జన్మ నక్షత్ర యుక్త దివ సంబులందును, మఱియుఁ బ్రశస్తకాలంబులందును, జననీ జనక బంధుజనులకు శ్రాద్ధంబులును, జప హోమ స్నానవ్రతంబులును, దేవ బ్రాహ్మణ సమారాధ నంబులును, నాచరింపవలయు. భార్యకుఁ బుంసవనాదికంబును, నపత్యంబునకు జాతకర్మాదికంబును, దనకు యజ్ఞదీక్షాదికంబును, బ్రేతజనులకు దహనాదికం బును మృతదివసంబున సాంవత్సరికంబును, జరుపవలయు. 448

మ. వినుమే దేశములం దయాగుణ తపో విద్యాన్వితం బైన వి
ప్రనికాయంబు వసించు నే స్థలములఁ భాగీరథీముఖ్య వా
హిను లుండుఁ హరిపూజ లెయ్యెడల భూయిష్ట ప్రకారంబులఁ
దనరుఁ భూవర! [1]యిట్టి చోటులఁ దగుఁ ధర్మంబులం జేయఁగఁ. 449

క. హరియందు జగము లుండును, హరిరూపము సాధుపాత్ర మం దుండు శివం
కర మగు పాత్రము గలిగిన, నరయఁగ నది పుణ్యదేశ మనఘచరిత్రా! 450

వ. మఱియుఁ, గురుక్షేత్రంబును, †గయాశీర్షంబును, ప్రయాగంబును, బులహాశ్ర మంబును, నై మిశంబును, ఫల్గునంబును, నేతువును, ప్రభాసంబునుఁ, గుశస్థలి యును, వారణాసియు, మధురాపురియును, బంపా బిందు సరోవరంబులును, నారాయణాశ్రమంబును, సీతారామాశ్రమంబును, మహేంద్ర మలయాదు లైన కులాచలంబులును, హరిప్రతిమార్చన ప్రదేశంబులును, హరిసేవాపర పరమ భాగవతులు వసించెడు పుణ్యక్షేత్రంబులును, శుభకాముం డైన వాఁడు సేవింప వలయు. 451

ఆ. భూవరేంద్ర! యిట్టి పుణ్యప్రదేశంబు
లందు నరుఁడు సేయునట్టి ధర్మ
మల్ప మైన నది సహస్రగుణాధిక
ఫలము నిచ్చు హరి కృపావశమున. 452

వ. వినుము. చరాచరంబైన విశ్వమంతయు విష్ణుమయం బగుటంజేసి, పాత్రనిర్ణయ నిపుణు లైన విద్వాంసులు నారాయణుండు ముఖ్యపాత్ర మని పలుకుదురు. దేవ ఋషులును, బ్రహ్మపుత్రులైన సనకాదులును నుండ, భవదీయ రాజసూయంబున నగ్రపూజకు హరి సమ్మతుం డయ్యె. అనేక జంతుసంఘాత సంకీర్ణం బైన బ్రహ్మాండ పాదపంబునకు నారాయణుండు మూలంబు. తన్నిమిత్తంబున

1. యట్టి (వా.) † "హయశిరఃఁ" (మూలము) (14-31).

నారాయణ సంతర్పణంబు సకలజంతు సంతర్పణ మని యెఱుంగుము. ఋషి నర తిర్యగమర శరీరంబులు పురంబులు. వానియందుఁ దారతమ్యంబులతోడ జీవరూపంబున భగవంతుఁ డైన హరి వర్తించుటం జేసి,పురుషుం డనఁ బ్రసిద్ధుం డయ్యె. అందుఁ దిర్యగ్జాతులకంటె నధికత్వంబు పురుషునియందు విలసిల్లుటం జేసి పురుషుండు పాత్రంబు. పురుషులలోన హరి తనువైన వేదంబు నుద్ధరిం పుచు సంతోష విద్యా తపోగరిష్ఠుం డైన బ్రాహ్మణుండు పాత్రంబు. బ్రాహ్మణుల లోన నాత్మజ్ఞాన పరిపూర్ణుం డైన యోగి ముఖ్యపాత్రం బని పలుకుదురు. పర స్పర పాత్రంబులకు సహింపని మనుష్యులకుఁ బూజనార్థంబు త్రేతాయుగంబు నందు హరిప్రతిమలు గల్పింపఁబడియె.కొందఱు ప్రతిమార్చనంబుఁ జేయుదురు. [1]పురుషద్వేషు లైన వారలకు నట్టి ప్రతిమార్చనంబు ముఖ్యార్థ ప్రదంబు గాదు. మందాధికారులకుఁ బ్రతిమార్చనంబు పురుషార్థప్రదం బగును. 453

ఆ. అఖిల లోకములకు హరి దైవతము సూడ
హరికి దైవతము [2]ధరామరుండు
పదపరాగ లేశ [1]పంక్తిచేఁ ద్రైలోక్య
పావనంబుఁ జేయు బ్రాహ్మణుండు. 454

అధ్యాయము - ౧౫

వ. అట్టి బ్రాహ్మణజనులందు గర్మనిష్ఠులు, తపోనిష్ఠులు, వేదశాస్త్రనిష్ఠులు, జ్ఞాన యోగనిష్ఠులు నై కొందఱు వర్తింతురు. అందు జ్ఞాననిష్ఠునకు ననంత ఫలకామి యైన గృహస్థుండు పితృజనుల నుద్దేశించి కవ్యంబులును, దేవతల నుద్దేశించి హవ్యంబులునుఁ బెట్టుట ముఖ్యంబు. దైవకార్యంబునకు నిరువుర నైన, నొకరి నైనఁ, బితృకార్యంబునకు మువ్వుర నైన నొకరి నైన, భోజనంబు సేయింప వలయు. ధనవంతున కైనను శ్రాద్ధ విస్తారంబు కర్తవ్యంబు గాదు. దేశ కాల ప్రాప్త కంద మూల ఫలాదికం బైన హరినై వేద్యంబున, విధి చోదిత ప్రకా రంబుగా శ్రద్ధతోడఁ బాత్రంబునందుఁ బెట్టిన యన్నంబు కామదం బై యక్షయ ఫలకారి యగు. ధర్మతత్త్వవేది యైనవాఁడు శ్రాద్ధంబులందు మాంసప్రదానంబు సేయక, భక్షింపక, చరింపవలయు. కందమూలాది దానంబున నయ్యెడి ఫలంబు, పశుహింసనంబున సంభవింపదు. ప్రాణిహింస సేయక వర్తించుటకంటె మిక్కిలి ధర్మంబు లేదు. యజ్ఞవిదు లైన ప్రౌఢలు నిష్కాములై, బాహ్యకర్మం

1. పాత్రపురుషద్వేషులైన (తం. వా. చ.) 2. ధరాధినాథ (హ.)

బులు విడిచి, †యాత్మజ్ఞాన దీపంబులందుఁ గర్మమయంబు లయిన యజ్ఞంబుల నాచరింతురు. 455

క. పశువులఁ బొరిగొని మఖములు, విశదములుగఁ జేయు బుధుని వీక్షించి తమఁ
విశసనము చేయునో యని, [1]కసిమసి బెగడొందు భూతగణము నరేంద్రా!

వ. అది గావున ధర్మవేది యైనవాఁడు, ప్రాప్తంబు లైన కందమూలాదికంబులచేత నిత్య నైమిత్తిక క్రియలఁ జేయవలయు. నిజ ధర్మబాధకం బయిన ధర్మంబును, బరధర్మ ప్రేరితం బైన ధర్మంబును, నాభాసధర్మంబును, బాషండధర్మంబును, గపటధర్మంబును, ధర్మఘ్నుం డైనవాఁడు మానవలయు. నైసర్గికధర్మంబు దురిత శాంతి సమర్థం బగు. నిర్ధనుండు ధర్మార్థంబు యాత్రసేయుచు నైన ధనంబు గోరవలదు. జీవనోపాయంబునకు[2]నిట్టట్టుఁ దిరుగక, కార్పణ్యంబు లేక జీవించుచు, మహాసర్పంబు తెఱంగున సంతోషంబున నాత్మారాముం డై, యెద్దియుం గోరక బ్రతికెడు సుగుణునికింగల సుఖంబు, [3]కామలోభంబులం దశదిశలం బరిధావనంబు సేయువానికి సిద్ధింపదు. పాదరక్షలు గలవానికి [4]శర్కరా కంటకాదులవలన భయంబులేక మెలంగ నలవడుభంగిఁ, గామంబులవలన నివృత్తి గలవానికి నెల్ల కాలంబును భద్రం బగు. ఉపస్థకును, జిహ్వా దైన్యంబునకును బురుషుండు గృహపాలక జనకంబుకైవడి సంచరించుచు సంతుష్టిలేక చెడు. సంతోషిగాని విప్రుని విద్యా తపో విభవ యశంబులు నిరర్థకంబులు. ఇంద్రియలోలత్వంబున జ్ఞానంబు నశించు. సకల భూలోక భోగంబులు భోగించియు, దిగ్విజయంబు నేసియు, బుభుక్షా పిపాసలవలన కామపారంబును, హింసవలనఁ గ్రోధపారంబును జేరుట దుర్లభంబు. సంకల్ప వర్జనంబునఁ గామంబును, గామవర్జనంబునఁ గ్రోధంబును, నర్థానర్థ దర్శనంబున లోభంబును, నద్వైతానుసంధానంబున భయంబును, నాత్మానాత్మ వివేకంబుల శోకమోహంబులును, సాత్త్వికసేవ నంబున దంభంబును, మౌనంబున యోగాంతరాయంబును, శరీరవాంఛలేమి హింసయు, హితాచరణంబున భూతజం బైన దుఃఖంబును, సమాధిబలంబున దైనికవ్యథయును, ‡ప్రాణాయామాదికంబున మన్మథవ్యథయును, సాత్త్వికాహారంబుల నిద్రయు, సత్త్వగుణంబున రజస్తమంబులును, నుపశమనంబున సత్త్వంబును, గురుభజనకుశలుం డై *(శీలంబున) జయింప వలయు. 458

† "ఆత్మ సంయమనేఽనీహాः జుహ్వాతి జ్ఞానదీపితే" మూలము (15-9).

1. క్రశిమ (చ. త్ం. వా.) 2. ఇంటింట (చ.) 3. మాన (హ.) 4. కర్కశ (హ.)

‡"ఆత్మజంయోగ వీర్యేణ" అని మూలము. 'అత్మజం దేహజం' అని వ్యాఖ్య. * తా.ప. ప్రతులలో లేదు.

క. హరి మహిమ తనకుఁ జెప్పెడి గురువు న్నరుఁ డనుచుఁ దలచిఁ కుంఠితభక్తిఁ
దిరుగు పురుషు శ్రమ మెల్లను, కరి శౌచముక్రియ నిరర్థకం బగు నధిపా! 458

ఉ. ఈ వనజాతనేత్రుఁ బరమేశు మహాత్ముఁ బ్రధానపూరుషుఁ
[1]దేవశరణ్యు సజ్జనవిధేయు ననంతుఁ బురాణయోగి సం
సేవిత పాదపద్ముఁ దమచిత్తముల న్నరుఁడంచు లోకు లి
చ్ఛావిధిఁ జూచుచుండుదురు సన్మతి లేక నరేంద్రచంద్రమా! 459

వ. వినుము. షడింద్రియంబులలోన నొకటియందుఁ దత్పరు లై, యిచ్ఛాపూరణ విధానంబులఁ జరితార్థుల మైతి మనువారలు ధారణాభ్యాస సమాధియోగంబుల సాధింపలేరు. కృషిప్రముఖంబులు సంసారసాధనంబులు గాని మోక్షసాధనంబులు గావు. కుటుంబసంగంబునఁ జిత్తవిక్షేపం బగు. చిత్తవిజయప్రయత్నంబున సన్న్యసించి, సంగంబు వర్జించి, మితం బైన భిక్షాన్నంబు భక్షింపుచు, శుద్ధ వివిక్త సమప్రదేశంబున [2]నొక్కరుఁడు నాసీనుం డై సుస్థిరత్వంబునఁ బ్రణవో చ్చారణంబు సేయుచు, రేచక పూరక కుంభకంబులఁ బ్రాణాపానంబుల నిరో ధించి, కామాహతం బైన చిత్తంబు పరిభ్రమణంబు మాని, కామవిసర్జనంబు చేసి మరలునంతకు నిజ నాసాగ్రనిరీక్షణంబు సేయుచు, ని ర్విధంబున యోగా భ్యాసంబు సేయువాని చిత్తంబు, కాష్ఠరహితం బైన వహ్ని తెఱంగున శాంతిఁ జెందు. కామాదులచేత వేధింపఁబడక, ప్రశాంత సమస్తవృత్తం బైన చిత్తంబు బ్రహ్మసుఖ సమ్మర్శనంబున లీనం బై మఱియు నెగయనేరదు. 460

మ. ధరణీదేవుఁడు సన్న్యసించి యతి యై ధర్మార్థ కామంబులఁ
బరివర్జించి పునర్విలంబమునఁ దత్ప్రారంభి యౌనేని లో
భ రతిం గక్కసకూడు మంచి దనుచుఁ భక్షించి జీవించు దు
ర్నరుచందంబున హాస్యజీవనుఁ డగుఁ నానాప్రకారంబులఁ. 461

క. మలమునఁ గ్రిమియును బడుక్రియ, నిలఁ బడు నొడ లాత్మ గాదు
హేయంబనుచుఁ
దలఁతురు తద్జ్ఞులు వొగడుదు, రలసత నొడలాత్మ యనుదు రజ్ఞులిలో! 462

ఆ. వ్రతము మాన దగదు [3]వడుగుఁ గుట్టునికినిఁ
గ్రియలు మాన దగదు గృహగతునికిఁ
దపసి కూర నుండఁ దగదు సన్న్యాసికిఁ
దరుణితోడి పొత్తు తగదు తగదు. 463

V.R NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No. 10243

1. దేవవరేణ్య (చ. తం. హ.) 2. నొక్కచో (హ.వా.) 3. వడుకఁ (చ.)

సీ. రథము మేనెల్ల సారథి బుద్ధి యింద్రియగణము గుఱ్ఱములు పగ్గములు మనము
ప్రాణాది దశవిధపవనంబు లిరుసు ధర్మాధర్మగతులు రథాంగకములు
బహుళతరం బైన బంధంబు చిత్తంబు శబ్దాదికములు సంచారభూము
లభిమానసంయుతుం డైన జీవుఁడు రథి ఘనతర ప్రణవంబు కార్ముకంబు

తే. శుద్ధజీవుండు బాణంబు [1]శుభగ మైన
బ్రహ్మ మంచితలక్ష్యంబు పరులు రాగ
భయ మద ద్వేష శోక లోభ ప్రమోహ
మాన మత్సర ముఖములు మానవేంద్ర! 464

వ. ఇట్లు మనుష్యశరీరరూపం బైన రథంబుఁ దనవశంబు నేసికొని, మహాభాగవత చరణకమల సేవానిశితం బైన విజ్ఞానఖడ్గంబు ధరియించి, శ్రీమన్నారాయణ కరుణావలోకన బలంబున రాగాది శత్రునిర్మూలంబు గావించి, ప్రణవబాణాసనంబున శుద్ధజీవశరంబును సంధించి, బ్రహ్మ మనియెడి గుఱియందుఁ [2]బడనేసి యహంకార రథికుండు రథికత్వంబు మాని, నిజానందంబున నుండవలయు. అట్టి విశేషంబు సంభవింపని సమయంబున, బహిర్ముఖంబు లైన యింద్రియఘోటకంబులు బుద్ధిసారథి సహితంబు లై, [3]సాభిమాన రథికుని ప్రమత్తత్వంబుదెలిసి, ప్రకృతి మార్గంబు నొందించి, విషయ శత్రుమధ్యంబునం గూల్చిన, 465

ఆ. విషయశత్రు లెల్ల విక్రాంతితోడ సా
రథిసమేతుఁ డైన రథికుఁ బట్టి
యుగ్ర తిమిర మృత్యుయుత మగు సంసార
కూప మధ్యమందుఁ గూల్తు రధిప! 466

వ. విను. వైదికకర్మంబు ప్రవృత్తంబును నివృత్తంబు ననుఁ రెండు తెఱంగు లయ్యె. అందుఁ బ్రవృత్తంబునఁ బునరావర్తనంబును, నివృత్తంబున మోక్షంబును సిద్ధించు ప్రవృత్తకర్మంబులోన నిష్టాపూర్తంబు లను రెండు మార్గంబులు గలవు. అందు హింసా ద్రవ్యమయ కామ్యరూపంబు లైన దర్శ పూర్ణమాస పశుసోమయాగ వైశ్వదేవ బలిహరణ ప్రముఖంబు లైన యాగాదికంబు లిష్టంబులు. దేవాలయ వన కూప తటాక ప్రముఖంబులు పూర్తంబులు. ప్రవృత్తకర్మంబున దేహంబు విడిచి, *దేహాంతరారంభంబున దేహి హృదయాగ్రంబున వెలుంగు వానితోడ నింద్రియంబులఁ గూడి, భూత సూక్ష్మయుక్తుఁ డై ధూమ దక్షిణాయన కృష్ణ పక్ష రాత్రి దర్శంబుల వలన సోమలోకంబుఁ జేరి, భోగావసానంబున విలీన

1. శుభద (తం.వా.) 2. ఁబడవేసి (హ.వా.) 3. స్వాభిమాన (తం. వా.)
† దేహాంతరారంభంబు నొందు దేహి హృదయాగ్రంబు వెలుంగ (తం.)
వెలుంగు వానితోడ నింద్రియంబులుం గూడి (వా.)
హృదయాగ్రంబు వెలుంగ, దానితోడ నిద్రియంబులుం గూడ?

దేహం డై. వృష్టిద్వారంబునఁ గ్రమంబున నోషధిలతాన్న శుక్లరూపంబులఁ బ్రాపించి, భూమియందు జన్మించు. ఇది పునర్భవరూపం బైన పితృమార్గంబు. నివృత్త కర్మనిష్ఠుం డైనవాఁడు, జ్ఞానదీప్తంబు లైన యింద్రియంబులందుఁ గ్రియాయజ్ఞంబుల యజించి, యింద్రియంబుల దర్శనాది సంకల్పరూపం బైన మనంబునందును, వికారయుక్తంబై న మనంబును వాక్కునందును, విద్యాదిలక్షణ మైన వాక్కును వర్ణసముదాయంబు నందును, వర్ణసముదాయంబు నకారాదిస్వర త్రయాత్మకం బైన ఓంకారంబు నందును, నోంకారంబును బిందువందును, బిందువును నాదంబునందును, నాదంబును బ్రాణంబునందును, బ్రాణంబును బ్రహ్మ మందును నిలుపవలయు. దేవమార్గంబు లైన యుత్తరాయణ శుక్లపక్ష దివా ప్రాహ్ణరాకలవలన [1]సూర్యబ్రహ్మలోకంబునందుఁ జేరి, భోగావసానంబున స్థూలోపాధియైన విశ్వుం డై, స్థూలంబును సూక్ష్మంబునందు లయించి సూక్ష్మో పాధి యైన తేజసుండై, సూక్ష్మంబును గారణంబునందు లయించి కారణోపాధి యైన ప్రాజ్ఞుండై, కారణంబును సాక్షిస్వరూపంబునందు లయించి తురీయుం డై, [2]సూక్ష్మలయంబునందు శుద్ధాత్ముం డై యి ద్విధంబున ముక్తుం డగును. 467

ఆ. అమరనిర్మితంబు లై యొప్పు పితృ దేవ
సరణు లెవ్వఁ డెఱుఁగు శాస్త్రదృష్టి
నట్టివాఁడె దేహి యై మోహమున నొందఁ
డతిశయించు బుద్ధి నవనినాథ! 468

వ. వినుము. దేహాదులకుఁ గారణత్వంబున నాదియందును, నవధిత్వంబున నంత్యమం దునుఁ గలుగుచు, బహిరంగంబున భోగ్యంబును, నంతరంగంబున భోక్తయుఁ, బరంబును, నపరంబును, జ్ఞానంబును, జ్ఞేయంబును, వచనంబును, వాచ్యమును, నప్రకాశమును,ప్రకాశంబు నై న వస్తువునకు వేఱొండు లేదు. ప్రతిబింబాదికంబు వస్తుత్వంబునఁజేసి వికల్పితం బై తలంపంబడుభంగి, నైంద్రియకం బైన సర్వం బును నర్థత్వంబున వికల్పితం బై తోఁచుం గాని పరమార్థంబు గాదు. దేహాది కంబులు [3]వినాశ్యంబులు. వానికి హేతువు లైన [4]క్షితి [5]ప్రముఖంబులును వినా శ్యంబు లగుట సిద్ధంబు. పరమాత్మకు నవిద్యచేతనెంత తడవు వికల్పంబు దోఁచు, నంత తడవును భ్రమంబు దోఁచు. అవిద్యానివృత్తి [6]యైనసర్వంబును మిథ్యయయి శాస్త్ర విధినిషేధంబులు[7] కలలోపల మేలుగన్న తెఱంగు లగు. భావా

1. సూర్యబ్రహ్మ లోకంబులందు (హ.) 2. సాక్షి (హ.) 3. మిథ్యాత్మకంబులు (చ.తం.హ.)
4. చితి (హ.) 5. ప్రముఖంబులకును మిథ్యాత్వం బగుట (తం.వా.) 6. యని (హ.తం.) 7. లనెఱింగి(హ.)

ద్వైత, క్రియాద్వైత, ద్రవ్యాద్వైతంబులు మూఁడు గలవు. అందుఁ బటతంత్ర న్యాయంబునఁ గార్యకారణంబులందు వస్తువొక్కటియై యుండు నని యెఱింగి, యేకత్వాలోచనంబు చేసి, వికల్పంబు లేదని భావించుట భావాద్వైతంబు. మనో వా క్కాయకృతంబు లైన సర్వకర్మంబులను ఫలభేదంబు సేయక, పరబ్రహ్మార్ప ణంబు సేయుట క్రియాద్వైతంబు.పుత్రమిత్రకళత్రాది సర్వప్రాణులకుం దనకును దేహమునకుం బంచభూతాత్మకత్వంబున భోక్త యొక్కండను పరమార్థత్వంబున నర్థకామంబులయెడ నైక్యదృష్టిఁ జేయుట ద్రవ్యాద్వైతంబు. నేర్పున నాత్మ తత్త్వానుభవంబున నద్వైత త్రయంబును విలోకించి, వస్తుభేదబుద్ధియుఁ గర్మభేద బుద్ధియు, స్వకీయ పరకీయ బుద్ధియు, స్వప్నంబులుగాఁ దలంచి మునియైన వాఁడు [1]మానవలయు. 469

క. వాదములు వేయు నేటికి, వేదోక్తవిధిం జరించు విబుధుఁడు గృహమం
దాదరమున నారాయణ, పాదంబులు గొలిచి ముక్తిపదమున కేఁగున్. 470

శా. భూపాలోత్తమ! మీరు భక్తిగరిమస్ఫూర్తిన్ సరోజేక్షణ
శ్రీపాదాంబుజ యుగ్మము న్నియతు లై సేవించి కాదే మహో
గ్రాపత్సంఘములోనఁ జిక్కక సమస్తాశాంతనిర్ణేత లై
యేపారంగ మఖంబు సేసితిరి దేవేంద్ర ప్రభావంబునన్. 471

—: నారదుని పూర్వజన్మ వృత్తాంతము :—

వ. వినుము. పోయిన మహాకల్పంబుసందు గంధర్వులలోన నుపబర్హణుం డను పేర గంధర్వుండ నైన నేను సౌందర్య చాతుర్య మాధుర్య గాంభీర్యాది గుణంబుల సుందరులకుఁ బ్రియుండ నై క్రీడింపుచు, నొక్కనాఁడు విశ్వసృష్ట లైన బ్రహ్మలు దేవసత్ర మనియెడి యాగంబులోన నారాయణ కథలు గానంబు చేయు కొఱకు నప్సరోజనులను, గంధర్వులనుం జీరిన. 472

ఆ. క్రతువులోని కేను గంధర్వ గణముతోఁ
గలసి పోయి విష్ణుగాథ లచటఁ
గొన్ని పాడి సతులఁ గూడి మోహితుఁడ నై
తలఁగి చనితి నంత ధరణినాథ! 473

క. వారిజగంధుల పొత్తున, వారిం గైకొనక దలఁగివచ్చిన బుద్ధిన్
వా రెఱిఁగి శాపమిచ్చిరి, వారింపఁగరాని రోషవశమున నధిపా! 474

1. మనవలయు (చ.)

ఆ. పంకజాక్షు నిచటఁ బాడక కామినీ
గణముఁ గూడి చనిన కల్మషమున
దగ్ధకాంతి వగుచు ధరణీతలంబున
శూద్రజాతిసతికి సుతుఁడ వగుము. 475

వ. అని యిట్లు విశ్వసృష్టలు శపించిన, నొక్క బ్రాహ్మణదాసికిఁ బుత్రుండ నై జన్మించి, యందు బ్రహ్మవాదు లైన పెద్దలకు శుశ్రూష చేసిన భాగ్యంబున, నిమ్మహాకల్పంబునందు బ్రహ్మపుత్రుండ నై జన్మించితి. 476

ఆ. కౌశలమున మోక్షగతికి గృహస్థుఁ డే
ధర్మ మాచరించి తగిలిపోవు
నట్టి ధర్మమెల్ల నతివిశదంబుగాఁ
బలుకఁబడియె నీకు భవ్యచరిత! 477

మ. అఖిలాధారుఁ డజాది దుర్లభుఁడు బ్రహ్మం బైన విష్ణుండు నీ
మఖమం దర్చితుఁ డై నివాసగతుఁ డై ¹మర్త్యాకృతిఁ సేవ్యుఁ డై
సఖి యై చారకుఁ డై మనోదయితుఁ డై సంబంధి యై మంత్రి యై
సుఖదుం డయ్యె భవన్మహామహిమఁ దాఁ జోద్యంబు ధాత్రీశ్వరా! 478

వ. అని యిట్లు నారదుండు చెప్పిన వృత్తాంతం బంతయు విని, ధర్మనందనుండు ప్రేమవిహ్వలుం డై వాసుదేవునిం బూజించె. వాసుదేవ ధర్మనందనులచేతఁ బూజితుం డై, నారదమునియు దేవమార్గంబునఁ జనియె. అని శుకయోగీంద్రుండు పాండవపౌత్రునకుం జెప్పె నని సూతుండు శౌనకాదులకుం జెప్పె. 479

క. రాజీవసదృశలోచన!, రాజీవభవాది దేవరాజవినుత! వి
భ్రాజిత కీర్తిలతావృత! రాజీవభవాండభాండ! రఘుకులతిలకా! 480

మాలిని. ధరణిదుహితృరంతా! ²ధర్మమార్గానుగంతా!
నిరుపమనయవంతా! నిర్జరారాతిహంతా!
గురుబుధసుఖకర్తా! కుంభినీచక్రభర్తా!
సురభయపరిహర్తా! సూరిచేతోవిహర్తా!

*చ. హరపటుచాపఖండన! మహాద్భుత విక్రమశౌర్య భండనా!
శరనిధి గర్వభంజన! రసాతనయాహృదయాబ్జరంజనా!
తరుచర సైన్యపాలన! సుధాంధసమౌని మనోజ్ఞఖేలనా!
సరసిజగర్భ సన్నుత! నిశాచర సంహర! త్రైజగన్నుతా!

1. మాధుర్య సంభాషియై(హ.) మంతవ్యుడై భోక్తయై(చ.ట.త.జ.) 2. ధర్మమార్గావగంతా (హ.)
* ఈ పద్యము నెంబరు 4140 ప్రతిలోమాత్ర మధికముగా నున్నది.

గద్య. ఇది శ్రీపర మేశ్వరకరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజపాండిత్య పోతనామాత్య ప్రణీతం బైన శ్రీమహాభాగవతం బను మహాపురాణంబునందు ధర్మనందనునకు నారదుండు హిరణ్యాక్ష హిరణ్యకశిపుల పూర్వజన్మ వృత్తాంతంబు నెప్పుటయు, హిరణ్యకశిపు దితి సంవాదంబును, సుయజ్ఞ చరిత్రంబును, యమసల్లాపంబును, బ్రహ్మవరలాభ గర్వితుం డైన హిరణ్యకశిపు చరిత్రంబును ప్రహ్లాద విద్యాభ్యాస కథయును, బ్రహ్లాద హిరణ్యకశిపుల సంవాదంబును, బ్రహ్లాదు వచనంబు ప్రతిష్ఠింప హరి నరసింహరూపంబున నావిర్భవించి, హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదునకు నభయం బిచ్చి, నిఖిల దేవతానివహ ప్రహ్లాదాది స్తూయమానుం డై, తిరోహితుం డగుటయు, త్రిపురాసుర వృత్తాంతంబును, బ్రహ్లాదాజగర సంవాదంబును, నారదు పూర్వజన్మ వృత్తాంతంబును ననుకథలుం గల సప్తమ స్కంధము సంపూర్ణము.

ఓమ్

శ్రీ మ హా భా గ వ త ము

అ ష్ట మ స్క ం ధ ము

శ్రీమన్నామ! పయోద, శ్యామ! ధరాభృల్లలామ! జగదభిరామా!
రామాజనకామ! మహో, ద్దామ! గుణస్తోమధామ! దశరథరామా!

అధ్యాయము—ం

వ. మహనీయ గుణగరిష్ఠ లగు న మ్మునిశ్రేష్ఠులకు నిఖిల పురాణవ్యాఖ్యాన వైఖరీ సమేతుం డై న సూతుం డి ట్లనియె. అట్లు ప్రాయోపవిష్టుం డై న పరీక్షిన్నరేం
ద్రుండు శుకయోగీంద్రుం గనుంగొని, 2

క. వినఁబడియెను స్వాయంభువ, మనువంశము వర్ణ ధర్మ మర్యాదలతో
మనుజుల దనుజుల వేల్పుల, జననంబులు [1]సృష్ట లెల్ల జనియించుటయున్. 3

ఉ. ఏ మనుకాలమందు హరి యీశ్వరుఁ డేటికి సంభవించె నే
మేమి యొనర్చె న [2]మ్మనువు లే రతఁ డేక్రియఁ జేయుచున్నవాఁ
డేమి నటించు మీఁద గత మెయ్యది సజ్జను లై నవారు ము
న్నేమని చెప్పుచుందురు మునీశ్వర! నా [3]కెఱుఁగింపవే! దయన్. 4

వ. అనిన శుకుం డి ట్లనియె. 5

క. ఈ కల్పంబున మనువులు, ప్రాకటముగ నార్వు రై రి పదునలువురలో
లోకముల జనుల పుట్టువు, లాకథితము లయ్యె వరుస నఖిలములు నృపా! 6

వ. ప్రథమమను వై న స్వాయంభువునకు నాకూతి, దేవహూతు లను నిరువురు కూఁతులు గలరు. వారికిఁ ద్రగమంబునఁ గపిల, యజ్ఞ నామంబుల లోకంబులకు ధర్మజ్ఞాన బోధంబులు నేయుకొఱకు హరి పుత్రత్వంబు నొందె. అందుఁ గపిలుని చరిత్రంబు మున్ను చెప్పంబడియె. యజ్ఞుని చరిత్రంబు చెప్పెద వినుము. 7

1. సృష్టియెల్ల (హ.) 2. మనువులెవ్వరు నేక్రియ (హ.) 3. నాకెఱుఁగంగఁ జెప్పవే (చ.బ.)

మ. శతరూపాపతి కామభోగ [1]విరతిఁ సంత్యక్త భూభారుఁ డై
సతియుం దాను వనంబు కేగి శతవర్షంబుల్ సునందానదిఁ
బ్రవ తియై యేకపదస్థుఁ డై నియతుఁ డై [2]వాచంయమ స్ఫూర్తితో
గతదోషుండు తపంబు నేనె భువనఖ్యాతంబుగా భూవరా! 8

వ. ఇట్లు తపంబు నేయుచు స్వాయంభువమనువు దన మనంబులోన. 9

సీ. సృష్టిచే నెవ్వఁడు చేతన పడకుండు సృష్టి యెవ్వని చేఁతచే జనించు
జగములు నిద్రింప జాగరూకత నుండి యెవ్వఁడు [3]బ్రహ్మంబు నెఱుఁగుచుండు
నాత్మ కాధారంబు నఖిలంబు నెవ్వఁడు నెవ్వని నిజధనం బింతవట్టు
పొడగాన రాకుండఁ బొడగను నెవ్వఁడు నెవ్వని [4]దృష్టికి నెదురు లేదు

ఆ. జనన వృద్ధి విలయ సంగతిఁ జెందక
నెవ్వఁ డెడపకుండు నెల్లయెడలఁ
[5]దన మహత్త్వసంజ్ఞ తత్త్వ మెవ్వఁడు దాన
విశ్వరూపుఁ డనఁగ విస్తరించు. 10

వ. అని మఱియు, నిరహంకృతుండును, బుధుండును, నిరాశయుఁ, బరిపూర్ణుండును, ననన్యప్రేరితుండును, నృశిక్షాపరుండును, నిజమార్గ సంస్థితుండును, నఖిల ధర్మ భావనుండు నైన పరమేశ్వరునకు నమస్కరించెద. అని యుపనిష దర్థంబులు పలుకుచున్న మనువుం గనుంగొని. 11

క. రక్కసులు దినఁగఁ గడఁగిన, వెక్కసముగ యజ్ఞ నామ విష్ణుఁడు వారిం
జక్కడిచెఁ జక్రధారల, [6]మిక్కుటముగ వేల్పులెల్ల మే లని పొగడన్. 12

వ. ఇది ప్రథమమన్వంతరంబు. ఇంక రెండవ [7]మన్వంతరంబు వినుము. 13

సీ. స్వారోచిషుం డన సప్తార్చి బిడ్డఁడు మనువు వానికి నా ద్యుమ త్సుషేణ
రోచిష్మ దాద్యు లారూఢ పుత్రులు ధాత్రి యేలిరి రోచనుం డింద్రుఁడయ్యె
నధికులు తుషితాదు లమరు [8]ఊర్జస్తంబ ముఖ్యు లాద్యులు స ప్తమునులు నాఁడు
వేదశిరుం డను విప్రుని దయితకుఁ దుషితకుఁ బుత్త్రిఁ డై తోయజాక్షుఁ

ఆ. డవతరించెను [9]విభుఁ డన నశీత్యష్ట స
హస్రమునులు నధికు లై నవారు
ఘను లనుగ్రహింపఁ గౌమారక బ్రహ్మ
చారి యగుచు నతఁడు సలిపె వ్రతము. 14

1. నియతిఁ (ఆ.) 2. వాంఛఁ మనస్ఫూర్తితో (జ.) 3. బ్రహ్మాండ మెఱుఁగుచుండు (హ.తం. వా.) బ్రహ్మాంత మెఱుఁగుచుండు(త.) 4. సృష్టికి (హ.) 5. సన్మహత్త్వతత్త్వసంజ్ఞ నెవ్వఁడు దాన(తం.) 6. మిక్కుటముగ (చ.ట.త.జ.డ.బ.) 7. మనువు వినుము(హ.) 8. ఊర్జస్తంభ (తం.)9. విభుఁడను(హ.)

వ. తదనంతరంబ. 15

సీ. మనువు మూఁడవవాఁడుమనుజేంద్ర!యు త్తముండనప్రియవ్రతునకు నాత్మజుండు
పాలించె నిల యెల్ల బవన స్ంజయ యజ్ఞహో త్రాదు లాతని పుత్త్ర లధిక
గుణులు వసిష్ఠుని కొడుకులు ప్రమథాదు లై రి స ప్తఋషులు నమరవిభుఁడు
సత్యజి త్తనువాఁడు సత్య భద్రాద్యులు సురలు ధర్మునికిని సూనృతకును

ఆ. బుట్టి సత్యనియతిఁ బురుషో త్తముఁడు సత్య
సేనుఁ డనఁగ దుష్టశీలయుతుల
దనుజ యక్షపతుల దండించె సత్యజి
న్మిత్రుఁ డనఁగ జగము మే లనంగ. 16

—:గజేంద్రమోక్షణ కథ:—

వ. చతుర్థమనువు కాలప్రసంగంబు వివరించెద. 17

సీ. మానవాధీశ్వర! మనువు నాలవవాఁడు తామసుం డనఁగ ను త్తముని భ్రాత
పృథ్వీపతులు కేతు పృథు నర ఖ్యాతాదు లతని పుత్రులు [1]పదు రధికబలులు
సత్యక హరివీర సంజ్ఞులు వేల్పులు త్రిశిఖ నామమువాఁడు దేవవిభుఁడు
మునులు జ్యోతిర్ధ్యామ ముఖ్యులు హరిపుత్రె హరిమేధునకుఁ బ్రీతి హరిణియందు

ఆ. [2]గ్రహనిబద్ధుఁ డైన గజరాజు విడిపించి
ప్రాణభయమువలనఁ బాపి కాచె
హరి దయాసముద్రుఁ డఖిల లోకేశ్వరుఁ
డనిన శుకుని జూచి యవనివిభుఁడు. 18

క. నీరాట [3]వనాటములకుఁ, బోరాటం బెట్లు గలిగెఁ, బురుషో త్తము చే
నారాట మెట్లు మానెను, ఘోరాటవి[4]లోని భద్రకుంజరమునన్. 19

క. మునినాథ! యీ కథాస్థితి, వినిపింపుము వినఁగ నాకు వేడుక పుట్టెన్
వినియెదఁ [5] గర్ణేంద్రియములుఁ బెనుఁ బండువు నేయ మనము ప్రీతిం బొందన్. 20

క. ఏ కథలయందుఁ బుణ్య, శ్లోకుఁడు హరి నెప్పుఁడును సూరిజనముచే
నా కథలు పుణ్యకథ లని, యాకర్ణింపుదురు పెద్ద లతిహర్షమునన్. 21

వ. ఇవ్విధంబునఁ బ్రాయోపవిష్టుం డైన పరీక్షిన్నరేంద్రుండు బాదరాయణి నడిగె. అని చెప్పి, సభాసదు లైన మునుల నవలోకించి, సూతుండు పరమ హర్షసమేతుం డై చెప్పె. అట్లు శుకుండు రాజున కిట్ల నియె. 22

1. పద్ధు రధిక బలులు (తం.వా.) పదుగు రధిక బలులు (హ.) 2. గ్రాహబద్ధుఁడైన (తం.)
3. వనాటులకుం (హ.) 4. లోన (హ.) 5. కర్ణేంద్రియముల పెనుఁబండువు (తం.వా.)

అధ్యాయము – ఎ

సీ. రాజేంద్ర ! వినుఁ సుధారాశిలో నొక పర్వతము త్రికూటం బనఁ దనరు చుండు
యోజనాయుత మగు నున్నతత్వంబును నంతియ వెడలుపు నతిశయిల్లుఁ
గాంచనాయస్సార కలధౌత మయము లై మూఁడుశృంగంబులు మొనసియుండుఁ
దటశృంగ బహురత్న ధాతు చిత్రితము లై దిశలు [1]భూనభములుఁ దేజరిల్లు

తే. భూరి భూజ లతా కుంజ పుంజములును
త్రోసి పఱతెంచు నెలయేటి మొత్తములును
[2]మరగి తిరిగెడు దివ్య విమానములును
జఱులఁ గ్రీడించు కిన్నరచయముఁ గలిగి. 23

వ. అది మఱియును మాతులుంగ లవంగ లుంగ చూత కేతకీ భల్లాత [3]కామ్రాతక సరళ పనస బదరీ వకుళ వంజుళ వట కుటజ కుంద కురువక కురంటక కోవిదార ఖర్జూర నారికేళ సిందువార చందన పిచుమంద మందార జంబూ జంబీర మాధవీ మధూక తాల తక్కోల తమాల హింతాల రసాల సాల ప్రియాళ బి ల్వామలక క్రముక కదంబ కరవీర కదళీ కపిత కాంచన కందరాళ శిరీష శింశు పాశోక పలాశ నాగ పున్నాగ చంపక శతపత్ర మరువక మల్లికామతల్లికా ప్రముఖ నిరంతర వసంతసమయ సౌభాగ్యసంప దంకురిత పల్లవిత కోరకిత కుసుమిత ఫలిత లలిత విటప విటపి వీరు న్నివ హాలంకృతంబును. మణివాలుకానేక విమల పులిన తరంగిణీ సంగత విచిత్ర విద్రుమలతా మహోద్యాన శుక పిక నికర నిశిత సమంచిత చంచూపుట నిర్ధళిత శాఖి శాఖాంతర పరిపక్వ ఫల రంధ్ర ప్రవర్షిత రసప్రవాహ బహుళంబును, కనకమయ సలిల కాసార కాంచన కుముద కల్హార కమల పరిమళ మిళిత కబళాహార సంతతాంగీకార భార పరిశ్రాంత కాంతా సమాలింగిత కుమార మత్త మధుకర విట సముదయ సమీపసంచార సముదంచిత శకుంత కలహంస కారండవ జలకుక్కుట చక్రవాక బలాహక కోయష్టిక ముఖర జలవిహంగ విసర వివిధ కోలాహల బధిరీభూత భూ నభోంతరాళంబును, తుహినకరకాంత మరకత కమలరాగ వజ్ర వైడూర్య నీల గోమేధిక పుష్యరాగ మనోహర కనక కలధౌత మణిమయానేక శిఖరతట దరీ విహరమాణ విద్యాధర విబుధ సిద్ధ చారణ గంధర్వ గరుడ కిన్నర కింపురుష మిథున సంతత సరస సల్లాప సంగీతప్రసంగ మంగళాయతనంబును, గంధగజ గవయ గండభేరుండ ఖడ్గ

1. భూనభమునఁ దేజరిల్లు (హ.) 2. మలసి తిరిగెడు (హ.) 3. కామ్లాతక (హ.)

కంఠీరవ శరభ శార్దూల చమర శల్య భల్ల సారంగ సాలావృక వరాహ మహిష
మర్కట మహోరగ మార్జాలాది నిఖిల మృగనాథ సమూహ సమరసన్నాహ
సంరంభ [1]సంచకిత శరణాగత శమనకింకరంబును నై యొప్పు న ప్పర్వత
సమీపంబునందు. 24

క. భిల్లీ [2]భల్ల లులాయక, భల్లుక ఫణి ఖడ్గ గవయ బిలిముఖ చమరీ
యిల్లీ హరి [3]శరభక కిటి, మల్లాద్భుత కాక ఘూకమయ మగు నడవిన్. 25

శా. అన్యాలోకన భీకరంబులు జితాశానేకపానీకముల్
వన్యేభంబులు గొన్ని మత్తతను లై ప్రజ్యా విహారాగతో
దన్యత్వంబున భూరి భూధర [4]దరీ ద్వారంబులం దుండి సౌ
జన్యక్రీడల [5]నీరుగాలివడిఁ గాసారావగాహార్థ మై. 26

ఆ. అంధకార మెల్ల నద్రి గుహాంతర
వీథులందుఁ బగలు వెలిచి డాఁగి
యెఱరు వేచి సంధ్య నినుఁడు వృద్ధత నున్న
వెడలె ననఁగ గుహలు వెడలెఁ గరులు. 27

క. తలఁగవు గొండల కై నను, మలఁగవు సింగములకై న మార్కొను కడిమిం
గలఁగవు పిడుగుల కై నను, నిల బలసంపన్న వృత్తి నేనుఁగుగున్నల్. 28

సీ. పులుల మొత్తంబులు పొదరిండ్లలోఁ దూఱు ఘోరభల్లూకముల్ గుహలు సొచ్చు
భూదారములు నేలబొటియలలో డాఁగు హరిదంతముల కేగు హరిణచయము
మడుఁగులఁ జొరఁబాఱు మహిషసంఘంబులు గండశైలంబులఁ గపులు ప్రాఁకు
వల్మీకములు సొచ్చు వనభుజంగంబులు నీలకంఠంబులు నింగి కెగయు

తే. వెఱచి చమరీమృగంబులు విసరు వాల
చామరంబుల విహరణశ్రమము వాయ
భయద పరిహేల విహరించు భద్రకరుల
గాలి వాఱిన మాత్రాన జాలిఁ బొంది. 29

క. మదగజ దానామోదము, కదలని తమకములఁ ద్రావి కడుపులు నిండన్
బొదలుచుఁ దుమ్మెదకొదమల, కదుపులు జుం జుమ్మటంచు గానము సేసెన్. 30

క. తేఁటి యొకటి యొరు [6]ప్రియకును, మాటికి మాటికిని నాగ మదజల గంధం
బేటి కని తస్నుఁ బొందెడి, బోటికి నందిచ్చు నిండు [7]బోటుఁదనమునన్. 31

1. సంచరిత (చ.డ.ద.) 2. భల్లు లులూయక (హ.) 3. శరభకిటీ., మల్లాద్భుత (హ.) 4. తటీ (బ) 5. నీరుగాలి పడి (తం.) 6. ప్రియునకు (క. చ. త. జ. డ. బ.) 7. బోటితనమున్ (హ.)

క. అంగీకృత రంగ న్మా, తంగీ మదగంధ మగుచుఁ దద్దయు వేడ్కన్
సంగీత విశేషంబుల, భృంగీగణ మొప్పె ప్రమానుపెట్టెడి మాడ్కన్. 32

క. [1]వల్లభలు వాఁటి మున్నడ, [2]వల్లభ మని ముసరి రేని వారణ[3]దానం
బొల్లక మధుకరవల్లభు, లుల్లంబులఁ బొంది రెల్ల యుల్లాసంబుల్. 33

వ. అప్పుడు. 34

మ. కలభంబుల్ చెరలాడుఁ బల్వలము లాఘ్రాణించి మట్టాడుచున్
ఫలభూజంబులు రాయుచున్ జివురుజొంపంబుల్ వడిన్ మేయుచున్
బులులం గారెనుపోతులన్ మృగములన్ బోనీక శిక్షింపుచున్
గొలఁకుల్ సొచ్చి [4]కలంపుచున్ గిరులపై గొబ్బిళ్ళు గోరాడుచున్. 35

క. తొండంబుల మదజలవృత, గండంబులఁ గుంభములను ఘట్టన సేయం
గొండలు దలక్రిందై పడు, బెండుపడున్ దిశలు సూచి బెగడున్ జగముల్. 36

క. ఎక్కడఁ జూచిన లెక్కకు, నెక్కువయై [5]యడవి నడచు నిభయూథములో
నొక్కఁ కరినాథుఁ డెడతేగి, చిక్కి నొక కరేణుకోటి నేవింపంగన్. 37

వ. ఇట్లు వెనుక ముందఱి నడుమ నుభయపార్శ్వంబులఁ దృషార్దితంబులై యరుగుదెంచు నేనుంగుగములం [6]గానక తెఱంగుతప్పి [7]తొలంగుడుపడి, యీశ్వరాయత్తం బైన చిత్తంబు సంవిత్తంబు గాకుండుటంజేసి తానును, దన కరేణు సముదయంబును నొక్కఁ తెరువై పోవుచు, 38

సీ. పల్వలంబుల లేఁతపచ్చిక మచ్చికఁ జెలుల కందిచ్చు నచ్చికము లేక
నివురుజొంపములఁ గ్రొ వ్వెలయు పూఁగొమ్మలఁ బ్రాణవల్లభలకుఁ బాలు వెట్టు
ఘన దాన శీతల కర్ణతాళంబుల దయితల చెమటార్చుఁ దనువు లరసి
మృదువుగాఁగొమ్మల మెల్లన గళములు నివురుచుఁ బ్రేమతో [8]నెఱపు వలపు

తే. పిఱుఁదు చక్కట్ల డగ్గఱి ప్రేమతోడ
డాసి మూర్కొని దివికిఁ దొండంబు సాపు
వెద వివేకించుఁ గ్రీడించు విశ్రమించు
మత్త మాతంగమల్లంబు మహిమతోడ. 39

1. వల్లభుఁవారు మున్నడ (హ.) 2. వల్లభయని (హ.) 3. దానం బొల్లకు (హ.)
4. కలంపుచున్ (హ.) 5. యడవి నడుమ (హ.) 6. గూడికొని (హ.) 7. తొలంగుపడి (హ.)
8. నెరపు గఱపు (హ.)

సీ. తన కుంభముల పూర్ణతకు డిగ్గి యువతుల కుచములు పయ్యెద[1]కొంగులీఁగఁ
దన యానగంభీరతకుఁ జాల కబలల యానంబు లందెల నండగొనఁగఁ
దన కరశ్రీఁ గని తలఁగి బాలల చిఱు దొడలు మేఖలదీప్తిఁ దోడుపిలువఁ
దన దంతరుచి కోడి తరుణుల నగవులు ముఖచంద్ర దీప్తుల ముసుఁగు దిగువఁ

తే. దనదు లావణ్యరూపంబుఁ దలఁచి చూడ
నంజనాభ్రము కపిలాది హరిదిభేంద్ర
దయిత లందఱుఁ దనవెంటఁ దగిలి నడువ
గుంభివిభుఁ డొప్పె నొప్పుల కుప్పఁబోలి. 40

వ. మఱియు నానా గహనవిహరణ మహిమతో మదగజేంద్రంబు మార్గంబుఁ దప్పి, పిపాసా పరాయత్త చిత్తంబున మత్తకరేణువుల మొత్తంబునుం దానును జనిచని,

మ. అటఁ గాంచెఁ గరిణీవిభుండు నవ ఫుల్లాంభోజ కల్హారముఁ
[2]నట దిందిందిర వారముఁ గమఠ మీన గ్రాహ దుర్వారముఁ
వట హింతాళ రసాల సాల సుమనో వల్లీ కుటీ తీరముఁ
చటులోద్భూత మరాళ చక్ర బక సంచారంబుఁ గాసారముఁ. 42

వ. ఇట్లనన్య పురుషసంచారంబును, నిష్కళంకంబును నైన యప్పంకజాకరంబుఁ బొడగని. 43

సీ. తోయజగంధంబు దోఁగిన చల్లని మెల్లని గాడ్పుల మేను లలరఁ
గమల నాళాహార విమల వా ల్కలహంస రవములు నెవుల పండువులు నేయ
ఫుల్ల దిందీవరాంభోరుహామోదంబు ఘ్రాణరంధ్రంబుల గారవింప
నిర్మల కల్లోల నిర్గతాసారంబు వదనగహ్వరముల వాడు దీర్పఁ

తే. ద్రిజగ దభినవ సౌభాగ్య దీప్త మైన
విభవ మీక్షణములకును విందు నేయ
నరిగి పంచేంద్రియ వ్యవహారములను
మఱచి మత్తేభయూథంబు మడుఁగుఁ జొచ్చె. 44

క. తొండంబులఁ బూరింపుచు, గండంబులఁ జల్లుకొనుచు గళగళ రవముల్
మెండుకొన వలుదకడుపులు, నిండఁ వేదండకోటి నీరుం ద్రావెఁ. 45

వ. అప్పుడు. 46

1. కొంగులీవ (హ.) 2. నటదిందీవర (క.ట.త.డ.బ.)

మ. ఇభలోకేంద్రుఁడు హస్తరంధ్రముల నీ రెక్కించి పూరించి చం
డ భమార్గంబున కెత్తి నిక్కి వడి [1]నుడ్డాడించి [2]పింజింప నా
రభటి *న్నీరములోనఁ బెల్లెగసి నక్ర గ్రాహ పాఠీనముల్
నభమం దాడెడు మీన కర్కటములఁ బట్టెఁ సురల్ భ్రమ్నపడఁ. 47

వ. మఱియు, న గ్గజేంద్రం బనర్గళ విహారంబున. 48

సీ. కరిణీ కరోజ్ఝిత కంకణ చ్ఛటఁ దోఁగి నెలయేటి నీలాద్రి చెలువుఁ దెగడు
హస్తినీ హస్తవిన్యస్త పద్మంబుల వేయుగన్నులవాని వెరపు సూపు
కలభ సముత్కీర్ణ కల్హార రజమునఁ గనకాచలేంద్రంబు ఘనతఁ దాల్చుఁ
గుంజరీ పరిచిత కుముద కాండంబుల ఫణిరాజమండన ప్రభ వహించు

ఆ. మదకరేణు ముక్త మౌక్తిక ఋక్తుల
మెఱుఁగు మొగిలుతోడ మేలమాడు
నెదురులేని గరిమ నిభరాజ మల్లంబు
వనజగేహకేళి వ్రాలు నపుడు. 49

వ. మఱియు, నా సరోవరలక్ష్మి మదగజేంద్ర వివిధ విహార వ్యాకులిత సూతస లక్ష్మి
విభవ యై, యనంగవిద్యా నిరూఢ పల్లవప్రబంధ పరికంపిత శరీరాలంకార యగు
కుసుమకోమలియునుం బోలె, వ్యాకీర్ణ చికుర మత్తమధుకర నికరయు, విగతరస
వదనకమలయు, నిజస్థాన చలిత కుచ రథాంగయుగళయు, లంపటిత జఘన పులిన
తలయు నై యుండె. అంత, 50

సీ. భుగభుగాయిత భూరి బుద్బుద చ్ఛటలతోఁ గదలుచు దివికి భంగంబు లెగయ
భువన భయంకర పూత్కార రవమున ఘోర నక్ర గ్రాహకోటి బెగడ
వాలవిక్షేప దుర్వార ఝంఝానిల వశమున ఘుమఘుమావర్త మడరఁ
గల్లోల జాల సంఘట్టనంబులఁ దటీ [4]తరులు మూలములతో ధరణిఁ గూల

తే. సరసిలోనుండి పొడగని సంభ్రమించి
యుదరి కుప్పించి లంఘించి హుంకరించి
భానుఁ గబళించి పట్టు స్వర్భానుపగిది
నొక్క మకరేంద్రుఁ డిభరాజు నొడిసి పట్టె. 51

1. నొడ్డాణించి (క.ట.జ.డ.ద.) 2. పైఁ జిందు (హ.) * 'నీరముతోన పెల్లెగసి' అని యుండుట యుచితము. 3. నభమం దాడగ వాని బట్టి ఖగముల్ నాకౌకసుల్ భ్రమ్నపడఁ (క.జ.డ.బ.)
4. తరు లమూలంబులై (తం. వా.)

క. వడిఁ దప్పించి కరీంద్రుఁడు, నిడుద కరం బెత్తి [1]వ్రేయ నీరాటంబుం
బొడ వడఁగినట్లు జలములఁ బడి కడువడిఁ బట్టెఁ బూర్వ పదయుగళంబున్.52

చ. పదములఁ బట్టినం దలఁకుఁబా టొకయింతయు లేక శూరతన్
మదగజ వల్లభుండు ధృతిమంతుఁడు దంతయుగాంత ఘట్టనన్
జెదరఁగ జిమ్మె న మ్మకరి చిప్పలు పాదులు దప్ప [2]నొప్పఱన్
వదలి జలగ్రహంబు కరివాలము మూలముఁ జీరెఁ [3]గోఱలన్. 53

క. కరిఁ దిగుచు మకరి సరసికిఁ, [4]గరి దరికిని మకరిఁ దిగుచుఁ[5]గరకరి బెరయన్
కరికి మకరి మకరికిఁ గరి, [6]భర మన నిట్లతల కుతల భటు లదరిపడన్. 54

వ. ఇట్లు కరిమకరంబులు రెండును నొండొండ సముద్దండ దండంబు లై తలపడి, నిఖిల లోకాఽలోకన భీకరంబు లై, యన్యోన్య విజయశ్రీ వశీకరంబులై, సంక్షోభిత కమలాకరంబు లై, హరి హరియును, గిరిగిరియునుం దాఁకి, పిఱుతివియక పెనంగుతెఱంగున, నీరాటం బైన [7]పోరాటంబునఁ బట్టుచు వెలికి లోనికిం దిగుచుచుఁ, గొలంకు కలంకం బందఁ, గడువడి నిట్టట్టుపడి, తడఁబడక, బుడబుడానుకారంబు లై, భుగులు భుగుల్లను చప్పుళ్ళతో నురువులు గట్టుచు, జలంబు లుప్పరంబున కెగయం జప్పరింపుచుఁ, దప్పక వదనగహ్వరంబుల నప్పళింపుచు నిశిత నితాంత దురంత దంతకుంతఁబుల నింతింతలు దునియలై, నెప్పళంబునం బునుకచిప్పలు కుదుళ్లు దప్పిర క్తంబులు గ్రమ్మ్మెదేర, హూ మ్మనియొక్కుమ్మడిం జిమ్ముచు, నితరేతర సమాకర్షణంబులం గదలక, పదంబులు మొదలిపట్టు వదలక కుదురై [8]యుండుచుఁ, బరిభ్రమణ వేగంబున జలంబులం దిరుగుచు, మకర కమఠ కర్కటగండకమండూకాది సలిలనిలయంబుల ప్రాణంబులు క్షీణంబులుగా నొక టొకటిం దాఁకు రభసంబున నిక్కలువడ క్రమక్రం ద్రొక్కుచు, మెండు చెడి, బెండువడి, నాఁచు గుల్ల చిప్ప తండంబులం బరస్పర తాడనంబులకు నడ్డంబుగా నొడ్డుచు, నోల మాసగొనక, గెలుపుఁదలంపులు బెట్టిదంబు లై రెట్టింప, నహోరాత్రంబులుం బోలెఁ గ్రమక్రమ విజృంభమాణంబు లై, బహుకాల కలహ విహారంబు లై, నిర్గత నిద్రాహారంబు లై, యవక్ర పరాక్రమ ఘోరంబు లై, పోరుచున్న సమయంబున. 55

క. జవమును జలమును బలమును, వివిధములుగఁ బోరు కరటి వీరతకు భువిన్
దివి మకర మీన కర్కట, నివహము లొక్కటన మిత్రనిలయముఁ బొందెన్.

1. వైవ (హ.) 2. నుప్పరన్ (హ.) 3. గోరులన్ (హ.) 4. కరి ధరణికి మకరి (క.బ.)
5. కరి కరి బెరయన్ (హ.) 6. భరమనుచును నతల కుతల భటులరుదుపడన్ (తం. వా.)
7. పోరాటం బెట్టుచు (హ.) 8. వర్తించుచు (తం.వా.)

శా. ఆటోపమ్మునఁ జిమ్మ తొ మ్మగల వజ్రాభీల దంతమ్ములన్
దాఁటించున్ మెడఁ జుట్టిపట్టి హరి దోర్దండాభ ఖండాహతిన్
నీటన్ మాటికి మాటికిం దిగువఁగా నీరాటము న్నీటి పో
రాటం దోటమిపాటుఁ జూపుట[1] కరణ్యాటంబు వాచాట మై. 57

వ. అప్పుడు. 58

ఆ. మకరితోడఁ బోరు మాతంగవిభుని నొ
క్కరుని డించిపోవఁ గాఱ్ఱరాక
కోరి చూచుచుండెఁ గుంజరీయూథంబు
మగలు తగులుగారె మగువలకును. 59

వ. అంత. 60

ఆ. జీవనంబు దనకు జీవనం బై యుంట
నలవు చలము నంత కంత కెక్కి
మకర మొప్పె డస్సె మత్తేభమల్లంబు
బహుళపక్ష శీతభాను పగిది. 61

మ. ఉఱుకుం గుంభయుగంబుపై హరిక్రియన్ హుమ్మ్మంచు పాదంబులం
దిఱుకుం గంభము వెన్నుదన్న నెగయున్ హేలాగతిన్ వాలమున్
జఱచు న్నుగ్గుగఁ దాఁకు ముంచు మునుఁగున్ శల్యంబులున్ దంతముల్
విఱుగన్ వ్రేయుచుఁ బొంచి పొంచి కదియున్ వేదండ యూథోత్తమున్. 62

మ. పొడ గానంబడకుండ డాఁగు వెలికిం బోవంగఁ దా నడ్డ మై
పొడచూపుం జరణంబులం బెనఁగొనుం బోరాక రారాక బె
గ్గడిలం గూలఁగఁ [2]దాఁచు లేచుతఱి నుద్ఘాటించు లంఘించు బ
ల్విడి జీరున్ దలఁగున్ మలంగు నొడియున్ వేధించుఁ గ్రోధించుచున్. 63

వ. ఇట్లు విస్మిత నక్రచక్రం బై, నిర్వక్ర విక్రమంబున, నల్పహృదయ జ్ఞానదీపంబు
నతిక్రమించు మహా మాయాంధకారంబునుం బోలె, నంతకంతకు నుత్సాహ
కలహ సన్నాహ బహువిధ జలావగాహం బై న గ్రాహంబు మహాసాహసంబున.

శా. పాదద్వంద్వము నేల మోపి పవనున్ బంధించి పంచేంద్రియో
న్మాదంబుం బరిమార్చి బుద్ధిలతకున్ [3]మాఱాకు హత్తించి [4]ని
ష్ఖేద బ్రహ్మపదావలంబన గతిం గ్రీడించు యోగీంద్రు మ
ర్యాద న్నక్రము విక్రమించెఁ గరి పాదాక్రాంత నిర్వక్రమై. 65

1. జూపక్ యరణ్యాటంబు? 2. దాఁటు(హ.) 3. మాఱాకులొత్తించి(ట.త.జ.డ.) 4. నిఃఖేద(హ.)

ఆ. వనగజంబు నెగుచు వనచారి బొడగని
వనగజంబె కాన వజ్రిగజము
వెల్లనై సురేంద్రు వేచి సుధాంధులఁ
బట్టు పట్టనీక బయలు వ్రాఁకె. 66

ఉ. ఊహ కిలంగి జీవనపు టోలమునం బడి పోరుచుఁ మహా
మోహలతా నిబద్ధపదముఁ విడిపించుకొనంగలేక సం
దేహమునఁ బొందు దేహిక్రియ దీనదశఁ గజ ముండె భీషణ
గ్రాహ దురంతదంత పరిఘట్టిత పాద ఖురాగ్ర శల్య మై. 67

వ. ఇ ట్లవ్విధంబున. 68

క. అలయక సొలయక వేసట, నొలయక కరి మకరితోడ నుద్దండత రా
త్రులు సంధ్యలు దివసంబులు, సలిపెఁ బో రొక్క [1]వేయి సంవత్సరముల్. 69

మ. పృథుశక్తిఁ గజ మా జలగ్రహముతోఁ బెక్కేండ్లు పోరాడి సం
శిథిలం బై తనలావు వైరిబలముం జింతించి మిథ్యా మనో
రథ మింకేటికి దీని గెల్వ సరి పోరం జాలరా దంచు స
వ్యథ మై యి ట్లనుఁ బూర్వపుణ్య ఫల దివ్యజ్ఞాన [2]సంపత్తితోఁ. 70

అధ్యాయము — ౪

శా. ఏ రూపంబున దీని గెల్తు, నిటమీఁ దే వేల్పుఁ జింతింతు, నె
వ్వారిం జీరుదు, నెవ్వ రడ్డ మిఁక, ని వ్వారిప్రచారోత్తముఁ
వారింపం దగువార లెవ్వ, రఖిల వ్యాపారపారాయణుల్
లేరే, మ్రొక్కెద దిక్కుమాలిన మొ ఱాలింపం బ్రపుణ్యాత్మకుల్. 71

శా. నానానేకప యూథముల్ వనములోనం బెద్దకాలంబు స
న్మానింపఁ దశలక్షకోటి కరిణీనాథుండ నై యుండి మ
ద్దానాంభఃపరి[3]పుష్ట చందన లతాంత చ్ఛాయలం దుండలే
కీ నీరాశ నిటేల వచ్చితి, భయం బెట్లోకదే, యీశ్వరా! 72

ఉ. ఎవ్వనిచే జనించు జగ మెవ్వనిలోపల నుండు లీన మై
యెవ్వనియందు డిందుఁ బరమేశ్వరుఁ డెవ్వఁడు మూలకారణం
బెవ్వఁ డనాది మధ్య లయుఁ డెవ్వఁడు సర్వముఁ దాన యైన వాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేఁడెదఁ. 73

1. వేయు (హ.) 2. సంపూర్తితో (క.చ.ట.త.జ.డ.) 3. పూర్ణ (హ.)

క. ఒకపరి జగములు వెలినిడి, యొకపరి లోపలికిఁ గొనుచు నుభయముఁ [1]దానై
సకలార్థ సాక్షి యగు న, య్యకలంకుని నాత్మమూలు నర్థిఁ దలంతుఁ. 74

క. లోకంబులు లోకేశులు, లోకస్థులుఁ దెగినతుది నలోకం బగు పెం
జీఁకటి కవ్వల నెవ్వఁడు, నేకాకృతి వెలుఁగు నతని నే నేవింతుఁ.

క. నర్తకునిభంగిఁ బెక్కగు, మూర్తులతో నెవ్వఁ డాడు మునులుఁ దివిజుల్
కీర్తింప నేర రెవ్వని, వర్తన మొరు లెఱుఁగ రట్టి వాని నుతింతుఁ. 76

ఆ. ముక్తసంగు లైన మునులు దివ్యదృశులు
సర్వభూత హితులు సాధుచిత్తు
లసదృశ వ్రతాఢ్యు లై కొల్తు రెవ్వని
దివ్యపదము, వాఁడు దిక్కు నాకు. 77

సీ. భవము దోషంబు రూపంబు కర్మంబు నాహ్వాయమును గుణము లెవ్వనికి లేక
జగములఁ గలిగించు సమయించు కొఱకునై నిజమాయ నెవ్వఁడిన్నియును దాల్చు
[2]నా పరేశునకు ననంతశక్తికి బ్రహ్మ [3]కిద్ధరూపికి రూపహీనునకును
జిత్రచారునకు సాక్షికి [4]నాత్మరుచికినిఁ బరమాత్మునకుఁ బరబ్రహ్మమునకు

ఆ. మాటల నెఱుకల మనములఁ జేరంగఁ
[5]గాని శుచికి సత్త్వగమ్యుఁ డగుచు
నిపుణుఁ డై నవాని నిష్కర్మతకు మెచ్చు
వాని కే నొనర్తు వందనములు. 78

సీ. శాంతున కపవర్గ సౌఖ్య సంవేదికి, నిర్వాణ భర్తకు నిర్విశేషు
నకు, ఘోరునకు గూఢునకు గుణధర్మికి సౌమ్యున కధికవిజ్ఞానమయున
కఖిలేంద్రియద్రష్ట కధ్యక్షునకు బహు క్షేత్రజ్ఞునకు దయాసింధుమతికి
మూలప్రకృతి కాత్మ [6]మూలునకు జితేంద్రియ జ్ఞాపకునకు దుఃఖాంతకృతికి

ఆ. నెఱి నసత్య మనెడి నీడతో వెలుఁగుచు
నుండు నెక్కటికి మహోత్తమునకు
నిఖిల కారణునకు, నిష్కారణునకు న
మస్కరింతు నన్ను మనుచు కొఱకు. 79

క. యోగాగ్ని దగ్ధకర్మలు, యోగీశ్వరు లే మహాత్మ నొం డెఱుఁగక స
ద్యోగ విభాసిత మనముల, బాగుగ నీక్షింతు రట్టి పరము భజింతుఁ. 80

1. గనుచుఁ (క.) 3.ఆపరమేశు కనంత శక్తికి (క.) 3. వేదరూపికి రూపవిరహితునకు (ట.) 4. ఆత్మవిభునకు (క.ట.) 5. రాని శుచికి సత్త్వరమ్యుడగు (ట.) 6. మూలమున కఖిలేంద్రియ (తం.వా.)

సీ. సర్వాగమామ్నాయ జలధికి నపవర్గ మయునికి నుత్తమ మందిరునకు
సకల గుణాకరణీ చ్ఛన్న బోధాగ్నికిఁ దనయంత రాజిల్లు ధన్యమతికి
గుణలయోద్దీపిత గురుమానసునకు సంవర్తిత కర్మనిర్వర్తితునకు
దిశలేని నాబోఁటి పశువుల పాపంబు లణఁచువానికి సమస్తాంతరాత్మఁ

ఆ. డై వెలుంగువాని, కచ్ఛిన్ననకు, భగ
వంతునకుఁ [1]దనుజ సువసు దేశ
దారసక్తులైనవారి కందఁగరాని
వాని కాచరింతు వందనములు. 81

వ. మఱియు. 82

సీ. *వర ధర్మ కామార్థ వర్జితకాము లై విబుధు లెవ్వాని సేవించి యిష్ట
గతిఁ బొందుదురు చేరి కాంక్షించువారి కవ్యయ దేహ మిచ్చు నెవ్వాఁడు కరుణ
ముక్తాత్మ లెవ్వని మునుకొని చింతింతు రానంద వార్ధి మగ్నాంతరంగు
లేకాంతు లెవ్వని నేమియుఁ గోరక భద్రచరిత్రంబుఁ బాడుచుందు

ఆ. రా మహేశు నాద్యు నవ్యక్తు నధ్యాత్మ
యోగగమ్యుఁ బూర్ణు నున్నతాత్మ
బ్రహ్మ మైన వానిఁ [2]బరుని నతీంద్రియు
నీశ [3]స్థూలు సూక్ష్మ నే భజింతు. 83

వ. అని మఱియు ని ట్లని వితర్కించె. 84

సీ. పావకుం డర్చుల భానుండు దీప్తుల నె బ్భంగి నిగిడింతు రె ట్లడంతు
రా క్రియ నాత్మకరావళిచేత బ్రహ్మాదుల వేల్పుల నఖిలజంతు
గణముల జగముల ఘన నామ రూప భేదములతో మెఱయించి తగ నడంచు
నెవ్వఁడు మనము బుద్ధీంద్రియములుఁ దాన యై గుణ [4]సంప్రవాహంబుఁ బఱపు

తే. స్త్రీ నపుంసక పురుష మూర్తియును గాక
తిర్య గమర నరాది మూర్తియును గాక
కర్మ గుణ భేద స దస త్ప్రకాశి గాక
వెనుక నన్నియుఁ దా నగు విభుఁ దలంతు. 85

క. కలఁ డందురు దీనులయెడఁ, గలఁ డందురు పరమయోగి గణములపాలం,
గలఁ డందు రన్ని దిశలను, గలఁడు గలం డనెడువాఁడు గలఁడో లేఁడో. 86

1. దనూజపతినివేళ (ట.డ.); *"యంధర్మ కామార్థ విముక్తి కామా భజంత ఇష్టాంగతి మాప్నువంతి." (3-19). 2. బరము (తం.) 3. దూరు (వా.); అతీంద్రియం సూక్ష్మ మివాతి దూర మనంత మీద్యం పరిపూర్ణమీడే." (3-21). 4. సంప్రవాహంపు బరపు (హ.)

సీ. కలుగఁడే నాపాలి కలిమి [1]సందేహింపఁ గలిమిలేములు లేక గలుగువాఁడు
నా కడ్డపడ రాఁడె నలి నసాధువులచేఁ బడిన సాధుల కడ్డపడెడు వాఁడు
చూడఁడే నా పాటు చూపులఁ జూడక చూచువారలఁ గృపఁ జూచువాఁడు
లీలతో నా మొ ఱాలింపఁడే మొఱఁగుల మొఱ లెఱుంగుచుఁదన్ను మొఱఁగువాఁడు

తే. నఖిల రూపులుఁ దనరూప మైనవాఁడు
[2]నాది మధ్యాంతములు లేక యడరువాఁడు
భక్తజనముల దీనుల పాలివాఁడు
వినఁడె చూడఁడె తలపఁడె వేగ రాఁడె. 87

క. విశ్వకరు విశ్వదూరుని, విశ్వాత్మకు విశ్వవేద్యు విభ్వు నవిశ్వున్
శాశ్వతు నజు బ్రహ్మప్రభు, నీశ్వరునిం [3]బరమపురుషు నే భజియింతున్. 88

వ. అని పలికి, తన మనంబున నగ్గజేంద్రుం డీశ్వర సన్నిధానంబుఁ గల్పించు
కొని యిట్లనియె. 89

శా. లా వొక్కింతయు లేదు, ధైర్యము విలోలం బయ్యెఁ, బ్రాణంబులున్
తావుల్ దప్పెను, మూర్ఛ వచ్చెఁ, దనువున్ డస్సెన్, శ్రమం బయ్యెడిన్
నీవే తప్ప నితఃపరం బెఱుఁగ, మన్నింపందగున్ దీనునిన్,
రావే యీశ్వర! కావవే వరద! సంరక్షింపు భద్రాత్మకా! 90

క. విను దఁట జీవుల మాటలు, జను దఁట చనరానిచోట్ల శరణార్థుల కో
యను దఁట పిలిచిన సర్వముఁ, గను దఁట సందేహ మయ్యెఁ గరుణావార్ధీ! 91

ఉ. ఓ [4]కమలాప్త! యో వరద! యో ప్రతిపక్ష విపక్షదూర! కు
య్యో! కవి యోగి వంద్య! సుగుణోత్తమ! యో శరణాగతామరా
నోకహ! యో మునీశ్వర మనోహర! యో విపులప్రభావ! రా
వే, కరుణింపవే, తలఁపవే, శరణార్థిని నన్నుఁ గావవే. 92

వ. అని పలికి, మఱియు నరక్షిత రక్షకుండైన యీశ్వరుం డాపన్నుం డైన నన్నుం
గాచుఁ గాక యని, నింగి నిక్కి చూచుచు, నిట్టూర్పులు నిగిడింపుచు, బయ
లాలకింపుచు, నగ్గజేంద్రుండు మొఱసేయుచున్న సమయంబున. 93

1. సందేహించి (హ.) 2. ప్రథమ మధ్యాంతముల గానబడెడు వాడు (క.)...గానబడని వాడు (ట.) 3. బరమపురుని నే ప్రణుతింతున్ (ట.) 4. కమాలాత్మ (కొన్ని ప్రతులు)

ఆ. విశ్వమయత లేమి వినియు నూరక యుండి
రంబుజాసనాదు [1]లడ్డవడక
విశ్వమయుఁడు విభుఁడు విష్ణుండు జిష్ణుఁడు
భక్తియుతున కడ్డపడఁ[2] దలంచి. 94

మ. అల వైకుంఠపురంబులో నగరిలో నా మూలసౌధంబు దా
పల మందార వనాంతరామృతసరఃప్రాంతేందుకాంతోపలో
త్పల పర్యంక రమావినోది యగు నాపన్నప్రసన్నుండు వి
హ్వలనాగేంద్రము "పాహి పాహి" యనఁ గు య్యాలించి సంరంభి యై. 95

మ. సిరికిం జెప్పఁడు శంఖ చక్ర యుగముం జేదోయి సంధింపఁ డే
పరివారంబును జీరఁ డభ్రగపతిం బన్నింపఁ డాకర్ణికాం
తర ధమ్మిల్లముఁ జక్కఁ నొత్తఁడు వివాద [3]ప్రోద్ధత శ్రీ కుచో
పరి చేలాంచల మైన వీడఁడు గజ ప్రాణావనోత్సాహి యై. 96

వ. ఇట్లు భక్తజనపాలన పరాయణుండును, నిఖిల జంతు హృదయారవింద సదన సంస్థితుండును నగు నారాయణుండు, కరికులేంద్ర విజ్ఞాపిత నానావిధ దీనాలాపంబు లాకర్ణించి, లక్ష్మీకాంతా వినోదంబులం దనివి సాలించి, సంభ్రమించి, దిశలు నిరీక్షించి, గజేంద్ర రక్షాపరత్వంబు నంగీకరించి, నిజ పరికరంబును మరల నవధరించి, గగనంబున కుద్గమించి, వేంచేయు నప్పుడు. 97

మ. తనవెంటఁ సిరి, లచ్చివెంట నవరోధ వ్రాతముఁ, దాని వె
నకను బక్షీంద్రుఁడు, వాని పొంతను ధనుఃకౌమోదకీ శంఖ చ
క్ర నికాయంబును, నారదుండు, ధ్వజినీకాంతుండుఁ [4]దా వచ్చి రొ
య్యన వైకుంఠపురంబునం గలుగువా రాబాల గోపాలముఁ. 98

వ. తదనంతరంబ ముఖారవింద మకరంద బిందుసందోహ పరిష్యందమానానంద దిందిందిర యగు న య్యిందిరాదేవి, గోవింద కరారవింద సమాకృష్యమాణ సంవాద చేలాంచల యై పోవుచు. 99

మ. తన వేంచేయు పదంబుఁ బేర్కొనఁ డనాథ స్త్రీ జనాలాపముల్
వినెనో, ప్రుచ్చులు ప్రుచ్చిలించిరొ [5]ఖలుల్ వేదప్రపంచంబులఁ
దనుజానీకము దేవతానగరిపై దండెత్తెనో, భక్తులం
గని చక్రాయుధుఁ డేఁడి చూపుఁ డని ధిక్కారించిరో దుర్జనుల్. 100

1. లడ్డపడఁగ (హ.) 2. కడ్డఁబడదలంచి (హ.) కడ్డపడఁదలంచె (తం. వా.) 3. ప్రోత్థిత (తం. పా.) 4. రా వచ్చిరొయ్యన (తం. వా.) 5. ఖరుల్ (హ.)

వ. అని విత్కరింపుచు, 101

శా. తాటంకాచలనంబుతో, భుజ నట ద్ధమ్మిల్ల బంధంబుతో,
శాటీ ముక్త కుచంబుతో, నదృఢ చంచత్కాంతితో, శీర్ణ లా
లాటాలేపముతో, మనోహర కరాలగ్నోత్తరీయంబుతో,
గోటీందు ప్రభతో, నురోజ భర సంకోచద్వలగ్నంబుతోఁ. 102

క. అడిగెద నని కడువడిఁ జను, నడిగిన దను మగుడ నుడుగఁ డని నడ యుడుగుఁ
వెడ వెడ సిడిముడి తడఁబడ, నడుగిడు [1]నడుగిడదు జడిమ నడుగిడు నెడలఁ. 103

సీ. నిటలాలకము లంటి నివుర జుం జు మ్మని ముఖసరోజము నిండ ముసరుఁ దేంట్లు
నళులఁ జోపఁగఁ జిల్క లల్ల నల్లనఁ జేరి యోష్ఠబింబ ద్యుతు లొడియ నుఱుకు
శుకములఁ దోలఁ జఱుర్మినములకు మందాకినీ పాఠీనలోక మెగుచు[2]
మీనపంక్తులు దాఁట మెయిదీఁగెతో రాయ శంపాలతలు మింట సరణి గట్టు

ఆ. శంపలను జయింపఁ జక్రవాకంబులు
కుచయుగంబుఁ దాఁకి క్రొవ్వు చూపు
మెలఁత మొగులు పిఱిఁది మెఱుఁగుఁ దీగెయుఁబోలె
జలదవర్ణ వెనుక జరుగు నపుడు. 104

మ. వినువీథిం జనుదేరఁ గాంచి రమరుల్ విష్ణు సురారాతి జీ
వనసంపత్తి నిరాకరిష్ణుఁ గరుణావర్ధిష్ణు యోగీంద్ర హృ
ద్వన వర్తిష్ణు సహిష్ణు భక్తజన బృంద ప్రాభవాలంకరి
ష్ణు నవోద్యోల్లస దిందిరా పరిచరిష్ణు జిష్ణు రోచిష్ణునిఁ. 105

వ. ఇట్లు పొడగని. 106

మ. చనుదెంచెఁ ఘనుఁ డల్ల వాఁడె హరి పజ్జం గంటిరే లక్ష్మీ శం
ఖనినాదం బదె చక్ర మల్లదె భుజంగధ్వంసియుఁ వాఁడె క్ర
న్ననఁ నేతెంచె నటంచు వేల్పులు నమో నారాయణా యేతి ని
స్వను లై క్రమొక్కిరి మింట హస్తిదురవస్థావక్రికిం జక్రికిఁ. 107

వ. అ య్యవసరంబునఁ గుంజరేంద్రపాలన పారవశ్యంబున దేవతానమస్కారంబు లంగీకరింపక, మనస్సమాన సంచారుం డై, పోయి పోయి, కొంత దూరంబున శింశుమార చక్రంబునుంబోలె గురు మకర కుశీర మీన మిథునం బై, కిన్న రేంద్రుని భాండాగారంబునుంబోలె స్వచ్ఛ వర కచ్ఛపం బై, భాగ్యవంతుని

1. నుడుగిడను (హ) 2. మెసఁగు (హ.)

భాగధేయంబునుం బోలె సరాగ జీవనం బై, వైకుంఠపురంబునుంబోలె శంఖ
చక్ర కమలాలంకృతం బై, సంసారచక్రంబునుంబోలె ద్వంద్వ సంకుల పంక
సంకీర్ణం బై యొప్పు న ప్పంకజాకరంబుఁ బొడగని. 108

మ. కరుణాసింధుఁడు శౌరి వారిచరమున్ ఖండింపఁగాఁ బంపె స
త్వరితాకంపిత [1]భూమిచక్రము మహోద్య ద్విస్ఫులింగ చ్ఛటా
పరిభూతాంబర భక్రమున్ బహువిధ బ్రహ్మాండభాండ చ్ఛటాం
తర నిర్వక్రముఁ బాలితాఖిల సుధాంధశ్చక్రముం జక్రమున్. 109

వ. ఇట్లు పంచిన. 110

శా. అంభోజాకర మధ్య నూతన నళిన్యాలింగన క్రీడనా
రంభుం డైన వెలుంగుఁజేని చెలువారన్ వచ్చి నీటన్ గుభుల్
గుంభ ధ్వానముతోఁ గొలంకును గలంకం బొందఁగాఁ జొచ్చి దు
ష్టాంభోవర్తి వసించు చక్రటికి డాయంబోయి హృద్వేగమై. 111

శా. భీమం బై తలఁ ద్రుంచి ప్రాణములఁ బాపెం జక్ర మాకుక్రియన్
హేమక్ష్మాధర దేహముం జకిత వన్యేభేంద్ర సందోహమున్
గామ క్రోధన గేహమున్ గరటి రక్తస్రావ గాహంబు ని
స్నేమోత్సాహము వీతదాహము జయశ్రీమోహమున్ గ్రాహమున్. 112

వ. ఇట్లు నిమిషస్పర్శంబున సుదర్శనంబు మకరి తల ద్రుంచు నవసరంబున. 113

క. మకర మొకటి రవిఁ జొచ్చెను, మకరము మఱియొకటి ధనదు మాటున డాఁగెన్
మకరాలయమునఁ దిరిగెడు, మకరంబులు కూర్మరాజు మఱువున కరిగెన్. 114

మ. తమముం బాసిన రోహిణీవిభు క్రియన్ దర్పించి, సంసార దుఃఖము వీడొక్కన్న విరక్తచిత్తుని గతిన్ గ్రాహంబు పట్టూడ్చి పా
దము లల్లార్చి, కరేణుకావిభుఁడు సౌందర్యంబుతో నొప్పె సం
భ్రమ దాశా కరిణీ కరోజ్ఝిత సుధాంభస్సాన్నిన విశ్రాంతుఁ డై. 115

శా. పూరించెన్ హరి పాంచజన్యముఁ, గృపాంభోరాశి సౌజన్యమున్
భూరిధ్వాన చలాచలీకృత మహాభూత ప్రపై తన్యమున్
సారోదార సితప్రభా చకిత పర్జన్యాది రాజన్యమున్
దూరీభూత విపన్న దైన్యమును, నిర్ధూత ద్విష త్సైన్యమున్. 116

1. భూరిచక్రము (హ.)

అధ్యాయము — ఴ

మ. మొఱసె న్నిర్జరదుందుభుల్, జలరుహామోదంబు లై వాయువుల్
దిరిగెన్, బువ్వుల వానజల్లు గురిసెన్, దేవాంగనా లాస్యముల్
పరఁగెన్, దిక్కులయందు జీవ జయ [1]ఖేల ధ్వానముల్ నిండె, సా
గర ముప్పొంగెఁ దరంగచుంబిత నభోగంగా ముఖాంభోజ మై. 117

క. నిడుద యగు కేల గజమును, మడువున వెడలంగఁ దిగిచి మదజల రేఖల్
దుడుచుచు మెల్లన పుణుకుచు, నుడిపెన్ విష్ణుండు దుఃఖ ముర్వీనాథా! 118

క. [2]శ్రీహరి కర సంస్పర్శను, దేహము దాహంబు మాని ధృతిఁ గరిణీ సం
దోహమును దాను గజపతి, మోహన ఘీంకారశబ్దములతో నొప్పెన్. 119

క. కరమున మెల్లన [3]నివురుచుఁ, గర మనురాగమున మెఱసి కలయంబడుచున్
గరి హారికతమున బ్రతుకుచుఁ, గరపీడన మాచరించెఁ గరిణుల మరలన్. 120

సీ. జననాథ! దేవలశాప విముక్తుఁడై పటుతర గ్రాహరూపంబు మాని
ఘనుఁడు హూహూనామ గంధర్వుఁ డప్పుడు తన తొంటి నిర్మలతనువుఁ దాల్చి
హరికి నవ్యయునకు నతిభక్తితో మ్రొక్కి తవిలి కీర్తించి గీతములు వాడి
యా దేవు కృప వొంది యందంద మఱియును వినతశిరస్కుఁడై వేడ్కతోడ

ఆ. దళితపాపుఁ డగుచుఁ దనలోకమున కేగె
నపుడు శౌరి కేల [4]నంటఁ దడవ
హస్తిలోకనాథుఁ డజ్ఞానరహితుఁ డై
విష్ణురూపుఁ డగుచు వెలుఁగుచుండె. 121

మ. అవనీనాథ! గజేంద్రుఁ డా మకరితో నాలంబు గావించె, మున్
ద్రవిణాధీశుఁ డతండు పుణ్యతముఁ డీంద్రద్యుమ్న నాముండు, వై
ష్ణవముఖ్యుండు, గృహీత మౌననియతిన్ సర్వాత్మ నారాయణున్
సవిశేషంబుగఁ బూజ చేసెను మహాశై లాగ్ర భాగంబునన్. 122

మ. ఒకనాఁడా నృపుఁ డచ్యుతున్ మనములో నూహింపుచున్ మౌని యై
యకలంకస్థితి నున్నచోఁ గలశజుం డ చ్చోటికిన్ వచ్చి లే
వక పూజింపక యున్న [5]రాజుఁ గని నవ్యక్రోధుఁ డై మూఢ! లు
బ్ధ! కరీంద్రోత్తమ యోనిఁ బుట్టుమని శాపం బిచ్చె భూవల్లభా! 123

1. శబ్దధ్వానముల్ (తం. వా.) 2. శ్రీహరి సంస్పర్శనమున (హ.) 3. పుణుకుచు (క.ట.)
4. నంటనడవ (హ.) నంటితడవ (త.) నంటినడవ (వా.) అంటఁదడవ-అంటినంతనే-అని యర్థము.
5. మౌనిఁగని (హ. తం. వా.)

క. మునిపతి నవమానించిన, ఘనుఁ డింద్రద్యుమ్నవిభుఁడు [1]గొంజరయోనిం
జననం బందెను విప్రులఁ, గని యవమానింపఁ దగదు ఘనపుణ్యులకుఁ. 124

క. కరినాథుఁ డయ్యె నాతఁడు, కరు లైరి †భటాదు లెల్ల గజ మై [2]యుండిఁ
హరి చరణసేవ కతమునఁ, గరివరునకు నధికముక్తి గలిగె నరేంద్రా ! 125

ఆ. కర్మతంత్రుఁ డగుచుఁ గమలాక్షుఁ గొల్చుచు
నుభయనియతవృత్తి నుండెనేనిఁ
జెడును గర్మమెల్ల శిథిల మై మెల్లనఁ
బ్రబల మైన విష్ణుభక్తి చెడదు. 126

క. చెడుఁగరులు హరులు ధనములుఁ, జెడుదురు నిజసతులు సుతులుఁజెడు
చెనఁటులకుఁ
జెడక మను నెఱసుగుణులకుఁ, జెడని పదార్థములు విష్ణుసేవా నిరతుల్. 127

వ. అప్పుడు జగజ్జనకుం డగు న ప్పరమేశ్వరుండు దరహసిత ముఖకమల యగు
న క్కమల కిట్లనియె. 128

క. బాలా ! నా వెనువెంటను, హేలఁ వినువిథినుండి యేతెంచుచు నీ
చేలాంచలంబుఁ బట్టుట, కాలో నేమంటి నన్ను నంభోజముఖీ ! 129

క. ఎఱుఁగుదు తెఱవా ! యెప్పుడు, మఱవను సకలంబు నన్ను మఱచినయెడలఁ
మఱతునని యెఱిఁగి మొఱఁగక, మఱవక మొఱయిడిరయేని మఱి యన్యములఁ.

వ. అని పలికిన, నరవింద మందిర యగు న య్యిందిరాదేవి మందస్మిత చంద్రికా
వదనారవింద యగుచు ముకుందున కిట్లనియె. 131

క. దేవా ! దేవర యడుగులు, భావంబున నిలిపి కొలుచు పని నాపని గా
కో వల్లభ ! యేమనియెద, నీవెంటనె వచ్చుచుంటి నిఖిలాధిపతీ ! 132

క. దీనుల కుయ్యాలింపను, దీనుల రక్షింప మేలు దీవనఁ బొందఁ
దీనావన ! నీ కొప్పును, దీనపరాధీన ! దేవదేవ ! మహేశా ! 133

వ. అని మఱియును, సముచిత సంభాషణంబుల నంకించుచున్న పరమ వైష్ణవీరత్నం
బును సాదర సరస సల్లాప మందహాస పూర్వకంబుగా నాలింగనంబు గావించి,
సపరివారుం డై, గంధర్వ సిద్ధ విబుధగణ జేగీయమానుం డై, గరుడారూఢుం
డగుచు, నిజసదనంబునకుం జనియె. అని చెప్పి శుకయోగీంద్రుం డిట్లనియె.

1. గుంజరయోనిం (హ.) 2. గజమైయుండెఁ (హ.)
† 'భటాదులెల్ల కరులైరి' యనుట అమూలకము. శాపము రాజులకేకాని - భటాదులకు లేదు.

సీ. నరనాథ ! నీకును నాచేత వివరింపఁ బడిన యీ కృష్ణానుభావ మైన
గజరాజ మోక్షణ కథ వినువారికి [1]యశము లిచ్చును గల్మషాపహంబు
దుస్స్వప్న నాశంబు దుఃఖసంహారంబుఁ బ్రొద్దుల మేల్కాంచి పూతవృత్తి
నిత్యంబుఁ బఠియించు నిర్మలాత్మకు లైన విప్రులకును బహువిభవ మమరు

తే. సంపదలు గల్గుఁ బీడలు శాంతిఁ బొందు
సుఖము సిద్ధించు వర్ధిల్లు శోభనములు
మోక్ష మఱచేతి దై యుండు ముదము చేరు
ననుచు విష్ణుండు ప్రీతుఁ డై యానతిచ్చె. 135

వ. అని మఱియు, నప్పరమేశ్వరుం డిట్లని యానతిచ్చె. ఎవ్వరేనియు నపరరాత్రంబున మేల్కాంచి, సమాహిత మనస్కు లై, శ్వేతద్వీపంబును, నాకుం బ్రియం బైన సుధాసాగరంబును, హేమనగంబును, ని గ్గిరికందర కాననంబులను, వేత్ర కీచక వేణులతా గుల్మ సురపాదపంబులను, ఏనును బ్రహ్మయు ఫాలలోచనుండును నివసించి యుండు న క్కొండశిఖరంబులను, కౌమోదకీ కౌస్తుభ సుదర్శన పాంచజన్యంబులను, శ్రీదేవిని, శేష గరుడ వాసుకి ప్రహ్లాద నారదాది ఋషు లను, మత్స్య కూర్మ వరహాద్యవతారంబులను, దదవతారకృత కార్యంబు లను, సూర్య సోమ పావకులనుఁ, బ్రణవంబును, ధర్మ తప స్సత్యంబులను, వేదం బును, వేదాంగంబులను, శాస్త్రంబులను, గో భూసుర సాధు పతివ్రతాజనంబు లను, జంద్రకాశ్యపజాయా సముదయంబును, గౌరీ గంగా సరస్వతీ కాళిందీ సునందా ప్రముఖ పుణ్యతరంగిణీ నిచయంబును, నమరులను, నమరతరువులను, నైరావతంబును, నమృతంబును, ధ్రువుని, బ్రహ్మర్షి నివహంబులను, బుణ్యశ్లోకు లైన మానవులను, సమాహిత చిత్తు లై తలంచువారలకుఁ బ్రాణావసానకాలం బున మదీయం బగు విమలగతి నిత్తు. అని హృషీకేశుండు నిర్దేశించి, శంఖంబు పూరించి, విహగపరివృఢ వాహనుం డై వేంచేసె. విబుధానీకంబు సంతోషించె. అని చెప్పి శుకుండు రాజున కిట్లనియె. 136

అధ్యాయము - ౪

క. గజరాజ మోక్షంబును, నిజముగఁ బఠియించునట్టి నియతాత్మలకున్
గజరాజవరదుఁ డిచ్చును, గజతురగ స్యందనములుఁ గైవల్యంబున్. 137

క. తామసు తమ్ముఁడు రైవత, నామకుఁ డై వెలసె మనువు నలువుర మీఁదన్
భూమికిఁ బ్రతివిం ధ్యార్జున, నామాదులు నృపులు మనువు నందనులు నృపా !

1. యశముఁ జెచ్చును (హ.)

సీ. మునులు హిరణ్యరోముఁడు నూర్ధ్వబాహుండు వేదశీర్షుండును వీరు మొదలు
నమరులు భూతరయాదులు ఋభ్రుని పత్ని వికుంఠాఖ్య పరమ సాధ్వి
యా యిద్దఱకుఁ బుత్రుఁ డై తనకళలతో వైకుంఠుఁ డనఁ బుట్టి వారిజాక్షుఁ
డవనిపై వైకుంఠ మనియెడి లోకంబుఁ గల్పించె నెల్ల లోకములు మ్రొక్క

తే. రమ యెదుర్కోలు చేకొనె రాజముఖ్య!
తదనుభావ గుణంబులుఁ దలఁపఁ దరమె?
యీ ధరారేణు పటలంబు నెఱుఁగవచ్చుఁ
గాని రాదయ్య హరి గుణగణము సంఖ్య. 139

వ. తదనంతరంబ. 140

సీ. చక్షుస్తనూజుండు చాక్షుషుం డను వీరుఁ డాఅవమను వయ్యె నవనినాథ!
భూమీశ్వరులు పురుః పురుష సుద్యుమ్నాదు లాతని నందను లమరవిభుఁడు
మంత్రద్యుమాఖ్యుఁ డమర్త్య †లాప్యాదికు [1]లా హవిష్మ ద్వీరకాది ఘనులు
మునులందు విభుఁడు [2]సంభూతికి వైరాజునకుఁ బుట్టి యజితుండు నాఁగ నొప్పె

ఆ. నతఁడ కాఁడె కూర్మ మై మందరాద్రిని
నుదధిజలములోన నుండి మోసె
నతఁడు సువ్వె దివిజు లర్థింప నమృతాబ్ధిఁ
ద్రచ్చి యిచ్చె నా సుధారసంబు. 141

వ. అని పలికినం, బరీక్షిన్నరేంద్రుండు మునీంద్రుని కిట్లనియె. 142

మ. వినుము న్నేటికిఁ ద్రచ్చె పాలకడలిఁ విష్ణుండు కూర్మాకృతిఁ
వనధిం జొచ్చి య దెట్లు మోసెఁ బలు కవ్వం బైన శైలంబు దే
వనికాయం బమృతంబు నెట్లు వడసెఁ వారాశి నేమేమి సం
జనితం బయ్యె మునీంద్ర! చోద్యము గదా సర్వంబుఁ జెప్పంగదే. 143

క. ఆప్పటినుండి బుధోత్తమ!, చెప్పెదు భగవత్కథా విశేషంబులు నా
కెప్పుడు దనివి జనింపదు, నెప్పుఁగదే చెవులు నిండ [3]శ్రీహరికథలఁ. 144

వ. అని మఱియు నడుగంబడినవాఁ డై యతని నభినందించి, హరిప్రసంగంబు చెప్ప
నుపక్రమించె. అని సూతుండు ద్విజుల కిట్లనియె, అట్లు శుకుండు రాజుం జూచి.

†"ఆప్యాదికు" లనియే అన్ని ప్రతులలోను పాఠము. "దేవా ఆప్యాదయోగణాః" అని మూలము (5-8) 1. లాహవవృష భీకరాదిమునులు (హ.) 2. సంభూతికి నాత్మజుం, డై పుట్టి యజితుండు నాఁగ నొప్పె (హ.) 3. శ్రీపతికృతముల్ (ట.)

క. కసిమసఁగి యసురవిసరము, లసిలతికల సురల నెగువ నసువులు వెడలం
[1]జసచెడిరి పడిరి కెడసిరి, యసమ సమరవిలసనముల ననువెడలి నృపా! 146

క. సురపతి వరుణాదులతో, [2]సురముఖ్యులు కొంద అరిగి సురశైలముపై
సురనుతుఁడగు [3]నజుఁగని యా, సురదుష్కృతిఁ జెప్పి రపుడు సొలయుచు
నతులై.

క. దుర్వాసుశాపవశమున, నిర్వీర్యత జగములెల్ల నిశ్శ్రీకము లై
పర్వతరిపుతోఁ గూడ న, [4]పర్వము లై యుండె హత సుపర్వావళు లై. 146

ఆ. నెలవు వెడలియున్న నిస్తేజు లై నట్టి
వేల్పుగములఁ జూచి వేల్పు పెద్ద
పరమపురుషుఁ దలఁచి ప్రణతుఁ డై [5]సంఫుల్ల
పద్మ వదనుఁ డగుచుఁ బలికెఁ దెలియ. 149

క. ఏనును మీరును గాలము, [6]మానవ తిర్య గ్లతా ద్రుమ స్వేదజముల్
మానుగ నెవ్వని కళలము, వానికి మ్రొక్కెదము గాక వగవఁగ నేలా? 150

క. *ఆద్యుండు రక్షకుండు న, సాధ్యుఁడు మాన్యుండు లోక సర్గ త్రాణాం
తాద్యుడు లొనర్చు నతం, డాద్యంత విధానములకు నర్హుఁడు మనకుఁ. 151

క. వరదునిఁ బరము జగద్గురుఁ, గరుణాపరతంత్రు మనము గనుఁగొన దుఃఖ
జ్వరములు చెడు నని సురలకు, [7]సరసిజజని చెప్పి యజితు సదనంబునకుఁ. 152

వ. తానును, దేవతాసమూహంబును నతిరయంబునఁ జని, గానంబడని య వ్విభు
నుద్దేశించి, దైవికంబు లగు వచనంబుల నియతేంద్రియుఁ డై యిట్లని
స్తుతియించె. 153

సీ. ఎవ్వని మాయకు నింతయు మోహించుఁ దఱిమి యెవ్వనిమాయ దాఁటరాదు
తనమాయ నెవ్వఁడింతయును గెల్చినవాఁడు నెవ్వని బొడగాన రెట్టిమనులు
సర్వభూతములకు సమవృత్తి నెవ్వఁడు చరియించుఁ దనచేత జనిత మైన
ధరణీ పాదములు చిత్తము సోముఁ డగ్ని [8]ముఖంబును గన్నులు కమలహితులు

---

1. బసఁజెడిరి (హ.తం.వా.) 2. సురమునులుం గొలువఁ గదలి (హ.) 3. నజుఁగాంచిరి, సురదుష్కృతిఁ జెప్పిరపుడు (హ.) 4. సర్వతమైయుండె 5. సంమల్ల (హ.) 6. మానవ తిర్యఙ్నరద్రుమ (హ.)

* వధ్యుండు రక్షణీయుఁడు, సాధ్యుఁడు మాన్యుఁడని లేక సర్గ త్రాణా
వధ్యాదు లొనర్చు నతం, డాధ్యంత విధానమునకు నర్హుఁడు మనకుఁ. (తం. వా.)

7. పరగఁగఁ బద్మజుఁడు సెప్పి పరమ ప్రీతిఁ (హ.) 8. ము, ఖంబు గన్నులు సోమ కమల హితులు (తం. వా.); "యచ్ఛుక్రాసీత్తరణిః" అని మూలము (5-36)

తే. చెవులు దిక్కులు రేతంబు సిద్ధజలము
మూఁడుమూర్తులు పుట్టిల్లు మొదలినెలవు
గర్భ మఖిలంబు మూర్ధంబు గగన మగుచు
మలయు నెవ్వని వాని నమస్కరింతు. 154

వ. మఱియు, నెవ్వని బలంబున మహేంద్రుండును, ప్రసాదంబున దేవతలును, గోపం బున రుద్రుండును, పౌరుషంబున విరించియు, నింద్రియంబులవలన వేదంబులును మునులును, మేఢ్రంబునఁ బ్రజాపతియు, వక్షంబున లక్ష్మియు, ఛాయవలనఁ బితృ దేవతలును, స్తనంబులవలన ధర్మంబును, బృష్ఠంబువలన నధర్మంబును, శిరం బువలన నాకంబును, [1]విహాసంబువలన నప్సరోజనంబులును, గుహ్యంబువలన బ్రహ్మంబును, ముఖంబువలన విప్రులును, భుజంబువలన రాజులును (బలంబును), నూరువులవలన వైశ్యులును (నైపుణ్యంబును), పదంబులవలన శూద్రులును (అవేదంబును), అధరంబు వలన లోభంబును, [2]నుపరి రదచ్ఛదంబు వలనఁ బ్రీతియుఁ, నాసాపుటంబువలన [3]ద్యుతియు, స్పర్శంబునఁ గామంబును, భ్రూయుగళంబున యమంబును, బక్షంబునఁ గాలంబును సంభవించె, నెవ్వని [4]యోగమాయా విహితంబులు ద్రవ్య వయఃకర్మ గుణ విశేషంబులు, చతుర్విధ భూత సర్గం బెవ్వని యాత్మతంత్రంబు, నెవ్వని వలన సిద్ధించి లోకంబులును లోకపాలురుం బ్రతుకుచుందురు, పెరుఁగుచుందురు, దివిజులకు నాయువు బలంబు నై, జగంబులకు నీశుం డై, పరమ మహాభూతి యగు న ప్పరమేశ్వ రుండు మాకుం బ్రసన్నుండగుఁ గాక ! అని. మఱియును. 155

క. మొదల జల మిడిన భూజము, దుది నడుమను జల్లఁదనము దొరఁకొను మాడ్కిన్
మొదలను హరికిని మ్రొక్కిన, ముద మందుదు మెల్ల వేల్పుమూఁకలు నేమున్.

క. ఆపన్న లగు దిదృక్షుల. కో. పుణ్య ! భవన్ముఖాబ్జ మొయ్యన [5]తటితోఁ
బ్రాపింపఁ జేయు సంపద, నో పరమదయానివాస ! యుజ్జ్వలతేజా ! 157

అధ్యాయము - ౬

వ. అని యిట్లు దేవగణసమేతుం డై యనేక విధంబులఁ గీర్తింపుచున్న పరమేష్ఠి యందుఁ గరుణించి, దయాగరిష్ఠుం డగు విశ్వగర్భుం డావిర్భవించె. 158

మ. ఒక వేయర్కులు గూడి గట్టి [6]కరువై యుద్య త్ప్రభాభూతితో
నొకరూపై చనుదెంచుమాడ్కి హరి దా నొప్పారె; నావేలుపుల్
వికలాలోకను లై, విషణ్ణమతు లై, విభ్రాంతులై మ్రోలఁ గా
నక శంకించిరి కొంతప్రొద్దు; విభుఁ గానం బోలునే వారికిన్. 159

1. విహారంబు వలన (హ.); "అప్సరసోపి హాసాత్" (మూ. 6-40), 2. సుపర్వరంధ్రంబు వలన (హ.) 3. ధృతియు (హ.) 4. యోగమాయా నిర్జితంబులు (హ.); "యద్యోగమాయా విహితా వదంతి (5-43) 5. తనితో (హ.) 6. కదుపై (హ.)

వ. అప్పుడు. 160

సీ. హార కిరీట కేయూర కుండల పాదకటక కాంచన రత్న కంకణాది
కౌస్తుభోపేతంబుఁ గౌమోదకీ శంఖ చక్ర శరాసన సంయుతంబు
మరకతశ్యామంబు సరసిజనేత్రంబు కర్ణాభరణ కాంతి గండయుగము
కలిత కాంచనవర్ణ కౌశేయవస్త్రంబు శ్రీ వనమాలికా సేవితంబు

ఆ. నై మనోహరంబు నై దివ్యసౌభాగ్య
మైన యతనిరూపు హర్ష మెసఁగఁ
జూచి [1] బ్రహ్మ హరుడు సురలును దానును
బొంగి నమ్రు లగుచుఁ బొగడఁ దొడఁగె. 161

క. జనన స్థితి లయ దూరుని, మునినుతు నిర్వాణసుఖ సముద్రుని సుగుణుం
దనుతనునిఁ బృథుల బృథులుని, ననఘుఁ డగు మహానుభావు నభినందింతున్.

క. పురుషోత్తమ! నీరూపము, పరమ్రశేయంబు భువనపంక్తుల కెల్లన్
స్థిర వై దికయోగంబున, వరుసను నీయందుఁ గానవచ్చెను మాకున్. 163

క. మొదలును నీలోఁ దోఁచెను, దుదియు న్నటఁ దోఁచె నడుము దోఁచెను [2]నీవే
మొదలు నడుము దుది సృష్టికిఁ, గదియఁగ ఘటమునకు మన్ను గతి యగు
మాడిక్-న్, 164

క. నీ మాయచేత విశ్వము, వేమాఱు సృజింతు వనుచు విష్ణుఁడ వనుచున్
ధీమంతులు గుణపదవిని, నేమంబున సగుణుఁ డైన నినుఁ గాంతు రొగిన్. 165

ఆ. అన్న మవని యందు నమృతంబు గోవుల
యందు వహ్ని సమిధలందు [3]నరులు
యోగవశతఁ బొందు నోజను బుద్ధిచే
నగుణు నిన్నుఁ గాంతు [4]రాత్మవిదులు, 166

మత్తకోకిల. పట్టులేక బహుప్రకార విపన్న చిత్తుల మైతి మే
మెట్టకేలకు నిన్నుఁ గంటి [5]మభీప్సితార్థము వచ్చెఁ బెన్
వెట్ట యైన దవానలంబున వేఁగు నేనుఁగు మొత్తముల్
[6]నిట్ట లేచిన గంగలోపల నీరు గాంచిన చాడ్పునన్. 167

1. బ్రహ్మేంద్రాది సురలును (హ.) 2. నాపై (హ.) 3. నమరు (హ.) 4. రధికగుణులు (హ.)
5. అభీప్సితార్థము వచ్చు (హ. వా.) అభీప్సితార్థము వంచు (తం.) 6. నిట్టవేర్చిన (వా.)

మత్తకోకిల. నీకు నేమని విన్నవింతుము నీవు సర్వమయుండ వై
లోక మెల్లను నిండి యుండఁగ లోకలోచన ! నీ పదా
లోకనంబు శుభంబు మాకును లోకపాలకు లేను నీ
నాకవాసులు నీవ వహ్నిఁ దనర్చు [1]కేతు తతిక్రియన్. 168

వ. అని కమలసంభవ ప్రముఖులు వినుతిచేసిరి. అని చెప్పి నరేంద్రునకు శుకుం
డి ట్లనియె. 169

శా. ఈ రీతిం జతురాననాది నుతుఁ డై యేపార జీమూతగం
భీరం బైన రవంబునం బలికె సంప్రీతాత్మఁ డై యీశ్వరుం
డా రోమాంచిత కాయుల న్నవ విముక్తాపాయుల [2]శ్రేయులం
బ్రారబ్ధోగ్ర మహార్ణవోన్మథన వాంఛానల్పులన్ వేల్పులన్. 170

క. ఓ నలువ ! యో సురేశ్వర ! యో నిటలతటాక్ష ! యో సురోత్తములారా !
దానవులతోడ నిప్పుడు, మానుగఁ బోరామి గలిగి మనుటే యొప్పున్. 171

వ. అది యె ట్లంటిరేని. 172

క. ఎప్పుడు దనకును సత్త్వము, చొప్పడు నందాఁక రిపులఁ జూచియుఁ దన పై
గప్పికొని యుండవలయు, న్నొప్పుగ నహి మూషకమున కొదిఁగిన భంగిన్.

క. అమృతోత్పాదన యత్నము, [3]విమలమతిం జేయుబొప్పు వేల్పులు వినుఁడీ
యమృతంబుఁ ద్రావి జంతువు, లమృతగతిం [4]బ్రతుకుచుండు నాయుర్వృద్ధిన్.

సీ. పాలమున్నీటిలోపల సర్వతృణ లతౌషధములు దెప్పించి చాల వైచి
మందర శైలంబు మంథానముగఁ జేసి తనర వాసుకిఁ దరిత్రాడు నేసి
[5]నా సహాయంబున నలి నందఱును మీరు తరువుఁడు వేగ నతండ్రు లగుచు
ఫలము మీదయ్యెడు బహుళదుఃఖంబులఁ బడుదురు దైత్యులు పాపమతులు

ఆ. [6]అలసటయును లేక యఖిలార్థములు గల్గు
విషధిలోన నొక్క విషము పుట్టుఁ
[7]గలఁగి వెలువ వలదు [8]కామరోషంబులు
వస్తుచయమునందు [9]వలదు చేయ. 175

1. లాతితక్రియన్ (హ.) 2. బ్రేయులన్ (తం.వా.) 3. విశదమతిం (హ.); విమృష్టమతిఁ జేయుబొప్పు (తం.) 4. బ్రదుకుచుందు రాయుర్వృద్ధిన్ (హ.) 5. నాసహాయంబున నెలమి నందఱు (హ.) నాసహాయతచేత (వా.) 6. అలసటేమిలేక (తం. వా.) 7. గడఁగి చెఱుపలేవు (హ.) 8. కామదోషంబులు (హ.) 9. వలయుఁ జేయ (హ.)

వ. అని యుపదేశించి. 176

క. అంతాదిరహితుఁ డచ్యుతుఁ, డంతర్ధానంబు నొందె నజ ఫాలాక్షుల్
సంతోషంబునఁ దమ తమ, కాంతాలయములకుఁ జనిరి గౌరవ మొప్పఁ. 177

క. కయ్యంబు సేయ నొల్లక, నెయ్యంబున నతులు వెట్టి నిర్జరనికరం
బి య్యప్పనములు వెట్టుచుఁ, దియ్యంబునఁ గొల్చె బలిని దేవద్వేషిఁ. 178

క. పస చెడి తనకును వశ మై, సురమతోఁ గొల్చుచున్న సురసంఘములఁ
గసిమసఁగి చంపఁ బూనిన,నసురుల వారించె బలియు నతి నయయుక్తిఁ.179

వ. అట్లు వారించి, వైరోచని రాక్షససముదయంబున కిట్లనియె. 180

క. పగవారు శరణుచొచ్చిన, మగతనములు నెఱపఁ దగదు మగవారలకుఁ
దగు సమయ మెఱుఁగవలదే, మగఁటిమి పాటింపవల దమర్త్యులతోడఁ. 181

వ. అని పలికి, కొలువుకూటంబున [1]నసురనికర పరివృతుం డై, నిఖిలలోక రాజ్య లక్ష్మీసహితుం డై, యఖిల విబుధ వీర విజయాహంకార నిజాలంకారుం డై, సుఖంబునఁ గొలువున్న విరోచన నందనుం గని, శచీవిభుం డుత్తమ సచివుం డునుం బోలె సాంత్వవచనంబుల శాంతిం బొందించి, పురుషోత్తమ శిక్షితం బైన నీతిమార్గంబున శంబరునికిం బ్రియంబు నెఱపి, యరిష్టనేమి ననునయించి, త్రిపురవాసు లగు దానవుల నొడంబఱిచి, జంభుని సమ్మతంబు చేసికొని, హయ గ్రీవుని [2]విగ్రహంబు మాన్చి, నముచి తారక బాణాదులతో సఖ్యంబు నెఱపి, [3]విప్రచిత్తికిఁ బొత్తు హత్తించి, శకుని విరోచన [4]ప్రహేతులకుఁ బోరామి సూపి, మయ మాలి సుమాలి ప్రముఖులకు మైత్రి యెఱింగించి, [5]కుంభ నికుంభులకు సౌజన్యంబు గైకొలిపి, పౌలోమ కాలకేయ నివాతకవచాదుల యెడ బాంధవంబు ప్రకటించి, వజ్రదంష్ట్రికి [6]వశుం డై, యితర దానవ దైత్య సమూహంబువలన నతిస్నేహంబు సంపాదించి,మనకు నక్కచెలియండ్ర బిడ్డలకు నొడ్డారంబులేమిటికి? ఏకకార్య పరత్వంబున నడ్డంబు లేక బ్రతుకుదము.అన్యోన్య విరోధంబు లేల? తొల్లి యన్యోన్య విరోధంబున నలంగితిమి.ఇది మొదలు దనుజ దివిజ సముదయంబులకు రాజు విరోచననందనుండ. మనమందఱు మతనిపంపు సేయంగలవారము. ఉభయకులంబును వర్ధిల్లునట్టి యుపాయం బెఱింగింతు.అని యమృతజలధి మథనప్రారంభ కథనంబు దెలియం జెప్పి,అట్లు సురాసుర యూథం

1. సురనికర పరివృతుండై (హ.తం.వా.) 2. నిగ్రహంబు (క.) 3. విప్రజిత్తునకు (హ.)
4. హేతిప్రహేతులకు (చ.) 5. శుంభనిశుంభులకు (చ.) 6. నశక్తుండై (హ.)

బులు బలారాతి బలి ప్రముఖంబు లై, పరమోద్యోగంబున సుధా సంపాదనా
యత్త చిత్తు లై, సఖ్యంబు నొంది, మందగమనంబున మందరనగంబునకుం జని,

సీ. వాసవు [1]వర్ధకి వాఁడిగాఁ జఱచిన కుద్దాలముఖములఁ గొంత ద్రవ్వి
ముసలాగ్రములు సొన్పి మొదలిపాఁ తగలించి దీర్ఘపాళంబులఁ దిండుసుట్టి
పెకలించి బాహులఁ బీడించి కదలించి పెల్లార్చి తమ తమ పేరు వాడి
పెఱికి మీదికి నెత్తి పృథుల హస్తంబులఁ దలల భుజంబులఁ దరలకుండ

తే. నాని మెల్లన కుఱుతప్పు టడుగు లిడుచు
భార మధికంబు [2]మఱవకఁ బట్టుఁ డనుచు
మందరనగంబుఁ దెచ్చి రమందగతిని
దేవదైత్యులు జలరాశి తెరువు వట్టి. 183

క. మందరము మోవ నోపమి, నందఱిపైఁ బడియె నదియు నతిచోద్యముగాఁ
గొందఱు నేలం గలసిరి, కొందఱు నుగ్గెరి చనిరి గొందఱు భీతిన్. 184

క. ఏలా హరికడ కేగితి, మేలా దొరఁకొంటి మధికహేలన శైలో
న్మూలనము చేసి తెచ్చితి, మేలా పెక్కండ్రు మడిసి రేలా నడుమన్. 185

క. ఏటికి మముఁ బనిపంచె, [3]న్నేటికి మనబోఁటివారి కింతలుపను లిం
కేటికి రాఁడు [4]రమేశ్వరుఁ, డేటి కుపేక్షించె మఱవ నేటికి మనలన్. 186

వ. అని కులకుధర పతనజన్యం బగు వేదన సహింపనోపక, పలవించుచున్న దివిజ
దితిజుల భయంబు మనంబున నెఱింగి, సకలవ్యాపకుం డగు హరి తత్సమీపంబున,

మ. గరుడారోహకుఁ డై గదాది ధరుఁ డై కారుణ్య సంయుక్తుఁ డై
హరికోటి ప్రభతో నొహో వెఱకుఁడీ యంచుం బ్రదీపించి త
[5]ద్గిరిఁ గేల నొవకుండ, గందుకము మాడ్కిన్ బెట్టెఁ బక్షీంద్రుపైఁ
గరుణాలోకసుధన్ సురాసురుల ప్రాణంబుల్ సమర్థింపుచున్. 188

క. వారలు గొలువఁగ హరియును, [6]వారిధి దరి కరుగు మనఁగ వసుధాధరమున్
వారిజనయనునిఁ గొంచు న, వారితగతిఁ జనియె విహగవల్లభుఁ [7]డఱుతన్. 189

క. చని జలరాశి తటంబున, వనజాక్షుని గిరిని డించి వందనములు స
ద్వినతులు నేసి ఖగేంద్రుఁడు, [8]పనివినియెను భక్తి నాత్మభవనంబునకున్, 190

వ. అప్పుడు. 191

1. వర్ధ్రకి (హ) 2. పట్టుడి బట్టు డనుచు (చ) 3. ఏటికిఁ దగుబోటి వారి కింతలు (హ)
4. మహేశ్వరు (హ.) 5. గిరికేలన్నవకుంద కందుకముమాడ్కిఁబట్టి క్రీడించుచున్ (తం. వా.) "గిరిం
చారోప్య గరుడే హస్తే నై కేన లీలయా" (6-38). 6. వారధికడకు నేగె (హ.) 7. డుఱుకన్ (హ.)
8. పనివినియెన్నాత్మభక్తి (హ.)

అధ్యాయము - ౮

సీ. భూనాథ! వినవయ్య భోగీంద్రు వాసుకిఁ బిలిపించి యతనికిఁ బ్రియము నెప్పి
ఫలభాగ మీ నొడఁబడి సమ్మతునిఁ జేసి మెల్లనఁ జేతుల మేను నిమిరి
నీవ కా కెవ్వరు నేర్తు రీ పని కియ్య కొమ్మనియతనిఁ గైకోలు వడసి
కవ్వంపుఁగొండ నిష్కంటకంబుగఁ జేసి [1]ఘర్షించి యతని భోగంబుఁ జుట్టి
ఆ. కడఁగి యమృతజలధిఁ గలశంబుఁ గావించి
త్రచ్చు [2]న చ్చలమునఁ దలఁపు లమర
బద్ధ వస్త్ర కేశ భారు లై యా రెండు
గములవారు తరువఁ గదిసి రచట. 192

వ. తదనంతరంబ. 193

క. హరియును దేవానీకము, నురగేంద్రుని తలలు వట్ట నుద్యోగింపఁ
హరిమాయా పరవశు లై, సురవిమతులు గూడి పలుకఁజొచ్చిరి కడిమిఁ.

మత్తకోకిల. స్వచ్ఛ మైన ఫణంబు మీరలు చక్కఁ బట్టి మథింపఁగాఁ
బుచ్ఛ మేటికి మాకుఁ బట్టఁగఁ బూరుషత్వము గల్గి మే
మచ్ఛమైన తపోబలాధ్యయనాన్వయంబుల వార మై
యిచ్ఛయింతుమె తుచ్ఛవృత్తికి [3]నిండు మాకు ఫణాగ్రముల్. 195

వ. అని పలుకు దనుజులం జూచి. 196

క. విస్మయముఁ బొంది దానవ, ఘస్మరుఁడహిఫణము విడువఁ గైకొని యసురుల్
విస్మితముఖు లై యూర్చి [4]ర, విస్మరతఁ గొనిరి సురలు వీఁకఁ దోఁకఁ, 197

వ. ఇట్లు సమాకర్షణ స్థాన భాగ నిర్ణయంబు లేర్పఱుచుకొని, దేవతలు పుచ్ఛంబును, పూర్వదేవతలు ఫణంబులం బట్టి, పయోరాశి మధ్యంబునం బర్వతంబు వెట్టి, పరమాయత్త చిత్తు లై, యమృతార్థంబు ద్రచ్చుచున్న సమయంబున. 198

క. విడు విడుఁడని ఫణి పలుకఁగఁ, గడుభరమున మొదలఁగుదుర్[5]గలుగమి వెడఁగై
బుడబుడ రవమున నఖిలము, వడవడ వణఁకఁగ మహాద్రి వనధి మునిఁగెఁ. 199

ఉ. గౌరవమైన భారమునఁ గవ్వపుఁగొండ [6]ధరింపలేక దో
స్సారవిహీను లై యుభయసైనికులుఁ గడు సిగ్గుతో నకా
పారతటంబున బడిరి పౌరుషముం జెడి పాండవేయ! యె
వ్వారికి నేరఁబోలు బలవంతపు దైవము నాక్రమింపఁగఁ. 200

1. గర్జించు నతని (హ.) 2. నవసరమున (హ.) 3. నీడు (హ.) 4. య. విస్మితముగఁ గొలువమేటి (హ.); య. విస్మరతి (ట.) 5. గలగమి (హ.) 6. భరింప (చ.)

క. వననిధి జలములలోపల, మునిఁగెడి గిరిఁ జూచి దుఃఖమునఁ జింతాబ్ధిన్
మునిఁగెడి వేల్పులఁ గనుఁగొని, వనజాక్షుఁడు వార్ధినడుమ వారలు సూడన్.

—:కూర్మావతార కథా ప్రారంభము:—

సీ. సవర నై లక్షయోజనముల వెడలు పై కడుఁ గఠోరం బై న కర్పరమున
నద నై న బ్రహ్మాండ మైన నాహారించు ఘనతరం బగు ముఖగహ్వరంబు
సకల చరాచర జంతురాసుల నెల్ల క్రమ్మింగి లోఁగొనునట్టి మేటి కడుపు
విశ్వంబుపై వేఱు విశ్వంబు పైఁబడ్డ నాఁగినఁ గదలనియట్టి కాళ్ళు
తే. వెలికి లోనికిఁ జనుదెంచు విపులతుండ
మంబుజంబులఁ బోలెడి యక్షియుగము
[1]సుందరంబుగ విష్ణుండు సురలతోడి
కూర్మ చెలువొంద నొకమహాకూర్మ మయ్యె. 202

మ. కమఠం బై జలరాశిఁ జొచ్చి లఘు ముక్తాక్తి చందంబునన్
నమదద్రీంద్రము [2]నెత్తె వాసుకి మహానాగంబుతో లీలతో
నమరేంద్రాదులు మౌళికంపములతో నౌ నౌఁ గదే బావురే
కమలాక్ష! [3]శరణంచు భూ దిశలు నాకాశంబునున్ క్రోయఁగాన్. 203

వ. ఇ ట్లవిధంబున. 204

క. తరిగాంద్రలోన నొకఁడఁట, తరికడవకుఁ గుదురు [4]నాఁక త్రాడును జేరుల్
దరిగవ్వంబును దానఁట, హరి హరి చిత్రలీల హరియే యెఱుఁగున్. 205

ఆ. జలధిఁ గడవనేయ శైలంబు కవ్వంబు
నేయ భోగిఁ ద్రాడునేయఁ దరువ
సిరియు సుధయుఁ బడయ శ్రీవల్లభుఁడు దక్క
నొరుఁడు శక్తిమంతుఁ డొకఁడు గలఁడె. 206

ఆ. గొల్లవారి బ్రతుకు గొఱఁతన వచ్చునే
గొల్లరీతిఁ బాలకుప్పఁ ద్రచ్చి
గొల్ల లై రి సురలు గొల్లయ్యె విష్ణుండు
చేటులేనిమందు సిరియుఁ గనిరి.

వ. ఇట్లు సురాసురయూథంబులు హరిసనాథంబు లై, కవచంబులు నెట్టంబులు వెట్టికొని, పుట్టంబులు పిరిచుట్టుకొని, కరంబులు గరంబులు నప్పళించుచు,

1. సుందరంబగు (హ.) 2. నెత్తి (హ.) 3. శరణంబు (హ.) 4. ఆఁకత్రాడఁట చేతుల్ (హ.)

భుజంబులు భుజంబులు నొఅయుచు, లెండు లెండు [1]దరువం దొడంగుఁడు రం
డని, యమందగతిఁ బెరుఁగుఁ ద్రచ్చు మందగొల్లల చందంబున, మహార్ణవ
మధ్యంలున మంథాయమాన మందరమహీధర విలగ్న భోగిభోగాద్యంతంబులం
గరంబులం దెమల్చుచుఁ, బెను బొబ్బలం బ్రహ్మాండకటాహంబు నిర్భరం బై
గుబ్బగు బ్బని [2]యురలఁ, గొంత కవ్వంబుగుత్తి జిఱజిఱం దిరుగు వేగంబున,
ఛటచ్ఛటాయమానంబు లై భుగులు భుగు ళ్ళను చప్పుళ్ళ నుప్పరం బెగసి,
లెక్కకు మిక్కిలి చుక్కల కొమ్మల చెక్కుల నిక్కలువడు మిసిమిగల మీఁది
మీఁగడపాల తేటనిగ్గు తుంపరల పరంపరలవలన నిజకర క్రమక్ర మాకర్షణపరి
భ్రాంత ఫణి ఫణాగర్భ సముద్భూత నిర్భర విషకీలి కీలజాలంబు లప్పటప్పటికి
నుప్పతిల్లిన,దప్పినొందక,మందగతిం జెందక, య క్కూపార వేలా తటకుటజ
కుసుమ[3]గుచ్ఛ పుచ్ఛ పిచ్ఛల స్వచ్ఛమకరంద సుగంధి గంధవహావహనంబునం
గ్రొంజెమట [4]పిచ్చిల, పెను వఱదగము లొడళ్ళ నిగుర, నొండొరులం బరిహ
సించుచుఁ, బేరువాడి విలసించుచు మేలు మే లని యగ్గించుచు, గాదు కా దని
భంగించుచు,నిచ్చ మెచ్చని మచ్చరంబులవలన వనధివలమాన వైశాఖ వసుంధ
రాధర [5]పరివర్తన సంజనిత ఘుమఘుమారావంబును, మథనగుణాయమాన
మహాహీంద్రప్రముఖ ముహుర్ముహు రుచ్చలిత భూరి ఘోర ఫూత్కార
ఘోషంబును, గులకుధర పరిక్షేపణ క్షోభిత సముల్లంఘన సమాకులితంబు లై,
[6]వెఱచఱచి, గుబురుగుబురు లై యొరలు కమఠ కర్కట కాకోదర మకర
తిమి తిమింగిల మరాళ చక్రవాక బలాహక భేక సారసానీకంబుల మొఱలునుం
గూడికొని ముప్పిరిగొని, దనుజ దివిజ భటాట్టహాస తర్జన గర్జన ధ్వనుల
నలుపురి యై మొత్తి నట్లైన,దశదిగంత భిత్తులను బేడెత్తి పెల్లగిల్లం ద్రుళ్ళుచుఁ
గికురు పొడుచుచు, నొకని కొకనికంబె వడియునుం, [7]దడవునుం గలుగఁ
ద్రచ్చుచుఁ, బంతంబు లిచ్చుచు,సుధాజననంబుఁ జింతింపుచు, నూతన పదార్థంబు
లకు నెదుళ్ళు సూచుచు, నెంత తడవు ద్రత్తమని హరి నడుగుచు, నెడపడని
తమకంబుల నంతకంతకు మురువు డింపక ద్రచ్చు సమయంబున. 208

క. అ ప్పాలవెల్లి లోపల, న ప్పటి కప్పటికి మందరాగము తిరుగం
జప్పుడు నిండె నజాండము,చెప్పెడిదే మజుని చెవులు చిందఱఁ గొనియెఁ. 209

వ. అంత న ప్పయోరాశి మధ్యంబున. 210

1. దరవం దొడంగు రండని (హ.) 2. యురులు (హ.) 3. గుచ్ఛపుచ్ఛ స్వచ్ఛ (హ.)
4. పిట్టిలి (హ.) 5. ప్రవర్తన (హ.) 6. వెఱచి చెఱచి (హ.) 7. గడపునుంగలుగ (తం. వా.)

క. ఎడమఁగుడి మునుపు దిరుగుచుఁ,గుడి నెడమను వెనుకఁ దిరుగు కులగిరి కడలిఁ
గడ వెడల సురలు నసురులు, దొడితొడి ఫణిఫణము మొదలుఁ దుదియును
దిగువఁ.

క. వడిగొని కులగిరిఁ [1]దరువఁగ, జడనిధి ఖగ మకర కమఠ ఝష ఫణిగణముల్
సుడివడుఁదడఁబడుఁ గెలఁకులఁ,బడు భయపడి నెగసి బయలఁబడు నురలిపడుఁ.

క. అమరాసుర కరవిపరి, భ్రమణ ధరాధరవరేంద్ర [2]భ్రమణంబును దాఁ
గమఠేంద్రు వీఁపు తీఁటను, శమియింపఁగఁ జాల దయ్యె జగతీనాథా! 213

వ. తదనంతరంబ. 214

క. [3]*ఆలోల జలధిలోపల, నాలో నహి విడిచి సురలు నసురులు బలువం
గీలా కోలాహల మై, హాలాహలవిషము పుట్టె నవనీనాథా! 215

వ. అదియునుం, బ్రళయకాలాభీల ఫాలలోచను లోచనానలశతంబు చందంబున
నమందం బై, విలయదహన సహస్రంబు కైవడి వడియై, కడపటి పట్టపగటింటి
వెలుంగుల లక్ష తెఱంగున దుర్లక్షితం బై, తుదిరేయి వెలింగిన మొగులు
గములవలనం బడు బలుపిడుగుల వడువున బెడిదం బై, పంచభూతంబులుం
దేజోరూపంబు లైన చాడ్పున దుస్సహం బై, భుగభుగాయమానంబు లైన
పొగలును, జిటచిటాయమానంబు లైన విస్ఫులింగంబులును, ధగద్ధగాయ
మానంబు లైన నెఱమంటలుం గలిగి, మహార్ణవ మధ్యంబున మందరనగం బమం
దరంబుగం దిరుగునెడ జనియించి, పటపటాయమానం బై, నింగికిం బొంగి,
దిశలకుం గేలుసాఁచి, బయళ్ళు ప్రబ్బికొని, తరిగవ్వంపుఁ గొండ నండ గొనక,
నలుగడలకుం బఱచి, దరుల కుటికి, సురాసుర సముదయంబులం దరికొని, గిరి
వర గుహాగహ్వరంబుల నుడివడక, కులశిఖరి శిఖరంబుల నెరగలి వడి, గహనం
బులు దహించి, కుంజ మంజరీపుంజంబుల భస్మంబుచేసి, జనపదంబు లేర్చి, నదీ
నదంబు లెరియించి, దిక్కుంభి కుంభంబులు నిక్కలువడ నిక్కి, తరణి తారా
మండలంబులపై మిట్టించి, మహర్లోకంబు దరికొని, యుపరి లోకంబునకు మాఱు
గొన లిడి, నుడివడి, ముసరుకొని, బ్రహ్మాండగోళంబు చిటిలిపడం దాఁటి,
పాతాళాది లోకంబులకు వ్రేళ్ళువాఱి, సర్వాధికం బై శక్యంబుగాక, యెక్కడఁ
జూచినం దాన యై, కురంగంబుక్రియం గ్రేళ్ళుఱుకుచు, భుజంగంబువిధంబున

1. దిరుగగ (డ.) 2. బంభ్రమణముదా (తం.) "బిభ్రత్తదా వర్తనమాది కచ్ఛపోమేనేంగ
కండూయన మప్రమేయః" (7-10) 3. ఆలోన (హ.)

* గౌతమీ గ్రంథాలయ ప్రతిలోను, ద.బ. ప్రతులలో ఈ క్రింది పద్యమున్నది.

"కమఠము కప్పరమునగిరి, భ్రమణంబున బొడమి అగ్ని బాడవకణముల్
క్రమముగ సర్వవిషాగ్నిని, నమరంగా కాలకూట మంబుధి బొడమెఁ."

నొడియుచు, సింగంబుభంగి లంఘింపుచు, విహంగంబు పగిది నెగయుచు, మాతంగంబు పోలిక నిలువంబడుచు, నిట్లు హాలాహల దహనంబు జగంబులం గోలాహలంబు సేయుచున్న సమయంబున, [1]మెలకు నెగల మిడుకం జాలక నీ ళ్లైన దేవతలును, నేలంగూలిన రక్కసులును, డుల్లిన తారకంబులును, గీటణం గిన కిన్నర మిథునంబులును, గమలిన గంధర్వ విమానంబులును, జీకాకువడ్డ సిద్ధచయంబులును, జిక్కువడిన గ్రహంబులును, [2]జిందఅవందఅలైన వర్ణాశ్రమం బులును, నిగిరిపోయిన నదులును, నింకిన సముద్రంబులును, గాలిన కాననంబు లును, బొగిలిన పురంబులును, బొనుఁగుపడిన పురుషులును, బొక్కిపడిన పుణ్యాం గనా జనంబులును, బగిలి పడిన పర్వతంబులును, భస్మంబులైన ప్రాణిసంఘం బులును, వేఁగిన లోకంబులును, వివశ లైన దిశలును, నొడ్డగెడవు లైన భూజ చయంబులును, నఱవఱ లైన భూములును నై యకాల విలయకాలం బై తోఁచు చున్న సమయంబున. 216

క. ఒడ్డారించి విషంబున, కడ్డము చనుదెంచి కావ నధికులు లేమిఁ
[3]గొడ్డేఱి ప్రమంది రా లన, [4]బి డ్డన నెడలేక జనులు పృథ్వీనాథా!† 217

వ. అప్పుడు. 218

మ. చని కైలాసముఁ జొచ్చి శంకరు నివాసద్వారముం జేరి [5]యీ
సున దౌవారికు లడ్డవెట్టఁ దల మించుం జొచ్చి కుయ్యో మొఱో
విను మాలింపుము చిత్తగింపుము దయఁ వీక్షింపు మం చంబుజా
సన ముఖ్యుల్ గని రార్తరక్షణ కళాసంరంభునిఁ శంభునిఁ. 219

క. వారలు దీనత వచ్చుటఁ, గూరిమితో నెఱిఁగి దక్షుకూఁతురు, దానుఁ
బేరోలగమున నుండి ద, యారతుఁ డై చంద్రచూడుఁ డవసర మిచ్చెఁ. 220

వ. అప్పుడు భోగిభూషణునకు సాష్టాంగ దండప్రణామంబులు గావించి, ప్రజాపతి ముఖ్యు లిట్లని స్తుతియించిరి. 221

1. మెలంగమిడుకం జాలక (తం.) 2. వరుసలెడలిన (ట.) 3. గొడ్డేటి (తం. వా.)
4. బీడన నెడలేక (హ.)

† 217 వ పద్యము క్రింద, తాళపత్ర ప్రతులలో నీ క్రింది పద్యము లున్నవి.

''మనుజుల కమృత మొసంగఁ, జనితం బగు నంచు మదిని శంభుడు గోరఁ
విను డాద్య ఫల మి దీశా, నున కర్పణ మనిరి హరి యనుమతిని సురలుఁ.'' (క.)

''మును జలనిధి నమృతము సం, జనితం బగు ననుచు తనకు శంభుడు గోరన్
విను డాద్యధన మిదీశా, నున కర్పణమనిన హరియనుమతిఁ సురలుఁ.'' (డ.)

5. యీశుని దవ్వారికు లడ్డపడ్డ (హ.)

సీ. భూతాత్మ! భూతేశ! భూతభావనరూప! దేవ! మహాదేవ! దేవవంద్య!
యీ లోకములకెల్ల నీశ్వరుండవు నీవ బంధమోక్షములకుఁ బ్రభుఁడ వీవ
యార్తశరణ్యుండ వగు గురుండవు నిన్నుఁ గోరి భజింతురు కుశలమతులు
సకల సృష్టి స్థితి సంహార కర్తవై బ్రహ్మ విష్ణు శివాఖ్యఁ బరఁగు దీవు

ఆ. పరమగుహ్య మైన బ్రహ్మంబు సదసత్తు
మంబు [1]నీవ శక్తిమయుఁడ వీవ
శబ్దయోని వీవ జగదంతరాత్మవు
నీవ ప్రాణ మరయ నిఖిలమునకు. 222

క. నీయంద సంభవించును, నీయంద వసించి యుండు నిఖిలజగంబుల్
నీయంద లయముఁ బొందును, నీ యుదరము సర్వభూత నిలయము రుద్రా!

సీ. అగ్ని ముఖంబు, పరాపరాత్మక మాత్మ, కాలంబు గతి, రత్నగర్భ పదము,
శ్వసనంబు నీయూర్పు, రసన జలేశుండు, దిశలు కర్ణంబులు, దివము నాభి,
సూర్యుండు గన్నులు, శుక్లంబు సలిలంబు, జరంబు [2]జలధులు, చదలు శిరము,
సర్వౌషధులు రోమచయములు, శల్యంబు లద్రులు, మానస మమృతకరుఁడు,

తే. ఛందములు ధాతువులు, ధర్మసమితి హృదయ
మాస్యపంచక ముపనిషదాహ్వాయంబు,
లైన నీరూపు పరతత్త్వమై శివాఖ్య
మైన స్వయంజ్యోతి యై యొప్పు నాద్య మగుచు. 224

క. కొందఱు కలఁడందురు నినుఁ, గొందఱు లేఁడందు రతఁడు గుణి గాఁడనుచున్
గొందఱు కలఁ డని లేఁడని, కొందల మందుదురు నిన్నుఁ గూర్చి మహేశా! 225

సీ. తలఁపఁ బ్రాణేంద్రియ ద్రవ్య గుణ స్వభావుఁడవు, కాల క్రతువులును నీవ
సత్యంబు ధర్మ మక్షరము ద్యుతంబును [3]నీవ ముఖ్యుండవు నిఖిలమునకు
ఛందోమయుండవు సత్త్వ రజ స్తమ శ్చక్షుండ వై [4]యుందు సర్వరూప
కామపురాధ్వర కాలగతాది [5]భూతద్రోహిజయము చోద్యంబుగాదు

తే. లీల లోచనవహ్ని స్ఫులింగ శిఖల
నంతకాదులఁ గాల్చిన యట్టి నీకు
రాజఖండావతంస! పురాణపురుష!
దీనరక్షక! కరుణాత్మ! దేవదేవ! 226

1. నీవ శక్తి (హ.) 2. జలములు (హ.) 3. నీవగమ్యుండవు (జ.డ.ద.బ.) 4. యుండు (హ.తం.వా.) 5. భూతద్రోహభయము (హ.తం.వా.)

ఆ. మూఁడుమూర్తులకును మూఁడు లోకములకు
మూఁడు కాలములకు మూలమగుచు
[1]భేదమగుచు మది నభేదమై యొప్పారు
బ్రహ్మ మనఁగ నీవ పాలనయన! 227

క. సదసత్తత్త్వ చరాచర, సదనం బగు నిన్నుఁ బొగడ జలజభవాదుల్
పెదవులు గదలుప వెఱతురు, వదలక నినుఁ బొగడ నెంతవారము దేవా! 228

మత్తకోకిల. బాహుశక్తి సురాసురుల్ సని పాలవెల్లి మథింప హా
లాహలంబు జనించె నేరి కలంఘ్యమై భువనంబు కో
లాహలంబుగఁ జేసి చిచ్చును [2]లాగముం గొని ప్రాణిసం
దోహముం బ్రతికింపవే దయ దొంగలింపఁగ నీశ్వరా! 229

క. లంపటము నివారింపను, సంపద కృపసేయ జయము సంపాదింపన్
జంపెడివారి వధింపను, సొంపారఁగ నీకె చెల్లు సోమార్ధధరా! 230

క. నీకంటె నొం డెఱుంగము, నీకంటెం బరులు గావనేరరు జగముల్
నీకంటె నొడయఁ డెవ్వఁడు, లోకంబుల కెల్ల నిఖిలలోకస్తుత్యా! 231

—: ఈశ్వరుండు దేవబృందప్రార్థితుం డై హాలాహలమును పానము చేయుట :—

వ. అని మఱియు నభినందింపుచున్న ప్రజాపతిముఖ్యులం గని, సకలభూతసముం
డగు నద్దేవుండు తన ప్రియసతి కిట్లనియె. 232

క. కంటే జగముల దుఃఖము, వింటే జలజనిత విషమువేఁడిమి ప్రభు వై
యుంటకు నార్తుల యాపద [3]గెంటించుట ఫలము దానఁ గీర్తి మృగాక్షీ! 233

క. ప్రాణేచ్ఛ వచ్చి చొచ్చిన, ప్రాణుల రక్షింపవలయుఁ బ్రభువుల కెల్లన్
బ్రాణుల కీత్తురు సాధులు, ప్రాణంబులు నిమిష భంగురము లని మగువా! 234

క. పరహితము [4]సేయు నెవ్వఁడు, పరమ హితుం డగును భూత పంచకమునకున్
బరహితమె పరమధర్మము, పరహితునకు నెదురులేదు పర్వేందుముఖీ! 235

క. హరి మది నానందించిన, హరిణాక్షీ! జగంబు లెల్ల నానందించున్
హరియును జగములు మెచ్చఁగ, గరళము వారింపు బొప్పుఁ గమలదళాక్షీ! 236

క. శిక్షింతు హాలహలమును, భక్షింతును మధుర సూక్ష్మ ఫలరసము క్రియన్
రక్షింతుఁ బ్రాణికోట్లను, వీక్షింపుము నేఁడు నీవు వికచాబ్జముఖీ! 237

1. భేదమగుదు దీనభేదమై (హ.) 2. లాలనంగొని (హ.) 3. గెంటింపఁగ ఫలముగాదె కీర్తి (హ.) 4. సేయ (హ. తం. వా.)

వ. అని పలికిన, బ్రాణవల్లభునకు [1]వల్లభ యి ట్లనియె. దేవా ! చిత్తంబు కొలది నవధరింతు గాక. అని పలికె నని చెప్పిన య మ్మునీంద్రునకు నరేంద్రుం డి ట్లనియె. 238

మ. అమరక్ లోకహితార్థ మంచు నభవుం డౌఁగాక యం చాడెఁ బో
యమరుల్ భీతిని మ్రింగుమీ యనిరి వో యంభోజగర్భాదులుం
దముఁ గావక్ హర ! లెమ్ము లెమ్మనిరి వో తాఁ జూచి కన్గంట న
య్యుమ ప్రాణేశ్వరు నెట్లు మ్రింగు మనె న య్యుగ్రానలజ్వాలలక్. 239

వ. అనిన ఋకుం డి ట్లనియె. 240

క. మ్రింగెడివాఁడు విభుం డని, మ్రింగెడిదియు గరళ మనియు మేలని ప్రజకుక్
మ్రింగు మనె సర్వమంగళ, మంగళసూత్రంబు నెంత మది నమ్మినదో ! 241

మ. తన చుట్టుక్ సురసంఘముల్ జయజయ ధ్వానంబులక్ బొబ్బిడక్
ఘన గంభీర రవంబుతో శివుఁడు లోకద్రోహి ! హుం ! పోకు ర
మ్మని కేంగేలఁ దెమల్చి కూర్చి కడిగా [2]నంకించి జంబూ[3]ఫలం
బన సర్వంకషముక్ మహావిషము నాహారించె హేలాగతిక్. 242

వ. అ య్యవిరళ గరళ దహన పాన సమయంబున. 243

మ. కదలంబాఅవు పాఁపపేరు లొడలక్ ఘర్మాంబు జాలంబు పు
ట్టదు నేత్రంబులు నెఱ్ఱగావు నిజ జూటార్ధేందుఁడుక్ గందఁడుక్
వదనాంభోజము వాడ దా విషము నాహ్వానించుచో డాయుచోఁ
బదిలుం డై కడిసేయుచోఁ [4]దిగుచుచో భక్షింపుచో మ్రింగుచోక్. 244

క. ఉదరము లోకంబులకును, సదనం బగు నెట్టిఁగి శివుఁడు చటుల విషాగ్నిక్
గుదురుకొనఁ గంఠబిలమునఁ, బదిలంబుగ నిలిపె సూక్ష్మ ఫలరసము క్రియక్.

క. మెచ్చిన మచ్చిక గలిగిన, నిచ్చిన నీవచ్చుఁ గాక యిచ్చ నొరులకుం
జిచ్చుఁ గడిఁ గొనఁగ వచ్చునె, [5]చిచ్చఅచూ పచ్చుపడిన శివునకుఁ దక్కక్.

ఆ. హరుఁడు గళమునందు హాలాహలము వెట్టఁ
గప్పు గలిగి తొడవు కరణి నొప్పె
సాధురక్షణంబు సజ్జనులకు నెన్న
భూషణంబు గాదె భూవరేంద్ర ! 247

1. వల్లభి (హ.) 2. నక్కించి (హ.) 3. ఫలంబని (హ.తం.వా.) 4. దిరుగుచో (వా.)
5. చిచ్చఅ రూపచ్చు పడిన (హ. వా.)

వ. తదనంతరంబ. 248

క. గరళంబుఁ గంఠబిలమున, హరుఁడు ధరించుటకు మెచ్చి 'యౌనౌ'ననుచుఁ
హరియు విరించియు నుమయును, సురనాథుఁడు బొగడి రంత సుస్థిరమతితోఁ.

క. హాలాహల భక్షణ కథ, హేలాగతి [1]నైన విన్న నెలమిఁ బఠింపఁ
వ్యాళానల వృశ్చికముల, పాలై చెడ రెట్టి జనులు భయవిరహితు లై. 250

అధ్యాయము - ౮

—: పాలకడలిలో నైరావతాదులు జనియించుట :—

వ. మఱియు నా రత్నాకరంబు సురాసురులు ద్రచ్చు నెడ. 251

క. తెల్లని మేనును నమృతము, [2]జిల్లున జల్లించు పొదుఁగు శిత[3]శృంగములుఁ
బెల్లుగ నర్థుల కోర్కులు, వెల్లి గొలుపు మొదవు పాలవెల్లిం బుట్టెఁ. 252

ఆ. అగ్నిహోత్రి యనుచు నా సురభిని దేవ
మునులు పుచ్చుకొనిరి ముదముతోడ
విబుధ సంఘములకు వెరవుతో నధ్వర
హవులు వెట్టుకొఱకు నవనినాథ ! 253

వ. మఱియు నా జలరాశియందు, 254

క. స చ్చంద్రపాండురం బై, యుచ్చైశ్శ్రవ మనఁగఁ దురగ ముదధి జనించెఁ
బుచ్చికొనియె బలిదైత్యం, డిచ్చఁ గొనం డయ్యె నింద్రుఁ డీశ్వరశిక్షఁ. 255

క. [4]ఒఱపగు నురమును పిఱుదును, నెఱిదోఁకయు ముఖముసిరియు నిర్మలఖురముల్
కుఱుచచెవులుఁ దెలిగన్నులుఁ, దఱచగు కందంబు చూడఁ దగు నా హరికిఁ.

వ. అంత నా పాలకుప్పయందు, 257

క. దంత చతుష్టాహతి నై, లాంతంబులు విఱిగిపడఁగ నవదాత కుభృ
త్కాంతం బగు నై రావణ, దంతావళ ముద్భవించె ధరణీనాథా ! 258

క. తడలేని నడపువడి గల, యొడలును బెను నిడుదకరము నురుకుంభములుఁ
బెడఁగై యువతుల మురిపెపు, నడకలకుఁ మూలగురు వనఁ గజ మొప్పెఁ. 260

వ. మఱియు న త్తరంగిణీవల్లభు మథింపు నయ్యెడ.

1. విన్ననైన (హ.) 2. ఝిల్లున (హ.) 3. శృంగములఁ (హ.) 4. పరపగు (క.చ.ట.డ.)

తే. ఎల్ల ఋతువులయందు నెలరారి పరువ మై
యింద్రు విరులతోఁట కేపు దెచ్చి
కోరి వచ్చువారి కోర్కుల నీనెడు
వేల్పుభ్రమాను పాలవెల్లిఁ బుట్టె. 261

వ. మఱియునుం గొండకవ్వంబునం గడలి మథింప నప్సరోజనంబు జనించె. అంత,

క. క్రొక్కారు మెఱుఁగు మేనులుఁ, గ్రిక్కిరిసిన చన్నుఁగవలుఁ గ్రిస్సిన నడుముల్
బిక్కటిలి యున్న తుఱుములుఁ, జక్కని చూపులును దివిజసతులకు నొప్పెన్. 263

వ. మఱియు నా రత్నాకరంబునందు సుధాకరుం డుద్భవించి, విరించి యనుమతం
బునఁ దన యథాస్థానంబునం బ్రవర్తించుచుండె. అంత, 264

క. తొలుకారు మెఱుఁగుకైవడి, తళతళ యని మేసు మెఱయ ధగధగ యనుచున్
గలుముల నీనెడు చూపుల, చెలువంబుల మొదలిపెంకి సిరి పుట్టె నృపా! 265

సీ. పాలమున్నీటిలోపలి మీఁది మీఁగడ మిసిమి జిడ్డునఁజేసి మేనువడసి
క్రొక్కారుమెఱుఁగుల కొనల తళుకుల మేనిచేగల నిగ్గుమెఱుఁగు చేసి
నాఁడునాఁటికిఁ బ్రోది నవకంపుఁ దీఁగెల నునుఁబోద నెయ్యంబు నూలుకొలిపి
క్రొవ్వారు కెందమ్మి కొలఁకులఁ బ్రొద్దునఁ బొలసిన వలపులఁ బ్రోదివెట్టి

తే. పసిఁడిచంపకదామంబు [1]బాగుఁ గూర్చి
వ్రాలు క్రొన్నెల చెలువున వాఁడి దీర్చి,
జాణతనమునఁ జేతుల [2]జిడ్డు విడిచి
నలువ యీ కొమ్మ నొగిఁ జేసినాఁడు నేఁడు. 266

క. కెంపారెడు నధరంబును, జంపారెడి నడుము సతికి శంపారుచులన్
సొంపారు మోమునఁ గన్నులుఁ, బెంపారుచు నొప్పుఁ గొప్పుఁ బిరుదును గుచముల్. 268

వ. అని జనులు పొగడుచుండ,

సీ. తరుణికి మంగళస్నానంబు సేయింతు మని పెట్టె నింద్రుఁ డనర్ఘమైన
మణిమయపీఠంబు మంగళవతు లైన వేలుపుగరితలు విమల తోయ
పూర్ణంబు లై యున్న పుణ్యాహ కలశంబు లిడిరి పల్లవముల నిచ్చె భూమి
కడిని గోవులు పంచగవ్యంబులను నిచ్చె మలసి వసంతుఁడు మధువు నొసఁగె

1. బాగుఁబెట్టి (హ.) 2. జాడదీర్చి (హ.)

తే. మునులుఁ గల్పంబుఁ జెప్పిరి మొగిలుగములు
పణవ గోముఖ కాహళ పటహ మురజ
శంఖ వల్లకి వేణు నిస్వనము నిచ్చె,
పాడి రాడిరి గంధర్వపతులు సతులు. 269

క. పండిత సూక్తులతోడుతఁ, దుండంబులు సాఁచి తీర్థతోయము లెల్లన్
[1]గుండముల ముంచి దిగ్వే, దండంబులు జలకమార్చెఁ దరుణీమణికిన్. 270

సీ. కట్టంగ పచ్చని పట్టుపుట్టము దోయి ముదితకుఁ దెచ్చి సముద్రుఁ డిచ్చె
మత్తాళినికరంబు మధు వాన మూఁగిన వైజయంతీ మాల వరుణుఁ డిచ్చెఁ
గాంచన కేయూర కంకణ కింకిణీ కటకాదులను విశ్వకర్మ యిచ్చె
భారతి యొక మంచి తారహారము నిచ్చెఁ బాణిపద్మము నిచ్చెఁ బద్మభవుఁడు

ఆ. కుండలివ్రజంబు కుండలముల నిచ్చె
శ్రుతులు భద్రమైన నుతులు నేసె
నెల్ల లోకములకు నేలికసాని వై
బ్రతికె దనుచు దిశలు పలికె నధిప! 271

వ. మఱియును. 272

సీ. పలుకుల నమృతంబు చిలుక నెవ్వానితో భాషించు నతఁడె పో బ్రహ్మ యనఁగ
నెలయించి కెంగేల నెవ్వని వరియించె వాఁడె లోకములకు వల్లభుండు
[2]మెయిదీఁగె నెవ్వని మేనితోఁ గదియించె వాఁడె పో పరమ సర్వజ్ఞమూర్తి
నెలఁతుక యెప్పుడు [3]నివసించు నేయింట నా యిల్లు పర మగు నమృతపదము

ఆ. నెలఁత చూపు వాఁయి నె చ్చోటి కచ్చోటు
జిష్ణు ధనద ధర్మ జీవితంబు
కొమ్మ పిన్ననగవు గురుతరదుఃఖ ని
వారణంబు సృష్టికారణంబు. 273

వ. మఱియు న క్కొమ్మ నెమ్మనంబున. 274

సీ. భావించి యొకమాటు బ్రహ్మాండమంతయు నాటల బొమ్మరిల్లని తలంచుఁ
బోలించి యొకమాటు భువనంబు లన్నియుఁ దన యింటిలో దొంతులని తలంచుఁ
[4]బాటించి యొకమాటు బ్రహ్మాది సురలను దన యింటిలో బొమ్మ లని తలంచుఁ
గొనకొని యొకమాటు కుంభినీచక్రంబు నలవడ బొమ్మపీఁటని తలంచు

1. దుండముల (హ.) 2. మైదీఁగె (హ.) 3. నేయింట వసియించె (హ.) 4. ప్రాపించి (హ.)

ఆ. సొలసి యొక్కమాటు సూర్యేందురోచుల
నచటి దీపకళిక లని తలంచు
[1]భామ యొక్కమాటు భారతీదుర్గల
నాత్మసఖు లటంచు నాదరించు. 275

వ. తదనంతరంబ. 276

ఆ. చంచరీక నికర ఝుంకార నినదంబు
దనరు నుత్పలముల [2]దండ బట్టి
మేఘకోటి నడిమి మెఱుగు బుత్తడి మాడ్కి
సురలనడుమ నిల్చె సుందరాంగి. 277

క. ఆ కన్నులు నా చన్నులు, నాకురు లాపిఱుదు నడుము నాముఖ మా న
వ్యాకారము గని వేల్పులు, చీకాకున బడిరి కలగి శ్రీహరి దక్కన్. 278

వ. అట్లు నిలిచి, దశదిశలం బరివేష్టించియున్న యక్ష రక్ష స్సిద్ధ సాధ్య దివిజ గరుడ
గంధర్వ చారణ ప్రముఖ యూథంబులం గనుంగొని, య ప్పురాణ ప్రౌఢ
కన్యకా రత్నంబు దనమనంబున ని ట్లని వితర్కించె. 279

సీ. ఐదువ నై [3]యుండ నలవడ దొకచోట నొకచోట సవతితో నోర్వరాదు
తగ నొకచోట సంతత వైభవంబుగా దొకచోట [4]వేడిమి నుండబోల
దొకచోట గరుణలే దొక్కింత వెదకిన నొకచోట డగ్గఱి [5]యుంట బెట్ట
నెఱయంగ నొకచోట నిలుకడ చాలదు చర్చింప నొకచోట జడత గలదు

ఆ. కొన్నిచోట్లు కామ గుణగరిష్ఠంబులు
క్రోధసంయుతములు కొన్ని యెడలు
కొన్ని మోహలోభ కుంఠితంబులు కొన్ని
ప్రమద మత్సరానుభావకములు. 280

వ. అని సకల సత్పురుష జనన వర్తనంబులు మానసించి పరిహరించి. 281

సీ. అమర ముత్తైదువ నై యుండవచ్చును వరుసకు సవతు లెవ్వరును లేరు
వెలయంగ నక్షాంత విభవ మీతని యిల్లు శృంగారచందన శీతలుండు
గలగఁ డెన్నఁడు శుద్ధ కారుణ్యమయమూర్తి విమలుండు గదిసి సేవించవచ్చు
నెఱి నాడి తిరుగఁడు నిలుకడ గలవాఁడు సకలకార్యములందు జడత లేదు

1. భాల (వాఁతప్రతులన్నిట) 2. దండవెట్టి (హ.) 3. యుండ దలవడ నొకచోట (హ.)
4. వేడుక (జ.) 5. యుంట బెట్టు (వ్రాఁత ప్రతులు); యుంటబెట్ట (తం.); యుండబెట్ట (వా.)

ఆ. సాధురక్షకుండు షడ్వర్గ రహితుండు
నాథుఁ డయ్యెనేని నడప నోపు
నితఁడె భర్త యనుచు నింతి సరోజాక్షుఁ
బుష్పదామకమునఁ బూజఁ జేసె. 282

క. ఇందీవర దామమున ము, కుందునిఁ బూజించి తనకుఁ గూడి వసింపఁ
మందిరముగఁ ద ద్వ్యక్షము, [1]నంద సలజ్జాసుదృష్టి నాలోకించెఁ. 283

ఆ. మోహరుచులవలన ముద్దియ తలయెత్తు
సిగ్గువలన బాల శిరమువంచు
నింతి వెఱఁగువలన నెత్తదు వంపదు
తనదు ముఖము ప్రాణదయితుఁ జూచి. 284

క. హరి చూచిన సిరి చూడదు, సిరి చూచిన హరియుఁ జూడ సిగ్గును బొందుఁ
హరియును సిరియునుఁ దమలో, సరిచూపులఁ జూడ మరుడుఁ సందడి వెట్టెఁ.

చ. జగములతండ్రి యై దనరు శౌరి జగంబుల తల్లి నిందిరం
దగ సురమందుఁ దాల్చె నటఁ ద త్కరుణారసదృష్టిచేఁ బ్రజల్
మగుడఁగఁ దొంటిభంగి నతిమంగళ సాధిపతిత్వ సంపదఁ
నెగడిన లోకముల్ గని రనేకశుభంబులఁ బొంది రత్తఱిఁ. 286

వ. *అటమున్న యబ్ధిరాజు దనయందు నున్న యమూల్యం బైన కౌస్తుభంబు పేరిటి
యనర్ఘ మణిరాజంబు న య్యంబుజాక్షునకు సమర్పించిన దానిఁ దన వక్షస్థ్సలంబున
ధరించె.అప్పుడ య్యాదిలక్ష్మియు శ్రీవత్సకౌస్తు భవై జయంతీ వనమాలికాది తార
హారాలంకృతంబైన పుండరీకాక్షు వక్షస్థ్సలంబున వసియించె న య్యవసరంబున,

శా. మ్రోసెఁ శంఖ మృదంగ వేణు రవముల్ ము న్నాడి పెం జీఁకటుల్
వాసెఁ నర్తన గానలీలల సురల్ భాసిల్లి రార్యుల్ జగ
ద్వాసుల్ విష్ణుని [2]బ్రహ్మ రుద్ర ముఖరుల్ ద ల్లింగమంత్రంబులం
బ్రాసక్తిఁ వినుతించి రుల్లసిత పుష్పశ్రేణి వర్షింపుచుఁ. 288

క. ఆ పాలవెల్లికూఁతురు, తీపులఁ జూపులను దోఁగి తిలకించి బ్రజల్
చేపట్టిరి సంపదలను, బ్రాపించెను మేలు జగము బ్రతికె నరేంద్రా! 289

క. పాలేటిరాచ కన్నియ, మేలారెడు చూపు లేక మిడుమిడు కంచుం
జాలిం బురబురఁ బొక్కుచుఁ, దూలిరి రక్కసులు కీడు తోఁచిన నధిపా! 290

1. నందంద సలజ్జదృష్టి (తం. వా.) *ఈ వచన మే ప్రాతప్రతి లోను లేదు. 2. బ్రహ్మదేవ ముఖరుల్ (వా.హ.)

వ. [1]వారిధిఁ దరువఁగ నంతట, వారుణి యను నొక్కకన్య వచ్చిన ననురుల్
వారిజలోచను సమ్మతి, వాఁ కైకొనిరి దాని వారిజనేత్రిఁ. 291

వ. మఱియుఁ దరువం దరువ న ప్పయోరాశియందు, 292

సీ. తరుణుండు దీర్ఘదోర్దండుండు కంబుకంధరుఁడు పీతాంబరధారి స్రగ్వి
[2]లాలిత భూషణాలంకృతుం డరుణాక్షుఁ డున్నతోరస్కుఁ డత్యుత్తముండు
నీల కుంచిత కేశ నివహుండు జలధర శ్యాముండు మృగరాజ సత్త్వశాలి
మణికుండలుఁడు రత్నమంజీరుఁ డచ్యుతు నంశాంశ సంభవుం డమలమూర్తి

ఆ. భూరి యాగభాగ భోక్త ధన్వంతరి
యనఁగ నమృతకలశ హస్తుఁ డగుచు
నిఖిల వైద్యశాస్త్ర నిపుణుఁ డాయుర్వేది
వేల్పువెజ్జ కడలి వెడలివచ్చె. 293

వ. తదనంతరంబ. 294

ఆ. అతనిచేత నున్న యమృతకుంభము సూచి
కెరలు వొడిచి సురలఁ గికురువెటి
పుచ్చుకొనిరి యసుర పుంగవు లెల్లను
మాఱులేని బలిమి మానవేంద్ర ! 295

వ. వెండియు. 296

ఆ. చావులేని మందు చక్కఁగ మన కబ్బె
ననుఁచు గడవ యసురు లాచికొనిన
వెఱచి సురలు హరికి మొఱలు వెట్టిరి సుధా
పూర్ణఘటము పోయెఁ బోయె ననుచు. 297

—: శ్రీవిష్ణుమూర్తి మోహినీస్వరూపంబు నొందుట :—

వ. ఇట్లు శరణాగతు లైన వేల్పుల దైన్యంబు వొడగని, భృత్యజన కామదుండగు
న ప్పరమేశ్వరుండు మీరలు దుఃఖింప పలవదు. ఏను నా మాయాబలంబునం జేసి
మీ యర్థంబు మరల సాధించెద. అని పలికె. తత్సమయంబున న య్యమృత
పూరంబు నేము ద్రావుదు మని తమకించు దైత్యదానవ జనంబుల లోపల
నమంగళం బగు కలి సంభవించిన కతంబునఁ, బ్రబలు లగు రక్కసులు
విలోకించి, సత్రయాగంబునందు నడచుచందంబునఁ దుల్యప్రయాస హేతువు

1. వారధి (హ.) 2. లాసిత (తం. వా.)

లగు సురలును సుధా భాగంబున కర్హు లగుటం బంచి కుడుచుట కర్తవ్యంబు. ఇది సనాతన ధర్మంబగుటం జేసి య య్యమృతకుంభంబు విడువుండు అని, దుర్జను లగు నిశాచరులు జాతమత్సరులై తమవార ల వారింపుచున్న సమయంబున. 298

తే. ఒకనిచేత నుండ నొకఁడు బలిష్ఠుఁ డై
పుచ్చికొనిన వానిఁ బొదుగఁ బట్టి
యంతకంటె నధికుఁ డమృతకుంభము నెత్తి
కొంచుఁ బాఱెఁ బరులు గు య్యిడంగ. 299

వ. అంత. 300

సీ. మెత్తని యడుగుల మెఱుగారు జానువు లరఁటికంబముల దో యైన తొడలు
ఘన మగు జఘనంబు కడు లేఁత నడుమును బల్ల వారుణకాంతి పాణియుగముఁ
గడు దొడ్డ[1]పాలిండ్లుఁ గంబుకంఠంబును బింబాధరముఁ జంద్రబింబ ముఖముఁ
దెలి గన్నుఁగవయును నళికుంతలంబును బాలేందుసన్నిభ ఫాలతలము

తే. నమరఁ గుండల కేయూర హార కంక
ణాది లేపార మంజీరనాద మొప్ప
నల్ల నవ్వులఁ బద్మదళాక్షుఁ డసుర
పతుల నణఁగింప నాఁడురూపంబుఁ దాల్చి. 301

వ. ఆ య్యవసరంబున జగన్మోహనాకారంబున. 302

సీ. [2]పాలిండ్లపై నున్న పయ్యెద జాఱించు జాఱించి మెల్లనఁ జక్క నొత్తుఁ
దళుకు తళ్కను గండఫలకంబు లొలయించు నొలయించి కెంగేల నుజ్జగించుఁ
గడు మెఱుంగులువాఱు కడకన్ను లల్లార్చు నల్లార్చి తెప్పల నంద గొలుపు
సవరని దరహాస చంద్రికఁ జిలికించుఁ జిలికించి కెమ్మోవిఁ జిక్కఁబఱుచు

తే. దళితధమ్మిల్ల కుసుమగంధమ్ము నెఱపుఁ
గంకణాది ఝణంకృతుల్ గదలుకొలుపు
నొడలికాంతులు పట్టులే కులుకఁబాఱు
సన్న[3]వలివంపుఁ బయ్యెద చొకళింప. 303

1. పాలింబ్ల (హ.) 2. పాలింళ్ళపై (హ.) 3. వలిపంబు వెలువడి చొకళింప (క. చ. ట. శ. జ. డ.); వలిపంపుఁ బయ్యెద చొకళించి (వా.)

అధ్యాయము — ౯

వ. ఇ ట్లవిధంబున న క్కపట యువతీరత్నంబు జగన్మోహన దేవతయునుంబోలె, నెమ్మొగంబుదావికి మత్తిల్లిన తేఁటి మొత్తంబులం గెలిచి, చిగురుజొంపంబుల నెడగలుగఁ జడియుచు మరియుచుండ రాక్షసవరులు గనుంగొని. 304

సీ. ఔఁ గదే లావణ్య మౌఁ గదే మాధుర్య మౌఁ గదే సతి! నవయౌవనాంగి!
యెటనుండి వచ్చితి వేమి యిచ్ఛించెదు నీ నామ మెయ్యది నీరజాక్షి!
యమర [1]గంధర్వ సిద్ధాసుర చారణ మనుజకన్యలకు నీ మహిమ గలదె
*ప్రాణ చిత్తేంద్రియ పరిమాణ దాయి యై నిర్మించెఁ బో! విధి నిన్నుఁ గరుణ

తే. వనిత! కశ్యపు సంతతివార మేము
భ్రాతలము సురల కే మిద్ధపౌరుషులము
జ్ఞాతులకు మాకు నేకార్థ సంగతులకు
బాలు దీరని యర్థంబు పంచి యిమ్ము. 305

క. సభ యై యుండెద మిందఱ, మభయంబున వచ్చుకొలఁది నమృతంబును నీ
విభరాజగమన! తప్పక, విభజింపు వివక్షపక్ష విరహితమతి వై. 306

వ. అని నిమంత్రించిన దైత్యులం గని,మాయాయువతి రూపుండగు హరి తన వాఁడి చూపుటంపరల వలన వారల తాలుముల నగలించి చిఱునగవు లెగయ మొగ మెత్తి యి ట్లనియె. 307

క. సుందరు లగు పురుషులఁ గని, పొందెడు నాయందు [2]బుద్ధి పుట్టెనె మీకుఁ
బృందారక రిపులారా!, చెందరు కామినుల విశ్వసింపరు పెద్దల్. 308

క. పలుకులు మధు రసధారలు, దలఁపులు నానాప్రకార దావానలముల్
నెలుములు సాలావృకములు, చెలువల [3]నమ్మంగ వేదసిద్ధాంతములే. 309

క. నా నేర్పుకొలఁది మీకును, మానుగ విభజించి యిత్తు మానుఁడు శంకన్
గానిం డనవుడు నిచ్చిరి, దానవు లమృతంపుఁగడవఁ దరుణీమణికిన్. 310

క. ఆ [4]శాంతాలోకనములు, నా శీతలభాషణములు నా లాలితముల్
రాశిపరంపర లగుచును, పాశము లై వారినోళ్ళు బంధించె నృపా! 311

1. గంధర్వవిద్యాధర చారణ (తం.) *నూనం త్వం విధినా ప్రేషితాసి శరీరిణాం సర్వేంద్రియ మనఃప్రీతిం విధాతుం సఘృణేన కిమ్'' అని మూలము (9.5); 2. నిజము పుట్టునె (తం. వా.); ''కథం కాశ్యపదాయాదాః పుంశ్చల్యాం మయి సంగతాః. విశ్వాస పండితా జాతు కామినీషు నయాంతిహి.'' (9.9) 3. నమ్మటలు (తం. వా.) 4. ఆ శాతాలోకనములు (క. ట.)

వ. ఇట్లు సుధాకలశంబు చేత నందుకొని, మందస్మిత భాషణంబుల సుందరీరూపుం డగు ముకుందుండు, మేలు కీడనక నేను బంచియిచ్చిన తెఱంగున నంగీకరిం చుట కర్తవ్యంబు. అనవుడు నగుంగాక యని, సురాసుర[1]దైత్యదానవ సమూహం బుపవసించి, కృతస్నాను లై, హోమంబు లాచరించి, విప్రులకు గో భూ హిరణ్య దానంబులు నేసి, తదాశీఃప్రవచనంబులు గైగొని, ధవళ పరిధాను లై, గంధ మాల్య ధూప దీపాలంకృతం బగు కనక రత్నశాలా మధ్యంబున, బ్రాగగ్ర కుశపీఠంబులం బూర్వదిశాభిముఖులై, పంక్తులు గొనియున్న సమయంబున.

క. శ్రోణీభర కుచయుగభర, వేణీభరములను డస్సి వివిధాభరణ
క్వాణ యయి యువిద వచ్చెను, బాణిసరోజమున నమృత భాండముఁ గొంచున్.

క. భాసుర కుండల భాసిత, నాసా ముఖ కర్ణ గండ నయనాంచల యై
శ్రీసతి యగు సతిఁ గని దే, వాసురయూథంబు మోహ మందె నరేంద్రా!

వ. అప్పుడు. 315

క. అసురుల కమృతము వో యుట, పొసఁగదు పాములకుఁ బాలు పోసినమాడ్కిన్
దొసఁగగు నంచును వేఱొక, దెసనుం గూర్చుండఁ బెట్టె దేవాహితులన్. 316

వ. ఇట్లు రెండు పంక్తులుగా నేర్పఱించి. 317

సీ. వేగిరపడకుఁడీ వినుఁడు దానవులార! తడవుసేయక వత్తు దైత్యులార!
యటు చక్కఁగూర్చుండుఁ డని కన్ను లల్లార్చి చనుఁగవ పయ్యెదఁ జాఱఁ దిగిచి
వదినె[2]మఱందుల వావులు గల్పించి మర్మంబు లెఱలించి మఱుఁగు నేసి
మెల్లని నగవుల మేనులు మఱపించి కడు [3]జాణమాటలఁ గాకువటిచి

ఆ. యసురవరుల నెల్ల నణకించి సురలను
దడవు సేయవలదు ద్రావుఁ డనుచు
వచ్చుకొలఁది నమృతవారి విభాగించెఁ
దరుణి దివిజులెల్లఁ దనిసి పొగడ. 318

వ. అ య్యవసరంబున. 319

సీ. మనకు వేల్పులకును మారాటములు [4]రాక పంచిపెట్టెద నని పణఁతి పూనెఁ
దా నేల తప్పును దప్పదు తరళాక్షి గాక ర మ్మనుచును గణఁకఁ బిల్వ
మఱుమాట లాడదో మఱి చూడకుండునో చనుఁగవ గప్పునో చాలు ననుచు
[5]నొండాడ కలుగుచు నొక్కింత సొలయునో మనయెడఁ గందునో మగువయనుచు

1. "దైత్య యూథపాఃఁ" (మూలము), 2. మఱందలి (హ.) 3. జాడమాటల (హ.)
4. మందట లేకుండఁ బంచి (తం. వా.) 5. నొండెడ కేగునో (తం.)

ఆ. నెలఁత చూడ్కిగముల నీరై కలంగుచుఁ
బ్రణయభంగభీతి బద్ధు లగుచు
నూరకుండ్రి గాని యువిద! తే తెమ్మని
యడుగఁజాల రైరి యసురవరులు. 320

వ. అప్పుడు. 321

మ. అమరవ్రాతములోనఁ జొచ్చి దివిజుం డై రాహు పీయూషపా
నము నేయం గని చంద్రభాస్కరులు సన్నల్ సేయ నారాయణుం
డమరారాతిశిరంబు చక్రహతిఁ దున్మాడెఁ సుధాసిక్తమై
యమరత్వంబునుఁ జెందె [1]మూర్ధము [2]తదన్యాంగంబు నేలంబడెఁ. 322

ఆ. అజుఁడు వానిశిరము నంబరవీథిని
గ్రహము నేసి పెట్టి గారవించె
వాఁడు పర్వములను వైరంబు దప్పక
[3]భానుచంద్రములను బట్టుచుండు. 323

క. ఒకబొట్టు జిక్కకుండఁగ, సకల సుధారసము నమర సంఘంబులకుం
బ్రకటించి పోసి హరి దన, సుకరాకృతిఁ దాల్చె నసురభూరులు బెగడఁగ. 324

—: దేవాసుర యుద్ధము :—

మ. అమరుల్ రక్కసులుం బ్రయాస బల హే త్వర్థాభిమానంబులఁ
సములై లబ్ధవికల్పు లైరి సురలుఁ సంశ్రేయసంయుక్తు లై
రమరారుల్ బహుదుఃఖముం గనిరి తా మత్యంత దోర్గవ్వ లై
కమలాక్షుఁ శరణంబు వేఁడని జనుల్ కల్యాణసంయుక్తులే. 325

అధ్యాయము — ౧౦

క. దానవు లమృతము ద్రావం, బూని పయోరాశిఁ ద్రచ్చి పొగిలిన మాడ్కిఁ
శ్రీనాథ పరాఙ్ముఖు లగు, హీనులు నొందంగఁజాల రిష్టార్థంబుల్. 326

క. శోధించి జలధి నమృతము, సాధించి నిలింపవైరి చక్రుర్గతులఁ
రోధించి సురల కిడి హరి, బోధించి ఖగేంద్రు నెక్కిపోయె నరేంద్రా! 327

క. శుద్ధు లగు సురల కమృతము, సిద్ధించిన నసురవరులు సిడిముడి పడుచుఁ
గ్రుద్ధులు నానాయుధ స, న్నద్ధులు నై యుద్ధమునకు నడిచిరి బలిమిఁ. 328

1. మూర్ధ్నము (హ.) 2. తదీయాంగంబు (తం.) 3. భానుచందురులను (హ.)

క. ధన్యులు వైరోచని శత, మన్యు ప్రముఖులు మదాభిమానులు తమలో
ననోన్యరణము బాహా, సిన్యాసంబులను బేర్చి చేసిరి కడిమిన్. 329

మ. అరుదై కామగమై మయాసురకృతం బై లోకితాలోక్యమై
వర శస్త్రాస్త్ర సమేతమై తరళమై వైహాయసం బై మహా
సుర యోధాన్వితమైన యానమున సంశోభిల్లెఁ బూర్ణేందు సు
స్థిర కాంతిన్ బలి చామర ధ్వజ చమూ దీప్తస్థితిన్ ముందటన్. 330

వ. మఱియు, నముచి, శంబర, బాణ, ద్విమూర్ధ, కాలనాభ, శకుని, నికుంభ, కుంభ, అయోముఖ, ప్రహేతి, హేతి, భూతసంతాప, హయగ్రీవ, కపిల, మేఘదుందుభి, మయ, త్రిపురాధిప, విప్రచిత్తి, విరోచన, వజ్రదంష్ట్ర, తారక, అరిష్ట, అరిష్టనేమి, శుంభ, నిశుంభ, శంకు, శిరోముఖ ప్రముఖులును, పౌలోమ కాలకేయులును, నివాతకవచ ప్రభృతులును, దక్కిన దండయోధులునుం గూడికొని, యరదం బులం, దురంగంబుల, మాతంగంబుల, హరిణంబుల, హరి కిరి కీట జలచరంబు లను, శరభ మహిష గవయ ఖడ్గ గండభేరుండ చమరీ జంబుక శార్దూల గో వృషాది మృగంబులను, గంక గృధ్ర కాక కుక్కుట బక శ్యేన హంసాది విహంగంబులను, దిమి తిమింగిలాది జలచరంబులను, నరులను, నసుర సురని కర వికృత విగ్రహరూపంబులగు జంతువులను నారోహించి, తమకు నడియాలం బులగు గొడుగులు, పడగలు, జోడులు, కైదువులు, పక్కరలు, బొమిడికంబులు మొదలగు పోటుము ట్లాయితంబుగఁ గైకొని, వేఱువేఱు మొనలై, విరోచన నందనుండగు బలిముందట నిలువంబడిరి. దేవేంద్రుఁడు నైరావణారూఢుం డై, వైశ్వానర వరుణ వాయు దండధరాద్యనేక నిర్ఝరవాహినీ సందోహంబులును, దాను నెదురుపడి, పిఱుతివియక మోహరించె. అట్లు సంరంభ సన్నాహ సము త్సాహంబుల రెండు దెఱంగుల వారుం బోరాడు వేడుకల మీఱగు మాటల సందడింపు చున్న సమయంబున. 331

సీ. వజ్ర దంష్ట్రాంచిత వ్యజనంబులును బర్హ్మ చామరంబులు సిత చ్ఛత్రములును,
జిత్రవర్ణ ధ్వజచేలంబులును వాత చలితో త్తరోష్ణీష జాలములును
[3]జప్పుళ్ళ నెసఁగు భూషణ కంకణంబులుఁ జండాంశు రోచుల శస్త్రములును
వివిధ ఖేటకములు [4]వీరమాలికలును బాణపూర్ణము లైన తూణములును

1. విన్యాసంబులను బేర్మివెలసిరి కడిమిన్ (హ.) 2. ద్విమూర్ధ్న (హ.) 3. చప్పుళ్ళనొనఁగు కంకణ భూషణంబులు (హ.) 4. వీరమాలికెలును (హ.)

ఆ. నిండి పెచ్చు రేఁగి నిర్జరాసురవీర
సైన్యయుగ్మకంబు చాల నొప్పె
గ్రాహతులతోడఁ [1]గలహాంబునకు వచ్చు
సాగరములభంగి జనవరేణ్య ! 332

క. భేరీ భాంకారంబులు, వారణ ఘీంకారములును వర హరి హేషల్
భూరి రథనేమి రవములు, ఘోరము లై [2]పెల్లగించెఁ గుల శైలములన్. 333

వ. ఇ వ్విధంబున నుభయ బలంబులు మోహరించి, బలితో నింద్రుండును, దారకునితో గుహుండును, హేతితో వరుణుండును, బ్రహేతితోడ మిత్రుండును, గాలనాభుని తోడ యముండును, మయునితో విశ్వకర్మయు, త్వష్టతో శంబరుండును, సవిత తోడ విరోచనుండును, పరాజిత్తుతో సముచియు, వృషపర్వునితో నశ్వినీదేవత లును, బాణాది బలిపుత్ర శతంబుతో సూర్యుండును, రాహువుతో సోముండును, బులోముతో ననిలుండును, నిశుంభ శుంభులతో భద్రకాళీదేవియును, జంభుని తోడ వృషాకపియును, మహిషునితో విభావసుండును, బ్రహ్మపుత్రులతోడ నిల్వల వాతాపులును, గామదేవునితోడ దుర్మర్షణుండును, మాతృగణముతోడ నుత్కలుం డును, శుక్రునితోడ బృహస్పతియును, నరకునితో శనైశ్చరుండును, నివాత కవచులతో మరుత్తులును, గాలకేయులతోడ వసువులును నమరులును, [3]క్రోధవశ పౌలోములతో రుద్రవిశ్వేదేవగణంబులును, ని వ్విధంబునఁ గలిసి పెనంగి, ద్వంద్వయుద్ధంబు నేయుచు, మఱియు రథికులు రథికులను, బదాతులు పదాతు లను, వాహనారూఢులు వాహనారూఢులం దాఁకి, సింహనాదంబులు నేయుచు, నట్టహాసంబు లిచ్చుచు, నాహ్వానంబు లొసంగుచు, ననోన్య తిరస్కారంబులు నేయుచు, బాహునాదంబుల విజృంభించుచుఁ, బెను బొబ్బల నుబ్బిరేఁగుచు, హుంకరింపుచు, నహంకరింపుచు, ధనుర్గుణంబులఁ డంకరింపుచు, శరంబుల నాఁటింపుచుఁ, బరశువుల నఱుకుచు, జక్రంబులం జెక్కుచు, శక్తులం దును ముచుఁ, గశలం గొట్టుచుఁ, గుఠారంబులం బొడుచుచుఁ, గదల నడచుచుఁ, గరం బులం బొడుచుచుఁ, గరవాలంబుల వ్రేయుచుఁ, బట్టసంబుల నొంచుచుఁ, బ్రాసంబులం దెంచుచుఁ, బాశంబులఁ గట్టుచుఁ, బరిఘంబుల మొత్తుచు, ముసలం బుల మోఁదుచు, ముద్గరంబులఁ జదుపుచు, ముష్టివలయంబుల ఘట్టింపుచుఁ, దోమరంబుల నుఱుముచు, శూలంబులఁ జిమ్ముచు, నఖంబులం జీరుచుఁ, దరు

1. గదనంబునకు వచ్చు (చ.) 2. పెల్లగిల్లెఁ గులశైలంబుల్ (హ.) 3. క్రోధవశులైన పౌలోములతో (హ.) పౌలోములతో విశ్వేదేవగణంబును, గ్రోధవశులతో రుద్రులును (తం.వా.)

శైలంబుల రువ్వుచు,నుల్మకంబులం [1]జూడుచు, నిట్లు బహువిధంబులం గలహ విహారంబులు సలుపు నవసరంబున, భిన్నంబు లైన శిరంబులును, విచ్ఛిన్నంబు లైన కపాలంబులును,వికలంబు లైన కపోలంబులును,జిక్కులువడిన కేశబంధంబులును,భగ్నంబు లైన దంతంబులును, గృత్తంబు లైన భుజంబులును, ఖండితంబు లైన కరంబులును, విదళితంబు లైన మధ్యంబులును, వికృతంబు లైన వదనబింబంబులును,వికలంబు లైన నయనంబులును, వికీర్ణంబు లైన కర్ణంబులును, విశీర్ణంబు లైన నాసికలును, విటిగిపడిన యూరుదేశంబులును,విత్థంబు లైన పదంబులును, జినిగిన కంకటంబులును, వ్రాలిన కేతనంబులును, గూలిన చక్రంబులును, మ్రొగ్గిన గజంబులును, నుగ్గైన రథంబులును,నుఱుమైన హయంబులును, జిందఅవందఅ లైన భటసమూహంబులును, [2]బ్రాణంబులఁ బొరలెడు మేనులును, నబ్బి యాడెడు భూతంబులును, బాఱెడు రక్తప్రవాహంబులును, గట్టలు గొన్న మాంసంబులును, నెగసి తిరిగెడి [3]కేబరంబులును, గలకలంబులు నేయు కంక గృధ్రాది విహంగంబులు నై యొప్పున పో రతిఘోరం బయ్యె. అప్పుడు, 334

శా. నాకాధీశుఁ బదింట మూఁట గజము న్నాల్గింట గుఱ్ఱంబుల
న్నేకాగ్రంబున సారథిం జొనిపె దైత్యేంద్రుండు [4]వీఁక వియ
ల్లోకాధీశుఁడు ద్రుంచె నన్నిటిని దోడ్తో నన్ని భల్లంబులఁ
రాకుండఁ రిపువర్గముం దునిమె [5]గీర్వాణుల్ నుతింపఁ వెసఁ. 335

సీ. తన తూపు లన్నియుఁ దరమిడి శక్రుండు నటికిన జోడు విన్ననువు మెఱసి
బలి [6]మహాశక్తిఁ జేపట్టిన నదియును నతఁడు ఖండించె నత్యద్భుతముగ
మఱి ప్రాస శూల తోమరములు గైకొన్నఁ దోడ్తోన నవియును దునిమివైచె
నంతటఁ బోక యెయ్యది వాఁడు [7]సంధించెఁ దొడరి తా నదియును దుమురునేసె

ఆ. నసురభర్త విరథుఁ డై పోయి పగఱ్కుఁ
గానఁబడక వివిధ కపటవృత్తి
నేర్పు మెఱసి మాయ నిర్మించె మింటను
వేల్పుగములు [8]సూచి వెఱఁగుపడఁగ. 336

1. చూరిడుచు (తం.) 2. ఒరలెడు కొఱప్రాణంబులును (తం. వా.) 3. కబంధంబులును (తం. వా.) 4. దా నాకస, ల్లోకాధీశుఁడు (వా.) సువ, ల్లోకాధీశుఁడు (హ.) 5. గీర్వాణారి యెగ్గింపఁగన్ (హ.) గీర్వాణారి యగ్గింపఁగన్ (తం. వా.) 6. మహాశక్తి చేఁ బట్టిన (హ.తం.వా.) 7. సాధించె (హ.) 8. గూడి (క.చ.ట.త.)

వ. ఇట్లు దానవేంద్రుని మాయావిశేష విధానంబున సురానీకంబులపై బర్వతంబులు వడియె. దావాగ్ని దందహ్యమాన తరు విస్ఫులింగంబులు గురిసె.[1]శిఖిశిఖాసారంబులు గప్పె. మహోరగ దందశూకంబులు గఱచె.వృశ్చికంబులు మీఁదె. వరాహ వ్యాఘ్ర సింహంబులు కదిసి,విదళింపం దొరకొనియె. వనగజంబులు మట్టి మల్లాడం జొచ్చె. శూలహస్తులు, దిగంబరులు నై,బలురక్కసులు శతసహస్ర సంఖ్యలు భేదన చ్ఛేదన భాషణంబు లాడం దొడంగిరి. వికృతవదనులు గదాదండధారులు నాలంబిత కేశభారులు నై, యనేక రాక్షసవీరులు "పోనీకు పోనీకుఁడు, తును ముండని" వెనుతగిలిరి. వర్షగంభీర నిర్ఘాత సమేతంబు లైన జీమూత సంఘాతంబులు,వాతాహతంబు లై యుప్పతిల్లి,నిప్పుల కుప్పలు,మంటల ప్రోవులుం గురిసె. మహాపవన విజృంభితంబై నకార్చిచ్చు ప్రళయానలంబుచందంబునం దరికొనియె. ప్రచండ ఝంఝానిలప్రేరిత సముత్తుంగ తరంగావర్త భీషణం బైన మహార్ణవంబు, చెలియలికట్ట దాఁటి వెల్లివిరిసినట్లయ్యె. ఆ సమయంబునఁ బ్రళయ కాలంబునుం బోలె మిన్ను మన్ను రేయుంబగ లని యెఱుంగరా దయ్యె. అ య్యవసరంబున. 337

క. ఆ యసురేంద్రుని బహుతర, మాయా జాలంబులకును మా ఱెఱుఁగక వ
జ్రాయుధ ముఖరాదిత్యు ల, పాయంబునుఁ బొంది చిక్కువడిరి సరేంద్రా! 338

339

వ. అప్పుడు.

క. ఇ య్యసురలచేఁ జిక్కితి, మెయ్యది దెరు వెందుఁ జొత్తు మిటు వోలయఁగదే
యయ్యా! దేవ! జనార్దన!, కుయ్యో! మొట్టో! యటంచుఁ గూయిడి రమరుల్. 341

వ. అట్లు మొఱయిడు నవసరంబున.

మ. విహగేంద్రాసన రూఢుఁ డై మణి రమా విభ్రాజితోరస్కుఁ డై
బహు శస్త్రాస్త్ర రథాంగ సంకలితుఁ డై భాస్వ త్కిరీటాది దు
స్సహుఁ డై నవ్య పిశంగచేల ధరుఁ డై సంపుల్ల పద్మాక్షుఁ డై
విహితాలంకృతితోడ మాధవుఁడుఁ దా వేంచేసె న చ్చోటికిన్. 342

చ. అసురుల మాయ లన్నియును నబ్జదళాక్షుఁడు వచ్చినంతటన్
గసిబిసి యై నిరర్థ మయి గ్రక్కునఁ బోయెను నిద్రనొంది సం
తసమున మేలుకొన్న గతిఁ గాంచి చెలంగిరి వేల్పు లందఱుం
బసచెడ కేల యుండు హరిపాద [2]పరిస్మృతి సేయ నాపదల్. 343

1. సటంక శిఖర నికర శిలాసారంబులు (తం.వా.); శిలాస్సటంక శిఖరాః (మూలము 10-46).
2. పరిష్కృతిసేయ (హ.)

వ. ఆయ్యెడ. 344

ఆ. కాలనేమి ఘోర కంఠీరవము నెక్కి
తార్క్ష్యశిరము భూలధార బొడువ
నతని పోటుముట్టు హరి కేల నంకించి
దాన జావబొడిచె దానవునిని. 345

క. పదపడి మాలి సుమాలులు, బెదరించిన దలలు ద్రుంచె బృథు చక్రహతిన్
గదగొని గరుడుని తెక్కలు,చెదరించిన మాల్యవంతు శిరమున్ ద్రేసెన్. 346

అధ్యాయము — ౨౦

వ. ఇట్లు పరమపురుషుం డగు హరి చరణా పరత్వంబున బ్రత్యుపలబ్ధమనస్కులయిన వరుణ వాయు వాసవ ప్రముఖులు పూర్వంబున నెవ్వరెవ్వరితో గయ్యంబు సేయుదురు, వారు వారలం దలపడి నొప్పించిరి.అయ్యవసరంబున.

క. బాహు బలంబున నింద్రుడు, సాహసమున బలిని గెలువ సమకట్టిన స
న్నాహమున వజ్ర మెత్తిన, హా హా నినదంబు సేసి రఖిలజనంబుల్. 348

వ. ఇట్లు సముద్యత భీకరహస్తుం డై, యింద్రుడు తన పురోభాగంబునం బరాక్ర
మించుచున్న విరోచనునందను నుపలక్షించి యి ట్లనియె. 349

మ. జగతిన్ వైరి మొఱంగి గెల్చు టదియున్ శౌర్యంబె ధైర్యంబె తా
మగవా డయ్యును దన్ను దా నెఱిగి సామర్థ్యంబునుం గల్గియున్
బగవానిం గని డాగెనేని మెయి సూపంజాల డేనిం గటా !
నగరే బంధులు, దిట్టరే బుధులు, కన్యల్ గూర్తురే దానవా ! 350

ఉ. మాయల్ నేయగరాదుపో ! నగవులే మాతోడి పోరాటముల్ ?
దాయా ! చిక్కితి వ్రక్కలించెద గన ద్దంభోళి ధారాహతిన్
నీ యిష్టార్థము లెల్ల జూడుము వెస న్నీ వారలం గూడుకో
నీ యాటోపము నిర్జరేంద్రు డడచున్ నేఁ డాజిలో దుర్మతీ ! 351

వ. అని పలికిన వజ్రితో విరోచనునందనుం డి ట్లనియె. 352

చా. నీవే పోటరివే సురేంద్ర ! తెగడ న్నీ కేల గెల్పోటముల్
లేవే యెవ్వరిపాల బోయినవి మేల్కొదుల్ విరించ్యాదులున్
ద్రోవంజాలుదు రె వ్విధానమున సంతోషింప శోకింప నా
దైవం బేమి కరస్థలామలకమే దర్పోక్తులుం బాడియే. 353

1. గెల్చుట యిసి (తం.); గెల్చుటదియున్ (వా.)

ఆ. జయము లపజయములు సంపద లాపద
లనిలచలిత దీపికాంచలములు
చంద్రకళలు మేఘచయము తరంగలు
మెఱుఁగు లమరవర్య! మిట్టిపడకు. 354

వ. అని యిట్లాక్షేపించి. 355

క. వీరుఁడు దానవనాథుఁడు, నారసములు నింద్రు మేన నాఁటించి మహా
ఘోరాయుధ కల్పము లగు, శూరాలాపములు నెవులఁ జొనిపెఁ మరలఁ. 356

వ. ఇట్లు తథ్యవాది యైన బలిచే నిరాకృతుం డై. 357

క. శత్రువు నాక్షేపంబునఁ, దోత్రాహత గజముభంగిఁ ద్రుళ్ళుచు బలి నా
వృత్రారి వీచి వై చిన, గోత్రాకృతి నతఁడు నేలఁ గూలె నరేంద్రా! 358

క. చెలికాని పాటు గనుఁగొని, బలిసఖుఁ డగు జంభుఁ డతుల బాహాశక్తిఁ
జెలితనము సాల నెఱపుచు, నిలు నిలు మని వీఁకఁ దాఁకె నిర్జరనాథుఁ. 359

క. పంచానన వాహనుఁ డై, చంచద్గద జంభుఁ డెత్తి శైలారినిఁ దా
కించి సురేభంబును నొ, ప్పించి విజృంభించి యార్చి పేర్చెం గడిమిఁ. 360

క. వీఁక చెడి ఘన గదాహతిఁ, దోఁకయుఁ గదలింపలేక దుస్సహపీడఁ
ద్రోఁకరిలఁ బడియె నేలను, సోఁ కోర్వక దిగ్గజంబు సుడిసుడి గొంచుఁ. 361

వ. ఆయ్యెడ. 361

క. సారథి వేయు హయంబుల, [1]తే రాయితపఱిచి తేర దేవేంద్రుఁడు దా
నారోహించెను దైత్యుఁ డు, దారత మాతలిని శూలధారం బొడిచెఁ. 363

ఆ. శూలనిహతి నొంది స్రుక్కుచు నొచ్చిన
సూతు వెఱకు మంచు సురవిభుండు
వాని శిరము దునిమె వజ్రఘాతంబున
దైత్యసేన లెల్లఁ దల్లడిలఁగ. 364

చ. చని సురనాథుచేఁ గలన జంభుఁడు సచ్చుట నారదుండు చె
ప్పిన విని వాని భ్రాతలు గభీరబలాధికుఁ డా బలుండు పా
క నముచు లా పురందరునిఁ గాంచి ఖరోక్తులఁ దూలనాడుచుఁ
ఘన జలధారల న్నగము గప్పిన చాడ్పునఁ గప్పి రమ్మలఁ. 365

1. తేరాయత్తంబుసేసె (హ.)

సీ. విబుధలోకేంద్రుని వేయుగుఱ్ఱంబుల నన్ని కోలల బలుం డదర నేనె
నిన్నాట మాతలి నిన్నాట రథమును నారీతి నింద్రు ప్రత్యంగకముల
వేధించెఁ బాకుండు వింట వాఁ డస్త్రంబు లేయుట దొడుగుట యెఱుఁగరాదు
కనకపుంఖంబుల కాండంబు లొక పదియేనింట నముచియు నేసి యార్చె

ఆ. బలిమి నిట్లు ముగురు పగవాని రథసూత
[1]సహితు ముంచి రస్త్రజాలములను
వనజలోక సఖుని వానకాలంబున
మొగిలుగములు ముసుఁగ [2]మూఁగినట్లు. 366

వ. అ య్యవసరంబున. 367

మ. అమరారాతుల బాణజాలముల పా లై పోయితే చెల్ల రే
యమరాధీశ్వర! యంచు [3]భిన్నతరు లై యభోధిలోఁ జించల
త్వమునం గ్రుంకు వణిగ్జనంబుల క్రియం దై త్యాధిపవ్యూహ మ
ధ్యమునం జిక్కిరి వేల్పు లందఱు విప ద్ధ్వానంబులఁ జేయుచుఁ. 368

శా. ఓహో దేవతలార! కుయ్యిడకుఁ డే నున్నాఁడ నం చంబుభృత్
వాహుం డా శరబద్ధ పంజరము నంతం బించి తేజంబునఁ
వాహోపేత రథంబుతోడ వెలికిఁ వచ్చెఁ నిశాంతోల్లస
న్మాహాత్మ్యంబునఁ దూర్పునం బొడుచు నా మార్తాండు చందంబునఁ. 369

వ. ఇట్లు వెలువడి. 370

చ. విఱిగినసేనఁ గాంచి సురవీరుఁ డొహో యని బిట్టు చీరి వ్ర
మ్మఱఁ బురికొల్పి పాక బల మస్తకముల్ నిశితాస్త్రధారల
న్నెఱసిన తీక్ష్ణవజ్రమున నేలకు వ్రాల్చెను వాని చుట్టముల్
వెఱచిరి తచ్చమూపతులు విహ్వలు లై చెడి పాఱి రార్తితో. 371

వ. అప్పుడు నముచి నిలువంబడి. 372

మ. తన చుట్టంబులఁ జంపె వీఁ డనుచు నుద్య త్కోపభోకాత్మఁ డై
కనకాంతంబును నశ్మసారమయముఁ ఘంటాసమేతంబు నై
జనదృగ్దుస్సహ మైన శూలము నొగిఁ సారించి వైచెఁ సురేం
ద్రునిపై దీన హతుండ వౌ దని మృగేంద్రుం బోలి గర్జించుచుఁ. 373

1. సహితముగను శస్త్రజాలములను (హ.) 2. ముంచునట్లు (తం.) 3. భిన్నతనులై (హ.) భిన్నతరులై (తం. వా.)

శా. ఆకాశంబున వచ్చు శూలమును జంభారాతి ఖండించి నా
నా కాండంబుల వాని కంఠము దెగన్ దంభోళియున్ వైచె న
స్తోకేంద్రాయుధమున్ సురారిగళమున్ ద్రుంపంగలే దయ్యె వాఁ
డాకంపింపక నిల్చె దేవవిభుఁ డత్యాశ్చర్యమున్ బొందఁగన్. 374

వ. ఇట్లు నిలిచియున్న నముచిం గనుంగొని వజ్రంబు ప్రతిహతం బగుటకు శంకించి, బలభేది తన మనంబున. 375

సీ. కొండల రెక్కలు ఖండించి వైచుచో వజ్ర మెన్నఁడు నింత వాఁడి నెడదు
వృత్రాసురాదుల విదళించె నీ పవి తిరుగ దెన్నఁడు పగ దీర్చి కాని
యింద్రుఁడఁ గానొకో యేను దంభోళియుఁ గాదొకో యిది ప్రయోగంబు చెడెనొ
దనుజాధముఁడు మొనతాఁకు దప్పించెనో భిదురంబు నేఁ డేల బెండువడియె

ఆ. నను వజ్రి వగవ నార్ద్రిశుష్కంబులఁ
జావకుండఁ దపము [1]సలిపె నీతఁ
డితర మెద్ది యైన నింద్ర ప్రయోగింపు
వైళ మనుచు దివ్యవాణి పలికె. 376

వ. ఇ ట్లుపదేశించిన దివ్యవాణి పలుకు లాకర్ణించి యింద్రుండు. 377

ఆ. ఆత్మబుద్ధిఁ దలఁచె నార్ద్రంబు శుష్కంబు
గాని సాధనంబు ఘేన మనుచు
[2]నదియ వైచి దాన నమరులు మెచ్చంగ
నముచి శిరముఁ ద్రుంచె నాకవిభుఁడు. 378

వ. అ య్యవసరంబున. 379

సీ. పురుహూతు నగ్గించి పుష్పాంజలులు సేసి మునులు దీవించిరి ముదముతోడ
గంధర్వ ముఖ్యులు ఘనులు విశ్వావసుఁడును పరావసుఁడు నిం పెనయఁ బాడి
రమరాంగనాజను లాడిరి దేవతా దుందుభులును ద్రోసె దురములోన
వాయు వహ్ని కృతాంత వరుణాదులును [3]బ్రతి ద్వంద్వులు గెల్చి రుద్దండవృత్తి

తే. నల్పమృగముల సింహంబు లట్ల తోలి
రమరవర్యులు దనుజుల నదటువాయ
నజుఁడు వుత్తేర నారదుఁ డరుగుదెంచె
దైత్య హరణంబు వారింప ధరణినాథ! 380

1. సలిపె నకట (హ.) 2. అదియ వైచెఁ దాన (హ.) 3. ప్రీతి ద్వంద్వుల గెల్చి (హ.)

వ. వచ్చి సురలకు నారదుం డి ట్లనియె. 381

శా. సిద్ధించెన్ సురలార! మీ కమృతమున్ శ్రీనాథసంప్రాప్తు లై
వృద్ధిం బొందితి రెల్ల వారలును విద్వేషుల్ మృతింబొంది రీ
యుద్ధం బేటికి నింక; జాలి; బనిలే దోహో పురే యంచు సం
బద్ధాలాపము లాడి మాన్చె సురలం బాండవ్య వంశాగ్రణీ! 382

వ. ఇట్లు నారదవచన నియుక్తు లై, రాక్షసులతోడి సంగ్రామంబు సాలించి, సకల దేవముఖ్యులును ద్రివిష్టపంబునకుం జనిరి. హతశేషు లై న దైత్యదానవులు, [1]విపన్నుం డైన బలిం దోడ్కొని, పశ్చిమ శిఖరి శిఖరంబు; జేరిరి. విధ్వంసమాన కంధరు లై, వినష్టదేహు లగు యామినీచరుల నెల్లను శుక్రుండు మృతసంజీవని విద్య పెంపునంజేసి బ్రతికించె. బలియును భార్గవానుగ్రహంబున విగత శరీర వేదనుండై, రాజితుండయ్యును, లోకత త్త్వ [2]విచక్షణుం డగుటంజేసి దుఃఖింపక యుండె. అని చెప్పి రాజునకు శుకుం డి ట్లనియె. 383

అధ్యాయము — ౧౭

సీ. కై లాసగిరిమీ; ద ఖండేందుభూషణుం డొకనా; డు కొలువున నున్న వేళ
నంగన యై విష్ణు; డసురుల వంచించి సురలకు నమృతంబు చూఅలిడుట
విని దేవియును దాను వృషభేంద్రగమను; డై కడువేడ్క భూతసంఘములు గొలువ
మధుసూదనుం డున్న మందిరంబున కేగి పురుషోత్తమునిచేత; బూజ లొంది

తే. తాను గూర్చుండి పూజించె దనుజవైరి
కుశలమే మీకు మాకును గుశలమనుచు
మధురభాషల హరిమీ; ద మైత్రి నెఱపి
హరు; డు పద్మాక్షు; జూచి యి ట్లనియె; బ్రీతి. 384

సీ. దేవ! జగన్మయ! దేవేశ! జగదీశ! కాల! [3]జగద్వ్యాపకస్వరూప!
యఖిల భావములకు [4]నాత్మయు హేతువు నై న యీశ్వరు; డ [5]వాద్యంతములును
మధ్యంబు బయలును మఱి లోపలయు లేక పూర్ణమై యమృతమై భూరి సత్య
మానంద చిన్మాత్ర మవికార మాద్య మనన్య మశోకంబు [6]నగుణ మఖిల

1. విష్ణుండై న (తం.) 2. లోకకాల (హ. తం.) 3. జగద్రూపక (హ.) 4. భూతములకు (తం. వా.) 5. ఆద్యంతములకు (హ.తం.వా.) 6. నఖిలగుణము (హ.)

తే. సంభవ స్థితి [1]లయముల సంగరహిత
మైన బ్రహ్మంబు నీవ నీ యంఘ్రియుగము
నుభయ సంగ విసృష్టు లై యున్న మునులు
కోరి కైవల్యకాము లై కొల్తు రెపుడు. 385

సీ. భావించి కొందఱు బ్రహ్మంబు నీ వని తలపోసి కొందఱు ధర్మ మనియుఁ
జర్చించి కొందఱు స దస దీశ్వరుఁడని సరవిఁ గొందఱు శక్తిసహితుఁడనియుఁ
జింతించి కొందఱు చిరతరుం డవ్యయుఁ డాత్మతంత్రుఁడు పరుం డధికుఁడనియుఁ
దొడరి యూహింతురు తుది నద్వయ ద్వయ స దస ద్విశిష్ట సంశ్రయుఁడ వీవు

తే. తలఁప నొక్కింత వస్తుభేదంబు గలదె
కంకణాదుల పసిఁడి యొక్కటియ గాదె
కడలు వెక్కైన వార్ధి యొక్కటియ గాదె
భేద మంచును నిను వికల్పింప వలదు. 386

సీ. యద్వైలాసము మరీచ్యాదు లెఱుంగరు నిత్యుఁడ నై యున్న నేను నెఱుఁగ
[2]న మ్మాయ నంధు లై యమరాసురాదులు వనరెద రఁట యున్నవార లెంత
నే రూపమునఁ బొంద కేపారుదువు నీవు రూపి వై సకలంబు రూపుసేయ
రక్షింపఁ జెఱుపఁ గారణ మైన సచరాచరాఖ్యమై విలసిల్లు దంబరమున

తే. ననిలుఁ డేరీతి విహరించు నట్ల నీవు
గలసి వర్తింతు సర్వాత్మకత్వ మొప్ప
జగములకు నెల్ల బంధమోక్షములు నీవ
నీవ సర్వంబుఁ దలపోయ నీరజాక్ష ! 387

మ. ఘనత న్నీ మగపోఁడుముల్ పలుమఱుం [3]గన్నారముఁ వీనులఁ
నిను విన్నారము చూడ మెన్నఁడును ము న్నీ యాఁడుచందంబు మో
హిని వై దైత్యులఁ గన్నుఁ బ్రామి యమృతం బింద్రాది దేవాళి కి
చ్చిన నీ రూపముఁ జూపుమా కుతుకముఁ జిత్తంబునం బుట్టెడిఁ. 388

క: [4]మగవాఁడ వై జగంబులఁ, [5]దగిలిచి చిక్కఁలను బెట్టు దంటవు నీకున్
మగువతనంబున జగములఁ, దగులముఁ బొందింప నెంతతడవు ముకుందా! 389

వ. అని పలుకుచున్న భూలపాణిచే నపేక్షితుం డై ,విష్ణుండు భావగంభీరంబగు నవ్వు
నివ్వటిల్ల న వ్వామదేవున కి ట్లనియె. 390

1. లయముల దంభకంబు (వా.); లయమూల దంభకంబు (తం.) 2. యన్మాయ (హ.తం.వా.)
3. గన్నారఁ గన్నారమే (హ.వా.) 4. మగవాఁడవయ్యు (తం.) 5. దగులం జిక్కఁలనుబెట్టు (తం.)

శా. శ్రీకంతా ! నిను నీవ యేమఅకుమీ చిత్తంబు రంజించెదన్
నాకద్వేషుల డాఁగురించుటకునై నాఁ డేను గై కొన్న కా
తాకారంబు జగ న్నిమజ్జనము [1]నీ వై చూచెదే జూపెదన్
గైకో నర్హము లంద్రు కాముకులు సంకల్ప [2]ప్రభూతార్థముల్. 391

— : శ్రీహరి తన మోహినీస్వరూపముచేత నీశ్వరుని మోహింపఁజేయుట :—

వ. అని పలికి, కమలలోచనుం డంతర్హితుం డయ్యె. అ య్యుమాసహితుం డైన భవుండు విష్ణుం డేఁ బోయెనో, యెందుఁ జొచ్చెనో, యని దిశదిశలుం గలయ నవలోకించుచుండం దన పురోభాగంబున. 392

సీ. ఒక యెలదోఁటలో నొక వీథి నొక నీడఁ గుచకుంభములమీఁది కొంగు దొలఁగ
గబరికాబంధంబు గంపింప నుదుటిపైఁ జికురజాలంబులు చిక్కువడఁగ
ననుమాన మై మధ్య మల్లాడఁ జెక్కులఁ గర్ణకుండలకాంతి గంతు లిడఁగ
నారోహభరమున నడుగులు దవఁబడఁ దృగ్దీప్తిసంఘంబు దిశలు గప్ప

తే. వామకరమున జాఱిన వలువఁ బట్టి
కనక నూపురయుగళంబు ఘ ల నంగఁ
గంకణంబుల ఝణఝణత్కార మెసఁగ
బంతిచే నాడు ప్రాయంపు బింతిఁ గనియె. 393

వ. కని, మున్ను మగువ మరగి సగమైన మగవాఁ, డమ్మగువ వయో రూప గుణ విలాసంబులు తన్ను నూరింపం, గనుఁగొప్ప వెట్టక తప్పక చూచి, మెత్తనైన చిత్తంబున. 394

శా. ఈ కాంతాజనరత్న మెవ్వరిదొకో యీ యాఁడురూపంబు మున్నే కల్పంబులయందుఁ గాన మజుఁడీ యింతిఁ సృజింపంగఁ దా
లేకుం బొల్ల నిజంబు వల్లభత నీ లీలావతిం జేరఁగా
నే కాంతుండు గలండొ క్రీడలను నా కీ యింతి సిద్ధించునే. 395

వ. అని మఱియుం జెఱకువిలుతుని కోలలు [3]మేరమీఱి దఱుమ, నెఱబిరుదు వెఱఁగుపడం, దెఱవఁ దుఱిమిన తుఱుము బిగిముడి వదలి భుజముల మెడల నదరి చెదరి కుఱులు నొసలి మృగమద తిలకంపు టసలు మసల, విసవిస నగు మొగము మెఱుంగులు దశదిశలం బసలుగొలుపఁ, జిఱునగవు మెఱయ, నునుఁజెమటఁ దడంబడి [4]పులకలుగొన, హృదయానంద కందం బగు కందు

1. నీకై (హ.) 2. సంకల్ప ప్రభావంబులఁ (హ.వా.) సంకల్ప ప్రభూతాత్మముల్ (తం.)
3. మెరవడి దరిసిన (క.ద.) 4. పులకరములు గులకరములుగొన (తం.వా.)

కంబు కరారవిందంబునం దమర్చి, యక్కునఁ జేర్చి, చెక్కున హత్తించి, చుబుకంబు మోపి, చూచుకంబులం గదియించి, నఖంబుల మీటుచు, మెల్ల మెల్లన గెల్లాడు కరకమలములఁ గనక మణివలయములు ఝణఝణ యనం, గుచకలశములు నొకటి నొకటి నొఱయ, నెమ్మ కుడినిం దడంబడఁ, గ్రమ్మన నెగురఁజిమ్ముచు, నెగురజిమ్మి, తనకుఁ దానె కొన్ని చిన్న పన్నిదంబులు చేసికొని, బడుగునడుము బెడసి వడవడ వడంక, నటితి సరులు కలయంబడఁ దిరుగుచుఁ బెనకువలు గొనఁ, జెవులతొడవుల రుచులు కటముల నటనములు సలుపఁ, బవిరి తిరిగి మొడియుచు, నొడిసి కెలంకులం జడియుచు, జడిసి జడను వడక, వలువ నెలవువదలి దిగంబడం, గటిస్థలంబునం గాంచీ కనకమణి కింకిణులు మొరయఁ, జరణకటకములు ఘల్లుఘల్లుమనంగ,మితిదప్పిన మోహాతిరేకం బుప్పొంగ, వెనుకొని యుఱికి పట్టుచుఁ, బట్టి పుడమిఁ బడవైచి, పాటు వెంటనే మింటి కెగసినం, గెంటక కరంబునం గరంబు దిరం బై పలుమఱు నెగయ నడుచుచు, నెగయునెడ దిగంబడుతఱిని, నీలంపు మెఱుంగునిగ్గు సోగపగ్గంబుల వలలు వైచి, రా దిగిచినపగిది వెనకొసంగ విలోకనజాలంబులు నిగిడించుచు, మగిడించుచుఁ, గరలాఘవంబున నొకటి, పది, నూఱు, వేయు నేసి, నేర్పు వాటింపుచు నరుణ చరణకమల రుచుల సుదయశిఖరి శిఖర తరణి కరణి నేయుచు, [1]ముఖచంద్ర చంద్రికలు మండలంబులు గావింపుచు, నెడనెడ నురోజదుర్గ నిర్గత చేలాంచలంబుఁ జక్కనొత్తుచుఁ, గపోలఫలకాలోల ఘర్మజల బిందుబృందంబుల నఖాంతంబుల నోసరింపుచు, నధర బింబారుణ సంభ్రాంత సమాగత రాజకీరంబులం జోపుచు, ముఖసరోజ పరిమళాసక్త మత్తమధుపంబుల నివారింపుచు, మందగమనాభ్యాస కుతూహలాయత్త మరాళ యుగ్మంబులకుం దలంగుచు, విలాసవీక్షణానందిత మయూరమిథునంబులకు నెడఁగలుగుచుఁ, బొదరిండ్ల యూఁబులకుం బోక మలంగుచుఁ, గరకిసలయాస్వాద కాముక కలకంఠ దంపతులకు దూరింపుచుఁ, దీఁగె యుయ్యలల నూఁగుచు, మాధవీమంటపంబు లెక్కుచుఁ, గుసుమ రేణుపటలంబుల గుబ్బళ్లువ్రాకుచు, మకరందస్యంద బిందుబృందం బుత్తరింపుచుఁ, గృతకశైలంబుల నారోహింపుచుఁ, బల్లవ పీఠంబులం బరిశ్రమంబు పుచ్చుచు, లతాసౌధభాగంబులఁ బొడసూపుచు, నున్నత కేతకీస్తంభంబుల నొరగుచుఁ, బుష్పదళ ఖచిత వాతాయనంబులఁ దొంగిచూచుచు, గమలకాండ పాలికల నాలంబించుచుఁ, జంపకగేహళీ మధ్యంబుల నిలువంబడుచుఁ, గదళికాపత్ర వాతంబుల నొఱయు పరాగనిర్మిత సాల

1. ముఖచంద్ర చంద్రికల జంద్రమండలంబులు గావించుచు (తం.వా.)

భంజికానివహంబుల నాదరింపుచు, మణికుట్టిమంబుల మురియుచుఁ, జంద్రకాంత వేదికల నెలయుచు, రత్నపంజర శారికానివహంబులకుం జదువులు చెప్పుచుఁ, గోరినక్రియం జూచుచుఁ,జూచినక్రియ మెచ్చుచు,మెచ్చినక్రియ వెఱఁగుపడు చు, వెఱఁగుపడినక్రియ మఱచుచు, మఱవక యేకాంతం బగు న వ్వనాంతంబున ననంతవిభ్రమంబుల జగన్మోహిని యై విహరింపుచున్న సమయంబున. 396

ఆ. వాలుఁగంటి వాఁడి వాలారుఁ జూపుల
తూలి ధైర్యమెల్ల గోలుపోయి
తఱలి యెఱుకలేక మఱచె గుణంబుల
నాలి మఱచె నిజ గణాలి మఱచె. 397

వ. అప్పుడు. 398

ఆ. ఎగురవైచి పట్ట నెడలేమిఁ జేదప్పి
వ్రాలుబంతిఁ గొనఁగ వచ్చునెడను
బడఁతి వలువ వీడి పడియె మారుతహతిఁ
జంద్రధరుని మనము సంచలింప. 399

మ. రుచిరాపాంగిని వస్త్రబంధనపర౯ రోమాంచ విభ్రాజిత౯
గుచభారానమితం గరద్వయపుటీ గూఢీకృతాంగిం జల
త్కచబంధం గని మన్మథాతురత నాకంపించి శంభుండు ల
జ్జ చలింపం దన కాంత సూడఁ గదిసెం జంద్రాస్య కేల్దమ్మికి౯. 400

ఆ. పదము నేరవచ్చు ఫాలాక్షుఁ బొడగని
చీర వీడిపడిన సిగ్గుతోడ
మగువ నగుచుఁ దరులమాటున డాఁగెను
వేల్పుజేఁడు నబలవెంటఁ బడియె. 401

మ. ప్రబలోద్యత్ కరిణిం గరీంద్రుఁడు రమింప౯ వచ్చులీల౯ శివుం
డబలా! "పోకుము పోకువే" యనుచు డాయం బాటి కెంగేలఁ దాఁ
గబరీబంధము వట్టి సంభ్రమముతోఁ గౌఁగిళ్ళ నూరార్చె నం
త బహిఃప్రక్రియ నెట్టకేనిఁ గదియం ద ద్భావహా నిర్ముక్తయై. 402

సీ. వీడి వెన్నున నాడు వేణీభరంబుతో జఘనభారాగత శ్రాంతితోడ
మాయావధూటి యై మఱలి చూచుచుఁ బాఱు విష్ణు నద్భుతకర్మ వెంటఁ దగిలి
యాశాను మఱల జయించె మరుం డనఁ గరిణి వెఱచను కరి కరణిఁ దాల్చి
కొండలు నేఱులు కొలఁకులు వనములు దాఁటి శంభుఁడు సనం ద న్మహాత్మ

తే. నిర్మ లామోఘ వీర్యంబు నేలమీఁదఁ
బడిన చోఁప్పల్ల వెండియుఁ బై ఁడి యయ్యె
ధరణి వీర్యంబు వడఁ దన్నుఁ దా నెఱింగి
దేవమాయా జడత్వంబుఁ దెలిసె హరుఁడు. 403

క. జగదాత్మకుఁ డగు శంభుఁడు, మగిడెను హరి నెఱిఁగి తనదు మాహాత్మ్యమునఁ
విగత త్రపుఁ డై నిలచెను, మగువతనం బుడిగి హరియు మగవాఁ డయ్యెఁ. 404

ఆ. కాము గెలువవచ్చుఁ గాలారి గావచ్చు
మృత్యుజయము గలిగి మెఱయవచ్చు
నాఁడువారి చూపు టంపఱి గెలువంగ
వశముగాదు త్రిపురవైరి కైన. 405

వ. ఇట్లు పురుషాకారంబు వహించిన హరి హరున కిట్లనియె. 406

సీ. నిఖిలదేవో త్తమ! నీ వొక్కరుఁడు దక్క నెవ్వఁడు నా మాయ నెఱుఁగనేర్చు
మానిని యైన నా మాయచే మునుఁగక ధృతి మోహితుండ వై తెలిసి తీవు
కాలరూపంబునఁ గాలంబుతోడ[1] నా యందును నీ మాయ యధివసించు
నీ మాయ నన్ను జయింపనేరదు నిజ మక్కృతాత్ములకు [2]నెల్ల ననుపలభ్య

తే. యిపుడు నీ నిష్ఠపెంపున నెఱిఁగి తనుచు
సత్కరించిన సఖ్యంబు చాల నెఱపి
దక్షతనయ గణంబులుఁ దన్నుఁ గొలువ
భవుఁడు విచ్చేసెఁ దగ నిజభవనమునకు. 407

శా. పారావారముఁ ద్రచ్చుచో [3]గిరి సముద్వాహార్థ మై కచ్ఛపా
కారుం డైన రమేశువర్తనము నాకర్ణింపఁ గీ ర్తింప సం
సారాంభోనిధిలో మునుంగు కుజనుల్ సంశ్రేయముం బొంది వి
స్తారోదార సుఖంబుఁ జెందుదురు తథ్యం బింతయుఁ భూవరా! 408

మ. ఎలమిఁ దైత్యుల నాఁడురూపమున మోహింపించి పీయూషముం
జలితాపన్నులకుఁ సురో త్తములకుం జక్కఁ విభాగించి ని
ర్మలరేఖఁ విలసిల్లు శ్రీవిభునిఁ ద న్మాయావధూ రూపముం
దలఁతుఁ మొక్కుదు నాత్మలోన [4]దురిత ధ్వాంతోగ్ర దీపంబుగఁ. 409

1. తోడుత, నాయందు నీమాయ యధివసించు (హ.) 2. ఎట్లు ననుపలభ్య, మిపుడు నీ నిష్ఠ పెంపున నిలిచితనుచు (హ.) 3. గిరిసముద్యద్భారమై (హ. వా.): ఈ పాఠమున యతిభంగము, సముద్భారార్థమై (తం.) ఈ పాఠమున అర్థము సరిపడదు. 4. దురిత ధ్వాంతోగ్ర రూపంబునఁ (హ.) దురిత ధ్వాంతార్క రూపంబుగఁ (వా.)

అధ్యాయము — ౧౩

వ. అని చెప్పి శుకుం డి ట్లనియె. 410

తే. నరవరాధీశ! యిప్పుడు నడుచుచున్న
వాఁడు సప్తమమనువు వైవస్వతుండు
[1]శ్రాద్ధదేవుం డనందగు జనవరేణ్య!
పదురు నందను లతనికిఁ బ్రకటబలులు. 411

వ. వార లిక్ష్వాకుండును, నభగుండును, ధృష్టుండును, శర్యాతియు,నరిష్యంతుండును, నాభాగుండును, దిష్టుండును, గరూశకుండును, వృషధ్రుండును, వసుమంతుండు, ననువారు పదుగురు రాజులు. పురందరుఁ డనువాఁ డింద్రుండును, ఆదిత్య మరు దశ్వి వసు రుద్ర సంజ్ఞలం గలవారు దేవతలును, గౌతమ కశ్య పాత్రి విశ్వామిత్ర జమదగ్ని భరద్వాజ వసిష్ఠ లనువారు సప్తర్షులు నై యున్నవారు. అందుఁ గశ్యపున కదితిగర్భంబున విష్ణుండు వామనరూపుం డై జనియించి, యింద్రావరజుం డయ్యె. ఇప్పు డేడుమన్వంతరంబులు నెప్పంబడియె. రాగల మన్వంతరంబులును, శ్రీహరి పరాక్రమంబునుఁ జెప్పెద. దత్తావధానుండ వై వినుము. అని శుకుం డి ట్లనియె. 412

సీ. జననాథ! సంజ్ఞయు ఛాయయు ననువారు గల రర్కునకు విశ్వకర్మతనయ
లిరువురు వల్లభ లిటమున్న చెప్పితిఁ బరఁగఁ దృతీయము బడబ యనఁగ
సంజ్ఞకు యమునిఁడును శ్రాద్ధదేవుండును [2]యమునయుఁ బుట్టిరి హర్ష మెసఁగ
ఛాయకుఁ దపతియు సావర్ణియును శనైశ్చరుఁడును గలిగిరి సంవరుణుఁడు

తే. తపతి నాలిఁగఁ గైకొని తా వరించె
నశ్వియుగళంబు బడబకు నవతరించె
వచ్చు నష్టమవసువు సావర్ణి వాఁడు
తపము సేయుచునున్నాఁడు ధరణినాథ! 413

క. ఒకపరి చూచిన వెండియు, నొకపరి చూడంగలేక యుండు సిరులకుఁ
నొకనొకని [3]చేటువేళకు, [4]నొకఁడొకఁడు మనుండు గాచియుండు నరేంద్రా!

వ. సూర్యసావర్ణి మన్వంతరంబున నతనితనయులు,నిర్మోహ విరజస్కాద్యులు రాజులును, సుతపో విరజామృత ప్రభు లనువారు దేవతలును గాఁగలరు. గాల

1. శ్రాద్ధదేవుండు నందురు జనులువాని (క.) 2.యమియును(క.); "యమోయమీ శ్రాద్ధదేవశ్చ" (18-9); 'యమీ యమునా' (వ్యా.) 3. చోటు వేళకు (తం.) 4. ఒక్కఁడొక్కనాఁడు మనువు గాచి (తం.వా)

వుండును, దీప్తిమంతుండును, బరశురాముండును, ద్రోణపుత్రుం డగు నశ్వత్థా
మయుఁ గృపుఁడును, మజ్జనకుం డగు బాదరాయణుండును, ఋష్యశృంగుఁడు
ననువారు సప్తర్షు లయ్యెదరు. వార లిప్పుడు దమ తమ యోగబలంబులం
జరియింపుచున్నవారు. విరోచసనందనుం డగు బలి యింద్రుం డయ్యెడు. అని
చెప్పి శుకుం డిట్లనియె. 415

సీ. బలి మున్ను నాకంబు బలిమిమైఁ జేకొన్న వామనుం డై హరి వచ్చి వేఁడఁ
బాదత్రయం బిచ్చి భగవ న్నిబద్ధుఁ డై సురమందిరముకంటె సుభగ మైన
సుతలలోకంబున సుస్థితి నున్నాఁడు [1]వెతలేక నిట మీఁద వేదగుహికి
నా సరస్వతికిఁ దా నట సార్వభౌముండు నాఁ బ్రభు వై హరి నాకవిభునిఁ

ఆ. బదవిహీనుఁ జేసి బలిఁ దెచ్చి నిలుపును
బలియు నిర్జరేంద్రు పదము నొందు
నింద్రపదము హరికి నిచ్చినకతమున
దానఫలము చెడదు ధరణినాథ ! 416

వ. అటమీఁదటి కాలంబున వరుణ నందనుం డగు దక్షిసావర్ణి తొమ్మిదవ మను
వయ్యెడి. అతని కొడుకులు ధృతకేతు దీపకేతు ప్రముఖులు రాజులును, బర
మరీచి గర్గాదులు నిర్జరులును, నద్భుతుం డనువాఁ డింద్రుండును, ద్యుతిమ
త్ప్రభృతు లగువారలు ఋషులు నయ్యెదరు. అందు. 417

ఆ. దనుజహరణుఁ డంబుధార కాయుష్మంతు
నకు జనియించి రక్షణంబు సేయ
మూఁడు లోకములను మోదంబుతో నేలు
నద్భుతాఖ్య నొప్పు నమరవిభుఁడు. 418

వ. మఱియు, నుపశ్లోకసుతుండగు బ్రహ్మసావర్ణి దశమమను వయ్యెడి.త త్పుత్రులు
భూరిషేణాదులు భూపతులును, హవిష్మత్ప్రముఖులు మునులును, శంభుం డను
వాఁ డింద్రుండును, విబుద్ధ్యాదులు నిర్జరులు నయ్యెదరు అందు. 419

ఆ. [2]విశ్వసృజుని యింట విభుఁడు విషూచికి
సంభవించు నంశ సహితుఁ డగుచు
జెలిమి శంభుతోడఁ జేయు విష్వక్సేనుఁ
డనఁగ జగముఁ గాచు నవనినాథ ! 420

1. తెఱఁగొప్ప నటమీఁద దేవగుహికి (క) 2. విశ్వజిత్తునింట (హ)

వ. మఱియుం, దదాగమిష్యత్కాలంబున ధర్మసావర్ణి పదునొకొండవమను వయ్యెడి. మనుతనూజులు,సత్యధర్మాదులు పదుండ్రు ధరణీపతులును,విహంగమ కామగమన నిర్వాణరుచు లనువారు సురలును, వైధృతుం డనువాఁ డింద్రుండు, నరుణాదులు ఋషులును నయ్యెదరు. అందు, 421

ఆ. అంబుజాత నేత్రుఁ డా సూర్యసూనుఁ డై
ధర్మసేతు వనఁగఁ దగ జనించి
వైభవాఢ్యుఁ డగుచు వైధృతుఁ డలరంగఁ
గరుణఁ ద్రిజగములను గావఁ గలఁడు. 422

వ. మఱియుం దద్భవిష్యత్సమయంబున భద్రసావర్ణి పండ్రెండవ మను వయ్యెడి. అతని నందనులు దేవవ దుపదేవ దేవజ్యేష్ఠాదులు వసుధాధిపతులును, ఋతు ధాముం డనువాఁ డింద్రుండును, హరితాదులు వేల్వురును, దపోమూర్తి తప ఆగ్నీధ్రకాదులు ఋషులు నయ్యెదరు. అందు, 423

ఆ. జలజలోచనుండు సత్య తపస్సూనృత
తలకు సంభవించుఁ దనయుఁ డగుచు
ధరణిఁ గాచు నంచిత స్వధామాఖ్యుఁ డై
మనువు సంతసింప మానవేంద్ర ! 424

వ. మఱియుఁ దదేష్యత్కాలంబున నాత్మవంతుం డగు దేవసావర్ణి పదుమూఁడవ మను వయ్యెడి. మనుకుమారకులు చిత్రసేన విచిత్రాదులు జగతీనాయకులు. సుకర్మ సుత్రామ సంజ్ఞలం గలవారు బృందారకులును, దివస్పతి యనువాఁ డింద్రుండును, నిర్మోహతత్త్వదర్శాద్యులు ఋషులు నయ్యెదరు. అందు, 425

ఆ. [1]ధరణిదేవ ! హోత్రదయితకు బృహతికి
యోగవిభుఁడు నాఁగ నుద్భవించి
వనజనేత్రుఁ డా దివస్పతి కెంతయు
[2]సౌఖ్య మాచరించు జగతినాథ ! 426

వ. మఱియు నచట వచ్చుకాలంబున నింద్రసావర్ణి పదునాల్గవ మనువయ్యెడి. మను నందనులు ఉరుగంభీర వస్వాదులు రాజులును, పవిత్ర చాక్షుష లనువారు దేవ గణంబులును, శుచి యనువాఁ డింద్రుండును, నగ్ని రాహు శుచి శుక్ర మాగ ధాదులు ఋషులు నయ్యెదరు. అందు, 427

1. అవని దేవహోత్రుఁ డై న గీష్పతికిని (హ) 2. సఖ్య (హ)

తే. తనర సత్రాయణునకు వితానయందు
భవము నొందెడి హరి బృహద్భానుఁ డనఁగ
విస్తరించుఁ గ్రియాతంతు విసరములను
నాకవాసులు ముదమొంద నరవరేణ్య! 428

క. జగదీశ! త్రికాలములను, బొగడొందు మనుప్రకారములు నెప్పఁబడెఁ
దగఁ బదునలువురు మనువులు, దెగ యుగములు వేయు నడువ దివ మజునకగుఁ.

అధ్యాయము — ౧౪

వ. అనినఁ బరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రున కిట్లనియె. 430

ఆ. ఈ పదంబునందు నీ మనుప్రముఖుల
నెవ్వ రనుపువార లేమి కతన
నధిక విభవు లైరి హరి యేల జనియించె
నెఱిఁగఁ బలుకు మాకు నిద్ధచరిత! 431

వ. అనినం బారాశర్య కుమారుం డిట్లనియె. 432

సీ. మనువులు మునులును మనుసుత లింద్రులు నమరులు హరియాజ్ఞ నడఁగువారు
యజ్ఞాదు లందఱు హరి పౌరుషాకృతు లా మనువులు తత్సహాయ శక్తి
జగములు నడుపుదు రొగి నాల్గుయుగముల కడపటఁ గాలసంగ్రస్తమైన
నిగమచయంబును నిజ తపోబలముల మరలఁ గాంతురు ఋషివరులు దొంటి

తే. పగిది ధర్మంబు నాలుగు పాదములను
గలిగి వర్తించు మనువులు గమలనేత్రు
నాజ్ఞఁ దిరుగుదు రేలుదు రవనిపతులు
జగతి భాగించి తమ తమ సమయములను. 433

వ. మఱియుం బ్రాప్తులైన వారల నింద్రపదంబులను, బహుప్రకారంబుల దేవపదంబు
లను హరి ప్రతిష్ఠించుచుండు. వారలు విహిత కర్మంబుల జగత్త్రయంబునుం
బరిపాలింతురు. లోకంబులు సువృష్టులై యుండు. అందు. 434

సీ. యోగీశరూపుఁ డై యోగంబు చూపును మౌనిరూపమునఁ గర్మంబు దాల్చు
సర్గంబు సేయుఁ బ్రజాపతి రూపుఁడై యింద్రుఁ డై దైత్యుల నేపడంచు
జ్ఞానంబు నెఱిఁగించుఁ జతుర సిద్ధాకృతిఁ గాలరూపమునఁ బాకంబు నేయు
నానావిధాకార నామరూపంబులఁ గర్మలోచనులకుఁ [1]గానఁ బడఁడు

1. గలఁడులేఁడు (తం.)

ఆ. చనిన రూపములును జను రూపములు నింకఁ
జనఁగ నున్న రూపచయము నతఁడ
వివిధుఁ డై యనేక వృత్తి వెలుంగును
విష్ణుఁ డవ్యయుండు విమలచరిత! 435

అధ్యాయము - ౧౯

వ. అనిన భూవరుం డి ట్లనియె. 436

—: వామనచరిత్ర ప్రారంభము :—

మ. బలి నంభోరుహనేత్రుఁ డేమి కొఱకై పాదత్రయిఁ వేఁడె ని
శ్చలుఁడున్ బూర్ణుఁడు లబ్ధకాముఁడు రమాసంపన్నుఁ డై తాఁ బర
స్థలికిఁ దీనునిమాడ్కి నేల చనియెఁ ద ప్పేమియుఁ లేక ని
ష్కలుషఁ బంధన మేల చేసెను వినం గౌతూహలం బయ్యెడిఁ. 437

వ. అనిన మునినందనుం డి ట్లనియె. 438

సీ. పురుహూతుచే నొచ్చి పోయి భార్గవులచే బలి యెట్టకేలకు బ్రతికి వారి
చిత్తంబు రాఁ గొల్చి శిష్యుఁ డై వర్తింప వారు నాతని భక్తి వలన మెచ్చి
విశ్వజి ద్యాగంబు విధితోడఁ జేయింప భవ్య కాంచన పట్టబద్ధ రథము
నర్కవాజులఁ బోలు హరులు కంఠీరవ ధ్వజము మహాదివ్య ధనువుఁ బూర్ణ

తే. తూణయుగళంబుఁ గవచంబుఁ దొలుత హోమ
పావకుం డిచ్చె నమ్లాన పద్మమాల
కలుషహరుఁ డగు తన తాత కరుణ నొసఁగె
సోమసంకాశ శంఖంబు శుక్రుఁ డిచ్చె. 439

వ. ఇ ట్టి ద్విధంబున. 440

క. పాణియు రథియుఁ గృపాణియు, ధూణియు ధన్వియును ప్రగ్వి తురగియు దేహ
త్రాణియు ధిక్కృత విమత, ప్రాణియు మణికనక వలయ పాణియు నగుచున్.

మ. పలు దానంబుల విప్రులం దనిపి తద్భద్రోక్తులం బొంది పె
ద్దలకున్ ప్రొక్కి విశిష్టదేవతల నంతర్భక్తిఁ బూజించి ని
ర్మలుఁ బ్రహ్లాదునిఁ జేరి నమ్రశిరుఁ డై రాజద్రథారూఢుఁ డై
వెలిఁగెన్ దానవభర్త శైలశిఖరోద్వేలద్దవాగ్ని ప్రభన్. 442

క. దండిత మృత్యు కృతాంతులు, ఖండిత సుర సిద్ధ సాధ్య గంధర్వాదుల్
పిండిత దిశు లమరాహిత, దండాధీశ్వరులు సములు దన్నుం గొలువఁ. 443

క. చూపుల గగనము మ్రింగుచు, నేపున దివి భువియు [1]నావ లీవల నేయఁ
రూపించుచు దనుజేంద్రుఁడు, ప్రాపించెను దివిజ నగర పథము నరేంద్రా ! 444

వ. ఇట్లు బలవంతుండగు బలి, సురేంద్రుని సాధింప సమకట్టి, దండగమనంబు నేసి. 445
నిడుద పయనంబులం జని చని.

మ. కనియెఁ బుణ్యజనౌకముఁ విగత రోగ స్వప్న [2]పీడాన్నఖా
దన సం [3]శోకముఁ బుష్ప పల్లవ ఫలోద్దామ ద్రుమానీకముఁ
స్వనితోద్ధూత పతాకముఁ బ్రవిచర ద్వైమానికానీకముఁ
ఘన గంగా సలిలైకముఁ మఘవయుక్త శ్రీకముఁ నాకముఁ. 446

వ. కని, రక్కసులజేఁడు వెక్కసంబై చాల్పగల వేల్పులనెలవు దరియంజొచ్చి, చెచ్చెర ముందటకుం జని చని, ముందట నెడపడక [4]మొన మొగ్గ యిగురు చిగురు తలిరాకు జొంపంబు నన మొగుడుమొగ్గ యరవిరి నెఱవిరి గుత్తి పిందె పూఁప దోరగాయ పండు గెలలతండంబుల వ్రేఁగు లాఁగలేక, మూఁగి వీఁగి వ్రేఁకలగు మ్రాఁకుల ప్రోకలకుఁ [5]బేట లగు పెందోఁటలును, తోఁటల గాటంబు లై నివ్వటిల్లు మవ్వంపుఁ గ్రొవ్వీరులకుఁ గవలు విచ్చక కసి మసలు గలిగి, ముసరికొసరి [6]వూని పాదుకొని తేనియ లాని, విసరు గలిగి, మసరు గవిసి, క్రొవ్వి, [7]రిమ్మకొని, జుమ్ము జుమ్మంచు జంజాటించు తేఁటిదాటులును, దాఁటు వడక నాటుకొని, కూడి, జోడు వీడక, క్రొమ్మావుల కమ్మని కొమ్మల నిమ్మల ముసరి, పసిమిగల కిసలయంబులు పొసఁగంగ మెసఁగి, కిసరువడక కసరుచెడి, బిట్టు రట్టడితనంబుల మించి కరాళించు కోయిలల మొత్తంబులును, మొత్తంబు లై చిత్తంబులు మత్తంబులుగఁ దత్తఱంబునం దీయని పండ్లకు [8]గదియంబడి, కయ్యంబునేసి, [9]యేస రేగి బేసంబులు గాసంబులు గొని, వాసి కెక్కి, పలుబాసలాడు బహుప్రకారంబు లగు కీరంబులును, గీరంబులకు నలి గడచి, మింటనంట నెగసి, [10]పెట్టలం బట్టి, చీరి, యిట్టట్టు చనక నెట్టకొని, నెలవుల వ్రాలుచు, నింపుగల రవములం గలుగు కలరవంబులును, కలరవంబు లలరం, [11]దొలంకుల కొలంకుల కెలంకులఁ గడంకలం బ్రియల నిడుకొని,

1. ఆతలీతలసేయన్ (తం.) 2. పీడాన్నఖాదన సంకేతము (హ.) 3. శోకము (తం. వా.) 4. మొనమోసి (తం. వా.) 5. పెంటలగు (హ) 6. వూనిపోని (తం.) 7. ఱొమ్ముగొని (హ); రెమ్మలుగొని (త.) 8. క్రయ్యంబడి (తం.) 9. యాసఱేగి (హ.) 10. పిట్టలంబట్టి చీఱిన (హ.) 11. తలంకని కొలంకుల కెలంకుల కడపలం (హ.)

క్రమ్మ, దొమ్మిచేసి, యెలదమ్మి [1]తూఁడుల వాఁడు లగు చంచువులం జించి, మెక్కి చొక్కి, రిక్కల మిక్కిలి కలకలపడుచు నలబలంబులు నేయు హంసంబులును, హంసరుచి జనిత వికసనముల వికవిక నగుచుం బస గలిగి, మిసమిస మెఱయు పసిఁడి కెందమ్మి లిందిరామందిరంబుల చందంబు లగు కొలంకులును, గొలంకుల కరణిఁ దడిసి, వడవడ వడంకుచు, నల్లిబిల్లులు గొని, సాఁగిన తీఁగెయిండ్ల గండ్ల యాఅములం దోరములు నెడి, పలువిరుల కమ్మవలపుల వ్రేఁగునం [2]దూరలేక యాడిగలంబడు గాడ్పులును, గాడ్పులవలన నెగసి, గగనమున విరిసి, పలువన్నెలం జెన్నగు మేలుకట్టు పుట్టంబుల తెఱంగుల దట్టంబు లైన కుసుమపరాగంబులును, బరాగంబుల సరాగంబు లగు వాగుల వంతల చెంతల గటికజొంపంబుల లంపులు దిని, మంపులుగొని, గుంపులుగొని, నెమ్మర్లువెట్టుచు నొదువు గల పొదువులుగదల, వాడల జాడలం బరుగులిడు దూడల క్రీడల వేడుకలం గూడుకొని, యిళ్ళవాకిళ్ళకుంజేరి, పౌరుల [3]కోరికల కనుసారిక లగుచు, నమృతంబు గురియు కామధేనువులును, గామధేనువులకు నిలువ నీడ లగుచు. నడిగిన జనములకు ధనములు ఘనముగఁ బుడుకు కల్ప తరువులును, గల్పతరువుల పల్లవమంజరులఁ గుంజరులకు విఱిచియిచ్చుచు, మచ్చికల కలిమిని మెచ్చుచుఁ [4]గృతకగిరుల చఱుల నడరు పడఁతుల నడలకు గురువు లగు మత్తేభంబులును, నిభంబుల సరస [5]నొరసికొని, వరుసఁ బరుసఁ దనము లెడలి సుకరము లగు మకరతోరణ స్తంభంబులును, దోరణ స్తంభంబుల చేరువ నిలిచి, చెఱకువిలుతుం దొర వెఱికినం బెడిదము లగు నవకంపు మెఱుఁగుజిగురు టడిదముల తెఱంగున నిలుకడ సంపదలు గలుగు శంపల సొంపునం, గర చరణాది శాఖలం గల చంద్రరేఖల పోఁడిమిని, వాహిని గల మోహినీవిద్యల గ్రద్దన, చూపులకుం దీపు లొదవించుచు, [6]మర్మకర్మంబుల [7]యశంబుల వశంబు గలిగి, యనూనంబు లగు విమానంబు లెక్కి, చక్కవచ్చిన సచ్చరిత్రులకుం జెచ్చెర నెదురుసని, తూకొని, తోకొనిపోవు రంభాది కుంభికుంభ కుచల కలకలంబులును, గలహంస కారండవ కోక సారస బృంద సుందర సుందరియు, నిందీవరారవింద నందదిందిందిరయు, సభంగయు, నభంగయు నగు గంగ నింగికిం బొంగి, మిగుల దిగులువడఁ బొగడ్తల కెక్కిన యగడ్తలును, నగడ్తల మిన్నేటి తేటనీట నీటు లీను పాటి సూటి చల్లులాటల మేటి కూటువలు గొనుచు నేచిన ఖేచరకన్యకా వారంబులును, వారవనితానుపూజిత దేహళీ పాట వంబు లగు గోపుర కనక కవాటంబులును, గవాటవేదికా ఘటిత మణిగణ

1. తూండ్లవాండ్లగు చంచువులం (హ.) 2. దూఁగలేక (తం.) 3. కోరికలు సారికె లగుచు (హ.) 4. చరమగిరిచరుల (హ.) 5. మెసరుకొని (హ.) 6. ధర్మకర్మంబుల (హ.) 7. వశంబులరయు యశంబులు (వా.)

కిరణోదారంబు లగు నింద్రలీల స్తంభ [1]గంభీరతలును, గంభీర విమలకమలరాగ పాలికా మాలికావారంబు లగు చతుర్ద్వారంబులును, ద్వారదేశంబుల సావళ్ళం గావ ళ్లండి, ప్రౌద్దులుపోక, రక్కసులవేల్పుల కయ్యంబులు నెయ్యంబులు నెప్పికొనుచున్న యస్త్ర శస్త్ర ధారులును, శూరులు నైన మహా ద్వారపాలక వీరులును, వీరరసజలధి వేలాకారంబు లయి, శుద్ధ స్ఫటిక బద్ధ మహోత్తాలంబు లగు సోపాన సుకుమారంబులును, సుకుమార మహారజత ప్రదీపంబు లగు వప్రంబులును, వప్రోపరి వజ్రకుడ్య శిరోభాగ చంద్రకాంత కాంత తరుణ హిమకర కిరణ ముఖరంబు లగు సాలశిఖరంబులును, శిఖరస్తోమ ధామ నికృత్త తారకంబులును, దారతారమణీ శిలాకార కఠోరంబు లగుచు, మిగుల గరిత యగు నగరిసిరి [2]పెరిమ గల మగల మొగములు పొడగన, నిలుకడలకు నలువ నడిగికొని పడసిన పసిఁడి తెరవలల వడువున బెడంగునం దోరంబు లగు ప్రాకా రంబులును, ప్రాకార కాంచనాంచిత యుద్ధసన్నద్ధ మహాఖర్వ గంధర్వవాహినీ పాలకంబు లగు మరకతాట్టాలకంబులును, నట్టాలకోత్తుంగ వజ్రమయ స్తంభోదంచనంబులును, బరభట ప్రాణవంచనంబులును, సముదంచనంబులు నగు దంచనంబుల తుదలు రథంబుల యిరుసు లొరసికొనం గోట యావ లావల కావలిదివియల కరణి రుచిరము లగుచున్న దినకర హిమకర మండలంబు లును, హిమకరమండలంబు నిద్దంపు టద్దం బని మూఁగి, తొంగిచూచుచు, [3]నళికఫలకములఁ గులకములు గొను నలకములం దటిమి, తిలకములం దెఱఁగు పఱచుకొని, సమయముల వెనుక నొదిగి, కదిసి, ముకురమునం బ్రతిఫలితు లై స పతు లితరసతుల రతుల కనుమతు లని, [4]కలఁగి, తలఁగిచని, [5]కాంతులకు సొలయు ముగుదలకు నేకాంతంబు లై, గగనసముచ్ఛేదనంబు లై న రాజసౌధం బులును, సౌధంబుల సిరుల ముత్తియపు సరులతోడి నిబ్బరపు గుబ్బచన్నుల చెన్నులం బ్రక్కలం జుక్కల పదుపు లుండ, మండిత సౌధశిఖరంబులకు శృంగా రంబు లై న భృంగారంబులును, భృంగారశయన జాలక డోలికా నిశ్రేణికాది విశేషరమ్యంబు లై న హర్మ్యంబులును, హర్మ్య కనకగవాక్ష రంధ్ర నిర్గత కర్పూర కుంకుమాగరు ధూప ధూమంబులును, ధూమంబులు జీమూత స్తోమంబు లని ప్రేమంబున [6]గొబ్బున గిబ్బటు పబ్బంబు లబ్బెనని, పురులుగొని, పురులు వన్నియల సిరులుగొనం గుటవిటపములం దటవట నటింపుచుఁ [7]బలుకులు

1. గంభీరంబులును (హ.) 2. మీరనమర మొగులు పొడగని (హ.) మీరనమరమొగులు పొడగని (తం.వా.) 3. అళికఫలము లగు కలములుగొను (హ.) 4. కన్నుచెన్ను మఱల నీడ తలంగికలగి చని (హ.) 5. కాంతులు సొలయ (హ.); కాంతులు వొలయ (తం.వా.) 6. గొబ్బున పాటు వఱ్ఱులచ్చెనని (హ); గొబ్బునం డబ్బాటు పబ్బంబు లబ్బెనని (తం. వా.) 7. బురుజువిడిచి కికురు వొడుచుచు (హ.)

విరిసి, కికిరువొడుచుచు, వలతేని మఱఁగుచదువుల టీకలనం, గేకలిడు నెమ్ములను, నెమళ్ళ పురుల నారలు నారు లగు విండ్ల నినదములను తలంపులఁ దోఁకలు వడసి, వీఁకలు మెఱసి, మూఁకలు గొని, దివి కెగిరి, రవికిం గవిసిన రాహువు క్రియం, దివిఁ దడఁబడు పడగలును, పడగలును గొడుగులును దమకు [1]నాలంబు లకు నడియాలంబులుగఁ దోరంబు లైన సారంబుల బీరంబులు మెఱసి, బెబ్బులుల గ్రబ్బునం గరుల సిరుల, సింగంబుల భంగంబుల, శరభంబుల రభసంబుల, ధూమ కేతువుల రీతుల వైరిం జీరికిం గొనక, శంక లుడిగి, ఱంకెలిడుచు, లంకె లై లెక్కకు మిక్కి లగుచు, రక్కసుల చక్కట యెక్కటి కయ్యముల దయ్యము లెఱుంగం దిరుగు వీరభటుల కదంబంబులును, గదంబ కరవాల శూలాదుల మెఱుంగులు మెఱుపుల తెఱంగుల దిశల చెఱంగులం దుఱంగలింప, నేమి నిన దంబులు [2]తుఱుము లగు నుఱుములుగ, నడమొగుళ్ళ పెల్లునం, బ్రవర్షిత రథిక మనోరథంబు లగు రథంబుల గములును, గములుగొని, గమనవేగముల వలన హరిహరుల నగి, గాలిం జాలింబఱ గేలికొని, ఘనంబు లగు మనంబులం దెగడి, నెగడు సురంగంబు లగు తురంగంబులును, రంగ దుత్తుంగ విశద మద కల కరి కటతట జనిత మదసలిల కణగణ [3]విగణిత దశశతనయన భుజ సరళ మిళిత లలిత నిఖిల దిగధిపతి ఋభకర కర కనక కటక ఘటిత మణిసముదయ సముదిత రేణు వర్గ దుర్గమంబు లైన నిర్వక్ర మార్గంబులును, మార్గ స్థలోపరి గతాగత శతాయుతానేక గణనాతీత రోహణాచల తట విరాజమానంబు లగు విమానంబు లును, విమాన విహరమాణ సుందర సుందరీ సందోహ సంపాదిత భూరి భేరీ వీణా పణవ మృదంగ కాహళ శంఖాది వాద నానూన గాన సాహిత్య నృత్య విశేషంబులును, విశేష రత్నసంఘటిత శృంగార శృంగాటక వాటికాగేహ దేహళీప్రదీపంబులును, దీపాయమాన మానిత సభామంటప ఖచిత రుచిర చింతా రత్నంబులునుం గలిగి, రత్నాకరంబునుం బోలె ననిమిష కౌశిక వాహినీ విశ్రుతం బై, శ్రుతివాక్యంబునుం బోలె నకల్మష సువర్ణ ప్రభూతం బై, భూత పతి కంఠంబునుం బోలె భోగిరాజ కాంతం బై, కాంతాకుచంబునుం బోలె సువృత్తం బై, [4]వృత్తజాలంబునుం బోలె సదా గురు లఘు నియమాభి రామం బై, రామచంద్రుని తేజంబునుం బోలె ఖరదూషణాది దోషాచరానుప లబ్ధం బై, లబ్ధవర్ణ చరిత్రంబునుం బోలె [5]విమలాంతరంగ ద్యోతమానం బై, మానధనుని నవవడియునుం బోలె సన్మార్గభాతి సుందరం బై, సుందరోద్యా

1. హారంబులగు (హ.) 2. దళములగు (తం. వా.) 3. విగళిత (తం. వా.) 4. వృత్త జాతంబునుంబోలె (తం.వా.) 5. విమల శుద్ధాంతరంగ (వ్రా.ప్ర.)

నంబును బోలె రంభాంచితాశోక పున్నాగం బై, పున్నాగంబును బోలె [1]సురభి సుమనో విశేషం బై, శేషాహి మస్తంబును బోలె నున్నత క్షమా విశారదం బై, శారదసముదయంబును బోలె ధవళజీమూత ప్రకాశితం బై, సితేతరాజిసదానంబును బోలె సరస తితోత్తమం బై, యుత్తమపురుష వచనంబును బోలె ననేక సుధారస ప్రవర్షం బై, వర్షాదియును బోలె నుల్లస దింద్రగోపం బై, గోపతి మూఁపురంబును బోలె విచక్షు రార్యాలంకృతం బై, కృతార్థం బైన యమరావతి నగరంబు చేరం జని, కోటచుట్టును బట్టు గలుగ బలంబును జలంబుల విడియించి, పొంచి, మార్గంబు లెల్ల నరికట్టుకొని, యేమఱక యుండె. అంత, 447

క. మాయరు నగవులకును గను, మూయరు కాలంబుకతన ముదియరు ఖలులం
డాయరు పుణ్యజనంబులఁ, బాయరు సురరాజు వీటి ప్రమదాజనముల్. 448

449

వ. అప్పుడు.

క. దుర్భర దానవశంఖా, విర్భూత ధ్వనులు నిండి విబుధేంద్ర వధూ
గర్భములు వగిలి లోపలి, యర్భకతతు లావు రనుచు నాక్రోశించెన్. 450

451

వ. అంత.

సీ. బలి వచ్చి విడియుట బలభేది వీక్షించి గట్టిగాఁ గోటకుఁ గావువెట్టి
దేవవీరులుఁ దాను దేవతామంత్రిని రప్పించి సురవైరిరాకఁ జెప్పి
ప్రళయానలుని భంగి భాసిల్లుచున్నాఁడు ఘోరరాక్షసులను గూడినాఁడు
మన కోడి చని నేఁడు మరల వీఁ డేతెంచె నేతపంబున వీని కింత వచ్చె

ఆ. నీ దురాత్మకునకు నెవ్వఁడు తోడయ్యె
నింక వీని గెల్వ నేది త్రోవ
యేమి చేయువార మెక్కఁడి మగఁటిమి
యెదురు మోహరింప నెవ్వఁ డోపు. 452

క. మ్రింగెడు నాకాశంబును, బొంగెడు నమరాద్రికంటెఁ బొడ వై వీఁడున్
మ్రింగెడు కాలాంతకుక్రియ, భంగించును మరలఁబడ్డఁ బంకజగర్భున్. 453

క. ఈరాదు రాజ్య మెల్లను, బోరాదు రణంబు సేయఁ బోయితి మేనిన్
రారాదు దనుజుచేతను, జారా దిటమీఁద నేమి జాడ మహాత్మా! 454

455

వ. అనిన సురరాజునకు నాచార్యుం డిట్లనియె.

1. సురభిమనోమాన విశేషంబై (హ.)

సీ. వినవయ్య! దేవేంద్ర! వీనికి సంపద బ్రహ్మవాదులు భృగుప్రవరు లర్థి
నిచ్చిరి రాక్షసు నెదురింప వారింప హరి యీశ్వరుఁడు దక్ష నన్యజనులు
నీవును నీ సముల్ నీకంటె నధికులుఁ జాలరు రాజ్యంబు సాలు నీకు
విడిచిపోవుట నీతి విబుధనివాసంబు విమతులు నలఁగెడు వేళ సూచి

తే. మరలి మఱునాఁడు వచ్చుట మా మతంబు
విప్రబలమున వీనికి వృద్ధివచ్చె
వారిఁ గైకొన కిటమీఁద వాఁడి చెడును
దలఁగు మందాఁక [1]రిపు పేరు తడవవలదు. 456

క. పరు గెలువవలయు నొండెను, సరి పోరఁగవలయు నొండెఁ జావలె నొండెఁ.
సరి గెలువు మృతియు దొరకమి, సరసంబుగ మున్నె తొలఁగి చనవలె నొండెఁ.

వ. అనినఁ గార్యకాల [2]నిదర్శి యగు బృహస్పతి వచనంబులు విని, కామరూపులై దివిజులు త్రివిష్టపంబుఁ విడిచి, తమతమ పొందుపట్లకుం జనిరి. బలియునుం బ్రతిభట విసర్జిత యగు దేవధాని నధిష్ఠించి, జగత్త్రయంబునుం దనవశంబు చేసి కొని, విశ్వవిజయుం డై, పెద్దకాలంబు రాజ్యంబు నేయుచుండె, శిష్యవత్సలు లగు భృగ్వాదు లతనిచేత శతాశ్వమేధంబులు నేయించిరి. త త్కాలంబున.458

శా. అర్థుల్ వేఁడరు దాతలుం జెడరు సర్వారంభముల్ పండుఁ బ్ర
త్యర్థుల్ లేరు మహోత్సవంబులను దేవాగారముల్ వొల్చుఁ బూ
ర్ణార్థుల్ విప్రులు వర్ష ముల్ గురియఁ గాలార్ద్రంబు లై ధాత్రికిఁ
సార్థం బయ్యె వసుంధరాత్వ మసురేంద్రాధీశ రాజ్యంబునఁ. 459

వ. అంత. 460

అధ్యాయము - ౧౯

సీ. తన తనూజులప్రోలు దనుజులు గొనుటయు వేల్పు లెల్లను డాఁగ వెడలుటయును
భావించి సురమాత పరితాపమును బొంది వగ ననాథాకృతి వనరుచుండ
నాయమ్మ పెనిమిటి యగు కశ్యపబ్రహ్మ, మటియొకనాఁడు సమాధి మాని
తన కుటుంబిని యున్న ధామంబునకు నేఁగి నాతిచే విహితార్చనములు వడసి

ఆ. వంది వ్రాలి కుంది వాడిన యిల్లాలి
వదన వారిజంబు వడువుఁ జూచి
చేరఁ దిగిచి మగువ చుబుకంబు పుణుకుచు
వారిజాక్షి యేల వగచె దనుచు. 461

1. రిపు పేఱుదలప వలదు(హ)2.ప్రదర్శి(తం.వా.)''గురుజ్ఞార్థానుదర్శినా"అని మూలము(15-32).

వ. అ మ్మహాత్ముం డి ట్లనియె. 462

మ. తెఱవా ! విప్రులు పూర్ణులే 1జరుగునే దేవార్చనాచారముల్
తటితో వేలుతురే గృహస్థులు సుతుల్ ధర్మానుసంధానులే
నెటి నభ్యాగతకోటి కన్నమిడుదే నీరంబునుం బోయుదే
మఱ లే కర్థుల దాసులఁ సుజనులఁ మన్నింపుదే పైదలీ ! 463

ఆ. అన్న మైనఁ దోయ మైన ద్రవ్యం బైన
శాక మైనఁ దనకుఁ జరుగుకొలఁది
నతిథిజనుల కడ్డ మాడక యిడరేని
2లేమ ! వారు కలిగి లేనివారు. 464

వ. మఱియును. 465

ఆ. నెలఁత విష్ణునకును నిఖిల దేవాత్మున
కాననంబు శిఖియు నవనిసురులు
వారు దనియఁ దనియు వనజాతలోచనుఁ
డతఁడు దనియ జగములన్ని దనియు. 466

క. బిడ్డలు వెఱతురె? నీ కొఱ, గొడ్డెంబులు నేయ కెల్లకోడంద్రును మా
రొడ్డారింపక నడతురె, యెడ్డము గా కున్నదే మృగేక్షణ యింటఁ. 467

వ. అని పలికినం బతికి సతి యిట్లనియె. 468

ఉ. ప్రేమ యొకింత లేక దితిబిడ్డలు బిడ్డలబిడ్డలుఁ మహా
భీమ బలాఢ్యు లై తనదు బిడ్డల నందఱిఁ దోలి సాహసా
క్రామిత లైరు లయ్యు నమరావతి నేలుచు నున్నవారు నీ
కేమని విన్నవింతు హృదయేశ్వర ! మేలు దలంచి చూడవే. 469

క. అక్కాచెల్లెం డ్రయ్యును, 3దక్కదు నాతోడి పోరు తానును దితియుఁ
రక్కసులు సురల మొత్తగ, నక్కట వల దనదు చూచు నౌ నౌననుచుఁ.

సీ. ఎండక న్నెఱుఁగని యిం ద్రుని యిల్లాలు పలుపంచలను జాలిఁ బడియె నేఁడు
త్రిభువన సామ్రాజ్య విభవంబు గోల్పోయి దేవేంద్రుఁ డడవులఁ దిరిగె నేఁడు
కలిమి గారాపు బిడ్డలు జయంతాదులు శబరార్భకులవెంటఁ జనిరి నేఁడు
నమరుల కాధార మౌ నమరావతి యసురుల కాటపట్టయ్యె నేఁడు

1. చెలగునే (హ.) 2. లేనివారు పుడమిలేనివారు (హ.) లేనివారు కలిగిలేనివారు (వ్రాఁతప్రతు లన్నిట) 3. దక్కరు.....దనుజులు (హ.)

ఆ. బలి జగముల నెల్ల బలియుచు నున్నాఁడు
వాని గెలువరాదు వాసవునకు
యాగభాగ మెల్ల నతఁ డాహరించెను
[1]ఖలుఁడు సురల కొక్కఁడియు నీఁడు. 471

క. ప్రజలకు నెల్లను సముఁడవు, ప్రజలను గడుపారఁ గన్న బ్రహ్మవు నీవుం
బ్రజలందు దుష్టమతులను, నిజముగ శిక్షింపవలదె నీవు మహాత్మా! 472

మ. సురలఁ సభ్యుల నార్తులఁ విరథులఁ శోకంబు వారించి ని
ర్జరధాని న్నిలుపంగ రాత్రిచరులఁ శాసింప సత్కార్య మే
వెర వేరీతి ఘటించు నట్టి క్రమముఁ వేవేగఁ జింతింపవే
కరుణాలోక సుధారుచిం దనుపవే కల్యాణ సంధాయకా! 473

వ. అనిన, [2]మనోవల్లభ పలుకులాకర్ణించి, ముహూర్తమాత్రంబు చింతించి, విజ్ఞాన దృష్టి నవలంబించి, భావికాల కార్యంబు విచారించి, కశ్యపబ్రహ్మ యిట్లనియె.

మ. జనకుం డెవ్వఁడు జాతుఁ డెవ్వఁడు జనస్థానంబు లెచ్చోటు సం
జననం బెయ్యది మేను లేకొలఁది సంసారంబు లే రూపముల్
వినుమా యంతయు విష్ణుమాయ దలఁపఁ వే ఱేమియుఁ లేదు [3]మో
హ నిబంధంబు నిధాన మింతటికి జాయా! విన్నఁ బో నేటికిఁ. 475

వ. అగు నైనను గాలోచిత కార్యంబు నెప్పెద. 476

మ. భగవంతుం బరముఁ జనార్దనుఁ గృపాపారీణు సర్వాత్మకుఁ
జగదీశుఁ హరి నేవనేయు మతఁడుఁ [4]సంతుష్టినిం బొంది నీ
కగు నిష్టార్థము లెల్ల నిచ్చు నిఖిలార్థావాప్తి చేకూరెడిఁ
భగవత్సేవలఁ బొందరాదె బహు సౌభాగ్యంబులుం బ్రేయసీ! 477

వ. అనిన గృహస్థునకు గృహిణి యిట్లనియె. 478

క. నారాయణుఁ బరమేశ్వరు, నేరీతిఁ దలంతు మంత్ర మెయ్యది విహితా
చారంబు లేప్రకారము, లారాధనకాల మెద్ది యానతి యీవే. 479

వ. అనినం గశ్యపప్రజాపతి సతికిఁ బయోభక్షణం బను వ్రతం బుపదేశించి, తత్కాలంబును, దన్మంత్రంబును, దద్విధానంబును, దదుపవాస దాన భోజన ప్రకారంబులు నెటింగించెను.

1. కడఁగి (హ.) 2. వల్లభి (హ.) 3. మోహనిబద్ధం బది మూలము (హ.) 4. సాంగత్యముం బొంది (హ.తం.వా.)

అధ్యాయము - ౧౯

అదితియును, ఫాల్గుణమాసంబున శుక్లపక్షంబున, ప్రథమదివసంబునం దొరకొని పండ్రెండు దినంబులు హరిసమర్పణంబుగా వ్రతంబునేసి, వ్రతాంతంబున నియతయై యున్న యెడ, జతుర్బాహుండును, పీతవాసుండును, శంఖ చక్ర గదాధరుండును నై, నేత్రంబుల కగోచరుండైన నారాయణదేవుండు ప్రత్యక్షంబైనగ్గనుంగొని. 480

క. కన్నుల సంతోషాశ్రులు, చన్నులపై బఱవ బులకజాలము [1]లెసగగ
సన్నతులును సన్నుతులును, నున్నతరుచి జేసి నిటల యుక్తాంజలి యై. 481

క. చూపుల శ్రీపతి రూపము, నాపోవక త్రావి త్రావి హర్షోద్ధత యై
వాపుచ్చి మందమధురా, లాపంబుల బొగడె నదితి లక్ష్మీనాథున్. 482

సీ. యజ్ఞేశ! విశ్వంభరాచ్యుత! శ్రవణమంగళ నామధేయ! లోకస్వరూప!
యాపన్న భక్తజనార్తి విఖండన! దీనలోకాధార! తీర్థపాద!
విశ్వోద్భవ స్థితి విలయకారణభూత! సంతతానంద శశ్వద్విలాస!
యాయువు దేహంబు ననుపమ లక్ష్మియు వసుధయు దివము ద్రివర్గములును

తే. [2]వైదిక జ్ఞానయుక్తియు వైరిజయము
నిమ్ము గొలువని నరులకు నెఱయ గలదె
వినుతమందార! గుణహార! వేదసార!
ప్రణుతవత్సల! పద్మాక్ష! పరమపురుష! 483

ఆ. అసురవరులు సురల నదరించి బెదరించి
నాక మేలుచున్న నాటనుండి
కన్నకడుపు గాన కంట గూరుకురాదు
గడుపుపొక్క మాన్పి కావవయ్య. 484

వ. అనిన విని, దరహసితవదనుం డయి, యాశ్రిత కామధేను వైన యప్పర
మేశ్వరుం డిట్లనియె. 485

శా. నీ కోడండ్రును నీ కుమారవరులున్ నీ నాథుఁడున్ నీవు [3]సం
శ్లోకింపన్ సతులున్ బతుల్ మిగుల సమ్మోదింప రాత్రించరుల్
శ్లోకింపన్ భవదీయ గర్భమునఁ దేజోమూర్తి జన్మించెదన్
నాకున్ వేడుక పుట్టు నీ సుతుఁడ నై నర్తించి వర్తింపఁగాన్. 486

1. లెగయున్ (వ్రా.ప్ర.) 2. వైదికజ్ఞానమును ముక్తి (తం.) 3. సు,శ్లోకింపన్.....మిగుల సంతోషింప (హ.); ఈ పాఠమున యతిభంగము.

మ. బలిమిఁ దైత్యులఁ జంపరాదు వినయోపాయంబులం గాని సం
చలనం బొందకు నేను నీ నియతికిఁ సద్భక్తికిఁ మెచ్చితిఁ
బలవిద్వేషియు నా నిలింపగణముఁ బౌలోమియుఁ మెచ్చ దై
త్యులరాజ్యంబు హరింతు నింద్రునికి నిత్తుఁ దుఃఖ మిం కేటికిఁ. 487

క. నీ రమణుని సేవింపుము, నా రూపము మానసించి నలి నీ గర్భా
గారంబు వచ్చి చొచ్చెద, గారామునఁ బెంపవమ్మ కరుణఁ నన్నుఁ. 488

క. ఏలింతు దివము సురలను, బాలింతు మహేంద్రయువతి భాగ్యశ్రీలఁ
దూలింతు దానవుల ని, ర్మూలింతు రిపు ప్రియాంగముల భూషణముల్. 489

వ. అని యిట్లు భక్తజన పరతంత్రుం డగు పురాణపురుషుం డానతిచ్చి, తిరోహితుం
డయ్యె. అ య్యదితియుఁ, గృతకృత్యయై సంతోషంబునఁ దన మనోవల్లభుం
డగు కశ్యపు నాశ్రయించి, సేవింపుచుండె. అంత నొకఁ దినంబున, 490

ఆ. ఘన సమాధినుండి కశ్యపుఁ డచ్యుతు
నంశ మాత్మ నొలయ నదితియందుఁ
దనదు వీర్య మధికతరము నేర్చెను గాలి
శిఖిని దారువందుఁ జేర్చినట్లు. 491

వ. ఇట్లు గశ్యప చిరతర తపస్సంభృత వీర్యప్రతిష్ఠిత గర్భయై, సురలతల్లి యుల్లం
బున నుల్లసిల్లుచుండె. అంత. 492

క. చలచల నై పిదపిద నైఁ, గలలం బై కరుడుగట్టి గశనాళముతోఁ
దల యేర్పడి గర్భంబై, నెల మసలం జీరచిక్కి నెలఁతకు నధిపా! 493

క. నెలఁతకు చూలై నెల రె, న్నెల లై మఱి మూఁడు నాల్గు నెల లై వరుసఁ
నెల లంతకంత కెక్కుఁగ, నెలలును డగ్గటియె నసుర నిర్మూలతకుఁ. 494

క. మహితతర మేఘమాలా, పిహితాయుత చండభాను బింబప్రభతో
విహితాంగంబులఁ గశ్యపు, గృహిణీగర్భమున శిశువు గ్రీడించె నృపా! 495

క. తనకడుపున నొకవెఱపున, [1]గొనకొని జగములను నిముడుకొనియెడి ముదుకం
డనిమిషుల జనని కడుపునఁ దనుగతిఁ గడు నడఁగి మడఁగి తనరెఁ బెడఁగై. 496

వ. అంత నక్కాంతాతిలకంబు క్రమక్రమంబున. 497

1. వనరుహ గర్భాండభాండ వనధిచయంబుల్ గొనకొని జగములు నిడుకొని.....మణఁగి మునిఁగి తనరెడు బెగడై (హ.)

మ. నిలిపెఁ దెప్పల బృందిమఁ విశదిమఁ నేత్రంబులం జూచుకం
బుల నాకాశిమ మేఖలఁ [1]ద్రఢిమ [2]నెమ్మోమ్ముఁ సుధాపాండిమఁ
బలిమిం జన్నుల శ్రోణిపాళి [3]గరిమఁ మధ్యంబునఁ బృంహిమఁ
లలితాత్మఁ లఘిమఁ మహామహిమ మేనఁ గర్భదుర్వార యై. 498

క. పెట్టుదురు నుదుట భూతిని, బొ ట్టిడుదురు మేనఁ బట్టుఁ బుట్టపు దోయిఁ
బెట్టుదురు [4]వేల్పుటమ్మకుఁ, గట్టుదురును రక్ష పడఁతిగర్భంబునకుఁ. 499

వ. ఇ ట్లిద్ధంబున. 500

తే. విశ్వగర్భుఁడు తన గర్భవివరమందుఁ
బూఁటపూఁటకుఁ బూర్ణుఁ డై పొటకరింప
బ్రేఁకఁ జూలాలితనమున వేల్పు పెద్ద
పొలఁతి కంతట నీళ్ళాడుప్రొద్దు లయ్యె. 501

వ. తదనంతరంబునం జతురాననుం డరుగుదెంచి, యదితి గర్భపరిభ్రమ విభ్రముం
డగు న ప్పరమేశ్వరు నుద్దేశించి యి ట్లని స్తుతియించె. 502

సీ. [5]త్రిభువనమయరూప! దేవ! త్రివిక్రమ! పృథులాత్మ! శిపివిష్ట! పృశ్నిగర్భ!
ప్రీతత్రినాభ! త్రిపృష్ఠ జగంబుల కాద్యంత మధ్యంబు లరయ నీవ
జంగమ స్థావర జననాది హేతువు నీవ కాలంబ వై నిఖిల మాత్మ
లోపల ధరియింతు లోని జంతుల నెల్ల స్రోతంబు లోఁగొను సుందరతను

తే. బ్రహ్మలకు నెల్ల సంభవభవన మీవ
[6]దివమునకుఁ బాసి దుర్దశ దిక్కులేక
శోకవార్ధి మునింగిన సురల కెల్ల
[7]దేల నాధార మగుచున్న తెప్ప వీవ. 503

క. విచ్చేయు మదితిగర్భము, చెచ్చెర వెలువడు మహాత్మ చిరకాలంబుఁ
విచ్చలవిడి లే కమరులు, ముచ్చటపడి యున్నవారు ముద మందింపఁ. 504

వ. అని యిట్లు కమలసంభవుండు వినుతి సేయ న య్యవసరంబున. 505

1. క్రసిమమునఁ (ట.) 2. నెమ్మోమార(గా బాండిమన్ (తం. వా.) 3. (బ్రథిమన్ (తం.)
4. వేల్పుటక్కలు (త.) 5. త్రిజగజ్జయోన్నతదేవ యురుక్రమ (తం.) త్రిభువనజయ రూఢ (వా.)
6. త్రిదివమెడబాసి (క.) 7. దెలియ (హ.)

అధ్యాయము – ౧౯

—: వామనమూర్త్యావిర్భావము :—

మ. రవి మధ్యాహ్నమునం జరింప †గ్రహ తారాబద్ధ చంద్రస్థితిన్
శ్రవణ ద్వాదశినాఁడు శ్రోణ నభిజి త్సంజ్ఞాత లగ్నంబునన్
భువనాధీశుఁడు పుట్టె వామనగతిం బుణ్య వ్రతోపేతకున్
దివిజాధీశ్వరు మాతకుం బరమ పాతివ్రత్య విఖ్యాతకున్. 506

వ. మఱియు నద్దేవుండు, శంఖ చక్ర గదా కమలకలిత చతుర్భుజుండును, బింగవర్ణ [1]వస్త్రుండును, మకర కుండల మండిత గండభాగుండును, శ్రీవత్సవక్షుండును, నిరంతర శ్రీవిరాజిత రోలంబ[2]కదంబ బింబిత వనమాలికా పరిష్కృతుండును, గనక కంకణ కాంచీవలయాంగద నూపురాలంకృతుండును, గమనీయ కంఠ [3]కాస్తుభాభరణుండును, నిఖిలజన మనోహరుండును నై యవతరించిన సమయంబున. 507

శా. చింతం బాసిరి యక్ష తార్క్ష్య సుమన స్సిద్ధోరగాధీశ్వరుల్
సంతోషించిరి సాధ్య చారణ మునీశ బ్రహ్మ విద్యాధరుల్
గాంతిం జెందిరి భాను చంద్రములు రంగద్గీత వాద్యంబులన్
గంతుల్ వైచిరి మింటఁ గింపురుషులున్ గంధర్వులున్ గిన్నరుల్. 508

క. దిక్కుల కావిరి [4]విరిసె, [5]న్నెక్కువ నిర్మలత నొందె నేడు పయోధుల్
[6]నిక్కమెయి నిలిచె ధరణియుఁ, జుక్కల త్రోవయును విప్రజన[7]సేవ్యములై. 509

క. ముంపుకొని విరులవానల, జొంపంబులు గురియ సురలు సుమనోమధువుల్
తుంపర లెగయఁ బరాగపు, రొంపుల భూభాగ మతినిరూషిత మయ్యెన్. 510

వ. తదనంతరంబ. 511

ఆ. ఈ మహానుభావుఁ డెట్లింతకాలంబు
నుదరమందు నిలిచియుండె ననుచు
నదితి వెఱఁగుపడియె [9]నానంద జయశబ్ది
ములను గశ్యపుండు మొగి నుతించె. 512

†గ్రహతారా చంద్ర భద్రస్థితిన్ (తం. వా.)
1. వక్త్రుండును (హ.) 2. కదంబాలంబిత (వా.) 3. కంఠాభరణుండును (ట.)
4. వాసెన్ (హ.) 5. నెక్కువతక్కువలు లేక (హ.) 6. నిక్కమయి (హ.) 7. సేవ్యంబై (హ.)
8. డెట్లకోయీకాల (హ.) డేలొకో యీకాల (వ్రా. ప్ర.) 9. ఆనందభయశబ్ద (హ.)

వ. అంత న వ్విభుండు సాయుధ సాలంకారం బగు తన దివ్యరూపంబు నుజ్జగించి, రూపాంతరం బంగీకరించి, కపటవటుని చందంబున, నుపనయన [1]వయస్కుండై, బాలకుండు తల్లిముందట సముచితాలాపంబు లాడుచుఁ గ్రీడించు సమయంబున, నదితియుం దనయ విలోకన పరిణామ పారవశ్యంబున, 513

ఆ. నన్నుఁ గన్న తండ్రి! నాపాలి దైవమ!
నా తపఃఫలంబ! నా కుమార!
నాదు చిన్ని వడుగ! నా కులదీపక!
రాఁగదయ్య! భాగ్యరాశి వగుచు. 514

క. అన్నా! రమ్మని డగ్గటి, చన్నుల పాలేఱువాఱ సంశ్లేషిణి యై
చిన్నారి మొగము నివురుచుఁ, గన్నారం జూచెఁ గన్న కడుపైయుంటన్. 515

క. పురు డీ బోటికి నిందిర, పురు డంబిక గాక యొరులు పురుడే యనుచున్
బురుటాలికి పది దినములు, పురుడు ప్రవర్తించి రెలమిఁ బుణ్యపుగరితల్. 516

వ. అంత న బ్బాలునకు సంతసంబున మహర్షులు కశ్యపప్రజాపతిం బురస్కరించుకొని సముచితోపనయన కర్మకలాపంబులు చేయించిరి. సవిత సావిత్రి నుపదేశించె. బృహస్పతి యజ్ఞోపవీతంబును, గశ్యపుండు ముంజియు, గౌపీనంబదితియు, ధరణి కృష్ణాజినంబును, దండంబు సోముండును, గగనాధిష్ఠానదేవత ఛత్రంబును, [2]గమండలువు బ్రహ్మయు, సరస్వతి యక్షమాలికయు, సప్తర్షులు కుశపవిత్రంబులు నిచ్చిరి. మఱియును. 517

క. భిక్షాపాత్రిక నిచ్చెను, యక్షేశుఁడు వామనునకు నక్షయ మనుచున్
సాక్షాత్కరించి పెట్టెను, భిక్షునకు భవాని పూర్ణభిక్ష నరేంద్రా! 518

—: బలిచక్రవర్తి కడకు వామనమూర్తి యేతెంచుట :—

క. శుద్ధబ్రహ్మర్షి సమా, రాద్ధుం డై విహిత మంత్రరాజిఁ జదువుచు
న్నిద్ధం బగు నసలంబున, వృద్ధాచారమున వటుఁడు వేల్చెం గడిమిన్. 519

వ. ఇట్లు కృతకృత్యం డై మాయామాణవకుండు దేశాంతర సమాగతు లగు బ్రాహ్మణులఁ గొందఱ నవలోకించి యి ట్లనియె. 520

క. వత్తురె విప్రులు వేడ, న్నిత్తురె దాతలును వేడ్క నిష్టార్థములం
దెత్తురె మీరును సంపద, లి త్తెఱఁగున దానవీరుఁ డెవ్వడొ నెపుఁడా. 521

1. వయస్కుండైన వామనబాలకుండై (తం. పా.) 2. కమండలంబు (హ.)

వ. అనిన నఖిల దేశీయులగు భూసురు లి ట్లనిరి. 522

మ. కలరుఁ దాతలు నిత్తురుఁ ధనములుం గామ్యార్థముల్ గొంచు వి
ప్రులు నేతెంతురు కాని యీవిని బలిం బోలఁ వదాన్యుండు లేఁ
ధలఘుం డై యెనరించు నధ్వర శతం బా భార్గవానుజ్ఞతో
బలి వేఁడం బడయంగవచ్చు బహు సంపల్లాభముల్ వామనా ! 523

వ. అని తెలియఁజెప్పిన బ్రాహ్మణ వచనంబు లాలకించి, లోకంబులకుం బ్రీతి పుట్టింపఁ బయనం బై, లాభవచనంబులు గైకొని, తల్లిదండ్రుల వీడ్కొని, శుభముహూర్తంబునం గదలి. 524

క. ప్రక్షీణ దివిజవల్లభ, రక్షాపరతంత్రుఁ డగుచు రాజీవాక్షుం
డ క్షిణమున బలియింటికి, భిక్షాగమనంబు నేనెఁ బేదతికముతోఁ. 525

క. హరిహరి!సిరియురమునఁగలహరి,హరిహయు కొఱకు దనుజునడుగఁజనియెఁ
బరహిత రతమతియుతు లగు, దొరలకు నడుగుటలు నొడలి తొడవులు పుడమిఁ.

క. సర్వ ప్రపంచ గురుభర, నిర్వాహకుఁ డగుటఁజేసి నెటిఁ జనుదేరఁ
ఖర్వుని వ్రేఁగు సహింపక, నుర్వీస్థలి గ్రుంగె, మ్రొగ్గెనురగేంద్రుండుఁ. 527

వ. ఇటు చనిచని. 528

క. శర్మద యమదండఖిత, నర్మద నతికఠిన ముక్తివనితా చేతో
మర్మద నంబునివారిత, దుర్మద నర్మదఁ దరించెఁ ద్రోవఁ వటుఁడుఁ. 529

వ. దాఁటి తత్ప్రవాహంబున కుత్తర తటంబునందు. 530

శా. చండస్ఫూర్తి వటుండు గాంచె బహుధా జల్ప న్నిశాటంబు, ను
ద్దండాహూత మునీభ్య బిభ్య దమృతాంధ స్నిగ్ధకూటంబు, వే
దం డాశ్వ ధ్వజినీ కవాటము, మహోద్య ద్ధూమసంఛన్న మా
ర్తాండ స్యందన ఘోటముఁ, బలి మఖాంతర్వేదికా వాటముఁ. 531

వ. కని, దానవేంద్రుని హయమేధవాటిక దాఁటి, దరియంజొచ్చి న య్యవసరంబున.

శా. శంభుండో, హరియో, పయోజభవుఁడో, చండాంశుఁడో, వహ్నియో,
దంభాకారత వచ్చెఁ గాక, ధరణిఁ ధాత్రీసురుం డెవ్వఁ డీ
శుంభద్ద్యోతనుఁ డీ మనోజ్ఞతనుఁ డంచుఁ విస్మయభ్రాంతు లై
సంభాషించిరి బ్రహ్మచారిఁ గని, తత్సభ్యుల్ రహస్యంబునఁ. 533

క. గుజగుజలు వోవువారును, [2]గజిబిజి పడువారు చాలఁ గలకల పడుచుఁ
గజిబిజి యైరి సభాస్థలిఁ, బ్రజలెల్లను బొట్టివడుగు పాపని రాకఁ. 534

1. దాతృవరుల్ వెసఁ ధనములున్ (హ.) 2. గజిబిజిఁబడువారు (హ. తం. వా.)

వ. ఆ సమయంబున బలి సభామంటపంబు దటీయం జొచ్చి. 535

సీ. చవులుగాఁ జెవులకు సామగానంబులు సదివెడు హోతల చదువు వినుచు
మంత్రతంత్రార్థ సంబంధభావంబులు గొనియాడు యాజులఁ గూడికొనుచు
[1]హోమకుండంబులం దున్న త్రేతాగ్నుల వెలిఁగించు యాజకవితతిఁ గనుచు
దక్షు లై బహువిధాధ్వర విధానంబులు నెపెప్పెడు సభ్యులఁ జేరఁ జనుచు

తే. [2]బెట్టుగోరెడు వేడుక పట్టుపట్టు
నదితిపుట్టువు లచ్చికి నాటపట్టు
కోరి చరియించె సభలోనఁ గొంతతడవు
పుట్టు వెన్నఁడు నెఱుఁగని పొట్టివడుగు. 536

వ. మఱియును. 537

క. వెఱచుచు వంగుచు వ్రాలుచు,నఱిముఱి గురులకుఁ జనుచు హరిహరి!యనుచుఁ
మఱుఁగుచు నులుకుచు [3]దిరదిరఁ, గుఱుమట్టపు పొట్టివడుగు గొంత నటించెఁ.

క. కొందఱితోఁ జర్చించును, గొందఱితో జటలు నెప్పు గోష్ఠిం జేయుం
గొందఱితోఁ దర్కించును, గొందఱితో ముచ్చటాడుఁ గొందఱ నవ్వుఁ. 539

వ. మఱియు ననేకవిధంబుల నందఱికి నన్నిరూపు లై వినోదించుచు. 540

క. వెడవెడ నడకలు నడచుచు, నెడనెడ నడుగిడఁగ నడరి యిల దిగఁబడఁగఁ
బుడిబుడి నొడువులు నొడువుచుఁ, జిడిముడి తడఁబడఁగ వడుగు సేరెఁ రాజుఁ.

వ. ఇట్లు డగ్గఱి మాయా[4]భిక్షుకుండు రక్షోవల్లభుం జూచి యి ట్లనియె. 542

మ. [5]ఇతఁడే దానవచక్రవర్తి సురలోకేంద్రాగ్ని కాలాది ది
క్పతి గర్వాపనయ ప్రవర్తి గత లోభస్ఫూర్తి నానామఖ
వ్రత దాన ప్రవణానువర్తి సుమనోరామా మనోభేదనో
ద్ధత చంద్రాతపకీర్తి సత్య కరుణా ధర్మోల్లసన్మూర్తి దాఁ. 543

వ. ఇట్లు కుశ పవిత్రాక్షత సంయుతం బగు దక్షిణహస్తంబు సాఁచి యి ట్లనియె.

ఉ. స్వస్తి జగత్త్రయీ భువన శాసనకర్తకు హోసమాత్ర వి
ధ్వస్త నిలింపభర్తకు నుదారపద వ్యవహర్తకుఁ మునీం
ద్రస్తుత మంగళాధ్వర [6]విధానవిహర్తకు నిర్జరీ గళ
న్యస్త సువర్ణసూత్ర పరిహర్తకు దానవలోక భర్తకుఁ. 545

1. హోమగుండంబులందున్న (హ.) 2. బెట్టుగూరెడు (హ.) 3. దిబిదిబి (హ. తం. వా.)
4. భిక్షకుండు (హ.) 5. ఇతడా (త.) 6. వితాన (హ.)

వ. అని దీవించి, కరచరణాద్యవయవంబులు ధరించిన వేదరాశియునుం బోలె
ముందట నకుటిలుండును, జటిలుండును, సదండచ్ఛత్రుండును, గక్షలంబిత భిక్షా
పాత్రుండును, గరకలిత జల కమండలుండును, మనోహర వదన చంద్రమండ
లుండును, మాయావాదన [1]నటుండును నగు వటునిం గని, దినకరకిరణ పిహి
తంబులై న గ్రహంబులచందంబునఁ దిరోహితు లయి భృగువులు గూర్చున్నయెడ
లేచి నేమం బడిగి తియ్యనిమాటల నాదరించిరి. బలియును నమస్కరించి, తగిన
గద్దియ నునిచి, పాదంబులు దుడిచి, తన [2]ప్రాణవల్లభ [3]పసిండి కలశంబున నుద
కంబులు వోయ, వడుగుకొమరుని చరణంబులు గడిగి, తడియొత్తి తత్సమయం
బున. 546

ఆ. వటుని పాదశౌచవారి శిరంబునఁ
బరమభద్ర మనుచు బలి వహించె
నే జలము గిరీశుఁ డిందుజూటుఁడు దేవ
దేవుఁ డుద్వహించె ధృతి శిరమున. 547

వ. మఱియు, న య్యజమానుం డభ్యాగతున కిట్లనియె. 548

మ. వడుగా! యెవ్వరివాఁడ వెవ్వఁడవు సంవాసస్థలం బెయ్యది
య్యెడకుఁ నీ వరుదెంచుటఁ సఫలమయ్యెఁ వంశముఁ జన్మముఁ
గడు ధన్యాత్ముఁడ నైతి నీ మఖము యోగ్యం బయ్యె నాకోరికల్
గడతేఱెన్ [4]సుహుతంబు లయ్యె శిఖులుం [5]గల్యాణ మిక్కాలముఁ. 549

మ. వరచేలంబులొ మాడలో ఫలములో వన్యంబులో గోవులో
హరులో రత్నములో రథంబులొ [6]విమృష్టాన్నంబులో కన్యలో
కరులో కాంచనమో నికేతనములో గ్రామంబులో భూములో
ధరణీఖండమొ కాక యే మడిగెదో ధాత్రీసురేంద్రోత్తమా! 550

అధ్యాయము — ౧౯

వ. అని ధర్మయుక్తంబుగాఁ బలికిన [7]వైరోచని వచనంబులు విని, సంతోషించి,
యాశ్వరుం డిట్లనియె. 551

సీ. ఇది నాకు నెలవని [8]యేరీతిఁ బలుకుదు నొకచో టనక నిండి యుండనేర్తు
నెవ్వనివాఁడ నం చేమని పలుకుదు నాయంతవాఁడ నై నడవనేర్తు
నీ నడవడి యని యెట్లు వక్కాణింతుఁ బూని ముప్పొకలఁ బోవనేర్తు
నదినేర్తు నిదినేర్తు ననియేల చెప్పంగ నేరుపు లన్నియు నేన నేర్తు

1. నటుండును (తం.వా.) 2. ప్రాణవల్లభి (వా.) 3. పసిండిగిండి (వ్రా.ప్ర.) 4. సుహృతం బులయ్యె (హ.) 5; కల్యాణ మెక్కాలముఁ (హ.) 6. విశిష్టార్థంబులో (హ.) 7. వైరోచను (క) 8. యేమనిపలుకుదు (హ.)

ఆ. నొరులు గారు నాకు నొరులకు నే నౌదు
నొంటివాఁడఁ జుట్ట మొకఁడు లేఁడు
సిరియుఁ దొల్లిఁ గలదు నెప్పెద నా పెంకి
సుజనులందుఁ దఱచుఁ జొచ్చియుందు. 552

వ. అది యట్లుండనిమ్ము. 553

సీ. జనినాథ ! నీ మాట సత్యంబు సత్కీర్తిదంబు కులార్హంబు ధర్మయుతము
కరుణానువర్తులు ఘనసత్త్వమూర్తులు గాని మీకులమందుఁ గలుగ రొరులు
రణభీరువులు వితరణభీరువులు లేరు ప్రత్యర్థు లర్థులు ప్రబ్బికొనిన
దానశౌండు లగుచు ధనుపుదు రధికు లై మీతాత లందఱు మేటిమగలు

ఆ. మీకులంబునందు మెఱయుఁ బ్రహ్లాదుండు
మింటి చంద్రుమాడ్కి మేలిరుచులఁ
బ్రథితకీర్తి తోడ భవదీయవంశంబు
నీరరాశిభంగి నెగడుచుండు. 554

వ. తొల్లి మీ మూఁడవతాత హిరణ్యాక్షుండు విశ్వజయంబు నేసి, గదాయుధుం డై భూతలంబునఁ బ్రతివీరులం గానక సంచరింప, విష్ణుండు వరాహరూపంబున నతని సమయించె. తద్భ్రాత యగు హిరణ్యకశిపుం డది విని, హరిపరాక్రమంబునకు నాశ్చర్యంబు నొంది, తన జయంబునుం, బలంబునుం, బరిహసించి, గ్రద్దన నుద్దవిడి నద్దనుజమర్దను మందిరంబునకుం జనియె. అప్పుడు, 555

క. శూలాయుధ హస్తుం డై, కాలాకృతి వచ్చు దనుజుఁ గని విష్ణుండు
గాలజ్ఞత మాయాగుణ, శీలత నిట్లని తలంచెఁ జిత్తములోనన్. 556

మ. ఎదు రై పోర జయింపరా దితనిఁ గా కెందేనియుం బోవ భీ
ప్రదుఁ డై ప్రాణుల దోలు మృత్యువు క్రియం బై వచ్చు నంచుం గ్రియా
విదుఁ డజ్ఞాజ్ఞుఁడు సూక్ష్మరూపమున నావేశించె నిశ్శ్వాస రం
ధ్రదిశన్ దైత్య హృదంతరాళమునఁ బ్రత్యక్షక్రియా భీరుఁ డై. 557

వ. అంత నద్దైత్యవల్లభుండు వైష్ణవాలయంబు సొచ్చి, వెదకి, హరిం గానక, మిన్ను మన్ననన్వేషించి, త్రిదివంబున నరసి, దిశలం బరికించి, భూవివరంబులు వీక్షించి సముద్రంబులు వెదకి, పురంబులు శోధించి, వనంబులు విమర్శించి, పాతాళంబు పరీక్షించి, జగంబున నదృష్ట శత్రుం డై, మార్గణంబు సాలించి, తనలో నిట్లనియె.

క. పగవాఁడు మడియనోపును, దెగఁడేనియు నెదురుపడఁడె తెగువ నరులకుం
దెగిన యెడఁ బగఱ మీఁదను, బగ గొనఁదగ దనుచు మానెఁ బ్రాభవశక్తిన్.

వ. అతండు మీ ప్రపితామహుండు, అతని గుణంబు లనేకంబులు గలవు. అదియట్లుండ నిమ్మ్ము. 560

క. ఆతుర భూసురగతిఁ బరు, హూతాదులు దన్ను వేఁడ నొగిఁ గొమ్మను చుఁ
మీ తండ్రి యిచ్చె నాయువు, నేతన్మాత్రుఁడవె నీవు నీలోకమునఁ. 561

క. ఏలితివి మూఁడు జగములు, దోలితి విం(ద్రాది సురులఁ దొల్లిటివారిం
బోలితివి దానగుణములఁ, [1]జాలితి వీ రాక్షసులను సంరక్షింపన్. 562

వ. అదియునుం గాక. 563

క. [2]రాజ్యంబు గలిగినేనియుఁ, బూజ్యులకును యాచకులకు భూమిసురులకున్
భాజ్యముగ బ్రతుకఁ డేనియుఁ, ద్యాజ్యంబులు వాని జన్మ ధన గేహంబుల్.

క. ము న్నెన్నుదురు వదాన్యుల, నెన్నెడుచో నిన్నుఁ ద్రిభువనేశుఁడ వనుచు
న్నిన్ని దినంబులనుండియు, నెన్నడు నినుఁ బెట్టు మనుచు [3]నేంద్రము నేయన్.

ఆ. ఒంటివాఁడ నాకు నొకటి రెం డడుగుల
మేర యిమ్ము నొమ్ము మేర యొల్లఁ
గోర్కెదీర బ్రహ్మకూఁకటి ముట్టెద
దానకుతుకసాంద్ర! దానవేంద్ర! 566

వ. అనినఁ బరమయాచకునకుఁ బ్రదాత యిట్లనియె. 567

ఆ. ఉన్నమాటలెల్ల నొప్పును విప్రుండ
సత్యగతులు వృద్ధసమ్మతంబు
లడుగఁ దలఁచి కొంచె మడిగితి వోచెల్ల!
దాతపెంపు సొంపుఁ దలఁపవలదె? 568

మ. వసుధాఖండము వేఁడితో [4]గజములఁ వాంఛించితో వాజులఁ
వెస నూహించితొ కోరితో యువతులన్ వీక్షించి క్షాంక్షించితో
పసిబాలుండవు నేర వీ వడుగ నీ భాగ్యంబు లీపాటిగా
కసురేంద్రుండు పదత్రయం బడుగ నీ యల్పంబు నీ నేర్చునే. 569

వ. అనిన మొగంబునం జిఱునగవు మొలకలొత్త, గృహమేధికి మేధావి యిట్లనియె

మ. గొడుగో జన్నిదమో [5]కమండలువొ నాకున్ ముంజియో దండమో
[6]వడు గే నెక్కడ భూము లెక్కడ కరుల్ వామాక్షు లశ్వంబు లె
క్కడ నిత్యోచితకర్మ మెక్కడ మదాకాంక్షామితం బైన మూ
డడుగుల్ మేరయ త్రోవ కిచ్చుటయె బ్రహ్మాండంబు నాపాలికిన్. 571

1. సోలితివి పిశాచరాక్షసుల రక్షింపన్ (హ.తం.వా.) 2. రాజ్యముగలిగిన మీదట (క.)
3. నింద్రము (క.)నిద్రము (త.)4. జగములఁ (హ.)5. కమండలమొ (హ.)6. వడుగండెక్కడ(తం.)

వ. ఆదియునుం గాక. 572

క. వ్యాప్తిం బొందక వగవక, ప్రాప్తం బగు లేశ మైనఁ బదివే లనుచుఁ
దృప్తిం జెందని మనుజుఁడు, సప్తద్వీపముల నైనఁ జక్కం బడునే. 573

శా. ఆశాపాశము దాఁ గడు న్నిడుపు లే దంతంబు రాజేంద్ర! వా
రాశిప్రావృత మేదినీవలయ సామ్రాజ్యంబు చేకూడియుం
గాసిం బొందిరి గాక వైన్య గయ భూకాంతాదులు న్నర్థకా
మాశఁ బాయఁగనేర్చిరే మును నిజాశాంతంబులం జూచిరే. 574

సీ. సంతుష్టుఁ డీ మూఁడుజగములఁ బూజ్యుండు సంతోషి కెప్పుడు జరుగు సుఖము
[1]సంతోషి గాకుంట సంసారహేతువు సంతసంబున ముక్తిసతియు దొరకుఁ
బూఁటపూటకు జగంబున యదృచ్ఛాలాభ తుష్టినిఁ దేజంబు తోన పెరుఁగు
పరితోషహీనతఁ బ్రభ చెడిపోవును జలధర ననలంబు సమయునట్లు

ఆ. నీవు రాజ వనుచు నిఖిలంబు నడుగుట
తగవు గాదు నాకుఁ దగినకొలఁది
యేను వేఁడిగొనిన యీ పదత్రయమును
చాల దనక యిమ్ము చాలు చాలు. 575

వ. ఇట్లు పలుకుచున్న ఖర్వునకు నుర్వీశ్వరుం డుర్వీదానంబు నేయం దలంచి, కర
కలిత సలిల కమలుం డై నయ వ్వితరణగుణ ముఖరునిం గని, నిజ విచారయు క్త
దనుజరాజ్యచక్రుం డగు శుక్రుం డి ట్లనియె. 576

సీ. దనుజేంద్ర! యీతఁడు ధరణీసురుఁడు గాఁడు దేవకార్యంబు సాధించుకొఱకు
హరి విష్ణుఁ డవ్యయుం డదితిగర్భంబునఁ గశ్యపసూనుఁ డై గలిగె నకట
యెఱుఁగ వీతనికోర్కె నిచ్చెద నంటివి దైత్యసంతతి కుపద్రవము వచ్చు
నీ లక్ష్మి తేజంబు నెలవు నైశ్వర్యంబు వంచించి యిచ్చును వాసవునకు

ఆ. మొనసి జగము లెల మూఁడుపాదంబుల
నఖిలకాయుఁ డగుచు నాక్రమించు
సర్వధనము విష్ణు [2]సంతర్పణము చేసి
బడుగుపగిది యెట్లు బ్రతికె దీవు. 577

క. ఒక్కపదంబున భూమియు, నొక్కటఁ ద్రిదివంబుఁ ద్రొక్కి యున్నత మూర్తిఁ
దిక్కులు గగనముఁ దా నై, వెక్కసమై యున్న [3]నెట్లు వెడలెదు చెపుమా.

1. సంతుష్టి గాకున్న (హ.) 2. సంసర్జనము చేసి (క.చ.ట.) 3. నెందువెడలెదు (చ.)

సీ. ఇచ్చెద నని పల్క యీకున్న నరకంబు ద్రోవ నీవును [1]సమర్థుఁడవె దేవ!
యేదానమున నాశ మేతెంచు నదియును దానంబు గాదంద్రు తత్త్వవిదులు
దానంబు యజ్ఞంబు తపము కర్మంబులు దా విత్తవంతుఁ డై తలఁపవలయుఁ
దనయింటఁ గల సర్వధనమెల్ల నై దుభాగములుగా విభజించి కామమునకు

ఆ. నర్థమునకు ధర్మయశముల కాశ్రిత
బృందములకు సమతఁ బెట్టునట్టి
పురుషుఁ డిందు నందుఁ బూర్ణుఁ డై మోదించుఁ
[2]దన్ను మాని చేఁత తగవుగాదు. 579

వ. అదియునుం గాక యీయర్థంబునందు బహుభంగి బహ్వృచగీతార్థంబు గల దొకటి. సావధానుఁడ వై యాకర్ణింపుము. 580

సీ. అంగీకరించిన నఖిలంబు పోవుచో ననృతంబు గాదు లేదనిన నధిప!
యాత్మవృక్షము మూలమనృతంబు నిశ్చయ*[3]మనృతమూలముగల్గ నాత్మచెడదు
పుష్పఫలము లాత్మభూజంబునకు సత్య మా ఫ్రాను బ్రతుకమి నవియుఁ జెడును
ఫలపుష్పములు లేక పసచెడి వృక్షంబు మూలంబుతో వృద్ధిఁ బొందుగాదె

తే. చేటు గొఱతయు లఘిమయుఁ జెందకుండ
నిచ్చు పురుషుండు చెడకుండు నిద్ధచరిత!
కాక యాచిత సత్యసంగతి నటించు
నిజధనం బర్థి కిచ్చిన నీకు లేదు. 581

ఆ. సర్వ మైన చోట సర్వధనంబులు
నడుగ లే దటంచు ననృతమాడు
చెనఁటి పంద నేమిచెప్పఁ బ్రాణముతోడి
శవము వాఁడు వాని జన్మమేల. 582

వ. మఱియు నొక్క విశేషంబు గలదు వివరించెద. 583

ఆ. వారిజాక్షులందు వైవాహికములందుఁ
బ్రాణ విత్త మాన భంగమందుఁ
జకిత గోకులాగ్రజన్మ రక్షణమందు
బొంకవచ్చు నఘము పొంద దధిప! 584

1. సమర్థుడవుగావ (క.తం.వా.) 2. దనుమానిశాత (హ.) 3. మాత్మమూలముగల్గ (హ.)
* "వృక్షేజీవతి తన్నస్యాత్ అనృతం మూల మాత్మనః." (మూలము 19-39).

అధ్యాయము – ౨౦

మ. కులముఁ రాజ్యము తేజముఁ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం
డలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁ డై నిండు బ్రహ్మాండముఁ
గలఁడే మాన్ప నొకండు నా పలుకు లాకర్ణింపు కర్ణంబులఁ
వల దీ దానము గీనముఁ బనుపుమా వర్ణిఁ వదాన్యోత్తమా ! 585

వ. అని యిట్లు హితంబు పలుకుచున్న కులాచార్యునకు క్షణమాత్ర నిమీలితలోచ
నుం డై యశస్వి యి ట్లనియె. 586

సీ. నిజ మానతిచ్చితి నీవు మహాత్మక ! [1]మహిని గృహస్థధర్మంబు నిదియ
యర్థంబుఁ గామంబు యశమును వృత్తియు నెయ్యది ప్రార్థింప నిత్తు ననియు
నర్థలోభంబున నర్థిఁ బొమ్మను పెట్లు పలికి లే దనుకంపెఁ బాప మెద్ది
యెట్టి దుష్కర్మని నే భరించెదఁ గాని సత్యహీనుని మోవఁజాల ననుచుఁ

తే. బలుకదే తొల్లి భూదేవి బ్రహ్మతోడ
సమరమం దడ్డు దిరుగక చచ్చుకంపె
బలికి బొంకక నిజమున బరఁగుకంపె
మానధనులకు భద్రంబు మతియుఁ గలదె. 587

క. ధాత్రిని హాలికునకు ను, క్షేత్రము బీజములు లెస్స చేకుఱు భంగిం
[2]జిత్రముగ దాత కీవియుఁ బాత్రము సమకూఱునట్టి భాగ్యము గలదే. 588

శా. కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే
వా రేరీ సిరి మూటగట్టుకొని పోవంజాలిరే భూమిపైఁ
బే రైనం గలదే శిబిప్రముఖులుం బ్రీతిఁ యశఃకాములై
యీరే కోర్కెలు వారలఁ బఱచిరే యి క్కాలముఁ భార్గవా ! 589

క. ఉడుగని క్రతువుల వ్రతముల, బొడగనఁ జననట్టి పొడవు పొడవునఁ గుఱు చై
యడిగెడి నఁట నను బోఁటికి, నిడరాదె మహానుభావ ! యిష్టార్థంబుల్. 590

శా. ఆదిఁ శ్రీసతి కొప్పుపైఁ దనువుపైఁ నంపోత్తరీయంబుపైఁ
బాదాబ్జంబులపైఁ గపోలతటిపైఁ బాలిండ్లపైఁ నూత్న మ
ర్యాదం జెందు కరంబు గ్రిం దగుట మీఁదై నా కరం బుంట మే
ల్గాదే రాజ్యము గీజ్యముఁ సతతమే కాయంబు నాపాయమే. 591

1. మహిత (చ.) 2. జిత్రంబుగ రాజున్నకును (హ)

మ. నిరయం బైన [1]నిబంధ మైన ధరణీనిర్మూలనం బైన దు
ర్మరణం బైనఁ గులాంత మైన నిజముఁ రానిమ్మ కానిమ్మ పో
హరు డైనఁ హరి యైన నీరజభవుం డభ్యాగతుం డైన నౌఁ
దిరుగ న్నేరదు నాదు జిహ్వ వినుమా ధీవర్య! వే యేటికిఁ. 592

ఆ. నొడివినంతపట్టు నుసలక యిచ్చుచో
నేల కట్టు విష్ణుఁ డేటిమాట
కట్టనేనిఁ దాన కరుణించి విడుచును
విడువ కుండనిమ్మ విమలచరిత! 593

క. మేరువు తలక్రిం దైనను, బారావారంబు లింకఁ బాటిన లోలో
ధారుణి రజ మై పోయినఁ, [2]దారాధ్వముఁ బద్ధ మైనఁ దప్పక యిత్తుఁ. 594

మత్తకోకిల. ఎన్నఁడుం బరు వేఁడఁబోఁడఁట [3]యేకలం బఁట కన్నవా
రన్నదమ్ములు నైన లేరఁట యన్నివిద్యల మూలగో
ష్ఠి న్నెఱింగిన బ్రోడగుజ్జఁట చేతు లొగ్గి [4]వసింప నీ
చిన్నిపాపనిఁ ద్రోసిపుచ్చఁగఁ జిత్త మొల్లదు సత్తమా! 595

వ. అని యిట్లు సత్యపదవీ ప్రమాణ తత్పరుండును, వితరణకుతూహల సత్వరుం
డును, విమల యశస్కుండును, దృఢ మనస్కుండును, నియత సత్యసంధుం
డును, నర్థిజన కమలబంధుండును నైన బలిం జూచి, శుక్రుండు కోపించి,
మదీయశాసన మతిక్రమించుటంజేసి శీఘ్రకాలంబునఁ బదభ్రష్టుండవు గమ్మని
శపియించెను. బలియును, గురుశాపతప్తుం డయ్యును, సూనృతమార్గంబున
కభిముఖుం డై యుండె. అప్పుడు. 596

ఆ. బ్రతుకవచ్చుఁ గాక బహుబంధనము లైన
వచ్చుఁగాక లేమి వచ్చుఁగాక
జీవధనము లైనఁ జెడుఁగాక పడుఁగాక
మాట దిరుగలేరు మానధనులు. 597

వ. అను నయ్యవసరంబున. 598

ఆ. దనుజలోకనాథు దయిత వింధ్యావళి
రాజవదన మదమరాళగమన
వటుని కాళ్ళు గడుగ వర హేమఘటమున
జలము దెచ్చె భర్త సన్న యెఱిఁగి. 599

1. నిబద్ధమైన (హ.) 2. దారధ్వర ఖండమైన (హ.) 3. ఏకలుండఁట (వా.) 4. వచింప (ట.)

వ. అ య్యవసరంబున, గపటవటునకు న ద్దానవేంద్రుం డి ట్లనియె. 600

క. రమ్మా మాణవకో త్తమ! లెమ్మా నీ వాంఛితంబు లేదన కిత్తున్
దెమ్మా యడుగుల నిటు రా, నిమ్మా గడుగంగవలయు నేటికి, దడయన్. 601

మ. బలిదై త్యేంద్ర కరద్వయీకృత జలప్రక్షాళన వ్యా ప్తికిన్
జలజాతాక్షుడు సాచె యోగిసుమన స్సంప్రార్థిత శ్రీదమున్
గలితానమ్ర రమాలలాట పదవీ కస్తూరికా శాదమున్
నళినామోదము రత్ననూపురిత నానావేదమున్ బాదమున్. 602

క. సురలోక సముద్ధరణము, నిరత శ్రీకరుణ మఖిల నిగమాంతాలం
కరణము భవసంహరణము, హరిచరణము నీటి గడిగె నసురో త్తముఁడున్.

వ. ఇట్లు ధరణీసుర దక్షిణచరణ ప్రక్షాళనంబు చేసి, వామపాదంబు గడిగి, తత్సావన జలంబు శిరంబునం జల్లుకొని, వార్చి, దేశకాలాది పరిగణనంబు నేసి. 604

శా. విప్రాయ [1]ప్రకటవ్రతాయ భవతే విష్ణుస్వరూపాయ వే
దప్రామాణ్య[2]విదే త్రిపాదధరణీం దాస్యామి యంచుం గ్రియా
క్షిప్రుం డై దనుజేశ్వరుండు వడుగుం జేసాఁచి పూజించె బ్ర
హ్మప్రీత మ్మని ధారవోసె భువనం బాశ్చర్యముం బొందఁగన్. 605

వ. తత్కాలంబున. 606

ఆ. *నీరధారఁ బడఁగనీక యడ్డంబుగాఁ
గలశరంధ్ర మాఁపగాను దెలిసి
హరియుఁ గావ్యనేత్ర మటు కుశాగ్రంబున
నడువ నేకనేత్రుఁ డయ్యె నతఁడు. 607

వ. అంత. 608

మ. అమరారాతి [3]కరాక్షతోజ్ఝిత పవిత్రాంభఃకణ శ్రేణికిం
గమలాధీశ్వరుఁ [4]డొడ్డె ఖండిత దివౌకస్వామిజిహ్మస్తమున్
గమలాకర్షణ సుప్రశస్తము రమా[5]కాంతా కచోపాస్తమున్
విమల [6]శ్రీకుచ శాత చూచుకతటీ విన్యస్తమున్ హస్తమున్. 609

క. మునిజన నియమాధారను, జనితాసుర యువతి నేత్ర జలకణ ధారన్
దనుజేంద్ర [7]నిరాధారను, వనజాక్షుఁడు గొనియె బలివివర్జిత ధారన్. 610

1. ప్రకటాయ (హ.) 2. విధే (హ.) * ఈ పద్యము తాళపత్ర ప్రతులలో లేదు. దీనికి మూలమును లేదు. 3. కరోక్షరోజ్ఝిత (హ.) 4. డొండె...చిన్న్యస్తమున్ (హ.) 5. కాంతాకుచో పాస్తమున్ (హ.) 6. శ్రీకుచచాతచుంచుక (హ.) 7. నీరధారను (హ.)

ఆ. కమలనాభు నెఱిఁగి కాలంబు దేశంబు
నెఱిఁగి శుక్రు మాట లెఱిఁగి నాశ
మెఱిఁగి పాత్ర మనుచు నిచ్చె దానము బలి
మహి వదాన్యుఁ డొకఁడు మఱియుఁ గలడె. 611

క. క్షితి దానమిచ్చు నతఁడును, నతికాంక్షఁ బరిగ్రహించు నతఁడును దురిత
చ్యుతులై శతవత్సరములు, శతమఖ లోకమునఁ గ్రీడ సలుపుదు రెలమిన్.612

వ. అట్లు గావున నే దానంబును భూమిదానంబునకు సదృశంబు గానేరదు. కావున వసుంధరా దానం బిచ్చితి. ఉభయలోకంబులం గీర్తి సుకృతంబులు వడయుము. అని పలికి, [1]య మ్మాయా వటుం డి ట్లనియె. 613

క. ఇది యేమి వేఁడి తని నీ, మది వగవక ధారవోయుమా, [2]సత్యము పెం
పొదవఁగఁ గోరిన యర్థం, బిది యిచ్చుట ముజ్జగంబు లిచ్చుట మాకున్.614

వ. అని పలికిన పలుకులకు హర్ష నిర్భర చేతస్కుం డై వైరోచనుండు. 615

ఆ. పుట్టి నేర్చుకొనెనొ పుట్టక నేర్చెనో
చిట్టి బుద్ధు లిట్టి పొట్టి వడుగు
పొట్టనున్న వెల్ల [2]బూమెలు నని నవ్వి
యెలమి ధరణిదాన మిచ్చె నపుడు. 616

క. *బలి చేసిన దానమునకు, నళినాక్షుఁడు నిఖిల భూతనాయకుఁ డగుటం
గలకల మనె దశదిక్కులు, భళిభళి యని పొగడె భూతపంచక మనఘా! 617

ఆ. గ్రహ మునీంద్ర సిద్ధ గంధర్వ కిన్నర
యక్ష పక్షి దేవతాహి పతులు
పొగడి రతనిపెంపుఁ బుష్పవర్షంబులు
గురిసె దేవతూర్యకోటి మొరసె. 618

వ. ఇట్లు ధారా పరిగ్రహంబు చేసి. 619

—: వామనమూర్తి విశ్వరూపంబు నొంది విజృంభించుట :—

శా. ఇంతిం తై వటుఁ డీంత యై మఱియుఁ దా నింతై నభోవీథిపై
నంతై తోయద [4]మండలాభ్రమున కల్లం తై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంత యై ధ్రువునిపై నంతై మహర్వాటిపై
నంతై సత్యపదోన్నతుం డగుచు బ్రహ్మాండాంత సంవర్ధి యై. 620

1. యమ్మాయావర్ధి వటుం డి ట్లనియె (హ.) 2. సజ్జనుబెంపొదువఁగ (హ.) 3. భూములు (హ.) * ఈ పద్యము. తం. వా. ప్రతులలో 'కమలనాభునెఱిఁగి' అను పద్యము క్రింద నున్నది.
4. మండలాగ్రమున కల్లంతై (తం.హ.)

మ. రవిబింబం బుపమింపఁ బాత్ర మగు ఛత్రం బై శిరోరత్నమై
శ్రవణాలంకృత మై గళాభరణమై సౌవర్ణ కేయూర మై
ఛవిమ త్కంకణ మై కటిస్థలి [1]నుదంచ ద్వస్త్ర మై నూపుర
ప్రవరం బై పదపీఠ మై వటుఁడు దా బ్రహ్మాండము న్నిండుచోన్. 621

వ. ఇట్లు విష్ణుండు గుణత్రయాత్మకం బగు విశ్వరూపంబు ధరియించిన, నభంబును, దివంబును, భువనంబును, దిశలును, సముద్రంబులును, జల దచల దఖిలభూత నివహంబులుం దాన యై యేకీభవించి, క్రమక్రమంబున భూలోకంబునకుం బొడవై, భువర్లోకంబు నతిక్రమించి, సువర్లోకంబునుం దలకడచి, మహర్లోకంబు దాఁటి, జనోలోకంబునకు మీఁదై, [2]తపోలోకంబునకు నుచ్ఛ్రయుం డై, సత్య లోకంబుకంటె నౌన్నత్యంబు వహించి, యెడ, లిఱుములు, సందులు, రంధ్రం బులు లేకుండ నిండి, మహాదేహమహితుం డై, చరణతలంబున రసాతలంబును, బాదంబుల మహీయును, జంఘల మహీధ్రంబులును, జానువులం బత్రి సము దయంబులును, నూరువుల నింద్రసేన, మరుద్గణంబులును, [3]వాసస్థలంబున సంధ్యయు, గుహ్యంబునఁ బ్రజాపతులును, జఘనంబునం దనుజులును, నాభిని నభంబును, నుదరంబున నుదధి సప్తకంబును, నురంబునఁ దారకా నికరంబును, నురోజంబుల [4]ఋతసత్యంబులును, [5]హృదయంబున ధర్మంబును, మనంబునఁ జంద్రుండును, వక్షంబునఁ గమలహస్త యగు లక్ష్మియుఁ, గంఠంబున సామాది సమస్త వేదములును, భుజంబులం బురందరాది దేవతలును, గర్ణంబుల దిశలును, శిరంబున నాకాశంబును, శిరోజంబుల మేఘంబులును, నాసాపుటంబున వాయు వులును, నయనంబుల సూర్యుండును, వదనంబున వహ్నియు, వాణి నఖిల చ్ఛంద స్సముదయంబును, రసనంబున జలేశుండును, భ్రూయుగళంబున విధినిషే ధంబులును, ఱెప్పల నహోరాత్రంబులును, లలాటంబునఁ గోపంబును, నధరం బున లోభంబును, స్పర్శంబునఁ గామంబును, రేతంబున జలంబును, పృష్ఠంబున నధర్మంబును, గ్రమణంబున యజ్ఞంబును, ఛాయవలన మృత్యువును, నగవువలన ననేక మాయా విశేషంబులును, రోమంబుల నోషధులును, నాడీ ప్రదేశంబుల నదులును, నఖంబుల శిలలును, బుద్ధినజుండును, ప్రాణంబుల దేవర్షి గణంబులును గాత్రంబున జంగమ స్థావర జంతు సంఘంబులును, గలవాఁడై, జలధర నిసద శంఖ శార్ఙ్గ సుదర్శన గదాదండ ఖడ్గాక్షయబాణతూణీర విభ్రాజితుండును, మకరకుండల కిరీట కేయూర హార కటక కంకణ కౌస్తుభ మణిమేఖలాంబర

1. నుదంచత్ శాటియై (క.)నుదంచత్ పుంటియై(ట.) 2. తపంబునకు (హ.) 3. స్కంధంబున (హ.); వస్త్రంబున (ట.); "సంధ్యాం విభోర్వాససి" (20_24) 4. ఋతుషట్కంబును (హ.) 5. ఉదరంబున (హ.)

వనమాలికా విరాజితుండును, సునంద నంద జయ విజయ ప్రముఖ పరిచర
వాహినీ సందోహ పరివృతుండును, నసమాన తేజో విలసితుండును నై,
బ్రహ్మాండంబు తన మేనికప్పు తెఱంగున నుండ విజృంభించి. 622

మ. ఒకపాదంబున భూమిఁ గప్పి దివి వేఱొంటన్ నిరోధించి యొం
డొకటం మీఁద జగంబు లెల్లఁ దొడి నొండొంటఁ బ్రవిలంఘించి ప
ట్టక బ్రహ్మాండకటాహముం బగిలి వేండ్రం బై పగుల్ గాన రా
నొకఁ డై వా గ్దృ గలభ్యుఁ డై హరి విభుం డొప్పారె విశ్వాకృతిఁ. 623

ఆ. ఒక పదంబు క్రింద నుర్వి పద్మమునంటి
కొనినఁ బంకలవము కొమరుఁ దాల్చె
నొకటి మీఁదఁ దమ్మి కొదిఁగిన తేఁటి నా
వెలసె మిన్ను నృప! త్రివిక్రమమున. 624

వ. తత్సమయంబున. 625

ఆ. జగము లెల్ల దాఁటి చనిన త్రివిక్రము
చరణ నఖరచంద్ర చంద్రికలను
[1]బొనుఁగు వడియె సత్యమున బ్రహ్మతేజంబు
దివసకరుని రుచుల [2]దివియ భంగి. 626

అధ్యాయము – ౨౧

సీ. భవబంధములఁ బాసి బ్రహ్మలోకంబునఁ గాఁపురంబులు నేయు ఘనులు రాజు
లా మరీచ్యాదులు నా సనందాదులు నా దివ్యయోగీంద్రు లచట నెపుడు
మూర్తిమంతంబు లై మ్రోయు పురాణ తర్కామ్నాయ నియమేతిహాస ధర్మ
సంహితాదులు గురు జ్ఞానాగ్ని నిర్ధగ్ధ కర్ములై మఱియును గలుగునట్టి

ఆ. వార లెల్లఁ జొచ్చి వచ్చి సర్వాధిపు
నంఘ్రిఁ జూచి మ్రొక్కి రధికభక్తిఁ
దమ మనంబులందు దలఁచు నిధానంబు
గంటి మనుచు నేఁడు మంటి మనుచు. 627

మ. తన పుట్టి ల్లిదె పొమ్మటంచు నజుఁడుం దన్నాభి పంకేరుహం
బు నిరీక్షించి నటించి. యున్నతపదంబుం జూచి తత్పాదనే
చనముం జేసెఁ [3]గమండలూదకములం జల్లించి తత్తోయముల్
వినువీథిం బ్రవహించె దేవనది నా విశ్వాత్మ కీర్తి ప్రభన్. 628

1. బొనరువడియె (హ.) 2. దివియుభంగి (హ.) 3. కమండలోదకము (హ.)

వ. తత్సమయంబున. 629

సీ. యోగమార్గంబున నూహించి బహువిధ పుష్పదామంబులఁ బూజచేసి
దివ్యగంధంబులు దెచ్చి సమర్పించి ధూపదీపములఁ దోడ్తోడ నిచ్చి
భూరి లాజాక్షతంబులు సల్లి ఫలములు గానుక లిచ్చి రాగములఁ బొగడి
శంఖాదిరవముల జయఘోషములు నేసి కరుణాంబునిధి! త్రివిక్రమ! యటంచు

ఆ. బ్రహ్మమొదలు లోకపాలురు గొనియాడి
రెల్ల దిశల వనచరేశ్వరుండు
జాంబవంతుఁ డరిగి చాఁటె భేరీధ్వని
వెలయఁ జేసి విష్ణు విజయ మనుచు. 630

క. అన్ని జగంబులఁ దానై, యున్న జగన్నాథుఁ జూడ నొగి భావింపం
గ న్నందక మన మందక, సన్నుతులం జేసి రపుడు సభ్యులు బలియుఁ. 631

వ. అంత నొయ్యనఁ బూర్వప్రకారంబున నున్న వామనునిం గని, పదత్రయ
వ్యాజంబున నితఁడు సకల మహీమండలంబు నాక్రమించె. కపటవటురూప తిరో
హితుం డగు విష్ణుం డని యెఱుంగక మన దానవేంద్రుండు సత్యసంధుండు
గావున మాటదిరుగక యిచ్చె. అతనివలన నేరంబు లేదు. ఈ కుబ్జుం డప్రతిహత
తేజః ప్రభావంబున ని జ్జగంబులం బరిగ్రహించి, [1]పర్జన్యాదులకు విసర్జనంబు
చేయందలంచి యున్నవాఁడు. ఈ వటునిం దూఱి పాఱనీక నిర్జించుట కర్జం బని,
తర్జనంబులు, గర్జనంబులు నేయుచు, వజ్రాయుధాది మరుజ్జేత లగు విప్రచిత్తి
రాహు హేతి ప్రహేతి ముఖ్యు లగు రక్కసు లుక్కుమిగిలి, యుద్ధంబునకు
సన్నద్ధులై, పరశు పట్టస భల్లాది సాధనంబులు ధరియించి, కసిమసంగి, ముసరి
కొని, దశదిశలం బ్రసరించినంజూచి, హరిపరిచరులగు సునంద నందజయ
జయంత విజయ ప్రబలోద్బల కుముద కుముదాక్ష తార్క్ష్య పుష్పదంత విష్వక్సేన
శ్రుతదేవ సాత్త్వతు లను దండనాథు, లయుత వేదండ సముద్దండ బలు లై,
తమతమ యూథంబుల నాయుధంబులతోఁ గూడికొని, దానవానీకంబులం బర
లోకంబున కనుపువార లై యుండ, వార ల నెదుర్కొని, కదనంబునకుం బరవ
సంబు నేయుచున్నం గనుంగొని, శుక్రశాపంబు దలంచి, దనుజవల్లభుం
డిట్లనియె. 632

సీ. రాక్షసోత్తములార! రండు పోరాడక కాలంబు గా దిది కలహమునకు
సర్వభూతములకు సంపదాపదలకుఁ బ్రభు వైన దైవంబు పరిభవింప
మన మోపుదుమె తొల్లి మనకు రాజ్యంబును సురలకు నాశంబు సొరిది నిచ్చి
విపరీతముగఁ జేయు వేల్పు నేమందుము మనపాలి భాగ్యంబు మహిమ గాక

1. వాసవునకు నీయ (హ.)

తే. వెఱచి పలుమాఱు బాఱెడి విష్ణుభటులు
మిమ్ము గెలుచుట దైవంబు మేర గాదె
మనకు నెప్పుడు దైవంబు మంచి దగును
నాఁడు గెలుతము పగవారి నేఁడు వలదు. 633

వ. అదియునుం గాక. 634

క. బలదుర్గంబులు సచివులు, బలములు మంత్రౌషధములు బహుశేముషియుం
గలిగియు సామోపాయం, బులఁ గాలం బెఱిఁగి నృపుడు పోరుట యొప్పున్.

వ. అట్లు గావున రణంబున కిప్పుడు శత్రుల కెదురు మోహరించుట కార్యంబుగాదు. మనకునుం దగు కాలంబున జయింతము. నలంగక తలంగుం డనినఁ, దలంగి, భాగవతభట భీతులై చిక్కి, రక్కసులు రసాతలంబునకుం జనిరి. అప్పుడు హరి హృదయం బెఱింగి, తార్క్ష్యనందనుండు [1]యాగసుత్యాహంబున వారుణపాశంబుల నసురవల్లభుని బంధించె. అంత. 636

క. బాహులు పదములుఁ గట్టిన, శ్రీహరికృప గాక యేమి సేయుదు నని సం
దేహింపక బలి నిలిచెను, హాహారవ మెసఁగె దశ దిగంతములందున్. 637

క. సంపద చెడియును ధైర్యము, గంపంబును లేక దొంటికంటెను బెంపుం
దెంపును నెఱుకయు ధైర్యము, వంపని సురవైరిఁ జూచి వటుఁ డిట్లనియెన్.

సీ. [2]దానవ! త్రిపదభూతల మిత్తు నంటివి, [3]తరణి చంద్రాగ్ను లెందాఁక నుందు
రంతభూమియు నొక్క యడుగయ్యె నాకును స్వర్లోకమును నొకచరణ మయ్యె
నీసొమ్ము సకలమ్ము నేఁడు రెం డడుగులు గడమపాదమునకుఁ గలదె భూమి
యిచ్చెద నన్నర్థ మీని దురాత్ముండు నిరయంబు నొందుట నిజము గాదె

తే. కాన దుర్గతికినిఁ గొంత కాల మరుగు
గాక యిచ్చెద వేని వేగంబు నాకు
నిపుడు మూఁడవ పదమున కిమ్ము చూపు
బ్రాహ్మణాధీనములు ద్రోవ బ్రహ్మవశమె. 639

అధ్యాయము - ౨౨

వ. అని యిట్లు వామనుండు వలుక, సత్యభంగ సందేహ విషదిగ్ధ శల్యనికృత్త
హృదయుం డయ్యును, విషణ్ణుండుగాక, వైరోచని ప్రసన్నవదనంబుతోడఁ
జిన్ని ప్రోడవడుగున కిట్లనియె. 640

1. యాగస్తుత్యాహంబున (హ. ఎం.) "సుత్యేఽహని" (మూ. 21.27) "సాత్యే అహని సో మాభిషవదినే" (వ్యాఖ్య) 2. దానము (ఎం. త.) 3. ధరణీ చంద్రార్క్ (హ.)

ఆ, సూనృతంబ కాని సుడియదు నా జిహ్వ,
బొంకఁజాల నాకు బొంకు లేదు
నీ తృతీయపదము నిజము నా శిరమున
నెలవునేసి పెట్టు నిర్మలాత్మ! 641

ఆ. నిరయమునకుఁ బ్రాప్త నిగ్రహంబునకును
బదవిహీనతకును బంధమునకు
నర్థభంగమునకు నఖిలదుఃఖమునకు
వెఱవ దేవ! బొంక వెఱచినట్లు. 642

వ. అదియునుం గాక. 643

సీ. తల్లిదండ్రులు నన్నదమ్ములు చెలికాండ్రు గురువులు శిక్షింపఁ గొఱఁత వడునె
పిదప మే లగుఁగాక పృథు మదాంధులకును దానవులకు మాకుఁ దఱి యెఱింగి
[1]విభ్రంశ చఱువుల్ వెలయ నిచ్చటఁజేసి గురువులలో నాదిగురువ వీవ
నీవు బంధించిన నిగ్రహమో లజ్జయో నష్టియో బాధయో తలంప

తే. నిన్ను నెదిరించి పోరాడి నిర్జరారు
లాదియోగీంద్రు లందెడు నట్టి పెంకి
నందరే తొల్లి పెక్కండ్రు హర్షమూర్తి!
[2]వై రభక్తులు గట్టిగా వలయుఁగాక.* 644

మ. చెలియే మృత్యువు చుట్టమే యముఁడు సంసేవార్థులే కింకరుల్
శిలలం జేనెనె బ్రహ్మ దన్ను దృఢమే జీవంబు నో చెల్లరే
చలితం బౌట యెఱుంగ రీ కపటసంసారంబు నిక్కంబుగాఁ
దలఁచఁ మూఢుఁడు సత్య దాన కరుణా ధర్మాది నిర్ముక్తుఁ డై. 645

సీ. చుట్టాలు దొంగలు సుతులు ఋణస్థులు కాంతలు సంసార[3]కారణములు
ధనము లస్థిరములు దను వతి[4]చంచల కార్యార్థ లన్యులు గడచుఁ గాల
[5]మాయువు సత్వర మతిశీఘ్రు మని కాదె యనఘుండు దమతండ్రి నధికరించి
మాతాత సాధుసమ్మతుఁడు ప్రహ్లాదుండు నీపాదకమలంబు నియతిఁ జేరె

1. విస్రంభ (హ.) "విభ్రంశం చక్షురాదిశత్" (22-5) 2. వైరిభక్తులు (హ.) * తం. ప్రతి లోను, కొన్ని వ్రాఁత ప్రతులలోను. 'ఈశ నీయెడ దుర్లభమేమి కలదు' అను - అయిదవపాద మున్నది. 3. కపటమతులు (ట.) 4. చలనంబు (హ.) 5. మాయుష్య మైశ్వర్యమతి శీఘ్రమనిగాదె (హ.)

తే. భద్రుఁ డతనికి [1]మృతిలేని బ్రతుకు గలిగె
వైరు లై కాని తొల్లి మావారు గాన
ర్థివై వచ్చి నీవు న న్నడుగు టెల్ల ఁ
బద్మలోచన! నాపుణ్యఫలము గాదె. 646

వ. అని యిట్లు పలుకుచున్న యవసరంబున. 647

శా. ఆ దై త్యేంద్రుఁడు పీనవక్ష నవపద్మాక్ష బిశంగాంబరా
చ్ఛాదక్ష నిర్మల సాధువాదు ఘన [2]సంసారచ్ఛదచ్ఛేదు సం
శ్రీదక్ష భక్తిలతా తిరోహిత హరిశ్రీపాదు నిఃఖేదుఁ బ్ర
హ్లాదక్ష బోధకళావినోదుఁ గనియెక్ష హర్షంబుతో ముందటక్ష. 648

వ. ఇట్లు సమాగతుం డై న తమ తాతం గనుంగొని, విరోచననందనుండు వారుణ పాశ బద్ధుండు గావునఁ దనకుం దగిన నమస్కారంబు సేయరామిం జేసి సంకు లాశ్రు విలోలలోచనుం డై, సిగ్గుపడి, నతశిరస్కుం డై, నమ్రభావంబున మ్రొక్కి చెల్లించె. అంతఁ బ్రహ్లాదుండును మఖమంటపంబున సునందాది పరిచర సమేతుం డై, కూర్చున్న వామనదేవునిం గని, యానంద బాష్ప జలంబులుం, బులకాంకు రంబులు న్నెఱయ, దండప్రణామం బాచరించి యిట్లని విన్నవించె. 644

సీ. ఇతనికి మున్ను నీ విం ద్రపదం బిచ్చి నేఁడు త్రిప్పుటయును నెఱయ మేలు
మోహనాహంకృతి మూలంబు గర్వాంధతమస [3]వికారంబు దాని మాన్పి
కరుణ రక్షించుట గాక బంధించుటే తత్త్వజ్ఞునకు మహేంద్రత్వ మేల
నీ పాదకమలంబు నియతిఁ గొల్చినదానిఁ బోలునే సురరాజ్య భోగపరత

తే. గర్వ మేపారఁ గన్నులు గానరావు
చెవులు వినరావు చిత్తంబు చిక్కువడును
మఱచు నీ సేవ లన్నియు మహిమ మాన్పి
మేలు చేసితి నీ మేటిమేర సూపి. 650

వ. అని పలికి, జగదీశ్వరుండును, నిఖిల లోకసాక్షియు, నగు నారాయణదేవునకు నమస్కరించి, ప్రహ్లాదుండు పలుకుచున్న సమయంబున. 651

మ. తతమత్తద్విపయాన యై కుచ నిరుంధ చ్ఛోళ సంవ్యాన యై
ధృత బాష్పాంబు వితాన యై కరయుగాధీనాలికస్థాన యై
'పతిభిక్షాం మమ దేహి కోమలమతే! పద్మాపతే!' యంచుఁ ద
త్పతి వింధ్యావళి నేరవచ్చెఁ ద్రిజగద్రక్షామనుక్ష వామనుక్ష. 652

1. తుదిలేని (త. జ. ద.) 2. సంహారాది విచ్ఛేదు (హ. వా.) 3. విశాలంబు (చ. ట.)

వ. వచ్చి య చ్చెడియ తచ్చరణసమీపంబునం బ్రణత యై, నిలువంబడి యి ట్లనియె.

క. నీకుం గ్రీడార్థము లగు, లోకంబులఁ జూచి పరులు లోకులు కుమతుల్
లోకాధీశుల మందురు, లోకములకు రాజ వీవ లోకస్తుత్యా! 654

క. కాదనఁడు పొమ్మ్ము లే దీ, రా దనఁడు జగత్త్రయైక రాజ్యము నిచ్చె
న్నా దయితుఁ గట్టనేటికి, శ్రీదయితా చిత్తచోర! శ్రితమందారా! 655

వ. అని యిట్లు వింధ్యావళియునుం, బ్రహ్లాదుండును విన్నవించు నవసరంబున హిరణ్యగర్భుండు సనుదెంచి యి ట్లనియె. 656

సీ. భూతలోకేశ్వర! భూతభావన! దేవదేవ! జగన్నాథ! దేవవంద్య!
తనసొమ్ము సకలంబు దప్పక నీ కిచ్చె దండయోగ్యుఁడు గాఁడు దానపరుఁడు
కరుణింప నర్హుండు కమలలోచన! నీకు విడిపింపు మీతని వెఱపుఁ దీర్చి
తోయపూరము చల్లి దూర్వాంకురంబులఁ జేరి నీ పదము లర్చించునట్టి

తే. భక్తియుక్తుఁడు లోకేశపదము నందు
నీవు ప్రత్యక్షముగ వచ్చి నేఁడు వేఁడ
నెఱిఁగి తనరాజ్య మంతయు నిచ్చినట్టి
బలికిఁ దగునయ్య దృఢ పాశబంధనంబు. 657

వ. అని పలికిన బ్రహ్మవచనంబులు విని, భగవంతుం డి ట్లనియె. 658

సీ. ఎవ్వనిఁ గరుణింప నిచ్ఛయించితి వాని యఖిలవిత్తంబు నే నపహరింతు
సంసార గురుమద స్తబ్ధుఁ డై యెవ్వఁడు దెగడి లోకము నన్ను ధిక్కరించు
నతఁ డెల్లకాలంబు నఖిలయోనులయందుఁ బుట్టుచు దుర్గతిఁ బొందుఁ బిదప
విత్త వయో రూప విద్యా బలైశ్వర్య కర్మ జన్మంబుల గర్వ ముడిగి

తే. యేకవిధమున విమలుఁ డై యెవ్వఁ డుండు
వాఁడు నాకూర్చి రక్షింపవలయువాఁడు
స్తంభ లోభాభిమాన సంసారవిభవ
మత్తుఁ డై చెడ నొల్లఁడు మత్పరుండు. 659

చ. బద్ధుం డై [2]గురు శప్తుఁ డై చలితుఁ డై బంధుప్రజ త్యక్తుఁ డై
సిద్ధైశ్వర్యము గోలుపోయి విభవక్షీణుండు నై పేద యై
శుద్ధత్వంబును సత్యమున్ గరుణయున్ [3]జొప్పేమియుం దప్పఁడు
ద్బుద్ధుం డై యజయాఖ్య మాయ గెలిచెం బుణ్యుం డీతం డల్పుఁడే. 660

1. పొండు (చ.) 2. గురుశాపతప్తుఁడయి (హ.వా.) 3. సొంపేమియుం (హ.)

ఆ. [1]అసురనాథుఁ డనుచు ననఘుని మర్యాద
యేను జూత మనుచు నింత వలుక
నిజము వలికె నితఁడు నిర్మలాచారుండు
మేలు మేలు నాకు [2]మెచ్చువచ్చె. 661

క. సావర్ణిమనువువేళను, దేవేంద్రుం డగు నితండు దేవతలకు సం
భావిత మగు నా చోటికి, రావించెద నంతమీఁద రక్షింతు దయన్. 662

క. వ్యాధులు దప్పులు నొప్పులు, బాధలు చెడి విశ్వకర్మభావిత దనుజా
రాధిత సుతలాలయమున, నేధితవిభవమున నుండు నిత, డందాఁకన్. 663

వ. అని పలికి, బలిం జూచి, భగవంతుం డిట్లనియె. 664

సీ. నేమంబు నీ కింద్రసేనమహారాజ! వెఱవకు మేలు నీ వితరణంబు
వేలుపు లందుండ వేడుక పడుదురు దుఃఖంబు లిడుమలు దుర్మరణము
లాతురతలు నొప్పు లం దుఁడువారికి నొందవు సుతలమం దుండు నీవు
నీ పంపు నేయని నిర్జరారాతుల నా చక్ర మేతెంచి సఱకుచుండు

ఆ. లోకపాలకులకు లోనుగా వక్కఁడ
నన్యు లెంతవార లచట నిన్ను
నెల్ల ప్రొద్దు వచ్చి యేను రక్షించెదఁ
గరుణతోడ నీకుఁ గానవత్తు. 665

క. దానవ దైత్యుల సంగతిఁ, బూనిన నీ యసురభావమును దోడ్తో మ
ధ్యానమున దొలఁగిపోవును, మానుగ సుతలమున నుండుమా మా యాజ్ఞన్. 666

అధ్యాయము—౨౪

వ. అని యిట్లు పలుకుచున్న ముమ్మూర్తులముదుకవేల్పు తియ్యని నెయ్యంపుఁ
బలుకుఁ జెఱకురసంపు సోనలు వీనులతెరువులం జొచ్చి, లో బయలు నిండి,
తెప్పలకప్పు తప్పం ద్రోచికొని,కనుఁగవకొలంకుల నలుఁగులు వెడలినచందంబున
సంతసంబునం గన్నీరు మున్నీరై పఱవ, నురఃఫలకంబునం బులకంబులు కుల
కంబు లై తిలకంబులొత్తఁ గేలు మొగిడ్చి, నెక్కొన్న వేడుకం ద్రొక్కుడు
వడుచుఁ జిక్కనిచిత్తంబునఁ జక్కనిమాటల రక్కసులతేఁ డిట్లనియె. 667

1. అసురనాథుఁ డయ్యు ననఘుండు-మర్యాద (చ.ట.జ.ద.) 2. మెచ్చువచ్చు (హ.తం.వా.) మెచ్చువచ్చె (ద.)

ఉ. ఎన్నఁడు లోకపాలకుల నీ కృపఁ జూడని నీవు నేఁడు న
న్నున్నతుఁ జేసి నా బ్రతుకు నోజయు నానతియిచ్చి కాచి తీ
మన్నన నీదయారసము మాటల పెద్దఱికంబు చాలదే
పన్నగతల్ప! ని న్నెఱిఁగి పట్టిన నాపద గల్గ నేర్చునే. 668

వ. అని పలికి, బంధవిముక్తుండై, హరికి నమస్కరించిఁ బ్రహ్మకుం బ్రణామంబు
నేసి, యిందుధరునకు వందనం బాచరించి, తనవారలతోఁ జేరికొని, బలి సుత
లంబునకుం జనియె. అంత హరికృపావశంబునం గృతార్థుం డై, కులోద్ధారకుం
డైన మనుమనిం గని, సంతోషించి ప్రహ్లాదుండు భగవంతున కిట్లనియె. 669

సీ. చతురాననుఁడు నీ ప్రసాదంబు గానఁడు శర్వుఁ డీ లక్ష్మీల జాడఁ బొందఁ
డన్యుల కెక్కడి దనుజులకును మాకు బ్రహ్మాది పూజితపదుఁడ వైన
దుర్లభుండవు నీవు దుర్గపాలుఁడ వైతి పద్మజాదులు భవత్పాదపద్మ
మకరందసేవన మహిమ నైశ్వర్యంబు లందిరి కాక మే మల్పమతుల

తే. మధిక [1]దుర్యోనులము కుత్సితాత్మకులము
నీ కృపాదృష్టి మార్గంబు నెలవు నేర
నేమి తపమాచరించితి మెన్నగలమె
మమ్ముఁ గాచుట చిత్రంబు మంగళాత్మ! 670

వ. అదియునుం గాక. 671

ఆ. సర్వగతుఁడ వయ్యు సమదర్శనుఁడ వయ్యు
నొకట విషమవృత్తి నుండు దరయ
నిచ్చలేనివారి కీవు; భక్తులు గోరు
తలఁపు లిత్తు కల్పతరువుమాడ్కి. 672

వ. అని విన్నవించుచున్న ప్రహ్లాదుం జూచి, పరమపురుషుం డిట్లనియె. 673

తే. వత్స! ప్రహ్లాద! మేలు నీ వారు నీవు
సొరిది మనుమనిఁ దోడ్కొని సుతలమునకుఁ
బైనమై పొమ్ము నే గదాపాణి నగుచుఁ
జేరి రక్షింతు దురితంబు చెంద దచట. 674

వ. అని, యిట్లు నియమించినం, బరమేశ్వరునకు నమస్కరించి, వలగొని, కర
కమల పుట ఘటిత నిటలతటుం డై, వీడ్కొని, బలిం దోడ్కొని, సకలాసుర

1. దుర్యోధులము (హ. వా.)

యూథంబునుం, దాను, నొక్క- మహాబిలద్వారంబు సొచ్చి, ప్రహ్లాదుండు సుతల లోకంబునకుం జనియె. అంత బ్రహ్మవాదులైన యాజకుల సభామధ్యంబునం గూర్చున్న శుక్రునిం జూచి, నారాయణుం డిట్లనియె. 675

ఆ. ఏమి గొఱత వడియె నీతని యాగంబు
విస్తరింపు కడమ విప్రవర్య!
విషమమైన కర్మవిసరంబు బ్రాహ్మణ
జనులు సూచినంత [1]సమతఁ బొందు. 676

వ. అనిన శుక్రుం డిట్లనియె. 677

సీ. అఖిలకర్మంబుల కధినాథుఁడవు నీవు యజ్ఞేశుఁడవు నీవు యజ్ఞపురుష!
ప్రత్యక్షమున నీవు పరితుష్టి నొందినఁ [2]గడ మేల గల్గు నే కర్మములకు
ధన దేశ కాలార్హ తంత్ర మంత్రంబుల కొఱఁతలు నిన్నుఁ బేర్కొనిన మాను
నైనఁ గావింతు నీ యానతి భవదాజ్ఞ మెలఁగుట జనులకు మేలు గాదె

తే. యింతకంటెను శుభము నా కెవటఁ గలుగు
ననుచు హరిపంపు శిరమున నావహించి
కావ్యఁ డసురేంద్రు జన్నంబు కడమఁ దీర్చె
మునులు విప్రులు సాహాయ్యమునఁ జరింప. 678

వ. ఇ ట్లిధంబున వామనుం డై హరి బలి నడిగి, మహిం బరిగ్రహించి, తనకు నన్నయగు నమరేంద్రునకుం ద్రిదివంబును సదయుం డై యిచ్చెను. అప్పుడు దక్ష భృగు ప్రజాపతులును, భవుండును, గుమారుండును, దేవర్షి పితృగణంబులును, రాజులును, దానును, గూడికొని, చతురాననుండు కశ్యపునకు, నదితికిం సంతోషంబుగా, లోకంబులకును, లోకపాలురకును వామనుండు వల్లభుం డని నియమించె. అందఱును ధర్మంబునకు, యశంబునకు, లక్ష్మికి, శుభంబులకు, దేవతలకు, వేదంబులకు, స్వర్గాపవర్గంబులకు, నుపేంద్రుండు ప్రధానుం డని సంకల్పించిరి. ఆ సమయంబున. 679

క. కమలజుఁడు లోకపాలురు, నమరేంద్రునిఁ గూడి దేవయానంబున న
య్యమరావతికిని వామను, నమరం గొనిపోయి రంత నట మీఁద నృపా! 680

1. శమత (హ.) 2. కడములు గల్గునే (తం.)

ఆ. బల్లిదంపుఁ దోడు ప్రాపున నింద్రుని
కింద్రపదము చేరు టిట్లు గలిగెఁ
దనకు నాద్యుఁ డైన తమ్ముఁడు గలిగినఁ
గోర్కి లన్న కేల కొఱఁత నొందు. 681

క. పా లడుగఁడు మే లడుగం, డేలఁడు భిక్షించి యన్న కిచ్చుఁ ద్రిజగముల్,
వేలుపులతల్లి కడపటి, చూలుం బోలంగఁ గలరె సొలయని తమ్ముల్. 682

ఆ. కడుపు [1]బరువుగాఁగఁ గొడుకులఁ గనుకంటె
తల్లి కొకఁడె చాలు బల్లిదుండు
ద్రిదశగణముఁ గన్న యదితి కానుపు [2]దీర్చి
చిన్ని మేటివడుగుఁ గన్న యట్లు. 683

వ. ఇట్లు దేవేంద్రుండు వామన భుజపాలితం బగు త్రిభువన సామ్రాజ్యవిభవంబు మఱల నంగీకరించె. అప్పుడు బ్రహ్మయు, శర్వుండును, గుమారుండును, భృగు ప్రముఖు లైన మునులును, పితృదేవతలును, దక్షాది ప్రజాపతులును, సిద్ధులును, వైమానికులును, మఱియుం దక్కిన వారలు నద్భుత ప్రకాశుం డైన జిష్ణు ప్రభావంబులకు నాశ్చర్యంబు నొందుచుఁ, బ్రశంసింపుచు, నాడుచుం, బాడుచుం దమతమ నివాసంబులకుం జనిరి. అని చెప్పి, శుకుం డిట్లనియె. 684

తే. మనుజనాథ ! త్రివిక్రమ మహిమ కొలఁది
యెఱిఁగి తర్కింప లెక్కింప నెవ్వఁ డోపుఁ
గుంభినీ రేణుకణములు గుఱుతు వెట్టు
వాఁడు నేరఁడు తక్కినవారి వశమె. 685

క. అద్భుత వర్తనుఁ డగు హరి, సద్భావిత మైన విమలచరితము వినువాఁ
డుద్భట విక్రముఁ డై తుది, [4]నుద్భాసితలీలఁ బొందు నుత్తమ గతులన్. 686

తే. తగిన మానుష పైతృక దైవకర్మ
వేళలందుఁ ద్రివిక్రమ విక్రమంబు
లెక్క డెక్కడఁ గీర్తింతు రెవ్వరేనిఁ
బొందుదురు నిత్య సౌఖ్యంబు భూవరేంద్ర ! 687

వ. అని, యిట్లు శుకుండు రాజునకు వామనావతార చరితంబు నెఱిఁగి. అని సూతుండు మునులకుం జెప్పిన విని వార లతని కిట్లనిరి. 688

1. బదరంగాఁగ (తం. వా.) 2. దీఱి (తం.వా.) 3. నుద్భావిత (హ.)

అధ్యాయము — ౨౪

—: మత్స్యావతారకథ :—

సీ. విమలాత్మ! వినమాకు వేడుకయ్యెను మున్ను హరి మత్స్యమైన వృత్తాంతమెల్ల
గర్మబద్ధుని భంగి ఘనుఁడీశ్వరుఁడు లోకనిందితం బై తమోనిలయ మైన
మీనరూపము నేల మేలని ధరియించె నెక్కడ వర్తించె నేమి చేసె
నాద్య మై వెలయు న య్యవతారమునకు నెయ్యది కారణంబు కార్యాంశమెట్లు

ఆ. నీవు తగుదు మాకు నిఖిలంబు నెఱిఁగింపఁ
దెలియఁ జెప్పవలయు దేవదేవు
చరిత మఖిలలోక సౌభాగ్యకరణంబు
గాదె విస్తరింపు క్రమముతోడ. 689

వ. అని, మునిజనంబులు సూతు నడిగిన, నతం డిట్లనియె. మీర లడిగిన యా
యర్థంబుఁబరీక్షిన్నరేంద్రుం డడిగిన, భగవంతుండగు బాదరాయణియిట్లనియె. 690

సీ. విభుఁ డీశ్వరుఁడు వేద విప్ర గో సుర సాధు ధర్మార్థముల గావఁ దనువుఁ దాల్చి
గాలి చందంబున ఘనరూపముల యందుఁ దనురూపముల యందు దగిలియుండు
నెక్కువ తక్కువ నెన్నఁడు నొందక నిర్గుణత్వంబున నెఱియు ఘనుఁడు
గురుతయుఁ గొఱఁతయు గుణసంగతి వహించుమనుజేశ! చోద్యమే మత్స్యమగుట

తే. వినుము పోయిన కల్పాంతవేళఁ దొల్లి
ద్రవిళ దేశపురాజు సత్యవ్రతుండు
నీరు ద్రావుచు హరిఁ గూర్చి నిష్ఠతోడఁ
దపముఁ గావించె నొక మేటి తటమునందు. 691

వ. మఱియు, నొక్కనాఁ డ మ్మేదినీకాంతుండు, కృతమాలిక యను నేటిపొంత
హరిసమర్పణంబుగా జలతర్పణంబు సేయుచున్న సమయంబున, నా రాజు
దోసిట నొక్కమీను పట్టి, చవిలివచ్చిన నుల్కపడి, మఱలం దరంగిణీ జలంబు
నందు శకుల శాబకంబు విడిచె. విడివడి నీటిలో నుండి జలపోతంబు భూతలేశ్వ
రున కిట్లనియె. 692

మత్తకోకిల. పాటువచ్చిన జ్ఞాతిభూతులు పాపజాతి రుషంబు లీ
యేటఁ గొండొక మీనుపిల్లల నేఁటి వధింప న
చ్చోట నుండక నీదుదోసిలి సొచ్చి వచ్చిన నన్ను న
ట్టేటఁ ద్రోవఁగఁ బాడియే కృప యింతలేక దయానిధీ! 693

ఆ. వలలుఁ దారు నింక వచ్చి జాలరి వేఁట
కాఱు నేఱుఁ గలఁచి [1]గార వెట్టి
మిడిసి పోవనీక మెడఁ బట్టుకొనియెద
రప్పు డెందుఁ జొత్తు ననఘ చరిత ! 694

క. భక్షించు నొండె [2]ఋషములు, శిక్షింతురు [3]ధూర్తులొండె చెడకుండ ననున్
రక్షింపు దీనవత్సల ! ప్రక్షీణులఁ గాచుకంటె భాగ్యము కలదే. 695

వ. అనిన విని, కరుణాకరుం డగు న వ్విభుండు, మెల్లన శకుల డింభకంబును గమండలు జలంబునం బెట్టి, తన నెలవునకుం గొనిపోయె. అదియు నొక్క రాత్రంబునం గుండ నిండి, తనకు నుండ నిమ్ము చాలక రాజన్యున కిట్లనియె.696

క. ఉండ నిది కొంచె మెంతయు, నొండొకటిం దెమ్ము భూవరోత్తమ! యనుడున్
గండకముఁ దెచ్చి విడిచెను మండలపతి కలశ సలిల మధ్యమునందున్. 697

వ. అదియును, ముహూర్త మాత్రంబునకు మూఁడుచేతుల నిడు పై, యుదంచనంబు నిండి, పట్టులేక వేఱొండు దె మ్మనవు, డా రాచపట్టి కరుణాగుణంబులకు నాటపటు గావున, గండకంబును నొక్క చిఱుత మడుఁగున నునిచె. అదియును నా సరోవరజలంబులకు నగ్గలం బై, తనకు సంచరింప నది కొంచెంబని బలికినఁ బుళమిమిఱేఁడు మంచివాఁ డగుటంజేసి, యా యుదకచరంబు నుదంచిత జలాస్పదం బైన హ్రదంబునందు నిడియె. అదియును జలాశయంబునకు నధికం బై, పెరుఁగ నిమ్ములే దని చెప్పికొనిన, న ప్పుణ్యుం డొప్పెడి నడవడి దప్పనివాఁడైన కతంబున, న మ్మహామీనంబును మహార్ణవంబున విడిచె. అదియును, మకరాకరంబునం బడి, పెను మొసళ్ళు ముసరికొని, కసిమసంగి, మ్రింగెడిని; ఇంత కాలంబు నడపి, కడపట దిగవిడువక, వెడలం దిగువుము. అని [4]యెలుంగింప [5]న న్నీటిపొడవునకుం బుడమిఱేఁడు దెలిసి యి ట్లనియె. 698

సీ. ఒక దినంబున శతయోజన మాత్రము వి స్తరించెదు నీవు వినము చూడ
మిటువంటి ఋషముల నెన్నఁడు నెఱుఁగము మీనజాతుల కిట్టి మేను గలదె
యేమిటి [6]కెవ్వఁడ వీలీల ద్రిప్పెదు కరుణ నాపన్నులఁ గావవేఁడి
యంభశ్చరం బైన హరివి నే నెఱిఁగితి నవ్యయ ! నారాయణాభిధాన !

1. కారవెట్టి (తం. వా.) తాఱువెట్టి (హ.) 2. ఋషముల (హ.) 3. ధూర్తులైన (హ) 4. యెఱింగింప (హ.) 5. యన్నీటి తిరుగుడు ప్రోడకుం (వా.) 6. కెవ్వఁడ వేల ద్రవ్వించెదు (హ.) వేల త్రిప్పించెదు (తం.)

తే. జనన సంస్థితి సంహార చతురచిత్త !
దీను లగు భక్తులకు మాకు దిక్కు నీవ
నీదు మీనావతారంబు నిఖిలభూత
భూతిహేతువు మ్రొక్కెద బురుషవర్య ! 699

క. [1]ఇతరులము గాము చిత్సం, గతులము మాపాల నీవు గలిగితి భక్త
స్థితుఁడ వగు నిన్ను నెప్పుడు, నతి నేసిన వాని కేల నాశము గల్గున్. 700

క. శ్రీలలనా కుచవీథీ, కేళీపరతంత్ర బుద్ధిఁ గ్రీడించు సుఖా
లోలుఁడవు తామసాకృతి, నేలా మత్స్యంబ వైతి వెఱిఁగింపు హరీ ! 701

వ. అని పలుకు సత్యవ్రతుం డను మహారాజునకు న య్యుగంబు కడపటఁ బ్రళయ
వేళ సముద్రంబున నేకాంతజన ప్రీతు డై విహరింప నిచ్ఛయించు మీనరూపుం
డైన హరి యి ట్లనియె. 702

సీ. ఇటమీఁద నీ రాత్రి కేడవదినమునఁ బద్మగర్భున కొక్క పగలు నిండు
భూ ర్భువాదిక జగంబులు మూఁడు విలయాబ్ధిలోన మునుంగు నాలోనఁ బెద్ద
నావ చేరఁగవచ్చు నా పంపుపెంపున దానిపై నౌషధతతులు బీజ
రాసులు నిడి పయోరాశిలో విహరింపఁ గలవు సప్తఋషులుఁ గలసి తిరుగ

ఆ. మ్రోలఁ గానరాక ముంచుఁ బెంజీఁకటి
[2]మినుకుచుండు మునుల మేని వెలుఁగు
దొలఁకుచుండు జలధి దోధూయమాన మై
నావ తేలుచుండు నరవరేణ్య ! 703

వ. మఱియు, న న్నావ మున్నీటికరళ్ళకు లోనుగాకుండ, నిరుగెలంకుల వెనుక
ముందఱ నేమఱకుండ, పెన్నెఱు లగు నా గఱులం జడియుచుఁ, బొడువవచ్చిన
బలుగ్రాహఁబుల నొడియుచు, సంచరించెద. ఒక్క పెనుఁబాము చేరువ, నా
యనుమతిం బొడచూపెడు. దానంజేసి సుడిగాడ్పులకతంబున నావ వడిఁ
[3]దిరుగంబడకుండ నా కొమ్ముతుదిం బదిలంబుగఁ జేసి, నీకును, మునులకు,
నలజడి చెందకుండ మున్నీటి నిప్పాటం దమ్మిచూలి రేయి వేగునంతకు మెలం
గెద. అది కారణంబుగా జలచరరూపంబు గైకొంటి. మఱియునుం బ్రయోజ
నంబు గలదు. నా మహిమ పరబ్రహ్మం బని తెలియుము.నిన్ను ననుగ్రహించితి.
అని సత్యవ్రతుండు సూడ హరి తిరోహితుం డయ్యె. అ య్యవసరంబున. 704

1. ఇతరులముగదా (హ.) 2. మిణుకుచుండు (చ.) 3. దిఱుగకుండ (హ.)

ఆ. మత్స్యరూపి యైన మాధవు [1]నుడుగులు
తలఁచికొనుచు రాచతపసి యొక్క
దర్భశయ్యఁ దూర్పు దలగడగాఁ బండి
కాచియుండె నాఁటి కాలమునకు. 705

వ. అంతఁ గల్పాంతంబు డాసిన. 706

క. ఉల్లసిత మేఘపంక్తులు, జల్లించి మహోగ్రవృష్టి జడిగొని గురియన్
వెల్లి విరిసి జలరాసులు, నెల్లెలికట్టలను డాఁటి [2]సీమల ముంచెన్. 707

వ. తదనంతరంబ. 708

తే. మున్ను పోయిన కల్పాంతమున నరేంద్ర!
బ్రాహ్మ మనఁగ నై మిత్తికప్రళయ మైన
నింగిపైఁ దొట్టి తొలఁకు మున్నీటిలోనఁ
గూలె భూతాళి జగముల కొలఁదు లెడలి. 709

వ. అంత న మ్మహారాత్రి యందు. 710

మ. నెఱి నెల్ల ప్పుడు నిల్చి [3]ప్రాణిచయమున్ మీలింప నిర్మించి [4]వీఁ
పిఱియ న్నిల్చుచు నావులింపుచు నజుం డేసృష్టియున్ మాని మే
నొఱఁగన్ జెప్పలు మూసి కేల్దలగ డై యుండంగ నిద్రింపుచున్
గుఱు వెట్టం దొడఁగెన్ గల ల్గనుచు నిర్ఘోషింపుచున్ భూవరా! 711

ఆ. అలసి సొలసి నిదుర నందిన పరమేష్ఠి
ముఖమునందు వెడలె మొదటిశ్రుతులు
నవహరించె నొక హయగ్రీవుఁ డను దైత్య
భటుఁడు దొంగఁ దొడరఁ బరులవశమె. 712

క. చదువులు తనచేపడె ననిచదువుచుఁ బెన్ బయల నుండ శంకించి వడిన్
జదువులముదుకఁడు గూరుకఁ,జదువులతస్కరుఁడు సొచ్చె జలనిధికడుపున్. 713

వ. ఇట్లు వేదంబులు దొంగిలి, దొంగరక్కసుండు మున్నీట మునింగిన, వాని జయింప వలసియు, బ్రహ్మానుదీఁగెలయందు వి త్తనంబుల పొ త్తరులు పెన్నీట నాని చెడకుండ మనుపవలసియు, నెల్ల కార్యంబులకుఁ గావలి యగు నా పురు షో త్తముం డ ప్పెను రేయి చొరుదలయంచు. 714

1. నడుగులు (హ.)2. జీవుల ముంచెన్ (ట.)3. ప్రాణిచయమున్ నిర్మించి నిర్మించి (తం.వా.)
4. వీపెఱియన్ (హ.)

క. కుఱుగఱులు వలఁదమీసలు, చిఱుదోఁకయుఁ బసిఁడి యొడలు సిరిగలపొడలుఁ
నెఱిమొగము నొక్కకొమ్మును, మిఱుచూపులు గలిగి విభుఁడు మీనం బయ్యెఁ.

వ. ఇట్లు లక్ష యోజనాయతం బైన పాఠీనం బై, విశ్వంభరుండు జలధి సొచ్చి.

సీ. ఒకమాటు జలజంతు యూథంబుతోఁ గూడు నొకమాటు దరులకు నుఱికివచ్చు
నొకమాటు మింటికి నుదరి యులంఘించు నొకమాటు లోపల నొదిఁగి యుండు
నొకమాటు వారాశి నొడలుముంపమి సూపు నొకమాటు బ్రహ్మాండ
మొఱయఁదలఁచు
నొకమాటు ఋషకోటి నొడిసి యాహారించు నొకమాటు జలముల నుమిసివైచు

తే. గఱులు సారించు మీసలు గడలుగొలుపుఁ
బొడలు బొటిపించుఁ గన్నుల [1]పొలప మార్చు
నొడలు ఱుళిపించుఁ దళతళ లొలయు మీన
వేషి వెన్నీట నిగమ గవేషి యగుచు. 717

వ. అంతకుమున్ను సత్యవ్రతుండు మహార్ణవంబులు మహీవలయంబు ముంచు నవస
రంబునఁ భక్తపరాధీనుం డగు హరిం దలఁచుచునుండ, నారాయణ ప్రేరితయై
యొక్క నావ వచ్చినం గనుంగొని. 718

మ. చని సత్యవ్రత మేదినీదయితుఁ డోజం బూని ప్రాఁ దీఁగె వి
త్తనముల్ పెక్కులు నావపై నిడి హరిధ్యానంబుతో దానిపై
మునిసంఘంబులుఁ దాను నెక్కి వెఱతో మున్నీటిపైఁ దేలుచుఁ
గనియెఁ ముందట భక్తలోక హృదలంకర్మణముఁ మీనముఁ. 719

వ. కని, జలచరేంద్రుని కొమ్మున నొక్క పెనుఁబాపత్రాట నన్నావ గట్టి, సంత
సించి డెందంబు నివిరికొని, తపస్వులతోడఁ గూడికొని, యా రాచపెద్ద మీనా
కారుండగు వేల్పుఁదేని నిట్లని పొగడె. అప్పుడు. 720

మ. తమలోఁబుట్టు నవిద్యఁ గప్పుగొనఁగఁ దన్మూల సంసారవి
భ్రమ మై కొందఱు దేలుచుఁ గలఁగుచుఁ బల్వెంటలం దైవయో
గమునం దే పరమేశుఁ గొల్చి ఘను లై కైవల్య సంప్రాప్తు లై
ప్రమదం బందుదు రట్టి నీవు కరుణం బాలింపు మమ్మీశ్వరా! 721

1. పొలుపు మార్చు (హ.)

ఉ. [1]కన్నులులేనివాఁడు మఱి కాననివానికిఁ ద్రోవ సూపఁగాఁ
జన్నతెఱంగు [2]మూఢున కసన్మతి దా గురుఁడౌట సూర్యుఁడే
కన్నులుగాఁగ భూతములఁ గాంచుచు నుండు రమేశ! మాకు ను
ద్య న్నయమూర్తి వై గురువ వై యల సద్గతిజాడఁ జూపవే. 722

క. ఇంగలముతోడి సంగతి, బంగారమువన్నె గలుగుభంగిని నీ నే
వాంగీకృతుల యఘంబులు, భంగంబులఁ బొందు ముక్తి ప్రాపించు హరీ! 723

క. హృదయేశ! నీ ప్రసన్నత, పదివేలవపాలి లేశభాగము కతనం
ద్రిదశేంద్రత్వము గల దఁట, తుది నిను మెప్పింప నేది దొరకదు శ్రీశా! 724

క. పెఱవాఁడు గురుఁ డటంచును, గొఱగాని పదంబు సూపఁ గుజనుండును నీ
నెఱత్రోవ నడవనేర్చిన, నఱమఱ లేనట్టిపదము నందు దయాబ్ధీ!. 725

మ. చెలి వై చుట్టమ వై మనస్థితుఁడ వై చిన్మూర్తివై యాత్మ వై
వల నై కోర్కెలపంట వై విభుడ వై వర్తిల్లు ని న్నొల్ల కే
పలువెంటం బడి లోక మక్కట! వృథా బద్ధాశమై పోయెడిఁ
నిలువ న్నేర్చునె హేమరాశిఁ గనియు న్నిర్భాగ్యుఁ డంభశ్శయా! 726

ఆ. నీరరాశిలోన నిజకర్మబద్ధ మై
యుచితనిద్రఁ బొందియున్న లోక
మే మహాత్మచేత నెప్పటి మేల్కాంచు
నట్టి నీవు గురుఁడ వధిప! మాకు. 727

క. ఆలింపుము విన్నప మిదె, వేలుపుగమిఁజేని నిన్ను వేఁడికొనియెదఁ
నాలోని చిక్కు మానిచి, నీలోనికిఁ గొంచుఁ బొమ్ము నిఖిలాధీశా! 728

వ. అని యిట్లు సత్యవ్రతుండు పలికిన సంతసించి మత్స్యరూపంబున మహోసము
ద్రంబున విహరించు హరి, పురాణపురుషుం డగుటంజేసి, సాంఖ్యయోగ క్రియా
సహిత యగు పురాణసంహిత నుపదేశించె. ఆ మ్మహారాజు మునిసమేతుం డై,
భగవ న్నిగదితం బై న,సనాతనం బగు బ్రహ్మస్వరూపంబు దెలిసికొని, కృతార్థుం
డయ్యె. ఇ మ్మహాకల్పంబున వివస్వతుం డనం బరఁగిన సూర్యునకు శ్రాద్ధదేవుం
డన జన్మించిఁ శ్రీహరికృపావశంబున నేడవ మను వయ్యె. అంత న వ్విధం
బునం బెను రేయి నిండు నంతకు సంచరించి, జలచరాకారుం డగు నారాయ
ణుండు, ద న్నిశాంత సమయంబునందు. 729

1. కన్నులు గలుగువాఁడు (వా.) 2. మూఢునకు సన్మతి (వా.)

మ. ఉఱ కంభోనిధి లోని వేదముల కుయ్యం దైన్యముం జూచి వే
గఱు లాడించి ముఖంబు సాఁచి బలువీఁక దోఁక సారించి మే
మెఱయఁ దొడలు గీఱి మీస లడరఁ, మీనాకృతిఁ విష్ణుఁ డ
క్కఱటిం దాఁకి వధించె ముష్టి దళిత గ్రావ హయగ్రీవునిఁ. 730

వ. అంతఁ బ్రళయావసాన సమయంబున. 731

సీ. ఎప్పుడు వేగునం చెదురు సూచుచు నుండు మునుల డెందంబులు ముదము నొందఁ
దెలివితోఁ బ్రక్కఁ నిద్రించు భారతి లేచి యోరపయ్యెద చక్కఁ నొత్తికొనఁగ
మలిన మై పెనురేయి ప్రుక్కిన తేజంబు తొంటిచందంబునఁ దొంగలింపఁ
బ్రాణుల సంచిత భాగధేయంబులు గన్నుల కొలుకులఁ గానఁబడఁగ

తే. నవయవంబులు కదలించి యావులించి
నిదుర దెప్పిటి మేల్కాంచి నీల్గి మలఁగి
యొడలు విఱుచుచుఁ గనుఁగవ [1]నుసుము కొనుచు
ధాత గూర్చుండె సృష్టి సంధాత యగుచు. 732

వ. అ య్యవసరంబున. 733

ఆ. వాసవారిఁ జంపి వాని చేపడియున్న
వేదకోటి చిక్కఁ విచ్చి తెచ్చి
నిదుర మాని యున్న నీరజాసనునకు
నిచ్చె, గరుణతోడ నీశ్వరుండు. 734

క. జలరుహనాభుని కొఱకై, జలతర్పణ మాచరించి సత్యవ్రతుఁ డా
జలధిఁ బ్రతికి మను వయ్యెను, జలజాక్షునిఁ గొలువ కెందు సంపద గలదే. 735

ఆ. జనవిభుండు తపసి సత్యవ్రతుండును
మత్స్యరూపి యైన మాధవుండు
సంచరించి నట్టి సదమలాఖ్యానంబు
వినినవాఁడు బంధ విరహితుండు. 736

క. హరి జలచరావతారముఁ, బరువడిఁ బ్రతిదినముఁ జదువఁ బరమపదంబుఁ
బరుఁ డందు వాని కోర్కెలు, ధరణీశ్వర ! సిద్ధివొందుఁ దథ్యము సుమ్మీ. 737

1. నుదురుకొనుచు (హ.)

మ. ప్రళయాంభోనిధిలోన మేఁ మఱచి నిద్రం జెందు వాణీశు మో
ములఁ వేదంబులు గొన్న దైత్యుని మృతిం బొందించి, సత్యవ్రతుం
డలరఁ బ్రహ్మము మాటలం దెలిపి సర్వాధారుఁ డై మీన మై
జలధిం గ్రుంకుచుఁ దేలుచుఁ మెలఁగు రాజన్మూర్తికిఁ మ్రొక్కెదఁ. 738

వ. అని చెప్పి. 739

క. రాజేంద్ర! దైత్యదానవ, రాజ మహాగహన దహన! రాజస్తుత్యా!
రాజావతంస మానిత!, రాజధరార్చిత! గుణాఢ్య! రాఘవరామా! 740

మాలినీ. దివిజరిపు విదారీ! దేవలోకోపకారీ!
భువనభర నివారీ! పుణ్యరక్షానుసారీ!
ప్రవిమల శుభమూర్తీ! బంధుపోష ప్రవర్తీ!
ధవళ బహుళ కీర్తీ! ధర్మనిత్యానువర్తీ! 741

గద్య. ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్య ప్రణీతం బైన శ్రీ మహాభాగవత పురాణం బను మహా ప్రబంధంబునందు స్వాయంభువ స్వారోచి షోత్తమ తామస మనువుల చరిత్రం బును, కరిమకరి యుద్ధంబును, గజేంద్ర రక్షణంబును, రైవత చాక్షుష మనువుల వర్తనంబును, సముద్ర మథనంబును, కూర్మావతారంబును, గరళ భక్షణంబును, అమృతాది సంభవంబును, దేవాసుర కలహంబును, హరి కపట కామినీ రూపం బున నసురుల వంచించి, దేవతల కమృతంబు వోయుటయు, రాక్షసవధం బును, హరిహర సల్లాపంబును, గపటకామినీరూప విభ్రమణంబును, వైవస్వత, సూర్యసావర్ణి, దక్షసావర్ణి, బ్రహ్మసావర్ణి, భద్రసావర్ణి, దేవసావర్ణి, ఇంద్ర సావర్ణి మనువుల వృత్తాంతంబును, బలి యుద్ధయాత్రయును, స్వర్గవర్ణనంబును, దేవపలాయనంబును, వామనావతారంబును, శుక్ర బలి సంవాదంబును, త్రివిక్రమ విస్ఫురణంబును, రాక్షస సుతలగమనంబును, సత్యవ్రతోపాఖ్యానంబును, మీనావతారంబును ననుకథలుగల యష్టమస్కంధము సంపూర్ణము.

— —

ఓమ్

శ్రీ మహా భాగవతము

నవమస్కంధము

క. శ్రీరాజిత ! మునిపూజిత !, వారిధి గర్వాతిరేక వారణ బాణా !
సూరిత్రాణ ! మహోజ్జ్వల, సారయశస్సాంద్ర ! రామచంద్రనరేంద్రా ! 1

అధ్యాయము - ౧

వ. మహనీయ గుణగరిష్ఠ లగు న మ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణ వ్యాఖ్యాన వైఖరీ సమేతుం డైన సూతుం డి ట్లనియె. అట్లు ప్రాయోపవిష్టుండైన పరీక్షిన్నరేంద్రుండు శుకయోగీంద్రునిం గనుంగొని. 2

సీ. మనువుల నడవళ్ళు మర్యాదలును వింటి మన్వంతరంబుల మాధవుండు
దిరిగిన జాడలు దెలిసె సత్యవ్రతుం డను రాజు ద్రవిళదేశాధిపుండు
పోయిన కల్పాంతమున విష్ణు సేవించి విజ్ఞానమునఁ బొంది వెలుఁగుఱేని
కతఁడు వైవస్వతుం డై పుట్టి మను వయ్యె నతనికి నిక్ష్వాకుఁ డాదిగాఁగ

తే. బదురు కొడుకులు గల [1]రంటి పరఁగ వారి
వంశ మేరీతి వర్తించె వారిలోనఁ
జనినవారిని జనువారిఁ [2]జనెడివారిఁ
జెప్పవే వ్యాసనందన ! చిత్తగించి. 3

క. చెవులార నేఁడు వినియెద, రవివంశమునందుఁ గలుగు రాజుల కీర్తుల్
వివరింపు వరుసతోడను, భువిఁ బుణ్యుల[3]చరిత వినినఁ బుణ్యముగాదే. 4

వ. అనినం బరాశరముని మనుమం డి ట్లనియె. 5

ఆ. వినుము మనువుకులము వెయ్యినూఱేండ్లును
బరఁగ విస్తరించి పలుకరాదు
నాకుఁ దోఁచినంత నరనాథ ! వేగంబ
[4]యెఱుకపడఁగఁ బ్రీతి నేర్పరింతు. 6

1. రందు (హ); అండ్రు (వా.); 2. చనినవారి (తం.) "యేభూతా యేభవిష్యాశ్చ భవంత్యద్యతనాశ్చయే" (1-5). 3. కీర్తి (ద.బ.తం.వా.) 4. యెఱుఁగఁ బడఁగ (హ.)

క. ఎక్కువ తక్కువ [1]పొడవుల, కెక్కటి మొదలైన పురుషుఁ డింతయుఁ జెడఁ దా
వొక్కఁడు కల్పాంతంబున, [2]నక్కజ మై నిల్చె విశ్వ మతఁ డై యుంటన్.7

సీ. భూమీశ! య మ్మహాపురుషుని నాభిమధ్యమున బంగారుఁ గెందమ్మి మొలచె
నా తమ్మిపూవులో నటమీఁదఁ దనయంత నాలుగు మోముల నలువ పుట్టె
నా బ్రహ్మమనమున నట మరీచి జనించెఁ గశ్యపుం డతనికిఁ గల్గె నంత
నా కశ్యపునికి దక్షాత్మజ యదితికిఁ గొమరుఁ డై చీఁకటిగొంగ వొడమె

తే. జలజబంధుని పెండ్లము సంజ్ఞ యందు
శ్రాద్ధదేవుండు మనువు సంజాతుఁ డయ్యె
మనువునకు శ్రద్ధ యనియెడి మగువయందుఁ
బదురు కొడుకులు గలిగిరి భద్రయశులు. 8

వ. వార లిక్ష్వాకుండును, నృగుఁడును, శర్యాతియు, దిష్టుండును, ధృష్టుండును, గరూశకుండును, నరిష్యంతుండును, వృషధ్రుండును, నభగుండును, గవియు నన నెగడిరి. అటమున్ను మనువు,కొడుకులు లేనివాఁడై,మిత్రావరుణులనుద్దేశించి. 9

సీ. మనువు బిడ్డలు వుట్ట మఖ మాచరించుచో నతని భార్యయు హోత నాశ్రయించి
కూఁతురు పుట్ట నాకును జేయు మని పల్కి వరభక్తితోఁ బయోవ్రతము సల్పె
నా సతి నెప్పిన ట్లధ్వర్యుఁడును హోత నగుఁగాక [3]వేలువ మనుచుఁ బనిచె
[4]హవి యందుకొని [5]కూఁతు రగుఁగాక యని వషట్కారంబు నెప్పుచుఁ గదిసి వేల్వ

తే. హోత [6]వెడసేఁత నిల యను నువిద వుట్టె
దానిఁ బొడగని మనువు సంతాప మంది
కొడుకు మేల్గాక యేటికిఁ [7]గూఁతు రకట!
చెప్పవే యని పోయె వసిష్ఠ కడకు. 10

వ. చని యి ట్లనియె. 11

క. అయ్యా! కొడుకులకొఱకై, [8]యి య్యాగము నీ యనుజ్ఞ నేఁ జేయంగా
ని య్యాఁడు దేల పుట్టెను, మి య్యంతటివారి కొండు మేరయుఁ గలదే. 12

1. పొడవుల నెక్కటి (హ.) పొడవుల కెక్కటి పొడవైన (క. ద. బ. తం.) 2. అక్కజమై యుండి విశ్వమంతయు నిల్చెన్ (తం.) 3. వేల్పుదుననుచు (హ.) వేలుపుమనుచు (తం.) 4. హవి నందుకొని (తం.); హవిసందుకొని (వా.) 5. కూతురయ్యెద మని (ట. త. ద.) కూఁతు రయ్యెడుమని (తం.వా.) 6. పెడచేత (హ.తం.వా.) 7. కూఁతురనుచు (హ.) 8. మీయంతటి (తం.వా.) ఈ పాఠమున ప్రాసభంగము. మీ + అంతటి = మియ్యంతటి. స్వతంత్ర ప్రయోగము. 'అయ్యా - యీ యాగము - నీ యాడదేల - మీయంతటి' (హ.).

వ. అదియునుంగాక, మీరు బ్రహ్మవాదులరు. మంత్రవాదులరు. పాపంబు లంద కుండ [1]జేయించువారలు. ఇది యేమి యనవుడు, [2]వసిష్ఠుండు, హోతృవ్యభి చారం బెఱింగి, మనువున కి ట్లనియె. 13

తే. అధిప! సంకల్ప వైషమ్య మనుట[3]జేసి
హోత [3]కల్లతనంబున నువిద గలిగె
నైన గలిగింతు నీకు బ్రియాత్మజులను
నీవు మెచ్చంగ జూడు నా నేర్పుబలిమి. 14

వ. అని పలికి భగవంతుం డగు వసిష్ఠుండు కీర్తితస్ఫురుండు గావున, మనువు [4]కౌమరిత మగతనంబు కొఱకు నేకచిత్తంబున నాది పురుషుం డగు హరిం బొగడిన, నప్పరమేశ్వరుండు మెచ్చి, తపసి కోరినవరం బిచ్చె. అది నిమిత్తం బుగా నిళాకన్యక సుద్యుమ్నుం డను కుమారుం డై రాజ్యంబు సేయుచు. 15

సీ. ప్రొద్దుపో కొకనాడు పోయి పేరడవుల వెంట [5]వేఁటాడుచు వేడ్క-తోడ
గొందఱు మంత్రులు గూడిరా నైంధవం బైన గుఱ్ఱము నెక్కి [6]యంద మైన
బలువిల్లు గ్రొవ్వాడి బాణంబులును దాల్చి పెను మెకంబుల వెంట బిరుసుతోడ
నుత్తరదిశకు మహోగ్రుఁ డై [7]చనిచని మేరువుపొంత, గుమారవనము

తే. *జేరె నెందు మహేశుండు శివయు నెపుడు
[8]రతి సలుపుచుండు రందుఁ జొరంగఁబోవ
నాఁడు దయ్యెను దోడనె యనుచరులును
బడఁతు లై రి తదశ్వంబు బడబ యయ్యె. 16

వ. ఇట్లు మగతనంబు నెడి, మగువలై యొండొరుల మొగంబులు సూచి, మఱుఁగు చుండి రనిన విని భకునకు రా జిట్లనియె. 17

ఆ. రాజుఁ దోడివారు రమణు లై రంటివి
కాంత లై రి యేమి కారణమున
[9]నిట్టి దేశ మెఱుఁగ మెన్నఁ డా కథలెల్ల
వేడ్క-దీర నాకు విస్తరింపు. 18

1. చేయువారము (క.తం.) 2. మాతాత వసిష్ఠుండు (తం. వా.) 3. కల్లఁ దనంబున (తం.)
4. కొమారుని (హ.); కొమరాలి (తం.); కూఁతు (వా.) 5. వేఁటాడెడి (తం.) 6. యడవి కేఁగి (హ.)
7. యేతెంచి (హ.) 8. రతియు సలుపుదు రందు నా రాజుపోవ (హ.)

* క.చ. ప్రతులలో గీత మిట్లున్నది.

'జేరె నవ్వేళ శంభుండు శివయు దాను, నందు క్రీడింప జొచ్చిన యంత మాత్ర
నాట దయ్యెను రాజు రాజానుచరులు, పడతులై రి తదశ్వంబు బడబ యయ్యె.'

9. నిట్టి దేమెఱుంగ (క.)

వ. అదియునుం గాక. 19

ఆ. మగువతనము మాని మగవాఁడు గావచ్చుఁ
గాక పేరు పెంపు గాసి గాఁగ
మగతనంబు మాని మగువ గావచ్చునె
మానవంతుఁ డైన మానవునికి. 20

వ. అని యడిగిన నర్జునపౌత్రునకు వ్యాసపుత్రుం డిట్లనియె. 21

సీ. పురవైరి కొకనాఁడు పొడసూపు వేడుకఁ దపసులు దిక్కుల తమము లెల్లఁ
[1]దమతమ వెలుఁగులు దగిలి గొందులు సొరఁ గొందఱు [2]మౌనులు [3]గోరి రాఁగ
ప్రాణేశు తొడలపై భాసిల్లు నంబిక వారలఁ జూచి మై వలువలేమి
సిగ్గు పుట్టిన లేచి చీరఁ గట్టినఁ జూచి దేవియు దేవుండు దీర్ఘలీల

తే. వొంటిఁ దమలోనఁ గ్రీడింపుచున్నవారు
మనకు సమయంబు గా దని మరలి మునులు
నరుఁడు నారాయణుఁడు ననారతంబు
మెలఁగు చోటికి నడచిరి మేదినీశ ! 22

వ. అది కారణంబుగా, భగవంతుం డగు శివుండు తన ప్రియురాలి వేడుకల కొఱకు
నిట్లనియె. 23

క. ఈ నెల వెవ్వఁడు సొచ్చిన, మానిని యగు ననిన వొంటి మాటకతమునఁ
మానవుఁడు మగువ పోడిమి, మానక పేరడవులందు మతియుం దిరిగెఁ. 24

వ. ఇట్లు చెలిక త్తియల మొ త్తంబులుం దానును, నా రాచపూఁబోఁడి వాఁడిమి చూపుల
నాఁడుపోఁడిమి నెఱపుచు, దై వయోగంబున సోమసుతుండును, భగవంతుండును,
నగు బుధుని యాశ్రమంబు నేరి మెలఁగుచున్న యెడ. 25

ఆ. రాజు కొడుకుఁ జూచె రాజీవదళ[4]నేత్రి
రాజవదన చూచె రాజుపట్టి
దొంగకాముఁ డంత దొందడిఁ జిగురాకు
వాలు వెఱికి యుఱికి వారి మొ త్తె. 26

వ. ఇ ట్లలరువి ల్తుని నెఱబిరుదు చిగురుటడిదంబు మొనకు మోహటించి, వార లిరు
వురుం బై పడి వేడుకలకుం జొచ్చిన, వారలకుం బురూరవుం డను కుమారుండు
పుట్టె. ఇ ట్విధంబున, 27

1. తమమెయి వెలుఁగులు (త. జ.); తమమేని వెలుఁగులు (ద) 2. పథికులు (చ. ట. త.)
3. గొల్చి (బ. తం.) 4. నేత్ర (తం.) 5. పూవుకై దువులుగల నెఱబిరుదు (క.)

ఆ. మనుసుతుండు ఘనుఁడు మగనాలి తనమునఁ
గొడుకుఁ గాంచి విసివి [1]కుంది కుంది
చింత బొంది గుర వసిష్ఠుని భావింప
నతని [2]తలపుతోన నతఁడు వచ్చె. 28

వ. వచ్చి సుద్యుమ్నుండు మగవాఁడయ్యెడు కొఱకు, న మ్మునిపుంగవుఁడు శంకరు
నారాధింప, నీశ్వరుండునుం దపసి ప్రయాసంబునకు సంతసిల్లి యిట్లనియె. 29

మ. తన మున్నాడిన మాటయు న్నిజముగాఁ దన్మానికిం బ్రీతిగా
[3]మనుచుండుఁ నెల వో నెలం బురుషుఁడై మాసాంతరం బైనఁగా
మిని యై యీగతి వీడుపా టమర భూమిందాన రక్షించుఁ బో
మ్మనినఁ వచ్చె వసిష్ఠుఁ డా మనుసుతుం డారీతి రాజ్యస్థుఁడై. 30

ఆ. మగువ యగుచు మరల మగవాఁడు నగుచును
భూతధాత్రి యంత నాతఁ డేలెఁ
బ్రజలు సంతసింప బాహాబలముతోడ
గురుని కరుణఁ జేసి కువలయేశ! 31

వ. అతనికి నుత్కలుండును, గయుండును, [4]విమలుండును ననుకొడుకులు మువ్వురు
గలిగి ధర్మపరులై, [5]యుత్తరాపథంబునకు రాజులై రి. సుద్యుమ్నుండు ముదు
సలి యై, ప్రతిష్ఠానపురంబు విడిచి, పురూరవునకు భూమి నిచ్చి, వనంబునకుం
జనియె. ఇవ్విధంబున. 32

అధ్యాయము — ౨

సీ. కొడుకు సుద్యుమ్నుండు ఘోరాటవుల కేగ వందుచు మనువు వైవస్వతుండు
దనకు బిడ్డలు గల్గ దపమాచరించెను హరిఁగూర్చి నూఱేండ్లు యమునలోన
[6]హరి యంత నిక్ష్వాకుఁ డాదిగాఁ బదుగురు పుత్రుల నిచ్చెను బొసఁగ వారి
[7]యందుఁ బృషధ్రాఖ్యుఁడగువాఁడు గురునాజ్ఞ విమలధర్మంబులు వెలయఁ బూని

తే. పసుల కదుపులు గాచుచు బలు మొగుళ్ళు
వచ్చి నడురేయి [8]జోరున వాన గురియ
మంద విడీయించి చుట్టు నేమఱక యుండె
నడవిమెకములు సొరకుండ నరసికొనుచు. 33

1. కుంది కందిఁ(ట.) 2. తలఁపులోన(హ.) 3. మనుజేంద్రుండు నెలన్నెలం బురుషుఁడై (హ.) 4. విహ్వలుండును (హ.) 5. దక్షిణపథంబునకు (హ.) 6. హరియును నిక్ష్వాకుఁ డాదిగా బదురు పుత్రుల నిచ్చె మనువుతో దొరయు వారి (తం.) 7. అందులోనఁ బృషధ్రుఁడను వాఁడు (క. చ. ట. ట. బ. తం) 8. జోరన (క.ట.)

వ. అంత. 34

క. ప్రబ్బికొనిన పెంజీఁకటి, నిబ్బరమున నడికి నడికి నింగికి వడితో
గొబ్బున నెగసి తటాలునఁ బెబ్బులి మందావుఁ బట్టెఁ [1]బెల్కొటి యఱవఁ. 35

క. ఉల్లములు గలఁగి మొదవుల, వెల్లువ లన్నియును లేచి విచ్చలవిడితోఁ
జెల్లాచెద రై పాఱెను, బెల్లుగ నంభా యటంచు బెబ్బులి గాలిఁ. 36

వ. ఆ య్యవసరంబున. 37

శా. ఆ పెంజీఁకటి మ్రోలఁ గాన కడిదం బంకించి శార్దూల మం
చా పుల్లావు శిరంబు ద్రుంచి తెగదో యంచుఁ బులిఁ వెండియుఁ
వాపోవం దెగవ్రేసి భూవరుఁడు ద్రోవఁ ఖడ్గ రక్తంబుచేఁ
బై పై [2]గీయుచుఁ జేరి చూచెఁ దల ద్రెవ్వం బడ్డ య ద్దేనువుఁ. 38

వ. చూచి, దుఃఖితుం డై యున్న పృషధ్రునిఁ గని, కులగురుం డగు వసిష్ఠుండు గోపించి, నీవు రాజత్వంబు వాసి, యీ యపరాధంబున శూద్రుండవు గమ్మని శపియించె. అతండును గృతాంజలి యైఁ తన కులాచార్యునివలన మరలం గై కోలు వడసి, యతని యనుమతంబున. 39

సీ. అఖిలాత్మఁ డగుచున్న హరియందుఁ [3]బరునందు భక్తితోఁ జాలఁదత్పరత మెఱసి
[4]యూర్ధ్వరేతస్కుఁడై యున్న ప్రాణులకెల్ల [5]నాప్తుఁడై సర్వేంద్రియముల గెలిచి
సంగంబునకుఁ బాసి శాంతుండు నపరిగ్రహుండు నై [6]కోరక యుండి తనకు
వచ్చిన యదియ జీవనముఁ గావించుచుఁ దనుఁదాన నిలుపుచు ధన్యబుద్ధి

తే. జడునితెఱఁగున [7]నంధుని చందమునను
జెవిటిభంగిని మహి నెల్లఁ జెల్లఁ దిరిగి
యడవులకు నేగి కార్చిచ్చునందుఁ జొచ్చి
చిక్కి నియతుఁ డై బ్రహ్మంబుఁ జెందె నతఁడు. 40

క. కవి యను కడపటి కొమరుఁడు, భవనము రాజ్యంబు విడిచి బంధులతో నేఁ
గి వనమునఁ బరమపురుషునిఁ, బ్రవిమలమతిఁ దలఁచి తలఁచి పరముం బొందెఁ.

వ. మఱియుఁ గరూషుం డను మానవునివలనం గొందఱు కారూషులు క్షత్త్రియులు గలిగి, ధర్మంబుతోడి ప్రియంబున బ్రహ్మణ్యులై, యుత్తరాపథంబునకు రక్షకు

1. బెంకి (ట. త.) 2. గీఱుచు (క. తం.) 3. హరునందు (హ.) 4. ఊర్ధ్వ రేతస్కులై (హ.) 5. అర్యుఁడై (హ.); ఆధ్యుఁడై (ట.) 6. కోరక నుండుఁ దనకు (హ.) 7. మందుని (హ.)

లై రి. ధృష్టునివలన ధార్ష్ణం బనెడి వంశంబు గలిగి, భూతలంబున బ్రహ్మ భూయంబు నొంది నెగడె. నృగుమూలంబున సుమతి గలిగె. అతనికి భూతజ్యోతి పుట్టె. అతనికి వసువు జనియించె. వసువునకుం బ్రతీతుండు గలిగె. ప్రతీతునికి నోఘవంతుండు జనించె. అతని కూఁతు రోఘవతియను కన్యకను సుదర్శనుండు వివాహం బయ్యె. నరిష్యంతుం డను మనుపుత్రునికిఁ బుత్రనేసుం, డా విభునకు దక్షుం, డా పుణ్యునకు మీఢ్వాంసుం, డా సుజనునికి శర్వ్యుం, డ మ్మహాత్మునికి నింద్రసేనుం, డా రాజునకు వీతిహోత్రుం, డా సుమతికి సత్యశ్రవుం, డా ఘనునికి నురుశ్రవుం. డా వీరునకు దేవదత్తుం, డా పండితునకు నగ్నివేశుండు సుతులై జనియించిరి. అయ్యగ్నివేశుండు కానీనుం డన నెగడి, జాతుకర్ణ్యంశను మహర్షియై వెలసె. అతనివలన నాగ్నివేశ్యాయనంబను బ్రహ్మకులంబు గలిగె. ఇవ్విధంబున,

క. తెలుపఁబడె నరిష్యంతుని, కుల మెల్లను నీప దివ్యకులమగ [1]దెలియన్
దెలిపెద రాజేంద్రోత్తమ!, తెలియుము సర్వంబు నీకుఁ దేటపడంగన్. 43

వ. దిష్టునికొడుకు నాభాగుం డనువాఁడు, కర్మవశంబున వైశ్యత్వంబు నొందె. ఆ నాభాగునికి హలంధనుండు గలిగె. అతనికి వత్సప్రీతియు, వత్సప్రీతికిఁ బ్రాంశువును, నతనికిఁ బ్రమితియుఁ, బ్రమితికి ఖమిత్రుఁడును, ఖమిత్రునికిఁ బ్రాక్షుండును, నతనికి వివింశతియు, వివింశతికి రంభుండును, రంభునికి ధార్మికుండైన ఖనినేత్రుండును, నతనికిఁ గరంధనుండును, గరంధనున కవిక్షత్తును, నా యవిక్షత్తునకు మరుత్తుండును జనించిరి. అ మరుత్తుండు చక్రవర్తియయ్యె. అతని చరిత్రంబు వినుము. 44

సీ. [2]అంగిర స్సుతుఁడు మహాయోగి సంవర్తుఁ డతని యాగమునకు యాజకుండు
[3]తిరిగియుండెడివారు మరుదాఖ్య గణము లొప్పారు విశ్వేదేవు లచటి సభ్యు
లధిక [4]దక్షిణల బ్రాహ్మణకోటిఁ దనిపెను సోమపానంబున సురవరుండు
[5]మత్తిల్లి బంగారుమయము గావించెను యాగవస్తువు లెల్ల నధికనియతి

తే. నా మరుత్తుఁడు నేసినయట్టి భంగి
ధీరభావంబుఁ [6]జాగంబుఁ దెంపుఁ గలిగి
మఖము చేసిన వారిని మతియు నెఱుఁగ
మెల్ల లోకము లందు నరేంద్రముఖ్య! 45

1. వరుస (తం.) 2. ఆంగీరసుండు (చ.) 3. తరగియుండెడి మరుదాఖ్య గణంబులో వారు (హ.); (పరివేష్టారః 2-18). 4. లక్షణుల (హ.) 5. మంత్రియై (హ.) 6. నమురంగ (హ.)

వ. ఆ మరుత్తునకు దమునుండును, దమునకు రాజవర్ధనుండును, రాజవర్ధనునకు సుధృతియు, సుధృతికి సౌధృతేయుండును, సౌధృతేయునకు గేవలుండును, గేవలునకు బంధుమంతుండును, నతనికి వేదవంతుండును, వేదవంతునికి బంధుండును, బంధునకు దృణబిందుండును సంభవించిరి. అంత, 46

క. అచ్చర కన్య యలంబుస, [1]క్రచ్చఱ దృణబిందు జూచి కామించి తుదిన్
బచ్చవిలుకాని యమ్మల, [2]ముచ్చిచ్చున వచ్చి పొందె మోహాతుర యై. 47

వ. ఆ దంపతులకు నిలబిల యను కూతురు జన్మించె. ఆ కొమ్మను విశ్రవసుండు పొందిన, నై లబిలుండనఁ గుబేరుండు పుట్టె. ఆ తృణబిందునకు విశాలుండును, శూన్యబంధుండును. ధూమ్రకేతుండు ననువారు మువ్వురు కొడుకులు గలిగిరి. ఆందు విశాలుండు, వంశవర్ధనుండై, వైశాలి యను నగరంబు నిర్మించె. ఆ రాజునకు హేమచంద్రుండును, నా నరేంద్రునకు ధూమ్రాక్షుండును, నా పుత్రమిథేనికి సహదేవుండును, నా బలిష్ఠునికిఁ గృశాశ్వుండును, నాతనికి సోమదత్తుండును జన్మించె. అతండు. 48

ఆ. అమరవిభుఁడు మెచ్చ నశ్వమేధము నేసి
భూరి పుణ్యగతికిఁ బోయె నెలమి
సోమదత్తు కొడుకు సుమతికిఁ జనమేజ
యుం డనంగఁ గొమరుఁ డుప్పతిల్లె. 49

వ. వీరలు వైశాలకనం బరఁగి, తృణబిందుని కీర్తి వహించి, రాజ్యంబు నేసిరి. మఱియును. 50

అధ్యాయము—౩

సీ. శర్యాతి యను రాజు జనియించె బ్రహ్మవరుం డైన మనువుకు రూఢితోడ
నత ఁడంగిరసు సత్రమందు రెండవనాఁటి విహితకర్మము లెల్ల వెలయఁ జెప్పె
నితని కూఁతురు సుకన్యక యను వనజాక్షి తన తండ్రితోఁ దపోవనము కరిగి
చ్యవనాశ్రమముఁ జేరి సఖులును దానును ఫలపుష్పములు గోయఁ బాఱఁదిరిగి

ఆ. యొక్క పుట్టలోన నొప్పారు జ్యోతుల
రెంటిఁ గాంచి వాఁడిముంటఁ బొడిచె
కన్య ముగుద మఱచి ఖద్యోతయుగమంచు
దైవవశము కతనఁ దమకి యగుచు. 51

1. క్రచ్చక నాబంధుఁ జూచి (హ.) 2. ముచ్చిచ్చున వచ్చి (హ.)

క. జ్యోతుల మంటం బొడిచిన, వాతుల నెత్తురులు గుసినె వసుధేశు ఠట
వ్రాతముల కెల్ల నచ్చట, నా తఱి మలమూత్రబంధ మయ్యె నరేంద్రా! 52

వ. వారలఁ జూచి, రాజర్షి యగు శర్యాతి విస్మితుం డై, [1]మీర లీ యాశ్రమదూషణము నేయనోపుదురు. అది కారణంబుగా మీ కీ నిరోధంబు సిద్ధించె, అని పలుకు నవసరంబునఁ దండ్రికి సుకన్యక యి ట్లనియె. 53

తే. అయ్య! యీ పుట్టచేరువ నాడి యాడి
యిందుఁబో రెండుజ్యోతుల నేనుఁ గాంచి
కంటకంబునఁ బొడువ రక్తంబు గురిసె
నేవిధంబునఁ గురిసెనో యెఱుఁగు మీవు. 54

వ. అనిన విని, శర్యాతి భీతుం డై, కూఁతుం దోడ్కొని, వల్మీకంబుకడకుం జని, యందులోఁ దపంబు నేయుచున్న చ్యవనునిం గని, తన నేర్పున నతని వలనఁ బ్రసన్నత వడసి, తపసిచిత్తంబు నెఱింగి, తన పుత్రిక నిచ్చి, యెట్టకేలకుం బ్రతికిన వాఁడై, మునీశ్వరుని వీడ్కొని, పురంబునకుఁ జనియె నంత. 55

ఆ. పరమకోపుఁడై న భార్గవుఁ బతిఁ జేరి
మిగుల పసులయెడల మెచ్చఁ దిరిగి
యతని పర్ణశాల నా సుకన్యక యను
మగువ గొన్ని యేండ్లు మనువు మనియె. 56

వ. అంత నొక్కనాఁ డయ్యాశ్రమంబునకు, వేల్పువెజ్జులైన యాశ్విను లిద్దఱు వచ్చిన వారలం బూజించి తన ముదిమి చూపి, చ్యవనుం డి ట్లనియె. మీకు మున్ను యాగభాగంబుల లేని సోమపానంబు నేను గల్పించి యిచ్చెద. సోమపానసమయంబునఁ బానపాత్ర మీకు నందిచ్చెద. నా ముదిమి మానుపుం డని యి ట్లనియె.

క. నవకం బగు ప్రాయంబున, జవరాండ్రఁ గరంచు మేని చక్కఁదనంబుఁ
[2]శివతరముగఁ గృపసేయుఁడు, దివిజాధిపవైద్యులార! దీవింతు మిముఁ. 58

వ. అనిన, నశ్విదేవతలు సంతోషించి, సిద్ధనిర్మితం బైన యీ మడుఁగున మునుఁగు మని పలికి. 59

సీ. ముసలితాపసిఁ బట్టి మొగి నెత్తుకొని పోయి ముగురు నా మడుఁగున మునిఁగిలేచి
వనితాజనుల నెల్ల వలపించు వార లై సుందరమూర్తులై సుభగు లగుచుఁ
గమలమాలికలతోఁ గనక[3]కుండలములతో మంచి చీరలతోడఁ దుల్యులై సూర్యతేజస్కులై యున్నవారల మువ్వురఁ బొడగాంచి ముగుద బాల

1. మీరలీయాశ్రమంబున నకృత్యంబు సేయనోపుదురు (తం.) 2. శివకరముగ (తం.)
3. కుండలములుఁ గాఁ బుష్పసాయకుతోడఁ బోలితుల్యు (హ.)

తే. ఇందుఁ బెనిమిటి వీఁ డని యెఱుఁగలేక
గరిత గావున నిజనాథుఁ గానఁ గోరి
సుభగమతులార! నా నాథుఁ జూపుఁ డనుచు
[1]నశ్వినీదేవతల కపు డ య్యబల మ్రొక్కె. 60

వ. వార లా పతివ్రత నిజమరితనంబునకు మెచ్చి, వయో రూప సంపన్నుం డైన చ్యవనుం జూపి, దంపతుల వీడ్కొని, విమానారూఢు లై, వేలుపుల ప్రోలికిం జనిరి. అంత, 61

సీ. యాగంబు నేయంగ నర్థించి శర్యాతి చ్యవనమునీంద్రు నాశ్రమముకడకుఁ
[2]గూఁతురి నల్లునిఁ గొనిపోవువేడుక వచ్చి పుత్రికకు పార్శ్వంబునందు
సూర్యతేజంబున పొంపారు [3]నరుఁ గని వీఁ డెవ్వఁడో దీనివిభుఁడు గాఁడు
చెల్లరే యని పుత్రి నేసిన ప్రియములు మ్రొక్కులు నొల్లక మోము వాంచి

తే. మాఱు మాటాడ దీవింప మనసు రోసి
చ్యవనుఁ డధికుండు మునిజన సత్తముండు
భువనసన్నుతుఁ డతఁ డెందుఁ బోయె నాతఁ
డెట్లు వంచింపఁబడియె వీఁ డెవ్వఁ డబల! 62

మ. తగవే ధర్మమె శీలమే కులజ వై [4]దర్పించి మోదింప నా
జగదారాధ్యునిఁ బుణ్యశీలుఁ దపసిఁ సాధ్వీమన స్సమ్మతుఁ
మగనిఁ మాని భుజంగుఁ బొందఁదగునే మానంబు వాటింపఁగా
దగదే దుర్గతిఁ ద్రోచితే కఠిన వై తండ్రి బతిం గూఁతురా! 63

ఆ. పద్మనయన! మగఁడు ప్రాయంపువాఁడైనఁ
గాపుఁ బెట్టి కొంతఁ గావనేర్చుఁ
[5]గడఁగి ముసలితపసి గావంగ నేర్చునే
యువతి ముసలిఁ గూర్చు టొప్ప దెందు. 64

వ. అని పలికిన న ప్పరమపతివ్రతా లలామంబు చిఱునగవు చెక్కుటద్దంబులఁ జిడి ముడి పడం దండ్రి కిట్లనియె. 65

క. నీయల్లుఁ డితఁడు భార్గవుఁ, డయ్యా! జారుండు గాఁడు హర్షముతోడ
న్నెయ్యంబు నిల్పు మంచును, దొయ్యలి సర్వంబు దండ్రితో వినిపించెఁ. 66

1. నశ్వినీదెవతలకు నయ్యబల మ్రొక్కె (హ.) 2. కూఁతు నల్లునిఁ దోడుకొని పోవువేడుక (తం. వా.) గూఁతురు (హ.) 3. వరుఁగని (తం. వా.) 4. తప్పుల్ విచారింపకే (ట.); తప్పున్ వినోదింప (తం.) 5. కపటి (హ.)

వ. అంత శర్యాతియు, నప్రమత్తుం డై, కూఁతురిం గౌఁగిలించుకొని, గారవంబున నైదువవుగ మ్మని దీవించె. అంత భార్యాసహితుం డై చ్యవనుండు సని తన మామకు యాగంబు నేయించి యొక్క పాత్రంబున సోమభాగంబు బట్టి నిజ తపోబలంబున నశ్విదేవతల కిచ్చినం జూచి. 67

క. కోపముతోడుత వాసవుఁ, డేపున ముని వైవ వజ్రమెత్తిన మరలఁ
దాపసుఁడు వజ్రి భుజమున, నా పవి నిలిపెఁ జగంబు లాశ్చర్యపడఁ. 68

వ. ఇ ట్లవిధంబున దేవతావైద్యు లగు నశ్విదేవత లిద్దఱు, సోమభాగంబు లేనివా రయ్యును, చ్యవను సామర్థ్యంబునఁ బ్రాప్తభాగులై చనిరి. శర్యాతికి నుత్తాన బర్హియు, నానర్తుండును, భూరిషేణుండు ననుమువ్వురు కొడుకులు గలిగిరి. అందు. 69

సీ. ఆనర్తనకు రైవతాహ్వయుం డుదయించె నతఁడు కుశస్థలి యను పురంబు
నీరధిలోపల నిర్మించి పెంపుతో నానర్త ముఖ విషయంబు లేలెఁ
గనియెఁ గకుద్మి ముఖ్యం బైన నందన శతము [1]రైవతుఁడు విశాలయశుఁడు
దనకూఁతు రేవతి ధాతమ్మందటఁ బెట్టి తగు వరు నడిగెడి తలఁపుతోడఁ

తే. గన్యఁ దోడ్కొని బ్రహ్మలోకమున కేగి
యచట గంధర్వ కిన్నరు లజుని మ్రోల
నాటపాటలు సలుపఁగ నవసరంబు
గాక నిలుచుండె నతఁ డొక్కక్షణము దడవు. 70

వ. అంత నవసరం బైన నజునికి నమస్కరించి, [2]రైవతుండు రేవతిఁ జూపి యి ట్లనియె. 71

ఆ. చాల ముద్దరాలు జవరాలు గొమరాలు
నీ ఋభాత్మ్మరాలి కెవ్వఁడొక్కొ
మగఁడు నెప్పు మనిన మదిఁ జూచి పకపక
నవ్వి భూమిపతికి నలువ పలికె. 72

సీ. మనుజేశ! దీనికై మదిలోనఁ దలచిన వార లెల్లను గాలవశతఁ జనిరి
వారల బిడ్డల వారల మనుమల వారల గోత్రంబువారి నైన
వినము మేదినిమీఁద వినుము నీ వచ్చిన యీలోన నిరువదియేడు మార్లు
నొండొండ నాలుగు యుగములు చనియె నీ వటు గాన ధరణికి నరుగు మిపుడు

1. గకుద్మి (హ.) 2. కకుద్మి యి ట్లనియె (హ.)

తే. దేవదేవుండు హరి బలదేవుఁ డనఁగ
భూమిభారంబు మాన్పంగఁ బుట్టినాఁడు
సకలభూతాత్మకుఁడు నిజాంశంబుతోడ
యువతిమణి నిమ్మ జనమణి కున్నతాత్మ! 73

వ. అని యానతిచ్చిన బ్రహ్మకు నమస్కరించి, భూలోకంబునకుం జనుదెంచి, సోదర స్వజనహీనం బగు తన నగరంబున కా రాజు వచ్చి, బలభద్రుంగాంచి రేవతీకన్య నతని కిచ్చి, నారాయణాశ్రమం బగు బదరికావనంబునకు నియమం బునం దపంబు సేయుటకుం జనియె. 74

అధ్యాయము - ౯

క. నభగుఁ డను [1]మనుజపతికిని, శుభమతి నాభాగుఁ డనఁగ సుతుఁ డుదయించెఁ
బ్రభు లై [2]కవియను తలఁపున, విభజించిరి భ్రాత లతని విత్తము నధిపా! 75

వ. అంత నాభాగుండును బ్రహ్మచారియై, తన తోడంబుట్టువులను ధనంబుపా లడిగిన, వారలు దండ్రి చెప్పిన క్రమంబున నిచ్చెద మనిన, నాభాగుండు తండ్రి యగు నభగు కడకుం జని, విభాగంబు సేయుమని పలికిన, నతం డిందు నంగి రసులు మేధగలవార లయ్యెదరు, సత్రయాగంబు సేయుచు నాఱవదినంబున నర్హకర్మంబులు దోఁపక మూఢు లయ్యెదరు. వారలకు నీవును, వైశ్వదేవ సూక్తంబులు రెం డెఱింగించినఁ, గవి యనం బ్రసిద్ధి కెక్కెదవు. [3]దానంజేసి వారలు కృతకృత్యులై, స్వర్గంబునకుఁ బోవుచు, సత్రావశిష్టం బైన ధనంబు నీ కిచ్చెదరు. అని పలికినం దండ్రి వీడ్కొని నాభాగుండు సని, యట్లు నేసిన, నంగిరసులు సత్ర పరిశేషితధనంబు లతనికిచ్చి, నాకంబునకుం జనిరి. అంత. 76

క. అంగిరసు లిచ్చు పసిఁడికి, మంగళమతిఁ జేరు నృపుని మానిచి యొకఁ డు
త్తుంగుఁడు [4]జలద నిభాంగుఁడు, ముంగల నిలుచుండి విత్తముం జేకొనియెన్. 77

వ. వానిం జూచి, నాభాగుండు దనకు మును లిచ్చుటంజేసి తనధనం బని పలికిన న మ్మహాపురుషుండు, మీతండ్రి సెప్పినక్రమం బకర్తవ్యం బనిన, నాభాగుండు నభగు నడిగిన, నతండు యజ్ఞమందిరగతం బై, యుచ్ఛిష్టంబగు ధనంబుఁదొల్లి మహామునులు రుద్రున కిచ్చిరి. అది కారణంబుగా నా దేవుండు, సర్వధనంబులకు నర్హుండు అనిన విని, వచ్చి, నాభాగుండు మహాదేవునకు నమస్కరించి, దేవా! యీధనంబు నీయధీనంబని మాతండ్రి నెప్పె. నే నపరాధంబు నేసితి. సహింపుము అనవుడు భక్తవత్సలుం డగు న మ్మహాపురుషుండు నభగు సత్యవచనంబులకు,

1. మానవునకును (తం.) 2. వెలయు తలంపున (హ.); "తద్భ్రాతరః కవిమ్" (4-1).
3. వారలు దానంబు సేసి కృతకృత్యులై (హ.) 4. కృష్ణాంగుఁడు దగ (తం. వా.)

నాభాగుని నిజంబునకు మెచ్చి, నీవు దప్పక పలికితివి కావున, సత్రపరిశేషితం బగు ధనంబు నీకు నిచ్చితి. అని పలికి, [1]మంత్రదర్శిత్వంబును, సనాతనం బగు బ్రహ్మజ్ఞానంబును నుపదేశించి, తిరోహితుం డయ్యె. ఇ ద్విధంబున. 78

క. భువిలో నాభాగుని కథ, [2]తవిలి మతిఁ రేపు మాపుఁ దలఁచిన మాత్రం
గవి యగు మంత్రజ్ఞుం డగుఁ బ్రవిమలగతిఁ బొందు నరుఁడు భద్రాత్మకుఁడై.

వ. అంత నాభాగునకు నంబరీషుండు జనియించె. అతనియందు జగదప్రతిహతంబై న [3]బ్రాహ్మణశాపంబు నిరర్థకంబయ్యె. అనిన విని యేమికారణంబున దురంతం బై న బ్రహ్మదండంబువలన నతండు విడువంబడియె ననిన న ప్పుడమిఱేనికి శుకుం డి ట్లనియె. 80

—: అంబరీషోపాఖ్యానము :—

శా. సప్తద్వీపవిశాల భూధరము దోఃస్తంభంబునం [4]బూని సం
ప్రాప్తశ్రీయుతుఁ డై మహావిభవ సంపచ్ఛాతురిం గల్గి దు
ర్వ్యాప్తిం జెందక వైష్ణవార్చనల మేరం గాలముం బుచ్చుచుఁ
సుప్తిం బొందక యొప్పె సద్గుణ[5]గరిష్ఠుం డంబరీషుం డిలఁ. 81

సీ. చిత్తంబు మధురిపు శ్రీపాదములయంద పలుకులు హరిగుణ పఠనమంద
కరములు విష్ణుమందిర మార్జనములంద [6]శ్రవములు హరికథా శ్రవణమంద
చూపులు గోవింద రూపవీక్షణమంద శిరము కేశవ నమస్కృతులయంద
పదము లీశ్వరగేహ పరిసర్పణములంద కామంబు చక్రి కైంకర్యమంద

తే. సంగ మచ్యుత జనగుణ సంగమంద
ఘ్రాణ మసురారి భక్తాంఘ్రి కమలమంద
రసన తులసీదళములంద రతులు పుణ్య
సంగతులయంద యా రాజచంద్రమునకు. 82

వ. మఱియు నమ్మహీవిభుండు. 83

సీ. ఘన వైభవంబునఁ గల్మషదూరుఁ డై యజ్ఞేశు నీశు నబ్జాక్షుఁ గూర్చి
మొనసి వసిష్ఠాది మునివల్లభులతోడఁ దగిలి సరస్వతీ తటమునందు
మేధతో బహు వాజిమేధంబు లొనరించె గణుతింపరాని దక్షిణలు వెట్టి
సమ లోష్టహేముఁ డై సర్వకర్మంబులు హరిపరంబులు గాఁగ నవని యేలె

1. అంతర్దర్శిత్వంబు (హ.) 2. భవళ (హ.) 3. బ్రాహ్మణ శాపంబువలన విడువంబడియె నని (ఋ.) 4. బూన్చి (త. డ. ద. ఙ. తం. వా.); 5. విశేషం (క. బ.) 6. చెవులు మాధవ కథా శ్రవణమంద (క. చ. తం.)

ఆ. విష్ణుభక్తులందు విష్ణునందుఁ గ
లంక మెడల మనసు లంకెపెట్టి
విహిత రాజ్యవృత్తి విడువనివాఁడు నై
యతఁడు రాచతపసి యనగ నొప్పె. 84

వ. వెండియు నమ్మహాభాగవతుండు. 85

క. హరి యని [1]సంభావించును, హరి యని దర్శించు నంటు నాఘ్రాణించుఁ
హరి యని రుచిగొనఁ దలచును, హరిహరి! ఘను నంబరీషు నలవియె పొగడఁ. 86

వ. ఇట్లు పుణ్యచిత్తుం డీశ్వరాయత్తుండు నై, యల్లనల్లన రాజ్యంబు సేయుచున్న సమయంబున. 87

ఆ. అతని కీహ మానె హరులందుఁ గరులందు
ధనములందుఁ గేళివనములందుఁ
బుత్రులందు బంధు మిత్రులయందును
బురమునందు నంతిపురమునందు. 88

వ. అంతఁ గొంతకాలంబున కమ్మేదినీకాంతుండు సంసారంబువలని తగులంబు విడిచి, నిర్మలుం డై యేకాంతంబున భక్తిపరశుం డై యుండ, నా రాచ తపసికి భక్తలోకవత్సలుం డగు పురుషోత్తముండు ప్రతిభట శిక్షణంబును, నిజ జనరక్షణంబును, నిఖిల జగ దవక్రంబును నగు చక్రం బిచ్చి చనియె.అంత. 89

క. తన తోడినీడకై వడి, ననురూప గుణాఢ్య యైన యాత్మమహిషితో
జనవిభుఁడు ద్వాదశీవ్రత,మొనరఁగ హరిఁగూర్చి చేసె [2]నొకయేఁ డధిపా! 90

వ. ఇట్లు వ్రతంబు నేసి, యా వ్రతాంతంబునం గార్తికమాసంబున మూఁడురాత్రు లుపవసించి, కాళిందీజలంబుల సుస్నాతుం డై, మధువనంబున మహాభిషేక విధానంబున విహిత పరికరసంపన్నుం డై, హరి నభిషేకంబు నేసి, మనోహ రంబు లైన గంధాక్షతంబులు సమర్పించి, యభినవామోదంబు లైన పుష్పంబులం బూజించి, తదనంతరంబ. 91

ఆ. పాలపై [3]ప్రవహింప [4]డగ్గఱుచు లేఁబ్రాయంబులఁ రూపముల్
[5]మేలిపూర్తలు గాక వెండిగొరిజల్ [6]హేమోరు శృంగంబులఁ
గ్రాలం గ్రేపుల యట్టు నాకుచును [7]రంగ చ్చేల లై యున్న మం
దాలఁ న్యర్బుదషట్కమిచ్చె విభుఁ డుద్య ద్వైదికశ్రేణికిఁ. 92

1. సంభాషించును (క. త. జ. డ. బ.) 2. యేటిదరిఁ (హ.) 3. పఱవంగ (క. త. తం.) 4. నంగరుచులుం బ్రాయంబులఁ రూపముల్ (వా.) 5. హేలఁ (హ.) 6. హేమోపశృంగంబులఁ (క.) 7. నంగచ్ఛాయలై (హ.)

క. పెక్కండ్రు విప్రవరులకు, గ్రక్కున నతిభక్తితోడఁ గడుపులు నిండఁ
జొక్కపు టన్నం బిడి విభుఁ, [1]డొక్కెడఁ బారణము సేయ నుద్యోగించెఁ. 93

వ. అయ్యవసరంబున. 94

క. భాసుర నిగమ పదోప, న్యాసుఁడు సుతపోవిలాసుఁ డనుపమ యోగా
భ్యాసుఁడు రవిభాసుఁడు [2]దు, ర్వాసుం తేతెంచెఁ దన్నివాసంబునకుఁ. 95

వ. వచ్చిన, న మ్మునివల్లభునకుఁ బ్రత్యుత్థానంబు నేసి, కూర్చుండ గద్దియయిడి, పాదంబులు గడిగి, పూజించి, నేమం బరసి, తనయింట నన్నంబు గుడువు మని నమస్కరించిన, న మ్మహాత్ముండును సంతోషించి, భోజనంబునకు నంగీకరించి, నిర్మలం బగు కాళిందీజలంబులం బరమధ్యానంబు నేయుచు, మునింగి, లేచిరాక తడవునేసిన, ముహూర్తార్ధావశిష్ట యగు ద్వాదశియందుఁ బారణ నేయవలయుటఁ జింతించి, బ్రాహ్మణాతిక్రమ దోషంబునకు శంకించి, విద్వజ్జనంబుల రావించి, వారల నుద్దేశించి. 96

క. ముని నీరుసొచ్చి వెడలఁడు, [3]చనియెడు ద్వాదశియు నింతఁ జనియెడు నీలో
[4]నన పారణ చేయవలయు, [5]వినిపింపుం డర్హమైన విధ మెట్టిదియో. 97

వ. అని పలికిన రాజునకు బ్రాహ్మణజను లి ట్లనిరి. 98

ఆ. అతిథి వోయి రామి నధిప! యీ ద్వాదశి
పారణంబు మానఁ బాడిగాదు
గుడువకుండఁ గాదు గుడుచుటయును గాదు
సలిలభక్షణంబు సమ్మతంబు. 99

వ. అని ధర్మసందేహంబు వాపిన, నా రాజర్షిశ్రేష్ఠుండును మనంబున హరిందలంచి నీరు పారణంబు నేసి, జలంబుల మునింగిన తపసిరాక కెదురుచూచుచున్న సమయంబున. 100

సీ. యమునలోఁ గృతకృత్యఁ డై వచ్చి రాజుచే నేవితుం డై రాజచేష్టితంబు
బుద్ధిలో నూహించి బొమముడిమొగముతో నదరెడిమేనితో నాగ్రహించి
రెట్టించి యాఁకలి కొట్టుమిట్టాడంగ నీ సంపదున్మత్తు నీ నృశంసు
నీ దురహంకారు నిందఱిఁ గంటిరే విష్ణుభక్తుఁడుగాఁడు వీఁడు నన్నుఁ

1. డొక్కట (క. త.) 2. దుర్వాసుఁ డతిథి యయ్యె (తం.) 3. చనియెను.....జననిడె యాలో (హ.) 4. మనపారణయుఁ వలయును (ట.) 5. వినుఁడర్హంబైన ధర్మ (హ.)

తే. గుడువ రమ్మని మునుముట్టఁ గుడిచినాఁడు
ధర్మభంగంబు నేసి దుష్కర్మఁ డయ్యె
నైన నిప్పుడు [1]సూచెద నన్ని దిశల
నేనుఁ గోపింప మాన్పువాఁ డెవ్వఁ డనుచు. 101

చ. పెటపెటఁ బండ్లు గీఁటుచును భీకరుఁ డై కనుక్రేవ నిప్పుకల్
పొటపొట రాల, గండములు పొంగ, మునీంద్రుఁడు హుంకరింపుచున్
జట మొదలంటఁగాఁ బెఱికి చక్కన దానన కృత్య నాయుధో
త్కట [2]వలమాన హస్తయుతఁగా [3]నొనరించె నయించె రాజు పైన్. 102

క. కాలానల సన్నిభ యై, జూలాయుధహస్త యగుచు సుఱసుఱ క్రుక్కన్
నేలఁ బదంబులఁ ద్రొక్కుచు, వాలి మహాకృత్య మనుజవల్లభుఁ జేరెన్. 103

ఆ. ఆ ప్రకార మెఱిఁగి హరి విశ్వరూపుండు
వెట్టితపసి నేయు వేడబంబుఁ
జక్కఁబెట్టు మనుచు చక్రంబుఁ బంచిన
వచ్చె నదియుఁ బ్రళయ వహ్నిపగిది. 104

వ. వచ్చి మునిపంచిన కృత్యను దహించి, తనివి సనక, మునివెంటం బడిన, మునియు మేరుగుహ సొచ్చిన, నదియు వ్యాళంబు వెనుకొను దవానలంబు చందంబునఁ దోన సొచ్చె. మఱియును, 105

మ. భువిఁ దూఱఁ భువిఁ దూఱు నబ్ధిఁ జొర [4]నబ్ధిం జొచ్చు నుద్వేగి యై
దివిఁ బ్రాఁకఁ దివిఁ బ్రాఁకు దిక్కులకుఁ బో దిగ్వీథులం బోవుఁ, జి
క్కి వెసఁ గ్రుంగినఁ గ్రుంగు, నిల్వ నిలుచుఁ, గేడింపఁ గేడించు, నొ
క్కవడిఁ దాపసు వెంటనంటి హరిచక్రం బన్యదుర్వ్యక్రమై. 106

శా. ఏలోకంబున కైన వెంటబడి తో నేతెంచు చక్రానల
జ్వాలల్ మానుపువారు లేమిఁ జని దేవజ్యేష్ఠు లోకేశు వాఁ
డాలోకించి "విధాత! విశ్వజనన వ్యాపారపారీణరే
ఖాలీలేఖణ! కావవే కరుణ చక్రంబు న్నివారింపవే." 107

వ. అనిన బ్రహ్మ యి ట్లనియె. 108

1. సూపెద (తం. వా.) మాన్పెద (బ.) 2. వనమాలహస్తయును (హ) వరమూలహస్తయును (హ.) 3. నొనరించియువై చె (హ.) కవించె (వా.) 4. నబ్ధుల్ సొచ్చు (తం. వా.)

మ. కర మర్థిఁ ద్విపరార్ధ సంజ్ఞ గల యీ కాలంబుఁ గాలాత్ముఁ డై
సారిద న్నిండగఁజేసి, లోకముల నాచోటుఁ విభుం డెవ్వఁడో
పరిపూర్తిఁ గనుఁగ్రేవఁ [1]గెంపు లొలుకఁ భస్మంబుగాఁ జేయు నా
హరి[2]చక్రానల లీల కన్యుఁ డొకరుం డడ్డంబు గా నేర్చునే. 109

ఆ. ఏను భవుఁడు దక్షుఁ డింద్రాదులును బ్రజా
పతులు భృగుఁడు భూతపతులు శిరము
లందుఁ దాల్తు మతని యాజ్ఞ జగద్ధితం
బంచు భూరికార్య మతుల మనుచు. 110

వ. కావున సుదర్శన నివారణంబునకు నోపనని, విరించి పలికిన, సంచలించి,దుర్వా
సుండు కైలాసంబుసకుం జనుదెంచి, శర్వు నాలోకించి, చక్రానలంబు తెఱం
గెఱింగించిన, న మ్మహాదేవుం డి ట్లనియె. 111

సీ. వినవయ్య! తండ్రి! యే విశ్వేశ్వరునియందుఁ జతురాస్య జీవకోశములపెక్కు
వేలసంఖ్యలు గూడి వేళతో నిబ్బంగి నగుచుండుఁ జనుచుండు నదియుఁగాక
నె వ్వానిచే భ్రాంతి నే మందుచున్నార మేను దేవలుఁ డసురేంద్ర సుతుఁడు
నారదుఁ డజుఁడు సనత్కుమారుఁడు ధర్ముఁడా కపిలుఁడు మరీచ్యాదు లఖిల

ఆ. [3]నిర్జరులును సిద్ధ [4]నివహ మెవ్వనిమాయ
నెఱుఁగలేము [5]మూల మిట్టి దనుచు
నట్టి నిఖిలనాథు నాయుధశ్రేష్ఠంబుఁ
దొలఁగఁజేయ మాకు దుర్లభంబు. 112

వ. మునీంద్ర! నీవు నమ్మహాత్ముని శరణంబు వేఁడుము. అతండు మేలు సేయంగల
వాఁడు. అని పలికిన, నీశ్వరుని వలన నిరాశుండై, దుర్వాసుండు వైకుంఠ
నగరంబునకుం జని,

శా. ఆ వైకుంఠములోని ధర్మ మణి సౌధాగ్రంబు పై లక్ష్మీ దాఁ
గ్రేవఁ మెల్లన నర్మభాషణములఁ [6]గ్రీడింపఁ బుణ్యఁ హరిఁ
దేవాధీశ్వరుఁ గాంచి "యో వరద! యో దేవేశ! యో భక్తర
క్ష విద్యా పరతంత్ర! మానుపఁగదే, చక్రానల జ్వాలలఁ. 114

1. గొలుపన్ భస్మంబులై పోవు (తం.) గదురఁ (వా.) 2. చక్రాకృతివహ్ని (హ.) 3. పార
విదులు (తం. వా.) 4. పతులు (తం. వా.) 5. దాన నింతవడుము మట్టి (తం. వా.) 6. గ్రీడించు
పుణ్యఁ (తం. వా.)

ఉ. నీ [1]మహిమార్ణవంబు తుది నిక్కముగా నెఱుఁగంగలేక నీ
ప్రేమకు వచ్చు దాసునకుఁ [2]గ్రించుఁదనంబున నెగ్గుచేసితి
న్నామఱపుఁ సహింపు మట నారకుఁ డైన మనంబులో భవ
న్నామము చింతచేసిన ననంత సుఖస్థితిఁ జెందకుండునే. 115

వ. అని పలికి, పాదకమలంబులకు ప్రమొక్కి. లేవకయున్న దుర్వాసునిం గని హరి
యి ట్లనియె. 116

చ. చలమున బుద్ధిమంతు లగు సాధులు నా హృదయంబు లీల దొం
గిలి గొనిపోవుచుండుదు రకిల్బిష భక్తిలతాచయంబుల
న్నిలువఁగఁ బట్టి[3] కట్టుదురు నేరుపుతో మదకుంభి కైవడిఁ
వలలకుఁ జిక్కి భక్తజన వత్సలతఁ జనుచుందుఁ దాపసా! 117

†

ఆ. నాకు మేలుఁ గోరు [4]నాభక్తుఁ డగువాఁడు
భక్తజనుల కేన పరమ గతియు
భక్తుఁ డెందుఁ జనినఁ బఱతెంతు వెనువెంట
గోవువెంటఁ దగులు [5]కోడె భంగి, 118

వ. అదియునుం గాక. 119

1. మడి (హ) 2. బిచ్చతనంబున (హ.) 3. కొట్టుదురు (హ.).

† 1. చ. శమకరుణా విహారులగు శాంతులు నాదు మనంబు లాలనఁ
ప్రగమున యోగమార్గమునఁ గాంచుచు నెప్పుడు గారవంబునన్
మమతను జుట్టికట్టుదురు మచ్చికనే మదదంతి మాడ్కి నా
భ్రమంకు సొక్కి వత్సగతి భద్రముగా చరియింతు భూసురా !

1. చ. క్రతువులు దేవపూజలును కాంచనధేను ముఖప్రదానముల్
వ్రతములు తీర్థయాత్రలును వాసికి నెక్కగ జేయు పుణ్యసం
తతులకు జిక్క నయ్య తగ తప్పక యెప్పుడు మానసంబులం
దతులిత భక్తియోగులగు నార్యులకుం బలె సంయమీశ్వరా !

3. చ. పరతరలోక బృంరముల భావము నాయది శోక మెన్నగా
నిరతము యోగిచిత్తముల నేను కుతూహల మానసుండ నై
యెరుగుదు నేను యోగులను నెప్పుడు నిశ్చలయోగి సంఘముల్
విరివిగ నాదు చర్యలును వేమరు గాంచుదు రార్యపుంగవా ! (జ.)

4. గోర నా భక్తులరు కాని (తం.) నా భక్తులక కాని (వా.) 5. కుఱ్ఱ (ట.ద.)

ఆ. తనువు మనువు విడిచి తనయుల చుట్టాల
నాలి విడిచి సంపదాలి విడిచి
నన్నె కాని యన్య మెన్నఁడు నెఱుఁగని
వారి విడువ నెట్టివారి నైన. 120

క. పంచేంద్రియముల తెరువుల, [1]వంచించి మనంబులందు వరమతులు ప్రతి
ష్ఠించి వహింతురు నన్నును, [2]మంచివరున్ బుణ్యసతులు [3]మరగిన భంగిన్. 121

క. సాధుల హృదయము నాయది, సాధుల హృదయంబు నేను జగముల నెల్లన్
సాధుల నేనే యెఱుఁగుదు, సాధు లెఱుంగుదురు నాదు చరితము విప్రా! 122

ఆ. ధారుణీసురులకుఁ దపము విద్యయు రెండు
ముక్తి చేయుచుండు ముదముతోడ
దుర్వినీతులైన [4]దుర్జన సమితికి
[5]నివియుఁ గీడు నేయ కేల యుండు. 123

క. నాతేజము సాధులలో, నాతత మై యుండు వారి నలఁచు జనులకున్
హేతిక్రియ భీతి నిచ్చును, చేతోమోదంబు చెఱుచు సిద్ధము సుమ్మీ. 124

క. అదె పో బ్రాహ్మణ! నీకును, సదయుఁడు నా[6]భాగసుతుఁడు జనవినుత గుణా
స్పదుఁ డిచ్చు నభయ మాతని, మది సంతసపటిచి వేఁడుమా శరణంబున్. 125

అధ్యాయము— ౫

మ. అని శ్రీవల్లభుఁ డానతిచ్చిన మహోద్య చ్చక్ర కీలావళీ
జనితాయాసుఁడు నిర్వికాసుఁ డుదిత[7]శ్వాసుండు దుర్వాసుఁ డ
ల్లన యేతెంచి సభక్తిఁ గాంచెఁ గరుణాలావణ్యవేషున్ విదో
ష నయోదారమనీషు మంజు మిత భాషు న్నంబరీషున్ వెసన్. 126

వ. కని, దుఃఖితుండై, యమ్మహీవల్లభు పాదంబులువట్టి విడువకున్న నా నరేంద్ర
చంద్రుండు చరణ స్పర్శనంబునకు నోడుచుఁ [8]గరుణా పీడిత హృదయుం డై,
హరి చక్రంబు నిట్లని స్తుతియించె. 127

సీ. నీవ పావకుఁడవు నీవ సూర్యుండవు నీవ చంద్రుండవు నీవ జలము
నీవ నేలయు నింగి నీవ సమీరంబు నీవ భూతేంద్రియ నికరములును
నీవ బ్రహ్మంబును నీవ సత్యంబును నీవ యజ్ఞంబును నీవ ఫలము
నీవ లోకేశులు నీవ సర్వాత్మవు నీవ కాలంబును నీవ జగము

1. వంచింప (క.చ.త.ద.) 2. పతిన్ (తం.) 3. మరగించు క్రియన్ (క.చ.) 4. దుర్జను లకు మీకు (హ.) దుర్జనునకు నీకు (క.ద.బ.) 5. నిదియుఁ గీడుగాక యేలయుండు (హ.) 6. భాగ వతుఁడు (హ.) 7. స్వాంతుండు (హ.) 8. కరుణారసభరిత (హ.తం.వా.)

తే. నీవ బహుయజ్ఞభోజివి నీవ నిత్య
మూల తేజంబు నీకు నే మ్రొక్కువాఁడ
నీరజాక్షుండు చాల మన్నించు నట్టి
శక్రముఖ్యమ! కావవే [1]చాలు మునిని. 128

మ. హరిచే నీవు విసృష్ట మై చనఁగ మున్నాలించి నీ ధరలఁ
ధరణిఁ బ్రాలుట నిక్క మంచు మునుపే దైత్యేంద్ర మధ్యంబులఁ
శిరముల్ పాదములుఁ [1]భుజోరుయుగముఁ చేతుల్ నిజాంగంబులుం
దురులఁ ప్రాణసమీరముల్ [3]వెడలు నీ యుద్ధంబులం జక్రమా ! 129

ఆ. [4]కలఁగి నిద్రవోవఁ గలలోన వచ్చిన
నిన్నుఁ జూచి దీర్ఘనిద్ర వోదు
రసురవరులు శయ్యలం దున్న సతులు ప్ర
భాతమందు లేచి పలువరింప. 130

ఉ. చీఁకటి వాపుచుఁ వెలుఁగు నేయుచు సజ్జనకోటి నెల్ల స
శ్రీకులఁ జేయు నీరుచులు చెల్వుగ ధర్మసమేత లై నిసుఁ
వాకున నిట్టి దట్టి దని వర్ణనసేయ విధాత నేరఁ డ
స్తోకము [5]నీదు రూపు గలదుం దుది లేదు పరాత్పరాద్య మై. 131

ఆ. కమలలోచనుండు ఖలుల శిక్షింపంగఁ
[6]బాలు నేయ నీవు పాలు వడితి
వైన నింకఁ జాలు నాపన్నుఁ డై యున్న
తపసిఁ గావు నీవు ధర్మవృత్తి. 132

వ. అని పలికి కేలుఁదమ్మిదోయి నొసటం గదియించి యి ట్లనియె. 133

ఆ. ఏ నమస్కరింతు నింద్రశాత్రవ ధూమ
కేతువునకు ధర్మసేతువునకు
విమల రూపమునకు [7]విశ్వగోపమునకుఁ
జక్రమునకు గుప్త శక్రమునకు. 134

వ. అని మఱియు ని ట్లనియె. 135

1. సాధుమునిని (ద.) 2. భుజాయుగళముల్ ఛేదింప నంగంబులఁ, యురలఁ (హ.) 3. కదలు (హ.) 4. కడఁగి (చ.బ) 5. నీ మహామహిమ దోషనివారి పరాపరాద్యమే (హ.) పరాత్పరాద్యమై (తం.వా.) 6. బాగు (హ.) పాలుచేసి నీవు పంపబడితి (చ.ట.ద.క.త.) 7. విశ్వ దీపమునకు (హ. వా.)

ఆ. విహిత ధర్మమందు విహరింతు నేనియు
[1]నిష్ట మైన ద్రవ్య మిత్తునేని
ధరణిసురుఁడు మాకు దైవతం బగునేని
విప్రునకు శుభంబు వెలయుఁగాక. 136

క. అఖిల గుణాశ్రయుఁ డగు హరి, సుఖియై నా కొలువు వలనఁ జొక్కెఁడి నేనిఁ
నిఖిలాత్మమయుం [2]డగుటకు, సుఖమందుం గాక భూమిసురుఁ డి వ్వేళఁ. 137

వ. అని యి వ్విధంబునం బొగడు పుడమిజేనివలన మన్నించి, తపసిని దాహంబు
నొందింపక, రక్కసులగొంగ చక్రంబు తిరిగి చనియె. అంత దుర్వాసుండు
శాంతిం బొంది, మెల్లని మేలిమి మాటల నా రాజుం దీవించి, యి ట్లనియె. 138

మ. నరనాథోత్తమ ! మేలు నేసితి కదా నా తప్పు మన్నించి శ్రీ
హరి పాదాబ్జము లింత ముట్టఁ గొలుతే యాశ్చర్య మో [3]నెన్నుచో
నరుదంద్రే నినుబోఁటి సాధులకుఁ దా నై యిచ్చుటల్ గాచుటల్
సొరిదిఁ నైజగుణంబు లై సరస వచ్చుం గాదె మిత్రాకృతిఁ. 139

వ. అదియునుం గాక. 140

మ. ఒకమా టెవ్వనిపేరు కర్ణములలో నొయ్యార మై సోఁకినఁ
సకలాఘంబులు పల్లటిల్లి తొలఁగుఁ సంభ్రాంతితో నట్టి స
త్సుకరుఁ మంగళతీర్థపాదు హరి విష్ణుఁ దేవదేవేశుఁ దా
రకలంకస్థితిఁ గొల్చు భక్తులకు లే దద్దంబు రాజాగ్రణీ ! 141

మత్తకోకిల. [4]తప్పు లోఁగొని చక్రపావక దాహముం బెడఁబాపి తౌ
నొప్పు నొప్పు భవద్దయారస మో నరేశ్వర ! ప్రాణముల్
చెప్ప మున్ముగ బోయి క్రమ్మఱఁ జేరె ధన్యుఁడ నై తి నీ
కెప్పుడుఁ శుభ మేను గోరెద నింకఁ బోయెద భూవరా ! 142

క. అనిన విని రాజముఖ్యుఁడు, మునివల్లభు పాదములకు ప్రొక్కి కడుఁ మ
న్ననఁ జేసి యిష్టభోజన, మనువుగఁ బెట్టించెఁ దృప్తుఁ డయ్యె నతండుఁ. 143

వ. మఱియు న మ్మునీంద్రుం డి ట్లనియె. 144

1. ఇష్టభద్రమడుగ (చ.ట.); ఇష్టద్రవ్య మడుగ (జ.ద.బ.) 2. అగుటను (తం.) 3. నైనచో (హ.) 4. తప్పులుం గొని (హ.)

శా. [1]కంటి న్నేటికి నిన్ను నీ వచనముల్ కర్ణద్వయ ప్రీతిగా
వింటి న్నన్నముఁ గొంటి నీ గృహమునఁ వేడ్కఁ ఫలం బబ్బె నే
మంటిఁ బోయెద నీ చరిత్ర మమరుల్ మర్త్యుల్ సుఖాసీనులై
మింటఁ మేదిని సన్నుతింపఁ గల రీమీఁద న్నరేంద్రాగ్రణీ! 145

వ. అని చెప్పి, దుర్వాసుం డంబరీషుని దీవించి, కీర్తించి, మింటితెరువున బ్రహ్మలోక
మునకుం జనియె. మునీశ్వరుండు తిరిగి చనువేళకు నొక సంవత్సరంబు నిండి,
వ్రతంబు పరిపూర్ణం బయిన. 146

ఆ. అవనిసురుఁడు గుడువ నతిపవిత్రం బైన
వంటకంబు భూమివరుఁడు గుడిచెఁ
[2]దపసి నెగులు మాన్పఁ దా నెంతవాఁడను
హరి కృపామహత్త్వ మనుచుఁ దలఁచి. 147

వ. మఱియును, 148

క. హరిఁ గొల్చుచుండువారికిఁ, బరమేష్ఠిపదంబు మొదలు [3]పదభోగంబుల్
నరకసమం బని తలఁపున, ధరణీరాజ్యంబుతోడి తగులము మానెఁ. 149

వ. ఇట్లు విరక్తుం డై. 150

ఆ. తనకు సదృశు లైన తనయుల రావించి
ధరణిభరము వారిఁ దాల్పఁ బంచి
కాననంబు సొచ్చె గామాది విజయుఁ డై
నరవిభుండు హరిసనాథుఁ డగుచు. 151

క. ఈ యంబరీషుచరితము, తీయంబున విన్నఁ జదువ ధీసంపన్నుం
డై యుండును భోగపరుం, డై యుండును నరుఁడు పుణ్యుఁడై యుండు నృపా!

అధ్యాయము — ౬

వ. *వీను మ య్యంబరీషునకు విరూపుండును, కేతుమంతుండును, శంభుండు ననువారు మువ్వురు కొడుకులు.అందుఁ గేతుమంతుండును, శంభుండును హరింగూర్చి తపంబు సేయువారై, వనంబునకుం జనిరి. విరూపునికిఁ బృషదశ్వుండును,బృషదశ్వునకు రథీతరుండునుగలిగిరి.అమ్మహాత్మునికి సంతతిలేకున్న నంగిరసుఁడను

1. కంటిన్నంటితి నిన్ను (క.ట.త.జ.డ.బ.) 2. దపసి యెలుఁగుమాన్ప (హ.) 3. పర భోగంబుల్ (హ.) *చ.డ.బ. ప్రతులలో నంబరీషునకు సురూపుఁ డను నాల్గవ కొడుకుండెననియు, నతఁడు వ్యాఘ్రు నిహతుఁ డయ్యెననియుఁ గలదు.

మునీంద్రుం డతని భార్యయందు బ్రహ్మతేజోధను లైన కొడుకులం గనియె. వారలు రథీతరగోత్రులు, నాంగిరసులను బ్రాహ్మణులు నై, యితరులందు ముఖ్యులై ప్రవర్తిల్లిరి. అని చెప్పి శుకుం డిట్లనియె. 153

— : ఇక్ష్వాకు వంశానుక్రమము :—

క. ఒకనాఁడు మనువు దుమ్మిన, వికలుఁడు గా కతని [1]ఘ్రాణవివరము వెంటన్
బ్రకటయశుం డిక్ష్వాకుం, డకలంకుఁడు పుట్టె [3]రవికులాధారుం డై. 154

సీ. ఇక్ష్వాకునకుఁ బుత్రు లెలమిఁ బుట్టిరి నూర్వ్వ రమర వికుక్షియు నిమియు దండ
కుండు నాతని పెద్దకొడుకులు మువ్వు రా ర్యావర్తమందు హిమాచలంబు
వింధ్యాద్రిమధ్య మూర్వీమండలము కొంత యేలిరి యిరువదియేగు రొక్క-
పొందుగ నా తూర్పుభూమి పాలించిరి [2]యందఱు పడమటి కధిపులై రి

తే. యున్న నలువదియేడ్గురు నుత్తరోర్వి
దక్షిణోర్వియుఁ గాఁచిరి తండ్రి యంత
నప్పకార్ధ్ధ మొసరింతు ననుచు నగ్ర
సుతు వికుక్షి నిరీక్షించి శుద్ధ మైన
మాంసఖండంబుఁ దెమ్మనె మహితయశుఁడు. 155

మ. అగుఁగా కంచు వికుక్షి వేఁటసని ఘోరారణ్యభూమిం దగన్
మృగసంఘంబులఁ జంపి బిట్టలసి తా మేనొల్లఁబో నాఁకటన్
సగ మై యొక్క శశంబుఁ బట్టి తిని శేషం బైన మాంసంబు శీ
ఘ్రగతిం దండ్రికిఁ దెచ్చి యిచ్చె నకలంకస్ఫూర్తి వర్తిల్లఁగన్. 156

తరల. కులగురుండు వసిష్ఠుఁ డంత వికుక్షి కుందెలు దింట లో
పల నెఱింగి యనర్హ మెంగిలి పైతృకం బొనరింపఁగా
వలదు వీఁడు దురాత్మకుం డన వాని తండ్రియు వానిఁ జెం
తలను జేరఁగనీక దేశము దాఁటిపో నడిచెన్ వడిన్. 157

ఆ. కొడుకు వెడలఁగొట్టి గుణవంతు డిక్ష్వాకు
డా వసిష్ఠుఁ డేమి యానతిచ్చె
నదియుఁ జేసి యోగి యై వసంబునఁ గళే
బరము విడిచి ముక్తిపదము నొందె. 158

1. ఘ్రాణరంధ్రము వెంటన్ (హ.) 2. రవికులాధీశుండై (హ.తం.వా.) 3. కొందఱు (హ.)

చ. జనకుఁడు ముక్తిఁ బొంద నయశాలి విశుషి శశాదు డంచు భూ
జనులు నుతింప నీ ధరణిచక్ర మశేషము నేలి యాగముల్
గొనకొని చేసెఁ బ్రీతి హరిఁగూర్చి పురంజయుఁ బుత్రుఁ గాంచెఁ బే
ర్కొనె నమరేంద్రవాహుఁడుఁ గకుత్స్థుఁడు నంచును వాని లోకముల్. 159

సీ. కృతయుగాంతంబున దితిసుతామరులకు రణ మయ్యె నందులో రాక్షసులకు
నమరవల్లభుఁ డోడి హరితోడఁ జెప్పిన జలజనేత్రుఁడు పురంజయునియందు
వచ్చి నే నుండెద వాసవ! వృషభంబ వై మోవు మని వల్క నమరవిభుఁడు
గోరాజమూర్తిఁ గకుత్ప్రదేశంబున నాపురంజయు మోచె నంత నతఁడు

తే. విష్ణుతేజంబు దనయందు విస్తరింప
దివ్యచాపంబు చేపట్టి దీర్ఘ నిశిత
బాణములఁ బూని వేల్పులు ప్రస్తుతింప
†నంతకాలాగ్ని చాడ్పున ననికి నడచె. 160

చ. నడచి శరావళిం దనుజనాథుల మేనులు చించి కంఠముల్
దొడిఁ దొడిఁ ద్రుంచి కాలుపురి త్రోవకుఁ గొందఱిఁ బుచ్చి కొందఱ
వడి నురగాలయంబున నివాసము సేయఁగఁ దోలి యంత నూ
రడక నిశాచరేంద్రుల పురంబులు గూల్చె పురంజయాఖ్యతన్. 161

వ. ఇ ట్లవిధంబున శశాదపుత్రుండు, రాక్షసుల పురంబులు జయించిన కతనం బురంజ
యుండును, వృషభరూపుండై యింద్రుండు వాహనం బగుటంజేసి యింద్ర
వాహనుండును, నతని మూఁపురంబెక్కి రణంబు నేసినకారణంబునఁ గకుత్స్థుం
డును నన నీ మూఁడునామంబులఁ ప్రసిద్ధికెక్కి, దైత్యుల ధనంబుల నింద్రుని
కిచ్చె. అప్పురంజయునిపుత్రుం డనేనసుండు అతనిపుత్రుండు పృథుండు.పృథుని
కొడుకు విశ్వగంధుండు. విశ్వగంధు నందనుండు చంద్రుఁడు. చంద్రసుతుండు
యవనాశ్వుండు. యవనాశ్వ తనూభవుండు శవస్తుండు. అతండు శావస్తినామ
నగరంబు నిర్మించె. శవస్తతనయుండు బృహదశ్వుండు. బృహదశ్వునకుఁ గువల
యాశ్వుండు జనించె. ఆ నరేంద్రచంద్రుండు, 162

క. లావు మెఱసి యిరువదియొక, వేవురు నందనులుఁ దాను వీరుఁడతఁడు భూ
దేవుఁడుదంకుఁడు వనుప దు, రావహుఁ డై చంపె దుందు [1]నమరాబంధున్.

వ. అది కారణంబుగా దుందుమారుం డన నెగడె. ఆయ్యసుర ముఖానలంబునఁ
గువలయాశ్వ కుమారు లందఱు భస్మం బైరి. అందు దృఢాశ్వుండును, గపి

†అంతఁ గాలాగ్ని (తం.వా.) 1. నాహవమందున్ (ద.)

లాశ్వుండును, భద్రాశ్వుండును ననువారలు ముగ్గురు చిక్కిరి. అందు దృఢాశ్వునకు హర్యశ్వుండును, హర్యశ్వునకు నికుంభుండును, నికుంభునకు బర్హిణాశ్వుండును, బర్హిణాశ్వునకు గృతాశ్వుండును, గృతాశ్వునకు సేనజిత్తును, సేనజిత్తునకు యువనాశ్వుండును జనియించిరి. ఆ యువనాశ్వుండు గొడుకులు లేక నూర్వురు భార్యలుం దానును నివ్వెఱపడియుండ, నా రాజునకు మునులు కృపసేసి, యింద్రునిఁ గూర్చి సంతతికొఱకై యైంద్రయాగంబు సేయించిరి. అందు. 164

సీ. భూమీశు భార్యకుఁ బుత్రలాభమునకై పోయు తలంపున భూమిసురులు
జలమును మంత్రించి జలకలశము దాఁచి నియమంబుతోఁ గూడి నిద్రవోవ
ధరణీశ్వరుఁడు [1]పేరు దప్పితో నా రాత్రి ధృతిలేక యజ్ఞమందిరముఁ జొచ్చి
యా నీరుఁ ద్రావిన నంత మేల్కని వార లెవ్వఁడు ద్రావె నీ రెందుఁ బోయె

ఆ. ననుచు రాజు ద్రావు టంతయు భావించి
యెఱిఁగి చోద్య మంది యాశ్వరాజ్ఞి
యెవ్వఁ డోపుఁ గడవ నీశ్వరునకు నమ
స్కార మనుచు నేది కార్య మనుచు. 165

వ. వారలు దుఃఖింపుచుండునంతఁ గొంత తడవునకు యువనాశ్వుని కడుపు వ్రక్కలించుకొని, చక్రవర్తి చిహ్నంబులు గల కుమారుండు జన్మించి, తల్లిలేని కతంబునఁ గడుపునకు లేక యేడ్చుచుండ, నింద్రుండు వచ్చి, శిశువునకు నాఁకలి దీఱుకొఱకు వాని నోటం దన వ్రేలిడినం, ద్రావెడి కతంబున వానిపేరు మాంధాతయని నిర్దేశించి చనియె. ఇ ట్విధంబున, 166

ఆ. కడుపు పగుల ముద్దు కొడుకు జన్మించిన
[2]తీఱఁ డయ్యెఁ దండ్రి దేవ విప్ర
కరుణ నట్లకాదె కడిది దైవము లావు
కలుగువాఁడు బ్రతుకుఁగాక చెడునె. 167

వ. ఇట్లు బ్రతికియున్న యువనాశ్వుండు, గొంతకాలంబునకుఁ దపంబుసేసి, సిద్ధిం బొందె. అంత.

1. నీరు (హ.) 2. ధీరుఁడయ్యె (హ.)

సీ. పడమట బొడమెడు బాలచంద్రునిమాడ్కి బూటపూటకు వృద్ధిబొందె బాలు
డల్లన పరిపూర్ణ యౌవనారూఢుఁ డై రావణాది రిపుల రాజవరుల
దండించి తనుఁ ద్రసదస్యుఁ డంచు సురేంద్రుఁ డంకింప భూరుఁ డై యఖిలదేవ
మయు నతీంద్రియు విష్ణు మాధవు ధర్మాత్మ నజుని యజ్ఞాధీశు నాత్మఁగూర్చి

తే. చేసెఁ గ్రతువులు భూరి దక్షిణల నిచ్చి
ద్రవ్య యజమాన విధి మంత్ర ధర్మ యజ్ఞ
కాల ఋత్వి క్ప్రదేశ ముఖ్యంబు లెల్ల
విష్ణురూపంబు లనుచు [1]భావించి యతఁడు. 169

క. [2]బలిమి నడంచుచు నరులం, జలివెలుఁగుఁ వేఁడివెలుఁగుఁ జనుచో నెల్లన్
జలరుహనయనుని కరుణను, జెలువుగ మాంధాత యేలె సిరి నిండారఁ. 170

వ. అంత నా రాజునకు శతబిందు కూఁతురగు బిందుమతియందుఁ బురుకుత్సుండును
నంబరీషుండును, ముచుకుందుండును ననువారు ముగ్గురు కొడుకులు, నేఁబండ్రు
కూఁతులుం జనియించి, పెరుగుచున్న యెడ. 171

సీ. యమునా జలములోన నధికుఁడు సౌభరి తపము నేయుచు జలస్థలమునందుఁ
బిల్లలుఁ దన ప్రాణవల్లభయునుఁ గూడి మెలఁగ నానందించు మీనరాజుఁ
గనుఁగొని సంసార కాంక్షి యై మాంధాత నొకకన్య నడుగ నృపోత్తముండు
తరుణి నిత్తును స్వయంవరమునఁ జేకొను మనవుడు ననుఁ జూచి యౌవనాంగి

ఆ. యేల ముసలిఁ గోరు నిట్టట్టు వడఁకెడి
వాఁడఁ జాల నరసినాఁడ నొకఁడ
బిగియు బిగియు లేని శిథిలుండఁ గరఁగింపఁ
బాలఁ దిగిచికొను నుపాయ మెట్లు. 172

వ. అదియునుం గాక. 173

ఆ. బాల పువ్వుఁబోఁడి ప్రాయంపు వానినిఁ
జెన్నువాని ధనముఁ జేర్చువాని
మరగెనేని కొంత మరగుఁగా కెదిరిఁ ద
న్నెటిఁగి ముసలి తపసి నేల మరగు. 174

వ. అని విచారించి సౌభరి తన తపోబలంబునం జేసి ముసలితనంబు విడిచి, యెల
ప్రాయంపుఁ గొమరుండై, యలంకరించుకొని, ముందట నిలువంబడిన, మాంధా

1. భావించె నతఁడు (హ.) 2. బలిమి నిలనేడు చెరగుల (క.బ.)

తయుఁ గన్నియల నగరు గాచికొని యున్న వారికి నెలవు నేసిన, వార
మ్మునీంద్రుని, నా రాజపుత్రిక లున్న యెడకుం గొనిపోయి చూపిన. 175

ఉ. కోమలులార ! వీఁడు నలకూబరుఁడో మరుడో జయంతుఁడో
యేమఱి వచ్చె వీనిఁ దడ వేల వరింతుము, నేమ నేమ యం
చా మునినాథుఁ జూచి చలితాత్మక లై సొరిదిఁ వరించి రా
భామిను లందఱుఁ గుసుమబాణుఁడు గీ యని ఘంట వ్రేయఁగఁ. 176

వ. ఇట్లు రాజకన్యకల నందఱం జేకొని, సౌభరి నిజ తపఃప్రభావంబున, ననేక లీలా
వినోదంబులు గల్పించి. 177

సీ. గృహరాజములయందుఁ గుసుమవల్లులయందుఁ [2]గోలాహలంబై నఁ గొలకులందుఁ
గలకంఠ శుక మధుకర నినాదములచే వర్ణనీయము లైన వనములందు
మణివేదికలయందు మహనీయ పర్యంక పీఠ లీలాశైల బిలములందు
శృంగారవతు లగు చెలువలు పలువురు తన పంపు సేయ సుస్థలములందు

తే. వస్త్రమాల్యానులేప సువర్ణ హార
భూరి సంపద నిష్టాన్నభోజి యగుచుఁ
బూఁటఁపూఁటకు నొక [3]వింత పొలుపు దాల్చి
రాజకన్యల నందఱ రతులఁ దేల్చె. 178

క. పెక్కండ్రు రాజముఖులకు, నొక్కఁడు మగఁడయ్యుఁ దనియకుండె మునీంద్రుం
డెక్కుడు ఘృతధారలచే, నక్కజ మై తృప్తిలేని యనలుని భంగిన్. 179

వ. ఇ విధంబున. 180

క. ఆరామంబున మునివరుఁ, డా రామలతోడ బహు [4]విహారములుఁ డై
[5]పోరాములఁ దన కిట్టటు, [6]పోరాములఁ జేసి కొన్ని ప్రొద్దులు పుచ్చెన్. 181

వ. అంత నొక్కనాఁడు మేదినీవల్లభోత్తముం డగు నా మాంధాత, మునీశ్వరుం
డెందు వోయె. కూఁతు లెక్కడ నలజడి పడుచున్నవారలో అని తలంచి,
వెదకవచ్చి, యొక్క మహానగంబున, మణిమయ సౌధంబులం, జక్రవర్తియుం
బోలెఁ గ్రీడించుచున్న తాపసరాజుం గని, సంతసించి, వెఱఁగుపడి, మన్ననలం
బొంది, మెల్లన కూఁతులం బొడగని, సత్కరించి యిట్లనియె. 182

క. నాతోడులార ! మీపతి, [7]మీతోడిద పనులయెడల మేలే యనుడున్
''నాతోడిదె నాతోడిదె, తాతా ! మే !'' లనుచు ననిరి తరుణులు వరుసన్. 183

1. కృతకాచలములందు (తం.వా.) 2. కలువలు విలసిల్లు 3. కొంత (హ.) 4. విహారమయుండై (హ.) 5. గారాముల (హ.) 6. పోరాములుచేసి (హ.తం.వా.) 7. మీతోడే (వా.)

వ. అంతఁ గొంతకాలంబునకు బహు భార్యాచర్యం డగు సౌభరి, యేకాంతంబునఁ
దన్నుఁదానె చింతించుకొని, మీన మిథున సంగదోషంబునం గాఁపురంబు
దనకు నగపడుట యెఱింగి, పశ్చాత్తాపంబున నిట్లనియె. 184

మ. ఉపవాసంబుల డయ్యటో విషయ సంయోగంబు వర్జించుటో
తపముం బూని చరించుటో హరి పద ధ్యానంబునన్ నిల్చుటో
యపలాపంబున నేల పొందితి హతం బయ్యెం దపం బెల్ల నీ
కపటస్త్రీ పరిరంభముల్ మునులకుం గైవల్య సంసిద్ధులే. 185

చ. మునియఁట తత్త్వవేదియఁట మోక్షముగాని సుఖంబు లెవ్వియుం
జనవఁట కాంత లేఁబదఁట సౌధచయం బఁట వాసదేశముం
దనయులు నైదువే లఁట నిదానము మీనకుటుంబి సౌఖ్యముం
[1]గను టఁట చెల్లరే నగవు గాక మహాత్ములు సూచి మెత్తురే. 186

ఆ. తపము నేయువాఁడు తత్త్వజ్ఞుఁ డగువాఁడుఁ
నెలమి మోక్ష మిచ్ఛయించువాఁడు
నేకతంబు విడిచి యేర్పడ నేరఁడు
కాఁపురంబు నేయు కటి తపసి. 187

వ. అని దుఃఖించి, తనుం దాన [2]నిందించికొని, తన వేడబంబు వివేచింపుచు, నిహ
పరసాధకుం డై, కాఁపురంబు విడిచి, సతులుం దానును వానప్రస్థ ధర్మంబున
నడవికిం జని, ఘోరతపంబు నేసి, శరీరము గుడియించి, యగ్ని సహితుం డై
పరబ్రహ్మంబు సొచ్చె. అంత. 188

క. మునిపతి వనమున కరిగిన, వనితలు తో నరిగి ప్రాణవల్లభు గతికిం
జనిరి వెనుదగిలి విడువక, ననలముతో శిఖలు నిలువ కరిగిన భంగిన్. 189

అధ్యాయము - ౭

వ. అంత మాంధాత పెదకొడు కగు [3]నంబరీషుని, వాని పితామహుండగుటంజేసి,
యువనాశ్వుండు దనకుం బుత్రుండు గావలయు నని కోరి పుచ్చికొనియె.
ఆ య్యంబరీషునకు యౌవనాశ్వుండు, నతనికి [4]హారితుండు జనియించిరి. అది
కారణంబున నంబరీష యౌవనాశ్వ హారితులు మాంధాతృ గోత్రంబునకుం బ్రవరు
లై రి. మాంధాత రెండవ కొడుకు పురుకుత్సుండు. అతని నురగలోకంబునకుం
గొనిపోయి భుజంగకుమారులు దమ చెల్లెలగు నర్మద యను కన్యకను వివా

1. గనునట (హ.) 2. చింతించికొని (హ.) 3. అంబరీషుండు (హ.) 4. హరివరుండు (హ.)

హంబు చేసిరి. పురుకుత్సుండును నక్కడ ననేక గంధర్వ నాయకుల వధించి, తన నాగలోకసంచరణంబు దలంచువారికి, నురగ భయంబు లేకుండ వరంబు వడసి తిరిగివచ్చె.ఆ పురుకుత్సునకుఁ ద్రసదస్యుండుఁ ద్రసదస్యునకనరణ్యుండు న య్యనరణ్యునకు హర్యశ్వుండు, హర్యశ్వునకు [1]నరుణుండు, నరుణునకుఁ ద్రిబంధనుండుఁ, ద్రిబంధనునకు [2]సత్యవ్రతుండును జనించిరి. ఆ సత్యవ్రతుండుఁ ద్రిశంకుం డనం బరఁగెఁ. 190

సీ. గురు శాపవశమునఁ గూలి చండాలుఁ డై యనఘాత్ముఁ గౌశికు నాశ్రయించి
యతనిలావున దివిజాలయంబున కేగ మన్నింప కమరులు మరల ద్రొబ్బఁ
దలక్రిందుగాఁ బడి దైన్యంబుతో రాఁగఁ గౌశికుం డప్పటి ఘనత మెఱసి
నిలిపె నాకసమున నేఁడు [3]నున్నాఁడు త్రిశంకుఁ డాతఁడు హరిశ్చంద్రుఁగనియె

తే. నా హరిశ్చంద్రుఁ గౌశికుఁ డర్థిఁ జేరి
యాగదక్షిణ మిషమున నఖిలధనముఁ
గొల్లగొని మీఁదఁ గులహీనుఁ గొలువఁ [4]బెట్ట
బొంక కలజడిఁ బొందె నా భూవరుండు. 191

వ. ఇట్లు విశ్వామిత్రుండు హరిశ్చంద్రు నెగులువఱచుట విని, వసిష్ఠుండు, విశ్వామిత్రుని గృధ్రము గమ్మని శపించె. విశ్వామిత్రుఁడును వసిష్ఠుని బకంబు గమ్మని శపించె. పక్షిరూపు లయ్యును నా యిరువురు యుద్ధంబు నేసిరి. బ్రహ్మ వారించి యెప్పటి నిజాకృతులుగా నొనరించె. అంత హరిశ్చంద్రుండు పుత్రులు లేక, నారదు నుపదేశంబున వరుణోపాసన నతిభక్తితోఁ జేయ, నా వరుణుండు ప్రత్యక్షం బై న, నతనికి మ్రొక్కి యిట్లనియె. 192

ఆ. వరుణదేవ ! నాకు వర వీరగుణములఁ
గొడుకు పుట్టెనేనిఁ గొడుకుఁ బట్టి
పశుఁవు జేసి నీవు పరిణమింపఁగ వేల్తుఁ
గొడుకు నీఁగదయ్య కొసరు లేక. 193

వ. అని పలికినం, గుమారుండు గలిగెడు నని, వరుణుండు వరమిచ్చి చనియె. అంత హరిశ్చంద్రునకు వరుణప్రసాదంబున, రోహితుం డను గుమారుఁడు జన్మించె. వరుణుండును హరిశ్చందగుమారు నుద్దేశించి. 194

1."ఉరుణః" అని మూలము (7.5) 2. సత్యవ్రతుండు, సత్యవ్రతునకుఁ ద్రిశంకుండు జన్మించె (హ.) 3. నున్నట్టి (హ.) 4. ఁబెట్టి (హ.)

సీ. పురిటిలోపల వచ్చి పుత్రువేలువ మన్నఁ బురుడు వెళ్ళినఁ గాని పొసఁగ దనియెఁ
బలు రాక ముసువచ్చి బాలు వేలువ మన్నఁ బండ్లులేకున్న నభావ్యఁ డనియెఁ
బండ్లు రాఁ జూచి డింభకుని వేలువ మన్నఁ బడిపండ్లు రామి నభావ్యఁ డనియెఁ
బడిపండ్లు వొడమినఁ గొడుకు వేలువ మన్నఁ బోరుల కొదవక పొసఁగ దనియెఁ

ఆ. దొడరి యిట్లు కొడుకుతోడి మోహంబునఁ
బ్రొద్దుఁ గడపుచుండె భూవరుండు
దండ్రి తలఁపుకొలఁది దనలోనఁ జింతించి
యింటనుండ కడవి కేఁగెఁ గొడుకు. 195

వ. ఇట్లు వనంబునకుం జని, శర శరాసనధరుం డై, రోహితుండు దిరుగుచుండి, వరుణగ్రస్తుం డై హరిశ్చంద్రుండు, మహోదరవ్యాధిచేఁ బీడితుండుగా నుండుట విని, పురంబునకుం దిరిగి రా గమకింప, నింద్రుండు ముసలితపసి యై వచ్చి, యిట్లనియె. 196

ఆ. పుణ్యభూము లరుగు పుణ్యతీర్థంబులఁ
గ్రుంకు పుణ్యజనులఁ గోరి చూడు
పుణ్యకథల వినుము భూపాలపుత్రక!
మేలు గలుగు [1]నింటిమేర వలదు. 197

వ. అని యిట్లు మగుడించినం, దిరిగి రోహితుం డొక్కయేఁడ వ్వనంబునం దిరిగి, క్రమ్మఱఁ జనుదేర, నింద్రుండు వచ్చి తొంటియట్ల నివారించె. ఇ ట్విధంబున.

సీ. ఐదేఱ్ఱు మరలించె నమరేంద్రుఁడా బాలు నాఱవయేఁట వాఁ డడవి నుండి
యింటికి వచ్చుచు నెలమి [2]నజీగర్తు మధ్యమపుత్రు సమ్మాన్యచరితు
ఘను శునశ్శేపునిఁ గొని యాగపశువుగ నా హరిశ్చంద్రున కాతఁ డిచ్చెఁ
బురుషమేధము సేసి భూపాలవర్యుఁడు [3]వరుణాది నిఖిలదేవతలఁ దనిపె

తే. హోత కౌశికుఁ డధ్వరుఁ డౌనర భృగుఁడు
బ్రహ్మ జమదగ్ని సామంబు పాడువాఁడు
ముని వసిష్ఠుఁ డా మఖమున ముదముఁ బొంది
కనకరథ మిచ్చె నింద్రుఁ డా మనుజపతికి. 199

వ. శునశ్శేపుని ప్రభావంబు వెనుక వివరించెద. అంత భార్యాసహితుం డై న, హరిశ్చంద్రువలనం బ్రీతుండై విశ్వామిత్రుం డతనికి ముఖ్యజ్ఞానంబు కృపసేసిన

1. నట్టిమేఱగలదు (హ.వా,); మేరవలదు (క.బ.) 2. నజగర్తు (హ.) 3. వరుణుఁ డాదిగ దేవతలను దనిపి (హ.)

మనం బన్నమయంబు గావున, మనంబున నన్నరూప యైన పృథివి నెఱింగె, పృథివిని జలంబువలన నణంచి, జలంబు తేజంబువలన నింకించి, తేజంబు వాయువు వలనం జేర్చి, వాయువు నాకాశంబునం గలిపి, యాకసంబుఁ దామసాహంకారంబు నందు లయంబుచేసి, [1]యహంకార త్రయంబు మహత్తత్త్వంబునందు డిందించి, పరతత్త్వంబునకు లోకంబును సృజించెద నను తలంపైన, మహత్తత్త్వంబు నందుల విషయాకారంబు నివర్తించి, విషయవివర్జితుండై, మహత్తత్త్వంబును బరతత్త్వంబుఁ గా నెఱుంగుచు, న య్యేఱుకవలన సంసారహేతువైన ప్రకృతిని భస్మంబు నేసి, య య్యేఱుకను నిర్వాణసుఖ పారవశ్యంబునం బరిహరించి, నకల బంధవిముక్తుండై, హరిశ్చంద్రుం డవాఙ్మానస గోచరం బైన నిజ రూపంబుతో వెలుఁగుచుండె.

అధ్యాయము — ౯

అతని కుమారునకు హరితుండు పుట్టె. హరితునకుఁ జంపనామధేయుండు జనియించె. అతండు దన పేరఁ జంపానగరంబు నిర్మించె. చంపునకు సుదేవుండు, సుదేవునికివిజయుండు, విజయునకు రురుకుండు, రురుకునకు వృకుండు, వృకునకు బాహుకుండు జనియించిరి. అందు బాహుకుండు, 200

సీ. దండించి పగవారు తనభూమిఁ జేకొన్న నంగనలునుఁ దాను నడవి కేగి
యడవిలో ముసలి యై యాతఁడు సచ్చిన నాతని భార్యఁదా ననుగమింపఁ
గదియుచో నాస్త్రీకి గర్భంబుగలుగుట యౌర్వ మునీశ్వరుఁ డాత్మ నెఱిఁగి
వారించె నంతన వనజాక్షి సవతులు సూలు నిండారినఁ జూశఁజాల

తే. కర్థి నన్నంబు గుడుచుచో నందుఁ గలిపి
విషము పెట్టిరి పెట్టిన విరిసిపడక
గరముతోఁగూడ సగరుండు ఘనుఁడు పుట్టె
వర యశస్సూర్తితోఁ జక్రవర్తియయ్యె. 201

శా. చండస్ఫూర్తి నతండు దండ్రి పగకై సంగ్రామరంగంబులఁ
జెండెఁ హైహయ బర్బరాదుల వధించెఁ దాళజంఘాదులఁ
ముండీభూతులుగా నిరంబరులుగా మూర్తుల్ సబీభత్సులై
యుండఁ జేసె నిజారులఁ సగర నామోర్వీవిభుం డల్పుఁడే. 202

క. ఖగరాజరుచులు గల [2]యల, పగరాజుల నడచిఁ యేలె బాహాశక్తిఁ
నగరాజధీరు భూరుఁ, సగరుఁ హత విమత[3]నగరుఁ జను వినుతింపఁ. 203

1. యహంకారంబు మూటిని (హ.) 2. యిలఁ (తం.వా.) 3. నిఖిలజనులు నుతింపన్ (హ.)

సీ. ఔర్వుండు నెప్పఁగ నమర వేదాత్మకు హరి నీకు నమృతు ననంతుఁ గూర్చి
వాజిమేధంబులు వసుధేశ్వరుఁడు నేనె నం దొక్క మఖమున హయము విడువ
నగభేది గొనిపోయి నాగలోకంబునఁ గపిలునిచేరువఁ గట్టి తొలఁగె
నంత గుఱ్ఱముఁ గాన కా రాజు తనపుత్ర నివహంబు దిశలకు [1]నెమకఁ బంపె

తే. వారు నిల యేడుదీవులు వరుస వెదకి
మఖతురంగంబు లేకున్న మగుడి రాక
ప్రాభవంబున దోర్దండబలము మెఱసి
[2]గ్రొచ్చి కోరాడి త్రవ్విరి కుతల మెల్ల. 204

వ. ఇట్లు [3]వసుమతీశు కొడుకులు నేలఁ ద్రవ్వి, పాతాళంబునం దూర్పుముట్టి యున్న
యుత్తరభాగంబునం గపిలముని పొంత నున్న తురంగంబుఁ గని. 205

చ. ఎతీఁగితి మద్దిరయ్య! తడ వేటికి [4]గుఱ్ఱపుదొంగ యీతఁడే
గుఱుతుగఁ బట్టి చంపుఁ డతిఘోర మునీంద్రుఁడు వోలె నేత్రముల్
[5]దెఱవక బాకినోరు మెదలింపక బైసుకపట్టె నంచు న
య్యఱువదివేవురు న్నిజకరాయుధముల్ జళిపించి డాయుచోఁ. 206

చ. కపిలుఁడు నేత్రముల్ దెఱవఁగా దమ మేనుల మంటవుట్టి తా
రపగతధైర్యు లై [6]పడి యహంకరణంబున మూఢచిత్తులై
నృపసుతు లందఱుఁ ధరణి నీఱయి రా క్షణమంద సాధులం
దపసులఁ గాసివెట్టెడి మదస్ఫురితాత్ములు నిల్వనేర్తురే. 207

సీ. కొందఱు కపిలుని కోపానలంబున ద్రుందిరి సగరకుమారు లనుచు
నందు రా ముని శాంతుఁ డానందమయమూర్తి తొడరి కోపించునే దువ్వ నేలఁ
గాక జన్మించునే గగనస్థలంబున నే సాంఖ్యమతమున నిద్ధమతులు
భవసముద్రము మృత్యుపదమును లంఘింతు రా బుద్ధిఁ జేయు పరాత్మభూతుఁ

తే. డఖిలబోధకుఁ డతనికి నరసిచూడ
[7]సఖు లమిత్రులు నెవ్వరు సగరసుతులు
దాము దమచేయు నేరమి దనువులందు
ననల కీలలు వుట్టి నీఱై రికాక. 208

1. వెదుక (హ.) 2. క్రొచ్చి కోఱాడి (హ.) 3. సుమతి కొడుకులు (హ.) 4. గుఱ్ఱపు దొంగబంటు నీ జఱభునిఁబట్టి చంపుఁ డతి సాధు ముసీంద్రుఁడువోలె (తం.వా.) 5. దెఱవకనున్న వాఁడితనిఁ దెంపుగఁ బైసిగవట్టి వంచుడంచు (హ.) 6. పడి రహంకృతంబున (బ.డ.) 7. సఖులు మిత్రులు (హ.)

వ. మఱియు, సగరుండు సుకేశినియందుఁ గన్న పుత్రుం డసమంజసుం డనువాఁడు సమంజసగుణంబులు లేక, పూర్వజన్మంబున యోగీశ్వరుం డై యుండి, సంగ దోషంబువలన యోగభ్రష్టుం డై, సగరునకు జన్మించి, జాతి స్మరజ్ఞానంబు గలిగి, లోకులకుఁ దమవారలకు నప్రియం బగు వర్తనంబునం దిరుగుచు, నొక్కనాఁడు. 209

చ. వరుస నయోధ్యలోనఁగల [1]వాడల నాడెడు పిన్నవాండ్ర నా
సరయువులోన వై చి జనసంఘముఁ దండ్రియు [2]బిట్టు దిట్ట వాఁ
డురుమతిఁ గొన్ని ప్రౌద్దులకు యోగబలంబునఁ జేసి బాలురం
దిరిగి పురంబులోపలికిఁ దెచ్చిన నివ్వెఱ గంది రందఱున్. 210

వ. అ య్యసమంజసుని కొడుకు, అంశుమంతుం డనువాఁడు, వినీతుం డై, తనయొద్ద బనులు నేయుచుండు నంత సగరుం డమ్మనుమని, నంశుమంతు నశ్వంబు వెదకి తెమ్మని పంచిన నతండు దమతండ్రుల చొప్పునం జని, వారలు ద్రవ్విన మహా ఖాతంబు సొచ్చి, యందు భస్మరాసుల పొంత నున్న హయంబునుం గని, హయ సమీపంబునం దున్న [3]కపిలాఖ్యుం డై న విష్ణునికి దండప్రణామంబు నేసి, యి ట్లని [4]స్తుతియించె. 211

సీ. మతిచిక్కఁబట్టి సమాధిగౌరవమున [4]వాసిగాఁ దనకు నవ్వల వెలుంగు
[5]నిను నొక్కనాఁ డై న నెఱుఁగునే యా బ్రహ్మ యజుని మనంబున నవయవముల
[6]బుద్ధి జన్మించిన భూరి జంతువులందు హీనులయిన మాకు నెఱుఁగ వళమె
తమలోన నీ వుండఁ దా మెఱుంగరు నిన్ను గుణములు చూతురు గుణములై నఁ

తే. [7]గాన రొకచోటఁ జీఁకటిఁ గందు రాత్మ
లందుఁ దెలియరు [8]వెలుపల నమరు పొందు
[9]లరయుదురు దేహధారు లత్యంధు లగుచుఁ
గడిఁది నీ మాయ నెన్నఁడుఁ గడవలేక. 212

వ. అని నుతిసేయును, హయంబు విడువు మని చెప్పక, తన తండ్రులు నీ ఱగుటం దడవక, మ్రొక్కి నిలుచున్న యంశుమంతునికిఁ గరుణావిపులుం డగుచుఁ గపిలుం డి ట్లనియె. 213

1. వారల (హ.తం.వా.) 2. దిట్టుచుండ (హ.వా.) 3. కపిలాఖ్యుం డై న (హ.) 4. వ్రాలియుఁ దనకు నవ్వల వెలుంగు (ట.తం.వా.) 5. నినుఁగాననొకనాడు; నిన్నెఱుంగునె బ్రహ్మ (చ.తం.వా.) 6. బుట్టి (హ.) 7. గాననొకచోట (హ.) 8. వేలుపు లరయ (హ.) 9. లరయుదుర (హ.)

క. గుఱ్ఱము గొనిపో [1]బుద్ధుల, కుఱ్ఱఁడ! మీ తాతయొద్దకుఁ నీ తండ్రుల్
వెఱ్ఱులు నీపై రదె యీ, మిఱ్ఱున గంగాజలంబు మెలఁగ శుభ మగుఁ. 214

వ. అని పలికిన, నమస్కరించి, తురంగంబుం గొనివచ్చి యీ సగరున కిచ్చిన సగరుం డా పశువువలన జన్నంబు కడమ నిండించి, యంశుమంతునకు రాజ్యం బిచ్చి, ముక్తబంధనుం డై, యౌర్వుండు నెప్పిన మార్గంబున నుత్తమగతికిం జనియె. అంత, 215

అధ్యాయము — ౯

క. జనకులు మ్రగ్గిన చోటికి, ననిమిషనదిఁ దెత్తు ననుచు నటవీస్థలికిఁ
జని తపము నేయఁజాలక, మనమున వగ లొలయ నంశుమంతుఁడు దీఱెఁ. 216

క. ఆతనికొడుకు దిలీపుఁడు, [2]భూతలముకు గంగఁ దెచ్చి పొందించుట కై
ప్రీతిం దపంబు నేయుచు, భాతిగఁ దేలేక కాల[3]పరవశుఁ డయ్యెఁ. 217

క. అతనిసుతుండు భగీరథుఁ, డతితప మొనరించి కనియె నమృతాపాంగఁ
సుతరంగఁ ముఖవనరుహ, రతభృంగఁ శివజటాగ్ర రంగఁ గంగఁ. 218

వ. కని, నమస్కరించిన గంగ కృపచేసి, వరంబు వేఁడు మనిన, నా రాచపట్టి యిట్లనియె. 219

క. మావారి భస్మరాసుల, నీ వారిం గలిపికొనుము నెటి మావారల్
నీ వారిఁ గలయ నాకము, మా వారికిఁ గలుగు నిది బ్రమాణము తల్లీ! 220

ఇంద్రవజ్రము. చెల్లఁ మది న్నిన్ను భజింతు గంగఁ
[4]పుల్లాంతరంగఁ బహుపుణ్యసంగఁ
గల్లోలలక్ష్మీ జితకాశమల్లిఁ
దల్లిఁ సుధీ కల్పలతామతల్లిఁ. 221

వ. అని వినుతులు నేయుచున్న రాజకుమారునకు లోకపావని యిట్లనియె. 222

మ. వినువీథిం బఱతెంచి నేలఁ బడ నా వేగంబును న్నిల్ప నో
పినవాఁ డెవ్వఁడు మేదినీతలము నే భేదించి పాతాళముఁ
జనుదుఁ వచ్చితినేని నా జలములఁ సుస్నాతు లై మానవుల్
ననుఁ బొందించు నఘవ్రజం బెచట నే నాశంబుఁ బొందించెదఁ. 223

వ. అది కారణంబుగా విచారించెద. అని పలుకుచున్న లోకమాతకు రాజన్యవర్యుం డగు భగీరథుం డిట్లనియె. 224

1. ముద్దుల (ట.) 2. భూతలమున (తం.వా.) 3. పరివృతుఁ డయ్యెన్ (క.చ.బ.) 4.పుల్లత్త రంగఁ (తం.)

మ. *పరతత్త్వజ్ఞులు శాంతచిత్తులు తపఃపారీణు లార్యుల్ [1]ఘనుల్
పురుషశ్రేష్ఠులు వచ్చి తల్లి! భవదంభోగాహముల్ నేయఁగా
నరసంఘాతము నిన్నుఁ బొందునె జగన్నాథుండు నానాఘసం
హరుఁ డా విష్ణుఁడు వారి చిత్తములఁ దా నై యుంట మందాకినీ! 225

మ. తనలో నిన్నిజగంబులుం గలుగుటం దా నిన్నిటం [2]గల్గుటల్
జననీ! తంతువులందుఁ జీర గల యా చందంబునల్ విశ్వభా
వనుఁ డై యొప్పు శివుండు గాక మఱి నీ వారి న్నివారింప నే
ర్చినవా రెవ్వరు నిల్ ధరించుకొఱకై శ్రీకంఠునిల్ గొల్చెదల్. 226

వ. అని యెటింగించి వీడ్కొని, చని, భగీరథుండు మహేశ్వరు నుద్దేశించి, గ్రద్దనఁ
దపంబు నేసిన. 227

ఆ. భక్తవత్సలుండు ఫాలాక్షుఁ డా భగీ
రథుని మెచ్చి నిజశిరంబునందు
శౌరిపాదభూత సలిల యై దివినుండి
ధరకు వచ్చు గంగఁ దాల్చె నపుడు. 228

—: పరమేశ్వర జటాజూటనిర్గత గంగానది ప్రవాహ మహిమానువర్ణనము :—

వ. ఇట్ల మ్మహానది, పురారాతి జటాజూట రంధ్రంబువలన దిగంబడి, నిరర్గళ
ప్రవాహం బై, యిలకు జల్లించి, నెఱసి, నిండి, పెల్లు వెల్లిగొని, పెచ్చురేఁగి,
విచ్చలవిడిఁ గ్రేపువెంబడి నుఱక క్రేళ్ళుఱుకు మఱకప్రాయంపుఁ గామధేనువు
చందంబున ముందటికి నిగుడుచు, ముద్దుఁ జందురుతోడి నెయ్యంబునఁ గ్రయ్య
నడరి చొప్పుదప్పక సాఁగి చనుదెంచు సుధార్ణవంబుకై వడిఁ బెంపుగలిగి, మహే
శ్వరు వదనగహ్వరంబువలన నోంకారంబుపిఱుంద వెలువడు శబ్దబ్రహ్మంబు
భంగి నదభ్ర విభ్రమంబున న మ్మహీపాలతిలకంబు తెరువు వెంటనంటి వచ్చుచు,
వెలియేనుఁగు తొండంబుల ననుకరించి పఱచు వఱదమొగంబులును, వఱద
మొగంబుల పిఱుంద నందంద క్రందుకొని, పొడచూపి, తొలంగు బాలశారదా
కుచకుంభంబుల పగిది కగ్గలం బై న బుగ్గలును, బుగ్గలసంగడంబునం బారిజాత
కుసుమస్తబకంబుల చెలువంబునుం దెగడు వెలినురువులును, వెలినురువుల చెంగట
నర్ధోన్మీలిత కర్పూరతరు కిసలయంబుల చక్కందనంబుం గేలిగొను సుళ్ళును,
సుళ్ళకెలంకుల ధవళజలధర రేఖాకారంబుల బాగు మెచ్చని నిడుదయేఱులును,
నేఱులం గలసి వాయువళంబున నొండొంటిం దాఁకి బిట్టు మిట్టించి, మీఁది

* ఈ పద్యము "బ" ప్రతిలో లేదు. 1. మునుల్ (క.డ.) 2. జెందుటల్ (హ.)

కెగయు దురితభంగబు లైన భంగంబులును, భంగంబుల కొనల భిన్నభిన్నంబు లై కుప్పించి, యుప్పరం బెగసి, ముత్తియంపు సరుల వడుపున, మల్లికా దామంబుల తెఱంగునఁ, గర్పూరఖండ కదంబంబుల చెలువంబున, నిందు శకలం బుల తేజంబునఁ, దారకానికరంబుల పొలుపున, మెఱయుచు, ముక్తికన్యా వశీకరంబు లైన శీకరంబులును గలిగి, మధ్యమలోక శ్రీకరంబై, శ్రీకరంబు తెఱంగున విష్ణుపదంబు ముట్టి, విష్ణుపదంబు భాతి నుల్లసిత హంసరుచిరం బై, రుచిరపక్షంబుకీర్తి నతిశోభిత కువలయం బై, కువలయంబువెన్నున బహుజీవనం బై, జీవనంబులాగున సుమనో వికాస ప్రధానం బై, [1]ప్రధానపర్వంబుపొలుపున [2]నేకచక్ర బక భీమ మహాభంగ సుభద్రార్జున[3] చరితాభిరామం బై, రామ చిత్తంబు మెలుపునం దనవారిలోఁ జొచ్చిన దోషావరుల కభయప్రదాన చణం బై, ప్రదానచణ వర్తనంబుభాతి సముపాసిత మృత్యుంజయం బై, మృత్యుం జయు రూపంబు పోలిక విభూతి సుకుమారం బై, కుమారచరిత్రంబు తేవను గ్రౌంచప్రముఖ విజయం బై, విజయురథంబుభాతి [3]హరిహయామంథరం బై, [4]మంథరవిచారంబు గ్రద్దన మహారామగిరి వనప్రవేశకామం బై, కామకేతనంబు పెల్లున నుద్దీపిత మకరం బై, మకరకేతను బాణంబుకై వడి నిలీన పరవాహినీ కలిత శంబరంబై, శంబరారాతి చిగురుఁగొంతంబుసూటి నధ్వగవేదనా శమనం బై, శమనదండంబుజాడ నిమ్మొన్నత సమవృత్తం బై, వృత్తశాస్త్రంబు విధంబున వడిఁగలిగి, సదా గురు లఘు వాక్యచ్ఛటా పరిగణితం బై, గణిత శాస్త్రంబుకొలందిని ఘన ఘనమూల వర్గమూల సంకలిత భిన్న [5]మిశ్ర ప్రకీర్ణ ఖాత భీష్మం బై, భీష్మపర్వంబు పెంపున ననేక భగవద్గీతం బై, గీతాశాస్త్రంబు నిలుకడను మహాసుషిర తను ఘన నానాశబ్దం బై, శబ్దశాస్త్రంబుమర్యాద నచ్చు వడి హల్లు గలిగి, మహాభాష్య రూపావతారవృత్తి వృద్ధి గుణ [6]సమర్థం బై, యర్థశాస్త్రంబు మహిమను బహుప్రయోజన ప్రమాణ దృష్టాంతరం బై, దృష్టాంత రంబు తెఱంగున సర్వసామాన్య గుణవిశేషం బై, శేషవ్యాపారంబు కరణి సుస్థిరోద్ధరణ తత్పరం బై, పరబ్రహ్మంబుగరిమ నతిక్రాంతానేక నిగమం బై, నిగమంబునడవడి బ్రహ్మవర్ణ పద క్రమ సంగ్రహంబై, గ్రహశాస్త్రంబు పరిపాటి కర్కట మీన మిథున మకరరాశి సుందరం బై, సుందరీముఖంబు పోఁడిమి నిర్మల చంద్రకాంతం బై, కాంతాధరంబురుచిని [7]శోణచ్ఛాయా విలాసం బై, విలాసవతి కొప్పుచొప్పునఁ [8]గృష్ణాలకాధికం బై, యధికమతి [9]శాస్త్రసంవాదంబు

1. పర్వతంబు (హ.) 2. ననేక (హ.తం.) 3. హరిదయామందిరంబై (హ.) 4. మందర (హ.) 5. మిత్ర (హ.) 6. సమృద్ధంబై (హ.) 7. శోణిత (హ.) 8. కృష్ణనాగాధిక (తం.వా.) 9. కుశల సంవాదంబు (తం.)

సొంపున నపార సరస్వతీ విజయవిభ్రమం బై, విభ్రమవతి చనుదోయిపగిది నిరంతర పయోవ్యాప్తాఖిలలోక జీవనప్రద తుంగభద్రాతిరేఖా సలలితం బై, లలితవతి నగవు మించున నపహసిత చంద్రభాగధేయం బై, భాగధేయవంతుని వివాహంబులీల మహామేఖలాకన్యకా విస్తారం బై, తార కెంగేలి యొడికంబున [1]నాక్రాంతసూర్యతనయం బై, సూర్యతనయు శరవర్షంబు పోలిక భీమరథ్యా టోప వారణం బై, వారణంబు బిరుసునం బుష్కరోన్నత సంరంభం బై, రంభ [2]నెమ్మోమునడాలున [3]సురసాతిశయ దశం బై, దశరథతనయు బొమముడి చాడ్పున సింధుగర్వ ప్రభంజనం బై, ప్రభంజనతనయు గదపెట్టు మాడ్కిని సమీపగత దుశ్శాసన దుర్మద నివారకం బై, వారకన్యక ముంజేతి గతిని ముహుర్ముహు రుచ్చలిత కంకణాలంకృతం బై, కృతయుగంబునోజ నపంకం బై, పంకజాసను ముఖంబు నొఅపునఁ బ్రభూత ముఖ్యవర్ణం బై, వర్ణగణితంబు తెఱుకువను బహుదీర్ఘ బిందువిసర్గం బై, సర్గబంధ కావ్యంబు విన్ననువున గంభీర భావ మధురం బై, మధురాపురంబు సొబగున మహానంద నందనం బై, నందన వనంబుపొందున విహరమాణ కౌశికం బై, కౌశికహయంబురీతి [4]నుదర్ధ్రువం బై, ధ్రువు తలంపుక్రియను [5]పరికీలిత విశ్వంభరం బై, విశ్వంభరుని శంఖంబు రూపున దక్షిణావర్తోత్తరం బై, యుత్తరా వివాహంబు చందంబునఁ బ్రముదిత [6]నరం బై, నరసింహ నఖరంబులభాతి నాశ్రిత ప్రహ్లాద గురువిభవ ప్రదానంబై, దానకాండంబు సిరిం గామధేను గల్పలతా ద్యభినవం బై, నవసూతికా కుచంబు పేర్మని నిరంతర పయోవర్ధనం బై, ధనదు నిలయంబు తూనిక సంగత మకర మహాపద్మ కచ్ఛపం బై, కచ్ఛపకర్పరంబు బలిమిని పతిత శైలసముద్ధరణంబై, ధరణీధరంబుసాటి నుత్తుంగ తటముఖ్యం బై, ముఖ్యవరాహంబుగరిమ నున్నత క్షమం బై, క్షమాసురహస్తంబు గరగరికను సత్పవిత్ర మనోరామం బై, రామ చంద్రు బాణంబు కడింది నభ్యాగత ఖర దూషణ [7]మదాపహరణ ముఖరం బై, ముఖర రామకుఠారంబురీతిని భూభృ [8]న్మూలభేదన ప్రబలంబై, బలరామ హలంబుభాతిని బ్రతికూల సన్నికర్షణ [9]ప్రబుద్ధం బై, బుద్ధదేవుని మేని యొఅపున నభియాతి[10]రక్షోదార మనోహరం బై, హరతాండవంబుమేర నుల్లసి తానిమిషం బై, యనిమిషావతారంబు కీర్తిని శ్రుతిమంగళప్రదం బై, ప్రదాత యాఁగి సూటి నర్థపరంపరా వామనం బై, వామన చరణరేఖను బలివంశ

1. నతిక్రాంత (హ.) 2. కెమ్మోవి (తం.చ.) 3. సురతనాతిశయ (హ.) 4. సుదర్శ ధ్రువంబైన (క.వా.); సుదర్శన ధ్రువంబై (తం.) 5. పరిశీలిత (తం.వా.క.ట.జ.) 6. నలవ రంబై (హ.) 7. మదాపహార ముఖాభిరామంబై, రామ కుఠారంబు (పాఠాంతరము) 8. మూలచ్ఛేదన (తం.వా.) 9. ప్రవృద్ధంబై (హ.) 10. వక్షోదార (హ.)

వ్యపనయం బై, నయశాస్త్రంబు మార్గంబున సామ భేద మాయోపాయ చతురం బై, చతురాననాండంబు భావంబున నపరిమిత భువన జంతుజాల సేవ్యమానం బై, మానిని యన లోఁతు సూపక, గరిత యన [1]సడి చప్పుడు సేయక, ముగుద యన బయలుపడక, ప్రమద యనఁ గ్రయ్యం బాఱుచుఁ, బతివ్రత యన నిట్టట్టు సనక, తల్లి యన నెవ్వి యైన లోఁగొనుచు, దైవం బన భక్తమనోరథంబు లిచ్చుచు, నంతకంతకు విస్తరించి గుతిగడచి, యవాఙ్మానస గోచరం బై ప్రవహించి. 229

మ. జగతీనాథు రథంబు పజ్జ బహుదేశంబుల్ వడిం దాటి త
త్సగరక్ష్మాపకుమార భస్మములమీఁదఁ ముంచి పాఱఁ మరు
న్నగరావాసము వారు పొందిరి నవీన శ్రీలతో గంగనీ
రుగతిఁ గాక మహోదురంత సుజనద్రోహానలం బాఱునే. 230

మ. హరు [2]మెప్పించి మహాతపో నియతుఁ డై యాకాశగంగానదిఁ
ధరకుం దెచ్చి నితాంత కీర్తిలతికా స్తంభంబుగా నవ్య సు
స్థిరలీలం బితృకృత్య మంతయు నొనర్చెన్ వారితానేక దు
స్తర వంశవ్యథఁ డా భగీరథుఁడు నిత్యశ్రీకరుం డల్పుఁడే! 231

క. హరిఁ దమ మనమున లోనిడి, హరి పాదాంభోజజనిత మైన నదిఁ సు
స్థిరు లై గ్రుంకి మునీంద్రులు, హరిఁ గలసిరి త్రిగుణరహితు లై యవ్వేళఁ. 232

వ. అంత నా భగీరథునకు శ్రుతుండును, శ్రుతునకు నాభావరుండును, నాభావరునకు సింధుద్వీపుండును, సింధుద్వీపునకు నయుతాయువును, అయుతాయువునకు ఋతుపర్ణుండును జనియించె. అతండు. 233

ఆ. నయవిశాలబుద్ధి నలచక్రవర్తితో
సంగడీనితనము చాలఁ జేసి
యక్షహృదయ మతని కవ్యస్తముగ నిచ్చి
యశ్వవిద్య నేర్చె నతనివలన. 234

వ. ఆ ఋతుపర్ణునకు సర్వకాముండును, సర్వకామునకు మదయంతీవల్లభుం డైన సుదాసుండును బుట్టె. ఆ రాజశేఖరుని మిత్రసహుండును, గల్మాషపాదుండు నని చెప్పుదురు. ఆ భూవరుండు వసిష్ఠుని శాపంబున రాక్షసుండై, తనకర్మంబున ననపత్యుం డయ్యె, అనిన విని పరీక్షిన్నరేంద్రుం, డేమికారణంబున సుదాసునకు గురుశాపంబు ప్రాప్తం బయ్యె, ననిన విని శుకుం డిట్లనియె. 235

1. నలి (హ) 2. మెచ్చించి (ద.) 3. అవ్యస్తముగ (హ.వా.)

సీ. ఆ సుదాసుఁడు వేఁటకై వనంబున కేగి గర్వించి యొక్కరక్కసునిఁ జంపి
వాని తోఁబుట్టినవానిఁ బోవిడిచిన వాఁడునుఁ దన[1]తోడివాని [2]మృతికి
నతిదుఃఖితుండు నై యా రాజగృహమున సూదభావంబున సొంపునొంది
యుండ వసిష్ఠున కుర్వీశుఁ డొక్కనాఁ డన్నంబు నేయంగ నతనిఁ బనుప
తే. వాఁడు మానవమాంసంబు వండి తెచ్చి
మునికి వడ్డింపఁ గోపించి ముని నరేంద్రుఁ
బిల్చి మానవమాంసంబుఁ బెట్టితనుచు
నలుకతో రాక్షసుఁడవు గమ్మని శపించె. 236

వ. ఇట్లు శపియించి పదంపడి, రాక్షసుండు వండితెచ్చుటయు, సుదాసుని యెఱుఁగమియుఁ దనమనంబున నెఱింగి, వసిష్ఠుండు పండ్రెండేండ్లు రక్కసుండ వై యుండు మని[3]నియమించె. అయ్యవసరంబున. 237

మ. గురువు మాఱు శపింతు నంచు జలముల్ గోపంబుతో దోయిటన్
నరనాథుండు ధరింపఁ దత్సతి పతిన్ వారింప మిన్నున్ దిశల్
ధరయున్ జీవమయంబకా నిఖిలముం దాఁ జూచి చల్లెన్ ధరా
పరుఁ డాత్మీయపదంబులం గరపుటీ వాఃపూరమున్ [4]బొక్కుచున్. 238

వ. ఇట్లు మిత్రసహుండు గావునఁ గళత్రానుకూలుం డై శపియింప నొల్లక, సుదాసుండు రాక్షసభావంబు నొంది, కల్మాషవర్ణంబు లయిన పాదంబులతోఁ నడవులం దిరుగుచు. 239

క. ఆఁకట [5]మలమల మాడుచు, వీఁక నతం డడవి నున్న విప్రమిథునమున్
దాఁకి తటాలున విప్రునిఁ, గూఁకటి చేఁబట్టి క్రింగఁ గొనిపోవుతటిన్. 240

వ. అంత నా బ్రాహ్మణుని భార్య మోఁదికొనుచు బెగ్గడిల్లి, డగ్గుత్తికతోఁ బతికి నడ్డంబువచ్చి, యేడ్చుచు రాచరక్కసున కిట్లనియె. 241

క. మానుషదేహము గలుగుట, భూనాయక! దుర్లభంబు పుట్టినమీఁదన్
దానము పరోపకారము, భూనుతకీర్తి యును వలదె పురుషున కెందున్. 242

మ. రవివంశ్రాగణి వై సమస్తధరణీ రాజ్యానుసంధాయి వై
భువనస్తుత్యుఁడ వై పరార్థరతి వై పుణ్యానుకూలుండ వై
వివరం బేమియు లేక నా పెనిమిటిన్ విప్రున్ దపశ్శీలు స
త్ప్రవరున్ బ్రహ్మవిదున్ [6]జగన్నుతగుణున్ భక్షింపఁగాఁ బాడియే. 243

1. తోటి (హ.) 2. చావు, వోనీక కపటియై భూపాల గృహమున నడబాలతనమున నర్థిఁగొలిచి (తం.వా.) 3. శపియించె (హ.) 4. ముక్కుచున్ (హ.) 5. మటమలు (హ.) 6. జగద్భరణునిన్ (హ.)

శా. తండ్రీ! మీకు దినేశవంశజులకున్ దైవం బగున్ బ్రాహ్మణుం
డం డ్రా మాటలు లేవె భూమిసుర గోహత్యాభిలాషంబు గై
కొండ్రే మీయటువంటి సాధువులు రక్షోభావ మి ట్లేల మీ
తండ్రిన్ దాతలఁ బూర్వులన్ దలఁపవే ధర్మంబునం బోఁగదే. 244

శా. అన్నా! చెల్లెల నయ్యెదన్ విడువు నీ కన్నుంబు వెట్టింతు నా
హృన్నాథున్ ద్విజు [1]గంగికుట్టి నకటా! హింసింప నేలయ్య! నీ
వెన్నుం డింతులతోడఁ బుట్టవె నిజం బిట్లైన [2]మున్ముట్ట నా
పన్నన్ నన్ను శరంబు ద్రుంచి మఱి మత్ప్రాణేశు భక్షింపవే. 245

క. అని కరుణ పుట్ట నాడుచు, వనితామణి పలవరింప వసుధాదేవుం
దినియె నతఁడు పులి పశువుం, దినుక్రియ శాపంబుకతన ధీ రహితుం డై. 246

వ. అంత నా బ్రాహ్మణి కోపించి, కామార్తనై న నాదు పెనిమిటిని భక్షించితివి
గావున, నీవు నెలఁతలం బొందఁ జేరినవేళ మరణంబును బొందు మని, కల్మాష
పాదుని శపించి, పతిశల్యంబులతో నగ్నిప్రవేశంబు నేసి సుగతికిం జనియె.
అంతఁ బండ్రెండేండ్లు సనిన నారాజు మునిశాపవిముక్తుం డై, 247

ఆ. రతులకొఱకు భార్య రావింప నదియును
బెదరి విప్రసతి శపించు టెఱిఁగి
మగని నడ్డపెట్టి మైథునకర్మంబు
మాన్పె సతులగోష్ఠి మానె నతఁడు. 248

క. అది కారణముగఁ బుత్రా, భ్యుదయము లేదా సుదాస భూపాలునకున్
దదనుమతి న వ్యసిష్ఠుఁడు, మదయంతికిఁ గడుపునేనె మదనక్రీడన్. 249

వ. ఇట్లు సుదాసునిభార్య యగు మదయంతి వసిష్ఠువలన గర్భిణి యై యేడేండ్లు
గర్భంబు ధరియించి, నీళ్ళాడ సంకటపడుచున్న, వసిష్ఠుండు వాఁడి యగు
నశ్మమున నా గర్భంబుఁ జీరిన, నశ్మకుం డను కుమారుండుపుట్టె. అతనికి
[3]మూలకుండు పుట్టె. అతండు, 250

క. వీరుఁ డగు పరశురాముఁడు, ఘోర కుఠారమున నృపులఁ గూలుచు[4]వేళన్
నారీజనములు దాఁచిన, నారీకవచుం డనంగ [5]నరనుతి కెక్కెన్. 251

1. ధర్మవర్తి నకటా (క. చ. జ. డ. ద.) 2. మున్నుట్ట (హ.) 3. నారీకవచుండు (హ.)
4. వెళ్ళన్ (హ.) 5. నలి (తం.వా.)

వ. ఆ నారీకవచుండు నిర్మూలం బయిన రవివంశంబునకు మూలం బగుటం జేసి, మూలకుం డయ్యె. [1]మూలకునకు విశ్వసహుండు పుట్టె. విశ్వసహునకు ఖట్వాం గుండు పుట్టి చక్రవర్తి యయ్యె. అతండు. 252

సీ. అమరులు వేఁడిన నసురనాథులఁ జంపి త్రిదశులతోఁ దన [2]బ్రదుకుకాల
మెంతని యడిగిన నిదె నిండుచున్నది తడవులే దేమైన నడుగు మనిన
వరములు గోరక వరవిమానం బెక్కి తనపురి కేతెంచి తత్త్వబుద్ధిఁ
బరమేశ్వరునియందు భావంబు గీలించి కులదైవత ద్విజకులము కంటె

తే. నంగనా ప్రాజ్య రాజ్య పుత్రాదు లెల్లఁ
గావు ప్రియములు ధర్మంబు గడచి నాదు
మతి ప్రవర్తింప దెన్నఁడు మది నెఱుంగ
నన్య మా యీశ్వరునిఁ దక్కి ననుచు మఱియు. 253

మ. ఇలమీఁదం బ్రతుకేల వేల్పుల వరం బేలా ధనం బేల చం
చల గంధర్వపురీ విడంబనము లై శ్వర్యంబు లేలా జగం
బులఁ బుట్టించు తలంపునం బ్రకృతితోఁ బొత్తే తుదిం బాసి ని
ర్మల మై వాఙ్మనసాగమితం బగు పరబ్రహ్మంబు నేఁ జెందెదఁ. 254

వ. అని నిశ్చయించి. 255

మ. కలనెఁ [3]సంగము లెల్లఁ బాసి నియతిఁ ఖట్వాంగుఁ డశ్రాంత మై
[4]కల దయ్యెఁ మఱి మీఁద లేదనెడి దై కల్యాణ మై [5]యాత్మలోఁ
దలఁపం బల్కఁగరాని దై పరమ మై తత్త్వజ్ఞు లూహించి హృ
జ్జలజాతంబుల వాసుదేవుఁ డని సంస్థాపించు నా బ్రహ్మమునఁ. 256

అధ్యాయము — ౧౦

వ. అట్టి ఖట్వాంగునకు దీర్ఘ బాహుండు, దీర్ఘ బాహునకు రఘువు, రఘునకుఁ బృథు శ్రవుండుఁ, బృథుశ్రవునకు నజుండు, నజునకు దశరథుండును బుట్టిరి. ఆ దశరథు నకు సుప్రార్థితుండై పరబ్రహ్మమయుం డైన హరి నాల్గువిధంబు లై, శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్ననామంబుల నిజాంశ సంభూతుం డై జన్మించె. తచ్చరి తంబు వాల్మీకిప్రముఖు లైన మునులచేత వర్ణితం బైనది. ఐనం జెప్పెద. సావధానమనస్కుఁడ వై యాకర్ణింపుము. 257

1. మూలకునకు దశరథుండను కుమారుండు పుట్టె. అతనికి నై బలుండు పుట్టె. అతనికి విశ్వస హుండు (చ.) 2. దెగెడు (హ.) 3. సంఘము (హ.) 4. కలిగిండై మరి పైనలేదనెడి దై (హ.) 5. సన్నుతిం (హ.)

—: శ్రీ రా మ చ రి త్ర ము :—

మ. అమరేంద్రాశకుఁ బూర్ణచంద్రుఁ డుదితుం డై నట్లు నారాయణాం
శమునం బుట్టె మదాంధ రావణ శిరస్సంఘాత సంఛేదన
క్రమణోద్దాముఁడు రాముఁ డా గరితకుఁ గౌసల్యకుం సన్నుతా
సమ నై ర్మల్య కతుల్య కంచిత జను స్సంసార సాఫల్యకుఁ. 258

మ. సవరఁ జేర్థము దండ్రి వంపఁ జని విశ్వామిత్రుఁడుం దోడ రా
నవలీలం దునుమాడె రాముఁ డదయుం డై బాలుఁ డై కుంతల
చ్ఛవి సంప జ్జిత హాటకఁ గపట భాషా విస్ఫుర న్నాటకఁ
జవభి న్నార్యమ ఘోటకఁ గర విరాజ ల్లేటకఁ దాటకఁ. 259

క. గారామునఁ గౌశికముఖ, మా రాముఁడు గాచి దైత్య నధికు సుబాహుఁ
ఘోరాజిఁ ద్రుంచి తోలెను, మారీచు న్నీచుఁ గపట మంజుల రోచుఁ. 260

మ. ఒక మున్నూఱు గదల్చి తెచ్చిన లలాటోగ్రాక్షి చాపంబు బా
లకరీంద్రంబు సులీల మై చెఱకుఁ గోలఁ ద్రుంచుచందంబునఁ
సకలోర్వీశులు చూడఁగా విఱిచె దోశ్శక్తిఁ విదేహజమా
పక గేహంబున సీతకై గుణమణి ప్రస్ఫీతకై లీలతోఁ. 261

క. భూతలనాథుఁడు రాముఁడు, ప్రీతుం డై పెండ్లియాడె పృథుగుణమణి సం
ఘాతఁ భోగ్యేపేతఁ, సీతఁ ముఖకాంతి విజిత సితఖద్యోతఁ. 262

క. రాముఁడు నిజబాహుబల, స్థేమంబున భంగపఱిచె దీర్ఘ కుఠారో
ద్దాముఁ విదళీకృత నృప, భాముఁ రణరంగభీము భార్గవరాముఁ. 263

క. దశరథుఁడు మున్ను కైకకు, వఱుఁ డై తా నిచ్చినట్టి వరముకతన వా
గ్దశ చెడక యడవి కనిచెను, [1]దశముఖ ముఖకమల తుహినధాముఁ రాముఁ.

క. జనకుఁడు పనిచిన మేలని, జనకజయును లక్ష్మణుండు సంసేవింపఁ
జనపతి రాముఁడు విడిచెను, జనపాలారాధ్య ద్విషదసాధ్య నయోధ్యఁ. 265

క. భరతుఁ నిజపదసేవా, నిరతుఁ రాజ్యమున నునిచి నృపమణి యెక్కెఁ
సురుచిర రుచి పరిఢావిత, గురు గోత్రాచలముఁ జిత్రకూటాచలముఁ. 266

ఉ. పుణ్యుఁడు రామచంద్రుఁ డట వోయి ముదంబునఁ గాంచె దండకా
రణ్యముఁ దాపసో త్తమ శరణ్యము నుద్ధత బర్హి బర్హ్వా లా
వణ్యము గౌతమీ విమల వాఃకణ పర్యటన ప్రభూత సా
ద్గుణ్యము నుల్లస త్తరు నికుంజ వరేణ్యము నగ్రగణ్యముఁ. 267

1. దశముఖ (హ.)

సీ. ఆ వనంబున రాము డనుజ సమేతు డై సతితోడ నొక పర్ణశాల నుండ
రావణు చెల్లెలు రతిఁగోరి వచ్చిన మొగి లక్ష్మణుఁడు దాని ముక్కుఁగోయ
నది విని ఖరదూషణాదులు పదునాల్గు [1]వేవురు రా రామవిభుఁడు కలన
బాణానలంబున భస్మంబు గావింప జనకనందన మేని చక్కఁదనము

తే. విని దశగ్రీవు డంగజవివశుఁ డగుచు
నర్థిఁ బంచిన బసిఁడిజ్జి యై నటించు
నీచు మారీచు రాముఁడు నెఱి వధించె
నంతలో సీతఁ గొనిపోయె నసురవిభుఁడు. 268

ఉ. ఆ యసురేశ్వరుండు వడి నంబరవీథి నిలాతనూజ న
న్యాయము నేసి నిష్కరుణుఁ డై కొనిపోవఁగ నడ్డమైన ఘో
రాయతహేతిఁ ద్రుంచె నసహాయత రామనరేంద్ర కార్య ద
త్తాయువుఁ బక్షివేగ పరిహాసిత వాయువు న జ్జటాయువున్. 269

వ. అంత నా రామచంద్రుండు లక్ష్మణసహితుం డై, సీత వెదక నరుదెంచి, నిజ కార్య [2]నిహితుం డైన జటాయువునకుం బరలోకక్రియలు గావించి, ఋశ్య మూకంబునకుం జని. 270

క. నిగ్రహము నీకు వల దిఁక, నగ్రజు వాలిన్ వధింతు నని నియమముతో
నగ్రేసరుగా నేలెను, సుగ్రీవున్ చరణభూత చూర్ణగ్రావున్. 271

క. లీలన్ రామవిభుం డొక, కోలన్ గూలంగ నేసె గురు నయశాలిన్
శీలిన్ సేవితశూలిన్, మాలిన్ వాలిం దశాస్యమానోన్మూలిన్. 272

క. ఇలమీఁద సీత వెదకఁగ, నలఘుఁడు రాఘవుఁడు వనిచె హనుమంతు నతి
చ్ఛలవంతున్ మతిమంతున్, బలవంతున్ శౌర్యవంతుఁ బ్రాభవవంతున్. 273

క. [3]అలవాటు కలిమి మారుతి, లలితామిత లాఘవమున లంఘించెను శై
వలినీగణ సంబంధిన్, జలపూరిత ధరణిగగన సంధిన్, గంధిన్. 274

వ. ఇట్లు సముద్రంబు దాఁటి, సీతం గని, హనుమంతుండు దిరిగి చనుదెంచుచు, నక్షకుమారాదుల వధియించి. 275

క. సముదగ్రత ననిలసుతుం, డమరాహిత దత్త వాల హస్తాగ్నుల భ
స్మము సేసె నిరాతంకన్, సమదాసుర సుభట విగత శంకన్, లంకన్. 276

1. వేలువచ్చిన రామ (తం.వా.) 2. సహితుండై న (హ.)
3. అలవాయిగొనక (హ.) అలువాయి గలిగి (వ్రా.ప్ర.)

వ. ఇట్లు లంకాదహనంబు సేసి వచ్చి, వాయుజుండు సీతాకథనంబు సెప్పిన విని, రామచంద్రుండు రావణుని సాధింప వనచరనాథ యూథంబులుం, దానును జనిచని.

శా. ఆ రాజేంద్రుఁడు గాంచె భూరి విధ రత్నాగారమున్ మీన కుం
భీర గ్రాహ కఠోరమున్ విపుల [1]గంభీరంబు నభ్రభ్రమ
ద్ఘోరానోన్య విభిన్న భంగ భవ నిర్ఘోష చ్ఛటాంభఃకణ
ప్రారుద్ధాంబర పారమున్ లవణ పాథోవారమున్ జేరువన. 278

వ. కని, తనకుఁ ద్రోవ యిమ్మని వేఁడిన, నదియు మార్గంబు సూపక మిన్నుందిన, నా రాచపట్టి రెట్టించిన కోపంబున. 279

క. మెల్లని నగవున నయనము, లల్లార్చి శరంబు విల్లు నందినమాత్రం
గుల్లలు నాఁచులుఁ జిప్పలుఁ, బెల్లలు నై జలధి పెద్ద బీడై యుండెన్. 280

వ. ఇట్లు విపన్నుం డగు సముద్రుండు నదులతో మూర్తిమంతుం డై చనుదెంచి, రామచంద్రుని చరణంబులు శరణంబు చొచ్చి, యిట్లని స్తుతియించె. 281

శా. ఓ కాకుత్స్థ కులేశ! యో గుణనిధీ! యో దీనమందార! నే
నీ కోపంబున కెంతవాఁడ [2]జడధిన్ నీ వేమి [3]భూరాజవే
లోకాధీశుఁడ వాదినాయకుఁడ వీ లోకంబు లెల్లప్పుడున్
నీకుక్షిన్ బ్రభవించుచుండు నడఁగు న్నిక్కంబు సర్వాత్మకా! 282

క. ధాతల రజమున దేవ, వ్రాతము సత్త్వమున భూతరాశి దమమునన్
[4]జ్ఞాతులుగా నొనరించు గు, ణాతీతుఁడ వీవు గుణగణాలంకారా! 283

క. కట్టుము సేతువు లంకన్, జుట్టుము నీ బాణశిఖల సురవైరి తలల్
గొట్టుము నేలం బడఁ జే, పట్టుము నీ యబల నధిక [5]భాగ్యప్రబలన్. 284

ఆ. హరికి మామ నగుదు నటమీఁద శ్రీదేవి
తండ్రి నూర కేల తాగడింపఁ
గట్టఁగట్టి దాఁటు కమలా ప్తకులనాథ!
నీ యశోలతలకు నెలవుగాఁగ. 285

వ. అని విన్నవించిన, రామచంద్రుండు సముద్రునిం బూర్వప్రకారంబున నుండు పొమ్మని వీడు కొల్పె. అంత,

1. గుంభీరంబు (హ.) 2. జడుఁడన్ (హ.) 3. భూపుండవే (హ.) 4. జ్ఞాతులుగా (హ.)
5. ప్రభలన్ (హ.)

క. ఘనశై లంబులుఁ దరువులు, ఘనజవమునఁ బెఱికి తెచ్చి కపికులనాథుల్
ఘన వనరాశిం గట్టిరి, ఘనవాహప్రముఖ దివిజగణము నుతింపన్. 287

వ. ఇట్లు సముద్రంబు దాఁటి, రామచంద్రుండు రావణుతమ్ముం డైన విభీషణుండు శరణంబు వేఁడిన, నభయం బిచ్చి, కూడుకొని లంకకుం జని, విడిసి, [1]వేడె వెట్టించి, లగ్గలు పట్టించిన. 288

సీ. ప్రాకారములు ద్రవ్వి పరిఘలు [2]పూడిచి కోటకొమ్మలు నేఁ గూలఁ ద్రోచి
వప్రంబు లగలించి వాకిళ్ళు పెకలించి తలుపులు విఱిచి యంత్రములు చెఱిచి
ఘన విటంకంబులు ఖండించి గోపురంబులు విప్పి వలభుల పొందు చెఱిచి
మకరతోరణములు మహిఁ గూల్చి కేతనంబులు సించి సోపానములు గదల్చి

ఆ. గృహము లెల్ల ద్రవ్చి గృహరాజముల గ్రొచ్చి
భర్మ కుంభచయము పాఱవై చి
కరులు కొలను సొచ్చి కలఁచినకై వడి
కపులు లంకఁ జొచ్చి కలఁచి రపుడు. 289

వ. అంత న య్యసురేంద్రుండు పంచినఁ గుంభ నికుంభ ధూమ్రాక్ష విరూపాక్ష సురాంతక నరాంతక దుర్ముఖ ప్రహస్త మహాకాయ ప్రముఖు లగు దనుజవీరులు శర శరాసన తోమర గదా ఖడ్గ శూల భిండీవాల పరశు పట్టిస ప్రాస ముసలాది సాధనంబులు ధరియించి, మాతంగ తురంగ స్యందన సందోహంబుతో బవరంబు నేయ, సుగ్రీవ పవనతనయ పనస గజ గవయ గంధమాదన నీలాంగద కుముద జాంబవదాదు లా రక్కసుల నెక్కటికయ్యంబులందుఁ దరుల గిరుల కరాఘాతంబుల నుక్కడంచి, త్రుంచిరి. అంత, 290

క. ఆయెడ లక్ష్మణుఁ డుజ్జ్వల, సాయకములఁ ద్రుంచె శైలసమకాయు సురా
జేయు ననర్గళ మాయో, పాయు నయగుణవిధేయు న య్యతికాయున్. 291

ఆ. రామచంద్రవిభుఁడు రణమున ఖండించె
మేటికడిమి నీలమేఘ కర్ణు
బాహుశక్తిపూర్ణుఁ బటుసింహనాద సం
కుచిత దిగిభకర్ణుఁ గుంభకర్ణు. 292

క. అలవున లక్ష్మణుఁ డాజి, స్థలిఁ గూల్చెన్ [2]మేఘనాదుఁ జటులాహ్లాదున్
బలభేదిజయ వినోదున్, బల జనిత సుపర్వ సుభట భావ విషాదున్. 293

1. వెడవెట్టించి (హ.) 2. నిండించి (హ.) 3. మేఘనాథు (హ.తం.)

వ. అంత, 294

క. తనవా రందఱు మ్రొగ్గిన, ననిమిషపతి వైరి పుష్పకారూఢుం డై
యనికి నడచి రామునితో, ఘన రౌద్రముతోడ నంపకయ్యము నేనెఱ. 295

వ. అ య్యవసరంబున. 296

క. సురపతి పంపున మాతలి, గురుతర మగు దివ్యరథము గొనివచ్చిన నా
ధరణీవల్లభుఁ డెక్కెను, ఖరకరుఁ డుదయాద్రి నెక్కు కై వడితోఁపఱ. 297

వ. ఇట్లు దివ్యరథారూఢుం డై, రామచంద్రుండు రావణున కిట్లనియె. 298

మ. చపలత్వంబున డాఁగి హేమమృగమున సంప్రీతిఁ బుత్తెంచుటో
కపట బ్రాహ్మణమూర్తి వై యబల నా కాంతారమధ్యంబునం
దపలాపించుటయో మదీయ శిత దివ్యామోఘ బాణాగ్ని సం
తపనం బేగతి నోర్చువాఁడవు దురంతం బెంతయున రావణా! 299

క. నీ చేసిన పాపములకు, నీచాత్మక! యముఁడు వలదు నేఁ డిట నా నా
రాచములఁ [1]ద్రుంచి వై చెద, ఖేచర భూచరులుఁ గూడి క్రీడన జూడన. 300

వ. అని పలికి. 301

మ. బలువింటన గుణటంకృతంబు నిగుడన బ్రహ్మాండ భీమంబుగాఁ
బ్రళయోగ్రానల సన్నిభం బగు మహాబాణంబు సంధించి రా
జలలాముం డగు రాముఁ డేనె ఖర భాషాశ్రావణున దేవతా
బల విద్రావణు వైరిదారజన గర్భస్రావణున రావణున. 302

క. దశరథ సూనుం డేసిన, విశిఖము హృదయంబు దూఱ [2]వివశుం డగుచున
దశకంధరుండు గూలెను, దశవదనంబులను రక్తధారలు దొరఁగన. 303

వ. అంత నా రావణుండు దెగుట విని. 304

సీ. కొప్పులు బిగి వీడి కుసుమమాలికలతో నంసభాగంబుల నావరింప
నేస ముత్యంబులు చెదరఁ గర్ణిక లూడఁ గంఠహారంబులు గ్రందుకొనఁగ
వదనపంకజములు వాడి వాతెఱ లెండఁ గన్నీళ్ళ వఱద లంగములు దడుప
సన్నపు నడుములు జివ్వాడఁ బాలిండ్ల బరువులు నడుములఁ బ్రబ్బికొనఁగ

ఆ. నెత్తి మోఁదికొనుచు నెఱిఁ బయ్యెదలు జాఱ
నట్టు నిట్టు తప్పు టడుగు లిడుచు
నసుర సతులు వచ్చి రట భూత బేతాళ
సదనమునకు ఘోరకదనమునకు. 305

1. నాజ్ఞచేసెద (క.చ.బ.) 2. వివశదనుండై (తం.)

వ. ఇట్లు వచ్చి, తమతమ నాథులం గని, శోకించిరి. అందు మండోదరి రావణుం
జూచి, యి ట్లనియె. 306

ఉ, హా దనుజేంద్ర! హా సురగణాంతక! హా హృదయేశ! నిర్జరేం
ద్రాదుల గెల్చి నీవు కుసుమాస్త్రిని కోలల కోర్వలేక సో
న్మాదమునన్ రఘుప్రవరు మానిని నేటికిఁ దెచ్చి [1]తప్పు దేఁ
గాదని చెప్పినఁ వినక కాలవశంబునుఁ బొంది తక్కటా! 307

ఆ. ఎండ గాయ వెఱచు నినుఁడు వెన్నెలఁ గాయ
వెఱచు విధుఁడు గాలి వీవ వెఱచు
లంకమీఁద నిట్టి లంకాపురికి మాకు
నధిప ! విధవభావ మడరె నేఁడు. 308

క. దురితముఁ దలఁపరు గానరు, జరుగుదు రెట కైన నిమిష సౌఖ్యంబులకై
పరవనితాసక్తులకునుఁ, బరధనరక్తులకు నిహముఁ బరముం గలదే. 309

వ. అని విలపింప నంత విభీషుండు రామచంద్రుని పంపు వడసి, రావణునకు
దహనాది క్రియలు గావించె. అంత రాఘవేంద్రుండు నశోకవనంబున కేగి,
శింశుపాతరు సమీపంబునందు. 310

శా. దైతేయ ప్రమదా పరీత నతిభీతన్ గ్రంథి బంధాలక
వ్రాతన్ నిశ్వసనానిలాహ్రుకణ జీవం జీవ దారామ భూ
జాతన్ శుష్క కపోలకీలిత కరాబ్జాతఁ బ్రభూతఁ గృశీ
భూతఁ బ్రాణసమేత సీతఁ గనియెఁ భూమీశుఁ డా ముందటఁ. 311

వ. కని రామచంద్రుండును దాపంబు నొంది, భార్యవలన దోషంబు లేకుండుట
వహ్నివలనం ప్రకటంబు నేసి, దేవతల పంపున దేవిం జేకొని. 312

ఉ. శోషిత దానవుండు నృపసోముఁడు రాముఁడు రాక్షసేంద్రతా
శేష విభూతిఁ గల్ప సమజీవివి గమ్మని నిల్పె నర్థి సం
తోషణుఁ బాపశోషణు నదూషణు శశ్వ దరోషణుఁ మితా
భాషణు నార్యతోషణుఁ గృపాగుణ భూషణు న విభీషణుఁ. 313

వ. ఇట్లు విభీషణ సంస్థాపనుం డై రామచంద్రుండు సీతాలక్ష్మణ సమేతుం డై
సుగ్రీవ హనుమదాదులం గూడికొని, పుష్పకారూఢుం డై, వేల్పులు గురియు
పువ్వుల సోనలం దడియుచుఁ,దొల్లి వచ్చిన తెరువు జాడలు సీతకు నెఱింగించుచు,
మరలి నందిగ్రామంబునకు వచ్చె. అ య్యవసరంబున. 314

1. తప్పుఁ (హ.)

ఆ. రామచంద్రవిభుని రాక వీనుల విని
భరతుఁ డుత్సహించి పాదుకలను
మోచికొనుచు [1]వచ్చి ముదముతోఁ బురజను
[2]లెల్లఁ గొలువ నన్న కెదురు వచ్చె. 315

వ. వచ్చి, పాదుకలు ముందట నిడికొని, యెడనెడ సాష్టాంగ దండప్రణామంబులు నేయుచు, మెల్ల మెల్లన డాసి, రామచంద్రుని పాదంబులు నొసలం గదియించి, తచ్చరణ రేణువులు దుడిచి, శిరంబునం జల్లికొని, తనివిలేక మఱియు, నప్పద కమలంబు [3]లక్కున మోపికొనుచు, సంతసంపుఁ గన్నీటం గడిగి, నేమంబు లరయుచుండె. అంత సీతాలక్ష్మణ సహితుం డై, విభుండును, దనకెదురు వచ్చిన బ్రాహ్మణ జనంబులకు నమస్కరించి, తక్కిన వారలచేత మన్ననలు వొంది, వారల మన్నించె. ఆ య్యవసరంబున.

చ. నృపవర! పెక్కు నాళ్ళగ్గొలె [4]నిన్ గనకుండిన యట్టి నేఁడు మా
తపములు పండె నిందఱము ధన్యుల మైతి మటంచుఁ బుట్టముల్
చపలతఁ ద్రిప్పి పువ్వుల వసంతము లాడుచుఁ బాడుచుఁ గత
త్రపులయి యాడుచుం బ్రజలు దద్దయుఁ బండుగ నేసి రెల్లెడన్. 317

సీ. కవగూడి యిరుదెసఁ గపిరాజు రాక్షస రాజు నొక్కెడఁ జామరములు వీవ
హనుమంతుఁ డతి ధవళాతపత్రము వట్టఁ [5]బాదుకల్ భరతుండు భక్తిఁ దేర
శత్రుఘ్నుఁ డమ్ములు చాపంబుఁ గొనిరాఁగ సౌమిత్రి భృత్యుఁ డై చనవుసూప
జలపాత్ర చేపట్టి జనకజఁ గూడిరాఁ గాంచనఖడ్గ మంగదుఁడు మోవఁ

ఆ. బసిఁడి [6]వేడె మర్థి భల్లూకపతి మోచి
కొలువఁ బుష్పకంబు వెలయ నెక్కి
గ్రహము లెల్లఁ [7]గొలువఁ గడునొప్పు సంపూర్ణ
చంద్రుపగిది రామచంద్రుఁ డొప్పె. 318

వ. ఇట్లు పుష్పకారూఢుండై, కపిబలంబులు చేరి కొలువ, రామచంద్రుం డయో ధ్యకుం జనియె. అంతకుమున్న య ప్పురంబునందు, 319

1. తూర్యములమ్రోయఁ బురజనుల్ (చ. ద.) 2. గొల్చుచుండ నన్న కెదురువచ్చె (హ.) 3. అక్కుఁ జెక్కున నొత్తికొనుచు (తం.) 4. నిన్నుఁ గనుంగొనఁ గల్గెనేఁడు (తం.) 5. బావాలు (తం.) 6. గద్దెపెద్ద (హ.) జోడుబట్టి (చ.త.జ.) 7. వెలయ (హ.)

సీ. వీథులు [1]నున్నఁ గావించి తోయంబులుసల్లి రంభా స్తంభచయము నిలిపి
పట్టుచీరెలు సుట్టి బహుతోరణంబులు గలువడంబులు మేలుకట్లు గట్టి
వేదిక లలికించి వివిధ రత్నంబుల ముగ్గులు పలుచందములుగఁ బెట్టి
కలయ గోడల రామకథ లెల్ల వ్రాయించి ప్రాసాదములు దేవభవనములును

తే. గోపురంబుల బంగారు కుండ లెత్తి
యెల్లవాకిండ్లఁ గానుక లేర్పరించి
జనులు కైసేసి తూర్య ఘోషములతోడ
నెదురు నడతెంచి రా రాఘవేంద్రు కడకు. 320

క. సమదగజ దానధారల, దుమదుమలై యున్న పెద్దత్రోవలతోడన్
రమణీయ మయ్యె నప్పురి, రమణుఁడు వచ్చినఁ గరంగు రమణీయ పోలెన్.

ఆ. రామభూవరేంద్రు రాకఁ దూర్యములతో
రథ గజాశ్వ సుభట రాజితోడ
నమరెఁ బురము, చంద్రుఁ డరుదేర ఘూర్ణిల్లు
జంతు భంగ మిళిత జలధి భంగి. 322

వ. ఇట్లొప్పుచున్న య ప్పురంబు ప్రవేశించి, రాజమార్గంబుల రామచంద్రుం
డరుగుచున్న సమయంబున. 323

మ. ఇతఁడే రామనరేంద్రుఁ డీ యబల కా యింద్రారి ఖండించె న
ల్లతఁడే లక్ష్మణుఁ డాతఁడే కపివరుం డా పొంతవాఁడే మరు
త్సుతుఁ డాచెంగట నా విభీషణుఁ డటంచుం జేతులం జూపుచున్
సతులెల్లం బరికించి చూచిరి పురీ సౌధాగ్ర భాగంబులన్. 324

వ. ఇట్లు సమస్త జనులు సూచుచుండ రామచంద్రుండు రాజమార్గంబునం జనిచని.

సీ. పటికంపు గోడలు పవడంపు వాకిండ్లు నీలంపు టరుఁగులు నెఱయఁ గలిగి
కమనీయ వైడూర్యక స్తంభ చయముల [2]మకరతోరణముల మహిత మగుచుఁ
బడగల మాణిక్యబద్ధ చేలంబులఁ జిగురు తోరణములఁ జెలువుమీఱి
పుష్పదామకముల [3]భూరి వాసనలను బహుతర ధూపదీపముల మెఱసి

తే. మాఱువేల్పుల భంగిని మలయుచున్న
సతులు పురుషులు నెప్పుడు సందడింప
గుఱుతు లిడరాని ధనముల కుప్పలున్న
రాజసదనంబునకు వచ్చె రామవిభుఁడు. 326

1. సక్క (హ.వా.) 2. మరకత భూముల (వ్రా.ప్ర.) 3. భూరివాసనముల (తం.)

వ. ఇట్లు వచ్చి, 327

ఉ. తల్లుల కెల్ల మ్రొక్కి తమ తల్లికి వందన మాచరించి య
ల్లల్ల బుధాళికిఁ వినతుఁ డై, చెలికాండ్రను దమ్ములం బ్రసం
ఫుల్లతఁ గౌగిలించికొని భూవరుఁ డోలిఁ గృపారసంబు రం
జిల్లఁగఁ జాల మన్ననలు సేసె నమాత్యులఁ బూర్వభృత్యులఁ. 328

వ. తత్సమయంబునఁ దల్లులు. 329

చ. కొడుకులుఁ బెద్దకోడలును గొబ్బున మ్రొక్కిన నెత్తి చేతులఁ
బుడుకుచు మోమునం దలలు భోరన ముద్దులు గొంచు నవ్వుచుఁ
దొడలకు వారి రాఁదిగిచి తోఁగఁగఁ జేసిరి నేత్రధారలఁ
వెడలిన ప్రాణముల్ దగఁ బ్రవిష్టము లయ్యె నటంచు నుబ్బుచుఁ. 330

వ. అంత వసిష్ఠుండు, శ్రీరామచంద్రుని జటాబంధంబు విడిపించి, కులవృద్ధులుం, దానును సమంత్రకంబుగ దేవేంద్రుని మంగళస్నానంబు నేయించు బృహస్పతి చందంబున, సముద్ర నదీజలంబుల నభిషేకంబు నేయించె. రఘువరుండును, సీతాసమేతుం డై, జలంబు లాడి, మంచి పుట్టంబులు గట్టికొని, కమ్మని పువ్వులు దుఱిమి, సుగంధంబు లలందికొని, తొడవులు దొడిగికొని, తనకు భరతుండు సమర్పించిన రాజసింహాసనంబునం గూర్చుండి, యతని మన్నించి, కౌసల్యకుఁ బ్రియంబు నేయుచు, జగత్పూజ్యంబుగ రాజ్యంబు నేయుచుండె. ఆప్పుడు. 331

సీ. కలఁగు చెల్లను మానెఁ గంధు లేడింటికిఁ జలనంబు మానె భూచక్రమునకు
జాగరూకత మానె జలజలోచనునకు దీనభావము మానె దిక్పతులకు
మాసియుండుట మానె మార్తాండ విధులకుఁ గావిరి మానె [1]ది క్తటములకును
నుడిగిపోవుట మానె నుర్వీరుహంబుల కణఁగుట మానెఁ ద్రేతాగ్నులకును

ఆ. గడిఁది వ్రేఁగు మానెఁ గరి గిరి కిటి నాగ
కమఠములకుఁ బ్రజల కలఁక మానె
రామచంద్రవిభుఁడు రాజేంద్రరత్నంబు
ధరణిభరణరేఖఁ దాల్చి నపుడు. 332

వ. మఱియును. 333

సీ. పొలఁతుల వాలుఁజూపుల యంద చాంచల్య మబలల నడుములయంద లేమి
కాంతాలకములంద కౌటిల్యసంచార మతివల నడుపులయంద జడిమ
ముగుదల పరిరంభములయంద పీడన మంగనాకుచములయంద పోరు
పడఁతుల రతులంద బంధ సద్భావంబు సతులఁ బాయుటయంద సంజ్వరంబు

1. దిగ్గగనములకు (హ.)

తే. ప్రియులు ప్రియురాండ్ర మనముల బెరసి తార్పు
లంద చౌర్యంబు వల్లభు లాత్మసతుల
నాఁగి క్రొమ్మళ్ళు వట్టుటం దక్రమంబు
రామచంద్రుండు పాలించు రాజ్యమందు. 334

క. తండ్రిక్రియ రామచంద్రుఁడు, దండ్రుల మఱపించి ప్రజలఁ దా రక్షింపన్
దండ్రుల నందఱు మఱచిరి, తండ్రిగదా రామచంద్ర ధరణిపుఁ డనుచున్.335

వ. మఱియు నా రామచంద్రుండు రాజర్షి చరితుండును, నిజధర్మ నిరతుండును, నేకపత్నీ వ్రతుండును, సర్వలోక సమ్మతుండును నగుచు, ధర్మవిరోధంబు గాకుండఁ గోరిక లనుభవింపుచుఁ, ద్రేతాయుగం బైనఁ, గృతయుగధర్మంబు గావించుచు, బాలమరణంబు మొదలగు నరిష్టంబులు ప్రజలకుఁ గలుగకుండ రాజ్యంబు నేయుచుండె. అయ్యెడ, 336

ఆ. సిగ్గువడుట గల్గి సింగారమును గల్గి
భక్తి గల్గి చాల భయము గల్గి
నయముఁ బ్రియముఁ గల్గి నరనాథు చిత్తంబు
సీత దనకు వశము చేసికొనియె. 337

అధ్యాయము—౧౧

వ. అనిన విని పరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 338

ఆ. భ్రాతృజనులయందు బంధువులందును
ప్రజలయందు రాజభావ మొంది
[1]యెట్లు మెలఁగె రాముఁ డీశ్వరుం డగు తన్నుఁ
గూర్చి క్రతువు లెట్లు గోరి చేసె. 339

వ. అనిన శుకుం డిట్లనియె. 340

సీ. భగవంతుఁ డగు రామభద్రుండు ప్రీతితో దేవోత్తముని సర్వదేవమయునిఁ
దనుఁదాన కూర్చి యధ్వరములు నేనెను హోతకుఁ దూరుపు నుత్తరంబు
సామగాయకునికి శమన దిగ్భాగంబు బ్రహ్మకుఁ గ్రమమునఁ బడమ రెల్ల
నధ్వర్యునకు శేష మాచార్యునకు నిచ్చి సొమ్ములు పంచి భూసురుల కొసఁగి

1. యెట్లు మెలఁగె రాఘవేశ్వరుం డీశ్వరుఁ గూర్చి క్రతువులేల (తం.) రాఘవేశ్వరుం డెవ్వని గూర్చి క్రతువు లెట్లు (వా.)

తే. [1]తనకు రెండు పుట్టంబులుఁ దనకు నైన
మెలఁత మంగళసూత్రంబు మినుకుఁ దక్క
వినతుఁ డై యుండె నా రాము వితరణంబు
పాండవోత్తమ! యేమని పలుకవచ్చు. 341

వ. అంత నా రామచంద్రుని దానశీలత్వంబునకు మెచ్చి విప్రవరులు తమతమ భూములు మరల నిచ్చి యిట్లనిరి. 342

ఆ. ధరణి వలదు మాకుఁ దపసుల కేల నీ
వఖిల లోకగురుడ వైన హరివి
మా మనంబులందు మలయు చీఁకటిఁ బాపు
భవదుదార రుచులఁ బార్థివేంద్ర! 343

వ. అని పలికి, బ్రహ్మణ్యదేవుం డైన రామచంద్రుని వినయోక్తులఁ బూజించి, మునులు సనిరి. ఇట్లు పెద్దకాలంబు రాజ్యంబు నేసి, రాఘవేంద్రుం డొక్క దినంబున. 344

సీ. వసుధ పైఁ బుట్టెడు వార్త లాకర్ణించు కొఱకు నై రాముండు గూఢవృత్తి
నడురేయిఁ దిరుగుచో నాగరజనులలో నొక్కఁడు దనసతి యొప్పకున్న
నొరు నింటఁ గాఁపురం బున్న చంచలురాలిఁ బాయంగలేక చేపట్టె [2]నేమి
తా వెట్టియగు రామధరణీశ్వరుండనే బేల! పొమ్మను మాట బిట్టు వలుక

ఆ. నాలకించి మఱియు నా మాట చారుల
వలన జగములోనఁ గలుగఁ దెలిసి
సీత నిద్రవోవఁ జెప్పక వాల్మీకి
పర్ణశాలఁ బెట్టఁ బనిచె రాత్రి. 345

వ. అంత సీతయు గర్భిణీ గావునఁ గుశలవు లనియెడి కొడుకులం గనియె. వారికి వాల్మీకి జాతకర్మంబు లొనరించె. లక్ష్మణునకు నంగదుండును, చంద్రకేతుం డును, భరతునకుఁ దక్షుండును, బుష్కలుండును, శత్రుఘ్నునకు సుబాహుండును, శ్రుతసేనుండును సంభవించిరి. అయ్యెడ, 346

క. బంధురబలుఁ డగు భరతుఁడు, గంధర్వచయంబుఁ ద్రుంచి కనకాదుల స
ద్బంధుఁ డగు నన్న కిచ్చెను, బంధువులును మాతృజనులుఁ బ్రజలున్ మెచ్చన్.

1. తనదు (హ.) 2. నేని తా వెట్టినగు (హ.)

ఆ. మధువనంబులోన మధునందనుం డగు
లవణుఁ జంపి భుజబలంబు మెఱసి
మధుపురంబు నేసె మధుభాషి శత్రుఘ్నుఁ
డన్న రామచంద్రుఁ డౌ ననంగ. 348

వ. అంతఁ గొంతకాలంబునకు రామచంద్రుని కొమారు లైన కుశలవు లిద్దఱును వాల్మీకివలన వేదాది విద్యలయందు నేర్పరు లై, పెక్కుసభలను [1]సతానంబుగా రాము కథాశ్లోకంబులు పాడుచు, నొక్కనాఁడు రాఘవేంద్రుని యజ్ఞశాలకుం జని.

మత్తకోకిల. వట్టి మాఁకులు పల్లవింప నవారి యై మధుధార దా
నుట్టఁ బాడిన వారి పాటకు నుర్వరాధిపుఁడుఁ బ్రజల్
బిట్టు సంతస మంది రయ్యెడఁ బ్రీతిఁ గన్నుల బాష్పముల్
దొట్ట నౌదల లూచి వారలతోడి మక్కువ పుట్టఁగాన్. 350

వ. అంత నా రామచంద్రుఁడు కుమారుల కిట్లనియె. 351

ఆ. చిన్ని యన్నలార! శీతాంశుముఖులార!
నళినదళ విశాల నయనులార!
మధుర భాషులార! మహిమీఁద నెవ్వరు
దల్లి దండ్రి మీకు ధన్యులార! 352

వ. అనినవారు, నేము వాల్మీకి [2]శిష్యులము. రాఘవేశ్వరుని యాగంబు సూడవచ్చితిమి. అనవుడు, మెల్లన నగి, యెల్లి ప్రొద్దున మీ తండ్రి నెటింగెదరు. ఉండుండు. అని యొక్కనివాసంబునకు సత్కరించి పనిచె. మఱునాఁడు సీతం దోడ్కొని కుశలవుల ముందట నిడుకొని, వాల్మీకి వచ్చి, రఘుపుంగవునిం గని, యనేక ప్రకారంబుల స్తుతియించి యిట్లనియె. 353

ఆ. సీత [3]ముద్దరాలు చిత్త వాక్కర్మంబు
లందు సత్యమూర్తి యమలచరిత
పుణ్యసాధ్వి విడువఁబోలదు చేకొను
రవికులాబ్ధిచంద్ర! రామచంద్ర! 354

1. సుతానకంగా (హ.) 2. పౌత్రులము (హ.); వాల్మీకి శిష్యులము సీతపుత్రులము (జ.)
3. ముద్దరాలు (హ. తం.) సుద్దరాలు (వా.)

వ. అని వాల్మీకి వలుక, రామచంద్రుండు పుత్రార్థి యై విచారింపఁ, గుశలవులను వాల్మీకికి నొప్పగించి, రామచంద్ర చరణధ్యానంబు నేయుచు, నిరాశ యై సీత భూవివరంబు నొచ్చె. అయ్యెడ, 355

మ. ముదితా ! యేటికిఁ గ్రుంకి తీవు [1]మనలో మోహంబు చింతింపవే
వదనాంభోజము సూపవే మృదువు నీ వాక్యంబు విన్పింపవే
తుది నేయం [2]దగదంచు నీశ్వరుఁడు నై దుఃఖించె భూపాలుఁ డా
పద గాదే ప్రియురాలిఁ బాసినయెడఁ భావింప నె వ్వారికిఁ. 356

వ. అని వగచి, రామచంద్రుండు బ్రహ్మచర్యంబు ధరియించి, [3]పదమూఁడు వేల యేం డ్లెడతెగకుండ నగ్నిహోత్రంబులు నెల్లించి, తా నీశ్వరుండు గావునఁ దన మొదలినెలవునకుం జనియె. ఇ ట్విధంబున, 357

ఆ. ఆదిదేవుఁ డైన యా రామచంద్రుని
కబ్ధిఁ గట్టు టెంత యసురకోటిఁ
జంపు టెంత కపుల సాహాయ్య మది యెంత
సురల కొఱకుఁ గ్రీడ చూపెఁ గాక. 358

చ. వటుఁడుగ మ్మొకెక్కదన్ లవణవార్ధి విజృంభణతా నివర్తికిన్
దశ దిగధీశ మౌళిమణి దర్పణమండిత దివ్యకీర్తికిన్
దశశత భానుమూర్తికి సుధారుచి భాషికి సాధు పోషికిఁ
దశరథరాజు పట్టికిని దైత్యపతిం బొరిగొన్న జెట్టికిఁ. 359

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు మహోరుగంబులఁ
విల్లును దాల్చువాఁడు గడు విప్పగు వక్షమువాఁడు మేలు పైఁ
జల్లెడువాడు నిక్కిన భుజంబులవాఁడు యశంబు దిక్కులం
జల్లెడువాఁడు నై న రఘుసత్తముఁ డీవుత మా కభీష్టముల్. 360

ఆ. *రామచంద్రుఁ గూడి రాకల పోకలఁ
గదిసి తిరుగువారుఁ గన్నవారు
నంటికొన్నవారు నా కోసలప్రజ
లరిగి రాదియోగు లరుగు గతికి. 361

క. మంతనములు సద్గతులకు, పొంతనములు ఘనము లైన [4]పుణ్యముల కిదా
నీంతన పూర్వ మహోఘ ని, కృంతనములు రామనామ కృతిచింతనముల్. 362

1. మదిలో (తం.) 2. దగవచ్చు (హ.) 3. పదునొకండు(హ.) *''బ'' ప్రతిలో ఈ పద్యము లేదు. 4. పుణ్యములకుఁ దా నింతనములు పూర్వాఘని (హ.)

అధ్యాయము - ౧౨

వ. ఆ రామచంద్రునకుఁ గుశుండును, గుశునకు నతిథి, యతిథికి నిషధుండును, నిషధునకు నభుండును, నభునికిఁ బుండరీకుండును, బుండరీకునకు క్షేమధన్వుండును, క్షేమధన్వునకు దేవానీకుండును, దేవానీకునకు నహీనుండును, నహీనునకుఁ బారియాత్రుండును, బారియాత్రునకు బలుండును, బలునకు జలుండును, జలునకు నర్కసంభవుం డగు వజ్రనాభుండును, వజ్రనాభునకు శంఖణుండును, శంఖణునకు విధృతియును, విధృతికి హిరణ్యనాభుండును జనియించిరి. ఆ హిరణ్యనాభుండు జైమిని శిష్యుం డైన యాజ్ఞవల్క్యమునివలన నధ్యాత్మయోగంబు నేర్చి, హృదయకలుషంబులంబాసి, యోగచర్యం డయ్యె. అతనికి బుష్యుండును, బుష్యునకు ధ్రువసంధియు, ధ్రువసంధికి సుదర్శనుండును, సుదర్శనునకు నగ్ని వర్ణుండును, నగ్నివర్ణునకు శీఘ్రుండును, శీఘ్రునకు మరు వను రాజశ్రేష్ఠుండును బుట్టె. [1]ఆ రాజు యోగసిద్ధుండై, కలాప గ్రామంబున నున్నవాఁడు. కలి యుగాంతంబున నష్టం బయ్యెడు సూర్యవంశంబుఁ గ్రమ్మఱం బుట్టింపఁగలవాఁడు మరువు. ఆ మరువునకు ప్రశుశ్రుకుండు, నా ప్రశుశ్రుకునకు సంధియు, నతనికి నమర్షణుం, డా యమర్షణునికి మహస్వంతుం, డా మహస్వంతునకు [2]విశ్వ సాహ్యుండు, విశ్వసాహ్యునకు బృహద్బలుండు జనియించె. వాఁడు భారత యుద్ధంబున మీ తండ్రియగు నభిమన్యునిచేత హతుం డయ్యె. వినుము. 363

— : భవిష్య ద్రాజేతిహాస వర్ణనము :—

తే. పరఁగ నిక్ష్వాకుఁడును బృహద్బలుఁడు మొదలుఁ
దుదయుఁ గాఁగల రాజులఁ దోడుతోడ
నెఱుఁగఁ జెప్పితి [3]నీ వారి నింకమీఁదఁ
బుట్టఁ గలవారిఁ జెప్పెద భూవరేంద్ర ! 364

వ. ఆ బృహద్బలునకు బృహద్రణుండును, బృహద్రణునకు నురుక్షతుండు, నాతనికి వత్సప్రీతుండును, వత్సప్రీతునకుఁ బ్రతివ్యోముండును, ప్రతివ్యోమునకు భానుండును, భానునకు [4]సహదేవుండును, సహదేవునకు బృహచ్ఛ్వుండును, బృహదశ్వునకు భానుమంతుడును, భానుమంతునకుఁ బ్రతీకాశ్వుండును, ప్రతీకాశ్వునకు సుప్రతీకుండును, సుప్రతీకునకు మేరుదేవుండును, మేరుదేవునకు [5]సుత

1. ఆ రాజయోగి సిద్ధుండై (హ. తం. వా.); "యో అసావాస్తే యోగసిద్ధః (12-6)"
2. విశ్వసాహి (హ.) 3. నేవారి (హ.) 4. దివౌకా వాహినీపతి: సహదేవస్తతః (12-10). 5. హత క్షత్రః అని మూలము (12-11)

క్షత్రుండును, సుతక్షత్రునకు ఋక్షకుండును, ఋక్షకునకు నంతరిక్షుండును, నతనికి సుతపుండును, సుతపునకు నమిత్రజిత్తు, నతనికి బృహద్వాజియు, నతనికి బర్హియు, బర్హికి ధనంజయుండును, ధనంజయునకు రణంజయుండును, రణంజయునకు సృంజయుండును, సృంజయునకు శాక్యుండును, శాక్యునకు శుద్ధోదుండును, శుద్ధోదునకు లాంగలుండును, లాంగలునకు బ్రసేనజిత్తు, నతనికి క్షుద్రకుండును, క్షుద్రకునకు ఋణకుండును, ఋణకునకు సురథుండును, సురథునకు సుమిత్రుండును బుట్టుదురు. సుమిత్రుని యనంతర కాలంబున సూర్యవంశంబు సశింపంగలదు. వీరలు బృహద్బలునినుండి క్రమంబునం బుట్టం గలవారలు.అని చెప్పి శుకుం డి ట్లనియె. 365

అధ్యాయము - ౫౭

సీ. ధన్యుఁ డా యిక్ష్వాకు తనయుఁడౌ నిమి యాగ మాచరింపఁగఁ గోరి యా వసిష్ఠ
నా ర్త్విజ్యమునకుఁ దా నర్థింపఁ గని యాతఁ డింద్రుని మఖము సేయింపనియ్య
కొనినాఁడ మఱి వత్తుఁ [1]గొదవ లేదన వచ్చి సంసారమెంతయుఁ జంచలంబు
కాలయాపన మేల గ్రతువు నేనెద నని యన్య ఋత్విక్కుల నతఁడు గూర్చి

తే. నేయ నింద్రుని యాగంబు చెల్లఁజేసి
గురుఁడు చనుదెంచి శిష్యుపైఁ గోపమెత్తి
యోరి నా వచ్చునందాఁక నుండ వనుచు
నతని దేహంబు వడుఁగాక యని శపించె. 366

వ. ఇట్లు వసిష్ఠుండు శపించిన,నిమియును, వసిష్ఠునిదేహంబు వడుఁగాక యని మరల శపించిన, న వ్వసిష్ఠుండు మిత్రావరుణుల వలనఁ గడపట నూర్వశికి జన్మించె. గురుశాపంబున బ్రహ్మజ్ఞాని యైన నిమి, విగతదేహుం డైన, నతని దేహంబు మునీశ్వరులు గంధవస్తువులం బొదివి, దాఁచి, దొరకొన్న సత్రయాగంబు చెల్లించిరి. యాగంబు కడపటను దేవగణంబులు మెచ్చి వచ్చిన,వారలకు నిమిదేహంబు సూపి, బ్రతుకం జేయుం డనవుడు వారలు నిమిప్రాణంబులు వచ్చుంగాక యని పలికిన, నిమి తన దేహంబు సొరనొల్లక యి ట్లనియె. 367

మ. అతి మోహాకులితంబు సాంద్ర మమతాహంకార మూలంబు సం
తత నానా సుఖదుఃఖ పీడిత మనిత్యం బిట్టి దేహంబు సం
కృతి నా కేటికి మీనజీవనము భంగిం భీతిబాహుళ్య మం
చితరుల్ పెద్దలు దీనిఁ జేకొనరు సర్వేశ్వర మదీయ గొల్చెదన్. 368

1. కొదవసేసెద వచ్చి (తం. వా.)

వ. అని పలికిన నిమిమాటలు గ్రమ్మఱింప నేరక, శరీరులు గన్నులు దెఱచినప్పుడును, మూసినప్పుడును, నిమి గానవచ్చుంగాక యని పల్కి దేవతలు సనిరి. అంత,

ఆ. పెద్ద లైన మునులు పృథ్వీస్థలికి రాజు
లేమిఁ జూచి నిమి కళేబరంబు
తరువ నొకఁడు పుట్టెఁ దనయుండు వానిని
జనకుఁ డనుచుఁ బలికె జగము లెల. 370

వ. మఱియు నతఁడు [1]విగతదేహుండు గావున, వైదేహుం డనియును, మథన జాతుండు గావున మిథిలుం డనియుం బరఁగె. ఆ మ్మిథిలుని చేత నిర్మితం బై నది గావున మిథిలానగరంబు నాఁబరఁగె; ఆ జనకునకు నుదావసుండును, నుదావసు నకు నందివర్ధనుండును, నందివర్ధనునకు సుకేతుండును, సుకేతువునకు దేవ రాతుండును, దేవరాతునకు బృహద్రథుండును పుట్టె. అతనికి [2]మహావీర్యుండును, నతనికి సుధృతియు, నతనికి ధృష్టకేతుండును, నతనికి హర్యశ్వుండు, నతనికి మరువు. నతనికిఁ బ్రతింధకుండును, నతనికిఁ గృతరయుండు, నతనికి దేవమీఢుం డును, నతనికి విధృతుండును, నతనికి మహాధృతియు, నతనికిఁ గీర్తి రాతుండు, నతనికి మహారోముండు, నతనికి స్వర్ణరోముండును, నతనికి హ్రస్వరోముండును, నతనికి సీరధ్వజుండును బుట్టె. 371

ఆ. అతఁడు మఖము సేయ నవని దున్నింపంగ
లాంగలంబు కొనను లక్షణాంగి
సీత జాత యయ్యె సీరధ్వజుం డన
దాన జెప్పఁబడియె ధన్యఁ డతఁడు. 372

వ. ఆ సీరధ్వజునకుఁ గుశధ్వజుండును, గుశధ్వజునకు ధర్మధ్వజుండును, ధర్మ ధ్వజునకు కృతధ్వజ, మితధ్వజు లను వారిద్దఱుఁ బుట్టిరి. అందుఁ గృతధ్వజు నకుఁ గేశిధ్వజుఁ డుదయించె. అతండుఁ దన్నుఁ దా నెఱింగెడి విద్యయందు నేర్పరియయ్యె. మితధ్వజునకు ఖాండిక్యుండనువాఁడు జన్మించి, తండ్రివలన నెఱుకగలవాఁ డై, కర్మ తత్త్వంబు నేర్చి, కేశిధ్వజునివలన భీతుండై యేగె. ఖాండిక్యునకు భానుమంతుండును, భానుమంతునకు శతద్యుమ్నుండును, శతద్యు మ్ననికి శుచియు, శుచికి సనద్వాజుండును, సనద్వాజునకు నూర్ధ్వకేతుండు, నూర్ధ్వ కేతునకు నజుండును, నజునకుఁ గురుజిత్తుఁ గురుజిత్తునకు నరిష్టనేమియు, నరిష్ట

1. విదేహజుండు గావున (వా.); "సోఽభూద్వైదేహస్తు విదేహజః" (13-13)
2. "తస్య మహావీర్య స్సుధృత్పితా" (13-15)

నేమికి శ్రుతాయువు, శ్రుతాయువునకు బార్హ్వండును, బార్హ్వనకుఁ జిత్రరథుండును, చిత్రరథునకు క్షేమాపియు, క్షేమాపికి హేమరథుండును, హేమరథునకు సత్యరథుండును, సత్యరథునకు నుపగురుండును, ఉపగురునకు నగ్ని దేవు ప్రసాదమున నుపగుర్వండును, ఉపగుర్వనకు సావనుండును, సావననకు సువర్చసుండును గలిగె. అతఁడె సుభూషణుం డని వినంబడు. ఆ సుభూషణునకు జయుండును, జయునకు విజయుండును, విజయునకు ఋతుండును, ఋతునకు ననఘుండును, అనఘునకు వీతిహవ్యుండును. వీతిహవ్యునకు ధృతియు, ధృతికి బహులాశ్వుండును, బహులాశ్వనకుఁ గృతియుఁ, గృతికి మహావళి యనువాఁడును జన్మించె. వీరలు మైథిలు లగు రాజు లని చెప్పఁబడుదురు. యోగీశ్వర ప్రసాదంబున గృహస్థులై యుండియు, బంధ విముక్తులై, యాత్మజ్ఞానంబు గలిగి, నిరంతర బ్రహ్మానుసంధానంబు సేయుచు నుండుదురు. అని పలికి, శుకయోగీంద్రుండి ట్లనియె. 373

అధ్యాయము — ౧౪

— : చంద్రవంశ్యు లగు రాజుల యితిహాసము :—

ఆ. [1]చంద్రగౌర మైన చంద్రవంశమునందుఁ
జంద్రకీర్తి తోడ జనిత మైన
యట్టి పుణ్యమతులు [2]నైళాదిరాజుల
నింక వినుము మానవేంద్రచంద్ర ! 374

సీ. ఒక వేయుతలలతో నుండు జగన్నాథు బొడ్డుఁదమ్మిని బ్రహ్మ పుట్టె మొదల
నతనికిఁ గుణముల నతనిఁ బోలిన దక్షుఁ డగు నత్రి సంజాతుఁ డయ్యె నత్రి
కడగంటి సూడ్కులఁ గలువలసంగడీఁ డుదయించె విప్రుల కోషధులకు
[3]నమరఁ దారాతతి కజుని పంపున నాథుఁ డై యుండి రాజసూయంబు సేసి

తే. మూఁడు లోకములను గెల్చి [4]మోహకమునఁ
జని బృహస్పతి పెండ్లాముఁ జారుమూర్తిఁ
దార నిలుసొచ్చి కొనిపోయి తన్ను గురుఁడు
వేఁడు నందాఁక న య్యింతి విడువఁ డయ్యె. 375

వ. అంత వేల్పులతో రక్కసులకుఁ గయ్యం బయ్యె. బృహస్పతితోడి వైరంబునం జేసి, కావ్యుఁడు రాక్షసులతోఁ జేరికొని, చంద్రునిం జేపట్టి, సురాచార్యునిం

1. చంద్ర గౌరవమున (హ.) 2. నైన రాజులన్నెల్ల (హ.) 3. నంబుగర్భములకు (హ.)
4. మోదమునను (హ.)

బోఁదోలిన, హరుండు భూతగణసమేతుం డై, తన గురుపుత్రుం డైన బృహస్పతినిఁ జేపట్టె. దేవేంద్రుండును,సురగణంబులుం,దానును బృహస్పతికి నడ్డంబు వచ్చె. అ య్యవసరంబున బృహస్పతిభార్యా నిమిత్తంబున రణంబు సురాసుర వినాశకరం బయ్యె.ఆలోన బృహస్పతి తండ్రి యగు నంగిరసుండు నెప్పిన విని, బ్రహ్మదేవుండు చంద్రునిం [1]గోపించి, గర్భిణి యైన తారను మరల నిప్పించినం జూచి, బృహస్పతి దాని కిట్లనియె. 376

ఉ. సిగ్గొకయింత లేక వెలచేడియ భంగిని ధర్మకీర్తులఁ
బొగ్గులు నేసి జారు శశిఁ బొంది కటా ! కడు పేల [2]దెచ్చికొం
పెగ్గు దలంపఁగా వలదె యిప్పుడు గర్భము దించుకొమ్మ్మ నిఁ
ప్రగ్గఁగఁ జేసెదఁ జెనఁటి మానవతుల్ నినుఁ జూచి మెత్తురే. 377

వ. అని కోపించుచుండ, నా చెలువకుఁ బసిండిచాయ మేను గల కుఱ్ఱ పుట్టె. వానిం జూచి, మోహంబు చేసి, బృహస్పతి తనకొడు కనియునుం, జందు్రండు దన కన్న వాఁ డనియును జగడించిరి. అప్పుడు. 378

ఆ. వారి వాదు చూచి వారింపఁగా వచ్చి
యేర్పరింపలేక యెల్ల మునులు
నమరవరుల నడుగ నా వేడుకలకతె
యెఱుఁగుఁ గాని యితరు లెఱుఁగ రనిరి. 379

వ. ఆ పలుకులు విని, సిగ్గువడియున్న తారకుఁ జిన్నికొమరుం డిట్లనియె. 380

క. ఇలువరుస చెడఁగ బంధులు, దలవంపఁగ మగఁడు రోయఁ దల్లీ ! కట్టా
వెలి నేలఁ[3]దన్నుఁ గంటివి, కలిగించినవాఁడు శీతకరుఁడో గురుడో. 381

వ. అని పలుకుచున్న కొడుకునకు మఱుమాట లాడనేరకున్న తార నేకాంతంబునఁ జేరి మంతనంబున బ్రహ్మ యిట్లనియె. 382

మ. చెలువా ! నీ యెలసిగ్గు వాసి, గురుఁడో శీతాంశుఁడో యెవ్వఁడో
లలితాకారుఁ గుమారుఁగన్న యతఁ డేలా దాఁప నీ పాటు నీ
తలనే పుట్టెనె వెచ్చ నూర్పకుము కాంతల్ [4]కామినుల్ గారె మా
టల నిం దేమియుఁ [5]బోదు పో యొరులతోడం [6]జెప్ప విన్పింపవే. 383

వ. అని పలికిన బ్రహ్మకు నెదురు మాటాడ వెఱచి, మంతనంబున న య్యింతి, చంద్రునికిం గన్నదాన. అనవుఁడు నా బాలకునకు బుధుం డను పేరు పెట్టి, చంద్రున కిచ్చి, బ్రహ్మ సనియె. అంత. 384

1. తిట్టి (తం.క.చ.ట.త.) 2. చేసికొంటి (తం. క.) 3. నన్ను (తం. వా.) 4. కాముకల్ (తం. వా.) 5. బోవదొండొరులతోడిన్ (తం.) 6. జెప్పి (హ.)

ఆ. బుద్ధిమంతుఁ డైన బుధుఁడు పుత్రుం డైన
మేను పెంచి రాజు మిన్నుముట్టె
బుద్ధిగల సుతుండు పుట్టినచోఁ దండ్రి
మిన్ను ముట్టకేల మిన్నకుండు. 385

వ. ఆ బుధునకుఁ దొల్లి చెప్పిన యిళాకన్యకవలనఁ బురూరవుండు వుట్టె. ఆ పురూరవునకుఁ గల శౌర్య సౌందర్య గాంభీర్యాది గుణంబులు నారదునివలన నింద్రసభలోన నూర్వశి విని, మిత్రావరుణుల శాపంబున మనుష్య స్త్రీరూపంబు దాల్చి, భూలోకంబునకు వచ్చి, పురూరవు ముందట నిలువంబడి. 386

తరల. సరసిజాక్షు మృగేంద్రమధ్యు విశాలవక్షు మహాభుజున్
సురుచిరానన చంద్రమండల శోభితున్ సుకుమారు నా
పురుషవర్యుఁ బురూరవుం గని, పువ్వుటంపరజోదు చేఁ
దొరఁగు క్రొవ్విరి తూపులన్ మదిఁ [1]దూలపోవఁగ భ్రాంత యై. 387

వ. ఊర్వశి నిలిచి యున్నంత. 388

ఉ. భావజు [2]కోలయో మొగులువాసి వెలుంగు మెఱుంగొ మోహినీ
దేవతయో నభోరమయొ దీని కరగ్రహణంబు లేనిచో
జీవన మేటి కంచు మరుచేఁ జిగురాకడిదమ్ము జిమ్ములం
దా వడఁకెన్ బురూరవుఁడు తామరపాకు జలంబు కైవడిన్. 389

వ. ఇట్లు రాచపట్టి చెఱకువింటివాని దాడికి నోడి, యెట్టకేలకు నైరణచేసి నిలుకడం దెచ్చికొని, య చ్చెలువ కిట్లనియె. 390

ఉ. ఎక్కడనుండి రాక మన కిద్దఱికిం దగు నీకుఁ దక్కితిన్
[3]క్రుక్కడి వచ్చెనే యలరు ముల్కుల వాఁ డడిదంబు [4]ద్రిప్పుచే
దిక్కునెఱుంగ [5]నౌ యబల ! దేహము దేహము గేలుఁ గేల నీ
చెక్కునఁ జెక్కుమోపి తగు చెయ్వుల నన్ను విపన్నుఁ గావవే. 391

వ. అనినం బ్రోడచేడియ యి ట్లనియె. 392

మ. ఇవి నా కూర్చు తగళ్ళు రెండు దగ నీ వెల్లప్పుడున్ గాచెదే
ని వివస్త్రీండవు గాక [6]నాకడ సదా నీవుండుదేనిన్ విశే
ష [7]విలాసాధిక ! నీకు నా ఘృతము భక్ష్యం బయ్యె నేనిన్ మనో
జ వినోదంబుల నిన్నుఁ దేల్తు నగునే చంద్రాన్వయ గ్రామణీ ! 393

1. దొందడించిన (తం. క. జ.) 2. దీమమో (తం. వా. క.) 3. ముక్కడి వచ్చెనో (హ.)
4. ద్రిప్పనే (హ.); ద్రిప్పెనే (తం.) 5. నే (హ.) 6. నాకదనుదా (హ.); నాకడనుఁ దగన్ (వా.);
7. వివేకగుణాలంకృత నీకు నామతము నిక్కంబయ్యె నేనిన్ (హ.) లక్ష్యంబయ్యె నేనిన్ (చ.)

వ. అని పల్కిన వేల్పుల వెలయాలి ప్రతిమాటల కియ్యకొని తన మనంబున. 394

క. మంచిదఁట రూపు [1]ననురతి, నంచిత యఁట దేవగణిక యఁట మరుచేత
సంచలిత [2]చిత్తయై కా, మించిన దఁట యింతకంటె మేలుం గలదే. 395

వ. అని నిశ్చయించుకొని. 396

ఆ. రాజు రాజముఖిని రతిఁదేల్చె బంగారు
మేడలందుఁ దరుల నీడలందుఁ
[3]దోఁటలందు రత్నకూటంబు లందును
గొలఁకులందు గిరుల కెలఁకులందు. 397

వ. అంత న య్యిద్దఱకుం దగులంబు నెలకొనిన. 398

క. [4]ఒకదిక్కు యేగుదురు వా, రొకచోటన కాని నిలిచి యుండరు దమలో
[5]నొకటియె మనమున నెంచుదు,రొకనిమిషము పాయకుందురువిదయుఁ దానుఁ.

క. దయ్య మెఱుంగును వారల నెయ్యంబును మక్కువలును [6]నిజమరితనముల్
[7]వియ్యములును నెడసందినిఁ, బయ్యదకొం గడ్డమైనఁ బ్రాణము వెడలుఁ. 400

వ. ఇట్లూర్వశియుం, బురూరవుండు నొండొరులవలని మక్కువలు చెక్కులొత్తం, బగళ్ళు రేలు నెల్లెడల విహరింప, నొక్కనాఁడు దేవలోకంబున దేవేంద్రుండు గొలువుండు తఱిఁ గొలువున నూర్వశి లేకుండుట జూచి, 401

క. ఇన్నిదినంబులఁవలె నా, యున్న సభామధ్యవేది యూర్వశి లేమిఁ
విన్నఁదనముతో నున్నది, వన్నె దఱిఁగియున్న పసిఁడివడువున ననుచుఁ. 402

వ. ఇంద్రుండు గంధర్వులం బనిచిన, వారు నడురేయిం జని, చీఁకటి నూర్వశి పెంచుకొన్న యేడకంబులం బట్టిన, నవి రెండును మొఱవెట్టిన, వాని మొఱవిని, రతిఖిన్నుం డై మేను మఱచి, కూరుకుచున్న పురూరవు కౌఁగిటనుండి యూర్వశి యిట్లనియె. 403

మ. అదె నా బిడ్డలఁ బట్టి దొంగలు మహాహంకారు లై కొంచు ను
న్నమదు లై పోయెద రడ్డపాటునకు సామర్థ్యంబునఁ హీనుఁ డై
కదలం డీ మగపంద కూరుకుగతిం గన్మూసి గుర్వెట్టుచుఁ
[9]వదలంజాలఁడు నాదు కౌఁగిలియుఁ దా వంధ్యత్వుఁ డై చెల్లరే. 404

1. సంతతి (హ.); ననుమతి (ద.) 2. చిత్తు ననుఁ (హ.) 3. డోలలందు రత్నశాలలందును దమ్మి 4. ఒక దిక్కుకాని చనబో (తం.వా.) 5. నొకటియెకాని తలంపరు (క.త.డ.తం.వా.) 6. నిజ గరితనముల్ (హ.) 7. వియ్యముగలచో సందడిఁ (హ.); తియ్యములొనెడ సుందరి (క. జ. ద.) 8. లోమన, మున్న (హ.) 9. ప్రిదులం జాలఁడునాదు కౌఁగిలియు సంప్రీతాత్ముఁడై చెల్లరే (చ .జ.) సంభీతాత్ముఁడై చెల్లరే (తం.).

క. పగతురు [1]దొంగల రేఁపఁగ, మగఁటిమి వాటింపలేక [2]మగతన మెల్లఁ
మగువల కౌఁగిట [3]జూపెడు, మగవాఁ డగుకంటె మగఁడు మగువగు టొప్పుఁ. 405

ఆ. అధముఁ డైనవాని కాలగుకంటె న
త్యధికునింట దాసి యగుట మేలు
హీనుఁ బొంది యోని హింసింపఁగా నేల
యువతిజనుల కూరకుంట లెస్స. 406

క. [4]ఏటికి నీ రాచరికం, బాఁటది మొఱవెట్టఁ బశువు లాతురపడ నో
యాఁట దని లేచి దొంగల, గీఁటవు వెడలంగ శవముక్రియ నుండె దిదే. 407

క. వినియు వినవు రణభీరువు, మనుజాధము నిదురబోతు మందుని నకటా!
నినుఁ జక్రవర్తిఁ జేసిన, వనజాసనుకంటె వెఱ్ఱివాఁడునుఁ గలఁడే. 408

వ. అని పెక్కుభంగుల న య్యింతి, [5]పరుషోక్తు లను కరవాలమ్ములు చెవులఁ
జొనుప, నా రాజశేఖరుం డంకుశంబు పోల్ప [6]నడరు మదగజంబు చందంబున
చీర మఱచి, దిగంబరుం డై, వాలు కేల నంకించి, నడురేయి దొంగల నఱికి
పైచి, మేషంబుల విడిపించుకొని, తిరిగి వచ్చునెడ. 409

ఆ. చీరలేని మగనిఁ జెలువ దా నీక్షించి
కన్ను మొఱఁగి పోవఁ [7]గడఁక నతఁడు
వెఱ్ఱివాని భంగి వివశుఁ డై పడి లేచి
పొగిలి తెఱలి స్రుక్కి పొక్కిపడియె. 410

వ. మఱియుఁ బురూరవుండు మదనాతురుం డై, వెతకుచు, సరస్వతీ తీరంబునఁ
జెలిక త్తెలతోఁ గూడియున్న నూర్వశిం గని, వికసితముఖుం డై యి ట్లనియె.

మ. తనుమధ్యా! యిది యేల వచ్చి తకటా ధర్మంబె శర్మంబె ముఁ
మనలో [8]నుంకువ లాడికొన్న పలుకుల్ మర్యాదలుఁ దప్పెనే
నిను నే బాసినయంతనుండి తనువు న్నేలం బడఁ[9]బాఱె మే
దినిపై వ్రాలకమున్న నన్నుఁ గరుణాదృష్టిఁ విలోకింపవే! 412

వ. అనిన నూర్వశి యి ట్లనియె. 413

1. దొంగలనేఁపఁగ (తం. వా.) 2. మగతనమెడలన్ (తం.) 3. నడఁగెడు (తం.)
4. ఏటికి నీరాచరికము, బోటులు మొఱవెట్టఁ బశువు బోరని యరవఁ
వేఁటల నీడ్చెడు దొంగల, గీఁటఱఁపవు వెడలి శవము క్రియ నుండెడిదే (హ.)
5. పరుసని పలుకులను కఱకు వాలమ్ముల (ట.తం.వా.) 6. నడంగు (హ.) 7. కాళ్ళురాక (హ.) 8. నుంకుగ (తం. వా.) 9. బారె నఁ, దిను నుగ్రంపు మృగాళి దీనిఁ (హ. వా.)

క. మగువలకు నింత లొంగెదు, మగవాఁడవె నీవు పశువుమాడ్కిన్ వగవం
దగవే మానుషపశువును, మృగములు గని రోయుఁగాక మేలని తినునే. 414

వ. అదియునుం గాక. 415

మ. తలఁపుల్ చిచ్చులు మూట లుజ్జ్వల సుధాధారల్ విభుం డైన పు
వ్విలుతుఁ [1]మెచ్చర [2]యన్యులఁ వలతురే విశ్వాసముఁ లేదు క్రూ
రలు [3]తోడుం బతినైనఁ జంపుదు రధర్మల్ నిర్దయల్ చంచలల్
వెలయాం డ్రెక్కడ వారి వేడబము లా వేదాంతసూక్తంబులే. 416

ఉ. ఇం కొకయేఁడు వోయిన నరేశ్వర! యాతలి రేయి నీవు నా
లంకెకువచ్చి యాత్మజుల లక్షణవంతులఁ గాంచె దేమియుఁ
గొంకక పొమ్ము నావుడును గొమ్మను గర్భిణిఁగాఁ దలంచుచుఁ
శంక యొకింత లేక నృపసత్తముఁ డల్లన పోయె వీటికిఁ. 417

వ. ఇట్లు మరలి చని, తన పురంబున నొక్కయేఁ డుండి, పిదప నూర్వశి కడ కేగి
యొక్కరేయి పురూరపుం డ య్యింతికడ నున్న, నా వెలఁదియు గంధర్వుల
వేఁడికొనుము. త న్నిచ్చెదరు అనవుడు నతండు గంధర్వులను బ్రార్థించిన, వార
లతండు పొగడుటకు మెచ్చి, యగ్నిస్థాలి నిచ్చిన, నయ్యగ్నిస్థాలిని
నూర్వశింగాఁ దలంచుచు, దానితో నడవిం దిరుగుచుండి, యొకనాఁడగ్నిస్థాలి
యని యెఱింగి, వనంబున దిగవిడిచి, యింటికిఁ జనుదెంచి, నిత్యంబు రాత్రి
దానిన చింతించుచుండఁ, ద్రేతాయుగంబు సొచ్చిన నా రాజు చిత్తంబునఁ గర్మ
బోధంబు లై, వేదంబులు మూఁడు మార్గంబులం దోఁచిన, నా భూవరుండు
స్థాలికడకుంజని, యందు శమీగర్భజాతం బైన యశ్వత్థంబుఁ జూచి, యశ్వత్థంబు
చేత నరణుల రెండు గావించి, ముందటి యరణి దానును, వెనుకటి యరణి
నూర్వశియును, రెంటినడుమ నున్న కాష్ఠంబు పుత్రుండు నని, మంత్రంబు
చెప్పుచుం ద్రచ్చుచుండ, జాతవేదుం డను నగ్ని సంభవించె. అతఁడు విహితా
రాధన సంస్కారంబునంజేసి, యాహవనీయాది రూపంబుల మూఁట నెగడి,
పురూరవుని పుత్రుం డని కల్పింపబడియె. ఆ యగ్ని పురూరవునిఁ బుణ్యలోకం
బునకుం బనుపం గారణం బగుటంజేసి. 418

క. ఆ యగ్నిచేఁ బురూరవుఁ, డా యజ్ఞేశ్వరు ననంతు హరి వేదమయుఁ
శ్రీయుతుఁ గూర్చి యజించె గు,ణాయుతుఁ డూర్వశిఁ గనంగ నరిగెడుకొఱకై.

1. మెచ్చరు (హ.) 2. యన్యులం దలఁతురే (హ.) 3. పొత్తు (హ.)

ఉ. *ఒక్కడ వహ్నివేల్ప పురుషోత్తముఁ డొక్కఁడ సర్వ వాఙ్మయం
బొక్కఁడ వేద మా ప్రణవ మొక్కఁడ వర్ణము తొల్లి త్రేతయం
దెక్కటి మాన్చి మూఁడుగను నేర్పరిచెఁ దన బుద్ధిపెంపుచేఁ
జిక్కఁగ నా పురూరవుఁ డశక్తులకుఁ సులభంబు లౌ గతిఁ. 420

అధ్యాయము - ౨౪

వ. ఇట్లు వేదవిభాగంబు గల్పించి, యాగంబు నేసి, పురూరవుం డూర్వశి యున్న గంధర్వలోకంబునకుం జనియె. అతనికి నూర్వశిగర్భంబున నాయువు, శ్రుతాయువు, సత్యాయువు, రయుండు, జయుండు, విజయుం డన నార్గురు పుత్రులు గలిగిరి. అందు శ్రుతాయువునకు వసుమంతుండును, సత్యాయువునకు ద్రుతంజయుండును,రయునకు శ్రుతుండు, నేకుండు నన నిరువురును గలిగిరి. జయునకు నమితుండును,విజయునకు భీముండును జనించిరి. ఆభీమునకుఁ గాంచనుండును, గాంచనునకు హోత్రకుండును,హోత్రకునకు గంగాప్రవాహంబు పుక్కిటం బట్టిన జహ్నుండును, జహ్నునకుఁ బూరుండును, బూరునకు బాలకుండును,బాలకునకు నజకుండును, నజకునకుఁ గుశుండును,గుశునకుఁ గుశాంబుండు,ధూర్తయుండు, వసువు, కుశనాభుం డన నలువురును సంభవించిరి. అందుఁ గుశాంబునికి గాధియనువాఁడు గలిగె. ఆ గాధి రాజ్యంబు సేయుచుండ. 421

సీ. సత్యవతిని గాధిజాతను కన్యను విప్రుఁడు ఋచికుండు వేఁడుకొనిన
గాధియు సుత కీడు గాఁడని తెల్లని నవకంపు మేనులు నల్ల చెవులు
గల గుఱ్ఱములు వేయు కన్యకు నీ వుంకు విచ్చిన [1]గూఁతురు నిత్తు ననిన
వసుధామరుండును వరుణుని కడ కేగి హరులఁ దెచ్చినఁ గూఁతు నాతఁ డిచ్చె

ఆ. నా మహాత్మ సతియు [2]నత్తయుఁ గొడుకులఁ
గోరి యడుగ నీయకొని యతండు
విప్ర రాజ మంత్రవితతుల వేల్పించి
చరువునేసి గ్రుంకఁ జనియె నదికి. 422

వ. అయ్యెడం దల్లి యడిగిన, సత్యవతి బ్రహ్మమంత్రంబుల వేల్పించిన చరువు దల్లి కిచ్చి, క్షత్రమంత్రంబులం దల్లికి వేల్పించిన, చరువు దా నందుకొని యుండ, నా ముని సనుదెంచి, చరువు వీడ్వడుట యెఱింగి, భార్య కిట్లనియె.

---

* ఉ. ఒక్కటి వహ్ని వేల్వఁ బురుషోత్తము డొక్కఁడు వాఙ్మయంబులం
దొక్కటి వేద మా ప్రణవ మొక్కటి వర్ణముదొల్లిఁ ద్రేతయం
దొక్కటి చూచి మూఁడుగను దోరముగా నొనరించె బుద్ధిచేఁ
జిక్కన నా పురూరవుఁ డశక్తులకున్ సులభంబు లెట్లగున్ (హ.)

1. నే నిత్తునని న (తం. వా.) 2. నంతయు (హ.)

ఆ. తల్లిచరుపు నీపు దాల్చి నీచరు వేల
తల్లిపాల నిడితి తరళనేత్ర !
కొమ్మ యింక నీకుఁ గ్రూరుఁడు వుట్టు మీ
యమ్మ బ్రహ్మవిదుని ననఘుఁ గాంచు. 424

వ. అనిన, న య్యింతి వెఱచి మ్రొక్కి, వినయంబు లాడినం బ్రసన్నుం డై, నీ కొడుకు సాధు వై,నీ మనుమండు క్రూరుం డగుం గాక యని, రుచికుం డనుగ్ర హించిన, నా సత్యవతికి జమదగ్ని సంభవించె. ఆ సత్యవతియును గౌశికీనది యై, లోకపావని యై ప్రవహించె. ఆ జమదగ్నియు రేణువుకూఁతురు రేణుకను వివాహం బై, వసుమనాది కుమారులం గనియె. అందు. 425

క. పురుషోత్తము నంశంబున, ధర జమదగ్నికి జనించె ధన్యుఁడు రాముం
డిరువదియొక మఱి నృపతుల, శిరములు జక్కడిచెఁ దనదు చేగొడ్డంటన్.426

వ. అనిన విని, భూవరుండు శుకున కి ట్లనియె. 427

—: పరశురాముని చరిత్ర :—

ఉ. ఏటికిఁ జంపె రాముఁ డవనీశులఁ బల్వుర వారియందుఁ [1]ద
ప్పేటిది విప్రుఁడయ్యు నతఁ డేటికి రాజస తామసంబులన్
వాటముఁ బొందె భూభరము వారిత మౌ టది యేవిధంబు నా
మాటకు మౌనిచంద్ర ! మఱుమాట ప్రకాశముగాఁగఁ జెప్పవే. 428

వ. అనిన విని శుకుం డి ట్లనియె. 429

సీ. హైహయాధీశ్వరుం డర్జునుం డనువాఁడు ధరణీశ్వరులలోనఁ దగినవాఁడు
పురుషోత్తమాంశాంశుఁ బుణ్యు దత్తాత్రేయు నారాధనము సేసి యతనివలనఁ
బరిపంథిజయమును బాహుసహస్రంబు నణిమాది గుణములు యశము బలము
యోగీశ్వరత్వంబు నోజయుఁ దేజంబు చెడని యింద్రియములు సిరియుఁ బడసి

తే. గాలికై వడి సకలలోకంబులందుఁ
దనకు [2]పోరాని రారాని [3]తలములేక
యెట్టిచో నైనఁ దనయాజ్ఞ యేపు మిగుల
ధరణి వెలుగొందె వినువీథిఁ దరణిమాడ్కి. 430

1. తప్పేమిటి (హ.); తప్పేటికి (వా.) 2. పోరామి రారామి (హ.) 3. తావు (ట.వా.)

మ. ఒకనాఁ డా మనుజేంద్రుఁ డంగనలతోఁ నుద్దాముఁ డై వీట నుం
డక రేవానది కేగి యందుఁ దెలినీటఁ జల్లు బోరాడి దీ
ర్ఘ కరాబ్జంబుల నా నదీజలములఁ గట్టెఁ వడి న్నీరు వ్రో
లకుఁ బెల్లుబ్బి రణాగతుం డయిన యా లంకేశుపైఁ [1]దొట్టఁగఁ. 431

వ. ఇట్లు దిగ్విజయార్థంబు వచ్చిన రావణుం డా రాజు [2]చేకట్టం దొట్టిన యేటినీటికి సహింపక, రోషంబునం బోటరియుఁ బోలె న మ్మేటిమగనితోడి పోరాటము నకుం దొడరినఁ, బాటింపక తన బాహుపాటవంబున. 432

క. వీఁకమెయి నతఁడు రావణు, కూఁకటు లగలించి పట్టికొని మోఁకాళ్ళం
దాఁకించి కోఁతికై వడి, నాఁకం బెట్టించెఁ గింకరావళిచేతఁ. 433

వ. అంత నర్జునుండు మాహిష్మతీపురంబున కేతెంచి. 434

క. ఆ రాజేంద్రుఁడు రావణు, నోరీ ! యిటమీఁద నూరకుండుము జగతిఁ
[3]వీరుఁడ ననకుము కాచితిఁ, బోరా యని సిగ్గుపఱిచి పుచ్చెను మరలఁ. 435

వ. అంత.

సీ. ధరణీశుఁ డొకనాఁడు దైవయోగంబున వేఁటకై కాంతారవీథి కేగి
తిరిగి [4]వేఁటల శ్రాంతదేహుఁ డై జమదగ్ని మునియాశ్రమముఁజేరి
మ్రొక్కి నిలువ
నా మునీంద్రుఁడు రాజు నర్థితోఁ [5]బూజించి యా రాజునకు రాజు నసుచరులకుఁ
దన హోమధేనువుఁ దడయక రప్పించి యిష్టాన్నములు గురియింపఁ దడవఁ

తే. గుడిచి కూర్చుండి మొదవుపైఁ గోర్కిఁజేసి
[6]సంప దేటికి నీ యావు చాలుఁగాక
యిట్టి గోవుల నెన్నఁడు నెఱుగ మనుచుఁ
బట్టి తెండని తనయొద్ది భటులఁ బనిచె. 437

వ. పంచిన వారలు దర్పంబునం జని. 438

క. క్రేపుం బాపకుఁ డంచును, [7]నాపదలం బడితి ననుచు నంథా యంచుఁ
జూపోపరు నృపు లంచును, వాపోవఁ మొదవుఁ గొంచు వచ్చిరి పురికిఁ. 439

వ. అంత నర్జునుండు మాహిష్మతీపురంబునకు వచ్చునెడ, రాముం డాశ్రమంబున కేతెంచి. 440

1. గొట్టఁగఁ (హ.) 2. చెంగటం (హ.) 3. వీరుఁడవని నినుఁగాచితి (హ.) 4. ఆకట (క.బ.) ఆటల (వా.) 5. దీవించి (క.త.డ.) 6. సంపదయదేల (తం.వా.) 7. హా పీడం బడితిమనుచు (తం.)

ఆ. ఆద్దిరయ్య యింట నశనంబుఁ గుడిచి మా
యయ్య వల దనంగ నాక్రమించి
[1]కోరి మొదవు రాజు గొనిపోయినాఁ డఁట
యేను రాముఁ డౌట యెఱుఁగఁ డొక్కొ, 441

వ. అని పలికి. 442

మ. ప్రళయాగ్నిచ్ఛట భంగిఁ గుంభి విదళింపఁ బాఱు సింహాకృతిఁ
బెలుచఁ రాముఁ డిలేఱు వెంట నడచెఁ బృథ్వీతలం బెల్ల నా
కులమై గ్రుంగఁ గుఠారి యై కవచియై కోదండి యై కాండి యై
ఛలి యై సాహసి యై మృగాజిన మనోజ్ఞ శ్రోణి యై తూణి యై. 443

వ. చని మాహిష్మతీపురంబుఁ జేరి నిలుచున్న సమయంబున. 444

మ. కనియెఁ ముందటఁ గార్తవీర్యుఁడు సమిత్కాముం బ్రకాముం శరా
సనతూణీర కుఠారభీము నతిరోష ప్రోచ్ఛలత్ భ్రూయుగా
నన నేత్రాంచల సీము నైణపట నానామాలికోద్దాము నూ
తన సంరంభ నరేంద్ర దార ఋభసూత్రక్షామునిఁ రామునిఁ. 445

వ. కని కోపించి. 446

ఉ. బాలుఁడు వెజ్జి బ్రాహ్మణుఁడు బ్రాహ్మణు కైవడి నుంటమాని భూ
పాలురతోడ భూరిబలభవ్యులతోడ భయంబుఁ దక్కి క
య్యాలకు వచ్చినాఁడు మనయం దిఁక బాపములేదు లెండు లెం
డేల సహింప భూసురుని నేయుఁడువేయుఁడు గూల్పుఁ డిమ్మహిఁ. 447

వ. అని కదలించి,దండనాయకులం బురికొల్పిన, వారును రథగజతురగపదాతిసమూ
హంబులతో లెక్కకుం బదియే డక్షౌహిణులతో నెదుర నడచి,శరచక్రగదా ఖడ్గ
భిండివాల శూల ప్రముఖ సాధనంబుల నొప్పించిన, న వ్విప్రుండు గన్నులకొలు
కుల నిప్పులు కుప్పలుగొన రెట్టించిన కట్టల్కఁ మిట్టిపడి,యజ్ఞోపవీతంబు చక్కఁ
నిడికొని,కరాళించి,బిట్టు [2]దట్టించి, కఠోరంబగు కుఠారంబు సారించి, మూఁకలపై
కుఱికి,[3]తొలియాడిమొగంబునం [4]గ్రొచ్చెలికపట్టునం జెట్టులు గొట్టు కృషీవలుని
తెఱంగునఁ బదంబులు ద్రెంచుచు, నరఁటికంబంబులఁ దెగనడుచు నారామకారుని
పగిది మధ్యంబులఁ ద్రుంచుచుఁ, దాళఫలంబులు రాల్చు వృక్షారోహకుని కైవడి
శిరంబులఁద్రుంచుచు,మృగంబుల[5]వండం దుండించు సూపకారునిభంగి నవయవం

1. క్రొవ్వి (తం. వా.) 2. రెట్టించి (హ.) 3. తొలకరి (తం.వా.) 4. నెట్టంగ (హ.)
5. మృగముల ఖండించు (హ.)

బులఁ జెక్కుచు, నంతటం దనివి సనక, విలయకాల కీలికేళిని మంట లుమియుచు, విల్లందియెల్లెడం బిడుగులసోనలు గురియు బలుమొగుళ్ళవడువున నప్రమాణంబు లగు బాణంబులు పఱపి, సుభటసైన్యంబుల ధైర్యంబు నొందించుచు, నడ్డంబులు లేని యాహ్వాటంబులు గల బాణవర్ష ఘృతంబులచేరాహుతులం గోపానలంబున కాహుతులు నేయుచుఁ, దురంగంబుల నిరంగంబులఁ గావించుచు, రథంబుల [1]వితథంబులుగా నొనర్చుచు, ద్విరదంబుల నరదంబులపైఁ బడఁద్రోయుచు, నివ్విధంబున నేనల నంపవానల ముంచి, రూపు[2]మాపిన. 448

క. మత్తిల్లి భూతజాలము, చిత్తంబులఁ జొక్కి వేడ్క చిందులువాఱన్
జొత్తిల్లి సమిత్తలమున, నెత్తురు మేదంబు పలలనికరం బయ్యెన్. 449

వ. అయ్యవసరంబున. 450

క. మేలీ బ్రాహ్మణుఁ డొక్కఁడు, [3]నేలం బడఁగూల్చె నైన్యనిచయము నెల్లన్
బాలార్భ నేల యీతనిఁ, దూలించెదఁగాక నాదు దోర్బలమువడిన్. 451

వ. అని పలికి. 452

మ. ఒక యేనూఱు కరంబులన్ ధనువు [4]లత్యుల్లాసి యై తాల్చి వే
యొక యేనూట గుణధ్వనుల్ నిగుడ శాతోగ్రాస్త్రముల్ గూర్చి వి
ప్ర! కుఠారంబును నిన్నుఁ గూల్తు ననుచున్ భర్జించి పుంఖానుపుం
ఖ కఠోరంబుగ[5]నేసె రాజు [6]రయరేఖా ధామునిన్ రామునిన్. 453

క. వడిఁ దూపు [7]లేయ గుడుసులు, పడి కార్ముక పంచశతము పరఁగ విభుఁడు సొం
పడరెఁ బరివేషచయముల, నడుమ ఖరద్యుతుల వెలయు నళినాప్తు క్రియన్. 454

వ. ఇట్లర్జునుండు [8]బాణవిలాసంబు సూపిన. 455

మ. ధరణీదేవుఁడు రాముఁ డాఢ్యుఁడు జగద్ధానుష్క రత్నంబు దు
ష్కరచాపం బొక చెక్కువెట్టి శరమున్ సంధించి పెల్లేసి భూ
వరు కోదండము లొక్క [9]చూడ్కిఁ దునిమెన్ వా డంతటం బోక వే
తరువుల్ ఱువ్వఁ గుఠారధార నఱకెన్ దద్బాహు సందోహమున్. 456

క. కరములు దునిసిన నతనికి, శిర మొక్కటి చిక్క శైలశిఖరముభంగిం
బరఁగువున నదియుఁ ద్రుంచెను, బరసూదనుఁ డైన ఘనుఁడు భార్గవుఁడు వడిన్.

1. కథంబులుగా (తం. వా.) 2. మానిన (హ.) 3. నేలంగూల్చె (హ.)
4. లత్యుగ్రాకృతిఁ (ట.) 5. నేసియార్చె (హ.) 6. జయ (తం.) 7. లెగయ (హ.)
8. బాహు (హ.) 9. మాటు (తం.)

ఆ. తండ్రి వడిన నతని తనయులు పదివేలు
దలఁగి పోయి రతనిఁ దాకఁలేక
పర భయంకరుండు భార్గవుం డంత నా
గోవుఁ గ్రేపుతోడఁ గొనుచుఁ జనియె. 458

వ. ఇట్లు హోమధేనువు మరలం దెచ్చి యిచ్చి తన పరాక్రమంబుఁ దండ్రికిం దోఁబుట్టు
వులకుఁ దెలియఁ జెప్పిన, జమదగ్ని రాముని కిట్లనియె. 459

క. కల వేల్పులెల్లఁ దమతమ, చెలువంబులు దెచ్చి రాజుఁ జేయుదు రకటా!
బలువేల్పు రాజు వానిం, జలమున నిట్లేల పోయి చంపితి పుత్రా! 460

క. తాలిమి మనకును ధర్మము, తాలిమి మూలంబు [1]ధర్మ తత్త్వంబునకున్
దాలిమి గల దని యాఁతం, డేలించును బ్రహ్మపదము నెల్లన్ మనలన్. 461

క. క్షమ గలిగిన సిరి గలుగును, క్షమ గలిగిన వాణి గలుగు సౌభ్యము లెల్లన్
క్షమగలుగఁ దోన కలుగును, క్షమ కలిగిన మెచ్చు శౌరి సదయుఁడు తండ్రీ!

క. పట్టపురాజును జంపుట, గట్టలుకన్ విప్రుఁ జంపు కంటెను పాపం
బట్టిట్టనకుము నీ వీ, చెట్ట నెడన్ తీర్థసేవ సేయుము తనయా! 463

అధ్యాయము - ౧౬

క. అని తన్నుఁ దండ్రి పనిచిన, బనిపూని ప్రసాద మనుచు భార్గవుఁడు రయం
బున నొకయేఁడు ప్రయాణము, చని తీర్థము లెల్ల నాడి చనుదెంచె నృపా!

ఉ. ఆయెడ నొక్కనాఁడు సలిలార్థము రేణుక గంగలోనికిం
బోయి ప్రవాహమధ్యమునఁ బొల్పుగ నచ్చరలేమపిండుతోఁ
దోయవిహారముల్ సలుపు దుర్లభుఁ జిత్రరథున్ సరోజమా
లాయతుఁ జూచుచుండెఁ బతియాజ్ఞ దలంపక కొంత ప్రేమతో. 465

వ. ఇట్లు గంధర్వవల్లభునిం జూచు కారణంబునఁ దడసి. 466

ఉ. అక్కట! వచ్చి పెద్దతడ వయ్యెడి హోమమువేళ దప్పె నే
నిక్కడ నేల [2]యుండితి మునీశ్వరుఁ డేమనునో యటంచుఁ దా
గ్రక్కునఁ దోయకుంభము శిరస్థలమం దిడి తెచ్చి యిచ్చి వే
మొక్కి కరంబుమోడ్చి పతి ముందట నల్లన [3] నిల్వఁ జూచుచున్. 467

1. మనకు ధన్యత్వముకుఁ (హ.) 2. యుంటి ముని యేమనునోయని భీతచిత్తయై (తం. వా.)
3. నిల్చె నల్కుచుఁ (తం. వా.)

వ. అప్పుడు. 468

క. చిత్తమున భార్య దడసిన, వృత్తాంతం బెటిఁగి తపసి వేగమ సుతులన్
మత్తం దీనిం జావఁగ, మొత్తుం డన మొత్తరై రి ముసుకుచు వారల్. 469

క. [1]కడుకొని పెండ్లముఁ జంపని, కొడుకులఁ బెండ్లాముఁ జంప గురుఁ [2]డానతి యీ
నడుగులకు నెఱిఁగి రాముం, డడు గిడకుండంగఁ ద్రుంచె నన్నలఁ దల్లిన్. 470

శా. తల్లిన్ భ్రాతల నెల్ల జంపు మనుచోఁ దాఁ జంపి రాకున్న బెం
పెల్లన్ బోవ శపించుఁ దండ్రి తన పం పేఁ జేయుడున్ మెచ్చి నా
తల్లిన్ భ్రాతల నిచ్చు నిక్కము తపోధన్యాత్మకుం డంచు వే
తల్లిన్ భ్రాతలఁ జంపె భార్గవుఁడు లేదా చంపఁ జేయాడునే. 471

వ. ఇ ట్లిధంబున. 472

క. అడ్డము చెప్పక కడపటి, బిడ్డఁడు రాముండు సుతులఁ బెండ్లము నచటన్
గొడ్డంటం దెగ నడచిన, జడ్డనఁ దలయూఁచి మెచ్చె జమదగ్ని మదిన్. 473

క. మెచ్చిన తండ్రినిఁ గనుఁగొని, చెచ్చెర నీ పడినవారి జీవంబులు నీ
విచ్చితి ననుమని మ్రొక్కిన, నిచ్చెన్ వారలను లేచి రెప్పటి భంగిన్. 474

ఆ. పడినవారి మరల బ్రతికింప నోపును
జనకుఁ డనుచుఁ జంపె [3]జామదగ్న్యుఁ
డతఁడు సంపె ననుచు నన్నలఁ దల్లిని
జనకు నాజ్ఞ నైనఁ జంపఁ దగదు. 475

వ. అంత, 476

సీ. పరశురాముని కోడి పరుగులు వెట్టిన యర్జున పుత్రకు లాత్మయందుఁ
దండ్రి మ్రగ్గుటకు సంతప్తులై పొగులుచు నింతట నంతట నెడరువేచి
తిరిగి యాడుచు నొక్క దివసమం దా రాముఁ డడవి కన్నలతోడ నరుగఁ బిదపఁ
బగ దీర్పఁ దటి యని పఱతెంచి హోమాలయంబున సర్వేశు నాత్మ నిలిపి

తే. నిరుపమ ధ్యాన సుఖవృత్తి నిలిచి యున్న
పుణ్య జమదగ్ని నందఱుఁ బొదివి పట్టి
కుదుల కుండఁగఁ దలఁ ద్రెంచి కొనుచు జనిరి
యడ్డ మేతెంచి రేణుక యడిచికొనఁగ. 477

వ. మఱియును. 478

1. కొడుకులు పెండ్లముఁ జంపమి (తం.వా.) 2. ఁడొసఁగినఁదా (హ.) 3. జామదగ్న్యతడు (హ.)

మ. జనకుం జంపిన [1]వైర మేమఱక రాజన్యాత్మజుల్ నేఁడు మీ
జనకుం జంపిరి రామ! రామ! రిపులన్ శాసింతు రమ్మంచు న
మ్మునిపై [2]వ్రాలి లతాంగి [3]మోఁదికొనియెన్ ముయ్యేడుమాఱుల్ రయం
బున రాముం డరుదెంచి యెన్నికొన నాపూర్ణాపదాక్రాంత యై. 479

వ. ఇట్లప్పుడు దల్లి మొఱవిని, జమదగ్ని కుమారులు వచ్చి, యిట్లని విలపించిరి.

క. వాకిలి వెడలవు కొడుకులు, రాకుండఁగ నట్టి నీవు రాజసుతులచేఁ
జీకాకు నొంది పోవఁగ, నీ కా శ్చెట్లాడెఁ దండ్రి! నిర్జరపురికిన్. 481

వ. అని విలపించుచున్న యన్నలం జూచి రాముం డిట్లనియె. 482

ఉ. ఏడువనేల తండ్రితను వేమఱకుండుఁడు తోడులార! [4]నే
మూఁడొగిఁ దీర్తునంచుఁ బరశు ద్యుతి భీముఁడు రాముఁ డుగ్రుఁ డై
యోడక యర్జునాత్మభవు లున్న పురంబున కేగి [5]వారు గో
డాడఁగఁ బట్టి చంపె వడి నర్జునజాతుల బ్రహ్మఘాతులన్. 483

క. ఖండించి రిపుల శిరములు, గొండలుగాఁ బ్రోగులిడియె గురు రక్తనదుల్
నిండికొని [6]పాటి యుబ్బెను, భండనమున నృపులు రిపులు భయ మంద నృపా! 485

వ. మఱియు నంతటఁ బోక,

ఆ. ఆయ్య పగతు రాముఁ డలయక రాజుల
నిరువదొక్క [7]మాఱు లరసి చంపె
జగతిమీఁద రాజశబ్దంబు లేకుండ
నూడు దీర్పలేని సుతుఁడు సుతుఁడె. 486

వ. మఱియు నారాముండు శమంతకపంచకంబున రాజరక్తంబులం దొమ్మిది మడుఁగులు కావించి, తండ్రి శిరంబుఁ దెచ్చి, శరీరంబుతోఁ గందించి, సర్వదేవమయుం డగుదేవుండు తాన కావునఁ దన్ను నుద్దేశించి, యాగంబు చేసి, హోతకుం దూర్పును, నధ్వర్యునకుఁ బడమటి దిక్కును, నుద్గాత్రున కుత్తర దిశయును, నున్నవారల కవాంతర దిశలును, బ్రహ్మకు దక్షిణభాగంబును, గశ్యపునకు మధ్యదేశంబును, నుపద్రష్టకు నార్యావర్తంబును, సదస్యులకుం దక్కిన యెడలును గలయ నిచ్చి, బ్రహ్మనది యైన సరస్వతియం దవబృథస్నానంబు నేసి, కల్మషంబులం బాసి, మేఘవిముక్తుండైన సూర్యుండునుం బోలె నొప్పుచుండె. అంత,

1. వైరము మనక (హ.) 2. వ్రాలె (హ.) 3. కొనుడు (హ.) 4. నే జూడుడు నే డటంచు (హ.) 5. సొచ్చికో, దాడకపట్టి (హ.) 6. పాసి (హ.) 7. మాటు నరసి చంపె (హ.)

క. ఆప్తుఁ డగు పుత్రువలనను, బ్రాప్తతనుం డగుచుఁ దపము బలిమిని మింటన్
సప్తర్షి మండలంబున, సప్తముఁ డై వెలుఁగుచుండె జమదగ్ని నృపా! 488

క. ఆ జమదగ్ని తనూజుఁడు రాజీవాక్షుండు ఘనుఁడు రాముఁ డధికుఁ డై
యోజను [1]వేదర్షులలో, రాజిల్లెడు మీఁది మనువు రా న వ్వేళన్. 489

ఆ. శాంత చిత్తుఁ డగుచు సంగవిముక్తుఁ డై,
భవ్యుఁ డై మహేంద్ర పర్వతమున
నున్నవాఁడు రాముఁ డోజతో గంధర్వ
సిద్ధవరులు నుతులు సేయుచుండ. 490

క. భగవంతుఁడు హరి యీ క్రియ, భృగుకులమునఁ బుట్టి యెల్ల పృథివీపతులన్
జగతీభారము వాయఁగఁ, బగఁగొని పలుమాఱు చంపె బవరమున నృపా! 491

వ. అంత గాధికి నగ్నితేజుం డగు విశ్వామిత్రుండు జన్మించి, తపోబలంబున రాజ
ధర్మంబును మాని, బ్రహ్మర్షి యై, యేకశత సంఖ్యాగణితు లగు కొడుకులం
గనియె. అయ్యెడ భృగుకులజాతుం డైన యజీగర్తుని కొడుకు ఋనశ్శేపుండు
దల్లిదండ్రులచేత హరిశ్చంద్రుని యాగపశుత్వంబునకు నమ్ముడువడి, బ్రహ్మాది
దేవతల వినుతిసేయుచు, మెప్పించి, పితృదేవతలచే బంధవిముక్తుం డైన వాని
యందుఁ గృప గలిగి, విశ్వామిత్రుండు పుత్రుల కిట్లనియె. 492

క. కన్నులఁ గంటిని వీనిని, మన్నన కొమరుండు నాకు మక్కువ [2]మీలో
నన్నన్న యనుచు నతనిన్, మన్నింపుం డనినఁ జూచి మదసంయుతు లై. 493

క. [3]ఇతఁ డన్నఁట వో మాకును, గృతకృత్యుల మైతి మనుచు గేలి యొనర్పన్
సుతులన్ మ్లేచ్ఛులు గం డని, ధృతిలేక శపించి తపసి తిరుగుడు వఱఁగన్. 494

వ. అయ్యెడ నతని శాపంబునకు వెఱచి, మధ్యముం డైన మధుచ్ఛందుం డేఁబండ్రు
దమ్ములుం దానును నమస్కరించి, తండ్రీ! నీ చెప్పిన క్రమంబున ఋనశ్శేపుండు
మాకన్న యని, నమస్కరింపంగలవార మనవుఁడు సంతసించి, మంత్రదర్శియైన
ఋనశ్శేపుని వారలయందుఁ బెద్దఁ జేసి, మధుచ్ఛందున కిట్లనియె. 495

ఆ. పాడి నెడక వీఁడె నేఁడు నీకతమునఁ
గొడుకు కలిగె నేఁడు కొడుకులార!
కడుపులార మీరు గొడుకులఁ గనుఁ డింకఁ
బ్రీతితోడ దేవరాతుఁ గూడి. 496

1. సప్తర్షులలో(క.తం.వా.) 2. మీతో (హ·); 3. ఇతఁడన్నఁట మాకఁట కట (తం.)

వ. అని పలికె: అట్లు ఋచీకుండు దేవతలచేత విడివడుటంజేసి, దేవరాతుం డయ్యె. మధుచ్ఛందుండు మొదలైన యేఁబండ్రును దేవరాతునకుఁ దమ్ములై రి. పెద్దలైన యష్టక, హారీత, జయంత, సుమదాదు లేఁబండ్రును వేఱై చనిరి. ఈ క్రమంబున విశ్వామిత్రు కొడుకులు రెండు విధంబు లైనం, బ్రవరాంతరంబు గలిగె. అని చెప్పి శుకుం డిట్లనియె.

అధ్యాయము — ౧౯

ఆ పురూరవు కొడు కగు నాయువునకు నహుషుండును, క్షత్రవృద్ధుండును, రజియును, రంభుండును, ననేనస్సు ననువారు పుట్టిరి. అందు క్షత్రవృద్ధునకుఁ గుమారుం డగు సుహోత్రునకుఁ గాశ్యుండుఁ, గుశుఁడు, గృత్సమదుఁ డను ముగ్గురు గలిగిరి. ఆ గృత్సమదునకు శునకుండును, శునకునకు శౌనకుండును, నమ్మహాత్మునకు బహ్వృచప్రవరుండును జన్మించిరి. ఆ బహ్వృచప్రవరుండు తపోనియతుం డై చనియె. కాశ్యునకుఁ గాశియుఁ, గాశికి [1]రాష్ట్రుండును, రాష్ట్రునకు [2]దీర్ఘతపుండు నుదయించిరి. 497

క. ఆ దీర్ఘతపుని కధికుఁడు, శ్రీదయితాంశమునఁ బుట్టె నేర్పం జ్వరఘ్నుఁడు ధన్వంతరి, భేదంబులు వాయు నతనిఁ గీర్తనసేయన్. 498

వ. వాసుదేవాంశసంభూతుండగు నా ధన్వంతరి, యజ్ఞభాగంబున కర్హుండు. అతనికిఁ గేతుమంతుఁడు, కేతుమంతునకు భీమరథుం, డతనికి దివోదాసుం డనం బరఁగు ద్యుమంతుం డుదయించిరి. ఆ ద్యుమంతునకుఁ బ్రతర్దనుండు జన్మించె. ఆ ప్రతర్దనుండు శత్రుజిత్తనియు, ఋతధ్వజుం డనియుం జెప్పఁబడె. అతనికిఁ గువలయాశ్వుండు సంభవించె. 499

ఆ. వసుమతీశ! వినుఁ కువలయాశ్వభూభర్త
లలితపుణ్యఘను నలర్కుఁ గనియె
నాతఁడేలె నేల నఱువదియాఱు వే
లేండ్లు వాని భంగి నేలె నెవఁడు? 500

వ. ఆ యలర్కునకు సన్నతియు, నతనికి సునీతుండు, నతనికి సుకేతనుండును, నతనికి ధర్మకేతువును, నతనికి సత్యకేతువును, నాతనికి ధృష్టకేతువును, నాధృష్టకేతువునకు సుకుమారుండును, సుకుమారునకు వీతిహోత్రుండును, వీతిహోత్రునకు భర్గుండును, భర్గునకు భార్గభూమియు జనియించిరి. 501

1. సురాష్ట్రుండు (హ.) 2. దీర్ఘతముండు (హ.)

ఆ. వాఁడు [1]తుదయుఁ గాశ్య వసుమతీశుం డాది
యైనవారు గాశు లనఁగ నెగడి
రవనిమీఁద వారా లా క్షత్రవృద్ధుని
వంశజాతు లగుచు వంశకర్య! 502

వ. మఱియు, క్షత్రవృద్ధునికి రెండవకొడు కగు *(కుశునికిఁబ్రీతియును, వానికి సంజ యుండును,సంజయునికి జయుండును,జయునికిఁ గృతుండును,[2]గృతునకు హర్య ధ్వనుండును, హర్యధ్వనునకు సహదేవుండును, సహదేవునికి భీముండును, భీము నకు జయత్సేనుండును, జయత్సేననకు సంకృతియును, సంకృతికి జయుండును, జయునికి క్షత్రధర్ముండును బుట్టిరి.వీరలు క్షత్రవృద్ధుని వంశంబునంగల రాజులు.) రంభునికి రభసుండును, రభసునకు గంభీరుండును, గంభీరునికిఁ గృతుండును గలిగిరి. ఆ కృతునికి బ్రహ్మకులంబు పుట్టె. ‡అయ్యనేనసునికి శుద్ధుండును, శుద్ధునకు శుచియు, శుచికి బ్రహ్మసారథి యైన త్రికకుత్తును జనించిరి. అతనికి శాంతరజుండు పుట్టె. అతండు విజ్ఞానవంతుండు, కృతకృత్యుండు, విరక్తుండు నయ్యె.

సీ. రజి యను వానికి రాజేంద్ర! [3]యేనూఱు కొడుకులు గలిగిరి ఘోరబలులు
వేల్పు లెల్లను వచ్చి వేఁడిన నా రజి దైత్యులఁ బెక్కండ్ర ధరణిఁ గూల్చి
నాకంబు దేవేంద్రునకు నిచ్చె నిచ్చిన రజి కాళ్ళకెఱఁగి సురప్రభుండు
వెండియు నతనికి విబుధదేహము నిచ్చి సంతోషబుద్ధి నర్చన మొనర్చె

ఆ నంత నా రజి మృతుఁడైన నతని పుత్రు
లమరవిభుఁడు దమ్ము నడిగికొనిన
నీక యింద్రలోక మేలిరి యాగభా
గములు పుచ్చుకొనిరి గర్వమంది. 504

క. †వేలుపులఱేఁడు గురుచే, [4]వేలిమిఁ బెట్టించి బలిమి వెలయఁగ నిజ దం
భోళిని రజిసుతులను ని,ర్మూలము గావించి స్వర్గముం గైకొనియెఁ. 505

1. తుదయుఁగాగ (హ.) 2. క్రతుండు (క.బ.) *ఆమూలకము † ''క్రుఱు వంశమనేనసుఃఁ'' (మూలము) 3. యాబండ్రు (క.బ.)

† క. చాల మదిఁ గినిసి చటులో
ద్వేలంబగు కలిమి బలిమి వెలయఁగ నిజదం
భోళిని.....(ద.)

4. వేలిమి దప్పించి (హ.) వేలిమివేల్పించి (తం.వా.)

వ. అది యట్లుండె. నహుషునకు యతియు , యయాతియు, సంయాతియు, నాయాతియు, వియతియుఁ, గృతియు నన నార్గురు కొడుకులు, దేహికి నింద్రియంబుల చందంబున సంభవించిరి. అందుఁ బెద్దకొడు కగు యతికి రాజ్యం బిచ్చిన, నతఁడు విరక్తుండై. 506

క. రాజ్యంబు పాపమూలము, రాజ్యముతో నొడ లెఱుంగ రాదు సుమతియుఁ
రాజ్యమునఁ బూజ్యు నెఱుఁగడు, రాజ్యము గీజ్యంబు ముక్తిరతులకు నేలా. 508

వ. అని పలికి, వాఁడు రాజ్యంబునకుం బాసి చనియె. 509

క. ఆ నహుషుఁడు మఖశతమును, మానుగఁ గావించి యింద్రమానినిఁ గవియం
బూని మునీంద్రులు మోచిన, యానముపై నుండి కూలె నహిపై నేలకా. 510

ఉ. అన్నయుఁ దండ్రియుం జన యయాతి మహీపతి యై చతుర్దిశల్
పన్నుఁగఁ గావఁ దమ్ములకుఁ బాలిడి భక్తుని కూఁతురిఁ సుసం
పన్నగుణాభిరామ వృషపర్వుని కూఁతురి నోలి నాంద్రుగా
[1]సన్నయశాలి యా [2]ధరణిచక్ర ధురంధరుఁ డయ్యెఁబేర్మితో. 511

వ. అనిన శుకుండి ట్లనియె. 513

అధ్యాయము—౧౮

—: యయాతి చరిత్ర :—

ఆ. పార్థివుఁడు యయాతి బ్రహ్మర్షి భార్గవుఁ
డల్లుఁ డగుట మామ యగుట యెట్లు
రాజు రాచకూఁతు రతిసేయఁ దగుఁ గాక
విప్రకన్య నొంద విహిత మగునె. 512

వ. అనిన శుకుండి ట్లనియె. 513

సీ. దనుజేంద్రు కూఁతురు తరళాక్షి శర్మిష్ఠ పురములో నొకనాఁడు ప్రొద్దువోక
వేలసంఖ్యను చెలుల్ వెంటరా గురుసుత యగు దేవయానితో నాట మరఁగి
పూచిన [3]యెలదోఁట పొంత జొంపము గొన్న క్రొమ్మావి చేరువ కొబఁకుఁజేరి
యందుఁ దమ్ములతేనె లాని చొక్కుచుమ్రోయు[4]నళులయుంకృతులకు నవరిపడుచు

1. సన్నయశాలియై (తం.) 2. ధరణిచక్ర మశేషము నేలె లీలతోన్ (బ.) 3. యలతోఁట (హ.) 4. నలరు (హ.)

ఆ. వలువ లూడ్చి కొలంకు వడిఁ జొచ్చి తమలోన
బెల్లు రేఁగి నీటఁ జల్లులాడ
నంది నెక్కి మౌళి నిందురోచులు పర్వ
ఱూలి వచ్చెఁ గొండచూలితోడ. 514

చ. మలహరుఁ జూచి సిగ్గుపడి మానిను లందఱు సంభ్రమంబునఁ
వలువలు గట్టుచో దనుజవల్లభు కూఁతురు దేవయాని దు
వ్వలువ ధరించి [1]ముందఱికి వచ్చినఁ జూచి యెఱిం గెఱింగి నా
వలు విది [2]యెట్లు గట్టుకొన వచ్చును [3]దానికి నంచు దెప్పుచుఁ. 515

వ. దేవయాని యి ట్లనియె. 516

శా. ఆ లోకేశు ముఖంబునం గలిగె బ్రహ్మణ్యంబు బ్రహ్మంబు నా
మే లై వైదికమార్గముల్ దెలుపుచుఁ [4]మిన్నంది రందుఁ మహా
శీలుర్ భార్గవు లందు [5]శుక్రుఁడు [6]సుధీసేవ్యుండు నే వానికిఁ
జూలఁ నా వలు వెట్లు గట్టితివి రక్షోజాత వై చేటికా! 517

క. మహిమవతు లైన [7]భూసుర, మహిళల వి త్తంబులు పెఱ మగువల కగునే
మహిఁ బసిఁడిగొలుసు లిడినఁ, విహితములే కుక్కలకు హవిర్భాగంబుల్. 518

క. మీ తండ్రి మాకు శిష్యుఁడు, మా తండ్రి గురుండు గొంతమాత్రం బైనం
బ్రీతిం గావింపక పరి, భూతం జేయుదువె తలువ పోఁడిమిఁ జెనఁటీ! 519

వ. అని భర్జించుచున్న దేవయాని పలుకులు విని, కరాళించి, మ్రోఁగుచున్న భుజంగి
పగిది నిట్టూర్పులు నిగుడించి, పెదవులు [8]గొఱుకుచు, శర్మిష్ఠ యిట్లనియె. 520

శా. భిక్షుం డై తమతండ్రి మా జనకునిఁ భిక్షించి యుండంగ సం
రక్షింపం దుది నింత యై మఱపుతో రాజ[9]ప్రసూతాకృతిఁ
రక్షోరాజ తనుజతో సుగుణతో [10]నాతో సమం బాడెడిఁ
గుక్షిస్ఫోటము గాఁగ దీనిఁ జెలు లీ కూపంబునం ద్రోవరే. 521

వ. అని పలికి. 522

1. వేగమున (హ.) 2. యేల (హ.) 3. దానవికంచు దెప్పుచుఁ (ట. డ. బ. హ.)
4. మిన్నందె నందుఁ (హ.) 5. నొప్పెడు (హ.) 6. మహాసేవ్యుండు (క. బ.) 7. అసుర (హ.) 8. విరుచుచు (క.బ.) 9. ప్రమత్తాకృతిఁ (హ.) 10. నాక్షేవముం జేసెదఁ (హ.)

ఆ. [1]బోటిపిండుచేతఁ బొదువంగఁ బట్టించి
రాజసమున దైత్యరాజ తనయ
తొడరి దేవయానిఁ ద్రోపించె వలు వీక
[2]క్రుంకి నూతిలోనఁ [3]గుదిలకొనఁగ. 523

వ. ఇట్లు నేసి, శర్మిష్ఠవోయిన వెనుక, యయాతిభూపాలుండు వేఁటమార్గంబున నడవిం దిఱుగుచు, దైవయోగంబున నా దేవయానియున్న నుయ్యి చేరం జనుదెంచి, అందు, 524

—: దేవయాని యయాతిని వరించుట :—

క. బంధువుల నెల్లఁ జీరుచు, నందు [4]జలామగ్న మధ్య యై వగచుచు ని
ర్బంధమునఁ జిక్కి [5]వ్రీడా సింధువున మునింగి యున్న చేడియఁ గనియెఁ. 525

వ. కనుంగొని. 526

శా. సప్తాంభోనిధి మేఖలావృత మహాసర్వంసహా కన్యకా
ప్రాప్తో[6]ద్య ద్వర దక్ష దక్షిణకర ప్రాలంబముం జేసి ప్రో
క్షిప్తం జేసె యయాతి [7]కట్టుకొనఁ బై చేలంబు మున్నిచ్చి ప
ర్యాప్త స్వేదజలాంగి [8]నాశిసముదాయ స్వర్గవిఁ భార్గవిఁ. 527

వ. ఇట్లు నుయ్యి వెడలించిన రాజునకు రాజవదన యి ట్లనియె. 528

మ. ననుఁ బాణిగ్రహణంబు చేసితి గదా నా భర్తవు న్నీవ దై
వనియోగం బిది [1]పౌరుషంబునకు నా వాక్యంబు సిద్ధంబు సౌ
ఖ్యనివాసు [10]న్నిను మాని యొండువరునిం గాంక్షింప నే [11]నోర్తునే
వనజం బానెడి శేఁటి యన్య కుసుమావాసం బపేక్షించునే. 529

వ. అదియునుం గాక. 530

సీ. సుగుణాఢ్య! విను నేను శుక్రుని కూఁతుర దేవయానిని దొల్లి దేవమంత్రి
తనయుండు కచుఁడు మా తండ్రిచేత మృతసంజీవనిఁ దా నభ్యసించువేళ
నతనిఁ గామించిన నతఁ డొల్ల ననవుడు నతఁడు నేర్చినవిద్య యణఁగిపోవ
[12]నతని శపించిన నతఁడు నా భర్త బ్రాహ్మణుఁడు గాకుండెడు నని శపించె

---

1. తోటిచెలులచేత దొడువంగ బట్టించి (ద.) 2. గ్రుక్కి (హ.) 3. ఁగుతిలకొనఁగ (వా.) 4. జలామగ్న నగ్నయై (చ.త.) 5. పీడా (హ.తం.వా.) 6. భరదక్ష (క.చ.); భరరక్ష (త.జ.డ.ద.) 7. ఁగట్టుఁగొనఁ (హ.) 8. నారిసముదాయాలంకృతఁ భార్గవిఁ (హ.) 9. తప్పదపురుషతావాక్యంబు సిద్ధంబు (హ.తం.వా.) 10. నినుజూచి (క.డ.) నినుఁజేరు నాఁటది పరున్ (తం.) 11. నేర్తునే (హ.) 12. నేశపించిన నాతఁ డెఱిఁగి నా భర్త (తం.)

తే. నది నిమిత్తంబు నాకు బ్రాహ్మణుఁడు గాఁడు
ప్రాణనాథుఁడ వీ వని పడఁతి వలుకఁ
దనదు హృదయంబు నెలఁతపైఁ దగులువడినఁ
దమక మొకయింతయును లేక తలఁచి చూచి. 531

మత్తకోకిల. దైవ[1]యోగముగాక విప్రసుతఁ వరించునె నా మనం
బే విధంబున నీశ్వరాజ్ఞయు నిట్టి దంచు వరించె ధా
త్రీవరుండును దేవయానిని ధీరబుద్ధులకున్ మనో
[2]భావ మొక్కటియే ప్రమాణ మధావ్య భావ్య పరీక్షకుఁ. 532

వ. ఇట్లు [3]వరించి, యయాతి చనిన వెనుక దేవయాని శుక్రునికడకుం జని, శర్మిష్ఠ చేసిన వృత్తాంతం బంతయుం జెప్పి, కన్నీరు మున్నీరుగా వగచిన. 533

క. క్రూరాత్మ్రల మందిరములఁ, [4]బౌరోహిత్యముల కుంట పాపం బీ సం
సారముకంటె శిలల్ దిని, యూరక కాపోతవృత్తి నుండుట యొప్పుఁ. 534

వ. అని వృషపర్వునికడ నుండుట నిందించుచు, శుక్రుం డా కూఁతుం దోడ్కొని పురంబు వెడలి చన, న య్యసురవల్లభుం డెఱింగి, శుక్రునివలన దేవతలఁ గెలువఁ దలఁచి తెరువున కడ్డంబు వచ్చి, పాదంబులపైఁ బడి, ప్రసన్నుఁజేసిన, నా కోపంబు మాని, శుక్రుండు శిష్యున కిట్లనియె. 535

తరల. చెలులు వేవురుఁ దాను నీ సుత చేటికైవడి నా సుతం
[5]గొలుచుచుండిన దీఱుఁ గోపము గొల్వఁ బెట్టెద వేని నీ
వెలఁదిఁ దోడ్కొని వత్తు నావుడు వేగ ర మ్మని భార్గవిం
గొలువఁ బెట్టె సురారివర్యుఁడుఁ గూఁతు నెచ్చెలిపిండుతోఁ. 536

మ. చల మిం కేలని తన్నుఁ దండ్రి వనుపఁ శర్మిష్ఠ సన్నిష్ఠతో
జలజాతాస్యలు సద్వయస్యలు సహస్రంబు న్నజస్రంబుఁ ద
[6]న్నలమఁ దాసి సుదాసి యయ్యెఁ బగ వాయఁ [7]భూరి కోపానలా
కలిత గ్లానికి దేవయానికి మహాగర్వోద్యమ స్థానికిన్. 537

వ. అంత. 538

1. యుక్తము (హ.) 2. భావమొక్కటియుఁ బ్రమాణము భావ్యభావ పరీక్షకుఁ (హ.) 3. తరించి (వా.) 4. ఁబౌరోహిత్యంబుకంటె (హ.తం.వా.) 5. కొలుచుచుండను (హ); కొలువఁ బెట్టినఁ దీఱుఁ గోపము (తం.) 6. న్మెలగఁ దాసియు దాసి యయ్యె వివిధామేయోగ్ర కోపానలా (హ.) 7. వీత చేత స్సమాకలిత గ్లానికి (క.చ.జ.డ.)

ఉ. ఆతత మైన వేడ్క దనుజాధిపమంత్రి సురారినందనో
పేత దనూభవం బిలిచి పెండ్లి యొనర్చె మహావిభూతికిన్
బ్రీతి మహోగ్రజాతికి నభీతికి సాధువినీతికిన్ సిత
ఖ్యాతికి [1]భిన్న దుష్కలహకా ర్యభియాతికి నయ్యయాతికిన్. 539

వ. ఇట్లు యయాతికి దేవయాని నిచ్చి శుక్రుండు శర్మిష్ఠాసంగమంబు నేయకుమని, నియమించి చనియె. పిదప న ద్దేవయానియు, న య్యయాతివలన యదు తుర్వసులను కుమారులం గనియె. ఒక్కరేయి నెఱంగుమాసి, దేవయాని వెలుపలనున్న యెడ శర్మిష్ఠ యెడరు వేచి, యేకాంతంబున యయాతికడకుం జని, చెఱకువింటి జోదు పువ్వుటంపర కోహటించి, తన తలంపు నెప్పిన. 530

—: శుక్రాచార్యులు యయాతికి శాపం బొసంగుట :—

ఉ. ఆ జవరాలి జూచి మన మాఁపఁగలేక మనోభవార్తఁ డై
యా జనభర్త మున్ను [2]కవి యాడినమాట దలంచి యైనఁ జే
తోజ సుఖంబులం దనిపెఁ ద్రోవఁగవచ్చునె దై వయోగముల్
రా జఁట సద్రహస్య మఁట [3]రాజకుమారిని మాన నేర్చునే. 541

వ. ఇట్లు యయాతివలన శర్మిష్ఠ గర్భంబై క్రమంబున ద్రుహ్యుండును, ననువును, పూరువును ననువారి మువ్వురు తనయులం గాంచె. అంత దేవయాని తద్వృత్తాంతంబంతయు నెఱింగి, కోపించి, శుక్రునికడకుం జని, క్రోధమూర్ఛిత యై యున్న సమయమున యయాతి వెంటం జని, యి ట్లనియె. 542

ఆ. మామ కేల చెప్ప [4]మాను సరోజాక్షి
దనుజతనుజఁ బొంది తప్పు వడితిఁ
గామి నై న నన్నుఁ గరుణింపు పతిమాట
[5]తండ్రిమాటకంటెఁ దగును నీకు. 543

వ. అని పలికి, పాదంబుల కెఱఁగిన, న య్యింతి యొడంబడక యుండె. అంత నది యెఱింగి శుక్రుం డి ట్లనియె. 544

క. నా మాటఁ ద్రోచి దానవ, భామను బొందితివి ధరణిపాలక! తగవే
యేమాట యేది రూపము, [6]కాముకులకు లోలురులకుఁ గలవే నిజముల్. 545

1. భిన్నదుఃఖ బహుకార్యభియాతికి (హ.వా.) 2. గని (హ.) 3. కుమారుని (హ.వా.); కుమారుడు (క.చ.జ.) 4. మామా సరోజాక్షి (డ.బ.తం.) 5. తండ్రి కెఱుగ జెప్ప తగవె సతికి(చ.); తండ్రి మాటకంటెఁ దగును సతికి(వా.) 6. కామినిలోలులకునెచట(హ.); కాముకులకు లోకమందు (చ.)

వ. అని పలికి, నీవు వనితాజన హేయంబై న ముదిమిం బొందెదవు. అని శపియిం
చిన, యయాతి యిట్లనియె. 546

క. మామా! నాపై కోపము, మామా! నీపుత్రియందు మానవు నాకుం
గామోపభోగ వాంఛలు, ప్రేమ రమియించి ముదిమిఁ, బిదప దాల్తు. 547

వ. అని పలికి యనుజ్ఞగొని, దేవయానిం దోడ్కొని, పురంబునకుఁ జని, పెద్దకొడు
కగు యదువుం బిలిచి, యయాతి యిట్లనియె. 548

శా. నీ తల్లిం గనినట్టి శుక్రువల నేఁ డీ జరం బొందితిఁ
నా తండ్రీ! యదు నామధేయ! తనయా! నా వృద్ధతం దాల్పవే
నీ తారుణ్యము నాకు నిమ్ము [1]తనివో నిండారఁ గొన్నేండ్లు నేఁ
జేతోజాత సుఖంబులం దిరిగెదఁ శృంగారి నై పుత్రకా! 549

వ. అనిన విని, తండ్రికి యదు విట్లనియె. 550

శా. కాంతాహేయము దుర్వికారము దురాకండూతి మిశ్రంబు హ్రీ
చ్చింతామూలము [2]పీనసాన్వితము ప్రస్వేద వ్రణాకంపన
శ్రాంతి స్ఫోటక యుక్త మీ ముదిమి వాంఛం దాల్చి నానా సుఖా
పాంతం బైన వయోనిధాన యయ్యా! తేర యీ వచ్చునే. 551

వ. అని యదుం డొడంబడకున్న, యయాతి తుర్వసు, ద్రుహ్యాదుల నడిగిన,
వారును, యదువు పలికినట్ల పలికిన, గడకొట్టు కుమారుం డైన పూరువున
కిట్లనియె. 552

ఉ. పిన్నవు గాని నీవు కడుఁ బెద్దవు బుద్ధులయందు రమ్ము నా
యన్న! మదాజ్ఞ దాఁటవు గదన్న! వినీతుఁడ వన్న! నీవు నీ
యన్నలు నెప్పినట్లు పరిహారము నెప్పకు మన్న! నా జరఁ
మన్ననఁ దాల్చి నీ తరుణిమం బొనఁగూర్పుము నాకుఁ బుత్రకా! 553

వ. అనిన విని, గురుభక్తి గుణాఢారుం డైన పూరుం డిట్లనియె. 554

శా. అయ్యా! నన్నిటు వేఁడనేల భవదీయాజ్ఞా సముల్లంఘనం
బయ్యెండఁ బరిహారముఁ నొడువ నే నన్యాయినే నీ జర
న్నెయ్యం బొప్పఁగఁ దాల్చి నా తరుణిమ న్నీ కిచ్చెదఁ బంపినఁ
[3]గయ్యం బాడెడి పుత్రకుండు గ్రిమిసంకాశుండుఁ గాకుండునే. 555

1. తనివో నిండారఁ గొన్నాళ్ళు (హ.) 2. పీనస జ్వరము (హ.); పీనసజ్వర తమ స్వేదవ్రణా
కంపన (క.బ.) 3. క్రయ్యం బాడెడి (తం.)

వ. ఆదియునుం గాక. 556

క. మునివృత్తి డయ్య నేటికి, జనపాలక! సుగతిఁ గోరు సత్పురుషులకుఁ
[1]దనుఁ గన్నతండ్రి నెప్పిన, పని చేసిన సుగతి గొంగుపసిఁడియ కాదే. 557

క. పనుపక చేయుదు రధికులు, పనిచిన మధ్యములు పొందుపఱుతురు తండ్రుల్
పనిచెప్పి కోరి పనిచిన, ననిశము మాఱాడు పుత్రు లధములు దండ్రీ! 558

వ. అని పలికి, పూరుండు ముదిమి చేకొని, తన లేఁతప్రాయంబు యయాతి కిచ్చె. అ య్యయాతియుం దరుణుండై. 559

శా. [2]ఏడుఁ దీవులు నేడు వాడలుగ సర్వేలాతలం బెల్లఁ బెఁ
వీడై [3]లోనుగ నేలుచుం బ్రజల నన్వేషించి రక్షింపుచుఁ
దోడం భార్గవి రా మనోజ సుఖ సంతోషంబులం దేలుచుఁ
గ్రీడించె న్నియతేంద్రియుం డగుచు నా [4]క్రీడావిశేషంబులఁ. 560

క. మర్మంబుల నతిసాధ్వీ, ధర్మంబుల దేవయాని దన ప్రాణేశుఁ
నర్మముల మనోవా [5]క్తను, కర్మంబుల నొండు లేక కడు మెప్పించెఁ. 561

శా. ఆకాశంబున మేఘబృందము ఘనం బై సన్న మై దీర్ఘ మై
యేకం బై బహురూప మై యణఁగున ట్లై దేవు గర్భంబులో
లోకశ్రేణి జనించుచుఁ మెలఁగుచుఁ లోపించు నా దేవు ను
శ్రీకాంతుఁ హరిఁ గూర్చి యాగములు నేనె న్నాహుషుం డిమ్ములఁ. 562

వ. మఱియును, 563

మ. చెలికాండ్రఁ గరులఁ రథమ్ముల భటశ్రేణిం దురంగమ్ములఁ
గలలోఁ గన్న ధనాళితో సమములుం గాఁ జూచుచుఁ భార్యతోఁ
బలువే లేండ్లు మనోజభోగ లహరీ పర్యా ప్తుఁ డై తేలియుఁ
బలుతృష్ణం గడఁగాన కెంతయు మహాబంధంబులఁ స్రుక్కుచుఁ. 564

అధ్యాయము— ౧౯

ప. ఒక్క దినంబున నాత్మజ్ఞానంబునం జేసి, కాంతానిమిత్తంబున మోసపోవుట
యెఱింగి, యయాతి విషాదంబు నొంది, దేవయాని కిట్లనియె. 565

1. తనకన్న తండ్రి (తం.) 2. ఏడు ద్వీపము లేడు వాడలుగ (హ.) ఏడౌ ద్వీపము (వా.)
3. పోఁడిగ నేలుచుఁ (తం.వా.) 4. క్రీడాతిరేకంబులన్ (తం.వా.); క్రీడాద్రి శైలంబులఁ. (క.బ.); క్రీడాద్రిదేశంబులన్ (డ.) 5. వాక్కుల (హ.)

యయాతి దేవయానికి బస్తోపాఖ్యాన మను వ్యాజంబున స్వవృత్తాంతమును దెలుపుట

క. మన చారిత్రమువంటిది, వినుమితిహాసంబు కలదు వృద్ధజనంబుల్
మునులును మెత్తురు నీవును, మనమున నంగీకరింపు మంజులవాణీ! 566

వ. అది యెట్టి దనిన. 567

సీ. [1]అజ మొకం డడవిలో నరుగుచు దా గర్మ ఫలమున నూతి లోపలికి జాటి
[2]లోగెడి ఛాగి నాలోకించి కామి యై కొమ్మున దరి గొంత గూల ద్రోచి
వెడలింప న చ్ఛాగి విభునిగా గోరిన నరుగాక యని తాను నదియు దిరుగ
నెన్ని యేనియుదన్ను నెంత కామించిన నన్నిటికిని భర్త యై తనర్చి

తే. వాని నేప్రొద్దు [3]రతులకు వశల జేసి
సొరిది గ్రీడించి క్రీడించి సొక్కి సొక్కి
కాము డనియెడు దుస్సహ గ్రహముకతన
జిత్త మేమఱి మత్తిల్లి చెల్ల [4]జిక్కె. 568

క. [5]వెడవింటివాని చిగురా, కడిదపుత్రేటునకు లొంగి యతిమోహితు డై
విడువక సతులం దగిలెడు, జడునకు [6]నెక్కడివి బుద్ధిచాతుర్యంబుల్. 569

వ. అంత న చ్ఛాగంబు తనపిదపం దగిలిన ఛాగీనివహంబులోపలం జూడ నొప్పెడి ఛాగియందు దగిలి, క్రీడింపం గని, నూతిలోపలం బడి వెలువడిన ఛాగి, తన పతివలని నెయ్యంబు లేకుండుటకు విన్న నై, తన మనంబున. 570

క. పలికిన పలుకులు పలుకడు, కలచు న్నవకాంత జూచి కడు సంచలు డై
నిలిచిన చోట న్నిలువడు, నిలు వెల్లను గల్ల కామి [7]నిజమరి గలడే. 571

న. అని పలికి, విడిచి చనిన, న య్యజవల్లభుండు సురతపరతంత్రు డై, మిసిమిసి యను శబ్దంబు నేయుచు, న చ్ఛాగివెంటం జని, యొడంబఱుపం జాలకుండె. అంత దానికి గర్త యైన బ్రాహ్మణుండు రోషంబున రతిసమర్థంబు గాకుండ నల్లాడుచున్న ఛాగవృషణంబులు త్రెంచివేసిన, న చ్ఛాగంబు గ్రిందబడి, వేడుకొనిన, బ్రయోజనంబు వొడగని, యోగవిదుండు గావున, బ్రాహ్మణోత్తముండు గ్రమ్మఱ న య్యజవృషణంబులు సంధించిన. 572

క. వృషణములు మరల గలిగిన, సుషముం డై ఛాగివిభుడు సుందరితోడన్
విషయసుఖంబుల బొందుచు, దృషతుది గనడయ్యె బెక్కుదివసము లయ్యెన్.

1. అజమొక్కటియు వనమందేగుచు గర్మ (హ.) 2. బోగిడి(హ.) 3. రతులను వశునిజేసి (హ.) 4. జిక్కె (హ.తం.వా.) 5. వెడవిలుతుకేలి (హ.వా.) 6. నెక్కడిది (హ.) 7. నిజమతి (హ.)

వ. అని, యి ప్రిధంబున యయాతి దేవయానికి నిజవృత్తాంతంబుఁ గథారూపంబున నెఱింగించి, యి ట్లనియె. 574

మ. *అబలా! నీ నిబిడాతి దుర్జయ సలజ్జాపాంగ భ్లంబులం
బ్రబలం బై న మనంబు భగ్నముగ నా ప్రావీణ్యముం గోలుపో
యి బలిష్ఠం డగు కాముఁ బారిఁ బడి నే [1]నెట్లోర్చెదఁ బంచిక
త్తె బడిం బాపవు, దృష్ణ యిప్పు డకటా! దీర్ఘాకృతిఁ రొప్పెడిఁ. 575

క. [2]అదలదు ప్రాణము లదలినఁ, [3]గదలదు సర్వాంగకములు గదలుచు నున్నఁ
వదలదు బిగువులు వదలినఁ దుదిలే దీ తృష్ణ దీనిఁ ద్రుంపఁగవలయుఁ. 576

క. [4]వెయ్యేం డ్లయ్యెను నీతోఁ, గ్రయ్యంబడి యున్నవాఁడ గామసుఖములన్
[5]గ్రుయ్య దొక యించుకైనఁ, [6]డయ్యదు కొనలిడియెఁ దృష్ణ [7]నవపద్మముఖీ! 577

క. ముదినెను దంతావళియును, ముదినెను కేశములుఁ దనువు ముదినెం దనకుఁ
ముదియనివి రెండు చిక్కెను, బ్రదికెడి తీపియును విషయపక్ష స్పృహయుఁ. 578

క. కడ లే దాశాలతకును, గడఁ జూడఁగఁ గానరాదు కడఁ గనిరేనిఁ
గడు ముదమున సంసారము, గడఁ గందురు తత్త్వవిదులు కమలదళాక్షీ! 579

క. మండన హాటక పశు వే, దండాశ్వ వధూ దుకూల ధాన్యాదులు పె
క్కుండియు నాశాపాశము, [8]ఖండింపఁగ లేవు మఱియుఁ గడమయ చుమ్మీ. 580

క. కామోపభోగ సుఖములు, వేమాఱును బురుషుఁ డనుభవింపుచు నున్నం
గామంబు శాంతిఁ [9]బొందదు, ధూమధ్వజుఁ [10]డాజ్యవృష్టిఁ ద్రుంగుడువడునే. 581

ఆ. అక్క తల్లి చెల్లె లాత్మజ [11]యెక్కిన
పాను పెక్కఁ జనదు పద్మనయన!
పరమయోగి కైన బలిమిని నింద్రియ
గ్రామ మధికపీడఁ గలుగఁ జేయు. 582

క. వెంగలి విత్తె [12] తిరుగక, [13]కంగారై చెడక ముక్తిఁ గాంక్షించు నతం
డంగనలతోడ విడువని, సంగడములు వదలవలయు జలజాతముఖీ! 583

వ. [14]అది గావున నేఁడుమొదలు తృష్ణాఖండనంబు నేసి, నిర్విషయుండనై, యహం కారంబు విడిచి, మృగంబులంగలసి, వనంబున సంచరించెద. పరబ్రహ్మంబు

* ఈ పద్యము 'క' ప్రతిలో లేదు. 1. నెట్లోర్తునే (తం.వా.) 2. అడలవు (హ.) 3. గదలవు (హ.) 4. వెయ్యేండ్లైనను (హ.) 5. గ్రుయ్యఁడొక (హ.) 6. డయ్యెడు (హ.) 7. శవశవ తోడఁ (హ.) 8. నిండింపఁగలేవు జగతి నిజమిది సుమ్మీ (హ.) 9. ఁబొందునె (తం.) 10. ఆజ్యధార (క.) 11. లెక్కిన (హ.) 12. తిరుగుచు (తం.హ.) 19. నంగజు లీలను ముక్తినాశించు (హ.) 14. అదియునుంగాక (హ.)

నందుఁ జిత్తంబుఁ జేర్చెద. బ్రహ్మనిష్ఠ మనుష్యులకు నాశానివారిణి యగుటం
జేసి యే నందుఁ దత్పరుండ నై, యాహార నిద్రాది యోగంబులం బరిహరిం
చెద. ఆత్మవిదుం డై, సంసారనాశంబుఁ దలంచినవాఁడె విద్వాంసుం డని
తలంచి పలికి, పూరుని యౌవనం బతని కిచ్చి, ముదిమి తాను గైకొని, విగత
లోభుం డై, నిజ భుజశక్తి పాలితం బగు భూమండలంబు విభాగించి, ద్రుహ్యా
నకుఁ బూర్వభాగంబును, యదువునకు దక్షిణ భాగంబును, దుర్వసునకుఁ బశ్చిమ
దిగ్భాగంబును, ననువునకు నుత్తర దిగ్భాగంబును సంరక్షింపుం డని యిచ్చి,
హరల సమక్షంబున, 584

క. నాలుగు చెఱఁగుల నేలయుఁ, బాలింపుం డనుచు నగ్రభవులకుఁ బంచెన్
భూలోక మేలు మనుచును, బాలార్కోదారుఁ బూరుఁ బట్టము గట్టెన్. 585

వ. ఇట్లు పూరునికి రాజ్యం బిచ్చి, పెక్కు వర్షంబులయందు ననుభూతంబు లైన,
యింద్రియ సుఖంబులు విసర్జించి. 586

క. మిక్కిలి[1]విజ్ఞానంబున, జక్కఁగ [2]దిగవిడిచి వైరి షడ్వర్గంబున్
జెక్కలు వచ్చిన విహగము, గ్రక్కున నీడంబు విడుచు కరణి నుదితుఁ డై.

క. కారుణికోత్తముఁ డగు హరి, కారుణ్యము కతన నతఁడు ఘనుఁ డై గెలిచెన్
గ్రూరము లగు విషయంబుల, నూరక గెలువంగ శక్తుఁ డొక్కఁడు గలఁడే. 588

వ. మఱియు, నిర్మ్మలిత సకల సంగుం డై, సత్వ రజ స్తమో గుణంబులం దిగనాడి
నిర్మలం బై, పరమం బైన వాసుదేవాభిధాన బ్రహ్మంబునందు యయాతి
భూపాలుండు [3]స్వతస్సిద్ధ యైన భాగవత గతిం జెందె. అంత, 589

సీ. ప్రాణేశుఁ డాడిన పలుకులు నగవులుగాఁ జూడ కంతరంగమున నిలిపి
పథికు లై పోవుచుఁ బానీయశాలలఁ జల్లఁగా నుండెడి జనుల యట్ల
సంసారమునఁ గర్మసంబంధు లై వచ్చి యాలు బిడ్డలు మగం డనుచుఁ గూడి
యుండుట గాని సంయోగంబు నిత్యంబు గా దీశమాయా ప్రకల్పితంబు

తే. దీని విడుచుట తగవని తెగువ మెఱసి
నిద్ర సాలించి మేలొక్కన్న [4]నేర్పు చాలఁ
గలిగి భార్గవి సర్వసంగముల విడిచి
హరి [5]పదధ్యాన యై ముక్తి కరిగె నధిప! 590

1. సుజ్ఞానంబున (తం.వా.కి.) 2. తెగనడిచి (తం.వా.) 3. సర్వసిద్ధియైన (హ.) 4. నెలవు (హ.) : "స్వప్నోపమ్యేన" అని మూలము (19-28) 5. పరాధీనయై (హ.తం.వా.)

వ. అని, యిట్లు యయాతి చరితంబు చెప్పి, భగవంతుండును, సర్వభూత నివాసుండును, శాంతుండును, వేదమయుండు నైన వాసుదేవునకు నమస్కరించెద. అని, శుకుండిట్లనియె.

అధ్యాయము — ౨౦

క. భారత! నీవు జనించిన, పూరుని వంశంబునందుఁ బుటిన హరిన్
జారుయశోలంకారుల, ధీరుల వినుపింతు నధిక తేజోధనులన్. 592

వ. పూరునకు జనమేజయుండు,జనమేజయునకుఁ బ్రాచిన్వాంసుఁడతనికిఁబ్రవిరోధనమన్యు, వతనికిఁ జారువు వుట్టె. ఆ చారునకు సుద్యువు, సుద్యువునకు బహుగతుండును, బహుగతునకు శర్యాతి, శర్యాతికి సంయాతి, సంయాతికి రౌద్రాశ్వుండు, రౌద్రాశ్వునకు ఘృతాచి యను నచ్చర లేమయందు ఋతేపువు, కక్షేపువు, *స్థలేపువు. కృతేపువు, జలేపువు. సన్నతేపువు, ధర్మేపువు, సత్యేపువు, వ్రతేపువు,వనేపువు అను వారు,జగదాత్మ భూతుండైన ప్రాణునకు నింద్రియంబుల చందంబునఁ బదుగురు కొడుకులు జన్మించిరి. అందు ఋతేపునకు నంతిసారుండు, నంతిసారునకు సుమతియు, ధ్రువుండు, నప్రతిరథుండు, నన మువ్వురను బుట్టిరి. అందు నప్రతిరథునకుఁ గణ్వుం,డా కణ్వునికి మేధాతిథి, యతనికి బ్రస్కన్వుండు మొదలగు బ్రాహ్మణులు జన్మించిరి. ఆ సుమతికి రైభ్యుండు, రైభ్యునకు దుష్యంతుండు పుట్టి, 593

క. పారావార పరీతో, దార ధరాభారదక్ష దక్షిణహస్త
శ్రీ రాజిల్లఁగ నొకనాఁ, డా రాజేంద్రుండు వేఁటయం దభిరతుఁ డై. 594

క. గండక కంఠీరవ భే, రుండ శళ వ్యాళ కోల రోహిష రురు వే
దండ వ్యాఘ్ర [1]మృగాదన, చండ శరభ శల్య భల్ల చమరాటవులన్. 595

క. చప్పుడు సేయుచు మృగముల, రొప్పుచు నీరములయందు [2]రోయుచు వలలం
ద్రిప్పుకొని పడఁగఁ జోపుచుఁ, దప్పక యేయుచును వేఁటతమకం బొప్పన్. 596

క. మృగయూథంబుల వెంటను, మృగలాంఛన సన్నిభుండు మృగయాతురుఁ డై
మృగయులు గొందఱుఁ గొలువఁగ,మృగరాజ పరాక్రమంబు మెఱయఁగవచ్చెన్.

వ. ఇట్లు వచ్చి వచ్చి,యై వయోగంబునఁ గణ్వమహాముని తపోవనంబు చేరంజని.598

* "సలేపుశ్చ" అని మూలము (20-4)
1. మృగాధిక (హ.) 2. రోజుచు (హ.)

సీ. ఉరుతర శ్రాంతాహి యుగళంబులకు, బింభముల విసరెడి కేకి ముఖ్యములను
[1]గరుణతో మదయుక్త కలభంబులకు మేత లిడుచు ముద్దాడు మృగేంద్రములను
ఘన మృగాదనములు గాపుగా లేళ్ళతో రతులు సాగించు సారంగములను
నునుపుగా హోమధేనువుల కంఠంబులు దువ్వుచు [illegible]
తే. [2]దారి కలహించు [3]మూషిక దంపతులకు
[4]మైత్రి నంకించు మార్జాల మల్లములను
మఱియు జాతివైరంబులు మాని కూడి
కలసి క్రీడించు మృగములఁ గాంచె నతఁడు. 599

క. ఇత్తెఱఁగున మృగజాతుల, [5]పొత్తులు మే మెఱిఁగి మునుచు భువిన్ భుఁడుం
జిత్తములోపల నా ముని, సత్తము సద్వృత్తమునకు నిలయము వడుచున్. 600

క. హల్లక బిసరుహ సరసీ, కల్లోలోత్ఫుల్ల యూథికా గిరిమల్లీ
మల్లీ మరువక కురవక, సల్లలితానిలమువలన సంతుష్టుం డై. 601

వ. దుష్యంతుండు వచ్చు నవసరంబున. 602

క. ఇం దిందిరాతి సుందరి, యిందిందిర చికుర యున్న దిం దిం ద ఋభం
బిం దిందువంశ యనుక్రియ, నిందీవరవీథి మ్రోసె నిందిందిరముల్. 603

క. మా కందర్పుని [6]శరములు, మాకందము లగుటఁజేసి మాకందంబుల్
మా కందము లను కైవడి, మాకందాగ్రముల బికసమాజము నిలిచెన్. 604

వ. అంత. 605

క. ఇందున్న కణ్వమునికిని, వందన మొనరించి తిరిగి వచ్చెద ననుచుం
బొందుగ [7]ననుచరులను దా, నందఱ నందంద నిలిపి యట చని మ్రోలన్. 606

శా. ఆ కణ్వాశ్రమమందు నీరజనివాసాంత ప్రదేశంబులన్
మాకందంబుల నీడఁ [8]బుష్పలతికా మధ్యంబునన్ మంజు రం
భాకాండాంచిత శాలలోఁ గుసుమ సంపన్న [9]స్థలిన్ జూచె నా
భూకాంతుండు శకుంతల [10]న్నవనటత్ భ్రూపర్యట త్కుంతలన్. 607

క. దట్టపుఁ దుఱుమును మీఁదికి, మిట్టించిన చన్నుఁగవయు [11]మిటిమిటి చూడ్కుల్
నట్టాడు నడుముఁ దేనియ, లొట్టెడు మోవియును మనము నూరింపంగన్. 608

1. కరిణు లొల్లని కుంభి కలభంబులకు మేఁత (తం. క.) 2. దార (హ. తం. వా.)
3. నుందుర (తం. వా.) 4. మత్తిని (హ.తం.వా.) 5. పొత్తుల మేమఱునుఁజూచు (హ.)
6. సాయక (హ.) 7. సన్నలమాన్యుల (క.) 8. కల్పలతికా (హ.తం.వా.) 9. స్థితిఁ (హ.)
10. నవనవభ్రూ (తం.) 11. మిఱుమిఱు (తం.వా.)

వ. అంత నా రాజకుమారుం డలరుటమ్మల విలుకాని వెడవింట ఘణఘణాయ
మానలై మ్రోయు ఘంటలకుం [1]బబ్బరించి, తన మనంబున. 609

శా. వన్యాహారములన్ జితేంద్రియత నావాసించు నా కణ్వు డీ
కన్యారత్నము నేగతిం గనియెడిం గా దీ కురంగాక్షి రా
జన్యాపత్యము గాఁగ నోపు నభిలాషం బయ్యె గాదేని [2]నే
యన్యాయ క్రియలందుఁ బౌరవుల కెం దాశించునే చి తముల్. 610

క. అడిగిన నృపసుతఁ గా నని, నొడివెడినొ కదే మనంబు [3]నొవ్వ నని విభుం
డుడురాజ వదన [4]నడుగఁగఁ, [5]దడుమన యొకకొంత ప్రొద్దు తడఁబడఁజొచ్చెన్.

వ. మఱియు నెట్టకేలకుఁ దన చి త్త [6]సంచలనంబు సత్యంబుగాఁ దలంచి యి ట్లనియె.

క. భూపాలక కన్యక వని, నీపైఁ జి త్తంబు నాఁటె నీ వా రేరీ
[7]నీ పే రెవ్వరు నిర్జన, భూపర్యటనంబు తగవె పూర్ణేందుముఖీ! 613

వ. అని పలుకుచున్న రాజకుమారుని[8]వదనచంద్ర చంద్రికారసంబు నేత్రచకోరంబుల
వలనఁ ద్రావుచు, న య్యువిద విభ్రాంత యై యున్న సమయంబున. 614

క. కంతేకాలుని చేతన్, గుంతితుఁ డగు పెట్టు మఱుఁడు కుసుమాస్త్రంబుల్
లుంఠించి గుణనినాదము, [9]ఠం ఠ మ్మన బాల నేనె తవతవ [10] గదురన్. 615

వ. ఇట్లు వలరాజు వాఁడి [11]క్రొవ్విరి కోలల వేఁడిమిఁ దాలిమి పోఁడిమి నెడి, యా
వాలుఁగంటి యి ట్లనియె. 616

మ. అనివార్యప్రభ మున్న మేనకయు విశ్వామిత్ర భూభర్తయున్
గని రా మేనక డించిపోయె [12]నడవిన్ గణ్వుండు నన్నింతగా
మనిచెన్ సర్వము నా మునీంద్రుఁ డెఱుఁగున్ మద్భాగధేయంబునన్
నినుఁ గంటిం బిదపం గృతార్థ నగుదుఁ నేఁడీ వనాంతంబునన్. 617

క. నీ వారము ప్రజ మేమును, నీవారముఁ బూజ గొనుము [13]నిలువుము నీవుఁ
నీ వాడును మా యింటను, నీ వారాన్నంబుఁ [14]గొనుఁడు నేఁడు నరేంద్రా!

వ. అని పలికిన, దుష్యంతుండు మెచ్చి, మచ్చెకంటి యిచ్చ యెఱింగి యి ట్లనియె.

---

1. బంటించి (తం.వా.క.చ.) 2. నీ యన్యాయత్తములందుఁ బౌరవుల కెట్లాశించునే (హ.) నే యన్యాయ...కిట్లాశించునే (తం.) 3. నొప్పనని (హ.) 4. నడుగక (హ.వా.) 5. నడుమస నొకకొంత (హ.); దడుమునఁబడి (తం) 6. సంచారంబు (తం.వా.) 7. నీ పేఱిది నిర్జనవన (హ.) 8. వదనచంద్రికా రసంబు (హ.తం వా.) 9. ఠంఠమ్మని (హ.) 10. లేమిఁ (హ.) 11. కొవ్వాడి (హ.) 12. నటనీ(హ.) 13. నేడిట (హ.) 14. ఁగుడుడు (హ.)

ఆ. రాజతనయ వగుదు [1]రాజీవదళనేత్రి!
మాట నిజము [2]లోనిమాట లేదు
తనకు సదృశుఁ డైన [3]తరుణునిఁ గైకొంట
రాజసుతకుఁ దగవు రాజవదన! 620

వ. అని మఱియుఁ దియ్యని నెయ్యంపుఁ బలుకులవలన న య్యువిద నియ్యకొలిపి.

క. బంధుర యశుఁడు జగన్నుత, సంధుఁడు దుష్యంతుఁ డుచిత సమయజ్ఞుం డై
గంధగజ గమన నప్పుడు, గాంధర్వవిధిన్ వరించె గహనాంతమునన్. 622

—: భరతుని చరిత్రము :—

వ. ఇ ట్లిద్ధంబున నమోఘ వీర్యుం డగు నా రాచపట్టి,తపసిరాచూలికిఁ జూలు నిలిపి. మఱునాఁడు తన వీటికిం జనియె. ఆ య్యింతియుం గొంతకాలంబునకుఁ గొడుకుం గనినం, గణ్వమునీంద్రుఁ డా రాచపట్టికి జాతకర్మాది మంగళాచారంబు లొనర్చె. ఆ డింభకుండును దినదినంబునకు బాలచంద్రుండునుం బోలె నెదుగుచు, 623

క. కుంఠితుఁడు గాక వాఁ డు, త్కంఠం దన పిన్ననాఁడె కణ్వవనచరత్
కంఠీరవ ముఖ్యంబుల, కంఠములన్ బట్టి యడుచుఁ [4]గట్టుల విడుచున్. 624

వ. అంత నా కణ్వమునీంద్రుండు బాలకుం జూచి శకుంతల కి ట్లనియె. 625

ఉ. పట్టపురాజు నీ మగఁడు పాపఁడు నన్నిట నెక్కు డంతకున్
బట్టపు దేవి వై [5]గరిమ బాగుగ నుండక [6]పాఱువారితో
[7]గట్టు వనంబులో నవయఁగా బనిలే దిటఁ దర్లి పోఁగదే
[8]పుట్టిన యిండ్లు మాని పతిఁ బొందక యి ట్లనిశంబు నుందురే. 626

వ. అనిన నియ్యకొని. 627

క. ఆ పిన్నవాని నతుల, వ్యాపారు సుదారు వైష్ణవాంశోద్భవునిం
జూపెద నంచు శకుంతల, భూపాలుని కడకు వచ్చెఁ బుత్రునిఁ గొనుచున్. 628

వ. వచ్చి దుష్యంతుం డున్న సభామంటపంబునకుం జని నిలిచి యున్నయెడ. 629

1. నేత్ర (తం.వా.) 2. లోనిమాటులేదు (తం.క.); లోని మాటులేల (ద);లోనిమాటలేల (చ.); లోనిమాటులేక (ట.) 3. తనయుని (హ.) 4.కాననవీథిన్ (హ.) 5. గఱువబాగున (తం.వా.) 6. వారివారితో (హ.) 7. కట్ట (త.); 8. పుట్టిన యిండ్లమానినులు పోరచిగా ననిశంబు నుందురే (క.తం.వా.) 9. మండపంబునకు (తం.వా.)

మ. [1]వలకేలఁ గురు చక్రరేఖయుఁ బదద్వంద్వంబునం బద్మ రే
ఖలు వొప్పారఁగ [2]విందువచ్చిన రమాకాంతుండు నాఁ గాంతి న
గ్గల మై యున్న కుమారు మారసదృశాకారుఁ విలోకించి తాఁ
బలుకం డయ్యె విభుం డెఱింగి సతి విభ్రాంతాత్మ యై [3]వందురఁ. 630

వ. ఆ సమయంబున. 631

మ. అదె నీ [4]వల్లభ వాఁడు నీ సుతుఁడు భార్యాపుత్రులఁ [5]బాత్రులఁ
వదలంగా దలనాటి కణ్వవనికా వైవాహికారంభముల్
మది నూహింపు శకుంతలా వచనముల్ మాన్యంబు లౌ భూవరేం
ద్ర! దయం జేకొను మంచు మ్రొనెను వియద్వాణీ వధూ వాక్యముల్. 632

వ. ఇ ట్లశరీరవాణి సర్వభూతంబులకుఁ దేటపడ భరింపు మని పలికిన, నాకుమారుండు భరతుం డయ్యె. ఆ రాజు రాజవదన నంగీకరించి, తనూభవుం జేకొని, కొంత కాలంబు రాజ్యంబుఁజేసి పరలోకంబునకుం జనియె. తదనంతరంబ, 633

క. రెండవ హరిక్రియ ధరణీ, మండల భారంబు నిజ సమంచిత బాహా
దండమున నిలిపి తనకును, భండనమున నెదురులేక భరతుం డొప్పెఁ. 634

వ. మఱియు నా దౌష్యంతి, యమునాతటంబున దీర్ఘతపసుండు పురోహితుండుగా డెబ్బది యెనిమిదియును, గంగాతీరంబున నేఁబది యయిదును, నిట్లు నూట ముప్పదిమూఁ డశ్వమేధ యాగంబులు సదక్షిణంబులుగా వొనర్చి, దేవేంద్ర విభవంబున నతిశయించి, పదుమూఁడువేలు న్నెనుబదినాలుగు కదుపు *[ధేనువులు గలయది ద్వంద్వం బనం బరగు. అట్టి వెయ్యి ద్వంద్వంబుల పాఁడిమొదవుల] క్రేపులతోడ నలంకార సహితలం జేసి, వేవురు బ్రాహ్మణుల కిచ్చి, [6]మహాపుణ్య తీర్థకూలంబున విప్రముఖ్యులకు రత్నభూషణ శోభితంబు లై, ధవళదంతంబులు గల [7]నల్లని యేనుంగులఁ బదునాలుగు లక్షలొసంగె. దిగ్విజయకాలంబున †శక, శబర, బర్బర, కష, కిరాతక, హూణ, మ్లేచ్ఛ దేశంబుల రాజుల పీచం బడంచి, రసాతలంబున రాక్షస కారాగృహంబు లం దున్న వేల్పుల గరితలం బెక్కండ్ర విడిపించి తెచ్చి, వారల వల్లభులం గూర్చె. త్రిపురదానవుల జయించి, నిర్జరుల నిజమందిరంబుల నునిచె. అతని రాజ్యంబున గగన ధరణీతలంబులు ప్రజలు గోరిన కోరిక లిచ్చుచుండె. ఇ ట్వివిధంబున. 635

1. వలకేల న్నురుచక్ర రేఖయు (క.తం) 2. నిందు వచ్చిన (హ.); నందువచ్చిన (హ.) 3. యుండగఁ (హ.) 4. వల్లభి(హ.) 5. భ్రాతలన్ (హ.) * తా.ప. ప్రతులలో లేదు. 7. మహాహ్రదంబను (హ.) 8. దంతావళులం (హ.) †"కిరాతహూణాఁ యవనా నాంధ్రాఁ వంగాఁ శకాఁకశాఁ" (20-33) మూలము.

ఆ. సత్యచరితమందుఁ జలమందు బలమందు
భాగ్యమందు లోకపతులకంటె
నెక్కు డైన పేర్మి నిరువదియేడు వే
లేండ్లు ధరణి భరతుఁ డేలె నధిప ! 636

క. అర్థపతికంటెఁ గలిమిఁ గృ, తార్థం డై యతుల శౌర్య మలవడియు నతం
డర్థములును బ్రాణములును, వ్యర్థము లని తలఁచి శాంతుఁ డయ్యె నరేంద్రా. 637

క. భరతుని భార్యలు మువ్వురు, వరుసం బుత్రకులఁ గాంచి వల్లభుతోడన్
సరి గా రని తోడ్తోడను, శిరములు దునుమాడి రాత్మశిశువుల నధిపా ! 638

వ. ఇట్లు విదర్భరాజపుత్రికలు శిశువులఁ జంపిన, భరతుండపుత్రకుండై మరుత్స్తోమం
బను యాగంబు పుత్రార్థియై చేసి, దేవతల మెప్పించె, అ య్యవసరంబున. 639

సీ. అన్నయిల్లాలిఁ జూలాలిని మమతాఖ్యఁ జూచి బృహస్పతి సురతమునకుఁ
దొరఁకొని పైఁబడ్డఁ దొల్లి గర్భంబున నున్న భాలుఁడు భయం బొదవి వలదు
తగ దని మొఱ నేయఁ దమకంబుతో వాని నంధుండ వగు మన్న నలిగి వాఁడు
యోనిలోపలి [1]వీర్య మూడఁదన్నిన నేలఁ బడి బిడ్డఁ డై యున్నఁ బాయలేక

ఆ. నితనిఁ బెంపు కొడుకు లిరువురు జన్మించి
రనుచు వెలయఁ జేయు మనిన మమత
బెంపఁజాల నీవ పెంపు భరింపు మీ
ద్వాజు ననుచుఁ జనియె దాని విడిచి. 640

వ. [2]ఇ ట్లుచథ్యనిభార్య యగు మమతయు, బృహస్పతియు శిశువుం గని, ద్వాజుం
డైన వీని నీవ భరింపు మని, వదినె మఱందులు దమలో నొండొరువులం
బలికిన కారణంబున వాఁడు భరద్వాజుం డయ్యె. గర్భస్థుం డైనవాఁడు బృహస్పతి
శాపంబున దీర్ఘతముం డయ్యె. అంత నా బృహస్పతియు, మమతయు నుదయిం
చిన వాని విడిచి, నిజేచ్ఛం జనిన, మరుత్తులు వానిం బోషించి, పుత్రార్థి యైన
భరతున కిచ్చిరి. భరతుండును, వానిఁ జేకొనియె. వితథంబైన భరతవంశమునకు
నా భరద్వాజుండు వంశకర్త యగుటం జేసి, వితథుం డనం బరఁగె. ఆ వితథునికి
మన్యువు, మన్యువునకు బృహత్క్షత్ర జయ మహావీర్య నర గర్గు లనువా రేవురు
సంభవించిరి. అందు నరునికి సంకృతి, సంకృతికి గురుండు, రంతిదేవుం డన
నిరువురు జన్మించిరి. అందు,

1. వీర్యమురలఁ దన్నిన (ఎం.) 2.ఇట్లురుచథ్యసి (హ.)

అధ్యాయము - ౨౯

—: రంతిదేవుని చరిత్రము :—

సీ. రాజవంశోత్తమ ! రంతిదేవుని కీర్తి [1]యెల్లఁ జెప్పఁగఁబడు నిందు నందు
నా రాజు దన సంచితార్థంబు లన్నియు నెడపక దీనుల కిచ్చియిచ్చి
సకుటుంబుఁ డై ధైర్యసంయుతుం డై పేద యై కూడు నీరు లే కధమవృత్తి
నెందేని నలువదియెనిమిది దివసముల్ చరియింప నొకదివసఁబు రేపు

ఆ. నెయ్యి పాయసంబు నీళ్ళును గలిగిన
బహు కుటుంబభార భయముతోడ
నలసి నీరువట్టు నాఁకలియును మిక్కి-
లొదవఁ జూచి కుడువ నుత్సహించె. 642

వ. అ య్యవసరంబున, 643

సీ. అతిథి భూసురుఁ డొక్కఁ డాహార మడిగినఁ గడపక ప్రియముతోఁ గారవించి
హరిసమర్పణ మంచు నన్నంబులో సగ మిచ్చిన భుజియించి యేగె నాతఁ
డంతలో నొకశూద్రుఁ డశనార్థి యై వచ్చి పొటసూప లే దనఁబోక తనకు
నున్న యన్నములోన నొకభాగ మిచ్చిన సంతుష్టుఁ డై వాఁడు సనిన వెనుక

ఆ. కుక్కఁగమియుఁ దాను నొక్కఁ డేతేర నా
యన్న శేష మిచ్చి [2]స న్నయమున
వాని మ్రొక్కి పంప వరుసతోఁ జండాలుఁ
డొక్కఁ డరుగుదెంచి చక్క నిలిచి. 644

క. హీనుఁడఁ జండాలుండను, మానవకులనాథ ! దప్పి మానదు నవలం
బోనేర నీకుఁ జిక్కిన, పానీయము నాకుఁ బోసి బ్రతికింపఁగదే. 645

వ. అనిన వాని దీనాలాపంబులకుఁ గరుణించి, రాజి ట్లనియె. 646

ఉ. అన్నము లేదు [3]కొద్ది మధురాంబువు మాత్రము ద్రావ వన్న రా
వన్న ! శరీరధారులకు నాపద వచ్చిన వారి యాపదల్
గ్రన్ననఁ [4]దాల్చి వారికి సుఖంబులు నేయుటకంఁ బె నొండు మే
లున్నదె నాకు దిక్కు పురుషోత్తముఁ డొక్కఁడ సుమ్మ పుల్కసా. 647

వ. అని పలికి. 648

1. యేలచెప్పఁగ వినుమిందునందు (తం.వా.) 2. సన్నయంబు, లాడిమ్రొక్కిపంప నోడక(క.చ.ట.తం.వా.) 3. కొన్ని మధురాంబువు లున్నవి త్రాపుమన్న (తం.వా.) 4. మాన్చి (తం.వా.)

మ. బలవంతం బగు నీరువట్టున నిజప్రాణాంత మై యున్నచో
నలయం డేమియు వీని హృజ్జ్వరము [1]నాయాసంబు ఖేదంబు నా
జలదానంబున నేఁడు మాను ననుచుఁ సర్వేశ్వరాధీనుఁ డై
జలముల్ వోనెను రంతిదేవుఁడు దయం జండాలపాత్రంబునఁ. 649

వ. తదనంతరంబున, బ్రహ్మాదిదేవతలు సంతోషించి, రంతిదేవునికి మేలు నేయం
దలంచి, నిజాకారంబులతో ముందట నిలువంబడి, యా రాజు ధైర్యపరీక్షార్థంబు
దమ చేసిన వృషలాదిరూపంబు లగు విష్ణుమాయ నెఱింగించిన, నా నరేంద్రుం
డందఱికి నమస్కరించి. 650

క. వారల నేమియు నడుగక, నారాయణభక్తి తన మనంబున వెలుఁగఁ
ధీరుం డాతఁడు మాయా, పారజ్ఞుం డగుచుఁ బరమపదముం బొందెఁ. 651

క. ఆ రాజర్షిని గొలిచిన, వారెల్లఁ దదీయ యోగవైభవమున శ్రీ
నారాయణచింతనులై, చేరిరి యోగీశు లగుచు సిద్ధపదంబుఁ. 652

వ. ఇట్లు రంతిదేవుండు విజ్ఞానగర్భిణి యగు భక్తివలనఁ బరమపదంబునకుం జనియె.
అంత గర్గునకు శిని జన్మించె. శినికి గార్గ్యుండు గలిగె. ఆతనినుండి బ్రాహ్మణ
కులం బయ్యె. మహావీర్యునికి [2]నురుక్షయుండు, నురుక్షయునకుఁ ద్రయ్యారు
ణియు, కవియుఁ, బుష్కరారుణియు ననుమువ్వురు సంభవించిరి. వారు బ్రాహ్మణు
లై చనిరి. బ్రహ్మక్షత్రునికి సుహోత్రుండును, సుహోత్రునికి హస్తియు జనిం
చిరి. అతండు దనపేర హస్తినాపురంబు నిర్మించె. ఆ హస్తికి నజమీఢుండును,
ద్విమీఢుండును, పురుమీఢుండును నన ముగ్గురు జనియించిరి. అందు నజ
మీఢుని వంశంబునఁ బ్రియమేధాదులు గొందఱు పుట్టి, బ్రాహ్మణు లై చనిరి. అ
య్యజమీఢునికి బృహదిషువు, నతనికి బృహద్ధనువు, నతనికి బృహత్కాయుండు,
నతనికి జయద్రథుండు, అతనికి విశ్వజిత్తు, విశ్వజిత్తునకు సేనజిత్తు, సేనజిత్తు
నకు రుచిరాశ్వుండు, దృఢహనువు, కాశ్యుండు, వత్సుండు నన నలుగురు జని
యించిరి. అందు రుచిరాశ్వునకుఁ బ్రాజ్ఞుండు, నతనికిఁ బృథుసేనుండును, బృథు
సేనునికిఁ బారుండును, వానికి నీపుండును, నీపునికి నూర్వురు కొడుకులును
బుట్టిరి. మఱియును, 653

ఆ. శుకుని కూఁతు రైన సుందరి సత్కృతిఁ
బొందువేడ్క నీపభూవిభుండు
విమల యోగవిత్తు విజ్ఞానదీపితో
దార[3]చిత్తు బ్రహ్మదత్తుఁ గనియె. 654

1. నారాటంబు (హ.) 2. సురక్షయుండు (తం.) 3. విత్తు (హ.)

వ. బ్రహ్మదత్తుండు, జై గిషవ్యోపదేశంబున,యోగతంత్రంబున జేసి [1]గోదేవి యను భార్యవలన విష్వక్సేనుండను కుమారునిం గనియె. విష్వక్సేనునకు నుదక్సేనుండు, నుదక్సేనునకు భల్లాదుండు. వీరలు బార్హదిషపు లను రాజు లైరి. ద్విమీఢునకు యమీనరుండు, యమీనరునికి గృతిమంతుండు, కృతిమంతునికి సత్యధృతి, సత్యధృతికి దృఢనేమి, దృఢనేమికి సుపార్శ్వకృత్తు, సుపార్శకృత్తునకు సుపార్శ్వుండు, సుపార్శ్వునకు సుమతి, సుమతికి సన్నతిమంతుండు జనించిరి. సన్నతిమంతు కొడుకు కృతి యనువాడు, హిరణ్యనాభునివలన యోగమార్గం బెఱింగి, శోకమోహంబులు విడిచి, తూర్పుదేశంబున సామసంహిత పఠియించె. అతనికి నుగ్రాయుధుండు, నుగ్రాయుధునకు క్షేమ్యుండు, క్షేమ్యునకు సువీరుండు, సువీరునకు బురంజయుండు, బురంజయునకు బహురథుండు జన్మించిరి. హస్తి కొడుకు పురుమీఢునకు సంతతి లేదయ్యె. అ య్యజమీఢునికి నళిని యను భార్య యందు నీలుండు, నీలునికి శాంతి, శాంతికి సుశాంతి, సుశాంతికి బురుజుండు, పురుజునికి నర్కుండు, నర్కునికి భర్మ్యశ్వుండు, భర్మ్యశ్వునకు ముద్గల యవీనర బృహదిషు కాంపిల్య సృంజయు లనువా రేవురు పుట్టిరి. 655

క. మించిన భర్మ్యశ్వుడు సుత, పంచకమును జూచి విషయపంచకమును వ
ర్జించితి మే మని పల్కిన, బాంచాలురు నాగ సుతులు పరగిరి ధరణిన్. 656

వ. అంత ముద్గలుని నుండి, బ్రాహ్మణ కులంబై ముద్గలగోత్రంబు నా నెగడె. భర్మ్యశ్వ పుత్రుండైన యా ముద్గలునికి దివోదాసుండు, నహల్య యను కన్యక యునుం బుట్టిరి. అహల్యయందు గౌతమునికి శతానందుండు పుట్టె. శతానందునికి ధనుర్వేద విశారదుం డైన [2]సత్యధృతి వుట్టె. అతనికి శరద్వంతుండు వుట్టె. అతం డొక్కనాడు వనంబున నూర్వశిం గనిన, నతనికి రేతఃపాతం బై, తద్వీర్యంబు శర స్తంబంబునం బడి, మిథునం బైన సమయంబున. 657

క. చపలరతి శంతనుం డను, నృపవరుఁ డడవికిని వేఁట నెపమునఁ జనుచుం
గృపతో శిశుయుగముం గని, కృపియుం గృపుఁ డనుచుఁ దెచ్చి గృహమునఁ
బెంచెన్. 658

అధ్యాయము — ౨౨

వ. ఆ కృపి ద్రోణునకు భార్య యయ్యె. దివోదాసునకు మిత్రాయువు, మిత్రా యువునకుఁ జ్యవనుండు, చ్యవనునకు సుదాసుండు, సుదాసునకు సహదేవుండు, సహదేవునకు సోమకుండు,సోమకునకు సుజన్మకృత్తు,సుజన్మకృత్తునకునూర్వురు

1. సరస్వతి (క.) 2. సత్యధృతిపుట్టె నతం డొక్కనాఁడు (హ.లం.వా.)

కొడుకులుం గలిగిరి. *(వారిలో జంతు వనువాఁడు జ్యేష్ఠుండు.) కడచూలు
[1]పృషదుండు. పృషదునకు ద్రుపదుంచు, ద్రుపదునకు ధృష్టద్యుమ్నుడు లయిన
కొడుకులును, ద్రౌపదియను కూఁతురుం గల్గిరి. ధృష్టద్యుమ్ననకు ధృష్టకేతువు
వుట్టె. వీరలు పాంచాల రాజు లని యెఱుంగుము. మఱియు, న య్యజమీఢుని
కొడుకు ఋక్షుండు, ఋక్షునకు సంవరణుం డుదయించె. ఆ సంవరణుండు తపతి
యనియెడి సూర్యకన్యక యందుఁ గురువుం గనియె. ఆ కురువు పేరం గురుక్షేత్రం
బయ్యె. ఆ కురువునకుఁ బరీక్షిత్తు, సుధనువు, జహ్నువు, నిషధుండు ననువారలు
నలువురు పుట్టిరి. అందుఁబరీక్షిత్తు కొడుకులు లేక చనియె. సుధనువునకు సుహో
త్రుండు, నతనికి చ్యవనుండు, చ్యవనునకుఁ గృతి, [2]కృతికి నుపరిచర వసువు,
వసువునకు బృహద్రథ, కుసుంబ, మత్స్య,ప్రత్యగ్ర,చేదిషాదులు పుట్టిరి, అందు
బృహద్రథునకుఁ గుశాగ్రుండు, గుశాగ్రునికి ఋషభుండు, ఋషభునికి సత్య
హితుండు, సత్యహితునికిఁ బుష్పవంతుండు, పుష్పవంతునకు జహ్నువను వాఁడు
జనియించిరి. మఱియును. 659

సీ. ఆ బృహద్రథునకు నన్యభార్యా గర్భమున రెండు [3]తనుఖండములు జనించెఁ
దునుకలు గని తల్లి దొలఁగంగ వే చిన సంధించె నొకటిగా జర యనంగ
నొక దైత్యకాంత వాఁ డొప్పె జరాసంధుఁ డన గిరివ్రజపుర మాతఁ డేలె
నతనికి సహదేవుఁ డతనికి సోమాపి తనయుఁ డాతనికి శ్రుతశ్రవుండు

తే. జహ్నుపుత్రుండు సురథుండు జనవరేణ్య!
యతని కొడుకు విదూరథుఁ డతని పట్టి
సార్వభౌముండు వానికి సంభవుండు
విను జయత్సేనుఁ డనువాఁడు విమలకీర్తి. 660

వ. ఆ జయత్సేనునికి రథికుండు, రథికునకు నయుతాయువు, నయుతాయువునకుఁ
గ్రోధనుండుఁ, గ్రోధనునకు దేవాతిథి, దేవాతిథికి ఋషుండు, ఋషునికి భీమ
సేనుండు, వానికిఁ బ్రతీపుండుఁ, బ్రతీపునకు దేవాపి శంతను బాహ్లీకు లను
మువ్వురు కొడుకులు పుట్టిరి. అందు. 661

సీ. దేవాపి రాజ్యంబు దీర్ఘనొల్లక వనంబున కేగెఁ దమ్ముండు పూర్వజన్మ
మందు మహాభిషుఁ డనియెడు వాఁడు శంతనుఁ డయ్యె వాఁడె యీ ధాత్రి నెల్ల
నేలుచుఁ గరముల [4]నే వృద్ధు ముట్టిన వాఁడెల్ల నిండుజవ్వనము నొందు
[5]నతఁడు శాంతిప్రాప్తుఁ డై యున్నఁ దానఁ బండ్రెండేండ్లు వఱి వర్షింప కున్న

* తా.ప. ప్రతులలోలేదు. 1. పృషతుండు (తం.వా) "పృషదస్తతః"అని మూలము (22-2)
2. కృతికివసువు (హ.తం.వా.); 'చ్యవన స్తత్సుతః కృతీ; వసు స్తస్యోపరిచరో' (22-5) 3. తగ
ఖండములు (హ.) 4. నెవని ముట్టినఁగాని (హ.) 5. నధిక(హ.)

ఆ. వృష్టిలేని చొప్పు విప్రుల నడిగిన
''నన్న యుండఁ దమ్ముఁ డగ్నిహోత్ర
దార సంగ్రహంబుఁ దాల్చినఁ'' బరివేత్త
యంద్రు వాని నీవ యతఁడ వై తి. 662

వ. అది కారణంబుగా నన్న యుండఁ దమ్ముఁడు రాజ్యార్హుండు గాఁడు. నీవు పరివేత్తవు. మీ యన్నకు రాజ్యం బిచ్చిన, ననావృష్టి దోషంబు చెడు. అని బ్రాహ్మణులు వల్కఁగ, శంతనుండు వసంబునకుం జని, దేవాపికిఁ బ్రియంబు చెప్పి రాజ్యంబు చేకొ మ్మని పల్కఁ. ఆంతకు మున్న [2]వాని మంత్రి దేవాపిని రాజ్యంబున కనర్హుం జేయఁదలంచి, విప్రులం బంచిన, నా విప్రులు పాషండమత వాక్యంబులు దేవాపికి నుపదేశించిరి. దేవాపి వేదంబుల నిందించినఁ, బాషండుండును, దేవదూషకుండును గావున వానికి రాజ్యంబు లే దని బ్రాహ్మణులు నెప్పిన, శంతనుండును మగుడి వచ్చి, రాజ్యంబుఁ జేకొనియె. అంత వర్షంబులు గురిసె, ఇ ష్వీధంబున. 663

క. దేవాపి కలాపపురం, బావాసము గాఁగ యోగి యై యున్నాఁడు
ర్వీవర! కలి నష్టం బగు, జై వాతృక కులము మీఁద సంస్థాపించుఁ. 664

వ. బాహ్లీకుం డనువానికి సోమదత్తుండు పుట్టె. సోమదత్తునకు భూరియు, భూరిశ్రవస్సు, శలుం డను వారు మువ్వురు పుట్టిరి. 665

క. *భాతిగ శంతనునకు గం, గాతటినికి వైష్ణవాగ్రగణ్యుఁడు ఘోరా
రాతినయన నీలోత్పల, భీతికర గ్రీష్మ్మడై న భీష్ముఁడు పుట్టెఁ. 666

ఆ. పరశురాముతోడఁ బ్రతిఘటించి జయింప
[3]నన్య నొకని నెఱుఁగ మతనిఁ దక్కఁ
వీరయూథపతి వివేక ధర్మజ్ఞుండు
[4]వేల్పు పేటిపట్టి విమలయశుఁడు. 667

1. యంద్రుగాన (తం.వా.) 2. వాని తండ్రి దేవాపిని రాజ్యంబున కర్హుం జేయం దలంచి విప్రులం బిలిచిన (హ.తం.వా.)
* ఈ క్రిందిది "హ" ప్రతిపాఠము.
క. భాతిగ శంతనునకు సు,జ్ఞాతుం డై గంగయందు జనియించెను స
ద్భూతి విమల కీర్తులచే, నాతత వ్యోముండు భీష్మఁడాత్మజ్ఞుఁడుగా"
3.నన్యఁడొకఁడు...మతఁడుదక్కఁ (హ.) 4. దివిజనది సుతుండు దేవసముఁడు(హ.)

వ. ఆ శంతనునకు దాశకన్యక యైన సత్యవతియందుఁ జిత్రాంగద విచిత్రవీర్యులు పుట్టిరి. అందుఁ [1]జిత్రాంగదుండు [చిత్రాంగదుండను] గంధర్వునిచేత నిహతుండయ్యె. మఱియును. 668

ఉ. సత్యవతీ వధూటి మును శంతను పెండ్లము గాని నాఁడు సాం
గత్యమునం బరాశరుడు గర్భము చేసిన బాదరాయణుం
డత్యధికుండు శ్రీహరి కళాంశజుఁడై ప్రభవించె [2]నిత్యముల్
సత్యము లైన వేదముల సాంగములఁ విభజింప దక్షుఁడై. 669

ఆ. బాదరాయణుండు భగవంతుఁ డనఘుండు
పరమగుహ్య మైన భాగవతము
నందనుండ నైన నాకుఁ జెప్పెను శిష్య
జనుల మొఱఁగి యేను జదువుకొంటి. 670

వ. ఆ విచిత్రవీర్యునికిఁ గాశిరాజు కూఁతుల, నంబి కాంబాలికల భీష్ముండు బలాత్కారంబునం దెచ్చి వివాహంబుచేసిన, విచిత్రవీర్యుండు వారలం దగిలిఁ మనోజరాగమత్తుం డై, చిరకాలంబు నానావిధ క్రీడలఁ విహరింపుచు, రాజయక్ష్మ పీడితుండై, మృతుం డయ్యె. అంత. 671

క. అతని [3]సతివలన సుతులను, సుత! కను మని దల్లి వనుప సొరిదిం గనియెఁ
ధృతరాష్ట్ర పాండు విదురుల, నుతచరితుఁడు బాదరాయణుండు నరేంద్రా!

వ. అందు, ధృతరాష్ట్రునికి గాంధారియందు దుర్యోధనాదు లగు కొడుకులు నూర్వురును, దుశ్శల యను కన్యకయునుఁ జన్మించిరి. మృగశాప భయంబునం జేసి, భార్యం బొంద వెఱచిన పాండునకుఁ గుంతీదేవియందు ధర్మానిలేంద్ర ప్రసాదంబున యుధిష్ఠిర భీమార్జును లను మువ్వురును, మాద్రిదేవివలన నాసత్య ప్రసాదంబున నకుల సహదేవు లనువా రిద్దరును గా నేవురు పుట్టిరి. ఆ యేవురకును ద్రుపదరాజ పుత్రి యైన ద్రౌపదియందుఁ గ్రమంబునం *ప్రతివింధ్యుండును, శ్రుతసేనుండును, శ్రుతకీర్తియు, శతానీకుండును, శ్రుతకర్ముండు నన నేవురు పుట్టిరి. మఱియు యుధిష్ఠిరునకుఁ బౌరవతియందు దేవకుండును, భీమసేనునకి హిడింబయందు ఘటోత్కచుండును, గాళియందు సర్వగతుండును, సహదేవునకి విజయయందు సుహోత్రుండును, నకులునకు రేణుమతియందు నిరమిత్రుండును,

1. చిత్రాంగదుండు గంధర్వులచేత నిహతుం డయ్యె (హ.తం.వా.) 2. చోరహృత్, దైత్య కరావకృష్ట మిళితస్థితవేద విభాగదక్షుఁడై (క.చ.ట.త.జ.) 3. సతులవలన సుతుల (తం.వా.)
* "యుధిష్ఠిరాత్ప్రతీవింధ్యః" (22-29) అనిమూలము.

నర్జునునకు నులూపియను నాగకన్యకయందు నిరావంతుడును, మణలూరు పతి పుత్రికయైన చిత్రాంగదయందు బభ్రువాహనుండును, సుభద్రయందు శౌర్య ధైర్య తేజో విభవంబుల నఖిల రాజనికరంబునఁబ్రఖ్యాతుం డైన యభిమన్యుం డును జన్మించిరి. అందుఁ బభ్రువాహనుం డర్జునుని నియోగంబున మాతామహుని గోత్రంబునకు వంశకర్త యయ్యె. 673

ఉ. అన్యసుపూజ్య ! నీ జనకుఁ డౌ యభిమన్యుడు భూవరేంద్ర మా
ర్గన్యుడు [1]ధన్య మార్గణ కదంబ విదారిత వైరివీర రా
జన్యుడు జన్యభీత కురుసైన్యుఁడు సైన్యసమూహనాథ దృ
ఢ్మాన్యుఁడు మాన్యకీర్తి మహిమం దనరెం గురువంశకర్తయై. 674

వ. ఆ యభిమన్యునకు నుత్తర యందు నీవు జన్మించితివి. 675

క. ద్రోణసుతు తూపువేఁడిమిఁ, బ్రాణంబులఁ బాసి హరి కృపాదర్శన సం
త్రాణంబున బ్రతికితి కా, క్షోణీశ్వర ! మున్ను నీ శిశుత్వమువేళన్. 676

వ. నీ కుమారులు జనమేజయ శ్రుతసేన భీమసేనోగ్రసేను లను నల్వురు. వీరల యందు. 677

అ. నీవు తక్షకాహి నిహతుఁడ వని విని
సకల సర్పలోక సంహృతముగ
సర్పయాగ మింక జనమేజయుఁడు సేయఁ
గలఁడు పూర్వరోష కలితుఁడగుచు. 678

వ. మఱియు నతఁడు సర్వధరణీ మండలంబును జయించి, కావషేయుండు పురోహి తుండుగా నశ్వమేధంబు సేయఁగలవాఁడు. వానికి శతానీకుండు జనియించి, యాజ్ఞవల్క్యుని [2]తోడ వేదంబులు పఠియించి, కృపాచార్యునివలన [3]విలువిద్య నేర్చి, శౌనకునివలన నాత్మజ్ఞానంబునుం బడయంగలవాఁడు. ఆ శతానీకునికి సహస్రానీకుండు, వానికి నశ్వమేధజుండు, నశ్వమేధజునికి నాసీమకృష్ణుండు, నాసీమకృష్ణునకు నిచకుండు జనియింతురు. ఆ నిచకుఁడు గజాహ్వయంబు నదిచే హృతంబుగాఁ గౌశాంబియందు వసియించు. ఆతనికి నుష్ణుండు, ఉష్ణునికిఁజిత్రర థుండు, చిత్రరథునకు శుచిరథుండు, శుచిరథునికి వృష్టిమంతుండు, వృష్టిమంతునికి సుషేణుండు, సుషేణునికి సుపీతుండు, సుపీతునికి నృచక్షుస్సు, నృచక్షుస్సుకు సుఖానిలుండు, సుఖానిలునికిఁ బరిప్లవుండు, పరిప్లవునకు మేధావి, మేధావికి

1. ధర్మమార్గణ (జ.డ.బ.) 2. యందు (హ.) 3. తత్వజ్ఞానంబు (హ.)

సునయుండు, సునయునికి నృపంజయుండు, నృపంజయునికి దూర్వుండు, దూర్వునికి నిమి, నిమికి బృహద్రథుండు, బృహద్రథునకు సుధాంశుండు, సుధాంశునికి శతానీకుండు, శతానీకునకు దుర్దమనుండు, దుర్దమనునికి విహీనరుండు, విహీనరునికి దండపాణి, దండపాణికి మితుండు, మితునకు క్షేమకుండు, క్షేమకునకు బ్రహ్మక్షత్రుండు పుట్టిరి. వాఁడు నిర్వంశుఁడై, దేవర్షి సత్కృతుండై, కలియుగంబునందుఁ జనఁ గలవాఁడు.

క. జగతి నిటమీఁద బుట్టెడు, మగధాధీశ్వరుల నిఖిల మనుజేశ్వరులన్
నిగమాంతవిదులఁ జెప్పెద, సుగుణాలంకార! ధీర! సుభగవిచారా! 680

వ. జరాసంధపుత్రుఁడైన సహదేవునికి మార్జాలి, మార్జాలికి శ్రుతశ్రవస్సు, శ్రుతశ్రవస్సుకు నయుతాయువు, నయుతాయువునకు నిరమిత్రుండు, నిరమిత్రునకు సునక్షత్రుండును, సునక్షత్రునికి [1]బృహత్సేనుండు, బృహత్సేనునికిఁ గర్మజిత్తు, కర్మజిత్తునికి శ్రుతంజయుండు, శ్రుతంజయునకు విప్రుండు, విప్రునకు శుచి, శుచికి క్షేముండు, క్షేమునికి సువ్రతుండు, సువ్రతునకు ధర్మసేత్రుండు, ధర్మసేత్రునకు శ్రుతుండు, శ్రుతునకు దృఢసేనుఁడు, దృఢసేనునికి సుమతి, సుమతికి సుబలుండు. సుబలునకు సునీతుండు, సునీతునకు సత్యజిత్తు, సత్యజిత్తునకు విశ్వజిత్తు, విశ్వజిత్తుకుఁ బురంజయుండును జన్మించెదరు. ఆని చెప్పి, మఱియు నిట్లనియె. 681

ఆ. వినుము మగధదేశవిభులు జరాసంధ
ప్రముఖ ధరణిపతులు ప్రబలయశులు
వీరు కలియుగమున వెయ్యేండ్ల లోపల
పుట్టి గిట్టఁగలరు భూవరేంద్ర. 682

అధ్యాయము – ౨౨

వ. యయాతికొడు కనువునకు సభానరుండు, చక్షువు, పరోక్షుండు ననువారు ముగ్గురు పుట్టిరి. అందు సభానరునికిఁ గాలనాథుండు, కాలనాథునకు సృంజయుండు, సృంజయునకుఁ బురంజయుండు, పురంజయునకు జనమేజయుండు, జనమేజయునకు మహాశాలుండు, మహాశాలునికి మహామనసుఁడు, మహామనసునకు నుశీనరుండు, తితిక్షు వన నిరువురు జన్మించిరి. అందు శీనరునకు శిబియు, వనుండును, గ్రిమియు, దర్వ్సుండు నన నలువురు జన్మించిరి. అందు శిబికి వృషదర్భ సువీర మద్ర కేకయులు నలువురు పుట్టిరి. తితిక్షునకు రుశద్రథుండు, రుశద్రథునకు హేముండు, హేమునకు సుతపుండు, సుతపునకు బలి పుట్టిరి. ఆ బలి క్షేత్ర

1. "బృహత్క్షత్రుఁ" (అని మూలము)

మున దీర్ఘతముని వలన అంగ, వంగ, కళింగ, సింహ, పుం డ్రాంధ్రులను పేళ్ళు గలవా రార్వురు కుమారులు పుట్టిరి. వారలు తూర్పుదేశంబునకు రాజు లై, దేశంబులకుఁ దమతమ నామధేయంబు లిడి యేలిరి. సువీరునకు సత్యరథుఁడు, సత్యరథునికి [1]నిరథుండు, నిరథునికి ధర్మరథుండుఁ, ధర్మరథునకుఁ జిత్ర రథుండు పుట్టిరి. ఆ చిత్రరథుండు రోమపాదుండు నాఁ బరఁగె. 683

క. సంతతి లేనికతంబున జింతింపుచు నుండ నతని చెలికాఁడగు ధీ
మంతుఁడు దశరథుఁ డతనికిఁ సంతతిగా నిచ్చె నాత్మజను శాంతాఖ్యన్. 684

వ. అంత రోమపాదుఁడు తనకూఁతురు శాంత యని కైకొని మెలఁగుచుండ, నా రాజు రాజ్యంబునం గొంతకాలంబు వర్షంబులేమికిం జింతించి, విభాండకసుతుం డైన ఋశ్యశృంగుండు వచ్చిన వర్షంబు గురియు నని పెద్దలవలన నెఱింగి. 685

క. ఆ రాజు ఋశ్యశృంగుని, ఘోర తపోనిరతుఁ దెచ్చుకొఱకై పనిచెన్
వారసతుల నేర్పరుల ను,దార స్తనభార భీరుతర మధ్యగలన్. 686

వ. వారును జని. 687

అ. కాంతలార! మొగము గన్నది మొదలుగా
నాఁడువారి నెఱుఁగఁ డడవిలోన
గోఁచి బిగియఁగట్టుకొనిన యా వడుగని
మత్తికాని రతికి మరప వలయు. 688

వ. అని పలుకుచు. 689

క. ఆడుచుఁ జెవులకు నింపుగఁ, బాడుచు నాలోక నిశితబాణౌఘములన్
వీడుచు డగ్గఱ నోడుచుఁ, జేడియ లా [2]తపసి కడకుఁ జేరిరి [3]కలఁపన్. 690

వ. అ య్యవసరంబున వారలం జూచి. 691

సీ. మిళితాళినీల ధమ్మిల్ల భారంబులు చారు జటావిశేషంబు లనియు
భర్మాంచలోజ్జ్వల ప్రభ దుకూలంబులు తత చర్మవస్త్ర భేదంబు లనియు
బహు రత్నకీలిత భాసురదామంబు లధిక రుద్రాక్షమాలాదు లనియు
మలయజ మృగనాభి మహిత లేపంబులు బహువిధ భూతిలేపంబు లనియు

తే. మధురగానంబు శ్రుతియుక్త మంత్రజాతు
లనియు వీణెలు దండంబు లనియు సతుల
మూర్తు లెన్నఁడు నెఱుఁగని ముగుదతపసి
వారిఁ దాపసు లని డాయ వచ్చి మ్రొక్కి. 692

1. దివిరథుండు (తం వా.);హవిరధః (మూలము) 2. వడుగు చెంతజేరి (జ.); తపసి వడుగుఁజేరిరి (తం.) 3. కలవన్ (హ.)

వ. ఇట్లు వచ్చి మ్రొక్కిన ముఖ్యశృంగుం జూచుచు నగుచు డగ్గఱి. 693

సీ. నేమమే యని సతుల్ చేతుల గ్రుచ్చి కర్కశకుచంబులు మోపి కౌఁగిలించి
చిర తపోనియతి డస్సితి గదా యని మోముఁ [1]గంఠంబు నాభియుఁగలయఁ బుణికి
[2]క్రొత్త దీవన లివి కొను మని వీనుల పొంత నాలుకలఁ జప్పుళ్ళు చేసి
మా వనంబుల పండ్లు మంచివి తిను మని పెక్కు [3]లక్ష్యంబులు ప్రీతి నొసఁగి

తే. *చర్మవస్త్రము వదలించి భర్మకాంతి
మించి చెలఁగు పీతాంబర మిచ్చి వెసను
మనము సొక్కంగ నతనిఁ జేకొనఁగ వారి
మఱుఁగునకుఁ జేరె నతఁడు వే మరగి వారి. 694

వ. ఇట్లు హరిణీసుతుండు [4]కాంతాకటాక్ష పాశబద్ధుం డై, వారల వెంటం జని, రోమ పాదుకడకుం బోయిన, నతండు, దన ప్రియనందన యైన శాంత నిచ్చి పురంబున నునిచికొనియె. అ మ్మునీశ్వరుండు వచ్చిన వర్షప్రతిబంధ దోషంబు చెడి వర్షం బు గురిసె. అంత, 695

ఆ. ఆ నృపాలచంద్రుఁ డనపత్యుఁ డై యుంట
యెఱిఁగి మునికులేంద్రుఁ డింద్రుఁ గూర్చి
యిష్టి చేసి సుతుల నిచ్చె నాతనికృపఁ
బంక్తిరథుఁడు పిదపఁ బడసె సుతుల. 696

వ. ఆ రోమపాదునకుఁ జతురంగుండును, జతురంగునకుఁ బృథులాక్షుండును, బృథు లాక్షునికి బృహద్రథుండు, బృహత్కర్మ, బృహద్భానుండు ననువారు మువ్వు రును బుట్టిరి. అందు బృహద్రథునకు బృహన్మనస్సును, బృహన్మనస్సునకు జయ ద్రథుండును, జయద్రథునకు విజయుండును, విజయునకు సంభూతి యను భార్య యందు ధృతియు, నా ధృతికి ధృతవ్రతుండును, ధృతవ్రతునకు సత్యకర్ముం డును, సత్యకర్మున కతిరథుండును జనించిరి. 697

1. కందువ (చ ట.జ.బ.తం.) 2. క్రొత్తగా మమ్ముఁ జేకొనుమని (హ.) 3. భక్ష్యంబులు (హ.వా.)
* క.బ. ప్రతులలో పాఠమిట్లున్నది.
నూతనాజినంబు ననుపిది మేలని, గోచి విడిచి మృదుదుకూల మిచ్చి
మౌని మరగ జేసి మాపర్ణశాలకు, బోద మంచు గొంచు పోయి రతని.
4. హరిణీసుతుండు వచ్చిన కతంబున (వ్రాఁతప్రతు లన్నిట.)

గీ. కుంతి పిన్ననాఁడు గోరి సూర్యునిఁ బొంద
బిడ్డఁ డుదితుఁ డైనఁ బెట్టెఁ బెట్టి
గంగనీట విడువఁ గని యతిరథుఁ డంతఁ
గర్ణుఁ డనుచుఁ గొడుకు గారవించె. 698

వ. ఇట్లతిరథునకుఁ గానీనుం డైన కర్ణుండు కొడుకయ్యె. కర్ణునకు వృషసేనుండు పుట్టె. అ య్యయాతికొడు కైన ద్రుహ్యునకు బభ్రుసేతువు, బభ్రుసేతువునకు నారబ్ధుండు, నారబ్ధునకు గాంధారుం, డా గాంధారునకు ఘర్మ్ముండు, ఘర్మ్మనకు ఘృతుండు, ఘృతునకు దుర్మ్మదుండు, దుర్మ్మదునకుఁ బ్రచేతస్సు జనించిరి. ప్రచేతస్సునకు నూఱుగురు పుట్టి, మ్లేచ్ఛాధిపతు లై, యుదీచీదిశ నాశ్రయించిరి. తుర్వసునకు వహ్ని, వహ్నికి భర్గుండు, భర్గునకు భానుమంతుండు, భానుమంతునకుఁ ద్రిసానువు, త్రిసానువునకుఁ గరంధముండు, కరంధమునకు నుదారచిత్తుం డైన మరుత్తుండును బుట్టిరి. అతనికి యయాతి శాపంబున సంతతి లేదయ్యె. వినుము.

—: యదువంశ చరిత్రము :—

చ. అనఘ ! యయాతి పెద్దకొడు కైన యదుక్షితిపాలు వంశమున్
వినఁ బఠించినఁ నరుఁడు వెండియుఁ బుట్టఁడు ముక్తి బొందు న
య్యనుపమ మూర్తి [1]విష్ణుఁడు నరాకృతిఁ బొంది జనించెఁ గావునఁ
వినుము నరేంద్ర ! [2]నీకు నిది వీనుల పండువు గాఁగ జెప్పెదఁ. 700

వ. యదువునకు సహస్రజిత్తు, క్రోష్టువు, నలుండు ననువారు నలువురు సంభవించిరి. అందుఁ బెద్దకొడు కైన సహస్రజిత్తునకు శతజిత్తు గలిగె. ఆ శతజిత్తునకు మహాహయ, వేణుహయ, హైహయు లను వారు మువ్వురు పుట్టిరి. అందు హైహయునకు ధర్మ్ముండు, ధర్మ్మనకు నేత్రుండు, నేత్రునకుఁ గుంతి, కుంతికి మహిష్మంతుడు, మహిష్మంతునకు భద్రసేనుండు, భద్రసేనునకు దుర్మ్మదుండు, దుర్మ్మదునికి ధనికుండు, ధనికునికిఁ గృతవీర్యుండు, కృతాగ్ని, కృతకర్మ్మ, కృతతేజుఁ డను నలువురు సంభవించిరి. అందుఁ గృతవీర్యునికి నర్జునుండు జనియించె. అతండు మహాబుద్ధిబలంబున, 701

సీ. హరి కళాసంజాతుఁ డైన దత్తాత్రేయు నేవించి సద్యోగసిద్ధిఁ బొంది
బహు యజ్ఞ దాన తపంబులు గావించి సకల దిక్కులు గెల్చి జయముతోడ
సతతంబు హరి నామ సంకీర్తనము నేసి [3]ధనముల నొంది యుదారవృత్తి
యెనుబదియైదువే లేండ్లు భూచక్రంబు [4]ఘనకీర్తిఁ దన పేరుగాఁగ నేలె

1. విష్ణుఁ డపరాకృతి (హ.) 2. నాపలుకు (హ.తం.వా.) 3. ధనములు నమ్మ కుదార వృత్తి (క.తం.) 4. కలదెల్ల (క.బ.)

ఆ. ముదిమి లేక తరుణమూర్తి యై యురుకీర్తి
నమరె గార్తవీర్యు [1]డనగ విభుడు
నిజము వానిభంగి నేల యేలినయట్టి
రాజు నెఱుగ మెందు రాజముఖ్య ! 702

వ. ఆ యర్జునునకుంగల పుత్రసహస్రంబునం బరశురాముని బారికిం దప్పి, జయ
ధ్వజుండు, శూరసేనుండు, వృషణుండు, మధువు, నూర్జితుం డనువా రేవురుం
బ్రతికిరి. జయధ్వజునకు దాశజంఘుండు, తాశజంఘునకు నౌర్వాముని తేజంబున
నూర్వురు కొడుకులు గలిగిరి. అందు బ్రథముండు వీతిహోత్రుండు. మధువు
నకు వృష్ణుండు, వృష్ణునకు బుత్రశతంబు పుట్టె. ఆ వంశంబువారు మాధవులును,
బ్రథముండు వృష్టి గాన, వృష్ణులు యాదవులు నన బరగిరి. యదుపుత్రుం
డయిన క్రోష్టువునకు వృజినవంతుండు, వృజినవంతునకు శ్వాహితుండు, శ్వాహితు
నకు భేరుశేకుండు, భేరుశేకునకు జిత్రరథుండు, చిత్రరథునకు శశబిందుండు
వుట్టిరి. 703

మ. కృశమధ్యల్ పదివేవు రంగనలతో గ్రీడం బ్రమోదింప స
త్కృశలుం డై పదివేలలక్షలు సుపుత్రుల్ భక్తి నేయం జతు
ర్దశరత్నుండును యోగి నా బరగి సప్తద్వీప రాజేంద్రు డై
శశబిందుం డురు నీతిమంతు డమరేం సత్కాంతి పూర్ణేందు డై. 704

వ. అతని కొడుకుల మొత్తంబులకు ముఖరు లైన యార్వ్వరలో బృథుశ్రవు డను
వానికి ధర్ముండు పుట్టె. ధర్మునకు నుశనుండు పుట్టి, నూ అశ్వమేధంబులు నేసె.
అ య్యుశనునకు రుచకుండు పుట్టె. ఆ రుచకునకు బురుజిత్తు, రుక్మండు,
రుక్మేషువు, పృథువు, జ్యామఖుండు నను వా రేవురు పుట్టిరి. అందు జ్యామఖుండు,

సీ. తొట్రు కొల్పెడు శైబ్యతోడి ప్రేమంబున ననపత్యు డయ్యును నన్యభార్యు
గైకొన కొకకొంత కాలంబునకు బోయి పగవారియింటను బలిమి బట్టి
యొకకన్య దేరిపై నునిచి తోడ్తేరంగ జననాథు గన్యను శైబ్య చూచి
కోపించి మానవకుహక ! యీ పడుచును [2]దెచ్చియు నేనుండ దేరిమీద

ఆ. బెట్టినాడ వనుచు బిఱుసులు పలుకంగ
నతడు వలికె నంత నతివతోడ
నాకు గోడ లింత నమ్మి మీ లలితాంగి
సవతి గాదు వినుము సత్య మనుచు. 706

1. డర్జునుండు (క.ద.) 2. దెచ్చి యేనుండెడి తేరిమీద (తం.)

వ. అ య్యవసరంబున శైబ్యకొడుకుం గాంచు నని యెఱింగి, విశ్వేదేవతలును, బితృదేవతలును సంతసించిరి. వారల ప్రసాదంబున, 707

క. [1]తన సవతి మొఱగి పెనిమిటి, తనుఁ బొందిన శైబ్య మఱి విదర్భునిఁ గనియెఁ
దనయుఁ గని జ్యామఖుండును దన, తెచ్చినకన్యఁ దెచ్చి తనయున కిచ్చెఁ. 708

అధ్యాయము — ౨౪

వ. ఆ కన్యకయందు విదర్భునకుఁ గుశుండును, క్రథుండును, రోమపాదుండునుం బుట్టిరి. రోమపాదునకు బభ్రువు, బభ్రువునకు విభువు, విభువునకుఁ గృతి, కృతికి నుశికుండు, ఉశికునకు చేది, చేదికి చైద్యాదులు పుట్టిరి. క్రథునకుఁ గుంతి, కుంతికి ధృష్టి, ధృష్టికి నిర్వృతి, నిర్వృతికి దశార్హుండు, దశార్హునకు వ్యోముండు, వ్యోమునకు జీమూతుండు, జీమూతునకు వికృతి, వికృతికి భీమరథుండు, భీమరథునకు నవరథుండు, నవరథునకు దశరథుండు, దశరథునకు శకుని, శకునికిఁ గుంతి, కుంతికి దేవరాతుండు, దేవరాతునకు దేవక్షత్రుండు, దేవక్షత్రునకు మధువు, మధువునకుఁ గురువశుండు, కురువశునకు ననువు, అనువునకుఁ బురుహోత్రుఁడు, నతనికి నంశువు, నతనికి సాత్త్వతుండు, సాత్త్వతునకు భజమానుండును, భజియు, దివ్యుండును, వృష్టియు, దేవాపృథుండును, నందకుండును, మహాభోజుండు ననునేడ్గురును బుట్టిరి. అందు భజమానునకుఁ బ్రథమభార్యయందు నిమ్రోచి కంకణ వృష్ణులు మువ్వురును, రెండవ భార్యయందు శతజిత్తు, సహస్రజిత్తు, అయుతజిత్తు ననుమువ్వురును బుట్టిరి. అందు దేవాపృథునికి, బభ్రువు వుట్టె. వీర లిరువుర ప్రభావంబులఁ బెద్దలు శ్లోకరూపంబునఁ బఠియించుదురు. అట్టి శ్లోకార్థం బెట్టి దనిన. 709

తే. వినుము దూరంబు [2]నం దేమి వినుచునుండు
[3]మదియు చూతుము డగ్గఱ నరుగుదేర
నరులలో బభ్రుకంటె నున్నతుఁడు లేఁడు
యోజ దేవాపృథున కెన యెరుఁడు గలఁడె. 710

క. పదునాలుగు వేవురు నఱు, వది[4]యేవురు నరులు ముక్తి వడసిరి బభ్రుం
డుదితుఁడు దేవాపృథుఁడును, బదపడి యోగంబుఁ దెలియఁ బలికిన కతనఁ.

వ. మహాభోజుం డతిధార్మికుండు. వాని వంశంబువారు భోజు లని పలుకంబడిరి. వృష్టికి సుమిత్రుండును. యుధాజిత్తును జన్మించిరి. అందు యుధాజిత్తునకు

1. తన చెలువ లాతి పెనిమిటి (క.చ.) 2. నాడిన (హ.) 3. మఱియుఁ జూడము (హ.)
4. నాలుగు (హ.)

శినియు, అనమిత్రుండును జనించిరి. అనమిత్రునికి నిమ్నుండు, నిమ్ననికి సత్రాజితుండు, ప్రసేనుండు నన నిరువురు పుట్టిరి. మఱియు,ననమిత్రునికి శిని యను వాఁడు వేఱొకండుఁ గలఁడు.అతనిపుత్రుండు సత్యకుండు, అతనికి యుయుధానుండన఼ బరఁగిన సాత్యకియు, నా సాత్యకికి జయుండును, జయునకుం గుణియు, నా కుణికి యుగంధరుండును బుట్టిరి. మఱియు ననమిత్రునకుఁ బృశ్ని యను వేఱొక కొడుకుం గలఁడు. వానికి శ్వఫల్క,చిత్రకులు గలిగిరి. అందు శ్వఫల్కునకు గాందినియం ద్రకూరుండును, నసంగుండును, సారమేయుండును, మృదుకుండును, మృదుపచ్చివుండును, వర్మదృక్కును, ధృష్టవర్మ్మండును, క్షత్రోపేక్షుండును, అరిమర్దనుండును, శత్రుఘ్నుండును, గంధమాదుండును, ప్రతిబాహువు ననువారు పన్నిద్దఱు కొడుకులును, సుచారు వను కన్యకయుం జనించిరి. వారియం దక్రూరునికి దేవలుండును, అనుపదేవుండును బుట్టిరి. మఱియుఁ జిత్రునకుఁ బృథుండును, విదూరథుండును మొదలుగాఁ గలవారు పెక్కండ్రు వృష్ణివంశజాతు లయిరి. భజమానుండు, కుకురుఁడు, శుచి, కంబళబర్హిషుండు నన నలుపు రంధకునకుఁ బుట్టిరి. కుకురునకు వృష్ణి, వృష్ణికి విలోమతనయుండు, విలోమతనయునికి కపోతలోముండు, కపోతలోమునికిఁ దుంబురుసఖుం డైన యనువు, అనువునకు దుందుభి, దుందుభికి దవిద్యోతుండు, దవిద్యోతునకుఁ బునర్వసువు, అతనికి ఆహుకుం డను కుమారుండును, ఆహుకియను కన్యకయుం గలిగిరి. ఆ యాహుకునికి దేవకుండు, ఉగ్రసేనుండు నన నిరువురు జనించిరి. అందు దేవకునికి దేవలుండు, అనుపదేవుండు, సుదేవుండు, దేవవర్ధనుం డన నలుగురు గలిగిరి. వారలకు ధృతదేవయు, శాంతిదేవయు, ఉపదేవయు, శ్రీదేవయు, దేవరక్షితయు, సహదేవయు, దేవకియు ననఁ దోఁబుట్టువు లేడ్వురు గలిఁరి. 712

క. అసదృశ లలితాకారలఁ, గిసలయ కరతలల దేవకీముఖ్యల నా
బిసరుహనయనల నందఱు, వసుదేవుఁడు పెండ్లియాడె వసుధాధీశా! 713

వ. ఉగ్రసేనునకుఁ గంసుండును, న్యగ్రోధుండును, సునామకుండును, కహ్వుండును, శంకుండును, సుభువును, రాష్ట్రపాలుండును, విసృష్టుండును, తుష్టిమంతుండును కొడుకులును, కంసయు, కంసవతియు, సురాభువు, రాష్ట్రపాలికయు ననుకూఁతులుం బుట్టిరి. వారు వసుదేవానుజ భార్యలైరి. భజమానునికి విదూరథుండును, విదూరథునికి శినియు, నతనికి భోజుండు, భోజునికి హృదికుండు, హృదికునకు దేవమీఢుండు, శతధనువు, కృతవర్మయు ననుకొడుకులు గలిగిరి. ఆ దేవమీఢునికి మారిష యను భార్యయందు వసుదేవుండును, దేవభాగుండును, దేవ

శ్రవుండును, ఆనకుండును, సృంజయుండును, శ్యామకుండును, కంకుండును, అనీకుండును, వత్సకుండును, వృకుండు ననువారు పదుగురు కొడుకులును, పృథయు, శ్రుతదేవయు, శ్రుతకీర్తియు, శ్రుతశ్రవసయు, రాజాధిదేవియు ననుకూఁతు లేవురును బుట్టిరి. అందు, 714

—: వసుదేవుని వంశక్రమాను వర్ణనము :—

ఉ. ధీనయశాలియైన వసుదేవుఁడు వుట్టిన వెంట మింటిపై
నానకదుందుభుల్ మొరసె నచ్యుతుఁ డీతనికిం దనూజుఁ డై
మానుగఁ బుట్టు నంచు గరిమంబున దేవత లబ్బ రాజపం
చానన! తన్నిమిత్తమున నానకదుందుభి యయ్యె వాఁ డిలన్. 715

క. తన చెలికాఁడగు కుంతికిఁ, దనయులు లేకున్నఁ జూచి తన తనయఁ బృథన్
దనయఁగ నిమ్మన శూరుఁడు, దనయందుల మైత్రి నిచ్చె ధరణీనాథా! 716

వ. అ య్యింతి కుంతిభోజునియింటం బెరుగుచుండ, నొకనాఁడు దూర్వాసుం డరుగు
దెంచిన, న మ్మహాత్మునకుఁ గొన్ని దినంబులు పరిచర్యలు చేసి, వేల్పులం జేరఁ
జీరు విద్య వడసి, యా విద్య లా వెఱుంగ నొక్కనాఁ డేకాంతంబున వెలుంగు
జేని నాకర్షించిన, నా దేవుండు వచ్చినం జూచి, వెఱఁగువడి యిట్లనియె. 717

క. మంత్రపరీక్షార్థం బభి, మంత్రించితిఁ గాని దేవ! మదనక్రీడా
తంత్రంబుఁ గోరి చీరన్, మంత్రించిన తప్పు సైచి మరలు దినేశా! 718

వ. అనిన న య్యువిదకుం బద్మినీవల్లభుం డిట్లనియె. 719

మ. [1]తెఱవా! నీ పలు కట్ల యౌ [2]వినుములే దేవోత్తమాహ్వానముల్
మొఱఁగం బోలునె వేల్పులం బడయుటల్ మోఘంబులే నీకు నీ
తఱి గర్భం బగుఁ బుత్రుఁడుం గలుగు నీ తారుణ్యముం బూజ్య మౌ
[3]వెఱవం గార్యము లేదు సిగ్గు దగునే వ్రీడావినమ్రాననా! 720

చ. అని తగ నీయకొల్పి లలితాంగికి గర్భము నేసి మింటికిన్
జనియె దినేశ్వరుం డపుడు చక్కని రెండవసూర్యుఁడో యనన్
దనరెడు పుత్రుఁ గాంచి కృప దప్పి జగజ్జన వాదభీత యై
తనయుని [4]నీటఁ బోవిడిచి తా నరిగెం బృథ దండ్రియింటికిన్. 721

1. తెఱవా! నీ ప్రతిమా గృహాటనము లే దేవోత్త మాహ్వానముల్ (క.) 2. అసదులే (తం.)
3. వెఱవం గారణ మేమి (ట.) 4. నేటిలో విడిచి (తం.)

వ. అ య్యువిదను నీ ప్రపితామహుం డైన పాండురాజు వివాహం బయ్యె. అ య్యంగనకుఁ బాండురాజువలన ధర్మజ భీమార్జునులు పుట్టిరి. అ మ్మగువ చెల్లెలగు శ్రుతదేవను, గారూషకుం డైన వృద్ధశర్మ పెండ్లియాడె. ఆ య్యిద్దఱకును మునిశాపంబున దంతవక్త్రుం డను దానవుండు జన్మించె. దాని తోడం బుట్టు వగు శ్రుతకీర్తినిఁ [1]గేకయుండు పెండ్లియాడె. ఆ దంపతులకుఁ బ్రతర్దనాదు లేవురు పుట్టిరి. దాని భగిని యైన రాజాధిదేవిని జయత్సేనుండు పరిణయం బయ్యె. ఆ మిథునమునకు విందానువిందులు సంభవించిరి. చేదిదేశాధిపతి యైన దమఘోషుండు శ్రుతశ్రవసను బరిగ్రహించె. వారలకు శిశుపాలుం డుదయించె. వసుదేవుని తమ్ముఁ డైన దేవభాగునికిఁ గంసయందుఁ జిత్రకేతు బృహద్బలు లిరువురు జనించిరి. వాని భ్రాత యగు దేవశ్రవ స్సనువానికిఁ గంసవతియందు వీరుండును, నిషుమంతుండును నుప్పతిల్లిరి. వాని సోదరుం డైన కంకునికిఁ గంక యను దానికి బకుండును, సత్యజిత్తు, పురజి త్తనువారు జనించిరి. వాని సహజుం డైన సృంజయునికి రాష్ట్రపాలియందు వృష,దుర్మర్ష ణాదులు జనించిరి. వాని యనుజాతుం డైన శ్యామకునకు సురభూమియందు హరికేశ హిరణ్యా క్షులు ప్రభవించిరి. వాని తమ్ముం డైన వత్సుండు మిశ్రకేశి యను నప్సరస యందు వృకాది సుతులం గనియె. వృకుండు దూర్వాక్షి యందుఁ దక్ష పుష్కర సాళ్వాదుల నుత్పాదించె. వాని జఘన్యజుం డయిన యనీకుండు సుదామని యనుదానియందు సుమిత్రానీక బాణాదు లయిన కొడుకులం బడసె. వాని యనుజుం డైన యానకుండు కర్ణికయందు ఋత ధామ జయులం గాంచె. వసుదేవునివలన రోహిణియందు బలుండును, గదుండును, సారణుండును,దుర్మ దుండును, విపులుండును, ధ్రువుండును, కృతాదులును, పౌరవియందు సుభద్రుం డును, భద్రబాహుండును, దుర్మదుండును, భద్రుండును, భూతాదులుం గూడఁ బన్నిద్దఱును, మదిరయందు నం దోపనంద కృతక శ్రుత శూరాదులును,గౌసల్య యందుఁ గేశియు, రోచనయందు హస్త హేమాంగాదులును, నిశయందు యదు ముఖ్య లయిన యురువల్క-లాదులును,ధృతదేవయందుఁ ద్రిపృష్ఠుండును,శాంత దేవాత్మజయందు బ్రశ్రమ ప్రశ్రితాదులును, నుపదేవయందుఁ గల్పవృష్ట్యాదులు పదుంద్రును,శ్రీదేవయందు వసుహంస,సుధన్వాదు లార్గురును, దేవరక్షితయందు గదాదులు తొమ్మండ్రును, సహదేవయందుఁ బురూఢ శ్రుతముఖ్యాదు లెనమం ద్రును, దేవకీదేవియందుఁ గీర్తిమంతుఁడును, సుషేణుండును, భద్రసేనుండును,

1. కేకయరాజై న ధృష్టకేతుండు (తం. వా.)

ఋజువును, సమదనుండును, భద్రుండును, సంకర్షణుండును ననువా రేడ్వురు పుట్టిరి. మఱియును. 722

క. దుష్టజన నిగ్రహంబును, [1]శిష్టజనానుగ్రహంబు సేయుట కొఱకై
యష్టమగర్భమున గుణో, త్కృష్టుఁడు దేవకికి విష్ణుదేవుఁడు పుట్టెన్. 723

ఆ. విష్ణుఁ డుదితుఁ బైన వెనుక నా దేవకి
భద్రమూర్తి యగు సుభద్రఁ గనియె
నా గుణాఢ్య ముత్తవగు నీకు నర్జున
దయిత యగుటఁ జేసి ధరణినాథ ! 724

క. ఎప్పుడు ధర్మక్షయ మగు, నెప్పుడు పాపంబు పొడము నీ లోకములో
నప్పుడు విశ్వేశుఁడు హరి, దప్పక విభుఁ డయ్యుఁ దన్నుఁ దా సృజియించున్.

క. తన మాయ లేక పరునకు, ఘనునకు నీశ్వరున కాత్మకర్తకు హరికిన్
[2]జననములకుఁ గర్మములకు, మనుజేశ్వర ! కారణంబు మఱియును గలదే. 726

క. తలపఁగ నెవ్వని మాయా, విలసనములు జనన వృద్ధి విలయంబులకుం
గలిమి కనుగ్రహ మోక్షం, బులకును జీవులకు మూలములు నా నెగడున్. 727

సీ. అట్టి సర్వేశుని కరయంగ జన్మాది పరతంత్రభావ మెప్పాటిఁ గలదు
రాజలాంఛనముల రాక్షసవల్లభు లక్షౌహిణీశు లై యవనిఁ బుట్టి
జనులను బాధింప శాసించుకొఱకు నై సంకర్షణునితోడ జనన మంది
యమరుల మనముల కైన లెక్కింపఁగ రాకుండు నట్టి కర్మములఁ జేసి

తే. కలియుగంబున జన్మింపఁ గలుగు నరుల
దుఃఖ [3]శోకతమంబులఁ దొలఁగఁ జేసి
నేల వ్రేఁగెల్ల వారించి నిఖిలదిశల
విమలకీర్తులు వెదచల్లి వెలసె [4]శౌరి. 728

సీ. జనకుని గృహమున జన్మించి మందలోఁ బెరిఁగి శత్రుల నెల్లఁ బీచ మణఁచి
పెక్కండ్రు భార్యలఁ బెండ్లియై సుతశతంబులఁ గాంచి తను నాదిపురుషుఁ గూర్చి
[5]శరణన్నవారినిఁ గరుణించి పాండవ కౌరవులకు నంతఁ గలహ మైన
నందఱ సమయించి యర్జును గెలిపించి యుద్ధవునకుఁ దత్త్వ మొప్పఁ జెప్పి

1. శిష్టప్రతిపాలనంబు (క.చ.) 2. జనములకుఁ గర్మములకును (హ.వా.) 3. జాలంబు లన్నిటిఁ దొలఁగ నడఁచి (హ.) 4. నధిప (హ.) 5. క్రతువులు పెక్కులు గావించి (క.త.)

తే. మగధ పాండవ సంజయ మధు దశార్హా
భోజ వృష్ణ్యంధకాది సంపూజ్యఁ డగుచు
నుర్విభరము నివారించి యుండ నొల్ల
కా మహామూర్తి నిజమూర్తియందఁ బొందె. 729

క. మంగళ హరికీర్తి మహా, గంగామృత మించుకైనఁ గర్ణాంజలులన్
సంగతము [1]సేసి ద్రావఁ దొ,లంగును గర్మంబు లావిలం బగుచు నృపా! 730

క. వనజాక్షుని మందస్మిత, ఘనకుండల దీప్తి గండ కలితాననముఁ
వనితలుఁ బురుషులుఁ జూచుచు, ననిమిష భావంబు లేమి కలయుదు రధిపా !

చ. నగుమొగముఁ సుమధ్యమును నల్లనిదేహము లచ్చికొటప
ట్టగు నురముఁ మహాభుజము లంచిత కుండలకర్ణముల్ మదే
భగతియు నీలవేణియుఁ గృపారస దృష్టియుఁ గల్గు వెన్నుఁ డి
మ్ముగఁ బొడసూపుఁ గాతఁ గను మూసిన యప్పుడు విచ్చినప్పుడుఁ. 732

739

వ. అని చెప్పి,

క. జనకసుతా హృచ్చోరా !, జనక వచోలబ్ధ విపిన శైల విహారా !
జన కామిత మందారా !, జనకాది మహేశ్వరాతిశయ సంచారా ! 734

మాలిని. [2]జగదవన విహారీ ! శత్రులోక ప్రహారీ !
సుగుణ [3]ఘనవిహారీ ! సుందరీ మానహారీ !
విగత కలుష [4]పోషీ ! వీరవిద్యాభిలాషీ !
స్వగురు హృదయతోషీ ! సర్వదా సత్యభాషీ[5] ! 735

గద్య. ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య పోతనామాత్య ప్రణీతం బైన శ్రీ మహాభాగవతం బను మహాపురాణంబునందు సూర్యవంశారంభంబును, వైవస్వతమను జన్మంబును, హైమ చంద్ర కథనంబును, సుద్యుమ్నాది మనుసూనుల చరిత్రంబును, మరుత్తు, తృణ బిందు, శర్యాతి, ककుద్మి, సగర, నాభాగ ప్రముఖుల చరిత్రంబులును, నంబరీషుని యందుఁ బ్రయోగింపఁబడిన దుర్వాసుని కృత్య నిరర్థక యగుటయు, నిక్ష్వాకు, వికుక్షి, మాంధాతృ, పురుకుత్స, హరిశ్చంద్ర, సగర, భగీరథ ప్రముఖుల చరి

1. చేసిదేని (తం.) 2. జగదుపవనచారి సర్వలోకోపకారి (హ.) 3. వన (తం.వా.)
4. దోషి (హ.) 5. పోషి (హ.)

త్రంబులును, భాగీరథీప్రవాహ వర్ణంబును, గల్మాషపాద, ఖట్వాంగప్రముఖుల వృత్తాంతంబును, శ్రీరామచంద్ర కథనంబును, దదీయ వంశపరంపరా గణనంబును, నిమికథయును, జంద్రవంశారంభంబును, బుధపురూరవుల కథయును, జమదగ్ని పరశురాముల వృత్తాంతంబును, విశ్వామిత్ర నహుష యయాతి పూరు దుష్యంత భరత రంతిదేవ పాంచాల బృహద్రథ శంతను భీష్మ పాండవ కౌరవ ప్రముఖుల వృత్తాంతంబులును, ఋశ్యశృంగ వ్రతభంగంబును, ద్రుహ్యానుతుర్వసుల వంశంబును, యదు కార్తవీర్య శశిబిందు జామదగ్న్యాదుల వృత్తాంతంబులును, శ్రీకృష్ణావతార కథా సూచనంబును నను కథలుం గల నవమస్కంధము సంపూర్ణము.

ఓమ్

శ్రీ మ హా భా గ వ త ము

ద శ మ స్క ం ధ ము

పూ ర్వ భా గ ము

అధ్యాయము — ౧

—: పరీక్షిన్మహారాజు శుకయోగీంద్రుని నడిగెడు ప్రశ్న :—

క. శ్రీకంఠచాప ఖండన !, పాకారిప్రముఖ వినుతభండన ! విలసత్
కాకుత్స్థవంశ మండన !, రాకేందుయశోవిశాల ! రామనృపాలా ! 1

వ. మహనీయ గుణగరిష్ఠ లగు నమ్మునిశ్రేష్ఠులకు, నిఖిల పురాణవ్యాఖ్యాన వైఖరీ సమేతుం డైన సూతుం డిట్లనియె. అట్లు పరీక్షిన్నరేంద్రుండు శుకయోగిం గనుంగొని. 2

క. తెలిపితివి సోమసూర్యుల, కులవిస్తారంబు వారి కులము ధరిత్రీ
శుల నడవళ్ళును వింటిమి, కల రూపములెల్ల మాకుఁ గడు వెఱఁగులుగఁ. 3

క. శీలము గల యదుకులమున, నేలా పుట్టెను మహాత్ముఁ డీశుఁడు విష్ణుం
డేలీల మెలఁగె నె య్యే, వేళల నే మేమి చేసె వివరింపు తగఁ. 4

క. భవములకు మందు చిత్త, శ్రవణానందము ముముక్షుజన పదము, హరి
స్తవము పఠిఘ్నుఁడు దక్కను,జెవులకుఁ దని వయ్యె ననెడి చెనఁటియుఁగలఁడే. 5

క. మా పెద్దలు మును వేల్పులు, నోపని భీష్మాది కురుకులోత్తమ నేనా
కూపారము నే కోలము, ప్రాపున లంఘించి రొక్క బాలపదముగాఁ. 6

క. మాయమ్మకుక్షి గురుసుత, సాయక పీడితుఁడ నైన జడు నన్నుం గొం
తేయ గురుకులము [1]మొదలుగ, నా యుత్తముఁ డాత్తచక్రుఁ డై రక్షించెఁ. 7

1. నిలుపగ (క.)

ఆ. [1]కలసి పురుషమూ ర్తి కాలరూపములను
లోకజనుల వెలిని లోన నుండి
జన్మ మృత్యువులను సంసారము క్తుల
నిచ్చు నతని చరితమెల్ల జెపుమ. 8

సీ. ఊహించి రాముడు రోహిణికొడు కంచు నప్పుడు యోగీంద్ర ! చెప్పి తీవు
[2]దేవకికడుపున నే వెరవున నాత డుండెను దేహంబు నొండు లేక
తన తండ్రి యిలు వాసి వనజాక్షు డే రీతి మందకు బోయె నే మందిరమున
నుండి యెయ్యది నేయుచుండెను దనమేనమామ కంసుని నేల నామ మణచె

ఆ. నెన్ని యేండ్లు మనియె నిలమీద మనుజు డై
యెంద ఱై రి భార్య లెట్లు మెలగె
మఱియు నేమి చేసె మాధవు[3]చారిత్ర
మెంత గలదు నాకు సేర్పరింపు. 9

వ. అని మఱియు ని ట్లనియె. 10

ఆ. నీ ముఖాంబుజాత నిర్ముక్త హరికథా
మృతము ద్రావ ద్రావ మేను [4]వొదలె
వంత మానె నీరువట్టు నాకలియును
దూర మయ్యె మనము తొంగలించె. 11

వ. అని పలుకుచున్న రాజు మాటలు విని, వైయాసి యి ట్లనియె. 12

క. విష్ణు కథా రతు డగు నరు, విష్ణుకథల్ చెప్పు మనుచు వినుచుండు నరుఁ
విష్ణుకథా సంప్రశ్నము, విష్ణుపదీ జలముభంగి విమలుల జేయుఁ. 13

సీ. రాజేంద్ర ! విను తొల్లి రాజలాంఛనముల, వేల సంఖ్యల దైత్యవిభులు తన్ను
నాక్రమించిన భార మాగజాలక భూమి గోరూప యై బ్రహ్మ జేర బోయి
కన్నీరు మున్నీరుగా రోదనము సేయ గరుణతో భావించి కమలభవుడు
ధరణి నూఱడ బల్కి ధాత్రియు వేల్పులు గదలిరా విష్ణుని గాన నేగి

తే. పురుషసూక్తంబు జదివి యద్భుతసమాధి
నుండ నొకమాట విని వారిజోద్భవుండు
వినుడు వేల్పులా ధరయు నే విన్నయట్టి
పలుకు వివరింతు నని ప్రీతి బలికె దెలియ. 14

1. కదిసి (త.) 2. దేవకి కడుపున దివిజులై హూనియుండు సందేహంబు నొండులేక (క.)
3. సంచార (హ.) 4. వదలు (హ.)

క. యాదవకులమున నమరులు, మేదినిపై బుట్ట జనుఁడు మీ యంశములన్
శ్రీదయితుఁడు వసుదేవున, కాదరమునఁ బుట్టి భార మంతయుఁ బాపున్. 15

క. హరిపూజార్థము బుట్టుఁడు, సురకన్యలు భూమియందు సుందరతనులై
హరి కగ్రజుఁ డై శేషుఁడు, హరికళతోఁ బుట్టుఁ [1]దత్ప్రియారంభుం డై. 16

ఆ. ఈ ప్రపంచ మెల్ల నే మాయచే మోహి
తాత్మ మగుచునుండు నట్టి మాయ
కమలనాభు నాజ్ఞఁ గార్యార్థ మై నిజాం
శంబుతోడఁ బుట్టు జగతియందు. 17

వ. అని యిట్లు వేల్పుల నియ్యకొలిపి, పుడమిముద్దియ నొడంబఱిచి, తమ్మిచూలి తన మొదలినెలవునకుం జనియె. అంతయదువిభుం డైన శూరసేనుం డనువాఁడు మథురాపురంబు తనకు రాజధానిగా, మాథురంబులు, శూరసేనంబు లనియెడు దేశంబు లేలె. పూర్వకాలంబున.

క. ఏ మథురయందుఁ బ్రియమున, శ్రీమన్నారాయణుండు చెలఁగును నిత్యం
బా మథుర సకలయాదవ, భూమీశుల కెల్ల మొదలిపురి యయ్యె నృపా! 19

సీ. ఆ శూరసేనున కాత్మజుం డగు వసుదేవుఁ డా పురి నొక్కదినమునందు
దేవకిఁ బెండ్లి యై దేవకీయును దానుఁ గడు వేడ్క రథమెక్కి కదలువేళ
నుగ్రసేనుని సుతుం డుల్లాసి కంసుఁడు చెల్లెలు మఱఁదియు నుల్లసిల్ల
హరులఁ బగ్గములు చేసంది రొప్పఁదొణంగె ముందర భేరులు మురజములును

ఆ. శంఖ పటహములును జడిగొని మ్రోయంగఁ
గూఁతుతోడి వేడ్క కొనలుసాఁగ
దేవకుండు సుతకు దేవకీదేవికి
నరణ మీఁదలంచి యాదరించి. 20

వ. సార్థంబు లయిన రథంబుల [2]వేయు నెనమన్నూటిని, కనకదామ సముత్తుంగంబు లైన మాతంగంబుల నన్నూటినిఁ, బదివేల తురంగంబులను, విలాసవతు లైన దాసీజనంబుల నిన్నూటి నిచ్చి, యనిచినం గదలి, వర వధూ యుగళంబు తెరువునం జను సమయంబున.

క. పగ్గములు వదలి వేగిర, మగ్గలముగ రథముఁ గడపు నా కంసుఁడు లో
బెగ్గిలి యెగ్గని తలఁపఁగ, దిగ్గన నశరీరవాణి దివి నిట్లనియెన్. 22

1. దత్క్రియారంభుండై (చ.) వెయ్యేన్నెనబన్నూటిని (హ.)

క. తుష్ట యగు భగిని మెచ్చఁగ, నిష్టుఁడవై రథము గడపె దెఱుఁగవు మీఁదఁ
శిష్ట యగు నీ తలోదరి, యష్టమ గర్భంబు నిన్ను హరియించుఁ జుమీ. 23

వ. అని యి ట్లాకాశవాణి వలికిన, నులికిపడి, [1]భోజకుల నాపకుం డైన కంసుండు సంచలదంసుం డై, యడిదంబు బెడిదంబుగఁ బెఱికి, రుళిపించి, దెప్పరంబుగ ననుజ కొప్పుఁ బట్టి, [2]కప్పరపాటున నొప్పఱం దిగిచి, యొడిసిపట్టి, తోఁబుట్టువని తలంపక, తెంపుచేసి తెగవ్రేయ గమకించు సమయంబున, వసుదేవుండు డగ్గఱి.24

క. ఆ పాపచిత్తు మత్తుం, కోపాగ్ని శిఖానువృత్తుఁ గొనకొని తన స
ల్లాపామృత ధారా వి, క్షేపణమునఁ గొంత శాంతుఁ జేయుచుఁ బలికెన్. 25

ఉ. అన్నవు నీవు చెల్లెలికి నక్కట! మాడలు చీరె లిచ్చుటో
మన్నన సేయుటో మధుర మంజుల భాషల నాదరించుటో
మిన్నుల మ్రోఁతలే నిజము మే లని చంపకు మన్న! మాని రా
వన్న! సహింపు మన్న! తగ దన్న! వధింపకు మన్న! వేఁడెదన్. 26

వ. అదియునుం గాక. 27

మ. చెలియల్ కన్నియ ముద్దరా లబల నీ నేమంబె చింతించు ని
ర్మల దీనిన్ బయ లాడు మాటలకు నై మర్యాద వోఁగొట్టి స
త్కుల జాతుండవు పుణ్యమూర్తి వకటా! కోపంబు పాపంబు నె
చ్చెలి నోహో తెగవ్రేయఁ బాడి యగునే చింతించు భోజేశ్వరా!

సీ. మేనితోడనె పుట్టు మృత్యువు జనులకు నెల్లి నేఁ డైన నూఱేండ్ల కైనఁ
దెల్లంబు మృత్యువు దేహంబు పంచత నందఁ గర్మానుగుం డై శరీరి
మాఱుదేహము [3]నూఁది మఱి తొంటిదేహంబుఁ బాయును దన పూర్వభాగ మెత్తి
వేఱొంటిపైఁ బెట్టి వెనుక భాగం బెత్తి గమనించు తృణజలూకయును బోలె

ఆ. వెంట వచ్చు కర్మవిసరంబు మునుమేలు
కన్నవేళ నయిఁడు గన్న విన్న
తలఁపఁబడిన కార్యతంత్రంబు కలలోనఁ
బాడితోడఁ గానఁబడినయట్లు. 29

క. తన తొంటి కర్మరాశికి, ననుచర మై బహువికార మై మనము వడిం
జను నింద్రియముల తెరువులఁ, దనువులు పెక్కయినఁ జెడవు తన కర్మంబుల్. 30

1. భోజకుల నాయకుండై న పాపుండు (తం.) భోజకుల పాంసనుండై న (వా.) 2. యప్పార పాటున (హ.) 3. ఱొచ్చి (హ.)

ఆ. జల ఘటాదులందుఁ జంద్ర సూర్యాదులు
గానఁబడుచు గాలిఁ గదలుభంగి
నాత్మ కర్మనిర్మితాంగంబులను బ్రాణి
గదలుచుండు రాగకలితుఁ డగుచు. 31

క. కర్మములు మేలు నిచ్చును, గర్మంబులు కీడు నిచ్చు కర్తలు దనకుఁ
గర్మములు బ్రహ్మ కైనను, గర్మగుఁడై పరులఁ దడవఁగా నేమిటికిఁ. 32

క. కావున పరులకు హింసలు, గావింపఁగ వలదు తనకుఁ గల్యాణముగా
భావించి పరుల నొంచినఁ, బోవునె తత్ఫలము పిదపఁ బొందకయున్నే. 33

మత్తకోకిల. వావిఁ జెల్లెలు గాని కూఁతురువంటి దుత్తమురాలు సం
భావనీయచరిత్ర భీరువు బాల నూత్నవివాహ సు
శ్రీవిలాసిని దీన కంపితచిత్త నీ కిదె మ్రొక్కెదఁ
గావవే కరుణామయాత్మక! కంస! మానవవల్లభా! 34

వ. అని మఱియు, [1]సామ భేదంబు లగు పలుకులు పలికిన, వినియు, వాఁడు, వేఁడి చూపుల రాలు నిప్పులు కుప్పలుగొన, ననుకంపలేక, తెంపునేసి, చంపకగంధిం జంపఁజూచుటయు నెఱింగి, మొఱంగెడి తెఱంగు విచారించి, తనలో నిట్లనియె.

క. ఎందును గాలము నిజ మని, పందతనంబునను బుద్ధిఁ బాయక ఘనులై
యెందాఁక బుద్ధి నెగడెడి, నందాఁకఁ జరింపవలయు నాత్మబలమునఁ. 36

వ. అని నిశ్చయించి. 37

సీ. ఆపన్న రాలైన యంగన రక్షించి సుతుల నిచ్చెద [2]నంట శుభము నేఁడు
మీఁ దెవ్వఁ డెఱుఁగును మెలఁత ప్రాణముతోడ నిలిచిన మఱునాఁడు నేరరాదె
సుతులు పుట్టిరయేని సుతులకు మృత్యువు వాలాయ మై వెంట వచ్చెనేని
బ్రహ్మచేతను వీఁడు పా జేమియును లేక యుండునే సదుపాయ మొకటి లేదె

తే. పొంత మ్రాఁకులఁ గాల్పక పోయి వహ్ని
యెగసి దవ్వులవాని దహించుభంగిఁ
గర్మవశమున భవ మృతి కారణంబు
దూరగతిఁ బొందు నిదియేల తొట్రుపడఁగ. 38

1. సామరూపంబులగు (వా.) 2. నన్న (హ.)

క. కొడుకుల నిచ్చెద నని సతి, విడిపించుట నీతి వీఁడు విడిచిన మీఁదన్
కొడుకులు పుట్టినఁ గార్యము, దడబడదే నాఁటి కొక్కఁడైవము లేదే. 39

క. ఎనిమిదవ చూలు వీనిన్, దునుమాడెడి ననుచు మింటఁ దోరపుఁ బలుకుల్
వినఁబడియె నేల తప్పును, వనితను విడిపించు టొప్పు వైళం బనుచున్. 40

క. తిన్నని పలుకులు పలుకుచుఁ, గ్రన్ననఁ దగఁ బూజ జేసి కంసు నృశంసున్
మన్నించి చిత్త మెరియఁ బ్ర, సన్ననుఁ డగుచుఁ బలికె శౌరి నయమునన్. 41

క. లలనకుఁ బుట్టిన కొమరుని, వలనం దెగె దనుచు గగనవాణి వలికె నం
చలిగెదవేని మృగాక్షికిఁ, గల కొడుకులఁ జంప నిత్తుఁ గ్రమమున నీకున్. 42

వ. అని యిట్లు పలికిన విని, కంసుండు కంపితావతంసుం డై, సంతసించి, గుణగ్రా
హిత్వంబు గైకొని, కొందలమందు చెలియలి ముందల విడిచి చనియె. వసు
దేవుండును, బ్రతుకుమందల గంటి ననుచు, సుందరియుం, దానును మందిరంబు
నకుం బోయి, డెందంబున నానందంబు నొందియుండె. అంతఁ గొంతకాలంబు
చనిన సమయంబున. 43

క. విడువక కంసుని యెగ్గులఁ, బడి దేవకి నిఖిల దేవభావము తన కే
ర్పడ నేఁట నొకని లెక్కను, గొడుకుల నెనమండ్ర నొక్కఁ కూఁతుం గనియెన్. 45

వ. అందు, 45

గీ. సుదతి మున్ను గన్న సుతుఁ గీర్తిమంతునిఁ
బుట్టు దడవఁ గంసభూవరునకు
దెచ్చి యిచ్చెఁ జాల ధృతి గల్గి వసుదేవుఁ
డాసపడక సత్యమందు నిలిచి. 46

క. పలికిన పలుకులు తిరుగక, సొలయక వంచనము లేక సుతుల రిపునకున్
గలఁగక యిచ్చిన ధీరుం, డిల వసుదేవుండు దక్క నితరుఁడు గలఁడే. 47

ఆ. మానవేంద్ర ! సత్యమతికి దుష్కర మెయ్య
దెఱుఁగనేర్చు వాని కిష్ట మెయ్య
దీశభక్తిరతున కీరాని దెయ్యది
[1]యెఱుక లేనివాని కేది కీడు. 48

1. యెఱుఁగ లేని (హ.) కిం దుస్సహమ్ను సాధూనాం విదుషాం కి మపేక్షితమ్, కి మకార్యం కదర్యాణాం దుస్త్యజం కిం ధృతాత్మనామ్ (1-58).

వ. ఇట్లు సత్యంబు దప్పక కొడుకు నొప్పించిన వసుదేవుని పలుకు నిలుకడకు మెచ్చి, కంసుం డిట్లనియె. 49

ఆ. కొడుకు నీవు మరలఁ గొనిపోమ్ము వసుదేవ!
వెఱపులేదు నాకు వీనివలన
నల్ల వీనికి భవ దష్టమపుత్రుండు
మృత్యు వఁట వధింతు మీఁద నతని. 50

వ. అనిన నానకదుందుభి నందనుం గొని చనియు, నానందంబు నొందక, దుష్టభావుండగు బావపలుకులు వినియు, నులుకుచుండె. అంత. 51

సీ. ఒకనాఁడు నారదుం డొయ్యన కంసుని యింటికిఁ జనుదెంచి యేకతమున
మందలోపల నున్న నందాదులును వారి భార్యలుఁ బుత్రులు బాంధవులును
దేవకి మొదలగు తెఱవలు వసుదేవుఁ డాదిగాఁ గల సర్వయాదవులును
సురలు గాని నిజంబు నరులు గా రని చెప్పి కంసుండ! నీవు రక్కసుఁడ వనియు

ఆ. దేవమయుఁడు చక్రి దేవకీదేవికి
పుత్రుఁ డై జనించు భూతలంబు
చెఱుపఁ బుట్టినట్టి చెనఁటి దైత్యుల నెల్లఁ
జంపు ననుచుఁ జెప్పి చనియె దివికి. 52

క. నారదుమాటలు విని పె, ల్లారాటముఁ బొంది యదువు లనిమిషు లనియున్
నారాయణ కరఖడ్గ వి, దారితుఁ డగు కాలనేమి దా ననియు మదిన్. 53

మ. కలఁగంబాఱి మఱంది జెల్లెలి సుదగ్రక్రోధుఁ డై పట్టి బ
ద్ధులఁ గావించి హరిం దలంచి [1]వెఱఁ దోడ్తో వారు గన్నట్టి పు
త్రులఁ జంపెన్ గుఱు [2]నుగ్రసేను యదుఁ దద్భోజాంధకాధీశు ని
ర్మలుఁ బట్టెన్ గడు వాలి యేలెఁ జలమార్ణ భూరసేనంబులన్. 54

ఆ. తల్లిఁ దండ్రి నైనఁ దమ్ముల [3]నన్నల
సఖుల నైన బంధుజనుల నైన
రాజ్యకాంక్షఁ జేసి రాజులు చంపుదు
రవనిఁ దఱుచు జీవితార్థ లగుచు. 55

1. వెసఁ (తం.వా.) 2. ఉగ్రసేను దచలత్ భోజాంధకాధీశు (క. చ. ట. త. ప.)
3. బిడ్డల (ట. త.)

అధ్యాయము—౨

వ. మఱియు, బాణ భౌమ మాగధ మహాశన కేశి ధేనుక బక ప్రలంబ తృణావర్త చాణూర ముష్టి కారిష్ట ద్వివిద పూతనాది సహాయ సమేతుండై, కంసుండు కద నంబున మదంబు లణంచిన, వదనంబులు వంచికొని, సదనంబులు విడిచి, [1]యదవ లై, యదువులు [2]పదువులు వదలి, నిషధ కురు కోసల విదేహ విదర్భ కేకయ పాంచాల [3]సాల్వదేశంబులు సొచ్చిరి. మచ్చరంబులు విడిచి, కొందఱు కంసునిం గొలిచిరి. అంత, 56

క. తొడిఁదొడిఁ గంసుఁడు దేవకి, కొడుకుల నార్వుర వధింప గురు శేషాఖ్యం
బొడ వగు హరిరుచి యా సతి, కడుపున నేడవది యైన గర్భం బయ్యెన్. 57

వ. ఆ య్యవసరంబున విశ్వరూపుం డగు హరి, తన్ను నమ్మిన యదువులకుఁ, గంసునివలన భయంబు గలుగు నని యెఱింగి, యోగమాయాదేవి కి ట్లనియె. 58

సీ. గోపికాజనములు గోపాలకులు నున్న పసులమందకుఁ బొమ్ము భద్ర! నీవు
వసుదేవు భార్యలు వరుసఁగ గంసునిచేత [4]నాఁకల బడియుండ నందుఁ జొరక
తలఁగి రోహిణి యను తరళాక్షి నందగోకులమందు నున్నది గుణగణాఢ్య
దేవకికడుపున దీపించు శేషాఖ్య మైన నా తేజ మీ వమరఁ బుచ్చి

ఆ. నేర్పు మెఱసి రోహిణీదేవి కడుపునఁ
జొనుపు దేవకికిని సుతుఁడ నగుదు
నంశభాగ యుతుఁడ నై యశోదకు నందు
పొలఁతి [5]కంతమీదఁ బుట్టె దీవు, 59

క. నానావిధ సంపదలకుఁ, దానక మై సర్వ కామదాయిని వగు నిన్
మానవులు భక్తిఁ గొలుతురు, కానుకలును బలులు నిచ్చి కల్యాణమయీ! 60

వ. మఱియు, నిన్ను మానవులు దుర్గ భద్రకాళి విజయ వైష్ణవి కుముద చండిక కృష్ణ మాధవి కన్యక మాయ నారాయణ ఈశాన శారద అంబిక యను పదు నాలుగు నామంబులం గొనియాడుదురు. ఆ యా స్థానంబులయంద యెఱింగించి, సర్వేశ్వరుండగు హరి పొమ్మని యానతిచ్చిన, మహాప్రసాదం బని, య య్యోగనిద్ర యియ్యకొని, క్రమొక్కఁ, చయ్యన న య్యిల కయ్యెడ వాసి వచ్చి.

1. యనదలై (జ.) 2. పదుపులు(క.) 3. సాల్వరాజులఁ గొల్చిరి(క.) 4. అకులబడ(హ.)
5. పొలఁతి కడుపునందు (హ.)

తే. దేవకీదేవి కడుపులోఁ దేజరిల్లి
దీప్తగర్భంబు మెల్లనఁ [1]దిగిచి యోగ
నిద్ర రోహిణికడుపున నిలిపి చనియె
కడుపు దిగె నంచుఁ బౌరులు గలఁగఁబడఁగ. 62

వ. అంత. 63

ఆ. బలము మిగులఁ గలుగ బలభద్రుఁ డన లోక
రమణుఁ డగుటఁ జేసి రాముఁ డనఁగ
సతికిఁ బుట్టె గర్భసంకర్షణమున సం
కర్షణుం డనంగ ఘనుఁడు సుతుఁడు. 64

వ. తదనంతరంబ.

క. ఆనకదుందుభి మనమున, శ్రీనాథుం డంశభాగ శిష్టతఁ జొరఁగన్
భానురుచి నతఁడు వెలిఁగెను, గానఁగఁ బట్టయ్యె భూతగణములకు నృపా! 66

ఉ. ఆ వసుదేవుఁ డంతఁ దనయం దఖిలాత్మక మాత్మభూతమున్
భావనరేఖయున్ భువనభద్రము నై వెలుఁగొందుచున్న ల
క్ష్మీవిభు తేజ మచ్చుపడఁ జేర్చినఁ దాల్చి నవీనకాంతితో
దేవకి యొప్పె పూర్వ యగు దిక్పతి చంద్రునిఁ దాల్చు కైవడిన్. 67

వ. అనిన విని, తరువాతి వృత్తాంతం బెట్లయ్యె ననిరా జడిగిన, శుకుం డిట్లనియె.

క. గురుతరముగఁ దన కడుపున, సరసిజగర్భాండ భాండచయములు గల యా
హరి దేవకికడుపున భూ, భరణార్థము వృద్ధిఁ బొందె బాలార్కుక్రియన్. 69

వ. అంత. 70

సీ. విమతుల మొగములు వెలవెలఁబాఅంగ విమలాస్య మోము వెల్వెలుకఁ బాఅె
మలయు వైరుల కీర్తి మాసి నల్లన గాఁగ నాతి చూచుకములు నల్లనయ్యె
దుష్టాలయంబుల ధూమరేఖలు వుట్ట లేమ యూరున రోమరేఖ మెఱసె
నరిమానసముల నాహారవాంఛలు దప్ప వనజాక్షి కాహారవాంఛ దప్పె

తే. శ్రమము సంధిల్లె రిపులకు శ్రమము గదుర
జడత వాటిల్లె శత్రులు జడను పడఁగ
మన్ను రుచి యయ్యెఁ బగతురు మన్ను చొరఁగ
వెలఁది యుదరంబులో హరి వృద్ధిఁ బొంద. 71

1. తిరిగి (తం.)

వ. మఱియును. 72

సీ. సలిల మా యెలనాఁగ జఠరార్భకునిఁ గాన జనిన కైవడి ఘర్మసలిల మొప్పె
నొగిఁదేజ మాయింతి యుదరడింభకుఁ గొల్వఁగదిసిన క్రియదేహకాంతి మెఱసెఁ
బవనుఁ డా కొమ్మ గర్భస్థుని సేవింప నుదయించెనో యన నూర్పు లమరెఁ
గుంభిని యా లేమ కుక్షిగు నర్చింపఁ జొచ్చుభంగిని మంటిచొరవ దనరె

ఆ. గగన మిందువదన కడుపులో బాలు నే
వలకు రూపుమెఱసి వచ్చినట్లు
బయలువంటి నడుము బహుళ మయ్యెను బంచ
భూతమయుఁడు లోనఁ బొదల సతికి. 73

వ. తదనంతరంబ. 74

సీ. అతివ కాంచీగుణం బల్లన బిగియంగ వైరివధూ గుణవ్రజము వదలె
మెల్లన తన్వంగి మెయిదీఁగె మెఱుఁగెక్క దుష్టాంగనా తనుద్యుతు లణంగె
నాతి కల్లన భూషణములు పల్వలుకగాఁ బరసతీ భూషణపంక్తు లెడలెఁ
గలకంఠి కొయ్యన గర్భంబు దొడ్డుగాఁ బరిపంథి దారగర్భములు పగిలెఁ

తే. బొలఁతి కంతంత నీర్ల్గాడు ప్రొద్దు లెదుగ
నహితవల్లభ లైదువలై తనర్చు
ప్రొద్దు లన్నియుఁ గ్రమమునఁ బోవఁ దొణఁగె
నువిదకడుపున నసురారి యుంటఁజేసి. 75

వ. ఇ ట్లివ్విధంబున. 76

ఆ. జ్ఞానఖలునిలోని శారదయును బోలె
ఘటములోని దీపకళికవోలె
భ్రాతయింట నాఁక బడియుండె దేవకీ
కాంత విశ్వగర్భ గర్భ యగుచు. 77

వ. అంత న క్కాంతాతిలకంబు నెమ్మొగంబు తెలివియును, మేనిమెఱుంగును, మెలంగెడి సొబగునుం జూచి, వెఱఁగుపడి, తఱచు వెఱచుచుఁ గంసుండు తనలో ని ట్లనియె. 78

క. కన్నులకుఁ జూడ బరువై, యున్నది యెలనాఁగ గర్భ ముల్లము గలఁగన్
ము న్నెన్నఁడు ని ట్లుండదు, వెన్నుఁడు [1]చొరఁబోలు గర్భవివరములోనన్. 79

1. సొరనోపు (క.)

ఉ. ఏమి తలంచువాఁడ నిఁక నెయ్యది కార్యము నాఁడునాఁటికిఁ
గామినిచూలు పెంపెసఁగె గర్భిణి చెల్లెలి నాఁడుపేద నే
నేమని చంపువాఁడఁ దగ వే లని చంపితి నేని శ్రీయు ను
ద్దామయశంబు నాయువును ధర్మమునుం జెడిపోవకుండునే. 80

క. వావి నెఱుంగని క్రూరుని, జీవన్మృతుఁ డనుచు నిందనేయుదు రతఁడుఁ
బోవును నరకమునకు దు, ర్భావముతోఁ బ్రతుకు టొకఁ డ్ర బ్రతుకే తలఁపఁ. 81

వ. అని నిశ్చయించి, క్రౌర్యంబు విడిచి, ధైర్యంబు నొంది, గాంభీర్యంబు
వాటించి, శౌర్యంబు ప్రకటించుకొనుచు, దిగ్గనం జెలియలిం జంపు నగ్గలిక
యెగ్గని [1]యుగ్గడించి, మాని, మౌనియుం బోలె నూరకుండియు. 82

ఆ. పాపరాని దొడ్డ [2]పగ పుట్టె నిఁక నెట్టు
లిందుముఖికిఁ జక్రి యెపుడు పుట్టుఁ
బుట్టి నపుడె పట్టి పురుటింటిలోఁ దెగఁ
జూతు ననుచు నెదురు చూచుచుండె. 83

వ. మఱియు, వైరానుబంధంబున నన్యానుసంధానంబుల మఱచి, యతండు. 84

క. తిరుగుచుఁ గుడుచుచుఁ ద్రావుచు, నరుగుచుఁ గూర్చుండి లేచు చనవరతంబుఁ
హరిఁ దలఁచి తలఁచి జగ మా,హరిమయ మని[3]తలఁచెఁగంసుఁ డాఅనియలుకఁ. 85

వ. వెండియు. 86

సీ. శ్రవణరంధ్రముల నే శబ్దంబు వినఁబడు నది హరిపలు కని యూహకించు
నక్షిమార్గమున నెయ్యది చూడఁబడు నది హరిమూర్తి గానోపు నంచుఁ జూచుఁ
దిరుగుచో దేహంబుఁ దృణ మైన సోఁకిన హరి కరాఘాతమో యనుచుఁ గలఁగు
గంధంబు లేమైన ఘ్రాణంబు సోఁకిన హరి మాలికాగంధ మనుచు నదరుఁ

ఆ. బలుకు లెవ్వి యైనఁ బలుకుచో హరిపేరు
పలుకఁ బడియె ననుచు భ్రమసి పలుకుఁ
దలఁపు లెట్టి వైనఁ దలఁచి యా తలఁపులు
హరితలంపు లనుచు నలుగఁ దలఁచు. 87

వ. అ య్యవసరంబున, ననుచరసమేత లైన దేవతలును, నారదాది మునులును
గూడి నడవ, నలువయును, ముక్కంటియు నక్కడికి వచ్చి, దేవకీదేవి
గర్భార్భకుం డగు పురుషోత్తము ని ట్లని స్తుతియించిరి. 88

1. యుగ్గఱించి (హ.) 2. పనిపుట్టె (హ.) 3. చూచె (హ.తం.వా.)

—: బ్రహ్మాది దేవతలు దేవకీగర్భస్థుఁడగు స్వామిని స్తుతించుట :—

సీ. సత్యవ్రతుని నిత్య సంప్రాప్తిసాధనుఁ గాలత్రయమునందుఁ గలుగువాని
భూతంబు లైదును పుట్టు చోటగువాని నైదుభూతంబులం దమరువాని
నైదుభూతంబులు నణఁగిన పిమ్మటఁ బరఁగువానిని సత్యభాషణంబు
సమదర్శనంబును జరిపెడువానిని ని న్నాశ్రయింతుము నీ యధీన

ఆ. మాయచేత నెఱుక మాలినవారలు
పెక్కుగతుల నిన్నుఁ బేరుకొందు
రెఱుఁగ నేర్చు విబుధు లేకచిత్తంబున
నిఖిలమూర్తు లెల్ల నీవ యండ్రు. 89

వ. అదియునుం గాక. 90

సీ. ప్రకృతియొక్కటి పాదు ఫలములు సుఖదుఃఖములు రెండు గుణములు మూఁడు వేళ్లు
తగు రసంబులు నాల్గు ధర్మార్థ ముఖరంబు లెఱిఁగెడి విధము లై దింద్రియంబు
లాఱు స్వభావంబు [1]లా శోకమోహాదు లూర్మలు ధాతువు లొక్కయేడు
పైపొర లెనిమిది ప్రంగలు భూతంబు లైదు బుద్ధియు మనోఽహంకృతులును

తే. రంధ్రములు తొమ్మిదియుఁ గోటరములు ప్రాణ
పత్రదళకంబు జీవేశ పక్షియుగము
గలుగు సంసారవృక్షంబుఁ గలుగఁజేయఁ
గావ నణఁగింప రాజ వొక్కరుఁడ వీవ. 91

క. నీదెసఁ దమచిత్తము లిడి, యే దెసలం బోక కడతు రెఱుక గలుగు వా
రాదూడయడుగు క్రియ నీ, పాదం బను నావ కతన భవసాగరమున్. 92

ఆ. మంచివారి కెల్ల మంగళప్రద మయ్యుఁ
గల్లరులకు మేలు గానియట్టి
తనువు లెన్నియైనఁ దాల్చి లోకములకు
నేమ మెల్లప్రొద్దు నేయు దీవు. 93

క. ఎఱిఁగినవార ల మనుచును, గొఱమాలిన యెఱుక లెఱిఁగి కొందఱు నీపే
రెఱిఁగియుఁ దలఁపఁగ నొల్లరు, పఱతు రధోగతుల జాడఁ బద్మదళాక్షా! 94

1.లాకాశ (హ.)

క. నీవా రై నీదెసఁ దమ, భావంబులు నిలిపి [1]ఘనులు భయవిరహితు లై
యే విఘ్నంబులఁ జెందక, నీ వరయఁగ మేటిచోట నెగడుదు రీశా! 95

క. నిను నాలు గాశ్రమంబుల, జనములు నేవింప నఖిలజగముల సత్వం
బును శుద్ధంబును శ్రేయం, బును నగు గాత్రంబు నీవు పొందుదువు హరీ! 96

సీ. నళినాక్ష! స త్త్వగుణంబు నీ గాత్రంబు గాదేని విజ్ఞానకలిత మగుచు
నజ్ఞాన భేదకం బగుచెట్లు [2]గుణముల యందుల వెలుఁగ నీ వనుమితింపఁ
బడుదువు స త్త్వరూపంబు నేవింపంగ సాక్షాత్కరింతువు సాక్షి వగుచు
వాఙ్మనంబులకు నవ్వల యైన మార్గంబు గలుగు నీ గుణజన్మ కర్మరహిత

తే. మైన రూపును పేరు నత్యనఘబుద్ధు
లెఱుఁగుదురు నిన్నుఁ గొల్వ నూహించుకొనుచు
వినుచుఁ దలఁచుచుఁ బొగడుచు వెలయువాఁడు
భవము నొందఁడు నీ పాదభక్తుఁ డగుచు. 97

క. ధరణీభారము వానెను, బురుషోత్తమ! యీశ! నీదు పుట్టువున భవ
చ్చరణాంబుజముల ప్రాపున, ధరణియు నాకసముఁ గాంచెదము నీ కరుణన్. 98

ఉ. పుట్టువులేని నీ కభవ! పుట్టుట క్రీడయె కాక పుట్టుచే
యెట్టనుడున్ భవాది [3]దశ లెల్లను జీవులయం దవిద్య తాఁ
జుట్టుచు నుండుఁ గాని నినుఁ జుట్టినదిం బలెఁ బొంత నుండియుం
జుట్టఁగలేమిఁ దత్క్రియలఁ జొక్కని యెక్కటి వౌదు వీశ్వరా! 99

మ. గురు పాతీనమ వై జలగ్రహమ వై కోలంబ వై శ్రీనృకే
సరి వై భిక్షుఁడ వై హయాననుఁడ వై క్ష్మాదేవతా భర్త వై
ధరణీనాథుఁడ వై దయాగుణ గజోదారుండ వై లోకముల్
పరిరక్షించిన నీకు మ్రొక్కెద మిలాభారంబు వారింపవే! 100

క. [4]ముచ్చిరి యున్నది లోకము, నిచ్చలుఁ గంసాదిఖలులు నిర్దయు లేచన్
మచ్చిక గావఁగవలయును, విచ్చేయుము తల్లికడుపు వెడలి ముకుందా! 101

---

1. మునులు (క.); ఘనులు భయవిరహితులై (త.) 2. గుణముల యందును వెలుఁగు నీవను మతింపఁ బడుదువు (హ.తం.వా.) 3. దిశ లెల్లను జీవమునం దవిద్యఁదా బుట్టుచునుండుఁగాని నినుఁ బుట్టినదిం బలెఁ బొంతనుండియుం, జుట్టఁగలేని తత్క్రియలఁ జొక్కని యొక్కటి వౌదు వీశ్వరా. (హ.) 4. ముచ్చిలి (హ.)

వ. అని మఱియు దేవకీదేవిం గనుంగొని. 102

మత్తకోకిల. *తల్లి! నీ యుదరంబులోనఁ బ్రధానపూరుషుఁ డున్నవాఁ
డెల్లి పుట్టెడిఁ గంసుచే భయ మింత లేదు నిజంబు మా
కెల్లవారికి భద్ర మయ్యెడు నింక నీ కడు పెప్పుడుఁ
జల్ల గావలె యాదవావళి సంతసంబును బొందఁగఁ. 103

వ. అని, యి ట్లిధంబున హరింబొగడి, దేవకీదేవిని దీవించి, దేవత లీశాన బ్రహ్మల
ముందట నిండుకొని చనిరి. అంత, 104

అధ్యాయము — 8

క. పంకజముఖి నీశ్వాడను, సంకటపడ ఖలుల మానసంబుల నెల్లఁ
సంకటము దోఁచె మెల్లనఁ సంకటములు లేమి దోఁచె సత్పురుషులకుఁ. 105

సీ. స్వచ్ఛంబు లై పొంగె జిలరాసు లేడును గల ఘోషణముల మేఘుంబు లుఱిమె
గ్రహతారకలతోడ గగనంబు రాజిల్లె దిక్కులు మిక్కిలి తెలివిఁ దాల్చెఁ
గమ్మని చల్లని గాలి మెల్లన వీచె హోమానలంబు చెన్నొంది వెలిఁగెఁ
గొలఁకులు కమలాళి కులము లై సిరి నొప్పెఁ బ్రవిమలతోయ లై పాఱె నదులు

తే. వర పుర గ్రామ ఘోష యై వసుధ యొప్పె
విహగరవ పుష్ప ఫలముల వెలసె వనము
లలరు సోనలు గురిసి ర య్యమరవరులు
దేవదేవుని దేవకీదేవి కనఁగ. 106

క. పాడిరి గంధర్వోత్తము, లాడిరి రంభాది కాంత లానందమునఁ
గూడిరి సిద్ధులు భయములు, వీడిరి చారణులు మొరసె వేల్పుల భేరుల్. 107

క. సుతుఁ గనె దేవకి నడురే, యతి శుభగతిఁ దారలును గ్రహంబులు నుండఁ
దితిసుత నిరాకరిష్ణుఁ, శ్రిత వదనాలంకరిష్ణు జిష్ణుఁ విష్ణుఁ. 108

క. వెన్నుని నతి ప్రసన్నునిఁ, గ్రస్ననఁ గని మెఱుఁగుబోణి కడు నొప్పారెఁ
బున్నమనాఁడు కళానిధిఁ, గన్న మహేంద్రాశ చెలువుఁ గలిగి నరేంద్రా! 109

*"క" ప్రతిలో ఈ క్రింది "తరళ" యున్నది.

అలరశ్రావణ బహుళ నష్టమి విశ్వస్రుడ్ విధితారకన్
చెలువమగు చంద్రోదయంబున శ్రీవిభుండు జనించినఁ
అలరగా వసుదేవదేవకి ఆత్మ సంభస మందినఁ
చెలగి చేతులుమోడ్చి మొక్కియు సంతసించిరి యంతటఁ.

110

వ. అప్పుడు.

సీ. జలధరదేహు నాజానుచతుర్బాహు సరసీరుహాక్షు విశాలవక్షుఁ
జారు గదా శంఖ చక్ర పద్మ విలాసుఁ గంఠ కౌస్తుభమణి కాంతిభాసుఁ
గమనీయ కటిసూత్ర కంకణ కేయూరు శ్రీవత్సలాంఛ నాంచితవిహారు
నురుకుండల ప్రభాయుత కుంతల లలాటు వైడూర్య మణిగణ వరకిరీటు

తే. బాలుఁ బూర్ణేందు రుచిజాలు భక్తలోక
పాలు సుగుణాలవాలుఁ గృపావిశాలుఁ
జూచి తిలకించి పులకించి చోద్య మంది
యుబ్బి చెలరేఁగి వసుదేవుఁ డుత్సహించె. 111

క. స్నానము సేయఁగరామిని, నానంద రసాబ్ధి మగ్నుఁ డై విప్రులకున్
ధేనువులం బదివేలను, మానసమున ధారవోసె మతి యిచ్చటకున్. 112

వ. మతియును వసుదేవుండు, 113

క. ఈ పురుటి యింటి కుద్య, ద్దీపంబును బోలి చాల దీపించు నిజం
బీ పాపఁడు నలు మొగముల, యా పాపని గనినమేటి యగు నని భక్తిన్. 114

ఆ. చాఁగి మ్రొక్కి లేచి సరగున నొసలిపై
గేలుఁదమ్మిదోయిఁ గీలుకొలిపి
పాపఁ డనక వెఱక పాపని మొదలింటి
పోకలెల్లఁ దలఁచి పొగడఁదొడఁగె. 115

క. ఏ నిన్ను నఖిలదర్శను, జ్ఞానానంద స్వరూపు సంతతు నపరా
ధీనుని మాయాదూరుని, సూనునిఁగాఁ గంటి నిట్టి చోద్యము గలదే! 116

క. అచ్చుగ నీ మాయల మును, చెచ్చెరఁ ద్రిగుణాత్మకముగఁ జేసిన జగముం
జొచ్చిన క్రియఁ జొరకుందువు, చొచ్చుటయును లేదు లేదు చొరకుండుటయున్.

సీ. అదియు నెట్లన మహదాదులఁ బోలెడి వై వేఱువేఱ యై యన్నివిధము
లగు సూక్ష్మభూతంబు లమర షోడశ వికారములతోఁ గూడి విరా ట్టనంగఁ
బరమాత్మునకు నీకు బఱపైన మేను సంపాదించి యందులోఁ బడియుఁ బడక
యుండు [1]సృష్టికి మున్న యున్న కారణమున వానికి లోని భవంబు గలుగ

1. సృష్టికిలోననున్న (హ.) సృష్టికి మ్రోలనున్న (వ్రాఁతప్రతులన్నిట.)

ఆ. దట్టు బుద్ధి నెఱిఁగ ననువైన లాగునఁ
గలుగు నింద్రియముల కడల నుండి
వాని పట్టు లేక వరుస జగంబులఁ
గలసియుండి యైనఁ గలయ వెపుడు. 118

క. సర్వము నీ లోనిదిగా, సర్వాత్ముఁడ [1]వాదివస్తు సంపన్నుఁడ వై
సర్వమయుఁడ వగు నీకును, సర్వేశ్వర! లేవు లోను సంధులు వెలియుఁ. 119

ఆ. ఆత్మవలనఁ గలిగి యమరు దేహాదుల
నాత్మకంటె వేఱు లవి యటంచు
దలఁచువాఁడు మూఢతముఁడు గావున నీశ!
విశ్వమెల్ల నీవ వేఱు లేదు. 120

వ. అదియునుం గాక. 121

సీ. గుణము వికారంబుఁ గోరికయును లేని నీవల్ల జగములు నెఱి జనించుఁ
బ్రబ్బు లే దగు నంచుఁ బలుకుట తప్పుగా దీయుండ వై బ్రహ్మ మీవ యైన
నినుఁ గొల్చు గుణములు నీ యానతులు నేయ భటుల శౌర్యంబులు పతికి వచ్చు
పగిది నీ గుణముల బాగులు నీవని తోఁచును నీ మాయతోడఁ గూడి

ఆ. నీవు రక్త ధవళ నీల వర్ణంబుల
జగము నేయఁ గావ సమయఁ జూడఁ
దనరు దట్టు నేఁడు దైత్యుల దండింపఁ
బృథివిఁ గావ నవతరించి తీశ! 122

శా. మింటన్ మ్రోసిన మ్రోత తాలిమిని లో మేంద్రింప మున్నీవు నా
యింటం బుట్టెద వంచుఁ గంసుఁడు దొడిఁ హింసించె నీ యన్నలం
గంటం గూరుకుఁ దేఁడు నీ యుదయ మీ కారాజనుల్ నెప్పుఁగాఁ
బంటింపం డెదు రేఁగుదెంచు వడి నీపై నేఁడు సన్నద్ధుఁ డై. 123

వ. అనుచుండ దేవకీదేవి మహాపురుష లక్షణుండును, విచక్షణుండును, సుకుమారుండును నైన కుమారునిం గని, కంసునివలని వెఱపున శుచిస్మిత యై యిట్లనియె. 124

1. వాత్మవస్తు (చ.త.ప.జ.డ.)

—: దేవకీదేవి స్వామిని స్తుతించుట :—

సీ. అట్టిట్టి దనరాని దై మొద లై నింతుకొన్న దై వెలుఁగుచు గుణము లేని
దై యొక్కచందంబు దై కల దై నిర్విశేష మై క్రియ లేక చెప్పరాని
దీ రూప మని శ్రుతు లెప్పుడు నొడివెడి యా రూప మగుచు నధ్యాత్మదీప
మై బ్రహ్మ రెండవ యర్థంబు తుది జగంబులు నశింపఁగఁ బెద్ద భూత గణము
ఆ. సూక్ష్మభూతమందుఁ జొరఁగఁ నా భూతంబు
ప్రకృతిలోనఁ జొరఁగఁ బ్రకృతి వోయి
వ్యక్తమందుఁ జొరఁగ వ్యక్త మణంగను
శేషసంజ్ఞ నీవు చెలువ మగుదు. 125

ఉ. విశ్వము లీలఁ ద్రిప్పుచు నవిద్యకు జుట్టమ వై న నీకు నా
శాశ్వత మైన కాల మిది సర్వము వేడబ మందు రట్టి వి
శ్వేశ్వర! మేలుకుప్ప! నిను నెప్పుడుఁ గోరి భజించువాఁడె పో
శాశ్వత లక్ష్మి మృత్యుజయ సౌఖ్యయుతుం డభయుండు మాధవా! 126

మత్తకోకిల. ఒంటి నిల్చి పురాణయోగులు యోగమార్గ నిరూఢు లై
కంటి మందురు గాని నిక్కము గాన రీ భవదాకృతిఁ
గంటి భద్రముఁ గంటి మాంసపుఁ గన్నులం [1]గనఁబోలదీ
తొంటి రూపుఁ దొలంగఁబెట్టుము తోయజేక్షణ! మ్రొక్కెదఁ. 127

ఆ. విలయకాలమందు విశ్వంబు నీ పెద్ద
కడుపులోనఁ దాఁచు కడిమి మేటి
నటుఁడ వీవు నేఁడు నా గర్భజుఁడ వౌట
పరమపురుష! వేడబంబు గాదె. 128

తరల. నళినలోచన! నీవు నిక్కము నాకుఁ బుట్టెద వంచు నీ
ఖలుఁడు కంసుఁడు పెద్దకాలము కారయింట నడంచెఁ దు
ర్మలినచిత్తుని నాజ్ఞ సేయుము మమ్ముఁ గావుము భీతులఁ
నులుసు లేక ఫలించె నోచిన నోము లెల్లను నీవ యై. 129

వ. అని యిట్లు దేవకీదేవి విన్నవించిన, నీశ్వరుం డి ట్లనియె. అవ్వా! నీవు తొల్లి స్వాయంభువ మన్వంతరంబున పృశ్ని యను పరమపతివ్రతవు. వసుదేవుండును సుతపుం డను ప్రజాపతి. మీ రిరువురును సృష్టికాలంబున బ్రహ్మపంపునం బెంపున నింద్రియంబులం జయించి, తెంపున వాన గాలి యెండ మంచు లకు నైరించి.

1. గనబోలనీ (హ.)

యేకలంబులై, యా కలంబులు దిని, యే కలంకంబును లేక, వేండ్రంబునఁ బండ్రెండువేల దివ్యవర్షంబులు తపంబుల నెపంబుల మీ రూపంబులు మెఱయు నోజ, నా జపంబులు నేసి, డాసి, పేర్చి, యర్చింప, మీకు నాకుఁ గలరూపుఁ జూపి, యేను తిరంబు లగు వరంబులు వేఁడు మనిన, మీరు నా మాయం బాయని మోహంబున, బిడ్డలు లేని దొడ్డ యడ్డంబున, దుర్గమం బగు నపవర్గంబుఁ గోరక, నా యీడు కొడుకు నడిగిన మెచ్చి, యట్ల వరం బిచ్చి. మీ కేను పృశ్ని గర్భుం డను నర్భకుండ నైతి. మటియును. 130

క. అదితియుఁ గశ్యపుఁ డనఁగా, విదితుల రగు మీకుఁ గుఱుచవేషంబున నే
నుదయించితి వామనుఁ డనఁ, ద్రిదశేంద్రానుఁజుడ నై ద్వితీయభవమునఁ. 131

క. ఇప్పుడు మూఁడవ [1]బామునఁ, దప్పక మీ కిరువురకునుఁ దనయుఁడ నైతిం
జెప్పితిఁ బూర్వము మీయం, దెప్పటికిని లేదు జన్మమిటపై నాకుఁ. 132

క, నందనుఁ డనియుం బరమా, నందం బగు బ్రహ్మ మనియు ననుఁ దలఁచుచు నా
పెం దెరువు నొందెదరు నా, యందుల ప్రేమమున భవము నందరు మీరుఁ. 133

వ. అని యిట్లు పలికి, యీశ్వరుం డా రూపంబు విడిచి. 134

క. జెప్ప లిడక తలిదండ్రులు, తప్పకఁ దనుఁజూడ మాయఁ దనరి లలితుఁ డై
యప్పు డటు గన్న పాపని, యొప్పున వేడుకలు నేసె నొకకొన్ని నృపా! 135

వ. అంత వసుదేవుండు తనకుం జేయవలసిన పను లీశ్వరుం డైన హరివలన నెఱింగినవాఁడుఁ గావున. 136

క. ఆ పురిటి యిల్లు వెలువడి, పాపనిఁ దరలించుకొనుచుఁ బఱచెద ననుచుఁ
[2]రూపింప నందుభార్యకుఁ, బాప యగుచు యోగమాయ ప్రభవించె నృపా! 137

వ. ఆ య్యవసరంబున. 138

క. బిడ్డనిఁ గరముల దొమ్మున, నడ్డంబుగఁ బట్టి పదము లల్లన యిడుచుఁ
జడ్డనఁ గావలివారల, యొడ్డు గడచి పురిటిసాల యొయ్యన వెడలెఁ. 139

వ. అంత నట. 140

క. నందుని సతికి యశోదకుఁ, బొందుగ హరియోగమాయ పుట్టిన మాయా
స్పందమున నొక్క యెఱుఁగమి, క్రందుకొనియె నూరివారిఁ గావలివారిఁ. 141

1. భవమున (క.చ.ట.త.ప.తం.) 2. రూపించి (హ.)

వ. అప్పుడు చప్పుడుకాకుండఁ దప్పటడుగు లిడుచు, నినుపగొలుసుల [1]మెలుసులు వీడినఁ దాలంబులు మహోత్తాలుం డైన బిడ్డవికి నడ్డంబు గాక కీలూడి వీడిపడ, యరళంబులు విరళంబు లై సరళంబు లగు మొగసాలలం గడచి, పాఁపఱేఁడు వాకిళ్ళు మరల మూయుచుఁ, బడగ లెడగలుగ విప్పి, కప్పి, యేచి, కాచికొని వెంటనంటిరాఁగ గడంగి నడచునెడ. 142

క. ఆ శౌరికి దెరు వొసఁగెఁ బ్ర, కాశోద్ధత తుంగ భంగ కలిత ధరాశా
కాశ యగు యమున మును సీ, తేశునకుఁ బయోధి త్రోవ యిచ్చిన భంగిన్.

వ. ఇట్లు యమున దాఁటి, దూఁటిచని, నందుని మందం జేరి, యం దమందనిద్రం బొంది, యొడ లెఱుంగని గొల్లలం దెలుప నొల్లక, నిత్యప్రసాద యగు యశోద శయ్య నొయ్యన చిన్ని నల్ల నయ్య నునిచి, చయ్యన న య్యవ్వకూఁతు నెత్తుకొని, మరల నింటికి [2]బంటింపక వచ్చి, య చ్చిఱుతపాపను దేవకి ప్రక్కం జక్కనిడి.

క. పదముల సంకెల లిడుకొని, మదిఁ దలఁకుచు శూరసుతుఁడు మందుఁడు వోలెన్
బెదరు గల రీతి దేహము, గదలించుచు నొదిఁగియుండె గఱువతనమునన్.145

క. వనజాక్షునిఁ దెచ్చుటయును, దనసుతఁ గొనిపోవుటయును దా నెఱుఁగక మూఁ
గిననిద్రఁ జొక్కుచుండెను, వనజాక్షి యశోద రేయి వసుధాధీశా! 146

అధ్యాయము – ౪

సీ. అంత బాలిక యావు రని యేడ్చు చిఱుచప్పు డాలించి వేకన నాఁకయింటి
కావలివారు మేల్కని చూచి తలుపుల తాళముల్ తొంటివిధమున నుండఁ
దెలిసి చక్కన వచ్చి దేవకి నీళ్ళాడె రమ్మ ర మ్మని భోజరాజుతోడఁ
జెప్పిన నాతఁడు చిడిముడిపాటుతోఁ దల్పంబుపై లేచి త త్తఱమున

తే. [3]వెండ్రుకలు వీడఁ బై చీర [4]వ్రేలి యాడ
తాల్మి కీలూడ రోషాగ్ని దర్పమాడ
భూరి వై రంబుతోఁ గూడ పురిటియింటి
జాడఁ జనుదెంచి యా పాపఁ జంపఁ గదియ. 147

వ. అంత దేవకి యడ్డంబు వచ్చి యి ట్లనియె. 148

1. మెలుసులువడిన (తం.) 2. శంకింపక (క.త.డ.) 3. వెంట్రుకలు (హ.) 4. వ్రేలిజీర (హ.)

ఉ. అన్న! శమింపు మన్న! తగ దల్లఁడు గాఁ డిది! మేనగోడ లౌ
మన్నన సేయు మన్న! విను మానినిఁ జంపుట రాచపాడి గా
దన్న! సుకీర్తివై మనఁగ దన్న! మహాత్ములు వోవు త్రోవఁ బో
వన్న! భవత్సహోదరిఁ గదన్న! నినుఁ శరణంబు వేఁడెదఁ. 149

క. కట్టా! యార్గురు కొడుకులఁ, బట్టి వధించితివి యాఁడుఁబడు చిది కోడల్
నెట్టన చంపఁగవలెనే, కట్టిఁడివి గ దన్న! యన్న! కరుణింపఁగదే. 150

క. పుత్రుఁడు నీ బ్రతుకునకును, శత్రుం డని వింటి గాన సమయింపఁ దగుఁ
పుత్రులకు [1]నోమ నైతిని, పుత్రీదానంబు సేసి పుణ్యముఁ గనవే! 151

వ. అని పయ్యెదఁ జక్కఁగ సవరించుకొనుచుఁ, బలవరింపుచు, భ్రాంతిపడి,కూఁతుం
గ్రక్కున నక్కునం జక్కఁ హత్తుకొని, చెక్కు చెక్కున మోపి, చక్కని నుత్తరీ
యాంచలంబున సంచలతం గప్పి, చప్పుడు గాఁ గుయ్యిడ, నయ్యెడం గ్రయ్యం
బడి, వాఁడు పోఁడిమి చెడఁ, దోఁబుట్టువుం దిట్టి, చిట్టిపట్టి యావు రని వాపోవఁ,
గావరంబున నడుగు లొడిసి, తిగిచి, వడిం బెడిసిపడం బుడమి పయిం బడ్రవేసిన
న బ్బాలయు నేలం బడక, లీల నెగసి, నవ్య దివ్యమాలికా గంధబంధుర మణిహా
రాంబరా ద్యలంకార మనోహారిణియు, గదా శర శంఖ చక్ర చర్మ చాపాసి
శూలంబు లెనిమిది కరంబులం గరం బొప్ప నొప్పుచు, సిద్ధ చారణ కిన్నరగరుడ
గంధర్వాది వైమానికులు కానుక లిచ్చి పొగడ, నెగడుచు, నచ్చరల యాటపాట
లకు మెచ్చుచు, మింటనుండి, కంటఁబడి, కంటుపడఁ, గంసుని కిట్లనియె.152

ఉ. తెంపరి వై పొరింబొరిని దేవకిబిడ్డలఁ జిన్న కుఱ్ఱలం
జంపితి వింక నైన నుపశాంతి వహింపక రాలమీఁద [2]న
న్నొంపితి విస్సిరో యిదియు బీరమె నా సరసఁ జనించి నిఁ
జంపెడు వీరుఁ డొక్కఁడెస సత్కృతి నొందెడువాఁడు దుర్మతీ! 153

వ. అని పలికి. 154

క. మహనీయ గుణాస్పద యై, మహిలో నా దేవి [3]జనము మన్నింపంగా
బహు నామ నివాసంబుల, బహు నామములం జరించె భద్రాత్మక యై. 155

వ. అంత నా బోటి పలికిన కలికిపలుకులు ములుకు లై, చెవులఁ జిలికిన నులికిపడి,
[4]జఱుకు గదిరిన మనంబున ఘనంబుగ వెఱఁగంది, కంది, కుందెడు దేవకీవసు
దేవుల రావించి, యాదరంబున గారవించి, చేరి, వారితో నిట్లనియె. 156

1. నోమనేనియు (క. చ. ట. త. తం.) 2. నొప్పించితి విస్సిరో (తం.) ; నొప్పింపఁగ (వా.)
3. జగము (ట.) 4. ఝఱుకు (హ.) ; జుఱుకు (తం.)

ఉ. పాపుఁడ బాల [1]ఘాతకుఁడ బంధువిరక్తుఁడ దుష్టచిత్తుఁడన్
గోపనుఁడం జరన్మృతుఁడఁ గ్రూరుఁడ బ్రాహ్మణహంత భంగి మీ
పాపలఁ జంపితిఁ బయలిపల్కుల నమ్మితి సాధులార! నా
పాపము లుగ్గడింపక కృపాపరులై కనరే శమింపరే! 157

ఉ. ఒక్కెడఁ బ్రాణు లందఱు నిజోచితకర్మము లోలిఁ ద్రిప్పఁగా
నొక్కొక [2]మేనితోఁ బొడమి యొక్కొక [3]త్రోవను రాకపోకలం
జిక్కులఁ [4]బొందుచుం దుదలు [5]చేరరు సంసృతితోడఁ బాయ రే
నెక్కడిహంత మీ శిశువు లెక్కడి హన్యులు దూఱ నేటికిఁ. 158

క. పగతురఁ జెఱిచితి ననియును, బగతురచేఁ జెడితి ననియు బాలుఁడు తలఁచుఁ
బగ చెలుములు లే వాత్మకుఁ, బగచెలుముల కీలు కర్మబంధము సుండీ. 159

వ. అని పలికి, కన్నీరు నించి, వగచి, వెగచుచు, దేవకీవసుదేవుల పాదంబులఁ బట్టుకొని, సంకెలలు విప్పించి, మిక్కిలి యక్కఱగల వాక్యంబుల నైక్యంబులు నెఱపిన, వారును, బరితప్తుండైన కంసునిఁ జూచి, రోషంబును బాసిరి. అంత నా వసుదేవుండు బావ కిట్లనియె. 160

శా. బావా! నీ వచనంబు నిక్కము సుమీ ప్రాణుల్ గతజ్ఞాను లై
నీ వే నంచును లోభ మోహ మద భీ నిర్మిత్రతా మోద శో
కావేశంబుల నొండొరుం బొడుతు రేకాకారుఁ డై సర్వ రూ
పావిష్టుం డగు నీశ్వరుం దెలియలే రన్యోన్య విభ్రాంతు లై. 161

వ. అని యిట్లు బ్రసన్న లైన దేవకీవసుదేవుల యనుజ్ఞ వడసి, కంసుం డింటికిం జని, యా రేయి గడపి, మఱునాఁడు ప్రద్దనం బ్రొద్దునం దనకుం బరతంత్రులగు మంత్రుల రావించి, యోగనిద్రవలనం దా వినిన వృత్తాంతం బంతయు మంతనంబున నెఱింగించిన, నపుడు వార లతని కిట్లనిరి. 162

క. ఇట్టెనఁ దడయ నేటికి, పట్టణముల మందలందుఁ బల్లెల నెల్లఁ
బుట్టెడి పెరిఁగెడి శిశువులఁ, బట్టి వధించెదము మమ్ముఁ బంపు మధీశా! 163

మ. భవదీ యోజ్జ్వల బాహు చాప విలస ద్బాణావళీ భగ్ను లై
దివిజాధీశ్వరు లేక్రియం బడిరొ యే దేశంబులం డాఁగిరో
శివునిం జొచ్చిరొ బ్రహ్మఁ జెందిరొ హరిఁ నేవించిరో మౌనివృ
త్తి వనాంతంబుల నిల్చిరో మనకు శోధింపందగుఁ వల్లభా! 164

1. ఘాతుకుఁడ (తం.) 2. మేసులంబొడమి (హ.) ; యోనులంబొడమి (తం.) 3. త్రోవం రాక (హ.తం.) 4. పొందుచుండుదురు (హ.) 5. చెల్మిని సంసృతితోడ (వా.)

క. నొచ్చిరి శాత్రవు లనుచును, విచ్చలవిడిఁ దిరుగవలదు వివిధాకృతులన్
మ్రుచ్చిలి వత్తురు వారలు, సచ్చినయందాఁక మఱవఁ జన దధిపునకున్. 165

క. ఒత్తికొనుచు రానీఁ జనఁ, దెత్తిన రోగముల రిపుల నింద్రియముల, సు
త్పత్తిసమయములఁ జెఱుపక, మెత్తన గారాదు రాదు మీఁద [1]జయింపన్.166

మ. అమరశ్రేణికి నెల్లఁ జక్రి ముఖరుం డా చక్రి ధర్మంబునం
దమరున్ గోవులు భూమిదేవులుఁ దితి క్షమ్మాన్య కారుణ్య స
త్యములున్ యాగ తపో దమంబులును శ్రద్ధా శాంతులున్ విష్ణుదే
హము లిన్నింటిని సంహరించిన నతం డంతంబునుం బొందెడిన్. 167

వ. కావున. 168

ఉ. చంపుదుమే నిలింపులను జంకెల అంకెలఁ దాపసావలిం
బంపుదుమే కృతాంతకుని పాలికిఁ గ్రేపులతోడ గోవులన్
ద్రుంపుదుమే ధరామరులఁ దోలుదుమే నిగమంబులన్ విదా
రింపుదుమే వసుంధర హరింపుదుమే జననాథ! పంపుమా. 169

వ. అని పలుకు మంత్రుల మంత్రంబుల నిమంత్రితుం డై, బ్రాహ్మణ నిరోధంబు
నిషేధం బని తలంపక, కాలపాశబద్ధుం డై, విప్రాది సాధుమానవులఁ జంపన్
దానవులం బంపి, యంతిపురంబునకుం జనియె. అనంతరంబ యా రక్కసులు
వెక్కసంబు లగు మొక్కలంబుల సజ్జనుల పజ్జలం బడి, తర్జన గర్జన భర్జనాది
దుర్జనత్వంబుల నిర్జించి, పాపంబు లార్జించిరి. 170

ఆ. వెదకి వెదకి దైత్యవీరులు సాధుల
నణఁప వారిబలము లణఁగిపోయె
యశము సిరియు ధర్మ మాయువు భద్రంబు
నార్యహింస నేయ నణఁగుఁ గాదె! 171

అధ్యాయము — ౪

వ. అంత మందలో నందుండు, నందనుండు పుట్టుట యెఱింగి, మహానందంబున
నెఱవాదు లగు వేదవిదులం బిలిపించి, జలంబు లాడి, శుచి యై, శృంగారించు
కొని, స్వస్తిపుణ్యాహవాచనంబులు చదివించి, జాతకర్మంబులు నేయించి,
పితృదేవతల నర్చించి, క్రేపులతోడఁగూడఁ గై నేసిన పాఁడి మొదవుల రెండు
లక్షలను, గనకకలశ మణి వసన విశాలంబు లైన తిలశైలంబు లేడింటిని భూ
దేవతల కిచ్చిన. 172

1. జయంబుఁ (హ.)

క. ఈ యాభీరకుమారుఁడు, శ్రీయుతుఁ డై వీరవైరి జేతయు నై దీ
ర్ఘాయుష్మంతుం డగు నని, పాయక దీవించి రపుడు బ్రాహ్మణజనముల్. 173

క. దుందుభులు మొరసె గాయక, సందోహము వాడె సూతసముదాయముతో
వందిజనులు కీర్తించిరి, క్రిందుగ వీతెంచె భద్రకాహళ రవముల్. 174

క. పల్లవ తోరణ [1]రాజిత, వల్లీ ధ్వజ[2]రాజ ధూప వాసనములతో
సల్లలితము లై యొప్పెను, వల్లవవల్లభుల యిండ్ల వాకిం డ్లెల్లన్. 175

క. పసుపులు నూనెలు నలఁదిన, పసఁ దనరి సువర్ణ బర్హి బర్హ ప్రభతోఁ
బసిమి గలిగి వెలుఁగొందుచుఁ, బసు లన్నియు మందలందుఁ [3]బ్రసరించె నృపా!

క. క్రేళ్ళకి మసలె లేఁగలు, మల్లడి గొని అంకె లిడియె మదవృషభంబుల్
పెల్లుగ మొదవుల పొదుఁగుల, జిల్లించెం బాలు బాలు సంభవవేళన్. 177

క. ఆరఁగఁ జదివెడి పొగడెడి, వారికి విద్యలను బ్రతుకువారికి లేమిం
జేరినవారికి నెల్లను, గోరక మును నందుఁ డిచ్చె గో ధనచయముల్. 178

వ. ఆ సమయంబున. 179

క. కంచుకములు [4]తల చుట్టును, గాంచన భూషాంబరములుఁ గడు మెఱయఁగ నే
తెంచిరి గోపకు లందఱు, మంచి పదార్థములు గొనుచు మాధవుఁ జూడన్. 180

క. ఏతెంచి చూచి చెలఁగుచు, నేతులఁ బెరుఁగులను బాల నీళ్ళను వెన్నం
బ్రీతి వసంతము లాడిరి, [5]యాతురు లై సరసభాష లాడుచు గొల్లల్. 181

వ. తదనంతరంబ. 182

ఆ. ఏమి నోముఫలమొ యింత బ్రొద్దొకవార్త
వింటి మబలలార! వీను లలర
మన యశోద చిన్ని మగవానిఁ గనెనఁట
చూచి వత్తమమ్మ! సుదతులార! 183

వ. అని యొండొరుల లేపి, గోపిక లోపికలు లేని చిఱుతంబుల నెఱిన తతఱంబు
లొత్తుకొన, నుదారంబు లగు శృంగారంబుల నిండ్లు వెలువడి. 184

క. జడగతులును బలుపిఱుఁదులుఁ, బిడికెడు నడుములునువలుఁద బిగిచనుఁగవలున్
వెడఁద నయనములు సిరిదడఁ, బడు మోములు భ్రమరచికుర భరములు నమరన్.

1. సురచిర (హ.వా.) రాంగిక (తం.) 2. లాజ (చ.ట.త.జ.) 3. ప్రభవించె (హ.) 4. తల చుట్టలు (హ.) 5. యేతరులై ...లెసఁగన్ (తం.వా.)

ఉ. వేడుకతోడఁ గ్రొమ్ములు వీడఁ గుచోపరి [1]హారరేఖ ల
ల్లాడఁ గపోలపాలికల హాటకపత్ర రుచుల్ వినోదనం
బాడఁ బటాంచలంబు లసియాడఁగ జేరి యశోదయింటికిన్
జేడియ లేగి చూచి రొగి జిష్ణుని విష్ణునిఁ జిన్ని కృష్ణునిన్. 186

వ. చూచి సంతసించి తెచ్చిన కానుక లిచ్చి. 187

తే. పాపనికి నూనెఁ దలయంటి పనుపుఁ బూసి
బోరుకాడించి హరిరక్ష పెమ్మటంచు
జలము లొకకొన్ని చుట్టి [2]రాఁ జల్లి తొట్ల
నునిచి దీవించి పాడి ర య్యువిద లెల్ల. 188

క. జోజో కమలదళేక్షణ! జోజో మృగరాజమధ్య! జోజో కృష్ణా!
జోజో పల్లవకరపద!, జోజో పూర్ణేందు వదన జోజో యనుచున్. 189

వ. ఇ ట్వి ధంబున. 190

క. పలు తోయంబుల జగములఁ, బలు తోయములందు ముంచి భాసిల్లెడి యా
పలుతోయగాఁడు వల్లవ, లలనా కరతోయములఁ జెలంగుచుఁ దడియున్. 191

క. లోకములు నిదుర వోవను, జోకొట్టుచు నిదురవోని సుభగుఁడు రమణుల్
జోకొట్టి పాడ నిదురం, గైకొనుక్రియ నూరకుండెఁ గను దెఱవకయున్. 192

సీ. ఏబాము లెఱుఁగక యేపారు [3]గట్టికిఁ బసుల కాపరి యింటఁ బాము గలిగె;
నే కర్మములు లేక యెనయు [4]నెక్కటికిని జాతకర్మంబులు సంభవించె
నే తల్లి చనుఁబాలు నెఱుఁగని ప్రౌఢ యశోద చన్నుల పాలచొరవ యెట్టిఁగె
నే హానివృద్ధులు నెఱుఁగని బ్రహ్మంబు పొదిఁగిటిలో వృద్ధిఁ బొందఁ జొచ్చె

ఆ. నేతపముల నైన నెలమిఁ బండని పంట
వల్లవీజనముల వాడఁ బండె
నే చదువుల నైన నిట్టిట్టి దనరాని
యర్థ మవయవముల నంద మొందె. 193

మ. చెయువుల్ సేయుతఱిన్ విధాతకరణిం జెన్నొందు సంతోష దృ
ష్టియుతుం డై నగుచున్ జనార్దనుని మాడ్కిన్ బొల్చు రోషించి యు
న్నయెడన్ రుద్రునిభంగి నొప్పును సుఖానందంబునుం బొంది త
న్మయుఁ డై బ్రహ్మము భాతి బాలుఁ డమరున్ బాహుళ్య బాల్యంబునన్. 194

1. వల్లు (ద.) 2. రాజిలెడు (హ.) 3. మేటికి (వా.) 4. చక్కటికిని (హ.తం.)

వ. అ య్యవసరంబున. 195

ఆ. కొడుకుఁ గన్న వేళ్క కొనసాగ రోహిణిఁ
జీరఁ బంచి చిత్ర చేలములను
మండనముల నిచ్చి మన్నించె నందుఁ డా
యంబుజాక్షి ప్రీత యై చరింప. 196

వ. అది మొదలు మొదవుల కదుపులు పొదువులు గలిగియుండె. అంత నందుండు గోపకుల ననేకుల రక్షకుం దక్షు లైనవారిని నియమించి, మథురకుం జని, కంసునికి నేఁటేఁటం బెట్టెడి యరిం బెట్టి, వీడ్కొని, వసుదేవుని కడకుం జని, యథోచితంబుగ దర్శించిన. 197

క. నందునిఁ బొడగని ప్రాణముఁ, బొందిన బొందియునుఁ బోలెఁ బొలుపార్చు నా
నందాశ్రులు గడకన్నులఁ, గ్రందుకొనం గేలుసాఁచి కౌఁగిటఁ జేర్చెన్. 198

వ. మఱియుం గౌఁగిలించుకొని సుఖాసీనునిం జేసి, వసుదేవుండు తన కొడుకు వలని మోహంబు దీపింప నందున కిట్లనియె. 199

క. సంతతి లే దనియెడి ఘన, చింతనముల మునిఁగి ముదిసి చిక్కిన నీకున్
సంతతి గలిగెను భాగ్యము, సంతతిహీనునికి సౌఖ్యసంతతి గలదే. 200

క. పొడగంటి నిన్ను బ్రతికితిఁ, గడచితి నాపదల నింకఁ గార్యములం దే
[1]యెడమడుగు లేని నెచ్చెలి, బొడగాంచుట చచ్చి మరలఁ బుట్టుటగాదే. 201

క. పలుపాటులఁ బడు జనులకు, నిల నొకచో నుండఁగలదె యేఱుల వెంటన్
గలసి చను మ్రాఁకు లన్నియుఁ, బలువెంటలఁ బోవుఁగాక పాయకయున్నే. 202

మ. బలురోగంబుల నొందకున్నవె పసుల్ పా లిచ్చునే ధేనువుల్
కొలఁకుల్ వాఁగులు వారిపూరితములే గోష్ఠ ప్రదేశంబులం
బులులున్ [2]దువ్వులు సంచరింపవు గదా పొల్వారునే ఘోషముల్
కలవే పచ్చని పూరిజొంపములు తత్కాంతార భాగంబులన్. 203

క. తన పుత్ర మిత్ర ముఖరులఁ, దనుపక చూడకయు వారు దఱిఁగి నశింపన్
మనుచు గృహమేధియాశ్రమ, మున నుండెడువాని కొక్క మోదము గలదే. 204

క. నీ కాంతయొద్ద నీవును, నీకాంతయు గారవింప నినుఁ దండ్రిఁగ నా
లోకింపుచు నీ మందను, నా కొడు కున్నాఁడె నంద! నందాన్వితుఁ డై. 205

వ. అనిన నందుం డిట్లనియె. 206

1. యెడమరుగు (హ.) 2. దుప్పులు (హ.)

శా. నీకుం దేవకికిం జనించిన సుతానీకంబుఁ దోడ్తోడ ము
న్నీ కంసుండు వధించె మీసుతఁ దుదిఁ హింసింపఁ జేతప్పి తా
నాకాశంబున కేగె బాల యిది దైవాధీన మాపద్దశఁ
శోకం బందునె తజ్జుఁ డూఅడిలు నా సూనుండు నీ సూనుఁడే. 207

వ. అనిన వసుదేవుండు నందునకు మఱియు ని ట్లనియె. 208

క. జనపతి కరి యిడితివి మముఁ, గనుఁగొంటివి మేము నిన్నుఁ గంటిమి మేల
య్యెను బొ మ్మింకను గోకుల,మున నుత్పాతములు దోఁచు మునుకొనవలయున్.

అధ్యాయము - ౬

వ. అని పలికి, వసుదేవుండు నందాదులైన వల్లవులను వీడ్కొలిపిన,వారలు గొబ్బున వడిగల గిబ్బలం [1]బూన్చిన శకటంబులు ప్రకటంబులుగ నెక్కి, తమతమ పల్లెల త్రోవలం బట్టి చనిరి. ఆ నందుండు ప్రతీతంబు లైన యుత్పాతంబులు ముందరఁ బొడగని, శౌరి తనతోఁ బలికిన పలుకులు దప్ప వనుచుఁ దలంచుచుండె. అంత.

సీ. కంసుపంపున బాలఘాతిని పూతన పల్లెల మందలఁ బట్టణముల
నిల నెల్లచో బాలహింసఁ గావించుచుఁ జనుచు నెవ్వని పేరు శ్రవణవీథిఁ
బడినయంతన సర్వ భయనివారణ మగు నట్టి దైత్యాంతకుం డవతరించి
యున్న నందునిపల్లె కొకనాఁడు ఖేచరి యై వచ్చి యందు మాయాప్రయుక్తిఁ

దే. గామరూపిణి యై చొచ్చి కానకుండ
నరిగి యిల్లిల్లుఁ దప్పక యరసికొనుచు
నందగృహమున బాలుని నాద మొకటి
విని ప్రమోదించి సుందరీవేష యగుచు. 211

మత్తకోకిల. క్రాలు కన్నులు గుబ్బచన్నులు గందు నొందని చందురుం
బోలు మోమును కల్గు లేదన బుద్ధి [2]దూఅని కౌను హే
రాళ మైన పిఱుందు పల వరాగ పాదకరంబులున్
జాల దొడ్డగు కొప్పు నొప్పఁగ సర్వమోహన మూర్తితోన్. 212

మానినీవృత్తము. కాంచనకుండల కాంతులు గండయుగంబునఁ గ్రేళ్ళుఱుకన్ జడపై
మించిన మల్లెల మేలిమితావులు మెచ్చి మదాళులు మిన్నున రా
నంచిత కంకణ హార రుచుల్ చెలువారఁగ బైవలు వంచల [3]మిం
చించుక జాఱఁగ నిందునిభానన యేగెఁ గుమారుని యింటికి నై.

1. బూనిన (హ.తం.వా.) 2. నూనని (హ.) 3. నించుక (తం.)

వ. ఆ సమయంబున. 214

మ. సిరి మమ్మం బ్రతుకంగఁ జూచుటకు నై శృంగారవేషంబుతో
నరుదే నోపు నటంచు గోపికలు జిహ్వల్ రాక మోహించి త
త్పర లై చూడ లతాంగి పోయి కనియెం బర్యంకమధ్యంబునఁ
బరు భస్మానలతేజు దుర్జనవధ ప్రారంభకుఁ డింభకుఁ. 215

వ. కని కదియవచ్చు సమయంబున. 216

శా. ఆ లోకేశ్వరుఁ డా చరాచరవిభుం డా బాలగోపాలుఁ డా
బాలధ్వంసిని [1]గొంటి గంటిడి వెసఁ బాలెంతచందంబునఁ
బాలిండ్లఁ విషమూని వచ్చుట మదిఁ భావించి లో నవ్వుచుఁ
కాలుం గేలు నెఱుంగకున్న కరణిఁ గన్మోడ్చి [2]గుర్వెట్టఁగఁ. 217

క. ఆ పాపజాతి సుందరి, యా పాపనిపాన్పుఁ జేర నరిగి కరములఁ
లేపి చనుంగవ శిశువుఁ, మోపుచు ముద్దాడి శిరము మూర్కొని పలికెఁ. 218

క. చను నీకుఁ గుడుపఁజాలెడి, చనువారలు లేరు నీవు చనవల్లె ననుచుఁ
చనుగుడిపి మీఁద [3]నిలుకడఁ, జనుదాన ననంగ వేడ్కఁ జనుఁజను గుడుపఁ. 219

క. నా చనుఁబా లొకగ్రుక్కెఁడు, నో చిన్నికుమార! త్రావు మొయ్యన పిదపఁ
నీ చెలువ మెఱుఁగవచ్చును, నాచెలువము సఫల మగును నళినదళాక్షి! 220

వ. అని బాలు నుద్దేశించి ముద్దాడెడిభంగి మాటలాడెడి చేడియం జూచి. 221

మ. వనితా! ముట్టకు మమ్మ చన్ను గుడుపఁ వల్దమ్మ! నీ చన్ను మా
తనయుం డొల్లఁడు వాసి పొ మ్మని యశోదారోహిణుల్ సీరఁ గై
కొన కీషింపుచు మాయఁబన్ని పెలుచఁ [4]కోశంబులో వాలు మె
ల్పున రాజిల్లుచు మాటమెత్తఁదనముఁ లో వాఁడియు న్నేర్పరిన్. 222

వ. కదిసి కలికిపలుకులు పలుకుచు, నులుకు చెడి, జఱుకు సొరక, యెదుర నిదురం
గదిరిన ఫణి యని యెఱుంగక, గుణమతిం దిగుచు జడమతితెఱంగున నరిది
జఱభితెఱవ (నెరపునం జనుదెంచి) పఱపు నడుమ నొఱపుగలిగి మెఱయుచు,
కనుంగవం దెఱవక, వెఱపు మఱపు నెఱుంగక, కొమరుమిగులు చిఱుతకొమరునిం
దిగిచి, తొడలనడుమ నిడుకొని, యొడలు నివురుచు, నెడనెడ మమతం గడలు
కొలుపుచు, "నాఁకొన్న చిన్నియన్న! చన్నుగుడువు"మని చన్నిచ్చు సమ
యంబున. 223

1. గొంటు (తం.వా.) గొట్టుకట్టిడి (ద.డ.) 2 గుర్వెట్టుచుఁ (హ.తం.) 3. నీకడ (హ.)
4. కోశంబులోఁ బాలుచెల్వున (హ.)

సీ. మేలొక్కన్న తెఱఁగున మెల్లన గనువిచ్చి క్రేగంటఁ జూచుచుఁ గిదికి నీల్గి
యావులింపుచుఁ జేతు [1]లాకసంబునఁ జాచి యొదిఁగిలి యాఁకొన్న యోజ నూఁది
బిగి చన్నుఁగవఁ గేలఁ బీడించి కబళించి గ్రుక్కఁగ్రుక్కకు గుటుగుటుకు మనుచు
నొకరెండు గ్రుక్కల సువిదప్రాణంబులు సయితము మేనిలో సత్త్వ మెల్లఁ

తే. ద్రావె నదియును గుండెలు దల్లడిల్ల
[2]జిమ్మ దిరుగుచు నిలువక శిరము వ్రాల
నితరబాలుర క్రియవాఁడ వీవు గావు
చన్నువిడువుము విడువుము చాలు ననుచు. 224

క. నిబ్బరపు దప్పి మంటలు, ప్రబ్బిన ధృతిలేక నేత్ర పద హస్తంబుల్
గొబ్బున [3]వివృతములుగ నా, గుబ్బగుచున్నట్టి కూఁత గూలెఁ నేలఁ. 225

మ. అదరెఁ గొండలతోడ భూమి గ్రహ తారానీకముల్ మింటిపై
బెదరెఁ దిక్కుల మాఱుమ్రోఁత లెసఁగెఁ భీతిల్లి లోకంబులుఁ
గదలంబాఱెను వజ్రభిన్న గిరిరేఖం బూర్వదేహంబుతోఁ
ద్రిదశధ్వంసిని గూలి [4]కుయ్యిడఁగఁ దద్దీర్ఘోరు ఘోషంబునఁ. 226

క. అప్పుడు దెప్పర మగు నా, చప్పుడు హృదయములఁ జొచ్చి సందడివెట్టఁ
ముప్పిరిగొని పడి రెఱుకలు, దప్పి ధరం గొల్ల లెల్లఁ దల్లడపడుచుఁ. 227

క. ఆ జలధిరండ రక్కసి, నై జశరీరంబు నేల నలియంబడినఁ
యోజనమున్నర మేర ధ, రాజంబులు నుగ్గులయ్యె రాజవరేణ్యా! 228

సీ. దారుణలాంగూల దండదంతంబులు నగగహ్వరముఁ బోలు నాసికయును
గండశైలాకృతి గల కుచయుగమును విరిసి తూలెడు పల్ల వెండ్రుకలును
జీఁకటినూతులఁ జెనయు నేత్రంబులుఁ బెనుదిబ్బఁ బోలెడి పెద్దపిఱుఁదుఁ
జాఁగుకట్టలఁ బోలు చరణోరుహస్తంబు లంకిన [5]చెఱువుతో నెనయు కడుపుఁ

క. కలిగి షట్క్రోశదీర్ఘ మై కదిసి చూడ
భయద మగు దాని ఘనకళేబరముఁ జూచి
గోప గోపీజనంబులు గుంపు గూడి
బెగడుచుండిరి మనమున బెదరు గదిరి. 229

1. లాదరంబునఁజూచి (తం.) ఁజాఁచి (వా.) 2. ఁజిమ్మఁదిరుగుచు (తం.వా.) 3. వివృత ములుగనా, గుబ్బాగుబ్బయిన కూఁత (తం.); గుబ్బాగుబ్బైనపూత (క.చ.ఖ.త); వివృతము లగుచును, గుబ్బనుచున్నట్టి కూఁత (హ) 4. కుయ్యిడిన (తం. వా.) 5. మడువు (హ.)

వ. ఇ ట్లిధంబున. 230

క. ఆ తఱిఁ గుడువఁగ నడిచెను, నూతన ఫుల్లాబ్జలోచనుఁడు హరి మృత్యు
ద్యోతనఁ గృతమునిసముదయ, యాతనఁ బూతన నెఱింగి యాతనలీలన్. 231

క. విషధరరిపు గమనునికిని, విషగళ సఖునికిని విమల విష శయనునికిన్
విషభవభవ జనకునికిని, విషకుచ చనువిషముఁ గొనుట విషమే తలఁపన్. 232

వ. అంత నా గోప గోపీజనంబులు దెలిసి, రోహిణీ యశోదలం గూడుకొని,
బెగ్గడిలక డిగ్గటి. 233

శా. నేలం గూలిన మేటి పెన్నురముపై నిర్భీతిఁ గ్రీడింప నో
బాలా! రమ్మని [1]మూఁపుఁ జేర్చుకొని సంస్పర్శించి యూరార్చుచున్
గోలాంగూలముఁ ద్రిప్పి గోవురజమున్ గోమూత్రమున్ జల్లి త
ద్బాలాంగంబుల గోమయం బలఁది రా పండ్రెండు నామంబులన్. 234

రక్షావచనము. మఱియు, నంతటం దనియక, గోపిక లాచమనంబులు చేసి, దక్షి లై,
మును తమకు రక్షకరం బగు, బీజన్యాసంబు చేసికొని, చిన్నియన్న!
నీ యడుగు లజుండును, [2]జానువు లణిమయును, దొడలు యజ్ఞుండును,
గటితలం బచ్యుతుండును, గడుపు హయాస్యుండును, హృదయంబు
కేశవుండును, నుర మీశుండును. గంఠం బినుండును, భుజంబులు
చతుర్భుజుండును, ముఖం బురుక్రముండును. శిరం బీశ్వరుండును
రక్షింతురు. ముందు చక్రియు, వెనుక గదాధరుం డైన హరియుఁ,
బార్శ్వంబుల ధనుర్ధరుం డైన మధువైరియు, నసిధరుం డగు నజనుం
డును, గోణంబుల శంఖ చక్రధరుం డైన [3]యురుగాయుండును, మీఁదు
నుపేంద్రుండును, గ్రిందు తార్క్ష్యుండును, నంతటను హలధరుం డగు
పురుషుండును గాతురు. ఇంద్రియంబుల హృషీకేశుండును, బ్రాణంబుల
నారాయణుండును, జిత్తంబును శ్వేతద్వీపపతియును, మనంబును
[4]యోగేశ్వరుండును, బుద్ధిని బృశ్నిగర్భుండును, నహంకారంబును భగ
వంతుం డైన పరుండును బాలనంబు నేయుదురు. నీవు క్రీడించు నెడ
గోవిందుండును, శయనించుతఱిని మాధవుండును, నడచువేళ వైకుంఠుం
డును, గూర్చున్నసమయంబున శ్రీపతియును, గుడుచుకాలంబున సర్వ
భక్షకుం డైన యజ్ఞభుజుండును నేమఱ కుండుదురు. నిన్నుఁబేర్కొనిన,

1. మూఁపుజిమ్మికొని (తం.) 2. జానువు లనిలుండును (తం. వా.); "అణిమాతవజానూ" (6.23) 3. యురగశయనుండును (హ.) యురుకాయుండును (వా.) 4. యోగీశ్వరుండైన కపిలుండును (తం.వా); "మనోయోగేశ్వరోఽవతు" అని మూలము (6-25)

దుస్స్వప్న వృద్ధ బాల గ్రహంబులును, గూశ్మాండ డాకినీ యాతుధాను లును, భూత ప్రేత యక్షరాక్షస పిశాచ వినాయకులును, [1]గోటరా రేవతీ జ్యేష్ఠలును, బూతనా మాతృకాది గణంబులును నశియించుదురు. నీ యందుఁ బ్రాణేంద్రియ శరీరనిరోధంబు లైన యున్మాదంబులును, నపస్మారంబును, మహోత్పాతంబులును బొందకుండుం[2]గావుత నని రక్షచేసి, దీవించిరి. అంత. 235

క. ఆ పెద్దవేడబంబుల, పాపనికినిఁ జన్నుఁగుడిపి పానుపు [3]పై సం
స్థాపించి కప్పి కూరుకు, మో పాపఁడ! యని యశోద యొయ్యన పాడెన్. 236

వ. అంత నందుండు మొదలైన గోపకులు మథురనుండి వచ్చి, రక్కసిమేనుఁగని వెఱఁగుపడి, మున్ను వసుదేవుం డుత్పాతంబు లెఱింగి చెప్పె. అతండు మహా యోగి యని పొగడి, కఠోరం బగు పూతన యొడలు కుఠారంబుల నఱికి, తమ కుటీరంబులకుం [4]దవ్వగు ప్రదేశంబున పటీరంబుల దహనంబు సంగ్రహించి దహించిరి. 237

అ. పొగిలి పొగిలి కాలు మగువదేహంబున
నగరుపరిమళముల పొగలు వెడలె
దేహకల్మషములు శ్రీహరిముఖమునఁ
ద్రావఁబడుటఁజేసి భూవరేణ్య! 238

క. హరి దనమీఁదం బదములు, గరములు నిడి చన్నుఁగుడిచి కదిసినమాత్రన్
హరిజననిపగిదిఁ బరగతి, కరిగెను [5]దురితములు వాసి యసురాంగనయున్. 239

క. వెన్నుని కొకమఱి విష మగు, చన్నిచ్చిన బాలహంత్రి చనె నఁట దివికిన్
[6]వెన్నునిఁ గని పెంచుచుఁ దన, చన్నిచ్చిన సతికి మఱియు జన్మముఁ గలదే. 240

క. హరిఁ గని చన్నులు గుడిపెడు, తరుణులు ప్రాపించు పదము దలఁపఁగ వశమే
హరి యూరగించుటకుఁ బా, ల్గురిసిన ధేనువులు ముక్తి కొనలఁ జరించున్. 241

క. ఆ పూతన మెయిగంధము, గోపాలు రెఱింగి యిట్టి కువనిత యొడలం
దీపాటి స్వాదుగంధము, ప్రాపించునె యనుచుఁ జనిరి [7]పల్లెల కధిపా! 242

1. కోటరాదులును జ్యేష్ఠాది భూతనాథులును (హ.) 2. గావుతమని (తం.వా.) 3. పైనం బ్రాపించి (హ.) 4. దవ్వుగవటారంబున దహనంబు (తం.) 5. దురితములఁ బాసి (తం. వా.) 6. వెన్నుఁగని పెంచి భక్తిం జన్నిచ్చిన (తం.) 7. పల్లెకు నధిపా (తం.)

వ. అంత నందుండును, బరమానందంబున నింటికిఁ జని, వ్రేతలచేత రక్కసి నేఁత లన్నియు నెఱిఁగి, వెఱఁగుపడి, పాపని లేపి, శిరంబు మూర్కొని, ముద్దాడి, ముదంబున నుండె. అని చెప్పిన, పరీక్షిన్నరేంద్రుం డిట్లనియె. 243

క. ఏ యే యవతారంబుల, నే యే కర్మములు నేనె నీశుఁడు హరి భ
ద్రాయతనము లన్నియు వినఁ, బాయదు చిత్తంబు నెవులపండువు లయ్యెన్. 244

క. ఉరు సంసారపయోనిధి, తరణంబులు పాపపుంజ దళనంబులు శ్రీ
కరణంబులు ముక్తిసమా, చరణంబులు బాలకృష్ణ సంస్మరణంబుల్. 245

అధ్యాయము — ౭

వ. అని తరువాత బాలకృష్ణుం డేమిచేసె. నాయంమం గృప గలదేనిం జెప్పవే యని యడిగిన, రాజునకు శుకుం డిట్లనియె. 246

—: బాలుం డగు కృష్ణుండు చెంతనున్న శకటమును గూలఁదన్నుట :—

సీ. బాలకుం [1]డొదిగిలఁ బడనేర్చె నని జన్మ నక్షత్రమం దొకనాఁడు నందు
పొలఁతి వేడుక [2]బోర్కివోయ వ్రేతలఁ జేరి వాదిత్ర గీతారవంబు చెలఁగ
విప్రులతోఁగూడి వేదమంత్రంబుల నభిషేచనాదిక మాచరించి
వారి [3]దీవెనఁ బొంది వారికి మొదవులు నన్నంబు చీరలు నడిగినట్టు

ఆ. లిచ్చి బాలుఁ దియ్యమెసఁగఁ బానుపు నేర్చి
నిదుర పుచ్చి గోపనివహమునకు
గోపికలకుఁ బూజ గొమరారఁ జేయుచు
జనని కొడుకు మఱచె సంభ్రమమున. 247

వ. ఆ సమయంబున. 248

క. నిదురించిన శిశు వాఁకొని, కిదుకుచుఁ జనుఁ గోరి కెరలి కిసలయ విలస
న్మృదు చక్ర చాప రేఖా, స్పదపదమునఁ దన్నె నొక్క బండిం దండిన్. 249

క. శకటము హరి తన్నిన దివిఁ, బ్రకటం బై యెగసి యిరుసు భరమున గండ్లున్
వికటంబుగ నేలంబడె, నకటా! యని గోపబృంద మాశ్చర్యపడన్. 250

వ. అప్పు డందున్న సరసపదార్థంబులు వ్యర్థంబు లై నేలం గూలుటం జూచి, యశోదా నందముఖ్య లయిన గోప గోపికాజనంబులు పనులు మఱచి, పబ్బంబులు మాని, యుబ్బుచెడి, వెఱపులు ఘనంబులుగ మనంబులందు. 251

2. డొదికిల (తం.) 2. తోడఁబొరుగువ్రేతల (హ.) 3. దీవనలొంది (తం. వా.)

క. మిన్నున కూరక యెగయదు, దన్న సమర్థండు గాఁడు తల్పగతుం డీ
చిన్నకుమారుఁడు తేరే, విన్ననువుగ నెగనె దీనివిధ [1]మెట్టిదియో. 252

వ. అని వితర్కించు సమయంబున. 253

క. బాలకుఁ డాఁకొని యేడ్చుచుఁ, గాలెత్తినఁ దాకిఁ యెగనెఁ గాని శకట మే
మూలమున నెగయ దని త, ద్బాలునికడ నాడుచుండి, వలికిరి శిశువుల్. 254

వ. ఇట్లు శిశువులు పలికిన పలుకులు విని, 255

శా. బాలుం డెక్కడ బండి యెక్కడ నభోభాగంబు పైఁ [2]జేడ్పఁడఁ
గాలం [3]దన్నుట యెక్క డాటపడుచుల్ గల్లాడి రీ జడ్డుఁబ
లేఁకలోకంబున నైనఁ జెప్పఁబడునే యేచందమో కాక యం
చాలాపించుచు వ్రేలు వ్రేతలు ప్రభూతాశ్చర్యలై రంతటన్. 256

వ. అప్పు డా బాలుని రోదనంబు విని, యశోద పఱతెంచి. 257

ఆ. అలసితివి గదన్న! యాఁకొంటివి గదన్న!
మంచి యన్న! యేడ్పు మానుమన్న!
చన్నుగుడువు మన్న! సంతసపడు మన్న!
యనుచుఁ జన్ను గుడిపె నర్భకునకు. 258

వ. అంత నబ్బాలుని మేన బాలగ్రహంబు సోకునుగదా యని శంకించి, గోపకు
లనేకు లనేక బలివిధానంబులు చేసిరి. బ్రాహ్మణులు దధి కుశాక్షతంబుల
హోమంబు లాచరించిరి. ఋగ్యజు స్సామ మంత్రంబుల నభిషేచనంబులు
నేయించి, స్వస్తిపుణ్యాహవాచనంబులు చదివించి, కొడుకున కభ్యుదయార్థంబు
నందుం డలంకరించిన పాఁడిమొదవుల విద్వజ్జనంబుల కిచ్చి, వారల యాశీర్వా
దంబులు గైకొని, ప్రమోదించె. అని చెప్పి, శుకుం డి ట్లనియె. 259

—: తృణావర్త సంహారము :—

క. కొడుకు నొకనాఁడు తొడపై, నిడుకొని ముద్దాడి తల్లి యెలమి నివురుచోఁ
గడు దొడ్డ కొండశిఖరము, వడువున వ్రేఁగయ్యె నతఁడు వసుధాధీశా! 260

క. బరువైన కొడుకు మోఁతను, వెరవిఁడి యిలమీఁదఁ బెట్టి వెఱచి జనని దా
ధరగావఁ బుట్టిన మహా, పురుషుఁడు గాఁబోలు ననుచు బుద్ధిఁ దలంచెన్. 261

వ. అప్పుడు. 262

1. మెట్టిదయో (హ.) 2. బెంపఱన్ (తం.) 3. దన్నుట యెక్కడేల పడుచున్ (వా.)

క. [1]ఖరుఁడగు కంసుని పంపున, నరిగి తృణావర్తుఁ డవని [2]కవచాటముగా
[3]సురకరువలి యై బిసబిస, నరుదరు దన ముసరి విసరి హరిఁ గొనిపోయెఁ.263

క. సుడి యెఱుఁగని హరి [4]సుడివడ, సుడిగాలితెఱంగు రక్కసుఁడు విసరెడి యా
సుడిగాలి ధూళి కన్నుల, సుడిసిన గోపకులు బెగడి సుడివడి రధిపా! 264

వ. మఱియు, [5]నవ్వలయ పవనదనుజుండు విలయపవనుని తెఱంగునఁ గసిమసంగి, ముసరిన మసరు కవిసి విసరెడి సురగరువలిం బొడమిన పుడమిరజంబు వడి నెగసి గగనము మెఱసి తరణికిరణములు మరుగువడిన, నిబిడ మగు బెడి దంపుఁ దిమిరమున దశదిశ లెఱుంగఁబడక, గోకులం బాకులంబు నొంద, నొండొరుల నెఱుంగక, బెండువడుచున్న జనంబుల మనంబుల ఘనం బగు భయంబు రయంబునం జెంద, నదభ్ర పరిభ్రమణ శబ్దంబున దిగంతంబులు చెవుడుపడి, పరిభ్రాంతంబులుగ నొక్కముహూర్త మాత్రంబున భువన భయంకరత్వంబు దోఁచె. ఆ సమయంబున. 265

ఉ. పాపనిఁ జూడఁగానక విపద్దశ నొంది కలంగి తల్లి యో
పాపఁడ! బాలసూర్యనిభ! బాలశిరోమణి! నేఁడు గాలికిన్
జేపడిపోయితే యనుచుఁ జీరుచు దైవముఁ జాల దూఱుచుఁ
దాపమునొంది నెవ్వగల దయ్యుచుఁ గందుచు బిట్టుఁ [6]గూయుచుఁ. 266

క. సుడిగాలి వచ్చి నిన్నుఁ, సుడిగొని కొనిపోవ మింట [7]సుడిసుడి గొనుచుఁ
బెడఁ గడరెడి నా ముద్దుల, కొడుకా! యేమంటి వనుచు ఘోరం బనుచుఁ.267

ఉ. ఇక్కడఁ బెట్టితిం దనయుఁ డిక్కడ నాడుచునుండె గాలి దా
నెక్కడినుండి వచ్చె శిశువెక్కడిమార్గము వట్టిపోయె నే
నెక్కడఁ జొత్తు నంచుఁ గమలేక్షణ గ్రేపుఁ దొఱంగి ఖిన్న యై
పొక్కుచు వ్రాలు గోవ్రుక్రియ భూస్థలి వ్రాలె దురంతచింత యై. 268

క. [8]పాపనికై యిటు పొగిలెడి, యా పాపనితల్లిఁ జూచి యారట పడుచుఁ
గోపాలసతులు బాష్పజ, లాపూరిత [9]నయన లైరి యార్తిం బడుచుఁ. 269

1. ఖరమతి (హ.) 2. కతిచోద్యముగా (హ.) 3. సురగరువలి (తం.) 4. సుడిగొన (తం.) 5. మలయు పవన (హ.) 6. గుయ్యుచుఁ (హ.) 7. సుడివడిగొనుచుఁ (హ.) 8. ఆ పాపనికై పొగులుచు (తం.) 9. వదనలేడ్చి రార్తిం (క.చ.) నయనలేడ్చి...(తం.)

శా. ఆలో(జక్రసమీర దైత్యుఁడు మహాహంకారు(డై మింటికిఁ
బాలుం దోకొని పోయి పోయి తుదిఁ దద్భారంబు మోవం బల
శ్రీ లేమిఁ బరిశాంత వేగు(డగుచుఁ జేష్టింప(గా లేక ము
న్నీలా గర్భకు(జూడ నంచు నిటమీఁ దెట్లంచు(జింతింపుచుఁ. 270

వ. (అట్లు దనుజుండు చింతింపుచున్న సమయంబున.) 271

క. బాలద్విరద కరంబుల(, బోలెడి కరములను దనుజు [1]బొండుగ బిగియం
గీలించి వ్రేల(బడియెను, బాలకు(డొక కొండభంగి బరు వై యధిపా! 272

క. మెడ బిగియ(బట్టుకొని డిగ(, బడియెడు బాలకునిచేత(బర్వతనిభుచే
విడివడ(జాలక వా(డురి, బడి బెగడెడు ఖగముభంగి భయముం బొందెఁ.

క. హరి కరతల పీడనమున(, బరవళు(డై రాలమీఁద భగ్నాంగకు(డై
సురవైరిభటుఁడు గూలెను, పురభంజను కోల(గూలు పురముం బోలెఁ. 274

వ. అంత గోపకాంత లంతయుం గని, రోదనంబులు మాని, సమ్మోదంబున వికృ
విరిసి, రక్కసుని [2]యురమున మురువుగలిగి, బరువులేక వ్రేలు బాలుం గొని
వచ్చి ముచ్చిరుచున్న తల్లి కిచ్చిరి. అప్పుడు, గోపగోపికాజనంబు లందఱుఁ
దమలో ని ట్లనిరి. 275

క. రక్షణము లేక సాధు(డు, రక్షితు(డగు సమత(జేసి రాయిడులందుఁ
[3]రక్షణములు వెయి గలిగిన, శిక్షితు(డగు ఖలు(డు పాపచిత్తుం డగుటఁ. 276

మ. గతజన్మంబుల [4]నేమి నో(చితిమొ యాగర్భేణు లేమేమి నే
సితిమో యెవ్వరి కేమి వెట్టితిమొ యే చింతారతిం బ్రొద్దు(బు
చ్చితిమో సత్యము లేమి వల్కితిమొ యే సిద్ధప్రదేశంబు ద్రొ
క్కితిమో యిప్పుడు చూడ(గంటి మిచటం గృష్ణార్భకుఁ నిర్భయుఁ. 277

వ. అని పలికిరి. అంత, నందుండు మున్ను దనకు వసుదేవుండు నెప్పిన మాటలకు
వెఱ(గువడుచుండె. మఱియును, 278

సీ. జననాథ! యొకనా(డు చన్నుచే(పిన(దల్లి చిన్ని ముద్దులకృష్ణ(జేర(దిగిచి
యెత్తి పెం దొడలపై నిడికొని ముద్దాడి చన్నిచ్చి నెమ్మోము చక్కఁ నివిరి
యల్లని నగపుతో నావులించిన బాలు వదనగహ్వరమున వారినిధులు
దిశలు భూమియు నవద్వీప శైలంబులు నేఱులు గాలియు నినుఁడు శశియు

1. (బొడిగి బిగియ(గా (హ.) "గశేగృహీత ఉత్రస్నష్టం నాశక్నోదద్భుతార్భకమ్" (7-27.)
2. యురువున (తం.) 3. రక్షణము వేయుగలిగిన (హ.) 4. నెందుబుట్టితిమొ (హ.)

ఆ. దహనుఁ డాకసంబుఁ దారలు గ్రహములు
నఖిలలోకములుఁ జరాచరంబు
లైన భూతగణము లన్నియు నుండుటఁ
జూచి కన్ను మోడ్చి చోద్యపడియె. 279

అధ్యాయము - ౮

వ. అంత నొక్కనాఁడు వసుదేవుపంపున యాదవపురోహితుం డైన గర్గుండు, మందకుం జనుదెంచిన, నందుం డతనిఁ గనుంగొని, లేచి నిలిచి, కృతాంజలియై.

క. కోరి భజించెను నందుఁడు, సార గుణాచారమార్గు సత్సంసర్గు
న్నారాధిత భర్గుఁ మతి, దూరిత షడ్వర్గుఁ గుజనదుర్గఁ గర్గుఁ. 281

వ. మఱియుఁ దగిన సత్కారంబులు నేసి, యిట్లనియె. 282

క. ఊరకరారు మహాత్ములు, [1]వారధముల యిండ్ల కడకు వచ్చుట లెల్లఁ
గారణము మంగళములకు, నీ రాక శుభంబు మాకు నిజము మహాత్మా! 283

శా. [2]జ్యోతిశ్శాస్త్రము కెల్ల మేటరివి తేజోమూర్తి వాశాంత వి
ఖ్యాతస్ఫూర్తివి బ్రహ్మబోధనుఁడ వాకర్ణింపు నా పల్కా ని
ర్ణీతుం డైన గురుండు మానవులకుఁ విప్రోత్త ముం డండ్రు నీ
చాతుర్యంబున నీ కుమారులకు సంస్కారంబుఁ [3]గావింపవే. 284

వ. అని రామకృష్ణులం జూపిన, గర్గుండు మున్ను కంసునిచేత ద్వేటువడి, దివి కెగసిపోయిన తెఱవ చెప్పిన తెఱంగు తేటపఱిచి, దేవకీదేవి కొడు కని కృష్ణునిఁ గంసుండు దలంచుం గావున రహస్యంబున సంస్కారంబు నేయుట కార్యం బని సందానుమతంబున రోహిణీకుమారు నుద్దేశించి. 285

క. జనులు రమియింపఁ దిరిగెడి, యనువు కలిమి రాముఁ డనియు యదుసంకర్షం
బున సంకర్షణుఁ డనియును, ఘనబలమున బలుఁడు ననియు గణుతించె నృపా!

వ. మఱియుం, గృష్ణు నుద్దేశించి, తొల్లి యీ శిశువు, ధవళారుణ పీతవర్ణుం డై, యిప్పుడు నల్లనై నకతంబునఁ గృష్ణుం డయ్యె. వసుదేవునకు నొక్కెడ జన్మించిన కారణంబున వాసుదేవుం డయ్యె. ఈ పాపనికి గుణ రూప కర్మంబు లనేకంబులు గలుగుటం జేసి, నామంబు లనేకంబులు గలవు. ఈ శాబకునివలన మీరు దుఃఖం

1. వారైమా యిండ్ల కడకు (చ.) 2. శాస్త్రిలకెల్ల మేటరివి (తం. వా.) 3. సేయంగదే (తం.)

బులఁ దరియించుదురు. ఈ యర్భకునిచేత దుర్జనశిక్షణంబు నగు. ఈ కుమారుండు నారాయణసమానుం డని చెప్పి, తన గృహంబున కమ్మునీశ్వరుండు సనియె. నందుండును పరమానందంబున నుండె. అంత. 287

—: శ్రీకృష్ణ బలరాముల బాలక్రీడాభివర్ణనము :—

సీ. జానుభాగముల [1]హస్తమ్ములు వీడ్వడ నిడుచు దిగ్గనఁ బోదు రింత నంత
నవ్వల పయ్యెద లంది జవ్వాడుదు రాలక్రేపుల తోఁక లలమి పట్టి
విడువనేరక వాని వెనువెంట [2]జరుగుచు సొరిది పంకములందుఁ జొత్తు రెలమి
నెత్తి చన్నిచ్చుచో నిరుదెసఁ బాలిండ్లు చేతులఁ బుణుకుచుఁ జేఁపుఁగలుగ

తే. దూటుదురు గ్రుక్క గ్రుక్కకుఁ దోర మగుచు
నాడుదురు ముద్దుపలుకు లవ్యక్తముగను
గరము లల్లార్చి కోరిక గడలు కొలుప
రామకృష్ణులు శైశవరతులఁ దగిలి. 288

క. తడ వాడిరి బలకృష్ణులు, దడ వాడిరి వారిఁ జూచి తగ రంభాదుల్
దడ వాడి రరులు భయమునఁ, దడ వాడిరి మంతనములఁ దపసులు వేడ్కన్.

సీ. తలలెత్తి మెల్లనఁ దడవి యాడెడువేళ పన్నగాధీశుల పగిదిఁ దాల్తు
రంగసంమృష్ట పంకాంగరాగంబుల నేనుఁగుగున్నల యెత్తువత్తు
రసమంబు లైన జవాతిరేకంబుల సింగంపుఁ గొదమల సిరి వహింతు
రాననంబుల కాంతు లంతంత కెక్కంగ బాలార్కచంద్రుల పగిదిఁ దోఁతు

తే. రెలమి తల్లుల చన్నుఁబా లెల్లఁ ద్రావి
పరమ యోగోద్భవామృత పానలీల
సోలి యోగులవిధమున సొంపుగందు
రా కుమారులు జనమనోహారు లగుచు. 290

క. చూడనివారల నెప్పుడుఁ, జూడక లోకములు మూఁడు చూపులఁ దిరుగం
జూడఁగనేర్చిన బాలక, చూడామణి జనుల నెఱిఁగి చూడఁగ నేర్చెన్. 291

క. [3]నగవుల విద్యల పోఁడిమి, నగుఁబాటుగఁ జేయనేర్పు నగవరి యంతన్
నగుమొగముతోడ మెల్లన, నగుమొగముల సతులఁ జూచి నగనేర్చె నృపా! 292

1. హస్తములు వీడ్వడఁజేసి (హ.) 2. జరుగుదురప్పంకముల దుడుకదరఁజొత్తు, రెత్తి (తం.వా.) "దుడుకడువ" అని ''తం'' ప్రతిలో పాఠాంతరము. 3. నగవుల నవిద్యపోఁడిమి (తం.వా.)

క. అవ్వల నెఱఁగక మువ్వురి, కవ్వల వెలుఁగొందు పరముఁ డర్భకుఁడై యా
యవ్వలకు సంతసంబుగ, నవ్వా! యవ్వా! యనంగ నల్లన నేర్చెన్. 293

క. అడుగులు వేయు గలిగి రెం, డడుగులనే మన్ను మిన్ను నలమిన బాలుం
డడుగిడఁ దొడఁగెను శాత్రవు,లడుగులు [1]సడుగులును వదలి యడుగవనిఁబడన్. 294

వ. మఱియును. 295

సీ. తనువున నంటిన ధరణీపరాగంబు పూసిన నెఱి భూతిపూఁత గాఁగ
ముందట వెలుఁగొందు ముక్తాలలామంబు తొగలసంగడికాని తునుక గాఁగ
ఫాలభాగంబుపైఁ బరగు [2]గావలిబొట్టు కాముని గెల్చిన కన్ను గాఁగ
కంఠమాలికలోని ఘన నీలరత్నంబు కమనీయ మగు మెడకప్పు గాఁగ

ఆ. హారవల్లు లురగహారవల్లులు గాఁగ
బాలులీల ప్రౌఢబాలకుండు
శివునిపగిది నొప్పె శివునికిం దనకును
వేఱులేమిఁ దెలుప వెలయున్నట్లు. 296

క. ఆ పాపల విహరణములు, తీపులు పుట్టింప మరఁగి తేఁకువలే కా
గోపాలసతులు మక్కువ, నే పనులును మఱచియుండి రీక్షణపరలై. 297

వ. ఆ సమయంబునఁ బాలకుల తల్లులు గోఱు గోరు కొమ్మలు గల జంతువుల వలన
నేమఱక, జల దహన కంటకాదులయెడ మోసపోక, బాలసంరక్షణంబు నేయుచు
నుల్లంబుల మొల్లంబు లైన ప్రేమంబు లభిరామంబులుగా విహరింపుచుండి. 298

క. తనయాడు గోపబాలురు, తనుఁ గొలువఁగ రాముఁ గూడి [3]తనుపు గలుగుచున్
దను గమనంబులఁ గృష్ణుఁడు, తనుమధ్యలు మెచ్చ నీల తనురుచి నమరెన్. 299

వ. మఱియు నా కుమారుండు దినదినంబునకు సంచార సంభాషణ దక్షుం డై. 300

ఉ. చప్పుడు సేయకుండు మని జంకె యొనర్చిన నల్గి పోవఁగా
నప్పుడు బార సాచి తన [4]నవ్వుల విందులు వచ్చి రంచు న
వ్వొప్పఁగఁ జీరు తల్లి దెస కొత్తిలి కృష్ణుఁడు రంతు సేయుచు
న్నప్పుడు వచ్చి చన్గుడుచు నవ్వొలయఁ మొలగంట మ్రోయఁగన్. 301

క. వల్లవగృహ నవనీతము, లెల్లను భక్షించి వచ్చి యెఱుఁగని భంగిన్
దల్లిఁ గదిసి చిట్టాడుచు, నల్లన చను బువ్వఁబెట్టు మవ్వా! యనుచున్. 302

1. నుడుగులు (తం. F. N.) 2. కావిరిబొట్టు (తం. వా.) 3. తనుపు (హ.) 4. యర్మిలి (వా.); యప్పలు (తం.)

వ. మఱియు గోపకుమారులం గూడికొని కృష్ణుండు. 303

సీ. గోవల్లభుఁడ నేను గోవులు మీరని వడి అంకెవైచుచు వంగి యాడు
రాజు నే భటులు మీరలు రండు రండని ప్రాభవంబునఁ బెక్కుపనులు వనుచు
నేఁ దస్కరుండ మీ రింటివా రని నిద్ర పుచ్చి సొమ్ములు గొనిపోయి డాఁగు
నే సూత్రధారి మీ రిందఱు బహురూపు లని చెలంగుచు నాటలాడఁ బెట్టు

తే. మూల లుఱుకును డాఁగిలిమూఁత లాడు
నుయ్యలల నూఁగుఁ జేబంతు లొనర వైచు
[1]జారజోరుల జాడలఁ జాల నిగుడు
శౌరి బాలురతో నాడు సమయమందు. 304

వ. మఱియు, నా కుమారశేఖరుండు, కపట శైశవంబున దొంగజాడలం గ్రీడింప
గోపిక లోపికలు లేక, యశోదకడకు వచ్చి యిట్లనిరి. 305

—: గోపికలు శ్రీకృష్ణుని దుడుకుఁ జేఁతలు యశోదాదేవికిఁ దెల్పుట :—

క. బాలురకుఁ బాలు లేవని, [2]బాలింతలు మొఱలు వెట్టఁ బకపక నగి యీ
బాలుం డాలము సేయుచు, నాలకుఁ గ్రేపులను విడిచె నంభోజాక్షీ! 306

క. పడఁతీ! నీ బిడ్డఁడు మా, కడవలలో సున్న మంచి కాఁగిన పా లా
పడుచులకుఁ బోసి చిక్కఁగ, కడవలఁ బోనడిచె నాజ్ఞ కలదో లేదో. 307

క. మీ పాపఁడు మా గృహమున, నాపోవఁగఁ బాలుఁ [3]ద్రావ నగపడ కున్నన్
గోపించి పిన్నపడుచుల, వాపోవఁగఁ జిమ్మికొనుచు వచ్చెం దల్లీ! 308

మత్తకోకిల. పుట్టి పుట్టఁడు నేఁడు దొంగిలబోయి మా యిలు సొచ్చి తా
నట్టి యందక తోలుఁ బీఁటలు నొక్కఁ బ్రో విడి యెక్కఁ జే
వెట్టఁజాలక కుండక్రిం దొక పెద్దతూఁ టొనరించి మీ
పట్టి మీఁగడ పాలు చేరలఁ బట్టి త్రావెఁ దలోదరీ! 309

క. ఆడం జని [4]మీఁగడ పెరుఁ గోడక నీ సుతుఁడు త్రావి యొకయించుక తాఁ
గోడలి మూఁతిం [5]జరిమినఁ,గోడలు మ్రుచ్చనుచు నత్త కొట్టె లతాంగీ! 310

క. వా రిల్లు సొచ్చి కడవలఁ, దోరంబుగ నెయ్యి త్రావి తుది నా కడవల్
వీ రింటను నీ సుతుఁ డిడ, వారికి వీరికిని దొడ్డ వా దయ్యె సతీ! 311

1. ఁజాఱు జీరలఁ జిఱుతలసాటినిగుడు (చ.త.గ.తం.) 2. బాలెంతలు (తం. హ.)
3. ద్రావి యగపడకున్నఁ గోపింపఁ జిన్నపడుచుల (తం. వా.) 4. వీరం 5. తుడిచిన (క.తం.)
6. దోరంబగు (తం.వా.)

క. వేలుపు లలె నాకంబెను, వేలుపు మఱి యెవ్వఁ డనుచు వికవిక నగి మా
వేలుపుల గోడపై నో, హేలావతి! నీ తనూజుఁ డెంగిలి చేసెఁ. 312

క. వెన్నఁ దినఁగ బొడగని మా, పిన్నది యడ్డంబు వచ్చి పిఱిఁదికిఁ దీయన్
జన్నొడిసి పట్టి చీరెను, జిన్నికుమారుండె యితఁను శీతాంశుముఖీ! 313

క. ఇ మ్మగువ తన్ను వాకిటఁ, గ్రుమ్మఱుచోఁ జేరి నిలుపుకొని పే రడుగఁ
గెమ్మోవిఁ గఱచి వడిఁ జనె, నమ్మా! యీ ముద్దుఁగుఱ్ఱఁ డల్వఁడె చెపుమా! 314

క. చేబంతి తప్పిపడె నని, ప్రాబల్యముతోడ వచ్చి భవనము వెనుకన్
మా బిడ్డ జలకమాడఁగ, నీ బిడ్డఁడు వలువఁ దెచ్చె నెలఁతుక! తగునే. 315

క. ఇ చ్చెలువఁ జూచి మ్రుచ్చిలి, యచ్చుగ నుఱికించుకొనుచు నరిగెద నాతో
వచ్చెదవా యని యన్నాఁ, డిచ్చుఱుతఁడు సుదతి! చిత్ర మిట్టిది గలదే. 316

క. కొడుకులు లేరని యొకసతి, కడు వగవఁగ దన్ను మగనిఁగాఁ గైకొనినఁ
గొడుకులు గలిగెద రని పై, [1]బడినాఁ డిది వినుము శివవు పనులే తల్లీ! 317

క. తలఁగినదానం [2]దల మనఁ, దలఁగక [3]నే దలఁగ నంచుఁ దగఁ బల్కుచు నీ
తలఁగినచో నెయ్యది యని, తల యూఁచెఁ నీ సుతుండు తగవె మృగాక్షీ!

క. వ్రాలఁగ వచ్చిన నీ సతి, చూలాలం దలఁగు మనిన, జూ లగుటకు నే
మూలంబు చెప్ప మనె నీ, బాలుఁడు చెప్పుదురె సతులు పర్వేందుముఖీ! 319

క. మగువా! నీ కొమరుఁడు మా, మగవా రటు వోవఁ జూచి మంతనమునకుఁ
దగఁ జీర పొందు నడిగెను, జగముల మున్నిట్టి శివవు చదువంబడెనే! 320

ఆ. నమ్మి నిదురవోవ నా పట్టిచుంచు
లేఁగ తోఁకతోడ లీలఁ గట్టి
వీథులందుఁ దోలె వెలఁది! నీ కొమరుండు
రాచబిడ్డఁ డయిన అవ్వ మేలె? 321

క. నా పట్టి పొట్టనిండఁగఁ, బై పడి నీ పట్టి వెన్న బానెం డిడినాఁ
డూపిరి వెడలదు వానిం, జూపెద నేమైన నీవ సుమ్ము లతాంగీ! 322

క. తెఱవ యొకతె నిద్రింపఁగ, నెఱఁ గట్టిన వలువ [4]వీడ్చి [5]నేటగుఁ దేలుం
గఱపించె నీ కుమారుఁడు, వెఱచుచు నది [6]పఱవ [7]నగియె విహితమె సాధ్వీ! 323

1. పడినాడోయమ్మ (చ.); పైపడినాఁడదిరవ్వ (తం.) 2. దలఁగన (హ.గ.జ.) 3. యాచెలికి నాన తలయెత్తఁగ (గ.జ తం.వా.) 4. విడిచి (హ.) 5. నేఁడొక (హ.) 6. యఱవ (తం.) 7. నగుబు (హ.)

క. నా కొడుకును నా కోడలు, నేకతమునఁ బెనఁగఁ బాము నీతఁడు వై వం
గోక లెఱుంగక పాఱినఁ, గూఁక లిడె న్నీ సుతుండు గుణమె గుణాఢ్యా! 324

ఆ. తరుణీ యొకతె పెరుఁగుఁ దఱచుచుఁ దుది వంగి
వెన్నఁ దియ్య నొదిఁగి వెనుకఁ గదిసి
మగువ! నీ సుతుండు మగపోఁడుములు నేయ
సాఁగినాఁడు తగదె చక్కఁజేయ. 325

సీ. కలకంఠి! మా వాడ గరితల మెల్ల నీ పట్టి రాఁగలఁ డని పాలు పెరుఁగు
లిండ్లలోపల నిడి యే మెల్లఁ దన త్రోవ చూచుచో నెప్పుడు చొచ్చినాఁడొ
తలుపులు ముద్రలు తాళంబులును పెట్టి యున్న చందంబున నున్న వరయ
నొక యింటిలోఁబాడు నొక యింటిలో నాడు నొక యింటిలో నవ్వు నొకటఁదిట్టు

తే. నొకట వెక్కిరించు నొక్కొకచో మృగ
పక్షి ఘోషణములు పరఁగఁ జేయు
నిట్లు చేసి వెనుక నెక్కడఁ బోవునో
కానరాఁడు రిత్తకడవ లుండు. 326

క. కడు లచ్చి గలిగెనేనియుఁ, గుడుతురు గట్టుదురు గాక కొడుకుల నగుచుఁ
బడుగుల వాడలపైఁ బడ, విడుతురె రాకాంత లెందు విమలేందుముఖీ! 327

క. ఓ యమ్మ! నీ కుమారుఁడు, మా యిండ్లను బాలు పెరుఁగు మననీఁ డమ్మా!
పోయెద మెక్కడి కైనను, మా యన్నల సురభు లాన మంజులవాణీ! 328

వ. అని మఱియు ననేకవిధంబు లైన బాలకృష్ణుఁడు సేయు వినోదంబులు దమ
యందుఁ జేయు మహాప్రసాదంబు లని యెఱుంగక, దూఱుచున్న యట్టి గోపిక
లకు యశోద యిట్లనియె. 329

క. చన్ను విడిచి చనఁ [1]డిట్టటు, నెన్నఁడుఁ బొరుగిండ్ల త్రోవ లెఱుఁగడు నేఁడుం
గన్నులు తెఱవని మా యీ, చిన్ని కుమారకుని అవ్వసేయం దగునే. 330

తే. అన్య మెఱుఁగడు తనయంత నాడుచుండు
మంచివాఁ డీతఁ డెగ్గులు మానరమ్మ!
రామలార! త్రిలోకాభిరామలార!
తల్లులార! గుణవతీ మతల్లులార! 331

1. డొకపరి (హ.)

వ. అని యశోద వారల నొడంబఱిచి పంపి, కొడుకుం గోపింపఁజాలక యుండె. 332

ఉ. కాంతలు తల్లితోఁ దన వికారము లెల్ల గణింప భీతుఁ డై
శాంతుని సొంపునఁ బరమసాధుని పెంపున గోల మాడ్కి వి
భ్రాంతుని కైవడిఁ జడుని భంగిఁ గుమారకుఁ డూరకుండె నే
వింతయు లేక తల్లి కుచవేదిక నొదల మోపి యాడుచున్. 333

వ. అంత నొక్కనాఁడు బలభద్రప్రముఖు లయిన గోపకుమారులు వెన్నుండు మన్ను
దినె నని చెప్పిన, యశోద బాలుని కేలు వట్టికొని, యి ట్లనియె. 334

—: మృద్భక్షణ విశ్వరూప ప్రదర్శనా ద్యభివర్ణనము :—

క. మ న్నేటికి భక్షించెదు, మ న్నియమము లేల నీవు మన్నింపవు నీ
యన్నయు సఖులును జెప్పెద, రన్నా! మ న్నేల మఱి పదార్థము లేదే. 335

వ. అని పలికిన ముగుద తల్లికి [1]నెఱదంట యైన కొడు కి ట్లనియె. 336

శా. అమ్మా! మన్ను దినంగ నే శిశువనో యాఁకొంటినో వెఱ్ఱినో
నమ్మంజూడకు వీరి మాటలు మది న్న స్నివు కొట్టంగ వీ
రి మ్మార్గమ్ము ఘటించి చెప్పెదరు కాదేనిఁ మదీ యాస్య [2]గం
ధ మ్మాఘ్రాణము నేసి నా వచనముల్ దప్పైన దండింపవే. 337

వ. అని పలికి, నెయ్యంబున న య్యవ్వ నియ్యకొలిపి, క్రీడామనుజబాలకుం డై న
యీశ్వరుండు తన నోరు దెఱచి, ముఖంబుఁ జూపిన. 338

క. ఆ లలితాంగి కనుంగొనె, బాలుని ముఖమందు జలధి పర్వత వన భూ
గోళ శిఖి తరణి శశి ది, క్పాలాది [3]కరండ మైన బ్రహ్మాండంబున్. 339

వ. కనుంగొని. 340

మ. కలయో [4]వైష్ణవ మాయయో యితర సంకల్పార్థమో సత్యమో
తలప న్నేరక యున్నదాననొ యశోదాదేవిఁ గానో పర
స్థలమో బాలకుఁ డెంత యీతని ముఖస్థం బై యజాండంబు ప్ర
జ్వల మై యుండుట కేమి హేతువొ మహాశ్చర్యంబు చింతింపఁగన్. 341

1. నెఱవాది దంట(తం.) 2. రంధ్రమ్మాఘ్రాణము(హ.) 3. కచండమైన(క.) 4. మోహమొ(హ.)

ఆ. బాలమాత్రుఁ[1] డగు సలీలుని ముఖమందు
విశ్వ మెల్ల నెట్లు వెలసి యుండు
బాలుభంగి నితఁడు భాసిల్లుఁ గాని స
ర్వాత్మఁ డాదివిష్ణుఁ డగుట నిజము. 342

వ. ఆని నిశ్చయించి. 343

ఆ. ఏ మహాత్మ్యవలన నీ విశ్వరూపంబు
గానఁబడిన బుద్ధి కంప మయ్యె
నా మహాత్ము విష్ణు నఖిల లోకాధారు
నార్తు లెల్లఁ బాయ నాశ్రయింతు. 344

క. నా మగఁడు నేను గోవులు, నీ మందలు [2]గోపజనులు ని ట్టాలుని నె
మ్మోమం దున్న విధముఁ గని, యేమఱితిమి గాని యీశుఁ డితఁ డే మాకున్.

వ. అని తన్ను పరమేశ్వరుం డని తలంపుచున్న యశోదయందు నా కృష్ణుండు
వైష్ణవమాయం బొందించిన. 346

క. జడను వడి [3]మోహమున నా, పడఁతుక సర్వాత్మఁ డనుచుఁ బలుకక యతనిం
గొడుకని తొడపై నిడుకొని, కడు వేడుకతోడ మమత గావించె నృపా! 347

వ. అనిన విని, రా జి ట్లనియె. 348

ఆ. జగ దధీశ్వరునకుఁ జన్నిచ్చు తల్లిగా
నేమినోము నోఁచె నీ యశోద
పుత్రుఁ డనుచు నతనిఁ బోషించు తండ్రిగా
నందుఁ డేమి నేనె నందితాత్మ! 349

క. ప్రబ్బిన భక్తిని హరిపైఁ, గబ్బంబులు నెప్పి కవులు కైవల్య శ్రీ
కబ్బుదు రఁట హరిపోషణ, మబ్బిన తలిదండ్రు లెచట కబ్బుదురో తుదిఁ.

వ. అనిన విని, రాజయోగికి శుకయోగీంద్రుఁ డి ట్లనియె. 351

—: యశోదానందుల పూర్వజన్మ వృత్తాంతము :—

సీ. అవనీశ! విను ద్రోణుఁ డనువాఁడు వసువుల యందు ముఖ్యుఁడు ధర యతనిభార్య
వారి నిద్దఱు బ్రహ్మ వసుధపై జన్మింపుఁ డంచుఁ బంపిన వార లతనిఁ జూచి
విశ్వేశ్వరుం డైన విష్ణు నేవారతి మాకిచ్చితేనియు మహి జనింతు
మనవుడు నట్లకా కనియె వేల్పుల పెద్ద యా ద్రోణుఁ డీ నందుఁ డై జనించె

1. డైనబాలుని (తం.) 2. సుతులుఁ బతులు నీభవనంబుల్ (హ.) 3. యెఱుకసెడియా పడఁతుక (తం.వా.)

ఆ. ధర యశోద యయ్యె దనుజేంద్రవైరియుఁ
గమలగర్భ మాట గారవించి
తల్లిదండ్రు లనుచుఁ దగ వారి మన్నించె
నధిక భక్తి[1]తోడ నలరి రిట్లు. 352

అధ్యాయము - ౯

—: కృష్ణుఁడు దధిభాండ వికలనాదులు చేసిన యశోద యతని
వెంటఁ దిరిగి పట్టుకొనుట :—

వ. అంత నొక్కనాఁడు, దన యింటి పాప లందఱు న య్యె పనులందుఁ బంపువడి పోయిన, నందసుందరి, సంరంభంబునం దరిగంబంబుకడఁ గుదురున నొక్క కుంభంబు వెట్టి, మిసిమి గల మీఁగడ పెరుఁగులు కూడంబోసి, వీఁక నాఁక త్రాడు కవ్వంబున నలవరించి. 353

సీ. కరకమ లారుణకాంతిఁ గవ్వపుఁద్రాడు పవడంబు నునుఁదీఁగెపగిది మెఱయఁ
గ్రమముతో రజ్జు వాకర్షింపఁ బాలిండ్లు వీడ్వడి యొండొంటి వీఁక నొ త్త
గుచకుంభములమీఁద కొంగు జాఱఁగ జిక్కువడుచు హారావళుల్ బయలుపడఁగఁ
బొడమిన చెమటతోఁ బొల్పారు నెమ్మోము మంచు పైఁబడిన పద్మంబుఁ దెగడ

తే. కౌను నులియంగఁ గంకణక్వణన మెసఁగఁ
దుఱుము బిగివీడఁ గర్ణికాద్యుతులు మెఱయ
బాలు నంకించి [2]పాడెడు పాటవలనఁ
దరువు లిగురొ త్తఁ బెరుఁ గింతి దరువఁజొచ్చె. 354

వ. ఆ సమయంబున. 355

క. సుడియుచు వ్రాలుచుఁ గిదుకుచు,సడిగొట్టుచు 'నమ్మ! రమ్మ' చ న్నిమ్మనుచు
వెడవెడ గంతులు వైచుచు, గడవఁ గదిసి బాలకుండు కవ్వముఁ బట్టెన్. 356

క. కవ్వముఁ బట్టిన ప్రియసుతు, న వ్వనరుహనేత్రి దిగిచి యంకతలమునన్
నవ్వుచు నిడుకొని కూఁకటి, దువ్వుచుఁ జన్నిచ్చె నతఁడు దూఁటుచుఁ గుడిచెన్. 357

మ. కడుపారం జనుఁబాలు ద్రావని సుతున్ గంజాక్షి పీఠంబు పై
నిడి పొంగారెడు పాలు డించుటకు [3]నై యేఁగంగఁ దద్బాలుఁ డె
క్కుడు కోపంబున వాఁడిజాత దధిమత్కుంభంబు వోఁగొట్టి తెం
పడరం గుంభములోని వెన్న దినె మిథ్యా సంకుల ద్బాష్పుఁ డై. 358

1. వారు (తం.) యప్పుడు పాటవాడ (హ.) 3. బోవఁజూచి (హ.)

వ. అంత నా లోలలోచన,పాలు డించివచ్చి, వికలంబులై న దధికుంభ శకలంబులం బొడగని, తుంటకొడుకు వెన్నఁ దింట యెఱింగి, నగుచు, నా కలభగామిని యతనిఁ గానక, చనిచని. 359

ఆ. వికచకమలనయన వేఱొక యింటిలో
వెలయ తోలు దిరుగవేసి యెక్కి
యుట్టిమీఁది వెన్న నులుకుచు నొకకోఁతి
పాలు నేయుచున్న బాలుఁ గనియె. 360

మ. కని చేతఁ నెలగోల వట్టికొనుచుఁ గానిమ్మ కానిమ్మ రా
తనయా! యెవ్వరియందుఁ జిక్కువడ నే దండంబునుం గాన నే
వినివారంబును బొంద నే వెఱపు నే విభ్రాంతియుం జెంద ము
న్ననినియో నీ విటు నన్నుఁ గై కొనవు నేఁ డారీతి సిద్ధించునే. 361

వ. అని యదలించుచుఁ, గొడుకు నడవడిం దలంచి తనుమధ్య తన మనంబున. 362

సీ. బాలుఁ డీతం డని భావింతు నందునా యే పెద్దలును నేర రీ క్రమంబు
వెఱ పెఱుంగుటకు నై వెఱపింతు నందునా కలిగి లే కొక్కఁడు గాని లేఁడు
వెఱపుతో నాబుద్ధి వినిపింతు నందునా తనుదాస యై బుద్ధి తప్పకుండు
వొం డెఱుంగక యింట నుండెడి నందునా చొచ్చి చూడని దొకచోటు లేదు

ఆ. తన్ను నెవ్వరైనఁ దలపోయఁ బాఱెడు
నోజ లేదు భీతి యొక పెఱుంగఁ
డెలమి నూరకుండఁ డెకసక్కెముల నాడుఁ
బట్టి శాస్తి చేయు భంగి యెట్లు? 363

వ. అని వితర్కించి, 364

క. లాలనమున బహుదోషము, లోలిం బ్రాపించుఁ దాడనోపాయములం
జాల గుణంబులు గలుగును, బాలురకును దాడనంబ పథ్యం బరయన్. 365

వ. అని నిశ్చయించి, కేల నున్న కోల జళిపించి,బాలా! నిలునిలు మని బగ్గు బగ్గున నదల్చి, తల్లి డగ్గఱిన, బెగ్గడిలిన చందంబున నగ్గలిక చెడి, తోలు డిగ్గ నుఱికి,

క. గజ్జెలు ఘల్లని మ్రోయఁగ, నజ్జలు ద్రొక్కుటలు మాని యతిజవమున యో
షిజ్జనములు నగఁ దల్లియుఁ, బజ్జం జనుదేర నతఁడు పరువిడె నధిపా! 367

వ. అప్పుడు. 368

మ. స్తనభారంబున డస్సి క్రుస్సి యస దై జివ్వాడు మధ్యంబుతో
జనితస్వేదముతోఁ జలత్కబరితో స్రస్తోత్తరీయంబుతో
వనజాతేక్షణ [1]కూడఁబాటి తిరిగెన్ వారించుచున్ వాకిటన్
ఘన యోగీంద్రమనంబులున్ వెనుకొనంగా లేని లీలారతున్. 369

వ. ఇట్లు గూడంజని. 370

సీ. స్తంభాదికంబులు దనకు నడ్డం బైన నిట్టట్టు చని పట్టనీనివాని
నీ తప్పు నైరింపు మింక దొంగిలఁబోవ నేనని మునుముట్ట నేడ్చువానిఁ
గాటుక నెఱయంగఁ గన్నులు నులుముచు వెడలు కన్నీటితో వెగచువాని
నేదెస వచ్చునో యిది యని పలుమాఱు సురుఁగుచుఁ గ్రేఁగంటఁ జూచువాని

ఆ. గూడఁబాటి పట్టుకొని వెఱపించుచుఁ
జిన్ని వెన్నదొంగ చిక్కె ననుచు
నలిగి కొట్టఁ జేతు లాడక పూఁబోణి
కరుణతోడ బాలుఁ గట్టఁ దలఁచి. 371

క. వీ రెవ్వరు శ్రీకృష్ణులు, గారా! యెన్నఁడును వెన్న గానరఁట కదా
చోరత్వం బించుకయును, నేరరఁట, ధరిత్రి నిట్టి నియతులుఁ గలరే. 372

క. పట్టినఁ [2]బట్టుపడని నినుఁ, బట్టెద మని చలము కొనినఁ బట్టుట బెట్టే
పట్టువడ వండ్రు పట్టీ, పట్టుకొనన్ నాకుఁ గాక పరులకు వశమే. 373

క. ఎక్కడ నైనను దిరిగెద, వొక్కయెడన్ గుణము గలిగి యుండవు నియమం
బెక్కడిది నీకు మఱచినఁ, జక్కనఁ బోయెదవు పెక్కుజాడలఁ బుత్రా! 374

సీ. తోయంబు లివి యని తొలఁగక చొచ్చెదు తలఁచెదు [3]గట్టైనఁ దరల నెత్త
మంటితో నాటలు మానవు కోరాడె దున్నత స్తంభంబు లూపఁబోయె
దన్యుల నల్పంబు లడుగంగఁ బాఱెదు రాచవేఁటల జాల అవ్వ దెచ్చె
దలయవు నీళ్ళకు నడ్డంబు గట్టెదు [4]ముసలి వై హరివృత్తి మొనయఁ జూచె

ఆ. దంబరంబు మొలకు నడుగపు తిరిగెద
వింకఁ గలికిసేఁత లేల పుత్ర!
నిన్ను వంప వ్రాల్ప నే నేర ననియెు నీ
విట్టు క్రిందు మీఁదు నెఱుఁగ కునికి. 375

1. పాటి కూడఁ దిరిగెఁ (హ.); కూడఁబాటి యెయిదెఁ (తం.) 2. పట్టడకని (హ.); పట్టాస పడక నిన్నుఁ (తం.) 3. తలఁచెద వెట్లైనఁ దరలనొత్తి (హ.) 4. ముసలిపై హరివృత్తి (హ.తం.వా.)

వ. అని మర్మంబు లెత్తి పలికి. 376

—:ఉలూఖలబంధన యమళార్జున భంజనా ద్యభివర్ణనము:—

క. ఆ లలన గట్టె తోలన్, లీలన్ నవనీత చౌర్యలీలుం బ్రియవా
గ్జలున్ బరివిస్మిత గో, పాలున్ ముక్తాలలామ పాలున్ బాలున్. 377

క. తోలను గట్టఁబడియు న, బ్బాలుఁడు విలసిల్లె భక్తపరతంత్రుం డై
యాలాన సన్నిబద్ధ వి, శాల మదేభేంద్రకలభ సమరుచి నధిపా! 378

క. వెలి లోసు మొదలు తుద సడు,ములు లేక జగంబు తుదియు మొదలున్ నడుమున్
వెలియున్ లోనగు నీశ్వరు, నలవడునే కట్టఁ బ్రణతురాల్ గాకున్నన్. 379

ఆ. పట్టి[1] యలయఁబోఁడి పట్టి యీతం డని
గట్టితలఁపుతోడఁ గట్టెఁ గాక
పట్టి కడుపు పెక్కు బ్రహ్మాండములు పట్టు
పెఱిఁగెనేని తల్లి యేలకట్టు. 380

క. చిక్కఁడు సిరికౌఁగిటిలోఁ, జిక్కఁడు సనకాది యోగి చిత్తాబ్జములన్
జిక్కఁడు శ్రుతిలతికావళిఁ, జిక్కి నతఁడు లీలఁ దల్లిచేతన్ తోలన్. 381

వ. ఇట్లు గ్రద్దన నా ముద్దియ [2]ముద్దుల కొడు కని యుదరంబుఁ గట్ట నడరుచుఁ, [3]జదరంబుగఁ జక్కి నొక్కి త్రాడుం జుట్టిన, నది రెండంగుళంబులు గడమ పడియె, మఱియు నొక్కి బంధంబు సంధించి వలగొనిన, నంతియ కొఱంత యయ్యె. వెండియు నొక్కిపాశంబు గూర్చి పరివేష్టించిన, వెల్తిసూపె. ఇట్లు,

క. తజ్జనని లోఁగిటం గల, రజ్జుపరంపరలఁ గ్రమ్మఱన్ సుతుఁ గట్టన్
బొజ్జ దిరిగి రాదయ్యె జ, గజ్జాలము లున్న బొజ్జఁ గట్టన్ వశమే. 383

వ. అప్పు డా యవ్వయు, గోపికలున్ వెఱుగుపడిరి. తదనంతరంబ. 384

ఆ. ఒడలఁ జెమట లెగయ నుత్తరీయము జాఱ
వీడియున్న తుఱుముపిరులు రాల,
గట్టరాని తన్నుఁ గట్టెద ననిచింతఁ
గట్టుకొన్న తల్లిఁ గరుణఁ జూచి. 385

1. యెల్లబోఁటి (తం.వా.) 2. ముద్దుకొడుకని (హ.) 3. చదురంబని (తం.) చతురంబుగ (వా.)

క. బంధవిమోచనుఁ డీశుఁడు, బంధింపఁ బెనంగు [1]జనని పా టోర్చి సుహృ
ద్బంధుఁడు గావున జననీ, బంధంబునఁ గట్టువడియెఁ [2]బాటించి నృపా! 386

క. సంగడిఁ దిరిగెడు శంభుఁడు, నంగాశ్రయ యైన సిరియు నాత్మజుఁ డై యు
ప్పొంగెడు పద్మజుఁడును, గోపాంగనక్రియఁగరుణవడయ రఖిలేశ్వరుచేన్. 387

క. జ్ఞానులచే మౌనులచే, దాసులచే యోగ సంవిధానులచేతన్
బూని నిబద్ధుం డగునే, శ్రీనాథుఁడు భక్తి యుతులచేతం బోలెన్ 388

వ. అంత నయ్యశోద యింటికడం బనులవెంటం దిరుగఁ, గృష్ణుండు, తొల్లినారదు
శాపంబున నిరుమద్దు లై యున్న నలకూబర మణిగ్రీవు లను గుహ్యకుల
నిద్దఱుం గని, తో లీడ్చుకొని చనియె. అని చెప్పిన శుకయోగివరునకు
భూవరుం డి ట్లనియు.

అధ్యాయము – ౩౦

క. నారదుఁ డేల శపించెను, వా రా వృక్షత్వమునకు వచ్చిన పనికిం
గారణ మెయ్యది యోగికు, లాద్య! యెఱుఁగఁ జెప్పుమయ్య! వినియెదన్.

వ. అనిన శుకుం డిట్ల నియె.మున్ను కుబేరుని కొడుకు లిరువురు శంకర కింకరులై,
యహంకరించి, వెండికొండ మీఁద విరులతోటలం బాడెడి చేడియలం గూడికొని,
కరేణుసంగతంబు లై న యేనుఁగులభంగి సురంగంబు లై న మందాకినీ తరంగం
బులఁ గ్రీడింప, నారదుండు వచ్చిన, న చ్చెలులపలు చెచ్చెర వలువలు ధరియించిరి.
మదిరాపాన పరవశులు గావున వార లిరువురు వివస్త్రులై మెలంగుచున్న, నా
మునీశ్వరుండు చూచి, శపియించువాఁ డై, [3]ప్రతీతంబుగ గీతంబు వాడె. వినుము.

శా. సంపన్నుం డొరుఁ గానలేఁడు తనువున్ సంసారమున్ నమ్మి హిం
సింపం జూచు దరిద్రుఁ డెత్తుబడి ఋషీ-భూతుఁ డై చిక్కి హిం
సింపం డన్యుల నాత్మకున్ సములుగాఁ జింతించు నట్లౌట ద
ల్సంపన్నాంధున కంజనంబు వినుమా దారిద్ర్య మూహింపఁగన్. 392

వ. అని గీతంబు వాడి తన మనంబున. 393

క. కలవాని సుతుల మనుచును, గలకంఠులతోడఁ గూడి కానరు పరులన్
గలలో నై నను వీరికిఁ, గలక్రొ వ్వడఁగించి బుధులఁ గలుపుట యొప్పున్. 394

1. జననిఁ బాలార్చి (తం.) 2. ఁబాటింప (తం.) 3. ప్రతీతం బగు (వా.)

వ. అని చింతించి, విజ్ఞానవిశారదుం డగు నారదుండు, నలకూబర మణిగ్రీవులం జూచి మీరలు స్త్రీమదాంధులరు గావున, భూలోకంబున నర్జునతరువు లై, నూఱు దివ్యవర్షంబు లుండుండు. అటమీఁట గోవింద చరణారవింద పరిస్పందంబున,

క. ముక్తుల లై నారాయణ, భక్తుల లై పరమ సాధు భావ శ్రీసం
సక్తుల లై సురలోక, వ్యక్తుల రయ్యెదరు నాదు వాక్యము కతనఁ. 396

వ. అని యిట్లు పలికి, నారదుండు నారాయణాశ్రమంబునకుం జనియె. వా రిరువురు సంగడిమ్రుగ్గు లై రి. పరమభాగవతుం డైన నారదు మాటలు వీటిం బుచ్చక, పాటించి, 397

క. ముద్దుల తక్కరిబిడ్డఁడు, మద్దులఁ గూల్పంగఁ దలఁచి మసలక దా నా
మద్దికవ యున్నచోటికి, గ్రద్దన తో లీడ్చుకొనుచుఁ గడకఁ జనియెఁ. 398

వ. చని యా యూర్జిత మహాబలుండు, నిజోదరదామ సమాకృష్యమాణ తిర్యగ్భవ దులూఖలుం డై, యా రెండుభ్రూఁకుల నడుమం జొచ్చిఁ ముందటికి నిగుడుచు.

క. బాలుఁడు తో లడ్డము దివ, మూలంబులు పెకలి విటపములు విఱిగి మహా
భీలధ్వనిఁ గూలెను శా, పాలస్య విపర్జనములు యమళార్జునముల్. 400

వ. ఇట్లు నిర్మూలంబు లై పడిన సాలంబులలోనుండి, కీలికీలలు వెల్వడు పోలికె, నెక్కుడు తేజంబున దిక్కులు పిక్కటిల్లం, బ్రసిద్ధు లై న సిద్ధు లిద్దరు వెడలివచ్చి, ప్రబుద్ధు లై, భక్తలోకపాలకుం డై న బాలకునకు భ్రమొక్కి, లేచి, కరకమలంబులు మొగిచి, యి ట్లనిరి. 401

క. బాలుఁడవె నీవు పరుఁడవ, నాలంబుఁడ వధికయోగి వాద్యుఁడవు తను
మూలాకృతి యగు విశ్వము, నీ లీలారూపమంద్రు నిపుణులు కృష్ణా! 402

సీ. ఎల్ల భూతంబుల కింద్రియాహంకృతి ప్రాణంబులకు నధిపతివి నీవ
ప్రకృతియుం బ్రకృతిసంభవ మహత్తును నీవ వీని కన్నిటికిని విభుఁడ వీవ
ప్రాకృత గుణవికారములఁ బొందక పూర్వ సిద్ధుఁడ వగు నిన్నుఁ జింతసేయ
గుణవృతుం డోపునే గుణహీన! నీయంద కల గుణంబుల నీవ కప్పఁబడుదు

తే. మొదల నెవ్వని యవతారములు శరీరు
లందు సరి దొడ్డు లేని వీర్యములఁ దనువు
లడర జన్మించి వారలయందుఁ జిక్కి
వట్టి పరమేశ! భ్రమొక్కెద మయ్య! నీకు. 403

క. భువనములు నేయఁ గావఁగ, నవతీర్ణుఁడ వైతి గాదె యఖిలేశ్వర! యో
గివరేణ్య! విశ్వమంగళ!, కవిసన్నుత! వాసుదేవ! కల్యాణనిధీ! 404

ఉపేంద్రవజ్రము. తపస్వి వాక్యంబులు దప్పవయ్యెఁ
నెపంబునం గంటిమి నిన్నుఁ జూడఁ
దపంబు లొప్పెఁ మముఁ దావకీయ
ప్రపన్నులం జేయుము భక్త మిత్రా! 405

శా. నీ పద్యావళు లాలకించు చెవులుఁ నీ నామ వాక్యంబులుఁ
నీపేరం బనినేయు హస్తయుగముఁ నీ మూర్తిపైఁ జూపులుఁ
నీ పాదంబులపొంత మ్రొక్కు శిరముల్ నీ సేవపైఁ జిత్తముల్
నీపై బుద్ధులు మాకు నిమ్ము కరుణఁ నీరేజపత్రేక్షణా! 406

వ. అని యిట్లు కీర్తించిన, గుహ్యకులం జూచి, నగుచు నులూఖలబద్ధుం డైన హరి
యిట్లనియె. 407

క. తమతమ ధర్మము తప్పక, సములై నను నమ్మి తిరుగు సభ్యులకును బం
ధము ననుఁ జూచిన విరియును, గమలాప్తుఁడు వొడమ విరియు ఘన తమము
క్రియఁ. 408

క. కారుణ్యమానసుం డగు, నారదు వచనమునఁ జేసి ననుఁ బొడగనుటఁ
మీరు ప్రబుద్ధుల రైతిరి, చేరెఁ నామీఁదఁ దలఁపు సిద్ధము మీకుఁ. 409

వ. అని యీశ్వరుండు మీరు మీనెలవులకుం బొండు. అని యానతిచ్చిన మహా
ప్రసాదం బని, వల గొని, పెక్కు మ్రొక్కులిడి, నలకూబర మణిగ్రీవు లుత్తర
భాగంబున కరిగిరి.

అధ్యాయము - ౧౧

అంత నందాదు లైన గోపాలకులు, నిర్మ్మలంబు లై పడిన సాలంబుల చప్పుడు
పిడుగుచప్పు డని శంకించి, వచ్చి చూచి. 410

క. ఈ పాదపములు గూలఁగ, నీ పాపఁ డులూఖలమున నిటు బద్ధుం డై
యే పగిది బ్రతికెఁ గంటిరె, వాపోవఁడు వెఱవఁ డెట్టివాఁడో యితఁడుఁ. 411

ఆ. పిడుగు [1]వడదుగాక పెనుగాలి విసరదు
ఖండితంబు లగుట గానరాదు
బాలుఁ డితఁడు పట్టి వడఁద్రోయఁ జాలఁడు
తరువు లేలఁ గూలె ధరణిమీఁద. 412

1. వడుట (తం.)

వ. అని పెక్కండ్రు పెక్కువిధంబుల నుత్పాతంబులు గావలయు నని శంకించిన, నక్కడ నున్న బాలకు లిట్లనిరి. 413

క. నందుని కొమరుఁడు వినుఁ డీ సందున మును దూతి తోలు సరి నడ్డముగా
ముందటి కీడ్చిన మద్దులు, గ్రందుకొనం గూలె జనులఁ గంటి మిరువుర. 414

వ. అని యిట్లు పలికిన బాలకాలాపంబులు విని, మిథ్యారూపంబు లని కొంద అనిరి. కొందఱు నానావిధంబుల సందేహించిరి. అంత నందుఁడు వికసిత వదనారవిందుం డగుచుఁ, బట్టి కట్టు విడిచె. అట్టియెడఁ దన తెఱం గెవ్వరు నెఱుంగకుండవలెనని కపటకుమారుండు. 415

కా. పాడుఁ మందునిభంగి గోపవనితల్ పాణిధ్వనుల్ సేయఁగా
నాడుఁ జంత్రము కైవడిఁ బరవశుం డై హస్తముల్ ద్రిప్పుచుఁ
జూడఁ నేరని వానిభంగి [1]జనులం జూచుఁ నగుఁ బాలురఁ
గూడుఁ బెద్దలపంపు సేయఁ జను డాఁగుఁ [2]దూఁగుఁ జిట్టాడుచుఁ. 416

క. చుం[3]చెదుగుఁ బాలు ద్రావు ము, దంచితముగ ననుడు పాలు ద్రావి జననితోఁ
జుం చెదుగ దంచు లీలా, చుంచుం డై యతఁడు చుంచుఁ జూపె నరేంద్రా! 417

క. నెలగోల పట్టుకొని జల, కలశములో నీడఁ జూచి కలశగతుం డై
నెలగోలఁ బాపఁ డొకఁ డిదె, తలచెఁ ననుఁ గొట్ట ననుచుఁ దల్లికిఁ జెప్పెన్.

క. భిక్షులు వచ్చెద రేడ్చిన, భిక్షాపాత్రమున వేసి బెగడించి నినుఁ
శిక్షించెద రని చెప్పిన, భిక్షులఁగని తల్లి [4]నోదిఁగి భీతిల్లు నృపా! 419

—: నందాదులు బృందావనంబునకు నరుగుట :—

వ. ఇట్లు కృష్ణుండు బహువిధంబులఁ గపటబాలలీలల వినోదింప, బృహద్వనంబున నందాదు లైన గోపవృద్ధులు మహోత్పాతంబు లగుటయు, వానివలన బాలుం డుత్తరించుటయుం జూచి, యేకాంతంబున నొక్కనాఁడు విచారింప, నుపనందుం డను వృద్ధగోపకుండు తన యెఱుక మెఱసి యిట్లనియె. 420

ఉ. ఇక్కడ నుందురే మనుజు లీ మన కృష్ణున కెగ్గుసేయఁగా
రక్కసురాలు చన్నొసఁగె రాలపయిఁ సుడిగాలి [5]వైచెఁ బైఁ
గ్రిక్కిఱియం దరుల్ వడియెఁ గేశవు సత్కృపఁ దప్పెఁ బాలు నేఁ
డెక్కడి కైన బోవలయు నిం కిట గోపకులార! వింటిరే. 421

1. తలయూఁచున్ విన్నగుఁ (హ.) 2. మట్టిఁ (తం.) 3. చుంచొడవు (హ.) 4. గనియు (హ.) 5. వీచె (హ.)

క. [1]కసవు గల దిరవు పసులకు, లస దద్రి నదీ మహీజ లతికావళిఁ బెం
పెసఁగును గాఁపురమునకును, బొసఁగును బృందావనంబు పొదఁ డచ్చటికిన్.

వ. అను నుపనందుని పలుకుల కార్యులై న గోపకు లిదియ కార్యంబు మందల అని కొందల మందక, యాలమందల నమందగమనంబున ముందఱి నడవం బంచి, పిఱుందం గ్రందుకొన (కుండ) బాల వృద్ధ నారు లెక్కిన తేరులు సాఁగించి, తనుత్రాణ తూణీర బాణధరు లై, విండ్లు పట్టుకొని నడవ, బండ్ల వెనుకం గొమ్మ లిమ్మలఁ బూరింపుచు, నవార్యంబు లగు దూర్యరవంబుల నార్య పురోహిత సమేతులై, వేడుకలు కొనలునిగుడ మొన లేర్పఱుచుకొని పావనం బగు బృందావనంబునకుం జనిరి. అప్పుడు. 423

తరల. పసుపు లాడి యురోజ కుంకుమ పంక శోభిత లై లస
ద్వసన లై కచభార చంపకదామ లై [2]సులలామ లై
పసిఁడిమాడల కాంతు లఱ్ఱులఁ బర్వఁ దేరులమీఁదఁ బెం
పెసఁగఁ బాడిరి ప్రేత లా హరి హేల లింపగు నేలలన్. 424

వ. అప్పుడు రోహిణీయశోద లేకరథంబునఁ బరిపూర్ణ మనోరథ లై రామకృష్ణుల ముందట నిడుకొని, వార ల వినోదంబులకుఁ బ్రమోదంబు నొందుచుండిరి. ఇట్లు గోపకులు బృందావనంబు సొచ్చి, యం దర్ధచంద్రాకారంబుగ శకటసందోహంబు నిలిపి, మందలు విడియించి, వసియించిరి. 425

క. చెందిరి బలమాధవు లభి, నందించుచుఁ బరమపావనము నంచిత కా
ళిందీ సంజీవనమున, బృందావనమున మునీంద్ర బృందావనమున. 426

వ. ఇట్లు బృందావనంబు చేరి, కొంతకాలంబునకు రామకృష్ణులు సమానవయస్కు లై న గోపబాలకులం గూడుకొని, వేడుక [3]లూఁడుకొన దూడలఁ గాచుచు, 427

సీ. వేణువు లూఁదుచు వివిధ రూపములతో గంతులు వై తురు కౌతుకమున
గురు కంబళాదుల గో వృషంబులఁ బన్ని పరవృషభములని [4] ప్రతిభటింతు
రల్లులు ఘట్టించి యంఘ్రుల గజ్జెల మొరయఁ దన్నుదు రోల ము మ్మరముగఁ
బన్నిదంబులు వై చి ఫలమంజరులఁ గూల్చి ప్రేటులాడుదురు ప్రావీణ్య మొప్ప

తే. వన్య జంతుచయంబుల వాని వాని
పదురు పదురుచు వంచించి పట్టఁబోదు
రంబుజాకరములఁ జల్లులాడిఁ జనుదు
రా కుమారులు బాల్యవిహారు లగుచు. 428

1. కసువు (హ.) 2. సులలాటలై (ట.) 3. లూఁదుకొన (హ.); లాడుకొన (చ.) 4. ప్రతి ఘటింతు (తం.)

క. పోరుదురు గికురు వొడుచుచు, దూఱుదురు భయంబులేక తోరపు టిరువుల్
జాఱుదురు ఘన శిలాతటి, మీఱుదు రెన్నంగరాని మెలఁకువల నృపా! 429

—: వత్సాసుర బకాసురుల వధ :—

వ. అంత నొక్కనాఁడు యమునాతీరంబున నా కుమారులు, గోపకుమారులుం దారును గ్రేపుల మేప, నొక్క రక్కసుండు క్రేపురూపంబున వచ్చి, వారల హింసింపం దలంచి. 430

క. క్రేపుల యజ్జుల నాకుచుఁ, గ్రేపులలో నిదియు మంచి క్రేపనఁగఁ గడుఁ
జూపట్టె భక్తిసంగతిఁ గ్రేపై [1]చనువాని మ్రోలఁ గ్రేపై తిరిగెఁ. 431

వ. వాని నెటిఁగి, కృష్ణుండు రామునకుం జెప్పి. 432

చ. ఇది యొక మంచిలేఁగ వినుఁ డెంతయు నొప్పెడి నంచు [2]డాసి త
త్పదములుఁ దోఁకయుఁ బిగియఁ బట్టి చెలంగి వెలంగ మ్రానితోఁ
జదియఁగ నొక్కపెట్టు గొని చంపెఁ గుమారుఁడు లేఁగరక్కసుఁ
గుదులుకొనంగ బాలకులు కో యని యార్వ నఖర్వలీలతోఁ. 433

వ. ఇట్లు రక్కసుండు వ్రేటుపడి, విశాలం బగు సాలంబుతో నేలం గూలె. అప్పుడు,

క. గొంగడు లెగురఁగ వై చుచుఁ, జంగున డాఁటుచును జెలఁగి చప్పటు లిడుచుఁ
బొంగుచుఁ గృష్ణునిఁ బొగడుచుఁ, ద్రుంగిన రక్కసునిఁ జూచి త్రుళ్ళిరి కొమరుల్. 436

వ. ఆ సమయంబున వేలుపులు విరులవానలు గురియించిరి. అప్పుడు, 437

క. వత్సములపగిది జగముల, వత్సలతఁ మనుపఁ జూచువాఁడై యుంటఁ
వత్సముల మేపుచుండియు, వత్సాసురుఁ జంపె భక్తవత్సలుఁ డధిపా! 438

వ. మఱియు నొక్కనాఁడు, రేపకడ గోపకుమారులు గ్రేపులం గొనుచు, నడవికిం
జని, యెండం బడి, మెండుకొనిన దప్పిం బెండువడిన, తమ తమ లేఁగకదుపుల
నేర్పఱించి, నిలువరించుకొని, కలంకంబు లేని యొక్క కొలంకున నీరుం
ద్రావించి, తారును నీరు పానంబుచేసి, వచ్చునెడ నందు, 439

క. అకలంకులు బాలురు గని, రకుటిల దంభోళిహత సితాద్రిశిఖర రూ
పకముఁ హరి హింసారం, భకముఁ బకముఁ విశాల భయ దాంబకముఁ. 440

వ. కని దాని యొడలి పొడవునకు వెఱఁగుపడి చూచుచుండ.

1. చనుమ్రోల వాఁడు (హ.) 2. డాసె (హ.)

ఆ. ఎల్లపనులు మాని యేకాగ్రచిత్తుఁడై
మౌనివృత్తి నితర [1]మమత విడిచి
వనములోన నిలిచి వసజాక్షుపై దృష్టిఁ
జేర్చి బకుఁడు తపసిచెలువు దాల్చె. 441

వ. ఇ ట్లవిధంబున నొదుఁగు వెట్టుకొని యుండి, 442

ఉ. చంచువు దీటి పక్షములు జల్లున విచ్చి పదంబు లెత్తి కు
ప్పించి నభంబుపై కెగసి భీషణఘోషణ వక్త్రిఁ డై విజృం
భించి గరుత్సమీరమున భిన్నములై తరు లోలిఁ గూలఁగా
మించి బకాసురుం డొడిసి మ్రింగె సహిష్ణునిఁ జిన్నికృష్ణునిఁ. 443

క. సంగడిలోకము లన్నియు, మ్రింగుచుఁ గ్రక్కుచును బయల మెలఁగించుచు ను
ప్పొంగెడు వేడుకకాఁడటు, మ్రింగుడువడె బకునిచేత మీఁ దెఱిఁగి నృపా! 445

క. దనుజుఁడు మ్రింగిన కృష్ణునిఁ, గనలేక బలాది బాలక ప్రముఖు లచే
తను లై వెఱఁ గందిరి చ, య్యన ప్రాణములేని యింద్రియంబుల భంగిఁ. 445

వ. ఇట్లు మ్రింగుడువడి లోనికిం జనక, 446

శా. కంఠోపాంతము దొడలుఁ [2]మెఱముచుఁ గాలాగ్ని చందంబునఁ
గంఠీభూతుఁడు గాక వేంత్ర మగు నా గోపాలబాలుఁ జయో
త్కంఠుఁ బ్రహ్మగురుఁ మహామహిముఁ జక్రిఁ మ్రింగరా దంచు సో
ల్లుంఠం బాడుచు వాఁడు గ్రక్కె వెడలఁ లోకం బళోకంబుగఁ. 447

క. క్రక్కి మహాఘోషముతోఁ, జక్రిఁగఁ దనుఁ బొడవరాఁగఁ జంచులు రెండుఁ
గ్రుక్కిఁగఁబట్టి తృణముక్రియ.గ్రక్కున హరి చీరె బకునిఁ గలహోత్సుకునిఁ. 448

వ. అప్పు డా నందనందను మీఁద వేలుపులు చాలుపులుగా నందన మల్లికాది కుసుమవర్షంబులు హర్షంబునఁ గురిసిరి. దేవవాద్యంబులు మొరసె. రామాది గోపకుమారులు, ప్రాణముతోఁ గూడిన యింద్రియంబులుం బోలెఁ గ్రమ్మఱఁ గృష్ణునిం గని, రమ్మని, కౌగిలించుకొని. కృష్ణసహితు లై, లేఁగదాటుల మరల దాఁటించుకొని, మందగమనంబున మంద కరిగిన, వారలచేత వృత్తాంతం బంతయు విని, వెఱంగుపడి, గోప గోపికాజనంబులు. 449

క. ఆపదలమీఁద నాపద, లీ పాపనిఁ జెంది తలఁగె నీ యర్భకునిం
బై పడిన ఖలులు దహనుని, పై పడు శలభములపగిదిఁ బడిరి ధరిత్రిఁ, 450

1. మతము (హ.) 2. నెరియుచుం (హ.)

వ. అని పలికిరి. మఱియు, నా రామకృష్ణులు క్రేపులం గాచుతఱిని. 451

సీ. కపుల మై జలరాశి కట్టుదమా యని కట్టుదు రడ్డంబు కాలువలకు
మునుల మై తపములు మొనయుదమా యని మౌను లై యుందురు మాటలేక
గంధర్వవరుల మై గానవిద్యలు మీఱ బాడుదమా యని పాడఁజొత్తు
రప్సరోజనుల మై యాడుదమా యని యాఁడురూపులు దాల్చి యాడఁజనుదు

ఆ. రమర దైత్యవరుల మై యబ్ధి ద్రత్తమా
యని సరోవరములయందు హస్త
దండచయముఁ ద్రిప్పి తరుతురు తమ యీడు
కొమరు లనుసరింపఁ గొమరు మిగుల. 452

అధ్యాయము — ౧౭

—: శ్రీకృష్ణుండు గోపికలతో బంతిచల్దులు కుడువ నేఁగుట :—

వ. అంత నొక్కనాఁడు [1]కృష్ణుండు కాంతారంబున బంతిచల్దులు గుడువ నుద్యోగించి, ప్రొద్దున లేచి, గ్రద్దన తనయింటి లేఁగకదుపులం గదలించి, సురంగం బగు శృంగంబు పూరించిన, విని, మేలుకొని, సంరంభంబున గోపడింభకులు చల్ది కావళ్ళు మూపుల వహించి, సజ్జంబు లగు కజ్జంబులు గట్టుకొని, పదత్రాణ వేత్ర దండ ధరు లై, లెక్కలకు వెక్కసం బైన తమతమ క్రేపుకదుపులం జప్పుడించి రొప్పుకొనుచుఁ, గాననంబులు సొచ్చి, కాంచన మణిపుంజ గుంజాది భూషణభూషితు లయ్యును, ఫల కుసుమ కోరక పల్లవ వల్లరులు తొడవులుగా నిడుకొని, కొమ్మ లిమ్మగఁ బూరింపుచు, వేణువు లూఁదుచుఁ, దుమ్మెదలం గూడి పాడుచు, మయూరంబులతోడం గూడి యాడుచుఁ, బికంబులం గలసి కూయుచు, శుకంబులఁ జేరి రొదలు సేయుచుఁ, బులుఁగుల నీడల బాఱుచుఁ, బొదరిండ్లు దూఱుచు, నరాళంబు లగు వాఁగులు గడచుచు, మరాళంబులచెంత నడచుచు, బకమ్ములం గని నిలుచుచు, [2]సారసంబులం జోపి యలంచుచు, నదీ జలంబులం దోఁగుచు, తీఁగెయుయ్యాల లూఁగుచుఁ, బల్లంబులం డాఁగుచుఁ, గపుల సంగడిఁదరువు లెక్కుచు, ఫలంబులు మెక్కుచు, రసంబులకుం జొక్కుచు, నింగికి న్నిక్కుచు, నీడలుచూచి నవ్వుచుఁ, గయ్యంబులకుం గాలు ద్రవ్వుచుఁ, జెలంగుచు, మెలంగుచు, ద్రొలుచు, సోలుచు, బహుప్రకారంబుల శరీర వికారంబులు సేయుచు, మఱియును. 453

1. రామకృష్ణులు (తం.వా.); "వినిర్గతోవత్సపురస్సరోహరిః" (12-1) 2. సారసంబులం జొచ్చి యెలుచుచు (హ.)

క. ఒక నొకని చల్దికావడి, నొక డొక డడకించి దాఁచు నొక డొక డది వే
లొక రొకరి మొఱఁగి కొని చన, నొక డొక డది తెచ్చి యిచ్చు నుర్వీనాథా!

క. ఒక్కఁడు ము [1]న్నేమఱిచిన, నొక్కఁడు బలు బొబ్బవెట్టు నులికిపడఁ వే
లొక్కఁడు మీఱి తటాలున, నొక్కని కనుదోయి మూయు నొక్కఁడు నగఁగఁ.

క. [2]తీపిగల కజ్జ మన్యుఁడు, కోపింపఁగ నొడిసి వుచ్చుకొని పో వాఁడుఁ
బై పడి యడుగఁగ నొక్కఁడు, క్రేపులలో నట్లు నిట్లుఁ గికురించె నృపా!456

క. వనజాక్షుఁడు ము న్నరిగిన, మునుపడఁగా నతని మేము ముట్టెద మనుచుఁ
జని మును ముట్టనివానిఁ, మును ముట్టినవాఁడు నవ్వు మొనసి నరేంద్రా! 457

వ. ఇ ట్విధంబున. 458

ఉ. ఎన్నఁడు నైన యోగివిభు లెవ్వని పాదపరాగ మింతయుఁ
గన్నులఁ గాన రట్టిహరిఁ గౌఁగిటఁ జేర్చుచుఁ జెట్టబట్టుచుఁ
దన్నుచు గ్రుద్దుచు న్నగుచుఁ దద్దయుఁ బై పడి కూడి యాడుచుఁ
మన్ననసేయు వల్లవకుమారుల భాగ్యము లింత యొప్పునే. 459

క. విందులకును బ్రహ్మసుఖా, నందం బై భక్తగణమునకు దైవత మై
నందునికి బాలుఁ డగు హరి, పొందు గనిరి గొల్ల లిట్టి పుణ్యులుఁ గలరే. 469

—: అఘాసుర వృత్తాంతము :—

వ. అని పలికి, శుకయోగీంద్రుఁడు మఱియు ని ట్లనియె. 461

క. అమరు లమృతపానంబున, నమరినవా రయ్యె నే నిశాటుని పంచ
త్వమునకు నెదుళ్ళు సూతురు, తము నమ్మక యట్టి యఘుఁడు దరోద్ధతుఁ డై.

క. బకునికిఁ దమ్ముఁడు గావున, బకమరణము తెలిసి కంసుపంపున గోపా
లకబాలులతోఁ గూడఁ, బకవై రినిఁ ద్రుంతు ననుచుఁ బటురోషమునఁ. 463

క. బాలురు ప్రాణంబులు గో, పాలురకు మదగ్రజాతు ప్రాణము మాఱీ
బాలురఁ జంపిన నంతియ, చాలును గోపాలు రెల్ల సమసినవారల్. 464

వ. అని నిశ్చయించి, యోజనంబు నిడుపును, మహాపర్వతంబు పొడవును, గొండ
తుదల మీఱిన కోఱలును, మిన్ను దన్ని పన్నిన నల్ల మొగుళ్ళ పెల్లుగల పెదవు
లును, బిలంబులకు నగ్గలం బైన యిగుళ్ళ సందులును, అంధకారబంధురం బైన
వదనాంతరాళంబును, దావానల జ్వాలాభీలంబై న దృష్టిజాలంబును, వేఁడిమికి

1. ఏమఱి చన (తం.వా.) 2. తీపులగు (హ.)

నివాసంబు లై న యుచ్ఛ్వాస నిశ్వాసంబులును మెఱయ, నేల నాలుకలు పఱుచు
కొని, ఘోరం బగు నజగరాకారంబున. 465

క. [1]జాపిరము లేక యిప్పుడు, [2]గ్రేపుల గోపాలసుతులఁ గృష్ణునితోడం
గీపెట్టఁగ మ్రింగెద ననిి, పాపపురక్కసుఁడు [3]త్రోవఁ బడియుండె నృపా! 466

వ. ఆ సమయంబున. 467

మ. ఒక వన్యాజగరేంద్ర మల్ల దె గిరీంద్రోత్సేధ మై దావపా
వక కీలా పరుష ప్రచండతర నిశ్శ్వాసంబుతో ఘోర వ
హ్నికరాళాతత జిహ్వాతోడ మనలఁ హింసింప నీక్షింపుచుఁ
వికటం బై పడి సాఁగియున్నది పురోవీథిఁ గనుంగొంటిరే. 468

వ. అని యొండొరులకుం జూపుచు. 469

మ. బకునిం జంపిన కృష్ణుఁ డుండ మనకుం బామంచుఁ జింతింప నే
టికి రా పోదము దాఁటి కాక యిది కౌటిల్యంబుతో మ్రింగుడుఁ
బకువెంటం జనుఁ గృష్ణచేత ననుచుఁ బద్మాక్షు నీక్షించి యు
త్సుకు లై చేతులు వ్రేసికొంచు నగుచుఁ దుర్వారు లై పోవఁగఁ. 470

వ. వారలం జూచి, హరి తన మనంబున. 471

ఉ. అర్భకు లెల్లఁ బాము దివిజాంతకుఁ డౌట యెఱుంగ రక్కటా!
నిర్భయు లై యెదుర్కొనిరి నేఁ గల నంచు విమూఢు లంచు నా
విర్భవ దాగ్రహత్వమున వెందగులం దమ లేఁగపిండుతో
దుర్భర ఘోర సర్ప ఘన తుండ బిలాంతముఁ జొచ్చి రందఱుఁ. 472

వ. అ య్యవసరంబున. 473

శా. వేల్పుల్ చూచి భయంబు నొంద గ్రసనావేశంబుతో నుజ్జ్వల
త్కల్పాంతోజ్జ్వలమాన జిహ్వా దహనాకారంబుతో మ్రింగె న
స్వల్పాహీంద్రము మాధవార్పిత మనోవ్యాపార సంచారుల
న్నల్పాకారుల శిక్యభారులఁ గుమారాభీరులఁ ధీరులఁ. 474

వ. ఇట్లు పెనుఁబాముచేత మ్రింగుడుపడు [4]సంగడికాంద్ర గమిఁ జూచి, కృష్ణుండు.

1. జాపెరము (హ.) 2. క్రేపులతో గొల్లసుతుల (హ.) 3. నేలఁబడియుండె (హ.)
4. సంగడికానిగమి (హ.)

చ. ''పడుచులు లేఁగలుం గలసి పైకొని వత్తురు తొల్లి కృష్ణ! మా
కొడుకు లదేల రా'' రనుచు గోపిక లెల్లను బల్క నేక్రియన్
నొడివెద నేఁడు పన్నగమునోరికి వీరికి నొక్కలంకెగా
నొడఁబడ నేల చేసె విధి యోడక నేయుఁ గదయ్య! క్రౌర్యముల్. 476

వ. అని తలపోసి, నిఖిల లోచనుండును, నిజాశ్రిత నిగ్రహ మోచనుండు నైన తమ్మికంటి, మింటి తెరువరులు మొఱలిడ,రక్కసు లుక్కుమిగుల,వెక్కసంబగు నజగరంబు కుత్తుకకుం బొత్తుగాని మొత్తంబు వెంటనంటం జని, తమ్ము నందఱ చిందఱవందఱఁ జేసి క్రమింగ నగ్గలించు నజగరంబు కంఠద్వారంబున సమీరంబు వెడలకుండ తన శరీరంబు పెంచి, గ్రద్దన మిద్దె సఱచి నట్లుండ. 477

క. ఊపిరి వెడలక కడుపున, వా పొదవినఁ బాము ప్రాణవాతంబులు సం
తాపించి శిరము [1]వ్రక్కలు, వాపికొనుచు వెడలి చనియెఁ బటు ఘోషముతోన్.

శా. క్రూరవ్యాళ విశాల కుక్షిగతులన్ గోవత్స సంఘంబుతోఁ
గారుణ్యామృత దృష్టితోడ బ్రతుకంగాఁ జూచి వత్సంబులున్
వారుం దానుఁ దదాస్యవీథి [2]మగుడన్ వచ్చెన్ ఘనోన్ముక్తుఁ డై
తారానీకముతోడ నొప్పెసఁగు నా తారేశు చందంబునన్. 479

ఆ. అమరవరులకొఱకుఁ గమలజాండం బెల్ల
బలిఁ దిరస్కరించి బలియు వడుగు
గోపసుతులకొఱకుఁ బాపపు పెనుఁబాము
గళము దూఁటుగట్ట బలియకున్నె. 480

ఉ. ఆ పెనుఁబాము మేన నొక యద్భుత మైన వెలుంగు దిక్తటో
దీపక మై వడిన్ వెడలి దేవపథంబునఁ దేజరిల్లుచున్
గ్రేపులు బాలురున్ బెదరఁ గృష్ణుని దేహము వచ్చి చొచ్చె నా
పాపఁడు చొచ్చి ప్రాణములఁ [3]బాపిన యంతనె శుద్ధసత్త్వ మై. 481

క. తన రూ పొకమా ఱె నను, మనమున నిడికొనినఁ బాప [4]మంతయుఁ దనలోఁ
గొని చను హరి తను క్రమింగిన, దనుజునిఁ గొనిపోవ కున్నె తన లోపలికిన్.

వ. తదవసరంబున, సురలు కుసుమవర్షంబులు గురియించిరి. రంభాదు లాడిరి. మేఘుంబులు మృదంగంబులభంగి ఘోషించె. సిద్ధ గంధర్వులు ''జయ,జయ'' భాషణంబుల భాషించిరి. అంత, 483

1. వ్రక్కలు బాపికొనుచు (హ.); వ్రక్కలు వాపికొనుచు (వా.) 2. దిరుగన్ (హ.) 3. బాసిన (తం.) 4. మయుఁ దనగతికిన్ (తం.) మయునై ననులో (వా.)

శా. ఆ వాద్యంబులు నా మహా జయరవం బా పాట లా యాటలుఁ
దేవజ్యేష్ఠుఁడు పద్మజుండు విని ప్రీతిం భూమి కేతెంచి నే
డీ వత్సార్భకులఁ భుజంగపతి హింసింపంగ నీ బాలకుం
డే వెంటఁ బ్రతికించె మే లనుచు నూహించెఁ గడుఁ నివ్వెఱఁ. 484

వ. అంత నయ్యజగరచర్మంబు కొన్నిదివసంబుల కెండి, పెద్దగాలంబు గోపాలురకుం గేళిబిలం బై యుండె. ఇట్లు కౌమారవిహారంబున నై దవయేఁట గృష్ణుం డఘా సురునిం దెగఁజూచుటయుఁ, దమ్ముం గాచుటయు, నాఅవయేఁటిదై న పౌగండ వృత్తాంతం బని చిత్తంబులం గోపకుమారులు దలంపుచుందురు. అని చెప్పిన, నప్పుడమిఱేఁడ ప్పరమయోగీంద్రున కిట్లనియె. 485

సీ. ఐదేండ్లు కౌమార మటమీఁద నై దేండ్లు పౌగండ మనియెడు ప్రాయ మందు
నై దేండ్లవాఁ డైన యబ్జాక్షుచరితంబు ''పౌగండ మని'' గోపబాలు రెల్ల
దలఁతు రంటివి యెట్లు తలఁతురు వారలు నిరుడు చేసిన పని నేఁటి దనఁగ
వచ్చునే యిది నాకు వరుసతో నెఱిఁగింపు మనవుడు యతిచంద్రుఁ డైన శుకుఁడు

ఆ. యోగదృష్టిఁ జూచి యొక్కింత భావించి
వినుము రాజవర్య! వినయధుర్య!
పరమగుహ్య మనుచుఁ బల్కుదు రార్యులు
శిష్యజనుల కీవు నేయు తలఁపు. 486

అధ్యాయము - ౧౭

క. *ప్రియురాలివలని వార్తలు, ప్రియజనులకు నెల్లప్రొద్దుఁ బ్రియ మగు భంగిఁ
బ్రియుఁడగు హరిచరితంబులు, ప్రియభక్తుల కెల్ల యెడలఁ బ్రియములు గావే.

వ. అని పలికి, య య్యోగీంద్రుఁడు రాజేంద్రున కిట్లనియె. అ ట్లఘాసురు మొగంబు వలనంగడచి, [1]లేఁగలఁ గోపకుమారులం బ్రతికించి, వారునుం దానునుం జనిచని.

మ. కనియెం గృష్ణుఁడు సాధునీరము మహాగంభీరముం బద్మ కో
కనద స్వాదు వినోద మోద మద భృంగ ద్వంద్వ ఝుంకారమున్
ఘన కల్లోల లతావితాన విహర త్కాదంబ కోలాహల
స్వన విస్ఫారము మందవాయుజ కణాసారంబుఁ గాసారమున్. 489

* ''స్త్రియావిటానామివ సాధువార్తా''(మూ.) 1. లేఁగల గోపవరులం(హ.) లేఁగకాపరులం (తం.)

—: గోపాలబాలురు కృష్ణునితోఁ గూడి చల్దు లారగించుట :—

వ. కని తమ్మికంటి తమ్ములయింటి సొబగునకు నిచ్చ మెచ్చుచుఁ, జెచ్చెర గాలిం గదలెడు కరళ్ళతుంపురుల జల్లుపెల్లున నొడళ్లు గగురుపొడువఁ, గొలంకు కెలం కుల గాయ పండుల గొలలవ్రేఁగున వీఁగి, పట్టుగల చెట్టుతుటుము నీడల నొప్పు చున్న యిసుకతిప్పల విప్పు చూచి, వేడుక పిచ్చలింప, నెచ్చెలుల కిట్లనియె. 490

శా. ఎండఁ బ్రొగ్గితి రాఁకటం బడితి రిం కేలా విలంబింపఁగా
రండో బాలకులార! చల్దిగుడువఁ రమ్యస్థలం బిక్కఁ డీ
దండఁ లేఁగలు నీరుద్రావి యిరవందం బచ్చికల్ మేయుచుం
దండం బై విహరించుచుండఁగ నమందప్రీతి [1]భక్షింతమే. 491

వ. అనిన నగుఁగాక యని, వత్సంబుల నుత్సాహంబుల నిర్మలంబు లగు జలంబులు ద్రావించి, పచ్చికల మొల్లంబులు గల పల్లంబుల నిలిపి, సొక్కంబు లగు చల్దుల చిక్కంబులు సక్కఁ డించి,

మ. జలజాంతస్థిత కర్ణికం దిరిగిరా సంఘంబు లై యున్న రే
కులచందంబునఁ గృష్ణునిం దిరిగిరాఁ గూర్చుండి వీక్షింపుచుఁ
శిలలుం బల్లవముల్ దృణంబులు లతల్ చిక్కంబులుఁ బువ్వు లా
కులు కంచంబులుగా భుజించి రచటఁ గోపార్భకుల్ భూవరా! 493

సీ. మాటిమాటికి వ్రేలు మడిచి యూరించుచు నూరుఁగాయలు దినుచుండు నొక్కఁ
డొకని కంచములోని దొడిసి చయ్యన ద్రుంగి చూడు లేదని నోరు సూపు నొక్కఁ
డేగు రార్గుర చల్దు లెలమిఁ బన్నిదమాడి కూర్కొని కూర్కొని కుడుచు నొక్కఁ
డిన్నియుఁ [2]దగఁ బంచి యిడుట నెచ్చెలితన మనుచు బంతెనగుండు లాడు నొకడు

ఆ. కృష్ణుఁ జూడు మనుచుఁ గికురించి [3]పరు వ్రేలి
మేలి భక్ష్యరాశి మెసఁగు నొకఁడు
నవ్వు నొకఁడు సఖుల నవ్వించు నొక్కఁడు
ముచ్చటాడు నొకఁడు మురియు నొకఁడు. 494

వ. అ య్యవసరంబున. 495

1. భుజింతమే (వ్రా. ప్ర. అన్నిట.) 2. ఁబోరుచు లిడుచు నెచ్చెలితనమనుచు బంతిన గుండ్లనాఁడు నొకఁడు (హ.); డిన్నియుండఁగఁ బంచియిడుట (వా.) 3. వడి (హ.)

సీ. కడుపున దిండుగాఁ గట్టిన వలువలో లాలిత వంశనాళంబుఁ జొనిపి
విమల శృంగంబును వేత్రదండంబును జాటి రానీక డాచంక నిటికి
మీఁగడపెరుఁగుతో మేళవించిన చల్దిముద్ద డాపలిచేత మొనయ నునిచి
చెలరేఁగి కొసరి తెచ్చిన యూరుఁగాయలు వ్రేళ్ళసందులను దా వెలయ నిటికి

ఆ. సంగడీల నడుమఁ జక్కనఁ గూర్చుండి
నర్మభాషణముల నగవు నెఱపి
యాగభోక్త కృష్ణుఁ డమరులు వెఱఁగంద
శైశవంబు మెఱసి చల్ది గుడిచె. 496

వ. ఇట్లు కృష్ణసహితు లైన గోపకుమారులు చల్దులు గుడుచునెడఁ, గ్రేపులు మేపులకుం జొచ్చి, పచ్చని గటికిజొంపంబుల గుంపుల కుటికి, లంపులు మేయుచు, ఘోరం బగు వనంబునడుమఁ దోరం బగు దూరంబు సనిన, వానిం గానక, వెఱచుచున్న గోపడింభకులకు నంభోజనయనుం డి ట్లనియె. 497

—: బ్రహ్మ గోవత్సములను గోపాలకులతోఁగూడ నంతర్ధానము చేయుట :—

మ. వినుఁడో బాలకులార! క్రేపు లటవీవీథిఁ మహాదూరముం
జనియెం గోమల ఘాసఖాదన రతోత్సాహంబుతో నెందుఁ బో
యెనొ యే మయ్యెనొ క్రూరజంతువులచే నే యాపదం బొందెనో
కని తెత్తుం గుడువుండు చల్ది గొఱఁతల్ గాకుండ మీ రందఱిఁ. 498

వ. అని చెప్పి, 499

శా. కర్ణాలంబిత కాకపక్షములతో నైర్ఋవేయ హారాళితో
[1]స్వర్ణ భ్రాజిత వేత్ర[2]దండకముతో సత్పించ దామంబుతోఁ
బూర్ణోత్సాహముతో ధృతాన్న కబళోత్ఫుల్లాబ్జి హస్తంబుతోఁ
దూర్ణత్వంబున నేగె లేఁగలకు నై దూరాటవీవీథికిఁ. 500

వ. ఇట్లేగుచు. 501

క. ఇచ్చోఁ బచ్చిక మేసిన, విచ్చోఁ ద్రావినవి తోయ మేగిన విచ్చో
నిచ్చోట మందగొన్నవి, యిచ్చోఁ బాసినవి జాడ యిదె యిదె యనుచుఁ. 502

క. కంజదళాక్షుఁడు వెదకెను, గొంజక లేఁగల నపార గురు తృణవనికా
పుంజంబుల భీకర మృగ, కుంజంబులఁ దరుల గిరులఁ గొలఁకుల నదులఁ. 503

వ. అంత. 504

1. స్వర్ణాభాసిత (హ.తం.వా.) 2. దండములతో (హ.)

శా. బాలుం [1]డయ్యు బకాసురానుజుఁడు ద్రుంపఁ బాలురఁ గ్రేపుల
న్నేలీలఁ బ్రతికించెనొక్కొ భువి నూహింపం గడుఁ జోద్య మం
చాలో నంబుజసంభవుండు చని మాయాబాలు శుంభద్బలం
బాలోకింపఁ దలంచి డాఁచె నొకచో నా లేఁగలఁ బాలురఁ. 505

వ. ఆ సమయంబున, దూడలు పోయిన జాడ లెఱుంగక తప్పి, య ప్పద్మలోచనుం
డెప్పటి కొలంకు కడకు వచ్చి, య చ్చోట నెచ్చెలులం గానక, వారిం జీరి,
లేకుండుట నిశ్చయించి, గోవిందుండు విశ్వవిదుండు గావున, నిది విరించి
మొఱుం గని యెఱింగి, తిరిగి పోవుచు, 506

శా. వంచింపం బనిలేదు బ్రహ్మ కిచటఁ వత్సంబులఁ బాలురఁ
వంచించెఁ గనుఁబ్రామి తన్ను మరలఁ వంచించు టాశ్చర్యమే
వంచింపఁ దన కేల [2]తెచ్చుటకు నై వల్దంచు బ్రహ్మాండముల్
వంచింపఁ మరలింప నేర్చు హరి లీలఁ మందహాసాస్యుఁ డై. 507

క. గోపాలసుతులు లేరని, గోపికలకుఁ జెప్పనేల గోపాలకులుఁ
గోపికలు నలర బాలుర, క్రేపుల రూపముల నేఁ జరించెద ననుచుఁ. 508

మ. కరముల్ పాదములుఁ శిరంబు లవలగ్నంబుల్ ముఖంబుల్ భుజాం
తరముల్ ముక్కులుఁ గన్నులుఁ శ్రవణముల్ దంతాదులుఁ దండకాం
బర ప్రగ్వేణు విషాణ భూషణ వయో భాషా గుణాఖ్యాన త
త్పరతల్ వీడ్వడకుండఁ దాల్చె విభుఁ డా వత్సార్భకాకారముల్. 509

క. రూపంబు లెల్ల నగు బహు రూపకుఁ డిట బాల వత్స రూపంబులతో
నేపారు టేమి చోద్యము, రూపింపఁగ నతని కితర రూపము గలదే. 510

క. మరలుపు మనియెడు కర్తయు, మరలించు కుమారకులును మరలెడి క్రేపుల్
పరికింపఁ దాన యై హరి, మరలం జనె లీలతోడ మందకు నధిపా! 511

వ. ఇట్లు బాల వత్స రూపంబులతో విహరించుచు, మందకు వచ్చి, వారి వారి దొడ్డ
న య్యై వత్సంబుల ముందటి కందువల నిలిపి, తత్త ద్బాలరూపంబుల నందఱి
గృహంబులఁ బ్రవేశించి, వేణునాదంబులు చేసిన. 512

చ. కొడుకుల వేణునాదములు గొబ్బున వీనులకుం బ్రియంబు లై
ముడివడ లేచి యెత్తుకొని మూర్కొని తల్లులు గౌఁగిలించుచుం
జడిఁగొనఁ జేఁపు వచ్చి తమ చన్నులయందు సుధాసమంబు లై
వెడలెడు పాలు నిండుకొను వేడుక నిచ్చిరి తత్సుతాళికిఁ. 513

1. బాలుండై యితఁడా యఘాసురుని ద్రుంపఁ (తం.); బాలుండయ్యునీతండఘా...(వా.)
2. తెచ్చుట యగుఁ (హ.)

వ. మఱియుఁ దల్లు లుల్లంబులఁ బెల్లుగ వెల్లిగొను వేడుకలం దమ నందనులకు నలుంగు లిడి, మజ్జనంబులు గావించి, గంధంబు లలంది, తొడవులు దొడిగి, నిటలతటంబుల రక్షా తిలకంబులు వెట్టి, సకల పదార్థ సంపన్నంబు లైన యన్నంబు లొసంగి, సన్నములు గాని మన్ననలు నేసిరి. 514

క. ఏ తల్లుల కే బాలకు, లే తెఱఁగునఁ దిరిగి ప్రీతి యెసఁగింతురు ము
న్నా తల్లుల కా బాలకు, లా తెఱఁగునఁ బ్రీతి నేసి రవనీనాథా! 515

వ. ఆ సమయంబున. 516

ఉ. పాయని వేడ్క-తో నునికి పట్టులకుం జని గోవు లెల్ల [1]నం
భా యని చీరి హుమ్మనుచుఁ బైపడి మూర్కొ-ని[2]బంచితిల్లి పె
ల్లై యతిరేక మై పొదువులం దెడలేక స్రవించుచున్న పా
లా యెడ నాకుచు-ఁ సుముఖ లై యొసఁగెఁ-ఁ నిజ వత్సకోటికిఁ-. 517

క. వ్రేతలకును గోవులకును, మాతృత్వము చాలఁ గలిగె మఱి మాధవు పై
మాత లని హరియు నిర్మల, కౌతూహల మొప్పఁ దిరిగెఁ గడు బాల్యమునఁ-.

ఆ. ఘోషజనుల కెల్లఁ గుట్టలపై వేడ్క-
పూఁట పూఁట కెలమిఁ బొటమరించె
నిచ్చ క్రొత్తలగుచు నీరజాక్షుని మీఁద
వేడ్క-ఁ దమకుఁ దొల్లి వెలసినట్లు. 519

వ. ఇట్లు కృష్ణుండు బాలవత్సరూపంబులు దాల్చి తన్నుఁ దాన రక్షించుకొనుచు [3]నుండి మందను వనంబుల నమంద మహిమంబున నొక్క-యేఁడు క్రీడించె. ఆ యేఁటికి నయిదాఱు దినంబులు కడమ వడియుండ, నం దొక్క-నాఁడు బలభద్రుం డునుం దానును వనంబునకుం జని, మందచేరువ లేఁగల మేప, నతిదూరంబునం గోవర్ధన శైల శిఖరంబున ఘాసంబులు గ్రాసంబును గొనుచున్న గోవు లా లేఁగలం గని. 520

చ. ముదమున హుంకరింపుచును మూఁపులపై మెడలెత్తి చాఁపుచుఁ-
బదములు నాల్గు రెం డయిన బాగునఁ గూడఁగఁ బెట్టి దాఁటుచుఁ-
వదనములఁ-ఁ విశాలతర వాలములఁ-ఁ వడి నెత్తి పాటి యా
మొదవులు చన్నులం గుడిపె మూతుల మ్రింగెడిభంగి నాకుచుఁ-. 521

వ. అంత గోపకులు గోవుల నివారింప నలవిగాక, దిగ్గన నలుకతోడి సిగ్గులగ్గలంబుగ దుర్గమమార్గంబున వాని వెంటనంటి వచ్చి, లేఁగల మేపుచున్న కొడుకులం గని

1. అంబేయని...బేరిచి (వా.) 2. పంచటిల్లె (హ.) 3. నుండెను వనంబుల (హ.)

ఉ. అయ్యలఁ గంటి మంచుఁ బులకాంకురముల్ వెలయంగ గుట్టులఁ
జయ్యన డాసి యెత్తుకొని సంతసమందుచుఁ గౌఁగిలించి తా
ర య్యెడ నౌదలల్ మసములారఁగ మూర్కొని ముద్దు నేయుచుఁ
దయ్య మెఱుంగు గోపకులు తద్దయు నుబ్బరి నిబ్బరంబుగఁ. 523

వ. ఇట్లు బాలకాలింగనంబుల నానందబాష్ప పూరితనయను లై, గోపకులు గోవులు మరలించుకొని, తలఁగి చన, వారలం జూచి, బలభద్రుం డిట్లని, తనలోఁ దలంచె. 524

సీ, చన్ను మానిన యట్టి శాబక శ్రేణిపై గోగణంబులకును గోపకులకు
ని బ్భంగి వాత్సల్య మెటువలె నుదయించె హరిఁ దొల్లి మన్నించునట్లు వీరు
మన్నించుచున్నారు మమతనేయుచుఁ బ్రీతి నంబుజాక్షునిఁ గన్న యట్ల నాకుఁ
బ్రేమమయ్యెడి డింభబృందంబుఁగనుఁకొన్న నిది మహాద్భుత మెందునెఱుఁగరాదు

తే. మనుజ దైవత దానవ మాయయొక్కొ
కాక నా భర్త యగుచున్న కమలనయను
మాయయో గాక యితరుల మాయ నన్నుఁ
గలఁపనోపదు విభుమాయ గాఁగ నోపు. 525

క. అని మున్ను ముగ్ధుఁ డయ్యును, దనయందుల దివ్యదృష్టిఁ దప్పక బుద్ధిఁ
దన చెలికాండ్రను గ్రేపుల, వనజాక్షుం డనుచుఁ జూచె వసుధాధీశా! 526

వ. ఇట్లు విజ్ఞానదృష్టిఁ జూచి, యెఱింగియు నమ్మక కృష్ణుం జూచి మహాత్మా! తొల్లి యెల్ల గ్రేపులును ఋషుల యంశం బనియును, గోపాలకులు వేల్పుల యంశం బనియును దోఁచుచుండు. ఇప్పుడు వత్స బాలక సందోహంబు సందేహంబు లేక నీవే యని తోఁచుచున్నది. ఇది యేమి యని యడిగిన, నన్నకు నున్నరూపంబు వెన్నుండు మన్నన నేసి, క్రన్నన యెఱింగించె. ఆతండును నెఱింగె. ఇ ట్విధంబున హరి బాలవత్సంబులు దాన యై సంచరించిన యేఁడు విరించికి తనమానంబున నొక్క త్రుటిమాత్రం బైన, విరించి చనుదెంచి, వత్స బాలకుం డైన కృష్ణ బాలకుం జూచి, వెఱంగుపడి, యి ట్లని వితర్కించె. 527

శా. మందం గల్గిన వత్స బాలకులు నా మాయా గుహా సుప్తు లై
యెందుం బోవరు లేవ రిప్పుడును [1]లేరే చేయ నా కన్యు లొం
డెందుఁ లేరు [2]విధాతలుం బరులు వీ రెవ్వార లెట్టైరొకో
యెం దేతెంచిరొ కృష్ణుతో మెలఁగు [3]వా రే డయ్యెడిఁ నేఁటికిఁ. 528

1. వేఱేచేయ (కం.వా.) 2. విధాతనేఁబరులు (తం.) 3. వారెందయ్యెడిన్నేటికిఁ (హ.)

మత్తకోకిల. బ్రహ్మపంపునఁ గాని పుట్టదు ప్రాణిసంతతి యెప్పుడుఁ
బ్రహ్మ నొక్కఁడఁ గాని వేఱొక బ్రహ్మ లేఁడు సృజింపఁగా
బ్రహ్మ నేను సృజింప [1]నొండొక బాల వత్స కదంబ మే
బ్రహ్మమందు జనించె [2]నొక్కట బ్రహ్మ మైనది చూడఁగఁ. 529

వ. అని యిట్లు సకలంబును సుకరంబుగ వెఱ వెఱిఁగెడి నెఱవాది ముదుక యెఱుక గల [3]ప్రోడ వెఱఁగుపడి, గ్రద్దన పెద్దప్రొద్దు తద్దయుం దలపోసి, కర్జంబు మందల యెఱుంగక, కొందలపడుచు నాందోళనంబున. 530

క. మోహము లేక జగంబుల, మోహింపఁగ జేయ నేర్పు మొనసిన విష్ణుఁ
మోహింపించెద ననియెడి, మోహమున విధాత తానె మోహితుఁ డయ్యెఁ!

తే. పగలు ఖద్యోతరుచి చెడుపగిది రాత్రి
మంచు చీఁకటి లీన మై మాయుమాడ్కి
విష్ణుపై నన్యమాయలు విశద మగునె
చెడి నిజేశుల గరిమంబుఁ జెఱుచుఁ గాక. 532

వ. మఱియును. 533

క. పుట్టితి బుద్ధి యెఱింగితిఁ, బుట్టించితి జగము సగము పోయెను ప్రాయం
[5]బిట్టివి నూతన సృష్టులు, పుట్టుటలే దొర యిట్టి బూమెలు భూమిఁ. 534

వ. అని యిట్లు తలవాకిట వాఁడిమిగల వాణి పోఁడిమిచే వాఁడికెక్కిన నలు మొగం బుల తక్కరిగొంటు పెనుదంట పలువెంటలఁ దనమనంబున వితర్కించి, విచారించు నెడ, నతండు గనుఁగొనుచుండ, నబ్జాలకులు మేఘశ్యాములును, హార కుండల కిరీట వనమాలికాభిరాములును, శ్రీవత్స మంగళాంగద నూపుర కనక కటక కంకణ కటిఘటిత కాంచీగుణోద్దాములును, నాపాదమస్తక తులసీ నవదాము లును, విలస దంగుళీయక స్తోములును, శంఖ చక్ర గదా కమల హస్తులును, జతుర్భుజ ప్రశస్తులును, పీత కౌశేయవాసులును, జంద్రికా ధవళ హాసులును, నరుణకరుణా కటాక్షవీక్షణ విలాసులును, ననంత సచ్చిదానందరూప మహితులును, విజాతీయ భేదరహితులు నయి తమకుఁ బరతంత్రంబు లగుచు నృత్తగీతాది సేవా విశేషంబులకుఁ జొచ్చి మెలంగు(చు) మూర్తిమంతంబు లైన బ్రహ్మాది చరా చరంబులును, నణిమా మహిమాది సిద్ధులును, మాయాప్రముఖంబు లైన శక్తు

1. నుండక (హ.) 2. నొక్కఁడ (హ.) 3. ప్రోగు (హ.) 4. మోహించెద నేననియెడు (హ.)
5. ఇట్టివి తన సృష్టులలో (ట.) 6. తలవాకిట వాణిగల పోఁడిమి వాఁడిమి కెక్కిన (తం.వా.)

లును, మహదాది చతుర్వింశతి తత్త్వంబులును, గుణక్షోభ కాలపరిమాణ హేతు సంస్కార కామ కర్మ గుణంబులును నేవింప, వేదాంతవిదుల కైన నెఱుంగ రాని తెఱంగున మెఱయుచుఁ, గానంబడిన వారలం గనుంగొని. 535

ఉ. బాలురఁ గంటి నా [1]మదికిఁ బాసిన వారిని మున్ను వారి నేఁ
బోలఁగఁ జూచునంతటన భూరి నిరర్గళ దుర్గమ ప్రభా
జాలముతోడఁ జూపులకుఁ జాలమిఁ దెచ్చుచు నున్నవార లే
మూలమొ మార్గ మెయ్యదియొ మోసము వచ్చెఁ గదే విధాతకున్. 536

వ. అని సకలేంద్రియంబులకు వెక్కసంబు లైన స్రుక్కి. 537

ఉ. ఏ పరమేశ తేజమున నీ సచరాచర మైన లోక ము
ద్దీపిత మయ్యె నట్టి విభు తేజముఁ గన్నులఁ జక్కఁ జూడఁగా
నోపక పారవశ్యమును నొందుచు సం స్తిమితాఖిలేంద్రియుం
డై పరమేష్ఠి మైమఱచె నప్పుడు చిత్రపు రూపు కైవడిన్. 538

వ. ఇట్లు మాయాతీతుండును, వేదాంత విజ్ఞాన దుర్లభుండును, స్వప్రకాశానందుం డును నైన తన బాహుళ్యంబుఁ జూచి, నివ్వెఱపడిన బ్రహ్మం గని, యీశ్వరుండు.

శా. బాలుం డై చతురాననుండు [2]తన యా బ్రహ్మాభిమానంబునన్
లోలుం డై మతిఁ దప్పి నా మహిమ [3]మాలోకింప నేతెంచెఁ దా
నాలోకింపఁగ నెంతవాఁ డనుచు మాయాజాలమున్ విప్పి త
ల్లీలారూపము లెల్ల దాఁచె నటఁ గేళీచాతురీ ధుర్యుఁ డై. 540

వ. అంతలోన నిర్జీవుండు సజీవుం డయిన తెఱంగున, నెనిమిది కన్నులుగల వేల్పు గమికాఁడు, తేఱి, తెప్పిఱిలి, కాలుఁ గేలుఁ గదలించి, చెచ్చెరం గన్నుఁ దెఱచి చూడ సమర్థుం డై, ముందఱఁ గని, వెనుకఁ జూచి, దివి విలోకించి, దిక్కులు వీక్షించి, యెల్ల యెడలన్ గలయ దర్శించి, తన పురోభాగంబున హరి సంచరించుటం జేసి జాతివైరంబు లేని నర పక్షి మృగాదులకు నాటపట్టయి, సిరిగలిగి, కామ క్రోధాది రహితులకు జీవనం బైన బృందావనంబు పొడగాంచి యందు. 541

సీ. తన కన్యములు లేక తనరారి ముమ్మూల విభుఁ డయ్యుఁ గ్రేపుల వెదకు వాని
నఖిలజ్ఞుఁ డై యొక్కఁ డయ్య నజ్ఞాకృతిఁ జెలికాండ్రఁ బెక్కండ్రఁ జీరువాని
బహి రంత రాద్యంత భావశూన్యుం డయ్య నంతంత నడుగుచొ ప్పరయువాని
గురు గభీరుం డయ్య [4]గురువులు వాఱుచు [5]నట్టట్టు పాతర లాడువాని

1. చెయిదిఁ (వా.) 2. తనయా (తం.వా.) 3. యాలోకింప (తం.వా.) 4. ఁబరువులు వారుచు (హ.) 5. నట్టిట్టుఁబాతర (తం.వా.)

ఆ. జాతిరహితుఁ డయ్యుఁ జతుర గోపార్భక
భావ మెల్ల నచ్చు పడిన [1]మేని
చెలువువాని హ స్త శీతాన్న కబళంబు
వానిఁ గాంచె నపుడు వాణిమగఁడు. 542

వ. కని, సంభ్రమించి, విరించి రాయంచ డిగ్గనుఱికి, కనకదండ సుకుమారం బయిన శరీరంబుతోడ నేలం జాగిలంబడి, మణిగణ సుప్రకాశంబు లయిన తన కిరీట శిఖరప్రదేశంబు లా కుమారుని పాదంబులు మోప మ్రొక్కి, తోరంబు లగు నానందబాష) జలపూరంబుల నడుగులు గడిగి, మఱియును. 543

క. అడుగులపైఁ బడు లేచుఁ, బడుఁ గ్రమ్మఱ లేచు నిట్లు భక్తిఁ మును దాఁ
బొడగనిన పెంపుఁ దలఁపుచు, దుడుకని మహిమాబ్ధి నజుఁడు దుడుకడిచె నృపా! 544

వ. అంత నల్లనల్లన లేచి, నిలుచుండి, నయనారవిందంబులు దెఱచి, గోవిందుని సందర్శించి, చతుర్ముఖుండు ముఖంబు వంచి, కృతాంజలి యై, దిగ్గన డగ్గుత్తిక యిడుకొనుచు, నేకచిత్తంబునఁ జతుర్ముఖంబుల నిట్లని స్తుతియించె. 545

అధ్యాయము — ౧౪

సీ. శంపాలతికతోడి జలదంబు కైవడి మెఱుఁగు టొల్లియతోడి మేనివానిఁ
గమనీయ మృదులాన్నకబళ వేత్ర విషాణ వేణుచిహ్నాంబుల వెలయువానిఁ
గుంజావినిర్మిత కుండలంబులవాని శిఖిపించ వేష్టిత శిరమువాని
వనపుష్ప మాలికావ్రాత కంఠమువాని నళినకోమల చరణములవానిఁ

ఆ. గరుణ గడలుకొనిన కడకంటివాని గో
పాలబాలు భంగిఁ బరఁగువాని
నగుమొగంబువాని ననుఁ గన్నతండ్రిని
నిను భజింతు మ్రొక్కి నీరజాక్ష! 546

మ. నను మన్నించి భవజ్జనంబులకు నానందంబు నిండించు నీ
తను రూపం బిదె నా మనంబున కచింత్యం బయ్యె నీ యుల్లస
ద్ఘన విశ్వాకృతి నెవ్వఁ డోపు నెఱుఁగఁ గైవల్య మై యొప్పు నా
త్మ నివేద్యం బగు నీదు వైభవము చందం బెట్టిదో యీశ్వరా! 547

క. విజ్ఞాన విధము లెఱుఁగక, [3]తజ్ఞులు నీ వార్తఁ జెప్పఁ దను వాఙ్మనముల్
యజ్ఞేశ! నీకు నిచ్చిన, యజ్ఞులు నినుఁ బట్టి [4]గెలుతు రజితుఁడ వైనఁ. 548

1. మేటి (క.ట.తం.) 2. నుడుగని...దుడుకడఁచె (హ.) 3. తజ్ఞులు (హ.) 4. కొలుతు (హ.)

క. శ్రేయములు గురియు భక్తిని, జేయక కేవలయు బోధసిద్ధికిఁ దపముం
జేయుట విఫలము పొల్లం, దాయము చేకుఱునె తలఁప నధికం బైనఁ. 449

క. నిజముగ [1]నిన్నెఱుఁగరు మును, నిజవాంఛలు నిన్నుఁజేర్చి నీ కథ వినుచుఁ
నిజకర్మ లబ్ధ భక్తిఁ, సుజనులు నీ మొదలిపొంకిఁ జొచ్చిరధీశా! 550

సీ. విక్రియా శూన్యమై విషయత్వమును లేని దగుచు నాత్మాకార మై తనర్చు
నంతఃకరణ మొక్క యధికసాక్షాత్కార విజ్ఞానమునఁ బట్టి వే ఱొరులకు
నెఱుఁగంగ రాని దై యేపారి యుండుటఁ జేసి నీ నిర్గుణ [2]శ్రీ విభూతి
బహిరంగ వీథులఁ బాఱక తిరము లై యమలంబు లగు నింద్రియములచేత

ఆ. నెట్టకేల కైన నెఱుఁగంగ నగుఁ గాని
గుణవిలాసి వగుచుఁ గొమరుమిగులు
నీగుణ వ్రజంబు నేరరా దెఱుఁగంగ
నొక్క మితము లేక యుంట నీశ! 551

క. తారాతుషార శీకర, భూరజముల కైన లెక్క బుధు లిడుదురు భూ
భారావతీర్ణ! వాయను, నీ రమ్య గుణంబు లెన్న నేర రగణ్యా! 552

శా. ఏవేళం గృపఁ జూచు నెన్నఁడు హరిఁ వీక్షింతు నంచాఢ్యుఁ డై
నీ వెంటం బడి తొంటి కర్మచయముఁ నిర్మూలముఁ జేయుచుఁ
నీవాఁ డై తను వా జ్మనోగతుల నిఁ సేవించు విన్నాణి యో
కైవల్యాధిప లక్ష్మి నుద్దవడిఁ దాఁ గైకొన్న వాఁడీశ్వరా! 553

ఉ. మాయలు గల్గువారలను మాయలఁ బెట్టెడి ప్రౌఢ! నిన్ను నా
మాయఁ గలంచి నీ మహిమమానముఁ జూచెద నంచు నేరమిఁ
జేయఁగ బూనితిఁ గరుణ నేయుము కావుము యోగిరాజ వా
ద్ధేయ! దవాగ్నిఁ దజ్జనితకీలము గెల్చి వెలుంగ నేర్చునే. 554

సీ. సర్వేశ! నే రజోజనితుండ మూఢుండ ప్రభుఁడ [3]నేనని వెఱ్ఱిప్రల్లదమున
గర్వించినాఁడను గర్వాంధకారాంధ నయనుండఁ గృపఁ జూడు ననుఁ బ్రధాన
మహదహంకృతి నభో మరు దగ్ని జల భూమి పరివేష్టి తాండ కుంభంబులోన
నేడు [4]జేనల మేన [5]నెనయ నే నెక్కుడ నీ దృగ్వి ధాండంబు [6]లేరి కైన

1. నిన్నెఱుఁగఁగ (తం.వా.) 2. శ్రీవిభాతి (హ.) 3. నోయని (హ.) 4. జానల (హ.)
5. నెనయు నొక్కుండనే (హ.) 6. నేరికైన (హ.)

తే. సంఖ్య నేయంగరానివి సంతతంబు
నోలిఁ బరమాణువులభంగి నొడలి రోమ
వివరములయందు వర్తించు విపులభాతి
నెనయుచున్న నీవెక్కడ నెంత కెంత. 555

తరల. కడుపులోపల నున్న పాపఁడు కాలఁ దన్నినఁ గిన్కతో
నడువఁ బోలునె కాఁగి తల్లికి [1]నాథ! సన్నము దొడ్డు నై
యడఁగి కారణకార్య రూపము నైన యీ సకలంబు నీ
కడుపులోనిది గాదె పాపఁడఁ గాక నే మఱి యెవ్వఁడఁ. 556

క. భూరి లయజలధి నిద్రిత, నారాయణ నాభికమల నాళమున నజుం
డారయఁ బుట్టె ననుట నిజ, మో [2]రాజీవాక్ష! పుట్ట నోటు తలంపఁ. 557

సీ. నళినాక్ష! నీ వాదినారాయణుండవు జలము నారము జీవచయము నార
మందు నీ వుంట నీయం దది యుంటను నారాయణుం డను నామ మయ్యె
సకలభూతములకు సాక్షి వధీశుండ వబ్ధి నిద్రించు నారాయణుఁడవు
నీమూర్తి యిది నీకు నిజమూర్తి యనరాదు నళిననాళముత్రోవ నడచి మున్ను
తే. కడఁగి నూఱేండ్లు వెదకి నేఁ గానలేతి
నేకదేశస్థుఁడవు గా వనేకరుచివి
జగములో నుందు నీలోన జగము లుండు
నరుఁడు నీమాయ నెఱిఁగిన నగుచు నుండు. 558

మ. వినుమా యీశ్వర! వెల్పల న్వెలుఁగు నీ విశ్వంబు నీ మాయ గా
క నిజం బైన యశోద యెట్లు కనియెఁ గన్నార నీ కుక్షిలోఁ
గనెఁ బో క్రమ్మఱఁ గాంచెనే భవదపాంగ శ్రీఁ బ్రపంచంబు [3]చ
క్కన లో నౌ వెలి యౌను లోను వెలియుం గాదేఁ దదన్యం బగుఁ. 559

మ. ఒకఁ డై యుంటివి బాలవత్సములతో నొప్పారి నీ వంతటఁ
సకలోపాసితులౌ చతుర్భుజులు నై సంప్రీతి నేఁ గొల్వఁగాఁ
బ్రకట శ్రీ గలవాఁడ వైతి విపుడుఁ బ్రహ్మాండముల్ సూపి యొ
ల్లక యి ట్లొక్కఁడ వైతి నీ వివిధలీలత్వంబు గంటిం గదే. 560

క. [4]ఎఱుఁగనివారికిఁ దోఁతువు, నెఱిఁ బ్రకృతిఁ జేరి జగము నిర్మింపఁగ నా
తెఱఁగున రక్షింపఁగ నీ, తెఱఁగునఁ బ్రహరింప రుద్రు తెఱఁగున నీశా! 561

1. నాది సన్నము (తం.) 2. రాజీవదళాక్ష (హ.) 3. చక్కనలోనౌ వెలినుండు లోను వెలియౌ వీక్షింప ధన్యంబగుఁ (హ.) 4. ఎఱుఁగని వారికిఁ దోఁపవు (హ.); ఎఱిగిన వారికిఁ దోఁతువు (తం·వా.)

క. జలచర మృగ [1]సుర మునివర, కులముల జన్మించి తీవు కుజనులఁ జెఱుపఁ
జెలిమిని సుజనుల మనుపను, దలపోయఁగ [2]రాదు నీ విధంబు లనంతా! 562

ఆ. [3]మంపు గొలిపి యోగమాయ నిద్రించిన
యో పరాత్మ భూమ! యోగిరాజ!
యే తెఱంగు లెన్ని [4]యెప్పు డెచోటి నీ
హేల లెవ్వఁ డెఱుఁగు నీశ్వరేశ! 563

సీ. అదిగాన నిజరూప మనరాదు కలవంటిదై బహువిధ దుఃఖ మై విహీన
సంజ్ఞాన మై యున్న జగము సత్సుఖ బోధ తనుఁడ వై తుది లేక [5]తనరు నీదు
మాయచేఁ బుట్టుచు మనుచు లే కుండుచు నున్న చందంబున నుండుచుండు
వొకఁడ వాత్మఁడ వితరోపాధి భూన్యుడ వాద్యుండ వమృతుండ వక్షిరుండ

ఆ. వద్వయుండవును స్వయంజ్యోతి వాపూర్ణుఁ
డవు పురాణపురుషుఁడవు నితాంత
సౌఖ్యనిధివి నిత్య సత్యమూ ర్తివి నిరం
జనుఁడ వీవు తలఁపఁ జనునె నిన్ను. 564

వ. దేవా! యిటువంటి నీవు జీవాత్మ స్వరూపకుండవును, సకలాత్మలకు నాత్మయైన పరమాత్మ స్వరూపకుండవును నని యెవ్వ రెఱుంగుదురు, వారు గదా గురు వనియెడు దినకరుని వలనఁ బ్రా ప్తం బై న యుపనిష దర్థజ్ఞానం బను సునేత్రం బునం జేసి, సంసార మిథ్యాసాగరంబుఁ దరించిన చందంబున నుండుదురు. రజ్జు వందు రజ్జు వని యెఱింగెడి యెఱుక లేకుండ న య్యేఱుంగమి నది సర్పరూపం బై తోఁచిన పిదప నెఱింగినవారి వలన రజ్జు వని [6]తెలియుచుండ, సర్పరూపంబు లేకుండు తై వడి, నాత్మయ ప్పరమాత్మ యని యెవ్వరెఱుంగరు.వారి క య్యేఱు గమివలన సకల ప్రపంచంబు గలిగి, తోఁచు. ఆత్మ య ప్పరమాత్మ యని యెవ్వ రెఱుంగుదురు, వారి క య్యేఱుక వలన ప్రపంచంబు లేకుండు. అజ్ఞాన సంభావిత నామకంబు లై న సంసార బంధమోక్షంబులు, జ్ఞానవిజ్ఞానంబుల లోనివి గావు. కావునఁ గమలమిత్రున కహోరాత్రంబులు లేని తెఱంగునఁ, బరిపూర్ణ జ్ఞానమూ ర్తి యగు నాత్మయందు నజ్ఞానంబు లేమిని బంధంబును, జ్ఞానంబు లేమిని మోక్షంబును లేదు. ఆత్మవై న నిన్ను దేహాదికం బని తలంచియు,

1. భూసురనర (హ.) "సురేష్వృషిష్వీశతథై వ నృష్వపి తిర్యక్షుయాదస్స్వపి" (14–20)
2. రావు (హ.) 3. ప్రమప్పు (హ.) 4. యెంతనిపోల్పఁ-నీ (హ.) 5. తనరుదీవు (హ.) 6. తెలుపుచుండ (హ.); రజ్జువురజ్జువని యెఱుంగుచుండ (తం.వా.)

దేహాదికంబు నిన్నుఁగా దలంచియు, నాత్మ వెలి నుండు నంచు మూఢులు మూఢత్వంబున వెదకుచుందురు. వారి మూఢత్వంబు చెప్పనేల? బుద్ధిమంతు లై పరతత్వంబుగాని జడంబును నిషేధింపుచున్న సత్పురుషులు తమతమ శరీరంబులయంద ని న్నరయుచుందురు. అది గావున. 565

శా. దేవా ! నీ చరణప్రసాద కణలబ్ధిం గాక లేకున్న నొం
డే వెంటఁ జను నీ మహామహిమ నూహింపగ నెవ్వారికిఁ
నీవా లై చనువారిలో నొకఁడనై నిఁ గొల్చు భాగ్యంబు నా
కీవే [1]యిప్పటి జన్మ మందయిన నొం డెందైన [2]నో యీశ్వరా ! 566

తరల. క్రతుశతంబునఁ బూర్ణకుక్షివి గాని నీ విటు క్రేపులఁ
సుతులు నై చనుఁబాలుఁ ద్రావుచుఁ జొక్కి యాడుచుఁ గౌతుక
స్థితిఁ జరింపఁగఁ దల్లు లై విలసిల్లు గోవుల గోపికా
సతుల ధన్యత లెట్లు చెప్పఁగఁ జాలువాఁడఁ గృపానిధీ ! 567

క. పరిపూర్ణంబుఁ బురాణముఁ, బరమానందంబు నై న బ్రహ్మమె చెలికాఁ
డరు దరుదు నందఘోష. స్థిర జనముల భాగ్యరేఖ చింతింపంగఁ. 568

సీ. ఏకాద శేంద్రియాధీశులు చంద్రాదు లేను ఫాలాక్షుండు నిట్టు గూడఁ
బదుమువ్వురము నెడపడక యింద్రియపాత్రముల నీ పదాంభోజముల మరంద
మమృతంబుగాఁ ద్రావి యమర నేకై కేంద్రియాభిమానుల మయ్యు నతికృతార్థ
భావుల మైతిమి పరఁగ సర్వేంద్రియ వ్యాప్తులు నీమీఁద వ్రాల్చి తిరుగు

తే. గోప గోపికా జనముల గురు విశిష్ట
భాగ్యసంపదఁ దలపోసి ప్రస్తుతింప
నలవికా దెవ్వరికి నైన నంబుజాక్ష !
భక్తవత్సల ! సర్వేశ ! పరమపురుష ! 569

శా. ఏలా బ్రహ్మపదంబు ? వేదములకుఁ వీక్షింపఁగా రాని ని
న్నీ లోకంబున నీ వనాంతరమునం దీ మందలోఁ గృష్ణ యం
చాలాపాది సమస్తభావములు నీయందే [4]సమర్పించు నీ
ప్రేలం దొక్కని పాదరేణువులు పై వేష్టించినం జాలదే. 570

మ. నిను హింసించిన పూతనాదులకు ము న్నీ మేటి సంకేత మి
చ్చిన నీకుఁ బుర దార పుత్ర గృహ గో స్త్రీ ప్రాణ దేహాదు లె
ల్లను వంచింపక యిచ్చు గోపకులకుఁ బ్రక్షింప నే మిచ్చెదో
యని సందేహము దోఁచుచున్నది ప్రపన్నానీక రక్షామణీ ! 571

1. యెప్పటి (హ.) 2. నున్నీశ్వరా (హ.) 3. గోపిగోపక జనముల (హ.) 4. సమర్పించి నీప్రేలం ద్రొక్కిన (హ.)

క. దేహము కారాగేహము, మోహము నిగళంబు రాగ ముఖరములు రిపు
వ్యూహములు భక్తితో ని, న్నూహింపని యంత తడవు నో కమలాక్ష! 572

ఆ. ఆశ్రయించు జనుల కానందసందోహ
మీఁ దలంచి వివిధ హేలతోడ
నప్రపంచకుండ వయ్యఁ బ్రపంచంబు
వెలయఁ జేయు దీవు విశ్వమూర్తి! 573

క. [1]ఎఱిఁగినవార లెఱుంగుదు, రెఱుఁగఁ బహుభాష లేల యీశ్వర! నీ పెం
పెఱుఁగ మనో వాక్కులకుఁ, గుఱీనేయం గొలఁది గాదు గుణరత్న నిధీ! 574

క. సర్వము నీవ యెఱుంగుదు, సర్వవిలోకనుఁడ వీవ జగదధిపతివిఁ
[2]సర్వాపరాధు నన్నుఁ, సర్వేశ! యనుగ్రహించు చనియెద నింకఁ. 575

క. జిష్ణు! నిశాట విపాటన!, వృష్టికులాంభోజసూర్య! విప్రామర గో
వైష్ణవసాగర హిమకర!, కృష్ణా! పాషండ ధర్మ గృహదావాగ్ని! 576

వ. దేవా! నీకుఁ గల్పపర్యంతంబు నమస్కరించెద. అని యి ట్లిధంబున సంస్తుతించి ముమ్మాటు వలగొని, పాదంబులపైఁ బడి వీడ్కొని, బ్రహ్మ తన నెలవునకుం జనియె. అతని మన్నించి, భగవంతుం డైన హరి, తొల్లి చెడి తిరిగివచ్చిన వత్స బాలకులఁ గ్రమ్మఱం గైకొని, పులినంబుకడఁ జేర్చె. ఇట్లు. 577

క. క్రించుఁదనంబున విధి దము, వంచించినయేఁడు గోపవర నందను లొ
క్కించుక కాలంబుగ నీ,క్షించిరి రాజేంద్ర! బాలకృష్ణుని మాయఁ. 578

ఆ. ఏ మహాత్మ మాయ నీ విశ్వమంతయు
మోహితాత్మక మయి మునిఁగియుండు
నట్టి విష్ణుమాయ నర్భకు లొక్కయేఁ
డెఱుఁగకుండి రనుట యేమి [4]దొడ్డు? 579

వ. అప్పుడు. 580

మ. చెలికాఁడా! యరుదెంచితే యిచటికిఁ నేమంబునఁ గ్రేపులుఁ
నెలవు ల్సేరె నరణ్యభూమివలనఁ నీ వచ్చునందాఁకఁ జ
ల్దులు వీ రించుక యెవ్వరుఁ గుడువ రాలోకింపు ర మ్మంచు నా
జలజాక్షుండు నగఁ భుజించి రచటఁ సంభాషలఁ డింభకుల్. 581

1. ఎఱిఁగిన వారి యెఱుంగమి, యెఱుఁగమె (తం.వా.); యెఱుఁగని వార మెఱింగియు నెఱుఁగని బహుభాషలేల (గ.) 2. సర్వాపరాధి (హ.) 3. తృష్ణా (తం.) 4. వెఱుఁగు (తం. వా.)

వ. ఇట్లు బాలకులతోడఁ జల్ది గుడిచి, వారలకు నజగర చర్మంబుఁ జూపుచు వనం
బున నుండి తిరిగి. 582

పంచచామరము. [1]ప్రసన్న పింఛమాలికా ప్రభా [2]విభాసి తాంగుఁడున్
బ్రసిద్ధ శృంగ వేణునాద పాశబద్ధ [3]లోకుఁడుఁ
బ్రసన్న గోపబాల గీత బాహువీర్యుఁ డయ్యు నుఁ
లసించి యేగె గోపకుల్ నెలంగి చూడ మందకున్. 583

వ. ఆ సమయంబున. 584

క. పెనుఁబాము దమ్ము క్రమింగిన, మన నందసుతుండు పాము మర్దించి మముఁ
మనిచె నరణ్యము లోపల, నని ఘోషించిరి కుమారు లా ఘోషములోఁ. 585

వ. అనిన విని నరేంద్రుం డిట్లనియె. 586

క. కని మనిచి యెత్తి పెంచిన, తనుజన్ములకంటె నందతనయుం డా ఘో
ష నివాసులకు మనోరం,జనుఁ డెట్లయ్యెను బుధేంద్ర! చను నెఱిఁగింపఁ. 587

వ. అనిన శుకుం డిట్లనియె. 588

సీ. అఖిల జంతువులకు [4]నాత్మ వల్లభ మైన భంగి బిడ్డలు నిండ్లు పసిఁడి మొదలు
వస్తువు లెవ్వియు వల్లభంబులు గావు సకలాత్మకుం డైన జలజనేత్రుఁ
డఖిలజంతువులకు నాత్మ గావున ఘోషవాసుల కెల్లను వల్లభత్వ
[5]మున మిక్కి లొప్పెను మూఁడు లోకములకు హితము నేయఁగ జలజేక్షణుండు

ఆ. మాయతోడ మూర్తిమంతుఁ డై యొప్పారుఁ
గలఁ డతండు నిఖిల గణములందు
[6]భవతి ధాతు వెట్లు భావార్థ మై సర్వ
ధాతు గణమునందుఁ దనరు నట్లు. 589

క. శ్రీపతి పద మను నావను, బ్రాపించి భవాబ్ధి వత్సపదముగ ధీరుల్
రూపించి దాఁటి చేరుదు, రాపత్సదరహితు లగుచు సమ్మతపదంబున్. 590

ఆ. అమునిఁ జంపి కృష్ణుఁ డాప్తులుఁ దానును
జల్ది గుడిచి జలజసంభవునకుఁ
జిద్విలాస మైన చెలువుఁ జూపిన కథఁ
జదువ వినినఁ గోరెఁ [7]సఫల మగును. 591

వ. అని చెప్పి మఱియు, వ్యాసనందనుం డిట్లనియె. 592

1. ప్రసూన (తం.వా.క.) 2. విచిత్రితాంగుఁడున్(తం.వా.) 3. లోలుఁడున్(హ.) 4. వల్లభుఁ డైన (హ.తం.వా.); 5. మునను మిక్కిలి యొప్పె (వా.) 6. భవవిధాతలెట్లు భావార్థమై సత్వ (హ.); సర్వేషామపి భూతానాం భావార్థో భవతి స్మృతః (14-57) 7. సంభవించు (తం.వా.)

అధ్యాయము – ౨౫

క. రాగంబుల బలకృష్ణులు, పొగండ వయస్కు లగుచు[1] బహుపాల కళా
యోగంబున బృందావన, భాగంబున గాచి రంత బహువుల నధిపా! 593

వ. అ య్యెడ గృష్ణుం డొక్కనాడు రేపకడ లేచి, వేణువు పూరించి, బలభద్ర సహితుం డై, గోపకుమారులు దన్ను బహువారంబులు కైవారంబులు నేయ, మ్రోల నాలకదుపుల నిడికొని, నిరంతర ఫల కిసలయ [2]కుసుమంబును, గుసుమ మకరంద నిష్యంద పానానంద దిందిందిర కదంబంబును, గదంబాది నానా తరు లతా గుల్మ సంకులంబును, గులవిరోధ రహిత మృగ పక్షి భరితంబును, [4]భరిత రససరోరుహ పరిమళ మిళిత పవనంబును నై న వనంబు గని, యందు వేడుకం గ్రీడింప నిశ్చయించి, వెన్నుం డన్న కి ట్లనియె. 594

శా. శాఖా పుష్ప ఫల ప్రభార నత లై చర్చించి యో దేవ! మా
శాఖిత్వంబు హరింపు మంచు శుకభాష నీ కెఱింగింపుచు
శాఖాహ స్తములం బ్రసూన ఫలముల్ సక్క సమర్పించుచు
శాఖి శ్రేణులు నీ పదాబ్జముల కోజ మ్రొక్కెడి జూచితే. 595

సీ. నిఖిలపావన మైన నీ కీర్తి బాడుచు నీ తుమ్మెదలు వెంట నేగుదెంచె
నడవిలో గూఢుండ వై న యాఁడ వని ముసరి కొల్వఁగ వచ్చె మునిగణంబు
నీలాంబరముతోడ నీవు జీమూతమ వని నీలకంఠంబు లాడఁ దొణఁగెఁ
బ్రియముతోఁ జూచు గోపికల చందంబున నినుఁ జూచె నదె హరిణీచయంబు

ఆ. నీవు విందవనుచు నిర్మల సూక్తులు
పలుకుచున్న విచటఁ బరభృతములు
నేఁడు విపినచరులు నీవు విచ్చేసిన
ధన్యు లై రి గాదె తలఁచి చూడ. 596

సీ. నీ పాదములు సోఁకి నేఁడు [4]వీరుత్తృణ పుంజంబుతో భూమి పుణ్య యయ్యె
నీ నఖంబులు తాఁకి నేఁడు నానాలతా తరుసంఘములు కృతార్థంబు లయ్యె
నీ కృపాదృష్టిచే నేఁడు నదీ శైల ఖగ మృగంబులు దివ్యకాంతిఁ జెందె
నీ పెన్నురము మోప నేఁడు గోపాంగనా జనముల పుట్టువు సఫల మయ్యె

1. పటుబాలకళా (హ.); పఱపాలకతా (తం.వా.) 2. కుసుమంబులును (హ.వా.); కుసుమం బులను (తం.) 3. భరిత సరస్సరోరుహ (తం.వా.) 4. నీరునుతృణ (హ.)

ఆ. నని యరణ్యభూమి నంకించు పసులను
మిత్రజనులుఁ దాను మేపుచుండి
నలినలోచనుండు నదులందు గిరులందు
సంతసంబు మెఱయ సంచరించె. 597

వ. మఱియు, న య్యాశ్వరుండు. 598

సీ. ఒకచోట మత్తాళి యూథంబు జుమ్మని మ్రోయంగ జుమ్మని మ్రోయుచుండు
నొకచోటఁ గలహంసయూథంబుగూడి కేంకృతులు నేయంగఁ గేంకృతులునేయు
నొకచోట మదకేకియూథంబు లాడంగ హస్తాబ్జములు త్రిప్పి యాడఁ దొణఁగు
నొకచోట వనగజయూథంబు నడవంగ నయముతో మెల్లన నడవఁ జొచ్చుఁ

ఆ. గ్రౌంచ చక్ర ముఖర ఖగము లొక్కొకచోటఁ
బలుక వానియట్ల పలుకుఁ గదిసి
పులుల సింహములను బొడగని యొకచోటఁ
బఱచు మృగములందుఁ [1]దఱచుఁ గూడి. 599

వ. మఱియును. 600

సీ. రా పూర్ణచంద్రిక! రా గౌతమీగంగ! రమ్ము భగీరథరాజ తనయ !
రా సుధాజలరాశి! రా మేఘమాలికా! రమ్ము చింతామణీ! రమ్ము సురభి!
రా మనోహారిణి! రా సర్వమంగళ! రా భారతీదేవి! రా ధరిత్రి !
రా శ్రీమహాలక్ష్మి! రా మందమారుతి! రమ్ము మందాకిని! రా శుభాంగి!

ఆ. యనుచు మఱియుఁ గలుగు నాఖ్యలు గల గోవు
లడవిలోన దూర మందు మేయ
ఘన గభీరభాషఁ గడు నొప్పఁ జీరు నా
భీరజనులు బొగడఁ బెంపు నెగడ. 601

క. కాంతార [2]విహరణమ్ములఁ, శ్రాంతుం డై [3]గోపకాంక [4]శయుఁ డగు నన్నన్
సంతుష్టిఁ బొందఁజేయు ని, రంతర కర చరణ మర్మనాదుల నధిపా! 602

క. పాడుచు నాడుచు [5]ముచ్చట, లాడుచు [6]నొండొరులఁ దాఁకు నాప్తులఁ గని బి
ట్టాడుచుఁ [7]జేతులు వ్రేయుచుఁ, గ్రీడింతురు నగుచు బలుఁడు గృష్ణుఁడు నొకచోన్.

1. బఱచుఁ గూడి (తం.) 2. విహారమ్ముల (తం.వా.) 3. గోపికాంత (హ.) 4. శయనుం డగుచున్ (హ.) 5. మందట (తం.వా.) 6. నొండొరునిఁదాక నాప్తుంగని (హ.) 7. జేతలవ్రేయుచు (వా.)

వ. ఇ ట్లవిధంబున. 604

సీ. వేదాంతవీథుల విహరించు విన్నాణి విహరించు, గాంతార వీథులందు
ఫణిరాజ శయ్యపై, బవళించు సుఖభోగి పల్లవశయ్యలఁ బవ్వళించు
గురుయోగి మానసగుహలఁ గ్రుమ్మరు మేటి గ్రుమ్మరు నద్రీంద్ర గుహలలోనఁ
గమలతోడఁ బెనంగి కడు డయ్యు చతురుఁ డాభీరజనులతోడఁ బెనఁగి డయ్యు

ఆ. నఖిలలోకమునకు నాశ్రయుం డగు ధీరుఁ
డలసి తరులనీడ నాశ్రయించు
యాగ భాగచయము లాహరించు మహాత్ముఁ
డడవిలోని ఫలము లాహరించు. 605

వ. ఆ సమయంబున. 606

సీ. అలసినచోఁ గొంద అతిమోదమున వీఁపు లెక్కించుకొని పోదు రేపు మాపు
సొలసి నిద్రించినచో నూరు తల్పంబు లిడుదురు కొందఱు హితవు గలిగి
చెమరించి యున్నచోఁ జిగురుటాకులఁ గొంద ఱొయ్యన విసరుదు రుత్సహించి
ద వ్వేగి నిలుచుచోఁ దడయక గొందఱు పదము లొత్తుదు రతిబాంధవమున

ఆ. గోపవరులు మఱియుఁ [1]గొందఱు ప్రియమున
మాధవునకుఁ బెక్కు మార్గములను
బనులు నేసి రెల్ల భవములఁ జేసిన
పాపసంచయములు భస్మములుగ. 607

—: గర్దభాకారుం డైన ధేనుకాసురుని వధ :—

వ. అ య్యవసరంబున శ్రీదామ నామధేయుం డైన గోపాలుండు రామకేశవులం
జూచి యి ట్లనియె. 608

క. దూరంబునఁ దాలతరు, స్ఫారం బగు వనము గలదు పతితానుపత
ద్భూరి ఫలసహిత మది యే, ధీరులుఁ జొర వెఱతు రందు ధేనుకుఁ డుంటన్.

వ. ఆ ధేనుకాసురుండు మహాభూరుండును ఖరాకారుండును నై, సమాన సత్వ సమేతు
లైన జ్ఞాతులుం, దానును, మనుష్యులంబట్టి, భక్షింపుచుండు. అయ్యెడఁ బరిమళో
పేతంబు లైన ఫలవ్రాతంబు లసంఖ్యాకంబులుగఁ గలవు. వినుండు. 610

క. ఫలగంధము నాసాపుట, ముల వెంటన్ జొచ్చి చిత్తములఁ గొనిపోయెన్
ఫలములు [2]నమలింపుఁడు మము, బలియురకును మీకు దైత్య[3]బల మడ్డంబే.611

1. ఁగొందఱు కొందరు (హ.) 2. తినిపింపుడు (క.) 3. భటులడ్డంబే (తం.వా.)

వ. అని బలికిన చెలికాండ్రపలుకు లాదరించి, నగి, వాసునుం, దాను నుత్తాలం బగు తాలవనంబునకుం జని యందు. 612

క. తత్తరమున బలభద్రుఁడు తత్తాలానోకహాములఁ దన భుజబలసం
పత్తిఁ గదల్చుచు గ్రక్కున, మత్తేభముభంగిఁ బండ్లు మహిపై రాల్చెన్. 613

వ. అప్పుడు పండ్లురాలిన చప్పుడు చెవులకుఁ దెప్పర మైన, నదరిపడి, రిపుమర్దన కుతుకంబున గర్దభాసురుండు. 614

మ. పదవిక్షేపములన్ సవృక్ష ధరణీభాగంబు గంపింపఁగా
రదముల్ దీటుచుఁ గత్తిరించిన చెవుల్ రాజిల్ల వాలంబు భీ
తిద మై [1]తూలఁగఁ గావరంబున సముద్దీపించి గోపాలకుల్
బెదరన్ రాముని[2]తొమ్మిఁ దన్నె వెనుకై బీరంబు తోరంబుగన్. 615

క. మతియును దనుజుఁడు రాముని, గఱవన్ గమకించి తెఱపి గానక యతనిన్
జుఱచుఱఁ జూచుచు శౌర్యము, పఱివోవఁగ నంత నింతఁ బదములఁ దన్నెన్. 616

వ. అంత బలభద్రుండు రౌద్రాకారంబున గర్దభాసురు పదంబులు నాలుగు నొక్కకేల నంటంబట్టి, బెట్టు దట్టించి, త్రిప్పి, విగతజీవుం జేసి. 617

మ. ఒక తాళాగ్రము తాఁకవై వ నది కంపోద్రిక్తమై త్రెళ్ళి వే
యొక తాళాగ్రముపైఁ బఁగ న్మఱియు నత్యుగ్రాహతిన్ నిల్వ కొం
డొక తాళాగ్రముపై బడన్ విఱిగి యి ట్లొండొంటిపైఁ దాళవృ
క్షికము ల్గూలెఁ బ్రచండమారుతము తాఁకన్ గూలు చందంబునన్. 618

ఉ. తంతువులందుఁ జేలము విధంబున నే పరమేశ మూర్తి యం
దింతయుఁ బుట్టు నట్టి జగదీశుఁ డనంతుఁడు దైత్యమాత్రు ని
ట్లంతము సేయు నెంతపని యద్భుతమే విను మంతలోన వాఁ
డంతముఁ బొందు నెల్లఁ గని యాతనిబంధులు గర్దభంబు లై. 619

క. బలకృష్ణులపైఁ గదిసిన, బలియుర ఖరదైత్య [5]భటుల పశ్చిమపాదం
బులు వట్టి తాళశిఖరం, బుల నెగురఁగవైచి [6]వారు పొరిగొని రధిపా! 620

వ. అప్పుడు. 621

క. ఆలమున నోలిఁ గూలిన, తాలద్రుమఖండ దైత్య తనుఖండములన్
గీలిత యై ధర జలధర, మాలావృత మైన మింటిమాడ్కిని వెలిఁగెన్. 622

1. తూల ఖరారవంబున (తం.) 2. వెన్నుతన్నె (హ.) 3. నింత నంత (తం.వా.) 4. కంపో
ద్రేకమై (హ.) 5. సఖుల (చ.) 6. వారిఁ బొరిగొనిరి (హ.)

క. ధేనుకవనమున నమలిరి, మానవు లా వేఁ దాటి [1]మానులఫలముల్
ధేనువులు మెసఁగెఁ గసవులు, ధేనుకహర భక్తకామధేనువు గలుగఁ. 623

వ. ఆ సమయంబున సురలు విరులవానలు గురియించి, దుందుభులు మొరయించిరి. అంతఁ గమలలోచనుండు, గోపజన జేగీయమాన వర్తనుం డై, యన్నయుఁ దానును గోపగణంబులం బిల్చికొని, మందకుం జనియె. అ య్యెడ. 624

ఉ. గో పదరేణు సంకలిత కుంతలబద్ధ మయూరపించ ను
ద్దీపిత మందహాస శుభదృష్టి లస న్ముఖ [2]వన్య పుష్ప మా
లా పరిపూర్ణ గోపజన లాలిత వేణురవాభిరాము నా
గోపకుమారునిం గనిరి గోపసతుల్ నయనోత్సవంబుగఁ. 625

ఆ. కమలనయను వదనకమల మరందంబుఁ
దవిలి నయన షట్పదముల వలనఁ
ద్రాగి దిన వియోగతాపంబు మానిరి
గోపకాంత లెల్లఁ గోర్కి లలర.

—: గోపాలకృష్ణుండు కాళియమర్దనము గావించుట :—

వ. ఇట్లు గోపిక లాదరంబునం జూడ, వ్రీడా హాస వినయంబులం జూచుచుం, గ్రీడా గరిష్ఠు డైన ప్రౌఢ గోష్ఠంబుఁ బ్రవేశించె. అంత రోహిణీయశోదలు కుట్టలవలని మచ్చికలు పిచ్చలింప, నిచ్చకు వచ్చిన ట్లయ్యె వేళ లీవించిరి. వారును మజ్జనోన్మర్దనాదు లంగీకరించి, సురభి కుసుమగంధంబులు గైకొని, రుచిర చేలంబులు గట్టికొని, రసోపపన్నంబు లైన యన్నంబులు గుడిచి, తృప్తు లై, మంజుల శయ్యల సుప్తు లై యుండిరి. అందు. 627

సీ. ఒకనాఁడు బలభద్రుఁ డొక్కఁడు రాకుండ గోపాలకులుఁ దానుఁ గూడి కృష్ణు
డడవికిఁ జని యెండ నా గోవులును గోపకులు నీరువట్టునఁ గుంది [3]డస్సి
కాళిందిలో విషకలిత తోయము ద్రావి ప్రాణానిలంబులు వాసి పడిన
యోగీశ్వరుండును యోగివంద్యుఁడు కృష్ణుఁ డీక్షణామృతధార లెలమిఁ గురిసి

ఆ. పసుల గోపకులను బ్రతికించె మరలంగ
వారుఁ దమకుఁ గృష్ణువలన మరల
బ్రతుకు గలిగె నంచు భావించి సంతుష్ట
మానసములఁ జనిరి మానవేంద్ర ! 628

1. మ్రాఁకుల (తం.వా.) 2. నవ్యపుష్ప (హ.) 3. యుండఁ (హ.)

అధ్యాయము — ౧౬

క. కాళియఫణి దూషిత యగు, కాళింది బవిత్రజేయగా నుత్సుకు డై
కాళిందీ జలవర్ణుడు, కాళియు వెడలంగ నడిచె గౌరవముఖ్యా! 629

వ. అనిన న య్యగాధజలంబువలన మాధవుం డెట్టి నేర్పున, సర్పంబుదర్పంబు మాపి వెడలించె? అందు బెద్దకాలం బా వ్యాళం బేల యుండె? ఎఱింగింపుము. 630

క. తొల్లుల [1]గాచెడి నందుని, కుఱ్ఱని చరితామృతంబు గొనకొని చెవులన్
జుఱ్ఱుగ దనివి గల్గునె, వెఱ్ఱుల కైనను దలంప విప్రవరేణ్యా! 631

వ. అనిన శుకుం డి ట్లనియె. 632

సీ. మానవేశ్వర! యొక్కమడుగు కాళిందిలో గల దది యెప్పుడు కాళియాహి
విషవహ్ని శిఖలచే [2]వేగుచుండును మీద బఱతెంచు నంతన పక్షులైన
బడి మ్రగ్గు నందు దద్భంగ శీకరయుక్త పవనంబు సోకిన బ్రాణు లెవ్వి
యైన నప్పుడె చచ్చు నట్టి యా మడుగులో నుదకంబు పొంగుచు నుడుకుచుండ
తే. జూచి వెఱగంది కుజనుల క్రుక్కు జేయ
నవతరించిన బలువీరు డాగ్రహించి
భుజగ విషవహ్ని దోషంబు పొలియఁజేసి
సుజలఁ గావించి యా నదిఁ జూతు ననుచు. 633

వ. కృతనిశ్చయుం డై, పూర్వజన్మ భాగ్యంబునం దన చరణ సంస్పర్శనంబునకు యోగ్యం బై, తత్సమీపంబున విశాల విటపిశాఖా కదంబంబుతో నున్న కదంబ భూజంబు నెక్కి. 634

మ. కటి[3]చేలంబు బిగించి పించమునఁ జక్కం గొప్పు బంధించి దో
స్తట సంస్ఫాలన మాచరించి చరణద్వంద్వంబు గీలించి త
త్తటశాఖాగ్రముమీఁద నుండి యుఱికెన్ గోపాలసింహంబు ది
క్తటముల్ ద్రొమ్మ హ్రదంబులో గుభగుభ ధ్వానం బనూనంబుగన్. 635

ఉ. భూరి మహాప్రతాప పరిపూర్ణ భయంకర గోపబాల కం
ఠీరవ పాతవేగ వికటీకృత దుర్విష భీషణోర్మి సం
పూరిత మై వడిం గలఁగి పొంగి ధనుశ్శతమాత్ర భాగ వి
స్తారము వొంగె న మ్మడుఁగు తప్త పయఃకణ బుద్బుదోగ్ర మై. 636

1. గాచిన (తం.వా.) 2. వేఁచు (తం.వా.క.గ.) 3. సూత్రంబు (హ.)

శా. పాతీనాకృతిఁ దోయరాశి నడుమఁ భాసిల్లి మున్నా ధ్యుఁ డై
కాతిన్యక్రియ నీఁదు నేర్పు దనకుం గల్మిఁ భుజంగేంద్ర హ్మా
తీ్పతాగ్రంబున రోషవహ్ని లెగయఁ భీమంబుగా నీఁదె [1]ను
ల్లోలోత్తుంగ తరంగ మై మడుఁగు దుర్లోక్యంబుగా బాహులఁ. 637

వ. ఆ సమయంబున. 638

శా. బాలుం డొక్కఁడు వీఁడు నా మడుఁగు విభ్రాంతోచ్చల త్కీర్ణ క
ల్లోలం బై కలఁగం జరించె నిట నే లోనుంటఁ జూడండు మత్
కీలాభీల విశాల దుస్సహ విషాగ్ని జ్వాలలఁ భస్మ మై
కూలంజేసెద నేఁడు లోకులకు నా కోపంబు దీపింపఁగఁ. 639

వ. అని తలంచి విజృంభించి. 640

ఉ. ఘోర విషానల ప్రభలు గొబ్బునఁ గ్రమ్మఁగ సర్పసైన్య వి
స్ఫారుఁడు కాళియోరగుఁడు పాఱి వడిఁ గఱచెఁ బయోధరా
కారుఁ బయోవిహారు భయకంప విదూరు మహాగభీరు నా
భీరకుమారు వీరు నవపీత శుభాంబరధారు ధీరునిఁ. 641

క. కఱచి పిఱుతివక మఱియును, వెఱవక నిజ వదనజనిత విషదహన శిఖల్
మెఱయ తన నిడుద [2]యొడలను, నెఱి హరిఁ బెనఁగొనియె భుజగ నివహపతి
వడిఁ. 642

వ. [3]ఇట్లు భోగిభోగ పరివేష్టితుం డై, చేష్టలు లేనివాని తెఱంగునఁ గానంబడుచున్న
ప్రాణసఖునిం గనుగొని, తత్ప్రభావంబు లెఱుంగక, తత్సమర్పిత ధన [4]దార
మనోరథ మానసులు గావున. 643

చ. అదె మన కృష్ణునిం గఱచె నంతటఁ బోక భుజంగమంబు దు
ర్మదమున మేనఁ జుట్టుకొని మానక యున్నది యింక నేమి సే
యుద మెట సొత్త మే పురుషు లోపుదు రీ యహి నడ్డపెట్ట నె
య్యది సదుపాయమంచుఁ బడి రార్తరవంబులఁ దూలి గోపకుల్. 644

క. గోప కుమారక శేఖరు, నేపున సర్పంబు గఱచు టీక్షించి వగఁ
మేపులకుఁ దొలఁగి గోవులు, వాపోవుచు నుండె వృషభ వత్సంబులతోఁ. 645

క. భూతములు వణఁకె నుల్కా, పాతంబులు మింటఁ గానఁబడె ఘోషములో
వ్రేతలకును గోపక సం, ఘాతములకు నదరెఁ [6]గీడు కన్ను లిలేశా ! 646

1. ఉల్లుంలోత్తుంగ (హ.) 2. యొడలిని (వా.) 3. ఇట్లు భోగపరివేష్టితుం డై (హ.)
4. ధాన్య (క.చ.త.) 5. గడకన్ను (హ.); వలకడకన్ను (వా.)

వ. అంత నా దుర్నిమిత్తంబు పొడగని,బెగడు గదిరిన చిత్తంబుల నుత్తలపడుచు, మంద నున్న నందయశోదాదు లయిన గోప గోపికాజనంబులు హరి దళసరి యెఱుంగక, గోపాల గోగణ పరివృతుం డైన కృష్ణు డెక్కడ నైన జిక్కనోపు నని పొక్కుచుం, బెక్కువ లైన మక్కువలు చెక్కలొత్త, నొక్కపెట్ట బాల వృద్ధసమేతు లై, మహాఘోషంబున నా ఘోషంబు వెలువడి. 647

క. వా రి బృంగి నెఱుంగని, వారై హరిఁ జూడఁ బోవ వడిగొని నగుచుఁ
వారింపఁ డయ్యె రాముఁడు, వారిని హరి లా వెఱుంగు వాఁ డయ్యు నృపా!

వ. అంతలోన వారునుం గాంతారమార్గంబు వట్టి పోవుచు, నెడనెడ గోప గోష్ప దంబుల సందుల నింత నంత నక్కడక్కడ యవాంకుశ హలకమల కులిశ చక్ర చాప కేతనాది రేఖాలంకృతంబు లయి, మార్గాభరణంబు లైన హరి చరణంబుల జూడఁ గని, చొప్పు దప్పక చని, దుర్ఘటం బైన యమునాతటంబు చేరి, వారిమధ్యంబున నితరుల కసాధ్యం బైన సర్పంబుచేతఁ గాటువడి, దర్పంబు చూపక, భోగిభోగ పరివృతుం డైన శ్రీకృష్ణునిం గని, కృష్ణ కృష్ణేతి విలాపంబులఁ దాపంబులఁ బొందుచుఁ, [1]దత్కాలంబునం బ్రతికూలం బయ్యె ననుచు దైవంబుఁ దిట్టు గోపికలుం, గోపకులం గలసి, మేఁత లుడిగి, తెప్ప లిడక, కృష్ణునిం దప్పక చూచుచు, నొరలుచున్న గోవ్రులం గనిరి. అందుఁ గొందఱు యశోదం బట్టుకొని, విలపింపుచుఁ, గృష్ణు నుద్దేశించి, యి ట్లనిరి. 649

సీ. ఎదురువచ్చినఁ జాల నెదురుగాఁ జనుదెంతు వెదురువచ్చిన నే డదేల రావు
చూచినఁ గృపతోడఁ జూచుచుందువు నీవు చూచినఁ గనువిచ్చి చూడవేల
డాసిన నఱలేక డాయంగ వత్తువు డాసిన నేటికి డాయ విచటఁ
జీరిన 'నో' యని చెలరేఁగి పలుకుదు విదియేమి చీరిన నెఱుఁగకుంట

అ. తలఁపునేయు నంతఁ దలపోయు చుందువు
తలఁపునేయ నేఁడు తలఁప వకట!
యనుచు భక్తివివశు లాడెడి కైవడి
వ్రేత లెల్ల నాడి వివశ లైరి. 650

వ. ఆ సమయంబున నందయశోదాదులు హరిం జూచి, యధికంబైన శోకంబున నిట్లనిరి.

క. విషకుచయుగ యగు రక్కసి, విషకుచ దుగ్ధంబు ద్రావి విషవిజయుఁడ వై
విషరుహలోచన! యద్భుత, విషయుం డగు నీకు సర్పవిషమెక్కఁగదా. 652

1. తత్కాలంబున (క.చ.ట.ప)

క. కట్టా! క్రూరభుజంగము, కట్టలుకఁ నిన్నుఁ గఱవఁ గంపించితివో
తిట్టితివో పాపపువిధిఁ, బట్టీ! మముఁ దలఁచి కాఁకఁ బలవించితివో. 653

క. పన్నగము మమ్ముఁ గఱవక, ని న్నేటికిఁ గఱచెఁ గుట్ట! నెమ్మి గలిగి నీ
వున్నను మము రక్షింతువు, నిన్నుఁ రక్షింప నేము నేరము తండ్రీ! 654

ఉ. చూడ వదేమి గారవపుఁ జూపుల మమ్ము సఖాళితోడ మా
టాడ వదేమి! నర్మముగ నందెలు పాదములందు మ్రోయ నేఁ
డాడ వదేమి నర్తనము లవ్వల మ్రోలను గోపికావళిఁ
గూడ వదేమి నవ్వులకు గోపకుమారవరేణ్య! చెప్పుమా. 655

సీ. శ్రవణరంధ్రంబులు సఫలతఁ బొందంగ నెలమి భాషించువా రెవ్వ రింకఁ
గరచరణాదుల కలిమి ధన్యత నొంద నెగిరి పైఁ బ్రాఁకువా రెవ్వ రింకఁ
నయనయుగ్మంబు లున్నతిఁ గృతార్థములుగా నవ్వులు చూపువా రెవ్వ రింక
జిహ్వలు గౌరవ శ్రీఁ జేరఁ బాటల యెడఁ [2]బరికించు వా రెవ్వ రింకఁ

ఆ. దండ్రి! నీవు సర్వదష్టుండ వై యున్న
నిచట మాకుఁ బ్రభువు లెవ్వ రింక
మరగి పాయలేము మాకు నీతోడిద
లోక మీవు లేని లోక మేల? 656

వ. అని యొండొరులం బట్టుకొని విలపించుచుం, గృషునితోడన మడుఁగు జొ త్తము
చ త్తమనుచుఁ, గృష్ణ విరహ వేదనానల భార తప్తులై, మడుఁగుఁ జొరఁబాఱు
చున్న వారలం గనుంగొని, భగవంతుం డై న బలభద్రుఁడు, మీరు మీఁదెఱుం
గురు. ధైర్యంబు విడుచుట కార్యంబుగాదు. సహించి చూడుఁడు. అనుచు వారిని
వారించె. 657

క. తనుఁ గూర్చి యి వ్విధంబున, వనితలు బిడ్డలును దారు వాపోయెడి ఘో
షనివాసులఁ గని కృష్ణుఁడు,మనుజునిక్రియ నొకముహూ ర్త మాత్రము జరిపెన్. 658

శా. అంతన్ గృష్ణుఁడు మేను వెంప భుజగుం డావృత్తులం బాసి తా
సంత ప్తాయత భోగుఁ డై కఱచుటల్ సాలించి నిట్టూర్పుతో
శ్రాంతుం డై తల లె త్తి దుర్విషము నాసావీథులం గ్రమ్మ దు
శ్చింతన్ దిక్కులు సూచుచున్ దలఁగి నిల్చెన్ ధూమకాష్ఠాకృతిన్. 659

1. మర్మముగ (హ.) 2. బలికించు (తం.వా.)

చ. [1]వెఱమఱ లేని మేటి బలువీరుఁడు కృష్ణకుమారుఁ డొక్కచేఁ
జఱచి ఖగేంద్రు చందమునఁ జక్కన దౌడలు వట్టి కన్నులఁ
జొఱచొఱ దుర్విషానలము జొబ్బిలుచుండఁగ నెత్తి లీలతో
జిఱజిఱఁ ద్రిప్పి వైచెఁ బరిశేషిత దర్పముఁ గ్రూరసర్పమున్. 660

వ. ఇట్లు వేగంబున నాగంబు వీచి వైచి, జగజెట్టి యైన నందునిపట్టి రెట్టించిన సంభ్రమంబున. 661

సీ. ఘన యమునానదీ కల్లోల ఘోషంబు సరస మృదంగ ఘోషంబు గాఁగ
సాధు బృందావన చర చంచరీక గానంబు గాయక సుగానంబు గాఁగఁ
గలహంస సారస కమనీయ మంజు శబ్దంబులు తాళశబ్దములు గాఁగఁ
దివినుండి వీక్షించు దివిజ గంధర్వాది జనులు సభాసీన జనులు గాఁగఁ

తే. బద్మరాగాది రత్న ప్రభాసమాన
మహిత కాళియఫణి ఫణామంటపమున
నళినలోచన విఖ్యాత నర్తకుండు
నిత్య నైపుణ్యమునఁ బేర్చి నృత్యమాడె. 662

శా. కుక్షిన్ లోకము లున్న గౌరవముతో గోపాకృతి న్నున్న యా
రక్షోహంత వడిన్ మహాఫణి ఫణారంగ ప్రదేశంబు పై
నక్షీణోద్ధతి నాడుఁ బాడుఁ జెలఁగున్ హాసంబుతోడం బద
ప్రక్షేపంబులు సేయుఁ గేళిగతులన్ బ్రాణైక శేషంబుగన్. 663

క. ఘనతర సుషిరానంద. స్వనములతో సిద్ధ సాధ్య చారణ గంధ
ర్వ నిలింప ముని సతులు చ,య్యనఁ గురిసిరి విరులవాన లాడుచు హరిపై. 664

వ. అట్లు దుష్టజన దండధరావతారుం డయిన హరి, వడి గలిగిన పడగలమీఁదఁ దాండవంబు సలుప, బెండువడి, యొండొండ ముఖంబుల రక్తమాంసంబు లమియుచుఁ గన్నుల విషంబు గ్రక్కుచు, నుక్కు చెడి, చిక్కి, దిక్కులు చూచుచుం, గంఠగత ప్రాణుం డై ఫణీంద్రుండు దన మనంబున. 665

ఉ. వేలుపు లైన లావుచెడి వేదనఁ బొందుచు నా విషానల
జ్వాలలు సోఁకి నంతటనె చత్తురు నేఁ డిదియేమి చోద్యమా
భీల విషాగ్ని హేతి[2]చయ పీడకు నోర్చియుఁ గ్రమ్మఱంగ నీ
బాలుఁడు మత్ఫణాశతము భగ్నముగా వెసఁ ద్రొక్కి యాడెడిన్. 666

1. వెఱమెర (తం.వా.) 2. భయ (హ.)

క. ఈతఁడు సర్వచరాచర, [1]భూతేశుండైన పరమపురుషుఁడు నేవా
ప్రీతుఁడు శ్రీహరి యగు నని, భీతిఁ శరణంబు నొందె బిట్టలసి నృపా! 667

వ. ఇట్లు క్రూరంబు లయిన హరి చరణప్రహారంబులం [2]బడగ విడిసి, నొచ్చి,చచ్చిన క్రియం బడియున్న పతిం జూచి, నాగకాంతలు దురంతం బయిన చింతాభరంబున నివ్వటిల్లెడు నెవ్వగల నొల్లంబోయి, పల్లటిల్లిన యుల్లంబుల, 668

—: కాళియుని భార్య లైన నాగకాంతలు స్వామిని స్తోత్రము చేయుట :—

మ. కచబంధంబులు వీడ భూషణము లాకంపింపఁ గౌఁదీవియల్
కుచయుగ్మంబుల వ్రేఁగునం గదలఁ బై కొంగుల్ [3]వడిఁ జాఱఁగా
బ్రచురభ్రాంతిఁ గలంగి ముందట రుద ద్బాలావలిం గొంచు స్రు
క్కుచు భక్తిం జని కాంచి రా గుణమణిఁ గోపాల చూడామణిఁ. 669

వ. కని దండప్రణామంబు లాచరించి, నిటలతట ఘటిత కరకమల లై యిట్లనిరి.

క. క్రూరాత్ముల దండింపఁగ, ధారుణిపై నవతరించి తనరెడి నీ కీ
క్రూరాత్ముని దండించుట, క్రూరత్వము గాదు సాధుగుణము గుణాఢ్యా! 671

క. పగవారి సుతులయందును, బగ యించుక లేక సమతఁ బరఁగెడి నీకుఁ
బగ గలదె ఖలుల నఱచుట, జగదవనము కొఱకుఁ గాక జగదాధారా! 672

క. నిగ్రహమె మము విషాస్యుల, నుగ్రుల శిక్షించు టెల్ల నూహింప మహా
నుగ్రహము గాక మా కీ, నిగ్రహము విషాస్యభావ నిర్గతిఁ జేసెఁ. 673

ఉ. ఎట్టితపంబు చేసెనొకొ యెట్టిసుకర్మము లాచరించెనో
యెట్టి నిజంబు బల్కెనొకొ యీ ఫణి పూర్వభవంబునందు ము
న్నెట్టి మహానుభావులకు నెన్నఁడు జేరువ గాని నీవు నేఁ
డిట్టి వినోదలీలఁ దల లెక్కిఁ నటించెద వీ ఫణీంద్రు పై. 674

మ. బహుకాలంబు తపంబు నేసి వ్రతముల్ పాటించి కామించి నీ
మహనీయోజ్జ్వల పాదరేణు కిణ సంస్పర్శాధికారంబు శ్రీ
మహిళారత్నము తొల్లి కాంచె నిదె నేమం బేమియుఁ లేక యీ
యహి నీ పాదయుగాహతిఁ బడసె నేఁ డత్యద్భుతం బీశ్వరా! 675

ఉ. ఒల్లరు నిర్జరేంద్రపద మొల్లరు బ్రహ్మపదంబు నొందఁగా
నొల్లరు చక్రవర్తి పద మొల్లరు సర్వరసాధిపత్యము
నొల్లరు యోగసిద్ధి మఱి యొండు భవంబుల నొంద నీని నీ
సల్లలి తాంఘ్రిరేణువుల సంగతి నొందిన ధన్యు లెప్పుడుఁ. 676

1. భూతేశుఁడు పరమయోగి (హ.) 2. లెడసి (తం.వా.) 3. విడిఁ (హ.); వడిఁ జీరఁగా (తం.)

క. ఘన [1]సంసా రాహతు లగు, జను లాకాంక్షింప గడు నశక్యం బగు శో
భనము సమక్షంబున నహి, గనియెం దామసుఁడు దోషకలితుం డయ్యెన్. 677

వ. దేవా! సకల పురుషాంతర్యామి రూపత్వంబువలనఁ బరమపురుషుండ వయ్యు, నపరిచ్ఛిన్నత్వంబువలన మహాత్ముండ వయ్యు, నాకాశాది భూత సమాశ్రయ త్వంబువలన భూతవాసుండ వయ్యు, భూతమయత్వంబువలన భూతశబ్ద వాచ్యుండ వయ్యుఁ, గారణాతీత్వంబువలనఁ బరమాత్ముండ వయ్యు, జ్ఞాన విజ్ఞాన పరిపూర్ణత్వంబు గలిగి, నిర్గుణత్వ నిర్వికారత్వంబులవలన బ్రహ్మంబ వయ్యుఁ, బ్రకృతి ప్రవర్తకత్వంబు వలన ననంతశక్తివై, యప్రాకృతుండ వయ్యును, గాలచక్ర ప్రవర్తకత్వంబునఁ గాలుండ వయ్యుఁ, గాలశక్తి సమా శ్రయత్వంబువలనం గాలనాభుండవయ్యుఁ, జిన్మయత్వంబువలన మహాత్మ కుండవయ్యు, సృష్టి జీవన సంహారాది దర్శిత్వంబులవలనం గాలావయవసాక్షి వయ్యు, నొప్పు నీకు నమస్కరించెదము. మఱియును. 678

సీ. విశ్వంబు నీవ యై విశ్వంబుఁ జూచుచు విశ్వంబుఁ జేయుచు విశ్వమునకు
హేతువ వై పంచభూతమాత్రేంద్రియములకు మనః ప్రాణ బుద్ధి చిత్త
ముల కెల్ల నాత్మ వై మొనసి గుణంబుల నావృత మగుచు నిజాంశభూత
మగు నాత్మచయమున కనుభూతి నేయుచు మూఁడహంకృతులనే[2]ముసుఁగువడక

తే. నెఱి ననంతుండ వై దర్శనీయ[3]రుచివి
కాక సూక్ష్ముండ వై నిర్వికారమహిమఁ
దనరి కూటస్థుఁ డన సమస్తంబు నెఱుఁగు
నీకు మ్రొక్కెద మాలింపు నిర్మలాత్మ! 679

వ. మఱియుఁగలండు, లేఁడు, సర్వంబు నెఱుంగు, నించుక యెఱుంగు, నించుక బద్ధుండు, విముక్తుం డొకం, డనేకుఁడు నను నివి మొదలుగాఁగల వాదంబులు మాయవలన ననురోధింపుదురు. కావున నానా వాదానురోధకుండ వయ్యు నభిధా నాభిధేయ శక్తి భేదంబు వలన బహుప్రభావ ప్రతీతుండ వయ్యుఁ, జఱుకాది రూపం బుల వలనఁ బ్రమాణ [4]రూపకుండ వయ్యు, నిరపేక్ష జ్ఞానంబు కలిమిం గవి వయ్యు, వేదమయ విశ్వాసత్వంబువలన శాస్త్రయోని వయ్యు, సంకర్షణ వాసుదేవ ప్రద్యుమ్నానిరుద్ధ రూపంబులవలనఁ జతుర్మూర్తి వయ్యు, భక్తజనపాలకుండ వయ్యు,నంతఃకరణ ప్రకాశత్వంబు గలిగి, నీవ నేవకజన ఫలప్రదానంబు కొఱకు గుణాచ్ఛాదకుండ వయ్యుఁ, జిత్రాది వర్తనంబులం గానం దగిన గుణంబులకు

1. సంసారాహితులగు (హ.) సంసారచక్రే భ్రమత శ్శరీరిణఃi (16.38) 2. ముసుగుబడక (క.ట.డ.) 3. రుచివికార (హ.) 4. మూలకుండ (క.చ.ట.త.జ.డ.)

సాక్షివై యొరుల కెఱుంగరామి నగోచరుండవయ్యు, దర్కింపరాని పెంపువలన
నవ్యాహత విహారుండ వయ్యు,సకల కార్య హేతువవయ్యు,నంతఃకరణ ప్రవర్త
కత్వంబువలన హృషీకేశుండ వయ్యును, సాధన వశంబు గాని యాత్మారామ
త్వంబువలన ముని వయ్యు, [1]నధిక సూక్ష్మమతుల నెఱుంగుచు, నెందుఁ
జెందక, నీవు విశ్వంబు కాకయు, విశ్వంబు నీవ యయ్యును, విశ్వ భావాభావ
సందర్శనంబు నేయుచు, విద్యావిద్యలకు హేతువైన నీకుం బ్రణామంబు లాచ
రించెదము. అవధరింపుము. 680

క. లోక జని స్థితి లయములు, గైకొని చేయుదువు త్రిగుణ కలితుఁడ వై కా
లాకారమున నమోఘ, శ్రీకలితుఁడ వగుచు నిచ్చ నెందక యీశా ! 681

క. నీ శాంతలుగాని తనువు, లీశా! యీ మూఢజాతు లీ సజ్జాతుల్
నీ శాంతతనువు లందుఁ, బ్రకాశింతువు ధర్మహితముఁగా సుజనులలోఁ. 682

ఉ. నేరము లెన్న నెక్కడివి నేము దలంచు తలంపులందు లో
నేరుపు లున్నవే సుతులనేరమిఁ దండ్రులు ద్రోచిపుచ్చరే
నేరము నేయువారి ధరణీపతు లొక్కొకమాటు గావరే
నేరమి గల్గు మద్విభుని నేఁ డిటు గావఁగదే కృపానిధీ ! 683

శా. బాలుం డీతఁడు మంచివాఁ డనుచుఁ జెప్పఁ రాము క్రూరుండు దు
శ్శీలుం [2]డౌ నవు నైన నేము సుభగశ్రీఁ బాసి వైధవ్య దు
ష్టాలంకారముఁ బొంద నోడెద మనాథాలాప మాలింపవే
చాలుఁ నీ [3]పదతాండనంబు పతిభిక్ష బెట్టి రక్షింపవే. 684

ఉ. ఆకుల మయ్యె భోగ మిదె యోఁదల లన్నియు వ్రస్సెఁ, బ్రాణముల్
రాకలఁ బోకలం బొలిసె, రాయిడి పెట్టక మా నిజేశుపై
నీ కరుణాకటాక్షములు నిల్పఁగదే తగ నో సమస్త లో
కైకశరణ్య ! యో యభయకారణ ! యో కమలామనోహరా ! 685

ఆ. మమ్మఁ బెండ్లి నేయు మా ప్రాణ[4]వల్లభు
ప్రాణ మిచ్చి కావు భక్తవరద !
నీవు నేయు పెండ్లి నిత్యంబు భద్రంబు
పిన్ననాఁటి పెండ్లి పెండ్లి గాదు. 686

1. స్థూలసూక్ష్మగతుల నెరుంగుచు (తం.వా.) 2. డౌటయు (హ.) 3. తాండవంబు (తం.వా.)
4. యుభయ (ట.ద.డ.) 5. వల్లభుఁ బ్రాణమిచ్చి (హ.)

ఇంద్రవజ్రము. నీ యాన ! యెవ్వారిని నిగ్రహింపం
డా యుగ్ర పాపాకృతి నందఁ డింకఁ
నీ యాజ్ఞలో నుండెడు నేఁటనుండిఁ
మా యాశ ప్రాణంబులు మాకు నీవే. 687

వ. అని యిట్లు తమ పెనిమిటి బ్రతుకుఁ గోరెడి భుజగసతులయందు శరణాగత వత్సలుం డైన పుండరీకాక్షుండు కరుణించి, చరణఘట్టంబు చాలించి, తలంగిన నెట్టకేలకుఁ బ్రాణేంద్రియంబుల మరలం బడసి, చదిసి నలఁగిన తలలు సవరించు కొని, వగపు గదుర భుజగపతి జలజనయనునికి నంజలి చేసి, మెల్లన నిట్లనియె.

చ. మలకలు మా ప్రచారములు మా ముఖముల్ విషవహ్ని ఘోరముల్
ఖలులము రోషజాతులము గర్వ్వుల మే మొక మంచివారమే
నళినదళాక్ష! ప్రాణులకు నై జగుణంబులు మానవచ్చునే
వెలయవె మా వికారములు వింతలె మే లొనరించి తీశ్వరా ! 689

సీ. వివిధ భావాకార వీర్య బీజాశయ [1]జన యోనియుతముగా జగము లెల్ల
నీవ చేసితి మున్ను నే మా జగంబులో సహజ కోపనులము సర్పములము
దుర్వార మైన నీ తోరంపు మాయ నే మెఱఁగి దాఁటెడు పని కెంతవార
మంతకుఁ గారణ మఖిలేశ్వరుండవు సర్వజ్ఞుఁడవు నీవు జలజనయన !

తే. మనిచె దేనియు మన్నించి మనుపు నన్ను
నిగ్రహించెద వేనియు నిగ్రహింపు
ఇంక సర్వేశ ! మా యిమ్ము లెందుఁ గలవు
చిత్తమం దున్న క్రమమునఁ జేయఁ దగును. 690

క. నా పుణ్య మేమిచెప్పను, నీపాదరజంబుఁ గంటి నే సనకాదుల్
నీ పాదరజముఁ గోరుదు, రే పదమందున్న నైన నిఁక మేలు హరీ ! 691

వ. అని విన్నవించినఁ, గాళియుపలుకుల విన నవధరించి, కారుణ్యమానసుం డైన సర్వేశ్వరుం డతని కిట్లనియె. 692

క. గోవర్గముతో మనుజులు, ద్రావుదు రీ మడుఁగునీరు తగ దిం దుండఁ
నీవును నీ బాంధవులును, నీ వనితలు సుతులు జనుఁడు నేఁ డంబుధికిఁ. 693

క. నిను నే శాసించిన కథ, మనమునఁ జింతించి రేపు మాపును గీర్తిం
చిన మనుజులు మీ భయమును, వినుమెన్నఁడు బొందరెందు విషవిజయముతోఁ.

1. జవయోని (తం.వా.)

చ. ఇదిమొద లెవ్వ లైన నరు లీ యమునా [1]నళినీ హ్రదంబులో
వదలక తోఁగి నన్ను నుపవాసముతోడఁ దలంచి కొల్చుచుం
గదలక దేవతాదులకుఁ గా జలతర్పణ మాచరించినఁ
సదమలచిత్తు లై దురితసంఘము బాయుదు రా ఋణంబునఁ. 695

ఆ. గరుడభీతి రమణక ద్వీప మొల్ల కీ
మడువుఁ జొచ్చి తీవు మత్పదాజ్ఞా
లాంఛనములు నీ తలను నుంటఁ జూచి యా
పక్షిరాజు నిన్నుఁ బట్టఁ డింక. 696

వ. అని యిట్లు విచిత్రవిహారుం డై న గోపాలకృష్ణకుమారుం డానతిచ్చిన, నియ్య కొని, చయ్యన న య్యహీంద్రుండు. తొయ్యలులుం, దానును నెయ్యంబున న య్యీశ్వరునకు నవ్య దివ్యాంబరాభరణ రత్నమాలికానులేపనంబులు సమర్పించి, తేఁటి తండంబులకు దండ యగు నీలోత్పలంబుల దండ యిచ్చి, పుత్ర మిత్ర కళత్రసమేతుం డై,బహువారంబులు కై వారంబులు నేసి,వలగొని, మ్రొక్కి, లేచి, వీడ్కొని, రత్నాకర ద్వీపంబునకుం జనియె. ఇట్లు, 697

క. వారిజలోచనుఁ డెవ్వరు, వారింపఁగ లేని ఫణి నివాసత్వంబుఁ
వారించిన యమున సుధా, వారిం బొలుపారె నెల్ల వారికిఁ బ్రియ మై. 698

అధ్యాయము - ౧౭

వ. అనిన విని, మునీంద్రా! యేమి కారణంబునఁ గాళియుండు భుజగనివాసం బై న రమణక ద్వీపంబు విడిచె? అతం డొక్కరుండును గరుడున కేమి యెగ్గుఁ దలంచె? అని నరవరుం డడిగిన, మునివరుం డి ట్లనియె. 699

సీ. సర్పభీరువు లై న జనులెల్ల నెలనెల సరస భక్ష్యములు వృషముల మొదల
సర్పంబులకుఁ బెట్ట సర్పంబులును మున్ను సర్పాంతకుఁడు దమ్ముఁ జంపకుండ
బ్రతిమాసమును దమ భాగభక్ష్యంబు లాపక్షిరాజున కిచ్చి బ్రతుకుచుండ
విషవీర్య దుర్మదావిష్టుఁ డై కాళియుం డహికులాంతకుని పా లపహరించి

తే. యీక తన [2]పాలి భాగంబు లెల్లఁ దినిన
విని ఖగేంద్రుఁడు కోపించి వీనితలలు
చీరి చెండాడి భోగంబు చించి వైచి
ప్రాణములఁ బాపి వచ్చెదఁ బట్టి యనుచు. 700

1. తటినీ (తం.వా.) 2. బలిభాగమెల్ల (తం.వా.)

క. అక్షీణ కనకసన్నిభ, పక్ష యుగోద్భూత ఘోరపవమాన మహా
విక్షేప కంపితానే, క క్షోణిధరేంద్రుఁ డగుచు గరుడుఁడు వచ్చెన్. 701

ఉ. వచ్చిన సర్పవైరిఁ గని వ్రాలక లేచి మహాఫణావళుల్
విచ్చి దృగంచలంబుల నవీన విషాగ్నికణంబు లొల్కఁగా
నుచ్చల దుగ్రజిహ్వాలు మహోద్ధతిఁ ద్రిప్పుచు నూర్పులందుఁ గా
ర్చి చ్చెగయంగఁ బాఱఁ గఱచెన్ విహగేంద్రు నహీంద్రుఁడుగ్రతన్. 702

క. కఱచిన భుజగము రదములు,విఱుగఁగ వదనముల విషము వెడలఁగ శిరముల్
పటీయలుగ నడిచె గరుడుఁడు,తటీమి కనకరుచులు గలుగు తన [1]వలెకెక్కన్. 703

వ. ఇట్లహికులారాతిచేత వ్రేటువడి,వెఱచి, పఱతెంచి, కాళియుం డీ గభీరంబైన మడుఁగుఁ జొచ్చె. మఱియు నొక్క విశేషంబు గలదు. 704

సీ. మున్ను సౌభరి యను ముని యా హ్రదంబునఁ దపము సేయుచునుండ ధరణిలోన
నాఁకలి గొని పన్నగాంతకుఁ డొకనాఁడు చనుదెంచి యందలి జలచరముల
నొడిసి భక్షించిన నున్న మీనము లెల్ల ఖిన్నంబులై వగఁగ్రిస్ని యున్నఁ
జూచి యా మునిరాజు శోకించి కోపించి గరుడుఁడు నేఁ డాదిగాఁగ నిందుఁ
తే. జొచ్చి మీనంబులను గ్రమింగఁ జూచె నేనిఁ
జచ్చు గావుత మని యుగ్రశాప మిచ్చెఁ
గాళియుం డొక్కఁ డా శాపకథ నెఱుంగు
నితర భుజగంబు లెవ్వియు నెఱుఁగ వధిప ! 705

వ. అది కారణంబునఁ గాళియుం డా మడుఁగు జొచ్చిన, గో మనుజ రక్షణార్థంబు కృష్ణుం డతని వెడలించె. ఇట్లు దివ్య గంధాంబర సువర్ణ మణిగణ మాలికాలంకృతుం డై,మడుఁగు వెడలి వచ్చిన మాధవుం గని,ప్రాణలాభంబులం బొందిన యింద్రియంబులం బోలె, యశోదా రోహిణీ సమేత లైన గోపికలును, నంద సునందాదు లైన గోపకులును మూర్ఛలం బాసి, తేఱి, తెప్పిఱిలి,లేచి, పరమానందంబులం బొందిరి. బలభద్రుండు తమ్ముని నాలింగనంబుచేసె. అప్పుడు, 706

క. అంకెలువైచె వృషభము ల, హంకారముతోడ లేఁగ లట్టి ట్టుఱికెం
బొంకముల నొప్పె ధేనువు, లంకురితము లయ్యెఁ దరువు లా హరిరాకన్.

క. నీ సుతుఁ డహిచే విడివడె, నీ సుచిర భాగ్యమహిమ నిశ్చల మనుచున్
భూసురులు సతులుఁ దారును, భాసుర వచనముల నందుఁ బలికి రిలేశా ! 708

1. డాఁటెక్కన్ (తం.వా.), "పక్షేణసవ్యేన హిరణ్యరోచిషా" (17-7)

శా. ని న్నా యుగ్ర భుజంగమంబు గఱవ నీ వాపదం బొందుచు
న్న న్నేమంటి తనూజ! యోడవు గదా నా కూన! నా తండ్రి! రా
వన్నా! యంచు శిరంబు మూర్కొని నిజాంకాగ్రంబుపై నిల్పుచున్
గన్నీ రొల్కఁ గవుంగిలించెఁ దనయున్ గారాముతోఁ దల్లి దాన్. 709

వ. ఇట్లు పరమసంతోషు లై. ఘోషజను లా రేయిఁ గాళిందీతటంబున నాఁకలి నీరు వట్టుల డస్సి, క్రుస్సి, గోవులుం దారు నుండ, నగణ్యం బగు న య్యరణ్యంబున నొక్కఁ దవానలంబు పుట్టి, చుట్టుకొని, నడురేయి నిద్రితం బైన వ్రజంబుమీఁదఁ గదిసిన, నదిరిపడి, లేచి, దందహ్యమాన దేహు లైన సకలజనులును మాయా మనుజ బాలకుం డైన హరికి శరణాగతు లై, యి ట్లనిరి. 710

—: గో గోప గోపికాసంఘమును గార్చిచ్చు చుట్టుకొనుట :—

మ. అదె వచ్చెన్ దవవహ్ని ధూమకణ కీలాభీల దుర్వార మై
యిదె కప్పెన్ మము నెల్ల వారి నిటమీఁ దేలాగు రక్షింపు నీ
పదపద్మంబులు గాని యెం డెఱుఁగ మో పద్మాక్ష! యో కృష్ణ! వ్రమొ
క్కెద మో రామ! మహాపరాక్రమ! దవాగ్నిన్ వేగ వారింపవే. 711

క. నీ పాదంబులు నమ్మిన, నాపద లెక్కడివి జనుల కత్యుగ్ర మహా
దీపిత తాపజ్వలనము, పై బడకుండెడు విధంబు భావింపఁగదే. 712

వ. అని ఘోషించు ఘోషజనులం గరుణించి, య ప్పద్మలోచనుం డగు ననంతుం డనంతశక్తియుతుం డై, గహనంబు నిండిన దావదహనంబు పానంబు చేసిన, విజయగానంబు దశదిశల నిగిడె.

అధ్యాయము— ౨౮

అంతఁ గృష్ణుండు గోగణ జ్ఞాతి సమేతుం డై, మందయానంబున మందకుం జనియె. ఇట్లు రామకేశవులు గోపాల వేషంబులఁ గ్రీడించు సమయంబున, 713

—: గ్రీష్మర్తు వర్ణనము :—

సీ. దినము లంతంతకు దీర్ఘంబు[1] లై తోఁచె దిననాథుఁ డుత్తరదిశఁ జరించె
నాఁడు నాఁటికి నెండ [2]నవ్య మై ఘన మయ్యె వెచ్చని గాడ్పులు విసరఁ జొచ్చె
మేదినీరేణువుల్ మింట సంకుల మయ్యె నేఱులుఁ గొలఁకులు నిగిరిపోయెఁ
బానీయశాలలఁ బథికసంఘము నిల్చెఁ జప్పరంబుల భోగిచయము డాఁగెఁ

1. లయ్యెండె (హ.) 2. నవకమై (క.ట.ప.)

ఆ. దరులు [1]లతలుఁ గుసుమదళములతో వాడె
మిథునకోటికి రతి మెండు దోఁచె
నఖిలజంతు భీష్మ మైన గ్రీష్మము రాకఁ
[2]గీలి యడవులందుఁ గేలి సలిపె. 711

ఆ. వాఁడి రుచులు గలుగువాని వేఁడిమి గ్రీష్మ
కాలమందు జగము గలయఁబడియె
బ్రహ్మ జనులకొఱకు బ్రహ్మాండఘటమున
నుష్ణరసముఁ దెచ్చి యునిచె ననఁగ. 715

వ. ఇట్లాభీలం బైన నిదాఘకాలంబు వర్తింప, బృందావనంబు రామగోవింద మందిరం బైన కతంబున, నిదాఘకాల లక్షణంబులం బాసి, నిరంతర గిరినిపతిత నిర్ఝరశీకరపరంపరాభాసిత పల్లవిత కుసుమిత తరు లతం బయ్యును, దరు లతా కుసుమపరిమళమిళిత మృదులపవనం బయ్యును, పవనచలిత కమలకహ్లార సరోవర మహాగభీర నదీహ్రదం బయ్యును, నదీ హ్రద కల్లోల కంకణ ప్రభూత పంకం బయ్యును, బంకసంజనిత హరితాయమాన తృణనికుంజం బయ్యును, జనమనోరంజనం బైన వసంతకాల లక్షణంబులు గలిగి, లలిత మృగ పక్షి శోభితం బై యొప్పుచుండె. మఱియు నందు, 716

క. పికముల కోలాహలమును, శుకసంఘము కలకలంబు సుభగ మయూర
ప్రకరము కేకారవ మళి, నికరము రొదయును జెలంగె నెఱి న య్యడవిన్. 717

క. ఆతత యమునాసరసీ, జాత తరంగాభిషిక్త జలరుహ గంధో
పేతానిల మడఁచె నిదా. ఘాతత దావాగ్నిపీడ న వ్వన[3]మలరన్. 718

వ. ఇట్లామని కందువతెఱంగు గల్గి, సుందరం బైన బృందావనంబునకు బలకృష్ణులు గోవుల రొప్పికొని చని, గోపులుం దారును నొండొరులతో నగుచుఁ, దెగడుచుఁ, జెలంగుచుఁ, దలంగుచుఁ, జిఱుజిఱుం దిరుగుచుఁ, దరులసందుల నుఱుకుచు, దాగుఁడు మూఁత లాడుచుఁ గీతంబులు వాడుచు, వేణునాదంబులు ఘటియింపుచు, నటియింపుచు, గతులుదప్పిన క్రియ నొఱగుచుఁ, గుప్ప లుఱుకుచుఁ, జప్పట్లు వెట్టుచుఁ, గందుకంబులఁ దట్టుచు, నుప్పరం బెగసి, [4]దర్దురంబులచందంబున దాఁటుచు, నామలక బిల్వాది ఫలంబుల మీటుచుఁ, గుట విటపంబులు గదల్చుచు, మృగంబుల నదల్చుచుఁ, బెరల రేఁపుచు, [5]మధుమక్షికలఁ జోపుచుఁ, దేనియలు ద్రావుచు,

1. తరులు కుసుమచయము (హ.) 2. కలిగి యడవులందు (హ.) 3. మందున్ (తం.వా.)
4. మర్కటంబుల (త.) 5. మక్షికముల (హ.)

సొమ్మసిలంబోవుచు, గురు శిష్య కల్పనంబులం బనులు నేయుచుఁ, గాకపక్షధరు లై, ముష్టియుద్ధంబుల డాయుచు, బన్నిదంబులు చఱచుచు, బులుఁగుల భంగి నఱచుచు, బహురూపంబులఁ బన్నుచు, నెగిరి తన్నుచు, నేవ్యనేవక మిత్రామిత్ర భావంబులు వహించుచు, నుత్సహించుచు, మఱియు ననేకవిధంబులఁ గ్రీడించిరి. అందు. 719

క. మా పాలికి బలకృష్ణులు, భూపాలకు లంచు నెగిరి బొబ్బ లిడుచు నా
గోపాలురు మోతురు ప్రమ, దాపాదకు లగుచు వల్లికాందోళికలన్. 720

క. గోపకు లందఱు నాడుచు, దీపింపఁగ రామ వాసుదేవుల వెనుకన్
బై పడి పాఱక గాయక, రూపంబులఁ బొగడుదురు నిరూఢాత్మకు లై. 721

క. ప్రీతిన్ గోపకు లందఱు, గీతంబులు వాడఁ దరుల క్రిందను నగుచున్
జేతులు త్రిప్పుచు వెడవెడఁ, బాతర[1]లాడును యశోద పాపం డడవిన్. 722

మ. జలజాక్షుండును రాముఁడున్ నటనముల్ సల్పంగ గోపాలమూ
ర్తులతో వారలఁ గొల్చి నిర్జరులు సంతోషించి వేణుస్వనం
బులు గావించుచుఁ గొమ్మ లూఁదుచు శిరంబుల్ ద్రిప్పుచున్ బాడుచున్
వలనొప్పన్ వినుతించి రప్పుడు నటుల్ వర్ణించు చందంబునన్. 723

వ. ఇట్లు రామకృష్ణులు నదనదీ తీరంబులఁ, గొలంకుల సమీపంబుల, గిరుల చేరువల, నెలయేఱుల చెంతల, మడువుల కడలఁ, బొదరు నీడలఁ, బసిమిగల కసవుజొంపం బులఁ బసులను మేపుచుండఁ, బ్రబలంబుం డను రక్కసుం డుక్కుమిగిలి, గోపాల రూపంబున వచ్చి, వారల హింసనేయం దలంచుచుండ, న య్యఖిల దర్శనుం డగు సుదర్శనధరుం డెఱింగియు నెఱుఁగని తెఱంగున, 724

-: బలభద్రుండు ప్రలంబాసురుని వధించుట :-

క. ఆ రాముని సహజన్ముఁడు, రా రమ్మని వానిఁ జీరి రాకన్ బోకన్
గారాము చేసి మెల్లన, బోరామి యొనర్చెఁ బిదపఁ బొరిగొను కొఱకున్. 725

వ. ఇట్లు ప్రలంబునితోఁ జెలిమి సేయుచుఁ, గృష్ణుండు గోపాలకులకు నిట్లనియె.

ఆ. మనకుఁ బ్రొద్దువోదు మన మిందఱము రెండు
గములవార మగుచుఁ గందుకముల
శిలల గుఱులు చేసి చేరి క్రీడింతము
రండు వలయు జయపరాజయములు. 727

1. లాడఁగ (వా.)

వ. అని యిట్లు పలికి, తానును బలభద్రుండును, బెన్నిద్దు లై, యితర వల్లవు లెల్ల నుద్దించుకొని చిఱు ద్దు లై వచ్చిన సమయంబున విభజించికొని, రెండుగములవా రై, మార్గంబులందుఁ దృణ దారు శిలా కల్పితం బగు గుఱు లొడ్డి, కందుక శిలాది ప్రక్షేపణంబుల, లక్ష్యంబులు దాఁక వై చి, జయ పరాజయ నిర్ణయంబులు గైకొని, వాహ్య వాహక లక్షణంబులఁ జేతలను నిర్జితులు చేతుల వహించి, క్రీడించుచు, బలరామునికి వాని చందంబు రహస్యంబున నెఱిఁగించి, [1]పసుల వెల్చుచు, భాండీరకం బను వటంబుఁ జేరిరి. ఆ క్రీడయందుఁ బిదపఁ గృష్ణుని శ్రీదామనామధేయుం డై న గోపకుఁడు వహించె.భద్రసేనుండు వృషభు నెక్కించు కొనియె. బలభద్రుండు ప్రలంబు నారోహించె. అపుడు, 728

మ. వనజాక్ష బలిమి బలాఢ్యుఁడు తృణావర్తుండు ము మింటికి గొనిపోఁ జాలక చిక్కినాఁ డతని నాకు మోవరా దంచు నా దనుజారిం గొనిపోఁ దలంపక వడి దై త్యేఁ డ య్యాటలోఁ గొనిపోయె [2]గుటిదాఁటి రాము నఖిలక్రూరక్షయోద్దాముని. 729

వ. ఇట్లు క్రీడాకల్పిత వాహనుం డయిన ప్రలంబుండు బలభద్రునిం గొనిపోవుచు.

మ. గురు శై లేంద్రసమాన భారుఁ డగు నా గోపాలకు మోవలే క రయోద్రేకము మాని దై త్యుఁడు నరాకారంబు సాలించి భీ కర దై త్యాకృతి నేగె హేమ కటకాకల్పంబుతో రాముతో మురువొప్పంగఁ దటిల్ల తేందుయుత జీమూతంబు చందంబున. 731

ఉ. మోసములేక వాని పెనుమూఁపున నుండుచు నా హలాయుధుం డా సమయంబునం గనియె హాటకరత్న కిరీట కుండలో ద్భాసిత మస్తకు భృకుటి భాసుర దారుణనేత్రు నుగ్రదం ష్ట్రాసహితుం బ్రలంబు సురశౌర్యవిలంబు మదావలంబునిఁ. 732

వ. కని నక్తంచరుం డని యించుక శంకించి వెఱవక, 733

క. కడువడిఁ దను [3]బెనఁగొని వడిఁ, జనియెడు దనుజు శిరము వ్రయ్య హలధరుం డడరి పటు చటులతర మగు, పిడికిట వెస విసరిపొడిచె బిఱుసున నలుక. 734

క. హలధరు బలు పిడికిటిహతిఁ, దల పగిలిన రుధిరజలము తనువివరములం దొలఁక మొఱ యిడుచు దనుజుఁడు, బలరిపు పవినిహత నగము పగిదింబడియెఁ.

1. పసులంబిల్చుచు (హ.) 2. గిరి (హ.) 3. వెసగొనిచని, యెడుదనుజుని శిరము పగల నెగిరి (హ.) నిరీక్ష్య తద్వపు రల మంబరేచరస్...రుషాహర చ్ఛిరసి దృఢేన ముష్టినా (18-28)

మత్తకోకిల. మేలు మేలు గదయ్య ! రాముఁడు మేటిరక్కసు నొక్కనిఁ
నేలఁ గూలిచె నొక్కపోటున నేఁడు విస్మయ మంచు గో
పాలకుల్ కని చచ్చి వచ్చిన భ్రాతఁ గన్న విధంబునఁ
జాల దీవెన లిచ్చి రాముని [1]సంస్తుతించిరి వేడుకఁ. 736

క. బలవంతుఁ డగు ప్రలంబుఁడు,బలు ముష్టిఁ నిహతుఁ డైన బ్రతికితి మనుచుఁ
బలసూదనాది దివిజులు, బలుపై గుసుమములవానఁ బరఁగించి రొగిఁ. 737

అధ్యాయము – ౨౯

—: శ్రీకృష్ణుండు దావాగ్ని మ్రింగి గోపక గోసంఘమును గాపాడుట :—

వ. ఇట్లు గోపకులు క్రీడింప, గోవు లంతంతఁ గాంతారంబున వింతకసవులు మెసవుచు, మేఁతవడి నొం డడవికి దూరంబు చని, యందు దవదహన పవన సంస్పర్శంబు సైరింపక, కంపించి దప్పి నొప్పునెడి ఘోషించిన. 738

శా. ఆగోపాలకు లందఱుం బసుల కు య్యాలించి కౌమార కే
ళీ గాఢత్వము మాని గోఖుర రదాళి చ్ఛిన్న ఘాసంబుతో
బాగై యున్న పథంబునం జని దవాపన్నంబు గాకుండ వే
వేగఁ గోగణముఁ మరల్చి రటవీ వీథిఁ జవం బొప్పఁగఁ. 739

క. జలధర గభీరరవమున, నళినదళాక్షుండు దమ్ము నామాంకములఁ
బిలిచిన విని ప్రతిఘోషణ, ములు చేయుచు పసులు దిరిగె ముదమున నధిపా!

వ. అంత న వ్వనంబున దైవయోగంబునఁ గార్చిచ్చు పుట్టి, బిట్టు విసరెడి కరువలి వలన మిన్నుముట్ట మిట్టిపడి గట్టు చెట్టునక దరికొని పట్టి కాలుచుఁ జుట్టుకొని పఱవంగని, పల్లటిల్లిన యుల్లంబుల వల్లవు లెల్లఁ దల్లడిల్లి, సబలుం డైన హరికి మృత్యుభీతుల రీతిం జక్రమొక్కి యిట్లనిరి. 741

క. అభ్రంకష ధూమాయిత, విభ్రాంత మహా స్ఫులింగ విస రోగ్ర శిఖా
విభ్రష్ట దగ్ధలోకా, దభ్రం బై వచ్చెఁ జూడు దవశిఖి కృష్ణా ! 742

శా. నీ చుట్టాలకు నాపదల్ గలుగునే నే మెల్ల నీ వార మ
న్యాచారంబు లెఱుంగ మీఱుఁడవు మా కాభీల దావాగ్ని నేఁ
డే చందంబున నింక దాఁటుదుము మ మ్మీక్షించి రక్షింప వ
న్నా ! చంద్రాభ ! విపన్నులఁ శిఖివితాన చ్ఛన్నులఁ ఖిన్నులఁ. 743

వ. అని మఱియును. 744

1. సత్కరించిరి (హ.)

ఉ. బంధుజనంబుచేత నిటు ప్రార్థితుఁ డై హరి విశ్వరూపుఁ దో
బంధువులార! మీ నయనపంకజముల్ ముకుళింపుఁ డగ్ని నీ
సంధి నడంతు నే ననినఁ జక్కన వారలు నట్ల నేయుడున్
బంధుర దావపావకముఁ బట్టి ముఖంబునఁ ద్రావె లీలతోన్. 745

వ. ఇట్లు నిజయోగ వై భవంబున దావదహనంబు పానంబు చేసి, నిమిషమాత్రంబున గోపకుల నందఱను భాండీరక వటసమీపంబునకుం దెచ్చి విడిచిన, వారును వికసిత నయనకమలు లై, కృష్ణుని యోగమాయా ప్రభావంబున నెరగలిచిచ్చు మ్రగ్గెనని, [1]యగ్గించుచుఁ దమ మనంబులందు. 746

క. కార్చిచ్చార్చు పటుత్వము, నేర్చునె నరుఁ డొకఁడు శౌరి నేఁ డిదె కార్చి
చ్చార్చి మనల రక్షింపఁగ, నేర్చె నితం డజుఁడొ హరియొ నిటలాక్షుండో. 747

వ. అని వితర్కించిరి. అంతఁ గృష్ణుండు సాయాహ్నసమయంబున రామసహితుం డై వంశనాళంబు పూరించుచు, గోపజేగీయమానుం డై, గోష్ఠంబుఁ బ్రవేశించె. అప్పుడు. 748

క. కమలాక్షు నొద్ద నుండని, నిమిషము యుగశతము గాఁగ నెగడిన గోప
ప్రమదలు సంభ్రమమున నా, కమలాక్షునిఁ జూచి ముదముఁ గనిరి మహీశా!

వ. ఆ సమయంబున గోపకు లిండ్లకడ నున్న వృద్ధ కాంతాజనంబులకు రామకృష్ణుల చిత్రచరిత్రంబులు చెప్పిన విని, వారు వారినిఁ గార్యార్థు లై వచ్చిన వియచ్చర వరు లని తలంచిరి. అంత, 750

అధ్యాయము—౨౦

—: వర్షర్తు వర్ణనము :—

సీ. పూర్వవాయువులు ప్రభూతంబు లై వీచెఁ బడమట నింద్రచాపంబు దోఁచె
పరివేషయుక్తమై భానుమండల మొప్పె మెఱుము లుత్తరదిశ మెఱవఁదొడఁగె
దక్షిణగాము లై తనరె మేఘంబులు జలచరానీకంబు సంతసించెఁ
జాతకంబుల పిపాసలు కడపలఁ జేరెఁ గాంతారవహ్నుల గర్వ మడఁగె

ఆ. నిజ కరాళివలన నీరజబంధుండు
దొల్లి పుచ్చుకొన్న తోయ మెల్ల
మరల నిచ్చుచుండె మహి కర్షకానంద
కంద మైన వాన కందు వందు. 751

1. యొఱఁగించుచు (హ.)

వ. వర్షాకాల భుజంగుఁడు, హర్షముతో నిడిన నవ నఖాంకము లని యు
త్కర్షింప భూమి సతిపై, కర్షక హలరేఖ లమరె గహనాంతములఁ. 752

క. చెలువుఁడు ప్రావృట్కాలుఁడు, పొలసినఁ బులకించు భూమి పులకము లనఁగా
మొలచి తలలెత్తి నిక్కుచు, సలలితగతి జాలువాఱె సస్యము లధిపా! 753

వ. మఱియుం, జటుల పవనచలితంబు లై పన్ని, మిన్ను దన్ని, లెక్కలకు మిక్కిలి యై, ఱెక్కలు గల నీలగిరుల సిరుల మీఱి, కాఱుకొని తెఱపి పడక, నిబిడంబు లై, శిశిరకిరణ తరణి మండలంబుల చొప్పు దప్పించి, విప్పు కలిగి, చదలు గప్పిన నీలమేఘుంబులును, మేఘవిముక్తంబులై జలదసమయ విటుండు సరస గతి ధరణీసతి యురమ్మున దర్పించి, నేర్పున సమర్పించు కర్పూర ఖండంబుల వడువునఁ బుడమిం బడు కరకలును, గరకానుగతంబు లై యసిత భోగిభోగం బుల బాగున, నీలమణి మాలికావిశేషంబుల విధంబున నెడపడక పడు సలిల ధారలును, ధారాధర విగళిత విమల సలిలంబులం దోఁగు మదజలాభిషిక్త మాతంగంబుల సొబగున నుండు కొండలును, గొండల తుదలనుండి గండశైలం బులపైఁ బడి వికీర్యమాణంబు లగు గిరినిర్ఝరంబుల శీకరంబులును, శీకరపరం పరలఁ [1]జొదుగులు మదుగులు గొనఁ బిదపిద నగుచుఁ జిదుకు చిదుకు మను రొంపులును, రొంపులు గ్రొచ్చి క్రచ్చఱ నుచ్చలితంబు లై పఱచు వఱదలును, వఱదలవలన మెదలి కదలి పాఱెడి యేఱులును, నేఱుల వెంట గఱులుద్రిప్పుచు గములు గొని క్రొన్నీటి కెదురునడచు మీనంబులును, మీననయనల మేనుల మెఱుంగు సొంపుపెంపు నైరింపక కంపించి, సురిఁగి తిరిగి చనియెడికరణి మేఘ మధ్యంబులోఁ బొలసి, మలసి,నిలువక మరలిచను గ్రొమ్మెఱుంగులును, మెఱుం గుల పగిది మగువలు పురుషులం దగిలి నిలువ రని జనుల కెఱుంగ నలువ మొఱ యిడిన తెఱంగున మొరయు నుఱుములును, నుఱుముల కులికిపడక కికురు పొడుచుచు బించెంబులు కొంచెంబులు నేయక, విప్పి దెప్పరంబుగ రొప్పుచు నర్తనంబులు నేయు మయూరంబులును, మయూర ఘోషంబులు భీషణంబు లై చెవులకు సోఁక ననూనంబు లైన మానంబుల నాసలుచెడి, యొండొరులకుం గ్రిందుపడి క్రందుకొను విరహిజనులును, జనులకు రేపు మాపు నిరూపింపరాక మాలతీ కుసుమవిసర వికసన విదితావసానంబు లగు దుర్దినంబులును, దినావసాన సమయంబున మినుకు మినుకు మని మెఱచుచుం దిరుగు ఖద్యోతంబులును, ఖద్యోత సందర్శనంబు గోరుచు నుడుగక విడువక కురియు జడిం బడి,వలిగొని వడంకుచు నశనయత్నంబుల వర్జించి, ఖర్జూర జంబూఫల భక్షణంబుల దేహ

1. చొదుకులు మదుకులు (తం.వా.)

సంరక్షణంబు లాచరించు వనచరులును, వనచరానందకారిణు లయి వారరమణుల రుచి ననవరత భుజగసమేత లగు కేతకులును, గేతకీ కదంబయూథికా కుటజ కుసుమ పరిమళ మిళితంబు లగు విపినమార్గంబులును, మార్గనిరోధంబు లగుచుం బెరిగి రసికంబులై పసరుడాలు గలుగుచు [1]హరిన్మణి కిరణ పుంజంబుల భంగి రంజిల్లి తొంగలించుచు, జొంపంబులు గొనిన కసవులును, గసవులు మెసవి మిస మిస తనువులు మెఱయ, వలుదపొదుగుల బరువున గదలక నిలిచి, నెమ రమర నిడు ధేనువులును గలిగి, ధేనువ్రజంబు కైవడి పయఃకణ మనోహరం బై, హరకరంబు భంగి పరిపూర్ణ సారంగ భాసురం బై, సురగిరి చెలువున [2]హరి శరాసన విభీషణం బై, విభీషణ హృదయంబు పోలిక బ్రకటిత హరిశబ్ద వైభవం బై, భవపూజనంబు చందంబున నింద్రగోపాది విభవజనకం బై, జనక యాగంబు భాతి సీతాప్రకరణాలంకృతం బై, కృతయుగంబు సొంపున బహు వర్షంబు నై వర్షాగమంబు వచ్చె. అందు, 754

క. వాడక వ్రాలక తెవులులఁ, గూడక తగ నల్లగెఱలు కొని నవకము లై
చూడఁగ భద్రము లగుచున్, వీడెన్ సస్యంబు లిడుమ వీడెం బ్రజకున్. 755

క. జీవనము చాలఁ గలిగియుఁ, గావరమున మిట్టిపడని ఘనునిక్రియ నదీ
జీవనములు నొర జలనిధి, ప్రావృట్కాలమున డిందుపడియుండె నృపా! 756

శా. ఆ వర్షాగమమందు గోవుల నరణ్యాంతంబులన్ మేపుచున్
గోవిందుండు ప్రలంబవైరియుతుఁడై గోపాలవర్గంబుతోఁ
బ్రావీణ్యంబునఁ గందమూల ఫలముల్ భక్షింపుచున్ మంజుల
గ్రావాగ్రంబులఁ బ్రీతిఁ జల్లి గుడిచెన్ గాసారతీరంబులన్. 757

వ. ఆ సమయంబున. 758

సీ. విశ్వమోహన మైన వేణునినాదంబు సరస గంభీర గర్జనము గాఁగ
మహనీయ నిర్మల మందహాసద్యుతి లలిత సౌదామినీ లతిక గాఁగఁ
దలచుటు బాగునఁ దనరు పించపుదండ శై లభేదను శరాసనము గాఁగ
గరుణా కటాక్షవీక్షణ సుధావర్షంబు సలిలధారా ప్రవర్షంబు గాఁగ

తే. జాడ నేతెంచు గోపాలజన మునీంద్ర
చాతకంబుల దురవస్థఁ జక్కఁజేసి
కృష్ణమేఘుంబు బహు[3]తర కీర్తి నొప్పె
విమల బృందావ నాకాశవీథియందు. 759

1. పద్మరాగ (హ.) 2. హర (హ.) 3. రత (హ.)

క. గోవుల వృషవత్సంబుల, వావిరిఁ బూజించి పిదప వర్షాకాల
శ్రీవనితను బూజించెను, శ్రీవల్లభుఁ డయ్యు గోపశేఖరుఁ డధిపా! 760

వ. ఇట్లు కృష్ణుండు విహిత విహారంబుల వర్షాకాలంబుఁ బుచ్చె అంత, 761

—: శరదృతు వర్ణనము :—

క. జొంపములు గొనియె వనములు, రొంపు లిగిరె నెమలిగముల రొద లుడిగె నదుల్
పెంపులకుఁ బాసె నుఱుముల, శంపల సంపదలు మానె శారదవేళన్. 762

వ. మఱియు, జీవనంబుల విడిచి,విమల జ్ఞానవశంబున ముక్తు లగు పురుషరత్నంబుల చెన్నునఁ జెన్నువదలి, మిన్నువిడిచి, వాయువశంబు లై, వెల్లివిరిసి చను మేఘుంబులును, మేఘపటల రహితంబును, గలశభవముని సహితంబును నై, విజ్ఞానదీప విలసితం బగు యోగిహృదయంబు చందంబున శుభ్రం బైన యభ్రంబును, నభ్రంబున నీలదుకూల వితాన సంయుక్త ముక్తాఫలంబుల వడువున నెగడు నుడుగణంబులును, నుడుగణమయూఖంబు క్రొవ్వు లువ్వెత్తుగొని నివ్వటిల్లుచు,బహ్మాండకరండ కర్పూర ఖండాయమానంబులగు చంద్రకిరణంబులును, జంద్రకిరణ [1]సంస్పర్శనంబున సగర్భంబు లై భూమికి దుర్భరంబు లగుచు నిండి పండి హలిక కర నిశిత లవిత్ర ధారా సంరంభంబుఁ దలంచి, తల్లడిల్లి, వెలవెలం బాఱుచుఁ దల్లి యగు విశ్వంభరకు మునుకొని, ప్రణతంబు లై వణంకుచు, నెఱుఁగ మొఱయిడుచున్న పెంపున సంపన్నంబు లయిన యెన్నుల వ్రేఁగున వ్రాలి, గాలిం దూలుచు, మర్మర[2]ధ్వనుల సారస్యంబు లగు కలమాది సస్యంబులును,సస్యమంజరీ పుంజంబులు గొంచక చంచువులఁ ద్రుంచి, కబళించి, పిల్ల పెంటి తండంబులం గూడి,కడుపులు నిండ మెక్కి, వికవిరిసి, చొక్కుచుఁ ద్రిక్కలుకొని, మహోత్తుంగ సమంచిత మంచప్రదేశంబు లెక్కి సంచరించుచు, నెన్నుల కావలియున్న యన్నుల కెమ్మోవులు బింబఫలంబు లని కఱచి, తత్కరస్ఖాలనంబుల నులికిపడి, యెగసి చను శుకనికర కలకలంబులును, కలహంస కోక సారస కోలాహల మండితంబు లై, నిండి నిర్మలజలంబులు గల జలాశయంబులును, జలాశయంబుల జలము లనుదినము నిగుర గృహములం బ్రతుకు దినములు సనుట యెఱుంగనిమనుజులగమనికం దిరుగుజలచరములును, జలచర హృదయముల బెగడుగదుర డొంకి యింకిన నదులును, నదులందుఁ

1. సమ్మర్శనంబున (హ.) 2. ధ్వని సారస్యంబులు (?)

గర్భాగారమండపంబుల తెఱంగున, మణికుట్టిమంబుల మాడ్కిని, సౌధ సోపాన మార్గంబుల జాడను విలోకితంబు లగు నూతన నైకతంబులును, నైకత ప్రదేశంబుల నుదయవేళ నిత్యకర్మానుష్ఠాన నిరతు లగు మునులును, మునికన్యకా కరకలశ సలిలాభిషిక్త మూలంబు లగు తపోవన బాలరసాల సాలంబులును, సాలవిటపి వాసంతికా కుంజపుంజంబుల తఱుచున నిముడుకొని, దినకర కిరణములకుం గరువలికిం జొర వెఱవుపడని వనములును, వనములం దరుల కొమ్మలు నాకలంబులు నేకలంబు లై మెసంగి, మసరుకవిసి, క్రొవ్వి, కొమ్మల కొనల నూది, యేటిదరులు త్రవ్వి, చిమ్మి, క్రుమ్మి, కోరాడెడి వనగజంబులును, గజకుంభ కనకకుంభ రుచిర కుచభార భీరుమధ్య సమంచిత లగు చెంచితలును, జెంచితల క్రూరమ్ములగు వాలమ్ముల సారమ్ములు చెడి, [1]ఖేదంబునఁ బాదంబులు దొట్రుపడఁ బెను[2]గాధంబులం బడు వరాహ పుండరీకంబులును,బుండరీక కుముద కురంటకాది కుసుమ మకరందంబు గ్రోలి, తేలి, సోలి, వ్రాలి, మహాహంకృతుల ఝంకృతులు సేయు తేఁటి కదుపులును, గదుపులం గలయక యెడగలిగి, మదమున నదను పద నెఱింగి, మదనమార్గణ ప్రేరితంబు లై, పెంటితుటుముల వెంటం జని, యొండొంటి గెంటించుచుఁ దగుల నెక్కి గర్భంబులు నెక్కొఱలుపు మృగ వృషభరాజంబులును గలిగి, రాజరాజ గృహంబుపగిది విలసిత కుంద పద్మ సౌభాగ్యం బై, భాగ్యహీను కర్ణంబు రేఖ నభ్రత నీలకంఠశబ్దంబై, శబ్ద శాస్త్రవేది హృదయంబు బాగున [3]విశద ప్రకాశాభిరామం బై, రామ సంగ్రామంబు కైవడి బాణాసనాలంకృతం బై, కృతాంత హృదయంబు కరణి నపంకం బై పంకజాసనుగేహంబు సొంపున రాజహంసవిరాజమానం బై, మానధనుని చరిత్రంబు సొబగున నకల్మష జీవనం బై, వననిధి పొలుపున సమ్మిళిత భూభృద్వాహినీ సంకులం బై, కులవధూరత్నంబు చెలువున నదృష్ట పయోధరం బై, ధరణికిం దొడ వగుచు శరత్కాలంబు వచ్చె. అందు, 763

క. వాజుల నీరాజనములు, రాజుల జయగమనములును రాజిత లక్ష్మీ
పూజలు దేవోత్సవములు, రాజిల్లెను జగతియందు రాజకులేంద్రా ! 764

క. చేగ గల చెఱుకువింటను, బాగుగ నీలోత్పలంబు బాణంబుగ సం
యోగంబు చేసి మదనుఁడు, [4]వేగిరమున విరహిజనుల [5]వేఁటాడె నొగిన్. 765

1. బెడిదంబున (హ.) 2. గాదంబులంబడు (తం.చ.); గాతమ్ములం (వా.ద.) 3. విశ్వ (తం.వా.) 4. వేగంబున (హ.వా.) 5. వేఁటాడించెన్ (హ.తం.)

అధ్యాయము - ౨౧

వ. ఇట్లు భాసురంబు లై న శరద్వాసరంబుల గోవిందుండు గోపబృందసమేతుం డై, బృందావనంబునం బసులఁ బొసంగ మేపుచు, 766

సీ. కర్ణావతంసిత కర్ణికారప్రభ గండభాగద్యుతిఁ గడలుకొలుప
భువనమోహన మైన భ్రూ విలాసంబుతో వామభాగానత వదన మొప్ప
నపసవ్యకర మృదులాంగుళీ చాతురీ షడ్జధ్వనికి మర్మసరణిఁ జూప
డాకాలిమీఁద నడ్డము సాచి నిల్పిన పద నఖద్యుతి భూమిఁ బ్రబ్బికొనఁగ

తే. మౌళిపింఛము కంఠదామమును మెఱయ
విలసిత గ్రామముగ నొక్క వేణువందు
బ్రహ్మగాంధర్వ గీతంబు పరఁగఁ జేసెఁ
జతుర నటమూర్తి గోపాల చక్రవర్తి. 767

వ. ఇట్లు హరి వేణునాదంబు పూరించిన, మారవికార హేతు వగు తద్గీతం బాలించి, సిగ్గులు సాలించి, మక్కువలు చెక్కొ త్త, గోపిక లోపికలు లేక, తమ తమ పొత్తుక త్తెలుం దారును, దత్తరంబున బదుగురు, నేగురుం దుటుములుగొని, జిలిబిలి ముచ్చటలకుం జొచ్చి, తమలోన. 768

మ. శ్రవణోదంచిత కర్ణికారములతో స్వర్ణాభ చేలంబుతో
నవతంసాయిత కేకి పింఛకముతో నంభోజ దామంబుతో
స్వవశుం డై మధురాధరామృతముచే వంశంబుఁ బూరింపుచు
న్నువిదా ! మాధవుఁ డాలవెంట వనమం దొప్పారెడిం జూచితే. 769

శా. రావే సుందరి ! యేమె బోటి ! వినవే రాజీవనేత్రుండు బృం
దావీథిఁ దగ వేణు వూఁదుచు లస త్సవ్యానతాస్యంబుతో
భ్రూవిన్యాసము లంగుళీక్రమములం బొల్పార షడ్జంబుగాఁ
గావించెఁ నటుభంగి బ్రహ్మ మగు దద్గాంధర్వ సంగీతముఁ. 770

క. తలఁకెను గొబ్బునఁ జిత్తము, నళినాక్షుని మధుర వేణునాదము నా వీ
నులు సోఁకి నంత మాత్రన, చెలియా! యిఁక [1]నెట్లు వెరవు చింతింపఁగదే. 771

క. నాతోడ వెఱవ వలదే, నాతోడనె కొనుచుఁ బోయి నళినదళాక్షుఁ
నీతోడుతఁ బలికించెద, నీతోడి జనంబు మెచ్చ నీతోడు సుమీ. 772

1. నేటివెఱపు (హ.)

వ. అని పెక్కుభంగుల నోర్తొత్తె నుద్దేశించి పలుకుచు, గోపసుందరులు బృందావనంబునకు గోవిందుని కెదురు చని,పరమానందంబున నతనిం దమమనంబులఁ బ్రతిపదంబును నాలింగనంబు చేసినవార లగుచు, రామకృష్ణుల నుద్దేశించి. 773

మ. నవ [1]గోష్ఠానక రంగమందుఁ బరమానందంబుతోఁ జూడఁ బ
ల్లవ నీలోత్పల పించ పద్మదళమాలా వస్త్రసంపన్ను లై
కవ యై వేణువు లూఁదుచున్ బహు నటాకారంబులఁ గేళితాం
డవముల్ చేసెద రీ కుమారకులు వేడ్కఁ గామినుల్ గంటిరే ! 774

క. ఓ చెలువలార ! వినుఁడీ, వాచాశక్తకంబు లేల వర్ణింపంగా
లోచనముల కలిమికి ఫల, మీ చెలువుర‌ఁ జూడఁగలుగు టింతియ సుండీ. 775

వ. అని పలికిరి. అందుఁ గొందఱు గోవిందు నుద్దేశించి, 776

మ. ఒనరఁ బ్రేతల కించుకేనియును లేకుండంగ గోపాలకృ
ష్ణుని కెమ్మోవి సుధారసంబుఁ గొనుచుఁ జోద్యంబుగా మ్రోయుచుఁ
దన పర్వంబులు నేత్రపర్వములుగా దర్పించెఁ బూర్వంబునఁ
వనితా ! యెట్టి తపంబు చేసెనొకొ యీ వంశంబు వంశంబులోఁ. 777

మ. ముదితా ! యే తటినీ పయఃకణములఁ ముఁ వేణు వింతయ్యె నా
నది సత్పుత్రునిఁ గన్న తల్లిపగిదిఁ నందంబుతో నేఁడు స
మ్మద హంసధ్వని పాటగా వికచ పద్మశ్రేణి రోమాంచ మై
యెదవఁ తుంగ తరంగహ స్త నటనోద్యోగంబుఁ గావింపదే. 778

క. నలినోదరు భక్తునిఁ గని, కులజులు నందాశ్రుజలము గురియుపగిది మ్రాఁ
కులు పూఁదేనియ లొలికెడు, నలినాక్షునిచేతి వంశనాళము మ్రోఁతఁ. 779

శా. నా మోసంబున కెద్ది మేర వినవే నా పూర్వజన్మంబులఁ
లేమా ! నోములు నోఁచుచో నకట ! కాళిందీతటిఁ వేణు వై
భూమిఁ బుట్టెద నంచు గోరఁ దగదే బోధిల్లి యట్లైన నీ
బామం దిప్పుడు మాధవాధర సుధాపానంబు గల్గుం గదే. 780

క. కాళిందీ కూలంబున నాళీ యీ నందతనయు నధరామృతముఁ
గ్రోలెడి వేణువ నగు నో, మేలాగున నోమవచ్చు నెఱిఁగింపఁగదే. 781

క. వనితా ! కృష్ణుఁడు నల్లని, ఘన మనియుఁ వేణురవము గర్జన మనియుఁ
మనమునఁ దలంచి రొప్పుచు, ననవరతము నెమలితుటుము లాడెడిఁగంపే. 782

---

1. గోష్ఠానక (హ.)

క. గిరిచర మిథునము లోలిఁ, బరికింపఁగ గృష్ణపాద పద్మాంకిత మై
సురరాజు నగరికంటెను, దరుణీ! బృందావనంబు తద్దయు నొప్పెఁ. 783

మ. అమరేంద్రాంగన లాకసంబున విమానారూఢ లై పోవుచుఁ
గమలాక్షుఁ శుభమూర్తిఁ గాంచి మురళీగానంబు లందంద క
ర్ణములఁ నిల్పుచు మేఖలల్ వదలఁగా నాథాంక మధ్యంబులఁ
బ్రమదా! వ్రాలిరి చూచితే వివశ లై పంచాశుగ భ్రాంత లై. 784

ఉ. కానల నుండుచుఁ సరస గాన వివేక విహీన జాత లై
వీనుల నేఁడు కృష్ణముఖ వేణు రవామృతధార సోఁకినన్
మేనులు మేఁతలుఁ మఱచి మెత్తని చూడ్కి మృగీ మృగావళుల్
మానిని! చూడవమ్మ బహుమానము చేసె, గృతార్థచిత్త లై. 785

ఉ. తల్లుల చన్నుఁబాలు మును ద్రావు తఱిఁ దమ కర్ణవీథులఁ
వల్లభ మైన మాధవుని వంశ రవామృతధార చొచ్చినఁ
ద్రుళ్ళక పాలురాఁ దివక దూఁటక మానక కృష్ణుమీఁద ద్మ
గ్వల్లులు చేర్చి నిల్చె నదె వత్సము లంగనలార! కంటిరే. 786

మ. మమతఁ మోములు మీఁది కెత్తుకొని రోమంథంబు సాలించి హ్మా
తక్కమలాగ్రంబులఁ గృష్ణు నిల్పి మురళీ గానామృత శ్రేణి క
ర్ణములఁ గ్రోలుచు మేఁత మాని గళితానందాశ్రు లై చిత్రతో
పమ లై గోవులు చూచుచున్న వదిగో పద్మాక్షి! వీక్షించితే. 787

మ. జగతీజంబుల శాఖ లెక్కి మురళీ శబ్దామృత స్యందముల్
మిగులఁ వీనులఁ ద్రావి వ్రేఁగుపడు నెమ్మిం గృష్ణరూపంబు చి
త్తగ మై యుండఁగ నడ్డపెట్టుక్రియ నేత్రంబు ల్దగఁ మూసి యా
ఖగముల్ సొక్కెఁడిఁ జూచితే మునిజనాకారంబులం గామినీ! 788

మ. క్రమ మొప్పఁ నదులెల్ల వంశరవ మాకర్ణించి సంజాత మో
హములఁ మన్మథసాయక క్షత విశాలావర్త లై హంసవా
క్యములం జీరి తరంగహస్తముల నాకర్షించి పద్మోపహా
రములఁ గృష్ణ పదార్చనంబు సలిపెఁ రావమ్మా! రమ్మనే. 789

ఆ. వనిత! నేఁడు కృష్ణ వంశనినాదంబు
విని పయోధరంబు విరులు గురిసి
తన శరీర మెల్ల ధవళాతపత్రంబుఁ
జేసి మింట నీడఁ జేసెఁ గంటె. 790

V.R NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.

క. మంచి ఫలంబులు హరిచే, నించి కరాలంబనముల నెగడుచు నిదె క్రీ
డించెద రంగన! చూడుము, చెంచితలం బింఛపత్ర చేలాంచితలన్. 791

క. ఉల్లసిత కుచభరంబుల, నల్లాడెడి నడుముతోడ నలరులదండల్
భిల్లి యొకతె హరి కిచ్చెను, హల్లోహల కలిత యగుచు నంగన! కంచే. 792

క. గిరు లెల్ల జలము లయ్యెం, దరు లెల్లను బల్లవించె ధరణి గగన భూ
చరు లెల్లను జొక్కిరి హరి, మురళి రవామృతము సోఁకి ముద్దియ! కంచే. 793

మ. బలకృష్ణాంఘ్రి సరోజసంగమముచే భాసిల్లుచున్ ధన్య మై
ఫలపుష్పంబులఁ గానుకల్ గురిసి సంభావించి మిన్నందుచున్
జలఘూసంబుల గోవులం దనిపి చంచద్ భూజరోమాంచ మై
వెలసెన్ జూడఁగదమ్మ! యీ గిరి పురోవీథిన్ సరోజాననా! 794

వ. అని యిట్లు బృందావన విహారి యైన గోవిందుని సందర్శించి, పంచబాణభల్ల
భగ్నహృదయ లై, వల్లవకాంత లేకాంతంబులఁ జింతించుచుఁ, దత్పరతంత్ర
లయి యుండిరి. అంత. 795

అధ్యాయము — ౨౨

—: హేమంత ఋతు వర్ణనము :—

క. శ్యామంతికా ప్రగంచిత, సీమంతవతీ కుచోష్ణ జిత శీతభయ
శ్రీమంతం బై గొబ్బున, హేమంతము దోఁచె మదనుఁ డేఁచె విరహులన్. 796

క. ఉత్తరపుగాలి విసరె వి,యత్తలమునఁ దుహినకిరణుఁ డహితుం డయ్యెం
బొత్తు జిరిగె మిథునములకు, నెత్తమ్ములు దటిగె హిమము నెలకొనియె నృపా!

క. అహములు సన్నము లయ్యెను, దహనము హిత మయ్యె దీర్ఘ దశలయ్యెనిశల్
బహు శీతోపేతం బై, యుహుహూ యని వణఁకె లోక ముర్వీనాథా! 798

క. అన్నుల చన్నుల దండ వి,పన్నులుగా కెల్ల వారు బ్రతికిరిగా కీ
చన్నుల మీఁజిన [1]వలి నా, పన్నులు గాకుండఁ దరమె బ్రహ్మాదులకున్. 799

ఆ. పొడుపుఁ గొండమీఁద [2]బొడుచుట మొదలుగాఁ
బరువు వెట్టి యినుఁడు పశ్చిమాద్రి
మఱుఁగుఁ జొచ్చెఁ గాక మసలినఁ జలిచేతఁ
జిక్కఁ జిక్కఁ ననఁగ జిక్కకున్నె. 800

1. వలి (హ.) 2. పొడవుఁ గొండమీఁదఁ బొడిచింది మొదలుగా(హ.); పొడమింది మొదలుగా(చ.)

క. చెంగల్వ విరులగంధము, మంగళముగఁ గ్రోలుచున్న మధుపము లొప్పె
న్నంగజ వహ్నులపై ను,ప్పొంగి విజృంభించు పొగల పోలిక నధిపా! 801

ఆ. శంభు కంట నొకటి జలరాశి నొక్కటి
మఱియు నొకటి మనుజ మందిరముల
నొదిఁగెఁ గాక మెఱసి యున్న మూఁడగ్నులుఁ
జలికి నోఁడి భక్తి సలుపకున్నె. 802

శా. *ఈ హేమంతము రాకఁ జూచి రమణీహేలాపరీరంభ స
త్సాహాయ్యంబునఁ గాని వీని గెలువఁ శక్యంబు గాదంచు దా
రూహాపోహవిధిం ద్రిమూర్తులు సతీయుక్తాంగు లైనారు గా
కోహో! వార లదేమి సంతత వధూయోగంబు రాఁ గందురే. 803

క. *ఈ హేమంతము రాకకు, శ్రీహరి యొక్కింత వణఁకి చింతింపంగా
నోహో! వెఱవకు మనుచు, న్నా హరికిని శ్రీకుచంబు లభయం బిచ్చెఁ. 804

—: గోపికా వస్త్రాపహరణ కథ :—

వ. ఇటు నితాంతం బగు హేమంతంబున మొదలినెల తొలిదినంబునందు, నందుని మందలోఁ గల గోపకుమారికలు రేపకడ లేచి చని, కాళిందీజలంబులం దోఁగి, జలతీరంబున నిసుకం గాత్యాయనీరూపంబు చేసి, సురభి కుసుమగంధంబు లిడి, ధూపదీపంబు లిచ్చి, బహువిధోపహారంబులు సమర్పించి. 805

క. ఓ కాత్యాయని! భగవతి!, నీకును మ్రొక్కెదము మేము నేఁ డనుకంపఁ
మా కిందఱకును వైళమ, శ్రీకృష్ణుఁడు మగఁడు గాఁగఁ జేయుము తల్లీ! 806

క. ఓ తల్లి! మాకుఁ గృష్ణుఁడు, చేతోవిభుఁ డైన నాఁడు చెలువల మెల్లఁ
నేతివసంతము లాడుచు, జాతర చేసెదము భక్తిచాతురితోడఁ. 807

వ. అని నమస్కరించి, హవిష్యంబులు గుడుచుచు, ని ద్ధంబున మాసవ్రతంబు సల్పిరి. అం దొక్కనాఁడు. 808

మ. రమణుల్ ప్రొద్దున మేలుకాంచి సఖులఁ రం డంచు నాత్మీయ నా
మములం జీరి కుచద్వయీ భరములఁ మధ్యంబు లల్లాడఁగాఁ
భ్రమదోద్దామ గజేంద్రయాన లగుచుఁ బద్మాక్షునిం బాడుచుఁ
యమునాతీరముఁ జేరఁబోయిరి గృహీతాన్యోన్య హస్తాబ్జ లై. 809

*ఈ పద్యములు తాళపత్ర ప్రతులలో లేవు.

వ. ఇట్లా నదీతీరంబుఁ జేరంజని, గజగమనలు విజనప్రదేశంబున వలువలు విడిచి యిడి, మది శంక లేక, యకలంక లై, క్రుంకు లిడఁ జలంబున జలంబు సొచ్చి.

క. వారిజలోచనుఁ బాడుచు, వారిజలోచనలు వారివారికి వేడ్కఁ
వారివిహారము సలిపిరి, వారి విహారములు జగతివారికిఁ గలవే. 811

వ. ఆ సమయంబున, 812

క. తోయజనయనలు యమునా, తోయములం దుండు చెఱిఁగి దూరగుఁడయ్యఁ
దోయజనయనుఁడు హరి తన, తోయము గోపకులుఁ దానుఁ దోఁతెంచె నృపా!

తరల. కదలకుం డని తోడివారలఁ గన్నుసన్నల నిల్పుచుఁ
బదము లొయ్యన నేలఁ బెట్టుచుఁ బద్మనేత్రుఁడు మౌని యై
పొదలమాటున నల్ల నల్లన పొంచి పొంచి నతాంగుఁ డై
యదను గోరుచు డాసి వ్రేతల యంబరంబులు దొంగిలెఁ. 814

వ. ఇట్లు దొంగిలి, 815

శా. ఉద్య ద్గంధగజేంద్ర గౌరవముతో యోషాంబరంబుల్ విభుం
డాద్యుం డర్భకుభంగి నర్భకులతో హాస్యార్థి యై కొంచుఁ ద
న్నద్యంభఃకణ శీతవాత జనితానందంబుతో నెక్కె దా
సద్యోముక్త దురంత పాదప జను స్సంతాపముఁ నీపముఁ. 816

వ. అప్పు డ య్యింతు లి ట్లనిరి. 817

క. మా మా వలువలు ముట్టకు, మామా కొనిపోకు పోకు మన్నింపు తగఁ
మా మానమేల కొనియెదు, మా మానసహరణ మేల మానుము కృష్ణా! 818

సీ. బహు జీవనముతోడ భాసిల్లి యుండుటో గోత్రంబు నిల్పుటో కూర్మితోడ
మహి నుద్ధరించుటో మనుజసింహంబ వై ప్రజలఁ గాచుటొ కాక బలిఁ దెరల్చి
పిన్న వై యుండియుఁ బెంపు వహించుటో రాజుల గెల్చుటో రణములోన
గురు నాజ్ఞ నేయుటో గుణనిధి వై బల ప్రఖ్యాతిఁ జూపుటో భద్రలీల

ఆ. బుధులు మెచ్చ భువిఁ బ్రబుద్ధత మెఱయుటో
కలికితనము నేయ ఘనత గలదె
వావి లేదు వారి వారు నా వా రని
యెఱుఁగవలదె వలువ లిమ్మ కృష్ణ! 819

1. మన్నింపఁదగుఁ (హ.)

క. కొంటివి మా హృదయంబులు, కొంటివి [1]మా మనము లజ్జ గొంటివి వలువల్
గొంటి వింక నెట్లు చేసెదొ, కొంపెవు గద నిన్ను నెఱిఁగికొంటిమి కృష్ణా!

సీ. రాజసంబున నీవు రంజిల్లు నెఱిఁగమే చెలరేఁగి వింతలు చేయుచుండ
సత్త్వసంపద గల్గి జరుగుటఁ దలఁపమే సిరిగల్గి యన్యులఁ జెనకుచుండ
గురుతర శక్తియుక్తుఁడ వౌటఁ జూడమే తామసంబున నెగ్గు దలఁచుచుండ
నొకభంగితో నుండకుంటఁ జింతింపమే మాయావి యై మాఱు మలయుచుండ

ఆ. నేమి జాడవాఁడ వేపాటి గలవాఁడ
వే గుణంబు నెఱిఁగ వెల్ల యెడల
నొదిగి యుండనేర వోరంతప్రొద్దును
బటము లీఁగదయ్య! పద్మనయన! 821

క. [2]రాజు నెఱింగవు బలిమిని, [3]రాజిల్లెదు చీర లీవు రమణుల మింకన్
రాజున [4]కెఱిఁగించెద మో, రాజీవదళాక్ష! నీవు రాజవె ధరకున్. 822

వ. అని పలికిన కన్నియల పలుకు లాలించి, మందహాస సుందర వదనారవిందుఁ
డై, గోపాలబాలకుల కరంబులం గరంబులు వేసి, య మ్మ్ద్దియల నుద్దేశించి
నెఱవాది చతురుం డి ట్లనియె. 823

శా. రామల్ [5]రాజులతోడ [6]నీ పనికి నారంభింతురే మీక్రియన్
[7]మోమా టేమియు లేక [8]దూఱెదరు మీ మోసంబు చింతింప రం
భోమధ్యంబున నుండి వెల్వడి వెసన్ బూర్ణేందుబింబాననల్
మీ మీ చీరలు వచ్చి పుచ్చుకొనుఁడీ మీ కిచ్చెదం జెచ్చెరన్. 824

వ. అనిన న మ్మానవతు లొండొరుల మొగంబులు సూచి నగుచు, మర్మంబుల నాటిన
మాటలకు మగుడం బలుక సిగ్గుపడుచు, నగ్గలం బై న చలిని వలిగొని, కంఠ
ప్రమాణ జలంబులం దుండి, డోలాయమాన మానసలై, యి ట్లనిరి. 825

క. [9]మా వలువలు లాఘవమున, నీ వేటికిఁ బుచ్చుకొంటి వీ వల్పుఁడవే
నీ వెఱిఁగని దే మున్నది, [10]నీ వందఱిలోన ధర్మనిరతుఁడవు గదే. 826

1. మానంబు (తం); యానంబు (వా.) 2. రాజుల నెఱిఁగవు (హ.తం.వా.) 3. రాజిల్లెడు (హ.వా.) 4. కెఱిఁగించెదవో (హ.) 5. రాములతోడ (హ.) 6. నీ పనికి గారారింతురే (హ.) 7. మోమోటేమియు (వా.) 8. మారెదరు (హ.); తూలెదరు (వా.) 9. మావలువలాగడంబున (తం.వా.) 10. విందఱలోన (తం.వా.)

మ. ఇంతుల్ తోయము లాడుచుండ మగవా రేతెంతురే వచ్చిరా
యింతల్ నేయుదురే కృపారహితు లై యే లోకమం దైన నీ
వింతల్ నీ తలఁ బుట్టెఁ గాక మఱి యేవీ కృష్ణ! యో చెల్ల! నీ
చెంతఁ దాసుల మై చరించెదము మా చేలంబు లిప్పింపవే. 827

క. వచ్చెదము నీవు పిల్చిన, నిచ్చెద మేమైనఁ గాని [1]యెటు చొరు మనినం
జొచ్చెదము నేఁడు వస్త్రము, లిచ్చి మముం గరుణతోడ నేలుము కృష్ణా! 828

వ. అనిన దరహసితవదనుం డై హరి యిట్లనియె. 829

క. ఏ తరుణుఁడు మగఁ డౌటకు, మీ తపములు చెప్పుఁ డింక మీ యానలు సుం
డీ తప్పిన [2]నీ కూరిమి, మీ తలలనె పుట్టె నోటు మేదిని లేదే.

క. ఎవ్వనిఁ గని మోహించితి, రెవ్వఁడు మీ మానధనము లెల్ల హరించెఁ
[3]నివ్వటిలెను మీ కూరిమి, యెవ్వనిపైఁ బలుక రాదె యే నన్యుఁడనే. 831

వ. అనిన విని, సుందరు లన్యోన్య సందర్శనంబులు సేయుచు, హృదయారవిందం
బులఁ గందర్పుండు సందడింప నగుచు, నిరుత్తర లై యున్న [4]లోకోత్తరుం
డిట్లనియె. 832

క. నా యింటికి దాసుల లై, నా యాజ్ఞ వహించి మీరు నడచెద రేనిఁ
మీ యంబరంబు లిచ్చెదఁ, దోయంబులు వెడలి రండు తొయ్యలులారా. 833

వ. అనిన విని, హరిమధ్యలు చలికి వెఱచి, సలిల మధ్యంబున నిలువ నోపక; 834

క. కొందఱు వెడలుద మందురు, కొందఱు వెడలుటయు సిగ్గుఁ గొను గోవిందుం
డందురు కొందఱు దమలోఁ, గొందల మందుదురు వణఁకుగొని మనుజేంద్రా.

వ. మఱియు, నెట్టకేలకుఁ జిత్తంబులు గట్టిపఱచుకొని, తనుమధ్యలు తోయమధ్యంబు
వెలువడి. 836

క. చంచ త్పల్లవకోమల, కాంచన నవరత్నఘటిత కంకణ రుచి రో
దంచిత కరసంఘాదిత, పంచాయుధగేహ లగుచుఁ బడఁతులు వరుసఁ. 837

వ. చని ప్రౌఢ లయిన సుందరుల ముందఱ నిడుకొని, మందగమనలు మంద
హాసంబుతోడ నెదుర నిలిచిన, నరవిందనయనుం డిట్లనియె. 838

సీ. శృంగారవతులార! సిగ్గేల మిముఁ గూడి పిన్ననాఁటను గోలెఁ బెరిఁగినాఁడ
నెఱుఁగనే మీలోన నెప్పుడు నున్నాఁడ నేను జూడని మర్మ మెద్ది గలదు
వ్రతనిష్ఠ లై యుండి వలువలు గట్టక నీరు సొత్తురె మీరు నియతిఁ దప్పి
కాత్యాయనీదేవిఁ గల్ల నేయుట గాక నీరీతి నోమువా రెందుఁ గలరు

1. యెటఁజొరు (వా.) 2. మీ (హ.) 3. నివ్వటిలుమీకుఁ గూరిమి (తం.); నివ్వటిలె మీకుఁ గూరిమి (వా.) 4. లోకోత్తర చరిత్రుండై న హరి (క.ప.)

ఆ. వ్రతము ఫలము [1]మీకు వలసిన జక్కఁగ
నింతు లెల్ల జేతు లెత్తి మ్రొక్కి
చేరి పుచ్చుకొనుఁడు చీరలు సిగ్గు వో
నాడనేల యెగ్గు లాడనేల. 839

వ. అనిన విని, మానవతులు దమలోన. 840

మ. వ్రతముల్ నేయుచు నొక్కమాటయిన నెవ్వానిన విచారించిన
వ్రతభంగంబులు మాను నట్టి వరదున వామాక్షు లీక్షించియున
గత చేలాప్లవనంబు నేఁడు వ్రతభంగం బంచు శంకించి పా
లతట న్యస్త కరాబ్జ లై సరస లీలన మ్రొక్కి ర ట్లందఱున. 841

క. బాలలకు హస్తకీలిత, ఫాలలకు నితాంత శీతపవనాగమనా
లోలలకు నంబరములు కృపాలుఁడు హరి యిచ్చె భక్తపాలకుఁ డగుటన. 842

ఆ. చీర లపహరించి సిగ్గులు విడిపించి
పరిహసించి యైనఁ జరఁగ మనకు
ఘనుఁడు నోము కొఱఁత గాకుండ మ్రొక్కించె
ననుచు హరి నుతించి రబల లెల్ల. 843

క. ఉల్లములు నొవ్వ నాడినఁ, గల్లలు చేసినను నగినఁ గలఁచిన నైన
వల్లభులు సేయు కృత్యము, వల్లభలకు నెగ్గుగాదు వల్లభ మధిపా ! 844

వ. ఇట్లు హరి వలువ లిచ్చినం గట్టుకొని, సతు లతనియందు బద్ధానురాగ[2]లై, యుచ్చరింపక, తెప్పలిడక తప్పక చూడ, నా ప్రౌఢ యెఱింగి, చేరి, వారి కిట్లనియె. 845

సీ. లక్షణవతులార ! లజ్జించి చెప్పరు గాని మీ మర్మముల్ గానఁబడియె
నను గొల్వఁ జింతించినారు నా చేతను సత్యంబు మీ నోము సఫల మగును
గామితార్థంబుల కలిమి చెప్పఁగ నేల ననుఁ గొల్వ ముక్తికి నడవవచ్చుఁ
గడమ గూడఁగ నంబికాదేవి నోమంగ నటమీఁద రాత్రులయందు మీకు

ఆ. నన్నుఁ బొందఁ గల్గు నమ్మి పొం డని హరి
పల్కి నింతులెల్ల భ్రాంతిఁ జనిరి
తపము పండె ననుచుఁ దత్పదాంభోజముల్
మానసించుకొనుచు మందకడకు. 846

1. మీరు (హ.); మీరువలచిన (తం.వా.) 2. లయ్యఁ జలింపక (తం.వా.)

వ. ఇట్లు గోపకన్యలందఁ బ్రసన్నుఁ డై, గోవిందుండు బృందావనంబు దాఁటి, దూరంబున ధేనువుల మేపుచుండఁ, జండకిరణుని యెండం బడి, దండిఁ జెడి, తరులదండ నండగొనుచు, నాతపత్రాకారంబు లై నీఁగలు సేయుచున్న వృక్షంబుల నీక్షించి, కృష్ణ బల [1]శ్రీదామ దేవప్రస్థ విశాలార్జున ప్రముఖులకుం దక్కిన గోపకు లిట్లనిరి.

—: మునిభార్య లన్నము తీసికొని వచ్చి స్వామి కారగింపు చేయుట :—

మ. అపకారంబులు సేయ వెవ్వరికి నేకాంతంబులం దుండు నా
తప శీతానిల వర్షవారకము లై త్వగ్గంధ నిర్యాస భ
స్మ పలాశాగ్ర మరందమూల కుసుమ చ్ఛాయా ఫలశ్రేణిచే
నుపకారంబులు సేయు నర్థులకు నీ యుర్వీజముల్ గంటిరే. 848

వ. అని చిగురాకు వువ్వు కాయ పండు తండంబుల వ్రేఁగున వీఁగిన తరువుల నడిమి తెరువుల బసులఁదాఁటుల దాఁటించి, యమునకుం జని, వెడఁదమడుగుల మెల్లన చల్లని నీరు ద్రావించి, తత్సమీపంబున మేపుచు,

అధ్యాయము — ౩౪

వల్లవు లెల్ల మూఁకలుగొని, యాఁకలి గొంటి మని విన్నవించినఁ, దనకు భక్తు రాం డ్రగు విప్రభార్యలవలనం బ్రసన్నుం డయి, వారలఁ జూచి, రామ సహితుండయిన హరి యిట్లనియె. 849

సీ. వల్లవులార ! యీ వనమున విప్రులు బ్రహ్మవాదులు దేవభవనమునకు
[2]నరుగుట గోరి యాంగిరసాహ్వ సత్రంబు సలుపుచు నున్నారు సనుఁడు మీరు
మా నామములు నెపి్ప మైత్రితో నడిగిన నన్నంబు వెట్టుదు రనుచుఁ బలుక
వారలు చని విప్రవరుల కెల్లను మ్రొక్కి పసుల మేపుకు బలభద్రకృష్ణు

తే. లలసి పుత్తెంచి రిట మము నన్న మడుగ
ధర్మవిదులార ! యర్థిప్రదాతలార !
పెట్టుఁ డన్నంబు; శ్రాంతులఁ బిలిచి తెచ్చి
పెట్టుదురు గాదె మిముబోఁటి పెద్దలెల్ల ! 850

క. ఘన దీక్షితునకు నైనం, జనుఁ గుడువఁగఁ బుచవధంబు సౌత్రామణీయుం
జనిన వెనుక దోషము లే, దనఘాత్మకులార! పెట్టుఁ డన్నము మాకున్. 851

1. శ్రీరామదేవప్రస్థ (తం.) 2. అరుగుట కాంగిరసాహ్వాయ (తం.వా.)

వ. అని గోపకులు వలికిన. 852

మ. క్రతువున్ మంత్రము తంత్రముఁ ధనములుం గాలంబు దేశంబు దే
వతయుఁ ధర్మము నన్యముల్ దలఁప నెవ్వాఁ డట్టి సర్వేశ్వరుఁ
మతి నూహింపక గోపబాలుఁ డనుచుఁ మందస్థితిం జూచి దు
ర్మతు లై యన్నము లేదు లే దనిరి సన్మాన క్రియా శూన్యు లై. 853

వ. అంత గోపకులు నిరాశు లై వచ్చి, యెఱింగించిన, హరి లౌకికానుసారి యగుచు మీ ర య్యార్యుల నడుగక, వారి భార్యలకు మా రాక చెప్పుండు. అన్నంబుఁ బెట్టెదరు. అని పంచిన వారు చని, బ్రాహ్మణసతుల దర్శించి, నమస్కరించి, సంపూజితు లై, యి ట్లనిరి. 854

క. గోవుల మేపుచు నాఁకొని, గోవిందుం డన్న మడిగికొని రం డని మ
మ్మీ వేళను బు త్తెంచెను, ధీవిలసితలార! రండు తెం డన్నంబుల్. 855

వ. అనిన విని, గోవింద సందర్శన కుతూహల లై, ధరణీసుర సుందరులు, సంభ్ర
మానందంబులు డెందంబుల సందడింప, భక్ష్య భోజ్య లేహ్య చోష్య పానీయ
భేదంబులం గలిగి, సంస్కారసంపన్నంబు లయిన యన్నంబులు కుంభంబుల
నిడుకొని, సంరంభంబుల సముద్రంబులకు నడచు నదుల తెఱంగున, 856

క. బిడ్డలు మగలును భ్రాతలు, నడ్డము చని వల దనంగ నటు దలఁ డని మా
తొడ్డుచు జగదీశ్వరునకు, జడ్డన నన్నంబుఁ గొనుచుఁ జని రా సుదతుల్. 857

వ. చని యమునా సమీపంబున నవ పల్లవాతిరేకంబును, విగత వనచర శోకంబును
నయిన యశోకంబు క్రింద నిర్మల స్థలంబున, 858

సీ. ఒక చెలికానిపై నొకచెయ్యి చాఁచి వేఱొకచేత లీలాబ్జ మూఁచువానిఁ
గొప్పున కందని కొన్ని కుంతలములు చెక్కుల నృత్యంబు సేయువానిఁ
గుఱుచ చుంగులు పుచ్చి కొమరారఁ గట్టిన పసిఁడివన్నెలు గల పటమువానిఁ
నౌదలఁ దిరిగిరా నలవడఁ జుట్టిన దట్టంపుఁ [1]బించపు దండవాని

తే. రాజితోత్పల కర్ణపూరములవాని
మహిత పల్లవ పుష్పదామములవాని
భువనమోహన నటవేష భూతివానిఁ
గనిరి కాంతలు కన్నుల కలవు దీఱ. 859

1. శిఖిపించ దండవాని (హ.)

క. కని లోచనరంధ్రంబుల, మునుమిడి హరి లలితరూపు మును లోఁగొని నె
మ్మనములఁ బరిరంభించిరి, తనుమధ్యలు హృదయజనిత తాపము వాయన్.

వ. ఇ ట్లి ద్విధంబున. 861

క. వారిత సర్వ స్పృహ లై, వా రందఱుఁ దన్నుఁ జూడ వచ్చుట మదిలో
వారిజనయనుఁడు పొడగని, వారికి ని ట్లనియె నగి యవారిత దృష్టిన్. 862

శా. కాంతారత్నములార! మీ గృహములం గల్యాణమే యేమి గా
వింతున్ మీ కిటు రండు మమ్ము నిచటన్ వీక్షింప నేతెంచినా
రెంతో వేడుకతో నెఱుంగుదుము నిర్హేతు స్థితిన్ నన్ను ధీ
మంతుల్ మీక్రియఁ జేరి కందురు గదా మత్సేవలన్ సర్వమున్.

వ. కావున గృహస్థు లై న మీ పతులు మిమ్ముం గూడి క్రతువు సమా ప్తి నేనెదరు.
మీరు యాగవాటంబునకుం జనుండు. అనిన, విప్రభార్య లి ట్లనిరి, 864

మ. తగునే మాధవ! యిట్టి వాఁడిపలుకుల్ ధర్మంబులే [2]యియ్యెడన్
మగలున్ బిడ్డలు సోదరుల్ జనకులున్ మమ్మున్ నివారింప మ
చ్చిగ నీ యంఘ్రులు చేరినార మట వోఁ జేకొందురే వార లా
పగి దే మొల్లము కింకరీజనులఁ గా భావించి రక్షింపవే.

వ. అనిన జగదీశ్వరుండు. 866

సీ. నా సమీపమున నున్నా రంచు నలుగరు బంధులు భ్రాతలుఁ బతులు సుతులు
మిమ్ము దేవత లై న మెత్తు రంగనలార! నా దేహసంగంబు నరుల కెల్ల
సౌఖ్యానురాగ సంజనకంబు గాదు ముక్తిప్రదాయకము నా కీర్తనమున
దర్శనాకర్ణన ధ్యానంబులను గర్మబంధ దేహంబులఁ బాసి మీరు

తే. మానసంబులు నాయందు మరగఁ జేసి
నన్నుఁ జేరెద రిటమీఁద నమ్మఁ డనుచుఁ
బలికి వారలు దెచ్చిన భక్షణాదు
లా ప్తవర్గంబుతో హరి యారగించె.

క. పరమేశ్వరార్పణంబుగఁ, బరజనులకు భిక్ష[3]మిడినఁ బరమ పదమునన్
బరఁగెద రఁట తుది సాక్ష[4]త్పరమేశ్వరు భిక్ష నేయు ఫల [5]మెట్టిదియో.

1. నిర్విఘ్నంబుగా సమా ప్తించెదరు (తం.) 2. మాయెడన్ (క.చ.గ.జ.) 3. యిడిన (తం.వా.)
4. పరమేశుఁడు భిక్ష సేయు (తం.); పరమేశుఁడు భిక్షగొన్న (వా.) 5. దయో (హ.)

వ. ఇట్లు సర్వేశ్వరుం డైన హరికి భిక్షయిడి, తమతమ భార్య లతనివలసం గృతార్థ
లౌట యెఱింగి, భూసురులు తమలో ని ట్లనిరి. 869

చ. కటకట! మోసపోయితిమి కాంతలపాటియు బుద్ధి లేదు నే
డిట హరిఁ గానబో నెఱుఁగ మేము దురాత్ముల మేము కల్మషో
ద్భటులము విష్ణుదూరగుల ప్రాజ్ఞతలేల తపంబు లేల? ప
ర్యటనము లేల శీలములు యాగములుఁ మఱి యేల కాల్పనే.

క. జప హోమాధ్యయనంబులు, తపములు వ్రతములును లేని తరుణులు హరి స
త్కృప వడసి రన్ని గలిగియుఁ,జపలతఁబొందితిమి భక్తి సలుపమి నకటా! 871

క. సురగురు లగు యోగీంద్రుల, నరుదుగ మోహితులఁ జేయుహరిమాయ మముఁ
నరగురుల మూఢవిప్రుల, [1]నురువడి మోహితులఁ జేయ నోపక యున్నే. 872

మ. క్రతువుల్ ధర్మము మంత్ర తంత్ర ధనముల్ కాలంబు దేశంబు దే
వతయుఁ వహ్నులు, మేదినీసురులు నెవ్వాఁడట్టి సర్వేశుఁ డీ
క్షితి రక్షింప జనించినాఁ డెఱుఁగ మా శ్రీభర్తకుం గర్తకుం
గుతలోద్ధర్తకు మేము మ్రొక్కెదము రక్షోనాథ సంహర్తకుఁ. 873

—: నందాదు లింద్రయాగము సేయ శ్రీకృష్ణునితో నాలోచించుట :—

వ. అని మఱియు ననేకవిధంబులఁ బశ్చాత్తాపంబులం బొంది,హరిం దలంచి,శమింపు
మని మ్రొక్కి, బ్రాహ్మణులు కంసభీతు లై కృష్ణ సందర్శనంబు సేయం
జనరైరి.

అధ్యాయము - ౨౪

అంత నక్కడ నఖిలదర్శనుం డైన హరి, యింద్రయాగంబు సేయం దలంచి,
తనకడకు వచ్చిన నందాది గోపవృద్ధులం గని, నమస్కరించి,నందున కిట్లనియె.

సీ. యాగంబు సేయంగ నర్థించి వచ్చితి రీ యాగమున ఫల మేమి గలుగు
నెవ్వాఁడు దీనికి నీశ్వరుం డధికారి యెవ్వఁడు సాధన మెంత వలయు
శాస్త్రీయమో జనాచారమో కార్యంబు వైరుల కెఱిఁగింప వలదు గాని
యెఱిఁగెడి మిత్రుల కెఱిఁగింపఁ దగుఁజేరి యెఱిఁగి చేసినఁ గోర్కెలెల్లఁగలుగుఁ

ఆ. బగయు చెలిమి లేక బరఁగిన మిముబోఁటి
మంచివారి కేల మంతనంబు
తలఁపు లెల్ల మాకుఁ దగ నెఱిఁగింపవే
తాత! వాక్సుధా ప్రదాత వగుచు. 875

1. నురవడి (తం.వా.)

వ. అని పలికిన, ప్రౌఢకుమారునికిఁ దండ్రి యి ట్లనియె. 876

సీ. పర్జన్యఁ డధికుండు భగవంతుఁ డమరేంద్రుఁ డతనికిఁ బ్రియమూ ర్తులగుచునున్న
మేఘబృందంబులు మేదినీతలముపై నతని పంపున భూతహర్షణముగ
జలములు గురియుఁ ద జ్జలపూరములఁ దోఁగి పండు సస్యంబు లా పంట దమకు
ధర్మార్థ కామ ప్రదాయకముగ లోకు లెల్లను బ్రతుకుదు రింత యెఱిఁగి

తే. మేఘవిభుఁ డైన యింద్రుండు మెచ్చుకొఱకు
నింద్ర[1]మఖములు సేయుదు రెల్ల నృపులు
కామ లోభ భయ ద్వేష కలిత లగుచుఁ
జేయకుండిన నఖభంబు చెందుఁ బుత్ర! 877

వ. అదియునుం గాక, 878

ఆ. మఖము సేయ వజ్రి మది సంతసించును
వజ్రి సంతసింప వాన గురియు
వాన గురియఁ గసవు వసుమతిఁ బెరఁగును
గసవు మేసి ధేనుగణము బ్రతుకు. 879

క. ధేనువులు బ్రతికె నేనియు, మానదు ఘన మైన పాఁడి మందలఁ గలుగుఁ
[2]మానుగను బాఁడి గలిగిన, మానవులును సురలుఁ దనిసి మనుదురు పుత్రా! 880

వ. అని యిట్లు నొడివిన నందుని వచనంబులు విని, యింద్రునికిఁ గోపంబు దీపింప దనుజదమనుండు తండ్రి కి ట్లనియె. 881

క. కర్మమునఁ బుట్టు జంతువు, కర్మమునఁ వృద్ధిఁ బొందుఁ గర్మమునఁ జెడుఁ
గర్మమె జనులకు దేవత, కర్మము సుఖదుఃఖములకుఁ గారణ మధిపా! 882

క. కర్మములకుఁ దగు ఫలములు, [3]కర్మఠులకు నిడఁగ రాజు గాని సదా ని
ష్కర్ముఁ డగు నీశ్వరుండును, గర్మవిహీనునికి రాజు గాఁడు మహాత్మా! 883

వ. కావునఁ గర్మాను[4]యాతంబు లైన భూతంబులకుఁ బురుహూతునివలన భీతి యేటికి? పురాతన జన్మసంస్కారంబులు కుప్పలుగొని కప్పినఁ గర్మంబుల దప్పించి, పెంపు పడయ న ప్పరమేశ్వరుండును నేరఁడు. ఇతరులం జెప్పనేల. సురాసుర నరానీకంబులతోడి లోకంబు నిజ సంస్కారవశం బై యుండ డింది యున్నది. సందేహంబు లేదు. దేహి కర్మవశంబున గురు తను దేహంబుల

1. యాగము (తం. వా.) 2. నూనముగ (హ.) 3. కర్మాదుల నిడఁగ (హ.)
4. యోగంబు లైన (త)

జొచ్చి వెడలు, ఒజ్జ, వేలుపు, నెచ్చెలి, [1]పగఱు, చుట్టంబులు, కర్మంబులు, జీవుండు కర్మంబుతోడ వర్తించు. అతనికిఁ గర్మంబు దైవతంబు. కర్మంబునం బ్రతుకుచు నితరసేవ సేయుట, సతి పతిని విడిచి, జారుం జేరినచందం బగు. విప్రుండు వైదికకర్మంబున మెలంగు. నృపతి ధరణీపాలనంబున సంచరించు. వైశ్యుండు వాణిజ్య కృషి కుసీద గో రక్షణాదుల వర్తించు, శూద్రుం డగ్ర జన్మ్మల నేవించి బ్రతుకు. సత్త్వరజ స్తమోగుణంబు లుత్పత్తి స్థితి లయ కారణంబులు. అందు రజంబున జగంబు జన్మించు. రజోగుణ ప్రేరితంబు లై మేఘుంబులు వర్షించు. వర్షంబునం బ్రజావృద్ధి యగు, ఇంద్రుం డేమి సేయంగల వాఁడు. అదియునుం గాక, 884

శా. కోపింపఁ బనిలేదు శక్రునికిఁ దాఁ గోపించుఁ గాకేమి సం
క్షేపం బయ్యెడి దేమి పట్టణములుఁ గేహంబులుఁ దేశముల్
వ్యాపారంబులు మీకుఁ బోయెడినె? శై లారణ్య భాగంబులఁ
గోపత్వంబున నుండుచుఁ మనకు సంకోచింపఁగా నేటికిఁ. 885

సీ. పసులకుఁ గొండకు బ్రాహ్మణోత్తములకు మఖము గావించుట మంచిబుద్ధి
యింద్రయాగంబున కేమేమి దెప్పింతు రవి యెల్లఁ దెప్పింపుఁ డరసి మీరు
పాయసంబులు నపూపములు సైదపుఁ బిండివంటలు పప్పును వలయునట్టి
ఫల శాకములు వండఁ బంపుఁడు హోమంబు నేయుఁడు ధేను దక్షిణల నిచ్చి

తే. బహు రసాన్నంబుఁ బెట్టుఁడు బ్రాహ్మణులకు
నచలు లై పూజ లొనరింపుఁ డచలమునకు
నధమ చండాల ఖనక సంహతికిఁ దగిన
భక్ష్యములు దెండు కసవులు పసుల కిండు. 886

శా. గంధాలంకరణాంబరావళులచేఁ గై సేసి యిష్టాన్నముల్
బంధుశ్రేణియు మీరలుం గుడిచి నా భాషారతిఁ వేడుకఁ
సంధిల్లం గిరి గో ద్విజానల నమస్కారంబు [2]గావింపుఁ డో
జం ధర్మం బని తోఁచెనేని జనకా! [3]జన్మంబు ధన్యం బగుఁ. 887

వ. అని మఱియు, నిలింపపతి [4]పెంపు దింపు తలంపున, ని మ్మఖంబు తనకు సమ్మతం బని, గోవిందుండు వలికిన, నందాదులు మేలు మే లని, తద్వచన ప్రకారంబునం బుణ్యాహవాచనంబులు సదివించి, ధరణీసురులకు భోజనంబు లిడి, పసులకుం గసవు లొసంగిరి. అప్పుడు. 888

1. పగతు (హ.) 2. గావింపుమా సద్ధర్మంబని తోచెనేని (హ.); గావింపుమీ, సంధానం బొడగూడె నేని (ప.) 3. జన్మంబు (త.జ.తం.వా.) 4. సొంపు (హ.తం.వా.)

మ. సకలాభీరులు వీఁడె కృష్ణుఁడన నైజం బైన రూపంబుతో
నకలంకస్థితి నుండి శైల మిదె మీ రర్చింప రం డంచుఁ దా
నొక శైలాకృతిఁ దాల్చి గోపకులతో నొండొండఁ బూజించి గో
పక దత్తాన్నము లాహరించె విభుఁ డా ప్రత్యక్ష శైలాకృతిన్. 889

మ. వినుఁ డీ శైలము కామరూపి ఖలులన్ వేధించు నాజ్యాన్నముల్
మన మొప్పించిన నాహరించె మనలన్ పున్నించెఁ జిత్తంబులో
ననుకంపాతిశయంబు నేనె మనపై నంచున్ సగోపాలుఁ డై
వనజాక్షుండు నమస్కరించె గిరికిన్ వందారు మందారుఁ డై. 890

వ. ఇట్లు గోపకులు హరిసమేతు లై, గిరికిం బూజనోపహారంబులు సమర్పించి, గోధనంబులం బురస్కరించుకొని, భూసురాశీర్వాద వచనంబులతో గిరికిం బ్రదక్షిణంబు నేసిరి. ఆ సమయంబున, 891

క. గుజ్జుల పరువు మెచ్చని, నజ్జులఁ గట్టిన రథమ్ము నంద [2]ప్రముఖుల్
కుజ్జల యార్పులు చెలఁగఁ, దొజ్జులగమి వెంటనంటఁ దోలి రిలేశా! 892

క. పాటించి గానవిద్యా, పాటవమునఁ దేరు లెక్కి బహుతానములన్
బాటలగంధులు కృష్ణుని, పాటలు వాడిరి విరోధిపాటనుఁ డనుచున్. 893

క. కుండనిభాపీనంబులు, మండిత [2]వర్ణములు వివిధ మహితాకృతులు
న్నిండిన కడుపులు గన్నుల, పండువులుగఁ బాఁడి [3]కుట్టి పదువులు నడచెన్. 894

క. పొగ రెక్కిన మూఁపురములుఁ, దెగగల వాలములు శైలదేహంబులు భూ
గగనములు నిండు అంకెలు, మిగుల మెఱయు వృషభగణము మెల్లన నడచెన్.

వ. ఇట్లు పర్వత ప్రదక్షిణంబునేసి, గోపకులు మాధవసమేతులై, మందకుం జనిరి.

అధ్యాయము - ౩౫

అంత మహేంద్రుం డంతయు నెఱింగి, మహాకోపంబునఁ బ్రళయ ప్రవర్తకంబు
లగు సంవర్తకాది మేఘంబులఁ జీరి యి ట్లనియె. 896

మ. పెరుఁగున్ నేతులు ద్రావి క్రొవ్వి భువి నాభీరుల్ [4]మదాభీరు లై
గిరిసంఘాత కఠోర పత్రదళన క్రీడాసమారంభ దు
ర్ధర దంభోళిధరుం బురందరు ననుం బాటించి పూజింప క
గ్గిరికిం బూజలు నేసి పోయి రిదె పో కృష్ణుండు ప్రేరేపఁగన్. 897

1. ప్రజముల్ (హ.) 2. కర్ణములు (ట.) 3. కుట్ట పదువులు జరిగెన్ (హ.) 4. మదాభీలులై (హ.); మహాధీరులై (ప.)

క. గురు దేవ హీను బాలుని, గిరి భూజ ప్రముఖవాసుఁ గృష్ణు ననీశున్
[1]బరిమాణ శీల కుల గుణ, విరహితుఁ జేపట్టి [2]యింద్రు విడిచిరి గొల్లల్. 898

ఆ. విమల ఘనతరాత్మ విజ్ఞానవిద్యచే
నిగుడ లేక యుడుప నిభము లగుచుఁ
గర్మమయము లయిన క్రతువుల భవ మహా
ర్ణవముఁ గడవఁ గోరినారు వీరు. 899

శా. ఉద్యత్సంపద నమ్మి నందతనయోద్యోగమ్మునఁ వెట్టు లై
మద్యాగంబు విసర్జనీయ మని రీ మర్త్యుల్ వడిఁ మీరు మీ
విద్యుద్వల్లులఁ గప్పి గర్జనములఁ వేధించి గోవుల్ జనుల్
సద్యోమృత్యువుఁ బొంద రా ల్గురియుఁడీ శౌర్యం బవార్యంబుగఁ. 900

క. మీవెంట వత్తు నే నై, రావణనాగంబు నెక్కి రయ మొప్పంగా
దేవగణంబులతోడను, గోవిందుని మంద లెల్లఁ గొందలపెట్టఁ. 901

వ. అని యిట్లు పలికి, జంభవైరి సంరంభంబున దంభోళి ఝళిపించి, బింకంబున శంకింపక కిన్కతోడ సంకెలలు విప్పించిన, మహానిలప్రేరితంబు లై చని, నందుని మందమీఁద నమోఘుంబు లయిన మేఘుంబులు మహౌఘుంబు లై పన్ని, ప్రచండగతిఁ జండమరీచిమండలంబుఁ గప్పి, దివి నిండి, దిశ లావరించి, రోదోంతరాళంబు నిరంతర నీరంధ్ర నిబిడాంధకార బంధురంబుగ నిరోధించి, బలిభంజన తృతీయ పాదపల్లవ భగ్నం బయిన బ్రహ్మాండభాండంబు చిల్లుల జల్లించినఁ, దొఱఁగు బహిస్సముద్ర సలిలనిర్ఝరంబుల వడుపున నెడతెగక తోరంబు లయిన నీరధారలం గురియుచు, శిలలు వర్షింపుచుఁ, బిడుగులు ఱువ్వుచునుండ, మిఱ్ఱుపల్లంబులు సమతలంబు లయి, యేకార్ణవంబురూపు చూపిన, నందు దుడుకడుచుచు విలయ విశిఖ శిఖా సంరంభ విజృంభమాణ విద్యుల్లతా విలోకనంబున రిమ్మలుగొని [3]సొమ్మలువోపు లేఁగలును, లేఁగలకు మూతు లడ్డంబు లిడి, ప్రళయ భైరవ భేరీ భాంకార భీషణంబు లగు గర్జనఘోషణంబులఁ జెవుడువడి, చిందఱ వందఱ లై న డెందంబులం గంది, వ్రాలు ధేనువులును, ధేనువుల వెనుక నిడుకొని దురంత కల్పాంతకాల కీలి కరాళ [4]కాలకర విశాల గదాహత ప్రభూతంబు లయిన నిర్ఘాతపాతంబుల భీతంబు లై, హరికి మ్రొక్కి, రక్ష రక్షేతి శబ్దంబులు సేయు కైవడి, విడువని జడిం బడి, నై రింపక, శిరంబులు వంచుకొని, గద్గద కంఠంబుల నంభారవంబులు సేయు వృషభంబులును, వృషభాదిగోరక్షణంబు సేయుచు దుర్వార ఘోర శిలాసారంబుల సారంబులు నెడి, శరీరంబులు భారంబు

1. పరిణామశీలుఁ గులగుణ (తం. వా.) 2. నన్ను (చ.) 3. సొమ్మసిల్లంబోవు (హ.)
4. కాలకంఠకర (తం.వా.)

లయిన ప్రానువడు గోపకులును, గోపకులం [1]బట్టుక, దట్టం బయిన వానకొట్టునం బెట్టువడి, బడుగునడుములు [2]నులుసువడ వడంకుచు, గోవిందునిం జీరు గోపిక లును, గోపికాజన కఠిన కుచకలశ యుగళంబుల మఱుంగునం దలలు పెట్టుకొని, పరవశులయిన శిశువులుం గలిగి, మహాఘోషంబులతోడ నష్టం బయిన ఘోషంబుఁ జూచి, ప్రబుద్ధు లయిన గోపవృద్ధులు కొందఱు దుర్జన శిక్షకుండును, దీనజన రక్షకుండును నయిన పుండరీకాక్షునకు మ్రొక్కి యి ట్లనిరి. 902

ఉ. అక్కట! వానఁ దోఁగి వ్రజ మాకుల మయ్యె గదయ్య! కృష్ణ! నీ
[3]విక్కడనుండి యింతతడ వేల సహించితి నీ పదాబ్జముల్
దిక్కుగ నున్న గోపకులు దీనత నొంద భయాపహారి వై
గ్రక్కున గావ కిట్లునికి కారుణికోత్తమ! నీకుఁ బాడియే. 903

క. ఈ యుఱుములు నీ మెఱుములు, నీ యశని విఘోషణములు నీ జలధారల్
నీ యాన తొల్లి యెఱుఁగము, కూ యాలింపం గదయ్య! గుణరత్ననిధీ! 904

క. వారి బరువయ్యె మందల, వారికి నిదె పరులు లేరు వారింపంగా
వారిదపటల భయంబును, వారిరుహదళాక్ష! నేఁడు వారింపఁగదే. 905

వ. అనిన విని, సర్వజ్ఞుండై న కృష్ణుం డంతయు నెఱింగి. 906

ఉ. త న్నొకయింత గైకొనక [4]తప్పిరి యాగము సేసి రంచు దా
మిన్నననుండి గోపకులమీఁద శిలల్ గురియింపుచున్నవాఁ
డున్నత నిర్జరేంద్ర [5]విభవోత్థిత గర్వనగాధిరూఢుఁ డై
కన్నులఁ గానఁ డింద్రుఁ డిటు గర్వపరుం డొరుఁ గాన నేర్చునే. 907

క. దేవత లందఱు నన్నును, సేవింతురు రాజ్యమదముఁ జెందరు చెఱుపం
గావలదు మానభంగము, గావింపఁగ వలయు శాంతి గలిగెడుకొఱకై. 908

వ. అని చింతించి, శిలావర్షహతు లై, శరణాగతు లై న ఘోషజనుల రక్షించుట తగవని, సకల లోక రక్షకుం డై న విచక్షణుండు. 909

చ. కలఁగకుఁడీ వధూజనులు కంపము నొందకుఁడీ వ్రజేశ్వరుల్
తలఁగకుఁడీ కుమారకులు తక్కినవారలు రాలవానచే
[6]నలయకుఁడీ పశువ్రజము నక్కడ నక్కడ నిల్వనీకుఁడీ
మెలపున మీకు నీశ్వరుఁడు మే లొసఁగుం గరుణార్ద్రచిత్తుఁ డై. 910

వ. అని పలికి. 911

1. బట్టుకొని (తం.వా.) 2. నుసులువడ (తం.వా.) 3. వెక్కడనుంటివింత (హ.తం.వా.)
4. తత్ప్రతి (హ.) 5. విభవోచిత (హ.) 6. నలఁగకుఁడీ (తం.వా.)

—: శ్రీకృష్ణుఁడు గోవర్ధనపర్వతము నెత్తుట :—

క. కిరి యై ధర యెత్తిన హరి, కరి సరసిజముకుళ మెత్తుగతిఁ ద్రిభువన శం
కరకరుఁ డై గోవర్ధన, గిరి యెత్తెం జక్కనొక్క కేలఁ లీలఁ. 912

క. దండిని బ్రహ్మాండంబులు, చెండులక్రియఁ బట్టి యెగురఁజిమ్మెడు హరికిఁ
గొండఁ బెకలించి యెత్తుట, కొండొక పనిగాక యొక్క కొండా తలఁపఁ. 913

వ. ఇట్లు గిరి యెత్తి. 914

శా. బాలుం డాడుచు నాతపత్ర మని సంభావించి పూగుత్తి కెం
గేలఁ దాల్చినలీల లేనగవుతోఁ గృష్ణుండు దా న మ్మహా
శైలంబుఁ వలకేలఁ దాల్చి విపుల చ్ఛత్రంబుగాఁ బట్టి నా
భీలాభ్రచ్యుత దుశ్శిలాచకిత గోపీగోప గోపంక్తికిఁ. 915

వ. ఇట్లు గోత్రంబు ఛత్రంబుగాఁ బట్టి, గోపజనులకు గోపాలశేఖరుం డిట్లనియె. 916

క. రా తల్లి! రమ్ము తండ్రీ!, వ్రేతలు గోపకులు రండు వినుఁడీ గర్త
క్ష్మాతలమున నుండుఁడు గో, వ్రాతముతో మీరు మీకు వలసిన యెడలఁ. 917

శా. బాలుం డీఁతడు కొండ దొడ్డది మహాభారంబు నెరింపఁగా
జాలండో యని దీనిక్రింద నిలువఁ శంకింపఁగాఁ బోల దీ
శైలాంభోనిధి జంతుసంయుత ధరాచక్రంబు పైఁబడ్డ నా
కే లల్లాడదు బంధులార! నిలుఁ డీ క్రిందఁ బ్రమోదంబునఁ. 918

వ. ఇట్లు పలుకుచున్న హరిపలుకులు విని, నెమ్మనముల నమ్మి, కొండయడుగునఁ
దమతమ యిమ్ములం బుత్ర మిత్ర కళత్రాది సమేతు లై, గోవులుం, దారును,
గోపజనులు, జనార్దన కరుణా విలోకనామృత వర్షంబున నాఁకలి నీరు దప్పుల
చొప్పెఱుంగక, కృష్ణ కథావినోదంబుల నుండిరి. ఇ ట్వి ధంబున, 919

మ. హరి దోర్దండము కామ గుబ్బ శిఖరం బాలంబి ముక్తావళుల్
పరఁగఁ జాఱెడు తోయబిందువులు గోపాలాంగనాపాంగ హా
సరుచుల్ రత్నచయంబు గాఁగ నచల చ్ఛత్రంబు శోభిల్లెఁ ద
ద్గిరిభి ద్దుర్మద భంజి యై జలధరా క్లిన్న ప్రజారంజి యై. 920

క. రాజీవాక్షునిచే నొక, రాజీవముభంగి శైలరాజము మెఱసెన్
రాజేంద్ర! మీఁద మధుకర, రాజిక్రియ మేఘరాజి రాజిల్లెఁ గడుఁ. 921

క. వడిగొని బలరిపు పనుపున, నుడుగక జడి గురిసె నేడహోరాత్రము ల
య్యెడ గోపజనులు బ్రతికిరి, జడిఁ దడియక కొండగొడుగు చాటున నధిపా!

వ. ఇట్లు హరి యే డహోరాత్రంబులు గిరి ధరించిన, గిరిభేది విసిగి, వేసరి కృష్ణుని చరితంబులు విని, వెఱఁగుపడి, విఫలమనోరథుం డై, మేఘుంబుల మరలించుకొని చనియె. అంత నభోమండలంబు విద్యోతమాన ఖద్యోతమండలం బగుట విని, గోవర్ధనధరుండు గోపాలకుల కిట్లనియె. 923

క. ఉడిగెను వానయు [1]వడిచెడె నదులెల్ల [2]బొలపవఱద లిగిరెఁ గొం
డడుగున నుండక వెడలుఁడు, కొడుకులుఁ గోడండ్రు సతులు గోవులు మీరున్.

వ. అనిన విని, సకల గోపజనులు శకటా ద్యుపకరణ సమేతు లై, గోవులుఁ,దారును గొండ యడుగు విడిచి వచ్చిరి. అచ్యుతుండును జెచ్చెరఁ దొల్లింటి యట్ల నిజ స్థానంబున గిరి నిలిపె. అంత వల్లవు లెల్లం గృష్ణుం గౌఁగలించుకొని, సముచిత ప్రకారంబుల సంభావించి దీవించిరి. గోపికలు నేసలిడి, దధ్యన్న కబళంబు లొసంగుచు, నాశీర్వదించిరి. నంద బలభద్ర రోహిణీ యశోద లాలింగనంబు నేసి, భద్రవాక్యంబులు పలికిరి. సిద్ధ సాధ్య గంధర్వవరులు విరులు గురియించిరి. సురలు శంఖదుందుభులు మ్రోయించిరి. తుంబురు ప్రముఖు లయిన గంధర్వులు పాడిరి. అప్పుడు. 925

క. వల్లవకాంతలు తన కథ, లెల్లను బాడంగ నీరజేక్షుఁ డంతన్
వల్లవజన సంయుతుఁ డై, యొల్లన గోష్ఠంబు నేరె నుర్వీనాథా! 926

అధ్యాయము - ౨౬

వ. అ య్యవసరంబునఁ గృష్ణ చరిత్రంబులు తలంచి, వెఱఁగుపడి, గోపజనులు నందున కిట్లనిరి, 927

సీ. కన్నులు తెఱవని కడుఁ జిన్నపాపఁ డై [3]దానవిఁ జనుఁబాలు ద్రావి చంపె
మూఁడవ నెలనాఁడు ముద్దుల బాలుఁ డై కోపించి శకటంబుఁ గూలఁదన్ని
నేఁడాది కుట్టఁ డై యెగసి తృణావర్తు మెడఁ బట్టుకొని కూల్చి మృతునిఁజేసెఁ
దల్లి వెన్నలకు నై తను తోలఁ గట్టినఁ గొమరుఁ డై మద్దులఁ గూల నీడ్చెఁ

తే. బసులఁ గ్రేపులఁ గాచుచు బకునిఁ జీరె
వెలఁగతో వత్సదైత్యుని ద్రేసి చంపె
సబలుఁ డై ఖరదైత్యుని సంహరించె
నితఁడు కేవల మనుజుఁడే యెంచి చూడ. 928

క. తెంపరి యై రామునిచేఁ జంపించెఁ, బ్రలంబు; మ్రింగెఁ జటుల దవాగ్నిన్
సొంపుచెడఁ ద్రొక్కి కాళియుఁ, ద్రుంపక కాళింది వెడలఁ దోలెన్ లీలన్.929

1. వడిసెడి (హ.వా.) 2. బొలుప (హ.) 3. దానవి చనుఁ బాలు (తం.వా.)

క. ఏ డేండ్ల బాలుఁ డెక్కడ, క్రీడం గరి తమ్మి యెత్తుక్రియ నిందఱమున్
జూడ గిరి యెత్తు నెక్కడ, వేడుక నొకచేత నేఁడు వెఱఁగొఁ గాదే. 930

క. ఓ నంద! గోపవల్లభ!, నీ నందనుఁ డాచరించు నేర్పరితనముల్
మానవులకు శక్యంబులె, మానవమాత్రుండె నీ కుమారుఁడు తండ్రీ! 931

వ. అనిన విని, నందుండు వారలం జూచి, మున్ను దనకు గర్గమహాముని చెప్పిన సంకేతంబు తెలిపి, ''శంక లేదు. కృష్ణుండు లోకరక్షకుం డైన పుండరీకాక్షుని నిజాంశ మనుచు నంతరంగంబున జింతింతు.'' అని పలికిన, వెఱఁగుపడి, గోపకులు కృష్ణుం డనంతుం డని పూజించిరి. అంత, 932

అధ్యాయము — ౨౯

మ. హరి కేలఁ గిరియెత్తి వర్షజల భిన్నాభీర గోరాజికిఁ
శరణం బైనఁ ద్రిలోకరాజ్య మదమున్ జాలించి నిర్గర్వుఁ డై
సురభిం గూడి బలారి వచ్చి కనియెఁ సొంపేది దుష్ట ప్రజే
శ్వర దుర్మాన నిరాకరిష్ణుఁ గరుణా వర్ధిష్ణు శ్రీకృష్ణునిఁ. 933

క. కని యింద్రుఁడు పూజించెను, దినకరనిభ నిజకిరీట దీధితిచేతఁ
మునిహృ దలంకరణంబులు, సునతోద్ధరణములు నందసుతు చరణంబుల్. 934

వ. ఇట్లు నమస్కరించి, కరకమలంబులు ముకుళించి, హరికి హరిహయుం డిట్లనియె.

సీ. పరమ! [1]నీ ధామంబు భాసుర [2]సత్త్వంబు శాంతంబు హత రజస్తమము నిత్య
మధిక తపోమయ మట్లు గావున మాయ నెగడెడి గుణములు నీకు లేవు
గుణహీనుఁడవు గాన గుణముల నయ్యెడి లోభాదికములు నీలోనఁ జేర
వైన దుర్జననిగ్రహము శిష్టరక్షయుఁ దగిలి నేయఁగ దండధారి వగుదు

తే. జగము భర్తవు గురుఁడవు జనకుఁడవును
జగ దధీశుల మను మూఢజనులు తలఁక
నిచ్చపుట్టిన రూపంబు లీవు దాల్చి
హితము నేయుదు గాదె లోకేశ్వరేశ! 936

క. నావంటి వెఱ్ఱివారిని, శ్రీవల్లభ! నీవు శాస్తి చేసితి వేనిం
గావరము మాని పెద్దల, త్రోవల జరుగుదురు బుద్ధితోడుత నీకా! 937

క. ఒక్కొక్కలోకముఁ గాఁచుచు, నెక్కుడు గర్వమున నేమె యీశుల మనుచుఁ
జొక్కి ననుబోఁటి వెఱ్ఱులు, నిక్కము నీ మహిమఁ దెలియనేర రనంతా! 938

1. నిధానంబు (హ.) 2. తత్త్వంబు (హ.)

ఆ. వాసుదేవ! కృష్ణ! వరద! స్వతంత్ర! వి
జ్ఞానమయ! మహాత్మ! సర్వపుణ్య
పురుష! నిఖిలబీజ భూ తాత్మక బ్రహ్మ!
నీకు వందనంబు నిష్కలంక! 939

శా. నీ సామర్థ్య మెఱుంగ మేఘములచే నీ ఘోషముఁ భీషణో
గ్రాసారంబున ముంచితిఁ మఖము నాకై వల్లవుల్ సేయ రం
చో సర్వేశ! భవన్మహత్త్వమున నా యుద్యోగ మిట్లయ్యె నీ
దాసుఁ నన్నుఁ గృతాపరాధుఁ గరుణఁ దర్శింపవే మాధవా! 940

మ. నిను బ్రహ్మాదు లెఱుంగలేరు జడతానిష్ఠుండ లోకత్రయా
వన దుర్మాన గరిష్ఠుఁడఁ విపుల దుర్వైదుష్య భూయిష్ఠుఁడఁ
వినయత్యాగ[1] కనిష్ఠుఁడఁ గుజన గర్వశ్రేష్ఠుఁడఁ దేవ! నీ
ఘన లీలావిభవంబు పెంపు దెలియంగా నెవ్వఁడఁ సర్వగా! 941

వ. అనిన విని, నగుచు, జలధర గంభీరరవంబున శక్రునకుం జక్రి యిట్లనియె.

మ. అమరాధీశ్వర! లక్ష్మితోఁ దగిలి యిట్లుండుండ వై యున్న నీ
సమదోద్రేకముఁ ద్రుంచివై చుటకు నీ జన్నంబుఁ దప్పించితిఁ
[2]బ్రమదశ్రీకుఁడు దండధారి నగు నఁ [3]భావింపఁ డెవ్వాని ని
క్కము రక్షింపఁ దలంతు వాని నధనుం గావింతు జంభాంతకా! 943

క. నా యాజ్ఞ సేయుచుండుము, నీ యధికారంబునందు నిలువు సురేంద్రా!
శ్రీయుతుఁడ వై మదింపకు, శ్రేయంబులు గల్గుఁ బొమ్ము సితకరిగమనా!

వ. అని యిట్లు జిష్ణునిఁ బలుక్కచున్న కృష్ణునికి మ్రొక్కి గోగణసమేత యైన కామధేనువు భక్తజన కామధేను వై న యీశ్వరున కిట్లనియె. 945

క. విశ్వేశ! విశ్వభావన! విశ్వాకృతి! యోగివంద్య! విను నీచేతఁ
శాశ్వతుల మైతి మిప్పుడు, శాశ్వతముగఁ గంటి మధికసౌఖ్యంబు హరీ! 946

వ. దేవా! మాకుం బరమ దైవతంబవు. ఇంద్రుండవు. భూసుర గో సుర సాధు సాఖ్యంబుకొఱకు ని న్నింద్రునిం జేసి, పట్టము గట్టు మని, విరించి నియమించి పుత్తెంచె. నీవు భూతల భూరిభార నివారణంబు నేయ నవతరించిన హరివి. అని పలికి యంత. 947

1. వరిష్ఠుఁడఁ (తం.వా); వరిష్ఠ—శబ్దమునకును తక్కువవాఁ డన్న యర్థము కలదు.
2. ప్రమద శ్రీరతదండధారియగు నఁ భావింపఁడు (హ.); ప్రమద శ్రీకులు దండధారి నగు నఁ భావింపరు (తం.వా.); 3. భావింపఁ డెవ్వాఁడు ని, క్కము శిక్షింపఁ దలంతు (హ.); "మామైశ్వర్య శ్రీమదాంధో దండపాణిం నపశ్యతి, తం భ్రంశయామి సంపద్భ్యో యస్య వాంఛా మ్యనుగ్రహమ్" (27-16)

మ. సురభిక్షీరములఁ సురద్విప మహాకుండాలతానీత ని
ర్జర గంగాంబువులఁ నిలింపజననీ సన్మోని సంఘంబుతో
సురనాథుం డభిషిక్తు ఁ జేసి పలికెఁ సొంపార గోవిందు ఁ డం
చు రణాక్రాంత విపక్షు ఁ దోయజదళాక్షుఁ సాధుసంరక్షణుఁ. 948

సీ. తుంబురు నారదాదులు సిద్ధ చారణ గంధర్వులును హరికథలు వాడి
రమరకాంతలు మింట నాడిరి వేల్పులు గురియించి రంచిత కుసుమవృష్టి
జగములు మూఁడును సంతోషమును బొందె గుజ్జులు చన్నుల ఁ గురిసె ఁ బాలు
నవజలంబులతోడ నదులెల్ల ఁ బ్రవహించె నిఖిలవృక్షములు తేనియలు వడిసె

తే. సర్వలతికల ఫల పుష్ప చయము లమరె ఁ
బర్వతంబులు మణిగణ ప్రభల నొప్పె ఁ
బ్రాణులకు నెల్ల ఁ దమలోని పగలు మానె
వాసుదేవుని యభిషేక వాసరమున. 949

వ. ఇట్లు గోప గోగణ పతిత్వంబునకు గోవిందు నభిషిక్తుం జేసి, వీడ్కొని, పురంద
రుండు దేవగణంబులతో దివంబున కరిగె. అంత. 950

అధ్యాయము — ౭౮

—: శ్రీకృష్ణమూర్తి నందుని వరుణనగరము నుండి కొనితెచ్చుట :—

సీ. నందు ఁ డేకాదశినా ఁ డుపవాసంబు చేసి శ్రీహరిపూజ చేసి దనుజ
వేళ యెఱుంగక వేగక ముందఱ ద్వాదశీస్నానంబు తగ నొనర్ప
యమునాజలము సొర నం దొక్క దై త్యుండు నందుని వరుణుని నగరమునకు ఁ
గొనిపోవ ఁ దక్కిన గోపకు లందఱు నందగోపకుని ఁ గానక కలంగి

తే. రామకృష్ణుల ఁ బేర్కొని రవము సేయ ఁ
గృష్ణు ఁ డీశుండు తమ తండ్రి ఁ గికురుపెట్టి
వరుణ భృత్యుండు గొనిపోయి వరుణు ఁ జేర్చు
పెటి ఁగి రయమున న చ్చోటి కేఁగె నధిప! 951

వ. అప్పుడు. 952

క. వచ్చిన మాధవు ఁ గనుఁగొని, చెచ్చెర వరుణుండు పూజచేసి వినతుఁడై
యచ్చుగ నిట్లని పలికెను, విచ్చేసితె దేవ! నా నివేశంబునకున్. 953

ఉ. ఏ విభు పాదపద్మరతు లెన్నఁడు నెవ్వరుఁ బొందలేని పెం
ద్రోవఁ జరింతు రట్టి బుధతోషక ! నీ వరుదెంచుటం బ్రమో
దావృత మయ్యెఁ జిత్తము కృతార్థత నొందె మనోరథంబు నీ
నేవఁ బవిత్రభావమును జెందె శరీరము నేఁడు మాధవా ! 954

ఉ. ఏ పరమేశ్వరుఁ జగము లిన్నిటిఁ గప్పిన మాయ గప్పఁగా
నోపక పారతంత్ర్యమున నుండు మహాత్మక ! యట్టి నీకు ను
ద్దీపిత భద్రమూర్తికి సుధీజన రక్షణ వర్తికిం దనూ
తాపము వాయ మ్రొక్కెద నుదార తపోధన చక్రవర్తికిఁ. 955

చ. ఎఱుఁగడు వీఁడు నా భటుఁ డొకించుక యైన మనంబులోపలఁ
దెఱకువ లేక నీ జనకుఁ దెచ్చె దయం గొనిపొమ్ము ద్రోహముఁ
మఱవుము నన్ను నీ భటుని మన్నన సేయుము నీదు నైరణఁ
వఱలుదు గాదె[1]యో జనకవత్సల ! నిర్మల ! భక్తవత్సలా ! 956

వ. అని యిట్లు పలుకుచున్న వరుణునిం గరుణించి, తండ్రిం దోడ్కొని, హరి తిరిగి వచ్చె. అంత నందుండు తన్ను వెన్నుఁడు వరుణనగరంబున నుండి విడిపించి తెచ్చిన వృత్తాంతం బంతయు బంధువుల కెఱింగించిన, వారలు కృష్ణుం డీశ్వరుం డని తలంచిరి. అఖిలదర్శనుం డయిన యీశ్వరుండు వారల తలం పెఱింగి, వారి కోరికసఫలంబు నేయుదునని వారినందఱిని బ్రహ్మహ్రదంబున ముంచియెత్తి.957

ఆ. [2]ప్రకృతిఁ గామకర్మ పరవశ మై యుచ్చ
నీచగతులఁ బొంది నెఱయ బ్రమసి
తిరుగుచున్న జనము తెలియనేరదు నిజ
గతివిశేష మీ జగంబునందు. 958

మ. అని చింతించి దయాళుఁ డైన హరి మాయాదూర మై జ్యోతి యై
యనిరూప్యం బయి సత్య మై [3]యెఱుక యై యానంద మై బ్రహ్మ మై
యనఘాత్మల్ గుణనాశ మందుఁ గను నిత్యాత్మీయ లోకంబు గ్ర
క్కునఁ జూపెఁ గరుణార్ద్రచిత్తుఁ డగుచుఁ గోపాలక శ్రేణికిఁ. 959

వ. ఇట్లు హరి మున్న క్రూరుండు పొందిన లోక మంతయుఁ జూపి, బ్రహ్మలోకంబునుం జూపినం జూచి, నందాదులు పరమానందంబునుం బొంది, వెఱఁగుపడి, హంసస్వరూపకుఁడైన కృష్ణునిం బొడగని, పొగడి, పూజించిరి. అంత.

1. యోగిజనవత్సల (క.ద.) 2. ప్రకృతికామకర్మ (తం.వా.) 3. యతులమై (చ.)

అధ్యాయము — ౨౯

—: శరద్రాత్రియందు గోపికలు గానము చేసెడు శ్రీకృష్ణుని సన్నిధికి వచ్చుట :—

చ. కలువలమేలి కందువలు కామిని కయ్యపు[1] బాళెముల్ విర
క్తులు తల డించువేళలు చకోరకపంక్తుల భోగకాలముల్
చెలువలు సైరణల్ విడిచి చిక్కతఱుల్ ఘన చంద్ర చంద్రికా
జ్వలిత దిశల్ శరన్నిశలు జారకదుర్దశ లయ్యె నయ్యెడన్. 961

ఆ. కామతంత్ర టీక కలువల శోక కం
దర్పు డాక విటుల తాల్మిపోక
చకిత చక్రవాక సంప్రీతిజన లోక
రాక వచ్చె మేలురాక యగుచు. 962

క. పతి తనకరముల కుంకుమ, సతి మొగమున నలఁదుభంగి సముదయ వేళాం
చిత కరరాగమున నిశా,పతి రంజించెన్ నరేంద్ర! ప్రాక్సతి మొగమున్. 963

సీ. [2]విటసేనపై దండు వెడలెడు వలరేని గొల్లెనపై హేమకుంభ మనఁగఁ
గాముక ధృతి వల్లికలు ద్రెంప నెత్తిన శంబరాంతకు చేతి చక్ర మనఁగ
మారుండు పాంథుల మానాటవులు గాల్పఁ గూర్చిన నిప్పులకుప్ప యనఁగ
విరహిణీ మృగముల వేఁటాడ మదనుండు దెచ్చిన మోహన దీప మనఁగ

ఆ. వింతనునుపు గల్గి వృత్త మై యరుణ మై
కాంతితోఁ జకోరగణము లుబ్బఁ
బొడుపుఁ గొండ చక్కఁ బొడిచె రాకాచంద్ర
మండలంబు గగన మండలమున. 964

వ. ఇట్లు పొడమిన నవకుంకుమాంకిత [3]రమా ముఖ మండలంబునుం బోలె నఖండం
బై న చంద్రమండలంబుం బొడగని,పుండరీకనయనుండు యమునాతట వనంబున
జగన్మోహనంబుగ నొక్క గీతంబు వాడిన, విని, పరాయత్తచిత్తలై, తత్తరం
బున వ్రేతలు పనులకుం జేతులాడకయు, గోవులకుం గ్రేపుల విడువకయు,విడిచి
విడిచియుయూడకయు,నీడి యూడియు యూడినపాలుకాఁపకయుఁ,గాఁచికాఁచియుఁ
గాఁగినపాలు డింపకయు,డించి డించియు డించినపాలు బాలురకుం బోయకయుఁ,
బోసి పోసియుఁ బతులకుఁ బరిచర్యలు సేయకయుఁ, జేసి చేసియు నశనంబులు
గుడువకయుఁ, గుడిచి కుడిచియుఁ గుసుమంబులు ముడువకయు, ముడిచి

1. బాణముల్ (హ.) 2. విరహులపై (క.చ.ట.త.ప.) 3. రమాముఖర మండల మండి తంబైన చంద్రమండలంబు (హ.)

ముడిచియు, దొడవులు దొడుగకయు, దొడిగి తొడిగియు గోష్ఠంబుల పట్టుల నుండకయు, బాయసంబుల నెఱయ వండకయు, న య్య య్యెడల నిలువంబడ కయు, గాటుకలు సూటి నిడకయు, గురులు చక్కనొత్తకయు, గుచంబుల గంధంబులు కలయ మెత్తకయు, బయ్యెదలు విప్పి కప్పకయు, సఖులకుం జెప్పకయు, సహోదరులు, మగలు, మామలు, మఱఁదులు, బిడ్డలు, నడ్డంబుచని, నివారింపం, దలారింపకయు, సంచలించి, పంచభల్లుని భల్లంబుల మొల్లంపు జల్లులపెల్లునం దల్లడిల్లి, డిల్ల పడి, మొగుళ్ళగమి వెలువడి యుల్లసిల్లు తటిల్ల తల పొందున మందగమన లమందగమనంబుల మందలు వెలువడి, గోవింద సందర్శనంబునకుం జనిరి. అప్పుడు. 965

మ. తరుణుల్ గొందఱు మూలగేహముల నుద్దండించి రారాక త
ద్విరహాగ్నిం బరితాప మొందుచు మనోవీథిన్ విభున్ మాధవున్
బరిరంభంబులు నేసి జారుఁడనుచున్ భావించియుం జొక్కి పొం
దిరి ముక్తిన్ గుణదేహముల్ విడిచి ప్రీతిన్ బంధనిర్ముక్తలై. 966

వ. అనిన నరేంద్రుం డిట్లనియె. 967

క. జారుఁడని కాని కృష్ణుఁడు, భూరి పరబ్రహ్మ మనుచు బుద్ధి దలంపన్
నేరరు గుణమయ దేహము, లేరీతిన్ విడిచి రింతు లెటిఁగింపు శుకా! 968

వ. అనిన శుకుం డిట్లనియె. 969

మ. మును నేఁ జెప్పితిఁ జక్రికిం బగతుఁడై మూఢుండు చైద్యుండు పెం
పునఁ గైవల్యపదంబు నొందెఁ బ్రియలై పొందంగ రా కున్నదే
యనఘుం డవ్యయుఁ డప్రమేయుఁ డగుణుం డైనట్టి గోవిందు మూ
ర్తి నరశ్రేణికి ముక్తిదాయిని సుమీ తెల్లంబు భూవల్లభా! 970

ఆ. బాంధవమున నైనఁ బగ నైన వగ నైనఁ
బ్రీతి నైనఁ బ్రాణభీతి నైన
భక్తి నైన హరికిఁ బరతంత్రులై యుండు
జనులు మోక్షమునకుఁ జనుదు రధిప! 971

వ. అటు గావునఁ బరమపురుషుండు నజుండు యోగీశ్వరేశ్వరుం డైన హరిని సోఁకిన స్థావరం బైన ముక్తం బగు. వెఱఁగుపడ వలవదు. ఇ ట్విధంబున. 972

క. ఘన మధురగీత నినదము, విని వచ్చిన గోపికలను వీక్షించి నయం
బున మేటిసుగుణ నేర్పరి, తన వాగ్వైభవము మెఱసి తగ నిట్లనియెన్. 973

ఉ. మేలా మీకు భయంబు వుట్టదుగదా మీ మందకుఁ సింహ శా
ర్దూలానేకప ముఖ్యముల్ దిరిగెడిఁ దూరంబు లేతెంతురే
[1]యేలా వచ్చితి రీ నిశాసమయమం ది చ్చోట వర్తింతురే
చాలుం జాలు లతాంగులార! చనుఁడీ సంప్రీతితో మందకున్. 974

శా. మీ రేతెంచిన జాడఁ గానక వగఁ మీ తల్లులుం దండ్రులున్
మీ రామల్ మఱఁదుల్ తనూజులు గురుల్ మీ సోదరుల్ బంధువుల్
మేరల్ మీఱిరి లేరు పోయి రనుచుఁ మీ ఘోషభూభాగమం
దేరేతిం బరికించిరో తగవులే యీ సాహసోద్యోగముల్. 975

చ. ఇలువడి సున్నచేసి హృదయేశుల సిగ్గులువుచ్చి యత్తమా
మల నెరియించి సోదరుల మానము సూఱలుపుచ్చి తల్లిదం
డ్రుల రుచి మాన్చి బంధులకు రోఁత యొనర్చుచు జార వాంఛలన్
వల నటి సత్కులాంగనలు వత్తురె? లోకులు సూచి మెత్తురే. 976

సీ. ప్రాణేశుఁ డెఱిఁగినఁ బ్రాణంబునకుఁ దెగు దండించు నెఱిఁగిన ధరణీవిభుఁడు
మామ యెఱింగిన మనువెల్లఁ జెడిపోవుఁ దలవరి యెఱిఁగినఁ దగులు సేయు
దలిదండ్రు లెఱిఁగిన దలలెత్తకుండుదు రేరా లెఱింగిన నెత్తివాఁడుచు
నాత్మజు లెఱిఁగిన నాదరింపరు చూచి బంధువు లెఱిఁగిన బలిసి చెఱుతు

ఆ. రితరు లెఱిఁగి రేని నెంతయుఁ జులుకఁగాఁ
జూతు రిందు నందు సుఖము లేదు
యశము లేదు నిర్భయానందమును లేదు
జారుఁ జేరఁ జనదు చారుముఖికి. 977

క. నడవడి కొఱగా కున్నను, బడు గైనఁ గురూపి యైనఁ బామరుఁ డైనన్
జడుఁ డైన రోగి యైనను, విడుచుట మర్యాద కాదు విభు నంగనకున్. 978

చ. ఇది యమునానదీ జలసమేధిత పాదప పల్లవ ప్రసూ
న దళ విరాజితం బగు వనంబు మనంబులు మేర దప్పెనో
[3]పొదఁ డటు నేడ్చు బిడ్డలకుఁ బోయుఁడు పాలు విడుండు లేఁగలన్
మొదవులకున్ నిజేశ్వరుల ముద్దియలార! భజింపుఁ డొప్పుగన్. 979

వ. వనితలు నన్నుఁ గోరి యిట వచ్చితి రింత కొఱంత లేదు మే
లొనరె సమస్త జంతువులు నోలిఁ బ్రియంబులు గావె నాకు నై
నను నిలువంగఁ బోలదు సనాతన ధర్మము లాఁడువారికిం
బెనిమిటులన్ భజించుటలు పెద్దలు నెప్పుచునుందు రెల్లెడన్. 980

1. మేలా (హ.) 2. బహిర్యొనర్తు (తం.వా.క.చ.ట.) 3. పొదుగిట నేడ్చు (వా.)

క. ధ్యానాకర్ణన దర్శన, గానంబుల నా తలంపు గలిగినఁ జాలున్
బూనెదరు కృతార్థత్వము, మానవతుల్ చనుఁడు మరలి మందిరములకున్. 981

వ. అని పలికిన విని. 982

సీ. విరహాగ్ని శిఖలతో వెడలు నిట్టూర్పుల ముమ్మరంబులఁ గంది మోవు [1]లెండఁ
గన్నుల వెడలెడి కజ్జలధారలు కుచకుంకుమంబుల [2]గ్రొచ్చిపాఱఁ
జెక్కులఁ జేర్చిన చేతుల వేఁడిమి మోముఁదమ్ముల మేలి ముఱువు [3]డిందఁ
బొరిఁబొరిఁ బుంఖానుపుంఖంబు లై తాఁకు మదనుకోలల ధైర్య[4]మహిమ లెడల

తే. దుఃఖభరమున మాటలు తొట్రు పడఁగఁ
బ్రియము లాడని ప్రియుఁజూచి బెగ్గడిల్లి
చరణములు నేల వ్రాయుచు సంభ్రమమునఁ
గాంత లెల్లను వగల నాక్రాంత లగుచు. 983

వ. ఇట్లనిరి. 984

మ. అకటా! నమ్మితి మేము క్రూరుఁ డన నిన్నర్హ్యంబె మా యిండ్లలో
సకలవ్యాప్తుల డించి నీ పదసరోజాతంబు లర్చింపఁ జి
క్కక యేతెంచితి మీఱఁ డాఢ్యుఁడు ముముక్షాసకులం గాచు పో
లిక గావం దగుఁ గావవే విడువ మేలే కాంతలన్ భ్రాంతలన్. 985

మ. పతులన్ బిడ్డల బంధులన్ సతులకుఁ బాటించుఁ ధర్మప
ద్ధతి [5]యౌనంటివి దేహధారిణులకున్ ధర్మజ్ఞ! చింతింపుమా
పతి పుత్రాదిక నామమూర్తి వగుచున్ భాసిల్లు నీ యందుఁ ద
త్పతి పుత్రాదిక వాంఛలన్ సలిపి సంభావించు టన్యాయమే! 986

మత్తకోకిల. నీపయిన్ రతి నేయుచుందురు నేర్పరుల్ సతత ప్రియో
ద్దీపకుండవు గాన నెవ్వఁగఁ దెచ్చు నాథ సుతాదులన్
జూపనేటికి మన్మహాశలు [6]సుట్టి నీ కడ నుండఁగాఁ
బాప నేల మదీయ తాపముఁ బోలుఁ గృపానిధీ! 987

సీ. నీ పాదకమలంబు నెమ్మి డగ్గఱఁ గాని తరలి పోవంగఁ బాదములు రావు
నీ కరాబ్జంబులు నెఱి నంటి[7] తివఁ గాని తక్కిన పనికి హస్తములు చొరవు
నీ వా గమృతధార నిండఁ గ్రోలఁగఁ గాని చెవు లన్యభాషలఁ జేరి వినవు
నీ సుందరాకృతి నియతిఁ జూడఁగఁ గాని చూడ వన్యంబులఁ జూడ్కి [8]కవలు

1. మోములెండ (హ.) 2. గ్రుచ్చిపార (హ.) 3. డింప (హ.) 4. మహిమలెడల (హ.) మహిమసెడర (వా.) 5. నీవంటివి (ప.) 6. చుట్టు (హ.) 7. తినఁగాని (తం.) 8. కనులు (తం.)

ఆ. నిన్నెకాని పలుకనేరవు మా జిహ్వా
లొల్ల ననుచు బలుక నోడ వీవు
మా మనంబు [1]లేల మఱపి దొంగిలితివి
యేమి సేయువార మింక గృష్ణ ! 988

చ. సిరికి నుదార చిహ్నములఁ జేయు భవచ్చరణారవిందముల్
సరసిజనేత్ర ! మా తపము సంపదఁ జేరితి మెట్టకేలకుఁ
మరలఁగ లేము మా మగలమాటలు నొల్లము పద్మగంధముల్
మరఁగిన తేటు లన్య[2]కుసుమంబుల చెంతలఁ జేరనేర్చునే. 989

ఆ. సవతు లేక నీ విశాల వక్షఃస్థలిఁ
దులసితోడఁ గూడఁ దోయజాక్ష !
మనుపు మనుచు [3] నెపుడు మాకాంత నీ పాద
కమల రజముఁ గోరుఁ గాదె కృష్ణ ! 990

ఉ. అత్తలు మామలుఁ వగవ [4]నాడిక కోడక నాథులఁ [5] ద్రపా
యత్తులఁ జేసి యిల్వరుస [6]లాఱడివోవఁగ నీదు నవ్వులఁ
మెత్తని మాటలఁ మరుఁడు [7]మేకొని యేచిన వచ్చినార మే
పొత్తుల నొల్ల మో పురుషభూషణ ! దాస్యము లిచ్చి కావవే. 991

మ. మగువల్ చిక్కరె తొల్లి వల్లభులకుఁ మన్నించి తద్వల్లభుల్
మగపంతంబు తలంపరే తగులముల్ మాపాలనే పుట్టినే
మగవా రాడెడి మాటలే తగవు నీ మాటల్ మనోజాగ్నిచేఁ
బొగలం జాలము కొఁగిలింపుము మముం బుణ్యంబు పుణ్యాత్మకా. 992

ఉ. కుండలదీప్త గండమును గుంచిత కుంతల ఫాలముఁ సుధా
మండిత పల్లవాధరము మంజుల హాసవిలోకనంబు నై
యుండెడు నీ ముఖంబుఁ గని యుండగవచ్చునె మన్మథేషు కో
దండ విముక్త బాణముల దాసుల మయ్యెద మాదరింపవే.

సీ. నీ యధరామృత నిర్ఝరంబులు నేఁడు చేరి వాతెఱలపైఁ జిలుకకున్న
నీ విశాలాంచిత నిర్మల వక్షంబుఁ గుచకుట్మలంబులఁ గూర్పకున్న
నీ రమ్యతర హస్త నీరజాతంబులు చికురబంధంబులఁ జేర్పకున్న
నీ కృపాలోకన నివహంబు మెల్లన నెమ్మొగంబులమీఁద నెఱపకున్న

2. లెల్ల (తం. వా.) 2. కుసుమంబులకుం జననిచ్చయించునే (తం.) 3. నైన (హ.) 4. నారడి (హ.) 5. వగాయత్తుల (హ.); ఱగాయత్తుల (తం.వా.) 6. లారడిఁబోవఁగ (హ.); లాఱడిఁబోవఁగ (తం.) 7. మేల్కొని (హ.)

ఆ. నీ నవీన మాననీయ సల్లాపంబు
కర్ణరంధ్ర దిశలఁ గప్పుకున్న
నెట్లు బ్రతుకువార మెందుఁ జేరెడువార
మధిప! వినఁగఁ దగదె యూఁడు కుయులు. 994

మ. భవదాలోకన హాస గీతజము లై భాసిల్లు కామాగ్నులఁ
భవదీయాధర పల్లవామృతముచేఁ బాపఁ దగుఁ బాపవే
ని వియోగానల హేతిసంహతులచే నీఁటై భవచ్చింతలఁ
భవదంఘ్రి ద్వ్యయవీథిఁ బొందెదము నీ పాదంబు లానఁ బ్రియా! 995

క. తరు మృగ ఖగ గోగణములు, కర మొప్పెడు నిన్నుఁ గన్న గానము విన్నఁ
గరఁగి పులకించు నబలలు, కరఁగరె నినుఁగన్న నీదు గానము విన్నఁ. 996

సీ. ఈ పంచబాణాగ్ని నేమిట నార్తు ము నీ మంజు వాగ్వృష్టి నెగడదేని
నీ మన్మథాంబోధి నేత్రోవఁ గడతుము నీ దృష్టి నావ యై నిలువదేని
నీ చిత్తజధ్వాంత మేజాడఁ జెఱుతుము నీ హాసచంద్రిక నిగుడదేని
నీ దర్పకజ్వర మేభంగి [1]నణఁగు నీ యధరామృ తౌషధ మబ్బదేని

అ. ఎట్లు నిర్వహింతు మేలాగు మాలాగు
కరుణ నేయవేనిఁ గదియవేని
మరుఁడు నిర్దయుండు మన నిచ్చునే యళో
దాకుమార! యువతి ధైర్యచోర! 997

క. అమరులఁ గాచిన హరి క్రియఁ, గమలేక్షణ! నీవు నేఁడు కరుణ సభయహ
స్తము మాయురముల శిరములఁ, బ్రమదంబున నిడుము మూర్ఛపాల్పడకుండఁ.

క. కట్టా! తలమునుకలు నై, దట్టపు [2]విరహాగ్నిశిఖలు తరుణుల వేఁప
[3]న్నెట్టుం బలుకవు చూడవు. [4]కట్టిఁడివి గదా కుమార! కరుణోదారా! 999

వ. అని యిట్లు కుసుమశరుని శరపరంపరా పరవశ లై, యోపికలు లేక పలికిన గోపికల దీనాలాపంబులు విని, నవ్వి యోగీశ్వరేశ్వరుం డైన కృష్ణుం డాత్మారాముం డై, వారలతో రమించె. అప్పుడు. 100

1. నడఁతుము, నీ నవాధరసుధ నింపవేని (తం. వా.) 2. విరహాబ్ధి తెరలు తరుణుఁల నేఁపఁ (తం); ...నేఁచన్ (వా.) 3. ఎట్టుం దరిజేర్పవయో (తం. వా.) 4. కట్టడివి (హ.)

మ. కరుణాలోకములం బటాంచల కచాకర్షంబులఁ మేఖలా
కర బాహు స్తన మర్శనంబుల నఖాంక వ్యాప్తులఁ నర్మవా
క్పరిరంభంబుల మంజులాధర సుధాపానంబులఁ గాంతలఁ
గరఁగించెఁ రతికేళి గృష్ణుఁడు కృపఁ గందర్పుఁ బాలార్చుచుఁ. 1001

క. మక్కువ వికసిత వదనలు, చక్కఁగఁ దనుఁ గొల్వ హాసచంద్రికతోడఁ
మిక్కిలి మెఱసెను గృష్ణుఁడు,చుక్కలగమి నడిమి పూర్ణసోముని భంగిఁ.1002

ఆ. సతులు దన్నుఁ బాడ సంప్రీతి నాడుచు
నఱుత నున్న వైజయంతితోడ
వనజలోచనుండు వనభూషణుం డయ్యె
యువతిజన శతంబు లోలిఁ గొలువ. 1003

వ. అంత. 1004

ఉ. చిక్కక యీశుఁ డై యెదిరిఁ జిక్కులఁ బెట్టెడి మాయలానికిఁ
జిక్కి కృతార్థులై మరుని చిక్కులఁ జొక్కి లతాంగు లుండఁగా
మక్కువ శాంతినేయుటకు మన్ననసేసి ప్రసన్నుఁ డౌటకుఁ
జిక్కన నా విభుండు గుణశాలి తిరోహితుఁ డయ్యె న య్యెడఁ. 1005

అధ్యాయము – ౩౦

వ. ఇట్లు హరి, కనుమొఱంగి చనిన, కరిం గానక తిరుగు కరేణుల పెల్లున, నుల్లం
బులు దల్లడిల్ల, వల్లవకాంతలు తదీయ గమన హాస విలాస వీక్షణ విహార
వచన రచనానురాగంబులం జిత్తంబులు గోల్పడి, వివిధ చేష్టలకుం బాల్పడి,
తదాత్మకత్వంబున నేన నేన కృష్ణుండ నని, కృష్ణగుణావేశంబులం జరియించుచు,

క. భూతములలోన వెలిఁ బ్ర, ఖ్యాతుం డగునట్టివానిఁ గాంతలు కాళిం
దీతీర వనాంతరముల, బ్రాఁతిఁ వెదకంగఁ జనిరి పాడుచు నధిపా! 1007

సీ. పున్నాగ! కానవే పున్నాగవందితుఁ దిలకంబ! కానవే తిలకనిటలు
ఘనసార! కానవే ఘనసారశోభితు బంధూక! కానవే బంధుమిత్రు
మన్మథ! కానవే మన్మథాకారుని వంశంబ! కానవే వంశధరునిఁ
జందన! కానవే చందనశీతలుఁ గుందంబ! కానవే కుందరదను

తే. నింద్రభూజమ! కానవే యింద్రవిభవుఁ
గువలవృక్షమ! కానవే కువలయేశుఁ
బ్రియకపాదప! కానవే ప్రియవిహారు
ననుచుఁ గృష్ణుని వెదకి ర య్యబ్జముఖులు. 1008

వ. మఱియును. 1009

ఉ. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు కృపారసంబు పైఁ
జల్లెడువాఁడు మౌళి పరిసర్పిత పింఛమువాఁడు నవ్వు రా
జిల్లెడు మోమువాఁ డొకఁడు చెల్వల మానధనంబు దెచ్చె నో
మల్లియలార! మీ పొదలమాటున లేఁడు గదమ్మ! చెప్పరే. 1010

ఉ. అంగజు నైనఁ జూడ హృదయంగముఁ డై కరఁగించువాఁడు శ్రీ
రంగ దురంబువాఁడు మధురం బగు వేణురవంబువాఁడు మ
మ్మంగజు పువ్వుఁదూపులకు నగ్గము చేసె లవంగ లుంగ నా
రంగములార! మీకడకు రాఁడుగదా! కృప సున్నఁ జూపరే. 1011

సీ. మానినీమన్మథ మాధవుఁ గానరే సలలితోదార వత్సకములార!
సలలితోదార వత్సకవైరిఁ గానరే సుందరోన్నత లతార్జునములార!
సుందరోన్నత లతార్జునభంజుఁ గానరే ఘనతర లస దశోకంబులార!
ఘనతర లసదశోక స్ఫూర్తిఁ గానరే నవ్య రుచిర కాంచనంబులార!

ఆ. నవ్య రుచిర కాంచన కిరీటుఁ గానరే
గహనపదవి కురువకంబులార!
గహనపదవి కురువకనివాసిఁ గానరే
గణికలార! చారు గణికలార! 1012

సీ. అదె నందనందనుం డంతర్హితుం డయ్యెఁ బాటలీతరులార! పట్టరమ్మ!
హేలావతులఁ గృష్ణ! యేల పాసితి వని యైలేయ లతలార! యడుగరమ్మ!
వనజాక్షుఁ డిచటికి వచ్చి డాఁగఁడు గదా చూత మంజరులార! చూడరమ్మ!
మానినీమదనుతో మా రాక యెఱిఁగించి మాధవీలతలార! మనుపరమ్మ!

ఆ. జాతిసతులఁ బాయ నీతియె హరి కని
జాతులార దిశలఁ జాటరమ్మ!
కదళులార! పోయి కదలించి శిఖిపించ
జూటుఁ దెచ్చి కరుణఁ జూపరమ్మ! 1013

క. హరి చరణములకుఁ బ్రియ మై, హరి నిను మన్నింప భద్ర మందెడు తులసీ!
హరి నీ దెస రాఁడు గదా!, హరి చొప్పెఱిఁగించి శుభము లందింపఁగదే. 1014

తే. పొగడఁ దగువానిఁ గానరే పొగడలార!
యీ డెఱుంగని విభుఁ జూపుఁ డీడెలార!
మొల్ల పగు కీర్తివాఁ డేఁడి మొల్ల లార!
శుకనిగదితునిఁ జెపుఁడు కింశుకములార! 1015

క. తరుణీకుచ కుంకుమయుత, హరికంధర దామగంధ మడరెడిఁ జూడ్కుల్
హరిఁ గనినపగిదిఁ దనరెడి, హరిణీ! హరిజాడఁ బుణ్య మయ్యెడిఁ జెపుమా.

క. కిటి యై కౌఁగిటఁ జేర్చెను, వటుఁ డై వర్ధిల్లి కొలిచె వడిఁ గృష్ణుం డై
[1]యిటఁ బదచిహ్నము లిడెఁ గ్రిం, దటి బామున నేమి నోఁచితమ్మ! ధరిత్రీ!

వ. అనుచు సున్మత్తచిత్తలై, తదాత్మకత్వంబునఁ గృష్ణలీలల ననుకరింపుచు. 1018

సీ. పూతన యై యొక్కపొలఁతి చరింపంగ శౌరి యై యొక కాంత చన్నుఁ గుడుచు
బాలుఁ డై యొకభామ పాలకు నేడ్చుచో బండి నే నను లేమఁ బాఱఁదన్ను
సుడిగాలి నని యొక్కసుందరి కొనిపోవ హరి నని వర్తించు నబ్జముఖియు
బకుఁడ నే నని యొక్కపడఁతి సంరభింపఁ బద్మాక్షుఁ డను కొమ్మ పరిభవించు

ఆ. నెలమి రామకృష్ణ లింతు లిద్దఱు గాఁగ
గోప వత్సగణము కొంద అగుదు
రసుర వైరి ననుచు సబల యొక్కతె చీరుఁ
బసుల మనెడి నతుల భరతముఖ్య! 1019

ఆ. లోకమెల్లఁ గుక్షిలోపల నున్నట్టి
మాధవుండ నేను మాత వీవు
చూడు మనుచు నొక్క సుందరి యొకతెకు
ముఖముఁ దెఱచి చూపు ముఖ్యచరిత! 1020

క. వెన్నలు దొంగిలి తినియెడి, వెన్నుఁడ నని యొకతె నుడువ వే ఱొక్కతె చే
సన్నల యశోద నంచును, గ్రన్నన కుసుమములదండఁ గట్టు నిలేశా! 1021

క. కాళియఫణి యిది వీరలు, కాళియఫణి సతులు ర్మొక్కఁ గడఁగిరి నే గో
పాలకుమారుఁడ ననుచును, లీలాగతి నాడు నొక్క లేమ నరేంద్రా! 1022

క. తరుణులు గోపకు లందఱు, హరిహయుఁ డిదె వానఁ గురిసె హరి నే నని భా
సుర చేలాంచల మొక్కతె, గిరి నెత్తెద ననుచు నెత్తుఁ గెంగేల నృపా! 1023

క. మీరలు గోపకు లే నసు, రారిని దావాగ్ని వచ్చె నటుఁ జూడకుఁడీ
వారించెద నని యొక్కతె, చేరి బయల్ కబళనంబు సేయు నరేంద్రా! 1024

వ. ఇట్లు తన్మయత్వంబున గోపసుందరులు బృందావనంబునం గల తరు లతాదుల
హరి నడుగుచు, నిరర్గళంబు లయిన విపినమార్గంబుల సరోజాత కేతన హల కులి

1. యిటుపదచిహ్నము నేడే, డటుబామున (హ.)

శాంకుశాది లక్షణ లక్షితంబు లై, మనోహరంబు లైన హరిచరణంబుల చొప్పు
గని, తప్పక చెప్పుకొనుచుఁ దమలో ని ట్లనిరి. 1025

సీ కొమ్మకుఁ బువ్వులు కోసినాఁ డిక్కడ మొనసి పాదాగ్రంబు మోపినాఁడు
సతి నెత్తుకొని వేఁడ్క జరిగినాఁ డిక్కడఁ దృణములో లే దిదె తెఱవ జాడ
ప్రియకు ధమ్మిల్లంబు పెట్టినాఁ డిక్కడఁ గూర్చున్న చొప్పిదె కొమరుమిగులు
నింతికిఁ గెమ్మోవి యిచ్చినాఁ డిక్కడ వెలఁది నిక్కినగతి విశద మయ్యె

ఆ. సుదతితోడ నీరుఁ జొచ్చినాఁ డిక్కడఁ
జొచ్చి తా వెడలినచోటు లమరెఁ
దరుణిఁ గామకేళిఁ దనిపినాఁ డిక్కడ
ననఁగి పెనఁగి యున్న యంద మొప్పె. 1026

వ. మఱియును. 1027

సీ. ఒక యెలనాఁగ చె య్యూఁదినాఁ డిక్కడ సరస మున్నవి నాల్గు చరణములును
నొక నీలవేణితో నొదిఁగినాఁ డిక్కడ మగఱాడలో నిదె మగువఱాడ
యొకలేమ మ్రొక్కిన [1]నొడిసినాఁడిక్కడ రమణి మ్రొక్కినచొప్పు రమ్యమయ్యె
నొకయింతి నెదురుగా [2]నొలసినాఁ డిక్కడనన్యోన్యముఖము లై యంఘ్రులొప్పె

ఆ. నొకతె వెంటఁ దగుల నుండక యేగినాఁ
డడుగుమీదఁ దరుణి యడుగు లమరె
నబల లిరుకెలంకులందు రాఁ దిరిగినాఁ
డాఱుపదము లున్నవమ్మ! యిచట. 1028

సీ. ఈ చరణంబులే యిందునిభానన! సనకాదిముని యోగసరణి నొప్పు
నీ పాదతలములే యెలనాఁగ! శ్రుతివధూ సీమంతవీథులఁ జెన్నుమిగులు
నీ పదాబ్జంబులే యిభకులోత్తమయాన! పాలేటిరాచూలి పట్టుకొమ్మ
లీ సుందరాంఘ్రులే యిందీవరేక్షణ! ముక్తికాంతా మనోమోహనంబు

ఆ. లీ యడుగుల రజమె యింతి! బ్రహ్మేశాది
దివిజవరులు మౌళిదిశలఁ దాల్తు
రనుచుఁ గొంద అబల లజ్జాక్షుఁ డేగిన
క్రమముఁ గనియు నతనిఁ గాన లైరి. 1029

1. నొడివినాఁడిక్కడ (హ.) నుడివినాఁ (తం.వా.) నుడిసినాఁ (తం. F. N.) 2. నొలిసి(హ.)

సీ. పతుల దైన్యంబును భామల క్రౌర్యంబుఁ జూపుచు విభుఁ డొక్క సుదతితోడ
విహరింప నది యెల్ల వెలఁదుల వర్జించి నా యొద్ద నున్నాఁడు నాథుఁ డనుచు
గర్వించి రా ఁ జాలఁ గమలాక్షు మూఁపున నిడుకొను మనుడు న య్యీశ్వరుండు
మొఱఁగి పోయినఁ దాపమును బొంది యో కృష్ణ ! యెక్కడఁ జనితి
ప్రాణేశ ! రమణ !

తే. నీకు వరవుడ నయ్యెద నిలువు మనుచు
వగవఁ గొందఱు కాంత లా వనితఁ జూచి
వరుఁడు మన్నింప గర్వించి వనజనేత్రి
చిక్కె నే ఁడని వెఱగును జెంది రపుడు. 1030

వ. మఱియును. 1031

సీ. ఈ పొదరింటిలో నిందాఁక గృష్ణుండు నాతోడ మన్మథనటన మాడె
ని య్యోల మగుచోట నిందాఁక జెలువుండు గాఢంబుగా నన్నుఁ గౌఁగిలించె
నీ మహీజము నీడ నిందాఁక సుభగుండు [1]చిట్టంటు నేఁతల సిగ్గు గొనియె
నీ పుష్పలత పొంత నిందాఁక దయితుండు నను డాసి యధర పానంబు నేనె

ఆ. నీ ప్రసూనవేది నిందాఁక రమణుండు
కుసుమదామములనుఁ గొప్పు దీర్చె
ననుచు గొంద అతివ లంభోజనయనుని
పూర్వలీలఁ దలఁచి పొగడి రధిప ! 1032

మ. అని యి బ్భంగి లతాంగు లందఱును బృందారణ్యమం దీశ్వరు౯
వనజాక్షు౯ బరికించి కానక విభు౯ వర్ణింపుచు౯ బాడుచు౯
మనముల్ మాటలు చేష్టలు౯ గ్రియలు న మ్మానాథుపైఁ జేర్చి వే
చని ర య్యామున నైకతాగ్రమునకు౯ సంత్యక్త గేహోచ్ఛమై. 1033

వ. చని గోపికలు హరి నుద్దేశించి యిట్టనిరి. 1034

అధ్యాయము – ౩౧

—: గోపికాగీతలు :—

క. నీవు జనించిన కతమున, నో వల్లభ ! లక్ష్మి మంద నొప్పె నధిక మై
నీ వెంటనె ప్రాణము లిడి, నీ వా రర నెదరు చూపు నీ రూపంబు౯. 1035

1. చిట్టట్టు (హ.)

క. శారద కమలోదర రుచి, చోరక మగు చూపువలన సుందర ! మమ్ముఁ
గోరి వెలయాని దాసుల. ధీరత నొప్పించు టిది వధించుట గాదే. 1036

ఆ. విషజలంబువలన విషధర [1]దానవు
వలన గాలివానవలన వహ్ని
వలన [2]మిగులువానివలనను రక్షించి
కుసుమశరుని బారిఁ గూల్పఁదగునె. 1037

ఉ. నీవు యశోద బిడ్డఁడవె నీరజనేత్ర ! సమస్తజంతు చే
తో విదితాత్మ వీశుఁడవు తొల్లి విరించి తలంచి లోక ర
క్షావిధ మాచరింపు మని సన్నుతి నేయఁగ [3]సత్కులంబునఁ
భూవలయంబుఁ గావ నిటు పుట్టితి గాదె మనోహరాకృతిఁ. 1038

ఆ. చరణసేవకులకు సంసారభయమును
బాపి శ్రీకరంబు పట్టుగలిగి
కామదాయి యైన కరసరోజంబు మా
మస్తకముల నునిచి మనుపు మీశ ! 1039

ఉ. గోవులవెంటఁ ద్రిమ్మరుచుఁ గొల్చినవారల పాపసంఘముల్
ద్రోవఁగఁ జాలి శ్రీఁ దనరి దుష్టభుజంగ ఫణాలతాగ్ర సం
భావిత మైన నీ చరణపద్మము చన్నులమీఁద మోపి త
ద్భావజ పుష్ప భల్లభవ బాధ హరింపు వరింపు మాధవా ! 1040

క. బుధరంజనియును సూక్తయు, మధురయు నగు నీదు వాణి మరఁగించెను నీ
యధరామృత సంసేవన. విధి నంగజతాప మెల్ల విడిపింపఁగదే. 1041

క. మగువలయెడ నీ [4]శౌర్యము, తగునే నిజభక్తభీతి దమనుఁడ వకటా !
తగదు భవద్దాసులకును, నగుమొగముం జూపి కావు నళినదళాక్ష ! 1042

మ. ఘన లక్ష్మీయుత మై [5]మహాశుభద మై కామాది విధ్వంసి యై
సనకాది స్తుత మై నిరంతర తప స్సంతప్త పున్నాగ జీ
వన మై యొప్పెడు నీ కథామృతము ద్రావంగల్గునే భూరి దా
న నిరూఢత్వము లేని వారలకు మానారీ మనోహారకా ! 1043

క. నీ నగవులు నీ చూడ్కులు, నీ నానావిహరణములు నీ ధ్యానంబుల్
నీ నర్మాలాపంబులు, మానసముల నాటి నేఁడు మగుడవు కృష్ణా ! 1044

1. దానవి (తం) 2. నున్నవాని వలనను (తం.) 2. మత్కులంబునఁ (ప.); ''ఉదేయివాఁ సాత్వతాం కులే'' (31-3) 4. క్రౌర్యము (తం.వా.క.) 5. వినన్ (తం.వా.క.)

ఆ. ఘోషభూమి వెడలి గోవుల మేపంగ
నీరజాభ మయిన నీ పదములు
కసవు శిలలుఁ దాఁకి కడు నొచ్చునో యని
కలఁగు మా మనములు కమలనయన! 1045

ఉ. మాపటివేళ నీవు వనమధ్యము వెల్వడి వచ్చి గోష్పద
ప్రాపిత ధూళిధూసరిత భాసిత కుంతల మై సరోరుహో
ద్దీపిత మైన నీ మొగము ధీరజనోత్తమ! మాకు వేడ్కతోఁ
జూపి మనంబులఁ మరునిఁ [1]జూపుదు గాదె క్రమక్రమంబునఁ. 1046

ఆ. భక్తకామదంబు బ్రహ్మసేవిత మిలా
మండనంబు దుఃఖమర్దనంబు
భద్రకరము నైన భవదంఘ్రియుగము మా
యురములందు రమణ! యునుపఁ దగదె. 1047

ఆ. సురతవర్ధనంబు శోకాపహరణంబు
[2]స్వరిత వంశనాళ సంగతంబు
నన్యరాగజయము నయిన నీ మధురాధ
రామృతమునఁ దాప మార్పు మీళ! 1048

ఉ. నీ వడవిఁ బవల్ దిరుగ నీ కుటిలాలక లాలితాస్య మి
చ్ఛావిధిఁ జూడకున్న నిమిషంబులు మాకు యుగంబు లై చనుం
గావున రాత్రు లైన నినుఁ గన్నుల నెప్పుడుఁ జూడకుండ ల
క్ష్మీవర! తెప్ప లడ్డముగఁ జేసె నిదేల విధాత క్రూరుఁ డై. 1049

ఉ. అక్కట! బంధులుఁ మగలు నన్నలుఁ దమ్ములుఁ బుత్రకాదులుఁ
నెక్కొని రాత్రిఁ బోకుఁ డన నీ మృదు గీతరవంబు వీనులఁ
వెక్కస మైన వచ్చితిమి వేగమె మోహము [3]నొంది నాథ! నీ
వెక్కడఁ బోయితో యెఱుఁగ మీక్రియ నిర్దయుఁ డెందుఁ గల్గునే. 1050

తే. మదనుఁ డార్వంగ నీ వాడుమంతనములు
నవ రసాలోకనం బగు నగుమొగంబు
కమల కిర వై న మహిత వక్షస్స్థలంబు
మా మనంబుల లోఁగొని [4]మలపెఁ గృష్ణ! 1051

1. జూపుటగాదె (చ.) 2. స్వనిత (హ.); స్వరితవేణునా సుష్ఠుచుంబితమ్ (31-4)
3. నొందినార మీ (తం.) 4. మరపె (తం.వా.)

మ. అరవిందంబులకంటెఁ గోమలము లై యందంబు లై యున్న నీ
చరణంబుల్ కఠినంబు లై మొనయు మా చన్నుంగవల్ మోవఁగా
నెరియం బోలు నటంచుఁ బొక్కుదుము నీ యీ కర్కశారణ్య భూ
పరిసంచారము కృష్ణ! నీ ప్రియులకుఁ బ్రాణవ్యథం జేయదే. 1052

క. కట్టా! మన్మథకోలలు, నెట్టున నోనాఁట బెగడి నీ పాదంబుల్
పట్టికొనఁగ వచ్చిన మము, నట్టడవిని డించి పోవ న్యాయమె కృష్ణా! 1053

క. హృదయేశ్వర! మా హృదయము, మృదుతరముగఁ జేసి తొల్లి మిక్కిలి కడ నీ
హృదయము కఠినము చేసెను, మదీయ సౌభాగ్య మిట్టి మందము గలదే. 1054

ఉ. క్రమ్మి నిశాచరుల్ సురనికాయములఁ వడి దాఁకి వీఁక వా
లమ్ముల తెట్టెముల్ వఱప నడ్డయి వచ్చి జయింతు వంఱు నిఁ
నమ్మిన ముగ్ధలఁ రహితనాథల నక్కట! నేఁడు రెండుమూఁ
డమ్ముల యేటుకాఁ [1]డెదుర నడ్డము రాఁదగదే కృపానిధీ! 1055

క. [3]తియ్యవిలుకాఁడు డీకొని, వ్రయ్యలుగాఁ దూఱి నేసె వనితల మనముల్
[3]వియ్యాన నింకనయినఁ, గు య్యాలింపం గదయ్యఁ! గోవింద! హరీ! 1056

అధ్యాయము — ౩౨

మ. అని యి ట్లంగన లంచితస్వరముతో నంకింపుచుఁ బాడుచుఁ
దను రావే యని చీరి యేడువ జగత్త్రాణుండు త్రైలోక్య మో
హనుఁ డై మన్మథమన్మథుం డయి మనోజ్ఞాకారి యై [4]హారి యై
ఘన పీతాంబర ధారి యై పొడమెఁ దత్కాంతా సమీపంబునఁ. 1057

క. వచ్చిన వల్లభుఁ గనుఁగొని, విచ్చేనె నటంచు సతులు వికసితముఖ లై
యచ్చుగ నిలిచిరి ప్రాణము, వచ్చిన నిలుచుండు యవయవంబుల భంగిఁ. 1058

సీ. అబల యొక్కతె భక్తి నంజలిఁ గావించి ప్రాణేశు కెంగేలు వట్టికొనియె
నింతి యొక్కతె జీవితేశ్వరు బాహువు మూఁపున నిడుకొని ముదము నొందె
వనిత యొక్కతె తన వల్లభు తాంబూల చర్విత మాత్మహస్తమునఁ దాల్చెఁ
బడఁతి యొక్కతె ప్రియు పదములు విరహాగ్ని తప్త కుచంబులఁ దాపుకొనియె

1. డెగవ (తం.వా.) 2. తీయనివిలుకాఁడు—పాయలుగా—నీయాన—గూయాలింపం (తం. ఫుట్‌నోటు) 3. నియ్యాన (హ.) 4. యంతటఁ (హ.)

ఆ. భామ యొకతె భ్రుకుటిబంధంబు గావించి
ప్రణయభంగ కోపభాషణమున
దష్టదశన యగుచు దండించు కైవడి
వాఁడి చూడ్కిగముల వరునిఁ జూచె. 1059

క. హరి ముఖకమలముఁ జూచుచుఁ, దరుణి యొకతె తెప్పలిడక తనియక యుండెఁ
హరి [1]పదకమలముఁ జూచుచు, మరగి తనివిలేని సుజనుమాడ్కి నరేంద్రా!

ఉ. ఒక్కలతాంగి మాధవుని యుజ్జ్వలరూపము చూడ్కితీఁగెలం
జిక్కఁగఁ బట్టి హృద్గతముఁ జేసి వెలిం జనకుండ నేత్రముల్
గ్రక్కున మూసి మేనఁ బులకంబులు గ్రమ్మగఁ గౌఁగిలించుచుఁ
జొక్కము లైన లోచవులఁ జొక్కుచు నుండెను యోగికైవడిఁ. 1061

సీ. ఎలయించి ప్రాణేశ! యెందుఁ బోయితి వని తోరంపు టలుకతో దూఱెనొకతె
జలజాక్ష! ననుఁ బాసి చనఁగ నీ పాదంబు లెట్లాడె నని వగ [2]నెయిదె నొకతె
నాథ! నీ వరిగిన నా ప్రాణమున్నది కూర్మియే యిది యని కుందె నొకతె
యీశ్వర! నను నిన్ను నిందాఁక బాపె నీ పాపపు విధి యని పలికె నొకతె

ఆ. తలఁగి పోవునట్టి తప్పేమి చేసితి
నధిప! పలుకు ధర్మ మనియె నొకతె
యేమి నోముఫలమొ హృదయేశ! నీ మోము
మరలఁ గంటి ననుచు మసలె నొకతె. 1062

క. పలికిన ప్రతిజ్ఞఁ దప్పెడిఁ, బలికించినఁ గాని రమణుఁ బలుక నటంచుఁ
గలకంఠి యొకతె చెలితోఁ, బలుకులు నమృతములుఁ గురియు పలుకులు వలికెఁ.

క. పట్టినఁ గాని మనోవిభుఁ, బట్టఁగదా యంచు నొక్క బాలిక సఖిచేఁ
బట్టుకొని చెప్పె ధైర్యము, పట్టెల్లను మరుని పొంకిపట్టుగ నధిపా! 1064

క. చెలువుఁడు చెప్పకపోయిన, పొలపున నొకముగ్ధ మున్ను చూడ ననుచు నొ
దల వంచి యుండఁ జాలక, దల యెత్తెను లోన మరుఁడు దలయెత్త నృపా!

వ. ఇ ట్ల్విధంబున. 1066

క. హరి సురుచిర లలితాకృతిఁ, దరుణులు గని ముక్త విరహతాప జ్వర లై
పరమోత్సవంబు సలిపిరి, పరమేశ్వరుఁ గనిన ముక్తబంధుల భంగిఁ. 1067

.....
1. పాదములను జూచుచు (హ.) 2. నెదిరె (హ.)

వ. అంత న క్కాంతుండు కాంతాజన పరిక్రాంతుండై. వనాంతరంబున శక్తినికర సంయుక్తుండైన పరమపురుషుండునుం బోలె, వారలం దోడ్కొని, మందార కుంద కుసుమ పరిమళ మిళిత పవమాన మానిత మధుకర నికర ఝంకార సుకుమారంబును, శరత్కాల చంద్రకిరణ సందోహ సందళితాంధకారంబును, యమునా తరంగ సంగత కోమల వాలుకా స్ఫారంబును నై, యమలినం బైన పులినంబుఁ బ్రవేశించె వారును జ్ఞానకాండంబున నీశ్వరుం గని శ్రుతులు ప్రమోదంబునం గామానుబంధంబులు విడిచిన విధంబున, హరిం గని, విరహవేదనల విడిచి, పరిపూర్ణ మనోరథ లై. 1068

క. పాశీసనయన లెల్ల న, కాశిన్య పటాంచలములఁ గౌతుకములు హృ
త్పీఠముల సందడింపఁగఁ. బీఠము గల్పించి రంతఁ బ్రియునకు నధిపా! 1069

ఆ. పరమ యోగిహృదయ భద్రపీఠంబుల
నుండు మేటి వ్రజవధూత్తరీయ
పీఠమున వసించి పెంపారెఁ ద్రిభువన
దేవలక్ష్మి మేనఁ దేజరిల్ల. 1070

మ. మదనోద్దీపితుఁ డైన నాథునికి సన్మానంబుఁ గావించుచుఁ
ముదితల్ హాస విలోక విభ్రమములఁ మోదింపుచుఁ జేరి త
త్పదముల్ హస్తతలంబులఁ బిసుకుచుఁ బై ముట్టుచుఁ
జదురు ల్వల్కుచుఁ గూర్మి ని ట్లనిరి యీ షత్కోప దీప్తాస్యలై. 1071

క. కొలిచినఁ గొలుతురు కొందఱు, గొలుతురు దముఁ గొలువకున్నఁ గొందఱు వరులం,
గొలిచినను గొలువకున్నను, గొలువరు మఱికొంద రెలమి గోపకుమారా!

వ. అని తన్ను నుద్దేశించి రహస్యంబుగాఁ బల్కిన సుందరుల పల్కులు విని, గోపాల సుందరుం డి ట్లనియె. 1073

సీ. కొలిచినఁ గొలుతురు గొందఱు పశువుల భజనము భంగిని ఫలము కొఱకు
నై సఖ్యధర్మము లందు సిద్ధింపవు కొందఱు దండ్రుల గుణముఁ దాల్చి
దయగలవారలు దగిన సుహృత్తులు గొలువనివారలఁ గొల్తు రెపుడు
ధర్మకామంబులు తనరంగఁ గొందఱు కొలువని వారినిఁ గొలుచువారిఁ

ఆ. గొలుచు తలఁపు లేమి గొలువ రాత్మారాము
లాప్తకాము లజ్ఞు లతి కఠినులు
వారియందుఁ బిదపవానిఁగాఁ జింతించి
యే లతాంగులార! యిట్టు లనుట. 1074

క. ఏ నిం డెవ్వఁడ నై నం, గా నంగనలార! పరమ కారుణికుండ్
మానసబంధుఁడ నిత్య, ధ్యానము మీ [1]కొనరవలసి తలఁగితిఁ జుండీ. 1075

మ. నను సేవింపుచునున్న వారలకు నే నా రూపముం జూపఁ జూ
చినఁ జాలించి మదించి వారు మది నన్ సేవింపరో యంచు ని
ర్ధనికుం డాత్మధనంబు చెడ్డ నెపుడున్ దత్పారవశ్యంబుఁ దా
ల్చినభంగిన్ ననుఁ బాసి మత్ప్రియుఁడు దాఁ జింతించు నా రూపమున్. 1076

తరల. తగవు ధర్మముఁ జూడనొల్లక తల్లిదండ్రుల బంధులన్
మగల బిడ్డలఁ బాసి వచ్చిన మన్నిషక్తుల మిమ్ము నేఁ
దగదు పాసితిఁ దప్పు నైపుఁడు తద్వియోగ భరంబునన్
వగలఁ బొందుచు మీర లాడిన వాక్యముల్ వినుచుండితిన్. 1077

ఉ. పాయని [2]గేహశృంఖలముఁ బాసి నిరంతర మత్పరత్వముం
జేయుచు నున్న మీకుఁ బ్రతిసేయ యుగంబుల నైన నేర నన్
బాయక గొల్చి మానసము ప్రత్యుపకారముగాఁ దలంచి నా
పాయుట తప్పుగాఁ గొనక భామినులార! కృపన్ క్షమింపరే. 1078

అధ్యాయము — ౩౩

క. చక్కఁగ హరి యిటు పలికిన, జక్కని వాక్యముల నతని సంగమమున లో
నిక్కిన వియోగతాపము, లొక్కట విడిచిరి లతాంగు లుర్వీనాథా! 1079

—: రాసక్రీడాభివర్ణనము :—

ఉ. ఆ సమయంబునన్ విభుఁ డనంతుఁడు కృష్ణుఁడు చిత్రమూర్తి యై
చేనెసు[3] మండల భ్రమణ శీల పరస్పరబద్ధ బాహు కాం
తా సువిలాసముల్ బహువిధ స్ఫురితానన హస్త పాద వి
న్యాసము రాసమున్ గృత వియచ్చరనేత్ర మనో వికాసమున్. 1080

వ. ఇట్లు బహుగతు లంది దిరుగ నేర్పరి యగు హరి దర్పించి, తన యిరు కెలంకుల నలంకృత లై, కళంక రహిత చంద్రవదన లిద్దఱు ముద్దియ లుద్దికొని, వీణలంది కొని, వీణలం బ్రవీణ లై, సొంపు మెఱసి, యింపుగ వాయింపుచు, నానంద లహరీ నిధానం బగు గానంబు నేయ, నవిరళం బై తరళంబుగాని వేడుక సరళం బగు *మురళంబు లీలం గేల నందుకొని, మధురం బగు నధరంబునం గదియించి, మించి కామినీజన కబరికా సౌగంధిక గంధబంధుర కరాంగుళీ కిసల

1. కొసఁగ (తం.వా.) 2. శృంఖలల (తం.వా.) 3. నమంద చంక్రమణశీల వరత్వర బంధ బాహు (ప.) *మురళంబు = మురళి.

యంబులు యతిలయంబులం గూడి వివరంబుగ మురళీ వివరంబుల సారించి, పూరించుచు, సరిశేనిభంగిం ద్రిభంగి యై, కమలకర్ణికాకారంబున నడుమ నిలిచి, మఱియు గోపసుందరు లెంద అందఱకు నంద తై, సుందరుల కవలి యెడలం దానును, దన కవలియెడల సుందరులును దేజరిల్ల, నృత్యవిద్యా మహార్ణవ వేలావలయ వలయితం బై, విస్మితాఖండలం బై న రాసమండలంబుఁ గల్పించి, వేల్పులు హర్షంబునం గుసుమవర్షంబులు గురియ, నందుఁ బ్రసూనమంజరీ సహచరంబులై న చంచరీకంబుల మించు ప్రకటించుచు, సువర్ణ మణిమధ్యగంబు లై న మహేంద్రనీలంబుల తెఱంగు నెఱపుచుఁ, గరిణీవిహార బంధురంబు లై న సింధురంబుల చెలువుఁ గైకొలుపుచుఁ, బల్లవిత కుసుమిత లతానుకూలంబు లై న తమాలంబుల సొబగు నిగుడించుచు, మెఱపుతీఁగెల నెడనెడ బెడఁ గడరు నల్ల మొగుళ్ళ పెల్లు చూపుచుఁ, దరంగిణీ సంగతంబు లై న రోహణాచల శృంగంబుల బాగు లాగించుచు, జగన్మోహనుఁ డై యుండి, రక్త కమలారు ణంబులును, జంద్రశకల నిర్మల సంస్ఫురణంబులును, శ్రుతినితంబినీ సీమంత వీథికాలంకరణంబులును, సనక సనందనాది యోగీంద్ర మానసాభరణంబు లును నై న చరణంబులు గదియ నిడి, సమస్తి నంజలిపుటంబులం బుష్పంబు లుల్లసిల్లఁ జల్లి, సల్లలిత కమల ప్రహస్తంబు లై న హస్తంబులు వల్లవీజనుల కఁఠంబులపై నిడి, తాను గీతానుసారంబుగ విచిత్ర పాద సంచారంబులు సలుపుచు, వర్తులాకార రాసబంధంబుల నర్తనంబునం బ్రవర్తించి, వెండియు శ్వేతలుం, దానును, శంఖ పద్మ వజ్ర కందుక చతుర్ముఖ చక్రవాళ చతుర్భద్ర సౌభద్ర నాగ సంధ్యావర్త కుండలీకరణ [1]కురళిబంధ ప్రముఖంబు లై న విశేష రాసబంధంబులకుం జొచ్చి, ఏకపాద సమపాద వినివర్తిత గతాగత వలిత వైశాఖ మండల త్రిభంగి ప్రముఖంబు లై న తానకంబుల నిలుచుచుఁ, గనకకింకిణీ కంకణమంజుల మంజీర శింజనంబులు జగజ్జన కర్ణరంజనంబు లై చెలంగ, ఘటిత మర్దిత పార్శ్వగ ప్రముఖఁబు లై న పాదచారి భేదంబులు చేయుచు, (సమపాద శకట వదన మతల్లి [2]ళ్లి ప్రమిఖంబు లై న) పార్థివచారి విశేషం బులును, అపక్రాంత డోలాపాద సూచీ ప్రముఖంబు లై న వ్యోమచారి విశేషం బులుం జూపుచు, సురేంద్రశాఖి శాఖా మనోహరంబులును, నపహసిత దిక్కరీంద్ర కరంబులును, ద్రిలోక క్షేమంకరఁబులును, నగు కరంబులం దిరంబు లగు రత్నకటకంబుల మెఱుంగులు నింగి చెఱంగులం దఱచుకొన, నర్ధచంద్ర కర్తరీ ముఖ కపిత్థ కటకాముఖ శుకతుండ లాంగూల పద్మకోశ [3]పతాకా ప్రముఖంబు

1. ఖురరీ (తం. వా.) ; కురళీ—ఖురరీ శబ్దములు కోశములలో లేవు. 2. సుప్తి (తం.)
3. పతాక ప్రముఖ (తం. వా.)

లైన స్వ స్వభావసూచక నానావిధ) కరభావంబు లాచరింపుచు, కటీనిబద్ధ సువర్ణవర్ణ చేలాంచల ప్రభానికరంబులు సుకరంబు లై దిశాంగనా ముఖంబులకు హరిద్రా లేపన ముద్రాలంకారంబు లొసంగుచు, నాస్కందిత భ్రమర శకటాసన ప్రముఖంబు లైన జానుమండల భేదంబులును, అలాత, దండలాత లలిత విచిత్ర ప్రముఖంబు లైన దైవ మండలంబులు నొనర్చుచు, గమనీయ కంబుకంఠాభి రామంబులు, నుద్దామ తేజస్తోమంబులు నైన నీల మౌక్తిక వజ్ర వైడూర్య దామంబుల రుచు లిందిరాసుందరికి మందిరంబు లై, సుందరంబు లైన యురం బులం దిరుగుడువడి [1]కలయంబడ, నంగాంతర బాహ్యాలగ్న చ్ఛత్ర ప్రముఖంబు లైన భ్రమణవిశేషంబుల విలసించుచు, నిద్దంబు లగు చెక్కుటద్దంబుల నుద్దవిడిం దద్దయుం [2]బ్రభాజిత చంద్ర మండలంబు లగు కుండలంబుల మెఱుంగు మొత్తం బులు నృత్యంబు లొనరింప, గటిభ్రాంత దండరచిత లలాట తిలక మయూర లలిత చక్రమండల నికుంచిత గంగావతరణ ప్రముఖంబు లైన కరణంబు లెఱింగింపుచు, వెలిదమ్మి విరుల సిరుల చెన్నుమిగులు కన్నులవలన దీనజన దైన్యకర్కశంబు లై తనరు కటాక్షదర్శన జాలంబులు జాలంబు లై కామినీజన నయనమీనంబుల నావరింప, లలిత, కుంచిత వికాస ముకుళ ప్రముఖంబు లైన చూడ్కులఁ దేజరిల్లుచు, ననేక పరిపూర్ణ చంద్రసౌభాగ్య సదనంబులగు వదనం బులఁ బ్రసన్నరాగంబులఁ బ్రకటించుచు, నుదంచిత పింఛమాలికా మయూఖంబు లకాల శక్రచాపంబుల సొంపు సంపాదింప, నికుంచి తాకుంచిత కంపి తాకంపిత పరివాహిత పరావృత్త ప్రముఖంబు లైన శిరోభావంబులు నెఱపుచు, మృగనాభి తిలకంబులు గల నిటలఫలకంబుల జికురంబుల నికరంబులు గప్ప, నపరాజిత సూచికావిద్ధ పరిచ్ఛిన్న విష్కంభ రేచిత ప్రముఖంబు లగు నంగహారంబుల విల సిల్లుచుఁ, జరణ కటి కర కంఠ రేచకంబు లాచరించుచు నొప్పె. అప్పు డా రాసంబు సంజనిత సకలజన మానసోల్లాసకరం బై, సుధార్ణవంబునుం బోలె నుజ్జ్వల రసాభిరామం బై, రామరాజ్యంబునుం బోలె రాగ పరిపూర్ణం బై, పూర్ణ చంద్ర మండలంబునుం బోలెఁ గువలయానందం బై, నందనవనంబునుం బోలె భ్రమరీ విరాజమానం బై, మానధనుని చిత్తంబునుం బోలెఁ బ్రభాన[3]వృద్ధిసమర్థం బై, సమర్థ కవివిలసనంబునుం బోలె బహుప్రబంధ భాసురం బై, సురలోకం బునుం బోలె వసుదేవనందన విశిష్టం బై, శిష్టచరితంబునుం బోలె ధరణీ గగన మండల సుందరం బై, సుందరీరత్నంబునుం బోలె నంగహార మనోహారం బై,

1. కలయంబడ నంగాంతారవాహ్యాలకు ఛత్ర (హ.) కలయంబడ నంగాతర వాహ్యాలకు ఛత్ర (తం. వా.) 2. బ్రభాసిత (తం.వా.) 3. వృత్తి (వా.హ.)

హారవధూ నిలయంబునుం బోలె ననేక చారి సుకుమారం బై, సుకుమారవృత్తం
బునుం బోలె నుద్దీపిత వంశం బై యుండె. అందు, 1081

చ. నడుములు వీఁగియాడ చిఱునవ్వులు నివ్వటిలంగ హారముల్
సుడివడ మేఖలల్ వదలఁ జూడ్కి మెఱుంగులు పర్వ ఘర్మముల్
పొడమఁ గురుల్ చలింప శ్రుతిభూషణముల్ మెఱవఁ సకృష్ణ లై
పడఁతుక లాడుచుం జెలఁగి పాడిరి మేఘ తటిల్లతా ప్రభఁ. 1082

క. అంకరహి తేందువదనలు, పంకజలోచనునిఁ గూడి పరఁగ నటింపఁ
గింకిణుల నూపురంబుల, కంకణముల మ్రోఁత లెసఁగెఁ గర్ణోత్సవ మై. 1083

క. హరిణీనయనలతోడను, హరి రాసక్రీడ నేయ నంబరవీథిఁ
సురనాథులు భార్యలతో, సొరిది విమానంబు లెక్కి చూచి రిలేశా! 1084

క. కురిసెఁ బువ్వుల వానలు, మొరసెఁ దుందుభులు మింట ముదితలుఁ దారున్
సరసఁ గంధర్వపతుల్, వరుసన్ హరిఁ బాడి రపుడు వసుధాధీశా! 1085

క. రామలతోడను రాసము, రామానుజుఁ డాడఁ జూచి రాగిల్లి మనో
రాములమీఁద వియచ్చర, రాములు మూర్ఛిల్లి పడిరి [1]రాజకులేశా! 1086

క. తారాధిప నిభవదనలు, తారాధిపవంశ్యుఁ గూడి తారు నటింపన్
[2]దారలు నిల్చి సుధాంశుఁడుఁ, దారును వీక్షింప రేయి తడవుగ జరిగెన్. 1087

మ. యమునాకంకణ చారియై వనజ పుష్పామోద సంచారి యై
రమణీ ఘర్మనివారి యై మదవతీ రాస శ్రమోత్తారి యై
ప్రమదామానస నవ్య భవ్య సుఖసంప త్కారి యై చేరి యా
కమలాక్షుం డలరంగ గాలి విసరెన్ గల్యాణభావంబునన్. 1088

వ. అప్పుడు. 1089

చ. ప్రమద యొకర్తె మాధవుఁడు పాడ విపంచి ధరించి కేల సం
భ్రమమునఁ దంత్రి మీటుచుఁ దిరంబుగ [3]తాయము చేసి యొక్క రా
గము తగ నాలపించి సుభగ స్వరజాతులు వేఱు వేఱకా
నమరఁగ బాడె దన్ రమణుఁ డౌ నన దారువు లంకురింపఁగన్, 1090

క. ఆడుచుఁ బాడుచు నం దొక, చేడియ మంజీర మంజు శింజిత మమరం
గూడి హరికరము చనుఁగవ, పైఁ డాయం దిగిచె జఘన భారాలస యై. 1091

1. రామవినోదా (హ.) 2. దారటనిల్చి (హ.) 3. గానముచేసి (హ.): రాయముచేసి (క.చ.ట.త.)

క. చందనలిప్తం బై యర, విందామోదమున నొప్పు విపులభుజము గో
విందుఁ డొక తరుణి మూఁపునఁ, బొందించిన నది దెమల్చి పులకించె నృపా!

సీ. చెలువ యొక్కతె చెక్కుఁ జెక్కుతో మోపిన విభుఁడు తాంబూలచర్వితము వెట్టి
నాడుచు నొకతేమ యలసినఁ బ్రాణేశుఁ డున్నత దోస్స్తంభ మూఁత నేనెఁ
జెమరించి యొకభామ చేరినఁ గడగోరఁ జతురుఁడు కుచఘర్మజలము వాపె
నలకంబు లొకయింతి కలిక చిత్రకరేఖ, నంటినఁ బ్రియుఁడు పాయంగ దువ్వెఁ

ఆ. బడఁతి యొకతె [1]పాడిపాడి డస్సిన యధ
రామృతమున నాథుఁ డాదరించె
హార మొక్కసతికి నంసావృతం బైనఁ
గాంతుఁ డురము జేర్చి కౌఁగిలించె. 1093

క. హాసంబులఁ గరతల వి, న్యాసంబుల దర్శనముల నాలాపములన్
రాసశ్రాంతల కా హరి, నేనెఱ మన్ననలు కరుణఁజేసి నరేంద్రా! 1094

క, హరి తను సంగ సుఖంబునఁ, బరవశ లై వ్రేతలెల్ల బయ్యెదలు నిజాం
బరములు నెఱుఁగమి చోద్యమె, సురసతు లీషించి కరఁగి చొక్కిరి మింటన్.

వ. ఇట్లు భగవంతుం డైన కృష్ణుం డాత్మారాముం డయ్యును, గోపసతు లెంద ఱంద
ఱకు నందజై, నిజ ప్రతిబింబంబుతోడ గ్రీడించు బాలురపోలికె రాసకేళిసలిపిన.

క. తగఁ గూడియాడి మనముల, నగేఁ జూచెం బలికె నందనందనుఁ డనుచున్
మగువలు పెద్దఱికముతోఁ, బొగడిరి తమ పూర్వజన్మ పుణ్యశ్రేణిన్. 1097

— : జలక్రీడావర్ణనము : —

వ. ఇట్లు హరి రాసకేళి సాలించి, [2]తారకాంచిత లగు తటిల్లతల చెలువున ఘర్మ
సలిలకణాక్రాంత లగు కాంతలం గూడి, జలక్రీడా కుతూహలుం డై, యమునా
జలంబులసొర, నందు ముందట సుందరులు సొచ్చి, పదప్రమాణంబు, జాను
దఘ్నంబు, కటిద్వయసంబు, మధ్యమాత్రంబు, కుచంబులబంటి,యని పలుకుచుం
గుచ నయన నాభివివర కుంతలంబుల చక్రవాక జలచరావర్త శైవాలంబుల
చందంబున నందంబుగ నీడు పొందిన యేఱు లని, కళిందనందన కరంబులు
సాచి, పరిరంభములకు నారంభించు కైవడి నెదురు సనుదెంచి తాఁకు తరంగంబు
లకు నులుకుచు, సారసంబులకుం గరంబులు సాచుచు, మరాళంబుల జోఁపుచుఁ
జెన్ను మిగిలిన చన్నుల యెత్తువత్తు మను నెపంబులం దపంబులు నీట గావించు
మాడ్కిని సంచరించు చక్రవాకంబులఁ దోలుచు, నితాంత కాంతిసదనంబు లగు

1. పాటఁబాడ (హ.) 2. కరకాంచితలగు (తం.వా.)

వదనంబులకు నోడి, వ్రీడం జెంది, కంది, చందురుఁడు చల ముడిగి, జలమునం బడి, కంపించు కరణి, నిజ కరకలిత జలప్రతిఫలితుం డై కదలు చంద్రునిం గని మెచ్చి సోలుచు, సలిలావగాహన సమయ సముచ్చలిత వారిశీకర పరంపరల వలన మకరందపాన మత్త మధుకర పక్షవిక్షేపణ సంజాతవాత సముద్భూత కుముదాది పరాగపటలంబులం [1]జెఱుచుచు, మోముఁదమ్మల కమ్మఁదనంబులకు మూఁగి, ఝుమ్మ్ర రను దుమ్మెదలకు వెఱచుచుఁ, గరంబుల నీ రెగయం జఱచుచు, నీల నీరద నిపతిత పయోబిందు సందోహంబులం దడియు పువ్వుదీవియల బాగునఁ గృష్ణ కరద్వయతోయంబునం బెక్కు తోయంబులం దడియుచుఁ గ్రందు కొని సుడియుచు, నసమబాణుని పులు గడిగిన కుసుమబాణంబుల పగిది మేనులు మెఱవ, సలిలావగాహన పరాయత్త చిత్తలగుచు, మొత్తంబు లై సరసభాషణం బులం ద్రుళ్లుచు, గరంబుల నీరు నించి హరిమీఁదఁ జల్లుచుఁ, జల్లు నెడం దడఁబడ దాఁటుచు, దాఁటి చనకనిలువరించుచు, వినోదింప, హరియుఁ గరేణుకర వికీర్ణ నీరధారాభిషిక్తం బగు షండాలంబులీల నాభీర కామినీ కరసముజ్జిత జలా సారంబులం దోఁగుచు, ప్రజవధూజన హస్తప్రయుక్త కల్హార కైరవ పరాగ పట లంబువలన భూతిభూషణు సిరి వహించుచు, గోపికాజన పాణి కిసలయ సము న్మక్త కమలదళంబులవలన సహస్రనయనుని రూపుఁ జూపుచు, గోపాలబాలికా కుచకలశ కుంకుమ పంకంబువలన ప్రభాతభానుని భంగి భాసిల్లుచు, ఘోషయోషా కటాక్షవిక్షేపణంబులవలన మధుపపరివృత హరిచందన సౌందర్యంబు నొందుచు, వల్లవీ హాసరుచులవలనఁ జంద్రికాప్రభా భాసిత నీలశైలంబు క్రియ నమరె. అంత. 1098

మ. సతులుం దానును నీటిలో వెడలి భూషాగంధ చేలాద్యలం
కృతుఁ డై కుంభి కరేణు యూథములతోఁ గ్రీడించు చందంబునఁ
లతలందుం దరులందుఁ బుష్పమయ లీలాశయ్యలందుఁ సుఖో
న్నతుఁ డై కృష్ణుఁడు క్రీడలం దనిపె నా నారీలలామంబులన్. 1099

వ. ఇట్లు శరత్కాలంబునవెన్నుం డింద్రియస్ఖలనంబు సేయక గోపికలతోడ రమించె. అని చెప్పిన, మునివరునకు భూవరుం డి ట్లనియె. 1100

మత్తకోకిల. ధర్మకర్తయు ధర్మభర్తయు ధర్మమూర్తియు నైన స
త్కర్మఁ డీశుఁడు ధర్మశిక్షయు ధర్మరక్షయుఁ జేయఁగా
నర్మిలిఁ ధరమీఁదఁ బుట్టి పరాంగనాజన సంగ మే
ధర్మ మంచుఁ దలంచి చేసె నుదాత్త మానస చెప్పుమా ! 1101

1. జేరుచు (తం.వా.)

వ. అనిన శుకుం డి ట్లనియె. 1102

ఆ. సర్వభక్షుఁ డగ్ని సర్వంబు భక్షించి
దోషి గానిపగిది దోష మైనఁ
జేసి దోషపదముఁ జెందరు తేజస్వు
లగుటఁ జంద్ర వాసవాదు లధిప! 1103

క. ఈశ్వరుఁడు గానివాఁడు న, రేశ్వర! పరకాంతఁ దలఁచి యెట్లు బ్రతుకు గౌ
రీశ్వరుఁడు దక్క నన్యుఁడు, విశ్వభయద విషము క్రింగి వెలయం గలఁడే. 1104

క. సత్యము ప్రభువుల వచనము, నిత్యము తచ్చ్వచనవిధిని నిలుతురు పెద్దల్
సత్యాసత్యము గావున, సత్య మనుచుఁ జనరు వారిచరితమున నృపా! 1105

మ. ఘను లై యెవ్వని పాదపంకజ పరాగ ధ్యానసంప్రాప్త యో
గ నిరూఢత్వముచే మునీంద్రులు మహాకర్మంబులఁ బాసి బం
ధ నిరోధంబులు లేక విచ్చలవిడిం దర్పింతు రా నిత్యశో
భనుఁ డె ట్లుండిన నుండెఁ గాక కలవే బంధంబు లుర్వీశ్వరా! 1106

ఆ. గోపజనములందు గోపికలందును
సకల జంతులందు సంచరించు
నా మహాత్మునకుఁ బరాంగన లెవ్వరు
సర్వమయుఁడు లీల సలిపెఁ గాక. 1107

వ. అని చెప్పి, శుకుం డి ట్లనియె. అంత బ్రాహ్మముహూర్తంబునం గృష్ణు వీడ్కొని
గోపిక లిచ్చలేకయు నిండ్లకడ కేగినం, గృష్ణమాయా మోహితు లై, గోపకులు
వారలం గోపింప నెఱుంగనేర రైరి. 1108

ఇంద్రవజ్రము. గోపాల కృష్ణుండును గోపకాంతల్
ప్రాపించి క్రీడించిన భంగు లెల్లఁ
రూపించి వర్ణించి నరుండు హృ త్సం
తాపంబులం బాయును దత్ప్రసక్తిఁ. 1109

అధ్యాయము — ౩౫

—: సర్పరూపి యగు సుదర్శనుం డను గంధర్వుని శాపవిమోచనము :—

వ. అంత నొక్కనాఁడు నందాదు లైన గోపకు లంబికావనంబునకు శకటంబు లెక్కి
జాతరకుం జని, సరస్వతీ నదీజలంబుల స్నానంబులు సేసి, యుమామహేశ్వరుల
నర్చించి, కానుక లిచ్చి, బ్రాహ్మణులకు గోహిరణ్య వస్త్రాన్న దానంబు లొసంగి,

జలప్రాశనంబు నేసి, నియమంబున నుండ, దైవయోగంబున నాఁకొని యొక్క మహోరగంబు, నిదురవోయిన నందునిం గఱచి, మ్రింగ నగ్గలింప, నతండు 'కృష్ణ! కృష్ణేతి' వచనంబులం దన్ను విడిపించు మని మొఱ యిడిన, విని. 1110

క. గోపకు లందఱు మేల్కొని, కోపముతోఁ బెద్దగుదెలఁ గొఱవుల మొత్తఁ
దాపము నొందియు వదలక, పాపపుఁ బెనుబాము నందుఁ బట్టె నృపాలా!

వ. ఆ య్యవసరంబునఁ గృష్ణుండు దర్పించి, పాదతాడనంబు నేసి, క్రొక్కిన, సర్పంబు సర్పరూపంబు విడిచి, విద్యాధరేంద్రరూపంబు దాల్చి, హరికి మ్రొక్కిన నతనికి హరి యి ట్లనియె. 1112

ఉ. మండిత మూర్తితోఁ గనక మాలికతో శుభలక్షణుండ వై
యుండెడు నీకుఁ గష్టపు మహోరగ దేహ మిదేల వచ్చె నె
వ్వండవు నామ మెయ్యది భవంబున కెద్ది నిమిషంబు నాకు నొం
డొండ యెఱుంగఁ జెప్పుము బుధోత్తమ! నీపని చోద్య మయ్యెడిఁ. 1113

వ. అనిన వాఁ డి ట్లనియె. దేవా! యేను సుదర్శనుం డను విద్యాధరుండ. విమా
నారూఢుండ నై, రూపసంప ద్గర్వంబులం జొక్కి, దిక్కులఁ జరించుచు, నొక్క
యెడ నాంగిరసు లైన ఋషులఁ గురూపులైన వారలం గని, నగిన, వారును,
నీవును రూపదర్పంబునం దమ్మ నగితివి గావున మహాసర్పంబ వై యుండు
మని శపించినఁ బిదప నే వేఁడుకొనిన ని ట్లనిరి. 1114

చ. యదుకులమందు భక్తుల భయంబు హరించుటకుం జనార్దనుం
డుదయము నొంది యీ యడవి కొక్కదినంబున రాఁ గలండు ద
త్పదమున నీవు దన్నఁబడి పన్నగ దేహముతోడఁ బాసి నీ
మొదలిటి మేను గాంచెదవు మూఢుఁడ! [1]పొ మ్మని రా దయానిధుల్! 1115

మ. నినుఁ జింతించిన విన్నఁ బేరుకొనినఁ నిర్మూల మై క్రుస్సి పా
పనికాయంబు వినష్ట మౌ నఁట భవత్పాదంబు నా మీఁదఁ బె
ట్టినఁ దద్బ్రాహ్మణ శాపసంజనిత కౌటిల్యంబు దా నిల్చునే
వనజాతేక్షణ! నేఁడు వానె నురగత్వం బెల్ల నేఁబోయెదఁ. 1116

వ. అని విన్నవించి, హరికిం బ్రదక్షిణంబు వచ్చి, మ్రొక్కి, సుదర్శనుండు దివంబు
నకుం జనియె. సర్పంబువలన నందుండు విముక్తుం డయ్యె. తత్ప్రకారంబు విని,
వెఱఁగుపడి, గోపకులు దేవతా మహోత్సవంబు సమాప్తి నొందించి, శ్రీకృష్ణ
కీర్తనంబు సేయుచు, మరల మందకుం జనిరి. అంత. 1117

1. పొమ్మనిరో దయానిధీ (క. బ. తం.)

—: శ్రీకృష్ణుడు కుబేరభటుఁ డగు శంఖచూడుం డను గుహ్యకుని సంహరించుట ;—

చ. మఱియొక నాఁటి రాత్రి బలమాధవు లుజ్జ్వల వస్త్ర మాలికా
ధరులును లేపనాభరణ ధారులు నై చని మల్లికాది పు
ష్పరస నిమగ్న మత్త మధుపంబుల గీతము వించు దద్వనాం
తరమున వెన్నెలఁ ప్రజనితంబిను లండగఁ బాడి రింపుగఁ. 1118

క. ఆ పాట చెవులు సోఁకిన, నేపాటియు దేహలతల నెఱుఁగక దృ గ్వా
చా పాటవములు [1]నెడి పడి, రా పాటలగంధు లెల్ల నటవీవీథిఁ. 1119

వ. ఇట్లు సకల భూతసమ్మోహనం బగు గానంబు సేయుచు, నిచ్ఛావర్తనంబులం
బ్రమత్తుల చందంబున రామకృష్ణులు క్రీడింపఁ, గుబేరభటుండు శంఖచూడుం
డనువాఁడు, రామకృష్ణ రక్షిత లగు గోపికలం దన యోగబలంబున నుత్తరపు
దిక్కునకుం గొనిపోవ, న య్యోషలు 'రామ ! కృష్ణేతి' భాషణంబులు వలు
కుఁ, బులికి నగపడిన మొదవులక్రియ మొఱయిడిన విని. 1120

ఉ. గ్రద్దన సాలవృక్షములు గైకొని బల్లిదు లన్నదమ్ము లా
యిద్దఱు కాలమృత్యువుల యేఁపున వే చని యోడకుండుఁ డో
ముద్దియలార ! యంచుఁ దను ముట్టినఁ జూచి కలంగి గుహ్యకుం
డుద్దవడిఁ గతిఁ బఱచె నుత్తర మింతుల డించి భీతుఁ డై. 1121

వ. ఇట్లు గుహ్యకునిచేత విడివడిన గోపికల రక్షించుకొని యుండుమని, బలభద్రునిం
బలికి. 1122

శా. ఓరీ ! గుహ్యక ! పోకు పోకుమని రోషోక్తిం బకారాతి వాఁ
డే రూపంబున నెందుఁ జొచ్చె నెటఁ బోయెం దోడఁ దా నేఁగి దు
ర్వారోదంచిత ముష్టి వాని తలఁ ద్రెవ్వంబట్టి తద్వీరు కో
టీర భ్రాజిత రత్నముఁ గొనియె దండిఁ గోపిక ల్సూడఁగఁ. 1123

వ. ఇట్లు శంఖచూడునిం జంపి, వాని శిరోరత్నంబు దెచ్చి, బలభద్రున కిచ్చి
మెప్పించె.

అధ్యాయము - ౩౪

మఱియు, నొక్కదినంబునం గృష్ణుండు వనంబునకుం జనిన, నతనిలీలలు పాడుచు
నిండ్లకడం దద్విరహవేదనానల భరంబు సహింపక, గోపికలు తమలో నిట్లనిరి.

1. వడిసెడిరా (గ. డ.)

శా. భ్రూ విక్షేపముతోడ దాపలి భుజంబుం జెక్కుఁ గీలించి కె
మ్మోవిఁ వేణువుఁ గూర్చి సుస్వరముగా ప్రేమోయించుచు న్నంగుళీ
ప్రావీణ్యంబు విభుండు సూపఁ గని సప్రాణేశ లై యుండియుఁ
నీవీబంధము లూడఁ జొక్కుదురు పో నింగిఁ నిలింపాంగనల్. 1125

మ. నవమాధుర్యము గల్గు కృష్ణ మురళీ నాదామృత స్యందముల్
నెవులఁ జొచ్చి హృదంతరాళముల భాసిల్లఁ సవత్సంబు లై
యువిదా! మేపులకుం దొరంగి మృగ గోయూథంబు లుత్కంఠతో
దివికిఁ గంఠము లెత్తి లో వదలుఁ బో దేహేంద్రియ వ్యాప్తులఁ. 1126

శా. ఓ కంజేక్షణ! కృష్ణుఁ డుజ్జ్వలిత హారోద్దాముఁ డై గాన వి
ద్యా కౌతూహలితఁ మనోజ్ఞ మురళీధ్వానంబుఁ గావింపఁగా
నాకర్ణించి సశంప మై మొఱయు నీలాభ్రంబుగాఁ జూచుచుఁ
గేకారావము లిచ్చుచుఁ మురియుఁ బో కేకీంద్ర సంఘాతముల్. 1127

మ. లలనా! యేటికిఁ దెల్లవాఱె రవి యేలా తోచెఁ బూర్వాద్రిపైఁ
గలకాలంబు నహంబు గాక నిశిగాఁ గల్పింపఁ డా బ్రహ్మ దా
వలఁపేఁడుఁ కృపలేఁడు కీరములు దుర్వారంబు లెట్లో కదే
[1]కలవే మాపటికాలమందు మనకుఁ గంజాక్షు సంభోగముల్. 1128

ఉ. ఎప్పుడు ప్రొద్దు గ్రుంకు హరి యెప్పుడు గోవులమేపి తెచ్చు మా
కెప్పుడు తన్ముఖాంబుజ సమీక్షణ మబ్బు నతండు వచ్చి న
న్నెప్పుడు గారవించుఁ దుది యెప్పుడు మద్విరహాగ్ని రాశికిఁ
జెప్పుఁ గదమ్మ! బోఁటి! మరునేఁతల నుల్లము దల్లడిల్లెడిఁ. 1129

మ. చెలియా! కృష్ణుఁడు నన్నుఁ బాసి వనముం జేరంగ న య్యా క్షణం
బులు నా కన్నియు నుండ నుండఁగఁ దగఁ బూర్ణంబు లై సాఁగి లో
పలఁ దోఁచుం బ్రహరంబు లై దినము లై పక్షస్వరూపంబు లై
నెల లై యబ్దము లై మహాయుగము లై నిండారు కల్పంబు లై. 1130

వ. అని మఱియుఁ, గృష్ణవిరహదుఃఖంబున బహువిధంబులఁ బశ్చాత్తాపంబునొందుచు గోపిక లోపికలు లేక, యెట్టకేలకు దినంబు గడపి, దినాంతసమయంబునందు.

మ. అదె భానుం డపరాద్రిఁ జేరె నిదె సాయంకాల మేతెంచె న
ల్లదె గోపాదపరాగ మొప్పెసఁగె బృందారణ్య మార్గంబునం
దిదె వీతెంచె వృషేంద్రఘోషము ప్రియుం డేతెంచె రండంచుఁ దా
మెదు రేతెంతురు మాపు కృష్ణునికి న య్యింతుల్ పరిభ్రాంత లై. 1132

1. వలదే...కాలముం గలుగునే (హ.); కలదే మాపటి వేళయుఁ (తం.వా.)

వ. ఇట్లు తన కెదురువచ్చిన మచ్చిక న చ్చెలువల నచ్యుతుం డిచ్ఛావర్తనంబుల గార
వించె. అంత నొక్కనాఁడు, 1133

అధ్యాయము — ౬౯

—: వృషభాసుర సంహారము:—

సీ. ఎవ్వని మూఁపుర మీక్షించి మేఘంబు లద్రిశృంగం బని యాశ్రయించు
నెవ్వని అంకె కర్ణేంద్రియంబులు సోఁక గర్భపాతం బగు గర్భిణులకు
నెవ్వని పదహతి నెగయు పరాగంబు లంధకారారాతి నావరించు
నెవ్వఁడు కొమ్మల నెదురించి చిమ్మినఁ బృథ్వీధరంబులు పెల్ల గిల్లు

తే. నట్టి వృషభాసురేంద్రుఁ డహంకరించి
వాలలత యెత్తి పెనుఅంకె వై చి నేలఁ
గాలు ద్రవ్వుచు నిశితశృంగములు సాచి
మంద బెగడంగ గవిసె నమందుఁ డగుచు. 1134

వ. ఇట్లు వృషభాకారంబున నరిష్టుండు, హరికి నరిష్టంబు సేయదలంచి, పైకుఱికిన.

ఉ. క్రేపులువాఱె గోవులకుఁ గ్రేపులు గోవులు గో వృషంబులఁ
బై పడె వత్స ధేను వృషభంబులు గోపకులందుఁ జొచ్చెనా
గోపకు లా వృషేంద్రములు గోవులు లేఁగలు విచ్చి పాఱఁగా
గోపచమూ విభుండు గనె గోవృష దైత్యుఁడు వెంట నంటఁగఁ. 1136

వ. ఇట్లు భయభ్రాంతు లై, కాంతలుం దారును కృష్ణ! కృష్ణ! రక్షింపు మనియెడి
గోపకులకు నడ్డంబు వచ్చి, దీనజన రక్షకుం డైన పుండరీకాక్షుం డిట్లనియె.

ఉ. బాలుర నింతులం బసులఁ బాఱఁగఁదోలుట బంటుపంతమే
చాలు వృషాసురేంద్ర బలసంపదఁ [1]జూపఁగ నెల్లబోఁటి గో
పాలుర మందగాదు చను పైఁ బడితేనిఁ బ్రచండ కృష్ణ శా
ర్దూలము నేఁడు నీ గళముఁ ద్రుంపక చంపక పోవనిచ్చునే. 1138

ఆ. అనుచు ధిక్కరించి హస్తతలంబులఁ
[2]జప్పుడించి నగుచు [3]సఖునిమీఁద
బన్నగేంద్రభయద బాహుదండము సాఁచి
దండిమెఱసి [4] దనుజదండ నిలిచె. 1139

1. జూడగనెల్లబోటి (చ.డ.ప.జ.ద.) 2. జప్పళించి (హ.) 3. చలముమీఱ (ప.)
4. దనుజదండి (హ.)

వ. అప్పుడు. 1140

చ. ఖురముల నేలఁ ద్రవ్వుచు నకుంఠిత వాలసమీరణంబులఁ
విరవిరఁ బోయి మేఘములు వివ్వ విషాణము లొడ్డికొంచు దు
స్తరతర మూర్తి యై వృషభదైత్యఁడు కన్నుల నిప్పు లొల్కఁగా
దురదుర వచ్చి తాఁకె రిపుదుర్మద మోచనుఁ బద్మలోచనుఁ. 1141

ఉ. యాదవకుంజరుండు వృషభాసురు కొమ్ములు రెండుఁ బట్టి య
ష్టాదశ పాదమాత్రము గజంబు గజంబును ద్రొబ్బుకై వడిఁ
భేదిల ద్రొబ్బ న య్యసుర బిమ్మటి నొంది చెమర్చి మ్రొగ్గి దు
ర్మాదముతోడ డీకొనెఁ బ్రమత్త విమర్దను నా జనార్దనుఁ. 1142

ఆ. అంత గోపసింహుఁ డసుర కొమ్ములువట్టి
ధరణి ద్రొబ్బి త్రొక్కి దైత్యభటుల
కొమ్ము వీఁగ సురల కొమ్ము వర్ధిల వాని
కొమ్ము వెటికి మొత్తి కూల్చె నధిప! 1143

క. ఉక్కుచెడి రోఁజి నెత్తురు, ముక్కున వాతను స్రవింప మూత్ర శకృత్తుల్
మిక్కిలి విడుచుచుఁ బసరపు, రక్కసుఁ డని సమనెఁ బ్రజకు రాగము లమరఁ.

వ. ఇట్లు వృషభాసురుం జంపిన, నిలింపులు గుంపులుగొని, విరులు వర్షింప, గోపకులు హర్షింప, గోపసతు లుత్కర్షింప, బలభద్రుండును, వారును, గోవిందుండును బరమానందంబున మందకుం జనిరి. అంత, 1145

చ. ఘనుఁ డొకనాఁడు నారదుఁడు కంసునితోడ యశోదకూఁతు దాఁ
గనుటయుఁ జక్రి దేవకికి గర్భజుఁ డౌటయు మున్ను రోహిణీ
తనయుఁడు రాముఁ డౌటయును దధ్విధు లిద్దఱు మంద నున్న వా
రని యెఱుఁగంగఁ జెప్పిన మహాద్భుత మంచు జలించెఁ గిన్కతోఁ. 1146

చ. కొడుకుల మందలోన నిడి గొంటుతనంబున మోసపుచ్చె నీ
బడు గని పట్టి చంపు టిది భావ్యమటంచుఁ గృపాణపాణి యై
వడి వసుదేవునిం దునుమవచ్చిన కంసునిఁ జూచి నారదుం
డుడుగుము చంపఁ బోల దని యోడక మానిచి పోయె మింటికిఁ. 1147

వ. మఱియు, నలుకదీఱక కంసుడు, దేవకీవసుదేవుల లోహపాశబద్ధులం జేసి, కేశి యనువానిం బిలిచి, రామకేశవులం జంపు మని పంపి, మంత్రి భట గజారోహక చాణూర ముష్టిక సాల్వ కోసల ప్రముఖుల రావించి, యి ట్లనియె. 1148

శా. ఎందుఁ గన్నెదిరించి పోరుటకు దేవేంద్రాదులుం జాల రీ
బృందారణ్యము మంద నిప్పుడు మదాభీరార్భకుల్ రామగో
విందుల్ వర్ధిలుచున్నవా రఁట రణోర్వీ గంసు [1]నొప్పింతు మం
చుం దర్పంబులు వల్కఁజుండు రఁట యీ చోద్యంబులఁ వింటిరే. 1149

క. పట్టణ జనములు సూతురు, దట్టంబుగ మల్లరంగతల పార్శ్వములఁ
బెట్టింపుఁడు తమకంబులు, పుట్టింపుఁడు వీట మల్లుపో రను మాటఁ. 1150

శా. విన్నాణంబులఁ బోర నేర్తురు మహావీర్య ప్రతాపాది సం
పన్నుల్ మీరలు మేటి [2]మల్లగములఁ బ్రఖ్యాతు లై పెంపుతో
మన్నా రా బలకృష్ణులం బెనఁకువఁ మర్దించి మత్ప్రీతి కా
సన్నుల్ గండు పురీజనుల్ పొగడ నో చాణూర! యో ముష్టికా! 1151

శా. రారా! హస్తిపకేంద్ర గండ మదధారా గంధలోభాంధ గం
భీరాళివ్రజ మైన మత్కువలయా పీడ ద్విపేంద్రంబు [3]మ
ద్ద్వారోదంచిత దేహళీ పరిసర స్తంభంబు డాయంగ [4]నా
భీరుల్ రా నదలించి డీ కొలుపు నీ బీరంబు తోరంబుగఁ. 1152

క. పశువిశసనములు సేయుఁడు, పశుపతికిం బ్రియముగాఁగ భావించి చతు
ర్దశినాఁడు ధనుర్యాగము, విశదంబుగఁజేయవలయు విజయము కొఱకుఁ. 1153

వ. అని తనవారి నందఱ నయ్యె పనులకు నియమించి యదుశ్రేష్ఠుం డగు
నక్రూరునిం బిలిచి, చెట్టఁ బట్టుకొని, యిట్లనియె. 1154

శా. అక్రూరత్వముతోడ నీవు మనఁగా నక్రూరనామంబు ని
ర్వక్రత్వంబునఁ జెల్లె మైత్రి సలుపఁ వచ్చుఁ నినుం జేరి నీ
వక్రోధుండవు మందలోన బలకృష్ణాభీరు లస్మద్వినా
శ క్రీడారతు లై చరింతు రఁట యోజ దెచ్చి యొప్పింపవే. 1155

ఆ. నాకు వెఱచి సురలు నారాయణుని వేఁడి
కొనిన నతఁడు వచ్చి గోపకులము
నందుఁ గృష్ణమూర్తి నానకదుందుభి
కుదితుఁ డయ్యె ననఁగ నొకటి వింటి. 1156

1. మర్దింతు (తం.) ; కంసునిం ద్రుంతు (వా.) 2. మంతనములఁ (హ.) 3. దుర్వారో
దంచిత (హ.) 4. నాభీరు త్రాణ (హ.)

వ. కావున నీవు గోపకులచేత నరులు గొని, ధనుర్యాగంబుఁ జూడరం డని, వారలఁ దోడ్కొనిరమ్మ. తెచ్చిన, 1157

శా. కొండల్ గూలఁగద్రొబ్బు కొమ్ములఁ దుదిం గోపించి కోరాడుచో
దండిఁ దండి నధఃకరించు నొక వేదండంబు నా యింట బ్ర
హ్మాండం బైనఁ గదల్పనోపు బలకృష్ణాభీరులఁ బోరిలో
ఖండింపఁ దడ వెంత దాని కదియుం గాదేని యక్రూరకా! 1158

శా. చాణూరుండును ముష్టికుండును సభాసంఖ్యాత మల్లుల్ జగ
త్ప్రాణుఁ మెచ్చరు సత్వసంపదల బాహాబాహి సంగ్రామ పా
రీణుల్ వారలు రామకృష్ణుల బలోద్రేకంబు నైరింతురే
క్షీణప్రాణులఁ జేసి [1]చంపుదురు సంసిద్ధంబు యుద్ధంబునఁ. 1159

సీ. ఆ రామకేశవు లంతరించిన వసుదేవముఖ్యులఁ జంపి తెగువ మెఱసి
వృష్ణిభోజ దశార్హవీరులఁ దెగటార్చి ముదుకఁడు రాజ్యకాముకుఁడు ఖలుఁడు
నగు నుగ్రసేను మాయయ్య గీ టణఁగించి పినతండ్రి దేవకుఁ బిలుకుమార్చి
మఱియు వైరుల నెల్ల మర్దించి నే జరాసంధ నరక బాణ శంబరాది

ఆ. సఖులతోడ భూమిచక్ర మేలెదఁ బొమ్ము
తెమ్ము వేగమ వసుదేవసుతుల
ముఖము పేరు నెప్పి మంత్రభేదము [2]నేయ
వలయుఁ బెంపఁజనదు వైరిజనుల. 1160

వ. అనిన నక్రూరుం డిట్లనియె. 1161

ఉ. పంపినఁ బోనివాఁడనె నృపాలక! మానవు [3]లెన్నఁ దమ్ము మూ
హింపరు దైవయోగముల నించుక గానరు దోఁచినట్లు ని
ష్కంపగతిఁ జరింతు రది గాదనవచ్చునె యీశ్వరేచ్ఛఁ ద
ప్పింపఁగరాదు నీ పగతుబిడ్డలఁ దెచ్చెదఁ [4]బోయివచ్చెదఁ. 1162

వ. అని పలికి, రథ మెక్కి, యక్రూరుండు చనిన, సకలజనులను వీడ్కొలిపి, కంసుం డంతిపురంబునకుం జనియె.

అధ్యాయము - ౪౭

అంత కంసప్రేరితుం డయి. 1163

1. చూపుదురు సంసిద్ధంబు (హ.); చూపుదురు సూసిద్ధంబు (తం.వా.) 2. సేయవలదు. (వ్రాఁత ప్రతులన్నిట) (తం.వా.) 3. లైన తమ్ము (హ.); లైన నమ్మ (క.) 4. నొప్పగించెదఁ (త.)

—: శ్రీకృష్ణుండు కేశి వ్యోమాసురుల సంహరించుట :—

సీ. ఖురపుటాహతిఁ [1]దూలి కుంభినీచక్రంబు ఫణిరాజ [2]ఫణలకు బరువునేయ
భీషణ హేషా విభీషితు లై మింట నమ్మృతాంధు లొండొరు నండ గొనఁగఁ
జటుల చంచల సటాచ్ఛటల గాడ్పుల మేఘములు విమానముల పై
ముసుఁగు పడఁగ
వివృతాస్య గహ్వర విపుల దంతంబులు ప్రళయాగ్ని కీలలపగిది మెఱయఁ

ఆ. గాలపాశలీలగా వాల మేపార
వాహ మగుచు గంధవాహగతుల
విజిత శక్రపాశి వీర్య పయోరాశి
కేశి వచ్చె మంద క్లేశమంద. 1164

క. భీషణ ఘోటక దానవ, హేషానిర్ఘోష భిన్న హృదయ నిఖిల గో
యోషా పురుషార్భక మై, ఘోషము హరి చూడ దైన్య ఘోషం బయ్యెన్.

వ. అ య్యవసరంబున. 1166

ఉ. పేదల ఘోషగోపకుల బిట్టదలించుట వీరధర్మమా
కాదు వ్రజంబులో దనుజఘస్మరుఁడే డని తన్నుఁ దోయు క్ర
వ్యాదునిఁ జూచి గోపకుల కడ్డము వచ్చి నిశాట! యింకఁ బో
రా దని శౌరి చీరె మృగరాజుక్రియ [3]న్నెదిరించె దైత్యుఁడున్. 1167

ఆ. నిష్ఠురోగ్ర సింహనినదంబుతో నింగి
వ్రిందుభంగి నోరు మిగులఁ దెఱచి
కఱవరాఁగ నతఁడు కాటు దప్పించినఁ
దన్నె నెగసి తురగదానవుండు. 1168

ఉ. తన్నిన తన్ననం బడక దానవహంత సమీక రంత యై
కన్నులఁ గెంపు పెంపెనయ గ్రక్కున ఘోటనిశాటు పాదముల్
వన్నెచెడంగఁ బట్టి పడవైచె ధనుశ్శతమాత్ర దూరమున్
బన్నగ డింభమున్ విసరి పాఱఁగ వైచు ఖగేంద్రు కైవడిన్. 1169

ఉ. వైచిన వ్రయ్యొగ్గి లేచి వెస వాజినిశాటుఁడు హుంకరించి సం
కోచము లేక పైఁబడిన గోపకులేంద్రుఁడు దిగ్గజేంద్ర శుం
డా చటులప్రభా బలవిడంబక మైన భుజార్గళంబు దో
షాచరు నోటిలోనఁ నిడెఁ జండఫణీ గుహ నుంచు కైవడిన్. 1170

1. ధూళి (హ.) 2. ఫణులకు (హ.) 3. న్నినదించె (గ.)

శా. దంభోళి ప్రతిమాన కర్కశ మహోద్య ద్బాహు దోఃస్తంభముల్
ఝంఝల్లీల నఘారి వాని రదముల్ చూర్ణంబు లై రాలఁగా
గంభీరంబుగఁ గుక్షిలోఁ జొనిపి వీఁకన్ వృద్ధి [1]పొందింపుచున్
గుంభించెన్ [2]భవనంబు పిక్కటిలఁ దత్కుక్షిన్ నరేంద్రోత్తమా ! 1171

క. వాయువు వెడలక నిలిచినఁ, గాయంబు చెమర్పఁ గన్నుఁగవ వెలికుఱుకన్
మాయనెడి తన్నుకొనుచును, గూయుచు నశ్వాసురుండు గూలెన్ నేలన్. 1172

ఆ. ఘోటకాసురేంద్రు కుక్షిలోఁ గృష్ణుని
బాహు వధిక మయినఁ బట్టలేమిఁ
బగిలి దోసపండు పగిదిఁ దద్దేహంబు
వసుమతీశ ! రెండు వ్రయ్య లయ్యె. 1173

క. నళినాక్షుఁడు లీలాగతి, విలయముఁ బొందించె నిట్లు వీరావేశిన్
పలలాశిన్ జగ దభినవ, బలరాశిన్ విజిత శక్రపాశిన్ గేశిన్. 1174

వ. ఆ సమయంబునం బుష్పవర్షఁబులు గురియించి, సురలు వినుతించిరి. అంత హరిభక్తి విశారదుం డయిన *నారదుండు వచ్చి, గోవిందుని సందర్శించి రహస్యంబున ని ట్లనియె. 1175

సీ. జగతీశ ! యోగీశ ! సర్వ భూతాధార ! సకలసంపూర్ణ ! యీశ్వర ! మహాత్మ!
కాష్ఠగత జ్యోతి కైవడి నిఖిల భూతములందు నొకఁడ వై తనరు దీవు
సద్గూఢుఁడవు గుహాశయుఁడవు సాక్షివి నీయంతవాఁడ వై నీవు మాయఁ
గూడి కల్పింతువు గుణముల; వానిచేఁ బుట్టించి రక్షించి పొలియఁజేయు

ఆ. దీ ప్రపంచమెల్ల నిట్టి నీ విప్పుడు
రాజమూర్తు లయిన రాక్షసులను
సంహరించి భూమిచక్రంబు రక్షింప
నవతరించినాఁడ వయ్య ! కృష్ణ. 1176

వ. దేవా ! నీచేతనింకఁ జాణూర, ముష్టిక, గజ, కంస. శంఖ, యవన, ముర, నరక, పౌండ్రక, శిశుపాలక, దంతవక్త్ర, సాల్వ ప్రముఖులు మడిసెదరు, పారిజాతం

1. ఁబొందించుడున్ (తం.) 2. భువనంబు (హ.)

* ఇక్కడ కథాక్రమమును గూర్చి వ్యాఖ్యానమున నిట్లు తెలుపఁబడినది.

"ప్రాతరేవం కేశివధానంతరం నారదోక్త మంగీకృత్య; పున స్తథైవ పశూన్ చారయతా వ్యోమో హతః. యద్వా వ్యోమవధః పూర్వమేవ ప్రవృత్తోఽపి వేషధారి వధ ప్రసంగా ద త్రోచ్యత ఇతి ద్రష్టవ్యమ్. కేచిత్పునః శంఖచూడ వధాత్పూర్వమేవ పఠంతి (87-24).

బపహృతంబయ్యెడిని.నృగుండు శాపవిముక్తుండగు.[1]స్యమంతకమణి సంగ్రహం
బగు. మృత బ్రాహ్మణపుత్ర ప్రదానంబు సిద్ధించు. అర్జును సారథి వై యనేకా
క్షౌహిణీ బలంబుల వధియించెదవు. మఱియును. 1177

శా. కృష్ణా! నీ వొనరించు కార్యములు లెక్కింపఁ సమర్థుండె వ
ర్ధిష్ణుం డైన విధాత మూఁడు గుణముల్ దీపించు లోపించు రో
చిష్ణుత్వంబున నుండు నీవలన నిస్సీమంబు నీ రూపు నిఁ
విష్ణుఁ జిష్ణు సహిష్ణు నీశు నమితుఁ విశ్వేశ్వరుఁ బ్రొక్కెదఁ. 1178

వ. అని [2]వినిపించి, వీడుకొని, నారదుం డరిగె. అంత నొక్కనాఁడు కృష్ణసహితు
లై, గోపకుమారు లడవికిం జని,పసుల మేపుచు,నొక్కకొండ దండ [3]నిలాయన
క్రీడ చేసిరి. అందు. 1179

క. కొందఱు గొఱియల మనుచును, గొందఱు పాలకుల మంచుఁ గుటిలత్వమునఁ
గొందఱు దొంగల మనుచును,జెంది కుమారకులు క్రీడఁ జేసిరి తమలోఁ. 1180

శా. ఆలో దొంగలలో మయాసురసుతుం డాద్యుండు వ్యోముండు గో
పాలుం డైచని మేషకల్పనలతో భాసిల్లి క్రీడించు త
ద్బాలవ్రాతము నెల్ల మెల్లన చతుఃపంచావశిష్టంబుగా
శైలాంత ర్గుహలోనికిం గొని చనెఁ [4]జౌర్యం బవార్యంబుగఁ. 1181

వ. ఇట్లు కొండగుహలోనఁ గ్రమక్రమంబున గోపకుమారుల నిడి, యొక్క పెను
రాతఁ దద్ద్వారంబుఁ గప్పి, యెప్పటి యట్లు వచ్చిన. 1182

ఉ. వీరుఁడు మాధవుం డఖిలవేది నిశాచరభేది నవ్వుతో
నౌర! నిశాట! దొంగతన మచ్చుపడెఁ నెఱిదొంగ వౌదు వా
భీరులనెల్ల శైలగుహఁ బెట్టితి చిక్కినవారిఁ బెట్టరా
రార! యటంచుఁ బట్టి మృగరాజు వృకాఖ్యముఁ బట్టుకైవడిఁ. 1183

ఉ. పంకజలోచనుం డొడిసిపట్టిన శైలనిభాసురాకృతిఁ
బింకముతోడఁ బొంగి విడిపించుకొనంగ బలంబు లేమి లో
శంకిలి బిట్టు తన్నుకొనఁ జిక్కిన నా రణభీము వ్యోమునిఁ
గొంకక కూల్చె న వ్విభుఁడు కోయని మింట సుపర్వ లార్వఁగఁ. 1184

1. శమంతక (హ.తం.వా.) 2. వినుతించి (తం.వా.) 3. "చక్రు ర్నిలాయనక్రీడామ్" (37-27) 4. శౌర్యం (క.చ.త.ప.)

ఆ. ఘోరదనుజు నేలఁ గూల్చి పర్వతగుహ
వాతనున్న ఱాయి వ్రయ్యఁ దన్ని
గుహ చరించుచున్న గోపాలకులఁ గొంచు
బల్లిదుండు [1]గొల్లపల్లె కరిగె. 1185

అధ్యాయము -౪౮

—: కంసుని పంపున నక్రూరుండు బృందావనమునకుం జనుట :—

వ. అంత నా రాత్రి మథురానగరంబున నక్రూరుండు వసియించి, నియతుం డయి, రేపకడ రథం బెక్కి కదలి, నందగోకులంబునకుం బోవుచుం, దెరువునఁ దనలో ని ట్లనియె. 1186

ఉ. ఎట్టితపంబు సేయఁబడె నెట్టిచరిత్రము లబ్ధ మయ్యెనో
యెట్టిధనంబు లర్హులకు నీఁబడెనో తొలుబామునందు నా
యట్టి వివేకహీనునకు నాదిమునీంద్రులు యోగదృష్టులఁ
బట్టఁగలేని యీశ్వరుని బ్రహ్మమయుఁ హరిఁ జూడఁగల్గెడిఁ. 1187

ఉ. సూరులు దొల్లి యే విభుని శోభిత పాదనఖ ప్రభావళిం
జేరి భవాంధకారములఁ జిక్కక దాఁటుదు రట్టి దేవునిఁ
బైరముతోడ నైనఁ బిలువఁ ననుఁ బంచి శుభంబు సేసె ని
ష్కారణ [2]మైన ప్రేమ నిదె కంసునిఁ బోలు సఖుండు గల్గునే. 1188

మ. ఇతఁ డా కంసునిచేతఁ బంపువడి నఁ హింసింప నేతెంచినాఁ
డతి దుష్టుం డని చూచునో సకల భూతాంతర్ బహి ర్మధ్య సం
గతుఁ డౌటఁ దలపోసి నన్ను సుజనుంగాఁ జూచునో యెట్టి యు
న్నతిఁ గావించునొ యేక్రియఁ బలుకునో నాభాగ్య మెట్లున్నదో. 1189

వ. అని మఱియును. 1190

మ. అలకభ్రాజిత మై సుధాంశు నిభ మై హాస ప్రభోద్దామ మై
జలజాక్షం బయి కర్ణకుండల విరాజ ద్గండ మై యున్న యా
జలజాతాక్షు ముఖంబుఁ జూడఁ గలుగుఁ సత్యంబు వో నాకు నా
వల ది క్కేగుచునున్న వీ వనమృగ వ్రాతంబు లీ క్రోవలఁ. 1191

1. గోప (హ.) 2. ప్రేమతోడ (హ.)

ఉ. మాపటివేళ నేను జని మాధవు పాదసమీపమందు దం
డాపతితుండ నై న నతఁ డాతుగ కాలభుజంగ వేగ సం
తాపిత భక్తలోక భయ దారణ మైన కరాబ్జ మౌదలఁ
మోపి హసించి నా కభయముఁ గృపతోడుత నీయకుండునే. 1192

వ. అని మఱియు, నక్రూరుం డనేక విధంబుల గోవింద సందర్శనంబు గోరుచు, నమందగమన సుందర స్యందనారూఢుం డై చని చని. 1193

క. ముందటఁ గనె ఘనచందన, కుంద కుటజ తాలసాల కురవక వట మా
కందఁ నందిత బల గో,విందఁ వికచారుణారవిందఁ బృందఁ. 1194

వ. కని, బృందావనంబు దరియంజొచ్చి, యందు సాయంకాలంబున నడవికి నెతిగల మేఁతల వెంబడిం దిగంబడి, రాక చిక్కిన కుఱ్ఱకోడె పడ్డ తండంబులం గానక పొద, [1]యిఱుము, మిఱ్ఱుపల్లంబు లనక, తూఱి, పాఱి, వెదకి, చీరెడు గోపకుల యాహ్వాన శబ్దంబు లాకర్ణింపుచుఁ, గోమల ఘాసభాదన కుతూహలంబునఁ జిక్కి, మక్కువలఁ గ్రేపులం దలంచి, తలారింపక, తమకంబులం దమతమ యంత నంభారవంబులు సేయుచు, [2]నూధంబులు స్రవింపఁ బరువులిడు ధేనువులకు నోసరింపుచు, సద్యోజాతంబు లగు తర్ణకంబుల వహించిన సూతికలు వెనుదగులుటవలన దామ హస్తులై చను వల్లవుల మెల్లన విలోకింపుచు, మంద యిరుగెలంకులం గళంక రహితులై, పులి, సివంగి, వేఁగి [3]లోనగు వాలుమెకంబుల మొత్తంబులవలన సప్రమత్తులై, కుఠార కుంత శరాసన ప్రముఖంబులు ధరియించి, కావలి [4]తిరుగువారలఁ గడచి, నానావిధ సరస తృణకబళ ఖాదనగరిష్ఠలయి, గోష్ఠంబులు ప్రవేశించి, రోమంథ లీలాలస లయిన ధేనువులును, చన్నులు గుడిచి తల్లుల మ్రోలఁ బెల్లు రేఁగి క్రేళ్ళుఱుకు లేఁగలును, నెద లయిన మొదవులఁ బయికొని, పరస్పర విరుద్ధంబు లయి డీకొని, కొమ్మల యుద్ధంబులు సలుపు వృషభంబులును, నకుంఠిత బలంబులం గంఠరజ్జువులఁ దెంచుకొని, పొద లుఱికి, దాఁటి, తల్లులం దూఁటి, కుడుచు తఱిపి దూడల ఘట్టించి పట్టనోపక, గ్రద్దనఁ బెద్దలం జీరు గోపకుమారులును, కొడుకుల, మగల, మామల, మఱఁదుల వంచించి, పంచాయుధభల్ల భగ్నహృదయ లయి, గృహకృత్యంబులు మఱచి, శంకితలక, సంకేత స్థలంబులఁ కృష్ణాగమన తత్పర లయియున్న గోపకామినులును, గోష్ఠ ప్రదేశంబుల గోవులకుం గ్రేపులు విడిచి, యొడ్డుచు, మఱలం గట్టుచు, నీడ్చుచుం

1. యిరువు (హ.) 2. మూత్రంబులు (హ.) 3. వాలపు మొత్తంబుల (హ.) 4. వ్రేలం గడచి (తం.వా.)

గ్రీడించు గోపకులును, గోఖుర సముద్ధూత కరీష పరాగ పటలంబుల వలన
నుల్లారి, దులదుల నై, ధేనుదోహనవేళా నిక్ష్ణప్తయోబిందు సందోహ పరంపరా
సంపాదిత పంకంబులును, దోహన సమయ గోపవరాకృష్ట గోస్తననిర్గతంబు
లయి కలశంబులందుఁ బడు క్షీరధారల చప్పుళ్ళును, మహోక్ష కంఠసంస్పర్శన
స్నిగ్ధంబు లయిన మందిరద్వార దారుస్తంభంబుల పొంత నూతనజన విలోకన
కుపితంబు లయి కరాళించు సారమేయంబులునుం గలిగి, బల కృష్ణ బాహు దండ
ప్రాకార రక్షావిశేషణ భూషం బయిన ఘోషంబు ప్రవేశించి యందు. 1195

క. జలజాంకుశాది రేఖలు, గల హరిపాదముల చొప్పుఁ గని మోదముతోఁ
బులకించి రథము డిగి యు,త్కలిక సంతోషబాష్ప కలితాక్షుం డై. 1196

మ. కనె నక్రూరుఁడు పద్మనేత్రులను రంగద్గాత్రులఁ ధేను దో
హనవాటీ గతుల న్నలంకృతుల నుద్యద్భాసులఁ బీత నీ
ల నవీనోజ్జ్వల వాసులఁ గుసుమమాలా ధారులఁ ధీరులఁ
వనితాకాములఁ గృష్ణరాముల జగద్వంద్య క్రమోద్దాములఁ. 1197

క. కని వారల పాదములకు, వినయంబున మ్రొక్కి భక్తివివశుం డగుచుఁ
దనువునఁ బులకాంకురములు, మొనయఁగ నానందబాష్పములు జడి గురియఁ.

వ. తదనంతరంబ. 1199

క. అక్రూరు లయిన జనుల న,వక్రగతిఁ గాచు భక్తవత్సలుఁ డంత
న్నక్రూరుఁ గొఁగిలించెను, జక్రాంకిత హస్తతలము సాఁచి నరేంద్రా! 1200

వ. మఱియు, నక్రూరుండు బలభద్రునికిం బ్రణతుం డయినఁ, గొఁగిలించి, చెట్టపట్టు
కొని, కృష్ణసహితుం డయి, గృహంబునకుం గొనిపోయి, మే లడిగి, గద్దియనిడి,
పాదప్రక్షాళనంబు చేసి, మధుపర్కంబు సమర్పించి, గోవు నిచ్చి, యాదరంబున
రసవదన్నంబు వెట్టించి, తాంబూల గంధమాల్యంబు లొసంగె. అ య్యవసరం
బున నందుం డుపవిష్టుం డయిన యక్రూరున కి ట్లనియె. 1201

క. చెలియలు మొఱయిడ నల్లుర, ళులుఁ డయి పొరిగొనిన యట్టి కంసుఁడు బ్రతుకం
గలదే మనికి దశార్హుల,కిలపై మీ నేమ మింక నేమని యడుగఁ. 1202

అధ్యాయము — ౩౯

వ. అని పలికె. అంత నక్రూరుం డొక్క పర్యంకంబున సుఖోపవిష్టుం డై యుండ
హరి యి ట్లనియె. 1203

మ. శుభమే నీకుఁ బ్రమోదమే సఖులకుం జుట్టాలకుఁ నేమమే
యభయంబే ప్రజ కెల్ల గోత్రజుల [1]కత్యానందమే మామ ము
క్తభయుండే వసుదేవ దేవకులు తత్కారా గృహంబందు మ
త్ప్రభవవ్యాజ నిబద్ధు లై బ్రతికిరే ప్రాణానిలోపేతు లై. 1204

మ. నెటి నేఁ డిక్కడ నీవు రాఁగ వగతో నీతోడ నేమైన నా
కెఱుఁగం జెప్పు మటంచుఁ జెప్పరుగదా యేమందు రా వార్త యే
తెఱఁగుఁ లేదని డస్సిరో వగచిరో దీనత్వముం జెందిరో
వెఱతో నా తలిదండ్రు లెట్లు పడిరో విన్పింపు మక్రూరకా! 1205

వ. మఱియు, నీ వేమికారణంబున వచ్చి తని, హరి పలికిన, నతండు కంసునికి
నారదుండు వచ్చి చెప్పిన వైరానుబంధ ప్రకారంబును, గంసుండు దేవకీ వసు
దేవుల వధియింపం గమకించి, మానిన తెఱంగును, ధనుర్యాగంబు పేరు చెప్పి
పుత్తెంచిన ప్రకారంబు నెఱింగించిన, రామకృష్ణులు నగిరి. అంతఁ దమ్ముం బరి
వేష్టించిన నందాది గోపకులఁ జూచి కృష్ణుం డిట్లనియె. 1206

శా. భూనాథుండు మఖంబుఁ జూడఁ బిలువం బుత్తెంచినాఁడ వ్విభుం
గానం బోవలెఁ బాలు నెయ్యి పెరుఁగుల్ గట్నంబులుఁ గానుకల్
మీ నే రొప్పఁగఁ గూడఁ బెట్టుఁడు తగఁ మీ మీ నివాసంబులఁ
యానంబుల్ గొనిరండు పొండు మథురా యాత్రాభిముఖ్యంబుగఁ. 1207

వ. అని నియమించె. అంత నక్రూరుండు మథురకు వారిం గొంపోయెడి నని
యెఱింగి, వ్రేతలు గలంగి. 1208

మ. హరినవ్వుల్ హరిమాటలుఁ హరిమనోజ్ఞాలాపముల్ లీలలుఁ
హరివేడ్కల్ హరిమన్ననల్ హరికరాబ్జాలంబ నాహ్వానముల్
హరిణీలోచన లందఱుఁ [2]దలఁ చుపాయం బెట్లొకో యంచు
నెరియఁ ముచ్చటలాడి రంత గములై యేకాంతగేహంబులఁ. 1209

వ. మఱియుం దమలో ని ట్లనిరి. 1210

ఉ. మేటిగృహస్థు బ్రహ్మ యని మిక్కిలి నమ్మితి మమ్మ! చూడ నే
పాటియు లేదు మాకుఁ బరిపాలకుఁ డైన సరోజనేత్రు ని
చ్చోట వసింపనీక నొకచోటికిఁబో విధియించి పిన్నటి
డ్డాటలు చేసె నీ [3]సుఖము లక్కట! భారతి కైనఁ జెప్పరే. 1211

1. కాత్మానందమే(తం.వా.) 2. మఱి యుపాయంబెట్లొకో(తం) 3. దుడుకులక్కట (తం.వా.)

ప. అని విధిం దూఱుచు, మదనతాపాయత్త చిత్తలై 1212

ఉ. రమ్మని చీరినంతనె పురంబున కేగెడుఁ గాని నన్ను నీ
కొమ్మలు నమ్మినారు మరు కోలల కగ్గముసేసి పోవఁగా
ముమ్మర మైన తాపమున మ్రొగ్గుదురో యనఁ డంబుజాక్షుఁ డా
యమ్మలు గోపవృద్ధులు ప్రయాణము వల్దన రైరి చెల్లరే! 1213

శా. అక్రూరుం డని పేరు పెట్టుకొని నేఁ డస్మన్మనోవల్లభుం
జక్రిన్ మాకడఁ బాపికొంచు నరుగఁ జర్చించి యేతెంచి నాఁ
డక్రూరుం డటఁ క్రూరుఁ డీతఁడు నిజం బక్రూరుఁ డౌనేని ని
ర్వక్రత్వంబునఁ గృష్ణుఁ బెట్టి తనత్రోవం బో విచారింపఁడే. 1214

ఉ. ఫుల్లసరోజలోచనలు పూర్ణ సుధాంశుముఖుల్ పురాంగనల్
మెల్లనె యెల్లి పట్టణము మేడలనుండి సువర్ణలాజముల్
చల్లఁగ వారిఁ జూచి హరి సంగతి నేయఁదలంచుఁ గాక వ్రే
పల్లె వసించు ముద్దియలపైఁ బడ నేల తలంచు నక్కటా! 1215

క. పురసతుల విలోకనములు, సరసాలాపములు నర్మసంభోగములుఁ
మరగి హరి మనల నొల్లఁడు, నరవరు లో యమ్మ! నూతన ప్రియులు గదే.

క. పుట్టెన్నఁడు హరి నెఱుఁగని, పట్టణసుందరుల కితనిఁ బతిఁ జేసి కడుఁ
దట్టపు విరహాగ్నులకును, గట్టిఁడి దైవంబు ఘోషకాంతల వెదకెన్. 1217

మ. హరి నేలా కొనిపోయె దంచు మన మా యక్రూరుఁ బ్రార్థింతమా
హరిఁ బోనీకుఁడు నిల్పరే యనుచు నేఁ డర్చింతమా వేల్పులఁ
హరిపాదంబుల కడ్డముల్ వడుదమా హా దైవమా! యంచు నా
తరుణుల్ కొప్పులుఁ జీరెలుఁ మఱచి కందర్పజ్వర భ్రాంత లై. 1218

మ. ఉవిదల్ సిగ్గులు మాని కన్నవల నీ రొండొంఁ[1]వర్షింపఁగా
వివశత్వంబులతోఁ గపోలతట సంవిన్యస్త హస్తాబ్జ లై
పవనోద్ధూత లతాభ లై మముఁ గృపం బాలింపు గోవింద! మా
ధవ! దామోదర! యంచు నేడ్చిరి సుజాతం బైన గీతంబులఁ. 1219

వ. అంత మఱునాఁడు సూర్యోదయకాలంబునం దనతోడఁ బయనంబునకు గమకించి నడచు గోపికలను, మఱల వత్తు నని దూతికాముఖంబున నివర్తించి, కృష్ణుండు శకటంబులందుఁ గానుకలును, గోరసంబులు నిడుకొని, నందాదులైన గోపకులు

1. వర్షింపుచుఁ (హ.)

వెనుతగుల నక్రూరచోదితం బైన రథం బెక్కి, మథురాభిముఖుం డయి చను సమయంబున. 1220

చ. అదె చనుచున్నవాఁడు ప్రియుఁ డల్లదె తే రదె వైజయంతి య
ల్లదె రథఘోటకాంఘ్రి రజ మాదెస మార్గము చూడుఁ డంచు లో
నొదవెడి మక్కువ హరిరథోన్ముఖ లై గము లై వ్రజాంగనల్
కదలక నిల్చి చూచి రట కన్నుల [1]కబ్బినయంత దూరముఁ. 1221

వ. ఇట్లు బలభద్ర కృష్ణాక్రూరులు చనిచని. 1222

క. అవలోకించెను గృష్ణుఁడు, ప్రవిమల కల్లోలపవన భాసిత జన్య
న్నవసన్న పాపనైన్యఁ, గవిజన మాన్యఁ గళిందకన్యఁ ధన్యఁ. 1223

వ. కని తత్కాళిందియందుఁ బరిక్షుణ్ణ మణిగణ సముజ్జ్వలంబు లగు జలంబులు ద్రావి, తరుసమూహ సమీపంబున రామసహితుం డయి, కృష్ణుండు రథంబు నెక్కె. అంత నక్రూరుండు వారలకు మ్రొక్కి, వీడ్కొని, కాళిందీహ్రదంబు సొచ్చి, విధి పూర్వకంబుగా వేదమంత్రంబుల జపియించుచు. 1224

—; అక్రూరుండు యమునన్ రామకృష్ణుల దర్శించి నుతించుట :—

ఉ. స్నానము చేసి చేసి నది చల్లనినీటను రామకృష్ణులఁ
మానుగఁ జూచి వారు రథమధ్యముపై వసియించియున్నవా
రీ నది నీటిలోపలికి నెప్పుడు వచ్చి రఁటంచు లేచి మే
ధానిధి చూచె వారిని రథస్థుల భక్త మనోరథస్థులఁ. 1225

వ. కని వెఱఁగుపడి. 1226

శా. కంటిఁ ముస్ను రథంబుపై జలములోఁ గంటిఁ దుదిన్ గ్రమ్మఁ
గంటిఁ దొంటి రథంబుమీఁద నిదె యీ కల్యాణచారిత్రు లే
వెంటఁ దోఁచిరి రెండుదిక్కుల మనోవిభ్రాంతియో నీటిలో
నుం టాశ్చర్యము చూతు నంచు మఱియు న్మోహించి మగ్నాంగుఁ డై. 1227

ఉ. పోషితబాంధవుండు యదుపుంగపుఁ డా జలమందుఁ గాంచె న
ద్భాషు సహస్రమస్తక విభాసిత భూషు నహీశ భూమి భృ
ద్వేషుఁ గృపాభిలాషుఁ బ్రతివీర చమూ విజిగీషు నిత్య సం
తోషు నరోషు నిర్దళితదోషు ననేకవిశేషు శేషునిఁ. 1228

1. కద్భుతమైన (హ.)

వ. మఱియు నీలాంబర సంయుతుండును, సిద్ధోరగాది సన్నుతుండును నై యొప్పు
న ప్పాపఱేనిం దప్పక కనుంగొని. 1229

సీ. ఆ భోగిభోగ పర్యంకమధ్యంబున వలనొప్పు పచ్చని వలువవాని
మేఘంబు పై నున్న మెఱుఁగుచందంబున నురమున శ్రీదేవి యొప్పువాని
ముసరు తేఁటులు [1]విప్ప ముఖచతుష్కము గల తనయుఁ డాడెడి బొడ్డుఁ
దమ్మివానిఁ
[2]కదలిన బహు పదక్రమ విశేషంబుల రవముచూపెడి నూపురముల వాని

ఆ. జలజగర్భ రుద్ర సనక సనందన
సద్విజామర ప్రశస్యమాన
[3]చరితుఁ డైనవాని సౌందర్య ఖని యైన
వాని నొక్కపురుషవర్యుఁ గాంచి. 1230

వ. మఱియుం, జారు లక్షణలక్షిత నఖ పాద గుల్ఫ జాను జంఘోరు కటి నాభి
మధ్యోదరుండును, సాదరుండును, శ్రీవత్స కౌస్తుభ వనమాలికా విరాజిత విశాల
వక్షుండును, బుండరీకాక్షుండును, శంఖ చక్ర పద్మ హస్తుండును, సత్త్వగుణ
ప్రశస్తుండును, బ్రహ్మసూత్ర కటిసూత్ర హార కేయూర కటక కంకణ మకర
కుండల కిరీటాది విభూషణుండును, భక్తజన పోషణుండును, సుందర కపోల
ఫాల నాసాధర వదన కర్ణుండును, నీలనీరదవర్ణుండును, గంబుకంధరుండును,
కరుణాగుణ బంధురుండును, బ్రహ్లాద నారద సునంద నంద ప్రముఖ సంభావితుం
డును, శ్రీ పుష్టి తుష్టి కీర్తి కాంతీ లోర్జా విద్యావిద్యా శక్తి మాయాది సేవితుం
డును నై యొప్పు నప్పరమేశ్వరునకు మ్రొక్కి, భక్తిసంభ్రమంబు లగ్గలంబుగ
గద్గద కంఠుం డై, దిగ్గనం గరంబులు ముకుళించి, యి ట్లని వినుతించె. 1231

అధ్యాయము - ౪౦

దండకము. శ్రీమానినీ మానచోరా! శుభాకార! వీరా! జగద్ధేతు హేతు ప్రకారా!
సమస్తంబు నస్తంగతం బై, మహాలోల కల్లోలమాలాకులాభీల పాథో
నిధిం గూలఁగా బాలకేళీగతిం దేలి, నారాయణాఖ్యం బటుఖ్యాతి శోభిల్లు
నీ నాభికంజంబులో లోకపుంజంబులం [4]బన్న విన్నాణి యై మన్న యా
బమ్మ యుత్పన్నుఁ డయ్యెం గదా, పావ కాకాశ వా తావనీ వార్య
హంకార మాయా మహామానసాదుల్ హృషీకాదులున్ లోకముల్

1. విప్ప (తం.) 2. కదలని (హ.) 3. చరణు (హ.) 4. బన్ను (తం.వా.)

లోక బీజంబులఁ నిత్యసందోహ మై, నీ మహాదేహమం దుల్లసించుఁ వసించుఁ నశించుఁ జడత్వంబు లే కాత్మ యై యొప్పు నీ యొప్పిదం బెల్ల నోచెల్ల! చెల్లఁ విచారింప వా రెంత వా రెంతవారైన, [1]మాయా దులుఁ మాయతోఁ గూడి క్రీడించు లోకానుసంధాత యీ ధాత నిర్ణేతయే, నీ కళారాశికిఁ గొంద ఱంభోజగర్భాదు లధ్యాత్మలందు న్నశేషాధి భూతంబులందు న్ననేకాధి దైవంబులందుఁ సదా సాక్షి వై యుందు వంచుఁ, దదంతర్గత జ్యోతి వీక్షింప వంచుఁ, ద్రయీపద్ధతిఁ గొంద ఱింద్రాది దేవాభిధానంబులన్ నిక్క మొక్కండ వంచుఁ, మఱిం గొంద ఱారూఢకర్మంబులం ద్రుంచి, సంసారముం ద్రెంచి, సన్యస్తు లై మించి, విజ్ఞానచక్షుండ వంచుఁ, మఱిం బంచరాత్రానుసారంబునం దన్మయత్వం బుతోఁ గొంద ఱీ వాత్మ యంచుఁ, మఱిం గొంద ఱా వాసుదేవాది భేదంబులఁ నల్వురై చెల్వు వాటింతు వంచుఁ, మఱి న్నీవు నారాయ ణాఖ్యుండ వంచున్, శివాఖ్యుండ వంచుఁ, మఱిఁ బెక్కు మార్గంబులఁ నిన్ను నగ్గింతు రెగ్గేమి యేఱుల్ పయోరాశినే రాసు లై కూడు క్రీడఁ, విశేషంబు లెల్ల న్నశేషంబు లై డింది, నీ యందనూనంబు లీనంబు లౌ, నేక రాకేందుబింబంబు కుంభాంతరాళంబులం బింబితం బైన వేఱున్నదే. యెన్న నేలా ఘటాంతర్గతాకాశముల్ తద్ఘటాంతంబులం దేక మౌ రేఖ లోకావధిఁ వీఁక నే పోకలం బోక యేకాకి వై యుండు దీక్షా! కృశా నుండు నెమ్మోము (సోముండు) భానుండు కన్నుల్, దిశల్ కర్ణముల్, భూమి పాదంబు, లంభోనిధుల్ గుక్షి, శల్యంబు లద్రుల్, లతాసాలముల్ రోమముల్, గాలి ప్రాణంబు, బాహుల్ సురేంద్రుల్, ఘనంబుల్ కచంబు, ల్నభో వీథి నాభిప్రదేశంబు, రేలుం బగల్లఁ నిమేషంబు, లంభోజగర్భుండు శేషంబు, వర్షంబు వీర్యంబు, నాకంబు మూర్ధంబును, న్నేక మై యున్న నీ మేని దండఁ బయోజాతగర్భాండముల్ మండి తోడుంబ రానోక హానేక శాఖా ఫ లాపూరి తానంత జంతుప్రకాండంబు లీలం, బ్రసి ద్ధోద రాశిస్థ జంతుప్రకారంబుగా నిండియుండుఁ, మహారూప! నీ రూపముల్ వెగ్గలం బుగ్గడింపఁ లయాంభోధిలో మీనుమేనఁ విరోధి న్నిరోధించి, సాధించి, ము న్వేధకుఁ వేదరాశిం బ్రసాదింపవే, ద్రుంపవే కైటభశ్రీ, మధుం జక్రి వై మొత్తవే, యెత్తవే మందరాగంబు, రాగంబుతోఁ గూర్మలీలా పరిష్పంది వై, పంది వై, మేదినిఁ మీఁదికిం ద్రోచి, దోషా

1. మాయాదులా (తం.వా.)

చరుం గొమ్మలఁ నెమ్మలం జిమ్ముచుఁ గ్రువ్వవే, త్రవ్వవే ఘోర
వై రిఁ నృసింహుండ వై .దండివై దండి వై రోచనిం జూచి యాచింపవే,
పెంపవే మేను బ్రహ్మాండము న్నిండఁ బాఱుండ వై, రాజకోటిఁ విపా
టింపవే, రాజ వై రాజబింబాస్యకై దుర్మదారిఁ విదారింపవే, నొంపవే
క్రూరులఁ వాసుదేవాది రూపంబులఁ, బుద్ధబుద్ధుండ వై వై రిదారాంత
రంగంబుల న్నంతరంగంబులుం గాఁ గరంగింపవే, పెంపు దీపింపవే,
కల్కిమూర్తిం బ్రవర్తించు ని న్నెన్న నే నెవ్వఁడన్, నన్ను మాయా
విపన్నున్, విషణ్ణుం, బ్రపన్నుం, బ్రసన్నుండ వై, ఖిన్నతం బాపి,
మన్నింపవే, పన్నగాధీశతల్పా! కృపాకల్ప! వందారుకల్పా! నమస్తే,
నమస్తే, నమస్తే, నమః. 1232

మ. కలలం బోలెడి పుత్ర మిత్ర వనితాగారాది సంయోగముల్
జలవాంఛారతి నెండమావులకు నాసల్ సేయు చందంబునన్
దలఁతున్ రుచ్యము లంచు మూఢుఁడ వృథా తత్త్వజ్ఞుఁడన్ నాకు నీ
విలసత్ [1]పాదయుగంబుఁ జూపి కరుణన్ వీక్షింపు లక్ష్మీపతీ! 1233

అధ్యాయము - ౪౧

వ. అని మఱియును వినుతింప నక్రూరునికి యమునాజలంబులోనం దన మొదలి
మేను సూపి, చాలించి, నటునికై వడి, దిరోహితుం డైన, నక్రూరుండు నీరు వెడలి
వెఱంగుపడుచు వచ్చి, రథారోహణంబు నేసిన, హరి యిట్లనియె. 1234

క. జలములు చేరువ నున్నవి, తలపోయఁగ నీవు పోయి తడ వయ్యె నదీ
జలమున నభమున ధరణిం, గలుగని చోద్యములు నీకుఁ గానంబడెనే. 1235

వ. అనిన నతం డిట్లనియె. 1236

క. నీలోన లేని చోద్యము, లే లోకమునందుఁ జెప్ప రీశ్వర! నీట
న్నేలం నింగిని [2]నున్నవె, నీలోఁ జోద్యంబు లెల్ల నెగడు మహాత్మా! 1237

వ. అని పలికి, సాయంకాలంబునకు నక్రూరుండు మథురానగరంబు చేర రథంబు
గడపె. అంతట మున్ను చనిన నందాదులు పురోపవనంబున విడిసియుండ,
వారలం గూడుకొని, కృష్ణుం డక్రూరునిం జూచి, నీవు రథంబు గొనుచు నగరం
బునకుం జనుము. మేము వెనుక వచ్చెదము. అనిన, నతం డిట్లనియె. 1238

1. పద్మపదంబుఁ (హ.) 2. దిక్కుల (హ.)

—:కృష్ణుని మథురానగర ప్రవేశము:—

క. నా యింటికి విచ్చేయుము, నీ యంఘ్రిసరోజ రేణునికరము సోఁకన్
నా యిల్లు పవిత్రం బగు. శ్రీయుత! నీ భటునిఁ బెద్ద నేయం దగదే. 1239

వ. అని మటియుం బ్రార్థించిన, హరి యి ట్లనియె. 1240

క. యదుకుల విద్వేషణుఁ డై, మదమున వ ర్తించు కంసు మర్దించి భవత్
సదనంబు సూడ వచ్చెదఁ, [1]బొద యీ స్యందనముఁ గొనుచుఁ బురమున కనఘా.

వ. అని పలికిన, నక్రూరుండు పురంబునకుం జని; రామకృష్ణులు వచ్చి రని, కంసున కెఱింగించి, తన గృహంబునకుం జనియె. అంత నపరాహ్ణంబున బలభద్రగోపాల సహితుం డయి, కృష్ణుండు, 1242

మ. పరిఘల్ కోటలు కొమ్మలుఁ బడగలుఁ బ్రాసాదముల్ వీథులుఁ
హరులుఁ దేరులు వీరులుఁ గజములున్ హర్మ్యంబులున్ వాద్యముల్
తరుణుల్ ధాన్యములుఁ ధనంబులు మహోద్యానంబులున్ దీర్ఘికల్
కర మాశ్చర్యరుచిం దనర్చు మథురన్ గాంచెన్ విభుం డంతటన్. 1243

వ. కని యప్పురంబు ప్రవేశించి, వచ్చుసమయంబున, 1244

ఉ. నంద తపఃఫలంబు సుగుణంబుల పుంజము గోపకామినీ
బృందము నోముపంట సిరివిందు దయాంబుధి యోగిబృందముల్
డెందములందుఁ గోరెడి కడింది నిధానము చేరవచ్చెనో
సుందరులార! రండు చని చూతము కన్నులకోర్కె తీరఁగన్. 1245

వ. అని మటియు, గోవిందసందర్శన కుతూహలంబులం బౌరసుందరులు పరస్పరాహూయమాన లై, భుంజాన లై భోజనభాజనంబులు దలంగంద్రోచియు, శయాన లై లేచియు, [2]నభ్యజ్యమాన లై జలంబు లాడకయు, గురుజన శిక్ష్యమాణ లై యోడకయు, గృహకార్య ప్రవ ర్తమాన లై పరిభ్రమింపకయు, రమణ రమమాణ లై రమింపకయు, శిశుజన బిభ్రాణ లై డించియు, నలంకుర్వాణ లై యన్యోన్య వస్త్రాభరణ మాల్యాను లేపనంబులు వీడ్వడ ధరించియు నరిగి, 1246

క. వీటఁ గల చేడె లెల్లను, హాటక మణి ఘటిత తుంగ హర్మ్యాగ్రములన్
గూటువలు గొనుచుఁ జూచిరి, పాటించి విశాలవక్షుఁ బద్మదళాక్షున్. 1247

1. బద (హ.) 2. అభ్యంజ్యమాన లై (తం.)

సీ. వీఁడఁటే! రక్కసి విగతజీవగఁ జన్నుఁ బాలు ద్రావిన మేటి బాలకుండు
వీఁడఁటే! నందునివెలఁదికి జగమెల్ల ముఖమందుఁ జూపిన ముద్దులాఁడు
వీఁడఁటే! మందలో వెన్నలు దొంగిలి దర్పించి మెక్కిన దాఁపరీఁడు
వీఁడఁటే! [1]యెలయించి వ్రేతలమానంబు చూఱలాడిన లోకసుందరుండు

తే. వీఁడు లేకున్న పుర మటవీస్థలంబు
వీనిఁ బొందని జన్మంబు విగతఫలము
వీనిఁ బలుకని వచనంబు విహగరుతము
వీనిఁ జూడని చూడ్కులు వృథలు వృథలు. 1248

మ. చెలియా! గోపిక లీ కుమారతిలకుఁ జింతింపుచున్ బాడుచుఁ
గలయం బల్కుచు నంటుచున్ నగుచు నాకర్షింపుచున్ హస్తగా
మలక క్రీడకుఁ దెచ్చి యిచ్చలును సమ్మానంబులఁ బొందఁగాఁ
దొలిజన్మంబుల నేమి నోఁచిరొ గదే దుర్గప్రదేశంబులన్. 1249

క. అని మటియుఁ బౌరకాంతలు, మునుకొని హరిరూపు నేత్రముల వెంటను లోఁ
గొని తాల్చిరి హృదయములను. జనిత ప్రమదమున విరులు సల్లుచు నధిపా!

వ. మటియును. 1251

క. నానావిధ గంధములుఁ బ్ర, సూన ఫలాదులును హరిత శుభ లాజములుఁ
గానుక లిచ్చుచు విప్రులు, మానుగఁ బూజించి రా కుమారోత్తములన్. 1252

వ. ఆ సమయంబున నగరద్వారంబుననుండి వచ్చు రాగకారుం డగు నొక రజకుం
గాంచి హరి యిట్లనియె. 1253

ఉ. విందుల మై నరేశ్వరుని వీటికి వచ్చితి మేము మాకు మా
మందలలోనఁ గట్టుకొన మంచిపటంబులు లేవు నీ ముడిన్
సుందర ధౌతచేలములు శోభిలుచున్నవి తెమ్మ నిన్ను మే
లందెడి నిమ్మ రాజుదెస నల్లర మో రజకాన్వయాగ్రణీ! 1254

వ. అనిన రోషించి వాఁడి ట్లనియె. 1255

శా. ఎట్టెట్టా మనుజేంద్రుచేలములు మీ కీఁ బాడియే మీరలుం
గట్టం బోలుదురే పయో ఘృత దధి గ్రాసంబులన్ మత్తు లై
యి ట్టాడం జనేఁ గాక గొల్లలకు మీ [2]కెబ్బంగి నోరాడెడిన్
గ్గట్టా! ప్రాణముఁ గోలుపోయెదు సుమీ కంసోద్ధతిం బాలకా! 1256

1. యలయించి (హ.వా.) 2. కిట్లాడ (హ.)

క. మా రాజు సొమ్మఁ గైకొన, నే రాజులు వెఱతు రింత యెల్లిదమే నీ
కీ రాజరాజ గృహమున, నీ రాజస మేల గొల్ల యేగుము తలఁగన్. 1257

వ. అనిన విని రోషించి. 1258

క. ఘోర కరాగ్రతలంబున. ధీరుఁడు కృష్ణుండు శిరము దెగిపడఁ గొట్టెఁ
బౌరుల గుండెలు పగులఁగ. వీరోద్రేకిన్ మదావివేకిన్ జాకిన్. 1259

వ. ఇట్లు భగ్నుం డయిన రజకుం జూచి, వానివారలు పటంబులు డించి, వెఱచి, పఱచిన, రామకృష్ణులు వలసిన వస్త్రంబులు ధరియించి. కొన్ని గోపకుల కొసంగి, చనుచుండ. 1260

క. అంత నొక వాయకుఁ డా, క్రంతన్ వసుదేవసుతులఁ గని బహువర్ణా
త్యంత మృదు పటాభరణము, లెంతయు సంతసముతోడ నిచ్చెఁ మెచ్చఁ.

శా. కారుణ్యంబున వానిఁ గైకొని యలంకారంబు గావించి శ్యా
గారోదంచిత దిగ్గజేంద్ర కలభాకారంబులం బొల్చి రా
శూరుల్ మాధవుఁ డంత వాయకుని శుశ్రూషఁ మహాప్రీతుఁ డై
సారూప్యంబును లక్ష్మియు నొనసఁగె నై శ్వర్యాది సంధాయి యై. 1262

వ. అంత నా రామకృష్ణులు, సుదాముం డను మాలాకారు గృహంబునకుం జనిన నతండు గని లేచి, ప్రకుక్షిన ప్రమొక్కి, చక్కన నర్ఘ్యపాద్యాదికంబు లావరించి, సానుచరు లైన వారలకుఁ దాంబూల కుసుమ గంధంబు లొసంగి, యిట్లనియె.

ఉ. పావన మయ్యె నా కులము పండెఁ దపంబు గృహంబు లక్ష్మికిన్
నేవిత మయ్యె నిష్టములు నేకుఱె విశ్వనిదానమూర్తులై
భూవలయంబుఁ గావ నిటు పుట్టిన మీరలు రాఁజేసి నే
నేవిధ మాచరింతుఁ బను లెయ్యవి బంట నెఱుంగఁ జెప్పరే. 1264

వ. అని పలికి. 1265

క. దామోదర రాముల కు, ద్దామ యశోహసిత తుహినదాములకు వధూ
కాములకుఁ దెచ్చి యిచ్చె ను, దాముఁడు ఘన సురభికుసుమ దామము లధిపా!

క. వారును మాలికుఁ డిచ్చిన, భూరి కుసుమదామములను భూషితు లై నీ
కోరిన వర మిచ్చెద మని, కారుణ్యము నేయ నతఁడు గని యిట్లనియెన్.

క. నీ పాదకమల సేవయు, నీ పాదార్చకులతోడి నెయ్యమును నితాం
తాపార భూతదయయును, దాపసమందార! నాకు దయనేయఁగదే! 1268

వ. అని వేఁడుకొనిన నిచ్చి, మఱియుమ, మాధవుం డ మ్మాలికునకు బలాయుఃకాంతి కీర్తి సంపద లొసంగి, వాని గృహంబు వెడలి, రాజవీథిం జని చని.

అధ్యాయము — ౪౨

క. ఆ నళినాక్షుఁడు గాంచెను, నానా లేపముల భాజనము చేకొనుచున్
బూని చనుదెంచు దానిని, నానన రుచినిచయ వినమితాబం గుబన్. 1270

వ. కని యి ట్లనియె. 1271

క. ఎవ్వరిదానవు లేపము, లెవ్వరికిం గోరి కొనుచు నేగెదు నీ పే
రెవ్వతె మా కి మ్మన్నియు, నివ్వటిలెదు చక్క నగుచు నీరజనేత్రీ! 1272

వ. అనిన న య్యబల యి ట్లనియె. 1273

ఉ. చక్కనివాఁడ వౌదు సరసంబుల నొంపకు మెల్లవారికిన్
జక్కఁదనంబు లెక్కడివి చారుశరీర! త్రివక్ర యండ్రు నే
నిక్కము కంసు దాసిని వినిర్మల లేపనవిద్యదాన నన్
మిక్కిలి రాజు మెచ్చుఁ దగ మీరు విలేపనముల్ ధరింపరే. 1274

క. గొల్లలకును గంబళ్ళను, జెల్లును గట్టంగ గఱకు చీరలు నింతే
మెల్లనె మేలము లాడెదొ, యుల్లంబున, నడుగ నిట్లు నుచితమె మీకున్. 1275

క. అని పలికి యా కుమారుల, తనువులు నగవులును వీక్షితములును మాటల్
తనచిత్తముఁ గరఁగించిన, ననులేపము లిచ్చె వారి కబల ప్రియముతోన్. 1276

సీ. ఇ ట్విధంబునఁ గుబ్జ యిచ్చిన లేపంబు లన్నియుఁ దాను దేహమున నలఁది
కొని ప్రసన్నత నొంది కుబ్జ మువ్వంకల యొడలు చక్కఁగనొ త్తి యునుపఁదలఁచి
తత్పదంబులమీఁదఁ దనపదంబులు ద్రొక్కి హస్తాంగుళీద్వయ మబల గవుద
క్రింద విప్పుగ నిడి కృష్ణుఁడు మీఁదికి నెత్తిన వక్రత లెల్ల మాని

ఆ. చక్కనైన చిత్తజన్మ బాణముక్రియఁ
గొమరు మిగిలి పిఱుఁదు గుచయుగంబు
సొంపుఁ జేయఁ దరుణి సుందరమూర్తి యై
కమలనయనుఁ జూచి కాంక్షతోడ. 1277

క. వేంచేయుము నా యింటికి, పంచశరాకార యనుచుఁ బైకొం గాక
ర్షించి హరిఁ దిగిచెఁ గామిని, పంచాశుగ బాణజాల భగ్నహృదయ యై. 1278

క. కామిని దిగిచినఁ గృష్ణుఁడు, రాముని వీక్షించి నగుచు రాజానన! మ
త్కామితముఁ దీర్చి పిదపఁ, నీ మందిరమునకు వత్తు నేఁ డలుగకుమీ. 1279

వ. అని వీడుకొలిపి, కృష్ణుండు, విపణిమార్గంబునం జని చని, తాంబూల మాలికా
గంధంబులును, బహువిధంబు లయిన కానుకలును, బౌరు లిచ్చినం బరిగ్రహిం
పుచు, ధనుశ్శాల కరిగి, యందు. 1280

క. సురరాజు వింటికైవడి, గురుతర మయి భూరి వీరగుప్తం బయి దు
స్తర మయిన విల్లుఁ బొడగని, నరులు వల దనంగ బిట్టు నగి వికసితుఁ డై.

శా. బంధుల్ మేలన వామహస్తమునఁ జాపం బెత్తి మౌర్వీలతా
సంధానం బొనరించి కొంచెపుఁ దెగఁ శబ్దించుచుఁ ధీరతా
సింధుం డా హరి దాని ఖండితముగాఁ జేసెఁ జనుల్ చూడఁగా
గంధేభంబు రసాలదండము నొగిఁ ఖండించు చందంబునఁ. 1282

క. కోదండ భంగ నిర్గత, నాదము వీనులకు భీషణం బై యాశా
రోదోంతరములు నిండుచు, భేదించెఁ భోజవిభుని బింకము నధిపా! 1283

వ. అప్పుడు, 1284

ఉ. అద్దిర! రాచవిల్ విఱిచె నర్భకుఁ డెంతయు శంకలేక నే
డుద్దవడిఁ సహింపఁదగ దుగ్రతఁ బట్టుద మంచు గ్రుద్దు లై
గ్రద్దన లేచి తద్ధనువు కావలివా రరుదేర వారి న
య్యుద్దఱుఁ గూడి పట్టి [1]వధియించిరి కార్ముకఖండ హస్తు లై. 1285

వ. ఇట్లు రామకృష్ణులు మథురాపురంబున విహరించి వెడలి, విడిదలకుం జనిరి. అంత,

—: సూర్యాస్తమయ చంద్రోదయ వర్ణనము :—

మ. గగనారణ్య చరాంధకారగజముఁ గాలాహ్వాయ వ్యాధుఁ డ
చ్చుగఁ గట్టం గమకించి మ చ్చిడుటకై చూతాంకుర శ్రేణిచే
నొగిఁ గల్పించిన కందుకం బనఁగఁ సూర్యుం డంత వీక్షింపఁగాఁ
దగె మందప్రభతోడఁ బశ్చిమ మహా ధాత్రీధరేంద్రంబునఁ. 1287

క. తరుణుఁ డగు శీతకరునిఁ, మరగి వియల్లక్ష్మి తన్ను మాని ముదుకఁడుఁ
ఖరకరుఁడు ననుచు ద్రొబ్బిన, కరణిఁ రవి పశ్చిమాద్రికడఁ గ్రుంకె నృపా!

ఆ. కళలు గలుగుఁగాక కమల తోడగుఁగాక
శివుని మౌళిమీఁదఁ జేరుఁగాక
నన్యు నొల్లఁ దపనుఁ డైన మత్పతి యని
సాధ్విభంగి కమలజాతి మొగిడె. 1289

1. మడియించిరి (తం.వా.)

క. సుందర సాయంసంధ్యా, వందన విప్రార్ఘ్యతోయ వజ్రహతోద్య
న్మందేహాసుర రక్త, స్యందము క్రియఁ గెంపు సొంపెసఁగె నపరదిశన్. 1290

ఆ. భూమినింద మింటఁ బూర్ణ మై కర్కట
మకర మీనరాశి మహితమైన
హార యశ స్సుధాబ్ధి యందుల తుంపురు
లనఁగఁ జుక్క లొప్పె నాకసమున. 1291

క. ఎల్ల దిశలు నిండిన శ్రీ, వల్లభు గుణమహిమ బ్రహ్మ వాసించుటకై
చల్లిన మృగమద మనఁగా, వెల్లివిరిసెఁ దమము గగన వీథుల నెల్లన్. 1292

క. ఆ చీఁకటి వెను దగిలిస, ప్రాచీదిశనుండి గంతుపరువున రవి భ
ర్మాచలము మలఁక త్రోవను, వే చనియెం గాక నిలిచి విఱుగకయున్నే. 1293

ఉ. మీకును వైరి యెప్పుడును మిక్కిలి మాకును వైరి రాజు దో
షాకరుఁ డింక వచ్చు జలజాతములార! మదీయ బాలుర
జేకొనుఁ డంచు బాలకులఁ జేకటి దాఁచిన భంగిఁ జిక్కి రా
రాక వసించెఁ దుమ్మెదలు రాత్రి సరోరుహ కుట్మలంబులన్. 1294

సీ. ప్రాచీదిశాంగనా ఫాలతలంబున దీపించు సిందూరతిలక మనఁగ
దర్పించి విరహుల ధైర్యవల్లులు ద్రెంప దర్పకుం డెత్తిన దాత్ర మనఁగ
నలిగి కాలకిరాతుఁ డంధకారమృగంబు ఖండింప మెఱయించు ఖడ్గమనఁగ
గగన తమాల వృక్షము తూర్పు కొమ్మను లలితమై మెఱయు పల్లవ మనంగఁ

ఆ. [1]దొగలు సంతసిల్ల దొంగలు భీతిల్లఁ
గడలి మిన్నుముట్టి కడలు కొనఁగఁ
బొడిచె శీతకరుఁడు భూరి చకోరక
ప్రీతికరుఁడు జార భీతికరుఁడు. 1295

క. దర్పిత తారాధిప పరి, సర్పిత కిరణౌఘ మిళిత సకల దిశం బై
యేర్పడి కమల భవాండము, కర్పూరపుఁ గ్రోవిభంగిఁ గనుపట్టె నృపా! 1296

క. ఆరేయి గోపయుతు లై, క్షీరాన్నము గుడిచి రామకృష్ణులు మదిఁ గం
సారంభ మెఱిఁగి [2]యిట్లు, విహారంబుల నప్రమత్తు లై యుండి రిటన్. 1297

క. తన పురికి రామకృష్ణులు, సనుదెంచి నిజానుచరులఁ జంపుటయు మహా
ధనువుఁ గదిసి విఱుచుటయును, విని కంసుఁడు నిద్రలేక విహ్వలమతియై. 1298

1. దొగలగముల బ్రతుకు తొగలు రాజిల్లంగ (హ) 2. యిష్ట (తం.వా.)

సీ. కర్ణరంధ్రములు చేఁగప్పిన లోపలి ప్రాణఘోషము వినఁబడక డిందెఁ
దోయాదికములందుఁ దొంగిచూచుచు నుండఁ దల గాన రాదయ్యెఁ దనువుమీఁదఁ
గరశాఖ నాసికాగ్రంబు పై నిడి చూడ గ్రహతారకలు [1]రెండుగా నగపడె
వెలుఁగున నిలుచుండి వీక్షింపఁగా మేని నీడ సరంధ్ర మై నేలఁ దోఁచె

ఆ. నడుగుజాడ దృష్ట మౌట లే దయ్యెను
దరువు లెల్ల హేమతరువు లగుచు
మెఱయుచుండెఁ గాలమృత్యువు డగ్గఱి
బుద్ధియెల్ల గలఁగె భోజపతికి. 1299

క. గరళము దినుటయుఁ బ్రేతము, బరిరంభించుటయు నగ్నభావుఁ డవుటయుఁ
శిరమునఁ దైలము పడుటయు, ఖరపతి నెక్కుటయు నతఁడు గలలోఁ గనియెఁ.

వ. మఱియు రక్త కుసుమమాలికా ధరుం డై, యొక్కరుండును నెక్కడేనియుం
జనుచున్నవాఁడ నని కల గాంచి, మరణహేతుక భీతిఁ జింతాక్రాంతుం డై
నిద్రఁ జెందక వేగించుచున్న సమయంబున. 1301

:- సూర్యోదయ వర్ణనము :-

క. అరుణ హరినఖర విదళిత, గురు తిమిరేభేంద్ర కుంభకూట వినిర్మ
క్త రుధిర మౌక్తికముల క్రియ, సురపతి దిశఁ గెంపుతోడఁ జుక్కలు మెఱసెన్.

సీ. పౌలోమి తన బాలు పాన్పుపైఁ గనుపట్టఁ బన్నిన పవడంపు బంతి యనఁగ
నాయుర్ధముల వ్యయంబు లౌ త్తిలి చాటు కాల [2]జాంఘికు చేతిఘంట యనఁగ
ఘన జంతుజీవిత కాలరాసుల విధి కొల్వ నె త్తిన హేమకుంభ మనఁగఁ
బశ్చిమ దిక్కాంత బరఁగఁ గై సేయుచో ముందర నిడుకొన్న ముకుర మనఁగఁ

తే. గోక తాపోపశమ దివ్యఘుటిక యనఁగఁ
బద్మినీకాంత నోముల ఫల మనంగ
మూఁడు మూర్తుల సారంపు ముద్ద యనఁగ
మిహిరమండల ముదయాద్రి మీఁద నొప్పె. 1303

క. వచ్చెం జిల్లని గాడ్పులు, విచ్చెం గమలములు దమము విరిసి బిలంబుల్
చొచ్చెఁ బద్మమరందము, మెచ్చెఁ దుమ్మెదలు గ్రోలి మిహిరుఁడు పొడమఁ.

క. సంకాశి తోదయాచల, పంకజసఖ కిరణరాగ పరిపూర్ణం బై
పంకేరుహ గర్భాండము, కుంకుమసలిలంబు క్రోవి కొమరున నొప్పెఁ. 1305

వ. తదనంతరంబున, 1306

1. రెంటఁ గానఁబడియె (తం.హ.) 2. శాంఖికు (హ.)

సీ. పాషాణ వల్మీక పంకాది రహితంబు మృదుల కాంచననిభ మృణ్మయంబు
కమనీయ కస్తూరికాజల సిక్తంబు బద్ధ చందనదారు పరివృతంబు
మహనీయ కుసుమదామ ధ్వజతోరణ మండితోన్నత మంచ మధ్యమంబు
బ్రాహ్మణ క్షత్త్రాది పౌరకోలాహలం బభ్రాంతతూర్య త్రయాంచితంబు

ఆ. నిర్మలంబు సమము నిష్కంటకంబు నై
పుణ్యపురుషు మనముఁ బోలి కంస
నైన్య తుంగ మగుచు సంతుష్ట లోకాంత
రంగ మైన మల్లరంగ మొప్పె. 1307

క. ఆ మల్లరంగ పరిసర, భూమి స్థిత మంచమందు భోజేంద్రుఁడు మా
న్యామాత్య సంయుతుం డై, భూమీశులు గొలువ నుండెఁ బొక్కుచు నధిపా !

మ. సకలాంభోనిధి మేఖలావహనముం జాలించి యేతెంచు నా
గ కులాగంబులభంగి నొప్పుచుఁ దగం గైనేసి చాణూర ము
ష్టిక కూటుల్ [1]శలతోశలుల్ గురువుల నేవించుచుఁ రంగధా
త్రికి నేతెంచిరి తూర్యఘోషముల నుద్రేకం బనేకంబుగ.

క. నందాదు లయిన గోపకు, లందఱు సని కానుకలు సమర్పించి నృపున
సందర్శించి తదనుమతిఁ, జెంది మహామంచముల వసించిరి వరుస.

అధ్యాయము — ౪౩

-: శ్రీకృష్ణుండు కువలయాపీడమును వధించుట :-

వ. అంత నా రామకృష్ణులు నలంకృతు లై, మల్ల దుందుభి నినదంబులు విని, సంద
ర్శన కుతూహలంబున.

క. ఓడక రంగద్వారము, జాడం జని వారు గనిరి సమద కువలయా
పీడంబున భిన్నపరా, క్రీడంబున బ్రమదకంటకీత చూడంబున.

వ. కని, తత్కరిపాలక శ్రేష్ఠుం డయిన యంబష్ఠునికి మేఘనాద గంభీర భాషణం
బుల రిపుభీషణుం డగు హరి యిట్లనియె.

శా. ఓరీ ! కుంజరపాల ! మా దెసకు నీ యుద్యన్మదేభేంద్రముం
బ్రేరేఁపం బనిలేదు ద్రిప్పు మరలం బ్రేరేఁచినన్ నిన్ను గం
భీరోగ్రాశని తుల్య ముష్టిహతులన్ భేదించి నేఁ డంతకుం
జేరం బుత్తు మహత్తరద్విపముతో సిద్ధంబు యుద్ధంబునన్.

1. చలకోసలుల్ (హ.); శలతోసలుల్ (తం.వా.); "చాణూరోవృష్టికః కూటశ్శల స్తోశల
వేవచ" (42-37).

వ. అని పలికి. 1315

ఉ. మించిన కొప్పుఁ జక్కనిడి [1]మే లన పచ్చనిచీర కాసె బం
ధించి లలాట కుంతలతతిన్ మరలింపుచు సంగర క్రియా
చుంచుతఁ బేర్చి బాలకుఁడు సూచుజనంబులు దన్ను బాపురే!
యంచు నుతింప డగ్గఱియె హస్తసజితాగము గంధనాగముఁ. 1316

క. అంజక బాలకుఁ డనియును, గొంజక దయమాలి [2]రాజకుంజరు నాజ్ఞఁ
గుంజరమును డీకొలిపెను, గుంజరపాలకుఁడు గోపకుంజరు మీఁదఁ. 1317

వ. మఱియు, న య్యనేకపం బనేకపాలక ప్రేరితం బై, మహావాత సంఘాత సముద్ధూతం బగు విలయకాల కీలికేళిని బిట్టు మిట్టిపడి, మృత్యుదేవత యెత్తునం, గాలుపోలిక, శమను గమనిక, నెదిరి, మదసలిల పరిమళ లుబ్ధ పరిభ్రమ దదభ్ర భ్రమర గాయక ఝంకృతు లహంకృతి సంపాదింపం, గులకుంభినీధర గుహాకుంభ గుంభనంబుగ ఘీంకరించి, రోషభీషణ శేషభోగి భోగభయంకరం బగు కరంబున శౌరిం జీరి, చీరికిం గొనక పట్టిన, నట్టిటు గిట్టి, విధుంతుద వదన గహ్వారంబు వలన విడివడి యుఱుకు తరణికరణి దర్పించి కుప్పించి, పాదమధ్యంబునకు నసాధ్యుం డై దూఁటి దాఁటి, మాటుపడినం, గ్రోధబంధురం బై, సింధురంబు మహార్ణవ మధ్య మంథాయమాన మందర మహీధరంబు కైవడి, జిఱుజిఱుం దిరిగి కానక, భయానకం బై, గాలివెరపునం గని పొంగి, చెంగటం బ్రళయచండి దండ ప్రహస్తం బగు హస్తంబు వంచించి, చుట్టిపట్టి, పడవేయం గమకించినం, జలింపక, తెంపున హరి కరి పిఱిందిఁ కుఱికి, మహారాహు వాలవల్లి కాకర్ష ణోదీర్ణం డగు సుపర్ణ తెఱంగున నెగిరి, శుండాలంబు వాలంబు లీలం గేల నొడిసి పట్టి, జళిపించి, పంచవింశతి బాణాసనప్రమాణ దూరంబు బిఱబిఱం ద్రిప్పి వైవ, న వ్వారణంబు దుర్నివారణం బై, రణంబున కోహటింపక, సవ్యాపసవ్య పరిక్రమణంబుల నవక్రం బై, కవిసిన, నపసవ్య సవ్య క్రమంబులం దప్పించి, రొప్పి, కుప్పించి, యెదురొక్కినన, కర్కశుం డై, మేచకాచల తుంగశృంగ నిభంబగు కుంభికుంభంబు చక్కటి వ్రక్కలై, చెక్కలెగయ, దురంత కల్పాంత జీమూత ప్రభూత నిర్ఘాత నిష్ఠురం బగు ముష్టి సారించి, యూఁచి, పొడిచినం, దద్వికీర్ణ పూర్ణ రక్తసిక్త మౌక్తికంబులు వసుంధరకు సంధ్యారాగ రక్తతారకా చ్ఛన్నం బగు మిన్ను చెన్నలవరింప, నిలువరింపక, మ్రొగ్గి, మోఁకరిలి, మ్రొగ్గక దిగ్గన నగ్గజంబు లేచి, చూచి, త్రోచి, నడచి, సంహారసమయ సముద్రసంఘాత

1. మెల్లన (తం.) 2. రాజకుంజరయంత్ర (హ.)

సంభూత సముత్తుంగ భంగ సంఘట్టితం బగు కులాచలంబుక్రియఁ గ్రమ్మఱి
న మ్మహాభుజుని భుజాదండంబువలన ఘట్టితం బై, కట్టలుక ముట్టి, నెట్టి, డీకొని,
ముమ్మరంబుగం గొమ్మలం జిమ్మిన, న మ్మేటి చేసూటి మెఱసి, హస్తాహస్తి
సంగరంబునఁ గరం బొప్పి, దప్పిం బడక నొప్పించిన, నకుంఠిత కాలకంఠ
కఠోరభల్ల భగ్నం బగు పురంబు పగిదిం, జలధిం జటుల ఝంఝూనిల వికలం
బగు కలంబు కై వడి, న మ్మదకలభంబు మదంబు దక్కఁ, చిక్కఁ, స్రుక్కువడి,
లోభి కరంబునుం బోలె దాన సలిలధారా విరహితం బై, విరహి తలంపునుం
బోలె నిరంతర చిత్తజాత విగ్రహం బై, గ్రహణకాలంబునుం బోలెఁ బరాధీన
ఖరకరం బై, ఖరకరోదయంబునుం బోలె భిన్నపుష్కరం బై, పుష్కరవైరి
విలసనంబునుం బోలె నభాసిత వక్త్రకం బై యున్న సమయంబున. 1318

ఉ. కాలం ద్రొక్కఁ సలీలుఁ డై నగవుతోఁ గంఠీరవేం ద్రాకృతిఁ
గేలన్ భీషణదంతముల్ వెఱికి సంక్షీణంబుగా మొత్తి గో
పాలగ్రామణి వీర మౌళిమణి యై ప్రాణంబులం బాపె నా
శై లేంద్రాభముఁ బ్రాణలోభఘ నుదంచ త్సార గంధేభముఁ. 1319

వ. మఱియు, దంతి దంతతాడనంబుల దంతావళ పాలకుల హరించి, తత్ప్రదేశంబు
వాసి. 1320

మ. కరిదంతంబులు మూఁపులందు మెఱయఁ ఘర్మాంబువుల్ మోములన్
నెఱయం గోపకు లంత నంత మలయన్ నిత్యాహవక్షేము లా
హరిరాముల్ సనుదెంచి కాంచిరి మహోగ్రాడంబరాపూరితా
మర మర్త్యాది జనాంతరంగము లస స్మల్లావనీ రంగముఁ. 1321

సీ. మహిత రౌద్రంబున మల్లుల కశని యై నరుల కద్భుతముగ నాథుఁ డగుచు
శృంగారముగఁ బురస్త్రీలకుఁ గాముఁడై నిజమృత్యు వై కంసునికి భయముగ
మూఢులు బీభత్సమును బొంద వికటుఁడై తండ్రికి దయరాఁగఁ దనయుఁడగుచు
ఖలులకు విరసంబుగా దండి యై గోపకులకు హాస్యంబుగఁ గులజుఁ డగుచు

ఆ. బాంధవులకుఁ బ్రేమ భాసిల్ల వేలుపై
శాంత మొనర యోగిజనుల కెల్లఁ
బరమతత్త్వమగుచు భాసిల్లె బలునితో
మాధవుండు రంగ మధ్యమందు. 1322

వ. అప్పుడు. 1323

క. చచ్చిన కుంభీంద్రంబును, వచ్చిన బలమాధవులను వరుసం గని తా
నొచ్చిన చిత్తముతోడుత, జెచ్చెర గడు వెఱచె భోజసింహుం డధిపా! 1324

ఉ. ధీరుల వస్త్ర మాల్య మణి దీప్త విభూషణ ధారుల న్నటా
కారుల సర్వలోక శుభకారుల మానవ మానినీమనో
హారుల రంగభూతల విహారుల గోపకుమారులఁ మహా
వీరులఁ జూచి చూచి తనివిఁ మదిముట్టక లోకు లందఱుఁ. 1325

ఉ. సన్నుత రామకృష్ణ ముఖచంద్ర మయూఖ సుధారసంబులఁ
గన్నులఁ ద్రావుచందమునఁ గాంచుచు జిహ్వల నంటి చూచు లీ
లన్నుతిసేయుచుఁ గరములన్ బరిరంభణ సేయుభంగి న
త్యున్నతిఁ జూపుచుఁ దగిలి యొండొరుతోడ రహస్యభాషలఁ. 1326

క. వసుదేవు నివాసంబున, వసుధఁ రక్షింప వీరు వైష్ణవతేజో
లసనమునఁ బుట్టినా రఁట, పసిబిడ్డ లనంగఁ జనదు పరదేవతలఁ. 1327

సీ. చంపె రక్కసిఁ బట్టి చక్రవాకునిఁ గూల్చెఁ బడద్రొబ్బె మద్దుల బకునిఁ జీరె
నఘుదైత్యుఁ బొరిగొనె నడరి వత్సకుఁ ద్రుంచె గిరియెత్తె దేవేంద్రుఁ గ్రిందుపఱిచెఁ
గాళియు మర్దించె గహనానలముఁ ద్రావెఁ, గేశి నంతకు పురిక్రేవ కనిచె
మయుపుత్రుఁ బరిమార్చె మఱియు దానవభటుల హరించి గోపకులంబుఁ గాచె

తే. గోపకాంతల మనముల కోర్కెఁ దీర్చె
నీ సరోరుహలోచనుం డీ శుభాంగుఁ
డీ మహామహుఁ డీ దిగ్గజేంద్ర [1]నిభుఁడు
మనుజమాత్రుఁడె తలపోయ మాధవుండు. 1328

:— శ్రీకృష్ణబలరాములు చాణూరముష్టికులను వధించుట :—

వ. అని పలికి, సకలజనులు చూచుచుండ రామకృష్ణులకుఁ జాణూరుం డిట్లనియె,

మ. వనమార్గంబున గోపబాలకులతో వత్సంబులన్ మేపుచున్
బెనఁగన్ మిక్కిలి నేర్చినా రనుచు నీ పృథ్వీజనుల్ నెప్ప మా
మనుజేంద్రుం డిట మిమ్ముఁ జీరఁ బనిచెన్ మల్లాహవక్రీడకుఁ
జనదే కొంత పరాక్రమింప మనకున్ సభ్యుల్ విలోకింపఁగన్. 1330

1. మణిచె (హ.)

మ. జవసత్వంబులు మేలె సాము గలదే సత్రాణమే మేను భూ
ప్రవరుం బోసన మి మ్మనంగవలెనే పాళీ లభీష్టంబులే
పవివో కాక కృతాంత దండకమవో పాలాక్షు నేత్రాగ్నివో
నవనీతంబుల ముద్దగాదు మెసఁగన్ నా ముష్టి గోపార్భకా! 1331

క. జనములు నేర్చిన విద్యలు, జననాథునికొఅకుఁ గాదె జననాథుఁడు నీ
జనములు మెచ్చుఁగ యుద్ధం, బున మనముం గొంత ప్రొద్దు పుత్తమె కృష్ణా!

వ. అనిన విని, హరి యి ట్లనియె. 1333

ఉ. సాములు లేవు పిన్నలము సత్వము గల్దనరాదు మల్ల సం
గ్రామ విశారదుల్ కులిశ కర్కశదేహులు మీరు మీకడన్
నేము చరించు పెట్లు ధరణీశుని వేడ్కలు నేయువారమున్
గాము వినోదముల్ సలుపఁ గా దనవచ్చునె యొక్కమాటికిన్. 1334

క. నీతోడుత నేఁ బెనఁగెదఁ, బ్రీతిన్ ముష్టికునితోడఁ బెనఁగెడి బలుఁ డు
గ్రాతత మల్లాహవమున, భూతలనాథునికి మెచ్చుఁ బుట్టింతు సభన్. 1335

వ. అనిన విని, రోషించి, చాణూరుం డి ట్లనియె. 1336

శా. నాతోఁ బోరఁగ నెంతవాఁడ విసిరో నా సాటియే నీవు? వి
ఖ్యాతుండన్ గులజుండ సద్గుణుఁడ సత్కర్మ స్వభావుండ నీ
కేతాదృ గ్విభవంబు లెల్ల గలవే యీ వీటఁ బోరాడుటల్
ప్రేతల్ జూడఁగఁ గుప్పిగంతు లిడుచే వీక్షింపు గోపార్భకా! 1337

శా. స్థాణున్ మెచ్చుఁడు బ్రహ్మఁ గైకొనఁడు విష్వక్సేను నవ్వుం జగ
త్ప్రాణున్ రమ్మనఁ డీడుగాఁ డని మహా బాహాబల ప్రౌఢి న
క్షీణుం డాజికి నెల్లి నేఁ డనఁడు [1]సంక్రీడఁ విజృభించు న
చ్చాణూరుం డొక గోపబాలు [2]పనికిన్ శక్తుండు గాకుండునే. 1338

క. ప్రల్లద మేటికి గోపక!, బల్లిదుఁడను లోకమందుఁ బ్రఖ్యాతుఁడ నా
చల్లడము క్రింద దూఅని, మల్లులు లే రెందు ధరణిమండలమందున్. 1339

సీ. చలమున నను డాసి జలరాశిఁ జొరరాదు నిగుడి గోత్రముదండ నిలువరాదు
కేడించి కుంభినిక్రిందికిఁ బోరాదు మనుజసింహుం డని మలయరాదు
చేరినఁ బడవైతుఁ జెయ్యి సాఁపఁగరాదు బెరసి నాముందటఁ బెరుఁగరాదు
భూనాథ హింసకుఁ బోరాదు నను మీఱి శోధింతుఁ గానలఁ జొరఁగరాదు

1. వైచిత్రిఁ వినోదించు (తం.వా.హ.) 2. ననికిఁ (తం.F.N.)

ఆ. ప్రబలమూర్తి ననుచు భాసిల్లఁగారాదు
ధరఁ బ్రబుద్ధుఁడ నని దఱుమరాదు
కలికితనము చూపి గర్వింపఁగారాదు
తరముగాదు కృష్ణ! తలఁగు తలఁగు. 1340

వ. అదిగాక నీవు శ్రీహరి నంటివేని. 1341

సీ. [1]మహిమతో నుండంగ మథురాపురము గాని పొలుపార వై కుంఠపురము గాదు
గర్వంబుతో నుండఁ గంసునిసభ గాని సంసారరహితుల సభయుఁ గాదు
ప్రకటించి వినఁగ నా బాహునాదము గాని నారదు వీణాస్వనంబు గాదు
చదురులాడఁగ మల్లజన విగ్రహము గాని రమతోడి ప్రణయవిగ్రహము కాదు

తే. వెలసి తిరుగంగ వేదాంతవీథి గాదు
మొఱఁగి పో ముని మనముల మూలగాదు
సాఁగి నడవంగ భక్తుల జాడ గాదు
శౌరి! నామ్రోల నీ వెందుఁ జనియె దింక. 1342

వ. అని సలికి. 1343

సీ. రోషాగ్ని ధూమప్రరోహంబు కై వడి శిరమున సన్నపు సిగ వెలుంగ
నాశామదేభేంద్ర హస్తసన్నిభము లై బాహుదండంబులు భయదములుగ
లయసమ యాంతకోల్లసిత దంష్ట్రల భంగిఁ జాఁగిన కోఱమీసములు మెఱయ
నల్లని [2]తెగగల నడగొండచాడ్పున నాభీల నీలదేహంబు మెఱయ

ఆ. చరణహతుల ధరణి సంచలింపఁగ నభో
మండలంబు నిండ మల్లసఱచి
శౌరిదెసకు నడచెఁ జాణూరమల్లుండు
పౌరలోక హృదయ భల్లుఁ డగుచు. 1344

అధ్యాయము — ౪౪

వ. ఇట్లగ్గలం బగు నగ్గలిక డగ్గఱిన మల్లునిం గని, మెల్లన మొల్లంబగు బీరంబు వెల్లి గొన.వల్లవ వల్లభుం డుల్లసిల్లి బాహునాదంబున రోదోంతరాళంబు పూరించి, మించి, కవిసె. ఇట్లిద్దఱు నుద్ధవిడి నున్నత విషమంబు లగు ఠాణ లిడి, కరి కరియును, హరి హరియును, గిరి గిరియునుం బాఁకువీఁకం దలపడి, యితరేతర హేతిహింసితంబులగు దవానలంబుల తెఱంగునఁ బరస్పర దీర్ఘనిర్ఘాత ఘట్టితంబు

1. మదముతో నేలంగ (చ.ట.ప.త.జ.) 2. జిగిగల (త.)

లగు మహాభ్రంబుల విభ్రమంబున, నన్యోన్య తుంగ తరంగతాడితంబు లగు కల్పాంతకాల సముద్రంబుల రౌద్రంబున, నొండొరుల ముష్టిఘట్టనంబుల ఘట్టిత శరీరులై, దద్దరిలక, డగ్గఱి, గ్రద్దన న య్యిద్దఱుం దిరుగునెడ, హరి చొచ్చి, పేర్చి, యార్చి, జెట్టిం బట్టి, పడం దిగిచి,పాదంబుల జాడించి, సముల్లాసంబున నెసకంబునకు వచ్చిన, మెచ్చి, నొచ్చి, య చ్చపలుండు మీఱి, మోర సారించి, తెరలక, పొరలం ద్రొబ్బిన, న బ్బలానుజుం డుబ్బి, గొబ్బున మేను వర్ధిల్ల, నర్ధాంగకంబుననుండి, జానువుల నొత్తుచు, నురవడిం గరవడంబున నున్న, నా దుర్మదుండును బాల! మేలు మేలని, లీలం గాలు సొరనిచ్చి, త్రోచినం జూచి, యేచి, ఖేచరు లగ్గించి యుగ్గడింప, న గ్గోపకుమారుండు, పాటవంబున రాటవంబునకుం జని, వెన్నెక్కి, నిక్కిన, న క్కంసభటుండు, [1]మదగజరేఖా బంధురం బగు పదంబును బదంబునం, గరంబును గరంబునం గ్రహించి, వహించి, నై పుణంబున లోపలం దిరిగి, యట్టిట్టు దట్టించిన, దిట్టతనంబునం దిటవు దప్పక, య ప్పద్మలోచనుండు, కేడించి, యేచి, సమరతలంబున వైచి, ప్రచండం బగు వాని పిచండంబు [2]వాగించి, కాలఁ గాలు గీలించి, డొక్కరంబు గొనిన, న య్యభ్యాసి, సభ్యులు సన్నుతింపం గ్రమ్మఱించి, జడ్డవం గా లడ్డగించి రక్షించుకొనిన, నా రక్షోవైరి, వైరి కటిచేలంబు పట్టి, యె త్తి, యొ త్తిన, నడుమ రాగెయిడి, సందువెట్టి, నవ్వినన, నవ్వీరోధి కాలు కాలితో నిడి, వేధించి, నిరోధించిన, నిరోధంబుం బాసి, తిరిగి, వసుదేవుపట్టి పట్టిసంబు గొని, దట్టించిన, నుబ్బరిక చేసి, చాణూరుండు, హరి కరంబు వట్టి, హుమ్మని నెమ్మొగంబునం గా లిడి, మీఁ దై నం, గేశిబాలకుండు, కాలిం గాల నివారించి, మీఁ దై, నెగడి యుండనీక, దుర్వారబలంబున విదలించి, లేచి, గృహీత పరిపంథిచరణుండై, విపక్షుని వక్షంబు, వజ్రి వజ్ర సన్నిభం బగు పిడికిటం బొడిచిన, వాఁడు వాఁడి చెడక, విజృంభించి, యంభోరాశి మథనంబునం దిరుగు శైలంబు పోలిక, నేల జిఱజిఱం దిరిగి, తన్నిన, వెన్నుండు, కుప్పించి, యుప్పరం బెగసి, మీఁద నుఱికిన, నతండు, కృష్ణపాదసంధిపరిక్షిప్తపాదుండై, యెగసి, లేచి, [3]సముద్ధతుం డయ్యె. అ య్యెడ, 1345

క. బలభద్రుఁడు ముష్టికుఁడును, బలములు మెఱయంగఁ జేరి బాహాబాహిం
బ్రళయాగ్నుల క్రియఁ బోరిరి, వెలయఁగ బహువిధము లైన విన్నాణములన్.

వ. ఇ ట్లిద్ధంబున. 1347

1. మదజలరేఖా బంధురంబగు గంధసింధురంబు చందంబున (తం.వా.) 1. లాగించి (తం.)
3. సముత్థితుం డయ్యె (తం.)

క. వల్లవులు పెనఁగి రున్నత, గల్లులతో భిన్న దిగిభ కరవల్లులతో
మల్లులతో రిపుమానస, భల్లులతో భీత గోపవల్లులతోడన్. 1348

వ. ఆ సమయంబునం బౌరకాంతలు మూఁకలు గట్టి, వెచ్చనూర్చుచు, ముచ్చట
లకుం జొచ్చి, తమలో నిట్లనిరి. 1349

ఉ. మంచి కుమారులం గుసుమ మంజుశరీరులఁ దెచ్చి చెల్లరే!
యంచిత వజ్రసారులు మహాద్రి కఠోరులు నైన మల్లురం
గ్రించులఁ బెట్టి రాజు పెనఁగించుచుఁ జూచుచు నున్నవాఁడు మే
లించుక లేదు మానుమనఁ డిట్టి దురాత్ముని మున్ను వింటిమే! 1350

క. చూచెదరు గాని సభికులు, నీ చిన్నకుమారకులకు నీ మల్లురకు
న్నోచెల్ల! యీడు గాదని, సూచింపరు పతికిఁ దమకు శోకము గాదే. 1351

సీ. వేణునాదముల మై వెలసిన మాధవుం డధరామృతము లిచ్చి యాదరించుఁ
బింఛదామముల మై పెరిఁగిన వెన్నుండు మస్తకంబునఁ దాల్చి మైత్రి నెఱపుఁ
బీతాంబరముల మై బెరసిన గోవిందుఁ డంసభాగములఁ బాయక ధరించు
వైజయంతికల మై వ్రాలినఁ గమలాక్షుఁ డతికుతూహలమున నఱుతఁ దాల్చుఁ

తే. దనరు బృందావనంబునఁ దరుల మైన
గృష్ణుఁ డానందమునఁ జేరి క్రీడసల్పి
నెట్టి నోముల నయిన ము న్నిట్టివిధము
లేల కామైతి మో యమ్మ! యింక నెట్లు! 1352

ఉ. పాపపుబ్రహ్మ! గోపికల పల్లెలలోన సృజింపరాదె ము
న్ని పురిలోపలఁ మనల నేల సృజించె న నైన నిచ్చలుఁ
జేపడుఁ గాదె యీ సుభగుఁ జెందెడి భాగ్యము సంతసంబు నీ
గోపకుమారుఁ బొంద మును గోపకుమారిక లేమి నోచిరో. 1353

క. గోపాలకృష్ణతోడను, గోపాలన వేళలందుఁ గూడి తిరుగు నా
గోపాలు రెంతధన్యులొ, [1]గోపాలుర నైన నిట్టి గురురుచి గలదే. 1354

క. శ్రమజలకణ సిక్తం బై, కమల దశేక్షణుని వదన కమలము మెఱసెన్
హిమజలకణ సిక్తం బై, కమనీయం బగుచు నున్న కమలముభంగిన్. 1355

1. గోపాలకులైన (హ.)

అ. సభకుఁ బోవఁ జనదు సభవారి దోషంబు
నెటిఁగి యూరకున్న నెఱుఁగకున్న
నెటిఁగియుండి యైన నిట్టట్టు పలికినఁ
బ్రాజ్ఞు నైనఁ బొందుఁ బాపచయము. 1356

వ. అని పెక్కండ్రు పెక్కు విధంబులం బలుకఁ దద్బాహాయుద్ధంబున. 1357

క. ధృతిచెడి లోఁబడె మల్లుం, డతులిత భవ జలధి తరికి హత రిపు పురికిన్
[1]జిత కరికిన్ ధృత గిరికిన్, తత హరిరవ భరిత శిఖరి దరికిన్ హరికిన్. 1358

క. హరికిని లోఁబడి బెగడక,హరి యురము మహోగ్ర ముష్టినహితుఁడు వొడువన్
హరి కుసుమమాలికా హత కరిభంగిఁ బరాక్రమించెఁ గలహోద్ధతుఁడై. 1359

క. శౌరి నెటిఁ జొచ్చి కరములు, క్రూరగతిం బట్టి త్రిప్పి కుంభిని వైచెన్
భూరుఁ గలహ గభీరున్, వీరున్ జాణూరు ఘోరు వితతాకారున్. 1360

క. శోణితము నోర నొలుకఁగఁ, జాణూరుం డట్లు [2]కృష్ణ సంభ్రమణమున సం
క్షీణుం డై క్షోణిం బడి, ప్రాణంబులు విడిచెఁ గంసుప్రాణము గలఁగన్. 1361

క. బలభద్రుండును లోకులు, బలభద్రుం డనఁగ బెనఁగి పటుబాహు గతిన్
బలభేది మెచ్చఁ ద్రిప్పెను, బలవన్ముష్టికునిఁ గంసు బలములు బెగడన్. 1362

ఆ. త్రిప్పి నేలవైవ దిగ్గన రక్తంబు
వదన గహ్వారమున వరదవాఅ
ముష్టికుండు ఘోర ముష్టి సత్త్వము నెడి
కూలె గాలిఁ దరువు గూలినట్లు. 1363

క. పాటవమునఁ బలు పిడికిట, మూటం బడఁ బొడిచె బలుఁడు శోభిత ఘన బా
హాటోప [3]నృపతి కీటున్, గూటున్ వాచాటు నధిక ఘోరలలాటున్. 1364

వ. అంత నద్దనుజాంతకుండు, చరణప్రహరణంబుల భిన్నమస్తకులం జేసి, వాని
చెలుల నంతకాంతికంబున కనిచిన. 1365

క. వల్లవబాలకు లని మన, మల్లవరులు పెనఁగి నేఁడు మడిసిరి వీరల్
బల్లిదులు తలఁడు, తలఁ డని, చెల్లాచెద రై రి పాఱి చిక్కిన మల్లుల్. 1366

1. హితకరికిన్ (హ.) 2. కృష్ణసంభ్రమమున (హ.) 3. నృపకిరీటున్ (హ.) శోభితబాహా, స్ఫోటనత నృపకిరీటున్. (తం.F.N.)

—: శ్రీకృష్ణుండు కంసుని వధించుట :—

ఉ. మల్లుర జంపి గోపక సమాజములో మృగరాజురేఖ శో
భిల్లగ బాదపద్మములఁ బెల్లుగ నందెలు మ్రోయ వచ్చు నా
వల్లవరాజ నందనుల వారక చూచి మహీసురాదు ల
ల్లల్లన సంస్తుతించిరి ప్రియంబుగఁ గంసుఁడు దక్క నందఱున్. 1367

వ. అంత సభాజనంబుల కలకలంబు నివారించి, మంత్రులం జూచి, కంసుం డిట్లనియె.

మ. వల్లవ బాలురన్ నగరివాకిటికిఁ వెలంగ ద్రొబ్బుఁ డీ
గొల్లల ముట్టికో ల్గొనుఁడు క్రూరుని నందునిఁ గట్టుఁ డుర్వికిఁ
దెల్లముగాఁగ నేఁడు వసుదేవుని జంపుఁడు తండ్రి గాఁడు వీఁ
డెల్లవిధంబులఁ బరుల కిష్టుఁడు కావకుఁ డుగ్రసేనునిన్. 1369

వ. అని పలుకు సమయంబున. 1370

శా. జంఘాలత్వముతో నగోపరి చరత్సారంగ హింనేచ్ఛ ను
ల్లంఘింపం గమకించు సింహము క్రియఁ లక్షించి పౌరప్రజా
సంఘాతంబులు తల్లడిల్ల హరి కంస ప్రాణహింసార్థి యై
లంఘించెఁ [1]దమగంబు మీఁదికి [2]రయోల్లాసంబు భాసిల్లఁగఁ. 1371

క. తమగమున కెగురు యదుస, త్తమ గణ్యునిఁ జూచి ఖడ్గధరుఁ డై యెదిరెం
దమ గమివారలు వీరో, త్తమగణ విభుఁ డనఁగఁ గంసధరణీపతియున్. 1372

శా. పక్షీంద్రుం డురగంబుఁ బట్టువిధ మొప్పఁ గేశబంధంబు లో
కక్షోభంబుగఁ బట్టి మౌళిమణు లాకల్పాంతవేళా పత
న్నక్షత్రంబులభంగి రాల రణసన్నాహంబు [3]డిందించి రం
గక్షోణిం పడఁద్రోచెఁ గృష్ణుఁడు వెసన్ గంసున్ నృపోత్తంసునిఁ. 1373

శా. మంచాగ్రంబుననుండి రంగధరణీ మధ్యంబునం గూలి యే
సంచారంబును లేక చిక్కి జను లాశ్చర్యంబునుం బొందఁగా
బంచత్వంబును బొందియున్న విమతున్ బద్మాక్షుఁ డీడ్చెన్ వడిన్
పంచాస్యంబు గజంబు నీడ్చు పగిదిన్ బాహా బలోల్లాసి యై. 1374

క. రోష ప్రమోద నిద్రా, భాషాశన పాన గతులఁ బాయక చక్రిఁ
[4]దోషగతిఁ జూచి యైన వి, శేష[5]గతిఁ గంసుఁ డతనిఁ జెందె నరేంద్రా! 1375

1. దమకంబు (హ.) 2. జయోల్లాసంబు (వ్రా. ప్ర.) 3. దీపింప (ప.); రణసంరంభంబు డిందించి (తం.వా.) 4. దోషరతి (హ.వా.) 5. రుచిఁ (హ.వా.)

వ. ఆ సమయంబున. 1376

క. గోపాలుఁ డొక్క డద్దిర ! భూపాలకుఁ జంపె వీనిఁ బొడువుం డేత
ద్రూ పాలస్యము లే లని, [1]తా పాలఘు రోషు లగుచు దర్పోద్ధతు లై. 1377

శా. న్యగ్రోధుండును గహ్వాఁడున్ మొదలుగా నానాయుధానీక సా
మగ్రిన్ గంసుని సోదరుల్ గవియుడున్ మాద్య ద్గజేంద్రాభుఁ డై
యుగ్రుం డై పరిఘాయుధోల్లసితుఁ డై యొండొంఁడ చెండాడి కా
లాగ్ర క్షోణికిఁ బంచె రాముఁడు గరీయస్తేముఁ డై వారలన్. 1378

వ. అ య్యవసరంబున. 1379

క. చేతులఁ [2]దాళము లొత్తుచుఁ, జేతోమోదంబుతోడ సిగముడి వీడన్
బాతరలాడుచు మింటను, గీతము నారదుఁడు వాడెఁ గృష్ణా! యనుచున్.

క. వారిజభవ రుద్రాదులు, భూరి కుసుమవృష్టి గురిసి పొగడిరి కృష్ణున్
భేరులు మ్రోసెను నిర్జర, నారులు దివి నాడి రధిక నటనముల నృపా! 1381

వ. అంతం గంసాదుల కాంతలు, భర్తృమరణ దుఃఖాక్రాంత లై, కరంబుల శిరం
బులు మోఁదుకొనుచు, నశ్రుధారా పరిష్కృత వదన లై, సదనంబులు వెలువడి
వచ్చి, వీరశయ్యా నిద్రితు లయిన విభులం గౌఁగిలించుకొని, సుస్వరంబుల విల
పించిరి. అందుఁ గంసభార్య లిట్లనిరి. 1382

సీ. గోపాల సింహంబు కోపించి వెల్వడి నిను గజేంద్రునిభంగి నేఁడు గూల్చె
యాదవేంద్రానిల మాభీలజవమున నిను మహిజము మాడ్కి నేల వ్రాల్చె
వాసుదే వాంభోధి వారి యుద్వేల మై నిను దీవి కై వడి నేఁడు ముంచె
దేవకీసుత వజ్రి దేవత లలరంగ నినుఁ గొండక్రియ నేఁడు నిహతుఁ జేసె

తే. హా మనోనాథ! హా వీర! హా మహాత్మ!
హా మహారాజ! నీ విట్లు హతుఁడ వయిన
మనుచు నున్నార మక్కట! మమ్ముఁ బోలు
కఠినహృదయలు జగతిపైఁ గలరె యెందు. 1383

క. భూతముల కెగ్గు నేసిన, భూతంబులు నీకు నెగ్గుఁ బుట్టించె వృథా
భూత మగు మనికి యెల్లను, భూతద్రోహికిని శుభముఁ బొంద దధీశా! 1384

క. గోపాలకృష్ణ తోడను, భూపాలక! మున్ను దొడరి పొలిసినవారిఁ
నీపాల బుధులు సెప్పరె, కోపాలస్యములు విడిచి కొలువం దగదే. 1385

1. తాపానల (క.చ.గ.డ.) 2. తాళంబట్టుక (హ,); తాళము దట్టుచు (వ.)

—: శ్రీకృష్ణుండు దేవకీవసుదేవుల చెఱ మాన్పి యుగ్రసేనునికి పట్టము కట్టుట :—

వ. అని విలపించుచున్న రాజవల్లభల నూరార్చి, జగద్వల్లభుం డయిన హరి కంసాదులకుఁ బరలోక సంస్కారంబులు నేయం బనిచి, దేవకీ వసుదేవుల [1]బంధనంబు విడిపించి, బలభద్రసహితుం డయి, వారలకుఁ బ్రణామంబులు నేసిన. 1386

అధ్యాయము - ౪౫

మ. కని లోకేశులు గాని వీరు కొడుకుల్ గా రంచుఁ జిత్తంబులఁ
జనయిత్రీ జనకుల్ విచారపరు లై శంకింపఁ గృష్ణుండు దా
జనసమ్మోహిని యైన మాయఁ దదభిజ్ఞానంబు వారించి యి
ట్లనియెఁ సాగ్రజుఁ డై మహావినతుఁ డై యానంద సంధాయి యై, 1387

సీ. మమ్ముఁ గంటిరి గాని మా బాల్య పౌగండ కైశోర వయసులఁ గదిసి మీర
లెత్తుచు దింపుచు నెలమి మన్నింపుచు నుండు సౌభాగ్యంబు లొంద రైతి
రా కాంక్ష గలిగియు న్నది దైవయోగంబు తల్లిదండ్రులయొద్దఁ దనయు లుండి
యే యవసరమున నె బ్బంగి లాలితు లగుచు వర్ధిలుదు రట్టి మహిమ

తే. మాకు నిన్నాళ్ళు లేదయ్యె మతియు వినుఁడు
నిఖిల పురుషార్థహేతు వై నెగడుచున్న
మేని కె వ్వార లాధ్యులు మీర కారె
యా ఋణముఁ దీర్ప నూఱేండ్ల కైనఁ జనదు. 1388

క. చెల్లుబడి గలిగి యెవ్వఁడు, తల్లికిఁ దండ్రికిని దేహధనముల వృత్తుల్
నెల్లింపఁ డట్టి కష్టుఁడు, ప్రల్లదుఁ డామీఁద నాత్మపలలాశి యగుఁ. 1389

క. జననీజనకుల వృద్ధులఁ, దనయుల గురు విప్ర సాధు దారాదుల నే
జనుఁడు ఘనుఁ డయ్యుఁ బ్రోవక, వనరును జీవన్మృతుండు వాఁడు ధరిత్రిఁ.

వ. అదియునుం గావున. 1391

శా. కారాశాలల మానిమిత్తము మిముం గంసుండు గారింపఁగా
వారింపంగ సమరతల్ గలిగియుఁ వారింపఁగా[2]రాక ని
ష్కారుణ్యాత్ముల మైన క్రూరుల మహా కౌటిల్య సంచారులఁ
సారాతిక్షములార! మమ్ముఁ గొఅఁతల్ నైరించి రక్షింపరే. 1392

వ. అని యిట్లు మాయామనుష్యుం డయిన హరి పలికిన పలుకులకు మోహితు లై, వారల నంకపీఠంబుల నిడుకొని, కొఁగిలించుకొని, కన్నీటం దడుపుచుఁ బ్రేమ

1. సంకలియలు (క.చ.తం.) 2. లేక (హ.)

పాశబద్ధు లయి, దేవకీవసుదేవు లూరకుండిరి. అంత వాసుదేవుండు మాతా
మహుండయిన యుగ్రసేనునిఁ జూచి. 1393

చ. అనఘ! యయాతిశాపమున యాదవవీరులకుఁ నరేశ్వరా
సనమున నుండరాదు నృపసత్తమ రాజవు గమ్మ భూమికిన్
నినుఁ గొలువంగ నిర్జరులు నీ కరివెట్టుదు రన్యరాజులం
బనిగొను పెంత రమ్మ జనపాలనశీలివి గమ్మ వేడ్కతోఁ. 1394

వ. అని పలికి, 1395

క. మన్నించి రాజుఁ జేసెను, వెన్నుఁడు సత్యావధాను విశ్రుతదానుఁ
సన్నుత మానుఁ గదన, చ్ఛిన్నాహిత నేను నుగ్రసేనుఁ దీనుఁ. 1396

వ. తదనంతరంబ, తొల్లి కంసభీతులయి, విదేశంబులం గృశింపుచున్న యదు వృష్ణి
భోజ మరు దశార్ణ [1]కుకు రాంధక ప్రముఖు లగు సకల జ్ఞాతిబంధులను
రావించి, చిత్తంబు లలర విత్తంబు లిచ్చి, వారి వారి నివాసంబుల నుండ
నియమించె. ఇ ట్విధంబున. 1397

క. మధుసూదన సత్కరుణా, మధురాలోకన విముక్త మానస భయు లై
మధురవచనములఁ దారును, మథురానగరంబు ప్రజలు మనిరి నరేంద్రా! 1398

వ. అంత నొక్కనాఁడు సంకర్షణసహితుండయి, నందునింజేరి, గోవిందుం డి ట్లనియె.

శా. తండ్రిం జూడము తల్లి జూడము యశోదాదేవియుఁ నీవు మా
తండ్రిం దల్లియు నంచు నుండుదుము సద్ధర్మంబులం దొల్లి యే
తండ్రుల్ బిడ్డల నిట్లు పెంచిరి భవ త్సౌజన్యభావంబులఁ
దండ్రీ! యింతటివార మైతిమి గదా త త్త ద్వయోలీలలఁ. 1400

ఉ. ఇక్కడనున్న బాంధవుల కెల్లను సౌఖ్యము నేసి వత్తు మే
మక్కడికిఁ మదీయులకు నందఱికిఁ వినుపింపుమయ్య! నే
మెక్కడ నున్న మాకు మది నెన్నుఁడు బాయవు మీ వ్రజంబులో
మక్కువతోడ మీరు కృప మా కొనరించు క్రియావిశేషముల్. 1401

వ. అని పలికి, పద్మభూషణుండు లొసంగి, సాదరంబునం గౌఁగిలించుకొని, గోవిందుం
డనిచిన, నందుండు ప్రణయవిహ్వలుం డయి, బాష్పజలపూరిత లోచనుం డగుచు
వల్లవులుం, దానును వ్రేపల్లెకుం జనియె. అంత, 1402

1. కుకురాంధ్ర ప్రముఖు (ట.)

—: రామకృష్ణ లుపనీతు లై కాశీపట్టణమునకుం జని విద్యాభ్యాసముఁ జేయుట :—

క. గర్గాది భూసురో త్తమ, వర్గముచే నుపనయనము వసుదేవుఁడు స
న్మార్గంబునఁ జేయించెను, నిర్గర్వ చరిత్రులకును నిజపుత్రులకుఁ. 1403

క. [1]ద్విజరాజ వంశవర్యులు, ద్విజరాజ ముఖాంబుజోపదిష్ట వ్రతు లై
ద్విజరాజత్వము నొందిరి, ద్విజరాజాదిక జనంబు [2]దీవింపంగఁ. 1404

వ. ఉపనయనానంతరంబున వసుదేవుండు, బ్రాహ్మణులకు సదక్షిణంబులుగా ననేక గో హిరణ్యదానంబు లొసంగి, తొల్లి రామకృష్ణుల జన్మసమయంబునందు నిజ మనోదత్తలయిన గోవుల నుచ్చరించి యిచ్చి, కామితార్థంబుల నర్థులకుం బెట్టె. ఇట్లు బ్రహ్మచారులై. 1405

శా. ఉర్వీ మానవు లెవ్వ రైన గురు వాక్యోద్యుక్తు లై కాని త
త్పూర్వారంభము సేయఁ బోల దనుచుఁ బోధించుచందంబునఁ
సర్వజ్ఞత్వముతో జగద్గురువు లై సంపూర్ణులై యుండియుఁ
గుర్వంగీకరణంబు సేయఁ జని రా గోవిందుఁడుఁ రాముఁడుఁ. 1406

వ. చని మహా వైభవరాశి యైన కాశిం జేరి, తత్తీరంబున సవంతీపుర నివాసియు, సకల విద్యావిలాసియు నైన, [3]సాందీపని యను బుధవర్యుం గని, యథోచితం బుగ దర్శించి, శుద్ధభావ వర్తనంబుల భక్తి సేయుచు నుండ, వారలవలన సంతుష్టుం డై. 1407

శా. వేదశ్రేణియు నంగకంబులు ధనుర్వేదంబుఁ దంత్రంబు మ
న్వాది వ్యాహృత ధర్మశాస్త్రములు నుద్య న్న్యాయముం దర్కవి
ద్యా దక్షత్వము రాజనీతియును [4]శుద్ధప్రక్రియఁ జెప్పి నా
భూదేవాగ్రణి రామకృష్ణులకు సంభూత ప్రమోదంబునఁ. 1408

క. అఱువదినాలుగు విద్యలు, నఱువదినాలుగు దినంబు లంతన వారల్
నెఱివాడు లయిన కతమున, నెఱి నొక్కొకనాఁటి వినికి నేర్చి రిలేశా. 1409

క. గురువులకు నెల్ల గురు లై, గురు లఘు భావములు లేక కొమరారు జగ
ద్గురులు త్రిలోక హితార్థము, గురుశిష్య న్యాయలీలఁ గొల్చిరి వేడ్కఁ. 1410

వ. ఇట్లు కృతకృత్యులయిన శిష్యులఁ జూచి, వారల మాహాత్మ్యంబునకు వెఱఁగు పడి, సభార్యుం డయిన [5]సాందీపని యి ట్లనియె. 1411

.....

1. ద్విజరాజత్వము నొందిరి (తం.) 2. దీపింపంగఁ (హ.) 3. సాందీపుండను (హ.)
ఆట్టే—సాందీపని. మూలము—సాందీపనఃr (45-33), 4. శబ్ద (హ.) 5. సాందీపుం డిట్లనియె (హ.)

శా. అంభోరాశి ప్రభాసతీర్థమున మున్నస్మత్తనూసంభవుం
డంభోగాహము సేయుచుఁ మునిగి లేఁ డయ్యెం గృపాంభోనిధుల్
శుంభద్వీర్యులు మీరు మీ గురునికిం జోద్యంబుగా శిష్యతఁ
గాంభీర్యంబునఁ బుత్రదక్షిణ యిడఁ గర్తవ్య మూహింపరే. 1412

క. శిష్యులు బలాఢ్యు లయిన వి, శేష్యస్థితి నొంది గురువు జీవించును ని
ర్దూష్య గుణబల గరిష్ఠులు, శిష్యుల రై గురునికోర్కె సేయం దగదే. 1413

వ. అనిన విని, రామకృష్ణులు గుర్వర్థంబుగా దుర్వారరథారూఢు లై, రయంబునం
జని, రౌద్రంబున సముద్రంబుఁ జేరి యి ట్లనిరి. 1414

క. సాగర! సుబుద్ధితోడను, మా గురుపుత్రకునిఁ దెమ్ము మా జాడిన నీ
వాగడ మౌదువు దుస్సహ, వేగ రణాభీల నిశిత విశిఖాగ్నులకుఁ. 1415

వ. అనిన వారలకుం జలరాశి యి ట్లనియె. 1416

ఉ. వంచన యింత లేదు యదువల్లభులార! ప్రభాసతీర్థమం
దంచితమూ ర్తి విప్రసుతుఁ డాధ్యుఁడు తోయము లాడుచుండ ను
త్సంచలితోర్మి యొక్కటి ప్రచండగతిం గొనిపోయెఁ బోవఁగా
బంచజనుండు మ్రింగె నతిభాసురశీలుని విప్రబాలునిఁ. 1417

వ. అని వాని వసియించు చో చెఱింగించిన. 1418

శా. శంఖారావముతోడఁ బంచజనుఁ డాశంకించి చిత్తంబులో
సంఖిన్నుండుగ వార్ధిఁ [1]జొచ్చి దహన జ్వాలాభ హేమోజ్జ్వలత్
పుంఖాగ్రంబునఁ గూల్చి వాని జఠరంబుఁ ద్రవ్చి గోవిందుఁ డ
త్రేంఖచ్చిత్తుఁడు బాలుఁ గానక గురు ప్రేమోదితోద్యోగుఁ డై. 1419

క. దానవుని దేహజం బగు, మానిత శంఖంబుఁ గొనుచు మసలక బలుఁడుఁ
తో నేతేరఁగ రథి యై, దానవరిపుఁ డరిగె దండధరు పురికి నృపా! 1420

వ. చని, [2]సంయమనీ నామ నగరంబు చేరి, తద్ద్వారంబునం ప్రళయకాల మేఘ
గంభీర నినద భీషణం బగు శంఖంబు పూరించిన, విని వెఱంగుపడి. 1421

శా. అస్మద్బాహుబలంబు గైకొనక శంఖారావముఁ మానసా
పస్మారంబుగ నెవ్వఁ డొక్కొ నగరప్రాంతంబునం జేసె మ
ద్విస్మేరావహ రోషపావకునిచే విధ్వస్తుఁ డై వాఁడు దా
భస్మం బై చెడు నంచు నంతకుఁడు కోప ప్రజ్వలన్మూర్తి యై. 1422

1. జొచ్చె (హ.) 2. యమనీ (హ.)

వ. వచ్చి, రామకృష్ణులం గని, వారు లీలామనుష్య లయిన విష్ణుమూర్తు లని యెఱింగి, భక్తితోడ శుశ్రూష చేసి, సర్వభూత మయుం డగు, కృష్ణునకు నమస్కరించి, యేమి సేయుదు, ఆనతిమ్మ, అనిన, న మ్మహాత్ముం డి ట్లనియె.

క. చెప్పెద మా గురునందను, డప్పు గలుగ జూచి నీవు దండంమునకున్
దెప్పించినాఁడ వాతని, నొప్పింపుము మాకు వలయు నుత్తమ చరితా! 1424

క. అనిన విని వీఁడె వీనిం, గొని పొండని భక్తితోడ గురునందను ని
చ్చినఁ గృష్ణుఁడు [1]వీడ్కొనియెను, ఘన దుర్జనదమను మహిషగమనున్ శమనున్.

వ. ఇట్లు జము నడిగి తెచ్చి, రామకృష్ణులు సాందీపనికిం బుత్రుని సమర్పించి యింక నేమి సేయవలయు, [2]అడుగుము. అనిన నతం డి ట్లనియె. 1426

క. గురునకుఁ గోరిన దక్షిణ, కరుణ ము న్నెవ్వఁ డిచ్చె ఘనులార! భవ
ద్గురునకుఁ గోరిన దక్షిణ, దిరముగ నిచ్చితిరి మీరు దీపిత యశు లై. 1427

క. కాలుని వీటికి జని మృత, బాలకుఁ దే నొరుల వశమె? భవదీయ కృప
మేలు దొరకొనియె మాకు వి, శాల మగుం గాత మీయశము లోకములన్. 1428

వ. మహాత్ములార! యేను గృతార్థుండ నైతి. అని దీవించిన, సాందీపని వీడ్కొని కృతకృత్యు లై, రామకృష్ణులు రథారోహణంబు నేసి, మథురకుం జనుదెంచి, పాంచజన్యంబు పూరించినఁ గని, నష్టధనంబులు గనినవారి భంగిం బ్రజలు ప్రమోదించిరి. అంత నొక్క నాఁ డేకాంతంబున.

అధ్యాయము — ౪౬

—: శ్రీకృష్ణుండు గోపకాంతల చెంతకు నుద్ధవునిఁ బంపుట :—

శా. నాపైఁ జిత్తము లెప్పుడు న్నిలుపుచున్ నా రాక గాంక్షింపుచున్
నా పే రాత్మల నావహించుచు వగన్ నానాప్రకారంబులన్
గోపాలాంగన లెంత జాలిపడిరో కోపించిరో దూఱిరో
వ్రేపల్లెన్ నిజ [3]ధర్మగేహములలో విభ్రాంత చైతన్య లై. 1430

వ. అని చింతించి. 1431

క. సిద్ధవిచారు గభీరున్, వృద్ధవచో వర్ణనీయ వృష్ణిప్రవరున్
బుద్ధినిధి నమరగురు సము, నుద్ధవునిం జూచి గృష్ణుఁ డొయ్యన పలికెన్. 1432

1. వీడ్కొల్పెను (హ.) 2. నానతిండనిన (తం.వా.) 3. నర్మ (తం.F.N.)

శా. రమ్మా యుద్ధవ! గోపకామినులు నా రాకల్ నిరీక్షింపుచున్
సమ్మోహంబున నమ్మియున్ మఱచి యే చందంబునన్ గుందిరో
తమ్మున్ నమ్మినవారి డిగ్గవిడువన్ ధర్మంబు గా దంద్రు వే
పొమ్మా! ప్రాణము లే క్రియన్ నిలిపిరో ప్రోద్య ద్వియోగాగ్నులన్. 1433

క. లౌకిక మొల్లక నన్నా,లోకించు ప్రపన్నులకును లోఁబడి కరుణా
లోకములఁ బోషింతును, నా కాశ్రితరక్షణములు నై సర్గికముల్. 1434

క. సందేహము మానుం డర,విందాననలార! మిమ్మ్ వీడువను వత్తున్
బృందావనమున కని హరి, సందేశము పంపె ననుము సంకేతమునన్. 1435

వ. అని మందహాస సుందర వదనారవిందుం డై, కరంబు కరంబున నవలంబించి, సరసవచనంబు లాడుచు, వీడుకొల్పిన, నుద్ధవుండును రథారూఢుం డై, సూర్యాస్తమయ సమయంబునకు నందవ్రజంబుఁ జేరి, వనంబులనుండి వచ్చు గోవుల చరణరేణువులం బ్రచ్ఛన్న రథుం డై, చొచ్చి, నందు మందిరంబు ప్రవేశించిన.

శా. ఆ పుణ్యాత్మునిఁ గౌఁగిలించుకొని నందాభీరుఁ డానంది యై
మా పాలింటికిఁ గృష్ణుఁ డీతఁ డనుచున్ మన్నించి పూజించి వాం
ఛాపూర్ణంబుగ మంజులాన్న మిడి మార్గాయాసముం బాపి స
ల్లాపోత్సాహముతోడ నిట్లనియె సంలక్షించి మోదంబునన్. 1437

క. నా మిత్రుఁడు వసుదేవుఁడు, నేమంబుగ నున్నవాఁడె చెలువుగఁ బుత్రుల్
నేమంబునఁ బూజింప మ,హామత్తుం డై న కంసుఁ డణఁగిన పిదపన్. 1438

శా. అన్నా! భద్రమె తల్లిదండ్రుల మమున్ హర్షించి చింతించునే
తన్నుం బాసిన గోపగోపికల మిత్రవ్రాతముం గోగణం
బు న్నిత్యంబుఁ దలంచునే వన నదీ భూముల్ ప్రసంగించునే
వెన్నుం డెన్నఁడు వచ్చునయ్య! యిట మా వ్రేపల్లెకున్ నుద్ధవా! 1439

క. అంకిలి గలుగక మా కక,లంకేందుని పగిదిఁ గాంతి లలితం బగు త
త్పంకజ నయనుని నెమ్మొగ, మింక విలోకింపఁ గలదె యీ జన్మమునన్.1440

క. అని హరి ము న్నొనరించిన, పను లెల్లను జెప్పి చెప్పి బాష్పాకుల లో
చనుఁ డై డగ్గుత్తికతో, వినయంబున నుండె గోపవీరుం డంతన్. 1441

క. పెనిమిటి బిడ్డని గుణములు, [2]వినుతింప యశోద ప్రేమ విహ్వలమతి యై
చనుమొనలఁ బాలు గురియఁగఁ, గనుఁగొనలను జలము లొలుకఁగా బెగ్గిలియెన్.

1. వినుపింప (హ.)

వ. ఇట్లు గోవింద సందర్శనాభావవిహ్వలు లైన యశోదానందులకు నుద్ధవుం
డి ట్లనియె. 1443

క. జననీజనకుల మిమ్మం, గనుఁగొన శీఘ్రంబె వచ్చుఁ గని భద్రంబుల్
వనజాక్షుం డొనరించును, మనమున వగవకుఁడు ధైర్య మండనులారా! 1444

మ. బలుఁడుఁ గృష్ణుఁడు మర్త్యలే వసుమతీభారంబు వారింప వా
రల రూపంబులఁ బుట్టినాఁడు హరి నిర్వాణ ప్రభుం డెవ్వఁ డు
జ్జ్వలుఁ డై ప్రాణవియోగ కాలమున దత్సర్వేశుఁ జింతించు వాఁ
డలఘు శ్రేయముఁ బొందు బ్రహ్మమయుఁ డై యర్కాభుఁ డై నిత్యుఁ డై.

సీ. అట్టి నారాయణుం డఖిలాత్మ భూతుండు కారణ మానవాకారుఁ డైనఁ
జిత్తంబు లతనిపైఁ జేర్చి సేవించితి రతి కృతార్థుల రైతి రనవరతము
శోభిల్లు నింధనజ్యోతి చందంబున నఖిలభూతములందు నతఁ డతనికి
జననీ జనక దారసఖి పుత్ర బాంధవ శత్రు ప్రియా ప్రియ జనులులేరు

ఆ. జన్మ కర్మములును జన్మంబులును లేవు
శిష్టరక్షణంబు నేయుకొఱకు
గుణవిరహితుఁ డయ్యు గుణి యయి సర్వర
క్షణ వినాశకేళి సలుపుచుండు.

వ. అని మఱియును, బెక్కువిధంబుల హరిప్రభావం బుపన్యసింపుచు, నా రేయి
గడపి, దధిమథన శబ్దంబు లాకర్ణింపుచు లేచి, మఱునాఁడు కృతానుష్ఠానుం డై,
యుద్ధవుం, డొక్క రహస్య ప్రదేశంబున నున్న సమయంబున. 1447

అధ్యాయము — ౪౭

శా. రాజీవాక్షుఁడు సుందరాస్యుఁడు మహోరస్కుండు పీతాంబరుం
డాజానుస్థిత బాహుఁ డంబురుహ మాలాలంకృతుం డుల్లస
ద్రాజ త్కుండలుఁ డొక్క వీరుఁ డిచటఁ రాజిల్లుచున్నాఁడు మా
రాజీవాక్షుని భంగి నంచుఁ గని రా రాజాన్వయుం గోపికల్.
1448

వ. కని లజ్జాసహిత హాసవిలోకనంబులు ముఖంబులకుం జెలు వొసంగ ని ట్లనిరి.

1. డిప్పుడు (హ.)

—: భ్ర మ ర గీ త లు :—

చ. ఎఱిఁగుదు మేము నిన్ను వనజేక్షణు మిత్రుఁడ వీవు కూరిమిఁ
మెఱయుచుఁ డల్లిదండ్రులకు మే లెఱిగింపఁ బ్రియుండు పంపఁగా
వఱలెడు భక్తి వచ్చితివి వారల నైన మనంబులోపలఁ
మఱవఁడు శౌరి మేలు మఱి మాన్యులు రాజున కెవ్వ రిచ్చటఁ. 1450

క. మునివరు లైనను బంధుల, ఘన సఖ్యము విడువలేరు గాక విడువరే
స[1]నిమిత్త సఖ్య మాఁకటి, పని దీఱిన నఱులు విరులఁ బాయునొ లేదో. 1451

చ. అని యిటు గోపికల్ వలుక నం దొకగోపిక కృష్ణపాద చిం
తనమునఁ జొక్కి చేరువను దైవవశంబునఁ గాంచె నుజ్జ్వలత్
సునిశిత సద్వివేకముఁ బ్రసూన మరంద మదాతిరేకముఁ
ఘన మృదునాద సంచలిత కాముక లోకముఁ జంచరీకముఁ. 1452

వ. కని, హరి తన్నుం బ్రార్థింపఁ బుత్తెంచిన దూత యని కల్పించుకొని, యుద్ధవు నికి నన్యాపదేశం బై యెఱుకపడ, నయ్యళికిం దొయ్యలి యిట్లనియె. 1453

మ. భ్రమరా! దుర్జనమిత్ర! ముట్టకుము మా పాదాబ్జముల్ నాగర
ప్రమదాళీ కుచకుంకు మాంకిత లస త్ప్రాణేశ దామ ప్రసూ
న మరం దారుణి తాననుండ వగుటఁ నాథుండు మన్నించుఁ గా
క మము న్నేపుచుఁ బౌరకాంతల శుభాగారంబులఁ నిత్యముఁ. 1454

మ. ఒక పువ్వందలి తేనె ద్రావి మధుపా! యుత్సాహి వై నీవు వే
ఱొకటిం బొందెడి భంగి మ మ్మధరపీయూషంబునం దేల్చి మా
యకలం కోజ్జ్వల యౌవనంబుఁ గొని యన్యాసక్తుఁ డయ్యేఁ విభుం
డకటా! యాతని కెట్లు దక్కి సిరి మిథ్యాకీర్తి [2]నమ్మేఁ జుమీ. 1455

శా. భృంగా! కృష్ణుఁడు మంచివాఁ డనుచు సంప్రీతిఁ బ్రసంగించె దీ
సంగీతంబున నేము సొక్కుదుమె తచ్చారిత్రముల్ వింతలే
యంగీకారము గావు మాకుఁ బురకాంతాగ్ర ప్రవేశంబులఁ
సంగీతం బొనరింపు వా రిడుదు రోజఁ నీకు నిష్టార్థముల్. 1456

మ. సమదాళీశ్వర! చూడు ముజ్జ్వలిత హాస భ్రూ విజృంభంబులఁ
రమణీయుం డగు శౌరిచేఁ గరఁగరే రామల్ త్రిలోకంబులఁ
బ్రమదారత్నము లక్ష్మి యాతని పదాబ్జాతంబు నేవించు ని
క్కము మే మెవ్వర మా కృపాజలధికిఁ గారుణ్యముం జేయఁగఁ. 1457

1. యనిమిత్త (హ.) 2. యయ్యేఁ జుమీ (హ.)

శా. రోలంబేశ్వర! నీకు దూత్యము మహారూఢంబు నీ నేరుపుల్
చాలన్ మచ్చరణాబ్జముల్ విడువు మస్మన్నాథ పుత్రాదులన్
లీలం బాసి పరంబు డించి తనకున్ లీనత్వమున్ బొందు మ
మ్మేలా వాసె విభుండు ధార్మికులు మున్నీ చందమున్ మెత్తురే. 1458

శా. వాలిం జంపెను వేఁటకాని పగిదిన్ బంచించి దైత్యానుజన్
లోలం బట్టి విరూపఁ జేసెను బలిన్ లోభంబుతోఁ గట్టి యా
త్రైలోక్యంబు మొఱంగి పుచ్చుకొనియెన్ ధర్మజ్ఞుఁడే మాధవుం
డేలా షట్పద! యెగ్గు మాపలన నీ కెగ్గింపఁగా నేటికిన్. 1459

ఉ. పన్నగ మింటిపై కెగసి పాఱు విహంగము లైన వీనులన్
తన్నొకమాటు విన్న గృహ దార సుతాదులఁ బాపి విత్త సం
పన్నత డించి సంసరణపద్ధతిఁ బాపెడువాఁడు నిర్వికాం
క్షన్నెఱి నున్న మా బ్రతుకు సైఁచునె యేల మధుప్రవోత్తమా! 1460

మ. కమనీయం బగు వేఁటకాని [1]పలు కాకర్ణించి నిక్కంబుగాఁ
దమ చిత్తంబులఁ చేర్చి జేరి హరిణుల్ తద్బాణ నిర్భిన్న లై
యమితోగ్ర వ్యథ నొందుభంగి హరి మాయాలాపముల్ నమ్మి దుఃఖ
ముల మం దెందితి మంగజాస్త్ర జనితోగ్రక్షాంతి నిందిందిరా! 1461

ఉ. బంధుల బిడ్డలన్ మగల భ్రాతలఁ దల్లులఁ దండ్రులన్ మనో
జాంధతఁ జేసి డించి శరణందిన మమ్ము వియోగ దుర్దశా
సింధువునందుఁ ద్రోసి యిటు చేరకపోవుట పాడి గాదు పు
ష్పంధయ! మీ యధీశునకుఁ బాదములం బడి యొత్తి చెప్పవే. 1462

సీ. కాంచన రత్న సంఘటిత సౌధంబులే మా కుటీరంబులు మాధవునకు
వివిధ నరేంద్ర సేవిత రాజధానియే మాపల్లె యదువంశ మండనునకు
సురభిపాదప లతాశోభి తారామమే మా యరణ్యము సింహమధ్యమునకుఁ
గమనీయ లక్షణ గజ తురంగంబులే మా ధేనువులు కంసమర్దనునకు

గీ. రూపవిభ్రమ నైపుణ రూఢ లైన
మగువలమె మేము మన్మథమన్మథునకు
నేల చింతించు మముఁ గృష్ణుఁ డేల తలఁచుఁ
బృథివి నధిపులు నూతన ప్రియులు గారె. 1463

1. పదురాకర్ణించి (తం.)

వ. అని మఱియు ని ట్లనేకవిధంబులఁ గృష్ణసందర్శన లాలసలై, పలుకుచున్నగోపి
కల వచనంబులు విని, యుద్ధవుండు మధురాలాపంబుల నూరార్చుచు ని ట్లనియె.

మ. జప దాన వ్రత హోమ సంయమ తప స్స్వాధ్యాయ ముఖ్యంబులన్
నిపుణుల్ గోరియు నే విభుఁ మనములో నిల్పంగ లే రట్టి స
ద్వ్యాపులాకారునిపై మహామహిమపై విశ్వేశపై మీ కజ
స్ర పటుధ్యానము లిట్లు నిల్చునె భవచ్చారిత్రముల్ చిత్రముల్. 1465

క. నను మీకడకుం గృష్ణుఁడు, పని పంపెడు వేళఁ బిలిచి పలికిన పలుకుల్
వినుఁ డన్నియు వివరించెద, వనజేక్షణలార! మీరు వగవకుఁ డింకన్. 1466

వ. అని హరివచనంబులుగా ని ట్లయె. 1467

సీ. ఎల్లకార్యములకు నేను బ్రధానకారణము గావున మీకు రమణులార
కలుగదు మద్వియోగము చరాచరరూపములలో మహాభూతములు వసించు
కరణి నుండుదు సర్వగతుఁడ నై నే మనఃప్రాణ బుద్ధి గుణేంద్రి యాశ్రయుండ
నాత్మయం దాత్మచే నాత్మఁ బుట్టింతు రక్షింతును ద్రుంతు హృషీకభూత

తే. గుణగణాకార మాత్మలోఁ గొమరుమిగులు
నిబిడ మాయానుభవమున నిత్యశుద్ధ
మాత్మవిజ్ఞాన మయము నై యమరు గుణముఁ
బ్రకృతికార్య మనోవృత్తిఁ బట్టి పొందు. 1468

చ. కలఁ గని లేచి మున్ను కలఁ గన్న సమస్తవిధంబు కల్లగాఁ
దలఁచినభంగి మానస పదార్థముచే నిఖిలేంద్రియార్థముల్
బలమునఁ గట్టి తద్జ్ఞుఁడు ప్రపంచము లే దనుఁ దన్మనంబు దా
రలయక గట్టుడున్ బుధుల కవ్వల నొండొక భేద మున్నదే. 1469

ఆ. సాంఖ్యయోగ [1]నిగమ సత్య తపో దమ
ములు మనోనిరోధములు గడపలఁ
గాఁగ నుండు జలధి కడపలగాఁ గల
నదులభంగి నళిననయనలార! 1470

మ. చెలువల్ దవ్వుల నున్న వల్లభులపైఁ జిత్తంబులం గూర్తు రు
త్కలికన్ జేరువవారికంటె నదియుం గా కెప్పుడున్ నన్ను మీ
రలు చింతింపుచునుండఁ గోరి యిటు దూరస్థత్వమున్ బొందితిం
దలఁకం బోలదు నన్నుఁ బొందెదరు నిత్య ధ్యానపారీణ లై. 1471

1. నియమ (చ.ప.)

వ. అని మీకుం జెప్పు మని కృష్ణుండు నెప్పె. అనవుడు నుద్ధవునికిం గోపికలు సంతసించి యి ట్లనిరి. 1472

ఉ. ఇమ్మిల నున్నవాఁడె హరి యిక్కడి కెప్పుడు వచ్చు వచ్చి మా
యుమ్మలికంబు వాపునె ప్రియుం డిట వచ్చెద నన్న నైఁతురే
య మ్మధురాపురీ రమణు లడ్డము వత్తురుగాక చెల్లరే!
మమ్మ విధాత నిర్దయుఁడు మన్మథవేదన పాలు సేనెనే. 1473

చ. మఱచునొకో మదిం దలఁచి మాధవుఁ డా యమునాతటంబునన్
దఱచుగ దివ్య సౌరభ లతాగృహ సీమల నేము [1]డాఁగ నా
మఱువుల నుండి నీడలకు మ మ్మెలయించి కలంచి దేహముల్
మఱచినఁ దేర్చి నూల్కొలిపి మన్మథలీలలఁ దేల్చుచందముల్. 1474

శా. నీతో నర్మగృహంబులం బలుకునే నే మెల్ల వంకోల్ల స
ద్గీతభ్రాంతల మై కళింవతనయా తీరంబునన్ జేరినఁ
జేతోజాత సుఖంబులం దనిపి మా చిత్తస్థితుల్ సూచ లీ
లా తంత్రజ్ఞత డాఁగి మెల్లన మదాలాపంబు లాలించుటల్. 1475

క. ముచ్చటవేళలఁ జెప్పునె, యచ్చుగ మును నేము నోమునప్పుడు జలముల్
సొచ్చిన మా చేలంబులు, మ్రుచ్చిలి యిచ్చిన విధంబు మూలం బెల్లన్.

శా. ఏకాంతంబున నీదుపై నొరగి తా నేమేని భాషించుచో
మాకాంతుండు వచించునే రవిసుతా మధ్యప్రదేశంబునఁ
రాకాచంద్ర మయూఖముల్ మెఱయఁగా రాసంబు మాతోడ నం
గీకారం బొనరించి బంధనియతిం గ్రీడించు విన్నాణముల్. 1477

సీ. తనుఁ బాసి యొక్కింత తడ వైన నిటమీఁద నేలపై మేనులు నిలువ వనుము
నేలపై మేనులు నిలువక యటమున్న ధైర్యంబు లొక్కటఁ దలఁగు ననుము
ధైర్యంబు లొక్కటఁ దలఁగిన పిమ్మటఁ జిత్తంబు లిక్కడఁ జిక్క వనుము
చిత్తంబు లిక్కడఁ జిక్కక వచ్చినఁ బ్రాణంబు లుండక పాయు ననుము

తే. ప్రాణములు పోవ మఱి వచ్చి ప్రాణవిభుఁడు
ప్రాణి రక్షకుఁ డగు తన్నుఁ బ్రాణు లెల్ల
జేరి దూఱంగ మఱి యేమి సేయువాఁడు
వేగ విన్నప మొనరింపవే మహాత్మ! 1478

క. తగులరె మగలను మగువలు, తగులదె తను మున్ను కమల తగవు విడిచియున్
దగిలిన మగువల విడుచుట, దగుఁ దగదని తగవు బలుకఁ దగుదువు హరికిన్.

1. రాగ (క.)

సీ. విభుఁడు మా వ్రేపల్లెవీథుల నేతేరఁ జూతుమే యొకనాఁడు చూడ్కి లలర
ప్రభుఁడు మాతో నర్మభాషలు భాషింప విందుమే యొకనాఁడు వీను లలరఁ
దనువులు పులకింప దయితుండు డాసిన గలుగునే యొకనాఁడు గౌఁగిలింపఁ
బ్రాణేశు మమ్మేల పాసితి వని దూఱ దొరకునే యొకనాఁడు తొట్రుపడఁగ

తే. వచ్చునే హరి మే మున్న వనముఁ జూడఁ
దలఁచునే భర్త మాతోడి తగులు తెఱఁగు
తెచ్చునే విధి మన్నాథుఁ దిట్టు వడక
యెఱుఁగఁ బలుకు మహాత్మ! నీ కెఱుఁగవచ్చు. 1480

వ. అని, దుఃఖార్ణవ మగ్నం బైన గోపకులంబు నుద్ధరింపుము. రమానాథ! యని, గోపికలు వగచి, తదనంతరంబ మఱియు, నుద్ధవ నిగదితంబు లైన కృష్ణసందేశంబులవలన విరహవేదనలు విడిచి, యుద్ధవునిం బూజించిరి. ఇట్లు కృష్ణలీలా వర్ణనలు సేయుచు, వ్రేపల్లె నుద్ధవుండు కొన్ననెల లుండి, నందాదుల వీడ్కొని, మరలి, రథారూఢుం డై, చని చని. 1481

క. సారమతిఁ బ్రణుతి సేయుచు, నారయ నుద్ధవుఁడు గాంచె నఘసంహారిన్
హారిన్ మథురానగర వి,హారిన్ రిపుజన మదాపహారిన్ శౌరిన్. 1482

వ. కని, యథోచితంబుగా భాషింపుచుఁ దనచేత నందాదులు పుత్తెంచిన కానుకలు బలకృష్ణులకు, నుగ్రసేనునికిన్ వేఱువేఱ యిచ్చె. అని శుకుండు పరీక్షిన్నరేంద్రున కిట్లనియె. 1483

అధ్యాయము — ౪౮

—: కృష్ణుం డుద్ధవునితోఁ జేరి కుబ్జా గృహంబున కరుగుట :—

మ. తను మున్నంగజకేళిఁ గోరిన లతాతన్వీ రతిక్రీడలం
దనుపన్ గోరి జనార్దనుం డరిగె రత్న స్వర్ణ మాల్యానులే
పన భూషాంబర ధూప దీప పరిదీప్తం బై మనోజ ప్రదీ
పన మై యున్న తదీయ గేహమునకుం బంచేషు బంచేషుఁ డై. 1484

వ. ఇట్లరిగి తద్గేహమధ్యంబున. 1485

ఆ. కాము శరముఁ బోలె కమలారి కళవోలె
మెలఁగి యాడనేర్చు మెఱుఁగువోలె
నిఖిల భువన మోహినీ దేవతయుఁ బోలె
జెలువు మెఱసి యున్న చెలువఁ గనియె. 1486

మ. హరి యేతెంచిన లేచి సంభ్రమముతో నాసీసమూహంబు చే
సిరి యొప్పఁ విహితోపచారములు తాఁ జేయించి సౌవర్ణ సుం
దర తల్పస్థితుఁ జేసి యుద్ధవుని నుద్యత్ప్రీతిఁ బూజించి భా
సురపీఠంబున నుండు మంచు మది నౌత్సుక్యంబు లోభిల్లఁగఁ. 1487

క. ఆసీనివహ నివేదిత, మాలా మృగనాభిపంక మణిమయ భూషా
చేలాలంకృత యగుచును, హేలావతి గోరె వనరుహేక్షణుఁ గవయఁ. 1488

క. లీలావతీ కృతోల్ల స, దేలా కర్పూర మిళిత హిత మధుర మహా
హాలారస పానమద, శ్రీలాలిత యగుచు నబల చేరెఁ గృష్ణఁ. 1489

మ. సరసాలోకన వృష్టి పైఁ గురియుచుఁ సమ్యగ్వచో వైఖరిఁ
గరఁగంజేసి సువర్ణ కంకణ సమగ్రం బైన నైరంధ్రి కేల్
గర పద్మంబునఁ బట్టి తల్పమున కాకర్షించి గంభీరతఁ
బరిరంభాదుల నాన వుచ్చి మరు సంభావింపుచుఁ వేడుకఁ. 1490

ఉ. జాతియుఁ గాలముం గళయు సత్వము దేశము భావ చేష్టలుఁ
ధాతువుఁ బ్రాయముం గుణముఁ దద్దశయుఁ హృదయంబు జూడ్కియుఁ
బ్రీతివిశేషముం దెలిసి పెక్కు విధంబులఁ దొయ్యలిఁ మనో
జాత సుఖంబులం దనిపె శౌరి వధూ హృదయాపహారి యై. 1491

క. కరపద్మంబుల మాధవుఁ, గర మొప్పం గౌఁగిలించి కామానలముఁ
కరభోరువు వర్జించెను, గర మరు దని తోడి శీతకరముఖు లలరఁ. 1492

మ. సనకాదుల్ తలపోసి కానని విభుఁ సర్వప్రభుఁ దుర్లభుఁ
మును దా నిచ్చిన యంగరాగ సుకృతామోదంబునఁ గూడియున్
ఘన నిర్వాణవిభూతి యి మ్మనక యా కంజాక్షి యేఁ బాయఁ జా
ల ననుం గొన్నిదినంబు లంగభవ లీలం దేల్పవే నావుడుఁ. 1493

ఆ. వనిత గోరుకొనిన వరమిచ్చి శౌరి యా
యుద్ధవుండుఁ దాను నువిద యిల్లు
[1]వెడలె నపుడు తియ్యవిలుకాఁడు సురభితోఁ
దీఁగెయిల్లు వెడలు తెఱఁగు మెఱయ. 1494

క. ఏ వేదంబులు గానని, దేవోత్తముఁ గాంచి ముక్తి తెరు వడుగక రా
జీవేక్షణ రతి యడిగెను, భావింపఁ దదీయకర్మ ఫల మెట్టిదియో. 1695

1. వెడలి రపుడు (హ.)

క. కారుణ్యంబునఁ గృష్ణుఁడు, తారుణ్యము మెఱసి మదన తంత్రంబుల లీ
లారణ్య వీథిఁ దేల్చెను, నైరంధ్రిన్ విభవ విజిత శక్రపురంధ్రిన్. 1496

వ. తదనంతరంబ కృష్ణుం డుద్ధవ రామ సహితుం డయి, హస్తిపురంబునకు నక్రూరునిం బనుపం దలంచి, తద్గృహమునకుం జనిన, నతండు వారలం గని, లేచి, రామకృష్ణులకు నమస్కరించి, యుద్ధవుం గౌఁగిలించుకొని, వారి నందఱను యథావిధిం బూజించి, హరిపాదంబులు తనతొడల మీఁద నిడుకొని, యిట్లనియె.

క. అనుచరులు, దానుఁ గంసుఁడు, సనియెన్ నీచేత జముని సదనంబునకున్
ఘనులార! మీ బలంబున, నొనరఁగ యాదవులవంశ ముద్ధృతమయ్యెన్. 1498

వ. మహాత్ములారా! మీరు విశ్వాది పురుషులరు, విశ్వకారణులరు, విశ్వమయులరు నగుట, మీకు కార్యకారణంబులు లేవు. అవధరింపుము. పరమేశ్వరా! నీవు రజోగుణంబున నఖిలంబును సృజియించి, కారణరూపంబునం దదనుప్రవిష్టుండ వై, [1]శ్రుతదృష్ట కార్యరూప ప్రపంచాకారంబున దీపించుచుందువు. కార్యరూప చరాచర దేహంబులకుం గారణంబు లయిన భూ ప్రముఖంబు లనుగతంబులును, గార్యరూప దేహంబులు నయి, ప్రకాశించు చందంబున నొక్కండవు, కారణ రహితుండవు, నాత్మ తంత్రుండవు నై యుండియు విశ్వాకారంబునం బెక్కగుదువు. సృష్టి స్థితి లయంబులం జేయుచుండియు, విజ్ఞానమూర్తి వగుటఁ బరిభ్రాంతుఁ డయిన జీవునిభంగి గుణ కర్మ బద్ధుండవు గావు.[2]కావున, సిద్ధంబు తన్నిమిత్తంబు బంధహేతువు సిద్ధింపదు. 1499

సీ. పరఁగ జీవుని కైన బంధమోక్షము లంట వంటునే పరతత్త్వ మైన నిన్ను
నంటునే యీశ! దేహా ద్యుపాధులు ననిర్వచనీయములు గాన వరుస నీకు
జన్మంబు జన్మసంశ్రయ భేదమును లేదు కావున బంధమోక్షములు లేవు
గణుతింప ని న్నులూఖలబద్ధుఁ డనుటయు నహిముక్తుఁ డనుటయు నస్మదీయ

ఆ. బాల బుద్ధిఁగాదె పాషండముఖర మా
ర్గములచేత నీ జగద్ధితార్థ
మైన వేదమార్గ మణఁగిపో వచ్చిన
నవతరించి నిలుపు దంబుజాక్ష! 1500

క. ఆ నీవు ధరణీభారము, మానిచి రక్కసుల నెల్ల మర్దించుటకై
యానకదుందుభి యింటను, [3]మానుగ జన్మించితివి సమంచిత కీర్తిన్. 1501

1. కృతదృష్ట (హ.తం.) 2. జ్ఞానాత్మనస్తైక్యచ నైవహేతుః అని మూలము. (48-21)
3. మానక (హ.)

మ. త్రిజగత్పావన పాదతోయములచే దీపించి వేదామర
ద్విజ ముఖ్యాకృతి వైన నీవు కరుణన్ విచ్చేయుటన్ జేసి మా
నిజ గేహంబులు ధన్యతం దనరెఁ బో ని న్నార్య లర్చింపఁగా
[1]నజితత్వంబులు వారి కిత్తు వనుకంపాయత్త చిత్తుండ వై. 1502

శా. ఏ పుణ్యాతిశయ ప్రభావముననో యీ జన్మమం దిక్కడన్
నీ పాదంబులఁ గంటి ని న్నెటిఁగితిన్ నీవుం గృపాళుండ వై,
నాపై నర్మిలిఁ జేసి మాన్పఁగదవే నానా ధనాగార కాం
తా పుత్రాదులతోడి బంధనము భక్తవ్రాత చింతామణీ! 1503

—: కృష్ణుం డక్రూరుని హస్తినాపురంబునకుఁ బంపుట :—

వ. అని పలికిన నగుచు నక్రూరునికి మాటలవలన సంసారసంబంధం బగు
మోహంబు గీలుకొలుపుచు, హరి యి ట్లనియె. 1504

క. బంధుండవు సద్యోహిత, సంధుండవు వావిఁ జూడ జనకుఁడవు, కృపా
సింధుండ వెల్ల గుణముల, సంధుండవు గావు ప్రోవ నర్హుఁడ వెందున్. 1505

చ. కొలుతురు మర్త్య లిష్టములు గోరి శిలామయ దేవసంఘమున్
జలమయ తీర్థసంఘమును సంతతము న్నటు వారు గొల్వఁగా
వల దనరాదు గాక భగవత్పదభక్తుల నైన మీక్రియన్
సొలయక దేవతీర్థములు చూచినయంతనె కోర్కె లిచ్చునే. 1503

వ. మహాత్మా! పరమభాగవతుండ వైన నీవు మా కభీష్టంబుల నొనరింప సర్హుండవు. వినుము. పాండురాజు పరలోకగతుం డయినఁ, గుంతీసహితు లయిన పాండవులు ధృతరాష్ట్ర శాసనంబున నేతెంచి, కరిపురంబున నున్నవా రఁట. నిజ పుత్రమోహితుం డగు న య్యంధనృపతి, వారియందు సమత్వంబునం జరింపండు. అటు గావున, 1507

క. వారలు బంధులు గావున, వారలకును మే లొనర్చి వా రలరంగా
వారింపవలయు దుస్థితిఁ, వారిజరిపువంశ! పొమ్ము వారిం జూడన్. 1508

వ. ఆని పలికి, సంకర్షణోద్ధవసహితుం డై, హరి నిజగృహంబునకుఁ జనుటయు,

అధ్యాయము — ౬౯

అక్రూరుండు కౌరవరాజధాని యగు కరిపురి కరిగి, యందు ధృతరాష్ట్ర భీష్మ విదుర బాహ్లిక భారద్వాజ గౌతమ దుర్యోధన కర్ణాశ్వత్థా మాదులన్, గుంతీ

1. అజరత్వంబులు (క.)

సహితు లై న పాండవులం, దక్కి న బంధువులనుం గని, యథోచిత సత్కా రంబుల
నొంది, త త్తద్వ ర్తనంబు లెటిం గికొనుచుఁ, గొన్ని దినంబు లుండ, నొక్కనాఁడు
విదురుండు విన నేకతంబున నక్రూరునికిఁ గుంతి యి ట్లనియె. 1509

శా. అన్నా! తల్లులు దండ్రులుం భగినులు న్నల్లుండ్రు మద్భ్రాతలుఁ
నిన్నుం బొమ్మనువేళ నే మనిరి మా నెవ్వల్ విచారింతురే
యున్నారా సుఖయు క్తు లై మృగ వృక వ్యూహంబులో నున్న రే
ఖ న్నే న్నిక్కఁ డ నున్నదానఁ గుమనఃఁ కౌరవ్య మధ్యంబునఁ. 1510

మ. కఱపించెఁ ఫణికోటిచే లతికలం గట్టించి గంగానదిఁ
నెటిఁ ద్రోపించె విషాన్వితాన్న మొసఁగెఁ నిద్రారతిం జెంది యే
మఱి యుండఁ బొడిపించె నాయుధములఁ మత్పుత్రులం దేమియుఁ
గొఱఁగా డీ ధృతరాష్ట్రసూనుఁడు మహాక్రూరుండు కార్యంబులఁ. 1511

మ. బలుఁడుఁ కృష్ణుఁడు నెన్నఁ డైనఁ [1]దమలో భావించి మేన త్త బి
డ్డలకుఁ మేలు దలంతురే వగపులం డయ్యంగఁ బా లై రయో!
జలజాతాక్షుఁడు భ క్తవత్సలుఁ డీలాచక్రంబు భాగించి యి
మ్మ్మల నిప్పించునె నా కుమారకులకుఁ ముఖ్యప్రకారంబునన్. 1512

వ. అని పలికి, కృష్ణునిఁ జి త్తంబున నిల్పి, నమస్కరించి, సంకీ ర్తనంబుచేసి,
సర్వాత్మ! సర్వపాలక! పుండరీకాక్ష! శరణాగత నై న నన్ను రక్షింపు. రక్షింపుము.
అని వగచుచున్న కుంతికి, నక్రూరుండు విదురసమేతుం డై, ప్రియ వచనంబుల
దుఃఖోపశమనంబు చేసి, వీడ్కొ ని, బంధు మిత్ర మధ్యంబున సుఖోపవిష్టుండై న
ధృతరాష్ట్రున కి ట్లనియె. 1513

—: అక్రూరుండు ధృతరాష్ట్రునితో హితోపదేశరూపముగా సంభాషించుట :—

ఉ. నీ యనుజుండు పాండు ధరణీవిభు డీల్గిన నీవు భూమి ధ
ర్మాయతబుద్ధి నేలుచుఁ బ్రజావళిఁ గాచుచు గౌరవంబుతోఁ
బాయక లోకులందు సమభావనఁ జేసితి వేనిఁ గీ ర్తియున్
శ్రేయముఁ గల్గు వే తొకటి చేసిన దుర్గతి గల్గు భూవరా! 1514

సీ. అవనీశ! పాండవులందు నీ నందను లందు సమానుండ వగుట బుద్ధి
యెవ్వనితో యోగ మిం దెవ్వనికి నిత్య మంగనాగార పుత్రాదికముల
వలన నయ్యెడి దేమి వసుమతి నొకజంతు వుదయింప నొకజంతు వుక్కడంగు
నొకఁడుపుణ్యముఁ జెందు నొకఁడు పాపము నొందు మీన జీవనభూతమిళితజలము

1. దమతో భాషించి (తం.వా.)

ఆ. తత్తనూజు లెట్లు ద్రావుదు రట్లు మూ
ఢాత్మ విత్తమెల్ల నపహరింతు
రహితు లైన కొడుకు లటమీఁద మని యైనఁ
జచ్చి యైన, దండ్రి జాడఁ జనరు. 1515

క. కావున మూఢాత్మఁడ వై, నీ వార్జించిన ధనంబు నీ పుత్రులు దు
ర్భావులు పుచ్చుకొనంగా, భూవర ! నిందితుఁడ వగుదు భూ నాకములన్.

శా. నిందం బొందకు మయ్య ! యీ తనువు దా నిద్రా కళాదృష్ట మౌ
[1]సందోహంబువిధంబు నిల్వదు సుమీ జాత్యంధతం బొందియున్
మందప్రజ్ఞత లేల చేసెదవు సమ్యగ్ జ్ఞానచక్షుండ వై
సందేహింపక యిమ్ము పాండవులకున్ సర్వంసహా భాగమున్. 1517

వ. అనిన ధృతరాష్ట్రుం డిట్లనియె. 1518

సీ. నీ మాట మంచిది నిశ్చయ మగు నైన నస్థిరం బయిన నా యంతరంగ
మందు నిల్వదు సుదామాచల స్ఫటిక శిలాతలోద్యత తటిల్లతిక భంగి
నమృతంబు నొందియు నానందితుఁడు గాని నరుమాడ్కి నేను నానంద మొంద
నీశ్వరాజ్ఞావిధ మెవ్వఁడు దప్పింప నోపు విజ్ఞాని యై యుండియైన

ఆ. విశ్వమెల్లఁ జేసి విభజించి గుణముల
నెవ్వఁ డనుసరించె నెవ్వఁ డవని
భారమెల్లఁ బాయఁ బ్రభవించె దేవకి
కెవ్వఁ డాత్మతంత్రుఁ డీశ్వరుండు. 1519

వ. అట్టి కృష్ణునకు నమస్కరించెద. ఆ నందనందనుని దివ్యచిత్తంబునం గల తెఱంగునం బ్రతుకం గలవారము. అని వీడ్కొలిపిన, నక్రూరుం డతని తలం పెఱింగి, యిట్లనియె. నీ తలంపు గనుంగొంటి. నీ కిష్టం బగునట్లు వర్తింపుము. అని పలికి, మరలి మథురకుం జనుదెంచి, తదీయ వృత్తాంతంబు రామకృష్ణుల కెఱింగించె.

అధ్యాయము — ౫౦

అంతఁ గంసభార్య లగు నస్తియుం, ప్రాప్తియు, విధవ లయి దుఃఖింపుచుం, దమ తండ్రి యయిన జరాసంధునికడకుం జని. 1520

1. సందేహంబును లేదు (హ.)

—: జరాసంధుఁడు మథురాపట్టణముమీఁద దండెత్తివచ్చి కృష్ణునితో యుద్ధము చేయుట :—

శా. వాండ్రుఁ వీండ్రును రాజులే యనుచు గర్వప్రౌఢితో యాదవుల్
వేండ్రం బైన బలంబుతో మథురకుఁ వే వచ్చి నిష్కారణం
బాండ్రుఁ బిడ్డలు బంధులుఁ వగవఁ గంసాది క్షమానాథులఁ
దండ్రీ! చంపిరి కృష్ణుచేత నిటు వైధవ్యంబు వచ్చెఁ జుమీ. 1521

వ. అనిన విని, ప్రళయకాలానలంబు తెఱంగున మండిపడి, శోకరోషంబులు బంధురంబులుగా జరాసంధుం డిట్లనియె. 1522

శా. ఏమీ! కంసునిఁ గృష్ణుఁడే రణములో హింసించె నోచెల్ల! నా
సామర్థ్యంబుఁ దలంపఁ డించుకయు మచ్చండప్రతాపానలో
ద్దామార్చుల్ వడి నేఁడు గాల్చి యదు సంతానటవీ వాటికఁ
భూమిం గ్రుంగిన నింగిఁ బ్రాఁకిన మహాంభోరాశిలోఁ జొచ్చినఁ. 1523

క. యాదవవిరహిత యగుఁ బో, మేదిని నా చేత నేఁడు మీఁదుమిగిలి సం
పాదిత బలులై హరి రు, ద్రాదులు నింద్రాదు లెవ్వ రడ్డం బైనన్. 1524

వ. అని పలికి, సమరసన్నాహ సంకుల చిత్తంబునఁ గోపంబు దీపింప, సంగరభేరి వేయించి కదలి. 1525

క. దక్షుం డై యిరువదిమూఁ, డక్షౌహిణు లైన బలము లనుగతములుగా
[1]నక్షణమ జరాసంధుఁడు, ప్రక్షోభముతోడ మథుర పైఁ జనియె నృపా!

క. గంధేభ తురగ రథ భట, బంధుర చరణోత్థి తోగ్ర పాంసుపటల యో
గాంధీభూతము లై దివి, మంథరగతి నడచె నపుడు మార్తాండహరుల్.

వ. ఇట్లు చని, నిరంతర కిసలయ పత్ర కోరక కుసుమ ఫలభార వినమిత వృక్షవిలసిత మహోద్యానంబును, ఉద్యానవనభాగ వలమాన జలోన్నయన దారుయంత్ర లతా నిబద్ధ కలశవిముక్త సలిలధారా శీకరపరంపరా సంపాదిత వర్షాకాలంబును, కాల కింకర సదృశ వీరభట రథ తురగ సామజ సంకులంబును, గులాచార ధర్మ ప్రవీణ పౌరజన భాసురంబును, సురాభేద్యమాన మహోన్న తాట్టాలక యంత్ర భయంకర ప్రాకారచక్రంబును, జక్ర సారస హంసాది కలకల రవకలిత సరోవరంబును, సరోవర సంఫుల్ల హల్లక కమల పరిమళ మిళిత పవన విరాజితంబును, జితానేక మండలేశ్వర భూషణ మణిగణ రజోనివారిత మదగజేంద్ర దానజల ప్రభూత పంకంబును, బంకరహిత యాదవేంద్ర దత్త సువర్ణాచల కల్పతరు

1. ఆక్షణమ (తఁ.)

కామధేను సమ్మర్దిత విద్వజ్జన నికేతనంబును, గేతన సన్నిబద్ధ చామర మయూర చాప శింజినీనినద పరిపూరితాభ్రంబును, నభ్రంలిహ మహాప్రాసాద సౌధ గవాక్ష రంధ్ర నిర్గత ఘనసార ధూపధూమ పటల విలోకన సంజనిత జలధరభ్రాంతి విభ్రాంత శిఖండి తాండవ రుచిరంబును, జిరతరానేక దేవాలయ జోఘుష్యమాణ తూర్యనినద పరిభావిత పారావార కల్లోల ఘోషంబును, ఘోషకామినీ ప్రాణవల్లభ బాహుదండ పరిరక్షితంబును నై, పరులకు నలక్షితం బైన మథురానగరంబు చేరి, వేలాలంఘనంబు చేసి, వెల్లివిరిసిన మహార్ణవంబు తెఱంగున పట్టణంబునకు ముట్టణంబు చేసి, చుట్టును విడిసిన జరాసంధుని బలౌఘంబు గని, వేళావిదుం డగు హరి తన మనంబున, 1528

మ. ఐదు న్నాలుగు నాఱు రెండు నిరుమూ డక్షౌహిణుల్ సుట్టి సం
ఛాదించెఁ బురమెల్ల మాగధు నెడఁ సామంబు దానంబు సం
భేదంబుఁ బనిలేదు దండవిధి శోభిల్లం బ్రయోగించి యీ
భూదేవీ తనుభార మెల్ల నుడుపఁ బోలుఁ జయోద్భాసి నై. 1529

క. ఏ నవతరించు టెల్లను, మానుగ జతురంత ధరణిమండల భరముఁ
మానుపుకొఱకుం గాదే, పూనెద నిది మొదలు దగిలి భూభర మణఁపఁ.

ఆ. మగధనాథుఁ బోర మడియింపఁ బోలదు
మడియకున్న వీఁడు మరలి మరలి
బలముఁ గూర్చుకొంచుఁ బఱతెంచుఁ బఱతేర
ద్రుంపవచ్చు నేల దొసఁగు దొఱఁగ. 1531

వ. అని యిట్లు చింతించుచున్న సమయంబున, నభోభాగంబున నుండి మహాప్రభా సమేతంబులును, సపరిచ్ఛద సూతంబులును, ననేకబాణ బాణాసన చక్రాది వివిధాయుధోపేతంబులు నైన రథంబులు మనోరథంబులు పల్లవింప దైవయోగంబునం జేరవచ్చినం జూచి, హరి సంకర్షణున కిట్లనియె.

శా. కంటే రామ! రథంబు లాయుధములున్ గాఢ ప్రకాశంబు లై
మింటన్ వచ్చెను వీనిఁ గైకొని సురల్ మెచ్చన్ నృపశ్రేణులన్
బంటింపం బనిలేదు చంపుము ధరాభారంబు వారింపు మీ
వెంటన్ నీ యవతారమున్ సఫల మౌ వేవేగ లె మ్మాజికిన్. 1533

వ. అని పలికి. 1534

క. ఖరు లై దృఢకవచ ధను, శ్శరు లై యధిగత రథానుచరు లై మదవత్
కరు లై ఘనహరు లై బల, హరు ల య్యెడ నాజి కేగి రరిభీకరులై.

వ. ఇట్లు సమర సన్నాహంబునం బురంబు వెడలి. 1536

ఉ. అన్యులు దల్లడిల్ల దనుజాంతకుఁ డొత్తె గభీరఘోష కా
ఠిన్య మహాప్రభావ వికటీకృత పద్మభవాండ జంతు చై
తన్యము ధన్యమున్ దివిజతాపస మాన్యముఁ బ్రీత భక్త రా
జన్యము భీత దుశ్చరిత శాత్రవ సైన్యముఁ బాంచజన్యమున్. 1537

క. సింధురభంజన పూరిత, బంధురతర శంఖినాద భారమున జరా
సంధునికిం గల సైన్యము, లంధము లై సంచరించె నాహవభూమిన్. 1538

వ. అ య్యవసరంబున మాగధుండు మాధవున కిట్లనియె. 1539

సీ. అదలించి రొప్పంగ నాలమందలు గావు గంధగజేంద్ర సంఘములు గాని
పరికించి వినఁగ నంభారవంబులు గావు వాజీంద్ర హేషారవములు గాని
పదహతిఁ గూల్పంగఁ బ్రాఁతబండ్లును గావు నగసమాన స్యందనములు గాని
ప్రియము లాడంగ నాభీరలోకము గాదు కాలాభ వైరివర్గంబు గాని

తే. యార్ప వనవహ్నిగాదు బాణాగ్ని గాని
మఱియు బృందావనము గాదు మొనలు గాని
యమున గాదు నటింప ఘోరాజి గాని
పోరు నీ కేల గోపాల! పొమ్ము పొమ్ము. 1540

మ. తరుణిం జంపుటయో బకుం గెడపుటో ధాత్రీజముల్ గూల్చుటో
[1]ఖరమున్ ద్రుంచుటయో ఫణిం బఱపుటో గాలిన్ నిబంధించుటో
గిరి హస్తంబునఁ దాల్చుటో లయమహాగ్ని స్ఫార దుర్వార దు
ర్భర బాణాహతి నెట్లు నిల్చెదవు సప్రాణుం డవై గోపకా! 1541

వ. అదియునుం గాక. 1542

సీ. గోపికావల్లకీ ఘోషణంబులు గావు శింజినీరవములు చెవుడుపఱుచు
వల్లవీకర ముక్త వారిధారలు గావు శరవృష్టిధారలు చక్కఁ జేయు
ఘోషాంగనాపాంగ కుటిలాహతులు గావు నిశితాసి నిహతులు నిగ్రహించు
నాభీరకామినీ హస్తాబ్జములు గావు ముష్టిఘాతంబులు మురువు డించు

తే. నల్ల వ్రేపల్లె గాదు ఘోరావనీశ
మకరసంఘాత సంపూర్ణ మగధరాజ
వాహినీసాగరం బిది వనజనేత్ర!
నెఱసి నిను దీవికైవడి నేఁడు ముంచు. 1543

1. ఖరునిం ద్రుంపుటయో (హ.)

వ. అనిన శ్రీహరి యి ట్లనియె. 1544

ఉ. పంతములేల తొల్లి జనపాలుఁ బోరుల గెల్చినాఁడ వం
ద్రంతియ చాలదే బిరుదు లాడుట బంటుతనంబు త్రోపయే
యింతటఁ దీఱెనే మగధ! యేటికిఁ బ్రేలెదు నీవ యేల క
ల్పాంత మహోగ్ర పావకుని నైన హరింతు వరింతు సంపదన్. 1545

క. గోపాలుఁడ వని పలికితి, భూపాలక! దీన నేమి పోరాడంగా
గోపాల మహీపాల, వ్యాపారాంతరముఁ దెలియ వచ్చుం బోరన్. 1546

వ. అనిన రోషబంధురుండై, జరాసంధుం డి ట్లనియె. 1547

ఉ. బాలుఁడ వీవు కృష్ణ! బలభద్రునిఁ బంపు రణంబు సేయ గో
పాలకబాలుతోడ జనపాల శిఖామణి యైన మాగధుం
డాలము నేసె నంచు జను లాడెడి మాటకు సిగ్గు వుట్టెడిన్
జాలుఁ దొలంగు దివ్య శరజాలుర మమ్ము జయింపవచ్చునే. 1548

వ. అనిన నగి, నగధరుం డి ట్లనియె. 1549

క. పొగడుకొనుదురే శూరులు, మగఁటిమిఁ జూపుదురు గాక మాగధ! నీకున్
మగతనము గలిగె నేనియుఁ, దగు మెఱయు వికత్థనములు దగ దీ పోరన్. 1550

వ. అనిన రోషించి. 1551

చ. పవనుఁడు మేఘరేణువుల భానుకృశానులఁ గప్పుకైవడిన్
వివిధ బలౌఘముం బనిచి వేగము మాగధుఁ డావరించె భూ
మ్యవనచరిష్ణులన్ విమత మానవనాథ నిరాకరిష్ణులన్
దివిష దలంకరిష్ణుల నతిస్థిర జిష్ణుల రామకృష్ణులన్. 1552

మ. హయహేషల్ గజబృంహితంబులు రథాంగారావముల్ శింజినీ
చయ టంకారములున్ వివర్ధిత గదా చక్రాస్త్ర నాదంబులున్
జయశబ్దంబులు భేరి భాంకృతులు నిస్సాణాది ఘోషంబులున్
భయదప్రక్రియ నొక్కవీఁక నెగసెన్ బ్రహ్మాండ భేదంబుగన్. 1553

వ. మఱియు, న య్యెడ మాగధ మాధవ వాహినులు రెండు నొండొంటిం దాఁకి, రౌద్రంబున, సంవర్తసమయ సముద్రంబులభంగి నింగికిం బొంగి, చెలంగి, చలంబునం దలపడి, పోరునెడ, మసరు కవిసి, మహారణ్యంబులు వెలువడి మార్కొను మదగజంబుల మాడ్కిని, మహోత్కంఠంబు లగు కంఠీరవంబుల గ్రద్దన, దుర్లభంబు లగు శరభంబుల చాడ్పునం, బ్రచండంబు లగు గండభేరుండం

బుల గమనికం. దమతమ మొనలకుం దలకడచి. వీరరసంబులు వివిధరూపంబు లైన విధంబునం బదుగురు, నూర్వు, రేవురు, గము లై, కులకుధర గుహాంత రాళంబులు నిండ, సింహనాదంబు లొనర్చు, నార్చు, నట్టహాసంబులు నేయుచు, నరివీరుల రోయుచు. పటహ కాహళ భేరీ శంఖశబ్దంబులకు నుబ్బుచు, గర్వంబులం బ్రబ్బుచు, గదల వ్రేయుచుఁ, గాండంబుల నేయుచు, ముద్గరంబుల నొత్తుచు, ముసలంబుల మొత్తుచుఁ, గుంతంబులం గ్రుచ్చియెత్తుచుఁ, గరవాలంబులం ద్రెంచుచుఁ, జక్రంబులం ద్రుంచుచు, శస్త్రంబులం దఱుఁగుచుఁ, జిత్రంబులం దిరుగుచుఁ, బరిఘంబులం ద్రిప్పికొట్టుచుఁ. బ్రాసంబులం బెట్టుచు, శూలంబులఁ జిమ్ముచు, సురియలం గ్రుమ్ముచు, బహుభంగులం బరాక్రమించు వీరభటులును, నిబిడ నీరంధ్ర నేమి నిర్ఘోషంబుల నాకాశంబు నిరవకాశంబుగా ననర్గళ [1]చక్ర మార్గంబులం బడు పదాతులు చదియ నరదంబులు దోలి, వివిధాయుధ ప్రయోగంబుల వైరుల వ్రచ్చి వందఱలాడు రథికులును రథిక శరపరంపరల గంపింపక,మహామోహ మేఘధారలకుం జలింపని ధరణీధరంబుల చాడ్పున రథంబులకుం గవిసి, కల్పాంతకాల దండి దండప్రచండంబు లగు శుండా దండంబులు సాచి, వూఁచి, కడనొగలొడిసి, తిగిచి, కుదిచి, విఱిచి, కూబరములు నుఱుములుగం జిఱుజిఱుఁ ద్రిప్పి వైచియు, భటులం జటులగతి బంతులక్రియ న్నెగుర వైచి, దంతంబుల గ్రుచ్చియు, ఘోటకంబుల వ్రచ్చియు, విచ్చలవిడిం దిరుగు కరులును, వజ్రి వజ్రిధారలకుం దప్పి, కకుప్పలకు నెగయు తెక్కలు గల గిరుల సిరులం బక్కరలతోడ హేషారవ భీషణంబు లై,మనోజవంబు గల తురంగంబులం బఱపి,తురంగపద పాంసుపటల [2]ప్రభూత బహుళాంధకారంబులు, కరకలిత కఠోర ఖడ్గ మరీచిజాలంబుల నివారింపుచు, నానా ప్రకరంబులం బ్రతివ్యూహంబులం జించి చెండాడు రాహుత్తులుం గలిగి, సంగ్రామంబు భీమంబయ్యె. అందు. 1554

క. చెడు రథములుఁ దెగు హరులును
బడు కరులును మడియు భటులుఁ బఱచు రుధిరముఁ
మడియు తల లొఱగు తనువులుఁ
బొడియగు తొడవులును మధురిపునిదెసఁ గలిగెఁ. 1555

క. భీతం బై హత సుభట, వ్రాతం బై భగ్న తురగ చారణ రథ సం
ఘాతం బై విజయ శ్రీ, వీతం బై యదుబలంబు విఱిగె నరేంద్రా! 1556

1. చక్ర మార్గణంబులం (హ.) 2. ప్రభూత (వా.)

శా. యోధాగ్రేసరుఁ డా హలాయుధుఁడు లోకోత్కృష్ట బాహాచల
శ్రీ ధౌరేయుఁడుఁ గృష్ణుఁ డిట్టి ఘనులఁ జిత్రంబు నేఁ డిట్లు సం
రోధించెం బలముం దెరల్చె మగధేంద్రుం డంచు వీక్షింపుచుఁ
సౌధాగ్రంబునఁ బౌరకాంతలు మహాసంత ప్త లై రెంతయుఁ. 1557

వ. ఇట్లు తన మొనలు విటిగి పాటినం, గనుంగొని, సమరసంరంభంబున హరి విశ్వంభరాభరణ వేదండతుండాభంబు లగు బాహుదండంబులం బెంచి, విజృం భించి, బ్రహ్మాండకుహర కుంభపరిస్ఫాటనం బగు పాంచజన్య నినదంబు నిబిడ నిర్ఘాతశబ్దంబుగ, నుదంచిత పించదామంబు సంక్రందనచాపంబుగఁ, బ్రశ స్త హ స్తలాఘవంబున, శరాకర్షణ సంధాన మోక్షణంబు లేర్పడక, నిర్వక్ర చక్రాకారంబుతోడ మార్తాండ మండల ప్రభాప్రచండం బగు శార్ఙ్గ కోదండంబు క్రొమ్మెఱుంగులుగ, దిగ్గజేంద్ర కర్ణభీషణంబు లగు గుణఘోషణంబులు ఘుమ ఘుమారావ దుస్సహంబు లై న గర్జనంబులుగ, రథ తురంగమ రింఖా సముద్ధూత పరాగపటల పరంపరా సంపాదిత పుంజీభూతం బగు పెంజీఁకటి యిరులుగ, నసమ సమర సన్నాహ చాతురీ విశేషంబులకుం జొక్కి, నిక్కి, కరంబు లె త్తి, న ర్తనంబులం బ్రవ ర్తించు నారద హ స్తవిన్యాసంబులు లీలాతాండవ మండిత మహో త్కం ఠంబు లగు నీలకంఠంబులుగ, సుందర స్యందన నేమి నిర్ఘోష భీతు లై కుంభి కుంభంబులపై వ్రాలు వీరులు, మ త్తమయూర కేకారవ చకితు లై, యువతి కుచకుంభంబుల మీఁద వ్రాలెడు కాముకులుగ, నానా నరేంద్ర ర క్తపిపాసా పరవశంబు లై, వాచఅచుచున్న భూతవ్రాతంబులు, వర్ష వర్షేతి నిస్వనంబు లొసంగు చాతకంబులుగ, నభంగ సంగర ప్రేరకుం డగు హలాయుధుండు వృష్టికారణం బగు మందసమీరణంబుగ, ననల్ప కల్పాంత కాల నీల బలాహకంబుభాతి నరాతి చతురంగదేహ క్షేత్రంబులం బుంఖాను పుంఖంబులుగ, నసంఖ్యాత బహువిధ దివ్యబాణవర్ష ంబు గురియునెడ, శస్త్రాస్త్ర పరంపరా సంఘట్టన జనితంబు లగు మిణుఁగురులు వర్షాకాల విహిత విద్యోత మాన ఖద్యోతంబులుగ, విశిఖ వికీర్ణ కోటీర ఘటిత పద్మరాగ శకలంబు లింద్ర గోపంబులుగ, మహిత మార్గణ విదళిత మ త్తమాతంగ కుంభ మౌ క్తికంబులు వడగండ్లుగఁ, జటు లార్ధచంద్ర శరచ్ఛిన్న చరణంబు లై, కృష్ణ! కృష్ణ! నిలు, నిలు మని పలుకుచుం గూలెడి మేనులు కృషీవల కర పరశుధారా విదళిత మూల విశాల సాలంబులుగ, భాసుర భల్లభగ్నంబు లయిన వదన గహ్వరంబులవలన డుల్లెడు దంతపుంజంబులు మాలతీ కుసుమ మంజరులుగ, నవ్యనారాచ భిన్న దేహంబు లై, దిగ్గన క్రొగ్గండ్లవలన వెడలు ర క్తస్యంద

సందోహంబులతో సంచరింపక, ప్రాణంబులు విడుచు ఱుండాలంబులు నెలయే
ఱులతోడి కొండలుగఁ, గఠోర కాండఖండితంబు లైన భుజాదండంబుల తోడం
గలసి పడిన వజ్రమయ కంఠికాభరణంబులు భోగి భోగసమేత కేతకీ కుసుమంబు
లుగఁ, బ్రళయార్ణవ కల్లోలశబ్ద సన్నిభంబు లయిన భేరీరవంబులు భీకర భేకీరవం
బులుగ, దారుణేషు విలూన వాహ వారణ మనుజ మస్తిష్కంబు రొంపిగ,
సొంపుమెఱయ నాభీల కీలాల ప్రవాహంబులు ప్రవహించె. అందు భుజంబులు
భుజంగమంబులుగఁ, గపాలంబులు కమఠంబులుగ, శిరోజంబులు శైవాలంబు
లుగఁ, గరంబులు మీనంబులుగ, హయంబులు నక్రంబులుగ, గజంబులు దీవులుగ,
ధవళచ్ఛత్రంబులు నురువులుగఁ, జామరంబులు కలహంసంబులుగ, భూషణ
రత్న రేణురాసులు పులినంబులుగను నొప్పె. అప్పుడు. 1558

లయవిభాతి. హసిత హరినీలనిభ వసనము విశాలకటి
నసమనయనాద్రి పరిలసిత మగు మేఘో
ల్లసనము వహింపఁ గరకిసలయము హేమ మణి
విసర వలయ ద్యుతులు దెసల తుదలందుఁ
బసలు గురియంగ సరభసమున బలుండు దర
హసితము ముఖాబ్జమున నెసఁగ ఘన కాలా
యసమయ మహోగ్రతర ముసలము వడిఁ విసరి
కసిమసఁగి శత్రువుల నసువులను బాపెఁ. 1559

లయవిభాతి. ప్రళయ సమయాంతకుని చెలువున కటాక్షముల
నలఘు చటులాగ్నికణములు చెదరఁ గోలా
హలముగ సువర్ణ మణి వలయ నిచయోజ్జ్వలిత
హలము వడిఁ జాఁచి శిరములు నురములుఁ ని
ర్దళితములుగఁ శకలములుగ నొసరింపఁ గని
పెలుకుఁ జరాసుతుని బలము రణవీథిఁ
జలిత దనుజావళికి, బలికి, భయభీత సుర
ఫలికి, త్రిజగచ్ఛలికి, హలికిఁ దల డించెఁ. 1560

శా. రోషోద్రేక కరాభయంకర మహారూపంబుతో నొక్కచే
నీహాదండము సాఁచి లాంగలము భూమీశోత్తమ గ్రీవలఁ
భూషల్ రాలఁ దగిల్చి రాఁదిగిచి సంపూర్ణోద్ధతిఁ రోఁకటఁ
వేషంబుల్ చెడ మొత్తె రాముఁడు రణోర్వీఁ నెత్తురుల్ జొత్తిలఁ. 1561

క. హరి హలహృత కరికుంభ,స్థల ముక్తాఫలములోలిఁ దనరెఁ గృషిక లాం
గల మార్గకీర్ణ బీజా, వలికై వడి నద్భుతాహవ క్షేత్రమునన్. 1562

క. తతిమి హలి హలము విసరుచు, నెఱిఁ గదిసిన బెగడి విమత నికరము లెడలై
వెఱఁగుపడు నొదుఁగు నడఁగును, మఱుపడుఁ జెడు మడియు బొఱలు మఱలుం
దెఱలున్. 1563

క. హరి తిగ్మ గో శతంబుల, హరిదంతర మెల్లఁ గప్పు నాకృతిఁ గడిమిన్
హరి తిగ్మ గో శతంబుల, హరిదంతర మెల్ల గప్పె [1]నరిభీకరుఁ డై. 1564

సీ. పదుగు రేగురు దీర్ఘ బాణముల్ గాఁడిన గుదులు గ్రుచ్చినభంగిఁ గూలు వారు
తలలు ద్రెవ్విన మున్ను తారు వీక్షించిన వారల నొప్పించి వ్రాలువారు
పదములు తెగివడ్డ బాహులఁ బోరి నిర్మ్మాలిత బాహు లై మ్రొగ్గువారు
క్షతముల రుధిరంబు జల్లింప నిర్ఝరయుత శైలములభంగి నుండువారు

ఆ. భ్రాతృ పుత్ర మిత్ర బంధువుల్ వీఁగిన
నడ్డ మరుగుదెంచి యణఁగువారు
వాహనములు దెగిన వడి నన్యవాహనా
ధిష్ఠ లగుచు నెదిరి త్రెక్కువారు. 1565

వ. మఱియును. 1566

కా. ఈ కాయంబులఁ బాసి నంతటనె మా కె గ్గేమి జేతృత్వముఁ
నీకుం జెల్లదు కృష్ణ! నిర్జరుల మై ని న్నోర్తు మీ మీఁదటఁ
బైకుంఠంబున నంచుఁ బల్కఁ-క్రియ దుర్వారాస్త్ర భిన్నాంగు లై
యాకంపింపక గొంద ఱాడుదురు గర్వాలాపముల్ కృష్ణునిఁ. 1567

వ. ఇ ట్విధంబున. 1568

క. జగతీశ! యేమి చెప్పుదు, నగణిత లయవార్ధి భయద మై మూఁగిన య
మ్మగధేశు బలము లెల్లను, దెగఁజూచిరి హరియుఁ హలియుఁ దీవ్రక్రీడఁ, 1569

క. భువన జని స్థితి విలయము, లవలీలం జేయు హరికి నరినాశన మెం
త విషయ మైన మనుజుఁ డై, భవమొందుటఁజేసి పొగడఁబడియెం గృతులన్.

వ. ఆ సమయంబున. 1571

---

1. నతిభీకరుఁ డై (తం.వా.)

శా. అంహఃకర్ములు తల్లడిల్ల భయదాహంకారుఁ డై నేరి దో
రంహం బొప్ప హలాహతిఁ రథ ధనూ రథ్యంబులం గూల్చి తత్
సంహార స్పృహఁ జొచ్చి పట్టెను జరాసంధుఁ మదాంధుఁ మహా
సింహంబుఁ బ్రతిసింహముఖ్యము బలశ్రీఁ బట్టు నే ర్పేర్పడఁ. 1572

వ. ఇట్లు పట్టుకొని. 1573

ఉ. కుంఠితు లై పరుల్ బెగడ ఘోరబలుండు బలుండు వాని సో
ల్లుంఠము లాడుచుఁ దిగిచి లోకభయంకర మైన ముష్టిచేఁ
గంఠ గతాసుఁ జేసి తమకంబున మొ త్తఁగ భూభర క్షియో
త్కంఠుఁడు చక్రి మీఁ దెఱిఁగి కార్యము గల్గని మాన్చి యిట్లనుఁ. 1574

శా. దుఃఖింపఁ బనిలేదు పొమ్ము బలసందోహంబులఁ దెమ్ము చే
తఃఖేదం బెడలంగ రమ్ము రిపులం దండింపు కాదేని భూ
స్వఃఖేల జ్జనమెల్ల మెచ్చ నృప! నీ శౌరోన్నతుల్ చూపి మే
దఃఖండంబులు భూతముల్ దినఁ దనుత్యాగంబు నేయం దగుఁ. 1575

వ. అని నగుచు విడిపించిన, విడివడి, చిడిముడికి నగ్గలం బయిన సిగ్గున మ్రొగ్గి, నెమ్మొగంబు సూపక, కోప కపటభావంబులు మనంబునం బెనంగొనఁ దపంబు జేసియైన, వీరలం జయించెద నని, పలాయితు లైన రాజులం గూడుకొనుచు, జరాసంధుండు విటిగి చనియె. సురలు కుసుమ వర్షంబులు గురియ, హరియు, హలియును మథురానగర-జన వంది మాగధ జేగీయమాను లై, వీణా వేణు మృదంగ శంఖ దుందుభి నినదంబు లాకర్ణింపుచు, మృగమదజల సిక్త విమల వీథికా శతంబును, వివిధ విచిత్ర కేతనాలంకృతంబును, సువర్ణ మణి వజ్ర జయ స్తంభ నిబద్ధ తోరణ సంయుతంబును, వేదనాద నినాదితంబును, సంతుష్టజన సంకుల గోపురంబును నైన పురంబు ప్రవేశించిరి. అందు. 1576

ఉ. వెల్లువ లైన వైరి నృపవీరుల నెల్ల జయించి వీటికిఁ
బల్లిదు లైన కృష్ణబలభద్రులు వచ్చుచు నున్నవారు రం
డుల్లములార! జూత మని యున్నతసౌధము లెక్కి వారిపైఁ
బల్లవ పుష్ప లాజములు పౌరపురంధ్రులు సల్లి రెల్లెడఁ. 1577

—: కాలయవనుండు శ్రీకృష్ణునిమీద దండెత్తి మథురాపురమును ముట్టడివేయుట :—

వ. ఇట్లు పురంబు ప్రవేశించి, యుద్ధప్రకారం బెల్ల సుగ్రసేనున కెఱింగించి, కృష్ణుం డిచ్ఛావిహారంబుల నుండె. మఱియు నెక్కువ మచ్చరంబున న మ్మాగధుండు మహీమండలంబునం గల దుష్ట మహీపతుల నెల్లం గూడుకొని, సప్తదశ

వారంబులు, సప్తదశాక్షౌహిణీ బల సమేతుం డై, మథురానగరం పై విడిసి, మాధవ భుజాప్రాకార రక్షితు లగు యాదవులతోడ నాలంబు చేసి, నిర్మూలిత బలుం డై పోయి, క్రమ్మఱ నష్టాదశ యుద్ధంబునకు వచ్చునెడం. గలహవిద్యా విశారదుం డగు నారదుండు కాలయవనుకడకుం జని, యి ట్లనియె. 1578

మ. యవనా! నీవు సమస్త భూపతుల బాహాఖర్వ గర్వోన్నతిఁ
బవనుం డభ్రములఁ హరించు పగిదిఁ భంజించియు న్నేల యా
దవులఁ గెల్వవు వారలఁ మఱచియో దర్పంబు లేకుండియో
యవివేకస్థితి నొందియో వెఱచియో హైన్యంబునుం జెందియో. 1579

క. యాదవులలోన నొక్కఁడు, మేదినిపై సత్వరేఖ మెఱసి జరాసం
ధాదులఁ దూలఁ దోలెఁ, దాదృశుఁ డిల లేఁడు వినవె తత్కర్మంబుల్. 1580

వ. అనిన విని, కాలయవనుం డి ట్లనియె. 1581

శా. ఏమీ నారద! నీవు చెప్పిన నరుం డేరూపువాఁ డెంతవాఁ
డే మేరఁ విహరించు నెవ్వఁడు సఖుం డెం దుండు నేపాటి దో
స్సామర్థ్యంబునఁ గయ్యముల్ సలుపు నస్మద్బాహు శౌర్యంబు సం
గ్రామక్షోణి భరించి నిల్వఁగలఁడే గర్వాఢ్యుఁడే చెప్పుమా. 1582

వ. అనిన విని, దేవముని యి ట్లనియె. 1583

సీ. నీలజీమూత సన్నిభ శరీరమువాఁడు తామరసాభ నేత్రములవాఁడు
పూర్ణేందు బింబంబుఁ బోలెడి మోమువాఁ డున్నత దీర్ఘ బాహువులవాఁడు
శ్రీవత్స లాంఛనాంచిత మహోరము వాఁడు కౌస్తుభమణి పతకంబువాఁడు
శ్రీకర పీతకౌశేయ చేలమువాఁడు మకరకుండల దీప్తి మలయువాఁడు

తే. రాజ! యింతంతవాఁ డనరాని వాఁడు
మెఱసి దిక్కుల నెల్లను మెఱయువాఁడు
తెలిసి యేవేళలం దెనఁ దిరుగువాఁడు
పట్ట నేర్చినఁ గాని లోఁబడనివాఁడు. 1584

వ. అని మఱియు నితర లక్షణంబులు చెప్పిన విని, సరకు సేయక యవనుం డిట్లనియె.

ఉ. యాదవుఁ డెంతవాఁడు ప్రళయాంతకుఁ డైన నెదిర్చి నేనియుఁ
గాదనఁ బోర మత్కులహ కర్కశ బాహు ధనుర్విముక్త నా
నా దృఢ హేమపుంఖ కఠిన జ్వలదస్త్ర పరంపరా సము
ద్యాదిత వహ్నికీలముల భస్మముఁ జేసెదఁ దాపసోత్తమా! 1586

వ. అని పలికి, కాలయవనుండు మూఁడుకోట్ల మ్లేచ్ఛ వీరులం గూడుకొని, శీఘ్ర గమనంబునం దాడివెడలి, మథురాపురంబుమీఁద విడిసినం జూచి, బలభద్ర సహితుండయి కృష్ణుం డిట్లని వితర్కించె. 1587

—:విశ్వకర్మ కృష్ణనియోగంబున సముద్రములో ద్వారకా నగరమును నిర్మించుట:—

సీ. యవనుండు పురమెల్ల నావరించెను నేఁటి [1]యెల్లిటి యెల్లుండి యీ నడుమను
మాగధుండును వచ్చి మనమీఁద విడియును యవన మాగధులు మహాప్రబలులు
పుడి రెండువంకలఁ బోరుదు రట్టిచో నోపినభంగి నొక్కొక్కచోట
మనము యుద్ధము సేయ మఱియొక్కఁ డెడ సొచ్చి బంధుల నందఱఁ బట్టి చంపు

తే. నొండెఁ గొనిపోయి చెఱఁబెట్టు నుగ్రకర్మఁ
డైన మాగధుఁ డడి గాన యరివరులకు
విడియఁ బోరాడఁగారాని విషమభూమి
నొక్కదుర్గంబు చేసి యం దునుపవలయు. 1588

వ. అని వితర్కించి సముద్రు నడిగి, సముద్రమధ్యంబునఁ బండ్రెండు యోజనంబుల నిడుపు, నంతియ వెడల్పుం గల దుర్గమప్రదేశంబు సంపాదించి, తన్మధ్యంబునం గృష్ణుండు సర్వాశ్చర్యకరంబుగ నొక్కనగరంబు నిర్మింపు మని విశ్వకర్మం బంచిన. 1589

ఆ. వరుణపురముకంటె వాసపు పురికంటె
ధనదు వీటికంటె దండధరుని
నగరికంటె బ్రహ్మనగరంబుకంటెఁ బ్ర
స్ఫుటము గాఁగ నొక్కపురముఁ జేసె. 1590

వ. అందు. 1591

క. ఆకసము తోడిచూలన, ప్రాకారము పొడవు గలదు పాతాళ మహా
లోకముకంటెను లోఁ తెం, తో కల దా పరిఖ యెఱుఁగ దొరక దొకరికిన్.

క. కోటయు మిన్నును తమలోఁ, బాటికి జగడింప నడ్డపడి నిల్చిన వా
చాటుల రుచిఁ దారకములు, కూటువ లై కోటతుదలఁ గొమరారుఁ బురిన్.

1. యెల్లిఁటిలోపలనీ నడుమను (తం.వా.)

శా. సౌధ ద్వార కవాట కుడ్య వలభీ స్తం భార్గళా గేహళీ
వీథీ వేది గవాక్ష చత్వర సభావేశ్మ ప్రఘూణ ప్రపా
సౌధట్టాలక సాల హర్మ్య విశిఖ సోపాన సంస్థానముల్
శ్రీధుర్య స్థితి నొప్పుఁ గాంచనమణి స్నిగ్ధంబు లై య ప్పురిఁ. 1594

క. కూడి గ్రహంబులు దిరుగఁగ, మేడలతుది నిలువులందు మెలఁగెడి బాలల్
క్రీడింపరు పురుషులతో, వ్రీడఁ దద్వేళలందు విను మా పిటఁ. 1595

ఉ. ఆయత వజ్రి నీలమణి హాటకనిర్మిత హర్మ్య సౌధ వా
తాయనరంధ్ర [1]నిర్య దసితాభ మహాగరు ధూపధూమముల్
తోయదపంక్తులో యనుచుఁ దుంగమహీరుహ రమ్యశాఖలఁ
జేయుచునుండుఁ దాండవవిశేషము ల ప్పురిఁ గేకిసంఘముల్. 1596

ఆ. సరస నడచుచుండి సౌధాగ్ర హేమకుం
భములలోన నినుఁడు ప్రతిఫలింప
నేర్పఱింపలేక నినులు పెక్కుం డ్రంచుఁ
ప్రజలు చూచి చోద్యపడుదు రందు. 1597

ఉ. శ్రీరమణీయ గంధములఁ జెన్నువహించు పురీవనంబులఁ
గోరక జాలక స్తబక కుట్మల పుష్ప మరందపూర వి
స్ఫార లతాప్రకాండ విటప చ్ఛద పల్ల వ వల్లరీ శిఫా
సార పరాగమూల ఫలసంభృత వృక్ష లతావిశేషముల్. 1598

క. శ్రీకరములు జనహృదయ వ, శీకరములు మందపవన శీర్ణ మహోంభ
శ్శీకరములు హంస విహం, గాకరములు నగరి కువలయాబ్జాకరముల్. 1599

క. నవ కుసుమా మోద భరా, జవనము రతిఖిన్న దేహ జ స్వేదాంభో
లవనము సమధిగత వనము, పవనము విహరించుఁ బౌర భవనములందుఁ.

క. బ్రహ్మత్వము లఘు వగు నని, బ్రహ్మయు బిరుదులకు వచ్చి పట్టఁడు గా కా
బ్రహ్మాదికళలఁ దత్పురి, బ్రహ్మజనుల్ బ్రహ్మఁ జిక్కువఱుపరె చర్చఁ. 1601

క. నగరీభూసుర కృత లస, దగణిత ముఖధూమ పిహిత మై కాక మహా
గగనము నీలం బగునే, మిగులఁగ బెడఁ గగునె గ్రహ సమృద్ధం బయ్యుఁ.

క. తిరుగరు పలు కర్థులకును, సురుఁగరు ధన నిత్తు రితర సుదతీమణులఁ
[2]మరగరు రణమునఁ బిఱిఁదికి, నరుగరు రాజన్యతనయు లా నగరమునఁ.

1. నిర్గతసితాభ్ర (తం.వా.) 2. మరుగరు (హ.)

క. రత్నాకర మయి జలనిధి, రత్నము లీనేర దేటి రత్నాకరమో
రత్నములఁ గొనుదు రిత్తురు, రత్నాకర జయులు వైశ్యరత్నములు పురిఁ.

క. తుంగంబులు కరహత గిరి, శృంగంబులు దానజల వశీకృత భంగీ
[1]భృంగంబులు పటుశైల స, మాంగంబులు నగరి మత్తమాతంగంబుల్. 1605

క. ప్రియములు జితపవన మనో, రయములు కృతజయము లధిక రమణీయ గుణా
న్వయములు సవినయములు ని, ర్భయములు హితరిపుచయములు పట్టణ
హయముల్. 1606

క. పులులపగిదిఁ గంఠీరవ,ములక్రియ శరభములమాడ్కి ముదిత మదేభం
బుల తెఱఁగున నానావిధ, కలహ మహోద్భటులు భటులు గల రా వీటఁ.

క. ఆ వీట నుండువారికి, భావింపఁగ లేవు క్షుత్పిపాసాదులు త
ద్గోవింద కృపావశమున, దేవప్రతిమాను లగుచు దీపింతు రిలఁ. 1608

సీ. ఆసక్తి కృష్ణముఖావలోకనమంద హరి పాదసేవనమంద చింత
వెఱపు నారాయణ విముఖ కార్యములంద పారవశ్యము విష్ణుభక్తియంద
బాష్పనిర్గతి చక్రి పద్యస్తుతులంద పక్షపాతము శార్ఙ్గి భక్తులంద
లేమి గోవిందాన్య లీలాచరణమంద శ్రమము గోవింద పూజనములంద

తే. బంధ మచ్యుతేతర దుష్టపథములంద
జ్వరము మాధవవిరహిత క్షణములంద
మత్సరము లీశ కైంకర్య మతములంద
నరవరోత్తమ! వినుము తన్నాగరులకు. 1609

వ. మఱియు న ప్పురవరంబున హరికిం బారిజాత మహీజంబును, సుధర్మ యని
యెడి దేవసభయును దేవేంద్రుం [2]డిచ్చె. వర్ణైకదేశంబుల నలుపుఁ గలిగి,
మనోజవంబులును, శుక్లవర్ణంబులు నైన తురంగంబుల వరుణుం డొసంగె.
మత్స్యకూర్మ పద్మ మహాపద్మ శంఖ ముకుంద కచ్ఛప నీలంబు లన *నెనిమిది
నిధుల గుబేరుండు సమర్పించుకొనె. నిజాధికార సిద్ధికొఱకుఁ దక్కిన లోక
పాలకులును, దొల్లి తమకు భగవత్కృపా కటాక్ష వీక్షణంబుల సంభవించిన
సర్వసంపదల మరల సతిభక్తితో సమర్పించిరి. ఇవ్విధంబున, 1610

1. భృంగంబులు శైలాభస, మాంగంబులు (హ.) 2. కంశైక (త.); శ్యామైకవర్ణాఁ వరుణో
హయాఁ (50-54).

* "పద్మశ్చైవ మహాపద్మో మత్స్యం కూర్మస్తథోదకః, నీలో ముకుంద శ్శంఖశ్చ నిధయోఽ
ష్టౌ ప్రకీర్తితాః" (వ్యాఖ్య) (50-55).

క. దర్పించి చేసి పురము స, మర్పించెను విశ్వకర్మ మంగళగుణ సం
తర్పిత గహ్వారికిం గురు, దర్పిత దుఃఖప్రవాహ తరికిఁ హరికిఁ. 1611

—: శ్రీకృష్ణుండు నిరాయుధుండై కాలయవనుఁడు వెంటనంటఁ బరుగెత్తుట :—

వ. ఇట్లు విశ్వకర్మ నిర్మితం బయిన ద్వారకానగరంబునకు నిజ యోగప్రభావంబున మథురాపుర జనుల నందఱం జేర్చి, బలభద్రున కెఱింగించి, తదనుమతంబున నందనవనంబు నిర్గమించు పూర్వదిగ్గజంబు పెంపున, మేరుగిరి గహ్వారంబు వెలువడు కంఠీరవంబు తెఱంగున, హరిహయ దిగంతరాళంబున నుదయించు నంధకార పరిపంథికైవడి, మథురానగరంబు వెలువడి, నిరాయుధుండై, యెదురువచ్చుచున్న హరిం గని. 1612

అధ్యాయము — ౫౧

మ. కరిసంఘంబులు లేవు రావు తురగౌఘంబుల్ రథవ్రాతముల్
పరిసర్పింపవు రారు శూరులు ధనుర్బాణాసి ముఖ్యాయుధో
త్కరముం బట్టఁడు శక్రచాపయుత మేఘస్ఫూర్తితో మాలికా
ధరుఁ డొక్కం డడె నిర్గమించె నగరద్వారంబునం గంటిరే. 1613

శా. ఎన్నే నయ్యె దినంబు లీ నగరిపై [1]నేతెంచి పోరాటకుఁ
ము న్నెవ్వండును రాఁడు వీఁ డొకఁడు నిర్ముక్తాయుధుం డేగుదెం
చె న్న న్నోర్వఁగనో, ప్రియోక్తులకునో, శ్రీఁ గోరియో చూడుఁ డం
చు న్నాత్మీయజనంబుతోడ యవనేశుం డిట్లు తర్కింపఁగఁ. 1614

క. విభు లగు బ్రహ్మప్రముఖుల, కభిముఖుఁ డై నడవకుండు నట్టి గుణాఢ్యుం
డిభరాజగమన మొప్పఁగ, నభిముఖుఁ డై నడచెఁ గాలయవనున కధిపా!

వ. ఆ సమయంబున న య్యాదవేంద్రుని నేర్పుడం జూచి. 1616

మ. వనజాతాక్షుఁడు సింహమధ్యుఁడు రమావక్షుండు శ్రీవత్సలాం
ఛనుఁ డంభోధరదేహుఁ డిందుముఖుఁ డంచ ద్దీర్ఘ బాహుండు స
ద్వనమాలాంగద హార కంకణ సముద్యత్ కుండలుం డీతఁ డా
ముని సూచించిన వీరుఁ డౌ ననుచు న మ్మ్లాఢుండు గాఢోద్ధతిన్. 1617

సీ. చటుల వాలాభీల సైంహికేయుని భంగి లాలితేతర జటాలతిక తూలఁ
బ్రళయావసర బృహద్భాను హేతిద్యుతిఁ బరుషారుణ శ్మశ్రు పటలి వ్రేలఁ
గాదంబినీ ఛన్న కాంచనగిరి భాతిఁ గవచసంవృత దీర్ఘకాయ మమర
వల్మీకసుప్త దుర్వారాహి కైవడి కోశంబులో వాలు కొమరు మిగులఁ

1. నేనుండి (హ.)

ఆ. నార్చి పేర్చి మించి యశ్వంబు గదలించి
కమలసంభవాది ఘనుల కైన
బట్టరాని ప్రోడ బట్టెద నని జగ
దవనుఁ బట్టఁ గదిసె యవనుఁ డధిప ! 1618

క. ఇటు దన్నుఁ బట్టవచ్చినఁ బటుతర జవరేఖ మెఱసి పట్టువడక ది
క్తటము లద్రువ హరి వాఱెం, జటులగతిన్ వాఁడుఁ దోడఁ జనుదేరంగన్.

వ. అప్పుడు కాలయవనుం డిట్లనియె. 1620

మ. యదువంశోత్తమ ! పోకు పోకు రణ మీ నర్హాంబు కంసాదులన్
గదనక్షోణి జయించి తీవని సమిత్కామంబునన్ వచ్చితిన్
విదితఖ్యాతులు వీటిఁబోవ నరికిన్ వెన్నిచ్చి యి బ్భంగి నే
గుదురే రాజులు రాజమాత్రుఁడవె వై గుణ్యంబు వచ్చెన్ జుమీ. 1621

మ. బలిమిన్ మాధవ ! నేఁడు నిన్ను భువనప్రఖ్యాతిగాఁ బట్టుదున్
జలముల్ సొచ్చిన భూమి క్రిందఁ జనినన్ శైలంబుపై నెక్కినన్
బలిదండ [1]న్వీలసించిన విక్రుతరూపంబుం బ్రవేశించినన్
జలధిన్ దాఁటిన నగ్రజన్మ హలికాశ్వాటాకృతుల్ దాల్చినన్. 1622

వ. అదియునుం గాక. 1623

మ. శరముల్ దూఅవు మద్ధనుర్గుణ లతాశబ్దంబు వీతేదు నా
హరి రింఖోద్ధతి ధూళి గప్ప దకటా ! హాస్యుండ వై పాతె దు
ర్వరపై నేక్రియఁ బోరితో కదిసి మున్ వాతాశితోఁ గేశితోఁ
గరితో మల్లురతో జరాతనయుతోఁ గంసావనీనాథుతోన్. 1624

వ. అని పలుకుచుఁ, గాలయవనుండు వెంట నరుగుదేర, సరకు సేయక, మందహా
సంబు ముఖారవిందంబునకు సౌందర్యంబు నొసంగ, వేగిరపడక, రమ్మ ర
మ్మనుచు హరియును. 1625

సీ. అదె యిదె లోఁబడె నని పట్టవచ్చినఁ గుప్పించి లంఘించుఁ గొంతతడవు
పట్టరా దీతని పరు వగ్గలం బని భావింపఁ దన సమీపమున నిలుచు
నడరి పార్శ్వంబున కడ్డంబు వచ్చినఁ గేడించి యిట్టట్టుఁ గికురువెట్టు
వల్మీక తరు సరోవరము లడ్డం బైన సవ్యాపసవ్య సంచరతఁ జూపుఁ

1. విహరించిన (క.)

తే. బల్లముల డాఁగు దిబ్బల బయలుపడును
నీడలకుఁ బోవు నిఱుముల నిగిడి తాఱు
నన్నుఁ బట్టిన నీవు మానవుఁడ వనుచు
యవనుఁ [1]డెగువంగ బహు జగదవనుఁ డధిప! 1626

వ. మఱియును, 1627

సీ. సకల భూతవ్రాత సంవాసుఁ డయ్యును వనములు నగములు వరుస డాఁటు
లోకోన్నతుండును లోకచక్షుఁడు నయ్యు మాటిమాటికి నిక్కి మగిడి చూచుఁ
బక్షివిపక్ష సంబంధశూన్యుం డయ్యుఁ దను విపక్షుఁడు వెంటఁ దగుల నిగుడు
విజయాపజయ భావ విరహితుం డయ్యుఁ దా నపజయంబును జెందినట్లు తోఁచు

ఆ. నభయ భయవిహీనుఁ డయ్యు భీతుని మాడ్కిఁ
గానఁబడును సర్వకాలరూపుఁ
డయ్యుఁ గాలచకితుఁ డైన కైవడి వన
మాలి పఱచు వెఱపుమాలి యధిప! 1628

వ. ఇ ట్లిధంబున. 1629

క. దారిత శాత్రవ భవను న,పార మహావేగ విజిత పవనుఁ యవనుఁ
దూరము గొని చని కృష్ణుఁడు, ఘోరం బగు నొక్క శైలగుహ వడిఁ జొచ్చెన్.

క. అదె లోఁబడె నిదె లోఁబడె. నదె యిదె పట్టెద నటంచు నాశావళుఁ డై
యదుసింహుని పదపద్ధతి, వదలక గిరిగహ్వారంబు వాఁడుం జొచ్చెఁ. 1631

వ. ఇట్లు చొచ్చి మూఢహృదయంబునుం బోలెఁ దమఃపూర్ణం బైన గుహాంతరాళం
బున దీర్ఘతల్ప నిద్రితుం డై, [2]గుఱక పెట్టుచున్న యొక్క మహాపురుషునిం గని
శ్రీహరిఁ గాఁ దలంచి. 1632

ఉ. ఆలము నేయలేక పురుషాధమ! దుర్లభ కంటక ద్రుమా
ఖీల మహాశిలా సహిత భీకరకుంజర ఖడ్గ సింహ శా
ర్దూల తరక్షు సంకలిత దుర్గపథంబునఁ బాఱుదెంచి యీ
శైలగుహఁ [3]సనిద్రుక్రియఁ జొఁగి నటించిన బోవనిత్తునే. 1633

క. ఎక్కడ నె వ్వారలకును, జిక్కి వనుచు నారదుండు నెప్పెను నాకుం
జిక్కితి వెక్కడఁ బోయెదు, నిక్కముగా నిద్రవుత్తు ని న్నిక్కొండఁ. 1634

1. డెదుగంగ (హ.) 2. గుఱుపొడుచుచున్న (త.ం) 3. మునీంద్రుక్రియ (క.)

ఆ. అనుచు యవనుఁ డట్టహాసంబు గావించి
చటుల కఠిన కులిశ సదృశ మైన
పాద మెత్తి తన్నెఁ బాఱి తద్దేహంబు
నగగుహాం బ్రతిస్వనంబు నిగుడ. 1635

ఉ. తన్నిన లేచి నీల్గి కనుఁదమ్ములు మెల్లన విచ్చి లోపలన్
సన్నపుఁ గిన్క వర్ధిల దిశల్ గని దృష్టి సమిద్ధ విగ్రహో
త్పన్న మహాగ్నికీలముల భస్మము నేనె నతండు సాయక
చ్ఛిన్న విరోధికంఠ వను శ్రీభవనున్ యవనున్ లఘుక్రియన్. 1636

వ. ఇ ట్లేకక్షణ మాత్రంబున యవనుండు నీఱయ్యె. అనిన విని, రా జి ట్లనియె.

ఆ. ఎవ్వఁ డాఁత డతని కెవ్వండు దండ్రి మో
రాద్రి గుహకు నేటి కతఁడు వచ్చి
నిద్రవోయె [1]యవను నిటు గాల్ప నె ట్లోపెఁ
దెలియఁ బలుకు నాకు ధీవరేణ్య! 1638

వ. అనినం, బరీక్షిన్నరేంద్రునకు నతికుతూహలంబుతో శుకయోగివర్యుం డి ట్లనియె. ఇక్ష్వాకుకుల సంభవుండు మాంధాతకొడుకు ముచుకుందుం డను రాజు, రాక్షస భీతు లయిన వేల్పులం బెద్దకాలంబు సంరక్షించిన మెచ్చి, వా రమరలోక రక్ష కుండై న యా రాజకుమారుని కడం జేరి, వరంబువేఁడు మనిన వారలం గనుంగొని, మోక్షపదం బడిగిన వార లతని కి ట్లనిరి. 1639

—: ముచుకుందుని పూర్వకథాభివర్ణనము :—

మ. జగతిన్ నిర్గత కంటకం బయిన రాజ్యంబున్ విసర్జించి శూ
ర గణాగ్రేసర! పెద్దకాలము మమున్ రక్షించి తీలోన నీ
మగువల్ మంత్రులు బంధులున్ సుతులు సంబంధుల్ భువిన్ లేరు కా
లగతిన్ జెందిరి కాల మెవ్వరికి దుర్లంఘ్యంబు [2]దా నారయన్. 1640

క. కాలము ప్రబలులకును బలి కాలాత్ముం డీశ్వరుం డగణ్యుఁడు జనులన్
గాలవశులుగాఁ జేయును, గాలము గడవంగలేరు ఘను లె వ్వారున్. 1641

క. వర మిచ్చెద మర్థింపుము, ధరణీశ్వర! మోక్షపదవి దక్కను మే మె
వ్వరమును విభులము గా మీ, శ్వరుఁ డగు హరి దక్క మోక్షసంగతిఁ జేయన్.

వ. అని పలికిన, దేవతలకు నమస్కరించి, ముచుకుందుండు నిద్రం గోరి, దేవదత్త నిద్రావశుం డై, పర్వత గుహాంతరాళంబున శయనించి యుండె. యవనుండు నీ ఱై న పిమ్మట, హరి ముచుకుందుని ముందట నిల్చిన, 1643

1. యవనునిం గాల్ప (హ.చ.) 2. గాదారయన్ (హ.)

సీ. వనరుహలోచను వైజయంతీదామ శోభితు రాకేందు సుందరాస్యు
మకరకుండల కాంతి మహిత గండస్థలుఁ [1]గౌస్తుభ గైరివేయు ఘనశరీరు
శ్రీవత్స లాంఛనాంచిత వక్షు మృగరాజ మధ్యుఁ జతుర్బాహు మందహాసుఁ
గాంచనసన్నిభ కౌశేయవాసు గాంభీర్య సౌందర్య శోభితుఁ బ్రసన్ను

ఆ. న మ్మహాత్ముఁ జూచి యాశ్చర్యమును బొంది
తన్మనోజ్ఞదీప్తి తనకుఁ జూడ
నలవి గాక చకితుఁ డై యెట్టకేలకుఁ
బలికెఁ బ్రీతి నవనిపాలకుండు. 1644

మ. శశివో యింద్రుఁడవో విభావసుఁడవో గండప్రభారాశివో
శశిచూడామణివో పితామహుఁడవో చక్రాంక హస్తుండవో
దిశలుఁ భూమియు మిన్ను నిండె నిదె నీ తేజంబుఁ జూడంగ [2]దు
ర్వ్యశ మెవ్వండవి చేలవచ్చి తిచటఁ వర్తించె దేకాకి వై. 1645

క. ఈ యడవి విషమ కంటక, భూయిష్ఠము ఘోర సత్వ పుంజాలభ్యం
బో యయ్య! యెట్లు వచ్చితి, నీ యడుగులు కమలపత్ర నిభములు సూడఁ.

వ. మహాత్మ! యేను నీకు ఋక్షూషణంబు నేయఁగోరెద. నీ జన్మగోత్రంబు లెఱిం
గింపు. నే నిక్ష్వాకువంశ సంభవుండను. మాంధాతృ నందనుండను.ముచుకుందుం
డను వాఁడ. దేవహితార్థంబు చిరకాల జాగర క్రాంతుండ నై. నిద్ర నొంది,
యింద్రియ సంచారంబులు మఱచి. 1647

శా. ఏ నిద్రింపుచునుండ నొక్క మనుజుం డేతెంచి దుష్కర్ముఁ డై
తా నీఱై చెడె [3]నాత్మకిల్బిషమున దర్పోగ్రుఁ డై యంతటన్
శ్రీనాథాకృతి వైన నిన్నుఁ గని వీక్షింప న్నశక్తుండ నై
దీనత్వంబును జెందితిఁ నసుఁ గృపాదృష్టిఁ విలోకింపవే. 1648

వ. అనిన విని, మేఘగంభీర భాషల హరి యి ట్లనియె.

సీ. భూరజంబుల నైన భూనాథ! యెన్నంగ జనుఁ గాని నా గుణ జన్మ కర్మ
నామంబు లెల్ల నెన్నంగ నెవ్వరుఁ జాల రదియేల నాకును నలవి గాదు
నేలకు వ్రేఁ గైన నిఖిల రాక్షసులను నిర్జించి ధర్మంబు నిలువఁబెట్ట
బ్రహ్మచే మున్ను నేఁ బ్రార్థింపఁబడి వసుదేవు నింటను వాసుదేవుఁ డనఁగఁ

1 కౌస్తుభాలంకృతు (తం.వా.) 2. దుర్వ్యశమై యెవ్వఁడవేల (తం.వా.) 3. కిల్బిషమహా (హ.)

ఆ. గరుణ నవతరించి కంసాఖ్యతో నున్న
కాలనేమిఁ జంపి ఖలుల మటియుఁ
ద్రుంచుచున్నవాఁడఁ దొడరి నీ చూడ్కి నీ
వైనవాఁడు కాలయవనుఁ డనఘ! 1650

వ. వినుము. తొల్లియు, నీవు నన్ను సేవించినకతంబున, ని న్ననుగ్రహింప నీ శై ల గుహకు నేతెంచితి. అభీష్టంబు లయిన వరము లడుగుము. ఇచ్చెద. మద్భక్తులగు జనులు క్రమ్మిఅ శోకంబున కర్హులుగారు. అనిన, హరికి ముచుకుందుండు నమస్కరించి, నారాయణదేవుం డగుట యెఱింగి, యిరువది యెనిమిదవ మహాయుగంబునందు నారాయణుం డవతరించు నని, మున్ను గర్గుండు చెప్పుట దలంచి. 1651

—: ముచుకుందుని శ్రీకృష్ణ స్తోత్రము :—

క. నీ మాయఁ జిక్కి పురుష, స్త్రీ మూర్తిక జనము నిన్ను సేవింపదు వి
త్తామయ గృహగత మై సుఖ, తామస మై కామవంచితం బై యీఁ!! 1652

ఉ. పూని యనేకజన్మములఁ బొంది తుదిన్ దన పుణ్యకర్మ సం
తానము పేర్మిఁ గర్మవసుధాస్థలిఁ బుట్టి ప్రపూర్ణ దేహుఁడై
మానవుఁ డై గృహేచ్ఛఁ బడు మందుఁ డజంబు తృణాభిలాషి యై
కానక పోయి నూతఁ బడు కై వడి నీ పదభక్తి హీనుఁ డై. 1653

క. తరుణీ పుత్ర ధనాదుల, మరగి మహారాజ్య విభవ మదమత్తుఁడ నై
నర తను లుబ్బుఁడ నగు నా, కరయఁగ బహుకాల మీశ! యీఅడిఁ బోయెన్.

క. ఘట కుడ్య సన్నిభం బగు, చటుల కళేబరముఁ జొచ్చి జనపతి నంచున్
బటు చతురంగంబులతో, నిట నటఁ దిరుగుదును నిన్ను నెఱుఁగక యీఁ!

ఆ. వివిధ కామ లోభ విషయ లాలసు మత్తు
నప్రమత్తవృత్తి నంతకుండ
వై న నీవు వేళ నరసి త్రుంతువు సర్ప
మొదిఁగి మూషకంబు నొడియునట్లు. 1656

క. నరవర సంజ్ఞిత మై రథ, కరి సేవిత మైన యొడలు కాలగతిన్ భీ
కర మృగభక్షిత మై దు, స్తర విట్క్రిమి [1]భస్మ సంజ్ఞితం బగు నీఁ! 1657

1. భస్త్రిసంగతంబగు (హ.)

ఆ. సకలదిశలు గెలిచి సములు వర్ణింపంగఁ
జారు పీఠ మెక్కి సార్వభౌముఁ
డైన సతుల గృహములందుఁ [1]గ్రీడాభోగ
వృత్తి నుండు నిన్ను వెదక లేఁడు. 1658

ఆ. మానసంబుఁ గట్టి మహిత భోగంబులు
మాని యింద్రియముల మదము లణఁచి
తపము చేసి యింద్రతయుఁ గోరుఁ గాని నీ
యమృతపదము గోరఁ డజ్ఞుఁ డీశ! 1659

సీ. సంసారి యై యున్న జనమున కీశ్వర! నీ కృప యెప్పుడు నెఱయ గల్గు
నప్పుడే బంధంబు లన్నియుఁ దెగిపోవు బంధమోక్షం బైనఁ బ్రాప్త మగును
సత్సంగమంబు సత్సంగమంబున నీదు భక్తి సిద్ధించు నీ భక్తి వలన
సన్ముక్తి యగు నాకు సత్సంగమునకంటె మును రాజ్యబంధ నిర్మూలనంబు

తే. గలిగినది దేవ! నీ యనుగ్రహము కాదె
కృష్ణ! నీ నేవ గాని తక్కినవి వలదు
ముక్తిసంధాయి వగు నిన్ను ముట్టఁ గొలిచి
యాత్మబంధంబుఁ గోరునే యార్యుఁ డెందు. 1660

వ. కావున, రజ స్సత్వ తమోగుణంబుల యనుబంధంబు లగు నైశ్వర్య శత్రు మరణ ధర్మాది విశేషంబులు విడిచి, యీశ్వరుండును, విజ్ఞానఘనుండును, నిరంజనుండును, నిర్గుణుండును, నద్వయుండును నైన పరమపురుషుని నిన్నాశ్రయించెద. చిరకాలంబు కర్మఫలంబులచేత నార్తుండ నై, క్రమ్మఱం దద్వాసనల [2]సంతప్తుండ నై, తృష్ణం బాయక శత్రువు లైన యింద్రియంబు లాతీంటిని గెలువలేని నాకు శాంతి యెక్కడిది? విపన్నుండ నైన నన్ను నిర్భయుం జేసి రక్షింపుము. అనిన ముచుకుందునికి హరి యిట్లనియె. 1661

ఉ. మంచిది నీదు [3]బుద్ధి నృపమండన! నీవు పరార్థ మెట్లు వ
ర్తించిన నైనఁ గోరికల దిక్కనఁ జిక్కవు మేలు నిర్మలో
దంచిత వృత్తి నఁ గొలుచు ధన్యు [4]లబద్ధులు నట్ల నీకు ని
శ్చంచల భక్తి గల్గెడిని సర్వము నేలుము మాన నేటికిఁ. 1662

వ. నరేంద్రా! తొల్లి, క్షత్త్రి ధర్మంబున నిలిచి, మృగయావినోదంబుల జంతువుల వధియించినాఁడవు. తపంబునఁ దత్కర్మవిముక్తుండ వై, తర్వాతి జన్మంబున

1. గ్రీడాసక్తి (హ.) 2. సంతుష్టుండ నై (హ.) 3. భక్తి (హ.) 4. లబుద్ధులు (తం.)

సర్వభూత సఖిత్వంబు గలిగి, బ్రాహ్మణ శ్రేష్ఠుండ వై, నన్నుం జేరెద వని వీడ్కొలిపిన.

అధ్యాయము - ౫౨

హరికిం బ్రదక్షిణంబు వచ్చి, నమస్కరించి, గుహ వెడలి, సూక్ష్మప్రమాణ దేహంబులతో నున్న మనుష్య పశు వృక్ష లతాదులం గని, కలియుగంబు ప్రాప్తంబగు నని తలంచి, యుత్తరాభిముఖుం డై, తపోనిష్ఠుం డగుచు, సంశయంబులు విడిచి, సంగంబులు పరిహరించి, విష్ణునియందుఁ జిత్తంబుఁ జేర్చి, గంధమాదనంబు ప్రవేశించి, మఱియు, నరనారాయణ నివాసం బయిన బదరికాశ్రమంబు చేరి, శాంతుం డై, హరి నారాధించుచుండె. ఇట్లు ముచుకుందుని వీడ్కొని. 1663

శా. అచ్ఛిద్ర ప్రకట ప్రతాప రవిచే నాశాంతరాళంబులఁ
బ్రచ్ఛాదించుచుఁ గ్రమ్మఱన్ మథురకుఁ బద్మాక్షుఁ డేతెంచి వీ
డాచ్ఛాదించి మహానిరోధముగఁ జక్రాకార మై యున్న యా
మ్లేచ్ఛవ్రాతము నెల్లఁ ద్రుంచె రణభూమిఁ బెంపు సొంపారఁగఁ. 1664

—: జరాసంధుడు ప్రవర్షగిరిని దహించుట :—

వ. ఇట్లు మ్లేచ్ఛులం బొరిగొని, మఱియు, న మ్మథురానగరంబునం గల ధనము ద్వారకానగరంబునకుం బంచిన, మనుష్యులు కొనిపోవు నెడ. 1665

సీ. ఘోటకసంఘాత ఖుర సమున్నిర్గత ధూళి జీమూత సందోహముగను
మహనీయ మద కల మాతంగ కట దాన ధారలు కీలాల ధారలుగను
నిరుపమ స్యందన నేమి నిర్ఘోషంబు దారుణ గర్జిత ధ్వానముగను
నిశిత శస్త్రాస్త్ర మానిత దీర్ఘరోచులు లలితసౌదామినీ లతికలుగను

తే. శత్రురాజ ప్రతాపాగ్ని శాంతముగను
వృష్టికాలము వచ్చు న ద్విధము దోఁప
నేగుదెంచె జరాసంధుఁ డిరువదియును
మూఁడు నక్షౌహిణులు దన్ను మొనసి కొలువ. 1666

చ. ఇటు చనుదెంచియున్న మగధేశ్వరు వాహినిఁ జూచి యుద్ధ సం
ఘటనము మాని మానవులకై వడి భీరులభంగి నోడి ముం
దటి ధన మెల్ల డించి మృదు తామరసాభ పదద్వయుల్ క్రియా
పటువులు రామకేశవులు పాఱిరి ఘోర వనాంతరంబులఁ. 1667

వ. ఇట్లు పఱచుచున్న కృష్ణబలభద్రులం జూచి, వారల ప్రభావంబు నెఱుంగక, పరిహసించి, 1668

ఉ. ఓ యదువీరులార! రభసోద్ధతిఁ బాఱకుఁ డిట్లు పాఱిన
బోయెడువాఁడఁ గాను మిము భూమి నడంగిన మిన్నుఁ బ్రాఁకిన
దోయధిఁ జొచ్చినం దగిలి ద్రుంచెద నంచు సమస్తసేనతోఁ
బాయక వచ్చె వెంటఁబడి బాహుబలాఢ్యుఁడు మాగధేశుఁడున్. 1669

వ. మఱియుం, బలాయమాను లై, బహుయోజనంబుల దూరంబు చని, విశ్రాంతు లై, తమకు దాఁగ నెల వగునని, యింద్రుండు మిక్కిలి వర్షింపఁ, బ్రవర్షణాఖ్యం బై, [1]పదునొకండు యోజనంబుల పొడవును, నంతియ వెడలుపునుంగల, గిరి యెక్కిరి. అంత. 1670

శా. ఆ శైలేంద్రముఁ జుట్టి రా విడిచి రోషావిష్టుఁ డై మాగధో
ర్వీశుం డా వసుదేవనందనులఁ దా వీక్షింపఁగా లేక త
న్నాశేచ్ఛన్ బిల సాను శృంగములఁ బూర్ణక్రోధుఁ డై కాష్ఠముల్
రాసు ల్గా నిడి చిచ్చు వెట్టఁ బనిచెన్ రౌద్రంబుతో భృత్యులన్. 1671

వ. ఇట్ల జరాసంధ పరిజన ప్రదీపితం బైన మహానలంబు దరికొనియె. అందు.

క. పొగ లెగనెఁబొగలతుదలను, మిగులుచు మిణుఁగురులు నిగిడె మిణుఁగురుగమి
మున్నుగ బ్రహ్మాండము నిండను, భగభగ మని మంట లొదవె భయదము లగుచున్.

వ. మఱియు, న మ్మహానలంబు బిల సాను శృంగ వృక్ష లతా కుంజ పుంజంబుల దరికొని, శిఖలు కిసలయంబులుగ, విస్ఫులింగంబులు విరులుగ, సముద్ధూత ధూమపటలంబులు బంధుర స్కంధ శాఖా విసరంబులుగ, ననోకహంబు [2]వడి నభ్రంకషం బై, ప్రబ్బి [కఠోర సమీరణ సమున్నత మహోల్కాజాల తిరోహిత వియచ్చరవిమానంబును, వివిధ విధూమ విస్ఫులింగ విలోకన ప్రభూత నూతన తారకాభ్రాంతి విభ్రాంత గగనచరంబును, [2]సంతప్యమాన సరోవర [3]సలిలంబును, విశాల జ్వాలాజాల జాజ్వల్యమాన తక్కోల చందనాగరు కర్పూర ధూమ వాసనా వాసిత గగనకుహరంబును] కరాళ కీలాజాల దందహ్యమాన కీచక నికుంజపుంజ సంజనిత చిటచిటారావ పరిపూరిత దిగంతరాళంబును, భయంకర బహుళతర శాఖాభిద్యమాన పాషాణఘోషణ పరిమూర్ఛిత ప్రాణికోకంబును, సంతప్యమాన శాఖిశాఖాంతర నిబిడ నీడనిహిత శాబక వియోగదుఃఖ దోలాయ

1. పదనకొండు (హ.) 2. సంత ప్రమాన (హ.) 3. సలిలకూలంబును (హ.)

మాన విహగకులంబును, మహాహేతి సందీప్యమాన కటిసూత్ర సంఘటిత మయూరపింఛ కుచకలశయుగళ భారాలస శబరకామినీ సమాశ్రిత నిర్ఝరంబును, దగ్ధానేక మృగమిథునంబును నై, యేర్చు నెడ. 1674

క. ఇల నేకాదశ యోజన, ముల పొడ వగు శైలశిఖరమున నుండి వడిన్
బలకృష్ణులు రిపుబలముల, వెలి కుఱికిరి కానఁబడక విలసితలీలన్. 1675

వ. ఇట్లు శత్రువుల వంచించి, యాదవేంద్రులు సముద్ర పరిఖం బైన ద్వారకా నగరంబునకుం జనిరి. జరాసంధుండును వారలు దగ్ధు లై రని తలంచుచు, బలంబులుఁ దానును, మగధదేశంబునకు మరలి చనియె. అంత. 1676

—: రుక్మిణీ కల్యాణ కథా ప్రారంభము :—

క. ఆ వనజగర్భు పంపున, రైవతుఁడను రాజు దెచ్చి రామున కిచ్చెన్
రేవతి యనియెడు కన్యను, భూవర! మును వింటి కాదె బుద్ధిం దెలియన్.

వ. తదనంతరంబున. 1678

మ. ఖగనాథుం డమరేంద్రుఁ గెల్చి సుధ మున్ గైకొన్న చందంబునన్
జగతీనాథులఁ జైద్య పక్షచరులన్ సాళ్వాదులం గెల్చి భ
ద్రగుఁ డై చక్రి వరించె భీష్మకసుతన్ రాజీవగంధిన్ రమా
భగవత్యంశభవన్ మహాగుణమణిన్ బాలామణిన్ రుక్మిణిన్. 1679

వ. అనిన రా జిట్లనియె. మున్ను రాక్షస వివాహంబున స్వయంవరంబునకు వచ్చి, హరి రుక్మిణిం గొనిపోయె నని పలికితివి. కృష్ణుం డొక్కరుం డె వ్విధంబున సాళ్వాదులం జయించి, తన పురంబునకుం జనియె. అదియునుం గాక. 1680

శా. కల్యాణాత్మక మైన విష్ణుకథ లాకర్ణింపుచున్ [1]ముక్త వై
కల్యం డెవ్వఁడు తృప్తు డౌ, నవి వినంగఁ గ్రొత్త లౌచుండు సా
కల్యం బేర్పడ భూసురోత్తమ! యెఱుంగం బల్కవే రుక్మిణీ
కల్యాణంబు వినంగ నాకు మదిలోఁ గౌతూహలం బయ్యెడిన్. 1681

క. భూషణములు నెవులకు బుధ, తోషణము లనేక జన్మ దురితౌఘ విని
శ్శోషణములు మంగళతర, ఘోషణములు గరుడగమను గుణ భాషణముల్.

వ. అని, రా జడిగిన యకుం డిట్లనియె. 1683

1. ముక్తుఁ డౌకల్యం డెవ్వఁడు (హ.)

చ. వినుము విదర్భదేశమున వీరుఁడు కుండినభర్త భీష్మకుం
డను నొక దొడ్డరాజు గలఁ డాతని కేవుర పుత్రు లగ్రజుం
దనఘుఁడు రుక్మి నాఁ బరఁగు నందఱకుం గడగొట్టు చెల్లెలై
మనుజవరేణ్య ! పుట్టె నొక మానిని రుక్మిణి నాఁ బ్రసిద్ధ యై. 1684

క. బాలేందు రేఖ దోఁచిన, లాలితయగు నపరదిక్కు లాగున ధరణీ
పాలుని గేహము మెఱసెను, బాలిక జన్మించి యెదుగ భాసుర మగుచున్.

వ. మఱియును, దినదిన ప్రవర్ధమాన యై, 1686

సీ. పేర్వేర బొమ్మల పెండ్లిండ్లు సేయుచు నబలలతోడ వియ్యంబు లందు
గుజ్జనగూళ్ళను గొమరొప్ప వండించి చెలులకుఁ బెట్టించుఁ జెలువుమెఱయ
రమణీయ మందిరారామ దేశంబులఁ బువ్వుఁదీఁగెలకును బ్రోదిసేయు
సదమల మణిమయ సౌధభాగంబుల లీలతో ఖర్మదోలికల నూఁగు

తే. బాలికలతోడఁ జెలరేఁగి బంతులాడు
శారికా కీర పంక్తికిఁ జదువుచెప్పు
బరి సంఘములకు మురిపములు గఱపు
మదమరాళంబులకుఁ జూపు మందగతులు. 1687

వ. అంత. 1688

సీ. దేవకీ సుతుకోర్కె తీఁగెలు వీడంగ వెలఁదికి మైదీఁగె వీడఁ దొణఁగెఁ
గమలనాభుని చిత్తకమలంబు వికసింపఁగాంతి నింతికి ముఖకమల మొప్పె
మధువిరోధికి లోన మదనాగ్ని వొడచూపఁ బొలఁతికిఁ జనుదోయి పొడువుసూపె
శౌరికిధైర్యంబు [1]సన్న మై డయ్యంగ జలజాక్షి మధ్యంబు సన్న మయ్యె

అ. హరికిఁ బ్రేమబంధ మధికంబు గాఁ గేశ
బంధ మధిక మగుచు బాల కమరెఁ
బద్మనయను వలనఁ బ్రమదంబు నిండార
నెలఁత [2]యౌవనంబు నిండియుండె. 1689

వ. ఇట్లు రుక్మి, [3]రుక్మరథ, రుక్మబాహు, రుక్మకేశ, [4]రుక్మమాలి యను నేవురకుం
జెలియలై న రుక్మిణిదేవి దన యెలప్రాయంబున, 1690

క. తన తండ్రి గేహమునకుం, జనుదెంచుచునున్న యతిథిజనులవలనఁ గృ
ష్ణుని రూప బల గుణాదులు, విని కృష్ణుఁడు దనకుఁ దగినవిభుఁ డని తలఁచెన్.

1. సన్నమై డాయంగ (హ.) 2. యౌవనమున (హ.) 3. రుక్మధర (తం.) 4. రుక్మ
శ్రేత్రులను (హ.తం వా.)

క. ఆ లలన రూపు బుద్ధియు, శీలము లక్షణము గుణముఁ జింతించి తగఁ
బాలారత్నముఁదన కి, ల్లాలుగఁ జేకొందు ననుచు హరియుం దలఁచెఁ. 1692

వ. అంత. 1693

ఉ. బంధువు లెల్లఁ గృష్ణునకు బాలిక నిచ్చెద మంచు శేముషీ
సింధువు లై విచారములు సేయఁగ వారల నడ్డపెట్టి దు
స్సంధుఁడు రుక్మి కృష్ణునెడఁ జాల విరోధముఁజేసి మత్త పు
ష్పంధయవేణి నిత్తు శిబపాలున కంచుఁ దలంచె నంధుఁడై. 1694

ఉ. అన్న తలంపుఁ దా నెఱిఁగి యన్నవనీరజగంధి లోన నా
పన్నత నొంది యాప్తుఁడగు బ్రాహ్మణు నొక్కనిఁ జీరి గర్వసం
చన్నుఁడు రుక్మి నేఁడు ననుఁ జైద్యున కిచ్చెద నంచు నున్నవాఁ
డెన్నివిధంబులం జని బుధేశ్వర! చక్రికి విన్నవింపవే! 1695

క, అయ్యా! కొడుకు విచారము, లయ్యయు వారింపఁ జాలఁ డటు కాకుండఁ
నెయ్య మెటిఁగించి చీరుము, చయ్యన నిజ సేవకానుసారిఁ శౌరిఁ. 1696

వ. అని కొన్ని రహస్యవచనంబులు నెప్పిన విని బ్రాహ్మణుండు ద్వారకానగరంబు
నకుం జని, ప్రతిహారులవలనఁ దనరాక నెఱింగించి, యన్నగధరుం డున్న
నగరుఁ బ్రవేశించి, యందుఁ గనకాసనాసీనుం డై యున్న పురుషోత్తముం
గాంచి, పెండ్లికొడుకవు గమ్మని దీవించిన, ముసిముసినగవులు నగుచు,
బ్రహ్మణ్యదేవుండైన హరి, తన గద్దియ దిగ్గన డిగ్గి, బ్రాహ్మణుం గూర్చుండ
నియోగించి, తనకు దేవతలు సేయు చందంబునం బూజలు నేసి, సరస పదార్థ
సంపన్నం బైన యన్నంబు పెట్టించి, రెట్టించిన ప్రియంబున నయంబున
భాసురుండైన భూసురుం జేరి, లోకరక్షణ ప్రశస్తఁబైన హస్తంబున నతని
యడుగులు పుడుకుచు, మెల్లన నతని కిట్లనియె. 1697

సీ. జగతీసురేశ్వర! సంతోషచిత్తుండ వై యున్న నీ ధర్మ మతిసులభము
వృద్ధసమ్మత మిది విత్త మెయ్యది యైనఁ బ్రాపింప హర్షించు బ్రాహ్మణుండు
తన ధర్మమున నుండుఁ దరల డా ధర్మంబు గోరిక లతనికిఁగురియుచుండు
సంతోషి గాఁడేని శక్రుఁడైన నశించు నిర్ధనుం డయినను [1]నిందుఁబోలు

ఆ. సంతసించె నేని, సర్వభూత సుహృత్తు
ములకుఁ బ్రాప్తలాభ ముదితమాన
సులకు శాంతులకును సుజనులకును గర్వ
హీనులకును విపతు లే నొనర్తు. 1698

1. నిద్రవోవు (హ.తం.వా.)

ఉ. ఎవ్వని దేశమం దునికి యెవ్వనిచేఁ గుశలంబు గల్గు మీ
కెవ్వని రాజ్యమందుఁ బ్రజ లెల్ల సుఖింతురు వాఁడు మత్ప్రియుం
డి వ్వనరాశిదుర్గమున కెట్లరుదెంచితి వయ్య! నీవు [1]లే
నవ్వులు గావు నీ తలఁపునం గల మే లొనరింతు ధీమణీ! 1699

వ. అని యిట్లు లీలా గృహీతశరీరుం డై నయ ప్పరమేశ్వరుం డడిగిన, ధరణీసుర వరుం డతని కిట్లనియె. దేవా! విదర్భదేశాధీశ్వరుం డగు భీష్మకుం డను రాజు గలండు. ఆ రాజుకూఁతురు రుక్మిణి యను కన్యకామణి గలదు. అయ్యిందువదన నీకు నై ంకర్యంబు నేయం గోరి, వివాహమంగళ ప్రశ స్తం బై న యొక్క సందేశంబు విన్నవింపు మని పు త్తెంచె. అవధరింపుము. 1700

సీ. ఏ నీ గుణములు కర్ణేంద్రియంబులు సోఁక దేహతాపంబులు దీతిపోవు
నే నీ శుభాకార మీక్షింపఁ గన్నుల కఖిలార్థలాభంబు గలుగుచుండు
నే నీ చరణసేవ లే ప్రొద్దు చేసిన భువనోన్నతత్వంబుఁ బొందఁగలుగు
నే నీ లసన్నామ మే ప్రొద్దు భ క్తితోఁ [2]దడవిన బంధసంతతులు వాయు

తే. నట్టి నీయందు నా చి త్త మనవరతము
నచ్చియున్నది నీ యాన నానలేదు
కరుణఁ జూడుము కంసారి! ఖలవిదారి!
శ్రీయుతాకార! మానినీ చి త్తచోర! 1701

శా. ధన్యఁ లోకమనోభిరాముఁ గుల విద్యా రూప తారుణ్య సౌ
జన్య శ్రీ బల దాన శౌర్య కరుణా సంశోభితుఁ నిన్ను నే
కన్యల్ గోరరు? కోరదే మను రమా కాంతాలలామంబు రా
జన్యానేకప సింహ! నావలననే జన్మించెనే మోహముల్. 1702

ఉ. శ్రీయుతమూ ర్తి! యో పురుషసింహమ! సింహము పాలి సొమ్ము గో
మాయువు గోరు చందమున మత్తుఁడు చై ద్యుఁడు నీ పదాంబుజ
ధ్యాయిని యైన నన్ను వడిఁ దాఁ గొనిపోయెద నంచు నున్నవాఁ
డా యధమాధముం డెఱుఁగ డద్భుత మైన భవత్ప్రతాపముల్. 1703

మ. వ్రతముల్ దేవ గురు ద్విజన్మ బుధ సేవల్ దానధర్మాదులుఁ
గతజన్మంబుల నీశ్వరుఁ హరి జగత్కల్యాణుఁ గాంక్షించి చే
సితి నేనిఁ వసుదేవనందనుఁడు నా చి త్తేశుఁ డౌగాక ని
ర్జితు లై పోదురు గాక సంగరములోఁ జేదీశముఖ్యాధముల్. 1704

1. నే నవ్వులుగావు (తం.) 2. నొడివిన (హ.)

ఉ. అంకిలి నెప్ప లేదు చతురంగ బలంబులదోడ నెల్లి యో
పంకజనాభ! నీవు శిశుపాల జరాసుతులన్ జయించి నా
వంకకు వచ్చి రాక్షసవివాహమునన్ భవదీయ శౌర్య మే
యుంకువ నేసి కృష్ణ! పురుషోత్తమ! చేకొనిపొమ్ము వచ్చెదన్. 1705

సీ. లోపలి సౌధంబులోన వర్తింపంగ, దేవచ్చునే నిన్ను, దెత్తునేని,
గావలివారల, గల బంధువుల, జంపి కాని తేరా దని కమలనయన!
భావించితేని నుపాయంబు చెప్పెద నాలింపు కులదేవయాత్ర, జేసి
నగరంబు వెలువడి నగజాతకును మ్రొక్క, బెండ్లికి మునుపడ, బెండ్లికూఁతు

తే. నెలమి మావారు పంపుదు రేను నట్లు
పురము వెలువడి యేతెంచి భూతనాథు
సతికి మ్రొక్కంగ నీవు నా సమయమునకు
వచ్చి కొనిపొమ్ము నన్ను నవార్యచరిత! 1706

మ. ఘను లాత్మీయ తమోనివృత్తి కొఱకై గౌరీశుమర్యాద నె
వ్వని పాదాంబుజ తోయమందు మునుఁగన్ వాంఛింతు రే నట్టి నీ
యనుకంపన్ విలసింప నేని వ్రతచర్యన్ నూఱు జన్మంబులన్
నినుఁ జింతించుచుఁ బ్రాణముల్ విడిచెదన్ నిక్కంబు ప్రాణేశ్వరా! 1707

సీ. ప్రాణేశ! నీ మంజుభాషలు వినలేని కర్ణరంధ్రంబుల కలిమి యేల
పురుషరత్నమ! నీవు భోగింపఁగా లేని తనులతవలని సౌందర్య మేల
భువనమోహన! నినుఁ బొడగానఁగా లేని చక్షురింద్రియముల సత్త్వ మేల
దయిత! నీ యధరామృతం బానఁగా లేని జిహ్వాకు ఫలరససిద్ధి యేల

ఆ. నీరజాతనయన! నీ వనమాలికా
గంధ మబ్బలేని ఘ్రాణ మేల
ధన్యచరిత! నీకు దాస్యంబు నేయని
జన్మమేల యెన్ని జన్మములకు. 1708

వ. అని యిట్లు రుక్మిణీదేవి పుత్తెంచిన సందేశంబును, రూప సౌందర్యాతి విశేషంబు లును, బ్రాహ్మణుండు హరికి విన్నవించి, కర్తవ్యం బెద్దిసేయ నవధరింపు మని, [1]సవరణగా నిట్లనియె. 1709

1. సవర్ణనంబుగా (తం.వా.)

సీ. పల్లవ పైభవాస్పదములు పదములు కనకరంభా తిరస్కారు లూరు
లరుణప్రభా మనోహరములు కరములు కంబుసౌందర్య మంగళము గళము
మహిత భావాభావ మధ్యంబు మధ్యంబు చక్షు రుత్సవదాయి చన్నుదోయి
పరిహసి తార్ధేందు పటలంబు నిటలంబు జిత మత్తమధుకర శ్రేణి వేణి

ఆ. భావజాశుగముల ప్రాపులు చూపులు
కుసుమశరుని వింటి [1]కొమలు బొమలు
చిత్తతోషణములు చెలువభాషణములు
జలజనయనముఖము చంద్రసఖము. 1710

ఉ. ఆ యెలనాఁగ నీకుఁ దగు నంగనకుం దగు దీవు మా యుపా
ధ్యాయుల యాన పెండ్లి యగుఁ దప్పదు జాడ్యము లేల నీవు నీ
తోయమువారిఁ గూడుకొని తోయరుహాననఁ దెత్తుగాని వి
చ్చేయుము శత్రులఁ నుఱుము నేయుము నేయుము శోభనం బిలఁ 1711

అధ్యాయము - ౫౩

వ. అని యిట్లు పలికిన బ్రాహ్మణునివలన విదర్భరాజతనయ పుత్తెంచిన సందేశం
బును, రూప సౌందర్యాది విశేషంబులును విని, యవధరించి, నిజకరంబున నతని
కరంబుఁ బట్టి నగుచు, న య్యాదవేంద్రుం డి ట్లనియె. 1712

చ. కన్నియమీఁద నా తలఁపు గాఢము కూరుకురాదు రేయి నా
కెన్నఁడుఁ నా వివాహము సహింపక రుక్మి తలంచు కీడు నే
మున్నె యెఱుంగుదుఁ బరులమూఁక లడంచి కుమారిఁ దెత్తు వి
ద్వన్నుత! మాను ద్రచ్చి నవవహ్నిశిఖఁ వడిఁ దెచ్చుకై వడిఁ. 1713

క. వచ్చెద విదర్భ భూమికిఁ, జొచ్చెద భీష్మకుని పురము సురుచిరలీలఁ
దెచ్చెద బాలఁ ద్రేల్మిడి, ద్రచ్చెద నడ్డంబు రిపులువచ్చినఁ బోరఁ. 1714

వ. అని పలికి, రుక్మిణీదేవి పెండ్లి నక్షత్రంబు దెలిసి, తనపంపున రథసారథి యైన
దారకుండు శైబ్య సుగ్రీవ మేఘపుష్ప వలాహకంబు లను తురంగంబులం గట్టి
రథ మాయత్తంబు చేసి తెచ్చిన, నమోఘ మనోరథుం డైన హరి తానును,
బ్రాహ్మణుండును, రథారోహణంబు చేసి, యేకరాత్రంబున నానర్తక దేశం
బులు గడచి, విదర్భదేశంబునకుం జనియె. అందుఁ గుండిన పురీశ్వరుం డైన
భీష్మకుండు కొడుకునకు వశుం డై, కూఁతు శిశుపాలున కిత్తు నని తలంచి,
శోభనోద్యోగంబు నేయించె. అప్పుడు, 1715

1. కొనలు. (వా.)

సీ. రచ్చలుఁ గ్రంతలు రాజమార్గంబులు విపణిదేశంబులు విశదములుగఁ
జేసిరి చందనసి క్త తోయంబులు గలయంగఁ జల్లి రి కలువడములు
రమణీయ వివిధతోరణములు గట్టిరి సకలగృహంబులు సక్కఁజేసి
కర్పూర కుంకుమాగరు ధూపములు వెట్టి రతివలు పురుషులు నన్నియెడల

ఆ. వివిధ వస్త్రములను వివిధ [1]మాల్యాభర
ణానులేపనముల నమరియుండి
రఖిల వాద్యములు మహాప్రీతి మ్రోయించి
రుత్సవమున నగర మొప్పియుండె. 1716

వ. అంత నా భీష్మకుండు విహితప్రకారంబులం బితృదేవతల నర్చించి, బ్రాహ్మణులకు భోజనంబులు వెట్టించి, మంగళాశీర్వచనంబులు సదివించి, రుక్మిణీదేవి నభిషిక్తం జేసి, వస్త్రయుగళ భూషితం గావించి, రత్నభూషణంబు లిడి, ఋగ్యజు [2]స్సామ మంత్రంబుల మంగళాచారంబు లొనరించి, భూసురులు రక్షాకరణంబు లాచరించిరి. పురోహితుండు గ్రహశాంతి కొఱకు నిగమనిగదిత న్యాయంబున హోమంబు గావించె. మఱియు నా రాజు దంపతుల మేలు కొఱకు తిల ధేను కలధౌత కనక చేలాది దానంబులు ధరణీ దేవతల కొసంగె. అ య్యవసరంబున. 1717

మ. భటసంఘంబులతో రథావళులతో భద్రేభ యూథంబుతోఁ
బటు వేగాన్విత ఘోటకవ్రజముతో బంధుప్రియ శ్రేణితోఁ
గటు సంరంభముతో విదర్భతనయం గై కొందు నంచున్ విశం
కటవృత్తిఁ జనుదెంచెఁ జైద్యుఁడు గడుఁ గర్వించి య వ్వీటికిఁ. 1718

ఉ. బంధులఁ గూడి కృష్ణ బలభద్రులు వచ్చినఁ బాఱఁదోలి ని
ర్మంధరవృత్తిఁ జైద్యునికి మానినిఁ గూర్చెద మంచు నుల్లసత్
సింధుర వీర వాజి రథ సేనలతోఁ జనుదెంచి రా జరా
సంధుఁడు దంతవక్త్రుఁడును సాల్వ [3]విదూరథ పౌండ్రకాదులుఁ. 1719

వ మఱియు, నానాదేశంబుల రాజు లనేకు లేతెంచిరి. అందు శిశుపాలు నెదుర్కొని, పూజించి, భీష్మకుం డొక్క నివేశంబున నతని విడియించె. అంతఁ దద్వృత్తాంతంబు విని, 1720

1. మాల్యాంబరా, భరణలేపనముల నమరియుండి (హ.); మాల్యాంబరాభరణ లేపనములఁ బరఁగియుండి (వా.) 2. సామాథర్వణ (తం.వా.) 3. విదూరక (తం.వా.) ''దంతవక్త్రో విదూరథః'' (53-17)

చ. హరి యొక డేగినాడు మగధాదులు చైద్య హితానుసారు లై
నరపతు లెందఱేనిఁ జనినారు కుమారిక దెచ్చుచోట సం
గర మగుఁ దోడు గావలయుఁ గంసవిరోధికి నంచు వేగఁ దా
నరిగె హలాయుధుండు కమలాక్షునిఁ జూడ ననేక సేనతోన్. 1721

క. ఆలోపల నేకతమున, నాలోలవిశాలనయన యగు రుక్మిణి త
న్నా లోకలోచనుఁడు హరి, యాలోకము చేసి కదియఁ డని శంకిత యై. 1722

శా. లగ్నం బెల్లి వివాహముం గదిసె నేలా రాఁడు గోవిందుఁ డు
ద్విగ్నం బయ్యెడి మానసంబు వినెనో వృత్తాంతముఁ బ్రాహ్మణుం
డగ్నిద్యోతనుఁ డేటికిం దడసె నా యత్నంబు సిద్ధించునో
భగ్నం బై చనునో విరించి కృత మెబ్భంగిన్ ప్రవర్తించు నో! 1723

మ. ఘనుఁడా భూసురుఁ డేగెనో నడుమ మార్గశ్రాంతుఁ డై చిక్కెనో
విని కృష్ణుం డిది తప్పుగా దలఁచెనో విచ్చేసెనో యీశ్వరుం
డనుకూలింపఁ దలంచునో తలపఁడో యాక్యామహాదేవియుఁ
నను రక్షింప నెఱుంగునో యెఱుఁగదో నా భాగ్య మెట్లున్నదో. 1724

వ. అని వితర్కింపుచు. 1725

ఉ. పోఁడను బ్రాహ్మణుండు యదుపుంగవు వీటికి వాసుదేవుఁడున్
రాఁ డను నింకఁ బోయి హరి రమ్మని చీరెడి యిష్టబంధుఁడున్
లే డను రుక్మికిం దగవు లే దిటఁ జైద్యున కిత్తు నంచు ను
న్నాఁ డను గౌరి కీశ్వరికి నావలనం గృప లేదు నే డనుఁ. 1726

ఉ. చెప్పదు తల్లికిం దలఁపుఁ జిక్కఁ దిశల్ ధరహాస చంద్రికన్
గప్పదు వక్త్రితామరస గంధసమాగత భృంగసంఘముఁ
రొప్పదు నిద్రఁ గైకొన దురోజ పరస్పరస క్త హారముల్
విప్పదు కృష్ణమార్గగత వీక్షణపంక్తులఁ ద్రిప్ప దెప్పుడుఁ. 1727

చ. తుడువదు కన్నులన్ వెడలు తోయకణంబులు కొప్పుఁ జక్కఁగా
ముడువదు నెచ్చెలిం గదిసి ముచ్చటకుం జన దన్న మేమియున్
గుడువదు నీరముఁ గొనదు కూరిమి కీరముఁ జేరి పద్యముఁ
నొడువదు వల్లకీగుణ వినోదము నేయదు డాయ దన్యులఁ. 1728

సీ. మృగనాభి యలఁదదు మృగరాజమధ్యమ జలముల నాడదు జలజగంధి
ముకురంబుఁ జూడదు ముకురసన్నిభముఖి పువ్వులు దుఱుమదు పువ్వుఁబోణి
వనకేళిఁగోరదు వనజాతలోచన హంసంబుఁ బెంపదు హంసగమన
లతలఁ బోషింపదు లతికా లలితదేహ తొడవులు దొడవదు తొడవుతొడవు

ఆ. తిలక మిడదు సుదుట, దిలకినీతిలకంబు
గమల గృహము, జొరదు కమలహస్త
గారవించి తన్ను, గరుణ, గైకొన వన
మాలి రాడు తగవుమాలి యనుచు. 1729

వ. మఱియును, 1730

మ. మలఁగుఁ మెల్లనిగాలికిఁ బటు నట న్మత్త ద్విరేఫాళికిఁ
దలఁగుఁ గోయిల మ్రోఁత కై యలఁగు నుద్యత్ కీరసంభాషలఁ
గలఁగుఁ వెన్నెల వేఁడిమిఁ మలఁగు మాకందాంకుర చ్ఛాయకుఁ
దొలఁగుఁ గొమ్మ మనోభవానల శిఖా దోదూయమానాంగి యై. 1731

వ. ఇట్లు హరిరాక కెదురుచూచుచు, సకల ప్రయోజనంబుల యందును విరక్త యై, మనోజ్ఞానలంబునం బొగిలెడి మగువకు శుభంబు చెప్పు చందంబున వామోరు లోచన భుజంబు లదరె. అంత, గృష్ణ నియోగంబున బ్రాహ్మణుండు సను దెంచిన, నతని ముఖలక్షణం బుపలక్షించి, యా కలకంఠి మహోత్కంఠతోడ సకుంఠిత యై, మొగంబునం జిఱునగవు నిగుడ, నెదురుచని నిలువంబడిన, బ్రాహ్మణుం డిట్లనియె. 1732

ఉ. మెచ్చె భవద్గుణోన్నతి కమేయ [1]ధనాదుల నిచ్చె నాకుఁ డా
వచ్చె సుదర్శనాయుధుఁడు వాఁడె సురాసుర లెల్ల నడ్డ మై
వచ్చిన నైన రాక్షస వివాహమునఁ గొనిపోవు నిన్ను నీ
సచ్చరితంబు భాగ్యమును సర్వము నేఁడు ఫలించెఁ గన్యకా! 1733

వ. అనిన వైదర్భి యిట్లనియె. 1734

మ. జలజాతేక్షణుఁ దోడితెచ్చితివి నా సందేశముం జెప్పి నఁ
నిలువం బెట్టితి నీ కృపం బ్రతికితిన్ నీయట్టి పుణ్యాత్మకుల్
గలరే దీనికి నీకుఁ బ్రత్యుపకృతిఁ గావింపఁగానేర నం
జలి గావించెద భూసురాన్వయమణీ! సద్బంధు చింతామణీ! 1735

వ. అని నమస్కరించె. అంత రామకృష్ణులు తమ కూఁతు వివాహంబునకు వచ్చుట విని, తూర్య ఘోషణంబులతో నెదుర్కొని, విధ్యుక్త ప్రకారంబునఁ బూజించి, మధుపర్కంబు లిచ్చి, వివిధాంబరాభరణంబులు మొదలైన కానుక లొసంగి, భీష్మకుండు బంధుజన సేనాసమేతులైన వారలకుం దూర్ణంబున సకల సంప త్పరిపూర్ణంబు లైన నివేశంబులు గల్పించి, విడియించె. ఇట్లు కూడిన రాజుల

1. ధనావళు లిచ్చె (తం.వా.)

కెల్లను వయో వీర్య బలవిత్తంబు లెట్లట్ల కోరిన పదార్థంబు లెల్ల నిప్పించి, పూజించె. అంత విదర్భపురంబు ప్రజలు హరిరాక విని, వచ్చి చూచి, నేత్రాంజలులం దదీయ వదనకమల మధుపానంబు నేయుచు. 1736

మ. తగు నీ చక్రి విదర్భరాజ సుతకుఁ దథ్యంబు వైదర్భియుం
దగు నీ చక్రికి నింత మంచి దగునే దాంపత్య మీ యిద్దఱిం
దగులం గట్టిన బ్రహ్మ నేర్పరి గదా దర్పాహతారాతి యై
మగఁ డౌఁ గావుతఁ జక్రి యీ రమణికిఁ మా పుణ్య మూలంబునన్. 1737

వ. అని పలికిరి. ఆ సమయంబున, 1738

సీ. సన్నద్ధు లై బహు శస్త్రసమేతు లై బలసి చుట్టును వీరభటులు గొలువ
ముందఱ నుపహారములు కానుకలుఁ గొంచు వర్గంబు లై వారవనిత లేగఁ
బుష్ప గంధాంబర భూషణ కలిత లై పాడుచు భూసుర భార్య లరుగఁ
బణవ మర్దల శంఖ పటహ కాహళ వేణు భేరీ ధ్వనులు మిన్ను పిక్కటిలఁగఁ

ఆ. దగిలి సఖులు గొల్వఁ దల్లులు బాంధవ
సతులు దోడ రాఁగ సవినయముగ
నగరువెడల నడచె నగజాతకును మ్రొక్కి
బాల చికుర విహిత ఫాల యగుచు. 1739

వ. మఱియు, సూత మాగధ వంది గాయక పాఠక జను లంతంత నభినందించుచుం జనుదేర, మందగమనంబున ముకుంద చరణారవిందంబులు డెందంబునం దలంచుచు, నిందుధరసుందరీ మందిరంబు చేరి, సలిల ధారా ధౌత చరణ కరారవింద యై. వార్చి, శుచి యై, గౌరీసమీపంబునకుం జనియె. అంత ముత్తైదువు లగు భూసురోత్తముల భార్యలు భవసహిత యైన భవానికి మజ్జనంబు గావించి, గంధాక్షతంబు లిడి, వస్త్రమాల్యాది భూషణంబుల నలంకరించి, ధూప దీపంబు లొసంగి, నానావిధోపహారంబులు సమర్పించి, కానుకలిచ్చి, దీపమాలికల నివాళించి, రుక్మిణీదేవిని మ్రొక్కించిరి. అప్పుడు, 1740

ఉ. నమ్మితి నా మనంబున సనాతను లై న యుమామహేశులఁ
మిమ్ముఁ బురాణదంపతుల మేలు భజింతుఁ గదమ్మ! మేటి పె
ద్దమ్మ! దయాంబురాశివి గదమ్మ! హరిం బతినేయుమమ్మ! నిఁ
నమ్మిన వారి కెన్నఁటికి నాశము లేదు గదమ్మ! యీశ్వరీ! 1741

వ. అని గౌరీదేవికి మ్రొక్కి, పతులతోడం గూడిన బ్రాహ్మణభార్యలకు లవణా పూపంబులును, దాంబూల కంతసూత్రంబులును, ఫలంబులు, నిక్షుదండంబులు నిచ్చి రుక్మిణీదేవి వారలఁ బూజించిన, 1742

ఆ. వారు నుత్సహించి వలనొప్ప దీవించి
నేస లిడిరి యువతి శిరమునందు
నేస లెల్ల దాల్చి శివవల్లభకు మ్రొక్కి
మౌననియతి మాని మగువ వెడలె. 1743

వ. ఇట్లు మేఘమధ్యంబు వెలువడి విలసించు క్రొక్కారు మెఱుంగు తెఱంగున, మృగ ధరమండలంబు నిర్గమించి చరించు మృగంబు చందంబునఁ, గమలభవనర్తకుం డెత్తిన జవనికమఱుఁగు దెరలి పొడసూపిన మోహినీదేవత కైవడి, దేవ దానవ సంఘాత కరతల సవ్యాపసవ్య సమాకృష్యమాణ పన్నగేంద్ర ఫాశ పరివిలయిత పర్యాయ పరిభ్రాంత మందరాచల మంథాన మధ్యమాన ఘూర్ణిత ఘుమ ఘుమా యిత మహార్ణవ మధ్యంబున నుండి చనుదెంచు నిందిరాసుందరీ వైభవంబున, బహువిధ ప్రభాభాసమాన యై, యిందుధరసుందరీ మందిరంబు వెడలి, మానస కాసార హేమకమల కానన విహరమాణ మత్తమరాళంబు భంగి, మందగమనం బునఁ గనకకలశయుగళ సంకాశ కర్కశ పయోధర భార పరికంప్యమాన మధ్య యై, రత్నముద్రికాలంకృతం బైన కెంగేల నొక్క సఖీలలామంబు కైదండ గొని, రత్ననివహ సమంచిత కాంచన కర్ణపత్ర మయూఖంబులు గండభాగంబుల నర్తనంబులు సలుప, నరవింద పరిమళ కుతూహలావతీర్ణ మత్తమధుకరంబుల మాడ్కి నరాళంబు లైన కుంతలజాలంబులు ముఖమండలంబునఁ గ్రందుకొన, సుందర మందహాస రోచులు దిశలందు బాలచంద్రికా సౌందర్యంబు నావహింప, నధరబింబఫలారుణమరీచి మాలికలు వదన కుందకుట్మలంబుల కనురాగంబు సంపాదింప, మనోజాతకేతన సన్నిభం బైన పయ్యెదకొంగు దూఁగ, సువర్ణ మేఖలాఘటిత మణికిరణపటలంబు లకాల శక్రచాప జనకంబులై మెఱయఁ, జెఱకు విలుతుం డొజవెట్టికి, వాఁడియిడి, రుళిపించిన ధగద్ధగాయమానంబు లగు బాణం బులపగిది, సురుచిర విలోకననికరంబులు రాజవీరుల హృదయంబులు భేదింప, శింజాన మంజు మంజీరనినదంబులు చెవులపండువులు నేయఁ, బాదసంచారంబున హరి రాక కెదురుసూచుచు, వీర మోహిని యై చనుదెంచుచున్న సమయంబున,

మ. ఆళినీలాలకఁ బూర్ణ చంద్రముఖి నేణాక్షిం బ్రవాళాధరఁ
గలకంఠిఁ నవపల్లవాంఘ్రియుగళఁ గంధేభకుంభస్తనిఁ
బులినశ్రోణి నిభేంద్రయాన నరుణాంభోజాతహస్తఁ మహో
త్పలగంధిఁ మృగరాజమధ్యఁ గని విభ్రాంతాత్ము లై రందఱుఁ. 1745

వ. మటియు, స య్యింతి దరహాస లజ్జావలోకనంబులఁ జిత్తంబు లేమఱి, ధైర్యం బులు దిగనాడి, గాంభీర్యంబులు విడిచి, గౌరవంబులు మఱచి, చేష్టలు మాని, యెఱుక లుడిగి, యాయుధంబులు దిగవై చి, గజ తురగ రథారోహణంబులు నేయనేరక, రాజు లెల్ల నేలకు వ్రాలిరి. ఆ యేణీలోచన తన వామకర నఖంబుల నలకంబులు దలఁగం ద్రోయుచు, నుత్తరీయంబు చక్కనొత్తుచుఁ, గడకంటి చూపులం గ్రమంబున నా రాజలోకంబు నాలోకింపుచు. 1746

చ. కనియెఁ రుక్మిణి చంద్రమండల ముఖుం గంఠీరవేంద్రావల
గ్గు నవాంభోజదళాక్షుఁ జారుతర వక్షుఁ మేఘసంకాశ దే
హు నగారాతి గజేంద్రహ స్త నిభ బాహుం జక్రిఁ బీతాంబరుఁ
ఘన భూషాన్వితుఁ గంబుకంఠు విజయోత్కంఠుఁ జగన్మోహనుఁ. 1747

వ. కని తదీయ రూప వయో లావణ్య వైభవ గాంభీర్య చాతుర్య తేజోవిశేషంబులకు సంతసించి, మనోభవ శరాక్రాంత యై, రథారోహణంబు గోరుచున్న వరారోహం జూచి, పరిపంథి రాజలోకంబులు నూచుచుండ, మందగమనంబున గంధసింధు రంబులీలఁ జనుదెంచి, ఫేరవంబుల నడిమిభాగంబు గొని చను కంఠీరవంబు కైవడి, నిఖిల భూపాలగణంబుల గణింపక, తృణీకరించి, రాజకన్యకం దెచ్చి హరి తన రథంబుమీఁద నిడుకొని భూ నభోంతరాళంబులు నిండ, శంఖంబు పూరించుచు, బలభద్రుండు తోడ నడవ, యాదవ వాహినీ పరివృతుం డై, ద్వారకానగర మార్గంబు వట్టి చనియె. అంత జరాసంధ వశు లైన రాజు లందఱు హరి పరాక్రమంబు విని సహింపనోపక, 1748

మ. ఘన సింహంబుల కీర్తి నీచమృగముల్ గైకొన్న చందంబునఁ
మన కీర్తుల్ గొని బాలఁ దోడ్కొనుచు నున్మాదంబుతో గోపకుల్
సనుచున్నా రదె శౌర్య మెన్నఁటికి మీ శస్త్రాస్త్రముల్ గాల్పనే
తనుమధ్యఁ విడిపింపమేని నగరే ధాత్రీజనుల్ గ్రంతలఁ. 1749

అధ్యాయము — ౫౪

వ. అని యొండొరులఁ దెల్పుకొని, రోషంబులు హృదయంబుల నిల్పుకొని, సంరం భించి, తనుత్రాణంబుల వహియించి, ధనురాది సాధనంబులు ధరియించి, పంతంబు లాడి, తమతమ చతురంగబలంబులం గూడి, జరాసంధాదులు యదువీరులవెంట నంటందాఁకి, నిలు నిలుండని ధిక్కరించి పలికి, యుక్కుమిగిలి, మహీధరంబుల మీఁద సలిలధారలు గురియు ధారాధరంబుల చందంబున, బాణ వర్షంబులు

గురిసిన, యాదవసేనలం గల దండనాథులు కోదండంబు లెక్కిడి, గుణంబులు మ్రోయించి, నిలువంబడిరి. అప్పుడు, 1750

క. అరి బలభట సాయకముల, హరిబలములు గప్పఁబడిన నడరెడి భీతిఁ
హరిమధ్య సిగ్గుతోడను, హరివదనముఁ జూచె చకిత హరిణేక్షణ యై. 1751

వ. ఇట్లు చూచిన. 1752

క. [1]వచ్చెద రదె యదువీరులు, ప్రచ్చెద రరినేన లెల్ల వైరులు పెలుచఁ
నొచ్చెదరును విచ్చెదరును, జచ్చెదరును నేఁడు చూడు జలజాతాక్షీ! 1753

వ. అని రుక్మిణీదేవిని హరి యూఱడించె. అంత బలభద్రప్రముఖు లైన యదువీరులు ప్రళయవేళ మిన్నునం బన్నిన బలుపిడుగుల నవరించు పెను మొగుళ్ళ వడువున, జరాసంధాది పరిపంథి రాజచక్రంబుమీఁద నవక్ర పరాక్రమంబున శిఖిశిఖా సంకాశ నిశిత శిలీముఖ నారాచ భల్ల ప్రముఖంబు లైన బహువిధ బాణ పరంపరలు గురియ, నదియును విదళిత మత్త మాతంగంబును, విచ్ఛిన్న తురంగంబును, విభిన్న రథవరూథంబును, వినిహత పదాతియూథంబును, విఖండిత వాహ వారణ రథారోహ మస్తకంబును, విశకలిత వక్షో మధ్య కర్ణకంఠ కపోల హస్తంబును, విస్ఫోటిత కపాలంబును, వికీర్ణ కేశజాలంబును, విపాటిత చరణ జానుజంఘంబును, విదళిత దంతసంఘంబును, విఘటిత వీర మంజీర కేయూరంబును, విభ్రష్టకుండల కిరీట హారంబును, విశ్రుత వీరాలాపంబును, విదార్యమాణ గదా కుంతతోమర పరశు పట్టిస ప్రాస కరవాల శూల చక్ర చాపంబును, విని పాతిత కేతన చామర చ్ఛత్రంబును, విలూన తనుత్రాణంబును, వికీర్యమాణ ఘోటకసంఘ రింఖాసముద్ధూత ధరణీపరాగంబును, వినష్ట రథవేగంబును, విని వారిత సూతమాగధ వంది వాదంబును, వికుంఠిత హయ హేషా పటహ ధాంకార కరటిఘటాఘీంకార, రథనేమి ఘటాత్కార, తురగ నాభిఘంటా ఘణఘణాత్కార, వీరహుంకార, భూషణ ఝణఝణాత్కార, నిస్సాణ ధణధణాత్కార, మణినూపుర క్రేంకార, కింకిణీగణ కిణాత్కార, శింజినీ టంకార, భట పరస్పర ధిక్కార నాదంబును, వినిర్భిద్యమాన రాజ సమూహంబును, విద్యమాన రక్తప్రవాహంబును, విశ్రూయమాణ భూత బేతాళ కలకలంబును, విజృంభమాణ ఘేరవ కాక కంకాది సంకులంబును, ప్రచలిత కబంధంబును, ప్రభూత పలలగంధంబును, ప్రదీపిత మేదో మాంస రుధిర ఖాదంబును, ప్రవర్తిత డాకినీ ప్రమోదంబును నై యుండె. అప్పుడు, 1754

1. చొచ్చెద (తఁ

చ. మగిడి చలించి పాఱుచును మాగధముఖ్యులు గూడి యొక్కచో
వగచుచు నాలఁ గోల్పడిన వానిక్రియఁ గడు వెచ్చ నూర్చుచుఁ
మొగమునఁ దప్పి దేరఁ దమ ముందటఁ బొక్కుచు నున్న చైద్యతోఁ
బగతుర చేతులం బడక ప్రాణముతోడుత నున్నవాఁడవే. 1755

ఆ. బ్రతుకవచ్చు నొడలఁ బ్రాణంబు లుండిన
బ్రతుకు గలిగెనేని భార్య గలదు
బ్రతికి తీవు భార్యపట్టు [1]దైవ మెఱుంగు
వగవవలదు చైద్య! వలదు వలదు. 1756

వ. వినుము. దేహధారి స్వతంత్రుఁడు గాఁడు. జంత్రగాని చేతి జంత్రపుబొమ్మ కైవడి నీశ్వరతంత్ర పరాధీనుం డై, సుఖదుఃఖంబులందు నర్తనంబులు సలుపు. తొల్లి నేను మథురాపురంబుమీఁదఁ బదియేడుమాఱులు పరాక్రమంబునఁ విడిసి, చక్రి చేత నిర్మూలిత బలచక్రుండ నై, కామపాలుచేతం బట్టువడి, యీ కృష్ణుండు కరుణతో విడిపించిన వచ్చి, క్రమ్మఱ నిఱువదిమూఁడక్షౌహిణులం గూడికొని, పదునెనిమిదవమాఱు దాడిచేసి, శత్రువులం దోలి, విజయంబుఁ జేకొంటిని. జయాపజయంబులందు హర్షశోకంబుల నెన్నండును జెంద. (నేఁటి దినంబున నీ కృష్ణుని కెదిరిపోర మనరాజలోకంబు లెల్ల నుగ్రాక్షుం గూడుకొని, యెదిరి పోరిన నోడు.) ఇంతియ కాక దైవయుక్తం బైన కాలంబునం జేసి, లోకంబులు పరిభ్రమించుచునుండు. అదియునుం గాక, 1757

మ. తమకుం గాలము మంచి దైన మనలం దైశ్లోక్యవిఖ్యాత వి
క్రములం గెల్చిరి యాదవుల్ హరి భుజాగర్వంబునఁ నేఁడు కా
లము మేలై చనుదెంచె నేని మనముఁ లక్షించి విద్వేషులఁ
సమరక్షోణి జయింత మింత పనికై శంకింప నీ కేటికిఁ. 1758

వ. అని యిట్లు జరాసంధుండును, అతని యొద్ది రాజులును, శిశుపాలుని పరితాపంబు నివారించి, తమతమ భూములకుం జనిరి. శిశుపాలుండు ననుచర సేనాసమేతుం డై, తన నగరంబునకుం జనియె, నంత రుక్మి యనువాఁడు కృష్ణుండు రాక్షస వివాహంబునం దన చెలియలిం గొనిపోవుటకు సహింపక, యేకాక్షౌహిణీ బలంబుతోడ సమరసన్నాహంబునం గృష్ణుని వెనుదగిలి పోవుచుఁ దన సారథితో ని ట్లనియె. 1759

1. దయ్య మెఱుఁగు (తం.వా.)

ఉ. బల్లిదు నన్ను భీష్మజనపాల కుమారుని జిన్నఁ జేసి నా
చెల్లెలి రుక్మిణిం గొనుచుఁ జిక్కని నిక్కపు బంటువోలె నీ
గొల్లఁడు వోయెడిఁ రథము గూడఁగఁదోలుము తేజితోల్లస
త్కల్ల పరంపరఁ మదముఁ బాపెదఁ జూపెద నా ప్రతాపమున్. 1760

వ. అని యిట్లు రుక్మి హరి కొలంది యెఱుంగక సారథి నదలించి, రథముఁ గూడ
దోలించి, గోపాలక! వెన్నముచ్చ! నిమిషమాత్రంబు నిలు నిలు మని తిరస్క
రించి, బలువింట నారి నైరించి, మూఁడు వాఁడితూపుల హరి నొప్పించి,
యిట్లనియె. 1761

సీ. మాసరివాఁడవా మాపాపఁ గొనిపోవ నేపాటి గలవాఁడ వేది వంశ
మెందు జన్మించితి వెక్కడఁ బెరిఁగితి వెయ్యది నడవడి యెవ్వఁ డెఱుఁగు
మానహీనుఁడ వీవు మర్యాద లెఱుఁగవు మాయఁ గైకొనికాని మలయరావు
నిజరూపమున శత్రునివహంబు పైఁ బోవు వసుధేశుఁడవు గావు వావి లేదు

ఆ. కొమ్మ నిమ్ము నీవు గుణరహితుండవు
విడువు విడువవేని విలయకాల
శిఖిశిఖా సమాన శిత శిలీముఖముల
గర్వమెల్లఁ గొందుఁ గలహమందు. 1762

వ. అని పలికిన, నగధరుండు నగి, యొక్క బాణంబున వాని కోదండంబు ఖండించి,
యాఱుశరంబుల శరీరంబు దూఱనేసి, యెనిమిది విశిఖంబుల రథ్యంబులం గూల్చి,
రెండమ్ముల సారథిం జంపి, మూఁడు వాఁడితూపులం గేతనంబు ద్రుంచి,
మఱియు నొక్క విల్లందినం ద్రుంచి, వెండియు, నొక్కధనువు వట్టిన విదళించి,
క్రమంబున పరిఘ పట్టిస శూల చర్మాసి శక్తి తోమరంబులు ధరియించినం,
దునుకలు నేసి, క్రమ్మఱ నాయుధంబు లెన్ని యెత్తిన నన్నియు శకలంబులు
గావించె. అంతటం దనివిసనక వాఁడు రథంబు డిగ్గి, ఖడ్గహస్తుండై, దవాన
లంబు పైఁ బడు మిడుతచందంబునం గదిసిన, ఖడ్గకవచంబులు చూర్ణంబులు
చేసి, మెఱుంగులు చెదర నడిదంబు వెఱికి రుళిపించి, వాని శిరంబుఁ
దెగఁ్రవేయుదు నని, గమకించి, నడచుచున్న, నడ్డంబువచ్చి, రుక్మిణీదేవి హరి
చరణారవిందంబులు పట్టుకొని, యిట్లనియె. 1763

మత్తకోకిల. నిన్ను నీశ్వరు దేవదేవుని నిర్ణయింపఁగ లేక యో
సన్నుతామర! కీర్తిశోభిత! సర్వలోక శరణ్య! మా
యన్న యీతఁడు నేఁడు చేసె మహాపరాధము నీయెడఁ
నన్ను మన్నన చేసి కావు మనాథనాథ! దయానిధీ! 1764

మత్తకోకిల. కల్ల లేదని విన్నవించుట గాదు వల్లభ యీతనిఁ
బ్రల్లదుం దెగఁజూచి తేనియు భాగ్యవంతుల [1]మైతి మే
మల్లఁ డయ్యె ముకుందుఁ డీశ్వరుఁడంచు మోదితు లైన మా
తల్లిదండ్రులు పుత్రశోకముఁ దాల్చి చిక్కుదు రీశ్వరా ! 1765

మ. అని డగుతికతో మహాభయముతో నాకంపితాంగంబుతో
వినత శ్రాంత ముఖంబుతో శ్రుతిచలద్వేణీ కలాపంబుతోఁ
గనుదోయిఁ జడిగొన్న బాష్పములతోఁ గన్యాలలామంబు మ్రొ
క్కిన రుక్మిం దెగవ్రేయఁ బోక మగిడెఁ గృష్ణుండు రోచిష్ణుఁ డై. 1766

వ. ఇట్లు చంపక, బావా ! రమ్మని చిఱునగవు నగుచు, వానిం బట్టి బంధించి, గడ్డంబును, మీసంబునుం, దలయును (నొక కత్తివాతి యమ్మున) రేవులువాఱఁ గొఱిగి, విరూపిం జేసె. అంతట యదువీరులు పర సైన్యంబులం బాఱఁదోలి, తత్సమీపంబునకు వచ్చిరి. అప్పుడు హతప్రాయుం డై, కట్టువడియున్న రుక్మిం జూచి, కరుణచేసి, బలభద్రుండు బంధంబులు విడిచి, హరిని డగ్గఱి, యిట్లనియె.

క. తల మనక భీష్మనందను, తలయును మూతియును గొఱుగఁ దగవే ! బంధుం
దలయును మూతియుఁ గొఱుగుట,తల దఱుగుటకంటెఁ దుచ్ఛతరము మహాత్మా !

క. కొందఱు రిపు లని కీడును, గొందఱు హితు లంచు మేలు గూర్పవు నిజ మీ
వందఱియందును సముఁడవు, పొందఁగ నేలయ్య ! విషమబుద్ధి సనంతా ! 1769

వ. అని వితర్కించి పలికి, రుక్మిణీదేవి నుపలక్షించి యిట్లనియె. 1770

—: సహోదరుని భంగమునకు ఖిన్న యగు రుక్మిణీదేవిని బలభద్రుం డూరార్చుట :—

శా. తోడంబుట్టినవాని భంగమునకుఁ దుఃఖించి మా కృష్ణు నె
గ్గాడం జూడకుమమ్మ ! పూర్వభవ కర్మాధీన మై ప్రాణులఁ
గీడుఁ మేలును జెందు లేఁ డొకఁడు శిక్షింపంగ రక్షింప నీ
తోడంబుట్టువు కర్మశేష పరిభూతుం డయ్యె నేఁ డీ యెడఁ. 1771

క. చంపెడిదోషము గలిగినఁ, జంపఁజనదు బంధుజనులఁ జను విడువంగాఁ
జంపిన దోషము సిద్ధము, చంపను మఱి యేల మున్న చచ్చినవానిఁ. 1772

ఆ. బ్రహ్మచేత భూమిపతుల కీ ధర్మంబు
కల్పితంబు రాజ్యకాంక్షఁ జేసి
[2]తోడిచూలు నైనఁ దోడబుట్టినవాఁడు
చంపుచుండుఁ గ్రూరచరితుఁ డగుచు. 1773

1. మైతిమా కల్లఁ డయ్యె (హ.) 2. తోడఁబుట్టువు నైనఁ దొడిబడఁగాఁ బట్టి (హ.)

క. భూమికి ధనధాన్యములకు, భామలకును మానములకుఁ బ్రాభవమునకుం
గామించి మీఁదు గానరు, శ్రీమదమున మానధనులు చెనకుదు రొరులక్. 1774

వ. వినుము. దైవమాయంజేసి, దేహాభిమాను లైన మానవులకుఁ బగవాఁడు, బంధుండు, నుదాసీనుండు నను మోహంబు సిద్ధం బై యుండు. జలాదులయందుఁ జంద్రసూర్యాదులును, ఘటాదులయందు గగనంబును, [1]బెక్కై కానంబడు భంగి, దేహధారుల కందటికి నాత్మ యొక్కం డయ్యును, బెక్కండ్రై తోచుఁ. ఆద్యంతంబులు గల యీ దేహంబు ద్రవ్య ప్రాణ గుణాత్మకం బై, యాత్మ యందు నవిద్యచేతఁ గల్పితం బై, దేహిని సంసారంబునం ద్రిప్పు. సూర్యుండు తటస్థుం డై యుండఁ, బ్రకాశమానంబు లైన దృష్టిరూపంబులఁ బోలె నాత్మ తటస్థుం డై యుండ, దేహేంద్రియంబులు ప్రకాశమానంబు లగును. ఆత్మకు వేఱొక్కటితోఁ సంయోగ వియోగంబులు లేవు. వృద్ధిక్షయంబులు చంద్ర కళలకుం గాని, చంద్రునికి లేనికై వడి, జన్మనాశంబులు దేహంబునకుఁ గాని, యాత్మకుఁ గలుగనేరవు. నిద్రవోయినవాఁ డాత్మను విషయ ఫలానుభవంబులు నేయించు తెఱంగున, నెఱుకలేనివాఁడు నిజముగాని [2]యర్థమునందు భవము నొందుచుండుఁ గావున, 1775

క. అజ్ఞానజ మగు శోకము, విజ్ఞాన విలోకనమున విడువుము నీకుం
బ్రజ్ఞావతికిం దగునే, యజ్ఞానులభంగి వగవ నంభోజముఖీ! 1776

వ. ఇట్లు బలభద్రునిచేతఁ దెలుపంబడి, రుక్మిణీదేవి దుఃఖంబు మాని యుండె. అట రుక్మి యనువాఁడు ప్రాణావశిష్టుం డై, విడువఁబడి, తన విరూప భావంబునకు నెరియుచు, హరిం గెల్చికాని కుండినపురంబుఁ జొర నని ప్రతిజ్ఞ నేసి, తత్సమీపంబున నుండె. ఇ ట్విధంబున, 1777

క. రాజీవలోచనుఁడు హరి, రాజసమూహములఁ గెల్చి రాజస మొప్పఁ
రాజిత యగు తనపురికిని, రాజాననఁ దెచ్చె బంధురాజి నుతింపఁ. 1778

—: శ్రీకృష్ణుండు రుక్మిణీదేవిని బెండ్లియాడుట :—

వ. అంత నయ్యాదవేంద్రుని నగరంబు సమారబ్ధ వివాహకృత్యంబును, ప్రవర్తమాన గీత వాద్య నృత్యంబును, ప్రతిగృహాలంకృత విలసితాశేష నర నారీవర్గంబును, పరిణయ మహోత్సవ సమాహూయమాన మహీపాల గజఘటా గండమండల దానసలిలధారా సిక్త మార్గంబును, ప్రతిద్వార మంగళాచార సంఘటిత క్రముక

1. పెక్కండ్రై (హ.) 2. అసత్యర్థే తథాప్నోత్యబుధో భవమ్ (54-49)

కదళికా కర్పూర కుంకుమాగరు ధూప దీప పరిపూర్ణ కుంభంబును, విభూషిత సకల గృహవేదికా కవాట దేహళీ స్తంభంబును, విచిత్ర కుసుమాంబర రత్నతోరణ విరాజితంబును, సముద్ధూత కేతనవిభ్రాజితంబును నై, యుండె. అయ్యవసరంబున,

మ. ధ్రువకీర్తిన్ హరి పెండ్లియాడె నిజ చేతోహారిణిఁ మాన వై
భవ గాంభీర్య విహారిణిన్ నిఖిల సంపత్కారిణిన్ సాధు బాం
ధవ సత్కారిణిఁ బుణ్యచారిణి మహాదారిద్ర్య సంహారిణిన్
సువిభూషాంబర ధారిణిన్ గుణవతీ చూడామణిఁ రుక్మిణిన్. 1780

క. సతులుం దారును బౌరులు, హితమతిఁ గానుకలు దెచ్చి యిచ్చిరి కరుణో
న్నత వర్ధిష్ణులకును మా, నిత రోచిష్ణులకు రుక్మిణీకృష్ణులకుఁ, 1781

క. హరిపెండ్లికిఁ గైకేయక, కురు సృంజయ యదు విదర్భ కుంతి నరేంద్రుల్
పరమానందముఁ బొందిరి, ధరణీశులలోన గాధ తాత్పర్యములఁ. 1782

క. హరి యీ తెఱఁగున రుక్మిణి, నరుదుగఁ గొనివచ్చి పెండ్లియాడుట విని దు
ష్కరకృత్య మనుచు వెఱఁగం, దిరి రాజులు రాజసుతులు దిక్కుల నెల్లన్.

ఆ. అనఘ! యాదిలక్ష్మి యైన రుక్మిణితోడఁ
గ్రీడ సలుపుచున్న కృష్ణుఁ జూచి,
పట్టణంబులోని ప్రజ [1]లుల్లసిల్లిరి
ప్రీతు లగుచు ముక్త భీతు లగుచు. 1784

వ. అని చెప్పి. 1785

క. కువలయ రక్షితత్పర! కువలయదళ నీలవర్ణ కోమలదేహా!
కువలయనాథ శిరోమణి! కువలయజన వినుత విమలగుణ సంఘాతా! 1786

మాలిని. సరసిజనిభ హస్తా! సర్వలోక ప్రశస్తా!
నిరుపమ శుభమూర్తీ! నిర్మలారూఢ కీర్తీ!
పరహృదయ విదారీ! భక్త లోకోపకారీ!
గురు బుధజన పోషీ! ఘోర దైతేయ శోషీ! 1787

గద్య. ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రి పుత్ర సహజ పాండిత్య పోతనామాత్య ప్రణీతం బయిన శ్రీ మహాభాగవతం బను మహా పురాణమునందు దేవకీదేవి వివాహంబును, గగనవాణీ శ్రవణంబును, కంసో

1. లుల్లసించిరి (హ.)

ద్రేకంబును, వసుదేవ ప్రార్థనంబును, యోగమాయా ప్రభావంబును, బలభద్రుని జన్మంబును, బ్రహ్మాది సుర స్తోత్రంబును, కృష్ణావతారంబును, ఘోషప్రవేశంబును, యోగనిద్రా చరితంబును, నంద పుత్రోత్సవంబును, పూతనా సంహారంబును, శకటభంజనంబును, తృణావర్త మరణంబును,గర్గాగమనంబును, నారాయణాది నామనిర్దేశంబును, బాలక్రీడయును, మృద్భక్షణంబును, వాసుదేవ వదనగహ్వర [1]విలోక్య మానాఖిల లోకాలోకనంబును, నవనీత చౌర్యంబును, యశోదారోషంబును, ఉలూఖలబంధనంబును, అర్జునతరు యుగళ నిపాతనంబును, నలకూబర మణిగ్రీవుల శాపమోక్షణంబును, బృందావన గమనంబును, వత్సపాలనంబును, వత్సాసుర వధయును, బకదనుజ విదారణంబును, అఘాసుర మరణంబును, వత్సాపహరణంబును, నూతనవత్సబాలక కల్పనంబును, బ్రహ్మవినుతియు, [2]గోపాలనంబును, గార్భభాసుర దమనంబును, కాళియఫణి మర్దనంబును, గరుడ కాళియనాగ విరోధ కథనంబును, ప్రలంబాసుర హింసనంబును, దవానల పానంబును, వర్షర్తు వర్ణనంబును, శరత్కాల లక్షణంబును, వేణువిలాసంబును, హేమంతసమయ సమాగమంబును, గోపకన్యాచరిత హవిష్య వ్రతంబును, కాత్యాయనీ సేవనంబును, వల్లవీ వస్త్రాపహరణంబును, విప్రవనితా దత్తాన్న భోజనంబును, ఇంద్రయాగ నివారణంబును, నంద ముకుంద సంవాదంబును. పర్వతభంజనంబును, పాషాణసలిల వర్షంబును, గోవర్ధనోద్ధరణంబును, వరుణకింకరుండు నందునిం గొనిపోయిన హరి దెచ్చుటయును, వేణుపూరణంబును, గోపికాజన ఘోషనిర్గమనంబును, యమునాతీర వనవిహరణంబును, కృష్ణాంతర్ధానంబును, ఘోషకామినీ గణ పరిదేవనంబును, గోపికాన్వేషణంబును, గోపికాగీతలును, హరిప్రసన్నతయును, రాసక్రీడనంబును, జలకేళియును, సర్పరూపకుండయిన సుదర్శనవిద్యాధరుండు హరిచరణ తాడనంబున నిజరూపంబు వడయుటయును, శంఖచూడుండను గుహ్యకుని వధించుటయు, వృషభాసుర విదళనంబును, నారదోపదేశంబున హరి జన్మకథ నెఱింగి కంసుండు దేవకీవసుదేవుల బద్ధులంజేయుటయును, ఘోటకాసురుండయిన కేశి యను దనుజుని వధించుటయును, నారదస్తుతియును, వ్యోమదానవ మరణంబును, అక్రూరాగమనంబును, అక్రూర రామకృష్ణుల సల్లాపంబును, ఘోషనిర్గమంబును, యమునా జలాంతరాళంబున నక్రూరుండు హరి విశ్వరూపమును గాంచుటయును, అక్రూరస్తవంబును, మథురానగర ప్రవేశంబును, రజకవధయును, వాయకమాలికులచే సమ్మాన

1. విలోక్యమాన చరాచర సమస్తలోకవిలోకనంబును (తం.వా.) 2. గోపాలకత్వంబును (హ.)

మొందుటయును, కుబ్జా ప్రసాదకరణంబును, ధనుర్భంగంబును, కంసు
దుస్స్వప్నంబును, కువలయాపీడ పీడనంబును, రంగస్థల ప్రవేశంబును, చాణూర
ముష్టికుల వధయును, కంసవధయును, వసుదేవదేవకీ బంధమోక్షణంబును,
ఉగ్రసేను రాజ్యస్థాపనంబును, రామకృష్ణులు సాందీపనివలన విద్య లభ్యసించుట
యును, సంయమినీ నగరగమనంబును, గురుపుత్ర దానంబును, ఉద్ధవుని
ఘోషయాత్రయును, భ్రమరగీతలును, కుబ్జావాస గమనంబును, కరినగరంబు
నకు నక్రూరుండు సని కుంతీదేవి నూరార్చుటయును, కంసభార్య లగు నస్తి
ప్రాస్తులు జరాసంధునకుఁ గంసు మరణం బెఱింగించుటయును, జరాసంధుని
దండయాత్రయును, మథురానగర నిరోధనంబును, యుద్ధంబున జరాసంధుండు
సప్తదశవారంబులు పలాయితుం డగుటయును, నారద ప్రేరితుం డై కాలయ
వనుండు మథురపై దాడివెడలుటయును, ద్వారకానగర నిర్మాణంబును, మథురా
పుర నివాసులం దన యోగబలంబున హరి ద్వారకానగరంబునకుఁ దెచ్చుట
యును, కాలయవనుండు హరివెంటం జని, గిరిగుహయందు నిద్రితుం డైన ముచు
కుందుని కోపదృష్టివలన నీఱగుటయును, ముచుకుందుఁడు హరిని సంస్తుతిచేసి
తపంబునకుం జనుటయును, జరాసంధుండు గ్రమ్మఱ రామకృష్ణులపై నేతెంచుట
యును, ప్రవర్షణ పర్వతారోహణంబును, గిరిదహనంబును, గిరి డిగ్గ నుఱికి
రామకృష్ణులు ద్వారకకుం జనుటయు, రుక్మిణీ జన్మంబును, రుక్మిణీ సందేశం
బును, వాసుదేవాగమనంబును, రుక్మిణీగ్రహణంబును, రాజలోక పలాయనం
బును, రుక్మి యను వాని భంగంబును, రుక్మిణీ కల్యాణంబును ననుకథలుగల
దశమస్కంధంబునందుఁ బూర్వభాగము సంపూర్ణము. 1788

——

ఓమ్

శ్రీ మహా భాగవతము

—●—

దశమస్కంధము

ఉత్తర భాగము

—: ప్రద్యుమ్నోపాఖ్యానము :—

క. శ్రీకర! పరిశోషిత ర, త్నాకర! కమనీయ గుణగణాకర! కారు
ణ్యాకర! భీకర శరధా, రాకంపిత దానవేంద్ర! రామనరేంద్రా! 1

అధ్యాయము — ౫౫

వ. మహనీయ గుణగరిష్ఠ లగు న మ్మునీ శ్రేష్ఠులకు, నిఖిలపురాణ వ్యాఖ్యాన వైఖరీ సమేతుం డైన సూతుం డి ట్లనియె. అట్లు ప్రాయోపవిష్టుం డైన పరీక్షి న్నరేంద్రుండు రుక్మిణీ పరిణయానంతరంబున నైన కథావృత్తాంతం బంతయు వినిపింపు మనిన, శుకయోగీంద్రుం డి ట్లనియె. 2

ఉ. తామరసాక్షు నంశమున దర్పకుఁ డీశ్వరు కంటిమంటలన్
దా మును దగ్ధుఁ డై పిదపఁ దత్పరమేశుని దేహలబ్ధి కై
వేమఱు నిష్ఠఁజేసి హరివీర్యమునం బ్రభవించె రుక్మిణీ
కామినిగర్భమం దసురఖండను మాఱుటమూర్తియో యనన్. 3

వ. ఆంత నా డింభకుండు, ప్రద్యుమ్నుం డనుపేర విఖ్యాతుం డయ్యె. ఆ శిశువు సూతికాగృహంబునం దల్లి పొదిఁగిట నుండఁ, దనకు శత్రుం డని యెఱింగి, శంబరుం డను రాక్షసుండు, తన మాయాబలంబునం గామరూపి యై వచ్చి, కొనిపోయి, సముద్రంబులో వై చి. తన గృహంబునకుం జనియె. అంత నా శాబకుండు, జలధిజలంబునం దిగంబడ, నొడిసి, యొక మహామీనంబు మ్రింగె, అందు, 4

క. జాలిఁబడి పాఱు జలచర, జాలంబులఁ బోవనీక చని రోషాగ్ని
జ్వాలలు నిగుడఁగ నూరక, జాలంబుల వై చి పట్టు జాలరు లంతన్. 5

వ. సముద్రంబులోన నా మీనంబును, దత్సహచరంబు లైన మీనంబులనుం బట్టు
కొని, తెచ్చి, శంబరునకుం గానుకగా నిచ్చిన, నతండు వండి తెం డని, మహా
నస గృహంబునకుం బంచిన. 6

క. రాజనగరి [1]యడబాలలు, రాజీవము కడుపు వ్రచ్చి రాజనిభాస్యా
రాజశిశువుఁ గని చెప్పిరి, రాజీవదళాక్షి యైన రతికి నరేంద్రా ! 7

వ. అంత, నారదుండు వచ్చి, బాలకుని జన్మంబును, శంబరోద్యోగంబును, మీనో
దర ప్రవేశంబునుం జెప్పిన విని, యా రతి, మాయావతి యను పేర శంబరుని
యింటఁ బాతివ్రత్యంబు నడపుచు, దహనదగ్ధుం డైన తన పెనిమిటి శరీర
ధారణంబు నేయుట కెదురు చూచుచున్నది గావున, న య్యర్భకుండు కందర్పుం
డని తెలిసి, మెల్లన పుత్రార్థిని యైన తెఱంగున, శంబరుని యనుమతి వడసి,
సూపకారులయొద్ద నున్న పాపనిం దెచ్చి పోషింపుచుండె. ఆ కుమారుండును,
శీఘ్ర కాలంబున నారూఢయౌవనుం డై, 8

క. సుందర మగు తన రూపము, సుందరు లొకమాఱు దేఱిచూచినఁ జాలున్
సౌందర్య మేమి చెప్పను, బొందెద మని డాయ బుద్ధిఁ బుట్టించు నృపా ! 9

సీ. చక్కనివారల చక్కఁదనంబున కుపమింప నెవ్వఁడు యోగ్యుఁ డయ్యె
మిక్కిలి తపమున మెఱయు నంబికకు నై శంకరు నెవ్వఁడు సగము నేనె
బ్రహ్మత్వమును బొంది పరఁగు విధాతను వాణికై యెవ్వఁడు వాఁడి చెఱిచె
వేయు డాఁగులతోడి విబుధలోకేశుని మూర్తికి నెవ్వఁడు మూల మయ్యె

తే. మునులతాలిమి కెవ్వఁడు ముల్లుసూపు
మగల మగువల నెవ్వఁడు మరులుకొలుపు
కుసుమధనువున నెవ్వఁడు గొను విజయము
చిగురువాలున నెవ్వండు చిక్కవఱుచు. 10

వ. అని తన్ను లోకులు వినుతించు ప్రభావంబులు గలిగి, పద్మదళలోచనుండును,
ప్రలంబబాహుండును, జగన్మోహనాకారుండును నైన పంచబాణునిం గని, లజ్జా
హాస గర్భితంబు లైన చూపులం జూచుచు, మాయావతి సురతభ్రాంతిఁ జేసినం
జూచి, ప్రద్యుమ్నుఁ డిట్లనియె. 11

మత్తకోకిల. నా తనూభవుఁ డీత డంచును నాన యించుక లేక యో
మాత ! నీ విదియేమి ? నీ విటు మాతృభావము మాని సం
ప్రీతిఁ గాముకిభంగిఁ జేసెదు పెక్కు విభ్రమముల్ మహా
ఖ్యాతవృత్తికి నీకు ధర్మము గాదు మోహము సేయఁగాఁ. 12

1. యెడబాలురు (హ.)

వ. అనిన రతి యిట్లనియె. నీవు నారాయణనందనుండ వైన కందర్పుండవు. పూర్వ కాలంబున నేను నీ భార్య నైన రతిని. నీవు శిశువవై యుండ, నిర్దయుం డై, దొంగిలి, తల్లిఁ దొఱంగఁజేసి, శంబరుండు గొనివచ్చి నిన్ను నీరధిలో వైచిన, నొక్కమీనంబు మ్రింగె.మీనోదరంబు వెడలి తీవు.మీఁదటికార్యం బాకర్ణింపుము.

క. మాయావి వీఁడు దుర్మతి, మాయఁడు సంగరములం దమర్త్యుల గెలుచుఁ
మాయకరణమున వీనిఁ, మాయింపుము మోహనాది మాయలచేతఁ. 14

మత్తకోకిల. పాపకర్ముఁడు వీఁడు ని న్నిటుఁ బట్టి తెచ్చిన లేచి నా
పాపఁ డెక్కడఁ బోయెనో సుతుఁ బాపితే విధి యంచుఁ దాఁ
గ్రేపుఁ బాసిన గోవుభంగిని ఖిన్న యై పడి గాఢ సం
తాప యై నిను నోఁచి కాంచిన తల్లి కుయ్యిడ కుండునే. 15

వ. అని పలికి మాయావతి మహానుభావుం డైన ప్రద్యుమ్ననికి సర్వ శత్రుమాయా వినాశిని యగు మహామాయావిద్య నుపదేశించె. ఇ ట్వీధంబున. 16

మ. గురు మాయారణ వేది యై కవచి యై కోదండి యై బాణి యై
హరిజుం డోరి ! నిశాట ! వైచితివి నాఁ డంభోనిధిఁ నన్ను ఘో
రరణాంభోనిధి వైతు నిన్ను నిదె లే ర మ్మంచుఁ జీరెఁ మనో
హర దివ్యాంబరు నుల్లస ద్దనుజసేనాడంబరుఁ శంబరుఁ. 17

చ. అదలిచి యిట్లు కృష్ణసుతుఁ డాడిన నిష్ఠుర భాషణంబులఁ
బదహతియై వడిం గవయు పన్నగరాజముఁ బోలి శంబరుం
డదరుచు లేచి వచ్చి గద నచ్యుతనందను ప్రేసె నుజ్జ్వల
ద్భిదుర కఠోరఘోష సమ భీషణ నాదము చేసి యార్చుచున్. 17

క. దనుజేంద్రుఁడు ప్రేసిన గదఁ, దనగదచేఁ బాయనడిచి దనుజులు బెదరఁ
దనుజాంతకుని కుమారుఁడు, దనుజేశునిమీఁద నార్చి తన గద వైచెఁ. 19

వ. అంత నా రక్కసుండు, వెక్కసం బగు రోషంబునఁ, దనకుఁ దొల్లి మయుం డెఱింగించిన దైతేయమాయ నాశ్రయించి, మింటికి నెగసి, పంచబాణునిపై బాణవర్షంబు గురిసిన, నమ్మహారథుండు నొచ్చియు, సంచలింపక, మచ్చరంబున సర్వమాయా వినాశిని యైన సాత్త్వికమాయం బ్రయోగించి, దనుజుని బాణవర్షంబు నివారించె. మఱియు, వాఁడు భుజగ గుహ్యక పిశాచమాయలు పన్ని నొప్పించిన, నన్నియుఁ దప్పించి,

క. దండధరమూర్తిఁ గైకొని, యొండాడక చక్రసూనుఁ డుగ్రతరాసిఁ
ఖండించె శంబరుని తలఁ, గుండల కోటీరమణులు కుంభిని రాలఁ. 21

క. చిగురా కడిదపు ధారల, జగములఁ బరవశము నేయు చలపాదికి దొ
డ్డగు ను క్కడిదంబునఁ దన, పగతుం దెగఁ బ్రేయు నెంతపని చింతింపన్. 22

క. బెగడుచు నుండక శంబరుఁ, దెగడుచుఁ బూవింటిజోదు ధీరగుణంబుల్
పొగడుచుఁ గురిసిరి ముదమున, నెగడుచుఁ గుసుమముల మునురు నిర్జరు లధిపా!

—:రతీదేవి ప్రద్యుమ్నసహిత యై గగనమార్గంబున ద్వారకకుఁ బోవుట:—

వ. ఇట్లు శంబరుని వధియించి, విలసిల్లుచున్న యించువిలుకానిం గొంచు, నాకాశ
చారిణి యై, యా రతీదేవి, గగనపథంబు వట్టి, ద్వారకా నగరోపరిభాగంబునం
జనుదెంచిన, 24

ఆ. మెఱుపుఁదీఁగెఁతోడి మేఘంబుకై వడి
యువిదతోడ మింటనుండి కదలి
యరుగుదెంచె మదనుఁ డంగనా [1]జనములు
మెలఁగుచున్న లోనిమేడకడకు. 25

మ. జలదశ్యాముఁ బ్రలంబ బాహు యుగళున్ జంద్రాననున్ నీల సం
కుల వక్త్రాలకుఁ బీతవాసు ఘనవక్షున్ సింహమధ్యున్ మహో
త్పల పత్రేక్షణు మందహాస లలితుం బంచాయుధున్ నీరజా
క్షులు దా [2]రేమటిపాటఁ జూచి హరియంచుం డాఁగి ర య్యె యెడన్. 26

క. కొందఱు హరి యగు నందురు, కొందఱు చిహ్నములు గొన్ని కొన్ని హరికి లే
వందురు మెల్లనె తెలియుద, మందురు మరుఁ జూచి కొంద ఱబలలు గము లై.

క. హరి యని వెనుచని పిదపను, హరిఁ బోలెడువాఁడు కాని హరి కాఁ డనుచున్
హరిమధ్య లల్లనల్లన, హరినందను డాయవచ్చి రాశ్చర్యములన్. 28

ఉ. అన్నులు నేరవచ్చి మరు నందఱు చూడఁగ దాను వచ్చి సం
పన్న గుణాభిరామ హరిపట్టపుదేవి విదర్భపుత్రి గ్రేఁ
గన్నుల నా కుమారకుని కై వడి నేర్పడఁ జూచి బోఁటితోఁ
జన్నులు చేఁప నిట్లనియె సంభ్రమ దైన్యము లుల్లసిల్లగన్. 29

శా. ఈ కంజేక్షణుఁ డీ కుమారతిలకుం డీ యిందుబింబాననుం
డీ కంఠీరవమధ్యుఁ డిచ్చటికి నేఁ డెందుండి యేతెంచెనో
యీ కల్యాణునిఁ గన్న భాగ్యవతి ము న్నే నోములన్ నోఁచెనో
యే కాంతామణియందు [3]వీఁగి కనెనో యే కాంతుఁ డీ కాంతునిన్. 30

1. శతములు (క.బ.) 2. ఏమఱుపాటు (వా.) ఏమటిపాటు (తం.) 3. వీని (హ.)

శా. ఆళీ! నా తొలిచూలు బిడ్డనికిఁ బోర్కొడించి నే సూతికా
శాలామధ్య విశాల తల్పగత నై చన్నిచ్చి నిద్రింప నా
బాలున్ నా చనుఁబాలకుం జెఱిచి యే పాపాత్మ లే త్రోవ ము
న్నే లీలం గొనిపోయిరో శిశువుఁ దా నే తల్లి రక్షించెనో. 31

క. కొడుకఁడు నా పొదిఁగిటిలోఁ, జెడిపోయిన నాఁటనుండి చెలియా! తెలియం
బడ దే వార్తయు నతఁడే, వడువున నెచ్చోట నిలిచి వర్తించె [1]నొకో! 32

క. ఇందాఁక వాఁడు బ్రతికిన, సందేహము లేదు దేహ చాతుర్య వయ
స్సౌందర్యంబున లోకులు, వందింపఁగ నితనియంతవాఁ డగుఁ జుమ్మీ! 33

మ. అతివా! సిద్ధము నాఁటి బాలకుని కి య్యాకార మీ వర్ణ మీ
[2]గతి యీహాస విలోకన స్వరము లీ గాంభీర్య మీ కాంతి వీఁ
డతఁడే కాఁదగు నున్న వారలకు నా యాత్మోభ సారూప్య సం
గతి సిద్ధింపదు వీనియందు మిగులం గౌతూహలం బయ్యెడిన్. 34

క. పొదలెడి ముదమునఁ జిత్తము, గదలెడి నా యెడమమూఁపు గన్నులవెంటన్
[3]బ్రిదిలెడి నానందాశ్రులు, మెదలెడిఁ బాలిండ్లఁ బాలు మే లయ్యెడినో. 35

వ. అని డోలాయమాన మానస యై వితర్కింపుచు, 36

క. తనయుఁ డని నొడువఁ దలఁచును, దనయుఁడు గాకున్న మిగులఁ దతిగొని సవతుల్
తను నగియెద రని [4]తలఁచు న,తనుసంశయ [5]మలమికొనఁగఁ దనుమధ్య మదిన్.

వ. ఇట్లు రుక్మిణీదేవి విచారించుచుండ, లోపలినగరి కావలివారివలన విని, కృష్ణుండు దేవకీవసుదేవులఁ దోడ్కొని చనుదెంచి, సర్వజ్ఞుఁ డయ్యు నేమియు వివరింపక యూరకుండె. అంత నారదుండు చనుదెంచి, శంబరుండు కుమారునిం గొని పోవుట మొదలైన వార్త లెఱింగించిన, 38

క. చచ్చిన బాలుఁడు గ్రమ్మఱి, వచ్చినక్రియ వచ్చెఁ బెక్కు వర్షములకు నీ
సచ్చరితు నేఁడు గంటిమి, చెచ్చెర ము న్నెట్టితపము సేయంబడెనో. 39

వ. అని యంతఃపురకాంతలును, దేవకీ వసుదేవ రామకృష్ణులును, యథోచితక్రమం బున నా దంపతుల దివ్యాంబరాభరణాలంకృతుల సత్కరించి, సంతోషించిరి.
రుక్మిణీదేవియు నందనుఁ గౌఁగిలించుకొని, 40

1. వర్తించెడినో (తం.వా.); వర్ధిల్లెడునో (ప.) 2. గతిహాసంబు (హ.) 3. బొదలెడి (హ.)
4. తలచును తనుసంశయ (క.ట.ద.ప.) 5. మెలమి (హ.)

శా. అన్నా ! వా చనుఁబాపి నిన్ను దనుజుం డంభోనిధిఁ వైచెనే
యెన్నే వర్షము లయ్యెఁ బాసి సుత ! నీ వేరీతి జీవించి యే
సన్నాహంబున శత్రు [1]గెల్చితివొ యాశ్చర్యంబు సంధిల్లెడిఁ
నిన్నుం గాంచితి నింతకాలమునకుఁ నే ధన్యతఁ జెందితిఁ. 41

వ. అని కొడుకుం జూచి, సంతోషించి, కోడలిగుణంబులు వైవారంబు చేసి, వినో
దింపుచుండె. అంత ద్వారకానగరంబు ప్రజలు విని హర్షించిరి. అందు, 42

క. సిరిపెనిమిటి పుత్రకుఁ డగు, మరుఁ గని హరిఁ జూచినట్లు మాతలు దమలో
గరఁగుదు రఁట పరకాంతలు, మరుఁ గని మోహాంధకార మగ్నలు గారే. 43

అధ్యాయము — ౫౬

—: శ్రీకృష్ణుండు లోకాపవాద నివృత్తి కొఱకు స్యమంతకమణిని దెచ్చుట :—

వ. అని చెప్పి శుకుం డి ట్లనియె. 44

క. సత్రాజిత్తు నిశాచర, శత్రునకుం గీడు నేసి సద్వినయముతోఁ
బుత్రి స్యమంతకమణియును, మైత్రిం గొనితెచ్చి యిచ్చె మనుజాధీశా ! 45

వ. అనిన విని రా జి ట్లనియె. 46

ఆ. శౌరి కేమి తప్పు [2]సలిపె సత్రాజిత్తు
కూఁతు మణియు నేల కోరి యిచ్చె
నతని కెట్లు గలిగె నా స్యమంతకమణి
విప్రముఖ్య ! నాకు వి స్తరింపు. 47

వ. అనిన విని, శుకయోగివర్యుం డి ట్లనియె. సత్రాజి త్తనువాఁడు సూర్యునకు
భక్తుం డై, చెలిమిసేయ, నతనివలన సంతసించి, సూర్యుండు స్యమంతకమణి
నిచ్చె. ఆ మణి కంఠంబున ధరియించి, సత్రాజిత్తుండు భాస్కరునిభంగి భాస
మానుం డై, ద్వారకానగరంబునకు వచ్చిన, దూరంబున నతనిం జూచి, జనులు
మణిప్రభా పటల [3]తిరోహిత దృష్టు లై, సూర్యుం డని శంకించి వచ్చి, హరి
కి ట్లనిరి. 48

క. నారాయణ ! దామోదర !, నీరజదళనేత్ర ! చక్రి ! నిఖిలేశ ! గదా
[4]ధరణ ! గోవింద ! నమ, స్కారము యదుపుత్ర ! నిత్యకల్యాణ [5]నిధీ ! 49

1. గెల్చితివి (హ.); 2. సేసె (హ.) సత్రాజితుఁడు సేసె (తం.వా.) 3. ప్రభాపటల తేజో
హృతదృష్టులై (తం.వా.) ధారీ (వ్రా.ప్ర.) 5. హరీ (హ.)

మ. దివిజాధీశ్వరు లిచ్చగింతురు గదా దేవేశ! నిఁ జూడ యా
దవవంశంబున గూఢమూర్తివి [1]జగత్త్రాణుండ వై యుండఁగా
భవదీయాకృతిఁ జూడ నేఁ డదె రుచిప్రచ్ఛన్న దిగ్భాగుఁ డై
రవియో నీరజగర్భుఁడో యొకఁడు చేరఁ వచ్చె మార్గంబునఁ. 50

వ. అని యిట్లు పలికిన మూఢజనులం జూచి. గోవిందుండు నగి, మణిసమేతుం డైన సత్రాజిత్తుండు గాని, సూర్యుండు గాఁడని పలికె. అంత సత్రాజిత్తుండు, శ్రీయుతం బై, మంగళాచార సంచారం బై న తన గృహంబునకుం జని, మహీసురులచేత నిజ దేవతామందిరంబున, న మ్మణి శ్రేష్ఠంబుఁ బ్రవేశింపఁ జేయించె. అది ప్రతి దినంబును, నెనిమిది బారువుల సువర్ణం బొసంగుచుండు. 51

క. ఏ రా జేలెడు వసుమతి, నా రత్నము పూజ్యమాన మగు నక్కడ రో
గారిష్ట సర్వమాయిక, మారీ దుర్భిక్షభయము మాను నరేంద్రా! 52

క. అ మ్మణి యాదవ విభునకు, నిమ్మని హరి యడుగ నాతఁ డీక ధనేచ్ఛఁ
బొమ్మని పలికెను జక్రికి, ని మ్మణి యీకున్న మీదఁ నేమో ననుచుఁ. 53

వ. అంత, 54

చ. అడరెడు వేడ్కఁ గంఠమున న మ్మణిఁ దాల్చి ప్రసేనుఁ డొక్కనాఁ
డడవికి ఘోర వన్య మృగయారతి నేఁగిన వానిఁ జంపి పై
బడి మణిఁ గొంచు నొక్కహరి పాఱఁగ దాని వధించి డాసి యే
ర్పడఁ [2]గనె జాంబవంతుఁడు ప్రభాత్త దిగంతము నా స్యమంతముఁ. 55

క. కని జాంబవంతుఁ డా మణిఁ, గొనిపోయి సమీప శైలగుహఁ జొచ్చి ముదం
బునఁ దనకూరిమి [3]సుతునకు, ఘన కేళీకందుకంబుగాఁ జేసె నృపా! 56

వ. అంత సత్రాజిత్తుండు తన సహోదరుండై న ప్రసేనునిం గానక దుఃఖించుచు, 57

మ. మణి కంఠంబునఁ దాల్చి నేఁ డడవిలో మావాఁడు వర్తింపఁగా
మణికై పట్టి వధించినాఁడు హరికిఁ మర్యాద లే దంచు దూ
షణముం జేయఁగ వాని దూషణముఁ గంసధ్వంసి యాలించి యే
ప్రణముల్ నా యెడ లేదు నింద గలిగెఁ వారించు టేరీతియో. 58

వ. అని వితర్కించి, 59

1. జగత్త్రాణుండ (హ.) 2 ఁగను (హ.) 3. సుతకును (హ.తం.వా.)

మ. తనవా రెల్ల ఁ బ్రసేనుఁ జాడ ఁ దెలుపఁ దర్కించుచుఁ వచ్చి త
ద్వనవీథిం గనె నేల ఁ గూలిన మహాశ్వంబుఁ బ్రసేనుం బ్రసే
నుని హింసించిన సింహముఁ మృగపతిన్ నొప్పించి ఖండించి యే ఁ
గిన భల్లూకము చొచ్చియున్న గుహయుం కృష్ణుండు రోచిష్ణు ఁ డై. 60

వ. కని తన వెంటనంటి వచ్చిన ప్రజల నెల్ల గుహాముఖంబున విడిచి, సాహసం
బున మహానుభావుం డై న హరి, నిరంతర నీరంధ్ర నిబిడాంధకార బంధురం
బై, భయంకరం బై, విశాలం బై న, గుహాంతరాళంబు సొచ్చి, చని, యక్కడ
నొక్క [1]బాలున కెదుర దర్శనీయ కేళీకందుకంబుగా ప్రేలంగట్టిన య మ్మణి
శ్రేష్ఠంబు ఁ గని హరింప నిచ్ఛయించి, 61

క. మెల్లనె పదము లిడుచు యదు, వల్లభు ఁ డా [2]శిశువుఁ డకు వచ్చిన గుండెల్
జల్లన ఁగ ఁ జూచి కంపము, మొల్లంబుగ [3]వానిదాది మొఱవెట్టె నృపా! 62

వ. అంత నా ధ్వని విని, బలవంతుం డై న జాంబవంతుండు వచ్చి, తనస్వామి యని
కృష్ణు నెఱుంగక, ప్రాకృతపురుషుం డని తలంచి, కృష్ణునితో రణంబుచేసె.
అందు, 63

క. పలలమునకు ఁ బోరెడు డే, గలక్రియ శస్త్రముల ఁ దరుల ఁ గరముల విజయే
చ్ఛల నిరువది యెనిమిది దిన, ములు వోరిరి నగచరేంద్ర ముఖ్యుఁ డు హరియుఁ.

క. అడిదములుఁ దరులు విఱిగిన, బెడిదము లగు మగతనముల ఁ బిఱుతివక వడిఁ
[4]బిడుగుల వడువున ఁ బడియెడి, [5]పిడికిటి పోటులను గలన బెరసి రిరువురుఁ. 65

శా. స్పష్టాహంకృతు లుల్లసిల్ల హరియున్ భల్లూకలోకేశుఁ డున్
ముష్టామ్ముష్టి నహర్నిశంబు జయ సమ్మోహంబులం బోరుచో ఁ
బుష్టిం బాసి ముకుంద ముష్టి హతులన్ బూర్ణ శ్రమోపేతు ఁ డై
పిష్టాం [6]గోరు శరీరు ఁ డై యతఁడు దా భీతాత్ము ఁ డై యి ట్లనెన్. 66

వ. దేవా! నిన్ను ఁ బురాణపురుషు నధీశ్వరుం డై న విష్ణుంగా నెఱుంగుదు. సర్వ
భూతంబులకుం బ్రాణ ప్రతాప ధైర్య బలంబులు నీవ. విశ్వంబునకు సర్గ స్థితి
లయంబుల నెవ్వ రాచరింతురు, వారికి సర్గ స్థితి లయంబులు నేయు నీశ్వరుం
డవు నీవ. ఆత్మకుం బరమాత్మవు నీవ. అని మతియును,

1. బాలికకెదుర (హ.తం.వా.); బాలునకెదురుగ (గ.ట.) 2. బాలకడకు (హ.) 3. దానిదాది (హ.తం.వా.) 4. బడుగుల (హ.) 5. పిడికిటఁ బొడుచుటలు గలన (హ.) 6. పిష్టాంసోరు (వా.) పిష్టకార (ట.)

సీ. బాణాగ్ని నెవ్వఁడు పఱపి పయోరాశి నింకించి బంధించి యేపుమాపెఁ
బరఁగ నెవ్వఁడు ప్రతాప ప్రభారాశిచే దానవ గర్వాంధతమస మణఁచెఁ
గంజాతములు ద్రెంచు కరిభంగి నెవ్వఁడు దశకంఠు కంఠ బృందములు ద్రుంచె
నాచంద్రసూర్య మై యమరు లంకారాజ్యమునకు నెవ్వఁడు విభీషణుని నిలిపె

తే. నన్ను నేలిన లోకాధినాథుఁ డెవ్వఁ
డంచితోదార కరుణారసాబ్ధి యెవ్వఁ
డాతఁడవు నీవకావె మహాత్మ! నేఁడు
మాఱుపడి యెగ్గుఁ జేసితి మఱువవలయు. 68

వ. అని యిట్లు పరమభక్తుం డైన జాంబవంతుండు వినుతించిన, నతని శరీర నిగ్రహ నివారణంబుగా భక్తవత్సలుం డయిన హరి,తనకరంబున నతనిశరీరంబు నిమిరి, మేఘగంభీర భాషణంబుల నిట్లనియె. 69

క. ఈ మణి మాచేఁ బడె నని, తామసు లొనరించు నింద దప్పెడు కొఱకై
నీ మందిరమగు బిలమున, కే మరుదెంచితిమి భల్లుకేశ్వర! వింటే. 70

వ. అనిన విని సంతసించి,జాంబవంతుండు మణియును,[1]దనకూఁతు జాంబవతి యను కన్యకామణియును దెచ్చి, హరికిం గానుకగా సమర్పించె. అట మున్ను హరి వెంటవచ్చిన వారలు,బిలంబు వాకిటం బండ్రెండుదినంబులు హరిరాక కెదురుచూచి వేసరి, వగచి, తమ పురంబునకుం జనిరి. అంత దేవకీవసుదేవులును, రుక్మిణియు, మిత్ర బంధు జ్ఞాతిజనులును, గుహ సొచ్చి కృష్ణుండు [2]రాక చిక్కె నని శోకించి,

క. దుర్గమ మగు బిలమున హరి, నిర్గతుఁ డై చేరవలయు నేఁ డని పౌరుల్
వర్గము లై సేవించిరి, దుర్గన్ గృత కుశలమార్గ దోషిత భర్గన్. 72

క. డోలయిత మానసు లై, జాలిం బడి జనులు గొలువఁ జండిక పలికెన్
బాలామణితో మణితో, హేలాగతి వచ్చు నంబుజేక్షణుఁ డనుచున్. 73

క. యత్నము సఫలం బైన స, పత్నసమూహములు బెగడఁ పద్మాక్షుం డా
రత్నముతోఁ గన్యాజన, రత్నముతోఁ బురికి వచ్చె రయమున నంతన్. 74

క. మృతుఁ డైనవాఁడు పున రా, గతుఁ డైన క్రియం దలంచి కన్యామణిసం
యుతుఁ డై వచ్చిన హరిఁ గని, వితతోత్సవ కౌతుకముల వెలసిరి పౌరుల్. 75

ప. ఇట్లు హరి తన పరాక్రమంబున జాంబవతీదేవిం బరిగ్రహించి, రాజసభకు సత్రా
జిత్తుఁ బిలిపించి, యా వృత్తాంతం బంతయు నెఱింగించి, సత్రాజిత్తునకు మణి

1. దైలోక్యసుందరి యగు తన కూతు (క.) 2. రాఁడు చిక్కె (హ.)

నిచ్చిన, నతండు సిగ్గుపడి, మణిం బుచ్చుకొని, పశ్చాత్తాపంబు నొందుచు, బలవ
ద్విరోధంబునకు వెఱచుచు, నింటికిం జని, 76

క. పాపాత్ముల పాపములం, బాపంగా నోపునట్టి పద్మాక్షునిపైఁ
బాపము గల దని నొడివిన, పాపాత్ముని పాపమునకుఁ బారము గలదే. 77

మ. మితభాషిత్వము మాని యేల హరిపై మిథ్యాభియోగంబుఁ జే
సితిఁ బాపాత్ముఁడ నర్థలోభుఁడను దుశ్చిత్తుండ మత్తుండ దు
ర్మతి నీ దేహము[1] గాల్పనే దురిత మే మార్గంబునఁ బాయు నే
గతిఁ గంసారి ప్రసన్నుఁ డై మనుచు నన్ గారుణ్యభావంబునన్. 78

ఆ. మణియుఁ గూఁతు నిచ్చి మాధవు పదములఁ
బట్టుకొంటి నేని బ్రతుకు గలదు
సంతసించు నతఁడు సదుపాయ మగు నిది
సత్య మితరవృత్తిఁ జక్కఁబడదు. 79

మ. ఆని యి బ్భంగి బహుప్రకారముల నేకాంతస్థుఁ డై యింటిలోఁ
దనబుద్ధిం బరికించి నీతి గని సత్రాజిత్తు సంప్రాప్త శో
భనుఁ డై యిచ్చె విపత్పయోధి తరికిఁ భామా మనోహారికిఁ
దనుజాధీశ విదారికిఁ హరికిఁ గాంతారత్నముఁ రత్నముఁ. 80

ఉ. తామరసాక్షుఁ డచ్యుతుఁ డుదార యశోనిధి పెండ్లియాడె నా
నా మనుజేంద్ర నందిత గుణస్థితి లక్షణ సత్యభామ ను
ద్దామ పతివ్రతాత్వ నయధర్మ విచక్షణతా దయా యశఃు
కామను సత్యభామను ముఖద్యుతి నిర్జిత సోమ నయ్యెడఁ. 81

క. మణి యిచ్చినాఁడు వాసర, మణి నీకును మాకుఁ గలవు మణులు కుమారీ
మణి చాలు నంచుఁ గృష్ణుఁడు, మణి సత్రాజిత్తునకును మరలఁగ నిచ్చెఁ. 82

అధ్యాయము - ౫౭

—: శతధన్వుఁడు సత్రాజిత్తుని జంపి మణి నపహరించుట :—

వ. అంత నక్కడ కుంతీసహితులై న పాండవులు లాక్షాగారంబున దగ్ధులై రని విని, నిఖిలార్థదర్శనుం డయ్యను గృష్ణుండు బలభద్ర సహితుం డై, కరినగరంబు నకుం జని, కృప విదుర గాంధారీ భీష్మద్రోణులం గని, దుఃఖోప[2]శమనంబులు నేయు న య్యెడ, 83

1. గాల్పనే (హ.తం వా.) 2. శమనాలాపంబు లాడుచుండు నెడ (తం.వా.)

సీ. జగతీశ! వినవయ్య! శతధన్వుఁ బొడగని యక్రూర కృతవర్మ లాప్తవృత్తి
మన కిత్తు ననుచు సమ్మతిఁ జేసి తనకూఁతుఁ బద్మాక్షునకు నిచ్చి పాడి తప్పి
ఖలుఁడు సత్రాజిత్తు గడఁక నేక్రియ నైన మణి పుచ్చుకొనుము నీమతము మెఱసి
యని తన్నుఁ బ్రేరేఁప నా శతధన్వుఁడు పశువుఁ గటికివాఁడు పట్టిచంపు

ఆ. కరణి నిదురవోవఁ గడఁగి సత్రాజిత్తుఁ
బట్టి చంపి వాని భామలెల్ల
మొఱలు వెట్ట లోభమునఁజేసి మణిఁ గొంచుఁ
జనియె నొక్కనాఁడు జనవరేణ్య! 84

వ. ఇట్లు హతుఁ డయిన తండ్రిం గని, శోకించి, సత్యభామ యతనిం దైలద్రోణి యందుఁ బెట్టించి, హస్తినాపురంబునకుం జని, సర్వజ్ఞుండైన హరికి సత్రాజిత్తు మరణంబు విన్నవించిన, హరియును, బలభద్రుండును నీశ్వరు లయ్యును, మనుష్యభావంబుల విలపించిరి. అంత బలభద్ర, సత్యభామా సహితుం డై హరి, ద్వారకా నగరంబునకు మరలి వచ్చి, శతధన్వుం జంపెద నని తలంచిన, నెఱింగి, శతధన్వుఁడు, ప్రాణభయంబునఁ గృతవర్మయింటికిం జని, తనకు సహాయుండవు గమ్మని పలికినఁ గృతవర్మ యిట్లనియె. 85

ఉ. అక్కట! రామకృష్ణులు మహాత్ములు వారల కెగ్గునేయఁగా
నిక్కడ నెవ్వఁ డోపు విను మేర్పడఁ గంసుఁడు బంధుయుక్తుఁ డై
చిక్కఁడె మున్ను మాగధుఁడు నేనలతోఁ బదియేడు తోయముల్
దిక్కులఁ బాఱఁడే మనకు దృష్టము వారలలావు వింతయే. 86

వ. అని యుత్తరంబు నెప్పిన విని శతధన్వుం డక్రూరుని యింటికిం జని హరితోడి పగకుం దోడు రమ్మని చీరిన నక్రూరుండు (హరి బలపరాక్రమ ధైర్య స్థైర్యంబు లుగ్గడించి) మఱియు నిట్లనియె. 87

సీ. ఎవ్వఁడు విశ్వంబు నెల్ల సలీలఁ డై పుట్టించి రక్షించి పొలియఁజేయు
నెవ్వనిచేష్టల నెఱుఁగరు బ్రహ్మాదు లెవ్వనిమాయ మోహించు భువన
మేడేండ్ల పాపఁ డై యేవిభుఁ డొకచేత గోరక్షణమునకై కొండ నెత్తె
నెవ్వఁడు కూటస్థుఁ డీశ్వరుఁ డద్భుత కర్మఁ డనంతుఁడు కర్మసాక్షి

తే. యట్టి ఘనునకు శౌరికి ననవరతము
మ్రొక్కెదము గాక విద్వేషమునకు నేము
వెఱతు మెల్లము [1]నీపొందు వేగ పొమ్ము
చాలు పదివేలు వచ్చె నీ సఖ్యమునను. 88

వ. అని యిట్ల క్రూరుం డుత్తరంబు వలికిన, నమ్మహామణి నక్రూరు[3]నివద్ద నునిచి, వెఱచి, శతధన్వుండు తురగారూఢుండై, శతయోజన దూరంబు చనియె. అంత

1. నీ పొందు వెంటఁ బొమ్ము (తం.వా.) 2. నియొద్ద (వా.) నొద్ద (తం.)

గరుడకేతనాలంకృతం బైన తేరెక్కి, రామకృష్ణులు వెనుచనిరి. అంత నతండును మిథిలానగరంబుఁ జేరి, సమీపంబునందు. 89

చ. తురగము డిగ్గి తల్లడముతో శతధన్వుఁడు పాదచారి యై
పరువిడఁ బోకు పోకు మని పద్మదళాక్షుఁడు గూడఁబాటి భీ
కరగతి వాని మస్తకము ఖండిత మై పడ [1]వేనెఁ జక్రముం
బరిహత దైత్యచక్రముఁ బ్రభాచయ మోదిత దేవచక్రమున్. 90

వ. ఇట్లు హరి శతధన్వుని వధియించి, వాని వస్త్రంబులందు మణి వెదకి, లేకుండుట దెలిసి, బలభద్రునికడకు వచ్చి, శతధన్వుం దూరక హతుం డయ్యె. [2]మణి లే దనిన, బలభద్రుం డిట్లనియె. 91

సీ. ఆ మణి శతధన్వుఁ డపహరించుట నిక్క మెవ్వరిచే దాఁప నిచ్చినాఁడొ
వేగమ నీ వేగి వెదకుము పురిలోన వై దేహు దర్శింప వాంఛ గలదు
పోయివచ్చెద నీవు పొ మ్మని వీడ్కొన మెల్లన రాముండు మిథిలఁ జొచ్చి
పోయిన జనకుండు పొడగని హర్షించి యెంతయుఁ బ్రియముతో నెదురువచ్చి

తే. యర్ఘ్యపాద్యాది కృత్యంబు లాచరించి
యిచ్చవచ్చిన వస్తువు లెల్ల నిచ్చి
యుండు మని భక్తిఁ జేసిన నుండె ముసలి
కువలయేశ్వర! మిథిలలోఁ గొన్ని యేండ్లు. 92

వ. అంత దుర్యోధనుండు, మిథిలానగరంబునకుం జనుదెంచి, జనకరాజుచేత సమ్మానితుం డై, 93

క. చలమున గాంధారేయుఁడు, లలిత గదాయుద్ధ కౌశలము నేర్చెఁ దగఁ
హలిచే శ్రితజన నిర్జర, ఫలిచేఁ దైల్లోక్య వీరభటగణ బలిచేన్.

వ. అటఁ గృష్ణుండును, ద్వారకానగరంబునకుం జని, శతధన్వుని మరణంబును, మణి లేకుండుటయును, సత్యభామకుం జెప్పి, సత్యభామా ప్రియకరుండు గావున, సత్రాజిత్తునకుం బరలోక క్రియలు నేయించె. అక్రూర కృతవర్మలు శతధన్వు మరణంబు విని, వెఱచి, ద్వారకానగరంబు వెడలి, బహుయోజన దూర భూమికిం జనిరి. అక్రూరుండు లేమిం జేసి, వానలు లేక మహోత్పాతంబులును, శరీర మానస తాపంబులును, ద్వారకానగరవాసులకు సంభవించిన, నందుల వృద్ధజనులు బెగడి, హరి కిట్లనిరి.

1. వ్రేసె (హ.తం.వా.) 2 వానిచేత మణిలేదనిన (త.ప.)

సీ. కమలాక్ష! వినవయ్య! కాశీపుఁ డేలెడి కుంభిని వానలు గురియకున్నఁ
గోరి శ్వఫల్కునిఁ గొనిపోయి యతనికిఁ [1]గాంధిని యనియెడు కన్య నిచ్చి
కాశీవిభుండు సత్కారంబు సేసిన వానలు గురిసె నా వసుధమీఁద
నాతని పుత్రకుఁ డైన యక్రూరుండు నంతటివాఁడె మహాతపస్వి

ఆ. మరలి వచ్చెనేని మాను నుత్పాతంబు
లెల్ల వాన గురియు నీ స్థలమున
దేవ! యతనిఁ దోడితెప్పింపు మన్నింపు
మానవలయు పీడ మానవులకు. 96

వ. అని పలుకు పెద్దలపలుకు లాకర్ణించి, దూతజనులను బంపి, కృష్ణుం డక్రూరుని రావించి, పూజించి, ప్రియకథలు గొన్ని చెప్పి, సకలలోకజ్ఞుఁడు గావున మృదు మధుర భాషణంబుల ని ట్లనియె. 97

సీ. తా నేగుతటి శతధన్వుండు మణిఁ దెచ్చి నీ యింటఁ బెట్టుట నిజము తెలిసి
నాఁడ సత్రాజిత్తునకుఁ బుత్రకులు లేమి నతనికిఁ గార్యంబు లాచరించి
విత్తంబు ఋణమును విభజించు కొనియెద రతని పుత్రిక లెల్ల నతఁడు పరుల
చేత దుర్మరణంబుఁ జెందినాఁ డతనికై సత్కర్మములు మీఁద జరుపవలయు

ఆ. మణిగ్రహింపు మీవు మాయన్న నను నమ్మఁ
దెలమి బంధుజనుల కెల్లఁ జూపు
మయ్య! నీ గృహమున హాటక వేదికా
సహిత మఖము లమరు సంతతమును. 98

వ. అని యిట్లు సామవచనంబులు హరి పలికిన, నక్రూరుండు వస్త్రచ్ఛన్నం బైన మణి దెచ్చి హరి కిచ్చిన, 99

ఉ. సంతస మంది బంధుజన [2]సన్నిధికిఁ హరి దెచ్చి చూపె న
క్లాంత విభాసమాన ఘృణిజాల పలాయిత భూనభోంతర
ధ్వాంతము హేమభార చయ వర్షణ విస్మిత దేవ మానవ
స్వాంతము గీర్తిపూరిత దిశా వలయాంతము నా స్యమంతమున్. 100

క. చక్రాయుధుఁ డీక్రియఁ దన, యక్రూరత్వంబు జనుల కందఱకును ని
ర్వక్రముగఁ దెలిపి క్రమ్మఱ. నక్రూరున కిచ్చె మణిఁ గృపాకలితుం డై. 101

క. ఘనుఁడు భగవంతుఁ డీశ్వరుఁ, డనఘుఁడు మణిఁ దెచ్చి యిచ్చి నట్టి కథనమున్
వినినఁ బఠించినఁ దలఁచిన, జనులకు దుర్యశము ఁ బాపసంఘము ఁ దలఁగున్.

1. గాదిని (క.చ.ట.త.ప.) 2 సంతతికిన్ (హ.)

అధ్యాయము — ౫౮

—: శ్రీకృష్ణుం డింద్రప్రస్థపురంబున కరుగుదెంచుట :—

వ. అంత నొక్కనాఁడు పాండవులఁ జూడ నిచ్ఛయించి, సాత్యకిప్రముఖ యాదవులు గొలువఁ, బురుషోత్తముం డింద్రప్రస్థపురంబునకుం జనిన వారు ప్రాణంబులం గనిన యింద్రియంబులభంగి, సకలేశ్వరుం డైన హరిం గని, కౌఁగిలించికొని, కృష్ణుని దివ్యదేహ సంగమంబున నిర్ధూత కల్మషు లై, యనురాగ హాస విభాసితం బైన ముకుంద ముఖారవిందంబును దర్శించి, యానందంబు నొందిరి. గోవిందుండును, యుధిష్ఠిర భీమసేనుల చరణంబులకు నభివందనంబు చేసి, యర్జును నాలింగనంబున సత్కరించి, నకుల సహదేవులు మ్రొక్కిన గ్రుచ్చి యెత్తి, యుత్తమపీఠంబున నాసీనుం డై యుండ, నప్పుడు. 103

క. చంద్రనకుచ భారా, కుంచిత యై క్రొత్త పెండ్లికూఁతు రగుట నిం
చించుక సిగ్గు జనింపఁగఁ, బాంచాలతనూజ మ్రొక్కెఁ బద్మాక్షునకున్. 104

వ. అంత సాత్యకి పాండవులచేతం బూజితుం డై, యొక్కపీఠంబున నాసీనుం డయ్యె. తక్కిన యనుచరులున్ వారిచేతఁ బూజితు లై కొలిచి యుండిరి. హరియుం గుంతీదేవికడకుం జని, నమస్కరించి, యి ట్లనియె. 105

క. అత్తా! కొడుకులుఁ గోడలుఁ జిత్తానందముగఁ బనులు నేయఁగ నాత్మ
యత్తానుగ వై యాజ్ఞా, సత్తాదులు గలిగి మనుదె సమ్మోదమునన్. 106

చ. అనవుడుఁ బ్రేమ విహ్వలత నందుచు గద్గదభాషణంబులఁ
గనుఁగవ నశ్రుతోయములు గ్రమ్మగఁ గుంతి సుయోధనుండు చే
సిన యపకారముం [1]దడవి చెందిన దుఃఖములెల్లఁ జెప్పి యా
దనుజవిరోధి కి ట్లనియెఁ దద్దయుఁ బెద్దఱికంబు సేయుచున్. 107

సీ. అన్న! నీ చుట్టాల నరయుదు మఱవవు నీవు పుత్తెంచిన నెమ్మితోడ
[2]మాయన్న యేతెంచి మముఁ జూచిపోయెను నిల్చియున్నారము నీ బలమున
నా పిన్నవాండ్రకు నాకు దిక్కెవ్వరు నేఁడాదిగా నింక నీవెకాక
యఖిలజంతువుల కీ వాత్మవు గావునఁ బరులు నావారని భ్రాంతిసేయ

తే. వయ్య! నాభాగ్య మెట్టిదో యనవరతముఁ
జిత్తమున నుండి కరుణ మా చిక్కులెల్లఁ
బాపుచుందువు గాదె యో పరమపుణ్య!
యదుకుమారవరేణ్య! బుధాగ్రగణ్య! 108

1. దలఁచి (తం.వా.) 2. అక్రూరుఁడు (వ్యాఖ్య.)

వ. అనిన యుధిష్ఠిరుం డి ట్లనియె. 109

ఉ. పట్టఁగలేరు నిన్నుఁ దమ భావములందు సనందనాదులే
పట్టున నైన నట్టి గుణభద్ర చరిత్రుఁడ వీవు నేఁడు మా
చుట్టము వంచు వచ్చెదవు చూచెద వల్పుల మైన మమ్ము నే
మెట్టితపంబు చేసితి మధీశ్వర! పూర్వశరీర వేళలన్. 110

వ. అని ధర్మజుండు దన్నుఁ బ్రార్థించిన, నింద్రప్రస్థపురంబువారలకు నయనానం
దంబు సేయుచు, హరి గొన్ననెలలు వసియించి యుండె. అం దొక్కనాఁడు, 111

మ. తురగశ్రేష్ఠము నెక్కి కంకట ధను స్తూణీ శరోపేతుఁ డై
హరితోడన్ డనభూమి కేగి విజయుం డాసక్తుఁ డై చంపె శం
బర శార్దూల తరక్షు శల్య చమరీ భల్లూక గంధర్వ కా
సర కంఠీరవ ఖడ్గ కోల హరిణీ సారంగ ముఖ్యంబులన్. 112

క. అచ్చోటఁ బవిత్రము లై, చచ్చిన మృగరాజి నెల్ల జననాథునకుం
[1]దెచ్చిరి పర్వము వచ్చినఁ, జెచ్చెర నరుఁ గొల్చియున్న నేవకు లధిపా! 113

—: సూర్యతనూజ యగు కాళిందిని గృష్ణుండు వరించుట :—

వ. అంత నర్జునుండు, [2]నీరువట్టు గొని డస్సిన, యమునకుం జని, య మ్మహారథు
లయిన నరనారాయణు లందు వార్చి, జలంబులు ద్రావి, యొక్క పులిన ప్రదే
శంబున నుండుచు, 114

ఉ. ఉపగతు లై నయట్టి పురుషోత్తమపార్థులు గాంచి రాపగా
విపుల విలోల నీలతర వీచికలందు శిరోజభార రు
చ్యపహసి తాళిమాలిక నుదంచిత బాలశశి ప్రభాలికన్
దపనుని బాలికన్ మదన దర్పణతుల్య కపోలపాలికన్. 115

వ. కని యచ్యుతుండు పంచిన, వివ్వచ్చుండు చని, యా కన్య కి ట్లనియె. 116

మ. సుదతీ! యెవ్వరిదాన వేమి కొఱ కి చ్చోటన్ బ్రవర్తించె దె
య్యది నీ నామము కోర్కె యెట్టిది వివాహాకాంక్షతోఁ గూడి యా
నదికిన్ వచ్చినజాడ గానఁబడె ధన్యం బయ్యె నీ రాక నీ
యుదయాది స్థితి నెల్లఁ జెప్పు మబలా! యుద్యత్కురంగేక్షణా! 117

వ. అనిన నర్జునునకుఁ గాళింది యి ట్లనియె.

1 దెచ్చి యొసంగిరి మెచ్చుగఁ (తం.వా.) "తాన్నిన్యుఃకింకరా వరాజ్ఞే మేధ్యాశ్వ పర్వ ణ్యుపాగతే" (58-16) 2. నీరు దప్పిగొని డస్సి యమునకుం జనియె (హ.)

మ. నరవీరోత్తమ! యేను సూర్యునిసుతఁ నా పేరు కాళింది భా
స్కర సంకల్పిత [1]గేహమందు నదిలోఁ గంజాక్షు విష్ణుం బ్రభుఁ
వరుగాఁ గోరి తపంబు నేయుదు నొరుఁ వాంఛింపఁ గృష్ణుండు వ
న్యరతిఁ వచ్చి వరించు నంచుఁ బలికెఁ నా తండ్రి నాతోడుతఁ. 119

వ. అనిన విని, ధనంజయుం డా నీలవేణి పలుకులు హరికిం జెప్పిన, విని, సర్వజ్ఞుం డయిన హరియు, హరిమధ్యను రథంబుమీఁద నిడుకొని, ధర్మరాజుకడకుం జని, వారలు కోరిన విశ్వకర్మను రావించి, వారిపురం బతివిచిత్రంబు నేయించె. 120

క. దేవేంద్రుని ఖాండవ మ, ప్పావకునకు నీఁ దలంచి పార్థుని రథికుఁ
గావించి సూతుఁ డయ్యెను, గోవిందుఁడు మఱఁదితోడఁ గూరిమి వెలయఁ.

వ. ఇట్లు నరనారాయణులు సహాయులుగా, దహనుండు ఖాండవవనంబు దహించి, సంతసించి, విజయునకు నక్షయ తూణీరంబులు, నభేద్య కవచంబును, గాండీవ మనియెడి బాణాసనంబును, దివ్యరథంబును ధవళ రథ్యంబులను నిచ్చె. అందు,

ఉ. వాసవసూనుచేఁ దనకు వహ్నిశిఖా జనితోగ్రవేదనల్
పాసినఁ జేసి యొక్కసభఁ బార్థున కిచ్చె మయుండు ప్రీతుఁ డై
యా సభలోనఁ గాదె గమనాగమనంబులఁ గౌరవేంద్రుఁ డు
ల్లాసముఁ బాసి యుండుట జల స్థల నిర్ణయ బుద్ధిహీనుఁ డై. 123

—:శ్రీ కృష్ణుండు కాళింది మిత్రవింద నాగ్నజితి భద్ర లక్షణ యనువారలం బెండ్లాడుట:—

వ. అంతఁ గృష్ణుండు, ధర్మరాజ ప్రముఖుల వీడుకొని, సాత్యకిప్రముఖ సహచరులు గొలువ, మరలి తన పురంబునకుం జనుదెంచి, బంధుజనంబులకుఁ బరమానందంబు నేయుచు, నొక్క పుణ్యదివసంబున శుభలగ్నంబునం గాళిందినిం బెండ్లాడె. మఱియు, నవంతిదేశాధీశ్వరు లయిన విందానువిందులు దుర్యోధనునకు వశు లై, హరికి మేనత్తయైన రాజాధిదేవి కూఁతు రై స తమ చెలియలిని వివాహంబు నేయ నుద్యోగించి, స్వయంవరంబు సాటించిన, 124

క. భూరమణులు సూడఁగ హరి, వీరతఁ జేకొనియె మిత్రవిందను నిత్యా
పూరిత సుజనానందన్, జారు చికురకాంతి విజిత షట్పదబృందఁ. 125

సీ. జననాథ! వినుము కోసలదేశ మేలెడి నగ్నజిత్తను నరనాథుఁ డొకఁడు,
సుమతి ధార్మికుఁడు తత్సుత నాగ్న[2]జితి యను కన్యక గుణవతి గలదు దానిఁ
బెండ్లియాడుటకు నై పృథివీశు లేతెంచి వాఁడి కొమ్ములుగలవాని వీర
గంధంబు సోఁకినఁ గాలుఁద్రిప్పెడివాని నతిమదమత్తంబు లై నవాని

1. గేహనిందు (హ.) 2. జిత్తియఁ (హ.)

తే. గోవృషంబుల నేడింటిఁ గూర్చి తిగిచి
బాహుబలమున నెవ్వఁడు పట్టి కట్టు
నతఁడు కన్యకు వల్లభుం డనిన వానిఁ
బట్టఁజాలక పోదురు ప్రజలు బెగడి. 126

వ. ఇట్లు గోవృషంబుల జయించినవాఁ డ క్కన్యకకు వరుం డనిన, భగవంతుం
డైన హరి విని, సేనాపరివృతుం డై, కోసలపురంబునకుం జనినఁ, గోసలా
ధీశ్వరుండును, హరి నెదురొక్కని. యర్ఘ్యపాద్యాది విధులం బూజించి, పీఠంబు
సమర్పించి ప్రతివందితుం డై యున్నయెడ, 127

క. ఆ రాజకన్య ప్రియమున, నా రాజీవాక్షు మోహనాకారుఁ డ్రిలో
కారాధితుఁ మాధవుఁ దన, కారాధ్యుం డైన నాథుఁ డని కోరె నృపా! 128

వ. మఱియు, న క్కన్యకారత్నంబు దన మనంబున. 129

ఆ. విష్ణుఁ డవ్యయుండు విభుఁడు కావలె నని
నోఁచినట్టి తొంటి నోముఫలము
సిద్ధ మయ్యె నేనిఁ జేకొనుఁబో నన్నుఁ
జక్రధరుఁడు వైరిచక్ర హరుఁడు. 130

మ. సిరియుం బద్మభవేశ దిక్పతులు ముక్త సేవించి యెవ్వాని శ్రీ
చరణాంభోజ పరాగముల్ శిరములక్త సమ్యగ్గతిం దాల్తు రీ
ధరణీచక్ర భరంబు వాపుటకు నుద్యత్కేళి మూర్తుల్ దయా
పరుఁ డై యెవ్వఁడు దాల్చి నట్టి హరి యె బ్భంగిక్త బ్రవర్తించునో. 131

వ. అని యిట్లు నాగ్నజితి విచారించునెడఁ, గృష్ణుఁ డా రాజుం జూచి, మేఘగంభీర
నినదంబున ని ట్లనియె. 132

క. అన్యుల యాచింపరు రా, జన్యులు సౌజన్యకాంక్షఁ జనుదెంచితి నీ
కన్యక వేఁడెద నిమ్మా, కన్యాశుల్కదుల మేము గాము నరేంద్రా! 133

వ. అనిన రా జిట్లనియె. 134

శా. కన్యం జేకొన నిన్నిలోకముల నీకన్నక్త ఘనుం డైన రా
జన్యం డెవ్వఁడు నీ గుణంబులకు నాశ్చర్యంబునుం బొంది తా
నన్యారంభము మాని లక్ష్మి భవదీయాంగంబునక్త నిత్య యై
ధన్యత్వమ్మును జెందియున్నది గదా తాత్పర్య సంయుక్త యై. 135

శా. చంచత్ గోవృష సప్తకంబుఁ గడిమిఁ జైరించి యెవ్వాఁడు భం
జించుఁ వానికిఁ గూఁతు నిత్తు నని యేఁ జీరించినఁ వైభవో
దంచత్ గర్వులు వచ్చి రాజతనయుల్ తత్పావ శృంగాహతిన్
గించిత్కాలము నోర్వ కేఁగుదు రనిఁ గేడించి భిన్నాంగు లై. 136

శా. ఉష్ణాంశుండు తమంబుఁ దోలుక్రియ నీ వుగ్రాహవ క్షోణిలోఁ
గృష్ణా! వైరులఁ దోలినాఁడవు రణక్రీడా విశేషంబులన్
నిష్ణాతుండవు సప్త గోవృషములఁ నేఁ డాజి భంజించి రో
చిష్ణుత్వంబున వచ్చి చేకొనుము మా శీతాంశుబింబాననన్. 137

వ. అని నగ్నజిత్తు తనకూఁతు వివాహంబునకుం జేసిన సమయంబు చెప్పిన విని,

చ. కనియె నఘారి వత్స బక కంస విదారి ఖలప్రహారి దా
ఘనతర కిల్బిషంబుల నగణ్య భయంకర పౌరుషంబులఁ
సునిశిత శృంగ నిర్ధళిత శూరసమూహ ముఖామిషంబులఁ
హనన గుణోన్మిషంబుల మహాపరుషంబుల గోవృషంబులన్. 139

ఉ. చేలము చక్కఁ గట్టుకొని చిత్రగతిన్ వడి నేడుమూర్తు లై
బాలుఁడు దారురూపములఁ బ్రెడు కెవడిఁ బటి వీరశా
ర్దూలుఁడు గ్రుద్ది నేలఁ బడఁద్రోచి మహోద్ధతిఁ గట్టి యాడ్చె భూ
పాలకు లెల్ల మెచ్చ వృషభంబులఁ బర్వతసన్నిభంబులఁ. 140

వ. ఇట్లు వృషభంబుల నన్నింటినిం గట్టి యాడ్చినం జూచి, సంతసించి,హరికి నగ్న
జిత్తు నాగ్నజితి నిచ్చిన, విధివత్ప్రకారంబునం బెండ్లియయ్యె. ఆ [1]రాజసుందరు
లానందంబునుం బొందిరి. ఆ సమయంబున, బ్రాహ్మణాశీర్వాదంబులును, గీత
పటహ శంఖ కాహళ భేరీ మృదంగ నినదంబులును జెలంగె. అంత నా కోసలేం
ద్రుండు దంపతుల రథారోహణంబు నేయించి, పదివేల ధేనువులును, విచిత్రాం
బరాభరణ భూషితలైన యువతులు మూఁడువేలును, దొమ్మిదివేల గజంబులును,
గజంబులకు శతగుణంబు లైన రథంబులును, రథంబులకు శతగుణంబు లైన
హయంబులును, హయంబులకు శతగుణాధికం బైన భటసమూహంబును నిచ్చి
పుత్తెంచిన, వచ్చునప్పుడు, 141

ఉ. భూతి యెలర్పఁ గోసలుని పుత్రికకై చనుదెంచి తొల్లి యాఁ
బోతులచేత నోటువడి పోయిన భూపతు లెల్ల మాధవుం
డా తరుణిఁ వరించుట చరావళిచే విని త్రోవ నైన్యసం
ఘాతముతోడఁ దాఁకి రరిగర్వ విమోచనుఁ బద్మలోచనుఁ. 142

1. రాజపత్న్యః. (58-48)

ఉ. [1]దండినిరాజు లెల్ల హరిఁ దాఁకిన నడ్డము వచ్చి వీఁకతో
ఖండనభూమియందుఁ దన బాంధవు లెల్లను సన్నుతింపఁగా
గాండివ చాపముక్త విశిఖంబుల వైరుల నెల్లఁ జంపెఁ నా
ఖండలనందనుండు శశకంబుల సింహము చంపుకైవడిన్. 143

వ. ఇట్లు హరి, నాగ్నజితిం బెండ్లియాడి, యరణంబులు పుచ్చుకొని, ద్వారకానగ
రంబునకు వచ్చి, సత్యభామతోఁ గ్రీడించుచుండె. మఱియును, 144

మ. జనవంద్య †శ్రుతకీర్తిసంద్యఁ దరుణిన్ సందర్శన క్షోణిపా
ద్యనుజన్ మేనమఱందలిన్ విమల లోలాపాంగఁ [2]గైకేయ ని
ద్ధ న యోన్నిద్రఁ బ్రపూర్ణ సద్గుణ సముద్రన్ భద్ర నక్షుద్ర నా
వనజాతాక్షుఁడు పెండ్లియాఁడె సహితవ్రాతంబు భీతిల్లఁగన్. 145

వ. మఱియును. 146

చ. అమరులఁ బాఱఁదోలి భుజగాంతకుఁ డైన ఖగేశ్వరుండు ము
న్నమృతముఁ దెచ్చు కైవడి మదాంధుల రాజుల నుక్కడించి యా
కమలదళాయతేక్షణుఁడు గైకొని తెచ్చెను భద్రకన్యకన్
సమద మృగేక్షణన్ నయవిచక్షణ లక్షణఁ బుణ్యలక్షణన్. 147

వ. ఇట్లు హరికి రుక్మిణియు, జాంబవతియు, సత్యభామయు, కాళిందియు, మిత్ర
విందయు, నాగ్నజితియు, భద్రయు, మద్రరాజనందన యైన లక్షణయును ననఁగ
నెనమండ్రు భార్య లై రి. మఱియు నరకాసురుని వధియించి, తన్నిరుద్ధ కన్యల,
షోడశ సహస్ర సంఖ్యల రోహిణి మొదలయినవారిం బరిగ్రహించె. అనిన విని,

అధ్యాయము — ౫౯

క. ధరకుం బ్రియనందనుఁ దగు, నరకుని హరి యేల చంపె నరకాసురుఁ డా
వరకుంతల లగు చామీ, కర కుంభస్తనుల నేల కారలఁ బెట్టెన్. 149

వ. అనిన నరేంద్రునకు మునీంద్రుఁ డిట్లనియె. నరకాసునిచేత సదితి కర్ణకుండల
ములును, వరుణుని ఛత్రంబును, మణిపర్వత మనియెడు నమరాద్రిస్థానముం
గొలుపడుటయును, నింద్రుఁడు వచ్చి, హరికిఁ బిన్నవించిన, హరి నరకాసుర
వధార్థంబు గరుడవాహనారూఢుం డయి చను సమయంబున హరికిఁ సత్యభామ
యిట్లనియె 150

---

1. దండినరాతులెల్ల (ఎం.వా.)
† "శ్రుతకీర్తే స్సుతాం భద్రా ముపయేమే పితృష్వసుః
కైకేయాం భ్రాతృభిర్దత్తాం కృష్ణస్సంవర్ధనాదిభిః" (58-56)
2. కైకేయి (తం.వా.); నం, దని యోగీంద్ర సమూహ సన్నుతి సముద్ర (చ.)

—:శ్రీకృష్ణుఁడు సత్యభామతోఁ గూడి మురాసుర నరకాసురుల వధించుట:—

శా. దేవా! నీవు నిశాటసంఘముల నుద్దీపించి చెండాడ నీ
ప్రావీణ్యంబులు చూడఁగోరుదుఁ గదా ప్రాణేశ! మన్నించి నన్
నీ వెంటం గొనిపొమ్ము నేఁడు కరుణన్ నేఁ జూచి యేతెంచి నీ
దేవీ[1]సంఘము కెల్లఁ జెప్పుదు భవద్దీప్త ప్రతాపోన్నతుల్. 151

వ. అనినఁ బ్రాణవల్లభకు వల్లభుం డిట్లనియె. 125

సీ. సమద పుష్పంధయ ఝంకారములు గావు భీషణ కుంభీంద్ర బృంహితములు
వాయు నిర్గత పద్మవన రేణువులు గావు తురగ రింఖా ముఖోద్ధూత రజము
లాకీర్ణ జలతరంగాసారములు గావు శత్రు ధనుర్ముక్త సాయకములు
కలహంస సారస కాసారములు గావు దనుజేంద్ర సైన్య కదంబకములు

తే. కమల కల్హార కుసుమ సంఘములు గావు
చటులరిపు శూల ఖడ్గాది సాధనములు
కన్య! నీవేడ రణరంగగమన మేడ
వత్తు వేగమ నిలువుము వలదు వలదు. 153

వ. అనినం బ్రియునకుఁ బ్రియంబు జనియింప డగ్గజీ. 154

ఉ. దానవు లైననేమి మఱి దైత్యసమూహము లైన నేమి నీ
మానిత బాహుదుర్గముల మాటున నుండఁగ నేమి శంక నీ
తో నరుదెంతు నంచుఁ గరతోయజముల్ ముకుళించి మ్రొక్కినన్
మ్మానిని దన్ను భర్త బహుమాన పురస్సరదృష్టిఁ జూడఁగన్. 155

వ. ఇట్లు మ్రొక్కిన, సత్యభామను గరకమలంబులం గ్రుచ్చియెత్తి, తోడ్కొని, గరుడారూఢుం డై, హరి, గగనమార్గంబునం జని, గిరి శస్త్ర సలిల దహన పవన [2]దుర్గమం బై, మురాసుర పాశపరివృతం బైన ప్రాగ్జ్యోతిషపురంబు డగ్గజీ. 156

మ. గదచేఁ బర్వతదుర్గముల్ శకలముల్ గావించి సత్తేజిత
ప్రదర శ్రేణుల శస్త్రదుర్గచయముల్ భంజించి చక్రాహతిన్
జెదరన్ వాయు జలాగ్ని దుర్గముల నిశ్శేషంబులం జేసి భీ
ప్రదుఁ డై వాలునఁ ద్రుంచెఁ గృష్ణుఁడు ముర ప్రచ్ఛన్న పాశంబులన్. 157

వ. మఱియును. 158

1. సంహతి (తం.వా.) 2. దుర్గంబై (హ.)

శా. ప్రాకారంబు గదాప్రహారముల నుత్పాటించి యంత్రంబులన్
నాకారాతుల మానసంబులను భిన్నత్వంబు నొందించి య
స్తోకాకారుఁడు శౌరి యొత్తె విలయోద్భూతాభ్ర నిర్ఘాత రే
ఖా కాఠిన్యముఁ బాంచజన్యము విముక్త ప్రాణిచైతన్యముఁ, 159

వ. అంత లయకాలకాలాభ్ర గర్జనంబుపగిది నొప్పు నమ్మహాధ్వని విని, పంచశిరుం డైన మురాసురుండు, నిదుర సాలించి, యావులించి, నీల్గి, లేచి, జలంబులు వెడలి వచ్చి, హరిం గని, [1]ప్రళయకాల కీలి కైవడి మండుచు, దుర్నిరీక్షుం డై, కరాళించుచుం, దన పంచముఖంబులం బంచభూతమయం బైన లోకంబులు క్రమింగ నప్పళించు చందంబునం గదిసి, యాభీల కీలాజటాలం బగు భూలంబున గరుడని వైచి, భూనభోంతరంబులు నిండ నార్చుచు, 160

క. దురదురఁ బరువిడి బిరుసున, హరి! హరి! నిలు నిలువు మనుచు నసురయుఁ గదిసెన్
మురమురదివిజుల హృదయము, మెరమెర యిదె యణఁగు ననుచు మెఱసెన్ హరియున్. 161

వ. అప్పుడు, 162

క. గరుడనిపైఁ బడవచ్చిన, మురభూలము నడుమ నొడిసి ముత్తునియలుగాఁ
గరముల విటిచి ముకుందుఁడు, మురముఖముల నిశిత విశిఖములు వడిఁజొనిపెన్.

మ. గద వేనెఁ మురదానవుండు హరిపైఁ గంసారియున్ దద్గదఁ
గదచేఁ ద్రుంచి సహస్రధాగములుగాఁ గల్పించె నాలోన వాఁ
డెదు రై హస్తము లెత్తికొంచు వడి రా నీక్షించి లీలాసమ
గ్ర దశన్ వాని శిరంబు లైదును వడిన్ ఖండించెఁ జక్రాహతిన్. 164

వ. ఇట్లు శిరంబులు చక్రి చక్రధారాచ్ఛిన్నంబు లైన, వజ్రి వజ్రధారా దళిత శిఖరం బై కూలెడి శిఖరిచందమున, మురాసురుండు జలంబులందు గూలిన, వాని సూనులు జనకవధ జనిత శోకాతురు లై, జనార్దను మర్దింతు మని, రణకుర్దనం బునఁ దామ్రుండు, నంతరిక్షుండు, శ్రవణుండు, విభావసుండు, వసుండు, నభస్వం తుండు, నరుండు నన నేడ్వురు యోధులు సక్రోధులై, కాలాంతక చోదితం బైన ప్రళయపవన సప్తకంబుభంగి నరకాసుర ప్రేరితు లై, రయంబున [3]పీఠుండనియెడు దండనాథు బురస్కరించుకొని, పటుతెంచి, హరిం దాఁకి, శర శక్తి గదా ఖడ్గ కరవాల శూలాది సాధనంబులు ప్రయోగించిన, 165

1. ప్రళయకాల భూలి కైవడి (ద.) 2. భూతమయుండై (హ.) 3. సైరికేయుం డనియెడు (హ.)

ఉ. ఆ దనుజేంద్రయోధ వివిధాయుధ సంఘము నెల్ల నుగ్రతన్
మేదినిఁ గూల నేయుచు సమిద్ధ నిరర్గళ మార్గణాళిఁ గ్రగ్
వ్యాదకులాంతకుం డసుర హస్త భుజానన కంఠ జానుజం
ఘాదులఁ ద్రుంచివైచెఁ దిలలంతలు ఖండములై యిలం బడన్. 166

వ. మఱియు హరి శరజాల చక్ర నిహతులై, తనవారలు మడియుటకు వెఱఁగు పడి, రోషించి, గరుడగమనుని దూషించి, తన్ను భూషించుకొని, సరకు నేయక, నరకుండు వర కుండలప్రముఖాభరణ విభూషితుండై, దాన సలిలధారా సిక్త గండంబులును, మహోద్దండ భుండాదండంబులును నైన వేదండంబులు తండతండంబులై నడవ, వెడలి, భండనంబునకుం జని. 167

మ. బలవంతుండు ధరాసుతుండు గనె భుంభ ద్రాజబింబోపరి
స్థల శంపాన్విత మేఘమో యన ఖగేంద్ర స్కంధపీఠంబుపై
లలనారత్నముఁ గూడి సంగర కథాలాపంబులం జేయు ను
జ్జ్వల నీలాంగుఁ గన న్నిషంగుఁ గుహనా[1]చంగున్ రణాభంగునిన్, 168

వ. కని కలహంబునకు నరకాసురుండు గమకింపం దమకింపక, విలోకించి, సంభ్రమంబున. 169

—: సత్యభామ నరకాసురునితో యుద్ధము చేయుట :—

శా. వేణిం జొల్లెము వెట్టి సంఘటిత నీవీబంధులై భూషణ
శ్రేణిం దాల్చి ముఖేందుమండల మరీచీజాలముల్ పర్వఁగాఁ
బాణిం బయ్యెద జక్కఁగాఁ దుటిమి భుంభద్వీరసంరంభులై
యేణీలోచన [2]లేచి నిల్చెఁ దన ప్రాణేశాగ్ర భాగంబునన్. 170

క. జన్యంబున దనుజుల దౌ,ర్జన్యము లుడుపంగఁ గోరి చనుదెంచిన సౌ
జన్యవతిఁ జూచి యదురా, జన్యశ్రేష్ఠుండు సరస సల్లాపములన్. 171

క. లేమా ! దనుజులఁ గెలువఁగ, లేమా నీ వేల గణఁగి లేచితి విటు రా
లే మాను మాన వేనిన్, లేమా విల్లందుకొనుము లీలం గేలన్. 172

వ. అని పలికి. 173

క. హరిణాక్షికి హరి యొసఁగెను, సురనిక రోల్లాసనమును శూర కఠోరా
సుర సైన్య త్రాసనమును, బరగర్వ నిరాసనమును బాణాసనమున్. 174

1. సంగున (ఢ.) 2. లేచివచ్చి (హ.)

శా. ఆ విల్లంది బలంబు నొంది తదగణ్యానంత తేజోవిశే
షావిర్భూత మహా ప్రతాపమున వీరాలోక దుర్లోక యై
తా వేగన్ సగుణంబు చేసె ధనువుం దన్వంగి దైత్యాంగనా
గ్రీవాసంఘము నిర్గుణంబుగ రణక్రీడా మహోత్కంతతోన్. 175

క. నారి మొరయించె రిపునే, నా రింఖణ హేతు వైన నాదము నిగుడన్
నారీమణి బలసంప, న్నారీభాదికము మూర్ఛ నంద నరేంద్రా! 176

సీ. సౌవర్ణ కంకణ ఝణఝణ నినదంబు శింజినీరవముతోఁ జెలిమి సేయఁ
దాటంక మణిగణ ధగధగ దీప్తులు గండమండల రుచుల్ గప్పికొనఁగ
ధవళతరాపాంగ ధళధళ రోచులు బాణజాల ప్రభాపటలి నణఁప
శరపాత ఘుమఘుమ శబ్దంబు పరిపంథి సైనిక కలకల స్వనము లుడుప

తే. వీర శృంగార భయ రౌద్ర విస్మయములు
గలసి భామిని యయ్యెనో కాక యనఁగ
నిషువుఁ దొడుగుట విడుచుట యేయు టెల్ల
నెఱుఁగరాకుండ నని సేసె నిందువదన. 177

మ. పరుఁ జూచున్ వరుఁ జూచు నొంప నలరింపన్ రోష రాగోదయా
విరత భ్రూకుటి మందహాసములతో వీరంబు శృంగారమున్
జరగన్ గన్నులఁ గెంపు సొంపు బరఁగన్ జండాస్త్ర సందోహమున్
సరసాలోక సమూహమున్ నెఱపుచున్ జంద్రాస్య హేలాగతిన్. 178

మ. అలినీలాలక చూడ నొ ప్పెసఁగెఁ బ్రత్యాలీఢ [2]పాదంబుతో
నలిఁ స్వేద వికీర్ణకాలకలతో నాకర్ణికానీత స
ల్లలిత జ్యా నఖపుంఖ దీధితులతో లక్ష్యావలోకంబుతో
వలయాకార ధనుర్విముక్త విశిఖ వ్రాతాహతారాతి యై. 179

సీ. బొమ్మ పెండ్లిండ్లకుఁ బో నొల్ల నను బాల రణరంగమున కెట్లు రాఁ దలంచె
మగవారిఁ గనినఁ దా మఱుఁగు కేఁగెడు నింతి పగవారి గెల్వ నేపగిదిఁ [3]జాలెఁ
బసిఁడి యుయ్యల లెక్క భయమందు భీరువు ఖగపతి స్కంధమే కడిఁది నెక్కె
సఖుల కోలాహల స్వనము లోర్వని కన్య పటహ భాంకృతుల కెబ్బంగి నోర్చె

1. శిఖా (క.) 2. మానంబులో (హ.) 3. ఁజూచె (తం.వా.

ఆ. నీలకంఠములకు నృత్యంబుఁ గఱపుచు
నలసి తలఁగిపోవు నలరుఁబోణి
యే విధమున నుండె నెలమి నాలీఢాది
మానములను రిపుల మాన మణఁప. 180

సీ. వీణెఁ జక్కఁగ బట్ట వెర వెఱుంగని కొమ్మ బాణాసనం బెట్లు పట్టనేర్చె
[1]ప్రాఁకున దీఁగెఁ గూర్పంగ నేరని లేమ గుణము నేక్రియ [2]ధనుష్కోటి గూర్చె
[3]సరము ముత్యము గ్రువ్వఁజాలని యబల యే నిపుణత సంధించె నిశితశరము
చిలుకకుఁ బద్యంబు చెప్పనేరని తన్వి యస్త్రమంత్రము లెన్నఁ డభ్యసించెఁ

ఆ. బలుకు మనినఁ బెక్కు పలుకని ముగుద యే
గతి నొనర్చె సింహగర్జనములు
ననఁగ మెఱనెఁ ద్రిజగదభిరామ గుణధామ
[4]చారు చికురసీమ సత్యభామ. 181

శా. జ్యావల్లీ ధ్వని గర్జనంబుగ సురల్ సారంగయూథంబుగా
నా విల్లింద్రశరాసనంబుగ సరోజాక్షుండు మేఘంబుగాఁ
దా విద్యుల్లతభంగి నింతి సురజి ద్ధావాగ్ని మగ్నంబుగాఁ
బ్రావృట్కాలము సేసె బాణచయ మంభశ్శీకరశ్రేణి గాఁ. 182

సీ. రాకేందుబింబ మై రవిబింబ మై యొప్పు నీరజాతేక్షణ నెమ్మొగంబు
కందర్పకేతు వై ఘన ధూమకేతు వై యలరుఁ బూఁబోణి చేలాంచలంబు
భావజు పరిధి యై ప్రళయార్కు పరిధి యై మెఱయు నాకృష్ట మై మెలఁత చాప
మమృతప్రవాహ మై యనల సందోహ మై తనరారు నింతి సందర్శనంబు

ఆ. హర్షదాయి యై మహారోష దాయి యై
[5]పరఁగు ముద్దరాలి బాణవృష్టి
హరికి నరికిఁ జూడ నందంద శృంగార
వీరరసము లోలి విస్తరిల్ల. 183

వ. ఇవ్విధంబున. 184

క. శంపాలతాభ బెడిదపు, టంపఱిచే ఘోర దానవానీకంబుల్
పెంపఱి సన్నాహంబుల, సొంపఱి భూసుతుని వెనుకఁ జొచ్చెఁ విచ్చెఁ. 185

1. ప్రాకున (క.) 2. ధనుఃకోటి (తం.వా.) 3. సరవి (తం.వా.) 4. చారు సత్యభామ (తం.వా.) 5. పఱచు (హ.)

వ. ఆ య్యవసరంబునం గంససంహారి, మనోహారిణిం జూచి, సంతోషకారియుం, గరుణా రసావలోకన ప్రసారియు, మధురవచన సుధారస విసారియుఁ, దదీయ సమరసన్నాహ నివారియు నై యి ట్లనియె. 186

క. కొమ్మా! దానవనాథుని, కొ మ్మాహవమునకుఁ దొలఁగె గురువిజయముఁ గై
కొమ్మా మెచ్చితి నిచ్చెదఁ, గొ మ్మాభరణములు నీవు గోరిన వెల్లన్. 187

వ. అని పలికి, సమ్మానరూపంబులును, మోహనదీపంబులును, దూరీకృత చిత్త విక్షేపంబులు నైన సల్లాపంబులం గళావతిం దద్దయుఁ బెద్దఱికంబు చేసి, తత్కర కిసల యొల్లసిత బాణాసనంబు మరల నందుకొనియె. అప్పుడు సురవైరి, మురవైరి కి ట్లనియె. 188

క. మగువ మగవారి ముందఱి, మగతనములు సూప రణము మానుట నీకుఁ
మగతనము గాదు దనుజులు, మగువల దెసఁ జనరు మగలమగ లగుట హరీ!

వ. అనిన హరి యి ట్లనియె. 190

క. నరకా! ఖండించెద మ, త్కర కాండాసన విముక్త ఘనశరముల భీ
కరకాయు నిన్ను సుర కి, న్నరకాంతలు సూచి నేఁడు నందముఁ బొందన్.

వ. అని పలికి, హరి నరకాసుర యోధులమీదఁ శతఘ్ని యను దివ్యాస్త్రంబుఁ బ్రయోగించిన, నొక్కవసునను వార లందఱు మహావ్యథం జెందిరి. మఱియును,

మ. శరవిచ్ఛిన్న తురంగ మై పటు గదా సంభిన్న మాతంగ మై
యురు చక్రాహత వీర మధ్య పద బాహు స్కంధ ముఖ్యాంగ మై
సురభిత్రైన్యము దైన్యముం బొరయుచున్ శోషించి హైన్యంబుతో
హరి మ్రోలన్ నిలువంగ లేక పఱిచెన్ హా హా నినాదంబులన్. 193

వ. అప్పుడు[1] 194

ఆ. మొనసి దనుజయోధ ముఖ్యులు నిగుడించు
శస్త్ర సముదయముల జనవరేణ్య!
మురహరుండు వరుస మూఁడేసి కోలల
ఖండితంబు చేసె గగనమందు. 195

క. వెన్నుని సత్యను మోచుచుఁ, బన్నుగఁ బద నఖర చంచు పక్షాహతులన్
భిన్నములు సేసె గరుడుఁడు, పన్నిన గజసముదయములఁ బౌరవముఖ్యా! 196

1. కదనమందు (త.వా.)

వ. మఱియు, విహగరాజ పక్షవిక్షేపణ సంజాత వాతంబును నైరింపజాలక, హత శేషం బైన నైన్యంబు పురంబు సొచ్చుటం జూచి, నరకాసురుండు, మున్ను వజ్రాయుధంబు దిరస్కరించిన తన చేతి శక్తిం గొని, గరుడుని వైచె.అతండును విరులదండ వ్రేటునఁ జలింపని మదోద్దండం బగు వేపండంబునుం బోలి విలసిల్లె. అ య్యవసరంబున గజారూఢుం డై, కలహరంగంబున, 197

మ. సమదేభేంద్రము నెక్కి భూమిసుతుఁ డా చక్రాయుధుఁ వైవ భూ
లము చేఁబట్టిన నంతలోన రుచిమాలా భిన్న ఘోరాసురో
త్తమచక్రం బగు చేతి చక్రమున దైత్యధ్వంసి ఖండించె ర
త్నమయోదగ్ర [1]కిరీట కుండల సమేతం బైన తన్మూర్ధమున్. 198

శా. ఇల్లాలం గిటి యైన కాలమున మున్నే నంచు ఘోషింతు వో
తల్లీ ! నిన్నుఁ దలంచి యైన నిచటం దన్నుం గృపఁ గావఁడే
చెల్లంబో ! తలఁ ద్రెంచె నంచు నిల నాక్షేపించు చందంబునన్
ద్రెళ్ళం జప్పుడుగాఁగ భూమిసుతుఁ డుద్దీప్తాహవ క్షోణిపై. 199

క. కంటిమి నరకుఁడు పడఁగా, మంటిమి నేఁ డనుచు వెస నమర్త్యులు మునులున్
మింటన్ బువ్వులుఁ గురియుచుఁ, బంటింపక పొగడి రోలిఁ బద్మదళాక్షా. 200

వ. అంతట, భూదేవి వాసుదేవుని దగ్గఱ నేతెంచి, జాంబూనద రత్నమండితం బైన కుండలంబులును, వై జయంతి యను వనమాలయును, వరుణదత్తం బైన సిత చ్ఛత్రంబును, నొక్క మహారత్నంబును సమర్పించి, మ్రొక్కి, భక్తితాత్పర్యం బులతోడం గరకమలంబులు ముకుళించి, విబుధవందితుండును, విశ్వేశ్వరుండును నైన దేవదేవుని నిట్లని వినుతించె. 201

—:భూదేవి శ్రీకృష్ణుని స్తుతించుట:—

సీ. అంభోజనాభున కంభోజనేత్రున కంభోజ [2]నిలయా సమన్వితునకు
నంభోజపదున కనంతశక్తికి వాసుదేవునకును దేవదేవునకును
భక్తులు గోరినభంగి నే రూపైనఁ బొందువానికి నాదిపురుషునకును
నఖిలనిదాన మై యాపూర్ణ విజ్ఞాన మైనవానికిఁ బరమాత్మునకును

ఆ. ధాతఁ గన్న మేటితండ్రికి నజునికి
నీకు వందనంబు నే నొనర్తు
నిఖిల భూతరూప ! నిరుపమ ! యాశ ! ప
రాపరాత్మ మహిత ! యమితచరిత !

1. విమూత్న (తం.వా.) 2. మాలా (తం.వా.)

వ. దేవా! నీవు లోకంబులు సృజియించుటకు రజోగుణంబును, రక్షించుటకు సత్వ
గుణంబును, సంహరించుటకుఁ దమోగుణంబును ధరియించు కాలమూర్తివి.
ప్రధానపూరుషుండవు, పరుండవు నీవ. నేనును, వారియు, వహ్నియు, ననిలుఁడు,
నాకాశము, భూతతన్మాత్రలును, నింద్రియంబులును, దేవతలును, మనంబును,
గర్తయును, మహత్తత్త్వంబును, జరాచరం బయిన విశ్వంబును, నద్వితీయుండ
వయిన నీ యండ సంభవింతుము. 203

చ. దయ నిటు చూడుమా! నరకద్వైత్యుని బిడ్డఁడు వీఁడు నీదెసన్
భయమున నున్నవాఁడు గడు బాలుఁ డనన్యశరణ్యుఁ డార్తుఁ డా
శ్రయరహితుండు తండ్రిక్రియ శౌర్యము నేరఁడు నీ పదాంబుజ
ద్వయిఁ బొడగాంచె భక్తపరతంత్ర సువీక్షణ, దీనరక్షణా! 204

వ. అని యిట్లు భూదేవి భక్తితోడ హరికి నమస్కరించి, వాక్కుసుమంబులఁ
బూజించిన, నర్చితుం డై భక్తవత్సలుం డయిన పరమేశ్వరుండు నరకపుత్రుం
డయిన భగదత్తున కభయం బిచ్చి, సర్వసంపద లొసంగి, నరకాసుర
గృహంబు ప్రవేశించి యందు, 205

—:శ్రీకృష్ణుండు పదాఱువేల కన్నియల వరించి దేవలోకమునకుఁ బోయి
పారిజాతమును దెచ్చుట:—

ఉ. రాజకులావతంసుఁడు పరాజితకంసుఁడు సొచ్చి కాంచె ఘో
రాజుల రాజులక్ బటుశరాహతి నొంచి ధరాతనూజుఁ డు
త్తేజితశక్తిఁ దొల్లిఁ జెఱ దెచ్చిన వారిఁ బదాఱువేల ధా
త్రీజనమాన్యలక్ గుణవతీ వ్రత ధన్యల రాజకన్యలక్. 206

మ. కని రా రాజకుమారికల్ పరిమళ [1]కౌతూహలాక్రాంత లై
దనుజాధీశ చమూవిదారు నతమందారుక్ శుభాకారు నూ
తన శృంగారు వికారదూరు సుగుణాధారుక్ మృగీలోచనా
జన చేతోధన చోరు రత్నమకుట స్ఫారుక్ మనోహారునిక్. 207

వ. కని యతని సౌందర్య గాంభీర్య చాతుర్యాది గుణంబులకు మోహించి, తమ
కంబులు జనియింప, ధైర్యంబులు సాలించి, సిగ్గులు వర్జించి, పంచశర సంచలిత
హృదయ లై, దై వయోగంబునం బరాయత్తంబు లై స చిత్తంబుల నమ్మత్త
కాశినులు తత్తరంబున మనోజుఁ డుత్తలవెట్ట, నతండు దమకుఁ బ్రాణవల్లభుం
డని వరియించి, 208

1. కౌతుహలక్రాంతలై (క.)

ఉ. పాపపు రక్కసుండు చెఱపట్టె నటంచుఁ దలంతు మెప్పుడుఁ
[1]బాపుఁడె ! వీని ధర్మమునఁ బద్మదళాక్షునిఁ గంటి [2]మమ్మ ! ము
న్నీ పురుషోత్తముం గదియ నేమి వ్రతంబులు చేసినారమో
యా పరమేష్ఠి పుణ్యుఁడు గదమ్మ ! హరిఁ మముఁ గూర్చె నిచ్చటఁ. 209

క. ఉన్నతి నీతఁడు గౌఁగిట, [3]మన్నింపం గనిన బ్రతుకు మానిని మనలో
ము న్నేమి నోము నోఁచెనొ, సన్నుతమార్గముల విపిన జల దుర్గములఁ. 210

క. విన్నారమె యీ చెలువము, కన్నారమె యిట్టి శౌర్యగాంభీర్యంబుల్
మన్నార మింతకాలము, గొన్నారమె యెన్నఁ డైనఁ గూరిమి చిక్కఁ. 211

సీ. వనజాక్షి ! [4]నేఁగన్క వైజయంతిక నైనఁ గదిసి వ్రేలుదుఁ గదా కంఠమందు
బింబోష్ఠి! [5]నేఁగన్క పీతాంబరమ నైన మెఱసి యుండుదుఁ గదా మేనునిండఁ
గన్నియ ! నేఁగన్క కౌస్తుభమణి నైన నొప్పు చూపుదుఁ గదా యురమునందు
బాలిక! నేఁగన్క పాంచజన్యము నైన మొనసి చొక్కుదుఁ గదా మోవిఁగ్రోలి

ఆ. పద్మగంధి ! నేను బర్హాదామము నైన
చిత్రరుచుల నుందు శిరమునందు
ననుచుఁ బెక్కుగతుల నాడిరి కన్యలు
గములు గట్టి గరుడగమనుఁ జూచి. 212

శా. భూనాథోత్తమ కన్యకల్ వరుస నంభోజాతనేత్రుండు న
న్నే నవ్వేఁ దగఁ జూచె డగ్గటియె వర్ణించెఁ వివేకించె స
న్మానించెఁ గరుణించెఁ బే రడిగె సన్మార్గంబుతోఁ బెండ్లియా
నేనే చక్రికి దేవి నంచుఁ దమలో [6]నిర్ణీత లై రందఱుఁ. 213

వ. అని బహువిధంబులం దమతమ మన్ననలకు నున్విళ్లూరు కన్నియలం, బదాఱు వేల, ధవళాంబరాభరణ మాల్యానులేపనంబు లొసంగి, యందలంబుల నిడి, వారలను నరకాసుర భాండాగారంబులం గల నానావిధంబు లయిన మహాధనంబులను, రథంబులను, తురంగంబులను, ధవళంబు లై, వేగవంతంబు లై, యైరావతకుల సంభవంబు లైన చతుర్దంత దంతావళంబులను, ద్వారకానగరంబునకుం బనిచి, దేవేంద్రుని పురంబునకుం జని, యదితిదేవి మందిరంబు సొచ్చి,

1. పాపుఁడుగాఁడు వానికతఁ బద్మదళాక్షుని(హ.);వీనికతఁ బద్మదళాక్షుని(తం.) 2. మిప్పుడుఁ (హ.) 3. మన్నింపఁగనింక బ్రదుకు (వా.) 4. నేఁగన (చ.); నాలుగుపాదములందును ''గన'' అనియే పాఠము. 5. నే ఘనపీతాంబరము నైన (హ.) 6. నిర్ణేతలై (హ.)

యా పెద్దమ్మకు ముద్దుసూపి, మణికిరణ పటల పరిభావిత భానుమండలంబు లైన కుండలంబు లొసంగి, శచీసమేతుం డైన మహేంద్రునిచేత సత్యభామ తోడం బూజితుం డై, పిదప సత్యభామ కోరిన, నందనవనంబు సొచ్చి, 214

మ. హరి కేలం బెకలించి తెచ్చి భుజగేం ద్రారాతిపై బెట్టి సుం
దర గంధానుగత భ్రమద్ భ్రమర నాదవ్రాతమున్ బల్లవాం
కుర శాఖా ఫలపర్ణ పుష్ప కలికా గుచ్ఛాదికోపేతమున్
గిరిభిత్త్రాతము, బారిజాతము, ద్రిలోకీ యాచకాఖ్యాతమున్. 215

వ. ఇట్లు పారిజాతము హరియించి, యదువల్లభుండు, వల్లభయుం, దానును, విహగవల్లభారూఢుం డై, చనుచున్న సమయంబున, 216

సీ. నరకాసురుని బాధ నలఁగి గోవిందుని కడ కేగి తత్పాదకమలములకుఁ
దన కిరీటము సోఁక దండప్రణామముల్ గావింప నా చక్రి కరుణ నేసి
చనుదెంచి భూసుతు సమయించి తనవారిఁ దన్ను రక్షించుటఁ దలఁప మఱచి
యింద్రుండు బృందారకేంద్రత్వ మదమునఁ బద్మలోచన ! పోకు పారిజాత

ఆ. తరువు విడువు మనుచుఁ దాఁకె నడ్డమువచ్చి
తజీమి సురలు నట్లు దాఁకి రకట !
యెఱుక వలదె నిర్జరేంద్రత కాల్పనే
సురలు తామసమును జూడ నరిది. 217

వ. ఇట్లు తనకు నొడ్డారించి, యడ్డంబు వచ్చిన నిర్జరేంద్రాదుల నిర్జించి, తన పురంబునకుం జని, నిరంతర సురభి కుసుమ మకరంద మాధురీవిశేషంబులకుం జొక్కి, చిక్కక, నాకలోకంబున నుండి వెంట నరుగుదెంచు తుమ్మెదలకు నెమ్మి దలంపుచున్న పారిజాతము నాశ్రితపారిజాతుండై న హరి మహా ప్రేమాభి రామయగు సత్యభామతోఁ గ్రీడించు మహోద్యానంబున సంస్థాపించి, నరకాసురుని యింటం దెచ్చిన రాజకన్య లెంద అందఱకు నన్ని నివాసంబులు గల్పించి, గృహోపకరణంబులు సమర్పించి, 218

చ. అమితవిహారుఁ డీశ్వరుఁ డనంతుఁడు దా నొకనాఁడు మంచి ల
గ్నమునఁ బదాఱువేల భవనంబులలోనఁ బదాఱువేల రూ
పములఁ బదాఱువేల నృపబాలలఁ బ్రీతిఁ బదాఱువేల చం
దముల విభూతి నొందుచు యథావిధితో వరియించె భూవరా! 219

ఉ. దానములందు సమ్మద విధానములం దవలోక భాషణా
హ్వానములందు నొక్కక్రియ నా లలితాంగుల కన్నిమూర్తు లై
తా ననిశంబుఁ గానఁబడి తక్కువ యెక్కువ లేక యుత్తమ
జ్ఞాన గృహస్థ ధర్మమునఁ జక్రి రమించెఁ బ్రపూర్ణకాముఁ డై. 220

క. తరుణులు పెక్కుం డైనను, బురుషుఁడు మనలేఁడు సవతిపోరాటమునఁ
హరి యా బదాఱువేవురు, తరుణులతో సమత మనియెఁ దక్షిత్వమునఁ. 221

శా. ఎన్నే భంగుల యోగ మార్గముల బ్రహ్మేంద్రాదు లీక్షింపుచుఁ
ము న్నే దేవునిఁ జూడఁ గానక తుదిఁ మోహింతు రా మేటి కే
విన్నాణంబుననో సతుల్ గృహిణు లై విఖ్యాతి నేవించి ర
చ్చిన్నాలోకన హాస భాషణ రతి శ్లేషానురాగంబులఁ. 222

సీ. ఇంటికి వచ్చిన నెదు రేగుదెంచుచు నానీతవస్తువు లందుకొనుచు
సౌవర్ణ మణిమయాసనములు వెట్టుచుఁ బదములు గడుగుచు భక్తితోడ
సంవాసిత స్నాన జలము లందిచ్చుచు సద్గంధ వస్త్ర భూషణము లొసంగి
యిష్టపదార్థంబు లిడుచుఁ దాంబూలాదు లొసఁగుచు విసరుచు నోజ మెఱసి

తే. శిరము దువ్వుచు శయ్యపైఁ జెలువుమిగుల
నడుగులొత్తుచు దాసీసహస్ర యుక్త
లయ్యుఁ గొలిచిరి దాసు లై హరి నుదారుఁ
దారకాధిప వదనలు దారు దగిలి. 223

శా. నన్నే పాయఁడు రాత్రులం దివములఁ నన్నే కృపం జెందెడిఁ
నన్నే [1]దొడ్డగఁ జూచు వల్లభలలో నాథుండు నా యింటనే
యున్నాఁ డంచుఁ బదాఱువేలుఁ దమలో నూహించి నేవించి రా
యన్నుల్ గాధ పతివ్రతాత్వపరిచర్యా భక్తి యోగంబులఁ. 224

క. ఆ రామలతో నెప్పుడు, పోరాములు చాల నెఱపి పురుషోత్తముఁడున్
గారామునఁ దిరిగెను సౌ, ధారామ లతా సరో విహారముల నృపా ! 225

క. ఏ దేవుఁడు జగముల ను, ద్ధరించును మనుచుఁ జెఱుచుఁ బ్రాభవమున మ
ర్యాదా రక్షణమునకై, యా దేవుం డట్ల మెఱసె యాదవులందున్. 226

అధ్యాయము — ౬౦

—: శ్రీకృష్ణుండు కేళిగృహమందు రుక్మిణీదేవితో విరసోక్తులాడుట :—

వ. అంత నొక్కనాఁడు రుక్మిణీదేవి లోఁగిట, మహేంద్రనీల మరకతాది మణీస్తంభ
వలభి విటంకపటల దేహళీ కవాట విరాజమానంబును, శాతకుంభ కుడ్య గవాక్ష
వేదికా సోపానంబును, విలంబమాన ముక్తాఫలదామ విచిత్ర కౌశేయ వితానం
బును, వివిధ మణి దీపికా విసర విభ్రాజమానంబును, మధుకరకుల కలిత మల్లికా

1. దొడ్డుగ (తం.వా.)

కుసుమ మాలికాభిరామంబును, జాలకరంధ్ర నిర్గత కర్పూరాగరుధూప ధూమంబును, వాతాయన విప్రకీర్ణ శిశిరకరకిరణ స్తోమంబును [పారిజాత [1]ప్రసవామోద పరిమళిత పవన సుందరంబును] నైన లోపలిమందిరంబున శరచ్చంద్ర చంద్రికా ధవళ పర్యంక మధ్యంబున, జగదీశ్వరుండైన హరి, సుఖాసీనుండై యుండ, సఖీజనంబులుం, దానును డగ్గటి కొలిచియుండి, 227

సీ. కుచకుంభములమీఁది కుంకుమతో రాయు హారంబు లరుణంబు లగుచు మెఱయఁ
గరపల్లవము సాఁచి కదలింప నంగుళీయక కంకణప్రభ లావరింపఁ
గదలిన బహురత్న కలిత నూపురముల గంభీరనినదంబు గడలుకొనఁగఁ
గాంచన మణికర్ణికా మయూఖంబులు గండపాలికలపై గంతులిడఁగఁ

తే. గురులు నర్తింపఁ బయ్యెద కొంగు తూల
బోటి చేనున్న చామరఁ బుచ్చుకొనుచు
జీవితేశ్వరు రుక్మిణి చేర సరిగి
వేడ్క లిగురొత్త మెల్లన వీవఁ దొణఁగె. 228

వ. అప్పుడు. 229

ఉ. పతి యే రూపము దాల్చినఁ దదనురూపం బై న రూపంబుతో
సతి తా నుండెను [2]నా సురూపవతి నా చంద్రాస్య నా లక్ష్మి నా
సుతనుఁ రుక్మిణి నా యనన్యమతి నా బుద్ధాంతరంగం గళా
చతురశ్వంబున శౌరి యి ట్లనియెఁ జంచ న్మందహాసంబుతోఁ. 230

మ. బలశౌర్యంబుల భోగ మూర్తి కుల రూప త్యాగ సంపద్గుణం
బుల దిక్పాలురకంటెఁ జైద్యముఖరుల్ పూర్ణుల్ ఘనుల్ వారికిఁ
నెలఁతా ! తల్లియుఁ దండ్రియుఁ సహజుఁడుఁ ని న్నిచ్చినం బోక యీ
బలవద్వీరుల వార్ధిలీనుల మముం బాటింప నీ కేటికిఁ. 231

సీ. లోకుల నడవడిలోనివారము గాము పరులకు మాజాడ బయలుపడదు
బల మదోపేతులు పగగొండ్రు మాతోడ రాజపీఠములకు రాము తఱచు
శరణంబు మాకు నీ జలరాశి సతతంబు నిష్కించనుల మేము నిధులు లేవు
కలవారు చుట్టాలు గారు నిష్కించన జన బంధులము ముక్తసంగ్రహులము

1. వనామోద (తం. వా.); "పారిజాతవనామోద వాయు నోద్యాన శాలినా" (60-5)
2. నట్టి (తం.)

ఆ. గూఢవర్తనులము గుణహీనులము భిక్షు
లైనవారిఁ గాని యాశ్రయింప
మిందుముఖులు దగుల రిటువంటి మముబోఁటి
వారి నేల తగుల వారిజాక్షి! 232

క. సిరియును వంశము రూపును, సరియైన వివాహ సఖ్య సంబంధంబుల్
జరుగును సరిగా కున్నను, జరుగవు లోలాక్షి! యెట్టి సంసారులకుఁ. 233

క. తగ దని యెఱుఁగవు మమ్మునఁ, దగిలితివి మృగాక్షి! దీనఁ దప్పదు నీకుం
దగిన మనుజేంద్రు నొక్కనిఁ దగులుము గుణహీనజనులఁ దగునే తగులఁ. 234

సీ. సాళ్వ జరాసంధ చైద్యాది రాజులు చెలఁగి నిఁ వీక్షింప మలయుచుందు
రది గాక రుక్మి నీ యన్నయు గర్వించి వీర్యమదాంధుఁ డై వెలయుచున్న
వారి గర్వంబులు వారింపఁగా గోరి చెలువ! ని న్నొడిసి తెచ్చితిని గాని
కాంతా తనూజార్థ కాముకులము గాము కామ మోహాదులఁ గ్రందుకొనము

తే. విను ముదాసీనులము క్రియావిరహితులము
పూర్ణులము మేము నిత్యాత్మబుద్ధితోడ
వెలుఁగుచుందుము గృహదీప విధము మెఱసి
నవలతాతన్వి! మాతోడ నవయవలదు. 235

వ. అని యిట్లు భగవంతుం డైన హరి తన్నుఁ బాయక సేవించి ప్రియురాలిం
బట్టపుదేవి ననియెడి రుక్మిణీదర్పంబును నేర్పున నుపసంహరించి, యూరకుండిన,
న మ్మానవతి, యప్రియంబులు నగౌరవంబులు నైన మనోవల్లభు మాటలు
విని, దురంతం బయిన చింతాభరంబున సంతాపంబు నొందుచు, 236

సీ. *కాటుక నెఱయంగఁ గన్నీరు వఱదలై కుచకుంభ యుగళ కుంకుమము తడియ
విడువక వెడలెడి వేఁడి నిట్టూర్పుల లాలితాధర కిసలయము కందఁ
జెలువంబు నెఱిదప్పి చిన్నఁబోవుచు నున్న వదనారవిందంబు వాడు దోఁప
మారుతాహతిఁ దూలు మహిత కల్పకవల్లి వడువున మేఁ వడ వడ వణంకఁ

తే. జిత్త మెరియంగఁ జెక్కుటఁ జెయ్యి చేర్చి
కౌతుకం బేది పదతలాగ్రమున నేల
వ్రాసి పెంపుచు మో మరవాంచి వగలఁ
బొందె మవ్వంబు గందిన పువ్వుఁబోలె. 237

* బండి గోపాలు వ్రాసిన ప్రతిలో ఈ సీసపద్యపు నాలుగవ పాదమునుండి వెలిగందల నారప రాజు కవిత్వ మని యున్నది.

చ. అలికులవేణి తన్ను విభుఁ డాడిన యప్రియభాష లె మ్మెయిఁ
సొలవక కర్ణరంధ్రముల సూదులు సొన్పినరీతి గాఁగఁ బె
బ్బులిరొద విన్న లేడిక్రియఁ బొల్పఱి చేష్టలు దక్కఁ నేలపై
వల [1]నటి వ్రాలెఁ గీ లెడలి వ్రాలిన పుత్తడిబొమ్మ కై వడిఁ. 238

వ. ఇట్లు వ్రాలిన. 239

మ. [2]ప్రణతాత్మ్నాయుఁడు కృష్ణుఁ డంతఁ గదిసెఁ బాష్పావరు [3]ద్ధారుణే
క్షణ విస్రస్త వినూత్న భూషణ దురుక్త క్రూరనారాచ శో
షణ నాలింగిత ధారుణి న్నిజకులాచారై క సద్ధర్మ చా
రిణి విశ్లేషిణి వీతతోషిణిఁ బురంధ్రీగ్రామణిఁ రుక్మిణిఁ. 240

సీ. కని సంభ్రమంబునఁ దనువునఁ దనువుగా ననువునఁ జందనం బల్ల నలఁది
కన్నీరు పన్నీటఁ గడిగి కర్పూరంపుఁ బలుకుబా చెవులలోఁ బాఅనూఁది
కరమొప్ప ముత్యాలసరులు చిక్కఁ డలించి [4]యురమునఁ బొందుగా [4]నిరవుకొలిపి
తిలకంబు నును ఫాలఫలకంబు పైఁ దీర్చి వదలిన భూషణావళులఁ దొడిగి

తే. కమలదళ చారు తాలవృంతమున విసరి
పొలుచు పయ్యెదఁ గుచములఁ బొందుపఱిచి
చిత్త మిగురొత్త నొయ్యన నేదఁ దేర్చి
బిగియఁ గౌఁగిటఁ జేర్చి నెమ్మొగము నిమిరి. 241

తే. నెరులు గల మరునీలంపు టురుల సిరుల
[6]నరులుగొనఁ జాలి నరులను మరులు [7]కొలువు
[8]నిరుల గెలిచిన తుమ్మెద [9]గరులఁ దెగడు
కురుల నులిదీర్చి విరు లిడి కొప్పువెట్టి. 242

క. మురసంహరుఁ డిందిందిర, గరు దనిలచల త్ప్రసూనకలికాంచిత సుం
దరళయ్యఁ జేర్చె భీష్మక. వరపుత్రి [10]న్నుతచరిత్రి [11]వారిజనేత్రిఁ. 243

—: రుక్మిణీదేవి శ్రీకృష్ణలాలిత యై యతని స్తుతించుట :—

వ. ఇట్లు పానుపునం జేర్చి, మృదు మధుర భాషణంబుల ననునయించిన. 244

క. పురుషోత్తము ముఖకోమల, సరసిజ మ య్యిందువదన సవ్రీడా హా
సరుచి స్నిగ్ధాపాంగ, స్ఫుర దవలోకనము లొలయఁ జూ చి ట్లనియెఁ. 245

1. వలవల వ్రాలె (హ.) 2. ప్రణుతాత్మ్నాయుఁడు (హ.) 3. ఈక్షణి, భూషణి, శోషణి (హ.)
4. ఉరవున (వ్రా.ప్ర.) 5. నూలుకొలిపి (హ.) 6. వరులుగొన (హ.) 7. కొలిపి (తం.వా.)
8. ఇరులు (తం.వా.) 9. గఱుల (తం.వా.) 10. చరిత్ర (తం.వా.) 11. నేత్రఁ (తం.వా.)

క. మురహర! దివసాగమ [1]దర, దరవిందదళాక్ష! తలఁప [2]నది యట్టి దగుఁ
నిరవధిక విమలతేజో, వరమూర్తివి [3]భక్తలోక వత్సల! యెందుఁ. 216

తే. సంచిత జ్ఞానసుఖ బలైశ్వర్య శక్తి
[4]లాదిగాఁ గల సుగుణంబు లమరు నీకు
నేను దగుదునె సర్వలోకేశ్వరేశ!
లీలమై [5]సచ్చిదానందశాలి వనఘ! 247

సీ. రూఢిమైఁ బ్రకృతి పూరుష కాలములకు నీశ్వరుఁడ వై భవదీయ చారు దివ్య
లలితకళా కౌశలమున నభిరతుఁడై కడఁగు నీ రూప మెక్కడ మహాత్మ!
సత్త్వాది గుణసముచ్చయ యుక్త మూఢాత్మ నైన యే నెక్కడ ననఘచరిత!
కోరి నీ మంగళ గుణ [6]దానంబు సేయంగఁబడు నని చెందుభీతి

ఆ. నంబునిధి మధ్యభాగమం దమ్మృతఫేన
పటల పాండుర నిభమూర్తి పన్నగేంద్ర
భోగశయ్యను [7]బవ్వళింపుచును దనరు
నట్టి యున్నతలీల దివ్యంబు దలఁప. 248

వ. శబ్ద స్పర్శ రూప రస గంధంబు లనియెడు గుణంబులచేతఁ బరిగ్రహింపఁబడిన మంగళ సుందర విగ్రహుండ వై, యజ్ఞానాంధకార నివారకం బైన రూపంబు గైకొని, భవదీయు లైన సేవకులకు ననుభావ్యుండ వైతి. భవత్పాదారవింద మకరంద రసాస్వాద లోలాత్ము లైన యోగీంద్రుల కైనను భవన్మార్గంబు స్ఫుటంబు గాదు. అట్లగుటంజేసి, యీ మనుజపశువులకు దుర్విభావ్యం బగుట యేమి చెప్ప. అట్టి యీశ్వరుండ వైన నీకు నిచ్చ స్వతంత్రంబు. అదియును నా [8]కభిమతంబు గావున నిన్ను నే ననుసరింతు. దేవా! నీ వకించనుండ వైతేని బలి భోక్త లైన బ్రహ్మేంద్రాదు లెవ్వరికొఱకు బలిసమర్పణంబు చేసిరి. నీవు సమస్త పురుషార్థమయుండ వనియును, ఫలస్వరూపి వనియును, నీయందలి ప్రేమాతిశయంబులంజేసి, విజ్ఞానదీపాంకురంబున నిరస్త సమస్త దోషాంధకారు లై, యిహ సౌఖ్యంబులు విడిచి, భవదీయ దాస సంగమంబె కోరుచుందురు. ఇట్లు నేయనేరక, నిజాధికారాంధకార మగ్నులై, భవత్తత్వంబు దెలిసి, బలి ప్రక్షేపణంబు నేయంజాలక, మూఢులై, సంసారచక్రంబునం బరిభ్రమింతురు. అదియునుం గాక, 249

1. దళదరవింప (క.) 2. యెట్టిదయో (చ.); యట్టిదలే (తం.వా.) 3. నీవ భక్తవత్సల (హ.) 4. భూతిముఖ షడ్గుణంబులఁ బొలుచు నీకు (చ.) పుత్రముఖ...నీకు (క.ప.) 5. లీలను చిదచిదానంద (క.) 6. భూరి (క.చ.ట.ద.) 7. బవళించు పొలుపుదనరు (ప.గ.) 8. నాకధికంబు (హ.)

ఆ. వర ముసీంద్ర యోగివర సురకోటిచే
వర్ణిత ప్రభావ వైభవంబు
గలిగి యఖిలచేతనులకు విజ్ఞాన ప్ర
దుండ వగుదు వభవ! దురితదూర! 250

వ. దేవా! భవదీయ [1]కుటిల భ్రూవిక్షేపోదీరిత కాలవేగంబుచేత విధ్వస్త మంగళ
లగు కమలభవ పాకశాసనాదులం దిరస్కరించి నట్టి మదీయ చిత్తంబున,

చ. నిను వరియించినఁ బెలుచ నీరజలోచన! శార్ఙ్గసాయకా
సన నినదంబులఁ సకల శత్రుధరాపతులఁ జయించి బో
రన పటుకోటిఁ దోలు మృగరాజు నిజాంశము భూరిశక్తిఁ గై
కొనిన విధంబునఁ ననుఁ నకుంఠిత శూరతఁ దెచ్చి తీశ్వరా! 252

ఉ. అట్టి నృపాలకీటముల నాజి నెదుర్పఁగ లేనివాని య
ట్లొట్టిన భీతిమై నిటు పయోధి శరణ్యుఁడ వైతి వింతయుఁ
నెట్టన మాయ గాక యివి నిక్కములే భవదీయ భక్తు లై
నట్టి నరేంద్ర మౌళిమణు లంచిత రాజబుహుల్ ముదంబునఁ. 253

ఆ. విత రాజ్యగరిమ విడిచి కాననముల
నాత్మలందు మీ పదాబ్జయుగము
వలఁతిగాఁగ నిలిపి వాతాంబు పర్ణాశ
నోగ్ర నియతు లగుచు నుందు రభవ! 254

మ. విమల జ్ఞాన నిరూఢు లై న జనముల్ వీక్షింప నీ పాదకం
[2]జ మరంద స్ఫుట దివ్యసౌరభము నాస్వాదించి నిర్వాణ రూ
పము సత్పూరుష వాగుదీరితము శోభా శ్రీ నివాసంబు నౌ
మిము సేవింపక మానవాభముని [3]దుర్మేధాత్మ [4]సేవింతునే. 255

వ. మఱియును, దేవా! భూలోకంబునందును, నిత్య నివాసంబునందుమ, సకల
ప్రదేశంబులందును, జగదీశ్వరుండ వైన నిన్ను నభిమతంబు లై న కామ
రూపంబులు గైకొని, వరియింతును. భవదీయ చరణారవింద మకరందాస్వాదన
చాతుర్య ధుర్య భృంగి యైన కామిని, యతిహేయం బై న త్వక్ శ్మశ్రు రోమ
నఖ కేశంబులచేతఁ గప్పంబడి, యంతర్గతం బై న మాంసాస్థి రక్త క్రిమి విట్కఫ

1. కుపితభ్రూ (క.చ.గ.జ.ద.) 2. జములఁ బ్రస్ఫుటమైన (క.ప.) 3. దుర్మేధాంధు (హ.) 4. సేవింతురే (ఖం.వా.)

పిత్త వాతంబులం గల జీవచ్ఛవం బైన నరాధముని మూఢాత్మ యై కామించునే?
అదియునుం గాక. 256

సీ. నీరదాగమ మేఘ నిర్యత్ పయఃపాన చాతకం బేగునే చౌటిపడెకుఁ
బరిపక్వ మాకంద ఫలరసంబులు గ్రోలు కీరముల్ చనునె దుత్తూరములకు
ఘన [1]రవాకర్ణ నోత్కలిక మయూరముల్ గోరునే కఠిన ఝిల్లీ రవంబుఁ
గరికుంభ పిశిత సద్గ్రాస మోదిత సింహ మరుగునే ఱునక మాంసాభిలాషఁ

తే. బ్రవిమలాకార! భవదీయ పాదపద్మ
యుగ సమాశ్రయ నైపుణోద్యోగ చిత్త
మన్య జేరునె తన కుపాస్యంబు గాఁగ
భక్తమందార! దుర్భర [2]భవవిదూర! 257

క. వాసవ వందిత [3]పద కమ, లాసన శివ ముఖర దేవతావళి కెల్లఁ
నీ సమధిక చారిత్ర క, థా సురుచిర గాన మవితథం బై చెల్లఁ. 258

క. ధరణీనాథులు తమతమ, వర వనితామందిరముల వసియింపుచు గో
ఖర మార్జాలంబుల గతి, స్థిరబద్ధు లగుదురు నిన్నుఁ దెలియని కతనఁ, 259

ఆ. జలజనాభ! సకల జగదంతరాత్మ వై
నట్టి దేవ! నీ పదారవింద
యుగళి సానురాగయుక్త మై నా మదిఁ
గలుగునట్లు గాఁగఁ [4]దలఁపు మనఘ! 260

ఆ. పృథు రజోగుణ ప్రవృద్ధ మైనట్టి నీ
దృష్టిచేత నన్నుఁ దేరకొనఁగఁ
జూచు చెల్లఁ బద్మలోచన నామీఁది
ఘన దయార్ద్ర దృష్టిగాఁ దలంతు. 261

వ. అదియునుం గాక, మధుసూదన! నీ వాక్యంబులు మిథ్యలుగావు. తల్లి వచనంబు కూఁతురి కభిమతంబు గాదె! యౌవనారూఢ మదంబున స్త్రైరిణి యగు కామిని, పురుషాంతరాసక్త యగుట విచారించి, పరిజ్ఞాని యైనవాఁడు విడుచు. అవివేకి యైన పురుషుం డింద్రియలోలుం డై, రతిం దగిలి, దాని విడువనేరక, పరిగ్రహించి, యుభయలోక చ్యుతుం డగు. అట్లుగావున నీ యెఱుంగని యర్థంబు

---

1. ఆకర్ణ నోత్కలిత (హ.) 2. భయ (హ.) దుర్భవభయ (తం.వా.) 3. భవకమ, లాసన దివ్య ప్రభావిభాసివి యెపుడుఁ (హ.); భవకమలాసన దివ్య ప్రభాసభావలి కెపుడుఁ (తం.వా.) "యుష్మత్కథాహర విరించి సభాసుగీతా" అని మూలము (60-44) 4. తెలుపు (క.త.జ.)తెలియు (ప.)

గలదే? అని విన్నవించిన, రుక్మిణీదేవి వచనంబులకుఁ గృష్ణుండు సంతసిల్లి యి ట్లనియె. 262

—:కృష్ణుండు రుక్మిణీదేవి నూఱడించుట:—

చ. అలికులవేణి! నవ్వులకు నాడిన మాటల కింత నీ మదిం
గలఁగఁగనేల వేఁటలను గయ్యములన్ రతులందు నొవ్వఁగాఁ
బలికిన మాట లెగ్గు లని పట్టుదురే భవదీయ చిత్తముం
దెలియఁగఁ గోరి యేఁ బలికితిన్ మదిలో [1]నిజపట్ట నేటికిన్! 263

వ. అదియునుం గాక. 264

ఉ. కింకలు ముద్దుఁ బల్కులను గెంపుఁ గనుంగవ తియ్య మోవియున్
జంకెలు తేఱిచూపు లెకసక్కెములున్ నెలవంక బొమ్మలున్
గొంకక వీడనాడుటలుఁ గూరిమియుం గల కాంతఁ గూడుటల్
అంకిలిలేక జన్మఫల మబ్బుట గాదె కురంగలోచనా! 265

వ. అని, మఱియు ని ట్లనియె. 266

ఉ. నీవు పతివ్రతామణి నిర్మల ధర్మ వివేక శీల స
ద్భావము నీ మనోగతులఁ బాయక యెప్పుడు నస్మదీయ సం
సేవయ కాని యన్యము భజింపవు పుట్టిన నాఁటనుండి నీ
భావ మెఱింగియుండియును బల్కిన తప్పు సహింపు మానినీ! 267

వ. అని వెండియు ని ట్లనియె. నీ వాక్యంబులు శ్రవణసుఖంబు గావించె. నీవు వివిధంబు లైన కామంబులు గోరితివేని, నవి యన్నియును, నాయందయుండుటంజేసి, యేకాంత సేవాచతుర వైన నీకు నవి యన్నియు నిత్యంబులై యుండు. నీ పాతివ్రత్యంబును, నాయందలి స్నేహంబు, నతివిశదంబు లయ్యె. నా వాక్యంబులచేత భవదీయ చిత్తంబు చంచలంబు గాక నాయందుల బుద్ధి దృఢం బగును. కావున సకల సంపద్విలసితం బైన ద్వారకానగర దివ్యమందిరంబులందు నీదు భాగ్యంబునం జేసి, సంసారి కైవడి నీయంద బద్ధానురాగుండ నై వర్తింతు. తక్కిన ప్రాణేంద్రియ పరవశత్వంబున వికృతశరీరధారిణి యైన సతి నన్నుం జెందుట దుష్కరంబు. అదియునుం గాక మోక్షప్రదుండ నై న నన్నుం గామాతుర లై, యల్పమతు లై, వ్రత తపో మహిమలచేత దాంపత్య యోగంబుకై సేవింతురు. అది యంతయు నా మాయావిజృంభితంబు. దానం జేసి వారు

1. నిటుగుంద (తం.వా.హ.)

మందభాగ్యలై, నిరయంబు నొందుదురు. అట్లు గావున, [1]నీ సమాన యైన కాంత యే కాంతలం దైనఁ గలదే? నీ వివాహకాలంబున ననేక రాజన్యవర్యులఁ గైకొనక, భవదీయ మధురాలాప శ్రవణాత్మకుండ నై న నాసన్నిధికి "నాశరీరం బితర యోగ్యంబు గాదు. నీకు శేషంబ నై యున్న దాన" నని యేకాంతంబునం బ్రాహ్మణుం బు త్తెంచిన, నేనుం జనుదెంచి, నీ పరిణయసమయంబున భవత్సహో దరుం బట్టి విరూపుం గావించిన, నది గనుంగొనియును, నాయందలి [2]విప్రయోగ భయంబున నూరకుండితివి. అది గావున బహుప్రకారంబు లై వ ర్తించు నీ సద్గు ణంబులకు సంతసింతు, అని యి ద్ధంబున దేవకీసుతుండు, నరలోక విడంబ నంబుగ, గృహస్థునిభంగి, నిజ గృహకృత్యంబు లాచరించుచుండె. అని శుకుండు మఱియు నిట్లనియె. 268

క. అని యిట్లు కృష్ణుఁ డాడిన, వినయ వివేకానులాప వితతామృత సే
చన ముదితహృదయ యై య, వ్వనితామణి వికచ వదన వనరుహ యగుచున్.

క. నగ వామతించు చూపులు, నగధరు మొగమునసు నిలిపి నయమునఁ గరముల్
మొగిచి వినుతించెఁ గృష్ణున, ఖగవాహున రుచిర దేహుఁ గలితోత్సాహున.

చ. [3]అతుల విరాజమానముఖుఁడై వివిధాంబర చారు భూషణ
ప్రతతులతోడఁ గోరిన వరంబులు తద్దయు నిచ్చెఁ గృష్ణుఁ డు
న్నతశుభమూ ర్తి దేవగుణ నందితకీ ర్తి దయానుప ర్తియై
యతి మృదువాణికిం గిసలయారుణ పాణికి నీలవేణికిన్. 271

వ. ఇట్లు సమ్మానించి, కృష్ణుండు, రుక్మిణియుం దానును తదనంతరంబ. 272

చ. ఎలమి ఘటింపఁగాఁ గలసి యాడెల నీడెల మల్లికా లతా
వలి కరవీర జాతి విరవాదుల వీథులఁ గమ్మ దెమ్మెరల్
పొలయు నవీనవాసములఁ బొన్నలఁ దిన్నెలఁ బచ్చరచ్చలన్
గొలఁకుల లేఁ గెలంకులను గోరిక లీరిక లొ త్తఁ గ్రొ త్త లై. 273

క. ఆరామ భూములందు [4]వి, హారామల సౌఖ్యలీల నతిమోదముతో
నా రామానుజుఁ డుండెను, నా రామామణియుఁ దాను నభిరామముగన్. 274

వ. మఱియు, ననేక వివిధ విచిత్ర మణివితానాభిశోభిత ప్రాసాదోపరి భాగంబులను,

1. నీ సమానంబైన (హ.) 2. ప్రేమాతిశయంబున (హ.) 3. అతఁడు (హ.) 4. విహారా ధిక (హ.); విహారామల సౌఖ్యలీల నతిమధురముగా (చ.ట.ప.గ.) 5. కలాలాపకలిత మకరంద (తం.వా.)

లాలిత నీలకంఠ కలకంఠ కలవింక శుక [6]కలాపకలిత తీరంబులను, మకరంద పాన మదవదిందిందిర ఝుంకారసంకుల కమల కల్హార సుధాసార నీహారపూరిత కాసారంబులను, ధాతునిర్ఝర రంజిత సానుదేశ గిరి కుంజ పుంజంబులను, కృతక శైలంబులను, క్రీడా గృహంబులనుం జెలంగి, నందనందనుండు, విదర్భరాజ నందనం దగిలి, కందర్పకేళీ లోలాత్మం డయ్యె,

అధ్యాయము – ౬౧

అనంతరంబ యా సుందరీలలామంబువలన ప్రద్యుమ్నుండు, చారుధేష్ణుండు, సుధేష్ణుండు, [1]చారుదేవుండు, సుచారువు, చారుగుప్తుండు, భద్రచారువు, [2]చారుభద్రుండు విచారువు, చారువు ననియెడు పదుగురు తనయులం బడసె. అట్లు సత్యభామా జాంబవతీ నాగ్నజితీ కాళిందీ మాద్రీ మిత్రవిందా భద్రలకు వేఱువేఱం బదుగుర్తేసి భద్రమూర్తులైన కుమారు లుదయించిరి. ఇ ట్వ్యిధంబున మఱియును, 275

చ. అనఘ! పదాఱువేల సతులందు జనించిరి వేఱువేఱ నం
[3]దనదశకంబు తత్సుతవితానము గాంచి రనేక సూనుల
న్నెనయగ నిట్లు పిల్లచెఱ కీనినకైవడి బుత్త్రి పౌత్త్రి వ
ర్ధనమున నొప్పెఁ గృష్ణుఁడు ముదంబునఁ దామరతంప రైభవిన్. 276

తే. అట్లు [4]యదు వృష్టి భోజాంధకాది వివిధ
నామధేయాంతరముల నెన్నంగ నూట
యొక్కపై చాల వర్ధిల్లె నక్కులంబు
నృపకుమారుల జదివించు నేర్పు గలుగు. 277

తే. గురుజనంబులు వినుమూఁడు కోట్ల మీఁద
నెనుబ దెనిమిది వేలపై నెసఁగ నూర్గు
రన్నఁ దద్బాలకావళి నెన్నఁ దరమె
శూలికైనను దామరచూలి కయిన. 278

వ. అందు గోవిందనందనుండైన ప్రద్యుమ్ననకు రుక్మి కూఁతురివలన ననిరుద్ధుండు సంభవించె, అనిన, మునివరునకు భూవరుం డిట్లనియె. 279

—: అనిరుద్ధుని వివాహసమయమున బలరాముండు రుక్మి మొదలగువారినిం జంపుట :-

క. బవరమునఁ గృష్ణుచేము, న్నవమానము నొంది రుక్మి యచ్యుతు గెలువం
దివురుచుఁ దన సుత నరిసం, భవునకు నెట్లిచ్చె నెఱుఁగఁ బలుకు మునీంద్రా!

1. చారుదేహుండు (తం.) 2. చారు చంద్రుండు (తం.) 61-10 3. శతకంబు (గ.)
4. యాదవవృష్ణి (తం.వా.)

సీ. నావుడు శుకయోగి నరనాయకోత్తమ! నీవు చెప్పినయట్ల నెమ్మనమున
బద్మాయతాక్షుచే బడిన బన్నమునకు గనలుచు నుండియు ననుజతోడి
నెయ్యంబునను భాగినేయున కిచ్చెను గూతు నంచిత పుష్ప కోమలాంగి
[1]దనపూన్కి దప్పిన దగ విదర్భేశుండు విను మెఱింగింతు నవ్విధము దెలియ

తే. బరగ రుక్మవతీ స్వయంవరము కెలమి
నరుగుదెం డని భీష్మభూవర సుతుండు
వరుస రప్పించె రాజన్యవర కుమార
వడుల నను వార్త కలరి యా హరిసుతుండు. 281

చ. వర మణిభూషణ ప్రభల వర్గ మనర్గళభంగి బర్వ బ్ర
స్ఫురిత [2]రథాధిరోహణ విభూతి దలిర్ప మనోహరైక సు
స్థిర శుభలీల నేగె యదుసింహ కిశోరము రాజకన్యకా
పరిణయ వైభవాగత నృపాలక కోటికి రుక్మి వీటికిన్. 282

చ. చని పురి జొచ్చి వృష్ణి కులసత్తము, డచ్చట మూగియున్న య
మ్మనుజవరేణ్య నందనులు మానము దూలి భయాకులాత్ములై
చనగ ననేక చండతర సాయకసంపద జూపి రుక్మి నం
దన గొనివచ్చి వేడ్క నిజధామము సొచ్చె నవార్య శౌర్యడై. 283

వ. ఇట్లు తెచ్చి ప్రద్యుమ్నుండు హరిణనయనం బరిణయం బంది, నిఖిలసుఖంబు
లనుభవింపుచుండె. అనంతరంబ, 284

క. ధీరుడు కృతవర్మని సుకు, మారుడు వరియించె రుచిర మండనయుత నం
భోరుహముఖి రుక్మిణీసుత, జారుమతీ కన్య బకట సజ్జనమాన్యన్. 285

తే. ప్రకట చరితుండు భీష్మభూపతి సుతుండు
మనము మోదింప దన కూర్మి మనుమరాలి
రుక్మలోచన నసమాన రుక్మకాంతి
జెలిమి ననిరుద్ధునకు బెండ్లి సేయునపుడు. 286

క. పొలుపుగ రత్నవిభూషో, జ్జ్వలు డయి శుభవేళ న వ్వివాహార్థము ని
ర్మల బహువైభవ శోభన, కలిత విదర్భావనీశ కటకంబునకున్. 287

చ. హరియును రుక్మిణీసతియు నా బలభద్రుడు శంబరారియు
న్నరిమదభేది సాంబుడును నాదిగ రాజకుమార కోటి సిం
ధుర రథ వాజి సద్భటులతో జని యందు సమగ్ర వైభవా
చరిత వివాహయుక్త దివసంబులు వేడుక బుచ్చి యంతటన్. 288

1. తన పూపు దప్పినదగ (తం.) 2. రథారోహణ (వ్రా.ప్ర. అన్నిట)

క. ఒకనాఁడు యదుకుమారకు, లకలంక సమగ్ర వైభవాటోప మహో
త్సుకు లై యుండఁగఁ జూపో, పక యెకనెక్కొమున నవనిపాలురు వరుసన్.

ఉ. ఎచ్చరికం గళింగధరణీశుఁడు రుక్మి మొగంబు సూచి నీ
యెచ్చెము దీర్చుకో నిదియ యొప్పగు వేళ బలుండు జూదమం
దిచ్చ గలండు గాని పొలుపెక్కిన నేర్పరి గాఁడు గాన నీ
కిచ్చు నవశ్యముఁ జయము నీఁగుము తొల్లిటఁ బడ్డ బన్నముల్. 290

క. అని పురికొల్పిన రుక్మియుఁ, దన చేటుఁ దలంపలేక తాలాంకునితో
డను జూదమాడఁ దివిరెను, వనజాసను కృతము గడచువా రెవ్వ రిలఁ. 291

వ. అంత, 292

క. కోరి విదర్భుఁడు కుటిల వి, హారుం డై పిలిచె జూదమాడ జితారిఁ
హారిన్, సన్నుత సూరిఁ, సీరిఁ రైవతసుతార్ద్ర చిత్తవిహారిఁ. 293

ఆ. పూని మనము గొంత ప్రొద్దువోకకు రామ!
నెత్తమాడ నీవు నేర్తు వనఁగ
విందు మిపుడు కొంత వెలయొడ్డి యాడుద
మనినఁ బలుఁడు లెస్స యని చెలంగె. 294

క. మదిలోని చలము డింపక. పది యిరువై నూఱు వెయ్యి పదివే లిదె ప
న్నిద పని యొడ్డుచు నాడిరి, మదమున నిద్దఱును దురభిమానము పేర్మిఁ. 295

ఉ. ఆడిన యాట లెల్లను హలాయుధుఁ డోడిన రుక్మి గెల్చినఁ
దోడి నృపాలకోటి పరితోషముఁ జెందఁ గళింగభూవిభుం
డోడె బలుం డటంచుఁ బ్రహసోత్కుల నెంతయు రాముఁ జుల్కఁగా
నాడెను దంతపంక్తి వెలి యై కనుపట్టఁగ జాల నవ్వుచుఁ. 296

తే. బలుఁడు కోపించి యొకలక్ష పణము సూసి
యాడి ప్రకటంబుగా జూద మపుడు గెల్చి;
గెల్చినను రుక్మి యిది యేను గెల్చియుండ
గెలుపు నీ దని కికురింప నలవి యగునె. 297

క. అనవుడు హలధరుఁ డచ్చటి, జనపాలక సుతులఁ జూచి సత్యము పలుకుం
డని యడిగిన వారలు రు,క్మినిహితులై పలుకరైరి మొగమోటమునఁ. 298

ఉ. అప్పటియట్ల యొడ్డి ముసలాయుధు డేపున నాడి జూదముం
జొప్పడ గెల్చి యీ గెలుపు చూడఁగ నాదియె వానిదో జనుల్
దప్పక చెప్పుఁ డన్న విదిత ధ్వనితో నశరీరవాణి దా
నిప్పటియాట రాముఁడె జయించె విదర్భుఁడె యోడె నావుడున్. 299

వ. అనిన విని,సకలజనంబులు నద్భుతానంద నిమగ్న మానసు లైరి.కుటిలస్వభావు లయిన భూవరులు రుక్మిం గైకొల్పిన, నతండు తన తొల్లింటి పరాభవంబు దలంచి, యెదిరిఁ దన్ను నెఱుంగక, బలాబల వివేకంబు సేయనేరక,విధివశాను గతుం డై , చలంబునం బలునిం గని, యిప్పటి యాటయు నేనే గెల్చియుండ వృథా జల్పకల్పనుండ వై , నీవు గెల్చితి నని పలికెదవు. అక్షవిద్యా నైపుణము గల భూపకుమారులతోఁ బసులకాపరు లెత్తువత్తురే? అని క్రొవ్వున నవ్వుచుం బలికిన, న ప్పలుకులు నెవులకు ములుకుల క్రియం దాఁకినఁ, గోపోద్దీపిత మానసుం డై ,పెటపెటం బండ్లు గొఱుకుచుం..గన్నుల నిప్పు లుప్పతిల్లం,గినుకం దోఁక ద్రొక్కిన మహోరగంబు నోజఁ రోజుచు. దండతాడితం బైన పుండరీ కంబు లీల హుమ్మని క్రోయుచుఁ, బ్రచండ బాహుదండంబులు సాఁచి,పరిఘుం బందుకొని, పరిపంథి యైన రుక్మిని నతని కనుకూలం బైన రాజలోకంబును బడలుపడ నడిచె. ఆ య్యవసరంబున.

క. మును దంతపంక్తి వెలిగాఁ, దను నవ్విన య క్కళింగుఁ దలపట్టి రయం
బునఁ బడఁ దిగిచి వదన మే,పునఁ బెడచే వ్రేసి దంతములు వెసడులిచెఁ.301

క. అంతం బోవక రుక్మిని, దంతంబులు మున్ను డులిచి తను వగలింవ
న్నంతకపురి కేగెను వాఁ, డెంతయు భయ మంది రాజు లెల్లఁ గలంగఁ. 302

వ. అట్లు చేసి, య య్యాదవ సింహం బవక్రవిక్రమంబునం జెలంగె నంత. 303

క. భూవర ! పద్మాక్షుఁడు దన, బావ హతుం డగుటఁ గనియుఁ బలుకక యుండెఁ
భావమున రుక్మిణీ బల, దేవుల కే మనఁగ నెగ్గు దేరునొ యనుచుఁ. 304

వ. అంత నా విదర్భనగరంబు నిర్గమించి. 305

క. పరమానురాగ రస సం, భరి తాంతఃకరణు లగుచుఁ బాటించి వధూ
వరులను రథమం దిడి హల, ధర హరి రుక్మిణులఁ గొల్చి తగ యదువీరుల్.

ఉ. మంగళతూర్య ఘోషము లమందగతిం జెలఁగంగ మత్తమా
తంగ తురంగ సద్భట కదంబముతోఁ జని కాంచి రంత నా
రంగ లవంగ లుంగ విచర న్మదభృంగ సురంగనాద సం
సంగ తరంగిణీ కలిత సంతత నిర్మల నా కుశస్థలిఁ. 307

వ. ఇట్లు పురోపవనోపకంఠంబునకుం జని, 308

క. అందు వసించిరి నందిత, చందన మందార కుంద చంద్ర లసన్మా
కందముల నీడ హృదయా, నందము [1]సంధింప నందనందన ముఖ్యుల్. 309

వ. తదనంతరంబ, పురప్రవేశంబు చేసిరి. అని చెప్పి, శుకయోగీంద్రుండు పరీక్షి
న్నరేంద్రున కిట్లనియె.

అధ్యాయము — ౬౩

ఉషాపరిణయ కథ

—: బాణాసురుం డీశ్వరప్రసాదము నొందుట :—

తే. అనఘ ! బలినందనులు నూర్వు రందులోన
నగ్రజాతుండు బాణుఁ డత్యుగ్రమూర్తి
చిర యశోహారి విహిత పూజిత పురారి
యహిత తిమిరోష్ణకరుఁడు సహస్రకరుఁడు. 311

క. బాణుఁడు విక్రమజిత గీ, ర్వాణుఁడు సని కాంచె భక్తి వశుఁ డై సగణ
స్థాణుఁ నిర్దళితా సమ, బాణుం దాండవధురీణు భక్తత్రాణున్. 312

క. కని యనురాగ వికాసము, దన మనమునఁ గడలుకొనఁగ ధర జాఁగిలి వం
దన మాచరించి మోదము,దనరఁగఁ దాండవము సలుపుతఱి నయ్యభవున్.313

ఉ. సంచిత భూరి బాహుబల సంపద పెంపున నారజంబు వా
యించి యనేకభంగుల నుమేశుఁ ద్రిలోకశరణ్యు నాత్మ మె
చ్చించి ప్రమోది యై నిజ వశీకృత నిశ్చలితాంతరంగుఁ గా
వించి తదాననాంబురుహ వీక్షణుఁ డై తగ ప్రొక్కి యిట్లనెన్. 314

ఉ. శంకర ! భక్తమానస వశంకర ! దుష్ట మదాసురేంద్ర నా
శంకర ! పాండు నీల రుచి [2]సంకర వర్ణ నిజాంగ ! భోగిరా
ట్కంకణ ! పార్వతీ హృదయ కైరవ కైరవమిత్ర ! యోగిహృ
త్పంకజ పంకజాప్త ! నిజతాండవ ఖేలన ! భక్తపాలనా ! 315

వ. అని వినుతించి. 316

1. సంధిల్ల (వా) 2. శంకర. (త.ంవా.)

ఉ. దేవ! మదీయ వాంఛితము తేటపడ న్నిటు విన్నవించెదఁ
నీవును నద్రినందనయు నెమ్మని నా పురి కోటవాకిటఁ
గావలి యుండి నన్నుఁ గృపఁ గావుము భక్తఫలప్రదాత! యో
భావభవారి! నీ చరణ పద్మము లెప్పుడు నాశ్రయించెదఁ. 317

వ. అని యభ్యర్థించినం, బ్రసన్నుం డై, భక్తవత్సలుం డగు పురాంతకుండు, గౌరీ
సమేతుం డె, తారకాంతక గజాననాది భూత గణంబులతోడ బాణనివాసం బగు
శోణపురంబు వాకిటం గావుండె, పదంపడి యొక్కనాఁ డబ్బలినందనుండు.

తే. దర్పమునఁ బొంగి రుచిర మార్తాండ [1]దీప్త
మండలముతోడ మార్పడు మహిత శోణ
మణి కిరీటము త్రిపురసంహారుని పాద
వనజములు సోఁక మొక్కఁ యి ట్లని నుతించె. 319

సీ. దేవ! జగన్నాథ! దేవేంద్రవందిత! వితతచారిత్ర! సంతతపవిత్ర!
హాలహలాహార! యహిరాజ కేయూర! బాలేందుభూష! సద్భక్తపోష!
సర్వలోకాతీత! సద్గుణసంభూత! పార్వతీహృదయేశ! భవవినాశ!
రజతాచల స్థాన! గజచర్మ పరిధాన! సురవైరి విధ్వస్త! భూలహస్త!

తే. లోకనాయక! సద్భక్తలోక వరద!
సురుచిరాకార! మునిజన స్తుతివిహార!
భక్తజన మందిరాంగణ పారిజాత!
నిన్ను నెవ్వఁడు నుతిసేయ నేర్చు నభవ! 320

మ. అనిలో నన్ను నెదిర్చి బాహుబల శౌర్యస్ఫూర్తిఁ బోరాడఁ జా
లిన వీరుం డొకఁడై నఁ బండెమునకుఁ లేఁడయ్యె భూమండలి
న్ననయంబుం [2]భవదగ్ర్యదత్త కరసాహస్రంబు కండూతి వా
యు నుపాయంబును లేదె యీ భరము నె ట్లోర్తు న్నుమానాయకా! 321

సీ. హుంకార కంకణ క్రేంకార శింజినీ టంకార నిర్ఘోష సంకులంబు
చండ దోర్దండ భాస్వ న్మండలాగ్ర ప్రకాండ ఖండిత రాజమండలంబు
భూలాహత క్షితోద్వేల [3]కీలాల కల్లోలకేళీ సమాలోకనంబు
కుంభ దున్మద కుంభి కుంభస్థల ధ్వంస సంభూత శౌర్య విజృంభణంబు

1. దిప్తి (హ.) 2. భవదీయ దత్త (వ్రా.ప్ర.తం.) భవదగ్రదత్త (హ.) 3. కీలకరాళ: కేళీ సమాలోల ఖేలనంబు (హ.)

తే. గలుగు నుద్దామ భీమ సంగ్రామకేళి
ఘన పరాక్రమ విక్రమ క్రమము గాఁగఁ
జరప లేనట్టి కరములు గరము దుఃఖ
కరము లగుఁ గాక సంతోషకరము లగునె. 322

ఉ. కాన మదీయ చండ భుజగర్వ పరాక్రమ కేళికిఁ సముం
డీ నిఖిలావనిం గలఁడె యిందుకళాధర! నీవు [1]దక్కఁ నా
నా నిటలాంబకుండు దనుజాధిపుమాటకుఁ జాల రోసి లో
నూనిన రోషవార్ధి గడ లొత్తఁగ నిట్లని పల్కె భూవరా! 323

క. వినుము మూఢహృదయ! నీకే, తన మెప్పు డకారణంబ ధారుణిపైఁ గూ
లును నపుడ నీ భుజావళి, తునియఁగ నాయంతవానితో నని గర్జిఁ. 324

వ. అని పలికె. అట్లు సంప్రాప్త మనోరథుం డై, భుజవినాశ కార్యధురీణుం డగు బాణుండు, సంతుష్టాంతరంగుం డగుచు, నిజ నివాసంబునకుం జని, తన ప్రాణ వల్లభల యుల్లంబులు పల్లవింపఁ జేయుచు, నిజధ్వజ నిపాతంబు నిరీక్షింపు చుండె. తదనంతరంబ, 325

సీ. ఆ దానవేశ్వరు [2]ననుఁగుఁగూఁతురు నుషాకన్య సచ్చరిత సౌజన్యధన్య
రూప విభ్రమకళా రుచిర కోమలదేహ యతను నాఅవబాణ మనఁగ నొప్పు
సుందరీరత్నంబు నిందునిభానన యలినీలవేణి పద్మాయతాక్షి
యొకనాఁడు రుచిర సౌధోపరి వేదికా స్థలమున మృదుశయ్య నెలమిఁ గూర్కి

తే. మున్ను తన చొల నెన్నఁడు విన్నయతఁడుఁ
గన్నులారంగఁ దాఁ బొడగన్నయతఁడుఁ
గాని యసమాన రూపరేఖా విలాస
కలితు ననిరుద్ధు నర్మిలిఁ [3]గవసి నటులు. 326

చ. కలఁ గని యంత మేలుకని కన్నులఁ బాష్పకణంబు లొల్కఁగాఁ
గలవలెఁ గాక నిశ్చయముగాఁ గమనీయ విలాస విభ్రమా
కలిత తదీయ రూపము ముఖంబున వ్రేలినయట్ల దోఁచినఁ
గళవళ మందుచుఁ బిగియఁ గౌఁగిటిచే బయ లప్పళించుచుఁ. 327

వ. మఱియును, 328

1. దక్కఁగా (హ.తం.వా.) 2. కూఁతగు (హ.) 3. గవయుటయును (హ.)

చ. సరస మృదూక్తులుం గుసుమసాయకు కేళియు శాటికా కచా
కరషణముల్ నఖక్రియలు గ్రమ్మఁ గపోల లలాట మేఖలా
కర కుచ బాహు మూలములు గైకొని యుండుట లాదిగాఁ దలో
దరి మది గాఢ మై తగిలె దర్పకుఁ డచ్చున నొత్తినట్ల యై. 329

సీ. కలికి చేష్టలు భావగర్భంబు లయినను బ్రియుమీఁది కూరిమి [1]వెగ్గలింపఁ
బిదపిద నై లజ్జ మదిఁ బదనిచ్చినఁ జెలిమేనఁ బులకలు చెక్కొత్త
మదనాగ్ని సంతప్త మానస యగుటకు గురుకుచ హారవల్లరులు కందఁ
జిత్తంబు నాయకాయత్త మై యుంటకు మఱుమాట లాడంగ మఱపు గదుర

తే. నతివ మనమున సిగ్గు మోహంబు భయముఁ
[2]బొదివె నునుమంచు నెత్తమ్మఁ బొదువుమాడ్కిఁ
బ్రథమ చింతాభరంబునఁ బద్మనయన
కోరి తలచీర వాటింప నేరదయ్యె. 330

వ. ఇట్లు విరహవేదనా దూయమాన మానస యై యుండె. అంత నెచ్చెలులు డాయం
జనుదెంచినం, దన మనంబునఁ బొడముమనోజవికారంబు మఱువెట్టుచు నప్పుడు,

చ. పొరిఁబొరి వచ్చు నూర్పుగమిఁ బుక్కిట నుంచి కుచాగ్రసీమపై
బెరసిన సన్న లేఁజెమట బిందువు లొయ్యన నార్చుఁ గన్నులఁ
దొరఁగెడు బాష్పపూరములు దొంగలిఁజెప్పల నాని చుక్కలఁ
దరుణులు రండు చూత మని తా మొగమెత్తును గూఢరాగ యై. 332

వ. ఇ వ్విధంబునఁ జరియించు చుండె. అట్టి యెడ, 333

తే. అంతకంతకు సంతాప మతిశయించి
వలుఁదచన్నులు గన్నీటి వఱదఁ దడియఁ
జెలులదెసఁ జూడఁ జాల లజ్జించి మొగము
వాంచి పలుకక యుండె న వ్వనరుహాక్షి. 334

వ. అంత, 335

తే. బలితనూభవు మంత్రి కుంభాండు తనయ
దన బహిఃప్రాణ మిది యనఁ దనరునట్టి
కామినీమణి ముఖపద్మ కాంతి విజిత
శిశిరకర చారు రుచిరేఖ చిత్రరేఖ. 336

1. బయలుపఱుప (వా.) 2. బొడమ (తం·వా.)

వ. కదిసి, య బ్బాల నుపలక్షించి. 337

తే. [1]పడఁతి ! నీ విప్డు సొబగుని బయలవెదకు
విధమునను నాత్మవిభుఁ డని వేఱ్ఱి బిలిచి
పూని చేతికి లోనై నవానిఁ బాసి
భ్రాంతి బొందిన భావంబు ప్రకట మయ్యె. 338

తే. వనిత ! నా కన్న నెనరైన వారు నీకుఁ
గలుగనేర్తురె నీకోర్కెఁ దెలియఁ జెప్ప
కున్న మీ యన్నతోడన్నఁ గన్నుఁగవల
నలరు నునుసిగ్గుతో నగ వామతింప. 339

వ. ఇ ట్లి వ్విధంబున చిత్రరేఖం గనుంగొని యి ట్లనియె, 340

చ. చెలి ! కలలోన నొక్క సరసీరుహనేత్రుఁడు హార రత్న కుం
డల కట కాంగుళీయక రణ న్మణినూపుర భూషణుండు ని
ర్మల కనకాంబరుండు సుకుమారతనుండు వినీలదేహుఁ డు
జ్జ్వలరుచి నూతన ప్రసవసాయకుఁ డున్నతవక్షుఁ డెంతయున్. 341

చ. నను బిగియారఁ గౌఁగిట మనం బలరారఁగఁ జేర్చి మోదముం
దనుకఁగ నంచితాధర సుధారస మిచ్చి మనోజకేళికిఁ
బనుపడఁ జేసి మంజు మృదుభాషలఁ దేలిచి యంతలోననే
చనియెను దుఃఖవార్ధిఁ బెలుచఁ ననుఁ ద్రోచి సరోరుహాననా ! 342

—: చిత్రరేఖ రాజవరులఁ బటంబున లిఖించి చూపి యనిరుద్ధునిఁ దెచ్చుట :—

వ. అనుచు న మ్మత్తకాశిని చిత్తంబు, చిత్తజాయత్తం బై. తత్తఅంబున విరహా
నలం బుత్తలపెట్టఁ,గన్నీరు మున్నీరుగా వగచుచు, విన్నై న వదనారవిందంబు
వాంచి యూరకున్నఁ, చిత్రరేఖ దనమనంబున న య్యింతి సంతాపంబు చింతించి,
యి ట్లనియె. 343

చ. సరసిజనేత్ర ! యేటికి విచారము నా కుశలత్వ మేర్పడఁ
నర సుర యక్ష కింపురుష నాగ నభశ్చర సిద్ధ సాధ్య కి
న్నరవర ముఖ్యులఁ బటమునఁ లిఖియించినఁ జూచి నీ మనో
హరుఁ గని వీఁడె పొమ్మనిన నప్పుడె వానిని నీకుఁ దెచ్చెదఁ. 344

1. భామినీమణి ! సొబగుని బయల వెదకు విధమునను నాత్మవిభుఁ బాసి విహ్వలించు వగను జేతికి లోనైన వానిఁ బాసి భ్రాంతిఁ బొందిన భావంబు ప్రకటమయ్యె (తం.వా.)

వ. అని యొడంబఱిచి, మిలమిలని మంచుతోడం బురుణించు, ధళధళ మని మెఱుం
గులు తుఱుంగలిగొను పటంబు నావటంబు నేసి, వజ్రంబున [1]మెదియించి పంచ
వన్నియలు వేఱువేఱ కనక రజత పాత్రంబుల నించి, కేలం దూలిక ధరియించి,
యొక్క విజనస్థలంబునకుం జని, ముల్లోకంబులం బేరుగలిగిన వయో రూప
సంపన్నులైన పురుషముఖ్యుల నన్వయ గోత్ర నామధేయంబులతోడ వ్రాసి,
యాయెతం బయిన యప్పటంబు దన ముందఱికిం దెచ్చి పెట్టి, యిప్పటంబునం
దగులనివారు లేరు. వారిం జెప్పెద. సావధానంబున నాకర్ణింపుము. అని
యిట్లనియె. 345

సీ. కమనీయ సంగీతకలిత కోవిదులు కింపురుష గంధర్వ కిన్నరులు వీరె
సతత యౌవనులు నిచ్చావిహారులు సిద్ధ సాధ్య చారణ వియచ్చరులు వీరె
ప్రవిమల సౌఖ్యసంప ద్వైభవులు సుధాశన మరుద్యక్ష రాక్షసులు వీరె
నిరుపమ రుచికళాన్విత కామరూపులై పొగడొందునట్టి పన్నగులు వీరె

తే. చూడు మని నేర్పు దీపింప జూపుటయును
జిత్తము నిజ మనోరథసిద్ధి వడయ
జాలకుండిన మధ్యమ క్ష్మాతలాధి
పతుల జూపుచు వచ్చె న ప్పద్మనయన. 346

ఉ. మాళవ కొంకణ ద్రవిడ మత్స్య పుళింద కళింగ భోజ నే
పాళ విదేహ పాండ్య కురు బర్బర సింధు యుగంధ రాంధ్ర బం
గాళ కరూశ కెంకణ త్రిగర్త సుధేష్ణ మరాట లాట పాం
చాల నిషాద ఘూర్జరక సాల్వ మహీశులు వీరె కోమలీ! 347

ఉ. సింధురవైరి విక్రముడు శీతమయూఖ మరాళికా పయ
స్సింధు పటీర నిర్మల విశేష యశోవిభవుండు శౌర్య ద
ర్పాంధు రిపు క్షితీశ నిక రాంధతమః పటలార్కుఁ డీ జరా
సంధునిఁ జూడు మాగధుని సద్బృహదశ్వ సుతుం గృశోదరీ! 348

మ. సకలోర్వీతలనాథ సన్నుతుఁడు శశ్వ ద్భూరి బాహాబలా
ధికుఁ డుగ్రాహవ కోవిదుండు త్రిజగ ద్విఖ్యాత చారిత్రకుం
డకలంకోజ్జ్వల దివ్యభూషుఁడు విదర్భాధీశ్వరుం డైన భీ
ష్మకభూపాల కుమారుఁ జూడు మితనిఁ మత్త ద్విరేఫాలకా! 349

1. మేదించి (తం.వా.)

ఉ. సంగరరంగ నిర్దళిత చండ విరోధ వరూధినీశ మా
తంగ తురంగ సద్ఘట రథ ప్రకరైక భుజా విజృంభణా
భంగ పరాక్రమ ప్రకట భవ్యయళో మహనీయమూ ర్తి కా
శింగుఁడు వీఁడె చూడు తరళీకృత చారు కురంగలోచనా! 350

మ. సుగుణాంభోనిధి ఫాలలోచను నుమేశు న్నాత్మ మెప్పించి శ
క్తి గరిష్ఠం బగు శూలముఁ బడసె నక్షీణ ప్రతాపోన్నతిఁ
జగతిఁ మిక్కిలి మేటి వీరుఁడు రణోత్సాహుండు భూపౌత్రుఁ డీ
భగదత్తుం గనుఁగొంఁ పంజకముఖీ! ప్రాగ్జ్యోతిషాధీశ్వరుఁ. 351

మ. వికచాంభోరుహ పత్రనేత్రుఁ డగు గోవిందుండు దాఁ బూను నం
దక చక్రాబ్జ గదాది చిహ్నములచేతఁ వాసుదేవాఖ్య ను
త్సుకుఁ డై యెప్పుడు మచ్చరించు మదిఁ గృష్ణుం డన్న నీ మేటి పౌం
డ్రకుఁ గాశీశ సఖుం గనుంగొనుము వేడ్కఁ జంద్ర బింబాననా! 352

మ. ద్విజ శుశ్రూషయు సూనృత వ్రతము నుద్వృత్తిఁ భుజాగర్వముఁ
విజయాటోపము చాపనై పుణియు ధీ విస్ఫూర్తి[1]యుం గల్గు నీ
రజనీనాథ కులప్రదీపకులఁ బాఱం జూడు పద్మాక్షీ! ధ
ర్మజ భీమార్జున మాద్రినందనుల సంగ్రామైక పారీణులఁ. 353

మ. బలిమిఁ సర్వ నృపాలుర న్నుదిమి కప్పంబుల్ దగం గొంచు ను
జ్జ్వల తేజో విభవాతిరేకమున భాస్వ త్కీర్తి శోభిల్లఁగాఁ
బొలుపొందం దను రాజరా జన మహా భూరి ప్రతాపంబులుం
గల దుర్యోధనుఁ జూడు సోదరయుతుం గంజాత పత్రేక్షణా! 354

వ. అని యి బ్భంగి భవిష్యన్న దేశాధీశు లగు రాజవరుల నెల్లఁ జూపుచుఁ, యదువంశ
సంభవు లై వ శూరసేన వసుదేవోద్ధవాదుల జూపి, మఱియును. 355

ఉ. శారద నీరదాబ్జ ఘనసార సుధాకర కాశ చంద్రికా
సాల పటీర వర్ణ యదుసత్తము నుత్తమనాయకుం బ్రమ
త్తారినృపాల కానన హుతాశనమూ ర్తిఁ బ్రలంబ దైత్య సం
హారునిఁ గామపాలుని హలాయుధుఁ జూడుము దైత్యనందనా! 356

సీ. కమనీయ శుభగాత్రుఁ గంజాత దళనేత్రు వసుధాకళత్రుఁ బావనచరిత్రు
సత్యసంకల్పు నిశాచరోగ్ర వికల్పు నత పన్నగాకల్పు నాగతల్పుఁ
గౌస్తుభమణి భూషు గంభీర మృదు భాషు శ్రితజన పోషు నంచితవిశేషు
నీలనీరద కాయు నిర్జిత దైతేయు ధృత పీత కౌశేయు నతవిధేయు

1. సత్కీర్తి లీ (హ.)

తే. నఘు మహాగద వైద్య వేదాంతవేద్య
దివ్యమునిసన్నుతామోదు, దీర్ఘపాదు
జిష్ణు వర సద్గుణాలంకరిష్ణు, గృష్ణు,
జూడు దైతేయకులబాల! సుభగలీల! 357

చ. స్ఫుర దళిశింజినీ రస విభూషిత పుష్పధను ర్విముక్త భా
స్వర నవ చూతకోరక నిశాత శిలీముఖ పాత భీత పం
కరుహభవాది చేతననికాయు మనోజ నిజాంశు రుక్మిణీ
వర సుతు రాజకీర పరివారుని మారుని, జూడు కోమలీ! 358

వ. ఇ ట్లవ్విధంబున, జూపిన, 359

మ. వనితారత్నము కృష్ణనందనుని భావప్రౌఢి, దా, జూచి గ్ర
ద్దన ద న్నర్థి వరించి గన్న సుగుణోత్తంసంబ కా నాత్మలో
ననుమానించి యనంతరంబ యనిరుద్ధాఖ్యన్ సరోజాక్షు నూ
తన చేతోభవమూర్తి, జూచి మది సంతాపించుచు న్ని ట్లనున్. 360

ఉ. ఇంతి! మదీయ మానధన మెల్ల హరించిన ముచ్చు ని మ్మొయిం
బంత మెలర్ప వ్రాసి పటభాగ నిరూపితు, జేసినట్టి నీ
యంతటి పుణ్యమూర్తి, గొనియాడగ నేర్తునె నీ చరిత్రముల్
వింతలె నాకు నీ మహితవీరు కులంబు బలంబు, జెప్పుమా 361

చ. అనవుడు చిత్రరేఖ జలజాక్షికి ని ట్లను నీ కుమారకుం
డనఘుడు యాదవాన్వయ సుధాంబుధి పూర్ణసుధాకరుండు నా,
దనరిన కృష్ణ పౌత్రకు, డుదారచరిత్రుడు భూరి సింహసం
హననుడ రాతిసైన్య తిమిరార్కుడు పే రనిరుద్ధు, డంగనా! 362

వ. అనిచెప్పి, యే నతిత్వరితగతిం జని, యక్కుమారరత్నంబు, దోడ్కొని వచ్చు
నంతకు, సంతాపింప కుండుము. అని [1]య క్షణంబ వియద్గమనంబునం జని
చని, ముందట, 363

క. సరసిజముఖి కను, గొనె శుభ, భరిత విలోకన విధూత భవవేదనమున్
బరసాధనమును సుకృత, స్ఫురణాపాదనము, గృష్ణ పుటభేదనమున్. 364

వ. కని, డాయం జని, తదీయ సుషమావిశేషంబులకుం బరితోషంబు నొందుచు,
గామినీ చరణ మణినూపుర ఝణఝణ ధ్వనిత మణిగోపురంబును, నతివిభవ విజిత
గోపురంబును, నగు ద్వారకానగరంబు నిశాసమయంబునం బ్రచ్ఛన్నవేషంబునం
జొచ్చి, కనక కుంభ కలిత సౌధాగ్రంబున, మణిదీప నిచయంబు ప్రకాశింప,

1. యాక్షణంబ (తం.వా.)

జంద్రకాంతశిలా భవనంబున సుధాధామ రుచిర రుచినిచయంబు నపహసించు హంసతూలికా తల్పంబున, నిజాంగనా రతి శ్రమంబున నిద్రాసక్తుం డై యున్న యనిరుద్ధుం జేరి, తన యోగవిద్యా మహత్త్వంబున నతని నెత్తుకొని మనోవేగంబున శోణపురంబునకుం జని, బాణాసుర నందన యగు నుషాసుందరి తల్పంబు నందిడి, యి ట్లనియె, 365

క. వనజాక్షి! చూడు నీ విభు, ననిమిష నగధీరు శూరు నభినవ మారున్
వనధిగభీరు నుదారుని, ననిరుద్ధకుమారు విదళితాహిత వీరున్. 366

క. అనిన నుషాసతి తనమన, మున ననురాగిల్లి మేనఁ బులకాంకురముల్
మొనయఁగ నానందాశ్రులు, గనుఁగవ జడిగురియ ముఖవికాస మెలర్పన్. 367

వ. ఇట్లు మనంబున నుత్సహించి, చిత్రరేఖం గనుఁగొని, య య్యింతి యి ట్లనియె.

సీ. అతివ! నీ సాంగత్య మను భానురుచి నాకుఁ గలుగుటఁ గామాంధకార మడఁగెఁ
దరళాక్షి! నీ సఖిత్వం బను నావచేఁ గడిఁది వియోగాబ్ధిఁ గడవఁగంటి
నబల! నీ యనుబంధ మను సుధావృష్టిచే నంగజసంతాప మార్పఁగంటి
వనిత! నీ చెలితనం బను రసాంజనముచే నా మనోహర నిధానంబుఁ గంటిఁ

తే. గలలఁ దోచిన రూపు గ్రక్కున లిఖించు
వారు నౌ నన్నుఁ దోడ్తెచ్చువారుఁ గలరె
నీటిలో జాడఁ బుట్టించు నేర్పు నీక
కాక గల్గునె మూఁడు లోకములయందు. 369

వ. అని వినుతించి, చిత్రరేఖను నిజమందిరంబునకుం బోవం బనిచినం జనియె, అనంతరంబ వింతజనుల కెవ్వరికిం బ్రవేశింపరాని యంతఃపుర సౌధాంతరంబున ననిరుద్ధుండు మేల్కని, య య్యింతిం గనుంగొని యప్పుడు. 370

క. సురుచిర మృదుతల్పంబున, బరిరంభణ సరసవచన భావకళా చా
తురి మెఱయ నా కుమారుఁడు, తరుణీమణిఁ బొందె మదన తంత్రజ్ఞుం డై. 371

—: ఉషాకన్యకా సంగతుం డగు ననిరుద్ధుని బాణాసురుండు నాగపాశబద్ధునిఁ జేయుట :—

వ. ఇ ట్లవ్విధంబున నతిమనోహర విభవాభిరామంబు లగు దివ్యాంబరాభరణ మాల్యానులేపనంబులను, గర్పూర తాంబూలంబులను, వివిధాన్నపానంబులను, సురుచిర మణిదీపికా నీరాజనంబులను, సుగంధ బంధుర ధూపంబులను, నాటపాటలను, వీణావినోదంబులను, బరితుష్టిం బొంది, కన్యా కుమారకు లానంద సాగరాంతర్నిమగ్నమానసు లై, యుదయాస్తమయ నిరూపణంబు నేయనేరక, ప్రాణంబు

లొక్కటి యైన తలంపులం గదిసి. యిష్టోపభోగంబుల సుఖియించుచుండిరి. అంత. 372

క. ఆలోనన నతిచిర మగు, కాలము సుఖలీల జరుగఁగా వరుస నుషా
బాలాలలామ కొయ్యన, జూ లేర్పడి గర్భ మొదవె సురుచిరభంగిన్. 373

క. [1]ఆ చిన్నె లంగజాలలు, సూచి భయాకులత నొంది స్రుక్కుచుఁ దమలో
నో చెల్ల! [2]యెట్టులో యీ, రాచూలికిఁ జూలు నిలిచె రా యి బ్బంగిన్. 374

క. అని గుజగుజ వోపుచు ని, ప్పనిఁ దప్పక దనుజలోక పాలునితోడన్
వినుపింపవలయు ననివే, చని బాణుం జేరి మ్రొక్కి సద్వినయమునన్. 375

క. మంతనమున దేవర! క, న్యాంతఃపుర మేము గాచి యరయుచు నుండన్,
వింతజనములకుఁ జొరఁగ దు, రంతము విను పోఁతుటీగ కైన సురారీ! 376

తే. ఇట్టిచోఁ గావలున్న మే మెవ్వరమును
నేమి కనుమాయయో కాని యెఱుఁగ మధిప!
నీ కుమారిక గర్భంబు నివ్వటిల్లి
యున్న దన్నను విని రోషయుక్తుఁ డగుచు. 377

వ. అట్టియెడ నా దానవేంద్రుండు, రోషావేశ భీషణాకారుం డై, కటము లదర, బొమలు ముడివడం, గనుంగవల ననలకణంబు లుప్పతిల్ల, సటలు వెఱికినం జటులగతి నెగయు సింగంబు విధంబున లంఘించుచు, భీకర కరవాలంబు కేలం దాల్చి, సముద్దండగతిం గన్యా సౌధాంతరంగంబునకుం జని, 378

సీ. కనియె శుభోపేతుఁ గందర్పసంజాతు మానితదేహు నాజానుబాహు
మకరకుండల కర్ణ మహిత ప్రభాపూర్ణుఁ జిర [3]యశోల్లాసుఁ గౌశేయవాసుఁ
గస్తూరికా లిప్త ఘన కాంతి కుముదా ప్త హార శోభిత వక్షు నంబుజాక్షు
యదువంశ తిలకు మత్తాళి నీలాలకు నవపుష్పచాపుఁ బూర్ణప్రతాపు

తే. నభినవాకారు నక్షవిద్యా విహారు
మహిత గుణవృద్ధు మన్మథ మంత్రసిద్ధుఁ
గలిత పరిశుద్ధు నఖిల లోకప్రసిద్ధుఁ
జతురు ననిరుద్ధు నంగనాజన నిరుద్ధు. 379

1. కాచిన కావలివారు (హ.) 2. యిట్లు దానవరాచూలికి (హ.) 3. వ్రా.ప్ర. లన్నింట నిట్లే యున్నది.

చ. కని కన లగ్గలింప సురకంటకుఁ డుద్ధతి సద్భటావళిం
గనుఁగొని యీ నరాధమునిఁ గట్టుఁడు పట్టుఁడు కొట్టుఁ డన్న వా
రనుపమ హేతిదీధితు లహర్పతితేజము మాయఁ జేయ డా
సిన నృపశేఖరుండు మదిఁ జేవయు లావును నేర్పు దర్పముఁ. 380

చ. కలిగి మహోగ్రవృత్తిఁ బరిఘంబుఁ గరంబున లీలఁ దాల్చి దో
ర్బల ఘన విక్రమ ప్రళయభై రవు భంగి విజృంభణక్రియా
కలన నెదిర్చె దానవనికాయముతోఁ దలపాటుఁ బోటునుం
జలము బలంబు ధై ర్యమును శౌర్యము ప్రేటును వాటుఁ జూపుచుఁ. 381

చ. పదములు బాహులుం దలలు ప్రక్కలు చెక్కలు జానుయుగ్మముల్
రదములు కర్ణముల్ మెడ లురంబులు మూఁపులు వీఁపు లూరువుల్
చిదురుప లై ధరం దొఱఁగఁ జిందఱవందఱ నేయ సైనికుల్
కదన పరాఙ్ముఖక్రమము గైకొని పాఱిరి కాందిశీకు లై. 382

వ. ఇ వ్విధంబున సైన్యంబు దైన్యంబు నొందియు, వెఱచియు, బఱచియు, విచ్చియుఁ జచ్చియుం, గలంగియు నలంగియు, విఱిగియు సురిఁగియు, జెదరియు బెదరియుఁ, జేవ దఱిఁగి, నుఱుము లై, తన మఱువుసొచ్చిన, బాణుండు శౌర్య ధురీణుండునుం, గోపోద్దీపిత మానసుండును నై, కదిసి, యేసియు, ప్రేసియుఁ బొడిచియు, నడిచియుఁ, బెనంగి, 383

క. క్రుద్ధుం డై యహిపాశ ని, బద్ధుం గావించె నసురపాలుఁడు రణస
న్నద్ధుఁ శరవిద్ధు న్నని, రుద్ధుఁ మహితప్రబుద్ధు రూపసమృద్ధుఁ. 385

వ. ఇట్లు కట్టి, క్రోచిన, నుషాసతి, శోక వ్యాకులిత చిత్తయై, యుండె. అంత నక్కడ.*

అధ్యాయము — ౬౩

క. ద్వారకలో ననిరుద్ధ కు, మారుని పోకకును యదుసమాజము వగలం
గూరుచు నొకవార్తయు విన, నేరక చింతింప నాల్గునెల లరిగె నృపా! 386

వ. అ య్యవసరంబున. 387

1. సైన్యముల్ (హ.)

* ఈ క్రింది పద్యములు రెండును, తం.వా. ప్రతులలో నున్నవి. *హ''లో లేవు.

క. నీల పటాంచిత మై సువి, శాలం బై వాయు నిహతిఁ జండధ్వని నా
భీల మగు నతని కేతన, మాలోన నకారణంబ యవనింగూలెఁ.

క. అది చూచి దనుజపాలుఁడు, మదనాంతకుఁ డాడినట్టి మాట నిజముగాఁ
గదనంబు గలుగు ననుచును, నెదురెదురే చూచుచుండె నెంతయుఁ బ్రీతిఁ.

—: నారదుని వలన ననిరుద్ధ వృత్తాంతమును విని కృష్ణుఁడు బాణాసురునిమీఁదికి దండెత్తుట :—

క. శారద [1]నిర్మల నీరద, పారద రుచిదేహుఁ డతుల భాగ్యోదయుఁడా
నారదముని యేతెంచె న, పార దయామతి మురారిభజన ప్రీతిఁ. 388

వ. ఇట్లు చనుదెంచిన, న ద్దివ్యమునికి నిర్మల మణినిర్మిత సుధర్మాభ్యంతరంబున యదు వృష్ణి భోజాంధక వీరులు గొలువం, గొలువున్న కమలలోచనుండు ప్రత్యుత్థానంబు చేసి, యర్ఘ్య పాద్యాది విధులం బూజించి, సముచిత కనకాసనాసీనుం జేసిన, న త్తాపసోత్తముండు పురుషోత్తము నుదాత్త తేజోనిధిం బొగడి, యనిరుద్ధు వృత్తాంతం బంతయుఁ దేటపడ నెఱింగించి, య ప్పుండరీకాక్షునిచేత నాపుంత్రణంబు వడసి, యంతర్ధానంబు నొందె. తదనంతరంబ కృష్ణుండు శుభ ముహూర్తంబునం దండయాత్రాభిముఖుం డై, ప్రయాణభేరి వ్రేయించి, బలంబుల వెడలింప బ్రద్దలవారిం బనిచి, తానును గట్టాయితం బయ్యె. అంత, 389

సీ. హార కిరీట కేయూర కంకణ కటకాంగుళీయక నూపురాది వివిధ
భూషణ ప్రతతిచేఁ బొలుపారు కరముల ఘన గదా శంఖ చక్రములు దనర
సురభి చందన లిప్త సురుచి రోరస్థలిఁ బ్రవిమల కౌస్తుభ ప్రభలు నిగుడఁ
జెలువారు పీత కౌశేయ చేలము కాసె వలనుగా రింఛోలంబుగ నిడి

తే. శైబ్య సుగ్రీవ మేఘపుష్పక వలాహ
కములు పూన్చిన తే రాయితముగఁ జేసి
[2]దారకుఁడు తేర నెక్కి మోదంబుతోడ
భానుఁ డుదయాచలం బెక్కుపగిది [3]మెఱసి. 390

వ. ఇట్లు రథారోహణంబు చేసి, భూసురాశీర్వచన పూతుఁడును, మహిత దివ్యాంకురాలంకృతుండును, లలిత పుణ్యాంగనా కరకిసలయ కలిత శుభాక్షత విన్యాస భాసుర మస్తకుండును, మాగధ మంజుల గానానుమోదితుండును, వందిజన సంకీర్తనానందితుండును, బాలక పఠన రవ వికాసిత హృదయుండును నై, వెడలు నవసరంబున. 391

సీ. బలభద్ర సాత్యకి ప్రద్యుమ్న [4]ముఖ యదు వృష్ణి భోజాంధక వీరవరులు
దుర్వార పరిపంథి గర్వభేదన కళా చతుర బాహాబలోత్సాహలీల
వారణ స్యందన వాజి సందోహంబు సవరణ సేయించి సంభ్రమమున
సముచిత ప్రస్థాన చటుల భేరీ భూరి ఘోష మంభోనిధి ఘోష మడఁప

---

1. కోమల (తం.వా.) 2. దారకుఁడు (తం.) 3. మెఱయ (హ.తం.వా.) 4. యదుముఖ (హ.)

తే. ద్వాదశాక్షౌహిణీ బలోత్కరము లోలి
నడచెఁ గృష్ణుని రథము [1]వెన్నంటి చెలఁగి
పృథులగతి ముఁ భగీరథు రథమువెనుక
ననుగమించు వియన్నది ననుకరించి! 392

వ. ఇ ట్లవ్విధంబునం గదలి, కతిపయ ప్రయాణంబుల శోణపురంబు చేరంజవి, వేలా
లంఘనంబు చేసి, యదువీరు లంత, 393

మ. సరి దారామ సరోవ రోపవన యజ్ఞస్థానముల్ మాపి వే
పరిఘల్ పూడిచి యంత్రముల్ దునిమి వప్రవ్రాతముల్ [2]దొబ్బి గో
పురముల్ గూలఁగఁద్రోచి సౌధభవనంబుల్ నూకి ప్రాకారముల్
ధరణిం గూల్చి కవాటముల్ విటిచి రుద్దండ క్రియాలోలు లై. 394

వ. ఇ ట్లనేకప్రకారంబుల గాసిచేసి, పురంబు నిరోధించి. పేర్చి, యార్చినం, జూచి,
యాగ్రహ సమ[2]గ్రోగ్రమూ ర్తి యై, బాణుండు సమరసన్నాహ సంరంభ
విజృంభమాణుం డై, సంగరభేరి వ్రేయించిన. 395

సీ. ఆచక్రవాళాచ లాచక్ర మంతయు [3]బ్రమసి కుమ్మరిసారెపగిదిఁ దిరిగె
ఘన ఘోణి ఖురకోటి [4]ఘట్టిత పదముల కరణి నంభోనిధుల్ గలఁగి పొరలెఁ
గాలరుద్రాభీల కరళూల హతి రాలు పిడుగులగతి [5]రాలె నుడుగుణంబు
చటు లానిలోద్ధూత శాల్మలీతూలంబు చాడ్పున మేఘముల్ చదలఁ దూలె
తే. గిరులు వదఁకాడె దివి పెల్లగిల్లె సురల
గుండె లవిసె రసాతల క్షోభ మొదవె
దిక్కు [6]లదరె విమానముల్ తెరలి చెదరెఁ
గలఁగి గ్రహరాజ చంద్రుల గతులు దప్పె. 396

వ. అట్టి సమరసన్నాహంబునకుఁ గట్టాయితం బై, మణిఖచిత[7]భర్మ వర్మ నిర్మలాంశు
జాలంబులును, శిరస్త్రాణ కిరీటకోటి ఘట్టిత వినూత్న రత్నప్రభా పటలంబులును,
గనక కుండల గ్రైవేయ హార కంకణ తులాకోటి వివిధభూషణ వ్రాత రుచినిచ
యంబులును, ప్రచండ బాహుదండ సహస్రంబున వెలుంగు శర శరాసన శక్తి
ప్రాసతోమర గదా కుంత ముసల ముద్గర [8]భిండివాల కరవాల [9]పట్టిస శూల క్షురికా
పరిఘాదినిశాతహేతివ్రా తాతిదీధితులును,వియచ్చరకోటినేత్రంబులకు మిఱుమిట్లు

1. వెన్నడిఁ (తం.వా.) 2. మూ ర్తియుంబోలె (తం.వా.) 3. బరసి (తం.); బలసి (వా.); భ్రమసి (హ.) 4. ఘట్టితోదకముల (వా.); ఘట్టికస్వనముల (వా.) 5. నుడుగణమురాలె (హ.); నుడు బృంద మెడలె (తం.వా.) 6. లురిసె (తం.వా.) 7. వర్మనిర్మిత (హ.) 8. భిందిపాల (తం.వా.) 9. పట్టసు (హ.)

గొలుపం గనకాచల శృంగ సముత్తుంగం బగు రథం బెక్కి, యరాతి వాహినీ
సందోహంబునకుం దుల్యం బయిన నిజ సేనాసమూహంబు లిరుగడల నడవ,
బాణుం డక్షీణ ప్రతాపంబు దీపింప, ననికి వెడలె. ఆ య్యవసరంబున, 397

—:బాణాసురునికి సహాయభూతుం డగు శివునికిని గృష్ణునికిని యుద్ధము జరుగుట:—

చ. వరదుఁ డుదార భక్తజన వత్సలుఁ డైన హరుండు బాణునిం
గర మనురక్తి నాత్మజులకంటె దయామతిఁ జూచుఁ గాన, దా
దుర మొనరించువేడ్కఁ, బ్రమథుల్ గుహుఁడుఁ, నిజ భూతకోటియుఁ
[1]సరవి భజింప నుజ్జ్వల నిశాత భయంకర శూలహస్తుఁ డై. 398

సీ. ఖరపుటాహతి రేఁగు ధరణీపరాగంబు పంకేరుహాప్త బింబంబుఁ బొదువ
విపుల వాలాటోప విక్షేప జాత వాతాహతి వారివాహములు విరియఁ
గుఱుచ తిన్నన వాఁడి కొమ్ములఁ జిమ్మిన బ్రహ్మాండ భాండ కర్పరము వగుల
[2]నలవోక ఖణిఖణి ల్లని అంకె [3]వేసిన రోదసీకుహరంబు భేదిలంగ

తే. గళ చల ద్ఘర్మఘంటికా ఘణఘణ ప్ర
ఘోషమున దిక్తటంబు లాకులత నొంద
నీల నడతెంచు కలధౌతశైల మనఁగ
నుక్కుమిగిలిన వృషభేంద్రు నెక్కి వెడలె. 399

వ. ఇట్లు వెడలి, సమరసన్నాహ సముల్లాసంబు మొగంబులకు వికాసంబు సంపా
దింపం, బ్రతిపక్షబలంబులతోడం దలపడిన ద్వంద్వయుద్ధం బయ్యె. అప్పు డ
ప్పురాతన యోధుల యాయోధనంబుఁ జూడ, వేడ్కం జనుదెంచిన, సరసిజ
సంభవ శక్ర సుర యక్ష సిద్ధ సాధ్య చారణ గంధర్వ కిన్నర కింపురుష గరుడోర
గాదులు, నిజ విమానారూఢు లై, వియత్తలంబున నిల్చిరి. అట్టియెడఁ గృష్ణుం
డును హరుండును, మారుండును గుమారుండును, గూపకర్ణ కుంభాండులును
గామపాలుండును, బాణపుత్రుం డగు బలుండును సాంబుండును, సాత్యకియును
బాణుండును, రథికులు రథికులును, నాశ్వికులు నాశ్వికులును, గజారోహకులు
గజారోహకులును, బదాతులుఁ బదాతులునుం దలపడ, నితరేతర హేతిసంఘట్టనం
బుల మిణుఁగురులు చెదరె. పరస్పరాహ్వాన బిరుదాంకిత సింహనాద హుంకార
శింజినీటంకార వారణఘీంకార వాజిహేషారవంబులను, పటహ కాహళ భేరీ
మృదంగ శంఖ తూర్య ఘోషంబులను, బ్రహ్మాండకోటరంబు పరిస్ఫోటితం
బయ్యె. అ య్యవసరంబున, 400

1. సరస (తం.వా.) 2. అలవోకవలె ఖణిల్లని (తం.వా.) 3. వైచిన (తం.వా.); వేసిన (హ.)

చ. జలరుహనాభుఁ డార్చి నిజ శార్ఙ్గరాసన ముక్త సాయకా
వలి నిగుడించి వోఁచెఁ బురవైరి పురోగములన్ రణక్రియా
కలితుల గుహ్యక ప్రమథ కర్బుర భూత పిశాచ [1]డాకినీ
బలవ దరాతియోధులను బమ్మెరపోయి కలంగి పాఱఁగన్. 401

వ. ఇ ట్లేసి, యార్చిన, కుంభినీధరు భుజావిజృంభణ సంరంభంబునకు సహింపక, నిటలాంబకుం డనలకణంబు లుమియు నిశితాంబకంబులఁ బీతాంబరుని నేసిన, వాని నన్నింటి నడుమన బ్రతిబాణంబు లేసి, త్రుంచినం, గనుంగొని, మఱియును.

మ. అనలాక్షుండు త్రిలోకపూజ్య మగు బ్రహ్మాస్త్రం బరిం బోసి యా
వనజాతేక్షణుమీఁదఁ గ్రోధమహిమ వ్యాకీర్ణుఁ డై యేసె నే
సినఁ దద్దివ్యశరంబుచేతనె మరల్చెన్ గృష్ణుఁ డత్యుద్ధతిన్
జనితాశ్చర్య రసాబ్ధి మగ్ను లగుచున్ శక్రాదు లగ్గింపఁగన్. 403

శా. వాయవ్యాస్త్ర ముపేంద్రుపై నలిగి దుర్వారోద్ధతి న్నేయ ఁ జై
తేయధ్వంసియుఁ బార్వతాశుగముచేఁ [2]ద్రెంచెం గ్రతుధ్వంసి యా
గ్నేయాస్త్రం బడరించె [3]నుగ్రగతి లక్ష్మీనాథుపై దాని వే
మాయంజేసెను నైంద్రబాణమునఁ బద్మాక్షుండు లీలాగతిన్. 404

వ. మఱియును. 405

ఉ. పాయని కిన్కతో హరుఁడు పాశుపతాస్త్రము నారిఁ బోసినన్
దోయరుహాయతాక్షుఁడును దోడన లోకభయంక రోగ్ర నా
రాయణ బాణరాజము రయంబున వేసి మరల్చె దానిఁ జ
క్రాయుధుఁ డి త్తెఱంగునఁ బురారి శరావలి రూపుమాపినన్. 406

క. ఊహ గలంగియు విగతో, త్సాహుం డగు హరునిమీఁద జలజాక్షుఁడు స
మ్మోహన శిలీముఖం బ, వ్యాహత జయశాలి యగుచు నడరించె నృపా! 407

వ. అ ట్లేసిన. 408

క. జృంభణ శరపాతముచే, శంభుఁడు నిజతనువు పరవశం బై సోఁకన్
జృంభితుఁ డై ఘన నిద్రా, [4]రంభత వృషభేంద్రు మూఁపురము పై వ్రాలెన్. 409

1. డాకినీ (వా.తం.) 2. ద్రుంచెం (హ.) 3. సత్త్వగతి (తం.) 4. రంభమున వృషేంద్రు (తం.వా.)

వ. ఇట్లు వ్రాలినం. జక్రపాణి, పరబలంబుల నిశితబాణపరంపరలఁ దునిమియు, నొక్క యెడం గృపాణంబులం గణికలు చేసియు, నొక్కచో గదాహతులం దుత్తుమురుగా మొత్తియు ని వ్విధంబునఁ బీనుంగుపెంటలఁ గావించె. అంత,

చ. తటిమి మురాంతకాత్మజుఁ [1]డుదాత్తబలంబున బాహులేయుపైఁ
[2]గఱకరిఁ దాఁకి తీవ్రఁ [3]శరకాండ పరంపర లేసి నొంచిన
[4]న్నెఱఁకులు గాఁడి పై దొరఁగు నెత్తుట [5]జొత్తిలి వైరులార్వఁగాఁ
బఱచె మయూరవాహనము పెకొని తోలుచు నాజిభీతుఁ డై. 411

ఉ. పంబి రణక్షి[6]తిఁ శర విపాటిత శాత్రవవీరుఁ డైన యా
సాంబుఁడు హేమపుంఖ శితసాయక జాలము లేర్చి భూరి కో
పంబున నేసినం జెదరి బాణతనూభవుఁ దోడి పాఱె శౌ
ర్యంబును బీరముం దగవు [7]నాఱడిఁబోవ బలంబు లార్వఁగన్ 412

మ. వర బాహాబలశాలి యా హలి రణావష్టంభ సంరంభ వి
స్ఫుర దుగ్రాశనితుల్య మైన ముసలంబుం బూన్చి వ్రేనెన్[8] వడిన్
బొరిఁ గుంభాండక కూపకర్ణుల శిరంబుల్ వ్రస్సి మేదంబు నె
త్తురు కర్ణంబుల వాతనుం దొరఁగ సంధుల్ వీడి వే చావఁగన్. 413

వ. అట్టియెడ సైన్యంబు దైన్యంబు నొంది, యనాథం బై, చెడి, విఱిగి, పాఱినం గని, బాణుండు సాత్యకిం గేడించి, ప్రళయాగ్నియుం బోలి విజృంభించి, చెయి వీచి, బలంబుల మరలం బురికొల్పి. తానును ముంగలి యై నడచె. అప్పు డుభయ సైన్యంబు లన్యోన్య జయకాంక్షలం దలపడి, దక్షిణోత్తర సముద్రంబుల రౌద్రం బున వీఱం దాఁకినం, బోరు ఘోరం బయ్యె. ఆట్టియెడ గదల నడిచియుఁ, గుఠారంబులం బొడిచియు, సురియలం గ్రుమ్మియు, శూలంబులం జిమ్మియు, శక్తుల నొంచియుఁ, జక్రంబులం ద్రుంచియు, ముసలంబుల మొత్తియు, ముద్గరంబుల నొత్తియుఁ, గుంతంబులఁ గ్రుచ్చియుఁ, బంతంబు లిచ్చియుఁ, బరిఘంబుల నొంచియుఁ, బట్టిసంబులం ద్రుంచియు, శరంబుల నేసియుఁ, గరవాలంబుల వ్రేసియు, సత్రాసులై పాసియు, విత్రాసులై డాసియుఁ బెనంగినం, దునిసిన శిరంబులును, దునుకలైన కరంబులును, దెగిన కాళ్ళును, ద్రెస్సిన వ్రేళ్లును, దుముకులైన యెముకలును, బ్రోవులైన ప్రేవులును, నులిసిన మేనులును, నలిసిన జానువులును, నొగిలిన వర్మంబులును, బగిలిన చర్మంబులును, వికలంబులైన సకలావయవంబులును, వికీర్ణంబులైన కర్ణంబులును, విచ్ఛిన్నంబులైన

1. డుదార (హ.) 2. గరకరి (తం.) గఠిగరి (వా.) 2. శిత (తం.వా.) 4. నెఱకలుగాడి పెల్దొరుగు (హ.) 5. ఁజొత్తిలి (హ.తం.) 6. క్షితితల (హ.) 7. నాఱడివోవ (వా.) 8. బొరింబొరిఁ (తం.వా.)

నయనంబులును, వెడలు రుధిరంబులును, బడలుపడు బలంబులును, గొండలవడు వునం బడు మాంసఖండంబులును, వాచఅచు కొఅప్రాణంబులును, వ్రాలిన తేరులును, గూలిన కరులును, నొఅగిన గుఱ్ఱంబులును గలిగి, పలలఖాదన కుతూహల జనిత మదాంధీభూత పిశాచ డాకినీ భూత బేతాళ సమాలోల కోలాహల భయంకరారావ బధిరీకృత సకల దిశావకాశంబై సంగరాంగణంబు భీషణం బయ్యె. అ య్యవసరంబున, 414

చ. శర కుముదంబు లుల్లసిత చామర ఫేనము లాతపత్ర భా
సుర నవ పుండరీకములు శోణిత తోయము లస్థి నైకతో
త్కరము భుజా భుజంగమనికాయము కేశకలాప శైవల
స్ఫురణ రణాంగణం బమరెఁ బూరిత శోణనదంబు పోలికన్. 415

వ. అట్టియెడ బాణుండు, కట్టలుకన్ గృష్ణునిపైఁ దన రథంబు బఱపించి, యభర్వ
బాహాసహస్ర దుర్వార గర్వాటోప ప్రదీప్తుం డయి, వదిసి. 416

మ. ఒక యేనూఱు కరంబులఁ ధనువు లత్యుగ్రాకృతిఁ దాల్చి త
క్కక యొకొక్కట సాయకద్వయము వీఁకం బూన్చి నాలోన నం
దకహస్తుండు తదుగ్ర చాపచయ విధ్వంసంబు గావించి కొం
చక తత్సారథిఁ గూలనేసి రథముం జక్కాడి శౌర్యోద్ధతిన్. 417

తే. ప్రళయ జీమూతసంఘాత భయద భూరి
భైరవారావముగ నొత్తెఁ బాంచజన్య
మఖిలజనులు భయభ్రాంతు లయి చలింపఁ
గడఁగి నిర్భిన్న రాక్షసీ [1]గర్భముగను. 418

వ. అట్టి యవక్రవిక్రమ పరాక్రమంబున వెగడుపడి, బాణుండు [2]వ్రేలు మొగంబువడి, నేయునది లేక, విన్నన్నై యున్న. 419

సీ. అత్తఱిఁ గోటర యను బాణజనయిత్రి సుతుఁ గాచు మతము సన్మతిఁ దలంచి
వీడి శిరోజముల్ వ్రేలంగ నిర్ముక్త పరిధాన యై మురాసురవిభేది
యెదుర నిల్చినఁ జూడ మదిఁ జాల రోసి పరాఙ్ముఖఁ డై యున్న ననువు వేచి
తల్లడించుచు బాణుఁ డుల్లంబు గలఁగంగఁ దలచీర వీడ యాదవులు నవ్వ

తే. నవ్య కాంచన మణిభూషణములు రాలఁ
బాదహతి నేల గంపింపఁ బాటీ యాత్మ
పురము వడిఁ జొచ్చె నప్పుడు భూతగణము
లాకులతతోడ [3]నెక్కడే నరుగుటయును. 420

1. గర్భ మగల (హ.) 2. లేటమొగంబువడి (తం.) 3. ఎక్కటి యరుగుటయును (హ.)

క. శిరములు మూఁడును ఘన భీ,కరపదములు మూఁడు గల్గి [1]కఠిన మహేశ
జ్వర మురు ఘోరాకృతితో, నరుదెంచుచు నుండఁ గృష్ణుఁ డల్లన నగుచున్.

—: వైష్ణవజ్వరముచేఁ బరాజితం బై శైవజ్వరము శ్రీకృష్ణుని స్తుతించుట :—

చ. పరువడి వైష్ణవజ్వరముఁ బంపిన న య్యుభయ జ్వరంబులున్
వెరవును లావు చేవయును వీరము బీరము గల్గి ఘోర సం
గర మొనరింప నందు [2]గరకంఠకృత జ్వర ముగ్ర వైష్ణవ
జ్వరమున కోడి పాఱె ననివారణ వైష్ణవి వెంట నంటఁగన్. 422

తే. పాఱి యేదిక్కుఁ గానక ప్రాణభీతి
నెనసి యేడ్చుచు నా హృషీకేశు పాద
కంజములఁ బడి ననుఁ గావు కావు మనుచు
నిటలతట ఘటితాంజలిపుటయు నగుచు. 423

వ. ఇట్లు వినుతించె. 424

సీ. అవ్యయు ననఘు ననంతశక్తినిఁ [3]బరు లయినట్టి బ్రహ్మ రుద్రామరేంద్ర
వరుల కీశ్వరుఁ డైనవాని సర్వాత్మకు జ్ఞానస్వరూపు సమానరహితు
వరదుని జగ దుద్భవ స్థితి సంహార హేతుభూతుని హృషీకేశు నభవు
బ్రహ్మచిహ్నంబు లై పరఁగు సుజ్ఞాన శక్త్యాదుల నొప్పు బ్రహ్మంబు నీశు

ఆ. నజు షడూర్మిరహితు నిజ యోగమాయా వి
మోహి తాఖిలాత్మ ముఖ్యచరితు
మహిత తేజు నాది మధ్యాంత హీనునిఁ
జిన్మయాత్మ నిను భజింతుఁ గృష్ణ! 425

వ. అదియునుం గాక, లోకంబున దైవం బనేకప్రకారంబు లై యుండు. అది యెట్టి దనినం, గళా కాష్ఠా ముహూర్తంబులనం గల కాలంబును, సుకృతదుష్కృతాను భవ రూపంబు లైన జీవకర్మంబులును, స్వభావంబును, సత్త్వ రజ స్తమో గుణాత్మకం బైన ప్రకృతియును, సుఖ దుఃఖాశ్రయం బయిన శరీరంబును, జగజ్జంతు నిర్వాహకం బయిన ప్రాణంబును, సకలపదార్థ పరిజ్ఞానకారణం బయిన యంతఃకరణంబును, మహ దహంకార శబ్ద స్పర్శ రూప రస గంధ తన్మాత్ర తత్కార్యభూత గగన పవనానల సలిల ధరాఖ్య లగు పంచభూతంబులు నాదిగాఁ గల ప్రకృతివికారంబులును, నన్నింటి సంఘాతంబును, బీజాంకుర న్యాయంబునం

1. కనలి (తం.వా.) 2. నందుఁ గఱకంఠ (హ.) 3. బరమయినట్టి (హ.)

గార్యకారణ రూప [1]ప్రవాహంబును నై, జగత్కారణ శంకితం బై యుండు. అది యంతయు భవదీయ మాయావిడంబనంబు గాని, యున్నయది కాదు. భవదీయ మాయానివర్తకుండ వయిన నీవు, నానావిధ దివ్యావతారాది లీలలం జేసి, దేవగణంబులను, సత్పురుషులను, లోక నిర్మాణచణు లయిన బ్రహ్మాదు లను బరిరక్షింపుచు, లోక హింసాప్రవర్తకు లయిన దుష్ట మార్గగతులం, క్రూరా త్ముల హింసింపుచుందువు. విశ్వ విశ్వంభరా భార నివారణంబు సేయుటకుఁ గదా భవదీయ దివ్యావతార ప్రయోజనంబు. కావున నిన్ను శరణంబు వేఁడెద.

సీ. [2]శాంత మై మహిత తీక్ష్ణ సుదుస్సహం బై యుదార మై వెలుఁగొందు తావకీన
భూరి భాస్వ త్తేజమునఁ దాప మొందితిఁ గడుఁ గృశించితి నన్నుఁ గరుణఁ జూడు
మితర దేవోపా స్తి రతి మాని మీపాద కమలముల్ నేవించు విమలబుద్ధి
యెందాఁక మదిఁ దోఁప దందాఁకనే కదా ప్రాణులు నిఖిలతాపములఁ బడుట

తే. యవిరళానన్య గతికుల నరసి ప్రోచు
బరుదుగల నీకు ననుఁ గాచు టరుదె దేవ!
ప్రవిమలాకార! సంసార భయవిదూర!
భక్తజన పోష పరితోష! పరమపురుష! 427

చ. అనినఁ బ్రసన్నుఁ డై హరి యనంతుఁడు దైత్యవిభేది దాని కి
ట్లనియె మదీయ సాధన మనన్యనివారణ మౌట నీ మదిం
గని నను నార్తిఁ జొచ్చితివి గావున మజ్జ్వర తీవ్రదాహ వే
దన నినుఁ బొంద దింకఁ బరితాపము దక్కుము నీ మనంబునన్. 428

వ. అని మఱియు, నప్పుండరీకాక్షుం డిట్లను. ఎవ్వరేనియు నీ యుభయజ్వర వివాదంబును, నీవు మత్ప్రపత్తిఁ జొచ్చుటయుఁ జిత్తంబులఁ దలంతు రట్టి పుణ్యాత్ములు, శీతోష్ణజ్వరాది తాపంబులం బొరయరు. అని యానతిచ్చిన, నమ్మహేశ్వర జ్వరంబు పరమానంద భరిత హృదయంబున నా రథాంగపాణికి సాష్టాంగ దండ ప్రణామం బాచరించి, నిజేచ్ఛం జనియె. అంత బాణాసురుండు నక్కడ, 429

—: బాణాసురుఁడు రెండవసారి యుద్ధమునకు వచ్చుట :—

సీ. కమనీయ కింకిణీ ఘంటికా సాహస్ర ఘణఘణ ధ్వనిచేత గగన మగల
నన్య జనాలోక నాభీల తరళోగ్ర కాంచన ధ్వజ పతాకలు వెలుంగఁ
బృథు నేమిఘట్టనఁ బృథివి కంపింపంగ వలనొప్పు పటు జవాశ్వములఁ బూన్చి
నట్టి యున్నత రథం బత్యుగ్రగతి నెక్కి కరసహస్రముల భీకరతరాసి

1. ప్రభావంబును (హ.) 2. చండమై మహిత తీక్షణ దుస్సహంబై (హ.);
"తప్తోఽహం తే తేజసా దుస్సహేన శాంతోగ్రేణ" అని మూలము. (63-39)

తే. శర శరాసన ముఖ దివ్యసాధనములు
దనరఁ జలమును బలము నుత్కటము గాఁగ
హర్ష మిగురొత్త కయ్యంపు టాయితమునఁ
బురము వెలువడెఁ బలిపుత్రుఁ డురుజవమున. 430

క. చని రణభూమిని మధ్యం, దిన మార్తాండ ప్రపంచ దీప్తాకృతితోఁ
దనరుచుఁ బరిపంథి బలేం, ధన దవశిఖి యైన కృష్ణుఁ దాఁకెం బెలుచన్. 431

ఉ. తాఁకి భుజావిజృంభణము దర్పము నేర్పును నేర్పడంగ నొ
క్కూఁకున వేయిచేతుల మహోగ్ర శరావళి పింజపింజతోఁ
దాఁకఁగ నేసినఁ మురవిదారుఁడు తోడన తచ్ఛరావళి
న్నాఁక [1]గొనాక ద్రుంచె నిశితార్ధశశాంక శిలీముఖంబులన్. 432

వ. అంత. 433

చ. నుత నవపుండరీక నయనుం డన నొప్పు మురారి రోషఘూ
ర్ణిత మహితారుణాబ్జదళనేత్రుడుఁ దా నయి పంచె దైత్యుపై
దితిసుత కాననప్రకర దీపితశుక్రము రక్షితాంచితా
శ్రితజన చక్రమున్ సతత సేవిత [2]శక్రము [3]దివ్యచక్రమున్. 434

వ. అదియునుం, బ్రచండ మార్తాండ మండలప్రభా విడంబితంబును, భీషణ శత సహస్రకోటి దంభోళిత నిబిడ నిశిత నిష్ఠుర ధారాసహస్ర ప్రభూత జ్వలన జ్వాలికాపాస్త సమస్త కుటిల పరిపంథి దుర్వార బాహు గర్వాంధకారంబును, సకల దిక్పాల దేవతాగణ జేగీయమానంబును, సమద దానవజన లోక భయంకర దర్శనంబును, సమంచిత సజ్జనలోక ప్రియంకర స్పర్శనంబును నగు సుదర్శనం బసురాంతక ప్రేరితం బై చని, యారామకారుండు కదళికా కాండంబుల నేర్చు చందంబునం బేర్చి,సమద వేదండ శుండాదండ మండితంబును, గనక మణివలయ కేయూర కంకణాంకితంబు నగు తదీయ బాహాసహస్రంబుఁ గరచతుష్టయావ శిష్టంబుగాఁ దునుము నవసరంబున. 435

—:శివుఁడు బాణుని రక్షింప శ్రీకృష్ణుని స్తుతించుట:—

తే. కాలకంఠుఁడు బాణుపైఁ గరుణ గలఁడు
గాన నఖిలాండపతి కృష్ణుఁ గదియవచ్చి
పురుషసూక్తంబుఁ జదివి సంపుట కరాబ్జుఁ
డగుచుఁ బద్మాయతాక్షు నిట్లని నుతించె. 436

1. గొనంగ (తం.వా.) 2. చక్రము (హ.) 3. దేవచక్రముఁ (త.)

వ. దేవా! నీవు బ్రహ్మస్వరూపం బగు జ్యోతిర్మయుండవు. నిఖిలవేద వేదాంత [1]నిగూఢుండవు. నిర్మలుండవు. సమానాధిక రహితుండవు. సర్వ వ్యాపకుండ వైన నిన్ను నిర్మలాంతఃకరణు లైనవార లాకాశంబుపగిది నవలోకింతురు. ఆదియునుం గాక, పంచోపనిషన్మయం బయిన భవదీయ దివ్యమంగళ మహా విగ్రహ పరిగ్రహంబు నేయునెడ, నాభియం దాకాశంబును, ముఖంబునం గృశా నుండును, శిరంబున స్వర్గంబును, శ్రోత్రంబుల దిశలును, నేత్రంబుల సూర్యుండును, మనంబునఁ జంద్రుండును, బాదంబుల వసుంధరయును, నాత్మయం దహంకారం బును, జఠరంబున సప్తసముద్రంబులును, రేతంబున నంబువులును, భుజంబుల నింద్రుండును, రోమంబుల మేఘ మహీరుహౌషధీవ్రాతంబును, శిరోజంబుల బ్రహ్మలును, జ్ఞానంబున సృష్టియు, నవాంతర ప్రజాపతులును, హృదయంబున ధర్మంబునుం గలిగి, మహాపురుషుండ వై, లోకకల్పనంబు కొఱకు నీయకుంఠిత తేజంబు గుప్తంబు చేసి, జగదుద్భవంబు కొఱకుఁ గైకొన్న భవదీయ దివ్యావ తార వైభవం బెఱింగి, నుతింప నెంతవారము. నీవు సకల చేతనాచేతన నిచయంబుల కాద్యుండవు, అద్వితీయుండవు. పురాణపురుషుండవు. సకలసృష్టి హేతుభూతుండవు. ఈశ్వరుండవు.దినకరుండు కాదంబినీ కదంబావృతుం డగుచు భిన్నరూపుం డై, బహువిధ చ్ఛాయలం దోఁచువిధంబున, నీ యఘటిత ఘటనా నిర్వాహకం బైన సంకల్పంబునఁ ద్రిగుణాతీతుండ వయ్యును, సత్త్వాది [2]గుణ వ్యవధానంబుల ననేకరూపుండ వై, గుణవంతు లైన సత్పురుషులకుఁ దమో నివారకం బైన దీపంబు రూపంబునం బ్రకాశింపుచుందువు. భవదీయ మాయా విమోహితులైన జీవులు, పుత్ర దార గృహ క్షేత్ర సంసారాది [3]రూపం బయిన పాప పారావార మహావర్త గర్తంబుల మునుంగుచుం, దేలుచుందురు. దేవా! భవదీయ దివ్య రూపానుభవంబు నేయంజాలక, యింద్రియపరతంత్రుం డై, భవత్పాద సరసీరుహంబుల నేర్పునఁ జేర నెఱుంగని మూఢాత్ముం డాత్మవంచకుం డనంబడు. విపరీతబుద్ధిఁజేసి, ప్రియుండ వైన నిన్ను నొల్లక, యింద్రియార్థాను భవంబు నేయుట, యమృతంబు మాని హాలాహలంబు నేవించుట కాదె. జగదుదయ పాలన లయ లీలా హేతుండ వై, శాంతుండ వై, సుహృజ్జన భాగధేయుండ వై సమానాధిక వస్తుశూన్యుండ వైన నిన్ను నేనునుం,బ్రహ్మయుం బరిణతాంతఃకరణు లైన మునిగణంబులును, భజియింపుచుందుము. మఱియును,

---

1. నిరూఢుండవు (హ.) 2. విధానంబుల (తం.) 3. రూపంబయిన పారావార (హ.)

తే. అవ్యయుండ వనంతుండ [1]వచ్యుతుండ
వాది మధ్యాంత శూన్యుండ వఖిలధృతివి
నిఖిలమం దెల్ల వర్తింతు [2]నీవు దగిలి
నిఖిల మెల్లను నీయంద నెగడుఁ గృష్ణ! 438

సీ. అని సన్నుతించిన హరి యాత్మ మోదించి మొగమునఁ జిఱునవ్వు మొలకలెత్త
లలిత బాలేందుకళామౌళి కిట్లను శంకర! నీ మాట సత్య మరయఁ
నేది నీ కిష్ట మై యెసఁగెడు దానిన వేఁడుము నీ కిత్తు వీఁ డవధ్యుఁ
డది యెట్టి దనినఁ బ్రహ్లాదుండు మద్భక్తుఁ డతనికి వరము నీ యన్వయమున

తే. జనన మందినవారలఁ జంప ననుచుఁ
గడఁగి మన్నించితిని నది కారణమున
విశ్వ విశ్వంభరాభార విపుల భూరి
బల భుజాగర్వ మణఁపంగవలయుఁ గాన. 439

క. కరములు నాలుగు చిక్కఁ, బరిమార్చితి వీఁడు నీదు భక్తుల కగ్రే
సరుఁ డై పొగడొంది జరా, మరణాది భయంబు దక్కఁ మను నిటమీఁదఁ. 440

వ. అని యానతిచ్చిన, నంబికావరుండు, సంతుష్టాంతరంగుఁ డయ్యె. అ బ్బలినంద నుండు రణరంగవేదిం గృష్ణదేవతా సన్నిధిం బ్రజ్వలిత చక్రకృశాను శిఖా జాలంబులందు నిజబాహాసహస్ర శాఖాసమిత్ప్రచయంబును, దత్తతోద్వేల కీలాల మహితాజ్య ధారా శతంబులను, బర భయంకర వీరహుంకార మంత్రం బుల తోడ వ్రేల్చి, పరిశుద్ధిం బొంది, విజ్ఞాన దీపాంకురంబున భుజాఖర్వ గర్వాంధకారంబు నివారించినవాఁ డై, [3]యనవరత పూజిత స్థాణుం డగు బాణుండు, భుజవన విచ్ఛేద జనిత విరూపిత స్థాణుం డయ్యును,దదీయ వరదాన కలితానంద హృదయారవిందుం డగుచు, గోవిందునకుఁ బ్రణామంబు లాచ రించి, యనంతరంబ. 441

క. పురమున కేగి యుషాసుం, దరికిని ననిరుద్ధునకు ముదంబున భూషాం
బర దాస దాసికాజన, వర వస్తువితాన మొసఁగి వారని భక్తిఁ. 442

క. కనకరథంబున నిడుకొని, ఘన వైభవ మొప్పఁ గన్యకా యుక్తముగా
ననిరుద్ధుని గోవిందుం, డనుమోదింపంగఁ దెచ్చి యర్పించె నృపా! 443

1. అచ్చుతుండ 2. నీవుగలిగి (నా.) 3. కర్తృపదము పునరుక్తము.

ఉ. అంత మురాంతకుండు త్రిపురాంతకు పీడొక్కని బాణు నిల్పి య
త్యంత విభూతిమై నిజ బలావళితోఁ జనుదేర నా యుషా
కాంతుఁడు మున్నుగాఁ బటహ కాహళ తూర్యనినాద పూరితా
శాంతరుఁ డై వెసం జనియె నాత్మపురీముఖుఁ డై ముదంబునన్. 444

మ. కనియెన్ గోప కుమారశేఖరుఁడు రంగత్ఫుల్ల రాజీవ కో
కనదోత్తుంగ తరంగ సంగత లస త్కాసారకన్ భూరి శో
భన నిత్యోన్నత సౌఖ్య[1]భారక నుదంచ ద్వైభవోదారకన్
జనసంతాప నివారకన్ సుజన భాస్వ త్తారకన్ ద్వారకన్. 445

వ. కని, డాయంజనఁ, బురలక్ష్మి కృష్ణసందర్శన కుతూహల యై చేసన్నలం జీరు చందంబున నందంబు నొందు నుద్ధూత తరళ విచిత్ర కేతుపతాకాభి శోభితంబును, మహనీయ మరకత తోరణ మండితంబును, గనకమణి వినిర్మిత గోపుర సౌధ ప్రాసాదవీథికా విలసితంబును, మౌక్తికవితాన విరచిత మంగళ రంగవల్లీ విరాజి తంబును, శోభనాకలిత విన్యస్త కదళికా స్తంభ సురభి కుసుమ మాలికాక్షితాలం కృతంబును, [2]గుంకుమసలిల సిక్తవిపణీమార్గంబును, శంఖ దుందుభి భేరీ మృదంగ పటహ కాహళాది మంగళారావ కలితంబును, వంది మాగధ సంగీత ప్రసంగంబును నై, యతిమనోహర విభవాభిరామం బైన య ప్పురంబు సచివ పురోహిత సుహృద్బాంధవ ముఖ్య లెదురుకొన, భూసురాశీర్వాదంబులును, బణ్యాంగనా కరకలిత లలితాక్షతలును గైకొనుచుం, గామినీమణులు కర్పూర నీరాజనంబులు నివాళింప, నిజమందిరంబుఁ బ్రవేశించి, య ప్పుండరీకాక్షుండు పరమానందంబున సుఖంబున నుండె. అంత, 446

క. శ్రీకృష్ణుని విజయం బగు, నీ కథఁ బఠియించువార లెప్పుడు జయముల్
గైకొని యిహ పర సౌఖ్యము, లాకల్పోన్నతి వహింతు రవనీనాథా! 447

క. అని చెప్పిన శుకయోగికి, జననాయకుఁ డనియెఁ గృష్ణచరితము విన నా
మన మెపుడుఁ దనియ దింకను, వినవలతుం గరుణఁ జెప్పవే మునినాథా! 448

వ. అనినఁ, బరీక్షిన్నరేంద్రునకు శుక యోగీంద్రుం డి ట్లనియె. 449

---

1. భారకను శుంభద్వైభవో దారకన్ (క.చ.ట.ప.గ.జ) 2. కుసుమ సలిలసిక్త (హ.)

అధ్యాయము — ౬౫

—: నృగమహారాజు చరిత్రము :—

సీ. ధరణీశ! యొకనాఁడు హరితనూజులు రతీశ్వర సాంబ [1]సారణ చారుభాను
లాదిగా యదుకుమారావళి యుద్యానవనమున కతివైభవమున నేగి
వలనొప్ప నిచ్ఛానువర్తు లై సుఖలీలఁ జరియించి ఘనపిపాసలను బొంది
నెటి తప్పి సలిల మన్వేషించుచును వేగ వచ్చుచో నొకచోట వారిరహిత
తే. కూపమును నందులో నొక కొండవోలె
విపుల మగు మేని యూసరవెల్లిఁ గాంచి
చిత్తమున విస్మయం బంది తత్తఱమున
దాని వెడలించు వేడుక దగులుటయును. 450

చ. పరువిడి పోయి తెచ్చి ఘన పాశచయంబుల నంటఁగట్టి య
గ్గురుభుజు లందఱుం గదిసి కో యని యార్చుచు దాని నెమ్మెయిఁ
దరలఁగఁ దీయలేక [2]వగ దట్టముగా మది [3]దుట్టగిల్ల నొం
డొరుఁ గడవంగ వే చని పయోరుహనాభున కంతఁ జెప్పినఁ. 451

చ. విని సరసీరుహోదరుఁ డతి విస్మితుఁ డై జలశూన్య కూప మ
ల్లన కదియంగ నేగి కృకలాసము నొక్క తృణంబుఁ బోలె గొ
బ్బున వెడలించె వామ కరపద్మమున న్నది యంతలోనఁ గాం
చనరుచి మేనఁ గల్గు పురుషత్వముతోఁ బొడసూపి నిల్చినఁ. 452

వ. చూచి, కృష్ణుం డతనివృత్తాంత మంతయు నెఱింగియు, నక్కడి జనంబులు, కుమారవర్గంబునుం, దెలియుకొఱకు నతనిచేతఁ దద్వృత్తాంతం బంతయు నెఱిం గించు వాఁడై, యి ట్లనియె. 453

చ. కన దురురత్న భూషణనికాయుఁడ వై మహనీయమూర్తి వై
యనుపమ కీర్తిశోభితుఁడ వై విలసిల్లుచు ధాత్రిమీఁదఁ బెం
పొనరిన నీకు నేమిగతి నూసరవెల్లితనంబు చొప్పడెఁ
విన నిది చోద్య మయ్యె సువివేకచరిత్ర! యెఱుంగఁ జెప్పుమా. 454

క. అని యడిగిన మురరిపు పద, వనజంబులఁ దన కిరీట వరమణు లొరయఁ
వినయమున మ్రొక్కి యి ట్లను, ఘన మోదముతోడ నిటలఘటితాంజలి యై.

1. గదచారు చారుభాను (హ.) 2. దగ (తం.వా.) 3. ''దుట్టగిల్ల'' అనియే-అన్ని ప్రతులలో నున్నది. నిఘంటువులలో "తుట్టగిల్లు" లేదు. ''తొట్టగిల్లు'' కలదు.

తే. విశ్వసంవేద్య ! మహిత ! యీ విశ్వమందుఁ
బ్రకటముగ నీ వెఱుంగని దొకటి కలదె
యైన నాచేత విన నిష్ట మయ్యెనేని
నవధరింపుము వినుపింతు నంబుజాక్ష! 456

శా. ఏ నిక్ష్వాకు తనూజుఁడఁ నృగుఁడు నా నేపారు భూపాలుఁడఁ
దీనవ్రాతము నర్థిఁ బ్రోచుచు ధరిత్రీనాయకుల్ గొల్చి స
మ్మానింపం జతురంత భూభరణ సామర్థ్యుండ నై సంతత
శ్రీ నిండారినవాఁడ నుల్లసిత కీర్తి స్ఫూర్తి శోభిల్లఁగఁ. 457

చ. పలుకులఁ దన్నుఁ దాఁ బొగడఁ బాతక మందు రటుండెఁ దారకా
వలి సికతా వ్రజంబు హిమవారి కణంబులు లెక్కఁ పెట్టఁగా
నలవడుఁ గాని యేను వసుధామరకోటికి దాన మిచ్చు గో
వుల గణుతింప ధాతయును నోపఁడు మాధవ! యేమి చెప్పుదుఁ. 458

వ. అదియునుం గాక. 459

చ. పొలుచు సువర్ణ శృంగ ఖురముల్ దనరఁ దొలుచూలు లై సువ
త్సలు గల పాఁడి యావుల నుదాత్త తపోవ్రత వేదపాఠముల్
గలిగి కుటుంబు లై విహితకర్మములం జరియించు పేదవి
ప్రులకు సదక్షిణంబుగ విభూతి దలిర్పఁగ నిత్తు నచ్యుతా ! 460

వ. మఱియును, న్యాయసముపార్జిత విత్తము లగు గో భూ హిరణ్య రత్న నివాస
రథ హస్తి వాజి కన్యా సరస్వతీ వస్త్ర తిల కాంచన రజత శయ్యాది బహువిధ
దానంబు లనూనంబులుగా ననేకంబులు నేసితి. పంచ మహాయజ్ఞంబు లొన
రించితి. వాపీ కూప తటాక వన నిర్మాణంబులు నేయించితి. అ వ్విధంబునఁ
జేయుచో నొక్కనాఁడు,

క. అనఘాత్మ ! కశ్యపాఖ్యుం, డను విప్రున కే నకల్మషాత్ముఁడ నై యి
చ్చిన గోవు తప్పి నా మం, దను గలసినఁ దెలియలేక తగ నా గోవుఁ. 462

క. ఒండొక భూమీసుర కుల, మండనునకు దాన మీయ మసలక యావి
ప్రుం డా గోవుం గొని చను, చుండఁ మును ధారగొన్న యుర్వీసురుఁడుఁ.

క. మది రోష మొదవ దోవతి, వదలిన బిగియించుకొనుచు వడిఁ గది సిద్ధి నా
మొదవు నడివీథి దొంగిలి, వదలక కొనిపోయె దిట్టివాఁడును గలఁడే. 464

చ. అనపుడు నాతఁ డి ట్లనియె, నాతనితో నిపు డేను దీని న
జ్జనపతి చేత ధారగొని సాధుగతిం జన నీది యంట యె
ట్లనిన నతండు నేనును ధరాధిపుచే మును ధారగొన్న యా
వని [1]వినిపింప నిద్దఱకు నయ్యె నపార వివాద మచ్చటన్. 465

వ. ఇట్లు విప్రు లిద్దఱుం దమలో నంతకంతకు మచ్చరంబు పెచ్చుపెరిఁగి, కల
హించి, నా యున్నయెడకుఁ జనుదెంచిరి. మున్ను నాచేత గోదానంబు గొన్న
బ్రాహ్మణుఁ డి ట్లనియె. 466

సీ. మనుజేంద్ర! ప్రజ లధర్మప్రవర్తనముల నడవకుండఁగ నాజ్ఞ నడపు దీవు
మనమున నే ధర్మ మని యాచరించితి మును నాకు నిచ్చిన మొదవు తప్పి
వచ్చి నీ మందలోఁ జొచ్చిన నిప్పు డీ భూసురునకు ధారవోసి యిచ్చి
తగవు మాలితి వీవ దాతవు నపహర్తవై నని న్నేమన నవనినాథ!

తే. యనినమాటలు చెవులు సోఁకినఁ గలంగి
భూసురోత్తమ! యజ్ఞానపూర్వకమున
నిట్టి [2]పాతక మొరనె నే నెఱిఁగిసేయఁ
గొనుము నీ కిత్తు నొకలక్ష గోధనంబు. 468

క. అని మఱియును న ద్విప్రుని, సునయోక్తుల ననునయింపుచును ని ట్లంటిన్
ననుఁ గావు నరకకూపం, బునఁ బడఁగాఁజాల విప్రపుంగవ! యనినన్. 467

తే. ఎంత వేఁడిన మత్సరం బంత పెరిఁగి
మొదలు నా కిచ్చినట్టి యీ మొదవె కాని
యెనయ నీ రాజ్య మంతయు నిచ్చితేని
నొల్ల నని విప్రుఁ డచ్చట నుండ కరిగె. 469

వ. అ ట్లతం డరిగిన, నా రెండవ బ్రాహ్మణునిం బ్రార్థించిన నతండును, జలంబు
డింపక, పదివే లేఱి కోరిన పాడిమొదవుల నిచ్చిన నయినను, దీనిన కాని యొల్ల
నని నిలువక చనియె. అంతఁ గాలపరిపక్వం బైన, నన్ను దండధరు కింకరులు
గొనిపోయి, వైవస్వతు ముందటం బెట్టిన, నతండును నన్ను నుద్దేశించి యి
ట్లనియె. 470

మ. మనుజేంద్రోత్తమ! వంశపావన జగన్మాన్య క్రియాచార! నీ
ఘన దాన క్రతు [3]ధర్మముల్ త్రిభువన ఖ్యాతంబు లై చెల్లెడిన్
మును దుష్కర్మ ఫలంబుఁ బొంది పిదపన్ ఋణ్యానుబంధంబు లై
చను సౌఖ్యంబులఁ బొందు పద్మజుని యాజ్ఞం ద్రోవఁగా వచ్చునే. 471

1. విడిపింప (ట.ప.) 2. పాపంబు దొరసె (తం.వా.) 3. కర్మముల్ (ప.)

వ. అని వేగంబున ద్రొబ్బించిన, నే నపుడు పుడమిం బడి, యీ నికృష్టం బైన యూసరవెల్లిరూపంబు గైకొంటి. ఇంతకాలంబును, దద్దోష నిమిత్తంబున ని ద్దురవస్థం బొందవలనె. ప్రాణులకుఁ బుణ్యపాపంబు లనుభావ్యంబులు గాని, యూరక పోనేరవు. నేఁడు సమస్త దురితనిస్తారకం బైన భవదీయ పాదారవింద సందర్శనంబునంజేసి, యీ ఘోరదుర్దశలం బాసి, నిర్మలాత్మకుండ నైతి. అని పునఃప్రణామంబు లాచరించి, యిట్లనియె. 472

ఆ. కృష్ణ! వాసుదేవ! కేశవ! పరమాత్మ!
యప్రమేయ! వరద! హరి! ముకుంద!
నిన్నుఁ జూడఁగంటి నీ కృపఁ గనుఁగొంటి
నఖిల సౌఖ్యపదవు లందఁగంటి. 473

వ. అని, యనేకభంగులం గొనియాడి, గోవిందుని పదంబులు దన కిరీటంబు సోఁకం బ్రణమిల్లి, దేవా! భవదీయ పాదారవిందంబులు నా హృదయారవిందంబునం బాయకుండు నట్లుగాఁ బ్రసాదింపవే అని, తదనుజ్ఞాతుం డై, యచ్చటి జనంబులు సూచి, యద్భుతానందంబులం బొంద, నతుల తేజోవిరాజితం బైన దివ్య విమానమం దాసీనుం డై దివంబున కరిగె. అంత నమ్మాధవుండును, నచ్చట నున్న పార్థివోత్తములకు ధర్మబోధంబుగా నిట్లనియె. 474

సీ. నరనాథకుల కాననము దహించుటకును నవనీసురుల విత్త మగ్నికీల
జననాయకుల నిజైశ్వర్యాబ్ధి నింకింప బ్రాహ్మణక్షేత్రంబు బాడబంబు
పార్థివోత్తముల సంపచ్ఛ్రేలములు గూల్ప భూసురధనము దంభోళిధార
జగతీవరుల కీర్తిచంద్రిక మాయింప సూర్యోదయము ధరాసురుల ధనము

తే. విప్రతతి సొమ్మొకంచెను విషము మేలు
గరళమునకునుఁ బ్రతికృతి కలదు గాని
దాని మాన్పంగ భువి నౌషధములు లేవు
గాన బ్రహ్మస్వములు గొంటఁ గాదు పతికి. 475

క. [1]ఎఱుఁగమి నయినను భూసుర, వరుల ధనం బపహరింప వలవదు పతికిఁ
మఱపున ననలము ముట్టిన, దరికొని వెసఁ గాల్పకున్నె తను వెరియంగఁ. 476

వ. మఱియును, దన ధనంబు పరులచేతఁ గోల్పడిన విప్రుఁడు దుఃఖమున రోదనంబు నేయ, రాలిన యశ్రుకణంబుల నవనిరేణువు లెన్ని తడియు, నన్నివే లేండ్లు తదుపేక్షాపరుం డైన పతి దారుణవేదనలు గల కుంభీపాక

1. విరసము (హ.)

నరకంబు నొందు. మఱియు నతనితోడఁ గ్రిందటఁ బది తరంబులవారును, ముందటఁ బది తరంబులవారును మహానరకవేదనలఁ బొందుదురు. స్వదత్తం బయినఁ బరదత్తం బయిన నర్థంబు లోభంబునంజేసి దుశ్శీలుండై, యెవ్వండు బ్రాహ్మణ క్షేత్ర సంభూత ధాన్య ధనాదికంబు భుజియించు, న ప్పాపాత్ముం డఱువది వేల సంవత్సరములు మలకూపంబునం గ్రిమిరూపంబునఁ వర్తించు. అట్లగుట నెఱింగి, విప్రుం డెంత తప్పు చేసిన, నెన్ని గొట్టిన, నెన్ని దిట్టిన, నతని కెదురు పలుకక, వినయంబున వందనం బాచరించు పుణ్యాత్ములు, నాదు పాలిటివారు. అదియునుం గాక, నేనును బ్రతిదివసంబును, భూసురుల నతి వినయంబున నిట్లు నేయక విపరీతవర్తను లయిన తామసుల వెదకి దండింతును. అది గావున, మీరలును బ్రాహ్మణజనంబులవలనఁ బరమభక్తి గలిగి, మెలంగుఁడు. అని యానతిచ్చి, యాదవప్రకరంబులు సేవింప, నఖిలలోక శరణ్యుం డయిన య ప్పుండరీకాక్షుండు నిజనివాసంబునకుం జనియె. అని చెప్పి శుకుం డిట్లనియె. 477

క. ఈ కథ చదివినవారలు, గైకొని వినువారు విగత కలుషాత్మకులై
లౌకికసౌఖ్యము నొందుదు, రాకైవల్యంబుఁ గరతలామలక మగుఁ, 478

అధ్యాయము — ౬౫

—: బలరాముండు సుహృద్బంధుజన దర్శనార్థమై వ్రేపల్లెకుఁ బోవుట :—

సీ. నరనాథ! వినుమొకనాఁడు తాలాంకుండు చుట్టాల బంధులఁ జూచువేడ్క-
సుందర కాంచన స్యందనారూఢుఁడై భాసిల్లుచున్న [1]రేపల్లె కరిగి
చిరకాల సంగత స్నేహులై గోప గోపాంగనా నికర మాలింగనములు
సముచిత సత్కృతుల్ సలుపఁ గైకొని మహోత్సకలీల నందయశోదలకును

తే. వందనం బాచరించిన వారు మోద
మంది బిగియారఁ గౌఁగిళ్ళ నొందఁ జేర్చి
సమత దీవించి యంకపీఠమునఁ జేర్చి
శిరము మూర్కొని చుబుకంబుఁ గరము పుణికి. 479

వ. మఱియు, నానంద బాష్పధారాసిక్త కపోలయుగళంబులతోడం గుశలప్రశ్నం బుల నిట్లనిరి. అన్నా! నీవును, నీ చిన్నితమ్ముఁ డగు వెన్నుండును లెస్స యున్నవారె? మ మ్మెప్పుడు నరసి రక్షింపవలయు. మాకు నేడుగడయు మీర

1. వ్రేపల్లె (తం.వా.); "రేపల్లె" అని వాడుక.

కాక యొరులు గలరే? అని సముచిత సంభాషణంబులం బ్రొద్దుపుచ్చి చుండిరి. అంత. 480

క. గోపాలవరులు ప్రమదం, బాపోవని మది నివర్తితాఖిల గేహ
వ్యాపారు లగుచు హలధరు, శ్రీపాదంబులకు నతులు సేసిరి వరుసన్. 481

క. సీరియు వారికిఁ గరుణా, ధారుండై నడపె సముచితక్రియ లంతం
గోరి తన యీడుగోపకు, మారులఁ జేచఁచి బలుఁడు మందస్మితుఁ డై. 482

క. నిజ సుందర దేహద్యుతి, రజతాచల రుచులు దెగడ రాముఁడు వారల్
భజియింప నేగి యొకచో, విజనస్థలమున వసించి విలసిల్లు నెడన్. 483

కవిరాజవిరాజితము :

చరణములం గనక స్ఫుట నూపుర జాలము ఘల్లనుచుం జెలఁగన్
గరములఁ గంకణముల్ మెరయన్ నలి గౌ నసియాడఁ గుచాగ్రములన్
సరులు నటింపఁ గురుల్ గునియన్ విలస న్మణికుండల కాంతులు వి
స్ఫురిత కపోలములన్ బెరయన్ వ్రజసుందరు లంద అమందగతిన్. 484

కవిరాజవిరాజితము :

చని బలభద్రుని శౌర్యసముద్రుని సంచితపుణ్య నగణ్యుని జం
ద్రన ఘనసార పటీర తుషార సుధారుచికాయు విధేయు సుధా
శనరిపు ఖండను సన్మణి మండను సారవివేకు నశోకు మహా
త్ముఁనిఁ గని గోపిక లోపిక లేక యదుప్రభు నిట్లని రుత్కలికన్. 485

చ. హలధర! నీ సహోదరుఁ డుదంచిత కంజవిలోచనుండు స
ల్లలిత పురాంగనాజన విలాస విహార సమగ్ర సౌఖ్యముల్
గలిగి సుఖించునే మము నొకానొక వేళనయేని బుద్ధిలోఁ
దలఁచునొ నూతనప్రియలఁ దార్కొని యేమియుఁ బల్కకుండునో. 486

క. జననీజనకుల ననుజులఁ, దనుజుల బంధువుల మిత్రతతి విడిచెను నె
మ్మనమున నొండు దలంపక, తను నమ్మినవారి విడువఁ దగునే హరికిన్. 487

సీ. సలలిత యామున సైకతస్థలమున నుండి మ మ్మేమని యూఅడించె
విమల బృందావనవీథి మా చుబుకముల్ పుణుకుచు నేమని బుజ్జగించె
బుష్పవాటికలలోఁ బొల్చు మా కుచయుగ్మ మంటుచు నేమని యాదరించెఁ
గాసారముల పొంతఁ గౌఁగిట మముఁ జేర్చి నయమొప్ప నేమని నమ్మఁబలికె

తే. నన్నియును మఱచి గాబోలు వెన్నుఁ డాత్మఁ
గోరి [1]తా జాయలు నైనవారి విడుచు
నట్టి కృష్ణుఁడు తము రట్టువెట్టు ననక
యేల నమ్మిరి పురసతుల్ బేల లగుచు. 488

మ. అని యి బ్భంగి సరోజలోచనుని నర్మాలాపముల్ నవ్వులున్
[2]ననుబంధుల్ పరిరంభణంబులు రతివ్యాసంగముల్ భావముల్
వినయంబుల్ సరసోక్తులున్ దలఁచి యువ్విళ్ళూరు చిత్తంబులన్
జనితానంగ శరాగ్నిచేత దురవస్థం బొంది శోకించినన్. 489

వ. అంత బలభద్రుండు, వారల మనంబుల సంతాపంబులు వారింప నుపాయంబులగు సరస చతుర వచనంబులఁ గృష్ణుని సందేశంబులు చెప్పుచు, విగత ఖేదలం జేసి, యచ్చట మాసద్వయంబు నిలిచి, వసంతవాసరంబులు గడపుచుఁ, గాళిందీ తీరంబున, 490

సీ. మాకంద జంబీర మందార ఖర్జూర ఘనసార శోభిత వనములందు
నేలాలతా లోల మాలతీ మల్లికా వల్లీమతల్లికా వాటికలను
దరళ తరంగ శీకర సాధు శీతల నైకతవేదికా స్థలములందు
మకరందరస పాన మదవదిందిందిర పుంజ రంజిత మంజు కుంజములను

తే. విమలరుచి గల్గు సానుదేశములయందు
లలిత శశికాంత ఘన శిలాతలములందు
లీల నిచ్ఛావిహార విలోలుఁ డగుచు
సుందరీ జనములు గొల్వఁ జూడ నొప్పె. 491

తే. అట్లు విహరింప వరుణుని యాజ్ఞఁ జేసి
వారుణీదేవి మద్యభావంబు నొంది
నిఖిల తరు కోటరములందు నిర్గమించి
మించు వాసనచేత వాసించె వనము. 492

వ. అట్టి యెడ. 493

మ. కర మొప్పారు నవీన వాసనల నాఘ్రాణించి గోపాలసుం
దరులుం దానును డాయనేఁగి యతి మోదం బొప్ప సేవించి యా
తరళాక్షుల్ మణి హేమ కంకణ ఝణత్కారాను[3]కారంబు లై
కరతాళంబులు మ్రోయఁ బాడుచును వేడ్కన్నాడుచున్ సోలుచున్. 494

1. తాఁ జాయఁగా నైన (వా.); తాఁ జేయఁగానైన (తం.) 2. "ప్రేమపరిష్వంగం" (65-15)
3. రావంబులై (చ.బ.)

సీ. తనమీఁది బిరుదాంకితము లైన గీతముల్ పాడుచు రా బలభద్రుఁడంత
మహిత కాదంబరీ మధుపాన మదవిహ్వలాక్షుండు లలిత నీలాలకుండు
నాలోల నవ పుష్పమాలికోరస్థ్సలుఁ డనుపమ మణికుండలాంచితుండు
ప్రాలేయ సంయు క్త పద్మంబుగతి నొప్పు సలలితానన ఘర్మ జలకణుండు

తే. నగుచు వనమధ్యమున [1]సలిలావగాహ
శీలుఁ డయి జలకేళికిఁ జేరి యమున
నిందు రమ్మని పిలువఁ గాశింది యతని
మత్తుఁ డని [2]సడ్డసేయక మసలుటయును. 495

చ. ఘన కుపితాత్ముఁ డై యమునఁ గన్గొని రాముఁడు వల్కె డాయఁ జీ
రిన జనుదేక తక్కితి పురే! నిను నిందలుఁ జూడ మద్భుజా
సునిశిత లాంగలాగ్రమున [3]సొంపలి నిప్పుడు నూఁతు త్రోవ లై
జన వెసఁ జించివైతు నని చండపరాక్రమ మొప్ప నుగ్రుఁ డై, 496

వ. కట్టలుక రాముఁ డుద్దామం బగు బాహుబలంబున హలంబు సాఁచి, య మ్మహా
వాహినిం [4]దగిల్చి, పెకలిరాఁ దిగిచిన, నన్నది భయభ్రాంత యై, సుందరీ
రూపంబు గైకొని, యతి భయంబునం జనుదెంచి, య య్యదువంశ తిలకుండగు
హలధరుని పాదారవిందంబులకు వందనం బాచరించి, యి ట్లనియె. 497

మ. బలరామా! ఘనబాహ! నీ యతుల శుంభ ద్విక్రమం బంగనల్
దెలియం జాలెడివారె యీ యఖిల ధాత్రీభార ధౌరేయ ని
శ్చలసత్త్వం డగు కుండలీశ్వరుఁడునుం జర్చింప నీ సత్కళా
కలితాంశ ప్రభవుండు నీ గురు భుజాగర్వంబు సామాన్యమే. 498

చ. అని వినుతించి యేను భవదంఘ్రిసరోజము లాశ్రయించెదన్
నను గరుణింపు మన్న యదునందనుఁ డన్నదిఁ బూర్వమార్గ వై
చను మని కామినీనికర సంగతుఁ డై జలకేళి సల్పె నిం
పెనయఁ గరేణుకాయుత మదేభము చాడ్పున న మ్మహానదిన్. 499

తే. అంత జలకేళి సాలించి సంతసంబు
నందుచుండ వినీల వస్త్రాది రత్న
మండనంబులుఁ గాంచనమాలికయును
దెచ్చి హలి కిచ్చి చనియె నదీలలామ. 500

1. సలీలానురాగ (హ) 2. సడ్డసేయక (తం.వా.) 3. సొంపరియుంపుడు (హ.) 4. గదల్చి(హ.)

క. అవి యెల్ల దాల్చి హలధరుఁ, డవిరళగతి నొప్పి వల్లవాంగనలును దా
దివిజేంద్రుఁ బోలి మహితో,త్సవమున వర్తింపుచుండె సౌఖ్యోన్నతుఁ డై. 501

క. అవనీశ ! యిట్లు హలమునఁ, దివిసినఁ గాళింది [1]క్రయ్య [2]తెఱపై నేఁడుఁ
భువి నుతికెక్కెను రాముని, ప్రవిమల [3]తర మైన బాహుబల సూచకమై. 502

అధ్యాయము — ౬౬

—: శ్రీకృష్ణుండు పౌండ్రక వాసుదేవునిమీఁద దండెత్తుట :—

వ. అంత బలభద్రుండు,వ్రజసుందరీ సమేతుం డై నందఘోషంబునం బరితోషంబు
నొందుచుండె. అంత నక్కడఁ గరూశాధిపతి యైన పౌండ్రకుండు,తన దూతం
బిలిచి, యి ట్లనియె. 503

సీ. మనుజేశ ! బలగర్వమున మదోన్మత్తుఁ డై యవనిపై వాసుదేవాఖ్యుఁ డనఁగ
నే నొక్కరుఁడఁ గాక యితరుల కీ నామ మలవడునే యని [4]యదటు మిగిలి
తెగి హరి తా వాసుదేవుండు [5]ననుకొను నఁట పోయి వల దను మనుచు దూతఁ
బద్మాయతాక్షుని పాలికిఁ బొ మ్మన్న నరిగి వాఁ డంబుజోదరుఁడు పెద్ద

తే. కొలువు గైకొనియుండ సంకోచపడక
వినుము మా రాజుమాటగా వనజనాభ !
యవని రక్షింప వాసుదేవాఖ్య నొంది
నట్టి యే నుండ [6]సిగ్గు వోఁ దట్టిసీవు. 504

క. నా పేరును నా చిహ్నము, లేపున ధరియించి తిరిగె దిది పంతమె యిం
తే పో మదిఁ బరికించిన, నే పంత మెఱుంగుఁ గొల్లఁ డేమిట నైనన్. 505

ఆ. ఇంతనుండి యైన నెదిరిఁ ద న్నెజీఁగి నా
చిహ్న లెల్ల విడిచి చేరి కొల్చి
బ్రతుకు మనుము కాక పంతంబు లాడెనా
యెదురు మనుము ఘోర కదనమునను. 506

క. అను దుర్భాషలు సభ్యులు, విని యొండొరు మొగము సూచి విస్మితు లగుచో
జనులార ! యెట్టి క్రొత్తలు, వినఁబడియెడి నిచట లెస్స వింటిరె యనఁగన్.

వ. అట్టియెడఁ గృష్ణుండు వాని కి ట్లనియె. 508

1. క్రయ్య (హ.తం.వా.) 2. తెలుపై అని తం.వా.లలోను వ్రాత ప్రతు లన్నిటిలోను పాఠము. 3. గతినొప్పు బాహుబల మల్పంబే (హ.) 4. యదురు మిగిలి (హ.) 5. ననుకొంట యఁబోయి నీవు వల్దనుము దూత! (హ.) 6. సిగ్గువొం దట్టి (హ.)

మ. వినరా ! మీ నృపుఁ డన్న చిహ్నములు నే [1]వే వచ్చి ఘోరాజిలోఁ
దన మీఁదఁ వెస వైవఁ గంకముఖ గృధ్ర వ్రాతముల్ మూఁగఁగా
ననిలో దర్పము దూలి కూలి వికలం బై సారమేయాళికి
న్ననయంబు [2]న్నశనంబ వయ్యె దను మే నన్నట్లుగా వానితోఁ. 509

క. అని యుద్రేకముగా నా, డిన మాటల కులికి వాఁడు డెందము గలఁగఁ
జని తన యేలిక కంతయు, వినుపించెను నతనిమదికి విరసము గదురఁ. 510

వ. అంతఁ గృష్ణుండు, దండయాత్రోత్సుకుం డై, వివిధాయుధ కలితంబును, విచిత్ర కాంచన పతాకా కేతు విలసితంబును, నగు సుందర స్యందనంబును బటు జవ తురంగంబులం బూన్చి దారుకుండు తెచ్చిన నెక్కి, యతిత్వరితగతిం గాశికా నగరంబున కరిగినం, బౌండ్రకుండును, రణోత్సాహంబు దీపింప, నక్షౌహిణీ ద్వయంబుతోడం బురంబు వెడలె. అప్పు డతని మిత్రుం డయిన కాశికాధిపతి యును, మూఁడక్షౌహిణులతోడం దోడుపడువాఁ డై వెడలె. ఇట్లాప్త యుతుం డై వచ్చు వాని. 511

సీ. చక్ర గదా శంఖ శార్ఙ్గాది సాధనుఁ గృత్రిమ కౌస్తుభశ్రీ నివాసు
మకరకుండల హార మంజీర కంకణ మణిముద్రికా వనమాలికాంకుఁ
దరళ విచిత్ర పతంగపుంగవ కేతుఁ జెలువొందు పీత కౌశేయవాసు
జవనాశ్వ కలిత కాంచన రథారూఢుని రణకుతూహలుని సన్మణికిరీటుఁ

తే. నాత్మసమ వేషు రంగవిహార కలిత
నటసమానునిఁ బౌండ్రభూనాథుఁ జూచి
హర్ష మిగురొ త్త నవ్వోఁ బద్మాయతాక్షుఁ
డంత వాఁడును నుద్వృత్తుఁ డగుచు నడరి. 512

క. పరిఘ శరాస పట్టిస, శర ముద్గర ముసల కుంత చక్ర గదా తో
మర [3]భిండివాల శక్తి, ఋరికాసి ప్రాస పరశు శూలముల వెసఁ. 513

చ. పరువడి వైచినఁ దనుజభంజనుఁ డంత యుగాంతకాల భీ
కర మహితోగ్ర పావకునికై వడి నేచి విరోధి సాధనో
త్కరముల నొక్కటఁ శరనికాయములఁ నిగుడించి త్రుంచి భా
స్వరగతి నొ త్తె సంచలిత శాత్రవసైన్యము బాంచజన్యముఁ. 514

1. వేంచేసి (త.ప.జ.) 2. శరణంబ వయ్యెదను (తం.వా.) "శయిష్యసే హత స్తత్ర భవితా శరణం శునామ్" (66-9) 3. భిందిపాల (వా.)

ఉ. వారని యల్కతోఁ గినిసి వారిజనాభుఁడు వారినైన్యముల్
మారి మసంగినట్లు నుఱుమాడినఁ బీనుఁగు పెంట లై వెసం
దేరులు వ్రాలె నశ్వములు ద్రెళ్ళె గజంబులు [1]ద్రుళ్ళె సద్భటుల్
ధారుణిఁ గూలి రిట్లు నెఱి దప్పి చనెఁ హతశేష నైన్యముల్. 515

వ. అట్టియెడ, మేదో మాంస పంకంబులు రుధిర ప్రవాహంబులు నై, సంగరాంగ
ణంబు ఘోరం బయ్యె. అ య్యవసరంబునం గయ్యంబునకుం గాలు [2]ద్రవ్వు న
ప్పౌండ్రకునిం గనుంగొని, హరి సంబోధించి, యి ట్లనియె. 516

మ. మనుజేంద్రాధమ! పౌండ్రభూపసుత! నీ మానంబు బీరంబు నేఁ
డనిలో మాపుదు నెద్దు క్రొవ్వి వెలుచ న్నాఁబోతుపై అంకె వై
చిన చందంబున దూతచేత ననునాక్షేపించి వల్దన్న పే
రును చిహ్నంబులు నీపయిఁ విడుతు [3]నర్చుల్ పర్వ నేఁ డాజిలో. 517

క. ఆదిగాక నీదు శరణము, పదపడి యేఁ జొత్తు నీవు బల విక్రమ సం
పదగల పోటరివేనియుఁ, గదలక నిలు మనుచు నిశితకాండము లంతఁ. 518

మ. చల మొప్పఁ నిగుడించి వాని రథముఁ జక్రాడి తత్సారథిఁ
దల వే ద్రుంచి హయంబులఁ నటికి యుద్దండ ప్రతాప క్రియఁ
బ్రళయార్క ప్రతిమాన చక్రమున న ప్పౌండ్రుఁ వెసన్ ద్రుంప వాఁ
డిలఁ గూలెఁ గులిశాహతి న్నొరగు శైలేంద్రాకృతిఁ భూవరా! 519

చ. [1]మకవక కాశికావిభుని మస్తక ముద్ధతిఁ ద్రుంచి బంతికై
వడి నది పింజపింజ గఱువన్ విశిఖాళి నిగుడ్చి వాని యే
లెడి పురిలోన వై చె నవలీల మురాంతకుఁ డిట్లు వైరులఁ
గడఁగి జయించి చిత్తమునఁ గౌతుకముఁ జిగురొత్త నత్తఱిఁ. 520

క. సుర గంధర్వ నభశ్చర, గరుడోరగ సిద్ధ సాధ్య గణము నుతింపఁ
మరలి చనుదెంచి హరి నిజ, పురమున సుఖ ముండె నతి విభూతి దలిర్పఁ.

క. వనజోదరు చిహ్నంబులు. గొనకొని ధరియించి పౌండ్రకుఁడు [5]మత్సరి యై
యనవరతము హరి దన తలఁ, పునఁ దగులుటఁజేసి ముక్తిఁ బొందె నరేంద్రా!

సీ. అక్కడఁ గాశిలో నారాజు మందిరాంగణమునఁ గుండల కలిత మగుచుఁ
బడియున్న తలఁ జూచి పౌరజనంబులు దమరాజు తల యని తగ నెఱింగి
చెప్పిన నా నృపు జీవితేశ్వరులును సుతులు బంధువులును హితులుఁ గూడి
మొనసి హాహాకారముల నేడ్చి రత్తఱిఁ దత్తనూభవుఁడు సుదక్షిణుండు

1. మ్రొగ్గె (తం.వా.) 2. ద్రావ్వు (హ.) 3. నంచుఁ బల్కెనేఁ డాజిలో (హ.)
4. మడపక (హ.) 5. మచ్చరి (తం.వా.)

తే. వెలయఁ దండ్రికిఁ బరలోకవిధు లొనర్చి
జనకు ననిలో వధించిన చక్రపాణి
నడరి మర్దింపఁ దగు నుపాయంబు దలఁచి
చతురుఁ డగునట్టి తన పురోహితునిఁ బిలిచి. 523

క. అతఁడుం దానును జని పశు, పతి పదసరసిజములకును బ్రమదముతో నా
నతుఁ డయి య ద్దేవుని బహు, గతులం బూజింపఁ నతఁడుఁ గరుణాన్వితుఁడై.

క. మెచ్చితి వర మే మైనను, నిచ్చెద ననుఁ వేఁడు మనిన నీశ్వర! నన్నున్
మచ్చిక రక్షింతువు పొర, పొచ్చెము నేయక మహేశ! పురహర! యభవా!

క. దేవా! మజ్జనకుని వసు, దేవాత్మజుఁ డాజిలో వధించెను నే నా
గోవిందుని ననిలోపల, నేవిధమున గెల్తు నాన తీవె పురారీ! 526

తే. అనిన శంకరుఁ డతనికి ననియె ననఘ!
నీవు ఋత్విజులును భూసురావళియును
బ్రీతి నభిచార మొనరింప భూతయుక్తుఁ
డగుచు ననలుండు దీర్చు నీ యభిమతంబు. 527

తే. అనిన నా చంద్రమౌళి వాక్యములభంగి
భూరి నియమముతో నభిచారహోమ
మొనరఁ గావింప నగ్ని యథోచితముగఁ
జెలఁగి దక్షిణ వలమాన శిఖల వెలిఁగె. 528

వ. అందు దామ్ర శ్మశ్రు కేశ కలాపంబును, నశనిసంకాశంబు లైన నిడుద కోఱలును, నిప్పు లుప్పతిల్లు చూపులును, ముడివడు బొమలును, జేవురించిన మొగంబును గలిగి, యతి రౌద్రాకారంబునఁ బ్రజ్వరిల్లుచుం, గుండంబు వెలువడి,కృత్యయై నందిన నిహన్యమాన ప్రాణిరక్తారుణ మృత్యు కరవాలంబులీలం జూపట్టునాలుక నెలవుల నాకుచు, నగ్నికీలాభీలం బగు శూలంబు కేలం దాల్చి, భువన కోలాహలంబుగా నార్చుచు, నుత్తాల తాలప్రమాణ పాదద్వయ హతులం దూలు పెంధూళి నింగి క్రమింగ, భూతంబులు సేవింప, నగ్నవేష యై, నిజ విలోచన సంజాత సముద్భూత నిఖిల భయంకర జ్వాలికాజాలంబు లోలిం ద్రేల్చుచు, నుద్వేగగమనంబున నగధరనగరంబున కరుగుదేరఁ బౌరజనంబులు భయాకుల మానసులై, దావదహనునిం గని పఱచు వనమృగంబుల చాడ్పునం బఱచి, సుధర్మాభ్యంతరంబునం జూదంబాడు దామోదరుం గని, రక్ష రక్షేతి యార్తరవంబులం గృష్ణ! కృష్ణ! పెనుమంటలం బురంబుఁ గాల్పం బ్రళయాగ్ని చను

దెంచె నన, వారిం జూచి, మీ రోడ కుండుం డని. భయంబు నివారించి, సర్వ రక్షకుం డయిన పుండరీకాక్షుండు, జగదంతరాత్ముండు గావునఁ, దద్వృత్తాంతం బంతయుఁ దనచిత్తంబున నెఱింగి, కాశిరాజపుత్ర ప్రేరిత యైన య మ్మహా [1]కృత్యను నిగ్రహింప దలంచి నిజ పార్శ్వవర్తి యై యున్న య ద్దివ్యసాధ నంబుఁ గనుంగొని, యప్పుడు. 529

సీ. భీమమై బహు తీవ్రధామమై హత రిపుస్తోమ మై సుమహితోద్దామ మగుచుఁ
జండమై [2]విజిత మార్తాండమై పాలితాజాండమై విజయ ప్రకాండ మగుచు
దివ్యమై నిఖిల గంతవ్యమై సుజన సంభావ్య మై సదృక్త సేవ్య మగుచు
నిత్యమై నిగమ సంస్తుత్యమై వినమితాదిత్యమై నిర్జిత దైత్య మగుచు

తే. విలయసమయ సముద్భూత విపుల భాస్వ
దళికలోచన లోచనానల సహస్ర
ఘటిత పటు సటాజ్వాలికా చటుల సత్వ
భయద చక్రంబు [3]కృత్యపైఁ బంపె శౌరి. 530

వ. ఆదియును, ప్రళయవేళా సంభూత జీమూతసంఘాత ప్రభూత ఘుమఘుమాటోప నినదాధరీకృతాతిదుస్సహ కహకహ నిబిడ నిస్వన నిర్ఘోష పరిపూరిత బ్రహ్మాండ కుహరంబును, నభ్రంలిహ కీలాసముత్కట పటు చిటచిట స్ఫుట ద్విస్ఫులింగ చ్ఛటాభీలంబును, సకల దేవతాగణ జయజయ శబ్దకలితంబును, ననంత తేజో విరాజితంబును, నగుచుఁ, గదిసినం, బంటింపక, కంటగించు [4]కృత్యను గెంటి, వెంట నంటినఁ, దన తొంటి రౌద్రంబు విడిచి, మరలి, కాశీపురంబు సొచ్చి, పౌర లోకంబు భయాకులతం బొంది వాపోవ, రోష భీషణాకారంబుతో నప్పుడు ఋత్వి జ్నికాయ యుతంబుగా సుదక్షిణునిం దహించె. అ త్తటి జక్రంబును, దన్నగ రంబు సౌధ ప్రాకార గోపు రాట్టాలకాది వివిధ వస్తు వాహన నికరంబులతో భస్మంబు గావించి, మరలి, యమరులు వెఱ గందఁ గమలలోచను పార్శ్వవర్తి యై, నిజప్రభావపుంజంబు వెలుఁగొందఁ గొల్చి యుండె. అని చెప్పి మఱియు ని టనియె. 531

క. మురరిపు విజయాంకిత మగు, చరితము సద్భక్తిఁ దగిలి చదివిన వినినన్
దురితములఁ బాసి జను నిహ, పర సౌఖ్యము లతనిచేతఁ బడయుదు రధిపా ! 532

వ. అనిన శుకయోగికి రా జి ట్లనియె. 533

1. కృత్తిని (హ.) 2. పిహిత (హ.) 3. కృత్తిపై (హ.); "కృత్యాం మహేశ్వరీం విభుః విజ్ఞాయ తద్విఘాతార్థం పార్శ్వస్థం చక్ర మాదిశత్" (66-38) 4. కృత్తిని (తం.); కృత్యను (వా.) "కృత్యానలః ప్రతిహతః" (66-40).

—:బలరాముండు ద్వివిదుండను వానరుని సంహరించుట:—

క. బలభద్రుఁ డప్రమేయుం, డలఘుఁ డనంతుండు నతని యద్భుతకర్మం
బులు వినియుఁ దనియ దింకను, దెలియఁగ నా కానతిమ్మ దివ్యమునీంద్రా!

వ. అనిన రాజునకు శుకుం డి ట్లనియె. 535

క. జననాయక! విను సుగ్రీ,వుని సచివుఁడు మైందునకు సహోదరుఁ డనఁగా
వినుతికి నెక్కొన ద్వివిదుం, డను ప్లవగుఁడు సరకసఖ్యుఁ డతి దర్పితుఁ డై.

సీ. చెలికాని పగ దీర్పఁ దలఁచి కృష్ణుం డేలు పురములు జనపదంబులు దహించి
సరి దుపపన సరోవరములు [1]గోరాడి మందలఁ గొందలమందఁజేసి
ప్రాసాదములు ద్రొబ్బి పరిఘలు మాయించి చతురంగబలముల సమయఁజేసి
పురుషుల సతులను భూధర గుహలలోఁ బెట్టి వాకిలి గట్టి బిట్టు నొంచి

తే. ఫలిత తరువులఁ ద్రుంచి సాధుల నలంచి
కోట లగలించి పడుచుల నీట ముంచి
ధరణి ని బ్భంగి బెక్కొ బాధల [2]నలంచి
పఱవఁ జేయుచు నొతనాఁడు ప్లవగవరుఁడు. 537

క. చతుర మృదు గీతరవ ము, న్నతి వీతెంచినఁ జెలంగి నగచరుఁ డా ద్రై
వతగిరి కందరమున కా,యతగతిఁ జని యందు నెత్త మాడెడు వానిన్. 538

చ. లలిత వినీలవస్త్రిని విలాసవతీయుతుఁ జంద్ర చంద్రికా
కలిత మహోన్నతాంగు మణి కాంచన దివ్యవిభూషణోన్నతున్
విలసిత వారుణీసమద విహ్వల లోచనుఁ గాంచె సీర ని
ర్దలిత రిపుక్షితీశ నిజధాముని రాముని గాముపాలునిన్. 539

సీ. కనుఁగొని తత్పురోగమ భూమిరుహశాఖలెక్కి యూఁచుచుఁ జాల వెక్కిరించుఁ
[3]గికురింత లిడుఁ బండ్లు గీటుచుఁ నవ్వుచుఁ గొమ్మకొమ్మకు నుఱుకుచు నదల్చుఁ
దోఁక నూరక మేను సోఁకఁగ నులివెట్టు వెడవెడ నాలుక వెళ్ళఁ బెట్టు
బరుల నఖంబుల గిరగిరఁ గోకుచుఁ బొరిఁబొరి ఫలములు గఱచి వైచు

తే. గోళ్ళు తెగఁ గొరికి యుమియును గుదము సూపు
బిలసి మర్కటజాతి య ప్పగిదిఁ [4]జేయఁ
గోపమున హలధరుం డొక గుండు వైవ
దానిఁ దప్పించుకొని ప్రల్లదమున నతని. 540

1. గొల్లాడి (క.) 2. ఁజలంబు పరఁగ (తం.హ.); 3. గికురించుచును బం డ్లిగిల్చి చూపుచు (తం.వా.) 4. జూప (తం.వా.)

క. నగి యాసవకలశము గొని, [1]జగతీరుహశాఖ యెక్కి చాపలమున న
జ్జగతిపయి వైచె దద్దుట, మగలఁగ నది చూచి కోప మగ్గల మొదవన్. 541

వ. మఱియును. 542

క. సీరిని దన మనమున నొక, చీరికి గైకొనక కదిసి చీరలు చింపన్
[2]వార కతఁడు భువి జనములఁ, గారించుట మాన్పఁదలఁచి ఘన కుపితుం డై.

వ. ఇట్లు కోపోద్దీపిత మానసుం డై, కనుంగొని, హలాయుధుం డప్పుడు. 544

చ. ముసలము దీవ్ర శాత హలముఁ ధరియించి సమస్త చేతన
గ్రసనమునాఁడు పొంగు లయకాలుని భంగి నదల్చి నిల్వ వాఁ
డసదృశ విక్రమక్రమ విహార మెలర్ప సమీప భూజముఁ
వెసఁ బెకలించి మస్తకము వ్రేసెఁ జలంబు బలంబు చొప్పడన్. 545

వ. ఇట్లు వ్రేయ బలుం డప్పుడు. 546

చ. ఉరవడి దండతాడిత మహోరగుభంగిఁ గడంగి వీరసా
గర మన నేర్చి హేమకటకంబుల నొప్పు సునందనామ భీ
కర ముసలంబునఁ ద్వివిదు కంఠము వ్రేసినఁ [3]బొల్చె వాఁడు జే
గురుగల కొండచందమునఁ 'గో' యని యార్చి సురల్ నుతింపఁగన్. 547

మత్తకోకిల. *అంత వాఁ డొకయింత మూర్ఛిలి యంతలోఁ దెలివొంది దు
ర్దాంత భూరి భుజావిజృంభణుఁ డై మహీజము పూని దై
త్యాంతకాగ్రజు వ్రేసె వ్రేసిన నాగ్రహంబున దాని నిం
తింత లై ధర రాలఁజేసె నహీన విక్రమశాలి యై. 548

క. *మఱియుమ జలముడుగక [4]వెసఁ, దరుచరుఁ డొక తరువు వ్రేయఁదాలాంకుఁ
డనా
దరమునఁ దునిమిన వెండియుఁ,దొరఁగించెఁ గుజంబు లతఁడు దోడ్తోఁదునుమన్.

క. *ఆ చందంబున వనచరుఁ, డేచి మహీరుహచయంబు లెల్లను హలిపై
వైచి తరుశూన్య మగుటయుఁ, జూచి శిలావృష్టి గురిసె సుర లగ్గింపన్. 550

క. బలుఁ డపుడు రాలు తుము లై, యిల రాలఁగజేసి యార్చె నే పుడుగక యా
వలిముఖుఁడు [5]తాల సన్నిభ, ము లయిన నిజ బాహు దండముల నుగ్రుం డై.

1. శాఖలెక్కి (హ.) 2. వారకదా (హ.); వారకఁదా (వా.) 3. బోల్చి (హ.) 4.తరు, చరుఁ డొకతరు వెత్తివ్రేయఁ దాలాంకుఁడు (హ.) *ఈ మూడు పద్యములును "ట" ప్రతిలో లేవు. 5. తాల సన్నిభ,ములుగల బాహుయుగ దండముల (హ.)

క. వడిఁ బిడుగుఁ బోలు పిడికిటఁ, బొడిచిన వడినెడక బలుఁడు ముసలము
హలముఁ
విడిచి ప్లవంగుని మెడఁ గడు, వెడవెడ బిగియించె గ్రుడ్లు వెలి కుఱుకంగఁ.

క. వదనమునఁ జెవుల రుధిరము, మెదడును దొరఁగంగ వాఁడు మేదినిమీఁదం
జదికిలఁబడి యొకయింతయు, మెదలక మిడుకంగ లేక మృతిఁ బొందె నృపా!

తే. వాని పాటున కప్పుడు వనసమేత
మగుచు నా శైలరాజ మల్లల్ల నాడె
సురగణంబులు రాముపై సురభి కుసుమ
వర్షములు గురిసి రతి[1]వైభవము మెఱసి. 554

వ. ఇ ట్లవ్విధంబున భువన కంటకుం డైన దుష్ట శాఖా మృగేంద్రుని వసుంధరకుం బలిచేసి, సకలజనంబులు పరమానంద కందళిత హృదయారవిందు లై, తన్ను నందింప, న య్యదునందనుండు నిజనగరంబున కరుదెంచె. అని శుకుండు వెండియు న మ్మనుజపతి కి ట్లనియె. 555

అధ్యాయము — ౬౮

—: బలరాముండు దన హలంబున హస్తినాపురంబును గంగలోఁ ద్రోయఁబూనుట :—

సీ. కోరి సుయోధను కూఁతురి సర్వలక్షణములు గల్గి లక్షణ యనంగ
మహి నొప్పు కన్యకామణి వివాహంబునఁ జక్రహస్తుని తనూజాతుఁ డైన
సాంబుఁడు బలసాహసమున నెత్తుకపోవఁ గౌరవు లీక్షించి కడఁగి క్రొవ్వి
పడుచువాఁ డొకఁ డడె [2]బాలికఁ గొనిపోవు చున్నాఁడు గైకొన కుక్క మిగిలి

తే. యిట్టి దుర్మదుఁ గయిముట్టి పట్టి తెచ్చి
జనులు వెఱఁగంద [3]జెఱఁబెట్టి యుంతు మేని
[4]యదువులు మనల నేమి సేయంగఁ గలరొ
యనుచుఁ గురు వృద్ధజనముల యనుమతమున. 556

వ. ఇట్లు గడంగి, యుద్ధ సన్నద్ధు లై, బల శౌర్యోపేతు లగు, కర్ణ శల్య [5]భూరి శ్రవో యజ్ఞ కేతు సుయోధనాదులు సమున్నత రథారూఢు లై, కూడ నరిగిన, వారలఁ గనుంగొని, జాంబవతీ నందనుండు, మందస్మిత వదనారవిందుం డగుచు, సింగంబు భంగి గర్జింపుచు, మణిదీప్తం బైన చాపంబుఁ బూని, నిల్చిన, వారు నా సాంబుని నదల్చి, నిలు నిలు మని పలికి, 557

1. వైభవముల (హ.); వృష్టిఁ గురియించి రతుల సంతుష్టి మెఱసి (తం.వా.) 2. బాలకి (జ.)
3. జెఱపట్టి (తం.వా.) 4. యాదవులు (హ.) 5. భూరిశ్రవ యజ్ఞ కేతు (హ.)

తే. చండ కోదండముక్త నిశాత విశిఖ
జాల మందంద వఱపి యాభీలముగను
నందనందన నందన స్యందనంబు
ముంచి రచలేంద్రమును ముంచు మంచు పగిది. 558

వ. మఱియును. 559

శా. శౌర్యాటోప విజృంభణంబుల సరోజాతాక్షసూనుఁ సురా
హార్యస్థైర్యుని మీఱనేయ నతఁడుద్య ద్భూరి బాహాబలా
*వార్యం డై శిత సాయకాలి నవి మాయంజేసినం దేవతా
తూర్యంబుల్ దివి మ్రోసె నంత నతఁడస్తోక ప్రతాపోన్నతిఁ. 560

వ. ఇట్లు గణంగి బాణజాలంబులు పరఁగించి, యందఱకు నన్నిరూపు లై రథ
రథ్య సూత ధ్వజ పతాకాతపత్రంబులు చూర్ణంబులు గావించి, విరథులం
జేసి, వారల మెయిమఱువు లఱువుళ్ళు గావించి, యొక్కొక్కనిఁ బెక్కు-
బాణంబుల నుచ్చిపో నేసిన, వారలు శోణిత దిగ్ధాంగు లై కుసుమిత కింశు
కంబులంబోలి యుండిరి. అంత, 561

ఉ. వార లనేకు లయ్యు బల [1]వంతులు నయ్యు మహోగ్ర సంగరో
దార పరాక్రమ ప్రకట [2]దర్పకు లయ్యుఁ గుమారకుం జగ
ద్వీరుని నొక్కనిం జెనకి వ్రేలును వంపఁగలేక సిగ్గునఁ
గూరిన చింత నొండొరులఁ గూడుచు విచ్చుచు వెచ్చ నూర్చుచున్. 562

వ. మగుడి సమరసన్నద్ధు లై, సంరంభించి. 563

ఉ. అందఱు నొక్కపెట్ట దనుజాంతక నందనుఁ జుట్టుముట్టి యు
ద్దండ నిశాత సాయకచయంబుల ముంచి రథంబు నుగ్ర లీ
లం దునుమాడి చాపము [3]చలంబునఁ ద్రుంచి హయాలిఁ జంపి సూ
తుం దెగటార్చి యంత విరథుం [4]డగుటఁ వెసఁ జొచ్చి వట్టినఁ. 564

తే. బాలకుఁడు చేయునది లేక పట్టువడియెఁ
గౌరవులు తమ మనమునఁ గౌతుకంబు
లొలయ సాంబునిఁ గన్యకాయుక్తముగను
బురమునకుఁ దెచ్చి రతుల విభూతి మెఱసి. 565

* ఈ పాదమున యతిభంగము. పాఠాంతరము దొరకలేదు.

1. బలవంతులరయ్యు (హ.) 2. దప్పులునయ్యు (తం. వా.) 3. రయంబున (హ.)
4. డగుచుఁ (తం.); డగుడుఁ (వా.)

వ. అంత ద్వారకానగరంబున.

ఉ జాంబవతేయు వార్త యదుజాతులు నారదయోగిచే సమ
స్తంబును విన్నవా రగుచు సంగరకౌతుక ముప్పతిల్ల జి
త్తంబులఁ గౌరవాన్వయ కదంబము వొక్కట నుక్కడంచు గో
పంబుల నుగ్రసేన జనపాలు ననుజ్ఞ [1]ననూన సైన్యముల్. 567

తే. కూడి నడవంగఁ గని వారితోడ బలుఁడు
ధార్తరాష్ట్రులు మనకు నెంతయును డాసి
నట్టి బంధులు వారిపై నిట్టియలుక
నెత్తి చనుచుంట యిది నీతియే తలంప. 568

వ. అని వారల వారించి, తత్క్షణంబ బంధుప్రియుం డయిన బలరాముం డనలార్క సంకాశం బగు కాంచనరథం బెక్కి, యనురక్తులయిన భూసురులును, యుద్ధ వాదులగు కులవృద్ధులును సేవింపం, గరిపురంబునకుం జని, తత్పురోపకంఠ వనం బున సురభి కుసుమఫలభరిత తరుచ్ఛాయా విరచిత చంద్రకాంత శిలాతలంబునందు వసియించి, మహిత గ్రహమధ్యగతుం డైన పూర్ణచంద్రు ననుకరించి యుండె. అంతఁ గార్యబోధనంబు సేయుటకై కౌరవులయొద్దకుం బ్రబుద్ధుం డయిన యుద్ధవుం బనిచినం జని, యతం డాంబికేయునకు ధనురాచార్యాపగాతనూభవ సుయోధనులకుం బ్రణమిల్లి, వారిచేత నభినందితుం డై, యిట్లనియె. 569

సీ. భూరి యశోధనులార! తాలాంకుఁడు చనుదెంచి నగరోపవనమునందు
నున్నవాఁ డనిన వా రుత్సాహమున బలుఁ బొడగను వేడుక బుద్ధిఁ దోఁప
దనరారఁ గానుకల్ గొని చని యర్ఘ్యపా ద్యాది సత్కృతులు నెయ్యమునఁజేసి
ధేనువు నిచ్చి సన్మానించి యందఱు నందంద వందనం బాచరించి

గీ. యుచితభంగిని నచటఁ గూర్చున్నయెడను
గుశలమే మీకు మాకునుఁ గుశల మనుచుఁ
బలికి రాముఁడు కురునరపాలుఁ జూచి
యచటి జనములు వినఁగ నిట్లనియెఁ దెలియ. 570

ఉ. మా నరనాథు నాజ్ఞ నిజమస్తములఁ ధరియించి కౌరవుల్
[2]మానుగఁ జేయు టొప్పగుఁ గుమారకు నొక్కనిఁ బెక్కు [3]యూథముల్
పూనిన లావుమై నెదిరి పోర జయించుట మీఁది తప్పు త
ప్పైనను గాచె బాంధవ హితాత్మకుఁ డై మనుజాధినాథుఁడుఁ. 571

1. సమస్త సైన్యముఁ (హ.) 2. మానఁగఁ జేయు టొప్పగు (హ.) 3. యూథపుల్ (హ.తం.వా.)

క. అను మాటలు విని కౌరవ, జననాయకుఁ డాత్మఁ గలఁగి చాలుఁ బురే ! యే
మనఁగలదు కాలగతి చ, క్కునఁ గాలం దొడుగు పాదుకలు దలకెక్కెన్. 572

ఆ. మనము బంధువరుస మన్నించు మన్ననఁ
గాదె రాజ్య భోగగరిమఁ బొదవి
వసుధఁ బేరు గలిగి వాసికి నెక్కుట
తమకు ననుభవింపఁ దగినయట్టి. 573

వ. సిత చ్ఛత్ర చామర శంఖ కిరీట చిత్రశయ్యా సౌధ సింహాసనంబులు గైకొనుట మన మందెమేలంబునఁ గాదె. అట్టిచో సరివారునుంబోలె నూరక గర్వించు యదుకులులతోటి సంబంధ సఖ్యంబులు చాలు.పాములకుం బాలు వోసి పెంచిన, విషంబు దప్పునే. మమ్మఁ దమ పనుపునేయు మనుట సిగ్గు లేకుంటఁ గాదె. అదియునుం గాక, దివ్యాస్త్రకోవిదు లైన గంగానందన గురు కృపాశ్వత్థామ కర్ణాది యోధవీరులకుఁ లోఁబడ్డవానిని మహేంద్రునికైన విడిపించ వచ్చునే. అహహా ! వృథాజల్పంబుల కేమిపని. అని దుర్భాష లాడుచు, దిగ్గన లేచి నిజమందిరంబునకుం జనియె. అప్పుడు హలాయుధుం డమ్మాటల కదిరిపడి.

ఉ. కౌరవు లాడిపోయిన యగౌరవభాషల కాత్మఁ గిన్కఁ యే
పారఁగ నుల్లసత్ప్రళయ భానునికై వడి మండి చండ రో
షారుణితాంబకుం డగుచు యాదవవృద్ధులఁ జూచి బల్కఁ బెం
పారిన రాజ్యవైభవ మదాంధుల మాటలు మీరు వింటిరే. 575

తే. శ్రీమదాంధులు సామముచేతఁ జక్కఁ
బడుదురే [1]యెందు బోయఁడు పసులఁ దోలు
పగిది నుగ్ర భుజావిజృంభణ సమగ్ర
సుమహితాటోప మనిలోనఁ జూపకున్న. 576

క. కౌరవుల సమయఁజేయ ను, దారత యదువీరవరులు దామోదరుఁడుఁ
రా రా వల దని యచ్చట, వారించితిఁ గాదె బంధు వత్సలయుక్తిఁ. 577

వ. అదియునుం గాక, 578

సీ. ఏదేవు భృత్యు లై యింద్రాది దిక్పాలవరులు భజింతురు వరుసతోడ
నేదేవు మందిరం బేపారి దేవతాతరు సభావిభవ సుందరతఁ జెందు
నేదేవు పదయుగం బేప్రొద్దు సేవించు నఖిల [2]జగన్మాత యైన లక్ష్మి
యేదేవు చారు సమిద్ధ కళాంశ సంభవులము పద్మజభవులు నేను

1. యెందుఁబోయెడి (హ.) 2. లోకైకమాతైన లక్ష్మి (హ.)

తే. నట్టిదేవుండు దుష్టసంహారకుండు
హరి ముకుందుండు పంపునేయంగ నొప్పు
నుగ్రనేనుని రాజ్య సమగ్రగరిమ
యంతయును దార యిచ్చిన దఁట తలంప. 579

చ. అదియునుఁ గాక యెవ్వని పదాంబుజ చారు రజోవితాన మా
త్రిదివవరాది దిక్పతి కిరీటములందు నలంకరించు భూ
విదితపుఁ దీర్థముఁ గడు పవిత్రము నయ్యెడు నట్టి కృష్ణుచేఁ
బొదలిన రాజ్యచిహ్నములఁ బొందగ రా దఁట యేమిచోద్యమో. 580

క. తామఁట తలపఁగఁ దల లఁట, యేమఁట పాదుక ల మఁట గణింపఁగ రాజ్య
శ్రీ మదమున ని ట్లాడిన, యీ మనుజాధముల మాట లేమనవచ్చుఁ. 581

వ. అని క్రోధమాన మానసుం డై యప్పుడు. 582

క. ధారుణి నిటమీఁదట ని, ష్కారవముగఁ జేయకున్నఁ గా దని యుగ్రా
కారుం డై బలభద్రుఁడు, సీరము వెసఁ బూన్చి లావు చేవయు నెసఁగఁ. 583

వ. ఇట్లు పూన్చి, కౌరవరాజధాని యైన కరినగరంబు కడతలఁ గరతలఁ హలాగ్రం
బును జొనిపి, పూని, య ప్పుటభేదన విస్తారం బగు నా భూఖండంబు భుజాబల
గర్వ దుర్వారుం డై, పెకలించి తిగిచి, గంగాప్రవాహంబునం బడద్రోయ
గమకించిన నప్పుడు, మహాజలమధ్య విలోలం బగు నావచందంబున, నన్నగ
రంబు వడంకుచు, గోపుర వప్ర ప్రాకార సౌధాట్టాలక తోరణ ధ్వజ కవాట
కుడ్య వీథీయుతంబుగా [1]నొడ్డగిలఁబడం బౌరజనంబులు పుడమి నడుగు లిడంగ
రాక, వడవడ వడంకుచు, నార్తు లయి కుయ్యిడుచున్న యట్టియెడ, న మ్మహో
త్పాతంబుఁ గనుంగొని, తాలాంకుండు కినుకవొడమి కావించిన యుపద్రవంబుగా
నెఱింగి, దానికిఁ బ్రతీకారంబు లేమిని గళవళంబున భయాకుల మానసు లయి,
పుత్ర మిత్ర కళత్ర బంధు భృత్య పౌరజన సమేతంబుగా భీష్మ సుయోధనాది
కౌరవ్యులు, వేగంబున నతని చరణంబులు శరణంబులుగాఁ దలంచి, సాంబునిం
గన్యకాయుక్తంబుగా ననేక మణిమయ భూషణాంబర జాలంబులతోఁ దోడుక
వచ్చి, దండప్రణామంబు లాచరించి, కరకమలంబులు మోడ్చి, యి ట్లనిరి.584

క. రామ ! సమంచిత ముక్తా, దామ యళఃకామ ! ఘన సుధాధామ రుచి
స్తోమ! జయసీమ ! జగ దభి, రామ ! గుణోద్దామ! నిఖిల రాజలలామా! 585

1. ఒడ్డగిలి పదం (హ.); ఒడ్డగెడవై నం (తం. వా.)

క. నీ మహిమ లెఱిఁగి పొగడఁగ, నే మెంతటివార మఖిలనేతవు త్రిజగత్
క్షేమంకరుఁడవు సుమతివి, తామసులము మమ్ముఁ గావఁ దగు హలపాణీ! 586

క. భూచక్ర మెల్లఁ దాల్చిన, యా చక్రీశ్వరుఁడు తావకాంశుఁడు బలదే
వా! చక్రికి నగ్రజుఁడవు, నీచక్రియ లుడుపఁ జెల్లు నీకు జితారీ! 587

క. రక్షింపుము రక్షింపు ము, పేక్షింపక నమిత నిఖిలబృందారక! ఘో
ర క్షణదాచర విష నిట, లాక్షి! భయాతురుల మమ్ము నరయు మనంతా! 588

వ. మఱియును, దేవా! యీ సచరాచరంబు లయిన జగంబుల నీ లీలావినోదంబులం
జేసి దుష్టమర్దనంబును, శిష్టజన రక్షణంబునుం జేయుచు, జగ దుత్పత్తి స్థితి
లయ హేతు వైన నీకు నమస్కరింతుము. అని వెండియు ని ట్లనిరి. 589

తే. అవ్యయుండవు సర్వ భూతాత్మకుఁడవు
సర్వ శక్తిధరుండవు శాశ్వతుఁడవు
విశ్వకరుఁడవు గురుఁడవు [1]విపులకీర్తి
వయిన నిన్ను నుతింప బ్రహ్మకునుఁ దరమె. 590

చ. అని వినుతించిన బ్రముదితాత్మకుఁడై హలపాణి వారలం
గనుఁగొని యోడ కోడకుఁడు కార్యగతిం దగి లిట్లు మీరు చే
సిన యవినీతిచేత నిటు సేసితి నింక భయంబు దక్కఁ బొం
డనిన సుయోధనుండు వినయంబున నల్లనిఁ [2]గూఁతురిం దగఁ. 591

క. అనుపుచు నరణము దాసీ, జనముల వేయింటి లక్ష నైంధవములఁ దా
నినుమడి యేనుంగుల గాం, చన రథముల నాఱువేల సమ్మతి నిచ్చెఁ. 592

వ. ఇ ట్లిచ్చి యనిచినం, బలభద్రుండు గొడుకును, గోడలినిం దోడ్కొనుచు, బరమా
నందంబునుం బొందుచు, నక్కడి జనంబులు పదివేలవిధంబులఁబొగడ, నిజపురం
బున కరిగి. యచ్చటి యాదవులతోడఁ దాఁ గరిపురంబునకుం బోయిన విధం
బును, వార లాడిన దురాలాపంబులును, దా నందుకై యొనర్చిన ప్రతీకారంబును
నెఱింగించి, సుఖంబున నుండె. వారణపురంబు నేఁడును దక్షిణం బెగసి, యుత్తర
భాగం బొకించుక గంగకయి క్రుంగి, బలభద్రు మాహాత్మ్యంబుఁ దెలుపుచున్న
యది. అని య మ్మహాత్ముని భుజవీర్యం బవార్యం బని చెప్పి, శుకయోగీం
ద్రుండు పరీక్షిన్నరేంద్రున కి ట్లనియె. 593

1. విమలమూర్తి (తం.) 2. కూఁతునుం దగఁ (తం.వా.)

అధ్యాయము — ౬౯

—: షోడశ సహస్ర స్త్రీసంగతుం డైన శ్రీకృష్ణుని మహిమ నారదుండు దెలిసికొనుట :—

చ. నరవర! యొక్కనాఁడు విను నారదసంయమి మాధవుండు దా
నరకునిఁ ద్రుంచి వాని భవనంబున నున్న బదాఱువేల సుం
దరులను నొక్కనాఁడె ప్రమదంబున నందఱ కన్నిరూపులై
పరిణయ మయ్యె నా విని శుభస్థితిఁ దద్విభవంబుఁ జూడఁగన్. 594

వ. తలంచి, కృష్ణపరిపాలితం బయిన ద్వారకానగరంబు డాయంజని, ముందట. 595

సీ. శుక శారికా శిఖి పిక కూజిత బ్రసవాంచితోద్యాన వనౌఘములును
కలహంస సారస కైరవ కమల కల్హార శోభిత కమలాకరములుఁ
గలమాది సస్యసంకుల వరేక్షు క్షేత్ర భూ లస న్నదీతీరములును
గిరిసాను పతిత నిర్ఝర [1]శరసందోహ సంతత హేమంత సమయములును

తే. గమలసంభవ కాంచనకార రచిత
చిరత రై శ్వర్య నగరలక్ష్మీ కరాబ్జ
ఘటిత నవరత్నమయ హేమకటక మనఁగ
సొబగు మీఱిన కోటయుఁ జూచి మౌని. 596

వ. మఱియు, సము త్తుంగ మణిసౌధ గవాక్షరంధ్ర నిర్గత ఘనసార చందనాగరు ధూపధూమపటల విలోకన సంజనిత పయోధ రాభిశంకాంగీకృత తాండవకేళీ విలోల పురకామినీ జనోపలాలిత నీలకంఠ సముదయంబులును, జంద్రకాంతమణి స్ఫటిక స్తంభ సంభృత మరకత పద్మరాగ ఘటిత నవరత్న కాంచన ప్రాసాద శిఖరాగ్ర విన్య స్త బహు సూర్యవిభ్రమకృదంచితశాంతకుంభ కుంభనిచయంబును, సమ స్త వస్తువిస్తార సమర్పిత వై శ్యాగార వీథీ వేదికా కలితంబును, *మహిత తాపనివారణ తరళ విచిత్ర కేతనాబద్ధ మయూర శింజినీ నినదపూరి తాశాంత రిక్షంబును, సరోజనాభ పూతనా చేతనప్రహారాది నూతన విజయసందేశ లిఖిత సువర్ణ వర్ణావళీ విభాసిత గోపుర మణివిటంక ప్రదేశంబులును, యాదవేంద్ర దర్శ నోత్స వాహూయమాన సమాగత నానాదేశాధీశ భూరివారణ దానజలప్రభూతపంక నిరసనై క గతాగత జనసమ్మర్ద కరకంకణ కషణ వికీర్యమాణ రజఃపుంజంబును, వినూత్న రత్నమయ మంగళ రంగవల్లీ విరాజిత ప్రతిగృహ ప్రాంగణంబును, గుంకుమసలిల సిక్త విపణిమార్గంబును, వంది మాగధ సంగీత మంగళారావ విలసితంబును, భేరీ మృదంగ కాహళ శంఖ తూర్యరవాధరీకృత సాగర ఘోషం

1. కణ (తం.వా.) * "పతత్పతాకా ధ్వజ వారితాతపమ్" అని మూలము (69-6)

బును నై, యమరావతీ పురంబునుం బోలె వసుదేవనందన నివాసం బై, యనల పుటభేదనంబునుం బోలెఁ గృష్ణ మార్గసంచార పూతం బై, సంయమనీ నగరం బునుం బోలె హరి తనూభవాభిరాముఁ బై, నైరృతి నిలయంబునుం బోలెఁ బుణ్యజనాకీర్ణం బై, వరుణ నివాసంబుం బోలె గోత్రరక్షణ భువనప్రశస్తంబై, ప్రభంజన పట్టణంబునుం బోలె మహాబల సమృద్ధం బై, యలకాపురంబునుం బోలె ముకుంద వర శంఖ మకరాంక కలితం బై, రజతాచలంబునుం బోలె నుగ్ర సేనాధిపాభ్యాలంకృతం బై, నిగమంబునుం బోలె వివిధ వర్ణక్రమ [1]వివిక్త సంచారం బై, గ్రహమండలంబునుం బోలె గురు బుధ కవిరాజ మిత్ర విరాజితం బై, సంతత కల్యాణవేదియుం బోలె వై వాహికోపేతం బై. బలిదానవ కరతలం బునుం బోలె సంతత దానవారి యుక్తం బై, యొప్పునప్పురంబుఁ బ్రవేశించి, యందు విశ్వకర్మ నిర్మితం బైన యంతఃపురంబున నుండు షోడశసహస్ర హర్మ్యంబు లందు, 597

సీ. పటికంపుఁ గంబముల్ పవడంపుఁ బట్టెలు మరకత రచితముల్ [2]మదురు లమర
వైడూర్య [3]మణిగణ వలభులఁ బద్మరాగంబుల మొగడుల కాంతు లొలయ
సజ్జాతి వజ్రాల [4]సజ్జాల రుచులతో భాసిల్లు నీల సౌపానములును
గరుడపచ్చల విటంకములును ఘనరుచి వెలసిన శశికాంత వేదికలును

తే. వఱలు మౌక్తికఘటిత కవాటములును
బ్రవిమల స్వర్ణమయ సాలభంజికలును
మించు కలరవ మెసఁగఁ గ్రీడించు మిథున
లీల నొప్పు కపోతపాలికలుఁ గలిగి. 598

తే. చేటికానిక పద తులాకోటి మధుర
నినద [5]భరిత మై రుచిర మాణిక్యదీప
మాలికలు గల్గి [6]చూపట్టఁ గ్రాలు నొక్క-
జలజలోచన నిజ సౌధతలమునందు. 599

తే. కనక కంకణ ఝణఝణత్కార కలిత
చంద్రబింబాన హస్త జలజ ఘటిత
చామరోద్ధూత మారుత చలిత చికుర
పల్లవునిఁ గృష్ణ వల్లవీ పల్లవునిని. 600

1. విధ్యుక్త (తం.వా.) 2. మదిర (హ.తం.వా.) 3. మణిగణాళులును (హ.) 4. సజ్జాత (హ.)
5. భరితంబు (హ.) 6. చూపట్టి లీల (హ.)

వ. మఱియు, హాటక నిష్కంబు లఱులందు వెలుగొందఁ, గంచుకంబులు, శిరోవేష్ట నంబులు, వనమాలికాదులంబులు ధరియించి సంచరించు కంచుకులును, సమాన వయో రూప గుణ విలాస విభ్రమ కలితంబు లైన విలాసినీ సహస్రంబులును, గొలువఁ గొలువున్న య ప్పద్మలోచనుం గాంచన సింహాసనాసీనుం గాంచె. అ ప్పుండరీకాక్షుండును నారదునిం గనుంగొని, ప్రత్యుత్థానంబు సేసి, యప్పుడు.

క. మునివరు పాదాంబుజములు, తన చారు కిరీట మణివితానము సోఁక
వినమితుఁడై నిజ సింహా,సనమునఁ గూర్చుండఁ బెట్టి సద్వినయమునన్. 602

క. తన పాదకమల తీర్థ,మ్మున లోకములం బవిత్రముగఁ జేయు పురా
ణ మౌనిలోకగురుఁ డ,మ్మునిపతీర్థంబు మస్తమున ధరియించెన్. 603

వ. ఇట్లు బ్రహ్మణ్యదేవుండును, నరపతియుండును నైన నారాయణుం డశేష తీర్థోప మానం బైన మునీంద్ర పాదతీర్థంబు ధరియించినవాఁడై, సుధాసారంబు లైన మితభాషణంబుల నారదున కిట్లనియె. 604

క. ఏ పని పంచినఁ జేయుమఁ, దాపసవర! యనుడు నతఁడు దా మోదర! చి
ద్రూప! భవదీయ వ్యాపారము దుష్టనిగ్రహార్థము గాదే. 605

తే. అఖిల లోకైక పతివి దయార్ద్ర మతివి
విశ్వ సంరక్షకుండవు శాశ్వతుఁడవు
వెలయ నేపని యైనఁ గావింతు ననుట
యార్తబంధుఁడ విది నీకు నద్భుతంబె. 606

తే. అబ్జసంభవ హర దేవతార్చనీయ!
భూరి సంసార సాగరోత్తారణంబు
నవ్యయానంద మోక్షదాయకము నైన
నీ పదధ్యాన మాత్మలో నిలువ నీవె? 607

వ. అని యభ్యర్థించి, య ద్దేవునివలనఁ బ్రసన్నత వడసి, తన్మందిరంబు వెడలి, మునివరుం డ మ్మహాత్ముని యోగమాయా ప్రభావంబుఁ దెలియఁగోరి, వేఱొక చంద్రబింబాననా గేహంబునకుం జని, యందు నెత్తమాడుచున్న పురుషోత్తము నుద్ధవ సహితుం గని, యద్భుతంబు నొందుచు, నచట నతనిచేత సత్కృతుండై, యచ్చోటు వాసి చని.

608

క. మునివరుఁడు గాంచె నొండొక, వనజాయతనేత్రి నిజనివాసంబున నం
చనయుతు జిష్ణు సహిష్ణున్, వినుత గుణాలంకరిష్ణు విష్ణుం గృష్ణున్. 609

1. నిలుపసివె (హ.)

క. నారదుఁ డటఁ జని కనె నొక, వారిజముఖి యింట నున్నవాని మురారిఁ
హారిఁ దానవకుల సం,హారిఁ గమలా మనోవిహారిఁ శౌరిఁ. 610

వ. ఇట్లు కనుంగొనుచుఁ జనుచుండ నొక్కయెడ న మ్మునీంద్రునకు ముకుందుండు ప్రత్యక్షానఁబు చేసి. మునీంద్రా! సంపూర్ణకాము లైన మిమ్ము, నపూర్ణకాముల మైన యే మేమిఁ బ్రీత్యర్థి నొ దంజేయఁ గలవారము. భవదీయ దర్శనంబున నిఖిల శోభనంబుల నందెదము అని ప్రియపూర్వకంబు గాఁ బలికిన నా నంద నందను మాటలకు నానంద సందళిత హృదయారవిందుండును, మందస్మిత సుందర వదనారవిందుండును నగుచు, నారదుండు వెండియుం జని, 611

క. అనఘాత్మఁడు గనుఁగొనె నొక, వనితామణి మందిరమున వసుదేవ సం
జనితానందుని ననిమిష, వినమిత చరణారవిందు విభు గోవిందుఁ. 612

క. పరమేష్ఠి సుతుఁడు గనె నొక, తరుణీ భవనంబునందుఁ దనుఁ దాన మనో
బురుహమునఁ దలఁచుచుండెడి, నరకాసుర దమన భూరి నందకుమారుఁ. 613

వ. మఱియును జని చని. 614

సీ. ఒకచోట నుచిత సంధ్యోపాసనాసక్తు నొకచోటఁ బౌరాణికోక్తికలితు
నొకచోటఁ బంచయజ్ఞోచిత కర్మని నొచోట నమృతోపయోగ లోలు
నొకచోట మజ్జనోద్యోగానుషక్తుని నొకచోట దివ్యభూషోజ్జ్వలాంగు
నొకచోట ధేనుదానోత్కలితాత్మని నొకచోట నిజ సుతప్రకర యుక్తు

తే. నొక్క చోటను గాన వినోద చిత్తు
నొక్క చోటను జలకేళి యుతవిహారు
నొక్క చోటను సన్మంచకోపయుక్తు
[1]నొక్క చోటను బలభద్ర యుక్త చరితు. 615

వ. కని మఱియును. 616

సీ. సకలార్థ సంవేది యొక యింటిలోపలఁ జెలువతో ముచ్చటల్ సెప్పుచుండు
విపుల యశోనిధి వేఱొక్క యింటిలో సరసిజాసనఁ గూడి సరసమాడు
బుండరీకాక్షుండు నొండొక యింటిలోఁ దరుణికి హారవల్లరులు గ్రుచ్చుఁ
గరుణా పయోనిధి మఱియొక యింటిలోఁ జెలిఁ గూడి విడియము నేయుచుండు

ఆ. వికచ కమలనయనుఁ డొక యింటిలో నవ్వుఁ
బ్రవిమలాత్మఁ డొకటఁ బాడుచుండు
యోగిజన విధేయుఁ డొకయింట సుఖగోష్ఠి
సలుపు ననఘుఁ డొకట జెలఁగుచుండు. 617

1. ఒక్కచో బలభద్రుతోఁ జొక్కుచుండు (హ.)

వ. ఇట్లు చూచుచుం జని, చని, 618

క. చతురానన నందనుఁ డం,చితమతిఁ జని కాంచె నొక్కచెలి గేహమునన్
గతు కర్మాచరణుని నా,శ్రిత భయహరణుని సురేంద్ర సేవితచరణున్. 619

క. వృత్రారి సుతునిఁ బరమ ప,విత్రుని నారదుఁడు గాంచె వేఱొక యింటన్
బుత్రక పౌత్రక దుహితృ క,ళత్ర సమేతుని ననంతు లక్షణవంతున్. 620

క. సుందర మగు నొక సుందరి, మందిరమునఁ బద్మభవ కుమారుఁడు గాంచెన్
నందితనందున్ సుజనా, నందున్ గోవిందు నత సనందు ముకుందున్. 621

క. జలజభవ భవుఁడు గనె నొక, నలినాక్షి నివాసమందు నత భద్రేభున్
జలదాభున్ గతలోభు, న్నలకాళి జిత ద్విరేఫ నంబుజనాభున్, 622

మ. ఒక యింటన్ గజ వాజి రోహకుఁడు నై యొక్కింట భుంజానుఁ డై
సకలాత్ముండు పరుండు షోడశ సహస్ర స్త్రీనివాసంబుల
న్నొక బోటింటను దప్పకుండ నిజమాయోత్సాహుఁ డై యుండ న
య్యకలంకున్ ఐరమున్ మహాపురుష బ్రహ్మణ్యున్ సతాబ్జాసనున్. 623

క. అస్తోక చరిత నమిత స,మస్త సుధాహారు వేద మస్తకతల వి
న్యస్త పదాంబుజ యుగళు న,పాస్తాశ్రిత నిఖిలపాపు బరము ననంతున్. 624

ఆ. పరమ భాగవతుఁడు పరమేష్ఠి తనయుండు
మనుజలీల జెంది మహిత సౌఖ్య
చిత్తుఁ డైన యా హృషీకేశు యోగమా
యా ప్రభావమునకు నాత్మ నలరి. 625

క. మాయురె!హరి!హరి!వరద! య, మేయగుణా! యనుచు నాత్మమెచ్చి మునీంద్రుం
డా యదునాయకు సుజన వి,ధేయుని నిట్లనియె దేవ! త్రిజగములందున్. 626

క. నీమాయఁ దెలియువారలె, తామరసాసన సురేంద్ర తాపసు లైనన్
ధీమంతులు [1]నీభక్తి సు,ధామాధుర్యమునఁ బొందలు ధన్యులు దక్కన్. 627

క. అని హర్షింపుచు నిఁక నేఁ, బనివినియెద నిఖిలలోక పావనమును స
జ్జన [2]హితము నైన నీ కీ, ర్తన మఖిల జగంబులందుఁ దగ నెఱిఁగింతున్. 628

క. అని తద్వచన సుధానే, చనమున ముదితాత్ముఁ డగుచు సంయమి చిత్తం
బునఁ దన్మూర్తిన్ దగ నిడు,కొని చనియెను హరి నుతైక కోవిదుఁడగుచున్.

1. నిజభక్తి (హ.) 2. హితమై చను మీ కీర్తన (హ.)

క. ఈపగిది లోకహితమతి, నా పరమేశ్వరుఁడు మానవాకృతిఁ ద్రిజగద్
దీపిత చారిత్రుఁడు బహు, రూపములం బొందె సుందరుల నరనాథా! 630

చ. అని హరి యిట్లు షోడశసహస్ర వధూమణులఁ బ్రియంబునఁ
మనసిజకేళిఁ దేల్చిన యమానుషలీల సమగ్రభక్తితో
వినిఁ బఠించినఁ గలుగు విష్ణు పదాంబుజ భక్తియుఁ మహా
ధన పశు పుత్ర మిత్ర వనితా ముఖ సౌఖ్యములుఁ నరేశ్వరా! 631

అధ్యాయము — ౮౦

వ. అని చెప్పి, య ప్పారాశర్యనందనుం డభిమన్యునందనున కి ట్లనియె. [1]ఆ నిశావసానసమయంబునఁ బద్మబాంధవాగమనంబు కమలినీలోకంబునకు మునుకలుగ నెఱింగించు చందంబునం, గలహంస సారస రథాంగ ముఖ జలవిహంగంబుల రవంబులు చెలంగ, నరుణోదయంబున మంగళపాఠక సంగీత మృదుమధుర గాననినదంబును, లలిత మృదంగ వీణా వేణు నినాదంబును వీతేర, మేలుకని, తన చిత్తంబునఁ జిదానందమయుం, బరమాత్మ,నవ్యయు,నవికారు, నద్వితీయు, నజితు, ననంతు, నచ్యుతు, నమేయు, నాద్యంత విహీనుఁ, బరబ్రహ్మంబైన తన్నుఁ దా నొకయించుక చింతించి,యనంతరంబ విరోధిరాజన్య నయనకల్హారంబులు ముకుళింప,భక్తజన నయనకమలంబులు వికసింప, నిరస్త నిఖిలదోషాంధకారుం డైన గోవిందుండు మొగిచిన లోచనసరోజంబులు వికసింపజేయుచుఁ దల్పంబు డిగ్గి, చనుదెంచి, యంత. 632

సీ. మలయజ కర్పూర మహిత వాసిత హేమ కలశోదకంబుల జలక మాడి
నవ్య లసన్మృదు దివ్యవస్త్రంబులు వలనొప్ప రింగులు వాఱఁ గట్టి
మకరకుండల హార మంజీర కేయూర వలయాది భూషణావలులు దాల్చి
ఘనసార కస్తూరికా హరిచందన మిళిత పంకము మెన నలర నలఁది

తే. మహిత సౌరభయుత కుసుమముల ధుజీమి
పొసఁగ రూపైన శృంగారరస మనంగ
మూర్తిఁ గైకొన్న కరుణాసముద్ర మనఁగ
రమణ నొప్పుచు లలిత దర్పణము చూచి. 633

తే. కడఁగి సారథి దెచ్చిన కనకరథము
[2]సాత్యకి హిత ప్రియోద్ధవ సహితుఁ డగుచు
నెక్కి నిజకాంతి దిక్కులఁ బిక్కటిల్లఁ
బూర్వగిరిఁ దోఁచు భానునిఁ బోలి వెలిఁగె. 634

1. ఆదివసాగమ (హ.) 2. సత్యక సుత ప్రియోద్ధవ (తం.వా.)

. అభినవ నిజమూ ర్తి యంతఃపురాంగనా నయనాబ్జములకు నానంద మొసఁగ
సలలిత ముఖచంద్ర చంద్రికాతతి పౌరజనచకోరముల కుత్సవము నేయ
మహనీయ కాంచన మణిమయ భూషణ దీప్తులు దిక్కులఁ దేజరిల్ల
నల్లనల్లన వచ్చి యరదంబు వెస డిగ్గి హల కులిశాంకుశ జలజ కలశ

తే. లలితరేఖలు ధరణి నలంకరింప
నుద్ధవుని కరతలం బూని యొయ్య నడచి
మహితగతి దేవతాసభా [1]మధ్యమునను
రుచిర సింహాసనమునఁ గూర్చొండె నెలమి. 635

చ. అతివిభవంబునం దనరి యాత్మ తనుద్యుతి తేజరిల్లఁగా
హితులు పురోహితుల్ వసుమతీశులు మిత్రులు బాంధవుల్ బుధుల్
సుతులును మాగధుల్ కవులు సూతులు మంత్రులు భృత్యులున్ శుభ
స్థితిఁ గొలువంగ నొప్పె నుడునేవితుఁ డైన సుధాంశుపోలికన్. 636

క. కరుణార్ద్రదృష్టిఁ బ్రజలం, బరిరక్షింపుచు వివేకభావ కళా చా
తురి మెఱసి యిష్టగోష్ఠిం, బరమానందమున రాజ్యభారకుఁ డగుచున్. 637

—:జరాసంధభీతు లైన రాజుల పంపున విప్రుండు కృష్ణుని సన్నిధి కేతెంచుట:—

వ. ఇ ట్లీవిధంబునఁ బ్రతిదివసంబును నుండ, నొక్కనాఁ డపూర్వదర్శనుం డయిన భూసురుం డొక్కరుండు చనుదెంచి, సభాస్థానంబునం గొలువున్న ముకుందునిం బొడగని, దండప్రణామం బాచరించి, వినయంబునఁ గరంబులు మొగిచి, యిట్లనియె. 638

క. కంజవిలోచన! దానవ, భంజన! యోగీంద్ర విమల [2]భావన! సద్ధో
ధాంజనదృష్టి నిదర్శన, రంజిత శుభమూ ర్తి! కృష్ణ! రామావరజా! 639

తే. అవధరింపు జరాసంధుఁ డతులబలుఁడు
దనకు మ్రొక్కని ధరణీధవుల నెల్ల
వెదకి తెప్పించి యిరువదివేల నాఁకఁ
బెట్టినాఁడు గిరివ్రజ పట్టణమున. 640

తే. వారు పుత్తేర వచ్చినవాఁడ నేను
నరవరోత్తమ! నృపుల విన్నపముగాఁగ
విన్నవించెద నామాట వినినమీఁద
ననఘ! నీ దయ వారి భాగ్యంబుకొలఁది. 641

1. సుధర్మాఖ్యం సభాం (70. 18). 2. భావలసత్ (తం. వా.)

వ. అని ధరాధిపుల విన్నపంబుగా నిట్లనియె. 642

ఉ. వారిజనాభ! భక్తజనవత్సల! దుష్టమదాసురేంద్ర సం
హార! సరోరుహాసన పురారి ముఖామర వంద్య పాదపం
కేరుహ! సర్వలోక పరికీర్తిత దివ్యమహాప్రభావ! సం
సారవిదూర! నందతనుజాత! రమాహృదయేశ! మాధవా! 643

ఆ. ఆర్తజనుల మమ్మ్ నరసి రక్షించు మ
హాత్మ! భక్తజన భయాపహారణ!
నిన్ను మది నుతించి నీకు మ్రొక్కెదము నీ
చరణయుగము మాకు శరణ మనఘ! 644

క. బలియుల దండింపను దు,ర్బలులను రక్షింప జగతిపై నిజలీలా
కలితుఁడ వై యుగయుగమున, నలవడ నుదయింతు కాదె యభవ! యనంతా!

క. నీ మదిఁ దోఁపని యర్థం, బీ మేదినియందుఁ గలదె యీశ్వర! భక్త
స్తోమ సురభూజ! త్రిజగత్, క్షేమంకర! దీనరక్ష నేయు మురారీ! 646

క. నీ పంపు నేయకుండఁగ, నా పద్మభవాది [1]సురుల కయినను వశమే
శ్రీపతి! శరణాగతులం, జేపట్టి నిరోధ ముడుగఁజేయుము కృష్ణా! 647

క. అభవుఁడ వయ్యును జగతిం, బ్రభవించుట లీల గాక భవమొందుటయే
ప్రభువు బభుఁడవు మము, సభయాత్ముల నరసి కావఁ జను నార్తిహరా!

క. కదనమున నీ భుజావళి, కెదిరింపఁగలేక పాఱఁడే విక్రమ సం
పద చెడఁగ జరాసంధుఁడు, పదునెనిమిది మార్లు ధరణిపాలురు నవ్వన్. 649

వ. అట్లు తన పడిన బన్నములన్ దలంపక, సింహంబు సమద దంతావళంబుల నరి
కట్టి కారించు చందంబున, మమ్మ్ం జెఱపట్టి బాధింపుచున్న య ప్పాపాత్ముని
మర్దించి, కారాగృహవాస బద్ధుల మగు మా నిర్బంధంబులం బాపి, సుత దార
మిత్ర వర్గంబులం గూర్చి, యనన్య శరణ్యుల మయిన మమ్ము రక్షింపుము.
అని విన్నవించి రని, బ్రాహ్మణుండు విన్నపంబు సేయు నవసరంబున. 650

-: ధర్మరాజు రాజసూయాధ్వర రక్షణార్థము కృష్ణుం డింద్రప్రస్థమునకుఁ బోవుట :-

సీ. శారద చంద్రికా సారంగ రుచితోడ జడముడి కెంపు చేసఱచి నవ్వ
శరదంబుదావృత సౌదామనీ లతాశోభఁ గాంచన కటిసూత్ర మలర
లలిత పూర్ణేందు మండల కలంకము గతి మృదు మృగాజినరుచి మించుఁ జూపఁ
గల్ప శాఖాగ్ర సంగత పుష్పగుచ్ఛంబు లీలఁ గేలను నక్షమాల యమర

1. సురల (హ.తం.వా.)

తే. భూరి పుణ్యనదీ తోయ పూరణమున
దగు కమండలు వొక్క హస్తమున దనర
వెల్ల జన్నిద మఱుత శోభిల్ల వచ్చె
నారదుండు వివేక విశారదుండు. 651

క. చనుదెంచె నట్లు ముని నిజ, తనుకాంతుల నఖిల దిగ్వితానము వెలుగన్
వనజాప్తు బోలి య య్యదు, జనములు గృష్ణుండు లేచి సంప్రీతి మెయిన్.

క. వినయమున మ్రొక్కి కనకా, సనమున గూర్చుండ బెట్టి సముచిత వివిధా
ర్చనముల దనిపి మురాంతకు, డనియె వినయంబు దోప నమ్మునితోడన్.

తే. ఎందునుం దీప్డ వచ్చితి విందులకును
నఖిల లోకైక సంచారి వగుట జేసి
నీ వెఱుంగని యర్థంబు నిఖిలమందు
నరయ లేదంద్రు ని న్నొక టడుగ వలయు. 654

తే. పాండునందను లిప్పు డేపగిది నెచట
నున్నవారలొ యెటిగింపు మన్న మౌని
కరసరోజాతములు మోడ్చి కడకతోడ
బలికె గమలాక్షు జూచి సద్భక్తి మెఱసి. 655

వ. దేవా! నీవు విశ్వనిర్మాణకర్తవై, మాయవై, సకల కార్యోత్పాదనాది శక్తి యుక్తుండవై, పావనుండవై, పావకుండు దారువులందు నంతర్హిత ప్రకాశుండై యున్నచందంబునవర్తింపుచున్న నీదు దురత్యయంబయిన మాయాశతంబుల బెక్కుమార్లు పొడగంటి. అదియును నా కద్భుతంబుగాదు. అట్లుంగాక నీ సంకల్పం బున జగం బుద్భవం బై, భవత్పరతంత్రం బగు. అట్టి నీ కిష్టం బయిన వస్తువు సాధుతరంబుగా దెలియ నెవ్వఁడు సమర్థుండు? ఏ పదార్థంబు ప్రమాణ మూలంబునం దోచు, నదియును లోకవిచక్షణుఁడ వయిన నీదు రూపంబ. మఱియును, ముక్తిమార్గంబు నెఱుంగక, సంసార పరవశు లయిన జీవుల మాయాంధకారంబు నివర్తింపఁజేయ సమర్థం బగు నీ దివ్యలీలావతారంబులం గలుగు కీర్తి యను ప్రదీపంబుం ప్రజ్వలింపం జేసి, కృపసేయు నట్టి నీకు నమస్కరించెద. అది గావున, నీ ప్రపంచంబున నీ వెఱుంగని యర్థంబు గలదె? అని కృష్ణునకు నారదుం డిట్లనియె. 656

సీ. అయినను వినుపింతు నవధరింపుము దేవ! పాండుతనూజుండు పారమేష్ఠ్య
కామానుమోదియై [1]కావింప నున్నాఁడు రాజసూయ మహాధ్వరంబు వేడ్క-
తవణింప లోక విడంబనార్థము గాక పరికింపఁ దన కాత్మబాంధవుఁడవు
భక్తవత్సలుఁడపు పరమ పూరుషుఁడవు యజ్ఞరక్షకుఁడవు యజ్ఞభోక్త

తే. వగు భవత్సేవ చాలదె సుగతి వడయ
నయిన నీ మేనబావ ధర్మాత్మజుండు
నతని యజ్ఞంబు రక్షింప నంబుజాక్ష!
వలయు విచ్చేయు మచటికి వలను మెఱసి. 657

క. నీపేరు వినిన నొడివిన, బాపంబులు మాసిపోవు బద్మాక్ష! జగ
ద్దీపక! నీ దర్శనమున, నేపారవె భక్తజనుల కిహపర సుఖముల్. 658

మ. భవదీయోజ్జ్వలకీర్తి దిగ్వితతులఁ భాసిల్లు యుష్మత్పదో
ద్భవ నైర్మల్య జలంబు లుత్కలిక బాతాళంబునం బాఱు భో
గవతీ నామమునం దనర్చి ధరణిం గంగానదీ రూప మై
దివి మందాకిని యై జగత్త్రయమునం దీపించుఁ గాదే హరీ! 659

క. ఆ పుణ్యశ్లోక సమ స ద్ధరామండలిఁ గలుగు మేటి రాజులు మౌని
స్తోమంబును భవదీయ మ, హా మహిమము చూచి సత్కృతార్థత పొందఁ. 660

క. కలరని చెప్పిన న మ్మ్మని, పలుకులకుఁ ముదము నొంది పంకజనాభుం
డెలనవ్వు మొగమునకుఁ జెలు, వొలయఁగఁ బాటించి యుద్ధవున కిట్లనియెఁ. 661

క. ఉద్ధవ! మహిత వివేక స, మిద్ధ వచోవిభవ! కార్య మేగతి నడచుఁ
వృద్ధవ రానుమతంబుగ, బోద్ధవ్యము గాఁగఁ జెప్పు పురుషనిధానా! 662

తే. అనఘ చారిత్ర! నీవు నా యక్షియుగము
వంటి వాఁడవు మనకు నవశ్య మగుచుఁ
జేయఁ దగినట్టి కార్యంబు సెప్పు నీవు
నేమిపంపిన గావింతు నిదచరిత! 663

—: శ్రీకృష్ణుం డుద్ధవుని యాలోచన చొప్పున ధర్మరాజు పాలికిఁ బోవుట :—

వ. అని సర్వజ్ఞుం డయిన హరి యజ్ఞుండువోలెఁ దన్ను నడిగిన బురుషోత్తముని భాషణంబులకు మనంబున సంతసిల్లి, యతని పాదాంబుజంబులు దన మనంబున నిడికొని, వృద్ధానుమతంబుగా నే నెఱింగిన తెఱంగు విన్నవించెద. అవధరింపుము.

1. కావింపఁ గలఁడు సద్ (హ.); కావించుచున్నాఁడు (వ్రాతప్రతు లన్నిట)

అధ్యాయము — 61

దేవా! దేవముని చెప్పినట్లు భవదీయ భక్తుండయిన యుధిష్ఠిరు యాగపాలనంబు నేయం గైకొనుట కార్యంబు. అదియునుంగాక, నిఖిల దిగ్విజయ మూలం బగు రాజసూయ కృత్యంబునంద జరాసంధ మర్దనంబును, నతనిచేత బద్ధు లయిన రాజుల కారాగృహా విమోచనము గావించుటయును. జేకూరును. అదియునుం గాక, నాగాయుత సత్వుండును. శతాక్షౌహిణీ బలాన్వితుండును. నగు మాగధుని వధియింప మన ప్రభంజన నందనుండుగాని యొండొరులు సమర్థులుగారు. అట్లగుట నతండు భూసురు లేమి గోరిన నయ్యర్థంబు [1]వృథాకరించక యిచ్చుం గావున, గపట విప్రవేషంబునం జని, యా జరాసంధుని నాహవభిక్ష వేడిన, భవత్సన్నిధానంబున, న ప్పవమానతనయుం డతని వధియించును. అట్టి కార్యంబు చేత బహులార్థసాధనం బగు. అని పలికిన విని, నారదుండును, యాదవజనంబులును, సభికులును బొగడిరి. అంత, 664

సీ. తరళ [2]విచిత్రక స్థగిత ప్రభావళి దనరారు గరుడకేతనము వెలుగ
గాంచన చక్రసంగత ఘంటికా ఘణ ఘణ నినాదమున దిక్కరులు బెదర
సలలిత మేఘపుష్పక వలాహక [3]సైన్య సుగ్రీవ తురగ విస్ఫురణ దనర
బాలసూర్య ప్రభాభాసమాన ద్యుతి దిగ్వితానంబుల దీటుకొనగ

తే. బ్రకటరుచి నొప్పు తేరు [4]దారుకుడు దేర
నెక్కి వెడలెడు నపుడు పెంపెనయ జెల్గె
శంఖ కాహళ పటహ నిస్సాణ డిండి
మాది రవములు భరిత దిగంతములుగ. 665

క. మనుజేశ్వరునకు దాలాం. కునకును గురు వృద్ధ జనులకును మొక్కి ప్రియం
బున ననుప గాంచనస్య,ద సామజ వాజి భట కదంబము గొలువ. 666

తే. వంది మాగధ సూత సైవారరవము
వసుమతీసురకోటి దీవనల మ్రోత
లనుగమింపంగ సతులు సౌధాగ్రశిఖర
[5]సీమలం దుండి ముత్యాల సేస లొలుక. 667

క. లీలం జని కృష్ణుడు వా, హ్యాళి నవ కుసుమ ఫల భరానత శాఖా
లోల ఘనసార సాల ర, సాలవనస్థలమునందు జతురత విడిసెన్. 668

1. వృథసేయక (తం.వా.) 2. విచిత్రిత (క.చ.) 3. సైన్య (హ.) 4. దారకుడు (వా.)
5. జాలములనుండి...శాసలొలుక (హ.)

వ. అట్టియెడ సరోజనాభు శుద్ధాంతంబున. 669

సీ. వికచ మరంద నవీన సౌరభ లస న్మందారకుసుమ దామములు తుటిమి
చారు సుగంధ కస్తూరికా ఘనసార మిళిత చందనపంక మెలమి నలఁది
కనకకుండల కన త్కంకణ నూపుర ముద్రికా భూషణములు ధరించి
యంచిత ముక్తాఫలాంచల మృదుల దివ్యాంబరములు చెలువారఁ గట్టి

తే. యర్ధచంద్రుని నెకసక్కెఁ మాడునట్టి
యళికఫలకలఁ దిలకము లలరఁ దీర్చి
పెంపు దీపింప నుడురాజ బింబముఖులు
నప చతుర్విధ శృంగార మవధరించి. 670

తే. జలజలోచను కడకు నుత్కలికతోడఁ
దనరు శిబికంబులందు నందనులుఁ దాముఁ
[1]గనఁగ నేతేర పణిహారజనులు వేత్ర
కలితు లై పౌరులను నెడగలుగ జడియ, 671

క. అసమాస్త్రుఁడు పులు కడిగిన, కుసుమాస్త్రములఁ హసించి కోమలతనువుల్
మిసమిస మెఱవఁగ [2]గాంతా, విసరము దాఁజనంబు విభవ మెలర్పఁ. 672

ఆ. హరుల వేసడములఁ గరులను నెక్కి తో
నరుగుదేర బహువిధాయుధములు
దాల్చి సుభటకోటి తగిలి రా నంతఃపు
రాంగనలు సితాంబుజాక్షుకడకు. 673

వ. వచ్చిరి. అంత, 674

క. నారదుని మాధవుఁడు స, త్కారంబున [3]వీడుకొన నతండును హృదయాం
భోరుహమునఁ గృష్ణునకును,వారక ప్రొక్కుచును,వెస దివంబున కరిగెఁ. 675

క. నరవరుల దూతయును ముర, హరుచే నభయప్రదాన మంది ధరిత్రీ
వరులకడ కేగి పద్మా, ధరు వచనము నెప్పి సమ్మదంబునఁ దేల్చెఁ. 676

వ. అంతఁ గృష్ణుండు, నిజ కాంతా తనయ బంధు సుహృజ్జన సమేతుం డై, కదలి
చనునెడ, 677

1. జవము (హ.); కడఁక (తం.) 2. వేశ్యా (తం.వా.) 3. వీడుకొలుప నతఁడును (తం. వా.)

చ. [1]కటపట రత్నకంబళ నికాయ కుటీరము లుల్లసిల్ల ను
త్కటతర చామర ధ్వజపతాక కిరీట సితాతపత్ర వి
స్ఫుట ఘనహేతి దీధితి నభోమణిఁ గప్పఁగఁ దూర్యఘోషముల్
చటుల తిమింగి లోర్మిరవ సాగరఘోషము నాక్రమింపఁగన్. 678

క. కరి హరి రథ సుభట సము, త్కరములు నేవింప మురవిదారుఁడు గడచెన్
సరి దుపవన దుర్గ సరో, వర జనపద పుర పులిందవన గోష్ఠములన్, 679

వ. ఇట్లు కడచి చనుచు, నానర్తక సౌవీర మరుదేశంబులు దాఁటి, యిందుమతిని దర్శించి,దృషద్వతి నుత్తరించి,సరస్వతీనది దాఁటి, పాంచాల మత్స్య విషయం బులు లోనుగాఁ గడచి,యింద్రప్రస్థపురంబు డాయంజని,తత్పురోపకంఠ వనంబున విడిసిన. 680

—: పాండవులు శ్రీకృష్ణు నెదుర్కొని తోడ్కొనిపోవుట :—

క. హరిరాక నెఱిఁగి ధర్మజుఁ, డఱలేని ముదంబుతోడ ననుజులు బంధుల్
గురుజన సచివ పురోహిత, పరిచారక కరి రథాశ్వ భట యుతుఁడగుచున్. 681

క. చిందములు మొరయ గాయక, బృందంబుల నుతులు నెవుల బెరయఁగ భక్తిన్
దెందము దగులఁగఁ బరమా,నందంబున హరి నెదుర్కొనఁగఁ జనుదెంచెన్. 682

వ. అట్లు చనుదెంచి, ధర్మనందనుండు సమాగతుం డైన సరోజనాభునిం బెద్దతడవు గాఢాలింగనంబు చేసి, రోమాంచ కంచుకిత శరీరుం డై, యానంద బాష్పధారా సిక్త కపోలుం డై, నిర్భరానంద కందళిత హృదయుం డై,బాహ్యంబు మఱచి యుండె. అప్పుడు హరిని వాయునందన వాసవతనూభవులుఁ గౌఁగిటం జేర్చి, సమ్మదం బందిరి. మాద్రేయులు దండప్రణామంబు లాచరించిన,సత్కరించి యప్పుండరీకాక్షుండు విప్ర వృద్ధ జనంబులకు నమస్కారంబులు సేసి, వారలు గావించు వివిధార్చనలం బరితుష్టుం డై, కేకయ సృంజయాది భూవిభుల మన్నించి,సూత మాగధాదుల కనేకపదార్థంబు లొసంగి, చతురంగబల సమేతుం డై, వివిధ మణితోరణాది విచిత్రాలంకృతంబును, అతి వైభవోపేతంబును, నైన పురంబు ప్రవేశించి, రాజమార్గంబునం జనుచుండఁ, బౌరకామిను లట్టియెడ. 683

సీ. కొఱనెలపైఁ దోఁచు నిరులు నాఁజెలువొందినొసలిపైఁ గురులు తుంపెసలుగునియ
హాటక మణిమయ తాటంక రోచులు గండభాగంబున గంతులిడఁగ
స్ఫురిత విద్రుమనిభాధరబింబ రుచితోడ దరహాసచంద్రిక సరసమాడ
నొండొంటితో రాయు నుత్తుంగ కుచకుంభములు మొగంబులకును బుటములెగయ

1. ఘటపట (హ.)

తే. బడుగునడుములు వడఁకంగ నడుగు లిడఁగ
[1]రవళిమెట్టెలు మణినూపురములు [2]మొరయఁ
[3]బొలుచు కచబంధములు భుజంబుల నటింపఁ
బయ్యెదలు వీడియాడ సంభ్రమముతోడ. 684

వ. ఆట్లు కృష్ణసందర్శన కుతూహల పరస్పరాహూయమానలై, గురు పతి సుత బంధు జనంబులు వారింప నతిక్రమించి, సమున్నత కనకహర్మ్య శిఖరాగ్రంబు లెక్కి, కృష్ణుం జూచి, తమలో ని ట్లనిరి. 685

సీ. విశ్వగర్భుండు నా వెలయు [4]మే టిల యశోదానందులకుఁ బ్రియసూనుఁ డయ్యె
బ్రహ్మాది సురలకు భావింపఁగా రాని బ్రహ్మంబు గోపాలబాలుఁ డయ్యె
వేదశాస్త్రంబులు వెదకి కానఁగలేని గట్టి వ్రేతలయోలఁ గట్టువడియె
దివిజుల కమృతంబు దివిరి యిచ్చిన భక్త సులభుండు నవనీతచోరుఁ డయ్యె

తే. నెనయఁ గమలాసతికిఁ జిత్తమీని వేల్పు
[5]వల్లవీ మానసంబులు పల్లవింపఁ
జేసె నని కామినులు సౌధశిఖరములను
గూడి తమలోన ముచ్చట లాడి రధిప! 686

వ. మఱియును. 687

సీ. గోపాలబాలురఁ గూడి యాడెడి నాఁడు వ్రేపల్లెలోపల నేఁపురేఁగి
చల్లమ్మబోయెడు సతుల కొంగులఁ బట్టి మెఱుఁగు చెక్కిళ్ళపై మీటి మీటి
కలికి యై ముద్దాడి కౌఁగిటఁ జేర్చిన పూఁబోణి కుచములు పుడికి పుడికి
పాయని యనురక్తి డాయఁజేరిన యింతి యధర సుధారసం బాని యాని

తే. యురు సమాధిపరాష్టాంగ యోగయుక్తు
లైన యోగీశ్వరులుఁ గాననట్టి జెట్టి
వల్లవీజన నవకల్పవల్లి యయ్యె
ననుచుఁ బొగడిరి కృష్ణ నయ్యబ్జముఖులు. 688

మ. అని యి బ్భంగి సరోజలోచనలు సౌధాగ్రంబు లందుండి య
వ్వనజాతాక్షుని దివ్యమూర్తిఁ దమ భావంబందుఁ గీలించి సం
జనితానంద రసాబ్ధిమగ్న లగుచుఁ సంప్రీతిఁ దద్భవ్య కీ
ర్తన లై చల్లరి నవ్యలాజములు మందార ప్రసూనావళుల్. 689

1. రవము మెట్టెలు (హ.) 2. మెఱయు (హ. 3. బోలుకచబంధములు (హ.)
4. వేల్పిల (తం.వా.) 5. గొల్ల యిల్లాండ్ర యుల్లముల్ (తం.వా.)

వ. తదనంతరంబున శోభనపదార్థములు గొనివచ్చి,ధరణీసుర క్షత్త్రియ వణిక్పుంగవులు దామోదరునకుఁ గానుకలు దెచ్చి, సమర్పించిరి. పుణ్యాంగనా జనంబులు పసిఁడి పళ్ళెరంబులఁ గర్పూర నీరాజనంబులు నివాళింప నంతఃపురంబు సొత్తెంచె. అంతఁ గుంతిభోజ నందనయుం గృష్ణుని గని, పర్యంకంబు డిగ్గి, కౌఁగిలింపఁ నా యదువల్లభుండు, మేనత్తకు దండప్రణామం బాచరించె. పాంచాలియు ముకుందునకు నభివందనం బొనరించి, కుంతిపంపున గోవిందు భామిను లగు రుక్మిణి మొదలైన వారికి గంధాక్షత కుసుమ తాంబూలంబు లిడి, లలిత దుకూల మణిభూషణంబులం బూజించె. యుధిష్ఠిరుండును గమలనయనుని వధూజనుల ననుగత బంధు మిత్ర పుత్ర సచివ పురోహిత పరిచారక సముదయంబుల నుచితంబు లగు స్థలంబుల విడియింప నియమించి, దినదినంబును నభినవంబు లగు వివిధోపచారంబులు గావించుచుండె. 690

క. హరియు యుధిష్ఠిరు సముచిత పరిచర్యల కాత్మ నలరి పార్థుఁడుఁ దానుఁ
సరస విహారక్రియలను, సురుచిరగతిఁ గొన్ని నెలలు సుఖముండె నృపా! 691

అధ్యాయము — ౭౨

వ. అంత, 692

సీ. ధరణీశ! యొకనాఁడు ధర్మతనూజుండు ప్రవిమల నిజ సభాభవనమందు
హితులు మంత్రులు పురోహితులును సుతులును మిత్రులు బంధువుల్ క్షత్త్రివరులు
పరిచారకులు సూత పాఠక కవి బుధవరులును మునులును వరుసఁ గొలువఁ
జిరలీల నవరత్న సింహాసనస్థుఁడై కొలువుండి వినతుఁడై నలిననాభు

తే. భువనరక్షణ దక్షు నద్భుతచరిత్రు
యదుకులేశ్వరు మురదైత్య మదవిభేది
నాప్తు నయవేదిఁ జతురుపాయ ప్రవీణుఁ
జూచి యిట్లని పలికె నస్తోక చరిత! 693

తే. అనఘ చారిత్ర! రాజసూయాధ్వరంబు
నెమ్మిఁ గావించు వేడుక నెమ్మనమున
నెనయుచున్నది యది నిర్వహింప నీవ
కాక మా కాత్మబంధువుల్ గలరె యొరులు. 694

ఉ. ఎవ్వరు నీ పదాంబుజము లెప్పుడు గొల్తురు భక్తినిష్ఠలై
యెవ్వరు నిన్నుఁ బ్రేమ నుతియింతురు భూరి వివేక శాలులై
య వ్విమలాత్మ లందుదు రుదంచిత శోభన నిత్యసౌఖ్యముల్
నివ్వటిలంగఁ గృష్ణ! నిను నేర్చి భజించిన రిత్తవోవునే. 695

—: ధర్మరాజు దిగ్విజయార్థము భీమాదులఁ బంపుట :—

వ. అనిన గృష్ణుండు ధర్మనందనుం గనుంగొని, యి ట్లనియె. 696

చ. నయగుణశాలి! పాండునృపనందన! నీ తలఁ పొప్పు నీ క్రతు
క్రియ ముని దేవతా పితృ సుకృత్యము నై నిఖిలోగ్ర శాత్రవ
క్షయమును బాంధవప్రియము సంచితపుణ్యము నిత్యకీర్తియున్
జయము నొసంగు దీనిఁ గురుసత్తమ! వేగ యుపక్రమింపుమా! 697

క. మనుచరిత! నీ సహోదరు, లనుపమ దివ్యాస్త్రవేదు లాహవ భూమిన్
జెనకిన వైరి నృపాలురఁ, దునుమఁగ జాలుదురు శౌర్య దుర్దమ భంగిన్. 698

క. గెలువుము వినుత నృపాలుర, వెలయుము బుధవినుత మైన విశ్రుత కీర్తిన్
నిలుపుము నిఖిల ధరామం, డలిని భవచ్ఛాసనము దృఢంబుగఁ జెల్లన్. 699

క. నీ పంపు కార్య మొరులం, జూపకయేఁ జేయ [1]నిన్ను జుట్టిన వ్రేలన్
జూపఁగ వచ్చునె సకల ధ, రాపతులకు నీకుఁ జేయరానిది గలదే. 700

వ. కావున. 701

క. విమలమతి నిట్టి మఖరా, జమునకుఁ దెప్పింపవలయు సంభారంబుల్
సమకూర్చుము నీ యనుజుల, సమదగతిం బంపు నిఖిల శత్రుల గెల్వన్. 702

క. అను మాటలు విని కుంతీ, తనయుఁడు మోదమును బొంది తామరసాక్షున్
వినుతించి శౌర్యకలితుల, యనుజులదెసఁ జూచి పలికె హర్షముతోడన్. 703

క. సృంజయ భూపాలకులును, గుంజర రథ వాజి సుభట కోటులు నినుఁగొ
ల్వం జను మని సహదేవుని, నంజక పొమ్మనియె దక్షిణాశ జయింపన్. 704

క. ప్రకట చతుర్విధ సేనా, ప్రకరంబులు గొలువఁ బంచెఁ బడమటి దిశకున్
సకులున్ విదళిత రిపు [2]భూ, పకులున్ శౌర్యంబు మెఱసి పార్థివముఖ్యా! 705

క. దుర్జన భంజను శౌర్యో, పార్జిత విజయ [3]ప్రకాండు నాహవ నిపుణు
న్నర్జున మహిత యశోనిధి, నర్జును నుత్తరపు దిశకు ననిపె నరేంద్రా! 706

ఆ. మహిత శౌర్యనిధులు మత్స్య కేకయ [4] మద్ర
భూతలేంద్ర బలసమేతముగను
దర్ప మొప్పఁ బంపెఁ దూర్పు దిక్కునకు ను
ద్దామ నిహత వైరిధాము భీము. 707

1. నిన్నుఁజుట్టిన వ్రేలన్ (హ.) 2. భూపకునిన్ (హ.) 3. ప్రతాపు (త.గ.) 4. భద్ర(హ.)

చ. పనిచిన వార లేఁగి ఘన బాహుపరాక్రమ విక్రమంబుల
న్ననుపమ శౌర్య లైన చతురంత మహీశుల నోర్చి కప్పముల్
గనక వినూత్న రత్న తురగ ప్రముఖాఖిల వస్తుజాతముల్
గొని చనుదెంచి ధర్మజునకుఁ బ్రణమిల్లి యుదాత్త చిత్తు లై. 708

చ. తమతమ పోయివచ్చిన విధంబులు భూపతులఁ జయించుటల్
క్రమమునఁ జెప్ప నందుల జరాతనయుం డరివెట్టఁ డయ్యె నం
చమరవరేణ్య నందనుఁ డహంకృతి తక్కఁగ విన్నవించినఁ
యమసుతుఁ డూరకుండె వికలాత్మకుఁ డై విని యంతఁ గృష్ణుఁడుఁ. 709

తే. ధర్మనందనుఁ జూచి యుత్కలికతోడఁ
బలికె మాగధుఁ బోరఁ జంపఁగ నుపాయ
మొకటి గల [1]దది దెలిపెద నుద్ధవుండు
నాకుఁ జెప్పిన చందంబు నయచరిత్ర ! 710

చ. విను మగధేశ్వరుం డెపుడు విప్రజనావలియందు భక్తియుఁ
వినయము గల్గి [3]యెద్దియును వేఁడినచో వృథనేయ కిచ్చుఁ గా
వున [4]విజయుండునుం బవనపుత్రుఁడు నేనును బ్రాహ్మణాకృతిఁ
జని రణభిక్ష వేఁడిన వశంవదుఁ డై యతఁ డిచ్చుఁ గోరికల్. 711

వ. అట్టియెడ, 712

—: శ్రీకృష్ణ భీమార్జునులు జరాసంధుని వధింపఁ బోవుట :—

తే. తవిలి యప్పుడు మల్ల యుద్ధమున వానిఁ
బిలుకుమార్పింపవచ్చును భీముచేత
ననిన ధర్మజుఁ డిది లెస్స యనిన విప్ర
వేషములు దాల్చి యరిగిరి విశదయశులు. 713

వ. అట్లు కృష్ణ భీమార్జునులు బ్రాహ్మణవేషంబులు దాల్చి, త్రేతాగ్నులుం బోలెఁ దమ
శరీర తేజోవిశేషంబులు వెలుంగ, నతిత్వరితగతిం జని, గిరివ్రజపురంబు
సొచ్చి, యందు నతిథిపూజలు శ్రద్ధాగరిష్ఠ చిత్తుం డై కావింపుచున్న జరా
సంధునిం గనుంగొని యిట్లనిరి. 714

క. ధరణీశ ! యతిథిపూజా, పరుఁడవు నీ వనుచు దిశలఁ బలుకఁగ విని మే
మరుదెంచితిమి మదీప్సిత, మఱనేయక యిమ్ము సుప్రతాచారనిధీ! 715

1. దెఱుఁగ (హ.) 2. యుండియును (హ.) 3. నేపున (హ.); 4. కావునఁ దగ నర్జునుండు పవనోద్భవుఁ డేనును (తం.)

క. అతిథి జనంబుల భక్తిఁ, సతతముఁ బూజించి యుచిత సత్కారము లు
న్నతి నడుపు సజ్జనులు శా,శ్వత కీర్తులు ధరణిఁ బడయఁ జాలుదు రనఘా!

క. పరికింపఁగ దేహం బ,స్థిర మని నిజబుద్ధిఁ దలఁచి చిరతర కీర్తి
స్ఫురణఁ బ్రస్తుతి కెక్కని, పురుషుఁడు జీవన్మృతుండు భూరివివేకా! 717

క. ధారుణిలోన వదాన్యుల, కీరాని పదార్థ మొక్కఁ డేనియుఁ గలదే
కోరిన [1]తన మే నెముకలు, ధీరుం డై యిచ్చె [2]మును దధీ చన వినమే! 718

క. అడిగిన వృథ నేయక తన, యొడ లాకలిఁగొన్న [3]యెఱుకు కోగిరముగ నే
ర్పడ నిచ్చి కీర్తి గనె నని, పుడమిఁ మును వినమె యల కపోతము ననఘా!

క. ఆ యింద్రాగ్నులు శ్యేనక, వాయస రూపముల దన్ను [4]వలతిగ వేడఁ
ధీయుతుఁ డై మును శిబి తన కాయముఁ గోసిచ్చె నన జగంబుల వినమే. 720

ఆ. ధీరమతులు రంతిదేవ హరిశ్చంద్ర
[5]బలుల నుంఛవృత్తి బ్రాహ్మణునిని
మున్ను చెప్ప వినమె సన్నుతచరితులు
సన్న నైన నేఁడు నున్నవారు. 721

వ. అనిన విని, జరాసంధుండు వారల రూపంబులును, మేఘగంభీర భాషణంబులును, గుణకిణాంకంబులును, మహాప్రభావంబులునుం జూచి, తన మనంబున వీరలు బ్రాహ్మణవేషధారు లైన [6]రాజేంద్రు లని తలంచి, యి మ్మహాత్ములు గోరిన పదార్థంబె కాదు,ప్రాణం బయిన నిత్తును.అదియునుం గాక,తొల్లి బలీంద్రుండు, విప్రవ్యాజంబున నడిగిన విష్ణుదేవునకు నాత్మపద భ్రష్టుం డగుట నెఱింగియు విచారింపక, జగత్త్రయంబు నిచ్చి,కీర్తిపరుం డయ్యె. క్షత్త్రబంధుం డనువాఁడును బ్రాహ్మణార్థంబు ప్రాణపరిత్యాగంబు చేసి, నిర్మలంబగు యశంబు వడసె. అది గావున,ననిత్యంబయిన కాయంబు విచారణీయంబుగాదు, కీర్తివడయుట లెస్స. అని విచారించి, యుదారుండై,కృష్ణార్జున భీములం గని యి ట్లనియె. 722

క. భూరిగుణులార! మీ మది. కోరిక లెఱిఁగింపుఁ డేమి కోరిస నైనం
ధీరత నొసఁగుటయే కా, దారయ నా శిరముఁ ద్రుంచి యైనను నిత్తున్, 723

---

1. తనమే యెముకలు (తం.వా.) 2. నని దధీచిని వినమే (తం.వా.) 3. యెరుక కోగిర ముగ (హ.) 4. వలగతి వేడఁ (హ.) 5. బలశిలోంఛవృత్తి బ్రాహ్మణులను (తం.) 6. రాజేం ద్రులు గానోపుదురని (తం.వా.)

ఉ. నావుడుఁ గృష్ణుఁ డమ్మగధనాథున కిట్లను భూవరేణ్య! నీ
భావము సూనృతవ్రత శుభస్థితిఁ జెందు నెఱుంగవచ్చె మా
కీవలె నాజి [1]భిక్ష మితఁ డింద్ర తనూభవుఁ డే నుపేంద్రుఁడన్
బావని వీఁడె యిం దొకనిఁ [2]బై కొని యెక్కటి పోరఁగా దగున్. 724

చ. అన విని వాఁడు నవ్వి యహహా! విన వింతలు పుట్టె మున్ను న
న్ననిమొన నోర్వఁజాలక భయంబునఁ [3]బాఱితి పెక్కుమార్లు వం
చన మథురాపురిన్ విడిచి సాగరమధ్యమునందు డాఁగవే
వనరుహనాభ! నీ బిరుదు వాఁడితనంబును నాకు వింతయే. 725

క. ఇ న్నేలఁ జెప్ప మాయలఁ, బన్నినఁ బోవిడువ గోపబాలక! బలసం
పన్నుని మాగధభూవరు, న న్నెఱుఁగవె తొల్లి నందనందన! పోరన్. 726

ఉ. కాన రణోర్వి న న్నెదురఁ గష్టము గాన [4]తలంగు గోత్రభిత్
సూనుఁడు భూరి బాహుబల దుర్దముఁ డయ్యును బిన్న యీ మరుత్
సూనుఁడు మామక ప్రకట దోర్బల శక్తికిఁ జూడఁ [5]దుల్యుఁడౌ
వీని నెదుర్తు నంచుఁ జెయి వీచె జరాసుతుఁ డుగ్రమూర్తి యై. 727

—: శ్రీకృష్ణ సహాయుం డగు భీముండు జరాసంధునితో యుద్ధము సేయుట :—

క. కరువలి సుతునకు నొక భీ, కర గద నిప్పించి యొక్క గద తన కేలన్
ధరియించి నలువురును [6]గ్ర, చ్చఱఁ బురి వెలికేగి యచట సమతల భూమిన్.

సీ. పర్వత ద్వంద్వంబు పాథోధి యుగళంబు మృగపతి ద్వితయంబు వృషభయుగము
పావకద్వయము దంతావళ యుగళంబు దలపడువీఁక నుద్దండలీలఁ
గదిసి యన్యోన్య భీకర గదాహతుల నుగ్రంబుగ విస్ఫులింగములు చెదరఁ
గెరలుచు సవ్య దక్షిణ మండల భ్రమణములను సింహ చంక్రమణములను

తే. గదిసి పాయుచు డాసి డగ్గఱుచు మింటి
కెగసి క్రుంగుచుఁ గ్రుంగి వే యెగసి భూమి
పగుల నార్చి చటచ్చటోద్భట మహోగ్ర
ఘన గదాఘట్టన ధ్వని గగన మగల. 729

వ. అంత. 730

1. భిక్షయితఁ డింద్ర (తం.వా.) 2. పైఁగొని (హ.) 3. బారితనేక మార్లు (హ.) 4. ఁగడంగి (హ.) 5. తుల్యమౌ (హ.) 6. చత్వరమున (హ.)

మ. గద సారించి జరాతనూభవుఁడు హుంకార ప్రఘోషంబునఁ
జద లల్లాడఁగఁ బాదఘట్టనమునఁ సర్వంసహా భాగమున్
గదలఁ వాయుజు ప్రేసె ప్రేయ నతఁ డుగ్రక్రోధ దీప్తాస్యఁ డై
యది దప్పించి విరోధి మస్తకము ప్రేయన్ వాఁడు పోఁదట్టుచుఁ. 731

చ. మడవక భీమసేనుఁడును మాగధరాజుఁ గడంగి బెబ్బులుల్
విడివడు లీల నొండొరుల వీఁపులు మూఁపులునుం బ్రకోష్ఠముల్
నడితల లూరు జానుజఘన ప్రకరంబులు బిట్టు ప్రయ్యఁగా
బిడుగులఁ బోలు పెఁ గదల బెట్టుగ ప్రేయుచుఁ బాయుచుఁ వెసఁ. 732

లయవిభాతి. బెడగడరు పెఁ గదలు పొడిపొడిగఁ దాఁకఁ బెను
పిడుగు లవనిం దొరఁగ నుడుగణము రాలఁ
మిడుఁగుఱులు [1]చెదర నభ మడల హరిదంతములు
[2]వడఁక జడధుల్ గలఁగఁ బుడమి చలియింపఁ
వెడచఱువ మొత్తియును దడఁబడఁగ నొత్తియును
నెడమ [3]గుడి లాఁచి తిరుగుడు వడుచు ప్రేయఁ
వడవడ వడంకుచును సుడివడక డాసి చల
ముడుగ కపు డొండొరులు వడిచెడక పోరఁ. 733

వ. ఇ ట్వివిధంబునం బోరుచుండ, నొండొరుల గదాదండంబులు [4]దుమురు లై నం
బెండువడక, సమద దిగ్వేదండ శుండాదండ మండిత ప్రచండంబు లగు బాహా
దండంబు లప్పళించి, ముష్టియుద్ధంబునకు డగ్గఱి, 734

లయగ్రాహి. కాల వెస డాఁచియును గే లెడలఁ ద్రోచియును
దాలములు దూలఁ బెడకేల వడి ప్రేయఁ
ఫాలములుఁ గక్షములుఁ దాలువులు వక్షములు
లీల నెముకల్ మెదడు నేలఁ దుమురై వే
రాల విపుల క్షతవిలోల మగు నెత్తురులు
[5]జాలుకొని యోలిఁ బెనుఁ [6]గాలువలుగఁ బే
తాల మద భూతములు [7]ఖేలనలఁ జేతులను
దాళములు దట్టుచు [8]సలీలగతి నాడఁ. 735

1. పొరిఁజడలనడర (తం.వా.) 2. వెడల (వా.) 3. గుడులొచ్చి (హ.); గుడులాచి (తం.) 4. దురుము (హ.) 5. జాలుగొని (తం.వా.) 6. గాలువలుగొన (హ.) 7. ఖేలనుచు (హ.) 8. నులీలవడి (హ.)

ఉ. ప్రక్కలు చెక్కలుగ మెడలు పాణితలంబులచేఁ బగుల్చుచుఁ
ముక్కలు [1]నక్కలుగ జెవులు ముష్టిహతిఁ నలియంగ గ్రుద్దుచున్
దొక్కలు బిక్కలుగ ఘన కఠోర పదాహతి నొంచుచుఁ నెఱుల్
దక్కక స్రుక్క కొండొరులఁ దారొక్కని [2]బేరొక్కని పోరి రుగ్రతన్. 736

ఉ. హుమ్మని మ్రోఁగుచుఁ బెలుచ హుంకృతు లిచ్చుచుఁ బాసి డాసి కో
కొమ్మనుచు [3]నొండొడళ్ళగిలి గుల్లల తిత్తులుగాఁ బదంబులన్
గ్రుమ్మచు ముష్టి ఘట్టనల [4]స్రుక్కచు నూర్పులు సందడింపఁగా
[5]సొమ్మల వోవుచుఁ దెలియుచున్ మదిఁ జేవయు లావుఁ జూపుచున్. 737

వ. ఇ ట్లిద్ధంబున, వజ్రి వజ్ర సన్నిభంబు లగు నితరేతర ముష్టిఘట్టనల భిన్నాంగులై, రక్తసిక్త శరీరంబులతోడఁ బుష్పితాశోకంబుల వీఁకను, జేగురుగొండల చందంబునను, జూపట్టి పోరుచుండఁ, గృష్ణుండు జరాసంధుని జన్మ మరణ ప్రకారంబు లాత్మ నెఱుంగుటం జేసి, వాయు తనూభవున కలయిక లేక లావును, జేవయుఁ గల్గునట్లు తద్గాత్రంబునందుఁ దన దివ్యతేజంబు నిల్పి, విరోధి నిరసనోపాయంబు నూహించి, వాని నట్ల చీరి చంపు మని, సంజ్ఞఁ జూపి చెప్పిన, నతండు నాకీలు దెలిసి, యవక్ర విక్రమ పరాక్రముం డై మాగధుం బడఁద్రోచి, వాని పదంబు పదంబునఁ ద్రొక్కి, బాహుయుగళంబున రెండవ పదంబు కదలకుండం బట్టి, మస్తక పర్యంతంబు ఫెళఫెళ మనుచుఁ జప్పు ల్లుప్పతిల్ల, మత్తదంతావళంబు తాళవృక్షంబుఁ జీరుచందంబునఁ, బాదజానుజంఘోరు కటి మధ్యోదరాంస కర్ణ నయనంబులు వేఱువేఱు భాగంబులుగా వ్రయ్యలు [7]వాపి యార్చినఁ, బౌరజనంబులు గనుంగొని, భయాకులు లై, హాహాకారంబును చేసిరి. అంత, 738

క. అనిలజుని దేవపతినం, దనుఁడును బద్మాక్షుఁడును నుదారత నాలిం
గనములు నేసి పరాక్రమ,మున కద్భుతమంది మోదమునఁ బొగడి రొగిఁ. 739

—:కారాగృహ విముక్తు లగు రాజులు శ్రీకృష్ణుని స్తుతించుట:—

క. వనజాక్షుఁ డంతఁ గరుణా, వననిధియును భక్తలోక వత్సలుఁడును గా
పున మాగధసుతు సహదే,వునిఁ బట్టముఁ గట్టెఁ [8]దన్నవోన్నత పదవిఁ. 740

క. మగధాధినాథునకు ము,న్నగపడి చెఱసాలలను మహోదుఃఖముల
నొగులుచుఁ దనపాదాంబుజ, యుగళముఁ జింతింపుచున్న యుర్వీశ్వరులన్.

1. చెక్కులుఁ (హ.) 2. నేరొక్కని (హ.) 3. ఒడళ్ళఱిగి (హ.); ఒడళ్ళగల (తం.వా.) 4. గ్రుక్కుచు (హ.) 5. సొమ్మిల (హ.) 6. ఁజీరివైచి (తం.వా.) 7. వాసి (హ.) 8. దన్మహోన్నత (తం.)

వ. అయ్యవసరంబునఁ గృష్ణుండు తన దివ్యచిత్తంబున మగధరాజ నిరుద్ధుల మఱవ నవధరింపక చెఱలు విడిపించిన,

అధ్యాయము — ౭౭

వారలు పెద్దకాలంబు కారాగృహంబులఁ బెక్కుబాధలం బడి, కృశీభూతశరీరు లగుటంజేసి, రక్తమాంస శూన్యంబు లై త్వగ్ధి మాత్రావశిష్టంబులును, ధూళి ధూసరంబులు నైన దేహంబులును, గేశపాశంబులు మాసి జటాబంధంబు లైన శిరోజంబులును, మలినవస్త్రంబులునుం గలిగి, చనుదెంచిరి. అప్పుడు, 742

సీ. నవపద్మ లోచను భవబంధ మోచను భరిత శుభాకారు దురితదూరుఁ
గంకణ కేయూరుఁ గాంచన మంజీరు వివిధ శోభిత భూషు విగత దోషుఁ
బన్నగాంతక వాహు భక్త [1]మనోత్సాహు నత చంద్రజూటు నున్నత కిరీటు
హరినీల నిభ కాయు వర పీతకౌశేయుఁ గటిసూత్రధారు జగద్విహారు

తే. హార వనమాలికా మహి తోరువక్షు
శంఖ చక్ర గదా పద్మ శార్ఙ్గ హస్తు
లలిత శ్రీవత్సశోభిత లక్షణాంగు
సుభగచారిత్రు దేవకీసుతునిఁ గాంచి. 743

చ. భరిత ముదాత్ము లై విగత బంధను లై నిజమస్తముల్ మురా
సురరిపు పాదపద్మములు సోఁకఁగఁ జాగిలి మ్రొక్కి నమ్రు లై
కరములు మోడ్చి యో పరమ కారుణికోత్తమ! సజ్జనార్తి సం
హరణ! వివేకశీల! మహితాశ్రిత పోషణ! పాపశోషణా! 744

ఆ. వరద! పద్మనాభ! హరి! కృష్ణ! గోవింద!
దాస దుఃఖనాశ! వాసుదేవ!
యవ్యయాప్రమేయ! యనిశంబుఁ గావింతు
మిందిరేశ! నీకు వందనములు. 745

ఉ. ధీరవిచార! [2]మమ్ము భవదీయ పదాశ్రయులఁ జేసుతో
దార నిబంధనోగ్ర పరితాపము నీ కరుణావలోక నా
సారముచేత నార్చితివి సజ్జనరక్షయు దుష్టశిక్షయు
న్నారయ నీకుఁ గార్యములు యాదవవంశ పయోధిచంద్రమా! 746

1. మహోత్సాహ (తం.వా.) 2. అన్వయము చింత్యము.

సీ. అవధరింపుము మాగధాధీశ్వరుఁడు మాకుఁ బరమబంధుఁడు గాని పగఱ గాఁడు
ప్రకటిత రాజ్యవై భవ మదాంధీభూతచేతస్కులము మమ్ముఁ జెప్పనేల
కమనీయ జలతరంగములకైవడి దీపశిఖివోలెఁ జూడ నస్థిరము లైన
గుసంపదలు నమ్మి పరసాధనక్రియాగమ మేది తద్బాధకంబు లగుచుఁ

తే. బరఁగ నన్యోన్య వైరానుబంధములను
బ్రజలఁ గారించుచును దుష్టభావ చిత్తు
లగుచు నాసన్న మృత్యుభయంబు దక్కి
మత్తు లై తిరుగుదురు దుర్మనుజు లంత. 747

చ. కడపటిచేఁత నైహికసుఖంబులఁ గోల్పడి రిత్తకోర్కి వెం
బడిఁ బడిఁ యెండమావులఁ బిపాసువు లై సలిలాశ డాయుచుఁ
జెడు మనుజుల్ భవాబ్ధి దరి జేరఁగలేక నశింతు రట్టి యా
యిడుములఁ బొందఁజాలము రమేశ! త్రిలోకశరణ్య! మాధవా! 748

ఉ. వేదవధూ శిరో మహితవీథులఁ జాల నలంకరించు మీ
పాద సరోజియుగ్మము శుభస్థితి మా హృదయంబులందు ని
త్యోదిత భక్తిమైఁ దగిలియుంటు నుపాయ మెఱుంగఁ బల్కఁ దా
మోదర! భక్తదుర్భర మహోదధితారణ! సృష్టికారణా! 749

క. అని తను శరణము వేఁడిన, జననాథులవలను చూచి సదమల భక్తా
వనచరితుఁడు పంకజలో, చనుఁ డిట్లను వారితోడ సదయామతి యై. 750

చ. జనపతులార! మీ పలుకు సత్యము రాజ్యమదాంధ చిత్తు లై
ఘనముగ విప్రులం బ్రజలఁ గాటీయఁ బెట్టుటఁజేసి కాదె [2]వే
న నహుష రావణార్జునులు నాశము నొందిరి గాన ధర్మపా
లనమునఁ గాక నిల్చునె కులంబు బలంబు చిరాయురున్నతుల్. 751

వ. అది గావున, మీ మనంబుల దేహం బనిత్యంబు గాఁ దెలిసి, 752

ఉ. మీరును ధర్మముం దగవు మేరయుఁ దప్పక భూజనాళిఁ బెం
పారుచు సౌఖ్యసంపదల నందఁగఁ బ్రోచుచు భూరి యజ్ఞముల్
గౌరవవృత్తి మత్పరముగా నొనరింపుచు మామకాంఘ్రి పం
కేరుహముల్ భజింపుచు నకిల్బిషు లై చరియింపుఁ డిమ్మెలన్. 753

1. మావులను బాలిక లై (తం.వా.) 2. వేగనహుష...గాలము నొందిరి (హ.)

వ. అట్టైన మీరలు బ్రహ్మసాయుజ్య ప్రాప్తు లయ్యెదరు. మదీయ పాదారవిందంబులందుఁ జలింపని భక్తియుఁ గలుగు. అని, యానతిచ్చి, యారాజవరుల మంగళస్నానంబులు నేయించి, వివిధ మణిభూషణ మృదులాంబర మాల్యానులేపనంబులొసంగి, భోజనతాంబూలంబులఁ బరితృప్తులంజేసి, యున్నత రథాశ్వ సామజాధిరూఢులం గావించి, నిజరాజ్యంబులకుఁ బూజ్యులం జేసి, యనిచిన, 754

క. నరవరు లీ చందంబున, మురసంహరుచేత బంధమోక్షణు లై సు
స్థిర హర్షంబులతో నిజ, పురములకుం జనిరి శుభవిభూతి తలిర్పన్. 755

క. హరి మంగళగుణ కీర్తన, నిరతము గావింపుచును వినిర్మలమతు లై
గురు బంధు పుత్ర జాయా, పరిజన మలరంగఁ గృష్ణుఁ బద్మదళాక్షున్. 756

వ. బహు ప్రకారంబులం బొగడుచుఁ, దమతమ దేశంబులకుం జని. 757

క. నలినదళ లోచనుఁడు దముఁ, దెలిపిన సద్ధర్మ పద్ధతినిఁ దగవరు లై
యిలఁ బరిపాలింపుచు సుఖ, ముల నుండిరి మహిత నిజవిభుత్వము లలరన్. 758

వ. ఇట్లు కృష్ణుండు, జరాసంధవధంబును, రాజలోకంబునకు బంధమోక్షణంబునుం గావించి, వాయునందన వాసవనందనులుం, దానును, జరాసంధతనయుం డగు సహదేవుండు సేయు వివిధంబులగు పూజలు గైకొని, యతని నుండ నియమించి, యచ్చోటు గదలి, కతిపయ ప్రయాణంబుల నింద్రప్రస్థపురంబునకుం జనుదెంచి, తద్ద్వార ప్రదేశంబున విజయశంఖంబులు పూరించినఁ, బ్రతిపక్షభయదంబును, బాంధవ ప్రమోదంబునునగు నమ్మహాఘోషంబు విని, పౌరజనంబులు జరాతనయు మరణంబు నిశ్చయించి సంతసిల్లి రి. వారిజాక్షుండును, భీమసేనపార్థులతోఁబురంబు ప్రవేశించి, ధర్మనందనునకు వందనం బాచరించి, తాము పోయిన తెఱంగును, నచ్చట జరాసంధుని వధియించిన ప్రకారంబును, సవిస్తరంబుగా నెఱింగించిన. నతండు విస్మయ వికచలోచనంబుల నానందబాష్పంబులు గురియ, న మ్మాధవు మాహాత్మ్యంబునకుం దమయందలి భక్తి స్నేహ దయాది గుణంబులకుం బరితోషంబు నొందుచుఁ, గృష్ణునిం జూచి యిట్లనియె. 759

అధ్యాయము - ౬౪

సీ. కమలాక్ష! సర్వలోకములకు గురుఁడ వై తేజరిల్లెడు భవదీయమూర్తి
యంశాంశ సంభవు లగు లోకపాలురు నీ యాజ్ఞఁ దల మోచి నిఖిలభువన
పరిపాల నిపుణు లై భాసిల్లుచున్నార లట్టి నీ కొకన్యపు నాజ్ఞ నేయు
టరయ నీ మాయఁ గా కది నిక్కమే యేక మై యద్వితీయమై యవ్యయంబు

తే. నయిన నీతేజమున కొక హాని గలదె
చిన్మయాకార ! నీ పాదసేవకులకు
నాత్మ పర భేదబుద్ధి యెందయినఁ గలదె
పుండరీకాక్ష ! గోవింద ! భువనరక్ష ! 760

వ. అని గోవిందునిం బొగడి, య ద్దేవు ననుమతంబునం గుంతీసుతాగ్రజుండు పర
తత్త్వవిజ్ఞాను లైన ధరణీసురులను ఋత్విక్కులుగా వరియించి, 761

సీ. సాత్యవతేయ కశ్యప భరద్వా జోపహూతి విశ్వామిత్ర వీతిహోత్ర
మైత్రేయ పైల సుమంతు మధుచ్ఛంద గౌతమ సుమతి భార్గవ వశిష్ఠ
వామదే వాకృతవ్రణ కణ్వ జై మిని ధౌమ్య పరాశ రాధర్వ కవషు
లసిత వై శంపాయ నాసురి [1]కశ్యప క్రతు వీరసేన గర్గ త్రికవ్య

ఆ. ముఖ్యులైన ఋషుల మునులను గృపుని గాం
గేయ కుంభ జాంబికేయ విదుర
కురుకుమార బంధు కుల వృద్ధ ధారుణీ
సుర నరేంద్ర వైశ్య శూద్రవరుల. 762

క. రప్పింప వారు హర్షము, లుప్పతిలఁగ నేగుదెంచి యుచిత క్రియలం
దప్పక గనుఁగొనుచుండఁగ, నప్పుడు విధ్యుక్తనియతు లై భూమిసురుల్. 763

ఆ. కడఁగి సవనభూమిఁ గనక లాంగలముల
నర్థి దున్ని పాండవాగ్రజునకు
నచట దీక్షచేసి యంచిత స్వర్ణమ
యోపకరణముల నలోపముగను. 764

వ. ఇట్లు నియమంబున సముచిత క్రియాకలాపంబులు నడుపుచుండిరి. అప్పుడు, 765

క. సకలావనీశు లిచ్చిన, యకలంక సువర్ణ రత్న హయ ధన వస్త్ర
ప్రకరంబులు మొదలగు కా,నుక లందుకొనఁ సుయోధనుని నియమించెఁ.

సీ. అర్థిజాతము కోరినట్టి వస్తువు లెల్లఁ దగఁ బంచి యిడఁగ రాధాతనూజు
సరసాన్నపానాది సకల పదార్థముల్ పాకముల్ సేయింపఁ బవనతనయు
బంకజోదరు నొద్దఁ బాయక పరిచర్య దవిలి గావింప వాసవతనూజు
సవననిమిత్తమౌ సంచిత ద్రవ్యముల్ పెంపుతో వేగ తెప్పింప నకులు

1. భార్గవ (తం.వా.)

తే. దేవ గురు వృద్ధ ధాత్రీసురావళులను
నరసి పూజింప సహదేవు నఖిలజనులఁ
బొలుచు మృష్టాన్నతతులఁ దృప్తులను జేయ
ద్రౌపదిని నియోగించెను ధర్మసుతుఁడు. 767

వ. అ య్యవసరంబున. 768

చ. హరి శిఖి దండపాణి నికషాత్మజ పాళి సమీర గుహ్యకే
శ్వర శశిమౌళి పంకరుహసంభవ చారణ సిద్ధ సాధ్య కి
న్నర గరుడోరగామర గణంబులు వచ్చి ముఖంబుఁ జూచి య
చ్చెరువడి తొల్లి యెవ్వరును జేయు మఖంబులు నింత యెప్పునే. 769

క. అదిగాక యిందిరావిభు, పదములు సేవించునట్టి భాగ్యము గలుగన్
దుదిఁ బడయరాని బహుసం, పద లెవ్వియుఁ గలవె యనుచుఁ బ్రస్తుతిసేయన్.

వ. అప్పుడు. 771

చ. అమరసమాను లై తనరు యాజకవర్గము లోలి రాజసూ
య మఖవిధాన మంత్రముల నగ్నిముఖంబుగఁ జేసి ధర్మజుం
గ్రమమున వేలిపింపఁ గ్రతురాజ సమాప్తిదినంబునఁ నృపో
త్తముఁడు గడంగి యాజన సదస్య గురు ద్విజకోటిఁ బెంపునఁ. 772

వ. పూజించునప్పుడం దగ్రపూజార్హు లెవ్వ రని యడిగిన, సదస్యులు తమకు
దోఁచిన విధంబులం బలుక, వారి భాషణంబులు వారించి, వివేకశీలుండును,
జతుర వచనకోవిదుండును నగు సహదేవుండు, భగవంతుండు, యదుకుల
సంభవుండును నైన శ్రీకృష్ణుం జూపి, యి మ్మహాత్ముని సంతుష్టుం జేసిన,
భువనంబు లన్నియుఁ బరితుష్టిం బొందు. అని చెప్పి ధర్మజుం జూచి యిట్లనియె.

ఉ. కాలము దేశముఁ గ్రతువుఁ గర్మముఁ గర్తయు భోక్తయున్ జగ
జ్జ్వాలము దైవముఁ గురువు సాంఖ్యము మంత్రము నగ్ని యాహుతుల్
వేళలు విప్రులున్ జనన వృద్ధి లయంబుల హేతుభూతముల్
లీలలఁ దాన యై తగ వెలింగెడి నెక్కటితేజ మీశుఁడున్. 774

చ. ఇతఁడె యితండు గన్ను లొకయించుక మోడ్చిన నీ చరాచర
స్థిత భువనంబు లన్నియు నశించు నితం డవి విచ్చి చూచినన్
వితతము లై జనించుఁ బ్రభవిష్ణుఁడు విష్ణుఁడు నైన యట్టి యీ
క్రతుఫలదుండు గా కొరుఁ డొకం డెటు లర్హుఁడు శిష్టపూజకున్. 775

ఉ. ఈ పురుషోత్తముఁ జగదధీశు ననంతుని సర్వశక్తుఁ జి
ద్రూపకు నగ్రపూజఁ బరితోషితుఁ జేయ సమస్తలోకముల్
వే పరితుష్టిఁ బొందుఁ బృథివీవర ! కావున నీవు కృష్ణునిన్
శ్రీపతిఁ బూజసేయు మెడసేయక మాటలు వేయు నేటికిన్. 776

క. అని సహదేవుఁడు పలికిన, విని యచ్చటి జనులు మనుజవిభులును ఋషులున్
మునుకొని మనమున మోదము, దనుకఁగ నిది లెస్స యనిరి ధర్మజుఁ డంతన్. 777

క. మునిజన మానస మధుకర, వనజాతము లయిన యట్టి వారిజదళలో
చను పదయుగళ ప్రక్షా,ళన మొగిఁ గావించి తజ్జలంబులు భక్తిన్. 778

క. తానును గుంతియు ననుజులు, మానుగ ద్రుపదాత్మజయును మస్తకములఁ బెం
పూనిన నియతి ధరించి మ,హానందముఁ బొంది రతిశయ ప్రీతిమెయిన్. 779

క. చంచ త్కాంచన రుచిరో, దంచిత వస్త్రముల నూతనార్క ప్రభలన్
మించిన రత్నములం బూ,జించెన్ ధర్మజుఁడు కృష్ణ జిష్ణు సహిష్ణున్. 780

వ. ఇట్లు పూజించి,యానందబాష్పజల బిందుసందోహ కందళిత నయనారవిందంబులం
గోవిందుని సుందరాకారంబు దర్శింపఁజాలకుండె. అట్లు పూజితుం డయి, తేజ
రిల్లు పుండరీకాక్షు నిరీక్షించి, హస్తంబులు నిజమస్తకంబుల ధరియించి, వినుతి
సేయుచు, నఖిల జనంబులు జయజయ శబ్దంబు లిచ్చిరి. దేవతలును వివిధతూర్య
ఘోషంబులతోడఁ బుష్పవర్షంబులు గురియించిరి. అ య్యవసరంబున, 781

క. దమఘోష సుతుఁడు తద్విభ,వముఁ జూచి సహింప కలుక వట్రిలఁగాఁ బీ
ఠము డిగ్గి నిలిచి నిజ,హస్తము లెత్తి మనోభయంబు దక్కిన వాఁడై. 782

వ. అప్పు డపద్మపుండరీకాక్షుండు వినుచుండ, సభాసదులం జూచి యిట్లనియె. 783

క. చాలుఁ బురే! యహహా! యీ, కాలము గడపంగ దురవగాహం బగు నీ
తేలా తప్పెను నేఁ డీ, బాలకు వచనములచేతఁ బ్రాజ్ఞుల బుద్ధుల్. 784

వ. ఇట్లు తప్పిన తెఱం గెట్లన్నను, పాత్రాపాత్ర వివేకంబు సేయనేర్చిన విజ్ఞాన
నిపుణులును, నున్నత సత్త్వగుణ గరిష్ఠులును, బహువిధ తపోవ్రత నియమనిష్ఠ
లును, ననల్పతేజులును, [1]మహదైశ్వర్య శక్తిధరులును, బరతత్త్వ వేదులును,
నఖిలలోక పూజ్యులును, విగతపాపులును, బరమయోగీంద్రులు నుండ, వీరిం
గైకొనక,వివేకరహితులై గోపాలబాలునిం బూజసేయుటకు నెట్లు సమ్మతించిరి.
పురోడాశంబు సృగాలంబున కర్హం బగునే? అదియునుం గాక, 785

1. మహైశ్వర్య (తం.వా.)

సీ. గురు దేవ భూస్యుండు కులగోత్రరహితుండు దలిదండ్రు లెవ్వరో తడవఁ గాన
మప్పులఁ బొరలెడు నాది మధ్యావసానంబులం దరయ మానంబులేదు
బహురూపి యై పెక్కుభంగుల వర్తించు వాని వర్తనములు వరుస లేవు
పరికింప విగత సంబంధుండు దలపోయ మా నిమిత్తంబున మాని సయ్యెఁ

తే. బరఁగ మున్ను యయాతి శాపమునఁ జేసి
వాసి కెక్కదు యాదవ వంశమెల్ల
బ్రహ్మతేజంబు నెల్లఁ గోల్పడిన యితఁడు
బ్రహ్మ ఋషి సేవ్యఁ డగునె గోపాలకుండు. 786

క. జారుఁడు జన్మావధియును, జోరుఁడు ము పోకలాఁడు సుమహిత పూజా
చార క్రియలకు నర్హుఁడె, వారక యితఁ డనుచు నభుత వాక్యస్ఫూర్తిన్. 787

చ. అని తను దూఱ నాడిన మురాంతకుఁ డా శిశుపాలు వాక్యముల్
విని మదిఁ జీరికిం గొనఁడు విశ్రుత 1ఫేరవరావ మాత్మ గై
కొనని మృగేంద్రురీతి మునికోటియు రాజులఁ బద్మనాభు నా
డిన యవినీతి భాషలకు డెందమునన్ గడు వంతనొందుచున్.

ఉ. వీనులు మూసికొంచు విన విస్మయ మంచు ముకుంద! మాధవా!
శ్రీనిధి! వీని నేగతికిఁ జేర్చెదొ యంచు దురాత్మఁ దిట్టుచు
న్నా నరనాథులున్ మునులు నచ్చట నిల్వకపోవఁ బాండు సం
తానము లప్రమేయ బల దర్ప మహోద్ధత రోషచిత్తులై. 789

వ. అప్పుడు కేకయ సృంజయ భూపతులుం దామును వివిధాయుధ పాణు లై,
యదల్చి నిల్చిన,వాఁడునుం బిఱుతివక,యదల్చి పలుకయు, వాలునుం గైకొని,
భుజాగర్వ దుర్వారుం డయి, గోవిందునిం, దదనువర్తను లయిన వారలనుం
గుపితుం డయి నిందింప,న మ్మొకుందుండాగ్రహంబున లేచి,తన కట్టెదురనెదిర్చి
యున్న శిశుపాలుని రూక్షేక్షణంబుల నిరీక్షింపుచు, నక్షణంబ తన్మస్తకంబు
నిశిత ధారాకరాళం బయిన చక్రంబున నవక్రపరాక్రముం డయి, రుధిరంబు
దొరఁగఁ దునుమ, న మ్మహా కలకలం బాకర్ణించి, చైద్యబలంబులునుం,
దదీయ పక్షచరు లయిన భూపతులును, భీతు లై పఱచిరి. అయ్యవసరంబున,

క. మునివరులును జనపతులును, గనుఁగొని వెఱ గంద జైద్య 2గాత్రమునందుం
డనుపమ తేజము వెలువడి, వనజోదరు దేహమందు వడిఁ జొచ్చె నృపా! 791

వ. అనిన మునివరునకు భూవరుం డి ట్లనియె. 792

1. భైరవ (హ.) 2. గాత్రమునందు, న్ననుపమ (హ.)

క. కమలాక్షుని నిందించిన, దమఘోషతనూభవుండు దారుణ మలకూ
పమునుం బొందక యే క్రియ,సుమహితమతిఁ గృష్ణునందుఁ జొచ్చె మునీంద్రా! 794

వ. అనిన శుకయోగి కి ట్లనియె.

మ. మధుదై త్యాంతకు మీఁది మత్సరమునఁ మత్తిల్లి జన్మత్రయా
వధి 1నెఱ్ఱొద్దుఁ దదీయ రూప గుణ దివ్యధ్యాన పారీణ ధీ
నిధి యౌటఁ శిశుపాల భూవిభుఁడు దా నిర్ధూత సర్వాఘుఁ డై
విధి రుద్రాదుల కందరాని పదవిఁ వే పొందె నుర్వీశ్వరా! 795

వ. అంత ధర్మనందనుండు ఋత్విగ్గణంబులను,సదస్యులనుం బహూదక్షిణలం దనిపి, వివిధార్చనలం బూజించి, యవభృథ స్నానక్రియా పరితోషంబున. 796

సీ. మురజ మృదంగ గోముఖ శంఖ డిండిమ పణవాది రవము లంబరము నిండఁ
గవి సూత మాగధ గాయక వంది వైతాళిక వినుత లందంద బెరయ
వితత మర్దల వేణు వీణారవంబుల గతులకు నర్తకీ గతులు నెలఁగఁ
దరళ విచిత్రక ధ్వజ పతాకాంకిత స్యందన గజ వాజిచయము లెక్కి

తే. సుత సహోదర హిత పురోహిత జనంబు
కటక కేయూర హార కంకణ కిరీట
వస్త్ర మాల్యానులేపన వ్రాతములను
విభవ మొప్పారఁ గై నేసి వెడల నంత. 797

వ. యదు సృంజయ కాంభోజ కేకయ కురుర కోసల భూపాల ముఖ్యులు చతుర్విధ సేనాసమేతు లై, ధరణి కంపింప వెన్నంటి నడతేర, ఋత్విజ్నికాయంబులును, సదస్యులనుం బ్రహ్మఘోషంబు లొలయ, ము న్నిడికొని, శోభమానానూన ప్రభా భాసమాన సువర్ణమయ మాలికా మధ్యగత దివ్య మణిహారంబులు కంఠం బునం దేజరిల్ల,నున్నత జవాశ్వంబులం బూన్చిన పుష్పరథంబుఁ గశత్రసమేతుం డై యెక్కి,యతిమనోహర విభవాభిరాముం డై , చనుదెంచుచుండె. అప్పుడు. వారాంగనాజనంబులు దమతమ వారలం గూడుకొని. 798

సీ. కనకాద్రి సానుసంగత కేకినులభాతిఁ గ్రొమ్మెఱుం వీపుల గునిసియాడఁ
దరళ తాటంక ముక్తాఫ లాంశుద్యుతుల్ చెక్కుటద్దములతోఁ జెలిమిసేయఁ
బొలసి యదృశ్యమై పోని క్రొమ్మెఱుఁగుల గతులఁ గటాక్ష దీధితులు దనర
మంచుపై నెగయ2నుంకించు జక్కవ లనఁ జన్నులు జిలుఁగు3కంచలల నఱుమ

1. యేఱ్ఱొద్దు (వా.) 2. నూకించు (తం.వా.) 3. కంచలను నదుమ (హ.)

తే. మహిత కుచ భార కంపిత మధ్య లగుచు
నర్థి మొలనూళ్ళ మెఱయఁ బయ్యదలు [1]జాఱఁ
గరసరోజాత కంకణక్వణనములును
జరణనూపుర ఘోషముల్ సందడింప. 799

వ. మఱియు, న య్యిందువదన లందంద మందగమనంబునం జెందు ఘర్మ జలబిందు సందోహ కందలిత మందహాస చంద్రికా సుందర వదనారవిందంబుల నిందిందిర రుచిర చికుర బృందంబులు చిందఱవందఱ లై సందడిగొన, నమందానంద హృదయ లై, సువర్ణశృంగ సంగతంబు లైన సంకుమద మలయజ ముఖ సురభి తోయంబులు సముదాయంబులై, తమతోయంబుల వారిపయిం జల్లుచుఁ, జెందొవల కెందమ్మివిరుల రచియించిన చిమ్మనఁగ్రోవులం దావులుగల పూఁదేనియలు నించి వావులు దెలిపి, తేవలు మీఱఁ, గ్రేవల నుండి, యిమ్ములఁ గవిసి చిమ్ముచు, మృగమద కర్దమంబును, గుంకుమ పంకంబునుం గొంకక, బింకంబులం జంకె లొలయం, బంకజసన్నిభంబులగు మొగంబుల నేమఱించి [2]చమురుచు, నుల్లంబులు పల్లవింపం బెల్లడరి, యందియలు ఘల్లుఘల్లని మొరయఁ, గ్రేళ్ళు దాఁటుచుం, బాఱుచుఁ జారు చంద్రికాధవళ ఘనసార ధూళిమిళిత రజనీపరాగంబు రంజిల్లఁ, గరంబులం బుచ్చికొని, శిరంబులం జల్లుచుఁ, జిత్తంబుల నమ్మత్తకాశినుల వృత్తంబు లగు కుచంబుల కెత్తు[3]వత్తురే యని బిత్తరించి, పువ్వుగుత్తులం దత్త అంబున ప్రేయుచుఁ, బరిహసింపుచు, ననోన్య కరకిసలయ కనకకరండ భరితం బగు పన్నీటం జెంగావి జిలుఁగుఁబుట్టంబులు దట్టంబులుగాఁ దోఁగిన, మర్మంబులు బయలుపడిన, నగ్గలంబు లగు సిగ్గులకు నొప్పిదంబు లగు తమ కనుఱెప్పల కడ్డంబుసేయుచుఁ, బురుషులునుం దాము నా రామ లభిరామ లీలా రసోక్తు లెనయ నంతరంగంబుల సంతసంబునం బంతంబు లిచ్చుచు, వసంతంబు లాడిరి.

అవ్వేళ నతుల విమానారూఢు లై స యింద్ర పురంధ్రీజనంబులంబోలె, హాటకశిబిక లెక్కి, నిజ చేటికాజనంబులు సేవింపం జనుదెంచు భూకాంత కాంతా జనంబులు తమకు సరసంబు లగు నర్మంబు లై న ధరణీపాల వధూలలామంబు లాదరించు చెలులపైఁ దమ సఖీజనంబులం బురికొల్పి చల్లింపుచు, భావగర్భితంబులగు వారి చతుర సరసోక్తుల మందహాస చంద్రికలు ముఖకమల లీలా [4]విలోకన లక్ష్మిం బ్రోదిసేయం జెలు వలరం జనిరి. ఇ ట్లవ్విధంబున నిజ సామ్రాజ్యవిభవంబు పూజ్యంబుగా నజాతశత్రుండు గంగా ప్రవాహంబున కరిగి, యందు నిజ వధూ

1. జీర (తం.వా.) 2. చఱుముచు (తం.వా.) 3. వత్తుమని బిత్తరించు (తం.వా.)
4. విలాస లక్ష్మిం (తం.వా.)

యుక్తుండై, శాస్త్రోక్తప్రకారంబున వేదఘోషంబు లెసఁగ, నవభృథస్నానం
బాచరించె. ఆ సమయంబున, 800

క. అనిమిష దుందుభి [1]ఝళని, స్వనములు వీతెంచెఁ బుష్పవర్షము గురిసెన్
ముని దేవ పితృ మహీసుర, వినుతుల రవ మెసఁగె నపుడు విమలచరిత్రా! 801

క. నరు లెట్టిపాపు లయినను, గర మర్థిని నెద్ది చేసి గతకల్మషు లై
చరియింతు రట్టి యవభృథ, మరుదుగఁ గావించి రెలమి నఖిలజనంబుల్. 802

ఆ. అంత ధర్మతనయుఁ డభినవ మృదుల దు
కూల సురభి కుసుమమాలికాను
లేపనములు రత్నదీపిత భూషణా
వలులుఁ బాల్చి వైభవమున నొప్పె. 803

వ. అంత నవభృథ స్నానానంతరంబున మరలి చనుదెంచి. 804

ఉ. పాండుతనూభవాగ్రజుఁడు పాండుయశోనిధి [2]భాసమాన మా
ర్తాండనిభుండు యాజక సదస్య మహీసుర యోగి బంధు రా
ణ్మండలిఁ బూజఁ జేసి బుధమాన్య చరిత్రుఁడు వారి కిచ్చె నొం
డొండ దుకూల రత్న కనదుజ్వల భూషణముఖ్య వస్తువుల్. 805

వ. ఇట్లు నారాయణ పరాయణు లయి, దేవసమాన ప్రకాశ ప్రభావంబుల సకల నర
నారీలోకంబు లనర్ఘ్య రత్నమయ భూషణ మాల్యానులేపనంబుల ధరియించి,
పరమానందభరితాత్ము లై యొప్పియుండిరి. అంత, 806

చ. సునిశితభక్తి తన్ముఖముఁ జూడఁగ వచ్చినయట్టి దేవతా
ముని ధరణీసుర ప్రకర భూవర [3]విజ్ఞ శూద్రకోటి య
జ్ఞపతిచంద్రుచే నుచితసత్కృతులం బరితోషచిత్తు లై
వినయముతోడ ధర్మజుని వీడ్కొని పోవుచుఁ బెక్కుభంగులన్. 807

చ. హరి చరణాంబుజాత[4]యుగళార్చకుఁడై పెనుపొందు పాండు భూ
వరసుతు రాజసూయమఖ వైభవమున్ నుతియింపుచున్ సమా
దరమున నాత్మభూముల కుదారత నేగిరి ధర్మ సూనుఁడున్
[5]సరసిజనేత్రుని న్ననుపఁజాలక యుండు మటంచు వేఁడినన్. 808

1. ఘన (తం.వా.) 2. దానమానమా,ర్తాండ (హ.) 3. వైశ్యజ (హ.) 4. యుగళా
ర్చకులై (హా.) 5. సరసిజనేత్రుఁ దా ననుపఁజాలక (తం.వా.)

వ. ఇట్లు పాండవాగ్రజు ప్రార్థనఁ గైకొని,దామోదరుండు సర్వయాదవులనుం గుశస్థలికిం బోవం బనిచి,కతిపయ పరిజనంబులుం, దానును నతనికిం బ్రియంబుగాఁ దన్నగరంబునఁ బ్రమోదంబున నుండె. అని చెప్పి మఱియు ని ట్లనియె. 809

చ. జనవర! పాండుభూప తనుజాతుఁడు దుస్తర తన్మనోరథా
బ్ధిని సరుసీరుహాక్షుఁ డను తెప్పకతంబున దాఁటి భూరిభో
భనయుతుఁ డై మనోరుజలఁ బాసి ముదాత్మకుఁ డై వెలింగె న
వ్వనరుహనాభ దాసజన [1]వర్గముకుం గలవే యసాధ్యముల్. 810

వ. అట్టియెడ. 811

అధ్యాయము — ౭౫

ఆ. రాజసూయకాధ్వర ప్రభావమునకు
నఖిలజనులు మోద మంది రపుడు
కలుషమానసుండు కులపాంసనుఁడు సుయో
ధనుఁ డొకండు దక్క ధరణినాథ! 812

వ. అనిన విని, శుకయోగీంద్రునకుఁ బరీక్షిన్నరేంద్రుం డి ట్లనియె. 813

ఆ. అఖిలజనుల కెల్ల నానందజనక మై
యెనయు మఖము కురుకులేశ్వరునకుఁ
గర మసహ్య మైన కారణ మే ట్లది
యెఱుఁగఁ బలుకు నాకు నిద్ధచరిత! 814

చ. అనిన మునీంద్రుఁ డి ట్లను ధరాధిపుతోఁ గురురాజు పాండునం
దనుల దెస న్ననేక దురితంబులు నిచ్చలు సేయుచుండు నై
నను నొకనాఁడు పంకరుహనాభ దయాపరిలబ్ధ [2]సర్వళో
భన జిత దేవ దైత్య నరపాలక రాజ్యరమా మహత్త్వమై. 815

చ. వెలయు ననూనసంపదల విశ్రుతకీర్తుల మిన్ను ముట్టఁ బెం
పలరిన పాండుభూవర సుతాగ్రజుఁ డంతిపురంబులోన ను
జ్జ్వల మణిభూషణాంచ రుచిజాలము పర్వఁ బయోజనాభు ను
త్కలిక భజింపుచుఁ ఘన సుఖస్థితి భూరి మనోహరాకృతిఁ. 816

వ. ఉండం గనుంగొని, యదియునుం గాక, లలితాష్టమీ శశాంకబింబంబుల విడంబించుచు,నింద్రనీల రుచినిచయంబు నపహసించు కుటిలకుంతలంబులు నటనంబు

1. వర్యులకుఁ (తం.వా.) 2. భూరి (తం.వా.)

సలుపం దనరు నిటలఫలకంబులును,[1]బుష్పచాప చాపప్రచారంబుల యేపు చూపు భ్రూయుగోపాంతము లై,సౌదామనీదామ రుచిస్తోమంబు లై,కర్ణాంతసీమంబులై, యంజనంబులతోడ రంజిల్లు నేత్రకంజంబులును, నవమల్లికా ముకుళ విభాసిత దంతమరీచికా నివయోద్దీపిత మందహాసచంద్రికా ధవళితంబులును, ముకురోప మితంబులును నై, కర్ణకుండల మణి మరీచి జాలంబులు బెరసి, బహుప్రకారం బుల బర్వం బొలుచు కపోలపాలికలును,విలసిత గ్రైవేయక ముక్తాఫల హారనిచ యంబుల కిమ్ముచూపక, మిసమిసని పసగల మెఱుంగులు గిరికొన, మీటినం బగులు ననం బొగడం దగి,మొగంబులకుం బుటంబు లెగయు నుత్తుంగ పీన కుచ భారంబుల వ్రేగు లాగలేక దూగాడుచుం,గరతల పరిమేయంబు లగు మధ్య భాగంబులును,ఘన జఘనమండ లావతీర్ణ కాంచన కాంచీ కలాప కింకిణీ కలనిన దోల్లసితంబు లగు కటిప్రదేశంబులును,సల్లలిత హల్లక పల్లవకాంతుల మొల్లం బుల గొల్లలుగొని యభిరామంబు లై శోభిల్లు పదపాణి తలంబులును, నలస గతులం బదంబులం దనరు మణినూపురంబులుం, గోపురంబులం బ్రతిస్వనము లొలయ మొరయ నలరు చరణారవిందంబులును,రత్నవలయ కంకణాంగుళీయ కాది వివిధ భూషణ మణిద్యుతి నిచయంబు లుష్ణమరీచి కరనిచయంబుల ధిక్కా రింప వెలుంగు కరకంజంబులును, మృగమద ఘనసార హరిచంద నాగరు కుంకుమ పంకంబుల భాసురంబు లగు వాసనలు నాసారంధ్రంబులకు వెక్కసంబు లయి [2]సొలయు సౌభాగ్యంబులుం గలిగి, చైతన్యంబు నొందిన మాణిక్యపు బొమ్మల విధంబునం,గగనమండలంబు నిర్గమించి వసుధాతలంబున సంచరించు చంద్రరేఖల చెలువున,శృంగారరసంబు మూర్తీభవించి జగంబుల మోహపరచు మోహినీదేవతల చందంబున విలసించు మాధవ వధూసహస్రంబుల సంగతిని, సౌదామినీలతయునుంబోలి యొప్పుచుండెడు ద్రుపద రాజనందన విభవంబును, రాజసూయ మహాధ్వరోత్సవంబునుం జూచి, చిత్తం బుత్తలపడ, సుయోధనుండు సంతాపానలంబునం గ్రాగుచుండె.అంత నొక్కనాడు ధర్మనందనుండు నిర్మలం బగు సభాభవనంబునకుం జని, 817

సీ. సుత సహోదర పురోహిత బాంధ వామాత్య పరిచార భటకోటి బలసి కొలువఁ
గలిత మాగధ మంజుగానంబు పాఠక పఠనరవంబును బ్రమద మొసఁగఁ
గంకణ ఝణఝణత్కారంబు శోభిల్ల సరసిజాననలు చామరము లిడఁగ
మయ వినిర్మిత సభామధ్యంబునను భాసమాన సింహాసనాసీనుఁ డగుచు

1. పుష్పచాపుచాపంబు రూపు నేపుమాపు (తం.వా); ప్రచారంబుల నేపుచూపు (హ.)
2. సొలయు (తం.వా.)

తే. సమరగణములు గొలువఁ బెంపారు ననిమి
షేంద్రుకైవడి మెఱసి యుపేంద్రుఁ డలర
వరుసఁ గొలువున్న యత్తఱి దురభిమాని
క్రోధమాత్సర్యధనుఁడు సుయోధనుండు. 810

ఉ. కాంచన రత్నభూషణ నికాయముఁ దాల్చి సముజ్జ్వల ప్రభో
దంచిత మూర్తి నొప్పి పణిహారులు ముందటఁ గ్రందువాయ [1]వా
రించ సహోదరుల్ నృపవరేణ్యులు పార్శ్వములఁ భజింప నే
తెంచెను రాజసంబున యుధిష్ఠిరుపాలికి వైభవోన్నతిఁ. 819

వ. అట్లు చనుదెంచి, మయమాయామోహితం బయిన సభాస్థలంబునందు. 820

క. సలిలములు లేని తావున, వలువలు వెస నెగయ దిగిచి వారక తోయం
బులు గలచోటను జేలం. బులు దడియఁగఁ బడియె నిజవిభుత్వము దఱుఁగఁ.

క. ఆ విధ మంతయుఁ గనుఁగొని, పావని నవ్వుటయు నచటి పార్థివులును గాం
తావళియును యమతనయుఁడు, వావిరి చేసన్నఁ దమ్ము వారింపంగఁ. 822

వ. దా మోదరానుమోదితు లై మహారావంబుగాఁ బరిహాసంబులు చేసిన, సుయో
ధనుండు చిత్తంబు చిన్నఁబోయి, లజ్జావనత వదనుండై, కుపితమానసుం డగుచు,
న య్యెడ నిలువక, వెలువడి, నిజపురంబున కరిగె. అ య్యవసరంబున ధీవిశాలు
లైన సభాసదు లగు నచ్చటి జనంబుల కోలాహలంబు సంకులం బైన, నజాత
శత్రుండు చిత్తంబున విన్న నై యుండె. అ ప్పుండరీకాక్షుండు భూభార నివారణ
కారణుం డగుటం జేసి, దుర్యోధను నప[2]హాసంబునకుం గాదనఁ డయ్యె. అయ్యెడ,

క. హరి ధర్మసుతుని వీడ్కొని, తరుణీ హిత బంధు జన కదంబము గొలువఁ
బరితోషమునఁ గుశస్థల, పురమునకుం జనియె మోదమున నరనాథా ! 824

చ. జనవర బంధమోక్షము చై ద్యవధంబును పాండురాజ నం
దను మఖరక్షణంబును నుదారతఁ జేసినయట్టి దేవకీ
తనయు చరిత్ర [3]భాషణ కథాపఠనాత్ములు గాంతు రిష్టకో
భన బహుపుత్ర కీర్తులును భవ్యవివేకము విష్ణులోకముఁ. 825

1. వారింప (తం.వా.) 2. యశంబునకు (హ.) 3. భాసుర (తం.వా.)

అధ్యాయము —౬౬

—: సాల్వుండు శివప్రసాదంబున సౌభకవిమానంబు వడసి ద్వారకాపురిపై దండెత్తుట :—

క. అని శుకయోగీంద్రుం డ, మ్మనుజేంద్రునిఁ జూచి పలికె మఱియును శ్రీకృ
ష్ణుని యద్భుతకర్మంబులు, వినుపింతుఁ జిత్తగింపు విమలచరిత్రా! 826

సీ. వసుధేశ! వినవయ్య! వైదర్భి పరిణయ వేళ దుర్మద శిశుపాలభూమి
వరునకుఁ దోడ్పడ నరుదెంచి సైనికావలితోడఁ దొఱగి దోర్బలము దూలి
హరిచేత నిర్జితు లైన రాజులలోనఁ జైద్యుని చెలికాఁడు సాళ్వధరణి
పతి జరాసంధాది పార్థివప్రకరంబు విన మత్సరానల విపులశిఖల

తే. ధాత్రి నిటమీఁద వీతయాదవము గాఁగఁ
గడఁగి సేయుదు నని దురాగ్రహముతోడఁ
బంతములు వల్కఁ యట చని భరితనిష్ఠఁ
దపముఁ గావింపఁ బూని సుస్థలమునందు. 827

క. ధృతి వదలక యుగ్రస్థితిఁ, బ్రతిదినమును బిడికెఁ డవనిరజ మశనముగా
నతినియమముతో నా పశు, పతి శంకరు ఫాలనయను భర్గు నుమేశున్. 828

క. చెదరని నిజభక్తిని ద, త్పదపద్మము లాత్మ నిలిపి పాయక యొక యేఁ
డుదితక్రియ భజియించిన, మదనారియు వాని భక్తి మహిమకు వశుఁ డై. 829

క. బోరన ప్రత్యక్షం బై, కోరినవర మేమి యైనఁ గొసరక యిత్తున్
వారక వేఁడు మటన్నను, నా రాజతపోధనుండు హరునకుఁ బ్రీతిన్. 830

తే. వందనం బాచరించి యానంద వికచ
వదనుఁ డై [1]నొస లంజలిఁ గదియఁ జేర్చి
శ్రితదయాకార! నన్ను రక్షించెదేని
నెఱుఁగ వినుపింతు వినుము మదీపిత్సంబు. 831

తే. గరుడ గంధర్వ యక్షరాక్షస సురేంద్ర
వరులచే సాధ్యపడక నా వలయునెడల
నభ్రపదము[2]న కరిగెడు నట్టి మహిత
వాహనము నాకు దయచేయు వరద! యీశ! 832

1. నొసటనంజలి (హ.) 2. నఁదిరిగెడు (తం.వా.): ''కామగం వ్రజే స యానం వృష్ణి భీషణమ్'' (76-6).

. వ. అని యభ్యర్థించినం, బ్రసన్నుం డయి హరుండు, వాని కోర్కి కనురూపం బైన
విమానంబు నిర్మింప మయుని నప్పగించిన, నతండును నట్లు చేసి, కామగమనం
బును, నతి విస్తృతంబును గా లోహంబున నిర్మించి, [1]సౌభకం బను నామం బిడి,
సాల్వున కిచ్చిన, వాఁడును బరమానందంబునుం బొంది, తద్విమానారూఢుండై,
యాదవుల వలని పూర్వవైరంబుఁ దలంచి, దర్పాంధ చేతస్కుండై, ద్వారకా
నగరంబుపైఁ జని, నిజసేనా సమేతంబుగాఁ దత్పురంబు [2]నిరోధించి, 833

సీ. సరి దుపవన సరోవరములు మాయించి బావులు గలఁచి కూపములు చెఱిచి
కోటలు వెస విటతాటముల్ గావించి పరిఘలు పూడ్చి వప్రములు ద్రొబ్బి
యట్టళ్ళు ధరఁగూల్చి యంత్రముల్ దునుమాడి కాంచన ధ్వజపతాకములు నటికి
భాసుర గోపుర ప్రాసాద హర్మ్యంబు శాలాంగణములు భస్మములు చేసి

తే. విమల కాంచన రత్నాది వివిధ వస్తు
కోటి నెల్లను నందంద గొల్లవుచ్చి
ప్రజలఁ జెఱపట్టి దొరలను భంగపెట్టి
తఱిమి యి బ్భంగిఁ బెక్కు బాధల నలంచి. 834

చ. మదమున నంతఁ బోవక విమానయుతంబుగ నభ్రవీథికిఁ
[3]గొదగొని యేపుమై నెగసి కొంకక శక్తి శిలా మహీరుహ
ప్రదరము లోలిమైఁ గురిసి బంధుర భూమిపరాగ శర్కరల్
వదలక చల్లుచుఁ [4] వలయ వాయువుచే దిశ లావరింపుచుఁ. 835

వ. అట్టి యెడ. 836

క. చటుల పురత్రయ దనుజో, త్కట దుస్తర బాధ్యమాన ధారుణిగతి న
ప్పుటభేదన [5]మెంతయు వి,స్ఫుటపీడం జెంది సుడివడుచుండఁ. 837

చ. కని భగవంతుఁడుఁ రథిశిఖామణియు న్నగు రౌక్మిణేయుఁ డ
జ్జనముల నోడ కుండుఁ డని సంగర కౌతుక మొప్ప దివ్యసా
ధనములఁ బూని సైనిక కదంబము గొల్వ ననూన మీనకే
తనరుచి గ్రాల నున్నత రథస్థితుఁ డై వెడలెఁ రణోర్వికిఁ. 838

వ. అ య్యవసరంబున. 839

1. సౌంభకంబను (హ.) 2. వేధించి (హ.) 3. గొదకొని (తం.వా.) 4. వలయు (హ.) 5. మంతయతి (హ.)

చ. సమధిక బాహాశౌర్య జిత చండవిరోధులు [1]వెళ్ళి రున్నత
క్షమ గద భానువింద శుక సాత్యకి సారణ చారుదేష్ణ సాం
బ మకరకేతనాత్మజ శ్వఫల్క తనూభవ తత్సహోదర
ప్రముఖ యదూత్తముల్ వినుతభంజను లై కృతవర్మ మున్నగ. 840

క. వారణ వాజి స్యందన; వీరభటుల్ వేగ చనిరి విశ్వము వణఁక
ఘోరాకృతి వివిధాయుధ, భూరిద్యుతు లర్కబింబముఁ గబళింప. 841

వ. చని యా గోవింద నందన స్యందనంబునుం, బలసందోహంబునుం దలకడచి, యదు సై న్యంబులు సాల్వబలంబుల తోడం దారొక్కని, బెరయునప్పుడు, దేవ దానవ సంకుల సమర విధంబునం దుములం బయ్యె. ఇ ట్లధంబున, 842

మ. విత జ్యాచయ టంకృతుల్ మదజలావిర్భూత శుండాల ఘీం
కృతు లుద్య ద్భట హుంకృతుల్ మహిత భేరీభాంకృతుల్ భీషణో
ద్ధత నిస్వాణ ధణంకృతుల్ ప్రకట యోధవ్రాత సాహంకృతుల్
కుతలంబుఁ దివి నిండ మ్రోసె రిపుసంక్షోభంబుగా భూవరా! 843

మ. హరిరింఖా రథనేమి సద్భట పద వ్యాఘట్ట నోద్భూత దు
స్తర ధూళీపటల ప్రభూత నిబిడ ధ్వాంత ప్రవిధ్వంస కృ
త్కర శాతాసి గదాది హేతిరుచు లాకాశంబు నిండఁ వియ
చ్చర దృక్కుల్ మిఱుమిట్లు గొల్ప సమరోత్సాహంబు సంధిల్లఁగ. 844

చ. తలకొని సైనికుల్ గవిసి తార్కొని పేర్కొని పాసి డాసి యం
కిలిగొన కిమ్మి లమ్మిలఁ బగిల్చి నొగి ల్చితరేతరుల్ తలల్
నలియఁగ నొత్తి మొత్తి నయనంబుల [2]నిప్పులు రాల లీల నౌ
దలయ లలాటముల్ ఘన గదాహతి నొంచి కలంచి [3]పోరఁగ. 845

వ. అ య్యవసరంబునం బ్రద్యుమ్నుండు గనుంగొని. 846

మ. అనయంబుఁ గలుషించి సౌభపతి మాయాకోట్లు చంచ చ్ఛరా
సన నిర్ముక్త నిశాత దివ్య మహితాస్త్ర శ్రేణిచేఁ దక్షణం
బున లీలాగతి నభ్రగుల్ మనములఁ భూషింప మాయించె న
వ్వనజాతాప్తుఁడు భూరి సంతమసముఁ వారించు చందంబునఁ. 847

వ. మఱియును. 848

1. వెళ్ళనున్నత (హ.) 2. నంబులురాల (హ.) 3. పారఁగ (హ.)

చ. అతిరథికోత్తముం [1]డన నుదంచిత కాంచనపుంఖ పంచవిం
శతి విశిఖంబుల న్నతని సైనికపాలుని నొంచి యుగ్రుఁ డై
శత శతకోటికోటి నిభ సాయకముల్ పరఁగించి సాల్వ భూ
పతి కకుదంబు నొంచి లయభైరవు కైవడిఁ బేర్చి వెండియున్. 849

చ. పదిపది యమ్ములన్ మనుజపాల వరేణ్యుల నొంచి రోషమున్
గదురఁగ మూఁడుమూఁడు శితకాండములన్ రథ దంతి వాజులన్
[2]జదియఁగ నేసి యొక్కొక నిశాత[3]శరంబున సైనికావళిన్
మదము లడంచి యి ట్లతఁ డమానుషలీలఁ బరాక్రమించినన్. 850

క. దుర్మానవ హరు నద్భుత, కర్మమునకు నుభయ సైనిక ప్రకరంబుల్
నిర్మలమతి నుతియించిరి, భర్మాచల ధైర్య విగతభయుఁ బ్రద్యుమ్నున్. 851

వ. అయ్యవసరంబున. 852

ఉ. సాంబుని సాల్వభూవిభుఁడు సాయకజాలము లేసి నొంచినన్
జాంబవతీ తనూభవుఁడు చాపము సజ్యము చేసి డాసి సా
ల్వుం బదియేను తూపుల నవోన్నతవక్షము గాఁడనేసి తీ
క్ష్ణాంబకవింశతి న్నతని సౌభక మల్లలనాడ నేసినన్. 853

చ. గదుఁడు మహోగ్రవృత్తి నిజకార్ముక నిర్గత విస్ఫుర ద్విధుం
తుద వదనాభ బాణవితతుల్ పరఁగించి విరోధిమస్తముల్
గుదులుగఁ గ్రుచ్చి యెత్తుచు నకుంఠిత విక్రమకేళి లోలుఁ డై
చదల సురల్ నుతింప రథిసత్తముఁ డొప్పె నరేంద్రచంద్రమా! 854

ఉ. సాత్యకి చండరోషమున సాల్వమహీవరు భూరి సౌధ సాం
గత్య చతుర్విధోగ్ర బల గాఢతమఃపటలంబు భాసురా
దిత్య మయూఖపుంజ రుచి తీవ్రశరంబుల మాపి సైనిక
స్తుత్య పరాక్రమ ప్రకట దోర్బలుఁ డై విలసిల్లె భూవరా! 855

ఉత్సాహ. భానువిందుఁ డుద్ధతిన్ విపక్షపక్ష సైన్య దు
ర్మాన కాననానలోపమాన చండకాండ సం
తాన మూన నేసి చూర్ణితంబు చేసెఁ జాప వి
ద్యానిరూఢి దేవతావితాన మిచ్చ మెచ్చఁగాన్. 856

---

1. డును (హ.) 2. గదియఁగ (హ.) 3. శరంబుల (హ.)

ఉత్సాహ. చారుధేష్ణఁ డాగ్రహించి శత్రుభీష ణోగ్రదో
స్సార దర్ప మేర్పడఁ నిశాత బాణకోటిచే
దారుణ ప్రతాప సాల్వ దండనాథమండలిఁ
మారి రేఁగినట్లు పిల్కుమార్చి యార్చినఁ. 857

క. ఱకుఁ డాయోధన విజయో, త్సుకమతి బాహాబలంబు సొప్పడ విశిఖ
ప్రకరంబులఁ దను శౌర్యా, ధికుఁ డన విద్వేషబలతతిన్ బరిమార్చెన్. 858

ఉ. సారణుఁ డేపుమైఁ గదిసి శాత్రవవీరులు [1]సంచలింప దో
స్సార మెలర్పఁ గుంత శర శక్తి గదా క్షురికాది హేతులన్
వారక వాజి దంతి రథ వర్గములం దునుమాడి కాల్వురన్
వీరముతోడఁ బంపె జమువీటికిఁ గాఁపుర ముగ్రమూర్తి యై. 859

క. అక్రూరుఁడు తదనుజులు న, వక్రపరాక్రమము మెఱసి వైరుల బాహా
విక్రమమున వధియించిరి, చక్ర ప్రాసాది వివిధ సాధనములచేన్. 860

మ. కృతవర్మ క్షితినాయకుండు విశిఖశ్రేణిన్ బ్రమత్తా ర్యధి
శ్రిత వర్మంబులఁ జించి మేనులు శతచ్ఛిద్రంబులం జేయ న
ద్భుతకర్మం బని సైనికుల్ వొగడ శత్రుల్ [2]దూలుచో సంగర
క్షితి ధర్మంబుఁ దలంచి కాచె రథిక శ్రేష్ఠుండు భూమీశ్వరా! 861

వ. అత్తఱి సాల్వుండును గోపోద్దీపిత మానసుం డై యుండ, మాయావిడంబక
మయిన సౌభకం బప్పుడు, 862

సీ. ఒకమాటు నభమునఁ బ్రకటంబుగాఁ దోఁచు నొకమాటు ధరణిపై నొనర నిలుచు
నొకమాటు శైలమస్తకమున వర్తించు నొకమఱి చరియించు నుదధినడుమ
నొక్కతోయంబున నొక్కటి యై యుండు నొక్కెడఁ గనుఁగొనఁ బెక్కులగును
నొకమాటు సాల్వసంయుక్త మై పొడసూపు నొకతోయ మన్నియు నుడిగితోఁచు

ఆ. నొక్కతేప కొఱవి యుడుగక త్రిప్పిన
గతి మహోగ్రవృత్తిఁ గానవచ్చు
మఱియుఁ బెక్కుగతుల నరవరుల్ గలఁగంగఁ
దిరిగె సౌభకంబు ధీవరేణ్య! 863

వ. ఇ ట్వివిధంబున సౌభకంబు వర్తించుటంజేసి, యదు సైన్యంబులచే దైన్యంబు
నొందిన నిజసైన్యంబుల మరలం బురికొల్పి, సాల్వుం డప్పుడు, 864

1. సంపడింప (హ.) 2. దూరుచో (హ.)

క. స్ఫుర దనలాభ శరంబులు, [1]పొరిఁబొరిఁ బుంఖాను పుంఖములుగా నేయఁ
దెరలియు మరలియు మురిసియు,విరిసియుఁబఱుతివకపోరె వెస యదుబలమున్.

క. అ య్యెడ మానము పదలక, డయ్యక మగపాడితో దృఢంబుగఁ బోరఁ
దయ్య మెఱుంగును నెక్కటి, కయ్యంబపు డయ్యెఁ బేరుగల యోధులకుఁ.

క. మును ప్రద్యుమ్న కుమారుని, ఘన నిశితాస్త్రములచేతఁ గడు[2]నొచ్చిన సా
ల్వుని[3]మంతిరి ద్యుమనాముఁడు, సునిశిత గద చే నమర్చి సుమహిత శక్తిఁ.

చ. వెరవును లావు చేవయును వీరము బీరము గల్గి డాసి యా
సరసిజనాభ నందను విశాల భుజాంతరముఁ బగిల్చిఁ
విరవిరవోయి మేను నిడువెండ్రుక వెట్టఁగఁ జేతి సాధనో
త్కరములు దేరిపై వదలఁ గన్నులు మూయుచు మూర్ఛనొందినఁ. 868

ఆ. సమర ధర్మవేది సమధిక నయవాది
[5]దారుకుని సుతుండు ధైర్యయుతుఁడు
రథముఁ దోలికొనుచు రణభూమి వెడలి వే
చనియె మూర్ఛదేఱి శంబరారి. 869

చ. సారథిఁ జూచి యి ట్లనియె శాత్రవవీరులు సూచి నవ్వఁగాఁ
దేరు రణక్షితిఁ వెడలఁ దెచ్చితి తెచ్చితి దుర్యశంబు పం
కేరుహనాభుఁడున్ హలియు [6]గేలిగొనన్ యదువంశ సంభవుల్
బీరము దప్పి యి ప్పగిదిఁ బెల్కుఁటిపోవుదురే రణంబునఁ. 870

వ. అనిన నతం డతని కి ట్లనియె. 871

క. రథి రిపుచే నొచ్చిన సా,రథియును సారథియు నొవ్వ రథియును గావం
బృథు సమరధర్మ మిఁక న,వ్యథ చిత్తుఁడ వగుచుఁ గడఁగు వైరులఁ గెలువఁ.

వ. అనిన విని. 873

అధ్యాయము - ౬౬

ఉ. సంచిత భూరిబాహుబల శౌర్యుఁడు సారథిమాట కాత్మ మో
దించి [7]యుదాత్త కాండరుచి దీపిత చాపముఁ దాల్చి మౌర్వి సా
రించి గుణధ్వనిఁ మహా దరిత్రకరంబుల భీతి ముంచి తో
లించె రథంబు మేదిని చలింపఁగ నా ద్యుముమీఁద నేర్పుగఁ. 874

1. పురిపురి (హ.) 2. నొంచిన (హ.) 3. మంత్రిద్యుమ (హ.) 4. వదలఁగన్నుఁ (హ.)
5. దారకుని (హ.తం.) 6. ఁగేలుకొనఁ (హ.) 7. రవిప్రకాండ (తం.వా.); సచిత్రకాండ (ట.)

వ. అట్లు డగ్గఱి. 875

చ. అరితను వష్టబాణముల నాగ్రహవృత్తిఁ బగిల్చి నాల్గిటఁ
దురగములఁ వధించి యొక తూపున సారథిఁ ద్రుంచి రెంట ని
ష్ఠురతర కేతుచాపములు చూర్ణముచేసి యొ కమ్మునఁ భయం
కరముగఁ ద్రుంచె నా ద్యుమని కంఠ మకుంఠిత విక్రమోద్ధతిఁ. 876

మ. కని సాంబప్రముఖాది యోధవరు లుత్కంఠాత్ము లై మీనకే
తను నగ్గించి సువర్ణపుంఖ నిశితాస్త్ర శ్రేణి సంధించి సా
ల్వుని సైన్యావళి మస్తముల్ వెరవు [1]లావుఁ మీఱఁగా నొక్కయె
త్తున వే త్రుంచిరి తాటిపండ్లు ధరఁ దోడ్తో రాల్చు చందంబునఁ. 877

వ. అట్టియెడ. 878

స్రగ్ధర. కూలుఁ గుట్టంబు లేనుంగులు ధరఁ దొరఁగుఁ గుప్ప యై నుగ్గునూ చై
వ్రాలుఁ దేరుల్ హతం బై పడిఁ బడు సుభట వ్రాతముల్ శోణితంబుల్
గ్రోలుఁ మాంసంబు నంజుల్ గొఱుకు నెమకలఁ గుంపు లై సోలుచుఁ బే
తాళ క్రవ్యాద భూతోత్కరములు జతలై తాళముల్ దట్టి యాడుఁ. 879

వ. మఱి యొక్కొక్క యెడ. 880

సీ. ఖండిత శుండాల గండముల్ చక్రముల్ భూరి తుండంబులు భుజగసమితి
పదతలంబులు కచ్ఛపంబులు దంతముల్ శక్తులు కుంభనిర్ముక్త మౌక్తి
కములు రత్నములు వాలములు జలూకముల్ మెడలు భేకంబులు మెదడురొంపి
ప్రేవులు పవడంపు దీవలు నరములు నాచు మజ్జంబు ఫేనంబు లచ్చి

ఆ. నైకతములు రక్తచయము తోయంబులు
[2]నొరగు నెడల నొరలు [3]మొఱలు ఘన త
రంగ రవముగా మతంగజాయోధన
స్థలము జలధిఁ బోల్పఁ దగె నరేంద్ర! 881

వ. ఇ ట్లివ్విధంబున యదు సాల్వ బలంబులు చలంబునం బరస్పర జయకాంక్షలం
దలపడి పోరు పూర్వ పశ్చిమ సముద్రంబుల వడువున, నిరువదియేడు దినంబు లతి
ఘోరంబుగాఁ బోరునెడ, నింద్రప్రస్థ పురంబున నుండి, ద్వారకా నగరంబునకు
నగధరుండు చనుదేర,ముందట గానవచ్చు దుర్నిమిత్తంబులు గైకొని కృష్ణుండు
[4]దారుకునిఁ జూచి యి ట్లనియె. 882

1. తావుల్నేర్పడ నొక్క (హ.) 2. నొఱలు (హ.) 3. మొఱలు (హ.) 4. దారకుని (హ.)

శా. కంటే [1]దారుక! దుర్నిమిత్తము లనేకంబుల్ మహాభీలముల్
మింటఁ మేదినిఁ దోఁచుచున్నయవి నెమ్మిఁ ఖాండవప్రస్థ మే
నుంటఁ జైద్యహిత క్షితీశ్వరులు మాయోపాయు లై మత్పురిఁ
గెంటింపఁ జనుదేరఁ బోలుదురు పోనీ తేరు వేగంబునఁ. 883

వ. అని యతి త్వరితగతిం జనుదెంచి, తత్పురంబు డగ్గఱి, మహాబలపరాక్రమంబులం
బ్రతిపక్షబలంబులతోడం దలపడి పోరు యదుబలంబులను, నభోవీథి నభేద్య
మాయావిడంబనంబునఁ బ్రతివీరు లెంత కాలంబున కే యుపాయంబున సాధింప
రాని సౌభకవిమానంబునం దున్న సాల్వునిం గని, తద్విమానంబు డాయం
దనతేరు దోల సారథిని నియమించి, కదియం జను మురాంతకుని వీక్షించి యదు
సైన్య ప్రకరంబులు పరమానందంబునుం బొందిరి. మృతప్రాయం బై యున్న
సైన్యంబుఁ గనుంగొని, సౌభకపతి విక్రమ క్రియాకలాపుం డగుచు నురవణించి.

చ. మిణుఁగులు లెల్లెడం జెదర మింటను మంటలు పర్వ ఘంటికా
ఘణఘణ భూరి నిస్వననికాయమునఁ హరి దంతరాళముల్
వణఁక మహోగ్రశక్తిఁ గొని వారక దారుకు మీఁద వై వ దా
రుణగతి వింగినుండి నిజరోచులతోఁ బడు చుక్కఁ కై వడిఁ. 885

క. వడిఁ జనుదేరఁగఁ గని య,ప్పుడు నగధరుఁ డలఁతిలీల వోలెఁ దానిఁ
బొడిపొడి యై ధరఁ దొరఁగఁగ, నడుమున వెసఁ ద్రుంచె నొక్క నారాచమునఁ.

చ. గురుభుజుఁ డంతఁ బోవక యకుంఠిత శూరత శత్రుసైన్యముల్
దెరలఁగ నుగ్రతఁ గొఱవిఁ ద్రిప్పినకై వడి మింట దిర్దిరఁ
దిరుగుచు దుర్నిరీక్ష్య మగు దీపిత [2]సౌభము సాల్వుఁ జండభా
స్కర కిరణాభ షోడశ నిశాతశరంబులఁ గాఁడనేసినఁ. 887

చ. కడువడి నల్గి వాఁడు నిజకార్ముకముఁ జలదస్వనంబు కై
వడి మొరయింపుచుఁ వెడఁదవాతి శరంబులఁ బద్మలోచను
న్నెడమభుజంబు గాఁడ వడి నేసినఁ [3]దెం పటి చేతికార్జ్జముఁ
విడిచె రథంబుపై గగనవీథి సురల్ భయమంది చూడఁగఁ. 888

క. [4]హా! హా! యని భూతావళి, హాహాకారములు నేయ నంతట దేఁ
న్నా హరిఁ గనుగొని యతఁ డు,త్సాహంబునఁ బలెఁ బాహుశౌర్యస్ఫూర్తిఁ.

1. దారక (హ.) 2. పౌభకు (హ.) 3. దెప్పిరి (హ.) 4. ఓహో (హ.) 5. భూతావలు, లాహాకారములు నేయ (హ.తం.వా.)

చ. నలినదళాక్ష! మత్సఖుఁడు నాఁ దగు చైద్యుఁడు గోరినట్టి కో
మలి నవినీతి వై తగవుమాలి వరించితి వంతఁ బోక దో
ర్బలమున ధర్మనందను సభాస్థలి నేమఱి యున్నవాని న
చ్చలమునఁ [1]జంపి తట్టి కలుషంబున నేఁడు రణాంగణంబునఁ. 890

క. తల చెడి పాఱక బాహో, బల మొప్పఁగ నాదు దృష్టిపథమున ధృతితో
నిలిచిన నిష్ఠుర విశిఖా, ర్చ్చల చుంచి మదీయసఖుని సూ డిటఁ దీర్తుఁ. 891

చ. అనిన మురాంతకుండు దరహాసము మోమునఁ దొంగలింప సా
ల్వునిఁ గని యోరి! లావు [2]లగువుం గల పోటరివోలెఁ బ్రేలె దే
[3]మని నను బాటు సన్నిహిత మౌట యెఱుంగవు మూఢచిత్త! పొ
మ్మని గద కేలఁ ద్రిప్పి [4]యభియాత్తుని జత్రువు వ్రేసె నుద్ధతిఁ. 892

వ. అట్లు వ్రేసిన. 893

క. పెను మూర్ఛ నొంది వెస ము.క్కఁగ వాతను నెత్తు రొల్కఁ గొంత [5]తడవు కొ
య్యన తెలిసి నిలువరింపక, చనె వాఁడు [6]నదృశ్యుఁ డగుచు సౌభము దానుఁ. 894

వ. అ య్యవసరంబున. 895

తే. గగనమం దుండి యొకఁ డార్తుఁ డగుచు వచ్చి
నందనందను పాదారవిందములకు
వందనము చేసి యానకదుందుభిని మ
హోగ్రుఁ డై పట్టి తెచ్చె సాల్వుండు గడఁగి. 896

తే. దేవ! మీ కెఱిఁగింప గాఁ దివిరి యిటకు
దేవకీదేవి నన్నుఁ బు త్తెంచె ననఁగ
విని సరోరుహనాభుండు ఘన విషాద
మగ్నుఁ డయ్యెను గురుమీఁది మమతఁజేసి. 897

క. నర గంధర్వ సురాసుర, వరులకు నిర్జింపరానివాఁడు బలుం డే
మఱుక రయహీనబలుచేఁ, బరికింపఁగ నెట్లు పట్టువడె నొకో యనుచుఁ. 898

వ. మఱియును. 899

---

1. చంపినట్టి కలుషంబులు (హ.) 2. బలువుఁ (తం.వా.) 3. యేమననిను (వ్రాఁతప్రతులు)
4. యభియాతుని శత్రుని (హ.); యభియాతివి శత్రుని (తం.వా.) 5. నడికి నొయ్యన (తం.హ.)
6. నదృశ్యమగుచు (హ.)

క. భావంబు గలఁగ నహహా!, దైవకృతం బెవ్వరికినిఁ దప్పింపఁగఁగా
దే విధి నైనను నని తో, కావిలమతిఁ బలుకుచున్న నత్తఱి వాఁడున్. 900

వ. అప్పుడు దన మాయాబలంబునం గ్రమ్మఱం దోఁచి,కృతకవసుదేవునిం గల్పించి, యతనిం బంధించి, కొనితెచ్చి, పుండరీకాక్ష! నిరీక్షింపు. భవజ్జనకుండు వీఁడె. ఇప్పుడు నీవు గనుంగొన వీనితల ద్రుంతు. ఇంక నెవ్వనికింగా మనియెదు. కావం గల శక్తి గలదేనియుం గావుము. అని దురాలాపంబు లాడుచు, మృత్యు జిహ్వా కరాళం బైన కరవాలంబు కేలం బూని, ఝళిపించుచు, న మ్మాయా వసుదేవుని శిరంబు దునిమి, తన్మస్తకంబుఁ గొని, వియద్వర్తియై చరియించు సాధక విమానంబు నొచ్చెను. అంత గోవిందుండు కొంత ప్రొద్దు మనంబున ఘనం బగు శోకంబునం గుందుచుండి,యాత్మ సైనికులు దెలుపం దెలివొంది, యది మాయోద్దీపితం బైన సాల్వుని యుపాయం బని యెఱింగియుండె.అంతం దనకు వసుదేవుండు పట్టుపడె నని చెప్పిన దూతయు,న మ్మాయా కళేబరంబును నక్షణంబ విచిత్రంబుగా మాయంబయి పోయె. తదనంతరంబ, 901

క. మును లపుడు గొంద అచటికిఁ జనుదెంచి విమోహి యెన జలజాతాక్ష
గనుఁగొని సమధికభక్తిని, వినయంబునఁ బలికి రంత విష్ణు జిష్ణు. 902

సీ. కమలాక్ష! సర్వలోకములందు సర్వమానవులు సంసార నానావిధైక
దుఃఖాబ్ధి మగ్నులై తుదిఁ జేరనేరక వికలత్వమును బొందువేళ నిన్నుఁ
దలఁచి దుఃఖంబులు దరియింతు రట్టి స ద్గుణనిధి వై దేవకోటి కెల్లఁ
బట్టుఁ గొమ్మయి పరబ్రహ్మాఖ్య బొగడొంది పరమ యోగీశ్వరప్రకర గూఢ

తే. పర చిదానంద దివ్యరూపమున వెలుఁగు
దనఘ! నీవేడ? నీచజన్మాత్మ జనిత
ఘన భయ స్నేహ మోహ శోకంబు లేడ?
ననుచు సంస్తుతి చేసి వా రరిగి రంత. 903

చ. హరి తనమీఁద ఘోర నిశితాశుగజాలము లేయు సాల్వభూ
వరు వధియింపఁ గోరి బహు వారిదనిర్గత భూరివృష్టి వి
స్ఫురణ ననూన తీవ్ర శర పుంజములన్ గగనంబుఁ గప్పి క్ర
చ్చఱ రిపు మౌళిరత్నమును జాపము వర్మముఁ ద్రుంచి వెండియున్. 904

మ. విత క్రోధముతోడ గృష్ణుడు జగద్విఖ్యాత శౌర్యక్రియో
ద్ధత శక్తిఁ వడిఁ ద్రిప్పి మింట మెఱుఁగుల్ దట్టంబుగాఁ బర్వ ను
గ్రత చంచద్గద వైచి త్రుంచె వెసఁ జూర్ణం బై ధరఁ రాల నా
యత భూరి త్రిపురాథముఁ మహిత మాయాశోథముఁ సౌథముఁ. 905

వ. ఇట్లు కృష్ణుం డమ్మయనిర్మిత మాయావిమానంబు నిజ గదాహతి నింతింత తునియ లై సముద్రమధ్యంబునఁ దొరంగఁ జేసిన, సాల్వుండు కోఱలువెటికిన భుజంగంబుభంగి గం డడంగి, విన్ననై ,విగత మాయాబలుం డయ్యును, పొలి వోవని బీరంబున వసుధాతలంబునకు డిగ్గి, యాగ్రహంబున. 906

క. కరమున పవినిభ మగు భీ, కర గద ధరియించి కదియఁగాఁ జనుదేరఁ
మురహరుఁ డుద్ధతి సాల్వుని,కరము గదాయుక్తముగను ఖండించె నృపా! 907

క. అంతం బోవని కినుక న, నంతుఁడు విలయార్క మండలాయతరుచి దు
ర్దాంతం బగు చక్రంబు ని, తాంతంబునఁ బూన్చి సాల్వధరణిపుమీఁదఁ. 908

క. గురుశక్తి వైచి వెస భా, సుర కుండల మకుటరత్న శోభిత మగు త
చ్ఛిరము వడిఁ ద్రుంచె నింద్రుఁడు,వర కులిశముచేత వృత్రు వధియించుక్రియఁ.

అధ్యాయము - ౭౮

---: శ్రీకృష్ణమూర్తి దంతవక్త్రుని సంహరించుట :---

వ. ఇట్లు మాయావి యైన సాల్వుండును, సౌభకంబును గృష్ణచేతఁ బొలియుట గనుంగొని, నిజసఖు లగు సాల్వ పౌండ్రక శిశుపాల భూపాలకులకుం బరలోక క్రియలు మైత్రిం గావించి, దంతవక్త్రుం డతి భీషణాకారంబుతో నప్పుడు, 910

చ. పెటపెటఁ బండ్లు గీటుచును బెట్టుగ మోయుచుఁ గన్నుఁగ్రేవలఁ
జిటచిట విస్ఫులింగములు చింద మహోద్ధత పాదఘట్టన
న్నటయిట యై ధరిత్రి వణఁకొడ వడిఁ గద కేలఁ ద్రిప్పుచుఁ
మిటమిట మండు వేసవిని మించు దివాకరుఁ బోలి యుగ్రతఁ. 911

చ. వడిఁ జనుదేరఁ జూచి యదువల్లభుఁ డుల్లము పల్లవింప న
ప్పుడు గద కేలఁ బూని రథముఁ రయ మొప్పఁగ డిగ్గి యుగ్రతఁ
గడఁగి విరోధికి న్నెదురుగాఁ జన వాఁ డతి నీచవర్తి యై
యడరుచు నట్టహాసముఖుఁ డై వలచే గదఁ ద్రిప్పుచుఁ హరిఁ. 912

వ. కనుంగొని, పరిహాసోక్తులుగా నిట్లనియె. నీవు మదీయ భాగ్యంబుకతంబున నేఁడు నా దృష్టి పథంబునకు గోచరుండ వైతివి. మిత్రద్రోహి వైన నిన్ను మాతులేయుండ వని మన్నింపక, దేహంబునందు వర్తించు నుగ్రవ్యాధి నౌషధాది క్రియల నివర్తింపం జేయు చికిత్సకుని చందంబున, బంధురూప శాత్రవుండవు గావున దంభోళి సంరంభ గంభీరం బైన మదీయ గదాదండహతిం బరేతనివాసం బున కనిచి, మున్ను నీచేత నిహతు లైన నాదు సఖుల ఋణంబు దీర్తు. అని దుర్భాష లాడుచుం డగ్గజీ, 913

చ. పెనుగదఁ బూన్చి కృష్ణ తల బెట్టుగ మొత్తిన నంకుశాహతిఁ
గనలెడి గంధసింధురము కైవడి [1]దానవభంజనుండు పెం
పున నిజ భాసమానగదఁ బూని బలంబునఁ ద్రిప్పి దంతవ
క్త్రుని యురమున్ బగిల్చిన గుదుల్కొనుచుఁ రుధిరంబు గ్రక్కుచుఁ. 914

వ. తత్క్షణంబ పర్వతాకారం బగు దేహంబుతో నొఅలుచు నేలం గూలి, కేశ పాశంబులు చిక్కులువడం దన్నుకొనుచు, ప్రాణంబువిడిచె. అప్పుడు నిఖిల భూతంబులు నాశ్చర్యము నొందఁ దద్గాత్రంబున నుండీ యొక్క యతిసూక్ష్మ తేజంబు వెలువడి, గోవిందుని దేహంబుఁ బ్రవేశించె. అ య్యవసరంబున నగ్రజు మరణంబు గనుంగొని, కుపితుం డై, కనుంగవలఁ నిప్పు లురుల, విదూరథుండు కాలానల జ్వాలాభీల కరాళం బై క్రాలు కరవాలంబునుం, బలకయుం గేలం దాల్చి, దామోదరు దెసం గవియుటం గనుంగొని. 915

చ. జలరుహలోచనుండు నిజసాధన మై తనరాదు చక్రముఁ
వలనుగఁ బూన్చి వై వ నది వారక వానిశిరంబు ద్రుంచె న
బ్బలియుఁడు సౌభ సాల్వ శిశుపాల సహోదర తత్సహోద రా
వలుల వధించి తత్కులమువారి ననేకులఁ ద్రుంచె నీగతిఁ. 916

వ. అ య్యవసరంబున. 917

క. నర ముని యోగి సురాసుర, గరుడోరగ సిద్ధ సాధ్య గంధర్వ నభ
శ్చర కిన్నర కింపురుషులు, హరిమహిమ నుతించి రద్భుతానందములఁ. 918

వ. మఱియు, నప్సరోజనంబులు నృత్యంబులు సలుప, వేల్పులు కుసుమవర్ష ంబులు గురియ, దేవతూర్యంబు లవార్యంబు లై మెరయ, యదు వృష్ణి ప్రవరులు సేవింపఁ, బరమానందంబునుం బొంది, నిజ విజయాంకితంబు లయిన గీతంబులు

1. సింధుర (తం.వా.)

వందిజనంబులు సంకీర్తనంబు నేయ, నతిమనోహర విభవాభిరామంబును, నూతనాలంకార యుక్తంబును నయిన ద్వారకానగరంబు శుభముహూర్తంబునం ప్రవేశింపం జనునెడ, 919

క. పురసతులు విరులు లాజలు,గురు సౌధాగ్రములనుండి కురియఁగ వికచాం
బురుహాక్షుం డంతఃపుర, వర మర్థిం జొచ్చె వైభవం బలరారన్. 920

వ. అట్లు యోగీశ్వరుండును షడ్గుణైశ్వర్య సంపన్నుండును,నఖిల జగదీశ్వరుండును నైన పురుషోత్తముండు సుఖంబున నుండె నంత, 921

—: బలరాముండు తీర్థయాత్రకుం జనుట :—

క. కౌరవపాండవ పృథు సమ, రారంభ మెఱింగి తీర్థయాత్ర నెపముగా
సీరాంకుఁ డుభయకులులకు, నారయ సముఁ డగుటఁజేసి యరిగె నరేంద్రా!

వ. అట్లు చని, మొదలం బ్రభాసతీర్థంబున నవగాహనంబు చేసి, యందు దేవర్షి పితృతర్పణంబులు సంప్రీతిం గావించి,విమల తేజోధను లగు భూసురప్రవరులు తనతో నరుగుదేరం గదలి చని,క్రమంబున సరస్వతియు, బిందుసరోవరంబును, వ్రజతీర్థంబును, విశాలానదియు, సరయువును, యమునయు, జాహ్నవియును గనుంగొనుచు,నచట నచట నవగాహనంబులును, దేవర్షి పితృ తర్పణంబులును, బ్రాహ్మణసంతర్పణంబులును,భూసుర యుక్తుం డై నడపుచుం జని, సకలలోక స్తుత్యంబును, నిఖిలముని శరణ్యంబు నగు నై మిశారణ్యంబు సొచ్చి, యందు దీర్ఘసత్రంబు నడపుచున్న మునిజనంబులం గనుంగొనిన,వారలు ప్రత్యుత్థానంబు చేసి, రామునకు వినతు లై యాసనార్ఘ్యాది పూజావిధానంబులు గావించిన, నతండును బ్రముదితమానసుం డగుచు,సపరివారంబుగాఁ గూర్చున్నయెడ. 923

క. ఆనెఱిఁ దనుఁ గని ప్రత్యు,త్థాన నమస్కార విధులు దగ నడపక పెం
పూనిన పీఠముపై నా, సీనుం డగు సూతు శేముషీవిఖ్యాతున్. 924

వ. కనుంగొని,యతని సమీపంబున నున్న విప్రవరులం జూచి, రాముండు రోషించి వీఁడు నన్నుం గని లేవకుండుటకు హేతు వెయ్యదియొకో! ఈ ప్రతిలోమజాతుఁడు మునిగణ సభాస్థలంబునం దా నొక్కముఖ్యుండువోలె దురభిమానంబున శక్తిమనుమనివలనం గొన్ని కథలు గాథలుగాఁ గఱచి,విద్వద్గణ్యుని విధంబున విజృంభీఁగెడు. ఇట్టి నీచాత్ముం డభ్యసించు విద్యలెల్లను మనంబున విచారించి చూచిన, మదకారణంబులు గాని, సత్త్వగుణ గరిష్ఠంబులు గావు, ధర్మసంరక్షణంబునేయ నవతరించిన మాకు నిట్టి దుష్టమర్దనం బవశ్యకర్తవ్యంబు.అని తలంచి

హస్తంబున ధరియించిన కుశాగ్రంబున సూతుని వధియించిన,నక్కడి మునీంద్రు
లెల్ల హాహాకారంబులతోడం దాలాంకునిఁ జూచి యిట్లనిరి. 925

క. అనఘా! యితనికి బ్రహ్మ,సన మిచ్చుటఁజేసి నీవు చనుదే నితఁ డా
సనము దిగఁ డయ్యె నింతయు,మును నీమది నెఱుఁగ నర్థముం గలదె హలీ! 926

క. ఎఱిఁగెఱిఁగి బ్రహ్మహత్యా,దురితంబున నీ మనంబు దూకొనెఁ బాపో
త్తరణ ప్రాయశ్చిత్తము,దొరఁకొని కావింపుమయ్య! దుర్జనహరణా! 927

వ. అదియునుం గాక, పరమపావనుండ వైన నీవు ధర్మంబు దప్పిన, నెవ్వరు
మాన్పంగలరు.కావునఁ బ్రాయశ్చిత్తంబుగైకొని నడుపకున్న ధర్మంబు నిలువదు.
అట్లు గావున, దీనికిం బ్రతీకారంబుఁ బుట్టింపుము.అనిన, నతండు వారలం గనుం
గొని, తామసంబున నిట్టి పాపంబు సేయంబడియె. దీనికి ముఖ్యపక్షం బైన
[1]ప్రతికృతి యెఱింగింపుఁడు. వీనికి నాయువును, బహుసత్త్వంబును నొసంగిన
మీ కిష్టం బగునే? అట్టైన నా యోగ[2]మహత్త్వంబునం బునర్జీవితుఁ గావింతు.
అనిన న మ్మునులు[3]నీ యస్త్రమాహాత్మ్యంబునకు మృత్యువునకు మాకు నె వ్విధం
బున వైకల్యంబు నొందకుండు, నట్లు గావింపుము. అనిన, నతం డందఱం
జూచి, యప్పుడు, 928

క. ధాత్రీవర! సమధిక చా, రిత్రుఁడు హలపాణి వలికె ధృతి నాత్మవై
[4]పుత్రక నామాసి యను ప, విత్ర శ్రుతివాక్యసరణి విశదం బగుటన్. 929

క. ఈ సూత [5]సూనుఁ డిపుడు మ,హాసత్త్వము నాయువును ననామయమును విద్యా
సామర్థ్యముఁ గలిగి, సు, ధీసత్తములార! యీ క్షితిన్ విలసిల్లున్. 930

వ. అని సూతుం బునర్జీవితుంగాఁ జేసి, మునులం జూచి, యిట్లనియె. 931

తే. ఏ నెఱుంగక చేసిన యీ యవజ్ఞ
శాంతి వొంద నేయది యభీష్టంబు మీకు
దానిఁ గావింతు ననిన మోదంబు వొంది
పలికి రత్తాపసులు హలపాణిఁ జూచి. 932

1. ప్రకృతి (హ.వా.) 2. మాయచేఁగావింతు (తం.వా.) 3. నీ యోగమాహాత్మ్యంబున మాకు నె వ్విధంబున నైన నితండు మృత్యుగతుండు గాకుండు (హ.) 4. పుత్రనామాసి యనెడు పవిత్ర (హ.) 5. సుతునకిపుడు (హ.)

చ. హలధర! యిల్వలుం డను సురారితనూజుఁడు పల్వలుండు నాఁ
గలఁ డొక దానవుండు బలగర్వములం బ్రతిపర్వమందునఁ
జలమున వచ్చి మా సవనశాలల [1]మూత్ర సురాస్ర పూయ వి
ట్పలలము లోలిమైఁ గురిసి పాడఱఁ [2]జేయును యజ్ఞవాటముల్. 933

వ. కావున,నా దుష్టదానవుం ద్రుంచుటయు మాకుం గరంబు సంతసం బగు. అంత మీఁద నీవును, విమల చిత్తుండ వై,భారతవర్షంబునం గల తీర్థంబులు ద్వాదశ మాసంబు లవగాహనంబు నేయుము. అట్లైన సర్వపాప నిష్కృతి యగు అని పలుకు నంత బర్వసమాగం బైన, 934

అధ్యాయము - ౬౯

సీ. మునులు యజ్ఞక్రియోన్ముఖులౌట గనుఁగొని పఱతెంచి యసుర తద్భవనములను
రక్త వి ణ్మూత్ర సురా మాంసజాలంబు నించి హేయంబు గావించి పెలుచఁ
బెంధూళి రాలును పెల్లలు నురలెడి చక్రానిలము వీచి చదల నపుడు
కాటుకకొండ సంగతిఁ బొల్చు మేను తామ్రశ్మశ్రు కేశసమాజములును
తే. నవ్య చర్మాంబరము భూరి నాసికయును
కఱకు మిడిగ్రుడ్లు నిప్పులు గ్రక్కు దృష్టి
వ్రేలు పెదవులు దీర్ఘ కరాళ జిహ్వా
కయును ముడివడ్డ బొమలును గలుగువాని. 935

మహాస్రగ్ధర. కనియెఁ దాలాంకుఁ డుద్యత్ కటచటుల నటత్కాలదండాభ భూలుఁ
జనరక్తాసిక్త తాలుఁ సమధిక సమరోత్సాహ లోలుఁ గఠోరా
శని తుల్యోదగ్ర దంష్ట్రా జనిత శిఖికణాచ్ఛాదితాశాంతరాలుఁ
హనన వ్యాపార శీలు న్నతి దృఢ ఘన మస్తాస్థి మాలున్ గరాళుఁ. 936

ఉ. వెండియుఁ గ్రొమ్మెఱుంగు లుడువీథి వెలుంగఁగ నుల్ల స ద్గదా
దండముఁ గేలఁ ద్రిప్పుచు నుదారత రా బలభద్రుఁ డాసురో
ద్దండ విఘాతులౌ ముసల దారుణ లాంగలముల్ దలంప మా
ర్తాండ నిభంబు లై యెదురఁ దత్క్షణమాత్రనఁ దోఁచినఁ వెసఁ. 937

వ. ఇట్లు సన్నిహితంబులయిన తనకార్యసాధనంబులగు నిజసాధనంబులు ధరియించి, యప్పుడు. 938

1. పురీషపూయవిట్ (వ్రా.ప్ర.) 2. జేసును (హ.)

చ. గగనమునం జరించు సురకంటకు కంఠము చేతినాఁగటఁ
దగిలిచి రోకలెత్తి బెడిదం బడరన్ నడునెత్తి మొత్తినఁ
భుగభుగ నెత్తు రొల్కఁ నిల బోరగిలంబడె వజ్రధారచేఁ
దెగి ధరఁ గూలు భూరి జగతీధరముఁ బురుణింప బెట్టుగాఁ. 939

వ. అట్లు పల్వలుండు మడిసిన. 940

క. మునివరులు కామపాలుని, వినుతించిరి వేయువేల విధముల వృత్రుఁ
దునిమిన యింద్రుని నమరులు, వినుతించిన రీతి నపుడు విమల చరిత్రా! 941

తే. అంత నభిషిక్తుఁ జేసి యత్యంత సురభి
మంజు లాఘ్రాన కంజాత మాలికయును
నంచితాభరణములు దివ్యాంబరములు
నర్థి నిచ్చినఁ దాల్చి యా హలధరుండు. 942

క. దేవేంద్రుఁ బోలి యొప్పెను, ధీవిలసితుఁ డగుచు మునితతిఁ వీడ్కొని తఁ
నేవింపుచుఁ గతిపయ వి,ప్రావలి చనుదేరఁ గౌశికాఖ్యంబునకుఁ. 943

వ. చని, య మ్మహానదిం గృతస్నానుం డై, యచ్చోటు వాసి, సరయువునందుఁ
గ్రుంకులిడి, ప్రయాగ నవగాహనంబు చేసి, దేవర్షి పితృతర్పణంబు లాచరించి,
పులస్త్యాశ్రమంబు సొచ్చి,గోమతిం దర్శించి,గండకీనది నుత్తరించి, విదళిత భవ
పాశ యగు విపాశయందుఁ దోఁగి, శోణనదమున నాప్లావితుం డై, గయ నాడి,
గంగాసాగర సంగమంబు దర్శించి, మహేంద్ర నగంబున కరిగి. 944

క. రాముఁడు గనుఁగొనె భార్గవ, రాముఁ రజనీశకుల ధరావరనగ సు
త్రాముఁ సన్నుత సుగుణ, స్తోముఁ గారుణ్యసీము సుజనలలాముఁ. 945

ఆ. కని నమస్కరించి కౌతుకం బలరార
నతని వేఁడుకొని హలాయుధుండు
గొమరు మిగిలి [1]సప్తగోదావరికి నేగి
యందుఁ దీర్థమాడి యచటు గదలి. 946

వ. [2]వేణీ పంపాసరస్సులఁ జూచి, భీమనది కేఁగి,యందు, గుమారస్వామిని దర్శించి,
శ్రీశైలంబునకుం జని, వేంకటాచలంబు దర్శించి, కామకోటి శక్తి నిరీక్షించి,
కాంచీపురంబు గాంచి, కావేరికిం జని, య మ్మహావాహిని నవగాహనంబు నేసి,

1. సప్తగోదావరీమ్ (79-12) 2. పెన్నా (వ్రా.ప్ర.)

స్రగ్ధర. సేవించెఁ రంగధాముఁ శ్రితనివహ పయస్సింధు సంపూర్ణసోముఁ
గావేరీ మధ్యసీముఁ ఘన కలుష మహాకాలకూటోగ్రభీముఁ
దేవారి శ్రీవిరాముఁ దివిజవినుత సందీపి తానంత[1]నాముఁ
ధీవిజ్ఞానాభిరాముఁ ద్రిభువన విలస ద్దేవతా సార్వభౌముఁ. 948

వ. అచ్చోటు వాసి, వృషభాద్రి నెక్కి, హరిక్షేత్రంబుఁ ద్రొక్కి, మధురాపురంబున కరిగి, సేతుబంధనంబు మెట్టి, యచటం బదివేల పాఁడి మొదవుల భూసురుల కిచ్చి, రామేశ్వరు దర్శించి, తామ్రపర్ణికిం జని, మలయాచలం బెక్కి, యగస్త్యునిం గని నమస్కరించి, దక్షిణసముద్రంబు దర్శించి, కన్యకాఖ్య దుర్గాదేవి నుపాసించి, పంచాప్సరసం బను తీర్థంబున నాప్లవనం బాచరించి, గోకర్ణంబున నిందుమౌళిం దర్శించి, ద్వీపవతి యైన కామదేవి నీక్షించి [2]తాపిం, బయోష్ణిని దర్శించి, నిర్వింధ్యఁ గడచి, దండకావనంబున కరిగి, మాహిష్మతీపురంబున వసియించి, మను తీర్థం బునం బాడి, క్రమ్మఱం బ్రభాస తీర్థంబునకుం వచ్చి, యచ్చటి బ్రాహ్మణ జనంబుల వలనం బాండవ ధార్తరాష్ట్రుల భండనంబు, సకల రాజలోకంబులుం బరలోకగతు లగుటయు, వాయునందన సుయోధనులు గదాయుద్ధ సన్నద్ధు లగుటయు నెఱింగి, వారల వారించు తలంపున నచ్చటికిం జని, 949

తే. ధర్మనందనుఁ దనకు వందనము సేయు
[3]కృష్ణ నరు మాద్రిసుతుల నీక్షించి యేమి
పలుక నుగ్ర గదాదండపాణి లగుచుఁ
గ్రోధమునఁ బొంగు భీమ దుర్యోధనులను. 950

వ. చూచి, వారల డాయంజని, యి ట్లనియె. 951

సీ. వీరపుంగవులార! వినుఁడు మీలోపల భూరి భుజాసత్త్వమున నొకండు
ప్రకటితాభ్యాస సంపద్విశేషంబున నొక్కఁడు నధికుఁ డై యుంటఁజేసి
సమబలు లటుగాన చర్చింపఁగా నిందు జయ మొక్కనికి లేదు సమరమందుఁ
గాన యూరక పోరఁగా నేల మీ కని వారింప నన్యోన్య వైరములను

తే. నడరి తొల్లింటి దుర్భాష లాత్మలందుఁ
దలఁచి తద్భాషణము లపథ్యములు గాఁగ
మొక్కలంబునఁ బోర నా ముష్టికాసు
రారి వీక్షించి వీరి శుభాశుభములు. 952

1. రాముఁ (తం.) 2. దాఁటి (హ.) 3. కృష్ణులను (హ.)

వ. ఎట్లు గావలయు నట్లయ్యెడుం గాక యని, యచ్చట నిలువక, యుగ్రసేనాది బంధుప్రకరంబులు పరితోషంబున నెదుర్కొన, ద్వారకాపురంబు సొచ్చి, యందుండి మగుడ నై మిశారణ్యంబునకుం జని, య మ్మునిపుంగవు లనుమతింప, నచ్చట నొక్కమఖంబు గావించి, బహుదక్షిణ లొసంగి, యంచిత జ్ఞానసంపూర్ణ లగు నట్లుగా వరంబిచ్చి, రేవతియునుం, దానును బంధు జ్ఞాతియుతంబుగా నవ భృథస్నానం బాచరించి, యనంతరంబ. 953

చ. విలసిత మాల్య చందన నవీన విభూషణ రత్న వస్త్రముల్
పొలుపుగఁ దాల్చి యంచిత విభూతిఁ దలిర్చెను బూర్ణ చంద్రికా
కలిత సుధాంశురేఖ యెసకం బెసఁగ నిజబంధు లోచనో
త్పలచయ ముల్లసిల్లఁ బరిపాండుర చారు యశోవిలాసుఁ డై. 954

వ. ఇ ట్లవ్విధంబున ననంతుండును, నప్రమేయుండును, మాయామానుష విగ్రహుండును, ననంత బలశాలియు నై న బలదేవుం డతివిభవంబున నిజపురంబు ప్రవేశించి సుఖంబున నుండె. అని చెప్పి, వెండియు ని ట్లనియె. 955

క. హలధరుఁ డమర్త్య చరితుం, డలఘు భుజాబలుఁ డొనర్చు నద్భుత కర్మం
బులు పెక్కు నాల్గు మొగములు, గలమేటియు లెక్క పెట్టఁగలఁడె నరేంద్రా!

అధ్యాయము — ౮౦

— : కుచేలోపాఖ్యానము : —

చ. అనిన మునీంద్రుఁ గన్గొని ధరాధివుఁ డి ట్లనుఁ బద్మపత్రలో
చనుని యనంత వీర్య గుణసంపద వేమఱు విన్ననై ననున్
దనియదు చిత్త మచ్యుత కథావిభవం బొకమాటు వీనులన్
వినిన మనోజ పుష్పశరవిద్ధుఁడు నై న [1]విరామ మొందునే. 957

వ. అదియునుం గాక. 958

చ. హరి భజియించు హస్తములు హస్తము లచ్యుతుఁ గోరి. మ్రొక్కు త
చ్ఛిరము శిరంబు చక్రధరుఁ జేరిన చిత్తము చిత్త మిందిరా
వరుఁ గను దృష్టు దృష్టు మురవైరి నుతించిన వాణివాణి య
క్షిరు కథ లాను కర్ణములు కర్ణము లై విలసిల్లుఁ బో భువిన్. 959

1. విరామినొందఁడే (హ.)

క. హరి పాదతీర్థ సేవా,పరుఁ డై విలసిల్లు నట్టి భాగవతుని వి
స్ఫురితాంగము లంగము లా, పరమేశ్వరు నెఱుఁగ నాకుఁ బలుకు మునీంద్రా!

సీ. అనుడు వేదవ్యాస తనయుఁ డా యభిమన్యు తనయునిఁ జూచి యిట్లనియెఁ బ్రీతి
జనవర! గోవింద సఖుఁడు కుచేలుండు నా నొప్పు విప్రుండు మానధనుఁడు
విజ్ఞాన రాగాది విరహిత స్వాంతుండు శాంతుఁడు ధర్మవత్సలుఁడు ఘనుఁడు
విజితేంద్రియుఁడు బ్రహ్మవేత్త దారిద్ర్యంబు బాధింప నొరులఁ గార్పణ్యవృత్తి

తే. నడుగఁ బోవక దనకుఁ దా నబ్బినట్టి
కాసు పదివేల నిష్కములు గాఁ దలంచి
యాత్మ మోదించి పుత్రదారాభిరక్ష
యొకవిధంబున నడపుచు నుండునంత. 961

సీ. లలిత పతివ్రతా తిలకంబు వంశాభిజాత్య తద్భార్య దుస్సహ దరిద్ర
పీడచేఁ గడు నొచ్చి పెదవులు దడుపుచు శిశువు లాఁకటి చిచ్చుచేఁ గృశించి
మలమల మాఁడుచు మానసం బెరియంగఁ బట్టెఁ డోరెము మాకుఁ బెట్టు మనుచు,
బత్రభాజన ధృతపాణు లై తనుఁ జేరి [1]వేఁడిన వీనులు సూఁడినట్లు

తే. యైన నొకనాఁడు వగచి నిజాధినాథుఁ
జేరి యిట్లని పలికె నో జీవితేశ!
తట్టు ముట్టాడునట్టి పేదతిక మిట్లు
నొంప దీని కుపాయ మూహింప వైతి. 962

వ. అని మఱియు నిట్లనియె. 963

తే. బాలసఖుఁ డైన యప్పద్మపత్రనేత్రుఁ
గాన నేఁగి దరిద్రాంధకార మగ్ను
లయిన మము నుద్ధరింపుము హరి కృపాక
టాక్ష రవిదీప్తి వడసి మహాత్మ! నీవు. 964

వ. మఱియును. 965

చ. వరదుఁడు సాధుభక్తజన వత్సలుఁ డార్తశరణ్యు డిందిరా
వరుఁడు దయాపయోధి భగవంతుఁడు కృష్ణుఁడుఁ దాఁ గుశస్థలీ
పురమున యాదవప్రకరముల్ భజియింపఁగ నున్నవాఁడు నీ
వరిగిన మిమ్ముఁ జూచి విభుఁ డప్పుడ యిచ్చు ననూనసంపదల్. 966

1. వేడవీనులు చురఁజూడినట్ల (హ.)

మ. కలలోనం దను ము న్నెఱుంగని మహాకష్టాత్ముఁ డై నట్టి దు
ర్భలుఁ డాపత్సమయంబునఁ నిజపదాబ్జాతంబు లుల్లంబులోఁ
దలఁప న్నంతనె మెచ్చి యార్తిహరుఁ డై తన్నైన నిచ్చుఁ సుని
శ్చలభక్తిఁ భజియించువారి కిడఁడే సంప ద్విశేషోన్నతుల్. 967

క. అని పలికిన నమ్మానిని, సునయోక్తుల కలరి భూమిసురుఁ డా కృష్ణుఁ
గన నేఁగుట యిహ పర సా, ధన మగు నని మదిఁ దలంచి తన సతితోడఁ.

తే. నీవు చెప్పినయట్ల రాజీవనేత్రు
పాదపద్మంబు లాశ్రయింపంగఁ జనుట
పరమశోభన మా చక్రపాణి కిపుడు
కాను కేమైనఁ గొంపోవఁ గలదె మనకు. 969

తే. అనిన న య్యింతి యౌఁగాక యనుచు విభుని
శిథిల వస్త్రంబు కొంగునఁ బృథుక తండు
లముల నొకకొన్ని ముడిచి నెయ్యమున ననుపఁ
జనియె గోవింద దర్శనోత్సాహి యగుచు. 970

వ. అట్లు చనుచుం దన మనంబున. 971

సీ. ద్వారకానగరంబు నేరీతిఁ జొత్తును భాసురాంతఃపురవాసి యైన
య ప్పుండరీకాక్షు నఖిలేశు నె బ్భంగి దర్శింపఁగలను దద్ద్వారపాలు
రెక్కడి విప్రుండ విం దేలవచ్చెద వని యడ్డపెట్టిరే నపుడు వారి
కేమైనఁ బరిదానఁ మిచ్చి చొచ్చెద నన్ను నూహింప నర్థశూన్యుండ నేను

తే. నయిన నా భాగ్య మతని దయార్ద్రదృష్టి
గాక తలపోయఁగా నొండుఁ గలదె యాతఁ
డేల నన్ను నుపేక్షించు నేటిమాట
లనుచు నా ద్వారకాపుర మపుడు సొచ్చి. 972

వ. అట్లు ప్రవేశించి, రాజమార్గంబునం జని చని, కక్ష్యాంతరంబు గడచి, చని
ముందట. 973

సీ. విశదమై యొప్పు షోడశ సహస్రాంగనా కలిత విశాల సంగతిఁ దనర్చి
మహనీయ తపనీయ మణిమయ గోపుర ప్రాసాద సౌధహర్మ్యములఁ జూచి
మనము బ్రహ్మానందమును బొందఁగడు నుబ్బిసంతోషబాష్పముల్ జడిగొనంగఁ
బ్రకట మై విలసిల్లు నొక వధూమణి మందిరమున నింతులు చామరములు వీవఁ

తే. దనరు మృదు హంసతూలికా తల్పమందుఁ
దానుఁ బ్రియయును బహువినోదములఁ దనరి
మహిత లావణ్య మన్మథమన్మథుండు
ననఁగఁ జూపట్టు పుండరీకాయతాక్షు. 974

సీ. ఇందీవర శ్యాము వందితసుత్రాముఁ గరుణాలవాలు భాసురకపోలుఁ
గౌస్తుభాలంకారుఁ గానితమందారు సురుచిరలావణ్యు సురశరణ్యు
హర్యక్షనిభ మధ్యు నఖిలలోకారాధ్యు ఘన చక్రహస్తు జగత్ప్రశస్తు
ఖగకులాధిపయానుఁ గౌశేయ పరిధానుఁ బన్నగ శయను నబ్జాతనయను

తే. మకరకుండల సదూషు మంజుభాషు
నిరుపమాకారు దుగ్ధసాగర విహారు
భూరి గుణసాంద్రు యదుకులాంభోధి చంద్రు
విష్ణు రోచిష్ణు జిష్ణు సహిష్ణుఁ గృష్ణు. 975

మ. కని డాయం జనునంతఁ గృష్ణుఁడు దళత్కంజాక్షుఁ డప్పేదవి
ప్రుని నశ్రాంత దరిద్రపీడితుఁ గృశీభూతాంగు జీర్ణాంబరున్
ఘన తృష్ణాతురచిత్తు హాస్యనిలయున్ ఖండోత్తరీయున్ గుచే
లుని నల్లంతనె చూచి సంభ్రమ విలోలుం డై దిగెన్ దల్పమున్. 976

క. కర మర్థి నెదురుగాఁ జని, పరిరంభణ మాచరించి బంధుస్నేహ
స్ఫురణన్ దోడ్తెచ్చి సమా, దరమునఁ గూర్చుండఁ బెట్టెఁ దన తల్పమునన్.

తే. అట్లు గూర్చుండఁబెట్టి నెయ్యమునఁ గనక
కలశ సలిలంబుచేఁ గాళ్ళు గడిగి భక్తిఁ
దజ్జలంబులు దనదు మస్తమునఁ దాల్చి
లలిత మృగమద ఘనసార మిళిత మైన. 978

తే. మలయజము మేన జొబ్బిల్ల నలఁది యంత
శ్రమము వాయంగఁ దాళవృంతముల విసరి
బంధు రామోద కలిత ధూపంబు లొసఁగి
మించు మణిదీపముల నివాళించి మఱియు. 979

వ. సురభి కుసుమమాలికలు సిగముడిం దుఱిమి, కర్పూరమిళిత తాంబూలంబు లిడి, ధేనువు నొసంగి, సాదరంబుగా స్వాగతం బడిగిన, నప్పు డ ద్విప్రుండు మేనం బులకాంకురంబు లంకురింప, నానందబాష్ప జలబిందు సందోహుం డయ్యె. అట్టి

యెడం బద్మలోచనుండు మన్నించు నంగనామణి యగు రుక్మిణి కరకంక
ణంబులు మెఱయఁ జామరలు వీవం, దజ్జాత వాతంబు ఘర్మసలిలంబు నివారింపు
చుండం జూచి, ముద్దాంత కాంతాజనంబులు మనంబున నద్భుతం బంది,
యిట్లనిరి. 980

ఉ. ఏమితపంబు నేనెనొకొ యీ ధరణీదివిజోత్తముండు దొల్
బామున యోగివిస్ఫర దుపాస్యకుఁ డై తనరారు నీ జగత్
స్వామి రమాధినాథు నిజతల్పమునఁ బసియించి యున్నవాఁ
డీ మహనీయమూర్తి కెనయే మునిపుంగవు లెంతవారలుఁ. 981

వ. అదియునుం గాక, 982

చ. తన [1]పరియంకమందు వనితామణి యైన రమాలలామ పొం
దును నెడగాఁ దలంపక యదుప్రవరుం డెదురేఁగి మోదముఁ
దనుకఁగఁ గౌఁగిలించి యుచితక్రియలఁ బరితుష్టుఁ జేయుచుఁ
వినయమునఁ భజించె ధరణీసురుఁ డెంతటి భాగ్యవంతుఁడో. 983

వ. అ య్యవసరంబున. 984

క. మురసంహరుఁడు కుచేలుని, కరము గరంబునఁ దెమల్చి కడక న్మన మా
గురు గృహమున వర్తించిన, చరితము లని కొన్ని తడవి చతురత మతియుఁ.

సీ. బ్రాహ్మణోత్తమ! వేదపాఠన లబ్ధ దక్షతఁ గల చారు వంశంబువలనఁ
బరిణయం బైనట్టి భార్య సుశీల వర్తనములఁ దగ భవత్ సదృశ యగునె
తలఁప గృహక్షేత్ర ధన దార పుత్రాదులందు నీ చిత్తంబు చెందకుంట
దోఁచుచున్నది యేనుఁ దుది లోకసంగ్రహార్థంబు కర్మాచరణంబు నేయు

తే. గతి మనంబునఁ గామమోహితులు గాక
యర్థిమై విహితకర్మంబు లాచరించి
ప్రకృతి సంబంధములు నన్ను భవ్యనిష్ఠఁ
దగిలి యుందురు గొంద ఱుత్తములు భువిని. 986

వ. అని మఱియు నిట్లనియె. 987

క. [2]ఎఱుఁగుదె గురుమందిరమున, వెఱ వొప్పఁగ మనకు నతఁడు వెలయఁగ దెలుప
న్నెఱుఁగఁగ వలసిన యర్థము, లెఱిఁగి పరిజ్ఞాన మహిమ లెఱుఁగుట లెల్లఁ. 988

1. మృదుతల్పమందు (హ.) 2. ఎఱుఁగుదువె మనము గురుమందిరమున వసియించి యతఁడు దెలుపఁగ వరుసఁ (తం.వా.వ్రా.ప్ర.)

వ. అని మఱియు, గురుప్రశంస నేయం దలంచి, యి ట్లనియె. 989

తే. తివిరి యజ్ఞాన తిమిర ప్రదీప మగుచు
నవ్యయం బైన బ్రహ్మంబు ననుభవించు
భరిత [1]సత్త్వుండు సత్కర్మ నిరతుఁ డతుల
భూసురశ్రేష్ఠుఁ డనఘుండు బుధనుతుండు. 990

వ. అ మ్మహాత్మునివలన సకల వర్ణాశ్రమంబుల వారికి నేను విజ్ఞానప్రదుండ నగు గురుండ నై యుండియు, గురుభజనంబు పరమధర్మం బని యాచరించితి. అది గావున, 991

క. భూసురుల కెల్ల ముఖ్యుఁడ, నై సకల కులాశ్రమంబులందుల నెపుడుఁ
ధీ సుజ్ఞానప్రదుఁ డన, దేశికుఁ డన నొప్పుచుందు ధృతి నెల్లెడలన్. 992

తే. అట్టి వర్ణాశ్రమంబులయందు నర్థ
కుశలు లగువారు నిఖిలైక గురుఁడ నైన
నాదు వాక్యంబుచే భవార్ణవము పెలుచ
దాఁటుదురు మత్పదాంబుజ ధ్యానపరులు. 993

వ. అదియునుం గాక, సకల భూతాత్మకుండ నైన యేను తపో వ్రత యజ్ఞ దాన శమ దమాదులచేత సంతసింపను. గురుజనంబులఁ బరమభక్తి నేవించువారలం బరిణమింతు. అని చెప్పి మఱియును, మనము గురుమందిరంబున నున్నయెడ గురుపత్నీ నియుక్తుల మై, యొక్కనాఁ డింధనార్థం బడవికిం జనిన యవసరంబున, 994

సీ. ఘుమఘుమారావ సంకుల ఘోరజీమూత పటల సంచన్నాభ్ర భాగమగుచుఁ
జటుల జంఝూనిలోత్కట సముద్భూత నానావిధ జంతుసంతాన మగుచుఁ
జండ దిగ్వేదండ తుండనిభాఖండ వారిధారాపూర్ణ వసుధ యగుచు
విద్యోతమా నోగ్ర ఖద్యోత కిరణ జిత్‌విద్యు ద్ద్యుతిచ్ఛటా విభవ మగుచు

తే. నడరి జడి గురియఁగ నినుం డస్తమింప
భూరి నీరంధ్ర నిబిడాంధకార మేఁచి
సూచికాభేద్య మై వస్తుగోచరంబు
గాని యట్లుండె మనము న వ్వానఁ దడిసి. 995

1. చిత్తుండు (వ్రా.ప్ర.)

తే. బయలు గొందియుఁ బెనుమిఱ్ఱు [1]పల్ల మంబు
రహిత సహితస్థలంబు లేర్పఱుపరాక
యున్న య త్తఱి మనము నొండొరుల చేతు
లూఁతగాఁ గొని నడుచుచు నుండునంత. 996

క. బిసబిస నప్పుడు నుడుగక, విసరెడి వలిచేత వణకు విడువక మనముఁ
బసచెడి మార్గముఁ గానక, మసలితి మంతటను నంబమంతుఁడు [2]బొడిచెఁ. 997

క. తెలతెల వాఱిన వనములఁ గలకల మని పలికె పక్షిగణ మెల్లెడలఁ
మిలమి లని ప్రొద్దు పొడుపున, ధళధళ యను మెఱుఁగు దిగ్వితానము నిండెఁ.

క. అప్పుడు సాందీపుఁడు మన, చొ ప్పరయుచు వచ్చి వాన సోఁకునకు వలఁ
దెప్పిలిటఁ గని ఖేదం, బుప్పతిలఁ బలికె నకట! యో వటులారా! 999

చ. కటకట! యిట్లు మా కొఱకుఁగా జనుదెంచి మహాటవిన్ సము
త్కట పరిపీడ నొందితిరి గావున శిష్యులు మా ఋణంబు నీఁ
గుట కిది కారణంబు సమకూరెడిఁ బో యిటమీఁద మీకు వి
స్ఫుట ధన బంధు దార బహుపుత్ర విభూతి [3]జయాయురున్నతుల్. 1000

క. అని గారవించి యాయన, మనలన్ దోడ్కొనుచు నాత్మమందిరమునకున్
జనుదెంచుట లెల్లను నీ, మనమునఁ దలఁతేయటంచు మఱియును బలికెఁ.1001

వ. అనఘా! మన మధ్యయనంబు సేయుచు, ననోన్య స్నేహవాత్సల్యంబులం
జేయు కృత్యంబులు మఱవవు గదా! అని యవియెల్లనుం దలంచి యాడు
మాధవు మాటలు విని, యతనిం గనుంగొని, కుచేలుం డిట్లనియె. 1002

క. వనజోదర! గురుమందిర,మున మనము వసించునాఁడు ముదమునఁ గావిం
పని పను లెవ్వియుఁ గలవే, విను మవి యట్లుండనిమ్ము విమలచరిత్రా! 1003

క. గురుమతిఁ దలఁపగఁ ద్రిజగ,ద్గురుఁడ వనందగిన నీకు గురుఁ డనఁగా నొం
డొరుఁ డెవ్వఁ డింతయును నీ, కరయంగ విడంబనంబ యగుఁగాదె హరీ! 1004

అధ్యాయము – ౮౧

వ. అని సాభిప్రాయంబుగాఁ బలికిన పలుకులు విని, సమస్త భావాభిజ్ఞుం డైన
పుండరీకాక్షుండు మందస్మిత వదనారవిందుం డగుచు, నతనిం జూచి, నీ విచ్చటికి
వచ్చినప్పుడు నాయందుల భక్తింజేసి, నాకు నుపాయనంబుగా నేమి పదార్థంబు
దెచ్చితివి. అ ప్పదార్థంబు లేశమాత్రం బైనఁ బదివేలుగా నంగీకరింతు. అట్లుం

1. పల్లములును (హ.) 2. వొడమఁ (హ.) 3. చిరాయురున్నతుల్ (చ.ట.త.ప.)

గాక, నీచవర్తనుం డై, మద్భక్తిం దగులని దుష్టాత్ముండు హేమాచల తుల్యం బైన పదార్థంబు నొసంగిన, నదియును నా మనంబునకు సమ్మతంబు గాదు. కావున, 1005

క. దళమైన పుష్పమైనను, ఫలమైనను సలిల మైనఁ బాయనిభక్తిన్
గొలిచిన జను లర్పించిన, నెలమిఁ రుచిరాన్నముగనె యేను భుజింతున్. 1006

క. అని పద్మోదరుఁ డాడిన, వినయోక్తుల కాత్మ నలరి విప్రుఁడు దాఁ దె
చ్చిన [1]యటుకులు దగ నర్పిం, పనునేరక మోమువాంచి పలుకక యున్నన్.

వ. అ విప్రుండు చనుదెంచిన కార్యంబు గృష్ణుండు దన దివ్యచిత్తంబున నెఱింగి, యితఁడు పూర్వభవంబున నై శ్వర్యకాముం డై, నన్ను నేవింపఁడు. ఐనను, ని క్కుచేలుండు నిజకాంతా ముఖోల్లాసంబుకొఱకు నాయొద్దకుం జనుదెంచిన వాఁడు. ఇతనికి నింద్రాదులకుం బడయరాని బహుప్రకారంబు లైన సంపద్విశే షంబు లీక్షణంబ యొడఁగూర్పవలయు. అని తలంచి, యతండు జీర్ణవస్త్రంబు కొన ముడిచి తెచ్చిన య య్యటుకులముడియఁ గని, యిది [2]యేమి యని యొయ్యన న మ్ముడియఁ దన కరకమలంబున విడిచి, య య్యటుకులు గొన్ని పుచ్చికొని, యివియ సకలలోకంబులను సన్నఁ బరితృప్తిం బొందింపఁజాలు. అని యప్పుడు, 1008

క. మురహరుఁడు పిడికెఁ డటుకులు, గర మొప్పఁగ నారగించి కౌతుకమతి యై
మఱియును పిడికెఁడు గొనఁ ద,త్కర మప్పుడు వట్టెఁ గమల కరకమలములన్.

క. సొంపారఁగ నితనికి బహు, సంపద లందింప నవియ చాలును నీక భ
క్షింపఁగ వలవదు త్రిజగ, త్సంపత్కర! దేవదేవ! సర్వాత్మ! హరీ! 1010

వ. అని యిట్లు వారించిన, న క్కుచేలుండు నా రాత్రి గోవిందుని మందిరంబునం దనకు హృదయానందకరంబు లగు వివిధ పదార్థంబు లనుభవించి, మృదుల శయ్యాతలంబున నిద్రించి, తన మనంబునం దన్ను సమధిక స్వర్గభోగాను భవుంగాఁ దలంచుచు, మఱునాఁ డరుణోదయంబున మేల్కాని, కాలోచిత కృత్యంబులు దీర్చి, యిందిరారమణుండు దన్నుఁ గొంతద వ్వనిపి, యామం త్రితుం జేయఁ జనుచు, నందనందన సందర్శనానంద లోలాత్ముం డై, దన మనంబున నిట్లనియె. 1011

క. నాపుణ్య మరయ నెట్టిదొ, యా పుణ్యనిధిం బ్రశాంతు నచ్యుతు నఖిల
వ్యాపకుఁ బ్రహ్మణ్యునిఁ జి, ద్రూపకుఁ బురుషోత్తమునిఁ బరుం గనుఁగొంటిన్.

1. అడుకులు (తం.వా.) 2. యేడదని (హ.)

సీ. పరికింపఁ గృపణస్వభావుండ నై నట్టి యే నేడ [1]నిఖిలావనీశ్వ రైన
యిందిరాదేవికి నెనయంగ నిత్య నివాసుఁ డై యొప్పు న వ్వాసుదేవుఁ
డేడ నన్నర్థిమైఁ దోడఁబుట్టినవాని కై వడిఁ గౌఁగిటఁ గదియఁ జేర్చి
దై వంబుగా నన్ను ఛావించి నిజతల్పమున నుంచి సత్క్రియల్ పూని నడపి

తే. చారు నిజవధూ కరసరోజాత కలిత
చామరానిలమున గతశ్రమునిఁ జేసి
శ్రీకుచాలిప్త చందనాంచిత కరాబ్జ
తలములను నద్దు లొత్తె వత్సలత మెఱసి. 1013

వ. కావున, 1014

ఉ. శ్రీనిధి యిట్లు నన్నుఁ బచరించి ఘనంబుగ విత్త మేమియు
న్నీని తెఱంగు గానఁబడె నెన్న దరిద్రుఁడు సంపదంధుఁ డై
కానక తన్నుఁ జేరఁ డని కాక శ్రితార్తిహరుండు సత్కృపాం
భోనిధి సర్వవస్తు పరిపూర్ణునిఁగా ననుఁ జేయకుండునే. 1015

వ. అని తనమనంబున వితర్కింపుచు,నిజపురంబునకుం జని చని, ముందట. 1016

సీ. భానుచంద్ర ప్రభాభాసమాన స్వర్ణ చంద్రకాంతోపల సౌధములును
గలకంఠ శుక నీలకంఠ సముత్కంఠ మానిత కూజి తోద్యానములును
ఫుల్ల సితాంభోజ హల్లక కల్హార కై రవోల్లసిత కాసారములును
మణిమయ కనకకంకణ ముఖాభరణ విభ్రాజిత దాసదాసీజనంబుఁ

తే. గలిగి చెలువొందు సదనంబుఁ గాంచి విస్మ
యమును బొందుచు నెట్టి పుణ్యాత్ముఁ డుండు
నిలయ మొక్కొ యపూర్వ మై నెగడె మహిత
వైభవోన్నత లక్ష్మీనివాస మగుచు. 1017

వ. అని తలపోయుచున్న యవసరంబున, 1018

తే. దివిజవనితలఁ బోలెడు తెఱవ లపుడు
డాయ నేతెంచి యిందు విచ్చేయుఁ డనుచు
విమల సంగీత నృత్యవాద్యములు నెలఁగ
గరిమఁ దోఁకొని చని రంతిపురమునకును. 1019

వ. ఇట్లు చనుదేర నతని భార్యయైన సతీలలామంబు దనమనంబున నానంద రసమగ్న
యగుచు నుండి. 1020

1. నీశ్వరియగు (వా.); నిఖిలావనీఁ డైన (హ.)

సీ. తన విభు రాక ముందటఁ గని మనమున హర్షించి వైభవం బలర మనుజ
కామినీరూపంబుఁ గైకొన్న యిందిరావనిత చందంబునఁ దనరుచున్న
కలకంఠి తన వాలుఁగన్నుల నానందబాష్పంబు లంకురింప
నతని పాదంబుల కాత్మలో మ్రొక్కి భావంబున నాలింగనంబు చేసె

తే. నా ధరాదేవుఁ డతుల దివ్యాంబరాభ
రణ విభూషిత లై రతిరాజు సాయ
కములగతి నొప్పు పరిచారికలు భజింప
లలిత సౌభాగ్య యగు నిజలలనఁ జూచి. 1021

క. ఆ నారీరత్నంబును, దానును ననురాగరసము తళుకొత్తఁగ ని
ర్వ్యానందము నొందుచుఁ బెం,పూనిన హరిలబ్ధ వైభవోన్నతి మెఱయన్. 1022

సీ. కమనీయ పద్మరాగ స్తంభకంబులుఁ గొమరారు పటికంపు కుడ్యములును
మరకత నవరత్నమయ కవాటంబులుఁ గీలిత హరినీల జాలకములు
దీపిత చంద్రకాంతోపల వేదులు నంచిత వివిధ పదార్థములును
దగు హంసతూలికా తల్పంబులును హేమ లాలిత శయనస్థలములుఁ దనర

తే. సమధి కోత్తుంగ భద్రపీఠములు సిరులు
మానితోన్నత చతురంతయానములును
వలయు సద్వస్తు పరిపూర్ణ వాటికలును
గలిగి చెలువొందు మందిరం బెలమిఁ జొచ్చి. 1023

వ. సుఖంబున నుండునట్టియెడం,దనకు మనోవికారంబులు వొడమకుండ వర్తించుచు, నిర్మలం బగు తన మనంబున నిట్లను. ఇంతకాలం బత్యంత దురంతం బగు దారిద్ర్య దుఃఖార్ణవంబున మునింగియున్న నాకుం గడపటఁ గలిగిన విభవంబున నిప్పుడు. 1024

ఆ. ఎన్నఁ గ్రొత్త లయిన యిట్టి సంపదలు నా
కబ్బ పెల్ల హరి దయావలోక
నమునఁ జేసి కాదె నలినాక్షుసన్నిధి
నర్థి నగుచు నేను నరుగుటయును. 1025

క. నను నా వృత్తాంతంబును,దనమనమునఁ గనియు నేమి దడవక ననుఁ బొ
మ్మని యీ సంపద లెల్లను,నొనరఁగ నొడఁగూర్చి నన్ను నొడయనిఁ జేసెన్.

వ. అట్టి పురుషోత్తముండు భక్తినిష్ఠ లైన సజ్జనులు, లేశమాత్రం బగు పదార్థం బైన భక్తిపూర్వకంబుగా సమర్పించిన, నది కోటి గుణితంబుగాఁ గైకొని,

మన్నించుటకు నిది దృష్టాంతంబు గాదె, మలినదేహుండును, జీర్ణాంబరుండు నని చిత్తంబున హేయంబుగాఁ బాటింపక, నాచే నున్న యటుకు లాదరంబున నారగించి, నన్నుం గృతార్థునిం జేయుట యతని నిర్హేతుక దయయ కాదె. అట్టి కారుణ్యసాగరుండయిన గోవిందుని చరణారవిందంబులయందులభక్తిప్రాభవంబు గలుగుంగాక! అని, య ప్పుండరీకాక్షునియందుఁ బూర్వ భక్తితాత్పర్యంబునం దగిలి, పత్నీసమేతుం డయి, నిఖిలభోగంబులయందు నాసక్తిం బొరయక, రాగాది విరహితుండును, నిర్వికారుండును నై, యఖిలక్రియలయందు ననంతుని యనంతధ్యానసుధారసంబునం జొక్కుచు, విగతబంధనుం డై, యపవర్గప్రాప్తి నొందె. మఱియును, 1027

ఆ. దేవదేవుఁ డఖిలభావజ్ఞుఁ డాశ్రిత
వరదుఁ డయిన హరికి ధరణీసురులు
దైవతములు గాన ధారుణీదివిజుల
కంటె దైవ మొకఁడు గలఁడె భువిని. 1028

క. మురహరుఁ డిట్లు కుచేలునిఁ, జరితార్థునిఁ జేసినట్టి చరితము వినుస
త్పురుషుల కిహ పర సుఖములు, హరిభక్తియు యశముఁ గలుగు నవనీనాథా! 1030

వ. అన మఱియుం, బరాశరపౌత్రున కర్జునపౌత్రుం డి ట్లనియె.

అధ్యాయము — ౯౦

—: శ్రీకృష్ణుఁడు సకుటుంబముగా గ్రహణస్నానమునకుఁ బోవుట :—

ఆ. [*దుష్ట శిక్షణంబు దురిత సంహరణంబు
శిష్ట రక్షణంబు సేయఁదలఁచి
భువిని మనుజుఁ డగుచుఁ బుట్టిన శ్రీకృష్ణ
విమలచరిత మెల్ల విస్తరింపు.] 1031

వ. అవిన శుకుం డి ట్లనియె. 1032

సీ. ధరణీశ! బలుఁడును సరసిజోదరుఁడు నవోన్నత సుఖలీల నుండునంతఁ
జటులోగ్ర కల్పాంత సమయమందును బోలె దృగసహ్య మై సముద్దీప్త మగుచు
రాజిల్లు సూర్యోపరాగంబు చనుదెంచు టెఱిఁగి [1]భూజను లెల్ల వరుసఁ గదలి
మును జమదగ్నిరాముఁడు పూని ముయ్యేడు మాఱులు ఘన బలోదారుఁ డగుచు

* ఈ పద్య మే తాళపత్ర ప్రతులలోను లేదు. 1. భూసురులెల్ల (హ.)

తే. నిజ భుజాదండ మండిత నిబిడ నిశిత
చటుల దంభోళి రుచిర భాస్వ త్కుఠార
మహిత ధారావినిర్భిన్న మనుజపాల
దేహనిర్ముక్త రుధిర ప్రవాహములను. 1033

తే. ఏను మడువులు గావించె నెచటనేని
నట్టి పావన సుక్షేత్ర మగు స్యమంత
పంచకంబున కపుడు సంభ్రమముతోడ
జనిరి బలకృష్ణులును సంతసం బెలర్ప. 1034

వ. ఇట్లు నిష్కర్ములై న రామకృష్ణులు,లోకధర్మానుపాలన ప్రవర్తనులై, ద్వారకా నగర రక్షణంబునకుఁ, బ్రద్యుమ్న గద సాంబ సుచంద్ర శుక సారణానిరుద్ధ కృతవర్మాది యోధవరుల నియమించి, యక్రూర వసుదేవోగ్రసేనాది సకల యాదవులుం గాంతాసమేతు లయి, ప్రక్చందనాభరణ వస్త్రాదులు ధరియించి, శోభనాకారంబులతోడం బుష్పకవిమానంబు లనం బొలుచు నరదంబులను, మేఘుంబుల ననుకరించు గజంబులను, మనోవేగంబు లయిన తురంగంబులను నెక్కి, వియచ్చరులం బురుణించు పురుషులు దమ్ము సేవింపం జని, య ప్పుణ్యతీర్థంబుల నవగాహనంబు చేసి, యుపవసించి, యనంతరంబ, 1035

క. భూసురవరులకు ననుపమ, వాసోలంకార ధేను వసు రత్న ధరి
త్రీ సుమహిత వస్తువు లు, ల్లాసంబున దానమిచ్చి లాలితు లగుచున్. 1036

క. పున రవగాహనములు పెం, పొనరం గావించి బంధు [1]బుధయుతు లై భో
జనకృత్యంబులు దీర్చి స, దనురాగము లుల్లసిల్ల న చ్చోటఁ దగన్. 1037

క. ఘన శాఖాకీర్ణము లై, యినరశ్ములుఁ గానరాక యెసకం బెసఁగ
న్ననిచిన పొన్నలనీడల, ననిచిన వేడుకల నందనందనముఖ్యుల్. 1038

క. తనరిన పల్లవరుచిరా, సనముల నాసీను లగుచు సత్సుఖగోష్ఠిన్
బెనుపొందఁగ నట వసియిం, చినచోఁ దత్పుణ్యతీర్థ సేవారతు లై. 1039

వ. మున్ను చనుదెంచియున్న యౌశీనర మత్స్య కురు కోసల విదర్భ సృంజయ కాంభోజ కేకయ మద్ర కుంత్యారట్ట కేరళాది భూపతులను, మఱియుం, దక్కిన రాజవరులును, హితులును, నందగోపాది గోపాలురును, గోపికాజనంబు లును, ధర్మరాజానుగతు లై వచ్చిన, భీష్మ ద్రోణ ధృతరాష్ట్ర గాంధారీ

1. యుక్తముగా (శం.వా.)

కుంతీ పాండవ తద్దారనివహ సంజయ విదుర కృప కుంతిభోజ విరాట భీష్మక
నగ్నజిత్ ద్రుపద శైబ్య ధృష్టకేతు కాశీరాజ దమఘోష విశాలాక్ష మైథిల
యుధామన్యు సుశర్మలును, సపుత్రకుం డయిన బాహ్లీకుండును మొదలుగా
ననేకులు, నుగ్రసేనాది యాదవప్రకరంబులం బూజలం దృప్తులం జేసి, వారునుం
బ్రముదితాత్ములై రి. అయ్యెడ, 1040

క. ఆ రాజులు గాంచిరి నిజ, నారీయుత లగుచు నంగనాపరివారుఁ
ధీరుఁ దానవకుల సం, హారుఁ గోపి మనోవిహారు నుదారుఁ. 1041

వ. కని, య మ్మాధవ బలదేవులు నేయు సముచిత పూజా విధానంబులం బరితృప్తు
లై, య మ్ముకుందు సాన్నిధ్యంబు గలిగి, తదీయ సంపద్విభవాభిరామంబుల
నభిరాము లై విలసిల్లుచున్న యుగ్రసేనాది యదు వృష్ణిపుంగవులం జూచి, వారల
తోడ నా రాజవరులు మాధవుండు విన ని ట్లనిరి. 1042

మ. మన శాస్త్రంబులు వాక్కులుఁ మనములుఁ మాంగల్యమున్[1]బొంది పా
వన మై [2]యొప్పెడి నే రమావిభుని భాస్వ త్పాదపంకేజ నే
చనతోయంబుల నే మహాత్ముని పదాబ్జాతంబు లెందేని సో
కిన చో పెల్లసు ముక్తి హేతు[3]వగు నీ కృష్ణుండె పో చూడఁగఁ. 1043

చ. సనక సనందనాది మునిసత్తము లంచిత యోగదృష్టిచేఁ
బనివడి యాత్మలన్ వెదకి పట్ట నగోచర మైన మూర్తి యి
ట్లనవరతంబు మాంసనయనాంచల గోచరుఁ డయ్యె [4]నట్టి యే
మన నగు వీరి పుణ్యమున కాదట నెట్టితపంబు చేసిరో. 1044

మ. నిరయ స్వర్గము లాత్మఁ గైకొనక తా నిర్వాణ మూర్తైన యీ
హరిఁ జూడన్ హరితోఁ బల్క హరి మే నంటఁ హరిం బాడఁగా
హరితో నేగ సహాసనా స్తరణ శయ్యావాసు లై [5]యుండఁగా
హరిబంధుత్వ సఖిత్వముల్ గలుగు భాగ్యం బెట్లు సిద్ధించెనో. 1045

తే. అనుచు యాదవ వృష్ణి భోజాంధకులును
హరి దయాలబ్ధ నిఖిలార్థ లగుచు నున్న
మనికిఁ దమచిత్తములఁ బలుమాఱు పొగడి
[6]పరిణమించిరి యంత న ప్పాండుమహిషి. 1046

వ. అప్పుడు. 1047

1 బొందుఁ బావనమై (హ.) 2. యొప్పుచు (హ.) 3. నతఁడీ 4. నట్టిదేమననగు (హ.)
5. యుండుటల్ (హ.) 6. యుపరమించిరి (హ.)

క. తన సుతులకు గాంధారీ, తనయులు గావించు [1]నపక్వతంబుల కాత్మఁ
ఘనముగ నెరియుచు నచ్చటఁ, గనుఁగొనె వసుదేవు విగత కల్మషభావుఁ.

వ. అట్లు గనుంగొని, యతనితో ని ట్లనియె. 1049

క. ఓ యన్న! పాండుతనయులు, నీ యల్లుం డ్రడవులందు నెఱి మృగములలోఁ
బాయని యిడుమలఁ బడఁ గరు, ణాయత్తుల రగుచు మీర లరయఁగవలదే.

వ. అని బహుప్రకారంబుల సంతాపించుచు, మఱియు ని ట్లనియె. 1051

క. అతిబలవంతపు విధి దాఁ, బ్రతికూలం బైనఁ గలరె బంధువు లనుచుఁ
ధృతి గలఁగి బాష్పజల పూ, రిత లోచన యగు సహోదరినిఁ జూచి యనెన్.

సీ. తల్లి! నీకేల సంతాపింప మనమునఁ దలఁపక విధి నేల సొలసె దింత
యఖిలనియామకుం డగు[2]నీశ్వరుని మాయ యవనికాంతరుఁ డైన[3]యట్టి సూత్ర
ధారుని కైవడిఁ దగిలి నటింపంగ మనుజులు కీలుబొమ్మలు దలంప
గావున విధినేఁత గడచి వర్తింపంగ దేవతలకు నైన దీఱ దట్లు

తే. క్రోధచిత్తుండు కంసుండు బాధపఱుప
నిలయములు దప్పి నే మడవులఁ జరింప
ఘన కృపానిధి యీ హరి గలుగఁ బట్టి
కోరి[4]మా కిండ్లు గ్రమ్మఱఁ జేరఁగలిగె. 1053

వ. అని యూఱడిలం బలుకు నవసరంబున. 1054

క. నందయశోదలు గోపక, బృందంబులు గోపికలును బిరిగొని పరమా
నందంబులఁ జనుదెంచిరి, మందరధరుఁ జూచువేడ్క మనమునఁ బొడమఁగ.

వ. అట్లు చనుదెంచిన. 1056

క. అతి చిరకాల సమాగతు, నతని నిరీక్షించి వృష్ణి యాదవ భోజ
ప్రతతులు నెదురేగి సము,న్నతితో నాలింగనములు నఱపిరి వరుసఁ. 1057

క. వసుదేవుఁడు వారికి సం,తసమునఁ గావించె సముచిత క్రియ లంతఁ
ముసలియు హరియున్ మ్రొక్కఁగ,వెస నందయశోదలకును వినయం బెసఁగన్.

వ. అట్లు నమస్కృతులు చేసి, యాలింగనంబులు గావించి, నయనారవిందంబుల
నానంద బాష్పంబులు దొరఁగ, నఱలేని స్నేహంబులు చిత్తంబుల నత్తమిల్ల,
నేమియుం బలుకకుండిరి. అంత, న య్యశోదాదేవి రామకృష్ణుల నిజాంకపీఠం

1. అపక్వతంబులు నాత్మఁ; మనమున నెరియఁగ (హ.) 2. నీశ్వరుఁడు (తం.వా.) 3. జవని కాంతరుఁ డైన యవనిసూత్ర (హ.) 4. మా యిండ్లు (హ.)

బున నునిచి, యక్కునం గదియం దిగిచి, చెక్కులు ముద్దుగొని, శిరంబులు
మూర్కొని, చుబుకంబులు పుణుకుచుఁ బునఃపునరాలింగనంబులు గావించి,
పరమానందంబునుం బొందుచు నున్నంతఁ బదంపడి, 1059

చ. స్థిరమతితోడ రోహిణియు దేవకియుం దగ నందగోప సుం
దరిఁ గని కౌఁగిలించుకొని తత్కృతు లెల్లఁ దలంచి యింతి నీ
వరుఁడును నీవు బంధుజన వత్సలతన్ మును చేయు సత్కృతుల్
మఱువఁగవచ్చునే తలఁప మా కిఁక నెన్నఁటికిం దలోదరీ! 1060

క. జననం బందిన మొదలుగ, ఘన మోహముతోడఁ బెంచుకతమునఁ దమకున్
జననీ జనకులు వీ రని, మనములఁ దలపోయలేరు మము నీ తనయుల్. 1061

క. అంటిన ప్రేమను వీరిం, గంటికి తె ప్పుడ్డ మైన గతిఁ బెంపఁగ మా
కంచెన్ నెన రౌటను మీ, యింటన్ వసియించి యుండి రిన్నిదినంబుల్. 1062

వ. అని, యిట్లు ప్రియాలాపంబులు వలుకుచుండు నవసరంబున, గోపాలసుందరు
లమందానంద కందళిత హృదయ లై, హృదయేశ్వరుం డైన గోవిందుండు చిర
కాల సమాగతుం డగుటం జేసి, యతనింజూచు తలంపు లుల్లంబులవెల్లిగొనంజేరి,

చ. నలినదళాక్షుఁ జూచి నయనంబులు మోడ్వఁగఁ జాల కాత్మలన్
వలచి తదీయమూర్తి విభవంబు దలంపుచుఁ గౌఁగిలింపుచున్
బులకలు మేన జాదుకొనఁ బొల్తులు చొక్కిరి బ్రహ్మమున్ మనం
బులఁ గని చొక్కు యోగిజనమున్ బురుణింపఁగ మానవేశ్వరా! 1064

చ. పొలఁతుల భావ మాత్మఁ గని పుల్ల సరోరుహలోచనుండు వా
రల నపు డేకతంబునకు రమ్మని తోకొని పోయి యందు న
ర్మిలిఁ బరిరంభణంబు లొనరించి లస ద్దరహాస చంద్రికా
కలిత కపోలుఁ డై పలికెఁ గాంతల భక్తినితాంతచిత్తలన్. 1065

చ. వనజదళాక్షులార! బలవద్రిపువర్గములన్ జయింపఁగాఁ
జని తడవయ్యె దీనికి భృశంబుగ మీ మది నల్గకుండుఁ డీ
యనయము దైవ మిట్లు సచరాచర జాలము నొక్కవేళఁ గూ
ర్చును నొకవేళఁ బాపును మరుద్ధతిఁ దూలతృణంబులం బలెన్. 1066

1. దలఁచి (హ.) 2. మరుద్ధత తూలతృణంబులుం బలెఁ (తం.వా.)

సీ. తరళాక్షులార! మద్భక్తి చేతనులకుఁ దనరు మోక్షనంద దాయకంబు
జప తపో వ్రత దాన సత్కర్మముల ముక్తి గలుగంగనేరదు గానఁ దలఁప
విధి శివ సనకాది విమల చిత్తంబులఁ బొడమని భక్తి మీ బుద్ధులందు
జనియించె మీ పూర్వసంచిత సౌభాగ్య మెట్టిదో యది తుదముట్టె నింక

తే. నటమటము గాదు మీకు నెన్నఁటికి నైనఁ
గలుగ నేరవు నిరయ సంగతము లైన
జన్మకర్మము లిటమీఁద మన్మనీష
సుమహిత ధ్యానలార! యో రమణులార! 1067

సీ. అఖిల భూతములకు ననయంబు నాది మధ్యాంత రాంతర్బహిర్ వ్యాప్తి నైన
ఘటపటాదిక భూతకార్యంబులకును బ్రధాన కారణము లై తనరునట్టి
గగనానిలానలక క్షోణులను భూతపంచకం బైక్యత వడయుఁ గాదె
లోకంబులందుఁ బంచీకరణ వ్యవస్థలచేత నట్టి భూతములరీతి

తే. గగనముఖ భూత తత్కార్యకారణములఁ
దగిలి యాధార హేతుభూతంబ నైన
నాకుఁ [3]బర మన్య మొక్కఁ డెన్నంగ లేదు
విమల మతులార! మాటలు వేయునేల. 1068

తే. అనినఁ దెలివొంది వారు దేహాభిమాన
ములు సమస్తంబు విడిచి యో నలిననాభ!
నిఖిల జగదంతరాత్మ! మానిత చరిత్ర!
భక్తజన మందిరాంగణ పారిజాత! 1069

తే. ఘోర సంసారసాగరోత్తారణంబు
ధీయుత జ్ఞానయోగి హృద్ధ్యేయ వస్తు
వగుచుఁ జెలువొందు నీ చరణాంబుజాత
యుగళమును మా మనంబులఁ దగుల నీవె! 1070

క. అని వేఁడినఁ గృష్ణుఁడు ముని, వినుతుఁడు గరుణించి వల్లవీజనములు గో
రినయట్ల యిచ్చెఁ గరుణా, వననిధి సద్భక్త లోకవత్సలుఁ డంతన్. 1071

1. భక్తి (హ.) 2. నుపాదానకారణములై (తం.వా.) 3. వరమన్యుఁ డొకఁడు నెన్నంగ లేఁడు (హ.)

అధ్యాయము – ౮౩

ఉ. ధర్మతనూభవుం గని పదంబులకుఁ నతుఁ డై సపర్యలఁ
నిర్మల భక్తి మై నడపి నీవును దమ్ములు బంధుకోటి స
త్కర్మచరిత్రు లై తగు సుఖంబుల నొప్పుచు నున్నవారె నా
నర్మిలిఁ బాండవాగ్రజుఁడు న మ్మధుసూదనుతోడ ని ట్లనుఁ. 1072

క. సరసిజనాభ! భవత్పద, సరసీరుహ మాశ్రయించు జను లతిసౌఖ్య
స్ఫురణం బొలుపారుచు భువిఁ,జరియింపరె భక్త పారిజాత! మురారీ! 1073

వ. అదియునుం గాక. 1074

సీ. సుమహిత స్వప్న సుషు ప్తి [4]జాగ్రతలను మూఁ డవస్థలఁ బాసి వాఁడి మిగిలి
వెలి నుందు లో నుందు విశ్వ మై యుందువు విశ్వంబు నీయందు వెలుఁగుచుండు
భవదీయ మహిమచే బాటిల్లు భువనంబు లుదయించు నొకవేళ నుడిగి మడుఁగు
[2]సచ్చిదానంద సుజ్ఞాని వై యొప్పుచు నవిహత యోగమాయాత్మఁ దనరి

తే. దురితదూరులు నిత్యముక్తులకుఁ జెంద
నలవి యై పెంపు దీపింతు వంబుజాక్ష!
ఘన కృపాకర! నిఖిల వికారదూర!
నీకు మ్రొక్కెద సర్వలోకైకనాథ! 1075

క. అని వినుతించిన నచ్చటి, జనపాలక బంధు మిత్ర సకలజనంబుల్
విని యనురాగిల్లిరి నె, మ్మనముల నానంద జలధి[3]మగ్నులు నగుచుఁ. 1076

తే. అట్టి యొ ప్పగువేళ నెయ్యంబు మెఱసి
యొక్కచోటను సంతోషయుక్తు లగుచు
దానవాంతక సతులును ద్రౌపదియును
గూడి తమలోన ముచ్చట లాడుచుండి. 1077

—:లక్షణ యను కృష్ణుని యష్టమభార్య ద్రౌపదీదేవికిఁ
దన వివాహవృత్తాంతముఁ దెలుపుట:—

వ. అట్టియెడఁ గృష్ణకథావిశేషంబున పరితోషంబున నుగ్గడింపుచుఁ, బ్రసంగవశం
బున నా రుక్మిణీదేవి మొదలగు శ్రీకృష్ణు భార్యలఁ గనుంగొని, పాంచాలి
యి ట్లనియె. మిమ్మునుం బుండరీకాక్షుండు వివాహం బైన తెఱంగులు

---

1. జాగరములఁ (తం.వా.) 2. సంచితాఖండసద్ జ్ఞానివై (హ.); సంచితాఖండిత జ్ఞానివై (తం.వా.) 3. మగ్నులరగుచుఁ (హ.)

వినిపింపుఁ డనిన, వారును దమ పరిణయంబుల తెఱఁగులు మున్ను నే నీకుం
జెప్పిన విధంబున వినిపించిరి. అందు సవిస్తరంబుగా నేఁ దెలియం బలుకని
మద్ర రాజకన్యకా వృత్తాంతం బా మానిని పాంచాలికిం జెప్పిన విధంబు వినుము,
అని ఋకుండు పరీక్షిన్నరేంద్రున కిట్లనియె. 1078

సీ. పాంచాలితో మద్రపతిసుత యిట్లను సంగీతవిద్యా విశారదుండు
నారదుచేతి వీణాస్వనకలిత మై నట్టి గోవిందు కథామృతంబుఁ
చవిలి యేఁ గ్రోలి చిత్తము తన్మయత్వంబు నొంది మోదింపుచు నుండు నంత
దుహితృవత్సలుఁడు మద్గురుఁడు దా నది విని సదుపాయ మొక్కఁటి మదిఁదలంచి

తే. చదల నెబ్బంగి నై న గోచరము గాక
వారిమధ్యములో నభివ్యాప్తిఁ దోఁచు
మత్స్యయంత్రంబుఁ గల్పించి మనుజు లెంత
వారి కై నను దివ్య మోవంగ రాని. 1079

తే. ధనువుఁ బవిచండ నిష్ఠురాస్త్రంబు నచట
నంచితం బై న గంధ పుష్పాక్షితలను
బూజ గావించి యునిచి యే పురుషుఁడేని
నిద్ధబలమున నీ చాప మెక్కఁ వెట్టి. 1080

క. ఈ సాయకంబు నారిం, బోసి వెసఁ మత్స్యయంత్రముఁ ధరఁ గూలఁ
వేసిన శౌర్యధురీణుఁడు, నాసుత వరియించు నని జనంబులు వినఁగఁ. 1081

క. చాటించిన న వ్వార్తకుఁ, బాటించి ససంభ్రమములు బాణాసన మౌ
ర్వీ టంకార మహారవ, పాటిత శాత్రవులు బాహుబల [1]సామగ్రుల్. 1082

క. సుందరతనులు తదుత్సవ, సందర్శన కుతుకు లమిత సైన్యులు భూభృ
న్నందను లేతెంచిరి జన, నందిత యశ లగుచు మద్రనగరంబునకుఁ. 1083

క. చనుదెంచిన వారికి మ, జ్జనకుఁడు వివిధార్చనములు సమ్మతిఁ గావిం
చిన నా బాహుబలాఢ్యులు, ధనువుం జేరంగ నరిగి ధైర్యస్ఫూర్తిఁ. 1084

వ. ఇట్లు డగ్గఱి యద్ధనువుం గనుంగొని. 1085

ఉ. కొందఱు పూనలేక చనఁ గొందఱు పూని కదల్పలేక పో
గొంద ఱొకింత యెత్త నొక కొందఱు మోపిడలేక దక్కఁగా
గొంద ఱొకింత యెక్కిడుచుఁ గోరి నృపాలకు లిట్లు సిగ్గునుం
జెంది తలంగిపోవుచును [2]సీ యిట కేగుట నీతితప్పనఁ. 1086

1. సంపన్నుల్ (తం.వా.) 2. నిసీ.

వ. అట్టియెడ. 1087

క. భీముఁడు రాధేయుఁడు ను, ద్దామగతి న్నెక్కు ద్రోచి తగ న మ్మీనం
బేమఱక దిరుగుచుంటయు, దా మేమియు నెఱుఁగలేక తలఁగిన పిదపన్. 1088

క. అమరేంద్రతనయుఁ డ మ్మ,త్స్యము నేయ నుపాయ మెఱిఁగి తగ నేసియు మీ
నముఁ ద్రుంపలేక సిగ్గున, విముఖుండై చనియె నంత వికలుం డగుచున్, 1089

వ. ఇట్లు సకల రాజకుమారులుం దమతమ ప్రయత్నంబులు విఫలంబులైన, ముఖార
విందంబులు ముకుళింప,దైన్యంబున విన్ననై చూచుచున్న సమయంబున. 1090

చ. సరసిజపత్రలోచనుఁడు చాపము సజ్యముచేసి యుల్లస
చ్ఛర మరివోసి కార్ముకవిశారదుఁ డై యలవోకవోలె ఖే
చర మగు మీనముం దునిమె సత్వరతన్ సుర సిద్ధ సాధ్య ఖే
చర జయశబ్ద మొప్పఁ బెలుచన్ గురిసెన్ దివిఁ బుష్పవర్షముల్. 1091

వ. అ య్యవసరంబున, నేనుం బరితుష్టాంతరంగ నై, పరమానంద వికచ వదనార
వింద నగుచు, నిందిందిరసన్నిభంబు లగు చికురబృందంబులు విలస దళికఫల
కంబునం దళుకు లొలుకు ఘర్మజలకణంబులం గరంగు మృగమదతిలకంపు
టసలున మసలుకొనినం,గరకిసలయంబుననోసరింపుచు,మిసమిసమను మెఱుంగు
గములు గిరికొన నెఱిగొను వడవడ వడంక, నప్పుడు మందగమనంబున, 1092

చ. లలిత పదాబ్జ నూపుర కలధ్వనితో దరహాస చంద్రికా
కలిత కపోలపాలికలఁ గప్పు సువర్ణ వినూత్న రత్నకుం
డలరుచు లొప్పఁ గంకణ ఝణంకృతు లింపెసలార రంగభూ
తలమున కేగుదెంచి ముఖతామరసం బపు డెత్తి చూచుచున్. 1093

చ. నరపతులం గనుంగొని మనంబున వారిఁ దృణీకరించి ప
త్కరజలజాత దివ్య మణికాంచన మాలిక న మ్మురారి కం
ధరమున లీలమై నిడి పదంపడి నవ్య మధూకదామ మా
హరి కబరిం దగిల్చితి నయంబునఁ గన్నుల లజ్జ దేఱఁగన్. 1094

వ. అప్పుడు, 1095

చ. కొలఁదికి మీఱఁగా డమరు గోముఖ డిండిమ మడ్డు శంఖ కా
హళ మురళీ మృదంగ పణ వానకదుందుభి ఢక్క కాంస్య మ
ర్దళ మురజారజాది వివిధ ధ్వను లేపున భూనభోంతరం
బులఁ జెలఁగెన్ నటీ నటనముల్ దనరారె మనోహరాకృతిన్. 1096

వ. అంత. 1097

చ. అమరగణంబుఁ దోలి యురగారి సుధాకలశంబుఁ గొన్న చం
దమున సమస్త శత్రువసుధావరకోటిఁ దృణీకరించి య
క్కమలవిలోచనుండు ననుఁ గౌఁగిట నొప్పుగఁ జేర్చి సింహసం
క్రమణ మెలర్పఁ గొంచుఁ జనెఁ గాంచన చారురథంబు మీఁదికిఁ. 1098

వ. అట్లు రథారోహణంబు చేసిన, 1099

చ. తురగచతుష్కముఁ విమతదుర్దమ శూరతఁ బూన్చి దారుకుం
డరదము [1]రొప్ప శత్రునికరాంధ తమఃపటల ప్రచండ భా
స్కరరుచి నొప్పునట్టి నిజ కార్ముకయుక్త గుణప్రఘోష సం
భరిత దిగంతరుం డగుచుఁ బద్మదళాక్షుఁడు వోవుచుండఁగన్. 1100

వ. అట్టియెడ సకలరాజలోకంబును గృష్ణుని [2]విభవంబు చూపోపక, యసంఖ్యంబు
లగు మూఁకలు గట్టి,య మ్మహాత్ముని మాహాత్మ్యంబు దెలియలేక,దర్పాంధులై,
కణంగి. 1101

ఉ. భావభవ ప్రసూనశర బాధితమానసులై సమస్త ధా
త్రీవర నందనుల్ [3]బలువుఁ దెంపును బెంపును సొంపు నేర్పఁడఁ
దేవకిరీట రత్నరుచి దీపిత పాదసరోజుఁడైన రా
జీవదళాక్షుఁ దాఁకిరి విశృంఖలవృత్తి నతిప్రయత్నులై. 1102

వ. అంత, 1103

చ. సరసిజలోచనుండు నిజ శార్ఙ్గ శరాసన ముక్త హేమ పుం
ఖ రుచిర శాతసాయక నికాయములఁ రిపుకోటి నేసి సిం
ధురరిపు విక్రమ ప్రకటదోర్బలుఁడై విలసిల్లి యొత్తె దు
స్తరచలితాన్యసైన్యమును సజ్జనమాన్యముఁ బాంచజన్యముఁ. 1104

ఉ. ఆ తఱి భూరి బాహుబలు లైన విరోధినరేశ్వరుల్ మృగ
వ్రాతము లొక్క పెట్ట మృగరాజ కిశోరముపై నెదిర్చి న
[4]ట్లాతురు లై చతుర్విధ సమగ్ర బలంబులతోడఁ గూడి ని
ర్ధూతకళంకుఁ డైన నవతోయజనేత్రునిఁ జుట్టుముట్టినఁ. 1105

1. తొప్ప (తం. వా.) 2. విభవంబునకు (తం. వా.) 3. బలుపు (తం.వా.)
4. ట్లేతరులై ... సమిద్ధ (తం.వా.)

చ. అలిగి మురాంతకుండు కులిశాభ శరంబుల నూత్న రత్నకుం
డలములతో శిరంబులు రణ న్మణినూపురరాజితో, బదం
బులు, గటకాంగుళీయక విభూషణ చాపశరాలితోడ, జే
తులు నిల, గూల, గా విజయదోహలి యై తనుమాడె వెండియున్.
1106

క. హతశేషులు చొక్కాకుల, గతి, దూల నిశాత పవనకాండముల సము
ద్ధతి నేసి తోలి విజయో, న్నతు, డై నిజనగరి కేగె నగధరు, డంతన్. 1107

వ. అట్లు మహిత మంగళాలంకృతంబును, నతిమనోహర విభవాభిరామంబును నగు
ద్వారకానగరంబున కరుగుదెంచిన, మజ్జనకుండు ప్రియంబున, దోడన చనుదెంచి.

చ. రణిత వినూత్న రత్నరుచిర స్ఫుట నూపుర హార కర్ణభూ
షణ కటకాంగుళీయక లస త్పరిధాన కిరీట తల్ప వా
రణ రథ వాజి హేతినికరంబులనుం బరిచారికాతతిన్
బ్రణుత గుణోత్తరుండు నవపద్మదళాక్షున కిచ్చె నెమ్మితోన్. 1109

వ. ఇట్లు మహనీయ తేజోనిధి యైన మాధవ దయాపరిలబ్ధ నిఖిల వస్తువిస్తారుం
డయ్యును, నిజాధికార శుద్ధికొఱకు మరలం గన్యారత్నంబును, వినూత్న రత్న
వ్రాతంబును సమర్పించె, అని భూసుర గణంబులు వినుతింప, మా తండ్రి యైన
బృహత్సేనుండు (నన్నును సమస్త వస్తువులను) గృష్ణునకు సమర్పించి, క్రమం
బున సకల యాదవులను బూజించి, మరల నిజపురంబునకుం జనియె.

అధ్యాయము - ౮౪

అని చెప్పిన, గుంతియు, గాంధారియు, గృష్ణయు, నఖిల నృపాలకాంతా జనం
బులును, గోపికలుం దమతమ మనంబుల సర్వ భూతాంతర్యామియు, లీలామానుష
విగ్రహుండును, నైన పుండరీకాక్షు చరణారవింద స్మరణానంద పరవశ లై,
కృష్ణుం బ్రశంసించిరి. అంత,
1110

చ. బలవదరాతి మర్దనుల, బాండుర నీలనిభ ప్రభాంగులన్
గలిత నిజాననాంబుజ వికాస జితాంచిత పూర్ణచంద్ర మం
డలుల, బరేశులన్ నరవిడంబనులన్ గరుణాపయోధులన్
విలస దలంకరిష్ణుల నవీన సహిష్ణుల రామకృష్ణులన్. 1111

—: నారదాది ఋషులు శ్రీకృష్ణ దర్శనము చేసికొని వసుదేవునిచే
గ్రతువు చేయించుట :—

వ. సందర్శించు తలంపుల నందఱు, దమ హృదయారవిందంబులం బ్రేమంబు
సందడి గొన, నప్పుడు,
1112

ఉ. ధీరమతిఁ ద్విత త్రితక దేవల సాత్యవతేయ కణ్వులఁ
నారద గౌతమ చ్యవన నాకుజ గార్గ్య వసిష్ఠ గాల వాం
గీరస కశ్య పాసిత సుకీర్తి మృకండుజ కుంభసంభ వాం
గీరులు యాజ్ఞవల్క్య మృగశృంగ ముఖాఖిల తాపసోత్తముల్. 1113

వ. చనుదెంచిన, కృష్ణుండు వారలకుఁ బ్రత్యుత్థానంబు లాచరించి, వివిధార్చనలు గావించి, యిట్లనియె, 1114

సీ. సన్మునీశ్వరులార! జన్మభాక్కుల మైన మాకు ని చ్చోట సమ్మతిని దేవ
నికర [1]దుష్ప్రాపులు నిరుపమ యోగీంద్రు లైన మీ దర్శనం బబ్బెఁ గాదె
ధృతి మందభాగ్య లింద్రియ పరతంత్రులు నయిన మూఢాత్ముల కనఘులార!
భవదీయ దర్శన స్పర్శన చింతన పాదార్చనలు దుర్లభంబు లయ్యు

తే. నేఁడు మా కిట సులభ మై నెగడె గాదె
జగతిపైఁ దీర్థభూతులు సాధుమతులు
మిమ్ము దర్శించుటయు చాలు నెమ్మితోడ
వేఱె తీర్థంబు లవనిపై వెదకనేల. 1115

వ. అదియునుం గాక, యుదకమయంబు లైన తీర్థంబులును, మృ చ్ఛిలా మయంబు లైన దేవగణంబులును, దీర్థదేవతా రూపంబులు గాకుండుట లేదు, అయిన, నవి చిరకాల సేవనార్చనలం గాని పావనంబు నేయవు. సత్పురుషులు దర్శన మాత్రంబునం బావనంబు నేయుదురు. అని, వెండియు, 1116

సీ. ఆదిత్య చంద్రాగ్ని మేదినీ తారాంబు మారుతాకాశ వాఙ్మనము లోలిఁ
బరికింపఁ దత్తదుపాసనంబులఁ[2]బునీతములు చేయఁగ సమర్థములు గావు
సకలార్థ గోచర జ్ఞానంబు గల మహాత్మకులు[3]ముహూర్తమాత్రమున సేవఁ
జేసి పావనములు నేయుదు రదియు నట్లుండె ధాతుత్రయయుక్త మైన

తే. కాయమం దాత్మబుద్ధియుఁ గామినీ కు
మారులందు స్వకీయాభిమానములునుఁ
దివిరి జలమునఁ దీర్థబుద్ధియునుఁ జేయు
నట్టి మూఢుండు పశుమార్గుఁ డనఁగ బరఁగు, 1117

వ. అని,యి ట్వి ధంబునఁ గృష్ణుం డాడిన, సాభిప్రాయంబు లగు వాక్యంబులు విని, య మ్మునీంద్రులు విభ్రాంత హృదయు లై యూరకుండి, ముహూర్త

1. దృష్టాత్ములు(తం.వా.)2.ఁబూని-తపములచే(హ.)3. తారుముహూర్తమాత్రసేవఁజేసి(తం.వా.)

మాత్రంబున క మ్మహాత్ముని యనుగ్రహంబు వడసి, మందస్మిత ముఖు లై, యప్పుండరీకాక్షున కి ట్లనిరి. దేవా! నెమునుం దత్త్వవిదుత్తము లైన బ్రహ్మరుద్రాదులును, భవదీయ మాయా విమోహితుల మై యుందుము. నిగూఢం బై న నీ యిచ్ఛచేత మమ్ము ననుగ్రహించితివి, భవదీయ చరిత్రంబులు విచిత్రంబులు. ఇ మ్మేదిని యొక్కటియయ్యును బహూరూపంబులఁ గానంబడు విధంబున, నీవును మొదలన్ గారణ రూపంబున నేకం బయ్యును, ననేక రూపం బులు గైకొని, జగ దుత్పత్తి స్థితిలయంబులకు హేతుభూతం బన నద్భుత కర్మం బులం దగిలి, లీలావతారంబులు గైకొని, దుష్టజన నిగ్రహంబును, శిష్టజనరక్ష ణంబును, గావించుచుందువు. అదియునుం గాక, వర్ణాశ్రమ ధర్మంబు లంగీక రించి, పురుషరూపంబున వేదమార్గంబు విదితంబు నేసిన బ్రహ్మరూపివి. తప స్స్వాధ్యాయ నియమంబులచేత నీ హృదయంబు పరిశుద్ధంబు గావున, బ్రహ్మ స్వరూపంబు లై న వేదంబులందు వ్యక్తావ్యక్త స్వరూపంబు లేర్పడఁగా నుందువు. కావున బ్రాహ్మణకులంబునెల్ల బ్రహ్మకులాగ్రణి వై రక్షించిన మహానుభావుం డవు. [1]మాయాతీతుండ వై న నిన్నును, నీ భూపాల వర్గంబును, నేము దర్శింపం గంటిమి. మా జన్మ విద్యా తపో మహిమలును [2]సాఫల్యంబు లయ్యె. నీకు నమస్కరించెదము. అని,బహువిధంబుల గృష్ణు నభినందించి, య మ్మురాంతకుచేత నామంత్రణంబులువడసి, తమతమ నివాసంబులకుం బోవం దలంచు నవసరంబున.

సీ. అ మ్మునీశ్వరులకు నానకదుందుభి యతిభక్తి వందనం బాచరించి
తాపసో త్తములార! ధర్మతత్త్వజ్ఞులు మన్నించి వినుఁడు మా విన్నపంబు
సత్కర్మ వితతిచే సంచిత కర్మచయంబు వాపెడు నుపాయంబు నాకు
ఘన దయామతిఁ జెప్పుఁడనిన,న మ్మునివరుల్ భూవరుల్ విన వసుదేవుఁ జూచి

తే. యెలమిఁ బలికిరి నిఖిలయజ్ఞేశుఁ డయిన
కమలలోచనుఁ గూర్చి యాగములు సేయు
కర్మమునఁ బాయు నెట్టి దుష్కర్మ మైన
నిదియ ధర్మంబుగాఁగ నీ మదిఁ తలంపు. 1119

వ. అదియునుం గాక. 1120

క. దేవర్షి [3]పితృ ఋణమ్ములు, భూవర మఖ వేదపాఠ పుత్రులచేతఁ
వావిరి నీఁగని పురుషుఁడు, పోవు నధోలోకమునకుఁ బుణ్యచ్యుతుఁ డై. 1121

వ. అ ట్లగుటంజేసి నీవును, 1122

1. మాయా జవనికాంతరితుండ వై న నిన్నును (తం.వా.) 2. సఫలంబులయ్యె (తం.వా.)
3. పితృజఋణములు (హ.)

క. వర తన యాధ్యయనంబుల, దరియించితి ఋణయుగంబు దడయక ధరణీ
వరదేవ ఋణము సవనా, చరణుడ వై యీగు టొప్పు సమ్మతితోడన్.

క. అనవుడు న వ్యసుదేవుడు, మునివరులకు ననియె వినయమున మీరలు చె
ప్పినయట్లు మఖము నేనెద, దినకరనిభులార మీర దీర్పగవలయున్. 1124

వ. అని యభ్యర్థించి, య మ్మునీంద్రుల యాజకులంగా వరించి, య ప్పుణ్యతీ
ర్థోపాంతంబున మహేంద్రామిత వైభవంబున, నష్టాదశ భార్యాసమేతుం డై,
దీక్ష గైకొని, య మ్మహాధ్వరంబు వేదోపదిష్టవిధిం బరిసమాప్తించి ఋత్వి
జ్నికాయంబుల బహుదక్షిణలం దనిపి, భార్యాసమేతుం డై, యవభృథస్నానం
బాచరించి, వివిధ రత్న మణిమయ భూషణ విచిత్రాంబర సురభి కుసుమానులేప
నంబులు ధరియించి, నిఖిల భూదేవ ముని బంధు రాజలోకంబుల నుచిత సత్కా
రంబులఁ బ్రీతులఁ గావించిన, వారును గృష్ణానుమతి నాత్మనివాసంబులకుం
జనిరి. అందు, 1125

ఉ. ఆ తఱి నుగ్రసేన వసుధాధిప పంకజనాభ ముష్టికా
రాతులు దమ్మ నర్థి మధుర ప్రియభాషల నిల్వ వేడినన్
గౌతుక మాత్మలన్ వెలయఁగా వసియించిరి గోపగోపికా
వ్రాతముతోడ నచ్చట ధరావర నందయశోద లిమ్ములన్. 1126

క. హరి నయముల హరి ప్రియముల, హరి మధురాలాపములను హరి కథల మనో
హరలీలఁ దగిలి నందుఁడు, నిరుపమగతి నచట మూఁడునెల లుండె నృపా! 1127

చ. జలరుహలోచనాది యదుసత్తము లందఱు నన్నిభంగులన్
గలిత విభూషణాంబర నికాయము లిచ్చి బహూకరించి వీ
డ్కొలిపిన నందముఖ్యులు ముకుందపదాబ్జ మరందపాన స
ల్లలిత నిజాత్మ షట్పదములన్ మరలింపుచు నెట్టకేలకున్.

వ. చని చని, 1129

ఆ. మరలి మరలి కృష్ణ! మాధవ! గోవింద!
పద్మనాభ! భక్తపారిజాత!
దేవదేవ! యనుచుఁ దివిరి చూచుచు మథు
రాభిముఖ్య లగుచు నరిగి రంత. 1130

క. క్రమమున నచ్చటఁ బ్రావృట్, సమయం బగుటయును బంధుజన యాదవ వ
ర్గము లోలిఁ గొలువ సురగుణ, నమితులు బలకృష్ణ లాత్మ నగరంబునకున్.

వ. వచ్చి, సుఖంబున నుండునంత. 1132

అధ్యాయము - ౯౫

—: శ్రీకృష్ణబలభద్రులు మ్మతులయిన తమ సహోదరుల దెచ్చి దేవకీదేవికి గనబఱచుట :—

సీ. అవనీశ! యొక్కనా! డానకదుందుభి భార్య పద్మాక్షుండు బలుడు దొల్లి
శరధిలో జొచ్చిన గురు తనూభవునిని మరలంగ దెచ్చిన మహిమ లెల్ల
జనములు దమలోన సన్నుతుల్ సేయంగ విని తనసుతులు దుర్వృత్తు లైన
కంసుచే నిహతు లై కాలునిపురి నున్నవారి నందఱ జూడ గోరి కృష్ణ

తే. బలులకడ కేగి కన్నుల బాష్పకణము
లొలుక నో రామ! రామ! నిత్యాన్న తాత్మ!
పరమ పావనమూ ర్తి! యో మురవిభేది!
యిందిరానాథ! యోగీశ్వరేశ! కృష్ణ! 1133

క. ముర కంస చైద్య పౌండ్రక, నరక జరాతనయ యవన నరనాయకులన్
దురితాత్ములఁ బొరిగొని భూ, భర ముడిపినయట్టి మేటిబలులు దలంపన్. 1134

ఆ. జనన వృద్ధి విలయసంగతి నిఖిలంబు
బొందఁజేయఁ బరమపురుషులార!
మీకు లీల లౌట మీ రని నమ్మిన
దాన నేను వినుఁ డుదారులార! 1135

వ. అని యనేకభంగుల వినుతింపుచు ని ట్లనియె. మీరలు మహానుభావులరు. మీరు తొల్లి యనేకకాలంబు చనినక్రిందట,మృతుండై,దండధరు మందిరంబున నున్న గురుకుమారుని మీ మహాప్రభావంబులు లోకంబులఁ బరిపూర్ణంబు లై ప్రకాశింప, న క్కాలుని చెంతనుండి మగుడం దెచ్చి, గురుదక్షిణగా నొసంగితిరి. అవ్విధంబునం గంసునిచేత హతు లైన మత్పుత్రుల నందఱ మరలం దెచ్చి నా మనంబున నున్న దుఃఖంబు నివారింపవలయు. అని దేవకీదేవి ప్రార్థించినం, దమ తల్లి యాడిన మృదువాక్యంబు లత్యాదరంబున నాదరించి, యప్పు డబ్బల కృష్ణులు తమ యోగమాయా మాహాత్మ్యంబున సుతలంబునకుఁ జనిరి.అట్టి యెడ.1136

మ. కనియెఁ దానవుఁ డింద్రసేనుఁడు దశ స్కంజాక్షులఁ దక్షులఁ
ఘనసారాంబుదవర్ణులఁ నిఖిల లోకై క ప్రభాపూర్ణులఁ
దనరారఁ హలచక్రపాణులను భక్తత్రాణులఁ నిత్యశో
భన వర్ధిష్ణుల రామకృష్ణుల జయ భ్రాజిష్ణులఁ జిష్ణులఁ. 1137

చ. కని హితకోటితో నెదురుగాఁ జనుదెంచి మనోనురాగ సం
జనిత కుతూహలుం డగుచుఁ జాఁగిలి మ్రొక్కి సమగ్ర కాంచనా
సనముల నుంచి తచ్చరణ సారససేచన సర్వలోక పా
వన సలిలంబు లౌదల ధ్రువంబుగఁ దాల్చి సుభక్తియుక్తుఁ డై. 1138

సీ. సురభి కాలాగరు హరిచంద నై లాది ధూపంబు లా విశ్వరూపకులకుఁ
గాంచనపాత్ర సంగత రత్న కర్పూర దీపంబు లా జగద్దీపకులకుఁ
బాయసాపూ పాన్న పక్వఫలాది నై వేద్యంబు లా వేదవేద్యులకును
దనరు వినూత్న రత్నప్రభా భాసితాభరణంబు లా దైత్యహరణులకును

తే. మిలమిలని మంచుతోఁ బొలుపలరు బహు వి
ధాంబరంబుల నీల పీతాంబరులకు
సలలిత కుసుమమాలికా మలయజాను
లేపనంబులు భూరి నిర్లేపులకును. 1139

వ. సమర్పించి, య ప్పుండరీకాక్షుని చరణారవిందంబు లొత్తుచు, నానంద బాష్ప పూరంబు తోరంబుగా రోమాంచ కంచుకిత శరీరుం డగుచుం, దన కరకమలం బులు ఫాలభాగంబునం గదియించి, యి ట్లని స్తుతియించె. 1140

ఉ. ధీయుతుఁ డై నమో భగవతే హరయే పరమాత్మనే ముకుం
దాయ సమస్త భక్తవరదాయ నమః పురుషోత్తమాయ కృ
ష్ణాయ మునీంద్రవంద్య చరణాయ సురారి హరాయ సాంఖ్యయో
గాయ వినీలభాస్వ దలకాయ రథాంగధరాయ వేధసే. 1141

వ. అని యభినుతించి యి ట్లనియె. 1142

ఉ. రాజస తామసాత్ములకు రాదు గదా నినుఁ గాన నవ్యపం
కేజ దళాయతాక్ష! మునిగేయ పవిత్రచరిత్ర! విస్ఫుర
ద్రాజకళాధరాజ సురరాజ ముఖామర మౌళిరత్న వి
భ్రాజిత పాదపీఠ! భవబంధ విమోచన! పద్మలోచనా! 1143

మ. మది నూహింపఁగ యోగివర్యులు భవన్మాయాలతా బద్ధులై
యిద మిత్థం బనలేరు [1]తామసుల మై యేపారు మాబోఁటి దు
ర్మదు లేరీతి నెఱుంగఁ బోలుదురు [2]సమ్యగ్జ్ఞాన ధీయుక్తి నీ
పదముల్ చేరెడిత్రోవఁ జూపి భవకూపంబుఁ దరింపింపవే. 1144

1. తామసధృతిన్నేపారు (హ.) 2. సమ్యగ్జ్ఞాన (తం.వా.)

ఉ. వైరముచేతఁ జేదినృపవర్గము కామముచేత గోపికల్
మీటినభక్తి నాశ్రితులు మిమ్ము నహర్నిశముఁ మనంబులఁ
దారఁగ నీక రూప గుణ తత్పరు లై మిముఁ బొందుకై వడిఁ
భూరి వివేక సత్త్వగుణముల్ గల దేవత లంద నేర్తురే. 1145

క. కాన భవత్పద పద్మ, ధ్యానంబునఁ గాని శాస్త్రతత్త్వంబులచేఁ
గానరు శ్రుతి సంవేద్యము, నైన భవత్పదము చిన్మయాకార! హరీ! 1146

వ. దేవా! యేనరుం డైన నేమి, శ్రద్ధాగరిష్ఠ చిత్తుం డై, మిమ్ము సేవించునట్టి మహాత్ముండు విధిచోదితం బైన ప్రమాణంబువలన విముక్తుం డై వర్తించును. అట్లు గావున యోగీశ్వరుండ వైన నీ వీశితవ్యుల మైన మమ్ము నిష్పాపులం జేయుము. అని నుతియించి, మఱియు నిట్లనియె. 1147

మత్తకోకిల. కంటిఁ గంటి భవాబ్ధి దాఁటగఁ గంటి ముక్తి నిధానముఁ
కంటి నీ కరుణావలోకము [1]గంటి పాపము వీడ ము
క్కంటి తామరచూలులం బొడఁగాన నట్టి మహాత్మ! నా
యింటికిం జనుదెంచి తీశ్వర! యేఁ గృతార్థతఁ బొందితిఁ. 1148

వ. దేవా! యేను భవద్దాసుండ. ఏది పంచినం జేయుదు. ఇచ్చటికి మీరలు విజయంబు చేసిన కార్యం బానతీయవలయు. అని, కరంబులు మొగిచి, విన్నవించినం బుండరీకాక్షుం డతని వాక్యంబులకు సంతసిల్లి, యిట్లనియె. 1149

సీ. బలిదైత్య! విను మున్ను ప్రథమయుగంబున నా మరీచికి భార్య యైన వర్ష
యను నింతివలన నందను లార్వు రుద్భవ మైరి వా రొక్కనాఁ డబ్జభవుఁడు
తన పుత్రిపై మోహమునఁ గూడి రతికేళి యొనరింప [2]వీరు నవ్వుటయుఁ గ్రోధ
మంది యాసురయోనియందుఁ బుట్టుం డని ఘనశాప మిచ్చె న వ్వనజజుండు

తే. తన్నిమిత్తమునను వారు తగిలి హేమ
కశిపునకుఁ బుట్టి రంత [3]నాకౌకసార్థ
మొదవ వీరలఁ దెచ్చి య య్యోగమాయ
యడరి దేవకి గర్భంబునందుఁ జొనుప. 1150

క. దొరఁకొని కంసుఁడు దోడ్తోఁ బొరిగొనెఁ దత్పుత్ర శోకమునఁ దనచిత్తం
బెరియఁగ దేవకి వారల, దరిసింపఁగఁ గోరి పనుపఁ దగ ననురేంద్రా! 1151

1. రూపము వీడ (హ.) 2. మీఱి (తం.వా.) 3. నాకౌకసులకు నొదవ (వా.)

క. వచ్చితిమి వారఁ గ్రమ్మఱఁ, దెచ్చెద మని తల్లి కోర్కెఁ దీర్పఁగ నిపు డే
మిచ్చటికి నీకడం బొర, పొచ్చెము లేకున్నవారె పో వీ రనఘా!

క. వీరలఁ దోకొని యిపు డే, ధారుణి కి న్నేగి జనని తాపము వాపఁ
వీరలు శాపం బంతటఁ, దీఱి మదీయ ప్రసాద ధీయుతు లగుచుఁ. 1153

క. పొలుపుగ సుగతిం బొందఁగఁ, గల రని హరి యానతిచ్చి కరుణాన్వితుఁ డై
బలిచే ననుమతిఁ గొని వా,రలఁ దోకొని వచ్చె ని ద్ధరామండలికిఁ. 1154

వ. అట్లు వారలం దెచ్చి యి ట్లనియె. 1155

క. కనుఁగొనుము వీరి నీ నం, దను లని జనయిత్రికడ ముదంబున వారి
న్నునిచిన న ద్దేవకియును, ఘనపుత్ర స్నేహమోహ కలితాత్మక యై. 1156

క. చన్నులు దిగ్గనఁ జేఁపఁగఁ, గన్నుల నానంద బాష్పకణములు దొరఁగన్
గ్రన్నన గౌఁగిట నిడి ననుఁ, గన్నన్నలు వచ్చిరనుచుఁ గౌతుక మొప్పన్. 1157

వ. అట్లు కౌఁగిటం జేర్చి, నిజాంకపీఠంబున నునిచి, శిరంబులు మూర్కొని, చుబుకం
బులు పుణుకుచుం, బ్రేమాతిశయంబున మేనం బులక లొలయం జన్నిచ్చిన,
వారును వైష్ణవమాయా మోహితు లై, స్తన్యపానంబు సేయుచు, భగవంతుం
డైన రథాంగపాణి యంగసంగమంబున విగతకల్మషు లై, విరించి శాపసాగరంబు
హరి దయాకటాక్షం బను నావచేతం దరియించి, నిజస్వరూపంబులు ధరియించి,
గృష్ణునకుఁ, దల్లిదండ్రులకు వందనం బాచరించి, గగనపథంబున నిజస్థానం
బున కరిగిరి. అంత దేవకీదేవి తన మనంబున. 1158

క. చచ్చిన బాలురఁ గ్రమ్మఱఁ, దెచ్చుట గడుఁ జిత్ర మనుచు దేవకి మదిలో
నచ్చెరువడి యది యంతయు, నచ్చపు హరి మాయ గాక యని తలఁచె నృపా!

క. పరమాత్ముఁ డఖిలజగ దీ, శ్వరుఁ డగు కృష్ణుండు సేయు సత్కృత్యంబుల్
పరికింప నెన్నఁ బెక్కులు, ధరణీవర! యనిన రాజు తా మునికనియెఁ. 1160

అధ్యాయము — ౮౬

—: సుభద్రా పరిణయము :—

సీ. మునినాథ! పార్థుండు వనజనాభుని సహోదరి సుభద్రను నేవిధమునఁ బెండ్లి
యయ్యె నా విధమంత నొయ్యనఁ గ్రమముతోఁ దెలియంగ నెఱిఁగింపు ధీవిశాల!
యనవుడు నా వ్యాసతనయుఁ డాతనిఁ జూచి వినవయ్య నృప! దేవవిభుని సుతుఁడు
మును దీర్థయాత్రాసముత్సుకుం డగుచును రమణఁబ్రభాసతీర్థమున నుండి

తే. యా తలోదరితోడి నెయ్యంబు కలిమిఁ
జూడఁగోరుచు రాముండు సుందరాంగిఁ
గౌరవేంద్రున కీ సమకట్టె ననుచుఁ
దనకు నెఱుఁగ రా నా పురందరసుతుండు. 1161

వ. అట్లు సుభద్రాదర్శనోత్సాహంబు దన మనంబున సందడిగొనం, ద్రిదండివేషంబు ధరియించి, ద్వారకాపురంబునకుం జనుదెంచి, య ప్పౌరజనంబులు భక్తి స్నేహం బుల ననిశంబుఁ బూజింపఁ, దన మనోరథసిద్ధి యగు నంతకుం గనిపెట్టుకొని, వానకాలంబు చనునంతకు న ప్పట్టణంబున నుండు సమయంబున, 1162

క. రాముఁడు తత్కపటాకృతిఁ, దా మదిఁ దెలియంగలేక తగ నొకనాఁ డా
భూమీవరతాపసుఁ బో, రామిం గని యాత్మమందిరమునకుఁ దెచ్చెఁ. 1163

ఆ. తెచ్చి భిక్షసేయ దేవేంద్రతనయుండు
కుడుచుచుండి యచటఁ గోరి మెలఁగు
నసమబాణు మోహనాస్త్రంబు కైవడి
వీరమోహి నన విహారలీల. 1164

వ. సుభద్ర విహరింపుచున్న సమయంబున. 1165

చ. జలరుహపత్రనేత్రు ననుసంభవ చారు వధూలలాను స
ల్లలిత విహార విభ్రమ విలాసము లాత్మకు విందుసేయ న
బ్బలరిపునందనుండు గని భావజసాయక బాధ్యమాన వి
హ్వల హృదయాబ్జుఁ డై నిలిపె నత్తరుణీమణియందుఁ జిత్తమునఁ. 1166

ఉ. ఆ తరుణీశిరోమణియు నర్జును నర్జున చారుకీర్తి వి
ఖ్యాతుని నింద్రనందను నకల్మషమానసుఁ గామినీ మనో
జాతునిఁ జూచి పుష్పధరసాయక జర్జరితాంతరంగ యై
భీతిలియుండె సిగ్గు ముఱిపెంబును మోహము దేఱు చూపులన్, 1167

వ. అట్లా నృపసత్తమ మత్తకాశిను లొండొరుల చిత్తంబులు చిత్తజాయత్తంబు లై, కోర్కెలు తత్తఱింపం, దాల్మిలు వీడి, సిగ్గునం జిట్టుముట్టాడుచున్న యంత, నొక్కనాఁడు దేవతామహోత్సవ నిమిత్తంబున నత్తలోదరి పురంబు వెలుపలికి నరుగుదెంచిన, నర్జునుండును, కృష్ణ వసుదేవ దేవకీదేవుల యనుమతంబు వడసి, తానునుం దోడన చని, యప్పుడు, 1168

సీ. సాంద్ర శరచ్చంద్ర చంద్రికాస్ఫూర్తిచే రాజిల్లు పూర్ణిమా రజనివోలెఁ
బూర్ణేందుబింబావతీర్ణ మై యిలమీఁద భాసిల్లు హరిణశాబకమువోలెఁ
సులలిత మేఘమండలమును నెడఁబాసి వసుధఁ గ్రుమ్మరు తటిద్వల్లివోలె
మాణిక్యరచిత సన్మహిత చైతన్యంబుఁ బొందిన పుత్తడిబొమ్మవోలె

తే. లలిత విభ్రమ రుచికళా లక్షణములు
పొసఁగ రూపైన శృంగారరసమువోలె
నర్థిఁ జరియించుచున్న పద్మాయతాక్షిఁ
బ్రకట సద్గుణభద్ర సుభద్రఁ జూచి. 1169

వ. అప్పుడు డాయంజని, యరదంబు పై నిడికొని పోవుచుండఁ గనుంగొని, యదు బలంబులు మదంబున నంటఁదాఁకిన, నప్పుడ య్యాఖండలనందనుండు, ప్రచండ గాండీవ కోదండ నిర్ముక్త కాండంబులం దూలించి, యఖండ బాహాదండ విజయ ప్రకాండుం డై, ఖాండవప్రస్థపురంబు కరిగె. అట బలభద్రుం డ వ్వార్త విని, విలయసమయ సమీరసఖుని కైవడిం, బటు రోషభీషణాకారుం డై, క్రోధించినం గని, కృష్ణుఁడు మొదలయిన బంధుజనంబు లతని చరణంబులకుం బ్రణమిల్లి, మృదుమధుర భాషణంబుల ననునయించి, యొడంబడునట్లు నాడిన నతఁడును, సంతుష్టుం డై, మనంబునఁ గలంకడేఁ యప్పుడు. 1170

క. కరులన్ దేరుల నుత్తమ, హరులన్ మణిహేమ భూషణాంబర భృత్యో
త్కర దాసికాజనంబుల, [1]నరణముఁ దగ నిచ్చి పంపె ననుజకుఁ బ్రీతిన్. 1171

వ. ఇట్లు కృష్ణున కభిమతముగా నర్జునసుభద్రల కరణం బిచ్చి, పంపె. అని చెప్పి, యోగీంద్రుండు మఱియు ని ట్లనియె. 1172

—:శ్రీకృష్ణుఁడు ఋషిసమేతుఁ డై మిథిలానగరమునకుఁ బోవుట:—

సీ. నరనాథ! విను భువనప్రసిద్ధంబుగ దీపించునట్టి విదేహదేశ
మందు భూకాంతకు నాననదర్పణం బనఁ దనర్చిన మిథి లను పురమునఁ
గలఁడు శ్రీహరి పాదకంజాత భక్తుండు గళిత రాగాది వికారుఁ డమల
చరితుఁ డక్రోధుండు శాంతుండు నిగమార్థ కోవిదుం డగు శ్రుతదేవుఁ డనెడి

తే. [2]భూసురో త్తముఁ డొకఁ డనిచ్ఛాసమాగ
తంబు [3]తుష మైన హేమశై లంబు గాఁగఁ
దలఁచి పరితోష మందుచుఁ దగ గృహస్థ
ధర్మమున నుండి సముచితకర్మఁ డగుచు. 1173

1. అరణంబుగ (తం.వా.) 2. భూసురో త్తముఁ డన యదృచ్ఛా (హ.) 3. ఋణమైన (త.ప.)

ఉ. ఆ పురి నేలువాఁడు బహుళాశ్వుఁడు నా నుతి కెక్కినట్టి ధా
త్రీపతి యా ధరామరుని రీతిని నిష్కలుషాంతరంగుఁ డై
యే పనులందు ధర్మగతి నేమఱ కర్థిఁ జరించుచుండె ల
క్ష్మీపతి వారిపై గరుణఁజేసి ప్రసన్న ముఖాంబుజాతుఁ డై. 1174

వ. ఆట్లు కృష్ణుండు వారలం జూచువేడ్క నిజస్యందనారూఢుం డై, నారద వామ
దే వాత్రి కృష్ణ రా మాసితారుణ దివిజగురు కణ్వమైత్రేయ చ్యవనులు, నేనును
మొదలయిన మును లనుగమింపం జనుచుఁ, దత్తద్దేశనివాసు లగు నానర్తక ధన్య
కురు జాంగల వంగ మత్స్య పాంచాల కుంతి మధు కేకయ కోసలాది భూవరులు,
వివిధ వస్తుప్రచయంబులుఁ గానుక లిచ్చి సేవింప, గ్రహమధ్యగతుం డై దీపించు
సూర్యునింబోలి, య ప్పుండరీకాక్షుండు మందస్మిత వదనారవిందుం డగుచు
వారలం గరుణార్ద్రదృష్టిం జూచి, యోగక్షేమంబు లరసి, సాదరం బగు భాషణం
బుల నాదరింపుచుం, గతిపయ ప్రయాణంబులం జని, విదేహనగరంబు డాయు
టయు, నా బహుళాశ్వుం డమ్మాధవు రాక విని, మనంబున హర్షింపుచు, వివిధ
పదార్థంబులు గానుకలుగఁ గొని, తానును, శ్రుతదేవుం డను మహీసురుండును,
నెదురుగాఁ జనుదెంచి, యప్పుడు, 1175

ఉ. ఆ మునికోటికిన్ వినయ మారఁగ వందన మాచరించి యా
తామరసాభలోచనుఁ డుదారచరిత్రుఁడు పాపగోత్ర సు
త్రాముఁడు భక్తలోక శుభదాయకుఁ డైన రమేశు సద్గుణ
స్తోముని పాదపద్మములు సోకఁగ మ్రొక్కి వినమ్రుఁ డై తగన్. 1176

చ. కరములు మోడ్చి యో పరమకారుణికోత్తమ! నీవు నీ మునీ
శ్వరులును మద్గృహంబునకు వచ్చి మముఁ గృపచేసి యిచ్చటన్
గర మనురక్తిఁ బూజనలు గైకొనుఁ డంచు నుతించి వేఁడ నా
హరి మనమందు [1]వారి వినయంబుల [2]కెంతో ప్రమోద మందుచున్. 1177

చ. తిరముగ వారి యిష్టములు దీర్పఁదలంచి మురాసురారి యొం
డొరుల కెఱుంగకుండ మునియూథముఁ దానును నేగె వారి మం
దిరముల కేకకాలమున ధీరత నా ధరణీవరుండు వా
రిరుహదళాయతాక్షు మునిబృందములం గనకాసనంబులన్. 1178

1. వావిరి ప్రియంబుల (హ.) 2. కెంతఁ బ్రమోద (హ.తం.వా.)

సీ. కూర్చుండ నియమించి కొమరారు కాంచన కలధౌత కలశోదకములచేత
బాదముల్ గడిగి తత్పావన జలములు దానును సతియు బాంధవజనంబు
గర మర్థి నిజమస్తకంబుల ధరియించి వివిధార్చనములు సద్విధి నొనర్చి
మణిభూషణాంబర మాల్యానులేపన రాజిత ధూపనీరాజనములు

తే. భక్తి గావించి పరిమృష్ట బహువిధాన్న
పాయసాపూప పరిపక్వ ఫలము లోలి
నారగింపఁగఁజేసి కర్పూరమిళిత
లలిత తాంబూలములు నెయ్య మలర నొసఁగె. 1179

వ. ఇట్లు సమర్పించిన యనంతరంబ,య మ్మిథిలేశ్వరుం డయిన జనకుండు పరమానందంబు నొంది, 1180

చ. హరి పదద్మపద్మయుగ్మము నిజాంకతలంబునఁ జేర్చి యొత్తుచుం
బురుషవరేణ్య! యీ నిఖిలభూతగణావళి యాత్మలందు సు
స్థిరమతిఁ గర్మసాక్షివి సుధీవర! నీ పదభక్తకోటితో
నరయ [1]రమాహినాథ చతురాస్యులుఁ బోల [2]రటందు వెప్పుడుఁ. 1181

వ. అట్టి లోకవిదితం బైన భవద్వాక్యంబు నిక్కంబుగా భవదీయ పాదారవిందంబులందు నొకానొకవేళ లేశమాత్రధ్యానంబు గల నాగృహంబున కకించనుండ నని చిత్తంబునం దలంపక, భక్తవాత్సల్యుండ వగుటంజేసి విజయము చేసితివి. భవత్పాదపంకేరుహ ధ్యానసేవారతిం దగిలిన మహాత్ములు త్వద్ధ్యానంబులు వదలంజాలుదురే?నిరంతరంబునుశాంతచిత్తులై,నిష్కించనులై,యోగీంద్రులై,నీవలనం గోరిక గల వారలకు నిన్నైన నిత్తువుగదా! అని వెండియు ని ట్లనియె. 1182

తే. కృష్ణ! పరమాత్మ! యదుకుల క్షీరవార్ధి
పూర్ణచంద్రమ! దేవకీపుత్ర! సుజన
వినుత! నారాయణాచ్యుత! వేదవేద్య!
భక్తజనపోష పరితోష! పరమపురుష! 1183

ఉ. శ్రీపురుషోత్తమాఖ్య! యదుసింహకిశోరక! భక్తలోకర
క్షా పరతంత్ర! నీవు మునిసంఘముఁ గొన్ని దినంబు లుండవే
నీ పదపద్మరేణువులు నెమ్మి మదీయగృహంబు సోఁకినఁ
దాపసవంద్య! యే నపుడు ధన్యుఁడ నయ్యెదఁ గాదె మాధవా! 1184

1. రమాధినాథ (హ.); ఉమాధినాథ (తం.వా.) 2. రటందు రెప్పుడుఁ (హ.)

వ. అని యభ్యర్థించినం బ్రసన్నుం డై, య ప్పుండరీకాక్షుండు నిజకుల ప్రదీపకుం డయిన జనకచక్రవర్తిం గరుణించి, య మ్మిథిలానగరంబునం బౌరజనంబులకు నున్నత శోభనంబులు గావించుచుం, గొన్ని దినంబు లుండె. అంత, 1185

మ. శ్రుతదేవుండును మోది యై మునిజన స్తోమంబుతో నిందిరా
పతిఁ దోకొంచు నిజాలయంబునకు వొప్ప న్నేగి యచ్చోట స
మ్మతి దర్భాస్తరణంబుల న్మునిచి సమ్యక్ జ్ఞానపారీణుఁ డై
సతియుం దానుఁ బదాబ్జముల్ గడిగి చంచద్భక్తిఁ దత్తోయముల్. 1186

చ. శిరములఁ దాల్చి నవ్య తులసీదళదామ కుశ ప్రసూన వి
స్ఫుర దరవిందమాలికలఁ బూజ యొనర్చి గృహాంధకూప సం
చరణుఁడ నైన నాకడకుఁ జక్రి దనంతనె వచ్చినట్టి సు
స్థిరమతి నే తపంబు మును చేసితి నంచును సంతసిల్లుచున్. 1187

తే. మఱియుఁ దత్పాదతీర్థంబు మందిరమునఁ
గలయఁ జిలికించి సంప్రీతి గడలు కొనఁగఁ
బత్ర ఫల పుష్ప తోయముల్ భక్తి నొసఁగి
హరి మురాంతక మూర్తి నిజాత్మ నిలిపి. 1188

తే. మానితంబుగ విశ్వనిధానమూర్తి
యైన కృష్ణుండు తన యింట నారగించెఁ
దన మనోరథసిద్ధియుఁ దనకు నబ్బె
ననుచు బయిపుట్ట మల్లార్చి యాడుచుండె. 1189

చ. తరుణియుఁ దానుఁ బుత్రులుఁ బదంపడి కృష్ణు భజింపుచుండఁ ద
చ్చరణము లంకపీఠమునఁ జాచిన మెల్లన యొత్తుచున్ రమా
వరుఁ గని పల్కె భక్తజనవత్సల! మామక భాగ్య మెట్టిదో
హర చతురాస్యులు న్నెఱుఁగ నట్టి నినుం గనుఁగొంటి నెమ్మితోన్. 1190

క. ముని యోగిమానస స్ఫుట, వనజంబుల నెల్లప్రొద్దు వసియించు భవ
ద్ఘన దివ్యమూర్తి నాలో,చన గోచర మయ్యెఁ గాదె సర్వాత్మ! హరీ! 1191

వ. దేవ! నీ సచ్చరిత్రంబులు గర్ణరసాయనంబులుగా నాకర్ణింపుచు, నీకుం బూజ లొనర్చుచు,నీ చరణారవిందంబులకు వందనంబు సేయుచు, నీ దివ్యనామసంకీర్త నంబు చేయుచుం, తమ శరీరంబులు భవదధీనంబులుగ మెలంగు నిర్మల బోధాత్మ లగువారి చిత్తంబులను దర్పణంబులం గానంబడుచుందువు. కర్మ విక్షిప్త చిత్తులై నవారి హృదయంబుల నుండియు, దూరగుఁడ వగుదువు. అని మఱియు ని ట్లనియె. 1192

సీ. నీకు మ్రొక్కెదఁ గృష్ణ! నిగమాంత సంవేద్య! లోకరక్షణ! భక్తలోకవరద!
నీ పాదసేవనా నిరతుని నన్ను నేపనిఁ బంపె దానతి మ్మనినఁ గృష్ణుఁ
డెలనవ్వు మోమునఁ జెలువొంద నా విప్రు కర మాత్మకరమునఁ గదియఁజేర్చి
పాటించి యతనితోఁ బలికెఁ దపశ్శక్తి వఱలిన య మ్మునివర్య లెపుడు

తే. తమ పదాంబుజరేణు వితానములను
దగిలి లోకంబులను బవిత్రంబు నేయు
వారు ననుఁ గూడి యెప్పుడు వలయు నెడల
కరుగుదెంతురు నీ భాగ్యగరిమ నిటకు. 1193

వ. చనుదెంచిరి. పుణ్యస్థలంబులును, విప్రులును, దేవతలును, సంస్పర్శన దర్శనార్చ
నంబులం బ్రాణులను సమస్త కిల్బిషంబులం బాయం జేయుదురు. అదియునుం
గాక, బ్రాహ్మణుండు జననమాత్రంబునం జీవకోటియందు ఘనుం డయియుండు.
జప తపో ధ్యానాధ్యయ నాధ్యాత్మములం జతురుం డై, మత్కలాశ్రయుం
డయ్యె నేని, నతం డుత్తముండై వెలుంగు. అతనిం జెప్పనేల? అని మఱియు
నిట్లనియె. 1194

క. నా మది విప్రులపైఁ గల, ప్రేమము నా తనువునందుఁ బెట్టని కతనన్
భూమీసురు లర్హులు నీ, వీ మునులం బూజసేయు మిద్ధ చరిత్రా! 1195

క. ఇదియే నా కిష్టము ననుఁ, బదివేలవిధంబు లొలయ భజియించుటగా
మది కిం పగు నటు గావున, వదలని భక్తిన భజింపు వసుధామరులన్. 1196

క. అని సర్వలోక గురుఁ డగు, వనజోదరుఁ డానతిచ్చు వాక్యంబుల జా
డనె భూమీసురుఁ డ మ్మని, జనులకు సద్భక్తిఁ బూజ సలిపెఁ వరుసన్.

చ. ఎనయఁగఁ గృష్ణుఁ డంత మిథిలేశ్వర భూసురులన్ గృపావలో
కన మొలయ న్ననూన సుభగస్థితిఁ బొందఁగఁజేసి వారి వీ
డ్కొని రథ మెక్కి దివ్య మునికోటియుఁ దానును వచ్చెఁ గ్రమ్మఱన్
జనవర! మోక్షదం బగు కుశస్థలికిం బ్రమదాంతరంగుఁ డై. 1198

అధ్యాయము - ౮౬

—: శ్రుతిగీతలు :—

వ. అని చెప్పిన, బాదరాయణికి నభిమన్యునందనుం డిట్లనియె. మునీంద్రా! ఘట
పటాది వస్తుజాతంబుభంగి నిర్దేశింప నర్హంబు గాక, సత్త్వాది గుణశూన్యం బై న
బ్రహ్మంబునందు సత్త్వాది గుణగోచరంబు లైన వేదంబు లే క్రమంబునం

బ్రవర్తించు, నట్టి చందంబు నా కెఱిఁగింపుము. అనిన, భూవరునకు మునివరుం డిట్లనియె. సకల చేతనాచేతనాంతర్యామి యైన సర్వేశ్వరుండు సర్వశబ్ద వాచ్యుండు గావున, సకల జంతునివహంబులందు బుద్ధీంద్రియ మనఃప్రాణ శరీరంబులను సృజియించి, చేతనవర్గంబునకు జ్ఞానప్రదుం డగు. కావున, సకల నిగమసమూహంబులును, దత్స్వరూప గుణవైభవ ప్రతిపాదకంబులు; గావున ముఖ్యం బై ప్రవర్తించు. శ్రుతిస్తోత్రం బుపనిషత్తుల్యంబు ననేక పూర్వఋషి పరంపరా యాతంబును నైన దీనిని శ్రద్ధాయుక్తుం డై యెవ్వం డనుసంధించు, నతనికి మోక్షంబు సులభంబు. దీనికి నారాయణాఖ్యాతం బగు నొక్క యుపాఖ్యానంబు గలదు. వినిపింతు, ఆకర్ణింపుము. భగవత్ప్రియుం డైన నారదుఁ డొక్కనాఁడు నారాయణాశ్రమంబునకుం జని, ఋషిగణసమేతుం డైన నారాయణ ఋషిం గనుంగొని, నీవు నన్నుడిగినట్ల య మ్మహాత్ముని నడిగిన, నతండు మున్నీ యర్థంబు శ్వేతద్వీపవాసు లయిన [1]యోగీంద్రులు ప్రశ్నచేసిన, వారలకు సనంద నుండు నెప్పినప్రకారంబు నీ కెఱింగించెద నని చెప్పఁదొణంగె. శయానుం డైన రాజశ్రేష్ఠునిం తత్పరాక్రమ దక్షతాది చిహ్నంబులు నుతియించు వందిజనంబుల చందంబున, జగదవసానసమయంబున ననేక శక్తి యుతుం డై, యోగనిద్రా వశుం డైన సర్వేశ్వరుని వేదంబులు స్తోత్రంబుసేయు విధంబు నారాయణుండు నారదునకుం జెప్పిన తెఱంగు వినుము. అని యిట్లనియె. 1199

సీ. జయ జయ హరిదేవ! సకలజంతువులకు జ్ఞానప్రదుండవు గాన వారి
వలన దోషంబులు గలిగిన సుగుణ సంతానంబుగాఁ గొని జ్ఞానశక్తి
ముఖ్య షడ్గుణ పరిపూర్ణతఁ జేసి మా[1]యాత్మావశిష్టుఁడ వగుచుఁ గార్య
కారణాత్మకుఁడ వై కణఁగి చరింపుచు నున్న నీయందుఁ బయోరుహాక్ష!

తే. తివిరి యామ్నాయములు ప్రవర్తించుఁ గాన
ప్రకట త్రిగుణాత్మకం బైన ప్రకృతితోడి
యోగ మింతయు మాన్పవే యోగిమాన
సాంబుజాత మధుప్రత! యని నుతించి. 1200

వ. అదియునుం గాక. 1201

సీ. పరమ విజ్ఞానసంపన్ను లై నట్టి యోగీంద్రులు మహిత నిస్తంద్ర లీలఁ
బరిదృశ్యమాన మై భాసిల్లు ని మ్మహీ పర్వతముఖర ప్రపంచ మెల్లఁ
బ్రకట బ్రహ్మస్వరూపము గాఁగఁ దెలియుదు రెలమి నీవును జగద్విలయ వేళ
నవశిష్టుఁడవు గాన సనఘ! నీయందు నీ విపుల విశ్వోదయ విలయము లగు

1. సనకసనందాది దివ్యయోగీంద్రులు (హ.తం.వా.) 2. యాత్మవిశిష్టుఁడ (తం.వా.)

తే. ఘటశరావాదు లగు మృద్వికారములు మృ
దాత్మకం బై న యట్లు పద్మాయతాక్ష!
తవిలి కారణరూపంబు దాల్చి లీల
గడఁగి నీయందు బుద్ధి వా క్కర్మములను. 1202

క. అలవడఁ జేయుచు [1]నుందురు, బలకొని యులఁ బెట్టఁబడిన పదవిన్యాసం
బులు పతనకారణము గా, నలవున సేవింపుచును గృతార్థులు నగుచుఁ. 1202

క. లీలం బ్రాకృతపూరుష, కాలాదిక నిఖిల మగు జగంబుల కెల్లఁ.
మాలిన్య నివారక మగు, నీ లలితకళా సుధాబ్ధినిం గ్రుంకి తగఁ. 1204

చ. భరిత నిదాఘతప్తుఁ డగు పాంథుఁడు శీతలవారిఁ గ్రుంకి దు
ష్కర మగు తాపముం దొఱఁగు కైవడి సంసరణోగ్రతాపముఁ
వెరవునఁ బాయుచుండుదురు నిన్ను భజించు మహాత్మకుల్ జరా
మరణ మనోగుణంబులఁ గ్రమంబున బాయుట నెప్పనేటికిఁ. 1205

వ. అదియునుం గాక. 1206

సీ. అనయంబు దేహి నిత్యానిత్య సద్విలక్షణమునఁ బంచకోశ వ్యవస్థ
లను వృద్ధి బొరయుచు నిందులోనున్న ప్రాణాన్న బుద్ధి విజ్ఞానమయము
లను చతుష్కోశంబు లవ్వల వెలుఁగొందు నానందమయుఁడవు గాన దేవ!
సురుచిర స్వప్రకాశుండవు నీ పరిగ్రహము గల్గుటఁ జేసి గాదె ప్రకృతి

తే. మహదహంకార పంచతన్మాత్ర గగన
పవన తేజోంబు భూ భూతపంచకాది
కలిత తత్త్వముల్ బ్రహ్మాండకార్య కరణ
మందు నెపుడు సమర్థంబు లగుటఁజేసి. 1207

క. కోరి శరీరులు భవదను, సారంబున నిహపరైక సౌఖ్యంబులఁ బెం
పారఁగ నందుచునుందురు, ధీరజనోత్తము లనంగ దివిజారిహరా! 1208

ఆ. నిన్ను ననుసరింప నేరని కుజనులు
పవనపూర్ణ చర్మభస్త్రి సమితి
యోజఁ జేయుచుందు రుచ్ఛ్వాసనంబులు
బలసి యాత్మదేహ భజను లగుచు. 1209

1. నుందురు.....పదవిన్యాసంబు అపతన కారణములుగ (హ.) నందఱు...(వా.)

సీ. దేవ ! కొందరు సూక్ష్మదృక్కు లైనట్టి మహాత్మకు లుదరస్థు లైన వహ్ని
గా మది దలతురు కైకొని మఱికొంద ఱారుణు లనుపేర నమరు ఋషులు
లీల సుషుమ్న నాడీమార్గగతుడ వై హృత్ ప్రదేశమున జరింపుచున్న
రుచి దహరాకాశ రూపిగా భావింతు రట్టి హృత్పద్మంబునందు వెడలి

తే. వితత మూర్ధన్య నాడికాగతుల నోలి
బ్రహ్మరంధ్రంబు బ్రాపించి పరమపురుష !
సుమహితానందమయ పరంజ్యోతి యైన
యీశు నినుఁ బొంది మఱి పుట్ట రిల మహీశ ! 1210

వ. మఱియు, వివిధ కాష్ఠాంతర్గతుం డైన వాయుసఖుండు, తద్గత దోషంబునుం బొరయక, నిత్యశుద్ధుం డై,తరతమభావంబున వర్తించుచందంబున,స్వసంకల్ప కృతంబు లైన విచిత్రశరీరంబులయందు నంతర్యామి వై ప్రవేశించి, తత్త ద్విచిత్ర యోనిగతం బయిన హేయంబులం బొరయక, సకలాత్మసమం బై, బ్రహ్మం బయిన నిన్ను నైహికాముష్మిక ఫలసంగమంబు లేక, విగత రజో గుణంబులం దగిలి, కొందఱు భజియింపుచుండుదురు, అదియునుం గాక, దేవా! భవదీయ సంకల్పాధీనంబు లయిన శరీరంబులనుం బ్రవేశించియున్న జీవసమూ హంబు నీకు శేషభూతం బని తెలిసి, కొందఱు భవనివారకం బైన శ్రీమ త్పాదారవిందంబులు సేవించి,కృతార్థు లగుదురు. మఱియును, 1211

సీ. అనఘ ! దుర్గమ మైన యాత్మతత్త్వంబు ప్రవర్తించుకొఱకు దివ్యంబు లైన
యంచిత రామకృష్ణాద్యవతారముల్ భజియించియున్న నీ భవ్యచరిత
మను సుధాంభోనిధి నవగాహనము చేసి విశ్రాంతచిత్తు లై వెలయుచుండి
మోక్షంబు బుద్ధి నపేక్షింప నొల్లరు మఱియుఁ గొందఱు భవచ్చరణపంక

ఆ. జములఁ దగిలి పుణ్యతము లైన హంసల
వడువు నొంది భాగవతజనముల
నొనరువారు ప్రకట యోగిజన ప్రాప్య
మైన ముక్తిఁ గోర రాత్మలందు. 1212

ఉ. కొందఱు నీ శరీరము లకుంఠిత భక్తి భవద్వశంబు లై
చెందఁగ నీ పదాబ్జములు నేరి భజింపుచుఁ దత్సుఖాత్ము లై
యుందురు కొంద ఱీ తనువు లోలి ధరించి భవత్పదాబ్జముల్
పొందుగఁ గొల్వలేక యిలఁ బుట్టుచుఁ జచ్చుచు నుందు రవ్యయా ! 1213

చ. యమ నియమాది యోగమహితాత్మకు లైన మునీంద్రులఁ విరో
ధమునఁ దలంచు చైద్యవసుధావర ముఖ్య నృపుల్ ఫణీంద్ర భో
గము లన నొప్పు బాహువులు గల్గిన మిమ్ము భజించు గోపికల్
క్రమమున నేమునుఁ సరియకామె భవత్కృపఁ గంజజోదరా ! 1214

మ. అరవిందాక్ష ! భవత్స్వరూప మిలఁ బ్రత్యక్షంబునం గాన నె
వ్వరికిం బోలదు శాస్త్రగోచరుఁడ వై వర్తింతు వీ సృష్టిముం
దర సద్రూపుఁడ వైన నీవలన నే ధాత్రాద్యమర్త్యుల్ జనిం
చిరి నిన్నంతకు ము న్నెఱుంగఁగలమే చింతింప నే మచ్యుతా ! 1215

వ. అట్టి నిన్నుం బరమాణుకారణవాదు లైన కణ్వ గౌతమాదులును, ప్రకృతి కారణవాదు లైన సాంఖ్యులును, దేహాత్మవాదు లైన బౌద్ధులును, వివిధంబు లయిన కుతర్కంబులచేతం బరస్పరావ్యాహతంబు లైన మతంబులు తమతమ కుతర్కవాదంబుల సమర్థింపుచు, నిన్నుం దెలియలేరు. మహాభాగ్యవంతు లైన యోగీంద్రులకు నీవు ప్రత్యక్షం బైన నివియన్నియు నసత్యంబు లని కానవచ్చు. వెండియుఁ, గొంద ఱీ సచరాచర వస్తుజాతంబులకు నంతర్యామి వై, సర్వంబు నీవ యగుటం దెలియలేక నిత్యం బనియు, ననిత్యం బనియును, విపరీతబుద్ధిం దెలియుదురు గాని, భవదీయ దివ్యతత్త్వంబు నిక్కంబుగఁ దెలియనేరరు. కొందఱు జగచ్ఛరీరుండవు గాన జగద్రూపకుండ వైన నిన్నుం, గటక మకుట కర్ణికాది వివిధ భూషణభేదంబులం గనకంబు నిజస్వరూపంబు విడువక వర్తించు చందంబున, జగద్వికారానుగతుండ వయ్యును, నిఖిలహేతు ప్రత్యనీక కళ్యాణ గుణాత్మకుండ వై, యుండుదు వని యాత్మవిదు లైనవారు దెలియుదురు, అదియునుం గాక ! 1216

మ. వనజాతాక్ష ! భవత్పదాబ్జయుగ సేవాసక్తు లైనట్టి య
జ్జనముల్ మృత్యుశిరంబు దన్ని ఘన సంసారాంబుధిఁ దాఁటి పా
వను లై లోకములుం బునీతములుగా వర్తింపుచున్ నిత్య శో
భన మై యొప్పెడి ముక్తిఁ బొందుదురు శుంభద్వై భవోపేతులై. 1217

మ. మిము సద్భక్తి భజింప నొల్ల కిల దుర్మేధఁ బ్రవర్తించు నీ
చ మతిభ్రాతము నేర్పునం బసులఁ బాశశ్రేణి బంధించు చం
దమునఁ బెక్కగు నామరూపములచేతఁ వారి బంధించి దు
ర్గమ సంసారపయోధిఁ ద్రోతువు దళత్కంజాతపత్రేక్షణా !

వ. దేవా ! కర్మమూలంబు లయిన పాణిపాదంబులు లేనివాఁడ వయ్యును, స్వతంత్రుండవు.బ్రహ్మాదులు భవత్పరతంత్రులై యుండుదురు. స్థిరచరరూపంబులుం

గల చేతనకోటికి నీవు సర్వవిధి నియంతవు. కావున నీ కృపావలోకనంబు గలవారికి మోక్షంబు కరస్థితం బై యుండు. భవత్కృపావలోకనంబు లేనివారు కష్టాత్ము లై, దుర్గతిం గూలుదురు. అట్టి జీవులు దేవ తిర్య జ్మనుష్య స్థావరాది శరీరంబులు సొచ్చి,యణురూపులై యుందురు. అందును నీ వంతరాత్మ వగుచు నుందువు. మటియును. 1219

క. మదిఁ దలపోయఁగ జలబు, ద్బుదములు ధరఁ బుట్టి పొలియు పోలిక గల యీ
త్రిదశాది దేహములలో, వదలక వర్తించు నాత్మవర్గము నోలిఁ. 1220

ఆ. ప్రళయవేళ నీవు భరియింతు వంతకుఁ
గారణంబ వగుటఁ గమలనాభ!
భక్తపారిజాత! భవ భూరి తిమిర ది
నేశ! దుష్ట దైత్యనాశ! కృష్ణ! 1221

చ. అనఘ! జితేంద్రియస్ఫురణు లయ్యునుఁ జంచల మైన మానసం
బను తురగంబు బోధమహితాత్మవివేకపు నూలిత్రాట న
ల్లనఁ గుదియంగఁ బట్టను దలంపుచు ముక్తి కుపాయలాభ మే
యనువున లేమికిఁ వగల నందెడు నాత్మలు వో తలంపఁగఁ. 1222

చ. గురు పదపంకజాతములు గొల్వని వారలు వో మహాబ్ధి ని
స్తరణకుఁ గర్ణధార రహితం బగు నావను సంగ్రహించు బే
హరిగతి భూరి దుస్తర భవాంబుధిలోన మునుంగుచుందు రం
బురుహదళాక్ష! నిత్య పరిపూర్ణుఁడ వై తనరార నీ వొగిఁ. 1223

తే. పుత్ర దార గృహ క్షేత్ర భూరివిషయ
ఘన సుఖాసక్తుఁ డగుచు నే మనుజుఁడేని
నర్థిఁ జరియించు వాఁడు భవాబ్ధిలోనఁ
జెంది యెన్నాళ్ళకును దరిఁ జేరలేఁడు. 1224

సీ. జగతిపై బహుతీర్థ సదనంబులనఁ గల్గి పుణ్యానువర్తన స్ఫురితు లగుచుఁ
బాటించి నీయందు బద్ధమత్సరములు లేక భక్తామరానోకహం బ
వగు భవత్పాదాబ్జయుగళంబు సేవించి భవపాశముల నెల్లఁ బాఱఁదోలి
సమమతు లై యదృచ్ఛాలాభతుష మేరుసమముగాఁ గైకొని సాధు లగుచుఁ

తే. బాదతీర్థంబు గల మహాభాగవత జ
నోత్తమోత్తము లై నట్టి యోగివరుల
వార కెప్పుడు సేవించువాఁడు పొందుఁ
బ్రవిమలానంద మయ మోక్షపదము మటియు. 1225

వ. సత్తైన ప్రకృతివలన నుత్పన్నం బైన యీ జగత్తు సత్తుగావలయును. అది యెట్లనినం, గనకోత్పన్నంబు లయిన భూషణంబులు కనకమయంబు లై కానం బడు చందంబున, అని సాంఖ్యుండు పలికిన విని, యద్వైతవాది యిట్లను. ఎయ్యది యుత్పన్నంబు గా దదియు సత్తుం గా దను వ్యతిరేకవ్యాప్తి నియమంబు నిత్యసత్యం బైన బ్రహ్మంబునందుఁ దర్కహతం బగు. కావున, బ్రపంచంబు మిథ్య యని నిరూపించిన, నా ప్రపంచంబు బ్రహ్మవిశేషణం బై, కార్యకారణావస్థలం గలిగియున్న. నంతమాత్రంబున మిథ్య కానేరదు. ఆ ప్రపంచంబునకుం గార్యకారణావస్థలు నిత్యంబులు గావున, నవస్థాద్వయయుక్తం బైన ప్రపంచంబు నిత్యంబు.అని,వెండియు నద్వైతి యిట్లను.బహు గ్రంథప్రతిపాదితం బైన జగన్మిథ్యాత్వము లేమి యెట్లనిన, నదియునుం గర్మవశు లైన జడుల నవిద్యాప్రతిపాదకం బై, కుతర్కసమేతం బైన భారతి యంధపరంపరా వ్యవహారంబునంజేసి భ్రమియింపఁజేయును. కారణావస్థలయందును బ్రహ్మవిశేషణంబై న సూక్ష్మరూపంబునఁబ్రపంచంబు సత్తైయుండును. [1]సత్యంబు బాధాయోగ్యంబు గావున, నీకు నిశేషణం[2] బై యుండును. నీవు దేహగతుం డై న దేహియం దంతర్యామి వయ్యుం, గర్మఫలంబులం బొరయక కర్మ ఫలభోక్త యైన జీవునకు సాక్షిభూతంబ వై యుండుదువు. అట్టి నిన్ను నజ్ఞు లై న మానవులు నిజ కంఠలగ్నం బై న కంఠికామణి నిత్యసన్నిహితం బై వెలుంగుచున్ననుం గానక వర్తించు తెఱంగునఁ,దమ హృదయపద్మ మధ్యంబున ననంత తేజోవిరాజమానుండ వై ప్రకాశించు నిన్నుం దెలియలేరు. సకల బ్రహ్మాండనాయకుండ వై న నీయందు శ్రుతులు ముఖ్యవృత్తిం బ్రవర్తించును. అని శ్రుత్యధిదేవతలు నారాయణు నభినందించిన తెఱంగున,సనందనుండు మహర్షుల కెఱింగించిన ప్రకారం బని, నారాయణ ఋషి నారదునకుం జెప్పిన, నమ్మహాత్ముండును, మజ్జనకుం డయిన వేదవ్యాస మునీంద్రునకు నుపన్యసించె. అయ్యర్థంబు నతండు నాకుఁ జెప్పిన విధంబున నీకుఁ జెప్పితిని. ఈ యుపాఖ్యానంబు సకల వేద శాస్త్ర పురాణేతిహాస సారంబు. ఉపనిషత్తుల్యంబు. దీనిం బఠించువారును,వినువారును, విగతకల్మషులై , యిహ పర సౌఖ్యంబుల నొంది, వర్తింతురు. అని చెప్పిన, శుకయోగీంద్రునకు రాజేంద్రుం డిట్లనియె. 1226

1. అసత్యంబు (హ.) 2. శేషంబై యుండు (తం.వా.)

అధ్యాయము - ౯౯

—:విష్ణుసేవా ప్రాశస్త్యము :—

మ. మునినాథోత్తమ ! దేవదానవులలో ముక్కంటి సేవించు వా
రనయంబుఁ బహు వస్తుసంపదల సౌఖ్యానందు లై యుండ న
వ్వనజాతాక్షు రమామనోవిభుని శశ్వద్భక్తి సేవించు [1]స
న్మునివర్యుల్ గడుఁ బేదలౌటకుఁ గతంబుఁ నా కెఱింగింపవే. 1227

సీ. నావుడు శుకయోగి నరనాథుఁ గనుగొని విను మెఱిఁగింతుఁ దద్విధము దెలియ
ఘనశక్తిసహితుండు కాలకంధరుఁడు దా వినుత [2]గుణత్రయాన్వితుఁడు గాన
రాగాది యుక్త మై రాగిల్ల సంపద లాతనిఁ గొల్చువా రందుచుందు
రచ్యుతుఁ బరము ననంతు గుణాతీతుఁ బురుషోత్తముని నాదిపురుషు ననఘు

తే. నర్చి భజియించువారు రాగాది రహితు
లగుచు దీపింతు రెంతయు ననఘచరిత !
ధర్మనందనుఁ డశ్వమేధంబు చేసి
పిదప సాత్త్విక కథనముల్ ప్రీతితోడ. 1228

ఉ. నారద సంయమీంద్రువలనఁ వినుచుండి యనంతరంబ పం
కేరుహనాభుఁ జూచి యడిగెఁ దగ నిప్పుడు నీవు నన్ను నిం
డారిన భక్తిమై నడిగినట్ల యతండును మందహాస వి
స్ఫార కపోలుఁ డై పలికెఁ బాండుతనూభవుతోడఁ జెచ్చెరఁ. 1229

సీ. వసుమతీనాథ ! యెవ్వనిమీదఁ నా కనుగ్రహబుద్ధి వొడము నా ఘనుని విత్త
మంతయుఁ గ్రమమున నపహరించిన వాఁడు ధనహీనుఁ డగుచు సంతాప మందు
విడుతురు బంధు ల వ్విధమున నొందిలి యై చేయునది లేక యఖిల కార్య
[3]భారంబు లుడిగి మద్భక్తులతో మైత్రి నెఱపుచు విజ్ఞాన నిరతుఁ డగుచుఁ

తే. బిదప వాఁ డవ్యయానంద పద[4]ము నాత్మ
నెఱిఁగి సారూప్య సంప్రాప్తి నెలమి నొందుఁ
గాన మత్సేవ మిగుల దుష్కర మటంచు
వదలి భజియింతు రితర దేవతల నెపుడు. 1230

క. సేవింప వారు దమకుం, గావించిన శోభనములు గని నిజములుగా
భావించి [5]వారి మఱతురు, భావములఁ గృతఘ్నవృత్తి పని తమ పనిగఁ. 1231

---

1. సద్ఘనపుణ్యుల్...లౌ కతను జక్కఁ (తం.) 2. గుణక్రియా (హ.) 4. భాగంబు (హ.)
4. పదమయాత్మఁ, బరఁగ శ్రీవిష్ణులోక సంప్రాప్తినొందు (హ.తం.వా.) 5. వారు (హ.)

క. మెలఁగుచు నుందురు దీనికిఁ గల దొక యితిహాస మిపుడు నైకొని నీకుఁ
తెలియఁగఁ జెప్పెద దానన, యలవడు నీ వడుగు ప్రశ్న కగు నుత్తరముఁ.

—: శివద్రోహంబు సేయఁ బూనిన వృకాసురుండు విష్ణుమాయచే మడియుట :—

క. [1]శకుని యను దైత్య తనయుఁడు,వృకుఁడనువాఁడొకఁడు దుర్వివేకుఁడు సుజన
ప్రకరముల నలఁపఁ దెరువున, నొకనాఁ డొదిగుండి దివ్యయోగిం గనుచుఁ.

క. కరములు మోడిచి మౌనీ, శ్వర ! నారద ! లలిత ధీవిశారద ! నన్నుఁ,
గరుణించి యానతీ శుభకరులగు హరి హర హిరణ్యగర్భుల లోనఁ. 1234

ఆ. కడఁగి కొలువ శీఘ్రకాలంబులోఁ దన
యిష్టమయిన వరము లిచ్చునట్టి
దైవ మెవ్వఁ డనిన దానవుఁ గనుఁగొని
మునివరుండు వలికె ముదముతోడ. 1235

వ. వినుము దుర్గుణ సుగుణంబులలో నొక్కటి యెచ్చటం గలుగు,నచ్చట నక్షణంబ
కోప ప్రసాద ఫలంబులు చూపువాఁ డమ్మువ్వురయందును ఫాలలోచనుండు.
ఇ వ్విధంబుఁ దెలిసినవారై, బాణాసుర దశకంధరులు సమగ్ర భక్తియుక్తులై,
సేవించి, యసమాన సామ్రాజ్య వైభవంబుల నొంది, ప్రసిద్ధులైరి. అట్లు గావున
నీవును నమ్మహాత్ముని సేవింపుము. అతనివలన నభిమత ఫలంబులు వేగంబ
ప్రాప్తం బయ్యెడి. అని చెప్పిన, నతం డక్షణంబ, 1236

సీ. దీపించు కేదార తీర్థంబునకు నేగి యతి సాహసాత్మకుం డైన యసుర
లోకముల్ వెఱఁ గంద నా కాలకంధరు వరదుని నంబికావరునిఁ గూర్చి
తన మేనికండ లుద్దండుఁ డై ఖండించి యగ్ని కాహుతులుగా నలర వేల్చి
దర్వికారాతి ప్రత్యక్షంబు గాకున్న జడియక సప్తవాసరమునందుఁ

తే. బూని తత్తీర్థమునఁ గృతస్నానుఁ డగుచు
వెడలి మృత్యువు కోఱ నా వెలయునట్టి
[2]గండగొడ్డంటఁ దన మస్తకంబు దునుము
కొనఁగఁ బూనిన న య్యగ్ని [3]గుండమునను. 1237

క. అరుదుగ వెలువడి రుద్రుఁడు, కరుణ దలిర్పంగ వాని కర మాత్మకరాం
బురుహమునఁ బట్టి తెగువకుఁ,జొరవలదు మెచ్చువచ్చె సుమహిత చరితా! 1238

1. శకుఁడను దైత్యుని (హ.తం.వా.) 2. గండ్ర (తం.వా.) 3. కుండము (తం.వా.)

క. నీ మది బొడమిన కోరిక, లే మైనను వేడు మిపుడ యిచ్చెద ననినన్
దా మనమున సంతసపడి, యా మునిజాశనుఁడు హరు పదాంబుజములకున్.

తే. వందనం బాచరించి యో యిందుమకుట !
ఫాలలోచన ! వరద ! మత్పాణితలము
నేను నెవ్వని తలమీఁద నిడిన [1]వాఁడు
మస్తకము నూఱువ్రయ్య లై మడియ నీవె. 1240

క. అని వేఁడిన న మ్మాటలు, విని మదనారాతి నవ్వి విబుధాహితు కో
రిన వరముఁదడయ కిచ్చిన, దనుజుఁడు తద్వర పరీక్షఁదాఁ జేయుటకున్. 1241

వ. ఆ క్షణంబ వరదానగర్వంబున నుద్వృత్తుం డై కడంగి. 1242

క. ఆ హరు మస్తకమునఁ గడు, సాహసమునఁ జేయి వెట్ట జడియక కదియ
న్నోహో! తన మెచ్చులు దన, కాహా! పై వచ్చె ననుచు సభవుఁడు భీతిన్.

క. దనుజుఁడు దను వెనువెంటన్, జనుదే ముల్లోకములును సంత్రాసము గై
కొని పాఱ సురలు మునములఁ,దనికిరి దానికినిఁ బ్రతివిధానము లేమిన్. 1244

వ. అట్లు చని చని. 1245

సీ. నిరుపమానంద మై నిఖిల లోకములకు నవల యై యమృతపదాఖ్యఁ దనరి
దినకర చంద్రదీధితులకుఁ జొరరాక సలలిత సహజతేజమున వెలుఁగు
సమధికం బగు శుద్ధస త్త్వ గరిష్ఠ మై కరమొప్ప యోగీంద్రగమ్య మగుచు
హరి పదధ్యాన పారాయణు లై న తద్దాసుల కలరు నివాస మగుచుఁ

తే. బ్రవిమ లానంత తేజో విరాజమాన
దివ్య మణిహేమ కలిత సందీప్త భవ్య
సౌధ [2]మంటప తోరణ స్తంభ విపుల
గోపు[3]రాది భాసురము వై కుంఠపురము. 1246

వ. కనుంగొని, య మ్మహాస్థానంబు డాయం జనుటయు, న ప్పుండరీకాక్షుం డఖండ
వై భవమునం గుండలీశ్వర భోగతల్పంబునం బరమానంద కందళిత హృద
యారవిందుం డై , యిందిరా నయనచకోరంబుల నిజ మందహాస సాంద్ర
చంద్రికా వితతిం దేల్చుచు, నార్త భక్తజన రక్షణంబు పనిగా మెలంగుచు,వివిధ
వినోదంబులం దగిలియుండియు, ఫాలలోచనుం డద్దనుజపాలునకుం దలంపక

1. వాని (హ.) 2. మండప (తం.వా) 3. రాకీర్ణసురము (హ.)

యిచ్చిన వరంబు తన తలమీఁద వచ్చినం గలంగి, చనుదెంచుట తన దివ్య చిత్తంబున నెఱిఁగి, య క్కాలకంధరుని యవస్థ నివారింపం దలంచి, య య్యిందిరాదేవితోడి వినోదంబు చాలించి, యప్పుడు, 1247

సీ. తాపింప రుచితోడఁ ద్రస్తరించెడు మేను పసిఁడిముంజియుఁ దగు పట్టుగొడుగు
ధవళాంశు రుచి జన్నిదంబును దిన్నని దండంబుఁ జేతఁ [1]గమండలంబుఁ
[2]బసుపు గోఁచియుఁ జిన్న పట్టివర్ధనమును రాజితం బైన మృగాజినంబుఁ
దూలాడు సిగయును వ్రేలు మాఱట గోఁచి వేలిమి బొట్టును వ్రేళ్ళ దర్భ

తే. దనర సందీప్త హవ్యవాహన సమాన
కాంతిఁ జెలువొంది యద్భుత క్రమ మెలర్పఁ
జతురగతి నప్డు వటుకవేషంబు దాల్చి
వచ్చి యా నీచ దానవ వరునిఁ జేరి. 1248

వ. కైతవంబున నతనికి నమస్కరించి, మృదుమధుర భాషణంబుల ననునయింపుచు, [3]న య్యసురవరున కిట్లనియె, ఇ ద్విధంబున మార్గపరిశ్రాంతుండ వై, యింత దూరం బేల చనుదెంచితి? సకల సౌఖ్యకారణం బయిన యీ శరీరంబు నిరర్థకంబు చేసి, వృథాయాసంబున దుఃఖపఱుపం దగునే? ఇ య్యెడఁ గొంత దడవు విశ్రమింపుము. ఈ ప్రయాసంబునకుఁ గతం బెయ్యది? కపటహృదయుండవు గాక నీ యధ్యవసానం బెఱింగింపం దగునేని నెఱింగింపుము. అని, మృదుమధురంబుగాఁ బలికిన, న మ్మహాత్ముని సుధారస తుల్యంబు లైన వాక్యంబులు విని, సంతసిల్లి, య ప్పిశితాశనుండు తన పూనిక కార్యం బతని కెఱింగించిన, 1249

చ. హరి దరహాస మొప్ప పిశితాశనుఁ గన్గొని పల్కె దానవే
శ్వర! మును దక్షు శాపమునఁ జాలఁ బిశాచపతౌట సూన్యత
స్ఫురణము మాని సంతతము బొంకుచునుండు పురారిమాట నీ
వరయక వెంట నేగఁ దగ దాతని నేఁతలు మాకు వింతలే. 1250

ఆ. నిజము పలికెనేని నెఱిఁ దన తలమీఁద
నీ కరంబు మోప నీక తలఁగి
వచ్చు నోటు నితని వలనఁ బ్రత్యయమును
దగుల నేమి కలదు దనుజవర్య! 1251

1. గమండలువును (తం.వా.) 2. పసిఁడి (చ.) 3. నయ్యసురాధమున (హ.)

ఆ. *అఱుచి[1]తోడ నతని నంటఁగఁ బనిగాదు
కాలు చేయి గడిగి కరము వార్చి
యతని వెంట వేడ్క నరుగుదువే నీవు
నవల నంటఁ దగును నసురనాథ! 1252

మ. అతి దుశ్శంకలు మాని పొమ్మనిన దైత్యారాతి మాయావిమో
హితుఁ డై విస్మృతి నొంది తామసమున న్నేపారి వాఁ డాత్మ పా
ణితలంబున దన నెత్తి మోపికొని తా నేలన వెసం గూలె వి
శ్రుత దంభోళిహతిన్ వడిం బడు మహాక్ష్మీధరంబో యనన్. 1253

వ. అట్లు తన తల నూఁకు వ్రయ్య లై నేలం గూలిన యసురం గని, యప్పుడు,

క. సుర లసురాంతకు మీఁదను, వర మందార ప్రసూన వర్షము లోలిన్
గురిసిరి తుములం బై దివి, మొరసెన్ సురదుందుభి ప్రముఖ తూర్యంబుల్.

క. పాడిరి గంధర్వోత్తము, లాడిరి దివి నప్సరసలు ననోన్యముగన్
గూడిరి గ్రహములు భయముల, వీడిరి మునికోటు లంత విమలచరిత్రా! 1256

క. మురహరుఁ డెల న వ్వొలయఁగఁ,బురహరుఁ దగఁ జూచి పలికె భూతేశ్వర!యీ
నరభోజనుండు నీ కి, త్తఱి నెగ్గొనరింపఁ దలఁచి తానే పొలిసెన్. 1257

వ. అది యట్టిది కాదె! ఇ జ్జగంబున నధికుం డై న వానికి నపకారంబు గావించిన మానవులకు శుభంబు గలుగునే! అదియునుం గాక, జగద్గురుండ వగు నీ కవజ్ఞ దలంచు కష్టాత్ముండు వొలయుటం జెప్పనేల?ఇట్టి దుష్టచిత్తులకిట్టి వరంబులిచ్చుట కర్జంబు గాదు. అని, య ప్పురాంతకుని వీడ్కొలిపిన, నతండు మురాంతకుని నానేకవిదంబుల నభినందించి,నిజనివాసంబునకుం జనియె.అని చెప్పి యి ట్లనియె.

అధ్యాయము — ౯౯

క. మానవ నాయక! యీ యా,ఖ్యానము చదివినను వినిన ఘనపుణ్యులు ని
ర్వ్యానంద సౌఖ్యములఁ బెం,పూనుదు రటమీఁద ముక్తిఁ బొందుదు రెలమిన్,

వ. అని చెప్పి, శుకయోగీంద్రుండు పరీక్షిన్న రేంద్రున కి ట్లనియె. 1260

— : భృగుమహర్షి త్రిమూర్తుల ప్రాశస్త్యంబు శోధించుటకుఁ బోవుట :—

క. జననాయక! యింకఁ బురా,తనవృత్తం బొకటి నీకుఁ దగ నెఱిఁగింతున్
వినుము తపోమహిమలఁ జెం,దిన మునిజనములు సరస్వతీనది పొంతన్. 1261

*ఈ పద్యము తాళపత్ర ప్రతులలో లేదు. 1. యగు (తం.వా.)

క. వితతక్రియ లొప్పఁగ స,త్రక్రతువుల [1]నొనరించు చచటఁ గైకొని లక్ష్మీ
పతి భవ పితామహాలలో,నతులితముగ [2]నెవ్వ రధికు లని తమలోనఁ. 1262

వ. ఇట్లు తలపోసి, తన్మహత్త్వం బంతయుం దెలిసి రమ్మని, భృగుమహాముని, న మ్మువ్వురు వేల్పుల కడకుం బంపిన, న త్తాపసోత్తముండు చని ముందట.

క. జలరుహసంజాత సభా,స్థలమునకు న్నేగి యతని సత్త్వగుణంబుఁ
దెలియుటకై నుతివందన,ములు నేయకయున్న నజుఁడు ముసముస యనుచుఁ.

క. మనమునఁ గలఁగుచు భృగుఁ దన, తనుజాతుం [3]డనుచు బుద్ధిఁ దలఁచినవాఁడై
ఘన రోషస్ఫురితాగ్నిని, ననయము శాంతోదకముల నల్లన నార్చెఁ. 1265

చ. మహిత తపోధనుండు మునిమండనుఁ డ య్యెడఁ బాసి వెండియు
న్నహిపతిభూషుఁ గాన రజతాద్రికి నేగిన న గ్గిరీంద్రుపైఁ
దుహినమయూఖశేఖరుఁడు దుర్గయుఁ దానును విశ్రమింపుచుఁ
* ద్రుహిణ తనూభవుండు సనుదెంచుట కాత్మఁ బ్రమోద మందుచుఁ. 1266

క. కనుఁగొని భ్రాతృస్నేహం,బునఁ గౌఁగిటఁ జేర్చి సనుచు ముక్కంటి రయం
బున నెదు రేగిన ముని రు,ద్రుని యందలి [4]సత్త్వగుణము దెలియుట కొఅకై.

వ. అతనిఁ గైకొనక యూరకుండిన. 1268

ఉ. ఆ నిటలాంబకుఁడు కమలాసననందనుఁ జూచి భూరి కా
లానల రోషవేగ భయదాకృతిఁ దాల్చి పటు స్ఫులింగ సం
తానము లొల్కఁ భూలమునఁ దాపసముఖ్యు నురంబు వ్రేయఁగాఁ
బూనినఁ బార్వతీరమణి భోరున నడ్డము సొచ్చి చెచ్చెరఁ. 1269

క. తన విభు పావములకు వం,దనముం గావించి సముచిత ప్రియముల న
య్యనలాక్షుని కోపము మా,న్పిన న మ్మునినాథుఁ డచట నిలువక చనియెఁ.

సీ. పొలుపొందు వై కుంఠపురమున కర్థితోఁ జని యందు సమధి కై శ్వర్య మొప్పఁ
గమలాంక పర్యంక గతుఁ డై సుఖించు న క్కౌస్తుభభూషు వక్షస్స్థలంబుఁ
దనపాదమునఁ బిట్టు దన్నెఁ దన్నినఁ బాన్పు డిగి వచ్చి మునిఁజూచి నగధరుండు
పదముల కెఱఁగి యో పరమ తపోధన! యీగతి నీ వచ్చు టెఱుఁగలేక

1. నొనరింప నచట (హ.) 2. నెవ్వఁడధికుఁడని (హ.) 3. డగుట (హ.) * "దృహిణ" యని కవిభావమైయుండును. 4. సత్త్వగుణ మెఱుంగుట (తం.వా.)

తే. యున్న నా తప్పు మన్నించి నన్నుఁ గరుణఁ
జూచి యీ దివ్య మణిమయసూ్ఫ్తిఁ దనరు
రుచిర సింహాసనమునఁ గూర్చుండు దివ్య
తాపసో త్తమ! యభయ ప్రదాననిపుణ! 1271

క. అలఘు పవిత్ర! భవత్పద, జలములు నను నస్మదీయ జతరస్థ జగం
బుల లోకపాలురను బొలు,పలరఁగఁ బుణ్యులను జేయు ననఘచరిత్రా! 1272

వ. మునీంద్రా! భవదీయ పాదాబ్జహతి మద్భుజాంతరంబునకు భూషణం బయ్యె. భవదాగమనంబు మాబోఁటివారికి శుభావహంబు గాదె! ఏను ధన్యుండ నై తి.అని మృదు మధురాలాపంబుల ననునయించిన,న మ్మునివరుండు, లక్ష్మీనాథు సంభాషణంబులకుఁ జిత్తంబునం బరమానందంబు నొంది,యమ్మకుందు ననంత కల్యాణ గుణనిధి, నభినందించి, యానంద బాష్పధారా సిక్తకపోలుం డగుచుఁ, దద్భక్తి పారవశ్యంబున నొండు పలుకనేరక, యతనిచేత నామంత్రణంబు వడసి,మరలి, సరస్వతీ తీరంబున నున్న మునుల సన్నిధికిం జనుదెంచి, వారలం గనుంగొని.

సీ. మునినాయకులతోడఁ దను పోయివచ్చిన తెఱఁగును దనమది దృష్ట మైన
మూఁడుమూర్తుల విధంబును నెఱిఁగించిన విని వారు మనముల విస్మయంబు
నంది చిత్తంబుల సందేహములు వాసి [1]చిన్మయాకారుఁడు శ్రీ సతీశుఁ
డనుపముఁ డనవద్యుఁ డఖిలకల్యాణగుణాకరుఁ డాది మధ్యాంత రహితుఁ

తే. డై తనర్చిన పుండరీకాక్షుఁ డొకఁడు
గాక [2]ప్రణుతింప దైవ [3]మెక్కఁడను వేఱె
కలఁడె [4]యని బుద్ధి విజ్ఞానకలితు లగుచు
హరి పదాబ్జాతయుగళంబు నర్థిఁ గొలిచి. 1274

వ. (అట్లు సేవించి) యవ్యయానందం బైన వైకుంఠధామంబు నొందిరి.అని చెప్పి, వెండియు ని ట్లనియె. 1274

—: శ్రీకృష్ణుండు మృతు లైన విప్రసుతులఁ దెచ్చుట :—

సీ. నరనాథ! యొకనాఁడు నలినాయతాక్షుండు పొలుచు కుశస్థలీ పురమునందు
సుఖముండ నొక్క భూసురవర్యు భార్యకుఁ బుత్రుండు జన్మించి పుట్టినపుడ
మృతుఁ డై న ఘన శోకవితతిచేఁ గ్రాఁగుచు నాడింభకునిఁగొంచు నవనిసురుఁడు
చనుదెంచి పెలుచ రాజద్వారమునఁ బెట్టి కన్నుల బాష్పాంబుకణము లొలుకఁ

1. చిన్మయాకార లక్ష్మీసతీశు (హ.) 2. గణుతింప (తం.వా.) 3. మొక్కరుఁడువేఱె (తం.వా.)
4. యను బుద్ధి విజ్ఞాన (తం.వా.)

తే. బాపురే! విధి నను దుఃఖపఱుప దగునె
యనుచు దూఱుచు దను దిట్టుకొనుచు వగల
డెంద మందంద యెరియ నాక్రందనంబు
నేయుచును వచ్చి యా విప్రశేఖరుండు. 1276

సీ. అధికశోకంబున నలమట బొందుచు నచ్చటి జనులతో ననియె బెలుచ
బ్రాహ్మణ విద్వేషవంతుడై తగ శాస్త్ర పద్ధతి నడవక పాపవర్తి
యగు క్షత్రబంధువు డగు వాని దురితంబుచేత మత్పుత్రుండు జాత మైన
యప్పుడె మృతుడ యయ్యె నక్కట హింసకు రోయక యెప్పు డన్యాయకారి

తే. యగుచు విషయానుగత చిత్తుడైన యట్టి
రాజు దేశంబుప్రజలు నిరాశు లగుచు
దుఃఖముల [1]జాల వనట బొందుదు రటంచు
నేడ్చుచుచు నట నిల్వక యేగె నపుడు. 1277

వ. ఇ ట్లవిధంబున మఱియునుం,దనసుతులు మృతు లై నపు డెల్ల వారలంగొనివచ్చి. య ట్లిప్రుండు రాజు మొగసాలం బెట్టి,రోదనంబు నేయుచు,నెప్పటియట్లు కొన్ని గాథలు చదివి పోవుచుండె.ఇ ట్లవిధంబున నెనమండ్రు సుతులు మృతు లయిన పిదప,దొమ్మిదవ కుమారుండు మృతుం డయిన,వాని నెత్తికొని వచ్చి,యెప్పటి విధంబున బలవరింపుచున్న బ్రాహ్మణుం గని, యర్జునుం డి ట్లనియె. 1278

క. ఈపగిది నీవు వగలఁ, వాపోవఁగ జూచి యకట! వారింపంగా
నోపిన విలుకాఁ డొక్కం,డీ పురి లేఁడయ్యె నయ్య! యిది పాప మగున్.1279

సీ. పుత్రులఁ గోల్పోయి భూరి శోకంబున వనటఁ బొందుచు విప్రవరులు చాల
నే రాజు రాజ్యమం దేని వసించుదు రా రాజు దలపోయ నవనిమీఁద
నటునిగా నాత్మ నెన్నందగు నీ పుత్రు నే బ్రదికించెద నిపుడు పూని
యటు నేయన్నె తి నే ననలంబు సొచ్చెదనని భూసురుఁడు వెఱఁగందఁ బలుక

తే. నతఁడు [3]వినీ యీ చెడుగుమాట లాడఁ దగునె
భూరి విక్రమశాలి రాముండు మేటి
బలుఁడు హరియును ధైర్యసంపన్ను లనఁగ
దనరు ప్రద్యుమ్నుఁ డతనినందనుఁడు మఱియు. 1280

1. జాలనొందుచుందురు నటంచు (తం వా.) 2. చేతజాలిబొందురు రటంచు (ట.) 3. కడు ప్రేఁగు మాటల్లాడ (తం.వా.)

తే. వినుతబలు లైన యాదవ వీరపరులుఁ
గలుగ వారలచేఁ గాని కార్య మీవు
చక్కఁబెట్టుట యెట్లు నీ చనెడి త్రోవఁ
బొమ్మ నావుడు న య్యింద్రపుత్రుఁ డపుడు, 1281

క. మనమున దురహంకారము, ఘనముగఁ బొడముటయు నపుడు కవ్వడి విప్రుం
గనుఁగొని యచ్చటి జనములు,వినఁగా ని ట్లనియె రోష విహ్వలమతియై.1282

మ. బలుఁడం గాను మురాసురాంతకుఁడఁ గాఁ బ్రద్యుమ్నుఁడం గాను నేఁ
[1]దెలియం దత్తనయుండఁ గా నని విరోధి వ్రాతముఁ భీషణో
జ్జ్వల గాండీవ ధనుర్విముక్త నిశితాస్త్ర శ్రేణిచేఁ బీన్గుపెం
టలు గావించు పరాక్రమ ప్రకట చండస్ఫూర్తి నేఁ బార్థుఁడఁ. 1283

వ. అదియునుం గాక, 1284

చ. బలిమిఁ బురాంతకుం దొడరి బాహువిజృంభణ మొప్ప నెక్కటిఁ
దలపడి పోరినట్టి రణధైర్యుని నన్ను నెఱుంగ వక్కటా!
బెలుకుఱు మృత్యుదేవతను బింక మణంచి భవత్తనూజుల
న్నలవు చలంబు చూపి కొనియాడఁగ నిప్పుడె తెచ్చి యిచ్చెదఁ. 1285

వ. అని నమ్మం బలికిన యర్జును ప్రతిజ్ఞకు భూసురుండు మనంబున నూఱడిల్లి,
యతని నభినందించుచు,నిజమందిరంబునకుం జని,కొన్నిదినంబు లుండు నంతం.
దనభార్యకుఁ బ్రసూతివేదనా సమయం బయినం, జనుదెంచి, వివ్వచ్చుం గని,
తద్విధం బెఱింగించిన, న య్యింద్రతనయుం డప్పుడు. 1286

చ. లలిత విశిష్ట సంచితజలంబుల నాచమనంబు చేసి సు
స్థలమున నిల్చి రుద్రునకు సమ్మతి మ్రొక్కి మహాస్త్ర శస్త్ర ని
ర్మల శుభ మంత్రదేవతల మానసమందుఁ దలంచి గాండివం
బలవడ నెక్కు ద్రోచి బిగియం గదియించి నిషంగయుగ్మముఁ. 1287

వ. ఇ ట్విధంబునఁ గట్టాయితం బై యప్పుడు. 1288

సీ. భూసురు వెంట నిమ్మిల నేఁగి సూతికా భవనంబు చుట్టును బాణవితతి
నరికట్టి దిక్కులు నాకాశపథము ధరాతలం బెల్ల నీరంధ్రముగను
శరపంజరముఁ గట్టి శౌర్యంబు దీపింపఁ గడు నప్రమత్తుఁ డై కాచియున్న
యెడ న మ్మహీసురు నింతికిఁ బుత్రుండు జనియించె నప్పు డచ్చటి జనంబు

1. తలపం దత్తనయుండఁగానని విరుద్ధ (హ)

తే. పోయెఁ బోయెఁ గదే యని బొబ్బ లిడఁగఁ
బొందెతోడన యాకాశమునకు మాయఁ
జెందె నప్పుడ దుఃఖంబు నొంది భూమి
సురుఁడు విలపింపుచును మురహరునికడకు, 1289

వ. చని. 1290

క. ముందట నిల్చి ముకుంద! స, నందనముని వినుత! నందనందన! పరమా
నంద! శరదిందు చందన,కుంద యశస్సాంద్ర! కృష్ణ! గోవింద! హరీ! 1291

వ. అవధరింపుము దేవా! యర్జునుం డనెడి పౌరుషవిహీనుం డాడిన వృథాజల్పంబులు నమ్మి,పుత్రుం గోలుపడి, బేలనై న నన్ను నేమందు? నిఖిల విశ్వోత్పత్తి స్థితి లయంబులకుఁ బ్రధానహేతుభూతుండ వై న నీవు,సమర్థుండ వయ్యు, వారింపం జాలక చూచుచుండ,నొక్క మనుష్యమాత్రుండు దీర్ప జాలెడువాఁడు గలఁడే? అని వెండియు. 1292

క. ఎక్కడి పాండుతనూభవుఁ, డెక్కడి విలుకాఁడు వీని కెక్కడి సత్త్వం
బెక్కడి గాండీవము దన, కెక్కడి దివ్యాస్త్ర సమితి యే మనవచ్చున్. 1293

క. అని తను నోడక నిందిం, చిన న య్యర్జునుఁడు చాలఁ జిడిముడి పడుచున్
దన [1]విద్యమహిమ పెంపునఁ, జనియెన్ వెస దండపాణి సదనంబునకున్,

క. చని యందు ధారుణీసుర, తనయులు లేకుంటఁ దెలిసి తడయక యింద్రా
గ్ని నిర్ఋతి వరుణ సమీరణ, ధన దేశానాలయములు దగఁ బరికించెన్. 1295

వ. వెండియు, 1296

చ. నర సుర యక్ష కింపురుష నాగ నిశాచర సిద్ధ సాధ్య ఖే
చర విహగేంద్ర గుహ్యక పిశాచ నివాసములందు రోసి భూ
సురసుతు లేగినట్టి గతి చొప్పడకుండుటఁ జూచి క్రమ్మఱన్
ధరణికి నేగుదెంచి బెడిదంబుగ నగ్ని సొరంగఁ బూనినన్. 1297

వ. ఇ ట్లధం బంతయు నెఱింగి,య మ్మురాంతకుండు విప్రనందనుల నీకుంజూపెద. అని యనలంబు సొరకుండ నతని నివారించి, యప్పుడు. 1298

ఉ. సుందర దివ్య రత్నరుచి శోభిత మై తనరారు కాంచన
స్యందన మంబుజాప్తుఁ డుదయాచల మెక్కువిధంబు దోఁపఁ బౌ
రందరి దాను నెక్కి తనురశ్మిలు దిగ్వితతిన్ వెలుంగ గో
విందుఁ డుదారలీలఁ జనె విప్రతనూజ గవేషణార్థియై. 1299

1. దివ్యమహిమ (హ.)

చ. చని పుర గోష్ఠ దుర్గ వన జానపదాచల పట్టణప్రభూ
త నద నదీ సరోవర యుత క్షితి నంతయు దాఁటి సప్తవా
రినిధుల దీవులం గులగిరిప్రకరంబుల నుత్తరించి మే
రునగము నాక్రమించుచు మరుద్గతితో రథ మేఁగ నత్తఱిన్. 1300

చ. మసలక భూరి సంతమస మండలముం దరియంగఁ జొచ్చి సా
హసమునఁ బోవఁ బోవఁగ భయంకర మై మది గోచరింపమిన్
వసమతి మోఁకరిల్లి రథవాజులు మార్గము దప్పి నిల్చినన్
బిసరుహపత్రలోచనుఁ డభేద్య తమఃపటలంబు వాపఁగన్. 1301

సీ. బాలభాను ప్రభా భాసమానద్యుతిఁ గర మొప్ప నిజరథాంగంబుఁ బనుప
న మ్మహాస్త్రం బేగి చిమ్మచీఁకటి నెల్ల నటిముటి నందంద నటికివై చి
యగ్రభాగంబున నతులితగతి నేగ నా మార్గమున నిజస్యందనంబుఁ
గడువడిఁ దోలి యా కడిఁది తమోభూమిఁ గడవ ముందఱికడఁ గానరాక

తే. [1]మిక్కుటంబుగ దృష్టు మిర్మిట్లు కొనఁగఁ
జదల వెలుఁగొందు దివ్యతేజంబుఁ జూచి
మొనసి గాండీవి కన్నులు మూసికొనుచు
నాత్మ భయ మంది కొంతద వ్వరిగి యరిగి. 1302

తే. కడఁగి దుర్వార మారుతోత్కట విధూత
చటుల సర్వంకషోర్మి భీషణ గభీర
వారిపూరంబు సొచ్చి తన్నీరమధ్య
భాగమునఁ గోటిసూర్య ప్రభలు వెలుంగ. 1303

వ. అది మఱియునుం, జారు దివ్య మణిసహస్ర స్తంభాభిరామంబును, నాలంబిత కమనీయ నూత్న రత్నమాలికాలంకృతంబును, భాను శశి మయూఖాగమ్యం బును, ననంత తేజోవిరాజితంబును, బునరావృత్తిరహిత మార్గంబును, నిత్యై శ్వర్య దాయకంబును, నవ్యయంబును, నత్యున్నతంబును, ననూనవిభవంబును, బరమయోగీంద్ర గమ్యంబును, బరమభాగవత నివాసంబును నై, యొప్పు న ద్దివ్యధామంబునందు. 1304

సీ. సాంద్ర శరచ్చంద్ర చంద్రికా కర్పూర నీహార హారాభ దేహ మమర
నిందింది రేందీవ రేంద్రనీలద్యుతిఁ గర మొప్పు మేచకకంఠ సమితి
నరుణాంకుబింబ భాసుర పద్మరాగ విన్యస్త సహస్రోరు మస్తకములు
వివృతాననోద్గత విష ధూమరేఖల లీలఁ జూపట్టిన నాలుకలును

1. మిక్కుటం దృష్టులను మిఱిమిట్లు గొలిపి (హ.)

తే. కలిత సాయంతన జ్వాల జ్వలనకుండ
ములవికంబించు వేఁడిచూపులును గలిగి
భూరి కలధౌతగిరి నిభాకార మమరఁ
బరఁగు భోగీంద్ర భోగతల్పంబునందు. 1305

వ. సుఖాసీనుం డై యున్న వాని డాయంజని, యప్పుడు. 1306

సీ. సజల నీలాంబుద శ్యామాయమానాంగు నాశ్రితావన ముదితాంతరంగు
సనకాది యోగిహృ ద్వనజ [1]మదాళీంద్రు ముఖపద్మరుచి జిత పూర్ణచంద్రుఁ
గమనీయ నిఖిలజగద్ధిత చారిత్రుఁ బ్రత్యూష సంఫుల్ల పద్మనేత్రు
నిందిరా హృదయారవిందారుణోల్లాసు శ్రీకర పీత కౌశేయ వాసు

తే. హార కుండల కటక కేయూర మకుట
కంకణాంగద మణిముద్రికా విభూష్ణ
రత్ననూపుర కాంచీ విరాజమాను
భవ మహార్ణవ శోషు సద్భక్త పోషు. 1307

వ. మఱియు, సనందనాది మునిజన సంతతిసేవితు, నానందకందళిత హృదయార
విందు, నరవిందవాసినీ వసుంధరాసుందరీ సమేతు, నారదయోగీంద్ర సంకీర్తనా
నందితు, నవ్యయు, ననఘు, ననంతు, నప్రమేయు, నజితు, నవికారు, నాది
మధ్యాంతరహితు, భవ లయాతీతుఁ, గరుణా సుధాసముద్రు, నచ్యుతు, మహాను
భావుఁ, బరమపురుషుఁ, బురుషోత్తము, నిఖిల జగదుత్పత్తి స్థితి లయకారణుఁ,
జిదచి దీశ్వరు, నష్టభుజుఁ, గౌస్తుభ శ్రీవత్సవక్షు, శంఖ చక్ర గదా పద్మ
శార్ఙ్గాది దివ్యసాధను, సర్వ శక్తిసేవితుఁ, బరమేష్ఠి జనకుం డగు నారాయణుం
గనుంగొని, దండప్రణామంబులు సేసి, కరకమలంబులు మొగిచి, భక్తిపూర్వ
కంబుగా నభినందించిన, స య్యాదిదేవుండును, వారలం గరుణావలోకనంబులు
నిగుడ, నవలోకించి, దరహాసపూరంబు తోరంబుగా సాదరంబుగ ని ట్లనియె.

క. ధరణికి భారంబగు దైత్యులఁ, బోరి బోరి వధియించి ధర్మము నిలుపుటకై
ధర జనియించితి రిరువురు, నరనారాయణు లనంగ నా యంశమునన్. 1309

క. ఆరూఢ నియతితోఁ బెం, పారిన మిము ని మ్మునీంద్రు లందఱుఁ జూడం
గోరిన మీ వచ్చుట కై, ధారుణిసురసుతుల నిటకుఁ దగఁ దేవలసెన్. 1310

క. అని యా డింభకులను దో, కొనిపోం డని యిచ్చి వీడుకొలిపిన వారల్
వినతు లయి పెక్కు విధముల, వినుతింపుచు నచటు వాసి విప్రుని సుతులన్.

1. మరాళీంద్రు (హ.)

వ. తోడ్కొని, సంప్రాప్త మనోరథు లై, య బ్బాలకులం దత్త ద్వయోరూపంబుల తోడఁ దెచ్చి, యా బ్రాహ్మణునకు సమర్పించిన, నతండును, సంతుష్టాంతరంగుం డయ్యె. అ య్యవసరంబున, 1312

చ. అనిమిషనాథనందనుఁ డహర్పతితేజుఁడు కృష్ణతోడఁ దాఁ
జని యచటం గనుంగొనిన సర్వశరణ్యుని పుండరీక నే
త్రుని నిజధామ వై భవ [1]సమృద్ధికిఁ దన్మహనీయ మూర్తికిఁ
మనమున మోద మంది పలుమాఱును సన్నుతి చేసె భూవరా! 1313

తే. వారిజాక్షుని భక్తమందారు ననఘుఁ
గృష్ణు నఖిలేశుఁ గేశవు జిష్ణుఁ బరము
వినుతి సేయుచుఁ దత్పాదవనజములకు
వందనము లాచరించి యానంద మొందె. 1314

1315

వ. అంత.

మ. హరి సర్వేశుఁ డనంతుఁ డాద్యుఁ డభవుం డామ్నాయసంవేది భూ
సుర ముఖ్యప్రజలఁ సమస్త ధన వస్తుశ్రేణి నొప్పారఁగా
బరిరక్షింపుచు ధర్మముఁ నిలుపుచుఁ బాపాత్ములం ద్రుంచుచుఁ
బరమోత్సాహ మెలర్ప భూరి శుభ విభ్రాజిష్ణుఁ డై ద్వారకఁ. 1316

క. జనవినుతముగాఁ బెక్కు స, వనములు దనుఁ దాన గూర్చి వై దికయు క్తి
న్నొనరింపుచు ననురాగము, మనమునఁ దనుకొ త్త దైత్యమర్దనుఁ డెలమిఁ.

అధ్యాయము — ౯౦

—: లీలామానుషవిగ్రహుం డగు శ్రీకృష్ణుని వంశానుక్రమ వర్ణనము :—

వ. అట్లు కృష్ణుండు ద్వారకానగరంబునఁ బూజ్యం బగు రాజ్యంబు సేయుచుఁ, బురందర విభవంబున నరవొంది, కనక మణిమయ విమాన మంటప గోపుర ప్రాసాద సౌధ చంద్రశా లాంగణాది వివిధ భవనంబులందును, రంగ దుత్తుంగ తరంగడోలా విలోల కలహంస చక్రవాక కారండస సారస క్రౌంచముఖ జలవిహగ విలస దుచ్చలిత గరుదనిల దర దమల కమల కుముద కల్హారసందోహ నిష్యంద మకరందరస పాన మదవ దిందిందిరకుల కలగాయక ఝంకార నినదం బులును, నిరంతర వసంతసమయ సముచిత పల్లవిత కోరకిత బాలరసాలజాల

1. సదున్నత తన్మహనీయకీర్తికిఁ (హ.)

లాలిత కిసలయవిసర ఖాదన జాత కుతూహలాయమాన కషాయకంఠ కలకంఠ కలరవ మృదంగఘోషంబులును,నిశిత నిజచంచూపుట నిర్దళిత సకలజన నయనానంద సుందర నందిత మాకంద పరిపక్వ ఫలరంధ్ర విగళిత మధుర రసాస్వాదన ముదిత రాజకీర శారికానికర మృదుమధుర వచనరచనావశ కృత్యంబులు నమరఁ, బురంధ్రీజన పీన పయోధరమండల విలిప్త లలిత కుంకుమపంక సంకుల సౌగంధ్యానుబంధ బంధుర గంధానుమోదితుండును, జందనాచల సానుదేశ సంజాత మంజుల మాధవీలతా నికుంజపుంజ మంజుల కింజల్కరంజిత నివాసవిసర విహరమాణ శబరికా కబరికా పరిపూర్ణ సురభి కుసుమ మాలికా పరిమళవహుండును, గళిందకన్యకా కల్లోలసందోహ పరిస్పంద కందళిత మందగమనుండును, నగు మందానిల విధూషకునిచేఁ బోషితాభ్యాసిత లాలిత లగు నేలాలతా వితాన నటుల నటనంబుల విరాజితంబు లగు కాసారతీర భాసురోద్యానంబులందును, జారు ఘనసార పటీర బాలరసాల సాల నీప తాపించ జంబూ జంబీర నింబ కదంబ ప్రముఖ ముఖ్యశాఖి శాఖాకీర్ణ శీతలచ్ఛాయా విరచిత విమల చంద్ర కాంతోపల వేదికాస్థలములందును, నుదంచిత పించవిభాసిత బాలనీలకంఠ కేకారవాకులీకృత కృతకమహీధరంబు లందును, లలిత మణివాలుకానేక పులినతలంబు లందును,గప్పురపుం దిప్పలను, గురువేరు చప్పరంబులను, విరచిత దారుయంత్ర నిబద్ధ కలశనిర్యత్ పయోధారా శీకరపరంపరా సంపాదిత నిరంతర హేమంత సమయ ప్రదేశంబులను, ఇందిరారమణుండు షోడశసహస్ర వధూయుక్తుండై, యందఱ కన్నిరూపు లై, లలిత సౌదామినీలతా సమేత నీలనీరదంబు విసంబించుచుఁ, గరేణుకాకలిత దిగ్గజంబునోజ రాజిల్లుచు, సలిలకేళీ విహారంబులు మొదలైన లీలావినోదంబులు సలుపుచు, నంతఃపురంబునఁ గొలువున్న యవసరంబున, వివిధ వేణువీణాది వాద్యవినోదంబులను, మంజుగానంబులను, కవి గాయక సూత వంది మాగధ జనసంకీర్తనంబులను,నట నటీజన నాట్యంబులను, విదూషక పరిహాసోక్తులను, సరససల్లాప మృదుమధుర భాషణంబులను, బ్రొద్దు పుచ్చుచు, నానందరసాబ్ధి నోలలాడుచుండె, అంత, 1318

మ. అరవిందాక్ష పదాంబుజాత యుగళ ధ్యానానురాగ క్రియా
సరసాలాప విలోకనానుగత చంచ త్సౌఖ్య కేళీరతిన్
దరుణుల్ నూఱు బదాఱువేలు మహితోత్సాహంబునం జొక్కి త
త్పర లై యొండు దలంప కుండిరి సవిభ్రాంతాత్మ లై భూవరా! 1319

వ. అదియునుం గాక. 1320

మ. హరినామాంకిత మైన గీత మొకమా టాలించి మూఢాత్ములా
విరతిం బొందఁగఁ [1]జాలి యుందు రఁట యా విశ్వాత్మ నీక్షింపుచుఁ
బరిరంభింపుచు నంటుచుఁ నగుచు సంభాషింపుచు న్నుండు సుం
దరు లానంద నిమగ్న లౌట కిలఁ జోద్యం బేమి భూ వల్లభా! 1321

వ. అని చెప్పి, మఱియు నిట్లనియె. 1322

ఉ. వారక కృష్ణుఁ డిప్పగిది వైదికవృత్తి గృహస్థధర్మ మే
పారఁగఁ బూని ధర్మమును నర్థముఁ గామము నందుఁ జూపుచున్
గోరిక మీఱ సజ్జనులకుం గతి దానయనంగ నొప్పి సం
సారగతిఁ మెలంగె నృపసత్తమ! లోకవిడంబనార్థమే. 1323

సీ. హరి యిట్లు గృహమేధి యగుచు శతోత్తర షోడశసాహస్ర సుందరులను
మును నీకు నెఱుఁగఁ జెప్పినరీతి నందఱ కన్ని రూపములు దా నర్థిఁ దాల్చి
కై కొని యొక్కొక్క కామినీమణియందు రమణ నమోఘ వీర్యమునఁ జేసి
పదురేసి కొడుకులం బడసె రుక్మిణ్యాది పట్టమహిషులకు నుద్భవులు నై న

తే. నందనులలోన ధరణి నెన్నంగ బాహు
బలపరాక్రమ విజయసంప ద్విశేష
మానితాత్ములు పదునెనమండ్రు వారి
నెఱుఁగ వినుపింతు వినుము రాజేంద్రచంద్ర! 1324

వ. అని యి ట్లను. వారలు ప్రద్యుమ్న, అనిరుద్ధ, దీప్తిమత్, భాను, సాంబ, [2]మిత్ర, బృహద్భాను, మిత్రవింద, వృక, అరుణ, పుష్కర, దేవబాహు, శ్రుతదేవ, సునందన, చిత్రభాను, వరూధ, కవి, న్యగ్రోధు లను నామంబులం బ్రసిద్ధులైరి. వెండియుం, ద్రివక్రయందు సంభవించిన యుపశ్లోకుం డనువాఁడు, తన జనకుండై న కృష్ణ పాదారవింద సేవారతుం డగుచు, నారదయోగీంద్రు నకు శిష్యుం డై, యఖండిత దివ్యజ్ఞాన బోధాత్ముండై, స్త్రీ శూద్ర దాసజన సంస్కారంబై, స్మరణ మాత్రంబున ముక్తి సంభవించునట్టి సాత్త్వత తంత్రం బను వైష్ణవస్మృతి గల్పించె. ఇట్లు మధుసూదన నందనులు బహుప్రజలును, నధికాయురున్నతులును, ననల్ప వీర్యవంతులును, [3]బ్రహ్మణ్యులు నయి,

1. జాలకుందురఁట (తం.) 2. ఈ పేరు తం.వా. ప్రతులలో లేదు. అందువలన సంఖ్య తగ్గినది 3. అబ్రహ్మణ్యులు (వా.)

విఖ్యాతింబొందిరి. వారిని లెక్కవెట్టఁ బదివేల వత్సరంబుల కయినం దీఱదు. మున్ను నీ కెఱింగించినట్లు, తక్కుమారులకు విద్యావిశేషంబులు నియమించు గురుజనంబులు మూఁడు కోట్లు నెనుబదినిమిదివేలుఁ నూర్గు రనం గలిగి యుందురు. అ క్కుమారుల లెక్కింప నెవ్వరికిని వశంబుగాదు. అదియునుం గాక. 1325

క. నరవర! దేవాసుర సం. గరమున మును నిహతులైన క్రవ్యాద సము
త్కరము నరేశ్వరు లై ద్వా, పరమున జనియించి ప్రజల బాధలఁబఱుపఁ. 1326

క. హరి తద్వ్యధార్థమై ని, ర్జరులను యదుకులమునందు జనియింపింపం
ధర నూటొక్క కులంబై, పరఁగిరి వారిని గణింప బ్రహ్మకు వశమే! 1327

వ. అట్టి యన్వయంబునందు మాధవునకు రుక్మిణీదేవియందుఁ బితృసముండును, సమగ్రభుజా విజృంభణుండును నై, ప్రద్యుమ్నుండు జనియించె. అతనికి రుక్మి కూఁతు రగు శుభాంగివలన ననిరుద్ధుం డుదయించె. అతనికి మౌసలావశిష్టుం డైన [1]వజ్రుండు సంభవించె. అతనికిఁ బ్రతిబాహుండు వుట్టె. వానికి సుబాహుండు జన్మించె. అతనికి నుగ్రసేనుండు ప్రభవించె, అతనికి [2]శతసేనుండు గలిగె. ఇట్లు యదు వృష్ణి భోజాంధక వంశంబులు పరమపవిత్రంబు లై, పుండరీకాక్షుని కటాక్షవీక్షణ శయ్యాసనానుగత సరసాలాప స్నానాశన క్రీడావినోదంబుల ననిశంబునుం జెందుచు, సర్వదేవతార్థంబు సమస్తం బైన క్రతువు లొనరింపుచుఁ, బరమానంద కందళిత చిత్తులై రి. అని చెప్పి, వెండియు, 1328

మ. పరమోత్సాహముతోడ మాధవుఁడు శుంభల్లీలఁ బూరించు న
మ్మురళీగానము వీనులం జిలికినఁ మోదించి గోపాల సుం
దరు లేతెంతు రరణ్యభూములకుఁ దద్దాస్యంబుఁ గావించి త
త్కరుణావార్ధి భజింపకుందురె బుధుల్ కౌరవ్యవంశాగ్రణీ! 1329

మ. మతి నెవ్వాని యమంగళఘ్న మగు నామం బర్థిఁ జింతించినఁ
నుతి గావించిన విన్న మానవులు ధన్యుల్ భూరి సంసార దు
ష్కృతులన్ ద్రోతురు కాలచక్ర [3]మహితాసిం బట్టి యాకృష్ణుఁ డీ
క్షితిభారం బుడుగంగఁ జేయు టిది యే చిత్రంబు భూవల్లభా! 1330

వ. ఇ ట్లవ్విధంబునం గోపికాజన మనోజాతుండైన కృష్ణుండు లీలామానుషవిగ్రహుం డై, నిజ రాజధాని యైన ద్వారకాపురంబున నమానుషవిభవంబు లగు సౌఖ్యం బులను బొందలుచుండె. అని చెప్పి, మఱియు ని ట్లనియె. 1331

1. వ్రజుఁడు (వా.) 2. శ్రుతసేనుఁడు (తం.వా.) 3. మహితాస్త్రిం దట్టి యా (తం.వా.)

మ. మనుజేంద్రోత్తమ! యేను నీకుఁ ద్రిజగన్మంగల్య మై యొప్పుఁ జె
ప్పిన యీ కృష్ణకథా సుధారసము సంప్రీతాత్ము లై భక్తిఁ గ్రో
లిన పుణ్యాత్ములు గాంతు రిందు సుఖముల్ నిర్ధూత సర్వాఘు లై
యనయంబుఁ దుదిఁ గాంతు రచ్యుతపదం బై నట్టి కైవల్యమున్. 1332

క. అని యిట్లు బాదరాయణి, మనమున రాగిల్ల నాభిమన్యునకుం జె
ప్పినవిధమున సూతుఁడు ముని, జనుల కెఱింగింప వారు సమ్మతితోడన్. 1333

క. సూతుని బహువిధముల సం, ప్రీతునిఁ గావించి మహిమఁ బెంపారుచు వి
ఖ్యాతికి నెక్కిన కృష్ణ క, థాతత్పరు లై రి బుద్ధిఁ దఱుఁగని భక్తిన్. 1334

చ. సరసిజపత్రనేత్ర! రఘుసత్తమ! దుష్టమదాసురేంద్ర సం
హరణ! దయాపయోధి! జనకాత్మభవానన పద్మమిత్ర! భా
స్కరకుల వార్ధిచంద్ర! మిహికావసుధాధర [1]సూతి సన్నుత
స్ఫురితచరిత్ర! భక్తజనపోషణ భూషణ! పాపశోషణా! 1335

క. మారీచ భూరిమాయా, నీరంధ్ర మహాంధకార నీరేజహితా!
క్ష్మారమణ వినుత పాదాం, భోరుహమహితావతార! పుణ్యవిచారా! 1336

మాలిని. శరధిమద విరామా! సర్వలోకాభిరామా!
సురరిపు విషభీమా! సుందరీ లోక కామా!
ధరణివర లలామా! తాపస స్తోత్రసీమా!
సురుచిర గుణధామా! సూర్యవంశాబ్ధిసోమా! 1337

గద్య. ఇది శ్రీ పరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రి పుత్ర సహజ పాండిత్య పోతనామాత్య ప్రణీతం బయిన, శ్రీ మహాభాగవతం బను మహా పురాణంబునందుఁ ద్రిద్యుమ్న జన్మంబును, శంబరోద్యోగంబును,సత్రాజిత్తునకు సూర్యుండు స్యమంతకమణి నిచ్చుటయుఁ, దన్నిమిత్తంబునం బ్రసేనుని సింహంబు వధించుటయు, దాని జాంబవంతుండు దునిమి, మాణిక్యంబుఁ గొని పోవుటయు, గోవిందుండు ప్రసేనునిం దునిమి మణి గొనిపోయె నని సత్రా జిత్తుండు కృష్ణునందు నింద నారోపించుటయుఁ, గృష్ణుండు తన్నిమిత్తంబున జాంబవంతునిఁ దొడరి, మణియుక్తంబుగా జాంబవతిం గొనివచ్చి, వివాహం

1. జేశ (హ.)

బగుటయు, సత్రాజిత్తునకు మణి నిచ్చుటయు, సత్యభామా పరిణయంబును, పాండవులు లాక్షాగృహంబున దగ్ధు లై రని విని వాసుదేవుంచు బలభద్ర సహితుం డై హస్తినాపురంబున కరుగుటయు, నక్రూర కృతవర్మానుమతం బున శతధన్వుండు సత్రాజిత్తుం జంపి మణి గొనిపోవుటయు, దదర్థం బా సత్య భామ కరినగరంబున కేగి కృష్ణునకు విన్నవించిన నతండు మరలి చనుదెంచి శతధన్వునిం ద్రుంచుటయు, బలభద్రుండు మిథిలానగరంబునకుం జనుటయు, నందు దుర్యోధనుండు రాముని వలనం గదావిద్య నభ్యసించుటయు, గృష్ణుండు సత్రాజిత్తునకుం బరలోకక్రియలు నడపుటయు, స్యమంతక మణి దాచినవా డై, యక్రూరుండు భయంబునం ద్వారకానగరంబు విడిచి పోయిన నతనిలేమి ననావృష్టి యైనం గృష్ణుం డక్రూరుని మరల రప్పించు టయు, దామోదరుం డింద్రప్రస్థ పురంబున కరుగుటయు, నం దర్జున సమేతుం డై మృగయావినోదార్థం బరణ్యంబునకుం జని, కాళిందిం గొని వచ్చుటయు,ఖాండవ దహనంబును, నగ్నిపురుషుం డర్జునునకు నక్షయ తూణీర గాండీవ కవచ రథ రథ్యంబుల నిచ్చుటయు, మయుండు ధర్మరాజునకు సభ గావించి యిచ్చుటయు, నగధరుండు మరలి నిజ నగరంబున కరుగుదెంచి కాళిందిని వివాహం బగుటయు, మిత్రవిందా నాగ్నజితీ భద్రా మద్రరాజ కన్యలం గ్రమంబున వరియించుటయు, నరకాసుర యుద్ధంబును, దద్గృహంబున నున్న రాజకన్యలం బదాఱువేలం దెచ్చుటయు, స్వర్గగమనంబును, నదితికిం గుండలంబుల నిచ్చుటయు, పారిజాతాపహరణంబును, బదాఱువేల రాజ కన్యలం బరిణయం బగుటయు, రుక్మిణీదేవి విప్రలంభంబును, రుక్మిణీ స్తోత్రంబును. గృష్ణకుమారోత్పత్తియు, దద్గురుజన సంఖ్యయు, ప్రద్యుమ్న వివాహంబును, ననిరుద్ధు జన్మంబును, దద్వివాహార్థంబు కుండిన పురంబునకుం జనుటయు. రుక్మి బలభద్రుల జూదంబును, రుక్మి వధయును, నుషాకన్య యనిరుద్ధుని స్వప్నంబునం గని మోహించుటయు,దన్నిమిత్తంబున జిత్రరేఖ సకల దేశరాజులను బటంబున లిఖించి చూపి యనిరుద్ధునిం దెచ్చుటయు, బాణాసుర యుద్ధంబును, నృగోపాఖ్యానంబును, బలభద్రుని ఘోషయాత్రయు, కాళిందీ భేదనంబును, కృష్ణుండు పౌండ్రక వాసుదేవ కాశీరాజుల వధియించు టయు, గాశీరాజ పుత్రుం డయిన సుదక్షిణుం డభిచారహోమంబు వేల్చి, కృత్యం బడసి,కృష్ణుపాలికిం బు త్తెంచిన, సుదర్శనంబుచేత గృత్యను సుదక్షిణ సహితంబుగా గాశీపురంబును భస్మంబు నేయుటయు, బలభద్రుండు రైవత నగంబునందు ద్వివిదుం డను వనచరుని వధియించుటయు, సాంబుండు దుర్యో

ధను కూఁతు రగు లక్షణ నెత్తికొని వచ్చినఁ, గౌరవు లతనిఁ గొనిపోయి చెఱఁ బెట్టుటయుఁ, దద్వృత్తాంతం బంతయు నారదువలన వినిఁ బలభద్రుండు నాగనగరంబునకుం జనుటయుఁ, గౌరవు లాడిన యగౌరవ వచనంబులకు బలభద్రుండు కోపించి, హస్తిపురంబు గంగం బగఁద్రోయం గమకించుటయుఁ, గౌరవులు భయంబున నంగనాయుక్తంబుగా సాంబునిం దెచ్చి సమర్పించుటయు, బలభద్రుండు ద్వారకానగరంబునకు వచ్చుటయు, నారదుండు హరి పదాఱువేల కన్యకల నొక ముహూర్తంబున నందఱ కన్నిరూపు లై వివాహం బయ్యెనని విని దత్ప్రభావంబు దెలియంగోరి యరుగుదెంచుటయుఁ, దన్మాహాత్మ్యంబు సూచి మరలి చనుటయు, జరాసంధునిచేత బద్ధు లయిన రాజులు కృష్ణునిపాలికి దూతం బుత్తెంచుటయు, నారదాగమనంబును, పాండవుల ప్రశంసయును, నుద్ధవ కార్యబోధంబును, నింద్రప్రస్థాగమనంబును, ధర్మరాజు నేయు రాజసూయారంభంబును, దిగ్విజయంబును, జరాసంధ వధయును, రాజబంధ మోక్షణంబును, రాజసూయంబు నెఱవేర్చుటయును, శిశుపాల వధయును, నవభృథంబును, రాజసూయ వైభవ దర్శనాసహమాన మానసుం డై, సుయోధనుండు మయనిర్మిత సభామధ్యంబునం గట్టిన పుట్టంబులు దడియం ద్రెళ్ళుటయును, ద న్నిమిత్త పరిభవంబు నొంది రారాజు నిజపురి కరుగుటయుఁ, గృష్ణుండు ధర్మరాజ ప్రార్థితుం డై, యాదవుల నిలిపి, కొన్ని నెలలు ఖాండవ ప్రస్థంబున వసియించుటయు, సాళ్వుండు తపంబుచేసి, హరుని మెప్పించి, సౌభకాఖ్యం బగు విమానంబు వడసి, నిజ సైన్య సమేతుం డయి, ద్వారకానగరంబు నిరోధించుటయు, యాదవ సాళ్వ యుద్ధంబును, గృష్ణుండు మరలి చనుదెంచి, సాల్వుం బరిమార్చుటయు, దంతవక్త్ర వధయును, విదూరథ మరణంబును, గృష్ణుండు యాదవ బలసమేతుం డయి, క్రమ్మఱ నిజపురంబునకుం జనుటయుఁ, గౌరవపాండవులకు యుద్ధం బగు నని బలదేవుండు తీర్థయాత్ర చనుటయు, నందు జాహ్నవీ ప్రముఖ నదులం గృతస్నానుం డై నైమిశారణ్యంబునకుం జనుటయు, నచ్చటి మునులు పూజింపం బూజితుం డయి, తత్సమీపంబున నున్నతాసనంబున నుండి సూతుండు దన్నుం గని లేవకుండిన, నలిగి, రాముండు కుశాగ్రంబున నతని వధియించుటయు, బ్రహ్మహత్యా దోషంబు గలిగె నని మునులు పలికిన,

సూతుం బునర్జీవితుం జేయుటయు, నమ్మునులకుం బ్రియంబుగా కామపాలుం డిల్వల సుతుం డగు పల్వలుం బరిమార్చుటయు, వారిచేత ననుమతుం డై హలధరుండు తత్సమీప తీర్థంబుల స్నాతుం డయి గంగాసాగర సంగమంబునకుం జనుటయు, మహేంద్ర నగ ప్రవేశంబును, బరశురామ దర్శనంబును, సప్తగోదావరిం గ్రుంకుటయు, మఱియు, మధ్యదేశమందుఁ గల తీర్థంబులాడి, శ్రీశైల వేంకటాచలంబులు దర్శించుటయు, వృషభాద్రి హరిక్షేత్ర సేతుబంధ రామేశ్వరములం గని. తామ్రపర్ణి తీర్థంబు లాడుటయును, గోదానంబు లొనరించి, మలయగిరియందు నగస్త్యునిం గనుటయు, సముద్ర కన్యా దుర్గాదేవుల నుపాసించుటయు, నందు బ్రాహ్మణ జనంబువలనఁ బాండవ ధార్తరాష్ట్ర భండనంబున సకల రాజలోకంబును మృతిఁ బొంది రని వినుటయు, వాయునందన సుయోధనులు గదాయుద్ధ సన్నద్ధులగుట విని, వారి నివారించుటకై రౌహిణేయుం డందుల కరుగుటయు, నచట వారిచేతం బూజితుం డై, వారిని వారింపలేక, మగిడి, ద్వారక కరుగుటయుఁ, గొన్ని వాసరంబులకు మరల నై మిశారణ్యంబునకుం బోయి యచట యజ్ఞంబునుం జేసి, రేవతియునుం, దానును నవభృథంబాడి నిజపురంబున కేతెంచుటయుఁ, గుచేలోపాఖ్యానంబును, సూర్యోపరాగంబునఁ గృష్ణుండు రాముని తోఁ జేరి పురరక్షణంబునకుం బ్రద్యుమ్నాది కుమారుల నిలిపి, షోడశ సహస్రాంగనాపరివృతుం డై, యక్రూర వసుదేవోగ్రసేనాది యాదవవీరులు దోడరా, శమంత పంచక తీర్థంబున కరిగి, కృతస్నానుం డై, వసించియుండుటయుఁ, బాండవ కౌరవాది సకల రాజలోకంబునుం ద తీర్థంబునకు వచ్చుటయుఁ, గుంతీదేవి దుఃఖంబును, నందయశోదా సహితు లై గోప గోపికాజనంబులు చనుదెంచుటయుఁ, గుశల ప్రశ్నాది సంభాషణంబులును, మద్రనన్యా ద్రౌపదీ సంభాషణంబును, దదనంతరంబ సకలరాజలోకంబును శమంతపంచక తీర్థంబుల స్నాతులై, రామకృష్ణాది యాదవవీరుల నామంత్రణంబు చేసి, నిజదేశంబులకుం బోవుటయుఁ, గృష్ణుని దర్శించుటకు మునీంద్రు లేతెంచుటయు, వారి యనుమతిని వసుదేవుండు యాగము నెఱవేర్చుటయు, నంద యశోదాది గోపికా నివహంబుల నిజపురంబున కనిచి, యుగ్రసేనాది యాదవవీరులుం దానును మాధవుండు నిజపురప్రవేశం బగుటయుఁ, దొల్లి కంసునిచేత హతు లై బలిపురంబున నున్న దేవకీదేవి సుతుల రామకృష్ణులు యోగమాయా బలంబునఁ దెచ్చి యామెకు నిచ్చుటయు, నర్జునుండు సుభద్రను వివాహం బగుటయుఁ, గృష్ణుండు మిథిలానగరంబున కరుగుటయు, శ్రుతదేవ జనకుల చరిత్రంబును,

వారలతో బ్రాహ్మణప్రశంస చేయుటయు, గృష్ణుండు మరలి తనపురంబున కరుగుటయు, శ్రుతిగీతలును, హరి హర బ్రహ్మల తారతమ్య చరిత్రంబును, గుశస్థలి నుండు బ్రాహ్మణుని చరిత్రంబును,నతని తనయులు పరలోకంబునకుం బోయిన, గృష్ణార్జునులు తమ యోగబలంబున వారిం దెచ్చి, య వ్విప్రున కిచ్చుటయు, గృష్ణుం డర్జును వీడ్కొని, ద్వారక కరుగుటయు, నందు మాధవు డ న్య ప్రదేశంబుల సకల భార్యాపరివృతుం డై విహరించుటయు, యాదవ వృష్ణి భోజాంధక వంశచరిత్రంబును ననుకథలు గల దశమస్కంధంబునందు నుత్తరభాగము సంపూర్ణము.

కుర్వంతి కేఽపి కృతినః క్వచిద ప్యనంతే
స్వాంతం విధాయ విషయాంతరశాంతి మేవ
త్వ త్పాదపద్మవిగళ న్మకరందబిందు
మాస్వాద్య మాద్యతి ముహు ర్మధుభి న్మనో మే.
వంశీవిభూషితకరా న్నవనీరదాభాత్
పీతాంబరా దరుణబింబఫలాధరోష్ఠాత్
పూర్ణేందుసుందరముఖా దరవిందనేత్రాత్
కృష్ణా త్పరం కిమపి తత్త్వ మహం న జానే.

గూఢార్థదీపిక - మధుసూదన సరస్వతి.

ఓమ్

శ్రీ మహా భాగవతము

—●—

ఏకాదశ స్కంధము

క. †శ్రీసీతాపతి! లంకే, శాసురసంహార చతుర! శాశ్వతనుత వా
ణీ సత్యధిభూ భవ వృ, త్రాసురరిపు దేవజాల! రామనృపాలా! 1

వ. మహనీయ గుణగరిష్ఠ లగు న మ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణ వ్యాఖ్యాన పైఖరీ
సమేతుం డైన సూతుం డిట్లనియె. అట్లు ప్రాయోపవిష్టుం డైన పరీక్షిన్నరేం
ద్రునకు శుకయోగీంద్రుం డయ్యా జన్మ కర్మ వ్యాధి విమోచనంబునకుం గారణం
బగు దివ్యౌషధంబు గావున, శ్రీమన్నారాయణ కథామృతంబు గ్రోలు మని
యిట్లనియె. 2

అధ్యాయము — ౧

—: ఋషిశాపంబున ముసలం బుద్భవించుట :—

మ. బలవత్సైన్యముతోడ గృష్ణుడు మహా బాహాబలోపేతుడై
కలనన్ రాక్షస వీరవర్యుల వడిన్ *ఖండించి భూభార ము
జ్జ్వల మై యుండగ నక్షకేళి కతనన్ [1]గౌరవ్యు తోడ్తోన త
ద్బలముల్ పాండవసైన్యము న్నడచె భూభాగంబు కంపింపగన్. 3

వ. అంత, 4

క. మునివరులు సంతసిల్లిరి, యనయము నందాదులకును హర్షం బయ్యెన్
దన నిజ భక్తులు యాదవ, ఘన వీర సమూహ మపుడు గదు నొ ప్పెసగెన్.

మ. విదితుం డై సకలామరుల్ గొలువ నుర్వీభారమున్ మాన్పి దు
ర్మదసంయుక్త వసుంధరాధిపతులన్ మర్దించి కంసాదులన్
దుదిముట్టన్ వధియించి కృష్ణుడతిసంతుష్టాత్ముడై యున్నచో
యదుసైన్యంబులు భూమి మోవగ నసహ్యం బయ్యె [2]నత్యుగ్ర మై. 6

† క. శ్రీ సీతావల్లభ! లం, కాసుర సంహార! దేవతారాధిత! వా
ణీ సతి కరుణార్చిత! వృ, త్రాసుర మదహరణ! వినుము రామనృపాలా! (క.చ.)

* ఖండించె (?) 1. జావంగ గౌరవ్యసత్ (తం.వా.) 2. నత్యున్నతిన్ (హ.)

సీ. ఈరీతిఁ గృష్ణుండు నేపారఁ బూతనా శకట తృణావర్త సాల్వ వత్స
చాణూర ముష్టిక ధేను ప్రలంబక ద్వి త్యాఘ శిశుపాల దంతవక్త్రి
కంస పౌండ్రాదిక ఖండనం బొనరించి యటమీఁదఁ గురుబలం బణఁచి మఱియు
ధర్మజు నభిషిక్తుఁ దనరఁగాఁ జేసిన నతఁడు భూపాలనం బమరఁ జేసె

తే. భక్తు లగు యాదవేంద్రులఁ బరఁగఁ జూచి
యన్యపరిభవ మెఱుఁగ రీ యదువు లనుచు
వీరిఁ బరిమార్ప నేఁ దక్క వే ఱొకండు
ద్వైవ మిఁక లేదు త్రిభువనాంతరమునందు. 7

వ. అని వితర్కించి, జగదీశ్వరుం, డత్యున్నత వేణుకాననంబు వాయువశంబున నొఱసికొన ననలం బుద్భవం బై దహించుచందంబున, యదుబలంబుల కన్యోన్య వైరానుబంధంబులు గల్పించి, హతం బొనర్చెద ననని, విప్రశాపంబు మూల కారణంబుగాఁ దలంచి, యదుబలంబుల నడంచె అని పలికిన,మునివరు నకు రాజేంద్రుం డి ట్లనియె. 8

క. హరి పాదకమల సేవా, పరు లగు యాదవుల కెట్లు బ్రాహ్మణ శాప
స్ఫురణంబు సంభవించెనొ, యరయఁగ సంయమివరేణ్య! యానతి యీవే. 9

క. అనిన జనపాలునకు ని,ట్లని సంయమికుల వరేణ్యుఁ డతిమోదముతో
విను మని చెప్పఁగఁ దొణఁగెను, ఘనతర గంభీర వాక్ప్రికాశ స్ఫురణన్. 10

—: విశ్వామిత్ర వసిష్ఠ నారదాదులు శ్రీకృష్ణు దర్శనమునకు వచ్చుట :—

వ. నిరుపమ సుందరం బైన శరీరంబు ధరియించి, సమస్త కర్మ తత్పరుం డై, పరమేశ్వరుండు, యదువుల నడంగింపం దలంచు సమయమున, జటా వల్కల కమండలు ధారులును, రుద్రాక్ష భూతి భూషణ ముద్రా ముద్రితులును, గృష్ణాజి నాంబరులును నగు విశ్వామిత్రాసిత కణ్వ దుర్వాసో భృగ్వాంగిరః కాశ్యప వామదేవ వాలఖిల్యాత్రి వసిష్ఠ నారదాది మునివరులు స్వేచ్ఛా విహారంబున ద్వారకానగరంబున కరుగుదెంచి, యందు, 11

సీ. ఘనుని శ్రీకృష్ణునిఁ గౌస్తుభాభరణునిఁ గర్ణకుండల యుగ్మ ఘనకపోలుఁ
బుండరీకాక్షు నంభోధరశ్యామునిఁ గలిత నానారత్న ఘన కిరీటు
నాజానుబాహు నిరర్గళాయుధహస్తు శ్రీవక్షుఁ బీత కౌశేయవాసు
రుక్మిణీ నయనసరోజ దివాకరు బ్రహ్మాది సుర సేవ్య పాదపద్మ

తే. దుష్టనిగ్రహ శిష్ట సంతోషకరణుఁ
గోటిమన్మథ లావణ్య కోమలాంగు
నార్తజన రక్షణైక విఖ్యాతచరితుఁ
గనిరి కరుణాసముద్రుని ఘనులు మునులు. 12

క. వచ్చిన మునిసంఘములకు, విచ్చలవిడి నర్ఘ్య పాద్య విధు లొనరింపఁ
మెచ్చగు కనకాసనముల,నచ్చుగఁ గూర్చుండి వనరుహాక్షునితోడఁ. 13

క. జనములు నిను సేవింపని, దినములు వ్యర్థంబు లగుచుఁ దిరుగుచునుండుఁ
దనువులు నిలుకడ గా వట, వనములలో నున్ననైన వనరుహనాభా! 14

క. తరణంబులు భవజలధికి, హరణంబులు దురితలతల కాగమముల కా
భరణంబు లార్తజనులకు, శరణంబులు నీ పదాబ్జ [1]సంస్మరణంబుల్. 15

మత్తకోకిల. ఒక్కవేళను సూక్ష్మరూపము నొందు టీ వణుమాత్ర మై
యొక్కవేళను స్థూలరూపము నొందు దంతయు నీవ యై
పెక్కు రూపులుఁ దాల్తు నీదగు పెంపు మాకు నుతింపఁగా
నక్కజం బగుచున్న దేమన నంబుజాక్ష! రమాపతీ! 16

క. శ్రీనాయక! నీ నామము, నానా భవరోగ [2]దుఃఖ నాశమునకు వి
న్నాణం బగు నౌషధ మిది, గానరు దుష్టాత్ము లకట! కంజదళాక్ష! 17

వ. అని,యనేకవిధంబులం బ్రస్తుతించిన, మునివరులం గరుణాకటాక్ష వీక్షణంబుల నిరీక్షించి,పుండరీకాక్షుం డిట్లనియె. మదీయ ధ్యాన నామస్మరణంబులు భవరోగ హరణంబులును,బ్రహ్మ రుద్రాది శరణంబులును, మంగళ కారణంబులును నగు. అని మఱియు, నా రూపంబు లయిన మేదినీసురుల పరితాపం బపహరించు పురు మల నైశ్వర్య సమేతులఁ గాఁ జేయుదు. అని యోగీశ్వరేశ్వరుం డానతిచ్చి, యనంతరంబు మీర లిచ్చటికి వచ్చిన ప్రయోజనం బేమి? అనిన, వారలు భవదీయ పాదారవింద సందర్శనార్థంబు కంటె మిక్కిలి విశేషం బొండెద్దిఁ,అని, వాసుదేవ వదనాబ్జామృతంబు నిజనేత్రచకోరంబులం గ్రోలి,యథేచ్ఛావిహారులై, ద్వారకానగరంబున కనతిదూరంబున నుండు పిండారకం బను నొక్క పుణ్యతీర్థం బున కరిగిరి. అంత, 18

క. దర్పించి యాదవులు దమ, నేర్పునఁ గొమరారు సాంబు నెలతుక రూపం
బేర్పడ [3]శృంగారించుక, కర్పూర సుగంధిపోల్కిఁ గావించి రొగిన్. 19

1. సేవానిరతుల్ (హ.) 2. కర్మ (హ.) 3. శృంగారించియు (తం.వా.)

ఉ. మూఁకలుగూడి యాదవులు ముందటఁ బెట్టుక యార్చి నవ్వుచుఁ
బోకలఁ బోవుచుఁ ముని సమూహము కొయ్యన సాఁగి మ్రొక్కుచుఁ
బ్రాకట మైన యీ సుదతి భారపు గర్భమునందుఁ బుత్రుఁడో
యేకతమందు [1]బాలకియొ యేర్పడఁ జెప్పుఁ డటన్న నుగ్రు లై. 20

క. యదు డింభకులను గనుఁగొని, మదయుతు లై వచ్చి రనుచు మదిలో రోషం
బొదవి కనుఁగొనల నిప్పులు, నెదరఁగ హాస్యంబు చనునె చేయఁగ ననుచుఁ.

క. వాలాయము యదుకుల ని, ర్మూలకరం బయినయట్టి ముసలం బొక టీ
బాలిక కుదయించును బొం, డాలస్యము లే దటంచు [2]నట పల్కుటయున్. 22

వ. మదోద్రేకు లయిన యాదవబాలకులు మునిశాప భీతు లై, వడవడ వడంకుచు, సాంబ కుక్షి నిబద్ధ చేలగ్రంథి విమోచనంబు చేయు సమయంబున, ముసలం బొకటి భూతల పతితం బైన, విస్మయంబు నొందిరి, దానిం గొని చని, దేవకీ నందను సన్నిధానంబునం బెట్టి, యెఱింగించిన, నతం డాత్మ కల్పిత మాయా రూపంబగుట నెఱింగియు, నెఱుంగని విధంబున వారలం జూచి యిట్లనియె. 23

క. మది చెడి కన్నుం గానక, మదయుతు లై [3]మునులఁ గల్ల మాటలఁ [4]జెనయం
గదిసి కులక్షియ [5]కారణ, విదితం బగు శాప మొందు వెఱ్ఱులుఁ గలరే? 24

క. ధరణీసుర శాపమునకు, హరి హర బ్రహ్మాదు లైన నడ్డము గలరే
నరు లనఁగ నెంతవారలు, కర మరుదుగఁ బూర్వజన్మ కర్మముఁ ద్రోవఁ.

వ. అది గావున, యతినిందా పరత్వంబున యదువంశనాశంబగు. సందియంబు లేదు. అని పరమేశ్వరుండు వారలం జూచి, సముద్రతీరంబున నొక మహాపర్వతం బున్నది. అందునుండు నత్యుచ్ఛ్రయ విశాల భీషణం బగు పాషాణంబున మీ భుజాబలంబు చేత నీ ముసలంబుఁ దివిచి, దీని చూర్ణంబు మహార్ణవ కబంధంబులఁ గలిపి రండు. పొండు. అని, జగద్విభుం డైన కృష్ణుం డానతిచ్చిన, వారును నట్ల చేసి, తత్కాలితం బైన లోహఖండంబును సరకుగొనక, సాగరంబునం బడవైచిన, నొక్క ఝషకంబు గ్రసించిన, దాని నొక్క లుబ్ధకుండు, జాల మార్గంబునఁ బట్టికొని, తదుదరగతంబైన లోహఖండంబుఁ దెచ్చి, బాణాగ్రంబున ముల్కుగా నొనర్చె. అనియు దత్కథా వృత్తాంతంబు నెప్పినఁ, బాదరాయణిం గనుంగొని, రాజేంద్రుం డిట్లనియె. 26

1. బాలికయొ (ఎం.వా.) 2. నని పల్కుటయున్ (హ.) 3. మీరు (హ.)
4. మునుల (హ.) 5. కారియు (హ.)

—:వసుదేవునకు నారదుండు విదేహార్షభ సంవాద మను పురాతన పుణ్యకథను దెలుపుట:—

క. చిత్తం బే క్రియ నిలుచుం, చిత్తజగురు పాదపద్మ సేవ సదా యత్యుత్తమ మని వసుదేవుఁడు, చిత్తముఁ దగ నిల్పి యెట్లు చెందె మునీంద్రా!

వ. అని యడిగిన, రాజునకు శుకయోగీంద్రుం డి ట్లనియె. 28

అధ్యాయము — ౨

క. వినుము నృపాలక నెప్పెద, ఘన మై విలసిల్లు పూర్వకథ గల దదియుఁ
మును ద్వారక కేతెంచియు, నొనరఁగ నారదుఁడు కృష్ణు నొయ్యనఁ గాంచెఁ.

వ. దేవముని కృష్ణ సందర్శనార్థం బరుగుదెంచి, తద్గృహాభ్యంతరమున కరిగిన,వసుదేవుం డ మ్మునీంద్రుని నర్ఘ్య పాద్యాది విధులం బూజించి, కనకాసనాసీనుం గావించి, యుచిత కథా వినోదంబులం బ్రొద్దు పుచ్చుచు నిట్లనియె. ఏ నరుండు నారాయణ చరణ సరసీరుహ భజన పరాయణత్వంబు నిరంతరంబు నొందఁడట్టి వానికి మృత్యువు సన్నిహితం బై యుండు. నీ దర్శనంబునం గృతార్థుండనైతి. అచ్యుతానంత గోవిందాది నామస్మరణైకాగ్రచిత్తు లైన మీవంటి పుణ్యపురుషుల సమాగమంబున లోకులు సుఖాశ్రయు లై యుండుదురు. దేవతా భజనంబు సేయువారిని గీర్వాణులు ననుగ్రహింతురు. అట్లు సజ్జనులును, దీనవత్సలులు నగువారలు పూజనాది క్రియలచే నా దేవతలను భక్తి సేయుదురు. కావున శ్రీమన్మహాభాగవత కథాసమూహంబులం గల ధర్మంబు లడిగెద. ఏ యే ధర్మంబులు శ్రవణ సుఖంబులుగా వినిన, దండధర కింకర తాడనంబులం బడక, ముకుంద చరణారవింద వందనాభిలాషు లై, పరమపద ప్రాప్తు లగుదు, రా ధర్మంబు లానతిమ్ము. తొల్లి గోవిందునిం బుత్రునిఁ గాఁగోరి, ముక్తిమార్గం బెఱుంగలేక దేవతామాయం జేసి, చిక్కి, చిత్తవ్యసనాంధకారం బగు సంసారం బునం దగులువడి యున్నవాఁడ. హరికథామృతంబు వెల్లిగొల్పుము. అట్లైన సుఖంబు గల్గు. అనిన, వసుదేవ కృతప్రశ్నుం డైన నారదుండు వాసుదేవ కథా ప్రసంగ సల్లాప హర్ష సమేతుం డై, సంతసం బంద ని ట్లనియె. 30

క. నను నీవు సేయు ప్రశ్నము, జనసన్నుత! వేద శాస్త్ర సారాంశం బై
ఘన మగు హరి గుణకథనము, వినుమని వినుపింపఁ దొణఁగె వేడ్క దలిర్పన్.

క. అతి పాపకర్ము లై నను, సతతము నారాయణాఖ్య శబ్దము మదిలో
వితతంబుగఁ బఠియించిన, చతురులఁ గొనియాడఁ గమలసంభవు వశమే. 32

వ. అట్లు గావునఁ బరమేశ్వర భక్తి జనకం బై, కైవల్యపద ప్రాప్తికరంబై, యొప్పుచున్న విదేహార్షభ సంవాదంబు నాఁ బరఁగు నొక పురాతన పుణ్యకథా విశేషం బెటింగించెద. సావధాన మనస్కుండ వై యాకర్ణింపుము. అని యి ట్లనియె.

తే. వినుము స్వాయంభవుం డను మనువునకును
రమణ నుదయించె నట ప్రియవ్రతుఁ డనంగఁ
దనయుఁ డాతని కాగ్నీధ్రుఁ డనఁగ సుతుఁడు
జాతుఁ డయ్యెను భువన విఖ్యాతుఁ డగుచు. 34

వ. ఆ యాగ్నీధ్రునకు నాభి యను ప్రాజ్ఞుం డగు తనూభవుం డుదయించి, బలిచక్ర వర్తితో మైత్రిఁజేసి, ధరణీభారంబు వూని, యాజ్ఞాపరిపాలనంబున సహిత రాజన్య రాజ్యంబుల స్వవశంబులు గావించుకొని యుండె. అంత నా నాభికి సత్పుత్రు డై ఋషభుండు పుట్టె. అతండు హరిదాసుం డై సుతశతకంబు వడసె. అం దగ్రజుం డైన భరతుం డను మహానుభావుండు నారాయణ పరాయణుం డై, యిహలోక సుఖంబులం బరిహరించి, జన్మత్రితయంబున ఘోరతపం బాచరించి, నిర్వాణ సుఖపారవశ్యంబున సకలబంధ విముక్తుం డై, వాసుదేవ పదంబునుం బొందె. అతని పేర భారతవర్షం బను భూఖండ నామ వ్యవహారంబు నెగడి జగంబులం బ్రసిద్ధం బయ్యె. మఱియు నతఁడు దొమ్మండ్రు కుమారులు బల పరాక్రమ ప్రభావ రూప సంపన్ను లై, నవఖండంబులకు నధిష్ఠాత లైరి. వెండియు, వారలలో నెనుబది[1] యొక్కండ్రు కుమారులు నిత్య కర్మానుష్ఠాన పరతంత్రు లయి, విప్రత్వం బంగీకరించిరి. అందుఁ గొందఱు శేషించిన వారలు, కవి హ ర్యంతరిక్ష ప్రబుద్ధ పిప్పలాయన హవిర్హోత్ర ద్రమీళ చమస కరభాజను లనం బరఁగు తొమ్మండ్రుగు రూర్ధ్వ రేతస్కు లయి, బ్రహ్మవిద్యా విశారదు లగుచు, జగత్త్రయంబునుం బరమాత్మ స్వరూపంబుగాఁ దెలియుచు, ముక్తులై, యవ్యాహత గమను లగుచు, సుర సిద్ధ సాధ్య యక్ష గంధర్వ కిన్నర కింపురుష నాగలోకంబులందు స్వేచ్ఛావిహారంబు సేయుచు, నిరంతరానందంబు వహసి యుండ, నొక్కనాఁడు,

క. జగదేకనాథు గుణముల, మిగులఁగ సంస్మరణతోడ మీఱిన భక్తిన్
బగలును రాత్రియు సంధ్యలు, దగిలి జితేంద్రియులు నయిన తపసులు ధాత్రిన్.

క. ఊహింపఁ బుణ్యుఁ డయిన వి, దేహుని యజ్ఞాంతమందు నేతెంచినచో
గేహము వెడలి యెదుర్కొని, మోహవివర్జితులఁ బుణ్యమున సంఘములన్.37

తే అర్ఘ్యపాద్యాది విధులను నర్థితోడఁ
బూజఁ గావించి వారలఁ బొలుపు మిగుల
నుచిత పీఠంబులందుల నునిచి యెలమి
నవ మునిశ్రేష్ఠులను భూమినాయకుండు. 38

1. యొక్కండ్రుగురు (హ.)

క. వారల కిట్లను మీరలు, గారవమున విష్ణుమూర్తిఁ గయికొన్న మహా
భూరి తపోధన వర్యులు, సారవిహీనంబు లయిన సంసారములఁ. 39

క. *ఏరీతిఁ గడవ నేర్తురు, క్రూరులు బహు దుఃఖ రోగ కుత్సితబుద్ధుల్
[1]నీరసులు నరులు గావున, నారయ సుజ్ఞానబుద్ధి నానతి యీరే. 40

—: ఋషభకుమారుం డగు కవి విదేహునకు పరమార్థోపదేశము చేయుట :—

వ. మఱియు, సకల జంతుసంతానంబుకంటె మానుషాకారంబు నొందుట దుర్లభంబు. అంతకంటె నారాయణ చరణయుగళ స్మరణ పరాయణు లగుట దుష్కరంబు. కావున [2]నాత్యంతికంబైన క్షేమం బడుగవలనె. పరమేశ్వరుండు ప్రపత్తినిష్ఠులకు సారూప్యం బెట్లొసంగు నత్తెఱం గానతిండు. అనిన విని, విదేహభూపాలునకు హరికథామృత పానాతిపరవశు లయిన మునిసమాజంబునందుఁ గవి యను మహానుభావుం డిట్లని చెప్పందొణంగె. అరిషడ్వర్గ బునందు నీషణత్రయంబు చేతం దగులువడి, మాత్సర్యయుక్తచిత్తుం డగునట్టి వాని కెవ్విధంబున నచ్యుత పాదారవింద భజనంబు సంభవించు? విశ్వంబును, నాత్మయు వేఱుగా భావించు వానికి [3]భీరుత్వం బెట్లు లేదు? అవిద్యాంధకార మగ్నులకు హరిచింతనం బెట్లు సిద్ధించు? అట్టి నరుండు తొంటి కళేబరంబు విడిచి, పరతత్త్వం బెబ్బంగిఁ జేరు? ముకుళీకృత నేత్రుం డైన నరుండు మార్గభ్రమణంబునఁ దొట్రుపాటు పడి చను చందంబున, విజ్ఞాన విమలహృదయ భక్తిభావనా వశంబు లేకున్నఁ బరమపదంబు వీరి కెవ్విధంబునం గలుగు? అని యడిగితివి గావునఁ జెప్పెద. సావధానుండ వై యాకర్ణింపుము. 41

క. కరణ త్రయంబు చేతను, నరుఁ డే కర్మంబు నేయు నయ్యే వేళఁ
హరి కర్పణ మని పలుకుట, పరువడి సుజ్ఞానమంద్రు పరమ మునీంద్రుల్. 42

వ. జ్ఞానాజ్ఞానంబులందు సంకలితుం డైన స్మృతివిపర్యయంబు నొందు. అట్లు గావున గురుదేవతాత్మకుం డై బుద్ధిమంతుం డైన మర్త్యుండు శ్రీవల్లభు నుత్తమోత్తముని గాఁ జిత్తంబునఁ జేర్చి, సేవింపవలయు. స్వప్నమనోరథేచ్ఛా

---

* ఈ పద్యము వెంట - క. ప. ప్రతులలో ఈ క్రింది పద్యమున్నది.

సార విహీనమై దురితజాల మహోర్మి సమగ్రమై కడుం
గ్రూర రుజా జలగ్రహ విఘూర్ణిత మై కడగానరాని సం
సారమహాంబుధిఁ గడపఁజాలు నుపాయము నంబుజోదర
స్మార కృపాసమృద్ధియును చాలగ నెట్లు ఘటించు చెప్పవే.

1. మీరలు సులభులు గావున (గ.) 2. ఆధ్యాత్మిక స్వరూపం బైన (చ.ట.ద.ప.డ.)
3. ఐరత్వం బెట్లు లేదు (హ.)

ద్యవస్థలయందు సర్వసంకల్ప నాశం బగుటంజేసి,వానిఁ గుదియంబట్టి, నిరంతర హరిధ్యానపరుం డైన వానికిఁ గై వల్యంబు సులభంబునం గరతలామలకం బై యుండు. 43

సీ. సంతతంబును గృష్ణ సంకీ ర్తనంబులు వీనుల కింపుగా వినఁగవలయు
హరినామ కథనంబు హర్ష ంబు తోడుతఁ బాటల నాటలఁ బరఁగవలయు
నారాయణుని దివ్య నామాక్షరంబులు హృద్వీథి సతతంబు నెన్నవలయుఁ
గంజాక్షు లీలలు గాంతారముల నై న భ క్తియు క్తంబుగాఁ బాడవలయు.

తే. వెఱ్ఱిమాడ్కిని లీలతో విశ్వమయుని
నోడువుచును లోకబాహ్యత నొందవలయు
నింతయును విష్ణుమయ మని యెఱుఁగవలయు
భేద మొనరింపవలవదు మేదినీశ! 44

—:ఋషభకుమారు లగు హరియు నంతరిక్షుండును జేసెడు భాగవత స్వరూపోపదేశము:—

వ. అనిన విదేహభూపాలుండు,భాగవతధర్మం బెద్ది,యే ప్రకారంబునం బ్రవ ర్తించు? అట్టి భాగవతచిహ్నంబు లెవ్వి? ఇంతయు నెఱింగింప మీర యర్హులరు. అనిన, నందులో హరి యను మహాత్ముం డి ట్లనియె. 45

తే. *సర్వభూతమయుం డై న సరసిజాక్షుఁ
డతఁడె తన యాత్మయం దుండు ననెడివాఁడు
[1]శంఖ చక్రధరుండంచుఁ జనెడు వాఁడు
భ క్తి భావాభిరతుఁడు వో భాగవతుఁడు. 46

క. వర్ణాశ్రమ ధర్మంబుల, నిర్ణయ కర్మములఁ జెడక నిఖిల జగత్సం
పూర్ణుఁడు హరి యను నాతఁడె, వర్ణింపఁగ భాగవతుఁడు వసుధాధీశా! 47

వ. ఇట్లు సర్వసంగపరిత్య క్తుం డై, నిఖిలాంతరాత్మకుం డై న పరమేశ్వరుం డరుణ గభ స్తి కిరణ సహస్రంబుల లోకత్రయంబునుం బావనంబు చేయుచందంబున, [2]నందనందనుని చరణారవింద రజఃపుంజంబులచేతం బవిత్రంబు నేయుచు,సురా సుర జేగీయమానం బై న జనార్దన పాదారవిందంబునకు వందనాభిలాషుఁ డై,

* "సర్వభూతేషు యఃపశ్యేత్ భగవద్భావ మాత్మనఃభూతాని భగవత్యాత్మన్యేష భాగవతో త్తమఃఁ (2-45)

1. శంఖ చక్రధరుండగు సాధుజనుఁడు (తం.) 2. తన (తం.వా.)

భక్తియు లవమాత్రంబునుం జలింపనీక, సుధాకరోదయంబున దివాకర జనిత తాపంబు నివారణం బైన భంగి, నారాయణాంఘ్రి నఖ మణి చంద్రికా నిరస్త హృదయ తాపుండు, నాత్మీయ భక్తి [1]రచనానుబంధ బంధురుండును నై, వాసుదేవ చరణసరోరుహ ధ్యానానంద పరవశుం డగు నతండు, భాగవత ప్రధానుండు. అని యెఱింగించిన, విని విదేహుం డిట్లనియె. 48

అధ్యాయము — 8

క. గజరాజ వరదు గుణములు, త్రిజగత్పావనము లగుట దేటపడంగా
సుజన మనోరంజకముగ, విజితేంద్రియ! వినగ నాకు వేడుక పుట్టెన్. 49

వ. అనిన విని, యంతరిక్షుం డను ఋషిశ్రేష్ఠుం డిట్లనియె. 50

క. పరమ బ్రహ్మ మనంగా, బరతత్త్వం మనంగ బరమపద మనగను నీ
శ్వరుఁ డనఁ గృష్ణుఁ డన జగ,ద్భరితుఁడు నారాయణుండు దా వెలుఁగొందున్.

వ. అవ్యక్త నిర్గుణ పరబ్రహ్మంబునందుఁ దనకు విపర్యయంబుగా జననం బైన జ్ఞానంబె విష్ణుమాయ యనంబడు.పరమేశ్వరుం డట్టి మాయచేత జగంబునిర్మించి, నిశ్చింతుం డై యుండు. ఇంద్రియార్థ భ్రమణంబు నేనెడు దుర్మతులకు సుషుప్త్యా ద్యవస్థలు వరుసను గలుగుట గాక,పరమేశ్వరునిఁ బొందరామి యను నాలుగవ యవస్థయుఁ గలుగు.స్వప్నంబునందు గ్రాహ గ్రాహ్యక [2]గ్రహణంబు లను త్రివిధ భేదంబులుం గలిగియుండు. ఈ చందంబున నవిద్యాంధకార సంవృతం బై, మూఁడు విధంబులఁ బర్యవసించు మనోరథంబు [3]స్వప్నావస్థయం దణఁగిన క్రియఁ, ద్రివిధం బగు మాయయు, నాత్మయందు లీనం బగు. పరమేశ్వరుండు మొదలం బృథివ్యాది మహాభూతమయం బైన సృష్టినిఁ గలుగఁ జేసి, యందుఁ బంచభూతాత్మకం బైన యాత్మ కేకాదశేంద్రియంబులచేత భేదంబు పుట్టించుచు, గుణంబులచేత గుణంబు లంగీకరించుచు, నాత్మయందుఁ బ్రద్యోతిత గుణంబులవలన గుణానుభావంబు చేయనున్న వాఁ డయి, సృష్టి నాత్మీయంబుగా భావించును. దేహి, కర్మమూలంబున నైమిత్తిక కర్మంబు లాచరింపుచుఁ, దత్ఫలం బంగీకరించి,దుఃఖైకవశుం డై వర్తించు. పెక్కు దుఃఖంబులం బడి, యీ దేహి, కర్మఫల ప్రాప్తుం డగుచు,భూతసంప్లవ పర్యంతంబు పరవశుం డై, జన్మమరణంబులం బొరలుచుండు. అంత్యకాలం బాసన్నం బైన, ద్రవ్య గుణ స్వరూపం బగు జగంబు ననాదినిధనం బగు కాలంబు ప్రకృతిం బొందించును. అటమీఁద శతవర్షంబులు వర్షంబు లేమిచే నత్యుగ్ర లోకలోచసు తేజంబున

1. రణా (వా.) 2. గ్రాహయితృత్వంబులను (హ.); గ్రాహిత్వంబులను (తం.)
3. స్వప్నావస్థం గడఁగిన (హ.)

సకలలోకంబులు దహింపఁబడు. అంత నధోలోకంబున నుండి సంకర్షణముఖ జనితానలం బూర్ధ్వ శిఖాజాలంబుల వాయు సహాయం బై, దిక్కులయం దెల్లఁ బ్రవర్తించు.అటమీఁదసంవర్తక వలాహక గణంబులు శతసంవత్సరంబులు సలిల ధారాపాతంబుగా వర్షంబులు గురియు. అందు విశాద్రూపంబు లీనం బగు. అంత నీశ్వరుండు [1]నింధనాగ్నిరూపంబున నవ్యక్తంబుఁ బ్రవేశించు. తదనంతరంబ ధరణీ మండలంబు వాయుహృత గంధం బై, కబంధరూపంబు దాల్చు. ఆ జలంబు హృతరసం బై, తేజోరూపంబు నొందు. ఆ తేజంబు తమోనిరస్తం బై, వాయువం చణంగు. ఆ గంధవహుండును స్పర్శవిరహితుం డై, యాకాశంబు నందు సంక్రమించు. ఆ విష్ణుపదంబును విగత శబ్దగుణంబు గలది యై, యాత్మ యం చణంగు. ఇంద్రియంబులును, మనంబును, బుద్ధియు, వికారంబులతోడ నహంకారంబుఁ బ్రవేశించు. ఆ యహంకారంబు స్వగుణయుక్తం బై, పరమాత్మనుం జేరు. ఇట్లు త్రివర్ణాత్మక యై, సర్గ స్థితి లయకారిణి యగు మాయ యిట్టిది యని, తత్స్వరూప మాహాత్మ్యంబులు వివరించిన, నరపాలుం డి ట్లనియె.

ఉ. [2]జ్ఞానవిహీన మైన సర[3]సంఘము గానఁగరాని మాయఁ దా
లోన నడంచి యెటు హరిలోకముఁ జెందుదు రంతయుం దగన్
భూనుత! సత్యవాక్య గుణ భూషణ! యి క్కథ వేడ్కతోడుతన్
[4]బూనుక చెప్పు మన్నను బ్రబుద్ధుఁడు ని ట్లను గారవంబునన్. 53

—:ఋషభకుమారులలోఁ బ్రబుద్ధ పిప్పలాహ్వయులు నెప్పెడు పరమార్థోపదేశము:—

వ. సూర్యోదయాస్తమయంబులం బ్రతిదినంబు నాయువు క్షయంబు నొంద, దేహ కళత్ర మిత్ర భ్రాతృ మమత్వ పాశబద్ధు లై విడివడు నుపాయంబు గానక, సంసారాంధకారమగ్ను లై, గతాగతకాలంబుల నెఱుంగక, దివాంధంబు లగు జంతుజాలంబుల భంగి, జన్మ జరా రోగ విపత్తి మరణంబు లందియు, శరీరంబ మే లనుచుఁ బ్రమోద మోహ మదిరాపాన మత్తు లై, విషయాసక్తం జిక్కి తమ్ముం దా రెఱుంగక యుండి, విరక్తిమార్గంబు దెలియక వర్తించు మూఢు లగు జనంబుల పొంతలం బోవక, కేవల విష్ణుభక్తిభావంబు గల సద్గురులం బ్రతిదినంబును భజియించి, సాత్త్వికంబును, భూతదయయును, హరి కథామృత పానంబును, బ్రహ్మచర్య వ్రతంబును, విషయంబుల మనంబు చేరకుండుటయు, సాధు సంగంబును,సజ్జనమైత్రియు,వినయసంపత్తియ,శుచిత్వంబును,తపంబును,

1. "నిరింధన ఇవానలః" (3-16). 2. విహీనుఁ లైన (తం.వా.) 3. సంఘముఁగానఁగరాని మాయఁదా లోన నడంచి (తం.వా.) 4. బూనిక (తఁ.వా.)

క్షమయు, మౌనవ్రతంబును, వేద శాస్త్రాధ్యయన త దర్థానుష్ఠానంబును, నహింసయు, సుఖదుఃఖాది ద్వంద్వసహిష్ణుతయు, నీశ్వరుని సర్వగతునిఁగా భావించుటయు, ముముక్షుత్వంబును, జనసంగ వర్జనంబును, వల్కలాది ధారణంబును, యదృచ్ఛాలాభ సంతుష్టియు, వేదాంత శాస్త్రార్థ జిజ్ఞాసుత్వంబును, దేవతాంతర నిందా వర్జనంబును, గరణత్రయ శిక్షణంబును, సత్యవాక్యతయు, శమదమాది గుణవిశిష్టత్వంబును, గృహారామ క్షేత్ర కళత్ర పుత్ర విత్తాదుల హరి కర్పణంబు నేయుటయు, నితరదర్శన వర్జనంబు నేయుటయును, భాగవతోత్తమ ధర్మంబులు. అని చెప్పి, యిట్లనియె. 54

క. హరిదాసుల మిత్రత్వము, మురరిపు కథ లెన్నికొనుచు మోదముతోడన్
[1]హరుషాశ్రు పులకితుం డయి, పురుషుఁడు హరిమాయ గెలుచు భూపవరేణ్యా!

వ. అనిన రాజేంద్రుండు వారల కిట్లనియె భాగవతులారా! సకలలోక నాయకుండగు నారాయణుఁ డనం బరఁగిన పరమాత్ముని ప్రభావంబు వినవలతు. ఆనతిండు. అనిన, పిప్పలాహ్వయుం డిట్లనియె. 56

సీ. నరవర! విను జగన్నాథుని చారిత్ర మెఱిఁగింతు నీ మది కింపు మిగుల
లస దుద్భవ స్థితి లయ కారణం బయి దేహాంద్రియాదులఁ దిరము గాఁగఁ
జొనుపు నెప్పుడు పరంజ్యోతి స్వరూపంబు [2]జ్వాల లనలునందుఁ జనని పగిది
నింద్రియంబులు నాత్మ నెనయవు శబ్దంబు [3]పొరయక సుషిరంబుఁ బొందు సత్య

తే. మనఁగ సత్త్వ రజ స్తమోమయగుణంబు
మహ దహంకార రూప మై మహిమ వెలయుఁ
జేతనత్వంబు గల దీని జీవమందు
రిదియ సదసత్స్వరూప మై యెన్నఁబడును. 57

వ. దీనికిం బెక్కనది పరమాత్మ నెఱింగి, కమలసంభవాదులు నుతియింతురు. ఇట్టి పరమాత్మ, స్థావర జంగమంబుల నధిష్ఠించి, వృద్ధిక్షయంబులం బొందక, నిమిత్తమాత్రంబునం దరు లతాదులందు జీవంబు లేక, తదంతరస్థుం డై వర్తించు. అంత సర్వేంద్రియావృతం బైన యాకారంబు నష్టం బైన, మనంబునుం బాసి, శ్రుతివిరహితుం డై తిరుగుచుండు. నిర్మల జ్ఞానదృష్టి గలవానికి భానుప్రభాజాలంబు తోఁచినక్రియను, సుజ్ఞానవంతుండు హరిభక్తిచేత గుణ కర్మార్థంబు లైన చిత్తదోషంబులు భంజించి, భగవత్సదనంబుఁ జేరు. అనిన, విని, రా జిట్లనియె. 58

1. భరితాశ్రు (తం.వా.) 2. జ్వాలల ననలుండు జననిపగిది (తం.వా.) 3. చొరకయ (వా.)
శబ్దోఽపి బోధక నిషేధత యాత్మమూల మర్థోక్త మాహయ దృతేన నిషేధ సిద్ధిః (3-40)

క. పురుషుం డే యే కర్మము, పరువడిఁ గావించి పుణ్యపరుఁ డై మనుఁ దా
దురితములఁ దొరఁగి మురరిపు, చరణయుగం బెట్లు చేరు సన్మునివర్యా! 59

—: ఋషభ కుమారులలో నావిర్హోత్ర ద్రమిళులు తెలుపు పరమార్థోపదేశము :—

వ. అనిన విని, [1]యం దావిర్హోత్రుం డిట్లనియె. కర్మాకర్మ ప్రతిపాదకంబు లగు శ్రుతి వాదంబు ల[2]లౌకిక వర్ణితంబులు. అట్టి యామ్నాయంబులు సర్వేశ్వర స్వరూపంబులు గాన విద్వాంసులు [3]న్నెఱుంగ లేరు. అవి కర్మాచారంబు లనం బడు. మోక్షంబుకొఱకు నారాయణభజనంబు పరమపావనంబు. వేదోక్తంబుల నాచరింపక, ఫలంబులకు వాంఛ నేయువార లనేక [4]జన్మాయుతంబులం బడయుదురు. మోక్షంబు నపేక్షించువాఁడు విధిచోదిత మార్గంబున హరిం బూజింప వలయు. అట్టి పూజాప్రకారం బెట్లనిన, పవిత్ర గాత్రుం డై, జనార్దను సన్నిధిం బూతచిత్తుం డై, విధ్యుక్త ప్రకారంబునఁ జక్రధరుని ధ్యానించి, గంధ పుష్ప ధూప దీప నై వేద్యంబులు సమర్పించి, సాష్టాంగ దండప్రణామంబు లాచరించి, భక్తిభావనా విశేషం బగు నతండు హరిం జేరు. అని చెప్పిన విని, విదేహుం డిట్లనియె. ఈశ్వరుం డేయే కర్మంబుల నాచరించె నంతయు నెఱింగింపుము. అనిన ద్రమీళుం డిట్లనియె. 60

అధ్యాయము - ౫

క. తారల నెన్నఁగ వచ్చును, భూరేణుల లెక్కఁ బెట్టఁ బోలును ధాత్రిన్
నారాయణ గుణకథనము, లారయ వర్ణింపలేరు హర బ్రహ్మాదుల్. 61

వ. ఇట్లు గావున నాత్మ సృష్టంబై న మనంబునఁ, బంచభూత నికరం బను పురం బొనరించి, యందు నిజాంశంబునం బ్రవేశించి, సగుణ నిష్ఠుం డై, నారాయణాభిధానంబునుం గల ఋషీశ్వరుం డగు పరమేశ్వరుండు వెలుఁ గొందెను. అతని దశేంద్రియంబులచేతఁ బాలితంబు లైన దేహంబులు ధరియించి, జగద్రక్షకత్వ సంహారకత్వాది గుణంబులు గలుగుటం జేసి, గుణనిష్ఠుం డై, రజ స్సత్త్వ తమో గుణంబుల బ్రహ్మ విష్ణు రుద్రమూర్తు లనం బరఁగి, త్రిగుణాత్మకుం డనంబడు నారాయణాఖ్యుని చరిత్రం బెఱింగించెద. ఆకర్ణింపుము. 62

క. ధర్ముండు దక్షపుత్రిక, నిర్మలమతిఁ బెండ్లి యాడి నెఱిఁ బుత్రుని స
త్కర్ముని నారాయణఋషి, నర్మిలిఁ గనె నతఁడు బదరికాశ్రమమందున్. 63

1. యందు హవిర్హోత్రుండు (హ.) 2. లౌకిక (హ.తం.వా.): "కర్మాకర్మ...వేదవాదోన లౌకికఃు" (3-47) 3. ఎఱుంగుదురు (శ.ప.గ.జ.) 4. జన్మాంతరంబులం (తం.వా.)

తే. అట్టి నారాయణాహ్వయుం డైన మౌని
బదరికాశ్రమ మందు నపార నిష్ఠ
దపము గావింప బలభేది దలకి మదిని
మీనకేతను దివిజకామినులఁ బనిచె. 64

వ. వారు నారాయణాశ్రమంబునకు నతని తపోవిఘ్నంబు సేయ వచ్చునప్సు డ
వ్వనంబు, సాల రసాల బిల్వ కదళీ ఖర్జూర జంబూ జంబీర చందన పున్నాగ
మందారాది వివిధ వృక్ష నిబిడంబును, బుష్ప ఫల భరిత శాఖావనమ్ర తరు
లతా బృందంబును,మాధవీ కుంజ మంజరీపుంజ మకరందపాన మత్త మధుకర
నికర ఝంకారరవ ముఖరిత హరిదంతరంబును,గనకకమల కల్హార విలస త్సరో
విహరమాణ చక్రవాక బక క్రౌంచ మరాళ దంపతి మండల మండితంబును,
మృణాళభోజ నాసక్త సారసచయ చంచూపుట విపాటిత కమల ముకుళ కేసరవిసర
వితత ప్రశస్త సరోవరంబును నై, వెలయు. అ వ్వనంబున నిందువదన
లందంద మందగమనంబులం జెందు ఘర్మజలబిందు బృందంబులు నఖాంతంబుల
నోసరింపుచు డాయం జనునప్పుడు. 65

చ. మదనుని బాణజాలమున మగ్నతఁ బొందక ధైర్యవంతుఁ డై
ముదితల వాఁడిచూపులకు మోహము నొందక నిశ్చలాత్ముఁ డై
హృదయమునందు నచ్యుతు రమేశు ననంతు జగన్నివాసునిఁ
వదలక భక్తి నిల్పుకొని వారికి ని ట్లనె మౌని పెంపునఁ. 66

క. జంభారి పంపునను మీ,రంభోరుహ వదనలార! యరుదెంచితి రా
రంభ ద్విహారవాంఛా, రంభంబునఁ దిరుగుఁ డనిన లజ్జించి వెసఁ. 67

సీ. దేవమౌనీశ! నీ దివ్యచారిత్రంబు నెఱిఁగి సన్నుతి నేయ నెవ్వఁ డోపుఁ
బుత్ర మిత్ర కళత్ర భోగాదులను మాని తపము గావించు సద్ధర్మ్మలకును
విఘ్నముల్ చెందునే విశ్వేశుఁ గొల్చిన యతనికి నంతరాయంబు [1]గలదె
కామంబు క్రోధంబు గలిగిన తపములు పల్వలోదకముల భంగిఁ గావె

తే. నిన్ను వర్ణింప నలవియే నిర్మలాత్మ!
రమణ లోఁగొను మా యపరాధ మనుచు
సన్నుతించిన నతఁడు ప్రసన్నుఁ డగుచుఁ
దనదు సామర్థ్య మెఱిఁగింపఁ దలఁచి యపుడు. 68

1. వలన (హ.)

వ. అ మ్మునీశ్వరుండు పరమాశ్చర్య నిధానంబుగా నిజ తనూరుహంబుల వలనం
ద్రికోటి కన్యకా నివహంబుల నుద్భవింపం జేసిన,గంధర్వ విబుధ కామినీ సము
దయంబులు పరమాద్భుత భయంబులు మనంబులం బొడమ సన్నుతించి,
య వ్విలాసినీ సమూహంబులో నూర్వశి యను దానిం గొని చని, పాకశాసను
సభాభవనంబునం బెట్టి, తద్వృత్తాంతం బంతయు విన్నవించిన, నాశ్చర్యయు క్త
హృదయుం డై ,సునాసీరుం డూరకుండె.ఇట్టి నారాయణ మునీశ్వరు చరిత్రంబు
వినువారలు, పరమ కల్యాణగుణవంతు లగుదురు. అని చెప్పిన. 69

తే. ఋషభునకు నాత్మ [1]యోగ మీ రీతిఁ జెప్పి
యచ్యుతుఁడు భూమిభారము నడఁప నంత
సొరిది నవతారములు దాల్చి [2]సొంపుమీఱ
రాత్రిచరులను జంపె నీరసముతోడ. 70

వ. అట్టి పరమేశ్వరుని లీలాగృహీతంబు లగు మత్స్య, కూర్మ,వరాహ,నారసింహ,
వామన, రామ, రఘురామ, రామ,బుద్ధ, కల్క్యవ్యవతారంబు లనేకంబులు
గలవు. శేషభాషాపతుల కైన వర్ణింప నలవిగాదు. మతీయును. 71

సర్వలఘు సీసము :

నవ వికచసరసిరుహ నయనయుగ!నిజచరణ గగనచర నది![3]నిఖిల నిగమ వినుత!
జలధి[4]సుత కుచకలశలలిత మృగమద రుచిరపరిమళితనిజహృదయ!ధరణిధరణ!
ద్రుహిణముఖ సురనికర విహిత మతికలిత గుణ!కటిఘటిత రుచిరతర కనకవసన!
భుజగ రిపు వరగమన!రజతగిరిపతి వినుత!సతత[5]వృత జప నియమసరణి చరిత!

తే. తిమి! కమఠ! కిటి! నృహరి! [6]ముదిత బలినిహి
త పద! పరశుధర! [7]దశవదన విదళన!
మురమథన! కలుష [8]సుముదప హరణ
కరివరద! ముని [9]నర సుర గరుడ వినుత! 72

వ. ఇ వ్విధంబునం బ్రవర్తిల్లిన శ్రీమన్నారాయణమూ ర్తిలీలావిలాసంబులనంతంబులు
గలవు. మనోవాక్కాయ కర్మంబుల హరిపూజనంబు నేయక, విపరీత గతులం
దిరుగుచుండు జడుల కె వ్విధంబున గతి గలుగు? అనిన, న ప్పుడమిఱేఁ

1. యోగంబు రూఢిఁ జెప్పి నచ్యుతుఁడు (తం.); యోగమీరీతిఁ జెప్పి నచ్యుతుఁడు (వా.)
2. సొంపునెవఁడు (హ.) 3. జనిత (తం.వా.) 4. జని (హ.) 5. జపరత (వ్రా.ప్ర.) 6. నమిత (హ.)
7. దనకరవిదళన (హ.) 8. ముదపహృతి నిపుణ (హ.) 9. మనుజసుర (హ.)

డ ప్పరమపురుషులం జూచి, యట్టి జడులు ముక్తినొందు నుపాయం బెట్టుట? అంతయు నెఱింగింపుము. అనిన, [1]చమసుం డిట్లనియె. 73

అధ్యాయము - ౫

—: ఋషభకుమారులగు చమస కరభాజనులు నేనెడు పరమార్థోపదేశము :-

సీ. హరిముఖ బాహూరు వర పదాబ్జములందు వరుస జతుర్వర్ణ వర్గసమితి
జనియించె నందులో సతులును శూద్రులు హరి దలంతురు కలిహాయనముల
వేద శాస్త్ర పురాణ విఖ్యాతు లయి కర్మకర్తలై విప్రులు గర్వ మెసగి
హరిభక్తిపరులను హాస్యంబు నేయుచు నిరయంబు నొందుట నిజము గాదె

తే. [2]మృదుల పక్వాన్నములను దా మెసగగోరి
జీవహింసకు జనువాని జెందు నఘము
హరి నుతింపక స్త్రీలోలు డైనవాడు
నరకవాసుండు నగుచుండు ననవరతము. 74

వ. అట్లు గావున, గృహ క్షేత్ర పుత్ర కళత్ర ధన ధాన్యాదులందు మోహితుండయి, ముక్తి మార్గంబు లప్రత్యక్షంబు లని, నిందించువాడును, హరిభక్తి విరహితుండును, దుర్గతిం గూలుదురు. అని మునివరుం డానతిచ్చిన, విదేహుం డిట్లనియె. 75

ఆ. ఏ యుగంబునందు నేరీతి వర్తించు
నెట్టి రూపువాడు నె వ్విధమున
మును నుతింపబడెను ముని దేవ గణముచే
విష్ణు డవ్యయుండు విశ్వవిభుడు?

వ. అనిన విని, యందు గరభాజనుం డిట్లనియె. నానావతారంబులును, నానారూపంబులును, బహువిధ వర్ణంబులునుం గలిగి, రాక్షసులను సంహరించి, దుష్టజన నిగ్రహంబును, శిష్టజన పరిపాలనంబును జేయుచుం, గృతయుగంబున శుక్లవర్ణుం డై, చతుర్బాహుం డై, జటా వల్కల కృష్ణాజినోత్తరీయ జపమాలికా దండ కమండలు ధరుం డై, హరి, నిర్మల తపో ధ్యానానుష్ఠాన గరిష్ఠు లైన పురుష శ్రేష్ఠులచేత హంసుండు, [3]సుపర్ణుండు, వైకుంఠుండు, ధర్మ్ముండు, అమలుండు, యోగీశ్వరుండు, ఈశ్వరుండు, పురుషుండు, అవ్యక్తుండు, పరమాత్ముండు అను దివ్యనామంబులం బ్రసిద్ధి వహించి, మొదటియుగంబున గణుతింపంబడు.

1. చ్యవనుం డిట్లనియె (క.చ.గ.జ.డ.) 2. మృదుల పక్వాన్న భోజనములను మాని (తం.వా.) 3. సువర్ణుండు (తం.వా.)

త్రేతాయుగంబున రక్తవర్ణం డై, బాహుచతుష్క మేఖలాత్రయ విశిష్టుం డై, హిరణ్యకేశుండును, వేదత్రయ స్వరూపుండును, స్రుక్ స్రువా ద్యుపలక్షణ శోభితుండును నై, విష్ణు యజ్ఞ పృశ్నిగర్భ సర్వదేవోరుక్రమ వృషాకపి జయంతోరుగాయాఖ్యల బ్రహ్మవాదులచేత నుతియింపంబడు. ద్వాపరంబున శ్యామల దేహుండును, పీతాంబర ధరుండును, బాహుద్వయోపశోభితుండును, దివ్యాయుధ ధరుండును, శ్రీవత్స కౌస్తుభ వనమాలికా విరాజమానుండును, మహారాజోపలక్షణుండును నై, జనార్దన వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్నానిరుద్ధ [1]ఋషి [2]పురుష [3]మహాత్మ విశ్వ నారాయణ విశ్వరూప సర్వభూతాత్మకాది నామంబుల వెలసి, మూర్ధాభిషిక్తులచేత సన్నుతింపంబడు. కలియుగంబున, గృష్ణవర్ణుండును, గృష్ణ నామకుండు నై, భక్త సంరక్షణార్థంబు పుండరీకాక్షుండు, వివిధ యజ్ఞంబులచే సంకీర్తనాదులచేతం బ్రస్తుతింపంబడు. హరి రామ నారాయణ నృసింహ కంసారి నళినోదరాది బహువిధ నామములచే బ్రహ్మవాదులును, మునీంద్రులును నుతియింపుదురు. మఱియును, 77

తే. ద్రవిళదేశంబునందుల, దామ్రపర్ణి
[4]సహ్యజా కృతమాలాది సకలనదుల
నెవ్వఁడేనియు భక్తితో నేగి యచట,
బొదలి తర్పణ మొగిఁ జేయఁ బుణ్య మొదవు.

వ. ఇ ట్లవ్విధంబునం బ్రశంసింపం దగిన కావేర్యాది మహానదీ పావన జలస్నాన పాన దానంబులను, విష్ణ్వాన కథా సుధారసానుభవంబుల న్నిరూఢు లగు భాగవతోత్తములు గలిగిరేనియుం, జెడనిపదంబు బొందుదురు. అని, ఋషభకుమారులు భగవత్ ప్రతిబింబంబు లయిన, పరమపురుషులువోలె, విదేహ జనపాలునకు నిశ్రేయస పదప్రాప్తికరంబు లయిన, భగవద్భక్తి ధర్మంబు లుపదేశించి, యంతర్ధానంబునొందిరి. మిథిలేశ్వరుండును సుజ్ఞానయోగంబంగీకరించి, నిర్వాణ పదంబు నొందె. ఈ యుపాఖ్యానంబు వ్రాసిన, బఠించిన, వినిన, నాయురారోగ్యైశ్వర్యంబులు గలిగి, పుత్ర పౌత్రవంతు లయి, సకల కలికల్మష రహితు లై, విష్ణులోక నివాసు లగుదురు. అని, నారదుండు వసుదేవునకుం జెప్పి, మఱియు, 78

సీ. కమలాక్ష పదభక్తి కథనముల్ వసుదేవ! విని యఘంబులఁ బాసి వెలసి తీవు
భువనప్రసిద్ధిగాఁ బొలుపొందు సత్కీర్తి కై వల్యలక్ష్మియుఁ గలుగు మీఁద
నారాయణుండు నీ నందనుం డను మోహ మెడలించి విష్ణుఁగా నెఱిఁగి కొలువు
మతఁడు నీ తనయుఁ డై యవతరించుటఁ జేసి సిద్ధించె దేహసంశుద్ధి నీకు

1, 2, 3 తం. వా. లలో లేవు. 4. యిలను గావేరియై ప్రవహించె గాన (అన్ని వ్రా.ప్ర.)

తే. సరస సల్లాప సౌహార్ద సౌష్ఠవమున
భావనం బైతి శిశుపాల పౌండ్ర నరక
మురజరాసంధ యవనులు ముదముతోడ
వాసుదేవునిఁ జెందిరి వైరులయ్యు. 80

క. దుష్టజన నిగ్రహంబును, శిష్ట ప్రతిపాలనంబు సేయఁ హరి దా
సృష్టి నవతార మొందెను, ప్రసృమఖానేక దివిజసంఘము వొగడఁ. 81

—: బ్రహ్మాది దేవతలు శ్రీకృష్ణుని వైకుంఠమునకుఁ బిలువ వచ్చుట :—

వ. అట్లు గావున లోకరక్షణార్థంబు కృష్ణుం డవతార మెత్తె. అని, హరి భక్తిపరంబు లగు నుపాఖ్యానంబులు నారదుం డుపవ్యసించిన విని, విస్మితచిత్తుఁ లై, దేవకీవసు దేవులు కృష్ణునిం బరమాత్మునిఁగా విచారించిరి. అని, శుకుండు రాజునకుం జెప్పిన నతండును, "మునీంద్రా! యదువుల నేప్రకారంబున హరి హరియించె. సపరివారు లగు బ్రహ్మరుద్రేంద్ర దిక్పాలక మునీంద్రులు ద్వారకా నగరప్రవేశం బెట్లుచేసిరి. ఏమయ్యె. మఱియుం బరమేశ్వర కథామృతంబు వీను లలరం జవిగొనియు నింకం దనివి సనదు. భక్తరక్షకుం డగు హరి చారిత్రం బే రీతిం జాఁగె. తర్వాతి వృత్తాంతం బంతయు నెఱింగింపుము" అనిన శుకుం డి ట్లనియె. 82

అధ్యాయము — ౬

క. సుర గరుడ ఖచర విద్యా, ధర హర పరమేష్ఠిముఖ సుధాశనులు మునుల్
సరసిజనయనుని గనుఁగొన, సరుదెంచిరి ద్వారవతికి నతిమోదమునఁ. 83

క. కని పరమేశుని యాదవ, వనరోహిత పారిజాతు వనరుహనేత్రుం
జనకామిత ఫలదాయకు, వినుతించిరి దివిజు లపుడు వేదోక్తులతోఁ. 84

తే. అఖిలలోకేశ! సర్వేశ! యభవ! నీవు
నుదయ మందుట భూభార ముడుపు కొఱకుఁ
బంచ వింశోత్తర శతాబ్ద [1]పరిమితంబు
[2]నయ్యె విచ్చేయు వైకుంఠ హర్మ్యమునకు. 85

వ. అనినఁగమలభవ భవముఖ నిఖిల సురగణంబుల వచనంబు లియ్యకొని, కృష్ణుండు వారలతోడ యాదవుల కన్యోన్య వైరానుబంధంబులు గల్పించి, వారల హతంబు గావించి భూభారం బడంచి, యిదె వచ్చెదం బొండని చెప్పి, వీడ్కొలిపినఁ గమలాసనాది బృందారకులు నిజస్థానంబులకుం జనిరి. అంత,

1. పరిమితయ్యె (హ.) 2. గోరివిచ్చేయుమయ్య వైకుంఠమునకు (హ.)

—: శ్రీకృష్ణుండు దుర్నిమిత్తంబులం గని యాదవులను ప్రభానతీర్థమునకుఁ బంపుట :—

సీ. కాక ఘూకంబులు కనక సౌధములలోఁ బగలు వాపోయెడి బహువిధముల
నశ్వవాలంబుల ననల ముద్భవ మయ్యె నన్నంబు మొలిచె మహాద్భుతముగ
శుకశారికలు రాత్రి సొగసె విస్వరముల జంతువు వేఱొక్క జంతుఁ గనియె
నొగిఁ బౌరగృహముల [1]నుల్కలు నుదయించె బెరసెఁ గావిరి రవిబింబ మపుడు

తే. గాన నుత్పాతములు చాలఁ గానఁబడియె
నరయ నిం దుండవవలదు యదువులార!
తడయ కిపుడ ప్రభాస తీర్థమున కరుగుఁ
డనుచు శ్రీకృష్ణుఁ డెంతయు నానతిచ్చె. 87

క. నారాయణు వచనముల క,పారం బగు సమ్మదమున బలములతోడన్
దార సుత మిత్రయుతు లై, వారణ హయ సమితితోడ పడి నేఁగి రొగిన్. 88

—: శ్రీకృష్ణమూర్తి యుద్ధవునికి పరమార్థోపదేశము చేయుట :-

వ. అంత, 89

క. జ్ఞానమున నుద్ధవుఁడు దన, మానసమున నెఱిఁగి శ్రీరమాధిప! హరి! యో
దీనజన కల్పభూజమ!, శ్రీనాయక! [2]దిక్కు నీవె శ్రితభయహరణా! 90

వ. ఇట్లు నుతియించి, దేవా! నీవు యదుక్షయంబు గావించి, చన నే మే విధంబున నిర్వహింతుము. నీ సహచరుల మై, గడపిన మజ్జన భోజన శయనాసనాది కృత్యంబులు మఱవ వచ్చునే. అని యుద్ధవుం డాడిన వాసుదేవుం డి ట్లనియె.

అధ్యాయము — ఐ

బ్రహ్మాదిదేవతా ప్రార్థనంబునం జేసి, దాత్రీభారంబు నివారించితి. ఇంక ద్వారకా నగరంబు నిందుకు సప్తమ దివసంబున సముద్రుండు ముంపంగలవాఁడు. యదుక్షయంబునుం గాఁగల యది. అంతటం గలియుగంబు ప్రాప్తం బయ్యెడి. అందు మానవులు ధర్మవిరహితులును, నాచారహీనులును, నన్యాయపరులును, నతిరోషులును, మందమతులును, నల్పతరాయువులును, బహురోగ పీడితులును, నిష్పలారంభులును, నాస్తికులు నై, యొండొరుల మెచ్చక యుందురు. కావున నీవు సుహృద్బాంధవ స్నేహంబు వర్జించి, యింద్రియ సౌఖ్యంబులఁ బొరయక, క్షోణితలంబునం గల పుణ్యతీర్థావగాహనంబు సేయుచు, మానస వా గక్షి శ్రోత్ర ఘ్రాణేంద్రియ గృహ్యమాణం బగు వస్తుజాతంబు నశ్వరంబుగా నెఱుం

1. నుల్కము లుదయించె(తం.); నుత్పలలుదయించె(హ.)2. మాకు నీవేదిక్కని పొగడెఁ(హ.)

గుము. పురుషుండు నానార్థ కామంబుల నంగీకరించి, నిజ గుణదోషంబుల మోహితుం డై యుండు, కావున హ స్తిపకుండు గంధనాగంబులను బంధించు చందంబున, నింద్రియములను మనోవికారంబులను నిగ్రహించి, యీషణ త్రయంబును వర్జించి, మోదభేదంబుల సముండవుగా వ ర్తింపుచు, నీ జగం బంతయు నాత్మాధిష్ఠితంబుగా నెఱింగి, మాయాదుల నాత్మ తత్త్వాధీనంబులుగ దెలియుచు, జ్ఞానవిజ్ఞాన యుక్తుండ వై, యాత్మానుభవ సంతుష్టుండ వై, విశ్వంబును నన్నుగా భావించి, వ ర్తింపవలయు. అని, వాసుదేవుం డానతిచ్చిన, నుద్ధవుండు భక్తివినయంబులం గరంబులు మొగిడ్చి. *మహాత్మా! సన్న్యస్త లక్షణంబు దుష్కరంబు. పామరు లగువా రాచరింపలేరు. నీ మాయచేత భ్రాంతు లై, చేయునది తెలియని సాంసారికులు భవాబ్ధిం గడచి, యెట్లు ముక్తి వడయుదురు.భృత్యుండ నై న నామీఁది యనుగ్రహంబునం జేసి యానతిమ్ము. బ్రహ్మాది దేవతా సముదయంబును బాహ్య వస్తువుల భ్రాంతు లై, పర్యటనంబు సేయుదురు. నీ భక్తులై న పరమభాగవతులు న మ్మాయావిరసనంబు సేయు దురు. గృహిణీ గృహస్థుల కై నను, యతుల కై నను, నిత్యంబు నీ నామ స్మరణంబు మోక్ష సామ్రాజ్య ప్రదంబు. కావున, బరమేశ్వర! నీదు చరణంబుల శరణంబు నొందెద. కృపారసంబు నాపై నిగుడింపుము. అని, ప్రియసేవకుం డై న యుద్ధవుండు పలికిన, నతనికిఁ గంసమర్దనుం డిట్లనియె. అట్లు పురుషున కాత్మకు నాత్మయై గురు వని యెఱుంగుము.కుపథంబులకుం జనక, సన్మార్గవర్తి యై,పరమం బయిన మన్నివాసంబునకుం జనుము. సర్వ మూలశక్తి సంపన్నుండ నై న నన్ను సాంఖ్యయోగపరులు నిరంతర భావంబులందుఁ బురుషభావం బుగా భావించి, తలంపుచుందురు. మఱియు, నేక ద్వి త్రి చతుష్పాద బహు పాదాపాదంబులు నై యుండు జీవజాలంబులలోన ద్విపాదంబులు గల మనుష్యులు మేలు.వారలలోన నిరంతర ధ్యానగరిష్ఠు లై న యోగీంద్రు లుత్తములు. వారలలో సందేహపరులచే నగ్రాహ్యుండగు నన్ను, సత్త్వగుణ గ్రాహ్యునిఁగా నెఱిఁగి, నిజ చేతఃపంకజంబునందు జీవాత్మ పరమాత్మల నేకంబుగాఁ జేసి, శంఖ చక్ర గదా ఖడ్గ శార్ఙ్గకౌమోదకీ కౌస్తుభాభరణ యుక్తుంగాఁ దలంపుచు నుండు వారలు పరమ యోగీంద్రు లనియును, పరమ జ్ఞాను లనియును జెప్పి

* ఈ వచన భాగమునకు ''ప'' ప్రతిలో ఈ క్రింది కందము లున్నవి.

"నరులు సన్న్యస్తులై? భువి, బరగుట దుష్కరము దాని బరికించితగ
నిరుపమ నిష్ఠాముఖులై, చరియింపగలేరు చక్రి చెపు మేర్పడగ"
"నీ మాయా భ్రాంతులు నై, సామాదిగుణంబులేక సంసారికులై
కామాది గుణము జెందక; భూమిని నెట్లుండవచ్చు పుణ్యచరిత్రా!"

మఱియు, నవధూత యదు సంవాదం బను పురాతనేతిహాసంబు గలదు. చెప్పెద నాకర్ణింపుము. 91

—:అవధూత యదు సంవాదము:—

ఉ. పంకజనాభుఁ డుద్ధవుని పైఁ గల కూర్మనిఁ జెప్పె నొప్ప [1]నెం
దంకిలి లేక యన్ని దిశలందుఁ జరింపుచు నిత్యతృప్తుఁ డై
శంకర వేషధారి [2]యొక సంయమి యా యదురాజుఁ జేర నే
వంకను నుండి [3]వచ్చి తన వానికి ని ట్లనె నర్థి నేర్పడన్. 92

క. అవధూత వల్కె నంతటఁ, బ్రవిమల విజ్ఞాననిపుణ భవ్యులు గురువుల్
తవిలిన నిరువదినలువురు, నవనిన్ విజ్ఞాని నైతి నని పల్కుటయున్. 93

వ. అంత యదుప్రవరుం డి ట్లనియె. దేహి లోభమోహాదుల వర్జించి, జనార్దనుని నేవిధంబునఁ జేరవచ్చు? నెఱింగింపుము. అనిన, నతం డి ట్లనియె. 94

సీ. పరధన పరదార పరదూషణాదులఁ బరవస్తు చింతఁ దాఁ బరిహరించి
ముదిమిచే రోగము లుదయింప కట మున్న తనువు చంచలతను దగులకుండ
బుద్ధి సంచలతచేఁ బొదలక యటమున్న శ్లేష్మంబు గళమునఁ జేరకుండ
శక్తియుక్తులు మది [4]సన్నగిల్లకమున్న భక్తిభావనచేతఁ బ్రౌఢుఁ డగుచు

తే. దైత్యభంజను దివ్యపాదారవింద
భజన నిజ భక్తిభావనఁ బ్రాజ్ఞుఁ డగుచు
నవ్యయానందమును బొందు ననుదినంబు
[5]నతఁడు గర్మవిముక్తుఁ డౌ ననఘచరిత! 95

ఉ. దారలయందుఁ బుత్ర ధన ధాన్యములందు ననేకభంగులం
గూరిమిచేయు మర్త్యుఁ డతిఘోర వియోగజ దుఃఖమగ్నుఁ డై
నేరుపు దక్కి చిక్కువడి నీతి వివేకహీనుఁ డై మనో
భారముతోఁ గపోతపతిభంగి నిజంబుగఁ బోవు నట్ట మై. 96

1. నా, తంకములేక నన్నిదిశలందు (హ.); నా, తంకుఁడు మఱి తామహుఁడు దాఁ బదు నాల్గవ తాత యున్నచో (తం.) 2. యగు సంయమి యొక్కరుఁ డేగుదేర (తం.) 3. వచ్చి తని వానితో నిట్లనె (హ.); వచ్చితని వానికి నిట్లనె (తం.)

"అవధూతం ద్విజం కంచి చ్చరంత మకుతోభయం, కవిం నిరీక్ష్యతరుణం యదుఃపప్రచ్ఛ ధర్మవిత్" (7-25) 4. చేవదీయకమున్న (హ.) 5. నరుఁడు (హ.)

వ. ఇందు కొక్క యితిహాసంబు గలదు. మహారణ్యంబున నొక్క కపోతంబు దార సమేతంబుగా నొక్క నికేతనంబు నిర్మించి, యన్యోన్య మోహాతిరేకంబునఁ గొంతకాలంబునకు సంతానసమృద్ధిగలది యై, యపరిమితంబు లైన పిల్లలు దిరుగాడుచుండఁ, గొన్ని మాసంబులు భోగానుభవంబునం బొరలుచుండం, గాల వశంబున నొక్క లుబ్ధకుం డురులొడ్డిన, నందు దారాపత్యంబులు దగులుపడిన, ధైర్యంబు వదలి, మోహాతిరేకంబునం గపోతంబు గళత్ర పుత్ర స్నేహంబునం దాను నందుఁ జొచ్చియు, నధిక చింతాభరంబునం గృశీభూతం బయ్యె. కావున నతితీవ్రం బైన మోహంబు గొఱగాదు. అట్లుగాన, నిరంతర హరి ధ్యాన పరుం డై, భూమి పవన గగన జల కృపీటభవ సోమ సూర్య కపోత [1]తిలిత్స జలధి శలభ ద్విరేఫ గజ మధుమక్షికా హరిణ పాఠీన పింగళా కురర డింభక కుమారికా శరకృ త్సర్ప లూతా సుపేశకృత్తుల సముదయంబు నుండి వాని గుణంబు లెఱింగికొని, యోగీంద్రులు మెలంగుదురు. అనిన. 97

అధ్యాయము - ఛ

క. ఇవి దెలియవలయు నాకును, బ్రవిమలమతి వానిఁ దెలియఁబలుకు మనంగన్
[2]వివరము వినుమని కృష్ణుఁడు, సవినయుఁ డగు నుద్ధవునికిఁ జయ్యన చెప్పెన్.

వ. ఇ ట్లీధంబున, భూమివలన నైరణయు, గంధవహునివలన బంధురం బగు పరోప కారంబును, విష్ణుపదంబువలనఁ [3]గాలసృష్ట గుణసాంగత్యంబు లేమియు, నుద కంబు వలన నిత్యశుచిత్వంబును, నగ్నివలన నిర్మలత్వంబును, నిశాకర ప్రభా కరులవలన నధికాల్ప సమత్వ జీవగ్రహణ మోక్షణంబులును, గపోతంబువలనఁ గళత్ర పుత్ర స్నేహంబును. నజగరంబువలన [4]స్వేచ్ఛాసమాగతాహారంబును, వననిధివలన నుత్సాహ [5]శోషణంబులును, శలభంబువలన శక్త్యనుకూల కర్మ చరణంబును. భృంగంబువలన సార మాత్రగ్రహణ విశేషంబును, స్తంబేర మంబువలనం గాంతా వైముఖ్యంబును, సరఘువలన నిరంతర సారసంగ్రహ గుణంబును, హరిణంబువలనఁ జింతాపరత్వంబును, జలచరంబువలన జిహ్వాచా ల్యంబును, బింగళవలన యథాలాభ సంతుష్టియుఁ, గుररంబువలన మోహ పరిత్యాగంబును. డింభకువలన విచారపరిత్యాగంబును, గుమారికవలన సంగ త్యాగంబును, శరకారునివలనం దదేకనిష్ఠయు, దందశూకంబువలనం బరగృహ వాసంబును, నూర్ణనాభివలన సంసారపరిత్యాగంబును, గణుందురువలన లక్ష్యగత జ్ఞానంబు విడువకుండుటయు నసంగల వీని గుణంబు లెఱింగి, కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యంబు లను నరిషడ్వర్గంబుల జయించి జరామరణ

1. తిలిప్స (హ. తం. వా.) 2. గ్రమమున (హ.) 3. సృష్టి (హ.) 4. స్వేచ్ఛా విహార సమాగతాహారంబును (తం.వా.) 5. రోషణంబులు (తం.వా.)

విరహితంబుగా వాయువు వశంబు చేసి, గాత్ర [1]పవిత్రత్వంబు కొఱకు షట్కర్మ నిరతుం డై, పుర నగర గ్రామంబులు పరిత్యజించి, పర్వతారణ్యంబుల సంచరింపుచు, శరీర ధారణార్థంబు నియమిత స్వల్పభోజనుం డై, భేదమోదంబులు సరియకా భావించి, లోభమోహంబులు వర్జించి, నిర్జితేంద్రియుం డై నన్నెకాని యొం డెఱుంగక, యాత్మనిష్ఠచే బవిత్రాంతఃకరణుం డైన యోగి నాయందుఁ గలయు. కావున, 99

క. మోహితుఁ డై వసుకాంక్షా, వాహినిలోఁ బిక్కి క్రూరవశుఁ డై యెవ్వం
డూహాపోహ లెఱుంగక, దేహము నలఁగంగఁ జేయు దీనత నొందున్. 100

వ. ఇందుకుఁ బురాతనవృత్తాంతంబు గలదు. సావధానచిత్తుండ వై వినుము. మిథిలానగరంబునఁ బింగళ యను గణికారత్నంబు గలదు. దానివలనఁ గొంత పరిజ్ఞానంబు గొంటి. అ దె ట్లనిన, న మ్మానిని వసుకాంక్షంజేసి, యాత్మసఖుని మొఱంగి, ధనం బిచ్చువానినిం జేకొని, నిజ నికేతనాభ్యంతరంబునకుం గొని, చని, రాత్రి నిద్ర లే కుండుచుం, బుటభేదన విపణీ మార్గంబులఁ బర్యటనంబు సలుపుచు, నిద్రాలస్య భావంబున జడలు వడి, యర్థాపేక్షం దగిలి, తిరిగి, యలసి యాత్మసుఖంబు నేయు నాతండే భర్తయని చింతించి, నారాయణు నిట్లు చింతింప, నతని కైవల్యంబు చేరవచ్చు నని విచారించి, నిజ శయనాది స్థానంబులు వర్జించి, [2]వేగిన వాసుదేవ చరణారవింద [3]వందనాభిలాషిణి యై, దేహంబు విద్యుత్ప్రకారం బని చింతించి, పరమతత్త్వంబునందుఁ జిత్తంబు గీలుకొలిపి, ముక్తురా లయ్యె. అని యెఱింగించి, 101

అధ్యాయము - ౮-౦౬

క. దేహము నిత్యము గా దని, మోహముఁ దెగఁగోసి శుద్ధ మునివర్తనుఁ డై
గేహము వెలువడి [4]నరుఁ డు, త్సాహమునం జెందు ముక్తిసంపద ననఘా! 102

వ. మఱియు, నొక్క పురాతన పుణ్యకథ వినుము. కనకావతీపురంబున నొక్కధరాసురుని గన్యకారత్నంబు గలదు. అ వ్యధూతిలకంబు రత్నసమేతంబు లగు కంకణంబులు ధరియించి, బంధుజనంబులకు నాతిథ్యంబు గావించుకొఱకు, కాలితండులంబులను రహస్యంబుగా ముసలంబుఁ జేకొని దంచునప్పుడు, కంకణంబు లతిరావంబుగా మ్రోయుచుండ, న ప్పరమపతివ్రత యందుకు [5]నసహ్యపడి, యన్నియు డులిచి, యొక్కటి నిలిపె. అ ట్లేకచిత్తంబునందత్తఱపడక భగవ

1. పవిత్రత్వంబున కరుగుచు (హ.) 2. వేగిరంబ (తం.వా.) 3. వందనాభిలాషయై (హ.)
4. జన, ను (హ.) 5. నసహ్యయై (హ.)

దాయత్తంబైన యేక చిత్తంబునం బ్రసన్నచిత్తులై, నరులు ముక్తు లగుదురు, అట్లు గాన, నవిద్యావిద్యలు నా మాయగా విచారించి, కేవల పశుమార్గులుగాక షడ్గుణైశ్వర్య సంపన్ను లైన యోగీంద్రుల పగిది, సుఖంబు గోరక యుండు వారలు ముక్తులగుదురు. సర్వంబును విష్ణుమాయఁగాఁ దెలియుము. అని యుద్ధవునికిం జెప్పిన, నతండు, దేవా! నీ రూపం బేలాగునం గానవచ్చు. అనిన, నతం డిట్లనియె. భక్తి భావనా పరాయణుం డై, కృపాపరతంత్రుం డై, మిత భాషణుం డై, బొంకక, కర్మంబుల మదర్పణంబుగాఁ జేసిన యతండు భాగవతుండు. మత్కథలును మజ్జన్మకర్మంబులును ఎనుచు, మత్సేవకు లయిన భాగవతులం జూచి, తన గృహంబునకుం గొనిపోయి, మజ్జన పూజన భోజన శయన వినయ ధ్యానంబులం బరితుష్టులం జేసిన యతండును భాగవతుం డనంబడు. ఇట్లైంతకాలంబు జీవించు నంతకాలము నడపు నతండు మద్రూపమున వైకుంఠ నిలయంబు నొందు. అదియునుం గాక, గంధ పుష్ప ధూప దీప నైవేద్యంబుల లక్ష్మీసమేతుండ నై, శంఖ చక్ర గదా శార్ఙ్గాది యుక్తుండ నైన నన్ను శుక సనకాది యోగీంద్రులు,నంబరీష విభీషణ రుక్మాంగదులు మొదలు గాఁగల భాగవతులు, శాస్త్రాచార చోదితులు గాక. భక్తి భావనా విశేషంబున నన్నేమఱక, నిత్యంబును జింతనాయుక్తులై న న్నెఱింగిరి. మథురానగరంబునకు హలాయుధ సమేతుండ నై యే నరుగుచో గోపిక లోపికలు లేక భక్తియోగంబునఁ జింతించి, ముక్తులైరి. ఇది భక్తియోగ ప్రకారంబు. అని యుద్ధవునికిం జెప్పిన. 103

క. ధ్యానం బే క్రియ నిలుచును, ధ్యానం [1]బే రీతి దగు నుదాత్తచరిత్రా!
ధ్యాన ప్రకార మంత య, నూనంబుగఁ జెప్పుమయ్య! యుర్వీరమణా! 104

వ. అని యడిగిన, నయ్యదవేంద్రుం డిట్లని పలుకం దొణంగె. దారు మధ్యభాగంబున ననలంబు సూక్ష్మరూపమున వర్తించుచందంబున. నందం బై, సకల శరీరులయందు నచ్చేద్యుండును, నదాహ్యుండును, నశోష్యుండును నైన జీవుండు వసియించియుండు. అనిన, నుద్ధవుం డిట్లనియె. సనక సనందనాది యోగీంద్రులకు యోగమార్గం బే రీతి నానతిచ్చితివి. అది యే విధం బానతీవే. అని, యభ్యర్థించిన, నతం డిట్లనియె. వారలు చతుర్ముఖు నడిగిన, నతండు నేనును దెలియనేర ననిన, వారలు విస్మయం బందుచుండ, నే నాసమయంబున హంస స్వరూపుండ నై, వారల కెఱింగించిన తెఱంగు వినుము. పంచేంద్రియంబులకు దృష్టం బైన పదార్థం బనిత్యంబు. నిత్యదృష్టి బ్రహ్మం బని తెలియ

1. ఏ రీతిఁ దగు (తం.వా.)

వలయు, దేహి కర్మార్జిత దేహుం డై, సంసార మమతల నిరసించి, నిశ్చలజ్ఞాన యుక్తుం డై, మత్పద ప్రాప్తుం డగు. స్వప్నలబ్ధ పదార్థంబు నిజముగాని క్రియఁ గర్మానుభవ పర్యంతంబు కళేబరంబు వర్తించు అని, సాంఖ్యయోగంబున సనకాదులకు నెఱింగించిన విని, బ్రహ్మ మొద లైన దేవత లెఱింగిరి. వారల వలన భూలోకంబునందుఁ బ్రసిద్ధం బయ్యె. అది గావున నీవును నెఱింగి కొని పుణ్యాశ్రమంబులకుం జనుము. అస్మదీయ భక్తియుక్తులను హరిపరాయణులను నిరసింపక, యట్టి భాగవతుల చరణ రజఃపుంజంబు తన శరీరంబు సోఁకఁ జేయు నతండును, ముద్రాధారణ పరులకును, హరి దివ్యనామంబును ధరియించు వారలకును సన్మోదకంబులు నిడు నతండును, వాసుదేవభక్తులం గని హర్షించు వాఁడును, భాగవతులు, అని చెప్పి, మఱియు, సర్వసంగ పరిత్యాగంబుచేసి, యొం డెఱుంగక, నన్నే తలంచు మానవునకు భుక్తి ముక్తి ప్రదాయకుండ నై, యుండుదు. అని యానతిచ్చిన నుద్ధవుండు, జ్ఞానమార్గం బేరీతి యానతీయవలయు అనిన, హరి యిట్లనియె. ఏకాంతమానసుం డై, హస్తాబ్జం బూరుద్వయంబున సంధించి, నాసాగ్రంబున నీక్షణంబు నిలిపి, ప్రాణాయామంబున నన్ను హృదయ గతుంగాఁ దలంచి, యష్టాదళ ధారణాయోగ సిద్ధు లెఱింగి, యందు నణిమాదులు ప్రధానసిద్ధులుగాఁ దెలిసి, యింద్రియంబుల బంధించి, మనం బాత్మయందుఁ జేర్చి, యాత్మ నాత్మతోఁ గీలించిన బ్రహ్మపదంబుఁ బొందు. భాగవత శ్రేష్ఠ లితర ధర్మంబులు మాని, నన్నుం గాంతురు. తొల్లి పాండునందనుం డగు నర్జునుండు యుద్ధ రంగంబున విషాదంబు నొంది, యిట్ల యడిగిన, నతనికి నేఁ జెప్పిన తెఱంగు నెఱింగించెద. [1]భూతంబులందు నాధారభూతంబును, సూక్ష్మంబుల యందు జీవుండును, దుర్జయంబులయందు మనంబును, దేవతలయందుఁ బద్మగర్భుండును, వసువులయందు హవ్యవాహుండును, నాదిత్యులయందు విష్ణువును, రుద్రులందు నీలలోహితుండును, బ్రహ్మలయందు భృగువును, ఋషులలోన నారదుండును, ధేనువులయందుఁ గామధేనువును, సిద్ధులలోనం గపిలుండును, దైత్యులలోఁ బ్రహ్లాదుండును, గ్రహంబులలోఁ గణాధిపయును, గజంబులలో నైరావతంబును, హయంబులలో నుచ్చైశ్శ్రవంబును, నాగంబులలోన వాసుకీయును, మృగంబుల లోనఁ గేసరియును, నాశ్రమంబులందు గృహస్థాశ్రమంబును, వర్ణంబులలోన నోంకారంబును, నదులయందు గంగయును, సాగరంబులలో దుగ్ధసాగరంబును, నాయుధంబులలోఁ గార్ముకంబును, గిరులయందు మేరువును, వృక్షంబులలో

1. ''వా.'' ప్రతిలో ఈ క్రింది భాగ మధికముగా నున్నది.
చరాచరభూతం బైన జగంబంతయు మదాకారంబుగా భావించి.

నశ్వత్థంబును, నోషధులలోన యవలును,యజ్ఞంబులయందు బ్రహ్మయజ్ఞంబును, వ్రతంబులం దహింసయు, యోగంబులందు నాత్మయోగంబును, స్త్రీలలోన శతరూపయును, భాషణంబులలోన సత్యభాషణంబును, ఋతువులందు వసంతాగమంబును, మాసంబులలో మార్గశీర్షంబును, నక్షత్రంబులలో నభిజిత్తును, యుగంబులయందు గృతయుగంబును, భగవదాకారంబులందు వాసుదేవుండును, యక్షులలో గుబేరుండును, వానరులయం దాంజనేయుండును, రత్నంబులయందు బద్మరాగంబును, దానంబులలో నన్నదానంబును. దిథులయం దేకాదశియు, నరులయందు వైష్ణవుం డై భాగవతప్రవర్తనం బ్రవర్తించు వాడును. నివి యన్నియు మద్విభూతులుగా నెఱుంగుము. అని, కృష్ణుం డుద్ధవున కుపన్యసించిన. వెండియు నతం డిట్లనియె. 105

అధ్యాయము —౧౭—౧౮

క. వర్ణాశ్రమ ధర్మంబులు నిర్ణయముగ నానతిమ్ము నీరజనాభా!
కర్ణ రసాయనముగ నవి, వర్ణింపుము వినెద నేడు వనరుహనేత్రా! 106

వ. అనిన గృష్ణుండు నాలుగువర్ణంబుల యుత్పత్తియు, నాలుగాశ్రమంబుల కిట్టిట్టి వర్ణంబు లనియును, నాలుగువేదంబులం జెప్పిన ధర్మంబులును, ప్రవృత్తి నివృత్తి హేతువు లగు పురాణేతిహాస ధర్మశాస్త్రంబులును, వైరాగ్య విజ్ఞానంబులును, నివి మొదలుగాగల వన్నియు నెఱింగించి, "సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ" అను నుపనిషత్తుల్యంబగు గీతావచన ప్రకారంబున,నెవ్వడేనియు, నాయందుల మతి దగిలి వర్తించు వాడు నే నని పలుకంబడు. పెక్కు విధంబుల వాదంబు లేల? ఎందునుం దగులువడక నామీద తలంపు గలిగి వర్తింపుము. అనిన, నుద్ధవుం డిట్లనియె. 107

క. తెలియనివి గొన్ని చెప్పితి, తెలియగగల వెల్ల నింక దెలుపుము కృష్ణా!
వల నెఱిగి తెలియవలయును, నలినాసనజనక! భక్త నతపదయుగళా! 108

వ. అని యుద్ధవుం డడిగిన, బుండరీకాక్షుండు నీ ప్రశ్నంబులు దుర్లభంబు లైనను, వినుము. నియమ శమ దమాదులు తపంబు లనంబడు. సుఖదుఃఖంబులు స్వర్గనరకంబు లనంబడు. అవి యెవ్వి యనిన, మౌనవ్రత బ్రహ్మచర్య క్షమాజపతపంబులును, నతిథి సత్కారంబులును, నరహితంబును, నివి మొదలయినవి నియమంబులు. ఇంద్రియనిగ్రహంబును, శత్రు మిత్ర సమత్వంబులు శమం బనఁబరగు. మూఢజనులకు జ్ఞానోపదేశార్థంబుగఁ గామ్యత్యాగంబును, సమదర్శనంబును, వైష్ణవసమూహంబులందు భక్తియుఁ, బ్రాణాయామంబునఁ జిత్తశుద్ధి నొంది, నిత్యతృప్తుఁ డౌటయు దమంబు. ఇట్టి నియమాది గుణసహితత్వంబును, మద్భక్తి

సాహిత్యంబును ననునవియె సుఖంబు. న న్నెఱుంగక తమోగుణంబునం బరఁగు టయే దుఃఖ బనంబడు. బంధు గురు జనంబు లనియెడు భేదబుద్ధినొం ది, శరీరంబు నిజ గృహంబుగా భావించినవాఁడె దరిద్రుండు. ఇంద్రియ నిరసనుండు, గృపణ గుణ విరక్తుండు నై న వాఁడే యీశ్వరుండు. నాయందుఁ దలంపు నిలిపి, కర్మ యోగంబునందును, భక్తియోగంబునందును వాత్సల్యంబు గలిగి, జనకాదులు కై వల్యంబుఁ జెందిరి. భక్తియోగంబునం జేసి, [1]శబరీ ప్రహ్లాద ముచుకుందాదులు పరమపద ప్రాప్తులై రి. అది గావున, నిది యెఱింగి, నిరంతర భక్తియోగం బధికంబుగా మనంబున నిలుపుము. మృణ్మయం బై న ఘటంబున జలంబులు జాలుగొను తెఱంగున, దినదినంబునకు నాయువు క్షీయం బై, మృత్యువు సన్ని హితం బై వచ్చు. కావున, నిది యెఱింగి, నిరంతరంబును న న్నేమఱక తలంచు నతండు నాకుం బ్రియుండు. 109

క. గర్భమునఁ బరిజ్ఞానము నిర్భర మై యుండు జీవునికిఁ దుది నతఁ డా
విర్భూతుఁ డైనఁ జెడు నం, తర్భావంబునను బోధ మంతయు ననఘా! 110

వ. అట్లు గావున, జనుండు బాల్య కైశోర కౌమార వయోవిశేషంబుల వెనుకనై న న న్నెఱింగెనేనిఁ, గృతకృత్యుం డగు. సంపద్గర్వాంధుఁ డైన, నంధకార కూపంబునం బడు. వానిని దరిద్రునిఁగాఁ జేసిన జ్ఞానియై, యస్మత్పాదారవింద వందనాభి[2]లాషి యై ముక్తుం డగు. అట్లు గావున దేహాభిమానంబు వర్జించి యైహికాముష్మిక సుఖంబులం గోరక, మనంబుఁ గుదియించి, యే ప్రొద్దు న్నన్నుఁ దలంచువాఁడు వైకుంఠపద ప్రాప్తుం డగు. నేను నతని విడువం జాలక, వెంట నరుగుదు. నారదాది మునులు భక్తిభావంబునంజేసి, నా స్వరూపంబై మనిరి అని యుద్ధవునకుం జెప్పిన, నుద్ధవుం డి ట్లనియె. 111

క. అయ్యా! దేవ! జనార్దన!, నెయ్యంబున సృష్టికర్త నేర్పరి యై తా
నొయ్యన నడపును నెవ్వఁడుఁ, చయ్యన నెఱిఁగింపు నాకు సర్వజ్ఞ నిధీ! 112

వ. అనుటయు, హరి యుద్ధవునకుం జెప్పె. ఇట్లు మత్ప్రేరితంబు లై, మహదాది గుణంబులు కూడి, యండం బై యుద్భవించె. ఆ యండంబువలన నే నుద్భ వించితిని. అంత నా నాభివివరంబున బ్రహ్మ యుదయించె. అంత సాగరారణ్య నదీ నద సంఘంబులు మొదలుగాఁగల జగన్నిర్మాణంబు సతనివలనం గల్పించి తిని. అంత శతానందునకు, శతాబ్దంబులు పరిపూర్ణం బయిన, ధాత్రి గంధం బం దడంగును. ఆ గంధం బుదకంబునం గలయును. ఉదకంబు రసంబున లీనంబగును.

1. బలి శబరీ (తం.వా.) 2. లాషుఁడై (హ.)

ఆ రసంబు తేజోరూపం బగును. ఆ తేజంబు రూపంబున సంక్రమించును. ఆ రూపంబు వాయువందుం గలయు. వాయువు స్పర్శగుణ సంగ్రాహ్యం బైన, నా స్పర్శగుణం బాకాశంబున లయం బగును. ఆ యాకాశంబు శబ్ద తన్మాత్రలచే గ్రసియింపఁబడిన, నింద్రియంబులు మనో వైకారిక గుణంబులం గూడి, యీశ్వరునిం బొంది. యీశ్వరరూపంబుఁ దాల్చు. ఏను రజ స్సత్త్వ తమోగుణ సహితుండ నై, త్రిమూర్తులు వహించి, జగదుత్పత్తి స్థితి లయ కారణుండ నై వర్తించుదు. కావున నీ రహస్యంబు నీకు నుపదేశించితి. పరమ పావనుండవుఁ బరమభక్తి యుతుండవుఁ గమ్మని చెప్పె. అంత, 113

అధ్యాయము - ౨౯

ఆ. రూపు లేని నీకు రూఢిగా యోగులు
రూపు నిల్పి నిన్ను రుచిర భక్తిఁ
గొల్చి యుంద వారి కోర్కెల నిచ్చెద
వేమిలాగు మాకు నెఱుఁగఁ బలుకు. 114

వ. అని యుద్ధవుం డడిగిన. నారాయణుం డిట్లనియె, నేను సర్వవర్ణంబులకు సమం బయిన పూజాప్రకారం బెఱింగించెద. ఆచారంబునంజేసి, యొక్క స్వరూపంబును, పాషాణ మృణ్మయ దారువులం గల్పించి, [1]నారూపంబుగా నిల్పికొని, కొందఱు పూజింతురు, కాంస్య, త్రపు, రజత, కాంచన, ప్రతిమా విశేషంబు లుత్తమంబులు. ఇట్లు నా రూపంబులందు మద్భావం బుంచి, కొల్చిన వారలకు నేఁ బ్రసన్నుండ నగుదును. ఈ లోకంబున మనుషులకు ధ్యానంబు నిలువనేరదు. కావునం బ్రతిమా విశేషంబు లనేకంబులు గలవు. వానియందు సౌందర్య సారంబులును, మనోహరంబులునునై న రూపంబుల నేనుందు. కావున దుర్గార్ణవశాయిగా భావించి, ధౌతాంబరాభరణ మాల్యానులేపనంబులను, దివ్యాన్నపానంబులను, షోడశోపచార పూజా ప్రకారంబులను, రాజోపచారం బులను, బాహ్యపూజా విధానంబులను నాచరించి, మనస్సంకల్పితంబు లయిన పదార్థంబులు సమర్పించి, నిత్యంబును నాభ్యంతర పూజావిధానంబులఁ బరితుష్టునిం జేసి, దివ్యాంబరాభరణ మాల్యాను శోభితుండును, శంఖ చక్ర కిరీటా ద్యలంకార భూషితుండును, దివ్యమంగళ విగ్రహుండును గాఁ దలంచి, ధ్యాన పరవశుం డయిన యతండు నాయందులం గలయు. ఉద్ధవా! నీవు నీ ప్రకారంబు గరిష్ఠనిష్ఠాతిశయంబున యోగనిష్ఠుండ వై, బదరికాశ్రమంబుఁ జేరి మత్కథితం బైన సాంఖ్యయోగం బంతరంగంబున నిలుపుకొని, కలియుగావ

1. యందు నా రూపంబు (హ·)

సాన పర్యంతంబు వర్తింపుము. అని యప్పరమేశ్వరుం డానతిచ్చిన,నుద్ధవుండు
నానందభరితాంతరంగుం డై, తత్పాదారవిందంబులు హృదయంబునం జేర్చి
కొని, పావనం బయిన బదరికాశ్రమంబునకు నరిగె,అని,శుకుండు పరీక్షిన్నరేం
ద్రునకుం జెప్పుటయును. 115

క. చెప్పిన విని రాజేంద్రుఁడు, చొప్పడ శ్రీకృష్ణకథలు చోద్యము గాఁగన్
జెప్పినఁ దనియదు చిత్తం, బొప్పుగ మునిచంద్ర! నాకు [1]నుత్తము లొప్పన్.

అధ్యాయము — ౩౦

—: యాదవు లన్యోన్య కలహంబున మడియ శ్రీకృష్ణ బలరాములు
వైకుంఠంబున కరుగుట :-

తే. అంతటను గృష్ణుఁ డేమయ్యె నరసిచూడ
యదువు లెట్టులు వర్తించి రేర్పడంగ
ద్వారకా పట్టణం బె వ్విధమున నుండె
మునిజనశ్రేష్ఠ! యానతీ ముదముతోడ. 117

వ. అనిన రాజునకు శుకుం డి ట్లనియె.వాసుదేవుం, డన్యాయ ప్రవర్తకు లగు
దుష్టుల సంహరించి, న్యాయప్రవర్తకు లగు శిష్టులఁ బరిపాలనంబు చేసి, బల
రామ సమేతంబుగా ద్వారకానగరంబు వెడలినం గని, యాదవులు దమలోఁ
దాము మదిరాపాన మత్తు లై, మత్సరంబున నుత్సాహకలహంబునకుం గమ
కించి, కరి తురగ రథ పదాతి బలంబులతో ననర్గళంబుగా యుద్ధసన్నద్ధు లై,
యుద్ధంబునకుం జొచ్చి, మునిశాప కారణంబున నుత్తుంగంబు లైన [2]తుంగ
సమూహంబులం బడలు వడం బొడుచుచునుం [3]దాఁకు నప్పుడు, నవియును
వజ్రాయుధ [4]సమానంబు లై తాఁకిన,భండనంబునం గడికండంబు లై [5]యొరగు
కబంధంబులును,వికలంబు లైన యంగంబులును,విభ్రష్టంబులై రథంబులును,
వికటంబులైన శకటంబులును, వ్రాలెడి యశ్వంబులును, బ్రొగ్గెడి గజంబులు
నై, య య్యాయోధనంబున నందఱుం బొలియుటకు నగి, నగధరుండును
రాముండునుం జని చని, యంత నీలాంబరుండు వేఱొక త్రోవం బోయి,
యోగమార్గంబున ననంతునిం గలసె. అ ప్పరమేశ్వరుండును మఱియొక
మార్గంబునం జని, యొక్క నికుంజపుంజంబు మాటున విశ్రమించుటం జేసి,
చరణంబు వేఱొక చరణంబుమీఁద సంఘటించి, చంచలంబుగా వినోదంబులు

1. యోగులు చెప్పఁ (క.); యోగులు మెచ్చఁ (తం. వా.) 2. తురంగ (హ. తం. వా.)
3. తాఁక నవియును వజ్రాయుధ (హ.); తాఁకునప్పుడు వజ్రాయుధ (తం. వా.) 4. సమానం
బులై యొండొరులం దాఁకి (హ. తం. వా.) 5. యొఱలు (హ. తం. వా.)

సలుపు సమయంబున, నొక్క లుబ్ధకుండు మృగవధార్థంబుగా వచ్చి, దిక్కులు నిక్కి నిరీక్షింపుచుండ,వృక్షంబు చాటున న ప్పరమపురుషుని చరణంబు హరిణ కర్ణంబు గాఁబోలు నని,దానిఁ గని,శరంబు శరాసనంబునందు సంధానంబుచేసి, యేసిన,నతండు హాహారవంబునం గదలుచుండ న ప్పరమేశ్వరుని సన్నిధానంబు నకు వచ్చి,జగన్నాథుంగాఁ దెలిసి, భయంబున, మహాపరాధుండను, బాపచిత్తుం డను,గుటిలప్రచారుండ నని, యనేకవిధ దీనాలాపంబులం బలుకుచు, బాష్పజల ధారాసిక్త వదనుం డైన, సరోజనేత్రుండు వానిం గరుణించి, యిట్లనియె. నీ వేల జాలింబడెదు. పూర్వజన్మ కర్మంబు లెంతవారికి నైన ననుభావ్యంబులు గాని, యూరకపోవనేరవు. నీవు నిమిత్తమాత్రుండ [1]వింతియ. అని వానికిం దెలిపిన, వాఁడు మహాపరాధు లైన వా రూరక పోవరు. దేవ బ్రాహ్మణ గురు ద్రోహులకు నిలువ నెట్లగు? అని పవిత్రాంతఃకరణుం డై,ప్రాయోపవేశంబునం బ్రాణంబులు వర్జించి, వైకుంఠ పదప్రాప్తుం డయ్యె. అప్పుడు, 118

క. దారుకుఁడు గనియె నంతటఁ, జారు నిరూఢావధాను సర్వజ్ఞు హరిన్
మేరుసమధీరు దనుజవి, దారుని నేకాంతపరునిఁ దద్దయు వేడ్కన్. 119

వ. కని, యత్యంత భయ భక్తి తాత్పర్యంబుల ముకుళిత కరకమలుం డై, యిట్లనియె. 120

తే. నిన్నుఁ జూడని కన్నులు నిష్ఫలములు
నిన్ను వొడువని జిహ్వా దా నీరసంబు
నిన్నుఁ గానని దినములు నింద్యము లగుఁ
గన్నులను జూచి మమ్మును గారవింపు. 121

వ. అనుచు, నా దారుకుండు నిర్వేదనపరుం డై, యిట్లని విన్నవించె. యాదవ సముద్రం బడంగె. బంధు గురు మిత్ర జనంబు లక్కడక్కడం బోయిరి.ద్వారకకుం బోయి,సుహృజ్జనంబులం గూడి, యే మందు. అని పలుకు నవసరంబున. దివ్యాయుధంబులును, దివ్యరథ రథ్యంబులును, నంతర్ధానంబు నొందె. నారాయణుండును వానితో, అక్రూర విదురులకు నీ వృత్తాంతం బంతయుఁ జెప్పుము. సవ్యసాచిం గని, స్త్రీ బాల గురు వృద్ధజనంబులఁ గరిపురంబునకుఁ గొని చను మనుము. పొమ్ము. అనిన, వాఁడును మరలి చని, కృష్ణుని వాక్యంబులు సవిస్తరంబుగాఁ జెప్పె. అట్లు చేయ, నక్షణంబ ద్వారకానగరంబు పరిపూర్ణజలం బై మునింగె. అంత, నెవ్వరికిం జనరాక యుండె.

1. ఇంతియకాని (హ. తం. వా.)

అధ్యాయము ౩౧

అప్పరమేశ్వరుండును శతకోటి సూర్య దివ్యతేజో విభాసితుం డై వెడలి, నార దాది మునిగణంబులును, బ్రహ్మరుద్రాది దేవతలును, జయ జయ శబ్దంబులతోడం గదలి రా నిజపదంబున కరిగె. నారాయణ విగ్రహంబు జలధిప్రాంతంబున జగన్నాథస్వరూపం బై యుండె. అని శుకుండు పరీక్షిన్నరేంద్రునకుం జెప్పె. అని చెప్పి. 122

క. ఈ కథ విన్నను వ్రాసిన, బ్రాకటముగ లక్ష్మి యశము భాగ్యము గలుగున్
జేకొని యాయువు ఘనుఁ డై, లోకములో నుండు నరుఁడు లోకులు వొగడన్.

క. రాజీవసదృశనయన! వి, రాజిత [1]శుభదాభిధేయ! రాజవినుత! వి
భ్రాజితకీర్తి [2]లతావృత! రాజీవభవాది జనక! రఘుకుల తిలకా! 124

మాలిని. ధరణిదుహితృ రంతా! ధర్మమా ర్గావగంతా!
నిరుపమ నయవంతా! నిర్జరారాతి హంతా!
గురు బుధ సుఖకర్తా! [2]కోసల క్షోణిభర్తా!
సురభయ పరిహర్తా! [3]సూరి చేతోవిహర్తా! 125

గద్య. ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర కేసనమంత్రి పుత్ర సహజ పాండిత్య పోతనామాత్య ప్రియశిష్య వెలిగందల నారాయణాఖ్య ప్రణీతం బై న, శ్రీ మహాభాగవతం బను మహాపురాణంబునందుఁ గృష్ణుండు భూభారంబు వాపి, యాదవుల కన్యోన్య వైరానుబంధంబు గల్పించి, వారల హతంబు గావించుటయు, విదేహర్షభ సంవాదంబును, నారాయణముని చరిత్రంబును, నాల్గుయుగంబుల హరి నాల్గు వర్ణంబు లై వర్తించుటయు, బ్రహ్మాదిదేవతలు ద్వారకానగరంబునకుం జని, కృష్ణుం బ్రార్థించి, నిజపదంబునకు రమ్మనుటయు, నవధూత యదు సంవాదంబును, నుద్ధవునకుఁ గృష్ణుండు నానావిధంబు లై న యుపాఖ్యానంబు లెఱింగించుటయు, నారాయణప్రకారం బంతయు దారుకుం డెఱింగి వచ్చి, ద్వారకావాసులకుం జెప్పుటయుఁ, గృష్ణుండు దన దివ్యతేజంబుతోఁ బరమాత్మం గూడుటయు నను కథలు గల యేకాదశస్కంధము సంపూర్ణము.

---

1. సుగుణా ! విదేహ (వ్రా. ప్ర.) 2. సుధావృత, రాజీవ భవాండభాండ (తం. వా.)
3. క్రూరమారీచ హర్తా (క.)

ఓమ్

శ్రీ మహా భా గవ తము

ద్వా ద శ స్క ం ధ ము

—: భవిష్యన్నరపాల రాజ్యపరిపాలనకాల నిర్ణయానువర్ణనము :—

క. శ్రీమరుదశనపతి శయన!, కామిత ముని రాజయోగి కల్పద్రుమ! [1]భూ
కామ! ఘన జనక వరనృప, జామాత్యవరేశ! రామచంద్రమహీశా! 1

వ. మహనీయ గుణగరిష్ఠ లగు న మ్మునిశ్రేష్ఠులకు నిఖిలపురాణవ్యాఖ్యాన వై ఖరీ
సమేతుం డయిన సూతుం డి ట్లనియె. అట్లు పరీక్షిన్నరేంద్రునకు శుకయోగీం
ద్రుండు వాసుదేవ నిర్యాణపర్యంతంబు తజ్జన్మకర్మంబులు నెప్పిన విని,సంతసం
బంది, య న్నరపాల పుంగవుండు, మహాత్మా! నారాయణ కథాప్రపంచంబును,
దద్గుణంబులును, నాచారవిధియును, జీవాత్మ భేదంబును, హరిపూజా విధానం
బును, జ్ఞానయోగ ప్రకారంబును, మొదలయినవి యెఱింగించి, జ్ఞానవంతుంగా
జేసి, మన్నించితివి. ఇంక భావికార్యంబు లన్నియు నెఱింగింపుము అనిన
శుకయోగీంద్రుం డి ట్లనియె. 2

అధ్యాయము - ౧

క. నరవర! యీ ప్రశ్నమునకు, సరి చెప్పఁగరాదు నాదు సామర్థ్యముచేఁ
బరికించి నీకుఁ జెప్పెదఁ, గర మొప్పఁగ భావి కాలగతులఁ వరుసఁ. 3

వ. అందు రాజుల ప్రకారం బెఱింగించెద బృహద్రథునకుం బురంజయుండు పుట్టును.
వానికి శునకుం డనెడువాఁడు మంత్రి యై, పురంజయునిం జంపి, తాను రాజ్యం
బేలుచుండ, నంతఁ గొంతకాలంబున కతనికిం గుమారుఁ డుదయించిన, వానికిం
బ్రద్యోతననామం బిడి,యతనికిం బట్టంబు గట్టును.ఆభూభుజునకు[2]విశాఖయూపుం
డుదయించఁగలఁడు. అతనికి [3]నందివర్ధనుండు జనియించు. ఈయేవురు, నూట
ముప్పదియెనిమిది సంవత్సరంబులు వసుంధరాపరిపాలనంబునం బెంపు వడయు
దురు. తదనంతరంబ, [4]శిశునాభుం డను పార్థివుం డుదయించు. ఆ మూర్ధాభిషిక్తు

1. ఉద్దామ (ఎం. వా.) 2. విశ్వరూపుండు (హ.); విశాఖరూపుండు (ఎం. వా.)
3. "నందివర్ధః" (మూ 1-3) 4. శిశునాగుంచను (ఎం. వా.)

నకు[1]గాకవర్ణుండు జనియించు.ఆ రాజన్యునకు[2]క్షేమవర్మ(డుదయించ(గలడు. ఆ పృథ్వీపతికి [3]క్షేత్రజ్ఞు(డును, నతనికి విధిసారుండును, విధిసారున కజాత శత్రుండును, నా భూపాలునకు దర్భకుండును,దర్భకునికి నజయుండును, నతనికి [4]నందివర్ధనుండును,నతనికి మహానందియు ననంగల శై ఖునాభులు పదుగురు నర పాలకు లుద్భవించి. షష్ట్యుత్తర త్రిశతహాయనంబులు కలికాలమందు ధరాతలం బేలెదరు. అంతట మహానందికి శూద్రస్త్రీ గర్భంబున నతిబలశాలి యైన మహా పద్మపతియను నందుం డుదయించు.అతనితో క్షత్రియవంశం బణ(గిపో(గలదు. ఆ సమయంబున నరపతులు శూద్రప్రాయు లై, ధర్మవిరహితు లై, తిరుగు చుండ,మహాపద్మునకు సుమాల్యుండు మొద లయిన యెనమండ్రు కుమారు లుద యించెదరు.వారు నూఱు సంవత్సరంబులు క్షోణీతలం బేలెదరు. అంతట(గార్మ కుండు మొదలుగా రాజనవకంబు నందాఖ్యలం జనియించు.ఆ నవనందుల నొక భూసురోత్తముం డున్మూలనంబు నేయు.అప్పుడు వారు లేమిని మౌర్యులు గొంత కాలం బీ జగతీతలంబు నేలుదురు. అత్తఱి నా భూదేవుండు చంద్రగుప్తుం డను వాని నందరాజ్యమునందు నభిషిక్తునిగా(జేయ(గల(డు,అంతనా చంద్రగుప్తునకు [5]వారిసారుండును, వానికి నశోకవర్ధనుండును, నతనికి సుయశస్సును, వానికి సంయుతుండును,న మ్మహనీయునకు శాలిశూకుండును,నతనికి సోమశర్మ్మండును, వానికి శతధన్వుండును, న వ్వీరునకు బృహద్రథుండు నుదయించెదరు. మౌర్య లతో(జేరిన యీ పదుగురును, సప్తత్రింశ దుత్తరశతాబ్దంబులు నిష్కంటకం బుగా భూపరిపాలనంబు నేనెదరు. [6]ఆ సమయంబున బృహద్రథుని సేనాపతి యగు పుష్యమిత్రు(డు, శుంగాన్వయు(డతని వధించి, రాజ్యంబు గైకొను. అతనికి నగ్నిమిత్రుం డను నరపతి పుట్ట(గలవా(డు. వానికి సుజ్యేష్ఠుండును, సుజ్యేష్ఠునకు వసుమిత్రుండును, నతనికి భద్రకుండును, భద్రునకు([7]బుళిందుం డును,నా కూరునకు[8]ఘోషుండును, వానికి [9]వజ్రమిత్రుండును, అతనికి భాగవతుం డును,వానికి [10]దేవభూతియు, జనించెదరు.ఈ శుంగులు పదుగురును [11]ద్వాద శోత్తరశత హాయనంబు లుర్వీపతు లయ్యెదరు. అంతమీ(దట [12]నల్వగుణు లైన కణ్వులు భూమిని(బాలింతురు.శుంగకుల సంజాతుం డయిన దేవభూతిని [13]గణ్వు(డును,నమాత్యుండు నగు వసుదేవుం డనువా(డు వధియించి,రాజ్యంబేలు.

1. "కాకపక్షః" (మూ.) 2. "క్షేమధన్వా" (మూ.) 3. "క్షేత్రజక్షత్ర ధర్మజః" (1-4) 4. శై శునాగుండును (హ.) 5. వారినాభుండును (హ.) 6. "పుష్యమిత్రస్తు శుంగాహ్వస్స్వయం రాజ్యం కరిష్యతి" (1-16), 7. కళిందు(డు (మూ. 1-17), 8. యోగు(డు (మూ.) 9. ధ్వజమిత్రు(డు (మూ.) 10. దేవభూతి (తం.వా.) 11. "వర్షశతాధికమ్" అని మూలము. 12. చూ. మూ. (1-19). 13. చూ. మూ. (1-20).

వానికి భూమిఁతుండును, నా మహానుభావునకు నారాయణుండును గలిగెదరు. కణ్వవంశజు లయిన వీరలు మున్నూట నలువదేను సంవత్సరంబులు మేదినీతలం బేలుదురు. మఱియును. 4

క. చతురత నీ క్షితి నేలియు, మతి మోహము విడువలేక మానవనాథుల్
సతతముఁ దమ కీ కాలం, బతిచంచల మగుట నెఱుఁగరయ్య! మహాత్మా! 5

క. నరపతుల మహిమ నంతను, నురగాధిపుఁ డైన నొడువ నోపఁడు ధాత్రిం
జిరకాల మేలి యిందే, పరువడి నణఁగుదురు వారు భ్రాంతులు నగుచున్. 6

క. గజతురగాది శ్రీలను, నిజ మని నమ్మంగరాదు నిత్యమును హరిన్
గజగిజ లేక తలంచిన, సుజనులకును నతనియందుఁ జొరఁగావచ్చున్. 7

వ. మఱియును, గణ్వవంశజుఁడగు సుశర్మ్మం డను రా జుదయించిన, వాని హింసించి,తద్భృత్యుం డంధ్రజాతీయుం డయిన వృషలుం డధర్మమార్గవర్తియై, వసుమతీచక్రం బవక్రుం డై యేలు. అంత వాని యనుజుండు [1]కృష్ణుం డను వాఁడు రాజై నిలుచు. ఆ మహామూర్తికి శాతకర్ణుండును, వానికి పౌర్ణమా సుండును, నతనికి లంబోదరుండును, వానికి [2]శిబిలకుండును, నతనికి మేఘ [3]స్వాతియును, వానికి దండమానుఁడును, వానికి హాలేయుం డగు నరిష్ట కర్మయు, నతనికిఁ దిలకుండును, నతనికిఁ [4]బురీషసేతుండును, వానికి [5]సునంద నుండును, నా రాజశేఖరునకు [6]వృకుండును, వృకునకు జటాపుండును, జటాపు నకు [7]శివస్వాతియును, వానికి నరిందముండును, నా భూమీశునకు గోమతియును వానికిఁ [8]బురీమంతుడును, [9]నతనికి దేవశీర్షుండును, వానికి శివస్కందుండును, నతనికి యజ్ఞ [10]శీలుండును, నా భవ్యునకు శ్రుతస్కందుండును, వానికి యజ్ఞ శత్రుఁడును, వానికి విజయుండును, విజయునకుఁ జంద్రబీజుండును, నతనికి సులోమధియును, నిట్లు పెక్కుం డ్రుదయించి, నన్నూట యేఁబదియాఱు సంవ త్సరంబులు ధాత్రిం బాలించెదరు. అంతట నాభీరు లేడుగురు, [11]గర్దభులు పదుం డ్రును,గంకవంశజులు పదార్గురు, యవను లెనమండ్రు, బర్బరులు పదునలుగురు దేశాధీశు లై యేలెదరు. మఱియున్ [12]మురుండులు పదుమ్మువ్వురును, బదునలు గురు [13]మౌనులును, [14]వెయ్యిన్ని తొమ్మన్నూట తొమ్మిది హాయనంబులు

1. కృష్ణనాథుండనువాఁడు (హ) 2. జిబిలకుండు (హ.); ఁజిబిలకుండు (తం.వా.) 'శిబిలకః' అని మూలము. 3. 'స్వాది' (మూ.) 4. బురుష సేనుండును (హ.) 5. 'సుదర్శనః' (అని మూ.) 6. చకోరుఁడు (మూ.) 7. శివస్వామి (హ.), 'శివస్వామి రరిందమః' (మూ 1-26), 8. పూతిమం తుఁడు (హ.) (మూ. 1-26), 9. 'వీరోవేద శ్శివస్కందః' (మూ. 1-27). 10. శీర్షుండును (హ.) 11. బర్బరులు...పదునలుగురు (హ.) 12. గరుండులు (హ.); గురుండులు (తం. వా.) 12. మౌలులు (హ.) 14. వేయుం దొమ్మ (లం.వా.)

గర్వాంధు లై యేలెదరు.అటమీఁద నా మౌలివంశజు లగు పదునొకండుమంది త్రిశతయుతం బైన వత్సరంబులు మత్సరంబున నేలెదరు. ఆ సమయంబునఁ గైలికిలు లను యవనులు భూపతు లగుదురు. అందు [1]భూతనందుండును, [2]యవభంగిరుండును, శిశునందుండును, దద్భక్తి యగు యశోనందుండును, బ్రవీరకుండును, వీరలు వీరు లై, షడుత్తరశత హాయనంబు లేలెదరు. అంత నా రాజులకుఁ బదుమ్గురు కుమారు లుదయించి,యందు నార్గురు బాహ్లిక దేశాధిపతు లయ్యెదరు.కడమ యేడ్గురును కోసలాధిపతు లయ్యెదరు. అంత వైడూర్య పతులు నిషధాధిపతులై యుండెదరు. పురంజయుండు మగధదేశాధిపతియై పుట్టు. అంత నతండు పుళింద యదు మద్రదేశ వాసు లగు హీనజాతి జనులు బ్రహ్మజ్ఞాన హీను లై ;హరిభక్తి విరహితు లై యుండ, వారికి ధర్మోపదేశంబు చేసి, నారాయణభక్తి నిత్యంబు నుండునట్లుగాఁ జేసి, బలపరాక్రమవంతుం డై, క్షత్రియ వంశంబు లడంచి,[3]పద్మావతీనగర పరిపాలకుం డై,గంగానది మొదలు ప్రయాగ వఱకుఁ గల భూమి నేలఁగలఁడు. సౌరాష్ట్ర, అవంతి, ఆభీర, అద్భుద, మాళవ దేశాధిపతులు వ్రాత్యబ్రాహ్మణు లయి,శూద్రప్రాయు లై యుండఁగలరు.వారు సింధుతీరంబులను,జంద్రభాగా ప్రాంతంబులను, గాంచీ కాశ్మీర మండలంబు నేలెదరు. మఱియు నత్తఱి శూద్రులును, మ్లేచ్ఛులును, బ్రహ్మతేజో హీను లయిన బ్రాహ్మణులును, భూభాగంబులం బరిపాలింతురు. మఱియు, వీరలు రాజరూపు లయిన మ్లేచ్ఛు లై,ధర్మ సత్య దయా హీను లై, క్రోధ మాత్సర్యంబుల, స్త్రీ బాల గో ద్విజాతుల వధియింప రోయక, పరధన పరస్త్రీ పరు లై, రజస్తమో గుణరతు లై, యల్పజీవు లై, యల్పబలు లై,హరి చరణారవింద మకరంద రసాస్వాదులు గాక, తమలో నన్యోన్య వైరానుబంధు లై, సంగ్రామరంగంబుల హతు లయ్యెదరు ఆ సమయంబునం బ్రజలు తచ్ఛీల వేష భాషారుల ననుసరించి యుండెదరు. కావున. 8

అధ్యాయము — ౨

క. దినదినమును ధర్మంబులు, ననయము ధర నడఁగిపోవు నాశ్చర్యముగా
వినువర్ణ చతుష్కములో, నెనయఁగ ధనవంతుఁ డైన [4]నేలు ధరిత్రిన్. 9

క. బలవంతుఁ డైనవాఁడే, కులహీనుం డైన దొడ్డ గుణవంతుఁ డగున్
గలిమియు బలిమియుఁ గలిగిన, నిలలోపల రాజతండె యే మనవచ్చున్. 10

1. అంత (హ.వా.) 2. ఆవభంగిరుండు (హ.వా.); వంగిరుండు (తం.) 3. 'పద్మవతి' (మూ.) 4. నెగడు (హ.)

వ. అట్లుగాన, జనంబులు లోభు లై, జారత్వ చోరత్వాదులచేత ద్రవ్యహీను లై, వన్యశాక మూల ఫలంబులను భుజింపుచు, వన దుర్గంబులం గృశీభూతు లై, దుర్భిక్ష శీతవాతాతప క్షుధాతాపంబుల చేత భయపడి, ధైర్యహీను లై, యల్పాయుష్కులు,నల్పతర శరీరులు నై యుండ, రాజులు చోరు లై సంచరింపుచు, నధర్మ ప్రవర్తను లై,వర్ణాశ్రమ ధర్మంబులు వదలి,శూద్రప్రాయు లై యుండెదరు. అంత నోషధు లల్పఫలదంబులు, మేఘంబులు జలశూన్యంబులు, సస్యంబులు నిస్సారంబులు నగును. ఇట్లు ధర్మ మార్గంబు లేకయున్న యెడ, ముకుండు దుష్టనిగ్రహ శిష్టపరిపాలనంబు కొఱకు, శంబలగ్రామంబున విష్ణుయశుండను విప్రునకుఁ బుత్రత్వంబు నొంది, కల్క్యవతారుం డై, దేవతాబృందంబులు నిరీక్షింప,దేవదత్త ఘోటకారూఢుం డై, దుష్ట మ్లేచ్ఛజనంబులఁ దన మండలాగ్రంబున ఖండీభూతులం జేయు. అప్పుడు, ధాత్రీమండలంబు విగత క్రూరజన మండలం బై తేజరిల్లును. అంత నరులు విష్ణుధ్యాన వందన పూజాది విధానాసక్తులై, నారాయణపరాయణు లై వర్తిల్లెదరు. ఇట్టు లా కల్క్యవతారంబున నిఖిల జనులు ధన్యు లయ్యెదరు.అంతటఁ గృతయుగ ధర్మం బై నడచుచుండు. చంద్ర భాస్కర శుక్ర గురువు లేకరాశిగతు లయినం గృతయుగం బై తోఁచు. రాజా! గత వర్తమాన భావికాలంబులు,భవజ్జన్మంబు మొదలు పంచదశాధికోత్తర శతసహస్ర హాయనంబు లై నందాభిషేక పర్యంతంబు నుండు. అంత నారాయణుం డఖిల దుష్టరాజధ్వంసంబు గావించి ధర్మంబు నిలిపి,వైకుంత నిలయుండగు. అని చెప్పిన. 11

క. మునినాథ! యే విధంబున, ఘనతరముగఁ జంద్రసూర్య గ్రహముల జాడల్
[1]చనుఁ గాల వర్తన క్రమ, మొనరఁగ నెఱిఁగింపవయ్య! ముదము దలిర్పఁగ.

వ. అనిన, నట్లకాక యని చెప్పఁ దొడంగె. వినుము. సప్తర్షి మండలాంతర్గతంబులయిన, పూర్వఋషిద్వయ సమ మధ్యంబునందు. నిశాసమయంబున, నొక్కనక్షత్రంబు గానుపించిన, నా కాలంబు మనుష్య మానంబున శతసంవత్సర పరిమితం బయ్యే నేని నా సమయంబున జనార్దనుండు నిజపదంబునం బొదలు. ఆవేళనె ధాత్రీమండలంబు కలిసమాక్రాంతం బగు.కృష్ణుం డెంతకాలంబు భూమియందుఁ బ్రవర్తించు, నంతకాలంబు కలి సమాక్రాంతంబు గాదు. మఘానక్షత్రంబంధు సప్తర్షులు నేఘస్రంబున జరియింతు రా ఘస్రంబునఁ గలి ప్రవేశించి వేయు నిన్నూరు వర్షంబు లుండు. అంత నా ఋషిసంఘంబు పూర్వాషాఢ

1. విను (హ.)

కరిగినం, గలి ప్రవృద్ధంబు నొందు. ఏ దివసంబున హరి పరమపద ప్రాప్తు డయ్యె నద్దివసంబునందె కలి ప్రవేశించి.దివ్యాబ్ద సహస్రంబులు చనిన యనంతరంబ, నాలుగవ పాదంబునఁ గృతయుగ ధర్మంబు ప్రాప్తం బగు. 13

చ. నరవర! తొంటి భూపతుల నామ గుణంబులు వృత్త చిహ్నముల్
విరియును రూపసంపదలు చెన్నగు రాజ్యము లాత్మ విత్తముల్
వరున నణంగెఁ గాని యట వారల కీర్తులు నిర్మలంబు లై
యురవడి భూమిలో నిలిచి యున్నవి నేఁడును రాజశేఖరా! 14

వ. శంతను ననుజుం డగు దేవాపియు, నిక్ష్వాకువంశజుం డగు [1]మరుత్తును, యోగయుక్తు లై,కలాపగ్రామ నిలయు లై .కలియుగాంతంబునందు వాసుదేవ ప్రేరితు లై, ప్రజల నాశ్రమాచారంబులు దప్పకుండ నడపుచు, నారాయణ స్మరణంబు నిత్యంబునుఁ జేసి కైవల్య పదప్రాప్తు లగుదురు. ఇ ద్వీధంబున నాలుగు యుగంబుల రాజులును, నే నెఱింగించిన పూర్వరాజన్యులును, వీ రందఱును సమస్త వస్తు సందోహంబులయందును మమతం బొంది, యుత్సాహవంతు లై యుండి పిదప, నీ భూతలంబు వదలి, నిధనంబు నొందుదురు. కావునఁ గాలంబు జాడ యెవ్వరికిం గానరాదు (కీర్తి సుకృత దుష్కృతంబులు వెంట నంటం గలయవి.) అదియునుం గాక మత్పూర్వులు హరి ధ్యానపరవశు లై ,దయా సత్య శౌచ శమ దమాదిక ప్రశస్తగుణంబులం బ్రసిద్ధు లై నడచిరి.అట్లు గావున.15

క. ధర్మము సత్యముఁ గీర్తియు, నిర్మలదయ విష్ణుభక్తి నిరుపమ ఘన స
త్కర్మ మహింసావ్రతము, న్నిర్మలి గలవారె పుణ్య లవనీనాథా! 16

తే. ఈ జగం బేలు దొల్లిటి రాజవరులు
కాలవశమున నాయువుల్ గోలుపోయి
నామమాత్రావశిష్టు లై నారు కాన
[2]సలుపవలవదు మమత నెచ్చట నృపాల! 17

అధ్యాయము — ౩

వ. గర్వాంధు లై న నరపతులం జూచి, భూదేవి హాస్యంబు నేయు. శత్రుక్షయంబు చేసి యెవ్వరికి నీక, తామె యేలుచుండెద మనియెడి మోహంబునం బితృ పుత్ర భ్రాతలకు భ్రాంతి గల్పించి, యన్యోన్య వైరానుబంధంబులం గలహంబు చేసి, రణరంగంబులం దృణప్రాయంబులుగా దేహాదులు వర్జించి, నిర్జరలోక ప్రాప్తు లయిన పృథు యయాతి గాధి నహుష భరతార్జున మాంధాతృ సగర రామ

1. మరుత్తువున్ను (హ.) 2. నుంపవలవదు మమతను పెంపుతోడ (హ.)

ఖట్వాంగ దుందుమార రఘు తృణబిందు పురూరవశ్శంతను గయ భగీరథ కువలయాశ్వ కకుత్స్థ నిషధాదు లగు రాజులును,హిరణ్యకశిపు వృత్ర రావణ నముచి శంబర భౌమ హిరణ్యాక్ష తారకాదు లయిన దైత్యులును, ధరణీ మమత్వంబునం జేసికదా కాలవశంబున నాశంబు నొందిరి.ఇది యెంతయు మిథ్య గాన సర్వంబునుం బరిత్యజించి,జనార్దన వైకుంఠ వాసుదేవ నృసింహాది హరినా మామృతపానంబు నిరంతరంబు చేసి, జరారోగ వికృతులం బాసి,హరి పదంబు నొందుము. అని చెప్పి, 18

తే. ఉత్తమశ్లోకుఁ డన నెవ్వఁ డున్నవాఁడు
సన్నుతుం డగు నెవ్వఁడు సకలదిశల
నట్టి పరమేశ్వరునిఁ జిత్తమందు నిలిపి
తద్గుణంబులు వర్ణింపు ధరణినాథ. 19

—: యుగధర్మ ప్రాకృతాది ప్రళయచతుష్టయ వివేచనము :—

వ. అనిన శుకయోగీంద్రునకు రాజేంద్రుం డిట్లనియె. కలియుగం బతిపాప సమ్మిళితంబు గాన దురితంబు లేలాగున నరు లొందకుండెదరు. కాలం బే క్రమంబున నడచుఁగాలస్వరూపకుం డయిన హరిప్రభావం బేలాగునం గానంబడు. ఈ జగజ్జాలం బె వ్విధంబున నిలుచు. అని యడిగిన, రాజునకు శుకయోగీంద్రుం డిట్లనియె. కృత త్రేతా ద్వాపర కలియుగంబు లను యుగచతుష్టయంబును, క్రమముగాఁ బ్రవర్తించు. ధర్మంబునకు సత్య దయా తపో దానంబులు నాలుగు పాదంబు లై నడచు.శాంతి దాంతి వర్ణాశ్రమాచారంబులు మొదలయినవి కలిగి, ధర్మంబు మొదటియుగంబున నాలుగు పాదంబులం బరిపూర్ణం బై ప్రవర్తిల్లు. శాంతి దాంతి కర్మాచరణాది రూపం బగు ధర్మంబు మూఁడు పాదంబుల రెండవ యుగంబునం బ్రవర్తిల్లు. విప్రార్చనాహింసా వ్రత జపానుష్ఠానాది లక్షణంబులు గలిగి ధర్మంబు రెండు పాదంబుల మూఁడవ యుగంబునం దేజరిల్లు. మఱియు, జనులు కలియుగంబున ధర్మరహితులును, అన్యాయకారులును, క్రోధ మాత్సర్య లోభ మోహాది దుర్గుణ విశిష్టులును, వర్ణాశ్రమాచార రహితులును, దురాచారులును, దురన్న భక్షకులును, శూద్రసేవా రతులును, నిర్దయులును, నిష్కారణ వైరులును, దయా సత్య శౌచాది విహీనులును, అనృత వాదులును, మాయోపాయులును, ధనవిహీనులును, దోషైక దృక్కులును నై, పాపచరితు లగు రాజుల నేవించి, జననీ జనక సుత సోదర బంధు దాయాద సుహృజ్జనులం బరిత్యజించి, సురతాపేక్షు లై, కులంబులం జెఱుపుచుండెదరు.

మటియు, క్షామ డాంబరంబులం బ్రజాక్షయం బగు. బ్రాహ్మణులు దుష్ప్రతి గ్రహ విహీరులై యజ్ఞాదికర్మంబులు పరార్థపరులై చేయుచు, హీను లై నశించె దరు. అట్లు గాన, నీ కలియుగంబున నొక్క ముహూర్త మాత్రం బయిన నారాయణస్మరణ పరాయణు లై, మనంబున శ్రీనృసి హ వాసుదేవ సంకర్షణాది నామంబుల నచంచల భక్తి దలంచెడు వారలకు గ్రతుశత ఫలంబు గలుగు. అట్లుగావున రాజశేఖరా! నీ మది ననవరతంబు హరి దలంపుము. కలి యనేక దురితాలయంబు గాన, నొక్క నిమిషమాత్రంబు ధ్యానంబు చేసినం, బరమ పావనత్వంబు నొంది, కృతార్థుండ వగుదువు. అని పలికి, మటియును, 20

క. మూడవ యుగమున [1]నెంతయు, వేడుక హరికీర్తనంబు వెలయగ లెస్సం
బాడుచుగృష్ణా! యనుచుం, గ్రీడింతురు కలినిందలంచి కృతమతు లగుచున్. 21

అధ్యాయము - ౪

వ. అంత గల్ప ప్రళయప్రకారం బెట్లనిన, నతం డిట్లనియె. చతుర్యుగ సహస్రం బులు చనిన, నది బ్రహ్మకు నొక్క పగ లగును. అదే క్రమంబున రాత్రియు వర్తిల్లును. అంత బ్రహ్మకు నొక్కదినం బగుటవలన, నది నై మి త్తిక ప్రళయం బనంబడును. అందు విధాత సమస్తలోకంబులం దన యాత్మయందు నిలిపి శయనింపం, బ్రకృతి వినష్టంబయిన, నది ప్రాకృతప్రళయం బని చెప్పంబడును. ఆ ప్రళయ ప్రకారంబు వినుము. ఇట్లు పగలు నై మి త్తిక ప్రళయంబును, రాత్రి ప్రాకృతప్రళయంబును, నగుట గలిగిన నజునకు నది దినప్రమాణంబు, అట్టి దినప్రమాణంబున మున్నూట యఱువది దినంబు లయిన, నలువకు నొక్క సంవత్సరంబు పరిపూర్ణంబగును. తద్వత్సరంబులు శతపరిమితంబు లయిన, 22

సీ. అంత లోకేశున కవసానకాలంబు వచ్చిన నూఱేండ్లు వసుధలోన
వర్షంబు లుడిగిన వడి దప్పి మానవుల్ దప్పి నాకట జిక్కి నొప్పినంది
యన్యోన్యభక్షు లై యా కాలవశమున నాశ మొందెద రంత నలినసఖుడు
సామ్రద్ర భౌతిక క్ష్మాజాత రసముల జాతురి గిరణాళిచేత గాల్చి

తే. నంత గాలాగ్ని సంకర్షణాఖ్య మగుచు
మిన్ను గలయగ నది యాక్రమించు నట్టి
[2]యెడను శతవర్షములు దడబడక గూడి
వీకతోడుత వాయువుల్ వీచు నపుడు. 23

వ. ఇట్లు వర్షశతంబు వర్ష శూన్యం బగును. అంత శతవర్షంబులు ద్వాదశభాస్కర ప్రచండకిరణ తాండవం బగును. పిదప శతవర్షంబులు ప్రళయాగ్ని దందహ్య

1. జేయుచు (వా.) 2. యెడ నూఱు వర్షంబు లాదుకొనగ (తం. వా.)

మానం బగును. పిమ్మట స ప్తమారుత ఝంఝానిల వేగతాడితం బగును. అందు మీఁద శతహాయనంబులు నవధారాధరంబులు మహాఘోషంబులతోడం గరికరోప మానంబులయిన నీరధారల నిఖిలజగంబును శంబరమయంబు చేసిన,బ్రహ్మాండం బెల్ల జలమయం బగుటంజేసి, భూమి హృత గంధగుణం బై కబంధంబున లీనం బగును. అ న్నీరంబును జీర్ణ రసగుణం బై తేజంబున నణంగును. ఆ తేజంబు వాయువందు నష్టరూపం బై కలయును. ఆ పవనుండు గత స్పర్శగుణుం డయి నభంబున సంక్రమించును. ఆ యాకాశంబు విగతశబ్దం బయి, భూతాది ప్రకృతి యందు నణంగును. ఆ ప్రకృతియు ననాది యై, వా జ్మానస గోచరంబు గాక స త్త్వ రజ స్తమోగుణ రహితం బై, మహదాది సన్నివేశంబు లేక, స్వప్నా ద్యవస్థారహితం బై, యప్రతర్క్యం బగు నాత్మయందు లయం బగు. అదియె సర్వాధారభూతం బయిన పదం బని చెప్పంబడు. కాలవిపర్యయం బయి పురుషా వ్యక్తులు లీనంబగును.అది ప్రాకృతప్రళయం బన బరఁగు.అని చెప్పి.మతీయు నొక్క విశేషంబు వినుము. బుద్ధీంద్రియార్థ రూపంబులచే జ్ఞానంబు తదాశ్రయం బయి, వెలుంగు. దృశ్యత్వా వ్యతిరేకంబులచే నది యాద్యంతములు గలదై యుండు. తేజంబు దీపచక్షుస్స్వరూపంబులకు వేఱు గానియట్లు, బుద్ధీంద్రియార్థం బులు పరార్థమూర్తికి నన్యంబులు గావు. జాగ్ర త్స్వప్న సుషుప్త్యవస్థలు బుద్ధి ధర్మంబు లగు.ప్రత్యగాత్మయందు నానాప్రకారంబులం దోఁచు, నీదృశ్యప్రపంచం బంతయు,మిథ్య యని తెలియుము. ఒక్కతేజంబు బహూరంధ్రంబులఁ గానంబడు తెఱంగున,నొక్కయాత్మ పెక్కు[1]దేహంబులఁదోచఁబడు.హాటకంబు పెక్కురూ పంబులు గలదై యనేకం బయిన తెఱంగునఁ, బరమాత్మ వివిధచేతనా శరీరముల యందుఁబెక్కువిధంబులఁ గనఁబడిన నొక్కంబుగా భావింపవలయు.నేత్రంబులకు [2]మేఘావరణంబు దలంగినప్పుడు భాస్కరమండలంబు గనుపించు తెఱంగున, బంధహేతు వయిన యహంకారం బాత్మజ్ఞానంబునఁ దిరస్కృతం బయిన యప్పుడే పరమాత్మ నిర్మలం బయి తోఁచు. ఆ పరమాత్మను నిరంతరంబును దలంచుచు,యోగులు తదేకాయ త్తచిత్తులై యుండుదురు. కాలంబును వేగంబునఁ సర్వప్రపంచమునకు నవస్థాంతరంబులం గల్పించుచుండు. పరమేశ్వరమూర్తి యైన కాలంబు, నభంబునం గలుగు తారకంబులు గానరానికరణిం గానఁబడక, కల్పావస్థలం జరించు. నిత్య నై మిత్తిక ప్రాకృతి కాత్యంతికంబు లను ప్రళయం బులు చతుర్విధంబు లయి పరఁగు. అందుఁ గల నారాయణు లీలావతారంబులఁ గమలభవ భవాదు లయినను వచింపలేరు. నే నెఱింగి నంతయుం జెప్పితి సంసార

1. విధంబుల భావింపఁబడు (తం.వా.) 2. నిర్మలాంబువులయందు (హ.)

సాగరంబుదాఁట హరికథ యనెడి నావయె సహాయంబు గాని, వేఱొకటి లేదని చెప్పి, 24

అధ్యాయము - ౫

ఉ. ఏను మృతుండ నౌదు నని యింత భయంబు మనంబులోపలఁ
మానుము సంభవంబు గల మానవకోట్లకుఁ జావు నిత్య మౌఁ
గాన హరిం దలంపు మిఁకఁ గల్గదు జన్మము నీకు ధాత్రిపై
మానవనాథ! పొందెదవు మాధవలోక నివాససౌఖ్యముల్. 25

—: పరీక్షిత్తు తక్షకునిచే దష్టుం డై మృతి నొంద నతని పుత్రుండు సర్పయాగము చేయుట :—

వ. జరా మరణ హేతుకం బయిన శరీరంబున నుండు జీవుండు,ఘటంబులలోఁ గనఁ బడెడు నాకాశంబు ఘటనాశం బయిన మహాకాశంబునం జేరుచందంబున,నీశ్వరుం గలయు.తైలనాశనపర్యంతంబు వర్తి తేజంబుతోడ వెలుంగుకరణి, దేహకృతం బగు భవంబు రజస్సత్త్వతమోగుణంబులచేతఁబవర్తించు. ఆత్మ నభంబుమాడ్కి ధ్రువం బై, యనంతం బై, వ్యక్తావ్యక్తంబులకుఁ బరం బై యుండు. ఇట్లాత్మ స్వరూపునిఁగా హరిని నిరంతరంబు భావించుచుండుట విశేషంబు.నిన్నుఁదక్షకుండు [1]గఱచు ననుభయంబు నొందవలదు. హరిం దలంపుము. ధన గృహ దారాపత్య క్షేత్ర పశుప్రకరంబుల వర్జించి, సమస్తంబును నారాయణార్పణంబు చేసి, విగత శోకుండ వై, నిత్యంబును హరిధ్యానంబు సేయుము. అని వినిపించిన, రాజేంద్రుండును, గుశాసనాసీనుం డై, జనార్దనుం జింతింపుచుండెను. అంత శుకుండును యథేచ్ఛావిహారుం డై చనియె.

అధ్యాయము - ౬

ఇట క్రుద్ధుం డయిన బ్రాహ్మణోత్తమునిచేఁ బ్రేరితుం డయిన తక్షకుండు,ద్విజ రూపంబు దాల్చి, పరీక్షిద్వధార్థంబుగా నేతెంచుచుండి, మధ్యమార్గంబునఁ గాశ్యపుం డను సర్పవిష హరణసమర్థుం డగు వేఱొక విప్రునిం గని, యతని నపరిమిత ధనప్రదానంబునఁ దృప్తుం గావించి, పరీక్షి న్నికటంబునకు రాకుండునట్లు నొనర్చి, [2]యంతటఁ బరీక్షిన్మహారాజు చెంతకుం జని, కామరూపుం డగుటం జేసి, యురగం బై, రాజుం గఱచిన, నతండు నా క్షణంబ విషాగ్నిచే భస్మీభూతుం డయ్యె. అట్టి యవసరంబున భూమ్యంతరిక్షంబుల నుండు నిఖిలప్రాణు లాశ్చర్యకరం బగు తన్మరణంబుఁగని,హాహారవంబులు సేసిరి.అంత,నీ యర్థంబు

1. కఱవసమర్థుండుగాఁడు (తం.వా.) న త్వాం ధక్షతి తక్షకः (5-10)

2. అంతటఁ బరీక్షిన్మహారాజు చెంతనున్న వారలచేతి కొక్క ఫలంబిచ్చి చనిన వారాఫలంబు రాజున కిచ్చిన నతం డా ఫలంబు నాస్వాదించినం గ్రిమిరూపంబున నందుండి వెడలి మహాభయంకర రూపంబునఁ గాకోదరం బై రాజుం గఱచిన (తం.వా.)

నతని తనయుండై న జనమేజయుండు విని, క్రోధావేశంబున సర్పప్రళయం బగు నట్లు యజ్ఞంబు నేయుచుండ, సహస్రసంఖ్యలంగల సర్పంబులు హతంబు లయ్యె. ఆ సమయంబున, దక్షకుండు రాకుండుట నెఱింగి "సహేంద్ర తక్షకాయాను బ్రూహి" అను ప్రేషవాక్యము నొడువ, నంత తక్షక సహితుం డయి విమాన ముతో నింద్రుండు స్థాన భ్రంశంబు నొంది పడుచుండ, నత్తఱి బృహస్పతి యేతెంచి, పరీక్షిత్తనయునిం గీర్తింప దొణంగె. 26

చ. మృతియును జీవనంబు నివి మేదినిలోపల జీవకోటికిఁ
సతతము సంభవించు సహజం బిది చోర హుతాశ సర్పసం
హతులను దప్పి యాఁకటను బంచత నొందెడు నట్టి [1]జీవుఁడుఁ
వెతలను బూర్వకర్మభవ వేదన లొందుచుఁ గుందు నెప్పుడుఁ. 27

వ. అట్లు గావున, నసంఖ్యంబు లయిన దండశూకంబులు హతంబులయ్యె. శాంతమా నసుండ వై క్రోధంబు వర్జించుము. అన గురూపదిష్టప్రకారంబున సర్పయాగంబు మానియుండె. అంత దేవతలు కుసుమవృష్టి గురియించిరి. ఆ రాజన్యుండును మంత్రిసమేతుం డై. నగరప్రవేశంబు నేనె. బాధ్యబాధక లక్షణంబులు గల విష్ణు మాయా గుణవ్యాపారంబుల నాత్మ మోహింపంబడుం గావున, నట్టి మాయా వికారంబులం బరిత్యజించి, నిర్మలమానసుం డై వర్తించువాఁడును, బరనింద నేయక, వైరంబు వర్జించి, భగవత్పదాంభోజ భక్తి సంయుక్తుం డై తిరుగ నతండును, హరిపదంబుఁ జేరు. అని చెప్పి, మఱియు సూతుండు పరమ హర్ష సమేతుం డై, శౌనకున కిట్లనియె. 28

—: వ్యాసుఁడు వేదములం బురాణములను లోకమందుఁ బ్రవర్తింపఁ జేయుట :—

క. ధారుణిఁ బారాశరికను, చారులు పైలుఁడు సుమంతు జైమిని మునులుఁ
ధీరుఁడు వై శంపాయనుఁ, డారయ నలువురను శిష్యు లై యుండి రిలఁ. 29

వ. వారలు ఋగ్యజు స్సామాథర్వణంబు లనియెడు నాలుగువేదంబులును, వ్యాసో పదిష్ట క్రమంబున లోకంబులం బ్రవర్తింపఁజేసిరి అని చెప్పిన, నాక్రమం బెట్లని శౌనకుం డడిగిన, సూతుండు నెప్పుడు దొణంగె. ఆదియందు చతుర్ముఖుని హృద యంబున నొకనాదం బుద్భవించె. అది వృత్తినిరోధంబువలన మూర్తీభవించి వ్యక్తంబుగాఁ గనఁబడె. అట్టి నాదోపాసనవలన యోగిజనంబులు నిష్పాపులై ముక్తి నొందుదురు. అందున నోంకారంబు జనియించె. అదియె సర్వమంత్రోపనిష

1. జీవుఁ డా, పదలగుంది పూర్వమగు పాపఫలంబు భుజించు నెప్పుడున్ (వా.)

న్మూలభూత యగు వేదమాత యని చెప్పఁబడు. ఆ యోంకారంబు త్రిగుణా
త్మకం బై, అకార ఉకార మకారంబు లనెడు త్రివర్ణరూపం బయి ప్రకాశింపు
చుండె. అంత భగవంతుం డగు నజుం డా ప్రణవంబువలన స్వర స్పర్శాంత
స్థోష్మాది లక్షణలక్షితం బగు నక్షరసమ్నాయంబుఁ గల్పించి, తత్సహాయంబు
ననే తన వదనచతుష్టయంబువలన వేదచతుష్టయంబు గలుగఁజేసె. అంత నతని
పుత్రు లగు బ్రహ్మవాదు లా వేదంబులం దదుపదిష్ట ప్రకారంబుగా నభ్యసించి,
యా క్రమంబునఁ దామును శిష్యపరంపరలకు నుపదేశించిరి. ఇట్లు వేదంబులు
సమగ్రంబులుగాఁ ద్రేతాయుగంబునను మహర్షులచే నభ్యసింపబడును. అట్టి
వేదంబుల సమగ్రంబుగఁబఠియింప నశక్తులగువారలకు సహాయంబు నేయుటకై
ద్వాపరయుగాదియందు భగవంతుండు సత్యవతీదేవియందుఁ బరాశరమహర్షికి
సుతుఁడుగా నవతరించి, యా వేదరాశిం గ్రమమున, ఋక్కు యజుస్సు సామము
అథర్వణము అను నాలుగు విధంబులుగ విభజించి, పైల వైశంపాయన జైమిని
సుమంతు లనియెడు శిష్యవరులకుఁ గ్రమంబుగ నా ఋగాదివేదంబుల నుపదే
శించె. అందుఁ బైలమహర్షి చేకొన్న ఋగ్వేదం బనంతంబు లగు ఋక్కులతోఁ
జేరియుండుటంజేసి, బహ్వృచశాఖ యని చెప్పంబడు. అంత నా పైలుండు
ఇంద్ర ప్రమితికి బాష్కలునకు నుపదేశించె. అతండా సంహితం చతుర్విధంబులు
గావించి, బోధ్యుండు యాజ్ఞవల్క్యుఁడు పరాశరుఁడు అగ్నిమిత్రుఁడు ననువారికి
నుపదేశించె. ఇంద్రప్రమితి తన సంహిత మాండూకేయున కుపదేశించె. మాండూ
కేయుఁడు దేవమిత్రుండను వానికిం జెప్పె. అతనికి సౌభర్యాది శిష్యు లనేకు లై
ప్రవర్తిల్లిరి. అందు సౌభరిసుతుం డగు శాకల్యుఁడు తా నభ్యసించిన శాఖ నైదు
తెఱఁగులుగ విభజించి, వాత్స్యుఁడు ముద్గల్యుఁడు శాలీయుఁడు [1]గోముఖుఁడు
శిశిరుఁడు ననెడు శిష్యుల కుపదేశించె. అంత జాతుకర్ణి యనువానికి వా రుపదే
శింప, నతఁడు బలాకుఁడు పైంగుఁడు వైతాళుండు విరజుండు ననువారి కుపదే
శించె. ఇదియునుం గాక ముందు చెప్పిన బాష్కలుని కుమారుఁడయిన బాష్కలి
వాలఖిల్యాఖ్య సంహితం బాలాయని, గార్గ్యుఁడు, కాసారుం డను వారలకుం
జెప్పె. ఇ త్తెఱంగున బహ్వృచసంహిత లనేక ప్రకారంబులం బూర్వోక్త
బ్రహ్మర్షులచే ధరియింపంబడె. అంత యజుర్వేదదరుం డగు వైశంపాయనుని
శిష్యసంఘంబు నిఖిలక్రతుల [2]నాధ్వర్యవకృత్యంబుచేఁ దేజరిల్లిరి. మఱియు నతని
శిష్యుం డగు యాజ్ఞవల్క్యుఁడు గుర్వపరాధంబు చేసిన, నా గురువు కుపితుం డై,
యధీతవేదంబుల మరలం దన కిచ్చిపొ మ్మనిన, నతండుఁ దాను జదివిన యజు

1. "గోబిల్యః" (మూ.) 2. ఆధ్వర్య (హ తం.)

ర్గణంబును, దదు క్తక్రమంబున(గ్రక్క, నవి రుధిరా క్తం బగు రూపంబు(దాల్చిన నా యజుర్గణాధిష్ఠిత శాఖాధిదేవతలు తి త్తిరిపక్షు లయి, [1]వాటిని భుజియించిరి. దానంజేసి యా శాఖలు తై త్తిరీయంబు లయ్యె. అంత నిర్వేది యగు నా యాజ్ఞ వల్క్యు(డపరిమిత నిర్వేదంబు నొంది, యుగ్రతపంబున సూర్యుని సంతుష్టుం గావింప, నతండు సంతసిల్లి, హయరూపంబు దాల్చి, యజుర్గణంబు నతని కుపదే శించె. కాన నవి వాజసనేయశాఖ యని చెప్పంబడె. అంత నా యజుర్గణంబు కాణ్వ మాధ్యందినాదులచే నభ్యసింప(బడె. ఇట్లు యజుర్వేదంబు లోకంబునం బ్రవ ర్తిల్లె. సామవేదాధ్యేత యగు జై మినిమహర్షి తన సుతుం డగు సుమంతుని కుపదేశించె. అతండును సుకర్మ(డను తన కుమారునికి(దెలిపె. అతం డావేద మును సహస్రశాఖలుగా విభజించి,కోసలుని కుమారు(డయిన హిరణ్యనాభునికిం దన కుమారుం డగు [2]పౌష్పంజి యనువానికి నుపదేశించె. అంతట వా [3]రిరువు రును బ్రహ్మవే త్త లగు నావంత్యులు, నుదీచ్యులు నను నేనూర్గురికి నుపదేశించి, వారిని సామవేదపారగులుగా(జేసిరి. ఇట్లు సామవేదంబు లోకంబున వినుతినొందె.

అధ్యాయము - ౭

మఱియు నథర్వవే త్త యగు సుమంతు మహర్షి దానిఁ దన శిష్యున కుపదేశింప నతండు [4]పథ్యు(డు వేదదర్శు(డు నను శిష్యుల కుపదేశించె. అందు వేదదర్శు(డనువా(డు శౌల్కా-యని బ్రహ్మబలి నిర్మోషుండు పిప్పలాయనుండు అనువార లకును, బథ్యం డనువా(డు కుముదు(డు శునకు(డు జాబాలి బభ్రువు ఆంగిరసు(డు సైంధవాయను(డు అను వారలకును నుపదేశించి, ప్రకాశంబు నొందించిరి. ఇ త్తెఱంగున నథర్వవేదంబు వృద్ధి నొంచె. ఇ ట్లఖిలవేదంబుల యుత్ప త్తి ప్రచారక్రమం బెఱింగించితి. ఇంక(బురాణక్రమం బెట్టు లనిన, వినిపింతు నని, చెప్పు(దొణంగె. లోకంబున(బురాణ ప్రవ ర్తకు లనం బ్రసిద్ధు లగు త్రయ్యారుణి, కశ్యపు(డు, సావర్ణి, అకృతవ్రణు(డు, వైశంపాయను(డు, హారీతు(డు నను నార్గురు మజ్జనకుండును వ్యాస శిష్యుండు నగు రోమహర్షణుని వలన గ్రహించిరి. అట్టి పురాణంబు సర్గాది దశలక్షణ లక్షీతంబు గా నుండు. మఱియు(, గొంద ఱా పురాణంబు పంచలక్షణ లక్షీతం బనియు నొడువుదురు. అట్టి పురాణ నామానుక్రమంబు(బురాణవిదు లగు ఋషులు నెప్పెడు తెఱంగున నే నెఱింగింతు వినుము. బ్రాహ్మము పాద్మము వైష్ణవము

1. వానిని (తం. వా.) 2. పౌష్పంజి (హ. తం. వా.) 3. ఇరువరులు (హ.)
4. అవధ్యు(డు (హ.)

శైవము భాగవతము భవిష్యోత్తరము నారదీయము మార్కండేయము ఆగ్నేయము బ్రహ్మకైవర్తము లైంగము వారాహము స్కాందము వామనము కౌర్మము మాత్స్యము బ్రహ్మాండము గారుడము అను పదునెనిమిదియు మహాపురాణంబులు. మఱియు నుపపురాణంబులుం గలవు. [1]వీటిని లిఖియించినం జదివిన, వినిన దురితంబు లణంగు. అని సూతుండు శౌనకాదులకుం జెప్పిన, వారును నారాయణ గుణవర్ణనంబును, దత్కథలును జెప్పితివి. ఇంక దోషకారులును, వానరతులు న్నె వ్విధంబునం భవాబ్ధిం దరింతు, రా క్రమంబు చెప్పవే. అని యడిగిన, నెఱింగింపం దలంచి, యి ట్లనియె. 30

క. తొల్లిటి యుగమున దపముల. బల్లిదు లగు ఋషులు మహిమ భాషింపఁగ రం
జిల్లెడు మార్కండేయుం, డుల్లంబున హరిని నిలిపి [2]యుడుగక బ్రదికెఁ. 31

అధ్యాయము - ఆ

—: మార్కండేయోపాఖ్యానము :—

వ. లోకంబులు కల్పాంతసమయంబునం, గబంధమయంబు లై, యంధకారబంధురంబు లై యున్నయెడ, నేకాకి యై చరింపుచుం, బాలార్కకోటి తేజుం డయిన బాలుని హృదయంబునం బ్రవేశించి, యనేక సహస్ర వర్షంబులు తిరిగి, వటపత్రశాయి యయిన య బ్బాలునిఁ గ్రమ్మఱం గనియె. అని చెప్పిన, శౌనకాదులు సూతుని సన్నుతించి, యా మునీంద్రునకు నీ ప్రభావం బెట్లు గలిగె? అని, యడిగిన, నతం డి ట్లనియె. 32

క. భూవినుత బ్రహ్మచర్యము, వే వదలక నిష్ఠచేత విశదము గాఁగఁ
భావించి హరిఁ దలంపుచు, గోవిదనుతుఁ డై మృకండు గుణముల వెలసెఁ.

వ. ఇట్లు తపంబుసేయు నతనికి, హరిహరులు ప్రత్యక్షం బయి, వరం బడుగు మనిన, గుణగణాఢ్యుం డయిన కుమారు నడిగిన, నట్లు కాక యని, యతండు కోరినవరం బిచ్చి, యంతర్ధానంబు నొందిరి, అనంతరం బమ్మునికి మార్కండేయుండుదయించి, నియమ నిష్ఠాగరిష్ఠు డై యుండ, మృత్యువు వానిం బాశబద్ధుం జేసిన నెదిర్చి, య మ్మృత్తిని ధిక్కరించి, పదివేల హాయనంబులు తపంబు సలుప, నింద్రుండు భయపడి, య మ్మునివరుని యుగ్రతపంబు భంగపఱుచుటకు దేవతాంగనల బంప, వా రేతెంచునెడఁ బుష్ప ఫల భరితంబును, మత్తమధుకర

1. వీని (తం.వా.) 2. యార్జిత శక్తిన్ (క. చ.)

శుకపికాది శకుంతారవ నిరంతర దిగంతరంబును, జాతివైర రహిత మృగ పక్షి కుల సంకులంబును, సారస చక్రవాక బక క్రౌంచ కారండవ కోయష్టికాది జల విహంగ మాకులిత సరోవరసహస్ర సందర్శనీయంబు నగు నా తపోవనంబున జటావల్కల ధారి యై హవ్యవాహనుండునుం బోలి, తపంబు నేయు నమ్మునీంద్రునిం గని,యంగనలు వీణా వేణు వినోదగానంబుల నలవరింప, మెచ్చక, ధీరోదాత్తుం డగు న మ్మునీంద్రుని గెల్వనోపక, యింద్రునికడకుం జనిరి.

అధ్యాయము - ౯

అంత హరి యతని తపంబునకుం బ్రసన్నుం డై యావిర్భవించినం గనుంగొని, దేవా! నీ దివ్యనామ స్మరణంబునంజేసి యీ శరీరంబుతోడన యనేకయుగం బులు బ్రదుకునట్లుగాఁ జేయవే. అనినం, గరుణించి యిచ్చుటయును, 34

తే. జగము రక్షింప జీవులఁ జంప మనుపఁ
గర్త వయి సర్వమయుఁడ వై కానుపింతు
వెచట నీ మాయఁ దెలియంగ నెవ్వఁ డోపు
విశ్వసన్నుత! విశ్వేశ! వేదరూప! 35

మ. బలభిన్ముఖ్య దిశాధినాథ వరులుఁ ఫాలాక్ష బ్రహ్మాదులుఁ
జలజాతాక్ష పురందరాది సురలున్ జర్చించి నీ మాయలఁ
దెలియఁ లేరఁట నా వశంబె తెలియఁ దీనార్తి నిర్మూల! యు
జ్జ్వల [1]తేజోవిభవాదిసన్నుత! గదా చక్రాంబుజాద్యంకితా! 36

వ. అని వినుతించి, దేవా! నీ మాయంజేసి జగంబు భ్రాంతం బై యున్నయది. అది తెలియ నానతీయవలయు. అని యడిగిన, నతండు నెఱింగించి చనియె. మునియును శివపూజ నేయుచు, హరిస్మరణంబు నేయ మఱచి, శతవర్షంబులు ధారాధరంబులు ధారావర్షంబుచే ధరాతలంబు నింప జలమయం బై, యేకార్ణవం బై, యంధకార బంధురం బయిన,నంత మార్కండేయుండు, నా తిమిరంబునం గానక భయపడి యున్నయెడ, నా జలమధ్యంబున నొక వటపత్రంబునం బద్మ రాగ కిరణపుంజంబుల రంజిల్లు పాదపద్మంబులు గల బాలునిం గని, మ్రొక్కి, యతని శరీరంబు ప్రవేశించి,యనేకకాలం బనంతంబగు జఠరాంతరంబునం దిరిగి, యతని చరణారవింద సంస్మరణంబునంజేసి వెలువడి, కౌఁగిలింపం బోయిన, మాయగై కొని యంతర్ధానంబు నొంద, మునియు నెప్పటియట్ల స్వాశ్రమంబు చేరి, తపంబు నేయుచున్న సమయంబున. 37

1. పంకేరుహ పత్రలోచన (తం. వా.)

అధ్యాయము - ౧౦

చ. నిలిచిన శంకరుం గనియు నిత్యసుఖంబుల నిచ్చు గౌరి యి
మ్మ్మల హర! భూతిభూషణ! సముజ్జ్వల గాత్రునిఁ గంటె యెంతయున్
వలనుగ వానితోడ నొక వాటపుమాటను బల్కఁగాఁ దగున్
సలలిత మైన యీ తపసిజాడ వినం గడు వేడ్క యయ్యెడిన్. 38

వ. అనిన, శంకరుండును, శాంకరితోఁగూడ, నభంబుననుండి ధరణీతలంబునకు నేతెంచి,నిర్గుణ బ్రహ్మ త్మైక్యాను సంధానంబు చేసి,శుద్ధ చైతన్య స్వరూపుం డై ,యితరంబుఁ గానక యేకాగ్రచిత్తుం డగు న మ్మునిం గని,తన దివ్య యోగ మాయా ప్రభావంబుచే నతని హృదయంబు ప్రవేశించి, చతుర్బాహుండును, విభూతి రుద్రాక్షమాలికా ధరుండును, త్రిశూల డమరుకాది దివ్యసాధన సమే తుండును, వృషభవాహనారూఢుండును, నుమాసమేతుండు నై , తన స్వరూ పంబు గనఁబఱిచిన, విస్మయంబు నొంది,య మ్మునిం యా పరమేశ్వరుని ననేక ప్రకారంబుల స్తుతియించిన, నప్పు డమ్మని తపః ప్రభావంబునకు మెచ్చి, మహాత్మా! పరమ నై వుండ వని పరమేశ్వరుం డానతిచ్చిన, మార్కండేయుం డును శంకరు నిరీక్షించి, దేవా! హరి మాయా ప్రభావంబు దుర్లభంబు.భవత్సం దర్శనంబునం గంటి. ఇంతియ చాలు. ఐన నొక్క వరంబు గోరెద. నారాయణ చరణాంబుజ ధ్యానంబును, మృత్యుజయంబునుం గలుగునట్లుగాఁ గృపసేయవే. అని ప్రార్థించినఁ,గృపాసముద్రుం డై , యట్ల కాక యని, జరా రోగ వికృతులు లేక కల్పకోటి పర్యంతంబు నాయువుం,బురుషోత్తముని యనుగ్రహముం గలుగు నని యానతిచ్చిన, య మ్మహాదేవుం డంతర్ధానంబు నొందె. అని చెప్పి, యీ మార్కండేయోపాఖ్యానంబు వ్రాసిన, విన్నం, జదివినను, మృత్యువు దొలంగు నని, మఱియు, హరిపరాయణుం డగు భాగవతుండు దేవతాంతర మంత్రాంతర సాధనాంతరంబులు వర్జించి, దుర్జనులం గూడక, నిరంతరంబు నారాయణ గోవిందాది నామస్మరణంబు సేయుచుండె నేని, నట్టి పుణ్యపురుషుండు వై కుం ఠంబున వసించు. మఱియు, హరి విశ్వరూపంబును, జతుర్విధ వ్యూహభేదంబు లును, జతుర్మూర్తులును, లీలావతారంబులునుం జెప్ప నగోచరంబులు. అన మును లి ట్లనిరి. 39

అధ్యాయము - ౧౧

క. హరికథలు హరి చరిత్రము, హరి లీలావర్తనములు నంచిత రీతిన్
బరువడి నెఱిఁగితి మంతయు,సురనుత! యనుమాన మొకటి చొప్పడెడి మిదిన్.

—: చైత్రాది మాసంబుల సంచరించెడు ద్వాదశాదిత్యుల క్రమమును దెలుపుట :—

వ. అది యెయ్యది యనిన, లోకచక్షువు చైత్రమాసంబు మొదలుగా నేయే మాసంబున నే యే నామంబునఁ ప్రవర్తించు చెప్పవే. అని యడిగినఁ, జైత్రము మొదలగు ద్వాదశమాసంబుల సౌరగణ సప్తకం బీశ్వర నియుక్తం బై, నానా ప్రకారంబుల సంచరించెడు క్రమము తొల్లి ఋకుండు విష్ణురాతునికిఁ దెలిపిన చందంబునఁ జెప్పెద, అని సూతుం డిట్లనియె. శ్రీమన్నారాయణ స్వరూపుం డగు మార్తాండుం డేకస్వరూపుం డై న,నతనిం గాల దేశ క్రియాది భేదంబులం బట్టి,ఋషు లనేక క్రమంబుల నభివర్ణించి భావింపుచున్నారు. ఆ ప్రకారం బెట్లనిన, జైత్రంబున సూర్యుండు ధాత యను నామంబు దాల్చి కృతస్థలి హేతి వాసుకి రథకృత్తు పులస్త్యుఁడు తుంబురుఁడు అనెడు పరిజనులతోఁ జేరికొని, సంచరింపుచుండు. వైశాఖంబున అర్యముం డనుపేరు వహించి, పులహుడు ఓజుడు ప్రహేతి పుంజికస్థలి నారదుండు కంజనీరుం డను ననుచర సహితుం డై, కాలంబు గడుపుచుండు. జ్యేష్ఠంబున మిత్రుం డను నభిధేయధరుం డై, అత్రి పౌరుషేయుఁడు తక్షకుండు మేనక హాహా రథస్వనుఁడు అనెడు వారితోఁ జేరి, కాలయాపనము నేయుచునుండు. ఆషాఢంబున వరుణుం డను నాహ్వయంబు నొంది, వసిష్ఠుండు రంభ సహజన్యుండు హూహూవు, శుక్రుండు, చిత్రస్వనుండు అను సహచర సహితుం డై, కాలక్షేపణము నేయుచుండును. శ్రావణంబున ఇంద్రుం డను నామముచే వ్యవహృతుఁ డై, విశ్వావసువు శ్రోత యేలాపుత్రుండు అంగిరస్సు ప్రమ్లోచ రాక్షసుఁడు చర్యుఁడు అను సఖులతోఁ జేరి కాలంబు నడుపుచుండు.భాద్రపదంబున వివస్వంతుండను నామంబు దాల్చి ఉగ్రసేనుండు వ్యాఘ్రుండు అసారణుండు భృగువు అనుమ్లోచ శంఖపాలుండు అను పరిజనావృతుం డై కాలయాపనంబు నేయుచుండు. 41

క. ధరలోఁ ద్వష్టాహ్వయమును, బిరుదుగ ధరియించి యెపుడుఁ బెంపు దలిర్పఁ
జరియించుచు నభమందును, సరసిజహితుఁ డాశ్వయుజము చయ్యన గడపున్.

వ. ఈ మాసంబున,ఋచీకతనయుండు కంబళాశ్వుండు తిలోత్తమ బ్రహ్మాపేతుండు శతజిత్తు ధృతరాష్ట్రిండు ఇషంభరుఁడు అను సభ్యులతోఁ జేరికొని, కాలంబు నడుపుచుండు. కార్తికమాసంబునందు విష్ణువని వ్యవహరింపఁబడి, అశ్వతరుఁడు రంభ సూర్యవర్చస్సు సత్యజిత్తు విశ్వామిత్రుండు మఘాపేతుఁడు అను పరిజన వర్గముతోఁగూడి కాలంబు నడుపుచుండు. మార్గశిరంబునందు

అర్యమ నామ వ్యవహృతుఁ డై, కశ్యపుండు తార్క్ష్యుండు ఋతసేనుండు ఊర్వశి విద్యుచ్ఛత్రుండు మహాశంఖుండు అనెడు ననుచరులం గూడి, చరింపుచునుండు. పుష్యమాసంబున భగుం డనునామంబుఁ దాల్చి, స్ఫూర్జుండు అరిష్టనేమి ఊర్ణుండు ఆయువు కర్కోటకుండు పూర్వచిత్తి అనెడు సభ్యజన పరివృతుం డై కాలక్షేపణము నేయుచుండు. మాఘమాసంబునందు పూషాహ్వయము వహించి ధనంజయుండు వాతుండు సుషేణుండు సురుచి ఘృతాచి గౌతముండు అను పరిజన పరివృతుం డై చరియింపుచుండు. 43

క. క్రతునామంబు ధరించియుఁ, జతురతఁ బాలింపుచుండుఁ జాతుర్యకళా
రతుఁ డై సహస్రకిరణుఁడు, మతియుతు లౌ ననఁ దపస్యమాసము లీలన్. 44

వ. అందు వర్చసుండు భరద్వాజుండు పర్జన్యుండు సేనజిత్తు విశ్వేదేవతలు ఐరావతుండు అను వారలతోఁ జేరుకొని, కాలయాపనంబు నేయుచుండు. ఇట్లు ద్వాదశమాసంబుల నపరిమేయ విభూతులచేఁ దేజరిల్లుచు, నుభయ సంధ్యలనుపాసించు జనుల పాపసంఘంబుల నున్మూలంబు నేయుచుఁ, బ్రతిమాసంబును బూర్వోక్త పరిజన షట్కంబు వెంటనంట, నుభయలోక నివాసులగు జనంబుల కై హికాముష్మిక ఫలంబుల నొసంగుచు, ఋగ్యజు స్సామాధర్వ మంత్రంబులఁ బఠియింపుచు ఋషిసంఘంబులు స్తుతియింపఁ, బురోభాగంబున నప్సరస లాడ, గంధర్వులు పాడ, బ్రహ్మవేత్తలగు నఱువదివేల వాలఖిల్య మహర్షులభిముఖులై స్తుతియింపుచు నరుగ, నధిక బల వేగ రాజమానంబు లగు నాగరాజంబులు రథోన్నయనంబులు సలుప, బాహాబల ప్రతిష్ఠా గరిష్ఠులగు నైర్ఋతశ్రేష్ఠులు రథ పృష్ఠభాగంబు మోచి త్రోయుచుండ, ననాది నిధనుండగు నాదిత్యుండు ప్రతికల్పంబున నిట్లు కాలయాపనంబు నేయుచుఁ దేజరిల్లుచుండు. అట్లు గావున నివి యన్నియు వాసుదేవ మయంబులుగాఁ దెలియుము. అని పౌరాణికోత్తముం డగు సూతుండు, శుకయోగీంద్రుండు ప్రాయోపవిష్టుం డగు పరీక్షిన్నరపాలున కుపదేశించిన తెఱంగున, నై మిశారణ్యవాసు లగు శౌనకాది ఋషిశ్రేష్ఠులకుఁ దెలిపి, మఱియు నిట్టి పురాణ రత్నంబగు భాగవతంబు వినువారును, బఠియించువారును లిఖియించువారును, నాయురారోగ్యైశ్వర్యంబులు గలిగి, విష్ణు సాయుజ్యంబు నొందుదురు. అధియునుం గాక, 45

తే. పుష్కరంబందు ద్వారకా పురమునందు
మథురయందును రవిదినమందు నెవఁడు
పఠనసేయును రమణతో భాగవతము
వాఁడు దరియించు సంసారవార్ధి నపుడ. 46

క. శ్రీరమణీ రమణకథా, పారాయణ చిత్తునకును బతికిఁ బరీక్షి
ద్భూరమణున కెటిఁగించెను, [1]సారమతిఁ శుకుఁడు ద్వాదశస్కంధములఁ. 47*

వ. మఱియు నష్టాదశపురాణంబు లందలి గ్రంథ సంఖ్య లెట్లనిన బ్రహ్మపురాణంబు దశసహస్ర గ్రంథంబు. పాద్మం బేఁబది యైదువేలు. విష్ణుపురాణం బిరువది మూఁడు సహస్రంబులు. శైవంబు చతుర్వింశ సహస్రంబులు. శ్రీభాగవతం బష్టాదశ సహస్రంబులు. నారదంబు పంచవింశతి సహస్రంబులు. మార్కండేయంబు నవసహస్రంబులు. ఆగ్నేయంబు పదియేనువేల నన్నూఱు. భవిష్యోత్తరంబు పంచశతాధిక చతుర్దశ సహస్రంబులు. బ్రహ్మకైవర్తం బష్టాదశసహస్రంబులు. లైంగం బేకాదశ సహస్రంబులు. వారాహంబు చతుర్వింశతి సహస్రంబులు. స్కాందం బెనుబదివేల నూఱు. వామనంబు దశసహస్రంబులు. కౌర్మంబు దశసహస్రంబులు. మాత్స్యంబు చతుర్దశ సహస్రంబులు. గారుడంబు పందొమ్మిది సహస్రంబులు. బ్రహ్మాండంబు ద్వాదశసహస్రంబులు. ఇట్లు పురాణగ్రంథ సంఖ్యా ప్రమాణంబులు ప్రవర్తిల్లు. ఈ పదునెనిమిది పురాణంబుల మధ్యంబున [2](నదుల యందు భాగీరథి విధంబున దేవతలయందుఁ బద్మగర్భుని మాడ్కిఁ దారకలందుఁ గళానిధిగరిమ సాగరంబులందు దుగ్ధార్ణవంబు చందన నగంబులందు హేమనగంబు భాతి గ్రహంబుల విభావసుకరణి దైత్యులందుఁ బ్రహ్లాదుని భంగి మణులయందుఁ బద్మరాగంబు రేఖ వృక్షంబులందు హరిచందన తరువు రీతి ఋషులందు నారదుమాడ్కి ధేనువులందుఁ గామధేనువు పల్కి సూక్ష్మంబులందు జీవుని తెఱంగున దుర్జయంబులందు మనంబు చొప్పున హవ్యవాహనుని పోఁడిమి నాదిత్యులందు విష్ణువు కరణి రుద్రులయందు నీలలోహితునిరీతిని బ్రహ్మలయందు భృగువు సొబగున సిద్ధులయందుఁ గపిలుని లీలనశ్వంబులందు నుచ్చైశ్శ్రవంబు లాగున దర్వీకరంబులందు వాసుకి రూపున మృగములందుఁ గేసరి చెలువున నాశ్రమంబులందు గృహస్థాశ్రమం కీయ

---

1. గారవమొప్పార (హ.) * 47 వ పద్యము తరువాత తం. వా. ప్రతు[illegible]య పద్యములున్నవి. ఇవి మూలమునందలి ౧౨, ౧౩ అధ్యాయము లందలి విషయమును[illegible]న్నవి. పెక్కు వ్రాత ప్రతులలో నివి లేవు.

వర్ణంబులలో నోంకారంబు నిరవున నాయుధంబులఁ గార్ముకంబు సోయగంబున యజ్ఞంబులలో జపయజ్ఞంబు చాడ్పున వ్రతంబులం దహింస కరణి యోగంబులం దాత్మయోగంబు రమణ నోషధులయందు యవల సొబగున భాషణంబులందు సత్యంబుతేవ ఋతువులందు వసంతంబు ప్రౌఢి మాసంబులందు మార్గశీర్ష మహిమ యుగంబులందుఁ గృతయుగంబు నోజఁ) దేజరిల్లు అట్టి భాగవత పురాణంబు పఠియించి విష్ణు సాయుజ్యంబుఁ జెందుదురు. అని మఱియు ని ట్లనియె.

క. సకలాగమార్థపారగుఁ, డకలంక గుణాభిరాముఁ డంచిత బృందా
రక వంద్య పాదయుగుఁ డగు, ఋకయోగికి వందనంబు సొరిది నొనర్తున్. 49

సీ. సకలగుణాతీతు సర్వజ్ఞు సర్వేశు నఖిలలోకాధారు నాదిదేవుఁ
బరమదయాపరసోద్భాసితుఁ ద్రిదశాభి వందిత పాదాబ్జు వనధిశయను
నాశ్రితమందారు నాద్యంతశూన్యుని వేదాంత వేద్యుని విశ్వమయునిఁ
గౌస్తుభ శ్రీవత్స కమనీయవక్షుని శంఖ చక్ర గదాసి శార్ఙ్గధరుని

ఆ. శోభనాకారుఁ బీతాంబరాభిరాము
రత్నరాజిత మకుట విభ్రాజమానుఁ
బుండరీకాక్షు మహనీయ పుణ్యదేహుఁ
దలఁతు నుతియింతు దేవకీతనయు నెపుడు. 50

మ. అని యీరీతి నుతించి భాగవత మాద్యంతంబు సూతుండు నె
ప్పిన సంతుష్ట మనస్కు లై విని మునుల్ ప్రేమంబునం బద్మనా
భునిఁ జిత్తంబున నిల్పి తద్గుణములఁ భూషించుచుఁ ధన్యు లై
చని రాత్మీయ నికేతనంబులకు నుత్సాహంబు వర్ధిల్లఁగఁ. 51

క. జనకసుతా హృచ్చోరా!; జనక[1]వచఃపాలనాత్తశైలవిహారా!
జనకామిత మందారా!; [2]జననాదిక నిత్యదుఃఖచయసంహారా! 52

మాలిని. జగదవన విహారీ! శత్రులోక ప్రహారీ!
సుగుణవన విహారీ! సుందరీ మానహారీ!
విగత కలుష పోషీ! వీరవర్యాభిలాషీ!
స్వగురు హృదయ పోషీ! సర్వదా సత్యభాషీ. 53

1. వచోలబ్ధ విపినశైల (హ,) 2. జనకాదిక (హ.) జనకాది మహేశ్వరాతిశయ సంచార (తం).

గద్య. ఇది శ్రీపరమేశ్వర కరుణాకలిత కవితావిచిత్ర, కేసనమంత్రిపుత్ర సహజ పాండిత్య, పోతనామాత్య ప్రియశిష్య వెలిగందల నారాయణాఖ్య ప్రణీతం బైన శ్రీమహాభాగవతం బను మహాపురాణంబునందు రాజులయుత్పత్తియు, వాసుదేవ లీలావతార ప్రకారంబును, గలియుగ ధర్మప్రకారంబును, బ్రహ్మ ప్రళయ ప్రకారంబును, బ్రళయ విశేషంబులును, దక్షకునిచే దష్టుం డై పరీక్షి న్మహారాజు మృతినొందుటయు, సర్పయాగంబును, వేదవిభాగ క్రమంబును, బురాణానుక్రమణికయు, మార్కండేయోపాఖ్యానంబును, సూర్యుండు ప్రతి మాసంబును వేర్వేఱు నామంబుల వేర్వేఱు పరిజనులతోఁ జేరుకొని సంచరించు క్రమంబును, తత్తత్పురాణగ్రంథ సంఖ్యలు ననుకథలుగల ద్వాదశస్కంధము సంపూర్ణము. 54

శ్రీమహాభాగవతము సంపూర్ణము



DCI

AOUA101B140

BC

మనము ఫౌండేషన్ పుస్తకాల పంపీణవాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA101B140
పుస్తకం పేరు	శివుయొక్కగుణవర్ణనలు.
తారీఖు	31 December 2025
ముందు అట్ట	4
వెనుక అట్ట	4
మొత్తం పేజీలు	809
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	Jayalakshmi
పేజీలు విడదీసినది	Jayalakshmi
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good

IV, VI, VIII తో VI, BCI